వైభవంగా వెంకన్న వార్షిక కల్యాణం

నక్కపల్లి, న్యూస్‌టుడే: అందరి నోటా గోవిందా అన్న పలుకే.. అందరి అడుగులు ఉపమాక వైపే.. అందరి చూపులు కలియుగ దైవం మీదనే.. అశేష భక్తజనం వెల్లువలా తరలిరాగా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున మూడు గంటలకు కొండపై నిజరూపానికి ప్రత్యేక పూజల తర్వాత భక్తులకు దర్శనాలు మొదలయ్యాయి. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేయడం మేలు చేసింది. మొత్తం లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. మరోవైపు కొండ మీదకు వెళ్లే మెట్లమార్గం ఇసుక వేస్తే రాలనంతగా మారింది. మధ్యాహ్నం ధ్వజారోహణ నిర్వహించారు. హోం మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

డోలీలో నిండు గర్భిణి తరలింపు

డోలీలో తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు

పాడేరు, న్యూస్‌టుడే: నెలలు నిండి పురిటినొప్పులు ప్రారంభంకావడంతో గర్భిణిని డోలీలో ఆసుపత్రికి తీసుకొచ్చిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీలో వరంకూర గ్రామం కొండపై ఉంది. రోడ్డు సదుపాయం లేకపోవడంతో కొండపై నుంచి గర్భిణిని డోలీలో వనుగుపల్లి వరకు తీసుకువచ్చి అక్కడ నుంచి 108 వాహనంలో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గర్భిణి కుటుంబసభ్యులు, గ్రామస్థులు కోరారు.

ఆదివాసీల ఆవేదన పట్టదా?

పాడేరు ఐటీడీఏ ముట్టడి

పాడేరు, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో గృహ నిర్మాణాలకు అదనంగా రూ.లక్ష బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని లబ్ధిదారులు డిమాండు చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించి మహాధర్నా చేపట్టారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళనకు మద్దతు తెలిపారు. గిరిజన సంఘ జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మాన్నపడాల్ ఆధ్వర్యంలో మోదకొండమ్మ ఆలయం నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ.. కార్పొరేట్ కంపెనీలకు రూ.కోట్లలో రాయితీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు సాయం చేయకపోవడమేంటని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణ వ్యయం రూ. 10 లక్షలకు పెంచాలని డిమాండు చేశారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభలో ప్రస్తావించకుండా తిరుమల లడ్డూ కల్తీపై రాజకీయ క్రీడ ఆడుతున్నారని మండిపడ్డారు. సిట్ నివేదికను బహిర్గతం చేసి చిత్తశుద్ధి ఉంటే బాధ్యులను శిక్షించాలన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి అప్పలనర్సయ్య, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా కార్యదర్శి బాల్‌దేవ్, బాలయ్య, చిరంజీవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయం ఎదుట మహాధర్నాలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఎత్తుకు పైఎత్తు.. గంజాయితో చిత్తు

పోలీసుల కళ్లుగప్పి రవాణా

చింతపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని పోలీసు ఉన్నతాధికారులు ఇటీవల ప్రకటించారు. కానీ ఒడిశా నుంచి సరిహద్దులు దాటి అల్లూరి, అనకాపల్లి జిల్లాల మీదుగా గంజాయి రవాణా జరుగుతోంది. ఈ క్రమంలో తనిఖీల్లో పోలీసులకు సరకు పట్టుబడుతోంది. మన్యంలో సాగు లేకున్నా.. ఒడిశాలో పండే గంజాయి పలు మార్గాల్లో పొరుగు రాష్ట్రాలకు తరలుతోంది. ఇటీవల కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలుచోట్ల పెద్ద ఎత్తున పట్టుబడిన ఘటనలున్నాయి.

■ ఉమ్మడి విశాఖ జిల్లాగా ఉన్నప్పుడు ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల సమస్య అధికంగా ఉండేది. కాలక్రమంలో మావోయిస్టుల సంఖ్య తగ్గి వారి ఉనికే లేకుండా పోయింది. ఇప్పుడు గంజాయి అంతకుమించిన సమస్యగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు.. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు అల్లూరి జిల్లాతో ముడిపడి ఉంటున్నాయి. ఒడిశాలో సాగయ్యే గంజాయిని సరిహద్దులు దాటించి మైదాన ప్రాంతాలకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో రోజూ ఎక్కడో ఒకచోట నిందితులు పట్టుబడుతున్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తోటలను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. జిల్లాలో సాగు లేనప్పటికీ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు.

సరిహద్దు ఆవల సాగవుతున్న గంజాయి

విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి కేసులు ఇలా..
(2024 జూన్ నుంచి 2026 జనవరి వరకు)

నమోదైన కేసులు	976
అరెస్టయిన వారు	2,405
అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు	24
పట్టుబడిన సరకు	55,346 కేజీలు
సీజ్ చేసిన వాహనాలు	685
ఆస్తుల జప్తు	రూ. 9.19 కోట్లు

■ **అడ్డదారుల్లో రవాణా:** జిల్లాలో మావోయిస్టు సమస్య పూర్తిగా తగ్గడంతో పోలీసు యంత్రాంగం గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా 24 గంటలూ విడతల వారీగా తనిఖీలు చేస్తున్నారు. రాత్రి వేళల్లోనూ గస్తీ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే గంజాయిని తరలిస్తూ నిందితులు పట్టుబడుతున్నారు. పోలీసుల దృష్టంతా ప్రధాన రహదారులు, ముఖ్యమైన మార్గాలపై ఉండటంతో స్మగ్లర్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసుల నిఘా, రాకపోకలు లేని ప్రాంతాలు, మార్గాలను రవాణాకు ఎంచుకుంటున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సమాచార, వేగు వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పోలీసుల రాకను ముందుగానే పసిగట్టి అక్కడి నుంచి జారుకుంటున్నారు. పోలీసులూ రూటు మార్చి డ్రోన్ల సాయంతో అక్రమ మార్గాలపై నిఘా పెడుతున్నారు. స్మగ్లర్ల మాటలు నమ్మి, వారిచ్చే డబ్బుకు ఆశపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా గిరిజన యువతకు సూచిస్తున్నారు.

ఇంకా తగ్గని చలితీవ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: ఎండలు ముదురుతున్నా మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. అరకులోయలో శుక్రవారం ఉదయం 10.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. పెదబయలులో 12.3, చింతపల్లిలో 12.9, ముంచంగిపుట్టులో 13.3, డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రైళ్ల రద్దు.. గమ్యాల కుదింపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజన్ సిగడాం- పొందూరు- దూసి రైల్వేస్టేషన్ల మధ్య నిర్వహిస్తున్న భద్రత పరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. పవన్‌కుమార్ తెలిపారు. మార్చి 2న విశాఖ- బ్రహ్మపుర (58532- 58531), విశాఖ- పలాస (67289-67290) రైళ్లు రద్దు చేసినట్టు తెలిపారు.

విశాఖ–పట్నా ప్రత్యేక రైళ్లు

హోలీ పండగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ విశాఖ-పట్నా (08537/38) మార్చి 1, 8 తేదీల్లో ప్రత్యేక రైలు రాకపోకలు సాగించనుంది. ఆయా తేదీల్లో సాయంత్రం 7.30 గంటలకు విశాఖలో బయలుదేరే రైలు, మర్నాడు రాత్రి 9.30 గంటలకు పట్నా చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో మార్చి 2, 9 తేదీల్లో రాత్రి 11.30 గంటలకు పట్నాలో బయలుదేరే రైలు, ఆ తర్వాత వచ్చే బుధవారం తెల్లవారుజామున 3.50 గంటలకు విశాఖ చేరుతుందన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపడేలా..

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

మహిళల జీవన ప్రమాణాలు, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచే చర్యలపై కూటమి ప్రభుత్వం ముమ్మరం చేసింది. ప్రతి మహిళా స్వయం సమృద్ధి సాధించి తన కుటుంబాన్ని తానే పోషించేస్థాయికి చేర్చేలా వారికి అన్నిరకాలుగా చేయూత ఇచ్చేందుకు వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు రకాల ప్రోత్సాహకాలను అందించనుంది. మహిళల స్థితిగతులు అంచనా వేసేందుకు 'ఈ-నారీ' యాప్ ద్వారా వివరాలను క్రోడీకరిస్తోంది. సర్వే అనంతరం అర్హురాలైన ప్రతి మహిళకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, తక్కువ వడ్డీకి అధిక మొత్తంలో రాయితీ రుణాలు అందించేలా కార్యాచరణ రూపొందించారు.

ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10 వేలకు పైగా స్వయం సహాయక సంఘాలున్నాయి. 'ఈ-నారీ' యాప్ ద్వారా ప్రతి మహిళా వివరాలను సేకరించనున్నారు. ప్రధానంగా మహిళ ఆర్థిక పరిస్థితి, వ్యవసాయం, వాణిజ్యం, కుటుంబ పోషణకు ఏ విధమైన జీవన వనరు ప్రస్తుతానికి అందుబాటులో ఉంది? గ్రూపులో ఇంత వరకూ ఎంత మేరకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర రుణాలు పొందారు, ప్రస్తుతం చేస్తున్న వ్యాపారం, వ్యాపార విస్తరణకు భవిష్యత్‌లో ఎంత మొత్తంలో రుణం అవసరం అవుతుందనే విషయాన్ని యాప్‌లో పొందుపరుస్తారు. వ్యాపార విస్తరణకు అవసరమైన ఇతర ప్రోత్సాహకాలను అందించనున్నారు. వారం నుంచి ఈ సర్వే జరుగుతోంది. స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలైన ప్రతి మహిళ వివరాలు సేకరిస్తారు. దీనికి సంబంధించి ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ రాయితీ రుణాలు అధిక మొత్తంలో ఇచ్చేందుకు ఈ సర్వే తోడ్పడుతుందన్నారు. ఇప్పటి వరకూ 1.6 లక్షల మంది మహిళల వివరాలు పొందుపరిచామని, మరో 60 వేల మంది నుంచి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు.

పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలిలా (రూ. కోట్లలో)

సంవత్సరం	సంఘాలు	రుణసహాయం
2022–23	3874	97.69
2023–24	3610	119.64
2024–25	3993	163.23
2025–26 (ఫిబ్రవరి వరకు)	2485	150.29

మహిళలకు సూచనలిస్తున్న వెలుగు క్షేత్ర సిబ్బంది

ఏపీఆర్ సెట్‌లో జి.మాడుగుల గురుకుల ప్రిన్సిపల్ ప్రతిభ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్ల భర్తీ కోసం తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఏపీఆర్‌సెట్‌లో జి.మాడుగుల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ **యండమూరి పారయ్య** రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించారు. 2025 నవంబరులో రాత పరీక్ష, 2026 ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించగా గురువారం ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రిన్సిపల్ పారయ్య మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో శాస్త్రీయ విజ్ఞాన అంశాలపై పరిశోధన చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగనున్నట్లు చెప్పారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: శనివారం 6:12 గం॥లకు
సహరి: ఆదివారం 4.57 గం॥లకు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వైద్యులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వైద్యుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఇంటి వద్దే ఆధార్ మార్పులు

అనంతగిరి, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉంటే ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, డౌన్‌లోడ్, ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఆధార్ యాప్‌తో చిటికెలో పనులన్నీ పూర్తి చేయవచ్చు. స్మార్ట్ ఫోన్ ఉంటే ఎవరికి వారే ఆధార్ సేవలు పొందవచ్చు. ఫోన్‌లో యాప్ తెరవగానే ఆధార్ కార్డు కనిపిస్తుంది. చిటికెలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

★ చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్లి ఆధార్ అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తి కాగానే యాప్ ఓపెన్ అవుతుంది. ఆధార్ సంఖ్యను నమోదు చేసి ఓటీపీ, ముఖ చిత్రం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. ఇది పూర్తి కాగానే యాప్ భద్రత దృష్ట్యా ఆరు నంబర్ల పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్ కార్డు కనిపిస్తుంది. కార్డు కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి.

★ సర్వీసు పేజీ తెరవగానే ఫోన్ నంబరు అప్‌డేట్, చిరునామా అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిలో కావాల్సింది ఎంపిక చేసుకుని చరవాణి నంబరు, చిరునామా అప్‌డేట్ చేసుకోవచ్చు. మీతోపాటుగా మీ కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలనూ నవీకరణ చేసుకోవచ్చు.

మూడు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తి : కలెక్టర్

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక పింఛన్ల పంపిణీ మూడు రోజుల్లో శతశాతం పూర్తి చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీసీలో అల్లూరి, పోలవరం జిల్లాల అధికారులు, మండల స్థాయి, ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. పింఛనుదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేయాలన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మిగిలిన నగదును ఖజానాకు జమ చేయాలని చెప్పారు. ఇన్‌ఛార్జి డీఆర్వో అంబేడ్కర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లు మురళీ, విద్యాసాగర్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్లు కొండయ్యపడాల్, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థైర్యాన్ని పెంచే సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

దేశంలో సమృద్ధిగా బంగారు గనులు

- జియో థర్మల్ ఎనర్జీతో విద్యుత్తు
- అరుదైన ఖనిజాల తవ్వకంపై కేంద్రం దృష్టి
- 'ఈనాడు'తో జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎన్.కుటుంబరావు

ఈనాడు, విశాఖపట్నం, ఏయూ ప్రాంగణం: 'దేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మరికొన్ని ప్రాంతాల్లో బంగారు గనులు సమృద్ధిగా ఉన్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని వెలికి తీస్తున్నారు' అని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) మాజీ డైరెక్టర్ జనరల్ **ఎన్.కుటుంబరావు** పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో 98 శాతం భూభాగాన్ని జీఎస్ఐ జల్లెడపట్టిందన్నారు. ఎక్కడ ఏ రకమైన రాళ్లు ఉన్నాయి, వాటిల్లో ఏ ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయో గుర్తించిందన్నారు. హిమాలయాల్లో వెళ్లేందుకు అవకాశం లేని చోట అన్వేషణ జరగలేదన్నారు. శుక్రవారం విశాఖలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరైన ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.

టన్నుకు మూడు గ్రాములొచ్చినా: ఇప్పటి వరకు దేశంలో హైగ్రేడ్ బంగారం ఎక్కడ లభిస్తుందో అక్కడే తవ్వకాలు సాగాయి. ఇప్పుడు మీడియం గ్రేడ్ ప్రదేశాలను గుర్తిస్తున్నారు. ఒక టన్నులో అయిదు గ్రాముల బంగారం వస్తేనే గనుల్లో తవ్వకాలు జరిగేవి. ఇప్పుడు ఒక టన్నుకు మూడు గ్రాములొచ్చిన ప్రదేశాల్లోనూ జరుపుతున్నారు. తక్కువ గ్రేడ్ వస్తే సాంకేతికతను ఉపయోగించి ప్రాసెసింగ్ ఖర్చు తగ్గించుకుంటున్నారు. ఏపీలోని కర్నూలు జిల్లాలో బంగారు గనుల తవ్వకాలు త్వరలోనే ప్రారంభమవుతాయి.

వేడి నీళ్లతో విద్యుత్తు: బొగ్గు గనులున్న కొన్ని చోట్ల అక్కడి భౌగోళిక పరిస్థితుల వల్ల తవ్వకాలు జరిపినప్పుడు వేడి నీళ్లు ఉబికి వస్తున్నాయి. ఈ నీళ్లతో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. దీనికి సంబంధించి జీఎస్ఐ ఆధ్వర్యంలో తెలంగాణలోని మణుగూరులో ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టాం. అక్కడ బొగ్గు గనుల నుంచి వస్తున్న వేడి నీళ్ల నుంచి విద్యుత్తు తయారు చేయొచ్చని గుర్తించి ఆ ప్రాజెక్టు నిర్మాణం మణుగూరు బొగ్గు గనుల కేంద్రానికి అప్పగించాం. త్వరలో అది ప్రారంభమవుతుంది. అలాగే హిమాలయాల్లో కొన్ని చోట్ల వేడి నీళ్ల ఊటలున్నాయి. అక్కడి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు.

ఉధృతంగా ఖనిజాన్వేషణ: ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్ ఏర్పాటుకు కేంద్రం ప్రతిపాదించడం మంచి నిర్ణయం. లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్, మోనజైట్ బీచ్ శాండ్ నుంచి వచ్చే నియోడిమియం వంటి అరుదైన ఖనిజాలు ప్రాసెస్ చేసే సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతాయి. రేర్ ఎర్త్ మినరల్స్ గుర్తింపునకు జీఎస్ఐ అనేక ప్రాజెక్టులు చేపడుతుంది. గతంలో జియాలజిస్టులతో 250 ప్రాజెక్టులు చేయిస్తే నేడు 2 వేలకుపైగా చేయిస్తోంది. క్షేత్రస్థాయిలో ఖనిజాన్వేషణ ఉధృతంగా నిర్వహిస్తోంది.

ఎన్ఎంఈడీటీతో: ఖనిజాన్వేషణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్, డెవలప్‌మెంట్ ట్రస్టు (ఎన్ఎంఈడీటీ)కు దరఖాస్తు చేయవచ్చు. ఆయా ప్రాంతాల్లో ఖనిజాలపై పరిశోధన జరిపి అవి లభ్యమయ్యే అవకాశం ఉందని సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పిస్తే కేంద్రమే నిధులు అందిస్తుంది. ఉత్తర భారత విశ్వవిద్యాలయాలు, ఐఐటీల్లో జియాలజీ కోర్సు వైపు మొగ్గు చూపే వారి శాతం అధికంగా ఉంది.

ఆ క్షణంలో...

విశాఖ నగరంలోని గురుద్వారా బస్టాప్‌లో ఓ ప్రయాణికుడు శుక్రవారం మధ్యాహ్నం బస్సు ఎక్కుతుండగా అది ముందుకు కదిలింది. దీంతో ఆ వృద్ధుడు వెనక్కి పడిపోయాడు. వెనకే ఉన్న ఓ వ్యక్తి వెంటనే అప్రమత్తమై పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది. - ఈనాడు, విశాఖపట్నం

సంప్రదాయబద్ధంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన శుక్రవారం సింహగిరిపై సంప్రదాయబద్ధంగా జరిగింది. వేద పండితులు, ఆలయ అర్చకులు యాగశాలలో కొలువుదీరిన దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ పూర్ణాహుతి జరిపించారు. నిర్ణయించిన సుముహూర్తం ప్రకారం ఉదయం 11.25 గంటలకు వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన శాస్త్రోక్తంగా జరిపించారు. ఈవో వెంకటరావు దంపతులు ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పార్వతీపరమేశ్వరుల శాంతి కల్యాణోత్సవం కనులపండువగా జరిపించారు. క్రేన్ సాయంతో 50 అడుగుల ధ్వజస్తంభాన్ని ఆరోహణం చేయించారు. యాగశాల వద్ద ధ్వజారోహణంతో ఐదు రోజులపాటు జరిగిన ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఈఈ రాంబాబు, డీఈఈ రామరాజు, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రెండు మాధ్యమాల్లో బోధించాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు రావుల జగన్‌మోహన్‌రావు డిమాండు చేశారు. విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరులో శుక్రవారం ధర్నా జరిగింది. పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల, పెదబయలు మండలాల నుంచి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఎప్పటి నుంచో ఊరిస్తున్న వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మధ్యంతర భృతి (ఐఆర్) 30 శాతం ప్రకటించాలని డిమాండు చేశారు. ఏజెన్సీలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతినెలా జరుగుతున్న స్కూల్ కాంప్లెక్సు సమావేశాలను సాయంత్రం 4 గంటల్లోగా ముగించాల్సిన అవసరముందన్నారు. జీఓ నం. 3కి బదులుగా ఐదో షెడ్యూల్డ్‌లో వంద శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక విద్యార్థులను కలపకుండా ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకే ఉన్నత పాఠశాలలను నిర్వహించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ నాయకులు శ్యామ్‌సుందర్, శాంతకుమారి, సింహాచలం, స్వామినాయుడు, ధనుర్జయ్, సత్యారావు, భీమరాజు, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

చేసింది తప్పు.. తేరుకున్నాక కనువిప్పు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: టీనేజీ వయస్సులో చేసిన తప్పు రెండు కాళ్లు పోగొట్టుకునేలా చేసింది. ఇది భరించలేక తండ్రితో కలిసి ఆత్మహత్యాయత్నం పాల్పడగా తండ్రి మృతిచెందారు. కొంతకాలానికి తల్లి చనిపోయింది. చేసిన తప్పు కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఆ తరవాత తన తప్పు తెలుసుకున్నారు. బతుకు ఎంత విలువైనదో గుర్తించాడు. పట్టుదలతో జీవన పయనాన్ని కొత్తగా ప్రారంభించాడు.

అనకాపల్లిలోని కొట్నివీధికి చెందిన తూమి బాజ్జి, దుర్గకు ఇద్దరు సంతానం వీరిలో కుమారుడు శ్రీను 2003లో 19 ఏళ్ల వయస్సులో స్నేహితులతో కలిసి జూదం ఆడాడు. ఉన్న బంగారు ఉంగరం తాకట్టు పెట్టాడు. ఇంట్లో వారికి తెలిస్తే ఏమవుతుందోనన్న భయం.. పరువు పోతుందన్న అవమాన భారంతో లక్ష్మీదేవిపేట వద్ద రైల్వే పట్టాలపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రైలు చక్రాలు కాళ్లమీదగా వెళ్లడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే ఇతనిని కేజీహెచ్‌కు తరలించారు. రెండు కాళ్లు తొలగించిన వైద్యులు ఇతన్ని బతికించారు.

కుమారుడి స్థితిని చూసి తండ్రి బాజ్జి చలించిపోయాడు. ఇలా ఎందుకు చేశావంటూ ఏడ్చాడు. కాళ్లు లేని జీవితం వద్దంటూ శ్రీను చెప్పడంతో ఇద్దరం కలిసే చనిపోదామని ఆసుపత్రిలోనే తండ్రీ, కొడుకులు ఇద్దరూ పురుగు మందు తాగారు. వీరిలో శ్రీను చనిపోయినట్లుగా భావించి ఆసుపత్రి సిబ్బంది మార్చురీకి తరలించారు. ఇద్దరు వైద్యులు శ్రీనును పరిశీలించి కొనఊపిరి ఉన్నట్లు గుర్తించి వెంటనే చికిత్స అందించారు. కోమాలో ఉన్న శ్రీను 13 రోజుల తరవాత కళ్లు తెరిచాడు. ఇతని తండ్రి బాజ్జి పురుగుల మందు తాగి ఆసుపత్రికి కొంత దూరంలో మృతిచెందాడు. తండ్రి మృతిచెందాడని తెలిసి రోదించాడు. ఇలా రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చావు చివరి అంచుల వరకు వెళ్లి బతికిన శ్రీను తాను చేసిన తప్పు తెలుసుకుని ఏదైనా సాధించాలన్న తలంపుతో రెండు కాళ్లు లేకపోయినా పండ్ల దుకాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొన్నేళ్ల క్రితం తన తల్లి అనారోగ్యంతో మృతిచెందింది.

అనకాపల్లిలో పండ్ల కొట్టు నిర్వహిస్తున్న శ్రీను

ఒక్క క్షణం ఆలోచించి ఉంటే..: 'జీవితంలో తప్పు చేయొచ్చు. అపజయం రావచ్చు. కోరుకున్నది దక్కకపోవచ్చు. నిరాశకు గురై ఆత్మహత్య ఒక్కటే శరణ్యం అనుకోకూడదని' శ్రీను చెబుతున్నాడు. 'ఆనాడు జూదం ఆడడం, డబ్బు పోగొట్టుకోవడంతో తనతో పాటు కుటుంబ సభ్యుల పరువుపోతుందని భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను. ఒక్కక్షణం ఆలోచిస్తే తన జీవితం మరోలా ఉండేదన్నారు. అప్పటి నుంచి జూదం జోలికి పోలేదని, పండ్ల కొట్టు పెట్టుకుని స్వయం ఉపాధి పొందుతూ రోజుకు రూ.400 నుంచి రూ. 500 వరకు సంపాదిస్తున్నట్లు' తెలిపారు. ప్రభుత్వ పింఛన్ నెలకు రూ.6వేలు వస్తోందన్నారు.

1న జూలో చిత్రలేఖనం పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జూ పార్కులో మార్చి 1న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు జూ క్యూరేటర్ జి. మంగమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు జూలో జంతువులు, మొక్కలు, ప్రకృతి వంటి అంశాలపై.. 6 నుంచి 10వ తరగతి వారికి మనుషులు, వన్యప్రాణుల సహజీవనానికి తోడ్పడే ఔషధ మొక్కలు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ వంటి అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. వీటికి సంబంధించిన రంగులను ఇంట్లోనే సిద్ధం చేసుకోవాలన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు జూ లోపల ఉన్న బయోస్కోప్‌లో పోటీలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 94915 69344, 78936 22900 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఏప్రిల్ 4న రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల నిర్వహణ తేదీల్లో మార్పులు చేస్తున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ) అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 28 నుంచి ఎన్టీఆర్ జిల్లాలో జరగాల్సిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలను ఏప్రిల్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల పరీక్షల నేపథ్యంలో పలువురు అభ్యర్థన మేరకు వాయిదా వేశామన్నారు. సైక్లింగ్‌తో పాటు మాస్టర్స్ టెన్నిస్ (40 ప్లస్), బ్యాడ్మింటన్ పురుషులు, మహిళలు (35-40), అథ్లెటిక్స్ పురుషుల (35-40) పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల అథ్లెట్లు శాప్ వెబ్‌సైట్ sports.ap.gov.in లో నేరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు.

ఏయూ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు కీలకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు కీలక భాగస్వాములుగా ఉన్నారని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో శుక్రవారం ఏయూ జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల (అలుమ్ని) సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు విశ్వవిద్యాలయానికి నిజమైన జ్ఞాన సంపదగా నిలుస్తున్నారని చెప్పారు. వర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విభాగ పూర్వ విద్యార్థి, మాజీ ఎంపీ హర్షకుమార్ ఏయూ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) విశ్రాంత సంచాలకులు డాక్టర్ ఎం.రాజు, డాక్టర్ ఎన్.కుటుంబరావు, ఏయూ శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు, అడ్జంక్ట్ ప్రొఫెసర్ ఎ.యుగంధర రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

మంత్రి పర్యటనతో మేల్కొన్న అధికారులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రాంబిల్లి పర్యటన నేపథ్యంలో ఏపీఐఐసీ అధికారులు మేల్కొన్నారు. సెజ్ కంపెనీలకు వెళ్లే ప్రధాన మార్గంలో గుంతలను పూడ్చుతున్నారు. వెలగని దీపాలను పునరుద్ధరిస్తున్నారు. మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా అదనపు ఎస్పీ దేవప్రసాద్, పరవాడ డీఎస్పీ మోహనరావు చెప్పారు. బ్లూజెట్ కంపెనీ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లపై సీఐ నరసింగరావుకు పలు సూచనలు చేశారు. కంపెనీ ప్రతినిధి ప్రసాద్‌తో ఏర్పాట్లపై చర్చించారు. మంత్రితోపాటు భూమిపూజలో పాల్గొనే ప్రముఖులు, అధికారులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. కంపెనీ స్వాగత ద్వారాన్ని సుందరంగా అలంకరించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్‌కు నాన్ సెజ్‌లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే.

వేగ నిరోధకాలకు రంగులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక సెజ్‌లో వేలాది పరిశ్రమలు ఉన్నా, లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నా పట్టించుకోని ఏపీఐఐసీ అధికారులు మంత్రి నారా లోకేశ్ పర్యటన నేపథ్యంలో రోడ్లను ముస్తాబు చేశారు. అచ్యుతాపురం ఏపీఐఐసీ కార్యాలయం నుంచి పూడిమడక వరకు వేగ నిరోధకాలు నిర్మించినా వాహనదారులను అప్రమత్తం చేయడానికి ఇప్పటివరకు చొరవ చూపలేదు. తాజాగా గురు, శుక్రవారాల్లో వీటికి రంగులు వేస్తున్నారు.

క్రమశిక్షణతో విధి నిర్వహణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో పని చేసే ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే... ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆర్ఎం అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం ఆర్ఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్‌వైజర్ల డైరీ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎం మాట్లాడుతూ... ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేలా బస్సుల్ని కండీషన్‌లో ఉంచాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు బస్సు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, మద్దిలపాలెం మేనేజర్ ఉమామహేశ్వరరెడ్డి, గాజువాక మేనేజర్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు, తదితరులు

జాతీయ కార్యశాల ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 'లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమేటికల్ సైన్సెస్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ జ్యోతి వెలిగించారు. ఏయూ వీసీ మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో గణిత శాస్త్రం ప్రాధాన్యాలు వివరించారు. అనంతరం వివిధ వర్సిటీలను హాజరైన నిపుణులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆచార్య గంగాధర్ మిశ్రా, ఆచార్య పి.డి.ఎన్.శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, కె.శ్రీనివాస్, డాక్టర్ కృష్ణకుమారి, పి.కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఐఐఎంవీలో కార్నివాల్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఐఐఎం విశాఖపట్నం విద్యా సంస్థ ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక వేడుకలు (కార్నివాల్) శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విద్యా సంస్థలో విభిన్న రంగాల్లో రాణించిన విద్యార్థులను గుర్తిస్తూ ప్రకటించిన అవార్డులను బ్యాంక్ ఆఫ్ బరోడా (వాణిజ్య బ్యాంక్) అందజేసింది. ఉత్తమ విద్యార్థిగా ఆర్యకి పారెక్, క్రీడల్లో మహేంద్ర పటేల్, ఆల్ రౌండర్‌గా కె.చెరియన్‌లను ఎంపిక చేశారు. వీరికి రూ.31 వేలు చొప్పున చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఐఐఎంవీ అకాడమిక్ మేనేజరు రాయప్రోలు రాము, ప్రొఫెసర్ అమిత్ శంకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ అధికారులు సతీష్, సంపత్‌కుమార్, కె.తేజ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఐఐఎంవీ, బ్యాంక్ అధికారులు

చోరీ సొత్తు అందజేత

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీకి గురైన సొత్తును సేకరించి, శుక్రవారం సీపీ శంఖబ్రతబాగ్చి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. సూర్యాబాగ్ సమీప కమిషనరేట్‌లో నిర్వహించిన 'రికవరీ మేళా'లో సీపీ మాట్లాడారు. జనవరి నెలలో మొత్తం 45 చోరీ కేసులు నమోదయ్యాయన్నారు. ఆ మేరకు 76 మంది నిందితులను అరెస్టు చేసి, వారి రూ. 1,02,79,845 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ మొత్తాన్ని ఆధారాల సాయంతో బాధితులకు అందించామన్నారు.

న్యాయనిర్ణేతగా ఎంపిక

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని రామాటాకీస్ సమీప వాయుపుత్ర హెల్త్ క్లబ్ డైరెక్టర్ కిలాని గణేష్ 15వ జాతీయస్థాయి బాడీలిఫ్టింగ్ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపికైనట్లు ఏపీ బాడీలిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్.శివశంకర్ శుక్రవారం తెలిపారు. పోటీలు మార్చి 28, 29 తేదీల్లో పంజాబ్‌లో జరగనున్నాయి. గణేష్ ఇప్పటి వరకు 8 సార్లు జాతీయ స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం భారత బాడీ లిఫ్టింగ్ సమాఖ్య ఉపాధ్యక్షునిగా, దక్షిణ భారత, ఏపీ బాడీ లిఫ్టింగ్ సంఘాలకు కార్యదర్శిగా, జిల్లా సంఘానికి ఉపాధ్యక్షునిగా, విశాఖ జిమ్ ఓనర్స్ వెల్ఫేర్ సంఘానికి అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

3న అమ్మవారి ఆలయం మూసివేత

విశాఖపట్నం, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న పాతనగరంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ ఈఓ కె.శోభారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, ఆలయాన్ని మూసివేస్తామన్నారు. గ్రహణం వీడిన తర్వాత రాత్రి 8.30 గంటల సమయంలో సంప్రోక్షణ చేసి ఆలయాన్ని తెరుస్తామన్నారు. ఆ రోజు అన్నదానం రద్దు చేసినట్టు తెలిపారు.

JOBS

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

38 వేల తాబేళ్ల గుడ్ల సేకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆర్కే బీచ్, సాగర్‌నగర్, ఉప్పాడ, నాగమయ్యపాలెం తీరాల్లో దాదాపు 38 వేల తాబేళ్ల గుడ్లను సేకరించామని అటవీ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ప్రతి రోజూ రాత్రి పూట సముద్రంలో నుంచి ఇసుక తిన్నెల్లోకి వచ్చిన తాబేళ్లు గుడ్లు పెట్టిన తదనంతరం సాగర జలాల్లోకి వెళ్లిపోగా ఉదయం మత్స్యకారులు సేకరించి అటవీ శాఖ నెలకొల్పిన హేచరీల్లో (సంరక్షణ కేంద్రాల్లో) ఉంచుతున్నారన్నారు. పొదిగిన పిల్లలను మార్చి నెల నుంచి దశల వారీగా ఉన్నతాధికారుల సమక్షంలో సముద్రంలోకి విడిచిపెడతామన్నారు. గతేడాది డిసెంబరు చివరి వారంలో గుడ్ల సేకరణ ప్రక్రియను ప్రారంభించగా పొదిగేందుకు అనువైనవి జనవరి 13 నుంచి లభ్యమవుతున్నాయన్నారు. ఇలా ఇప్పటి వరకు సేకరించిన గుడ్లను నాలుగు హేచరీల్లో సంరక్షిస్తున్నట్లు తెలిపారు.

టిప్పర్ ఢీకొని మాజీ జవాను దుర్మరణం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై భారీ వాహనాలు యమదూతల్లా దూసుకొస్తూ వాహనచోదకులను చక్రాల కింద చిదిమేస్తున్నాయి. అక్కిరెడ్డిపాలెం కూడలి వద్ద శుక్రవారం వేగంగా వచ్చిన టిప్పర్ చక్రాల కింద నలిగి మాజీ జవాను దుర్మరణం చెందారు. గాజువాక ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకానినగర్‌కు చెందిన తాళడా గోపాలరావు(72) ఆర్మీలో జవానుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. శుక్రవారం ఉదయం స్కూటీపై గాజువాకలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి వెళ్తున్నారు. అక్కిరెడ్డిపాలెం కూడలి వద్దకు చేరుకునే సరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ బలంగా స్కూటీని ఢీకొంది. కింద పడిపోయిన గోపాలరావు మీదుగా లారీ చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

యూసీసీ టోర్నీ విజేత గెలాక్సీ జట్టు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: యూసీసీ క్రికెట్ పోటీల విజేతగా గెలాక్సీ సీసీ జట్టు, రన్నర్స్‌గా వైజాగ్ కోల్ట్స్ జట్టు నిలిచాయి. ఇరు జట్ల మధ్య శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో తొలుత వైజాగ్ కోల్ట్స్ జట్టు 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. జి.మనీష్ 39 పరుగులు చేశాడు. గెలాక్సీ జట్టు బౌలర్ హేమంత్‌రెడ్డి కేవలం 16 పరుగులిచ్చి 7 వికెట్లు తీశాడు. అందులో హ్యాట్రిక్ వికెట్లు నమోదు చేశాడు. తర్వాత గెలాక్సీ సీసీ జట్టు 16.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. జట్టులో హేమంత్‌రెడ్డి 53, పాండురంగరాజు 33 పరుగులు చేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా హేమంత్‌రెడ్డి, బెస్ట్ బౌలరుగా జి.మనీష్, బెస్ట్ బ్యాటర్‌గా హార్దిక్, ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా పి.అవినాష్ ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. విజేత, రన్నర్స్ జట్లకు ఏసీఏ మాజీ ఉపాధ్యక్షుడు పి.వి.ఆర్.ప్రశాంత్, ఏసీఏ గేమ్ డెవలప్‌మెంట్ జీఎం ఎం.ఎస్.కుమార్, రంజీ ట్రోఫీ ఎంపిక కమిటీ ఛైర్మన్ ఆర్.వి.సి.హెచ్.ప్రసాద్ చేతుల మీదుగా ట్రోఫీ, చెక్కులు అందించారు. కార్యక్రమంలో స్టేడియం ఇన్‌ఛార్జి జె.కె.ఎం.రాజు, యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి.ఆర్.మూర్తి, వై.వెంకటేష్, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు పి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్

'వైజాగ్ కే నా మద్దతు' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సినీనటులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్నాయి. శని, ఆదివారాల్లో జరిగే మ్యాచ్‌లు తిలకించేందుకు వచ్చే అభిమానులకు ఉచిత ప్రవేశమని సినీహీరోలు శ్రీకాంత్, తరుణ్ తెలిపారు. డాల్ఫిన్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టాలీవుడ్ నటులు, టీవీ నటులు, పోలీసులు, బ్యూరోకాట్లు, రాజకీయ నాయకులతో ఏర్పాటైన మొత్తం ఏడు జట్లలో 110 సెలబ్రిటీలు ఉన్నారన్నారు. రోజూ ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మూడు మ్యాచ్‌లు చొప్పున జరుగుతాయన్నారు. ఈ మ్యాచ్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువుకు, సీఎం సహాయనిధికి, ఇతర సహాయ కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం విశాఖను అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ... ఐపీఎల్ తరహాలో మ్యాచ్‌లు ఉంటాయని, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనలతో ప్రేక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. మ్యాచ్‌ల నిర్వహణకు విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సీపీ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అనంతరం పోటీల గోడపత్రికలు ఆవిష్కరించారు. సినీనటులు సుధీర్‌బాబు, అయ్యప్పశర్మ, ప్రిన్స్, ఖయ్యూం, ప్రభు, ప్రభాకర్, నిఖిల్, సామ్రాట్, నందకిశోర్, పవన్‌సాయి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడిని అడ్డగించి దోపిడీ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజవరం డెక్కన్ పరిశ్రమ కార్మికుడిపై గుర్తు తెలియని అల్లరి మూకలు దాడి చేసి గాయపరిచారు. బాధితుడు అడపా ఆనంద్ కథనం ప్రకారం.. గురువారం రాత్రి పరిశ్రమలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై పాల్తేరులోని ఇంటికి వెళుతుండగా ఎస్.నర్సాపురం దారిలో ఓ వ్యక్తి లిఫ్టు అడిగి ఎక్కాడు. కొంత దూరం వెళ్లిన తరవాత మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి అడ్డగించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి తనపై పిడిగుద్దులతో దాడి చేసి చరవాణి, పర్సు తీసుకుని పరారయ్యారు. తీవ్ర గాయాలతో తుని ఆసుపత్రిలో బాధితుడు చేరాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

(c) eenadu

సమస్యల పట్టు.. బూసీపుట్టు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ఆంధ్ర, ఒడిశా సరిహద్దులోని బూసీపుట్టు పంచాయతీలో మౌలిక వసతుల్లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఒకప్పుడు మావోయిస్టు ప్రాబల్య ప్రాంతంగా పేరున్న బూసీపుట్టు పరిధిలో 18 గ్రామాలున్నాయి. సుమారు రెండు వేల జనాభా ఉంది. ఇప్పటికీ రక్షిత తాగునీరు, విద్య, వైద్యం, పక్కా ఇళ్ల తదితర సదుపాయాలు లేవు. ఐదేళ్లకోసారి పాలకులు మారుతున్నా.. తమ బతుకులు మారడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో వసతులు సమకూరడం లేదని ఆందోళన చెందుతున్నారు.

రూఢకోట వెళ్తేనే వైద్యం

పంచాయతీ కేంద్రంలో ఆసుపత్రి లేకపోవటంతో బూసీపుట్టు, జామిగుడ, ఇంజరి, గిన్నెలకోట పంచాయతీలకు చెందిన 60 గ్రామాల ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం 15 నుంచి 25 కి.మీ. దూరంలో ఉన్న రూఢకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తోంది. అత్యవసర సమయాల్లో రోగులను డోలీలో బూసీపుట్టు తరలించి అక్కడి నుంచి వాహనాల్లో రూఢకోట, ముంచంగిపుట్టు ఆసుపత్రులకు చేరుస్తున్నారు. బూసీపుట్టులో పీహెచ్‌సీలో ఏర్పాటు చేస్తే.. పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని 80 గ్రామాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుంది.

ఊటనీరే దిక్కు

పంచాయతీలోని గ్రామాల్లో రక్షిత తాగునీటి పథకాల్లేవు. ఊటనీరు, గెడ్డ నీటినే గిరిజనులు తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేయకపోవడం, సౌరవిద్యుత్తు ఆధారంగా పనిచేసే నీటి పథకాలు మూలకుచేరడంతో ఇక్కట్లు తప్పడం లేదు. సుల్తాన్‌పుట్టు, కమ్మరిగొయ్యి, సరియాపల్లి తదితర గ్రామాల్లో రక్షిత నీటి సదుపాయం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

వారపు సంత.. తప్పని చింత

ప్రతి మంగళవారం బూసీపుట్టు కేంద్రంగా సంత జరుగుతుంది. ఒడిశా సరిహద్దులోని గ్రామాల నుంచి వేలాది మంది సంతకు వస్తుంటారు. సంతలో సదుపాయాల్లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చెట్ల కింద కర్రలతో షెడ్లు ఏర్పాటు చేసుకుని క్రయవిక్రయాలు సాగించాల్సిన పరిస్థితి. సంత ప్రదేశంలో షెడ్లు నిర్మించాలని, తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

శిథిల భవనాల్లో చదువులు

పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలల్లో వసతుల్లేవు. శిథిల భవనాల్లోనే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు సాగిస్తున్నారు. డి.కంఠవరం, సుల్తాన్‌పుట్టు, కెందుగుడ, సంతవీధి గ్రామాల్లో ఉన్న పైకప్పు రేకుల్లేని భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలదీ ఇదే పరిస్థితి. బూసీపుట్టులో భవనం శిథిలమై ఏళ్లు గడుస్తున్నా కొత్త భవనం ఊసే లేదు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

బూసీపుట్టులో అసంపూర్తిగా సచివాలయ భవనం

అసంపూర్తిగా నిర్మాణాలు

బూసీపుట్టులో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలు నాలుగేళ్ల కిందట ప్రారంభించి ఇప్పటికీ పూర్తి చేయలేదు. పంచాయతీ భవనం లేక సచివాలయ సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడకు 12 కి.మీ. దూరంలో ఉన్న కుమడ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. రైతు సేవా కేంద్ర భవనం అందుబాటులోకి రాకపోవడంతో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు అందించే పథకాలు, సేవలకు రైతులు దూరమవుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570
అరకులోయ: 63034 86346
చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ పంచాయతీ కొత్తులబయలు వెళ్లే మార్గంలో నాలుగేళ్ల కిందట కంకర పోసి రోడ్డు వేయకుండా వదిలేశారు. రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాం. – రామారావు, స్థానికుడు

✔: తారురోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు కోరుతూ ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు

పెదబయలు, న్యూస్‌టుడే: పాడేరు వెళ్లే మార్గంలో మంగబంద కల్వర్టు వద్ద రహదారి మధ్యలో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహన చోదకులు వేగంగా వస్తూ కల్వర్టు వద్ద గోతుల్లో అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. – రాంబాబు, మంగబంద

✔: రహదారి మరమ్మతుకు ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే పనులు చేపడతాం. – శ్రీదేవి, ఆర్‌అండ్‌బీ ఏఈ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీ కొత్తవలసలో రక్షిత తాగునీటి పథకం మోటారు మరమ్మతుకు గురైంది. గత్యంతరం లేక పొలాల్లోని ఊట నీటితో తాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నాం. – సింహాద్రి, స్థానికుడు

✔: వేసవి నేపథ్యంలో రక్షిత తాగునీటి పథకాలకు మరమ్మతు చేయిస్తాం. పంచాయతీ కార్యదర్శులతో కలిసి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడతాం. – మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ

అ వీ ఇ వీ

రక్షిత తాగునీటి ప్లాంటు ఏర్పాటు

చింతపల్లి, న్యూస్‌టుడే: విశాఖ పోర్టు అథారిటీ సహకారంతో పర్యాటకులు, గ్రామస్థుల సౌకర్యార్థం తాజంగిలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటైంది. జలాశయం వద్ద జలవనరుల శాఖకు చెందిన సామాజిక భవనంలో సీఎస్ఆర్ నిధులతో దీన్ని ఏర్పాటు చేసినట్లు పర్యాటక వికాస్ సంస్థ అధ్యక్షుడు చెట్టి శంకర్ చెప్పారు.

టమాటా రైతులకు తప్పని నిరాశ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో గిరిజన రైతులు నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తోంది. అరుకు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం వారపు సంతకు టమాటా నిల్వలు తీసుకొచ్చిన రైతులు కొనుగోలు చేసేందుకు ఎవరూ రాకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు.

గిరిజన సంక్షేమ శాఖకు దక్కని ప్రాధాన్యం

అనంతగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల పర్యవేక్షణకు సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రాధాన్యం దక్కలేదని ఆశ్రమ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్టాసి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో 90 శాతం గిరిజన సంక్షేమ పాఠశాలలే ఉన్నాయని.. పరీక్షల నిర్వహణలో చీఫ్, డీఓ, ఇన్విజిలేటర్ బాధ్యతలు ఒక్కటీ కేటాయించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

వీరభద్రపురానికి రహదారి కలేనా?

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పినకోట పంచాయతీ వీరభద్రపురం గ్రామానికి 2014లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఇప్పటికీ పూర్తి చేయలేదు. అసంపూర్తిగా రోడ్డును వదిలేయడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని పాంగి దేముడు, రాజు, అప్పలస్వామి తదితరులు కోరుతున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఎం.మాకవరం నుంచి నడింపాలెం జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో మెటల్ వేసి వదిలేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఇటీవల రిలే దీక్ష జరిగింది. ఎంపీపీ రమేష్‌బాబు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపి జాతీయ రహదారిపై బైఠాయించడంతో అధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మత్తుకు బానిసైతే జీవితం నాశనం

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: మిత్రులతో కలిసి సరదాగా అలవాటయ్యే మాదక ద్రవ్యాలు వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తాయని గొలుగొండ బీఆర్ అంబేడ్కర్ గురుకుల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు.

జోగుంపేట కార్యదర్శి తొలగింపు

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట సచివాలయంలో కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్‌ను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈనెల 17న తన స్వగ్రామం రోలుగుంట మండలం బుచ్చింపేటలో గ్రామదేవత పండగకు రవికుమార్ హాజరయ్యారు. ఈ క్రమంలో అక్కడ అశ్లీల నృత్యాలను అడ్డుకునేందుకు వచ్చిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో ఆయనపై కేసు నమోదు చేశారు. దీనిపై కలెక్టరు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ చెప్పారు.

సీపీఎస్ఈఏ మండల కార్యవర్గ ఎన్నిక

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ) పాడేరు మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మసాడ ఈశ్వరరావు, కోశాధికారి యువరాజ్ ఎన్నికను పర్యవేక్షించారు. మండల అధ్యక్షుడిగా ఉబ్బెటి నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోయిన కోటేశ్వరరావు, కార్యదర్శిగా రమేష్, గౌరవ అధ్యక్షుడిగా హరిబాబు, సభ్యులను ఎన్నుకున్నారు. సీపీఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మార్చి 1న విశాఖ కేంద్రంగా సాగర ఘోష కార్యక్రమం చేపట్టనున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు మోరి మోహన్‌బాబు చెప్పారు. రవికుమార్, సింహాచలం, శ్రీనివాస్, స్వామినాయుడు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

వినతుల పరిష్కారం వేగవంతం

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీదారులు అందించే వినతుల పరిష్కారం వేగవంతం చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. వేర్వేరు సమస్యలపై 95, రెవెన్యూ క్లినిక్‌కు 30 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి శుక్రవారం రెవెన్యూ క్లినిక్‌కు మండల రెవెన్యూ అధికారులు, ఉప తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లు, వీఆర్వోలు హాజరుకావాలన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడంతోపాటు పరిష్కరిస్తామన్నారు. తాగునీరు, అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్లు, పక్కా ఇళ్లు, బీటీ రోడ్ల మంజూరు కోరుతూ పలువురు వినతులు అందజేశారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సాహిత్

కులగణన శిక్షణ తరగతులు ప్రారంభం

కులగణనకు సంబంధించి శిక్షణ తరగతులను కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మూడు రోజుల శిక్షణ కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో అంబేడ్కర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి ప్రసాదరావు, ఎన్నికల శిక్షకులు జగన్నాథం, త్రినాథరావు, అనిల్‌కుమార్, శివరామ్‌కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

శిథిల భవనం చెంతనే ఆటలు

భవనం వద్ద ఆడుకుంటున్న విద్యార్థులు

జి.మాడుగుల మండలం కొత్తూరు బాలుర ఆశ్రమ పాఠశాల-1 వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరింది. నూతనంగా నిర్మించిన భవనంలోకి వసతిగృహ విద్యార్థులను మార్చారు. రెండేళ్లకుపైగా ఈ భవనాన్ని వినియోగించడం లేదు. స్లాబు పెచ్చులు, శిథిలాలు ఊడి పడుతున్నాయి. దీనికి సమీపంలో విద్యార్థులు ఆడుకుంటున్నారు. ఇటీవల పాలమామిడి పంచాయతీ వనభంగిపాడులో పాఠశాల భవనం కూలిన ఘటనను గుర్తు చేస్తూ ఏదైనా ప్రమాదం జరగకముందే భవనాన్ని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జి.మాడుగుల

సాంకేతికతను అందిపుచ్చుకోండి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబ్బాయి సూచించారు. స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఐదు రోజులుగా జరుగుతున్న డ్రోన్ పైలట్ శిక్షణ శుక్రవారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. రోబోర్ట్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. సమన్వయకర్త పీఎం ఉషా, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘురాల్, మహిళా సాధికారిత కన్వీనర్ నిర్మల, ఐక్యూ సమన్వయకర్త కోటేశ్వరరావు, లావణ్య, ప్రసన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రోన్ పైలట్ శిక్షణకు హాజరైన విద్యార్థులు

వనుగుమ్మలో అంగన్‌వాడీ, పెసా సభ్యుల ర్యాలీ

మేజర్లు అయ్యాకే వివాహాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: యుక్త వయసు వచ్చిందని వివాహాలు చేయవద్దని, ఇద్దరూ మేజర్లు అయ్యాకే చేయాలని సీడీపీఓ మండల కార్యదర్శి శంకరరావు సూచించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా నేరమని పేర్కొన్నారు. వనుగుమ్మలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పెసా కమిటీ సభ్యులు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వరుడి వయసు 21, వధువు వయసు 18 ఏళ్లు నిండాలని చెప్పారు. సూరమ్మ, రామదాసు, దేవా, చండాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించండి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రం అరకులోయలో ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ సహకరించాలని ఎంపీడీవో లవరాజు కోరారు. పంచాయతీ, సచివాలయ ఉద్యోగులతో శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దుకాణాలు, రోడ్లకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మహేష్‌పాత్రుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరకులోయలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

మెరుగైన పారిశుద్ధ్యంతో వ్యాధులు దూరం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడితే వ్యాధులు దూరమవుతాయని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ సుభద్ర చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన చెత్త సేకరణ రిక్షాలు, బుట్టలను పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఎంపీపీ సీతమ్మ, ఎంపీడీఓ ధర్మారావు, నాయకులు శాస్త్రిబాబు, బలరామ్, భాగ్యవతి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

1న మెగా వైద్య శిబిరం

సీలేరు, న్యూస్‌టుడే: దారకొండలో మార్చి 1న మెగా వైద్య శిబిరం ఏర్పాటు కానుంది. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏనుగుబయలు రామాలయం ఆవరణలో జరిగే శిబిరంలో గీతం వైద్య కళాశాలకు చెందిన నిపుణులు రోగులను పరీక్షించి మందులు ఇవ్వనున్నారు. రక్త పరీక్షలు చేస్తారని నిర్వాహకులు చెప్పారు.

2న అలేక్ మహిమ జాతర

అరకులోయ, న్యూస్‌టుడే: చినలబుడు పంచాయతీ ఊటగుడలో మార్చి 2న అలేక్ మహిమ జాతర జరగనుంది. విశ్వశాంతి బాల లీల ఉత్సవాన్ని పురస్కరించుకుని ఒడిశాలోని డెంకనాల్ నుంచి అలేక్ భక్తులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: తురాయిగుడ, కరాయిగుడ గ్రామాల్లో మార్చి 2 నుంచి జరగనున్న అలేక్ మహిమ బాలలీల జాతర సందర్భంగా శనివారం నుంచి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వార్డు సభ్యులు రాజ్‌కుమార్, రాజు చెప్పారు. ఆసక్తి ఉన్న జట్లు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 94949 95333, 9492 28818 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నేటి నుంచి ప్రజా చైతన్య సదస్సులు

మాకవరపాలెం: వికసిత్ భారత్ గ్రామ సంవాద్ పేరుతో గ్రామాల్లో ప్రజా చైతన్య సదస్సులు నిర్వహించనున్నారు. మార్చి 28 వరకు గ్రామాల్లో వీబీజీ రామ్ జీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఉపాధి శ్రామికులకు 125 రోజుల పనికి చట్టబద్ధమైన హామీ, నిరుద్యోగ భృతి, పారదర్శకంగా చెల్లింపులు తదితర విషయాలను తెలియజేయనున్నారు.

కోమళ్లపూడిలో జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కోమళ్లపూడిలో శుక్రవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. బురదవాని చెరువు మధ్యలో ఈ నెల 23న శివపార్వతుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. గట్టుపై జ్యోతిర్లింగాలు, ధ్వజస్తంభం, ఆలయ ముఖద్వారాన్ని నిర్మించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే రాజు, విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, చక్కెర పరిశ్రమ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, విగ్రహ దాత బుదిరెడ్డి దేముడుబాబు తదితరులు శివపార్వతులను దర్శించుకుని పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శివపార్వతులను దర్శించుకుంటున్న భక్తులు

శతశాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక తరగతులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని గిడ్డి వరలక్ష్మి చెప్పారు. జడ్పీ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారికి పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా రోజూ సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుడు చిట్టినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

దర్జీల జీవనం దుర్భరం

నేడు టైలర్ల దినోత్సవం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఫ్యాషన్ మోజు పల్లెటూర్లకూ పాకింది. రెడీమేడ్ దుస్తుల వినియోగం పెరగడం దర్జీల జీవితంపై ప్రభావం పడుతోంది. ఒకప్పుడు గ్రామాలు, పట్టణాల్లో టైలర్లకు డిమాండు ఉండేది. పండగలు, పెళ్లిళ్ల సీజన్‌లో వారికి చేతినిండా పని దొరికేది. ఇప్పుడా పరిస్థితి లేదు. దుస్తులు కుట్టడానికే పరిమితమైతే దర్జీ వృత్తిలో రాణించడం కష్టం. కుట్టు పనితో పాటు మగ్గం వర్క్, కంప్యూటర్ డిజైనింగ్ వర్క్ నేర్చుకుని నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరముంది. చింతపల్లిలో దశాబ్దాల కిందటే దర్జీలందరూ ఓ సంఘంగా ఏర్పడ్డారు. 150 మందికిపైగా సభ్యులుగా ఉన్నారు. వీరికి ప్రభుత్వ గుర్తింపూ ఉంది. ఏటా దర్జీల దినోత్సవం రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తమ తర్వాత ఈ వృత్తిలో కొనసాగే వారే లేరని సంఘ సభ్యుడు రెహమాన్ చెబుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా కుట్టు పనిచేస్తున్న సీనియర్ దర్జీలకు ప్రభుత్వం పింఛను సదుపాయం కల్పించడంతోపాటు నూతన సాంకేతికతపై అవగాహన కల్పించేలా వర్క్‌షాపులు నిర్వహించాలని కోరుతున్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

సీలేరు, న్యూస్‌టుడే: స్థానిక శివాలయంలో ఉమామహేశ్వరుల కల్యాణ మహోత్సవం గురువారం సాయంత్రం కనులపండువగా జరిగింది. మహాశివరాత్రి తర్వాత కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సీలేరు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణం విశేషాలను వేదపండితులు రామశర్మ వివరించారు. శనివారం కల్యాణమూర్తుల ఊరేగింపు, సోమవారం భక్తులు అన్నసంతర్పణ జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

కల్యాణంలో దంపతులు

పోతురాజుబాబు విగ్రహ ప్రతిష్ఠ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఆర్వీనగర్‌లో నూకాలమ్మ ఆలయం ఎదుట శుక్రవారం పోతురాజుబాబు విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. మూలపర్తి దారబాబు, మండి అర్జున్, సొలభం లక్ష్మి, నరసింహమూర్తినాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేశారు. ఆర్వీనగర్ యువజన సంఘం సభ్యులు అంజి, గోపి, శ్రీను, మాజీ సర్పంచి పసుపులేటి రామకృష్ణ పాల్గొన్నారు.

నత్తనడకన నిర్మాణాలు.. విద్యార్థులకు అవస్థలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన భవనాల నిర్మాణాలు నత్తనడకన సాగుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరాయిపంచన. రేకుల షెడ్లలో, చెట్ల కింద, పాకల్లో చదువులు సాగిస్తున్నారు. సర్వశిక్షా, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో మంజూరైన భవనాల పనులు ముందుకుసాగడం లేదు. టొంగికోట, గర్రం, దొమినిపుట్టు, కెందుపుట్టు, అరబీరు, కొసొంపుట్టు, బంగురుపల్లి, గొడుగులపుట్టు, ముక్కిపుట్టు, సిర్లిమెట్ట, కుతుడ, నడుమూరు గ్రామాల్లో పాఠశాలలకు భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.13 లక్షలు కేటాయించారు. దొమినిపుట్టులో నిర్మాణం పూర్తయింది. మిగతా చోట్ల నత్తనడకన సాగుతున్నాయి. టొంగికోటలో భవన నిర్మాణం పూర్తికాక, దాతలు నిర్మించిన రేకుల షెడ్డులో ఒకే గదిలో ఐదు తరగతులు నిర్వహిస్తున్నారు. కిలగాడ పంచాయతీ తరిగెడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం పనులు నిలిచిపోవడంతో పాకలో తరగతులు కొనసాగుతున్నాయి.

దాతలసాయంతో నిర్మించిన గదిలో చదువుతున్న విద్యార్థులు

పునాదుల్లోనే..

సుత్తిగుడ, పెదపేట, చీపుకుచింత, రంగిలిసింగి, బొండాపుట్టు గ్రామాల్లోని పాఠశాలలకు గత ప్రభుత్వం నాడు- నేడు కింద భవనాలు మంజూరు చేసింది. తొలి విడతలో మంజూరైన నిధులతో పునాదులు వేశారు. రెండో విడత నిధులు విడుదల చేయకుండా రద్దు చేయడంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. బొండాపుట్టులో పాకలో, మరుగుదొడ్ల నిర్వహణకు నిర్మించిన గదుల్లో చిన్నారులు చదువులు సాగిస్తున్నారు. చీపుకుచింతలో రేకులషెడ్డులో ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారు. నందిమెట్ట, పెదపేట గ్రామాల్లో వంట షెడ్డులో, రంగిలిసింగిలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిర్మించిన షెడ్డులో తరగతులు కొనసాగుతున్నాయి. సుత్తిగుడలోనూ వంటషెడ్డు, మరుగుదొడ్డి గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. అసంపూర్తి భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

టొంగికోటలో పిల్లర్ల దశలో ఉన్న పాఠశాల నిర్మాణం

సూచీలు ఇలా.. ఎటెళ్లాలో తెలిసేదెలా?

వాహనాలపై దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఏ దిక్కున వెళ్తే ఎక్కడకు వెళ్తారు, దూరం తెలిపే సూచీలు దిక్కులు చూస్తున్నాయి. ఏడాదిగా ఇదే పరిస్థితి ఉన్నా ఆర్అండ్‌బీ అధికారులు సరిచేసేందుకు చర్యలు చేపట్టకుండా వదిలేశారు. పెదబయలు - పాడేరు మార్గంలో గుత్తులపుట్టు వద్ద సూచీ పూర్తిగా ఒరిగి చెట్టును ఆనుకొని ఉంది. చింతలవీధి వద్ద అరుకు, పాడేరు, చింతపల్లి ప్రాంతాలకు ఎటు వెళ్లాలో తెలిపే బోర్డు పడిపోయింది. – న్యూస్‌టుడే, పెదబయలు

ఘాట్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం

చింతపల్లి, న్యూస్‌టుడే: లంబసింగి ఘాట్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. చింతపల్లి వైపు వస్తున్న భారీ ట్యాంకరు మలుపులో సాంకేతిక సమస్యతో ఆగిపోయింది. రోడ్డుకు ఇరువైపులా ఆర్టీసీ బస్సులు, వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్సై వీరబాబు సిబ్బందితో అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మలుపులో నిలిచిన వాహనాలు

రోడ్డు ప్రమాదంలో ఫాదర్‌కు తీవ్రగాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: చింతలపూడి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మర్రివాడ పంచాయతీ గుడ్లపల్లి గ్రామానికి చెందిన ఫాదర్ బోండ్ల వెంకటస్వామి తీవ్రంగా గాయపడ్డారు. మైదాన ప్రాంతం నుంచి స్కూటీపై వస్తూ ప్రమాదానికి గురయ్యారు. తలకు గాయం కాగా, ఆయన్ను 108 అంబులెన్స్‌లో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో శుక్రవారం ఉదయం విశాఖ కేజీహెచ్‌కు పంపారు. పశువులు అడ్డుగా రావడంతో ప్రమాదం జరిగిందా, ఏదైనా వాహనం ఢీకొందా అన్నది తేలాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిశోర్ వర్మ చెప్పారు.

ప్రథమ చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో
పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారి వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరి పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ముల్లిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జక్‌మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాన్ని తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రపాల్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని హైదరాబాద్‌లో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోయారు. మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కోటేశ్వరపురం ఆర్‌ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితుడితో కలిసి పరామర్శకు వెళ్లారు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం మళ్లీ చిగురించి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు జీవిత కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆదరువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం పాటించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో... స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ‘2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్నుంచి రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభ సంఘానికే చట్టబద్ధత లేకపోతే ఎలా?’ అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. ‘నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా’ అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. ‘మాపైన ఒత్తిడి ఏమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి’ అని తెలిపారు. నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. ‘మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తిరుమల బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం’ అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభాసంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జల వనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా చేపట్టారు. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్ వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు జారీ చేసింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా. . టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవులప్పుడు వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనివల్ల టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకూ అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. ముందుముందు వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. ముందుముందు అదీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేరకు ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్లు అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశవ్యాప్తంగా ఐదు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

అనకాపల్లి సుందరీకరణకు ప్రణాళికలు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ తెలిపారు. జాతీయ రహదారి బైపాస్ నుంచి శారదా నది వంతెన వరకు, పూడిమడక కూడలి నుంచి గుండాల కూడలి వరకు ఉన్న 265 ఎల్ఈడీ రోప్ లైట్స్‌ను శుక్రవారం నాయకులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ట్రాఫిక్ సీఐ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

★ పట్టణంలోని జనసేన కార్యాలయంలో శుక్రవారం వివిధ సమస్యలపై నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ వినతులు స్వీకరించారు. వీటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మార్చి 8న నూకాంబిక ఆలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వాన పత్రికను దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, సహాయ కమిషనర్ శ్రీధర్ అందించారు.

లైట్స్‌ను ప్రారంభిస్తున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామకృష్ణ, అధికారులు, నాయకులు

స్వచ్ఛరథం ప్రారంభం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఆమె క్యాంపు ఆఫీసు వద్ద ప్రారంభించారు. స్వచ్ఛరథం రోజుకు ఒక పంచాయతీలో ప్రజల నుంచి పొడి చెత్తను తీసుకుని, చెత్త విలువ ఆధారంగా నిత్యావసర సరకులు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీఓ మీనాకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పరిపాలనాధికారి రమేష్‌బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం వద్ద హోంమంత్రి అనిత, అధికారులు

కాలుష్యం గుప్పెట్లో ఉప్పుటేరు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కాలుష్యం నుంచి కాపాడాలని మత్స్యకారుల మౌనరోదనలు ఉప్పుటేరులో కలిసిపోతున్నాయి. ఫార్మా, రసాయన పరిశ్రమలు పుణ్యమా! అని ఉప్పుటేరు నల్లగా మారుతోంది. దీనిపై ఆధారపడి వేలాది మంది మత్స్యకారులు, వందలాది రైతులు ఉన్నారు. ఉప్పును పండించడానికి అవస్థలు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరుసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని పూడిమడకకు చెందిన మత్స్యకార నాయకుడు చేపల తాతయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత జలాలతో చేపల చనిపోవడం, ఇదే నీటితో ఉప్పును తయారుచేయడం వల్ల వేలాదిమంది అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నల్లగా మారిన ఉప్పుటేరును చూపుతున్న స్థానికుడు

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొప్పాక వంతెన వద్ద నిర్మానుష్య ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. శుక్రవారం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. 45-50 ఏళ్ల వయసు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఐదు రోజుల క్రితం వ్యక్తి మృతిచెందడంతో గుర్తుపట్టలేని విధంగా మృతదేహం మారింది. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి శరీరంలోని ఎముకలకు గాయాలు ఉన్నట్లు గుర్తించామని, దీన్ని పరీక్షకు పంపినట్లు ఫోరెన్సిక్ వైద్యులు రాకేష్ తెలిపారు. విషప్రయోగం జరిగి ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వివరాలు తెలిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయి. 5.6 అడుగుల ఎత్తు, ఆకుపచ్చ రంగు హాఫ్ హ్యాండ్స్ టీ షర్టుపై నలుపు రంగు కాటన్ షర్టు ధరించి ఉన్నాడు. మెడలో పూసల దండ ఉంది. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రావణి

అక్రమ లేఅవుట్లపై చర్యలు

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో అనుమతులు లేని లేఅవుట్లలో రోడ్లు, కాలువలను వీఎంఆర్‌డీఏ సహాయ ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలగించారు. నిబంధనలను అతిక్రమించి పనులు చేపడితే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రెండు అక్రమ లేఅవుట్లలో పనులు నిలిపివేశామన్నారు. ఈయన వెంట మునగపాక కార్యదర్శి రమేష్ ఉన్నారు.

నిరుపేద గిరిజనులకు సాయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నిరుపేద గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టేలా వనవాసి కల్యాణ యోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పౌర్ణమి సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.కె.వి.ఎ.నారాయణరావు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సాయం అందించడం అభినందనీయమన్నారు. భారత వికాస పరిషత్ రీజనల్ కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ మార్చి 1న దేవరాపల్లి మండలం చింతలపూడిలో 60 నిరుపేద గిరిజన కుటుంబాలకు వంటపాత్రలతో పాటు రగ్గులు అందజేస్తామన్నారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీతో పాటుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. నిర్మలా ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పిళ్లా నిర్మల, భారతవికాస పరిషత్ అనకాపల్లి శాఖ అధ్యక్షులు ఎన్‌ఏబీవర్మ, పౌర్ణమిసేవా సంస్థ కార్యదర్శి పెతకంశెట్టి ఆదికోటి పాల్గొన్నారు.

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 37 అంశాలతో అజెండా కాపీలను కార్పొరేటర్లకు అందజేశారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

పరీక్షా కేంద్రాల వద్ద బైక్‌లతో హల్‌చల్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద బైక్‌లపై చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తున్న యువకులకు రూ.10,070 అపరాధ రుసుం విధించామని సీఐ ధనుంజయరావు చెప్పారు. వీరిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కేంద్రాల వద్ద అమిత వేగంతో ద్విచక్రవాహనాలను నడుపుతూ ఫీట్లు చేస్తున్న వీరు పరీక్షలు రాయడానికి వస్తున్నవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా ప్రవర్తిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

యువకులకు కౌన్సెలింగ్ చేస్తున్న సీఐ ధనుంజయరావు

ఏటికొప్పాక లక్కబొమ్మల పరిశీలన

లక్కబొమ్మల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఏటికొప్పాకలో లక్కబొమ్మలను పరిశీలించారు. వీరంతా బస్సులో ఏటికొప్పాక చేరుకున్నారు. అక్కడ హస్తకళాకారులు తయారుచేస్తున్న బొమ్మలను చూసి కళాకారులతో మాట్లాడారు. జాతీయస్థాయి అవార్డు పొందిన కళాకారులను కలిసి వారి నైపుణ్యాన్ని తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుశీల తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు అందిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి సబ్‌జైలును శుక్రవారం మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు, న్యాయమూర్తి పి.విజయ తనిఖీ చేశారు. ఇక్కడ రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. వీరి సమస్యలు తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఆరోగ్యం బాగాలేకపోతే వైద్య సేవలు అందిస్తామన్నారు. జైలులో సమస్యలుంటే చెప్పాలని కోరారు. జైలు ఆవరణ పరిశీలించారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ పి.సుబ్బారావు, ప్యానెల్ న్యాయవాది బి.హరిశంకరరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి పి.విజయ

సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తికి చర్యలు తీసుకోండి

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే **కొణతాల రామకృష్ణ** కోరారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2007లో ఈ ప్రాజెక్టు మొదలు పెట్టారని, 2017లో చంద్రబాబు జీవో ఇచ్చి టెండర్లు పిలిచారన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పనులను పట్టించుకోలేదన్నారు. ఇది పూర్తయితే ఉత్తరాంధ్రకు ఎనిమిది లక్షల సాగునీరు అందుతుందన్నారు. విశాఖకు 3.20 లక్షల ఎకరాలు, విజయనగరంలో 3.9 లక్షల ఎకరాలు, నర్సీపట్నంలో 75 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు రూ.600 కోట్లు కేటాయించారన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ చేపట్టి ఎనిమిదేళ్లు అవుతున్నా చెల్లింపులు ఇవ్వలేదన్నారు.

రౌడీషీటర్ దారుణ హత్య

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదుహత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. మాడుగుల మండలంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. ఒమ్మలి, సత్యవరం, గాదిరాయి గ్రామాల సమీపంలో రోడ్డు పక్కనే రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహం ఉండటం పలువురు వాహనదారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు జంపెన గ్రామానికి చెందిన పెచ్చేటి ఉపేంద్ర(27)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చోడవరం తరలించారు. తండ్రి పెచ్చేటి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాల ప్రకారం.. హత్యకు గురైన ఉపేంద్ర గతంలో జిల్లాలో ఐదుగురిని హత్య చేశాడు. మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు హత్యలు, మాకవరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు హత్యలు, మునగపాక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక హత్య చేసినట్లు కేసులున్నాయి. దీంతో పాటు మాడుగుల పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. ఇటీవల విజయనగరం జిల్లా వేపాడలో రెండు చోరీ కేసులు కూడా నమోదయ్యాయి. దీనిపై జైలు శిక్ష అనుభవిస్తూ బెయిల్‌పై గ్రామానికి వచ్చాడు. అదే అదనుగా చూసుకొని శత్రువులే ఈ పని చేసి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటన స్థలాన్ని శుక్రవారం ఉదయం పోలీసులు పరిశీలించి ఆధారాలు సేకరించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో కె.కోటపాడు సీఐ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జంపెన, ఒమ్మలి, గాదిరాయి, సత్యవరం తదితర గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఉపేంద్ర (పాతచిత్రం)

నిషేధిత భూముల తొలగింపులో అక్రమాల్లేవు

2.49 ఎకరాల్లో మార్కెట్ యార్డుకు సేకరించిన 1.38 ఎకరాలు పోగా..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి నార్త్ సర్వే నంబరు 1539/5లోని 2.49 ఎకరాల నిషేధిత భూమిలో ఎలాంటి అక్రమాలు జరగలేదని రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అనకాపల్లి అధ్యక్షులు సింగంపల్లి వాసు, కార్యదర్శి వై.శ్రీరామమూర్తి తెలిపారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణానికి చెందిన కాండ్రేగుల సూరి అప్పారావు తనకు 2.49 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చిందని... దీన్ని 22ఏ నుంచి మినహాయించాలని 2017లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇది దేవాదాయ శాఖ పరిధిలో ఉండడంతో ఈ దరఖాస్తును అప్పటి కలెక్టర్ తిరస్కరించారన్నారు. 2021లో అప్పారావు భార్య చినతల్లి తిరిగి దరఖాస్తు చేసుకున్నారన్నారు. రికార్డులు పరిశీలించగా 2.49 ఎకరాల్లో 1.38 ఎకరాలు మార్కెట్ యార్డుకు ఇవ్వడంతో దీనికి సంబంధించిన నష్ట పరిహారాన్ని కోర్టులో జమచేసినట్లు తెలిసిందన్నారు. కాండ్రేగుల చినతల్లి దరఖాస్తు చేసుకున్న మిగిలిన 1.11 ఎకరాల భూమి దేవాదాయశాఖ పరిధి 22ఎ(1)సీ కింద ఉందన్నారు. ప్రభుత్వం సేకరించిన భూమిని సంరక్షించుకోడానికి 22ఎ 1బీలో చేర్చే అధికారం కలెక్టర్‌కు ఉందన్నారు. దీని ప్రకారం భూమిని సంరక్షించారే తప్ప ప్రైవేటు వ్యక్తులకు అప్పగించలేదన్నారు. 1.11 ఎకరాల భూమి దేవాదాయశాఖ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు కొటారి సురేష్‌నాయుడు, విజయ్‌కుమార్, పీవీ రత్నం, జయశ్రీ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు

(c) eenadu

పింఛన్ల పంపిణీ నేడే

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మార్చి 1 ఆదివారం రావడంతో ఫిబ్రవరి పింఛన్లను ఈ నెల 28న పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జిల్లాకు రూ.109.79 కోట్లను ప్రభుత్వం విడుదల చేయగా అధికారులు బ్యాంకుల్లో నగదును శుక్రవారం ఉపసంహరించారు. శనివారం ఉదయం అధికారులు ఇంటింటికీ వెళ్లి సొమ్ము పంపిణీ చేయనున్నారు.

మంగళాద్రివాసా.. మహిమాన్విత రూపా..

సింహ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు. తరలివచ్చిన భక్తజనం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆరో రోజైన శుక్రవారం ఉదయం స్వామివారిని చిన్న శేషవాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ... రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సింహవాహనంపై విహరించారు. మాల్యవంతం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువులో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, ఆత్మవిశ్వాసం, మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి.
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్స్, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

విద్యా అవని.. విజ్ఞాన గని..!

ఫలితాలు, మేధస్సు షేరింగ్

- ప్రయోగాత్మక, నైపుణ్యాత్మక అంశాలకు అభ్యాసంలో పెద్దపీట
- జాతీయ సైన్స్ దినోత్సవం నేడు

ఈనాడు – అమరావతి

ఆలోచనలకు ఆకాశమే హద్దు.. అవకాశాలు అనంతం.. ఆవిష్కరణలకు నెలవులెన్నో.. బోధన.. తరగతి గదులను దాటి.. ప్రపంచాన్ని చదవమంటోంది. సమస్యలివిగో కొంగొత్త పరిష్కారాలు చూపండంటూ ఛాలెంజ్ విసురుతోంది. ఆరోగ్యం మొదలు.. అంతరిక్షం వరకు అన్నీ ప్రయోగశాలలే. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అనేక విద్యాలయాలు కొత్త ఆవిష్కరణలకు వేదికలుగా నిలుస్తున్నాయి. విజ్ఞాన్స్ వర్సిటీలో ఇటీవల రాకెట్ ప్రయోగాలు ఆకట్టుకోగా.. అంతకుముందు కేఎల్‌యూ వేదికగా సాగిన ఉపగ్రహ ప్రయోగాలు ఆలోచింపజేశాయి. రెండేళ్ల క్రితం కేఎల్ శాట్ ప్రయోగించగా.. గతేడాది ఒకే రోజు కేఎల్‌శాట్-2, క్యాన్‌శాట్, కేఎల్‌జాక్.. ఇలా మూడు ఉపగ్రహాలను నింగిలోకి ప్రయోగించింది. ప్రస్తుతం ఫెమ్టో శాటిలైట్స్ తయారీపై దృష్టి పెట్టింది. ఆర్వీఆర్‌జేసీలో పోలీస్ హ్యాకథాన్, అగ్రి హ్యాకథాన్ మేధోశక్తిని బహిర్గతం చేశాయి. వీఐటీ-ఏపీ, ఎస్ఆర్ఎం, వీవీఐటీ.. ఇలా అనేక విద్యాలయాలు నిర్వహించిన సాంకేతిక సదస్సులు విద్యావిధానాల్లో మార్పులకు అద్దం పడుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీపై కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నాయి. ఎన్ఈసీ కళాశాల విద్యార్థులు గతంలో మినీ రాకెట్‌ను ప్రయోగించారు.

కేఎల్‌యూలో ఉపగ్రహ ప్రయోగం

కలిసి నడుద్దాం.. కొత్తగా పరిశోధన చేద్దాం.. అంటూ కొన్ని పారిశ్రామిక, వ్యవసాయ, వైద్య రంగాల్లోని ప్రైవేటు సంస్థలు.. అమరావతి, విజయవాడలోని కొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. వైద్యరంగ అనుబంధ కోర్సుల్లో ఆర్థిక సహకారం అందిస్తుండడం ఆసక్తికరం.

> గుంటూరుకు చెందిన శిరీష బండ్ల, తెనాలికి చెందిన దివ్య సూక్ష్మ ఉపగ్రహాల తయారీలో చూపిన ప్రతిభ, గుంటూరులో స్థిరపడిన కడపవాసి హర్షవర్ధన్ నాసాలో కొలువు సాధించడం యువతరానికి స్ఫూర్తిగా నిలిచాయి.

పేటెంట్ల వేటలో...

దివ్యాంగులకు కాళ్లు, చేతులు తయారు చేయడం, అద్దకం పరిశ్రమలో జలసంక్షోభాన్ని నివారించడానికి ప్రయోగాలు.. వాతావరణ మార్పులపై అధ్యయనం.. రహదారి ప్రమాదాల నివారణ.. బాలికల భద్రత... డ్రోన్ల తయారీలో ఆధునికత.. కొండ ప్రాంతాల్లో వాహన ప్రమాదాలను అడ్డుకునే వ్యవస్థలు... ఇలా అనేక కోణాల్లో పరిశోధనలు, పేటెంట్లు దక్కించుకునేందుకు విద్యాలయాలు కృషి చేస్తున్నాయి. వీటికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) సహకరిస్తోంది.

కొత్త వంగడాల సృష్టి..

మంత్రి అచ్చెన్నాయుడు నుంచి అవార్డు స్వీకరిస్తున్న ప్లాంటు బ్రీడింగ్ ప్రధాన శాస్త్రవేత్త సతీష్‌బాబు

లాంఫాం ప్లాంటు బ్రీడింగ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి సతీష్‌బాబు మినుము, పెసర పంటలపై పరిశోధనలు చేశారు. మినుములో అధిక దిగుబడులిచ్చే 15 వంగడాలు, పెసరలో 10 రకాలకు రూపకల్పన చేశారు. వీటిని రైతులు వినియోగించడంతో అధిక దిగుబడుల సాధనలో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. మినుము ఎల్‌బీజీ-584, 904, 932.. పెసరకు సంబంధించి ఎల్‌జీజీ-607, 630, 574 వంగడాలు పల్లాకును తట్టుకుని అధిక దిగుబడులిచ్చాయి. డాక్టర్ ఎ.వి.కృష్ణయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.

దిగుబడుల వృద్ధి

ప్లాంటు బ్రీడింగ్ శాస్త్రవేత్త డాక్టర్ చాపర రాణి: పత్తిపై 13 ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. పది మేలైన బి.జి.-2 పత్తి వంగడాల్ని అభివృద్ధి చేయగా.. అఖిల భారత పరిశోధన కింద వివిధ రాష్ట్రాల్లో పరిశీలించారు. లాం బి.టి-2028 బి.జి.-2, ఎల్.హెచ్.బి.టి-2 రకాలు పరిశీలనలో ఉన్నాయి. ఇవి పచ్చదోమ, శనగపచ్చ, లద్దె పురుగులను తట్టుకుని అధిక దిగుబడులనిస్తున్నాయి. దూది నాణ్యంగా ఉంటోంది. 30కి పైగా పరిశోధన పత్రాలు, 2 బుక్ చాప్టర్స్ అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రచురితమయ్యాయి. 25 పాపులర్ ఆర్టికల్స్ ప్రచురించారు. పత్తిలో మార్కర్ అసిస్టెడ్ సెలక్షన్ పద్ధతి ద్వారా నూతన జన్యువులు జొప్పించి బి.జి.-2 పత్తి సూటి రకాల్ని అభివృద్ధి చేసినందుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి 'మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్' పురస్కారాన్ని గతేడాది జూన్‌లో అందుకున్నారు. ఆగస్టు 15న మంత్రి లోకేశ్ నుంచి ఉత్తమ శాస్త్రవేత్తగా బహుమతి పొందారు.

పరిశోధనల్లో మేటి

నిత్యం పరిశోధనల్లో నిమగ్నమవడమే కాకుండా.. గుర్తించిన అంశాలు రైతులకు ఉపయోగపడేలా పుస్తక రూపంలో తీసుకొచ్చారు ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ లాంఫాం ఎంటమాలజీ శాస్త్రవేత్త డాక్టర్ **లింగుట్ల రాజేష్‌చౌదరి.** యువ శాస్త్రవేత్త పురస్కారం పొందిన ఆయన కంది, మొక్కజొన్న, పత్తి, ఆముదం, నువ్వుల పంటలను ఆశిస్తున్న చీడపీడలు, తెగుళ్లపై పరిశోధనలు చేసి సమగ్ర యాజమాన్య పద్ధతులు రూపొందించారు. పురుగు మందుల వినియోగం, విత్తన శుద్ధి, పురుగులు రాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై ఐదేళ్ల పరిశోధనను పుస్తక రూపంలో తీసుకొచ్చారు. పరిశోధన అంశాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. పీహెచ్‌డీ కోర్సులోనూ బంగారు పతకం సాధించారు. ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవంలో డాక్టర్ ఎ.వి.కృష్ణయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్‌ని మంత్రి అచ్చెన్నాయుడు బహూకరించారు. రాజేష్ సూచించిన సమగ్ర యాజమాన్య విధానాలు పాటిస్తే.. తెగుళ్లు, చీడపీడల నివారణతో పాటు పెట్టుబడి వ్యయం తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం కందిలో తెగుళ్లపై పరిశోధనలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, జిల్లా పరిషత్తు

'స్మార్ట్ రోబో' అదిరింది..

తాడికొండ, న్యూస్‌టుడే: స్థానిక మోతడక చలపతి సీఎస్ఈ విభాగం విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంతో వినూత్న ప్రాజెక్టులు తయారు చేస్తున్నారు. సీఎస్ఈ-ఏఐ విభాగాధిపతి శాంతిప్రియ పర్యవేక్షణలో 'స్మార్ట్ రోబో'లను తీర్చిదిద్దారు. ఇవి రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు, వ్యవసాయ క్షేత్రాల్లో సులభతరంగా సంచరిస్తాయి. నిర్ణీత కాలవ్యవధిలో సరైన మోతాదులో పురుగు మందులు పిచికారీ చేయడంతోపాటు రెస్టారెంట్‌లలో కస్టమర్లకు ఆహార పదార్థాలు సప్లై చేస్తాయని విద్యార్థులు తెలిపారు. భవిష్యత్తులో వీటికి మరిన్ని ఫీచర్లు జత చేస్తామని వారు చెబుతున్నారు.

బాంబులను పసిగట్టే బైక్

మేడికొండూరు: ఎన్ఆర్ఐఐటీ కళాశాల విద్యార్థులు 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' సాంకేతికతతో భూమిలో పాతిన బాంబులను పసిగట్టే 'స్మార్ట్ బైక్'ను రూపొందించారు. రైడర్ అవసరం లేకుండా స్మార్టు ఫోన్ ద్వారా నియంత్రించవచ్చు. అది వెళ్లే దారిలో బాంబులు వంటివి ఉంటే గుర్తించి జీపీఎస్ సాయంతో ఫొటోలు తీసి.. ఫోన్‌కు చేరవేస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో బాంబులు, మందుపాతరల అన్వేషణలో సైనికులు ప్రాణాలు కోల్పోకుండా కాపాడుతుంది. రెండు గంటలు కరెంట్ ఛార్జింగ్ పెడితే 8 గంటలు పని చేస్తుంది. రూ.1.20 లక్షలు ఖర్చయ్యిందని సీఎస్ఈ విద్యార్థులు ఆరేపల్లి హేమశ్రీ, బత్తినేంటి లలిత, వల్లెపు జశ్వంత్‌కుమార్, కొక్కిలిగడ్డ రుషిత, చెల్లా సూర్యతేజ, చెలిమూరి చంద్ర, హర్ష, శర్మన్ చెప్పారు. వీరికి సీఎస్ఈ డీన్, డాక్టర్ వైవీ.రాఘవరావు, హెచ్‌వోడీ కోటేశ్వరరావు తదితరులు సహకరించారు.

స్మార్ట్ బైక్‌తో విద్యార్థులు, అధ్యాపకులు

కట్టూబొట్టు.. అందాల కనికట్టు

అలరించిన 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్' ఫ్యాషన్ షో

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం టెక్నో కల్చరల్ ఫెస్ట్‌లో యువత ఉత్సాహంగా సందడి చేశారు. శుక్రవారం 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్'తో జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. 50 మంది విద్యార్థులు పురాణాలు, ఇతిహాసాల్లోని పాత్రలకు సంబంధించిన వస్త్రధారణలో మెరిశారు. ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన విద్యాసాగర్ బృందం ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుంచి వచ్చిన డా.ఫాతిమా బిల్ గ్రామీ, ఎస్ఆర్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, గురుప్రీత్ సింగ్, ప్రొ.సోనీవాద్వాలు ఫ్యాషన్ షోకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఆసుపత్రిలో వార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం రాత్రి పొద్దుపోయాక ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు విభాగాలను పరిశీలించారు. అత్యవసర వార్డులోకి వచ్చిన కలెక్టర్‌ను వైద్యులు తొలుత గుర్తించలేదు. బయటకు వెళ్లాలని పేర్కొన్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి రోగులు, వారి సహాయకులతో ఆమె మాట్లాడారు. రోగులకు అందుతున్న సేవలపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా ఆకస్మిక తనిఖీ చేపట్టారు.

నెట్టేవారు లేక.. నెట్టుకు రాలేక..!

- జీజీహెచ్‌లో ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోల కొరతతో ఇబ్బందులు
- రోగుల సహాయకులపైనే భారం

ఈనాడు – అమరావతి

నెట్టడానికి మనుషుల్లేరు.. నెట్టుకొచ్చే పరిస్థితుల్లేవు. జీజీహెచ్‌లో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత పీడిస్తున్నా.. పరిష్కారం కావడం లేదు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నా ఫలితం సున్నా. చివరకు తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకునేందుకు చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. మృతదేహాలు తరలించడానికి సైతం రోగుల సహాయకులే పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారం కొంతమేర లభిస్తున్నా.. పూర్తిస్థాయి పరిష్కారానికి దోహదపడడం లేదు.

జీజీహెచ్‌లో ఈ తరహా దృశ్యాలు నిత్యకృత్యమే..

ఈ సిబ్బంది ఎందుకంటే..

నిత్యం దాదాపు 5 వేలమంది రోగులు వస్తున్న ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు, జీడీఏల పాత్ర చాలా కీలకం. సాధారణ విభాగాల నుంచి అత్యవసర సేవల వరకు అన్నిచోట్లా రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వీరు తప్పనిసరి. చనిపోయినవారిని శవాగారానికి లేదా మహాప్రస్థానం వాహనాల్లోకి తరలించాలన్నా.. వీరు ఉండాల్సిందే.

★ ప్రస్తుతం 50 మంది ఎఫ్ఎన్‌వోలు, 60 మంది ఎంఎన్‌వోలు ఉన్నట్టు అధికారిక లెక్క. ★ మరో 150 మంది వరకు అవసరమని అధికారులు చెబుతున్నారు.

సహాయకుల అవస్థలు..

రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వారి వెంట వచ్చిన సహాయకులు అష్టకష్టాలు పడుతున్నారు. ర్యాంపులు సరిగా లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విభాగాల వద్ద సరిపడా స్ట్రెచర్లు లేక సహాయకులు చేతులపై మోసుకెళ్తున్నారు.

వృద్ధాప్య సమస్యలతో మరికొందరు..

ప్రస్తుతం ఉన్న సిబ్బందిలో కొంతమంది వృద్ధాప్యం బారిన పడ్డారు. రోగుల తరలింపునకు వీరిని కేటాయించడం లేదు. కొన్ని విభాగాల్లో ఇటీవల కొందరు ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రోజుకు 20 నుంచి 30 మృతదేహాలను శవాగారానికి వస్తుండగా.. తరలింపునకు మరో దారి లేక పారిశుద్ధ్య కార్మికులను వినియోగిస్తున్నారు.

బడ్జెట్ కేటాయింపు ఇలా..

- రాష్ట్రంలో 3,500 మంది ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత ఉందని అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.5.25 కోట్ల వరకు వేతనాలకు అవసరం.
- ప్రస్తుతం ఉన్నవారికి రూ.3.60 కోట్ల వరకు వ్యయమవుతోంది.
- జీజీహెచ్‌లో 150 ఖాళీల భర్తీకి ఏడాదికి రూ.2.70 కోట్ల బడ్జెట్ అవసరమని జీజీహెచ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మార్చి 3న మల్లేశ్వరస్వామి ఆలయం మూసివేత

పెదకాకాని, న్యూస్‌టుడే : చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం తలుపులు ఉదయం 9 గంటలకు మూసి వేయనున్నట్లు ఆలయ ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఈవో గోగినేని లీలాకుమార్ శుక్రవారం తెలిపారు. తెల్లవారుజామున 5.30 గంటల నుంచి 9 గంటల లోపు భక్తులకు అనుమతి ఉంటుందని చెప్పారు. రాహుకేతు, వాహన, ఇతర పూజలు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. మరుసటి రోజు శనివారం శుద్ధి, సంప్రోక్షణ చేసి ఉదయం 7 గంటలకు తలుపులు తీయనున్నట్లు చెప్పారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.20
సహరి: (ఆదివారం) ఉదయం: 5.09

ఆవేదన.. ఆందోళన

ఉద్విగ్న వాతావరణం నడుమ ఆయేషా మీరాకు అంతిమ వీడ్కోలు

ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆయేషా తండ్రి బాషా

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆవేదన, ఆందోళన, ఉద్విగ్న వాతావరణం నడుమ ఆయేషా మీరా అంతిమ వీడ్కోలు కార్యక్రమం ముగిసింది. విజయవాడ నుంచి అవశేషాలతో ప్రత్యేక వాహనంలో తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్‌బాషా శుక్రవారం మధ్యాహ్నం తెనాలి చేరుకోగా, వారితో పాటు అప్పటికే అక్కడ వేచి చూస్తున్న పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రదర్శనగా చెంచుపేటలోని ముస్లిం శ్మశానవాటిక వద్దకు చేరుకున్నారు. ప్రదర్శనకారులు షేమ్.. షేమ్ సీబీఐ, వుయ్ వాంట్ జస్టిస్ నినాదాలతో హోరెత్తించారు. ఆవేదనాభరిత హృదయాలతో అందరూ నివాళులు అర్పించగా సంప్రదాయబద్ధంగా ఖనన ప్రక్రియ ముగిసింది. సీబీఐ ఏఎస్పీ సీ.ఆర్.దాస్, డీఎస్పీ జనార్దనరావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, సీఐలు సాంబశివరావు, మల్లికార్జునరావు, ఎస్సైలు, సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పట్టణ శివారు నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లింలు

వ్యవస్థలు న్యాయం చేయలేకపోవడం దారుణం

తెదేపా పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ ఆయేషామీరా హత్య జరిగినప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పెద్దల కుటుంబాలకు చెందిన వారి పాత్రపై ఆరోపణలు రావడం, సాక్ష్యాలు లేకుండా చేయడం, అందుకు అప్పటి పోలీస్ యంత్రాంగం సహకరించడం ఇవన్నీ నిగ్గు తేలకుండానే కేసు ముగిసిందనడం దారుణమన్నారు. ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థిని విషయంలో జరిగిన దారుణానికి అన్ని వ్యవస్థలు కలిసి కూడా న్యాయం చేయలేకపోవడం విషాదమన్నారు. ఈ ఘటనపై కేంద్రం, రాష్ట్రపతి, ప్రధాని స్పందించాలని, పార్లమెంటులో చర్చ జరగాలని, నిందితులకు శిక్ష పడేలా చేయాలన్నారు. ప్రజా పరిరక్షణ సమితి, వివిధ సంఘాలు, ఉపాధ్యాయ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఘటనపై అసెంబ్లీలో కూడా చర్చ జరగాలని, సాక్ష్యాలు లేకపోవడం ఏమిటో తేలాలని, అప్పట్లో బాధిత కుటుంబానికి అండగా నిలబడిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంలో చొరవ చూపించాలని, కుటుంబ సభ్యులు కోరినట్లు ఏర్పాట్లు చేయాలని కోరారు.

కలలు కల్లలై.. కన్నీటి అలలై!

- ❖ రోడ్డు ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి కొందరు
- ❖ అవయవాలు కోల్పోయి జీవచ్ఛవాలుగా మరికొందరు

ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, పొన్నూరు, బాపట్ల పట్టణం

కలలు కల్లలయ్యాయి.. కన్నీళ్లే తోడయ్యాయి.. రహదారి ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి ఆ కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతం. ఏళ్లు గడుస్తున్నా ఆ మనోవేదనతో బతకాల్సి రావడం కష్టమవుతోంది. ఉమ్మడి జిల్లాలో అనేక కుటుంబాల్లో ఈ పరిస్థితి నెలకొంది. రోడ్డు ప్రమాదాల్లో పెద్దదిక్కు కోల్పోయిన పలు కుటుంబాలవారు ఆదుకునేవారు లేక అల్లాడిపోతున్నారు. అప్పటివరకు కుటుంబ పెద్ద బాధ్యతగా చూసుకునేవారు. కనీసం బయట ప్రపంచం తెలియని చాలామంది మహిళలు ప్రమాదాల్లో తమ భర్తలను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చి కూలి పనులకు వెళ్లి కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన బాధితులు తమ స్థితిని తలచుకుని బావురుమంటున్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, రహదారి భద్రత నిబంధనలు పాటించకపోవడం ఇలా పలు కారణాలతో ఎంతోమంది బాధితులవుతున్నారు.

చిదిమేసిన చీకటి

బాపట్ల మండలం ముత్తాయపాలేనికి చెందిన విశ్రాంత సైనికుడు **లుక్కా శ్రీనివర ప్రసాద్ (45)** కొంతకాలం కిందట రహదారి ప్రమాదంలో మరణించారు. చింతావారిపాలెం సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని చీకట్లో ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమై ప్రాణాలు కోల్పోయారు. వరప్రసాద్ గుడివాడలో ఎఫ్‌సీఐ గిడ్డంగిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య ఉషశ్రీ, ఇద్దరు కుమారులు గౌతమ్, కార్తీక్ ఉన్నారు. గౌతమ్ గుజరాత్‌లో బీటెక్, కార్తీక్ విజయవాడలో సీనియర్ ఇంటర్ చదువుతున్నారు. భర్త అకాల మరణంతో తన పిల్లల్ని ఎలా చదివించాలని ఉషశ్రీ విలపిస్తోంది. పిల్లల చదువు కోసమే పదేళ్ల కిందట వీరి కుటుంబం ముత్తాయపాలెం వచ్చి స్థిరపడింది.

కొడుకు మృతితో విషాదం

చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లో చిన్న హోటల్ పెట్టుకుని జీవనం సాగించేది **బత్తిన సునీత** కుటుంబం. రోడ్డు ప్రమాదం వారి బతుకుల్లో తీరని విషాదాన్ని నింపింది. ఏఎంజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె కుమారుడు బత్తిన కుమారస్వామి(19) మృతి చెందాడు. చెల్లెలు మౌనికను ఇంటర్ పరీక్ష రాయించేందుకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు స్వామి మరణంతో తల్లిదండ్రులు సాంబశివరావు, సునీత ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు.

ఆశలు ఆవిరై.... జీవితం భారమై..

రోడ్డు ప్రమాదం నిరుపేద యువకుడి ఆశలను చిదిమేసింది. భవిష్యత్తును చీకటిమయం చేసింది. మాచవరం గ్రామానికి చెందిన గేరా బుల్లియ్య, సత్యవాణి దంపతులది రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం. రోజూ కూలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి. పెద్ద కుమారుడు బెనర్జీ 2018లో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. పోలీసు ఉద్యోగంలోగానీ.. ఆర్మీలోగానీ చేరాలని తపన పడ్డాడు. 2019 ఫిబ్రవరిలో పోలీసు ఉద్యోగ నియామకాలకు గుంటూరులో నిర్వహించిన పరుగు పందెంలో అర్హత సాధించి ఆ విషయం తల్లిదండ్రులకు చెబుదామన్న ఉత్సాహంతో ఇంటికి ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. పొన్నూరులో వెనక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో బెనర్జీ రహదారిపై పడిపోయాడు. అతని కాలుపై నుంచి లారీ వెళ్లడంతో నుజ్జునుజ్జయింది. చాన్నాళ్లపాటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. కాలు లోపలి భాగం కుళ్లిపోవడంతో వైద్యులు తొలగించారు. నడుము కూడా దెబ్బతినడంతో ఇప్పటివరకు ఆరుసార్లు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. అయినా.. నేటికీ కొద్దిసేపు కూడా కూర్చోలేని పరిస్థితి.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్)** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (28 ఫిబ్రవరి & 1 మార్చి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు కార్యాలయం, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

కాలువలు మూసేసి.. పొలాలను ముంచేసి..

❑ తాడికొండలో ప్రైవేటు వెంచర్ల నిర్వాహకుల తీరిది

తాడికొండ, న్యూస్‌టుడే

రాజధానికి ప్రాంతం కావడంతో తాడికొండలోని భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో నూతన ప్రైవేటు వెంచర్లు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తున్నాయి. ప్రధాన రహదారి వెంబడి కొంతమంది రియల్టర్లు తాత్కాలిక అనుమతులతో నిబంధనలను తుంగలో తొక్కి లేఔట్లు వేశారు. ఈ క్రమంలో తాడికొండ అడ్డరోడ్డు నుండి పరిమి రోడ్డు వరకు ఉన్న భారీ పంట కాలువను మూసేశారు. సుమారు 10 అడుగుల వెడల్పు ఉండే కాలువలను మూసేసి.. తూతూమంత్రంగా చిన్న తూములు వేసి సరిపెట్టారు. రూ. కోట్లు పెట్టి వెంచర్లు అభివృద్ధి చేసుకుంటూ కాలువల వద్ద కాంక్రీట్ వాల్ నిర్మించేందుకు వెనకడుగు వేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

వానొస్తే మునకే.. ఇలా కాలువలను మూసివేయడంతో పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు పెద్దచెరువులోకి వెళ్లే మార్గం లేక రోజుల తరబడి పొలాల్లోనే నిలిచిపోతోంది. దీంతో కర్షకులకు నష్టాలు తప్పడం లేదు. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయం నుంచి అడ్డరోడ్డు వరకు రహదారి పూర్తిగా నీట మునుగుతోంది. అమరావతి నుంచి గుంటూరు వెళ్లే వాహనాలతో నిత్యం ఈ మార్గం రద్దీగా ఉంటుంది.

ఎమ్మెల్యే ఆదేశించినా.. గత ఏడాది ఆగస్టులో వరదల సమయంలో కాలువల ఆక్రమణ సమస్యను అధికారులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన జేసీబీ సహాయంతో పూడిక తీయించి యథావిధిగా కాలువలను పునరుద్ధరించాలని ఆదేశించారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లాం, తాడికొండ, పరిమి రహదారుల వెంబడి పంట కాలువలను పూడ్చివేసిన ఆయా వెంచర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకుని.. కాలువలను పునరుద్ధరించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. కాగా, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తాడికొండ ఎంపీడీవో కార్యాలయం సమీపంలో పంట కాలువను పూడ్చేసి ఇలా..

నూతనంగా ఎంబీఏ కోర్సులకు అనుమతి



వీసీ ఆచార్య గంగాధర్‌కు అనుమతి లేఖ అందిస్తున్న సీడీఈ సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్య కేంద్రంలో ఎంబీఏలో ఐదు కోర్సులకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో(డెబ్) అనుమతి ఇచ్చిందని సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు. దేశంలోనే ఏఎన్‌యూ మాత్రమే అన్ని కోర్సులు కలిగిన ఏకైక విశ్వవిద్యాలయంగా ఏఎన్‌యూ నిలుస్తుందన్నారు. ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్‌లో 150 సీట్లు, ట్రావెల్ టూరిజం అండ్ మేనేజ్‌మెంట్‌లో 120, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో 270, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో 120, ఎంబీఏ జనరల్‌లో 120 నుంచి 250 సీట్ల వరకు పెంచుకునే అవకాశం ఉందన్నారు. కోర్సుల్లో చేరేందుకు రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. మార్చి 15న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని సంచాలకులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సీడీఈ సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓఎంసీఏపీ, టీఎన్ఏఐ సంయుక్త ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి, ఏదైనా ఆసుపత్రిలో అనుభవం తప్పనిసరని పేర్కొన్నారు. 39 సంవత్సరాల్లోపు స్త్రీ, పురుషులు అర్హులేనని, జర్మన్ భాషలో 8 నెలల ఆన్‌లైన్ శిక్షణ ఉంటుందని, ఉద్యోగం పొందితే నెలకు రూ. 2.50 లక్షల వరకు వేతనం లభిస్తుందన్నారు. అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.30 వేలు టీఎన్ఏఐ సంస్థకు చెల్లించాలని, అభ్యర్థి జర్మనీలో ఉద్యోగంలో చేరిన తర్వాత ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారని, వీసా, విమాన టిక్కెట్లు, పరీక్ష ఫీజులు తొలుత అభ్యర్థి భరించాలని (నిబంధనల ప్రకారం తర్వాత రీయింబర్స్ చేస్తారు) తెలిపారు. దరఖాస్తులను 2026, మార్చి 31వ తేదీలోగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు. వివరాలకు 99888 53335, 87126 55686 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

దేవస్థాన ముఖద్వారం పనులకు శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దాతలతో ఛైర్మన్ పూర్ణచంద్రరావు, ఈవో లీలాకుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే: దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే మార్గంలో రెడ్డి బావి వద్ద రూ.60 లక్షలతో ఆలయ ముఖద్వారం నిర్మించేందుకు శుక్రవారం దాతలు కుంచనపల్లి గ్రామానికి చెందిన తెన్నేటి వెంకటేశ్వరరెడ్డి, పేరమ్మ దంపతుల కుమారులు మహేష్ రెడ్డి, రూప దంపతులు.. రామిరెడ్డి, ప్రశాంతి దంపతులతో కలిసి ఆలయ ఛైర్మన్ కోనూరి పూర్ణచంద్రరావు, ఈవో గోగినేని లీలాకుమార్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఛైర్మన్, ఈవో కోరారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, తెదేపా నాయకులు వలివేటి మురళీకృష్ణ, దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఓట్ల లెక్కింపు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. అమరావతిలోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. ఇప్పటివరకు హైకోర్టుతోపాటు అనంతపురం, చిత్తూరు, కడప, తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, కర్నూలు ఉమ్మడి జిల్లాల పరిధిలో పోలైన ఓట్లను లెక్కించారు. శుక్రవారం సాయంత్రానికి ప్రాధాన్యక్రమంలో చలసాని అజయ్‌కుమార్ (1,878), ఆలూరు రామిరెడ్డి (1271), కలిగినీడి చిదంబరం (1,162), యలమంచి బాజీ (923), బీవీ కృష్ణారెడ్డి (781), ఎన్వీ సుమంత్ (777), జి.శంకర్ కుమార్ (739), వల్లభనేని బ్రహ్మారెడ్డి (692), కొప్పుల వెంకటరామిరెడ్డి (651), గంటా రామారావు (573) ఓట్లతో తొలి పదిస్థానాల్లో ఉన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు మొత్తం 143 మంది. నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల ఓట్లు లెక్కించాల్సి ఉంది.

మార్చి నెలాఖరుకు వసూళ్లు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ మల్లికార్జునరావు, పక్కన హరిబాబు, ఫణికుమార్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార బ్యాంకు నుంచి పొందిన రుణాలు తిరిగి చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని, ఈ విషయంలో సొసైటీల ఛైర్మన్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సహకార బ్యాంకు పరిపాలన భవనంలో బ్యాంకు మహాజన సభ శుక్రవారం జరిగింది. మల్లికార్జునరావు మాట్లాడుతూ రుణాల వసూళ్లకు సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లాలన్నారు. మార్చి 31 లోగా చెల్లిస్తే వడ్డీ తగ్గుతుందని, ఏప్రిల్ వస్తే వడ్డీలు పెరుగుతాయని రైతులకు వివరించాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రుణాల రికవరీ లేక సుమారు 70 సంఘాలు మూసివేసే పరిస్థితి ఉందన్నారు. సొసైటీ ఛైర్మన్లు పాత రుణాలు తిరిగి కట్టించి.. కొత్తవి ఇచ్చి అన్నదాతల మన్ననలు పొందాలన్నారు. అనంతరం అజెండా అంశాలపై చర్చించారు. బ్యాంకు పరిపాలన భవనం ప్రారంభించి పాతికేళ్లు అవుతున్న సందర్భంగా భవనానికి రంగులు వేయడం, మరమ్మతులను ప్రభుత్వ ఏజెన్సీకి అప్పగించనున్నట్లు ప్రకటించడంతో సభ ఆమోదించింది. వినుకొండ బ్రాంచి పరిధిలో స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరులో అవకతవకలపై 51 విచారణ పూర్తయి, తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించడంతో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అప్పుడున్న బ్రాంచి మేనేజర్‌ను టెర్మినేట్ చేయాలని, మిగిలిన సొమ్ము రాబట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం.. ఓటీఎస్ విధానంపై చర్చించి మార్పులు చేసి రైతులకు ఉపయోగపడేలా చూడాలని సభ్యులు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, బ్యాంకు సీఈవో వి.వి.ఎస్.ఫణికుమార్, సొసైటీల ఛైర్మన్లు పాల్గొన్నారు.

కృతిమ మేధతో ఉద్యోగాలకు నష్టం లేదు

జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న వక్తలు

పొన్నూరు: కృతిమ మేధ వల్ల ఉద్యోగాలకు నష్టం లేదని.. దాన్ని సృజనాత్మకతంగా ఉపయోగిస్తే భవిష్యత్తు ఉంటుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెల్లోషిప్ మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర శ్రీనివాస్ తెలిపారు. మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే, అవెనీడ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంపరింగ్ ఫార్మ్ డీ త్రూ ఇన్నోవేషన్ క్లీనికల్ ఎక్సలెన్స్ కెరీర్ రెడినెస్ (ఈపీఐసీ2026) అంశంపై రెండు రోజులు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానానికి భయపడకుండా దానిని వైద్య రంగ అభివృద్ధికి వినియోగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేర వేయడంతో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని చెప్పారు. ఫార్మసీ విద్యార్థులు సమాజ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. మరో ముఖ్య అతిథి అవెనీడ ఇన్నోవేషన్ సీఈవో డాక్టర్ కార్తీక్ రాకం మాట్లాడుతూ.. ఫార్మ్ డీ చదివే విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి దిశగా ఆలోచించాలన్నారు. ఆరోగ్య రంగంలో వివిధ రకాల స్టార్టప్‌లు ప్రారంభిచవచ్చన్నారు. కార్యక్రమంలో అనలిటిక్స్ ట్రయిల్ ఇన్‌సైట్స్ మేనేజర్ డాక్టర్ హరి కిరణ్, క్లీనికల్ ట్రయల్ సపోర్ట్ మేనేజర్ డాక్టర్ థెరెసా మనస్వి, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు, కన్వీనర్ సతీష్ ఎస్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

‘వడ్డెర్ల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి’

మహా ధర్నాలో వడ్డెర సామాజిక వర్గీయులు

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెర్లు ఉంటే.. వారిలో 20 లక్షల మంది పేదరికంతో ఉన్నారని, వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమ వృత్తిలో కాంట్రాక్టర్లు ఆధునిక యంత్ర పరికరాలను వినియోగించడం వల్ల తమ ఉపాధిని కోల్పోతున్నామని తెలిపారు. వడ్డెర కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. ఏపీ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ భాస్కరయ్య, జగదీశ్వరరెడ్డి, నాయకులు వెంకట్రావు, బాలకృష్ణ, శ్రీరాములు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి

పనులు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

మంగళగిరి: రాజధాని అమరావతిని అనుసంధానం చేసే స్టీల్ బ్రిడ్జి పనులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును కేఎల్ రావు కాలనీ వద్ద పాత జాతీయ రహదారిని అనుసంధానం చేసేందుకు కృష్ణా పశ్చిమ డెల్టా కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 88 గడ్డర్లకు గాను 20 ఏర్పాటు పూర్తయినట్లు అధికారులు మంత్రికి వివరించారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

యువకుడికి ట్యాబ్ అందజేత

జిల్లాపరిషత్తు: యూపీఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తెనాలికి చెందిన రావూరి సునీల్‌కు రూ.20 వేలు విలువ చేసే ప్రముఖ కంపెనీ ట్యాబ్‌ను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా శుక్రవారం కలెక్టరేట్‌లో అందజేశారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ సౌజన్యంతో ఈడీ కె.శ్రీనివాస్ ట్యాబ్‌ని సమకూర్చారు.

4న అక్షరాంధ్ర అక్షరాస్యులకు ప్రీ ఫైనల్ పరీక్ష

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: అక్షరాంధ్ర అక్షరాస్యులకు మార్చి 4న ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహిస్తామని వయోజనవిద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మధ్యలో పరీక్ష ఉంటుందన్నారు. ఇప్పటి వరకు అభ్యసించిన ‘అక్షర ఆంధ్ర- సాధన పత్రాలు’ వాచకంలోని 5వ మాదిరి పత్రాన్ని ఉపయోగించాలని సూచించారు. మార్చి 15న గుర్తించిన పరీక్ష కేంద్రాల్లో ఫైనల్ పరీక్ష ఉంటుందని తెలిపారు.

తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద 100 కు పైగా పడకల ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్

ఆథరైజ్డ్ డీలర్ : కొట్టక్కల్ ఆర్య వైద్యశాల (కేరళ)



★ కీళ్లనొప్పులు ★ డిస్క్‌ప్రాబ్లమ్స్ ★ పక్షవాతం ★ చర్మవ్యాధులు ★ సెక్స్‌సమస్యలు

ఆయుర్వేద కేరళ పంచకర్మ ద్వారా అన్ని రకముల దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స

డా॥ కొండా వేంకటేశ్వర్లు, ఆయుర్వేద & కేరళ పంచకర్మ వైద్య నిపుణులు

AYURVEDIC Body Massage & Steam Bath

మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వంటి వ్యసనాలకు కౌన్సిలింగ్ & చికిత్స

భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక, యమ్.జి. ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు. ✆ 94408 70099

ఐఆర్ఆర్ కేసులో అభ్యంతరాల దాఖలుకు గడువు

తదుపరి విచారణ మార్చి 11కి వాయిదా

ఈనాడు - అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అభ్యంతరాలను ఫైల్ చేసేందుకు ఫిర్యాదికి కోర్టు గడువు ఇచ్చింది. వైకాపా హయాంలో సీఐడీ నమోదు చేసిన ఈ కేసు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ఫిర్యాది అయిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతని తరఫున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు. 2024లో సీఐడీ ఫైల్ చేసిన అభియోగపత్రం వివరాలు, 2026లో దాఖలు చేసిన కేసు ఉపసంహరణ పిటిషన్ కానీ తమకు ఇవ్వలేదన్నారు. పోలీసులు కోర్టులో ఫైల్ చేసిన ప్రతి ఉత్తర్వు నకలు ఫిర్యాదికి ఇవ్వాల్సి ఉన్నా.. అందజేయలేదన్నారు. తమకు గత రాత్రి మాత్రమే 450 పేజీల ఆర్‌సీఎస్ ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ, అది చదివి అభ్యంతరాలు ఫైల్ చేసేందుకు గడువు కావాలని కోర్టును శ్రావణ్ కుమార్ కోరారు. ★ సీఐడీ తరఫున న్యాయవాది ఉన్నం అఖిల్ చౌదరి వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి ప్రతి పత్రాన్ని ఫిర్యాదికి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా న్యాయాధికారి భాస్కర్‌రావు జోక్యం చేసుకుంటూ.. మరోసారి పరిశీలించి, ఏ పత్రం ఇవ్వాలో అవి ఇస్తామన్నారు. ఫిర్యాది తన అభ్యంతరాలు దాఖలు చేసేందుకు విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేశారు. ★ ఆధారాలు ఉన్న ఐఆర్ఆర్ కేసును మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద మూసివేయాలని చూస్తున్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని ఆధారాలు ఉన్న పెద్ద కేసును మూసివేయాలని చూడడం అన్యాయమన్నారు. అధికారంలో ఉన్నామని ఏమైనా చేయొచ్చు అని అనుకోవడం తగదన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

VIDYANAGAR

గుంటూరు, నవభారత్ నగర్‌లో 1000 గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్రదించండి: ✆ 9704894583.

GENERAL

గోల్డెన్ సాండ్స్ బాపట్ల బీచ్ రిసార్ట్స్ నందు గల ప్లాట్ నెం.44 క్లబ్ హౌస్ దగ్గర 444.4 చ.గ.ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98851 88899.

NH-16 (బాపట్ల జిల్లా) కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707చ||గ|| (14.5 సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ.11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

గుంటూరు- న ర స రావుపేట రోడ్, పేరేచర్ల వద్ద 30 ఎకరాల CRDA & RERA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్లు. స్పాట్ రిజిస్ట్రేషన్‌తో. లోన్ సౌకర్యం. ✆ 9849886249.

LEASE

GENERAL

గుంటూరు మిర్చి యార్డ్ సమీపంలోని 720 స్క్వేర్ యార్డ్ భూమి లీజుకు ఇవ్వబడును, మరిన్ని వివరాల కొరకు: 9880282281

FOR LEASE

గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.

✆ 80082 45858 98487 06678

TO LET

COMMERCIAL

OFFICE Premises is available in Sailok Complex, 1st Floor at 6/1 Arundelpet, Guntur. With fecilities of AC, Lift & Bath Room, Contact Cell 92484 94407.

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్‌మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

గుంటూరు లక్ష్మీపురం 3వలైనులో కమర్షియల్ బిల్డింగ్ 2ఫ్లోర్స్ ఈచ్ ఫ్లోర్ 1740sft. బ్యాంక్స్/సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ ఆఫీసు/షోరూంలకు అద్దెకు. ✆ 9849900303.

JOBS

Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 98499 89951.

Wanted Accountant for Gold Show Room at Guntur. Should have experience at least 3 years. ✆ 72074 32943.

Micro Lab, Guntur is hiring experienced Microbiology Technician and Sample Collection Boy. Salary:35k / 18k. Cont:9441356804.

WANTED Proof Readers. Qua: Any Degree with Eng. Medium, Maxmuller Publication, Gorantla, Guntur. ✆ 94941 61313.

TATA కంపెనీలో లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్‌లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 9908985109.

పల్లపాడు, బెజాత్‌పురం, రావెల, పొన్నెకల్లు, జొన్నలగడ్డ, మల్లాది, అమరావతి, కర్లపూడి, మోతడక, నిడుముక్కల, తుళ్ళూరు, బడేపురం, తాడికొండ, నంబూరు, కంతేరు, కొప్పురావూరు, వెనిగండ్ల, దొండపాడు, అనంతవరప్పాడు, నెక్కల్లు మరియు పరిమి గ్రామాలలో ప్రముఖ విద్యాసంస్థ కోసం పనిచేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్. సంప్ర: 87126 18882, గుంటూరు.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

MS Office, Excel, టైపింగ్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ (M) కావలెను. ✆ 8977254736, 9490157852 ఆటోనగర్, తెనాలి.

రాజధాని రాయల్ భూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. 10th పాస్ / ఫెయిల్. జీతం: 13000 to 60000 & ఇన్సెంటివ్. ✆ 70137 05436.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22సం||రాల నుండి 40 సం||రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ స్టాఫ్ (స్త్రీలు, పురుషులు) కావలెను. 10th పాస్, జీతం: 15000 వరకు + బోనస్. ✆ 94408 70099.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జీలు, లింగం: పురుషులు మాత్రమే, విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 25 సం||ల నుండి 45 సం||రాల మధ్య ఉండవలెను. నెలకు జీతం:16000 వరకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 9248722246.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యునర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగుల సంఘం నేతలు ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తిమ్మప్ప మాట్లాడుతూ.. బోధనేతర సిబ్బందికి 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, టైమ్ స్కేల్ ఉద్యోగులను సర్వీస్ ఆధారంగా రెగ్యులర్ చేయాలని, ఎంఎన్ఆర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62కి పెంచాలని, పెండింగ్ వైద్య బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఏపీఎన్జీవోలో తమకు సభ్యత్వం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌కు తిమ్మప్ప వినతి పత్రం అందించారు. మీరూ మాలో భాగమేనంటూ సభ్యత్వం ఇచ్చేందుకు సమ్మతమేనని విద్యాసాగర్ తమకు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ వికాస అధ్యక్షుడు నీలం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జవ్వాజీ శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తికి వినతిపత్రం ఇస్తున్న విశ్వవిద్యాలయాల బోధనేతర సిబ్బంది నాయకులు

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	67,291
అమ్మకాలు:	76,521
నిల్వలు:	16,062

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-21,000
నంబర్ 5	13,500-21,000
341	14,000-21,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-18,300
బాడిగ	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500-21,500
ఆర్మూర్	13,000-16,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,000-19,500
నంబర్ 5	13,000-20,000
341	14,000-20,500
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-17,200
బాడిగ	14,000-20,500
తాలు	7,500-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

1న మెగా నేత్ర వైద్య శిబిరం

పట్టాభిపురం: సామినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 1న ఉదయం యడ్లపాడు మండలం బోయపాలెంలోని శ్రీఅనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ సామినేని కోటేశ్వరరావు తెలిపారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రులు సామినేని పానయ్య, నాగరత్నమ్మ స్మారకంగా.. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు ప్రతినెలా నిత్యావసర వస్తువులు అందజేయడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్టీ సామినేని ఫణికుమార్ మాట్లాడుతూ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు ప్రారంభిస్తారన్నారు. పరీక్షలకు వచ్చేవారికి ఉచితంగా అల్పాహారం, భోజన వసతి ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.

సీఎం చంద్రబాబు వల్లే సామాజిక మండలికి జీవం

విజయవాడ: బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక మండలికి ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి జీవం పోశారని మండలి ఛైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక మండలి బోర్డు నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్, ఎన్టీఆర్ జిల్లా సహకార పరపతి సంఘం అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఉత్తర అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి కోమటి జయరాం, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ సంయుక్తంగా కార్యాలయాన్ని ప్రారంభించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 155, 164, 175 చికెన్ విత్ స్కిన్ - 300 చికెన్ స్కిన్‌లెస్ - 310.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని గతేడాది నవంబరులో నిర్వహించిన ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ మూడో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. మొత్తం 91 మంది పరీక్ష రాయగా 70 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం మార్చి 9 లోపు పేపర్‌కు రూ.1860 చెల్లించాలన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి
•తెనాలి •పొన్నూరు

కొల్లిపర ఏఎస్సైకి అభినందన

నాంచారయ్యను సత్కరిస్తున్న పోలీసులు

కొల్లిపర, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిబద్ధత, అసాధారణ ప్రతిభ కనబర్చిన పోలీసులకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ అందించే 'ఉత్కృష్ట సేవా పతకం' కొల్లిపర పోలీస్‌స్టేషన్ ఏఎస్సై డి.నాంచారయ్య ఎంపిక కావడం అభినందనీయమని ఎస్సై ప్రసాద్ కొనియాడారు. 2025వ సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించిందని శుక్రవారం తెలిపారు. ఏఎస్సై పోతురాజు, టి.ప్రసాదరావు తదితరులు అభినందించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..
నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:	10,000
అత్యల్పం:	8,000
సగటు:	9,000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పడాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పడాలని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని లక్ష్మీనగర్‌కాలనీ, అన్నా క్యాంటీన్లను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్థాలను కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు. క్యాంటీన్‌లో భోజనం రుచి శుచి గురించి వాకబు చేశారు. ఆవుల సంచారంతో జనం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. యజమానులు వాటిని ఇంటి వద్ద ఉంచుకోవాలని రోడ్ల పైకి విడిచి పెట్టొద్దని సూచించారు. ఈ సూచనలు ఖాతరు చేయని వారికి జరిమానా విధించాలని ఆయన సూచించారు. ఎంహెచ్‌వో ఏసుబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందన: తెనాలి టిడ్కో గృహాల వద్ద పైపులైన్లు పగిలి తాగునీరు వృథా అవుతుందని, సరఫరా కూడా సరిగ్గా లేదని స్థానికులు ఈనెల 27న మున్సిపల్ అధికారులకు తెలియచేయగా సత్వరం స్పందించిన ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది మొత్తం నాలుగు చోట్ల సమస్యలు గుర్తించి మరమ్మతులు పూర్తి చేశారు.
★ కొల్లిపర మండలం దంతలూరులో వీధి దీపాలు వెలగడం లేదని, కాలువల్లో మురుగు పేరుకుందన్న ఫిర్యాదుల మేరకు పంచాయతీ అధికారులు సమస్యలను పరిష్కరించారు
★ తెనాలి దేవిచౌక్ నుంచి చినరావూరు పార్కు మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు మున్సిపల్ అధికారులకు తెలియచేయగా మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఆలోచన..సృజన..ఆవిష్కరణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పాఠాలలో తాము నేర్చుకున్న అంశాలకు ఆలోచనలు, సృజన జత చేసి ఉపాధ్యాయుల సూచనలు, సామాజిక మాధ్యమాల తోడ్పాటుతో విద్యార్థులు వైవిధ్య ఆవిష్కరణలు చేస్తున్నారు. సమాజానికి మేలు చేసే విధానాలకు పదును పెట్టడం ద్వారా భావి శాస్త్రవేత్తలుగా తమను తాము తీర్చిదిద్దుకుంటున్నారు. ఈనెల 28వ తేదీన సైన్స్ డే. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల ఆవిష్కరణలు చూద్దాం

మట్టి లేకుండానే మొక్కలు పెంచొచ్చు

తెనాలి పట్టణ చెంచుపేట లోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల్లో 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థినులు **ఈక్షిత, నందిని, ఉన్నత, స్నోవి, వైష్ణవి** కలిసి హైడ్రోపోనిక్స్ ప్రాజెక్టుకు రూపొందించారు. మట్టికి బదులుగా పోషకాలు కలిగిన నీటిని వాడడం ద్వారా ఈ ఆలోచనకు ఆచరణ రూపం ఇచ్చారు. తక్కువ స్థలం, తక్కువ నీటితో మొక్కలను పెంచడానికి, పర్యావరణానికి మేలు చేసేలా ఈ నమూనా ఉపయోగపడుతుందని వివరించారు.

వర్కింగ్ రాకెట్ నమూనా

తెనాలి అక్షర గీత ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థినులు **దీక్షిత, సుప్రజ** వర్కింగ్ రాకెట్ నమూనాను ఆవిష్కరించి అందరి అభినందనలు అందుకుంటున్నారు. ఈ రాకెట్ ద్వారా శాటిలైట్ లాంచింగ్ వ్యవస్థలు ఎలా పని చేస్తాయో తోటి విద్యార్థులకు వివరిస్తున్నారు.

క్వాంటం కంప్యూటింగ్‌తో సమస్యల పరిష్కారం

తెనాలి ఆర్‌ఆర్ నగర్ లోని లిటిల్ హార్ట్స్ హరిత బాలకుటీర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు **సమరనాథ్, యశ్వంత్** క్వాంటం కంప్యూటింగ్ నమూనా ఆవిష్కరించారు. ఈ విధానం ద్వారా సాధారణ కంప్యూటర్లు పరిష్కరించలేని అత్యంత క్లిష్టమైన సమస్యలను కూడా అతి తక్కువ వ్యవధిలో ఎలా పరిష్కరించవచ్చో తోటి విద్యార్థులకు వివరించి అభినందనలు అందుకుంటున్నారు.

నీటి వృథా అరికట్టేలా...

తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న **సూర్య, శ్రీమద్వీర్** నీటిని నేరుగా మొక్కలకు చుక్కలు, చుక్కలుగా అందించడం ద్వారా వ్యవసాయాన్ని చేయవచ్చని తమ 'డ్రిప్ ఇరిగేషన్' ప్రాజెక్టు ద్వారా తెలియచేస్తున్నారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు దిగుబడిని పెంచుతుందని, పండ్ల తోటలకు ఈ విధానం మేలు చేస్తుందని వివరిస్తున్నారు.

జాతీయ సదస్సుల బ్రోచర్ల ఆవిష్కరణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం, అంబేడ్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సదస్సుల బ్రోచర్లను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ శుక్రవారం ఆవిష్కరించారు. వాణిజ్య విభాగంలోని జీఎస్టీ 2.0, ప్రాంతీయ పరిశ్రమలపై ప్రభావం, సమ్మతి, డిజిటలైజేషన్ పేరుతో మార్చి 12, 13 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంచాలకులు, రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ చెప్పారు. సెప్టెంబరు నుంచి అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరిగిందనే అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చిస్తామన్నారు. అంబేడ్కర్ అధ్యయన కేంద్రంలో ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీస్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ పేరుతో సదస్సు నిర్వహిస్తున్నామని సంచాలకులు ఆచార్య అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్, అధ్యాపకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాయాగం ప్రారంభం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: స్థానిక పాత శివాలయంలో శ్రీలలితా మహాయాగ మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేద పండితులు, అర్చకులు వేదమంత్రాల మధ్య మహాగణపతి పూజతో యాగాన్ని ప్రారంభించారు. కలశ, శివాభిషేకాలు, సూర్య నమస్కారాలు, కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రుద్ర, లలిత సహస్ర నామ హోమం, పూర్ణాహుతి, ఆశీర్వచన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమాలను ఆంజనేయ శాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి పర్యవేక్షించారు.

కొల్లిపరలో కల్యాణ క్రతువు

కొల్లిపర, న్యూస్‌టుడే: శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామివారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. హనుమత్ వాహనంపై దేవదేవుడు, హంస వాహనంపై తరలివచ్చిన దేవేరులకు గ్రామకూడలిలో ఎదురు కోలోత్సవం నిర్వహించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ఆటోనగర్-నందివెలుగు రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రజల ప్రధాన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, ముఖ్యంగా రోడ్లు బాగుంటే ఆ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, వ్యవసాయ, వ్యాపార లావాదేవీలు మరింత సౌలభ్యంగా సాగుతాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి ఆటోనగర్- నందివెలుగు, నేలపాడు-సిరిపురం రోడ్ల పనుల శిలాఫలకాలను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. రూ.5.5 కోట్ల నిధులతో ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. తెనాలి పట్టణం, నందివెలుగు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ★ కొల్లిపర మండలానికి చెందిన రాజారావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.4 లక్షల ధ్రువపత్రాన్ని కుటుంబ సభ్యులకు మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలోని కార్యాలయంలో అందించారు.

మలుపులు.. ప్రమాదాలకు నిలయాలు
పెదకాకాని వైజంక్షన్ వద్ద తరచూ ఘటనలు

పెదకాకాని, న్యూస్‌టుడే

ఇటీవల ఇద్దరు యువకులు విజయవాడ వైపు నుంచి గుంటూరుకు వస్తుండగా వంతెన పైనుంచి సర్వీసు రోడ్డులోకి ప్రవేశించే క్రమంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పెదకాకాని వైజంక్షన్ వద్ద హైవే వంతెన నుంచి సర్వీసు రోడ్డులోకి రాకపోకలు సాగించే మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా హైవే అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. విజయవాడ నుంచి గుంటూరు నగరంలోకి ప్రవేశించే మార్గం, గుంటూరు నుంచి విజయవాడకు వెళ్లే మార్గం బ్లాక్ స్పాట్లుగా తయారైందని చెబుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలువురు మృత్యువాత పడగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలను మూసివేసి ప్రత్యామ్నాయ మార్గాలు ఎందుకు చూపటం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన పైనుంచి ఒక్కసారిగా వాహనాలు సర్వీసు రోడ్డులోకి వెళ్తుండటం, సర్వీసు రోడ్డు నుంచి హైవేలోకి ఒక్కసారిగా ప్రవేశించే క్రమంలో అతివేగంగా హైవేపై వెళ్తున్న వాహనాలు అదుపు తప్పి ఎదుట వెళ్లే వాహనాలను ఢీ కొడుతున్నాయి. ఇప్పటికైనా హైవే, పోలీసు అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గం చూపాల్సిన అవసరం ఉంది.

ప్రత్యామ్నాయ మార్గం చూపాలని చెప్పాం

వైజంక్షన్ వంతెన వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యంత ప్రమాదకర ప్రదేశానికి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని హైవే అధికారులకు లిఖితపూర్వకంగా సిఫార్సు చేశాం. పెదకాకాని [illegible] వద్ద సర్వీసు రోడ్డులోకి వాహనాల రాకపోకలు సాగించేలా హైవే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. పనులు ప్రారంభం కావాల్సి ఉంది.
- నారాయణస్వామి, సీఐ, పెదకాకాని

కౌన్సిల్ సమావేశం నేడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈనెల 28వ తేదీ ఉదయం 11.30 గంటలకు మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో పట్టణ మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందించారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ఈదర వెంకటపూర్ణచంద్, గుమ్మడి వెంకటనారాయణ, సరోజ్‌బాబు, అర్జున్, చిత్రకళోపాధ్యాయుడు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యానికి విహారయాత్రలు దోహదం

కొల్లిపర, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మానసికోల్లాసానికి, రాజకీయ చైతన్యానికి విజ్ఞాన విహార యాత్రలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు పి.అప్పారావు అన్నారు. మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రాజధాని ప్రాంతంలో పర్యటించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, పలువురు మంత్రులను చూశారు. ఉండవల్లిగుహలు, అమరావతిలోని మ్యూజియం, ధ్యానబుద్ధ ప్రాజెక్టులను విద్యార్థులు సందర్శించారు.

అసెంబ్లీ వద్ద విద్యార్థులు

కళాశాల వంట గదిలో సిలిండర్ లీకై మంటలు

గ్యాస్ లీక్ అవుతున్న సిలిండర్‌ను బయటకు తీసుకువస్తున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలోని మహిళా కళాశాల వంటగదిలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించాయి. సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి, వారు వచ్చేలోగా తామే మంటలు ఆర్పారు. అయితే గ్యాస్ లీకవుతూ గది అంతా కమ్ముకుని ఉండడాన్ని అగ్నిమాపక కేంద్ర సిబ్బంది గుర్తించి, అందరినీ వెలుపలికి పంపి సిలిండర్‌ను బయటకు తీసుకొచ్చారు. అనంతరం లీక్ అరికట్టారు. ఈ తరహా ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలో అవగాహన కలిగించారు.

గ్రామాలకు సీసీ రోడ్ల శోభ

రోడ్డు నిర్మాణ పనులు

కొల్లిపర, న్యూస్‌టుడే: ఉపాధి హామీ నిధులు పల్లె వీధులకు జీవం పోస్తున్నాయి. కొల్లిపర మండల పరిధిలో రూ.2.16 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వేయాల్సిన బాటల వివరాలను ఇప్పటికే నమోదు చేశారు. అభివృద్ధి పనులకు నిధుల విడుదల రెండు దశల్లో జరగనుంది. తొలివిడత 11 గ్రామాలకు రూ.1.36 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోంది. అత్తోటకు రూ.28 లక్షలు, అన్నవరపులంకకు రూ.5 లక్షలు, అత్తలూరివారిపాలెంకు రూ.5 లక్షలు, చక్రాయపాలేనికి రూ.23 లక్షలు, చెముడుబాడుకు రూ.6 లక్షలు, చివలూరుకు రూ.15, దావులూరు రూ.10 లక్షలు, కొల్లిపరకు రూ.18లక్షలు, పిడపర్రుకు రూ.5, తూములూరుకు రూ.16 లక్షలు, వల్లభాపురానికి రూ.5 లక్షల నిధులు కేటాయించారు. మలివిడతలో ఏడు గ్రామాలకు రూ.80 లక్షల నిధులు విడుదల కానున్నాయి. అత్తోటకు రూ.30 లక్షలు, అన్నవరం రూ.5 లక్షలు, చెముడుబాడుకు రూ.15 లక్షలు, దావులూరు రూ.5 లక్షలు, కుంచవరానికి రూ.15 లక్షలు, మున్నంగికి రూ.5 లక్షలు, వల్లభాపురానికి రూ.5 లక్షల నిధులు విడుదల కానున్నాయి. మండల పరిధిలోని 13 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే ఊపందుకున్నాయి.

వైద్యుల విలువైన సమయం ఆదా
పైలట్ ప్రాజెక్టుగా తెనాలి జిల్లా ఆసుపత్రి ఎంపిక

డాక్టర్ వినీల్‌కి రోగి చెబుతున్న వివరాలను రికార్డు చేస్తున్న సిబ్బంది

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కృత్రిమ మేధను వినియోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల విలువైన సమయాన్ని రోగులకు ఉపయోగపడేలా మలిచేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో వైద్యులు ఓపీ చీటీపై రోగి వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, మందులు రాసి ఇవ్వడానికి వినియోగిస్తున్న సమయాన్ని తగ్గించేందుకు చేతిరాతతో పనిలేకుండా రోగి నోటి మాటలు రికార్డు చేసే విధానాన్ని ఒక పైలట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా తెనాలి జిల్లా ఆసుపత్రిని ఎంపిక చేసింది. వెల్లి టిక్స్ సంస్థ వారు 45 రోజులు ఆసుపత్రిలోని వేర్వేరు విభాగాల వైద్యుల ఓపీ కేంద్రాల్లో డాక్టర్, రోగుల మధ్య జబ్బు, నివారణ చర్యలు తదితర అంశాలు రికార్డు చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత తయారు చేసిన వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి వారు సమర్పించనున్నారు. వెల్లిటిక్స్ సంస్థ బృందం శుక్రవారం తెనాలి జిల్లా ఆసుపత్రిలో ప్రయోగాత్మకంగా నోటి మాటల రికార్డు కార్యక్రమం చేపట్టింది.

విద్యార్థులు సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకోవాలి

తాము రూపొందించిన ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థినులు

నమూనాలు పరిశీలిస్తున్న పొన్నూరు కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యా, సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకోవాలని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవేద పాఠశాలలో శుక్రవారం సైన్సు ఎక్స్ పో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులంతా రానున్న రోజుల్లో శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 180 నమూనాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సైన్స్ డే నేపథ్యంలో తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యవైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు సృజనాత్మక నమూనాలు ఆవిష్కరించి సందర్శకులకు వాటి గురించి వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జేమ్స్ మోర్లే, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

అవకతవకలు తేలినా..అందలమెక్కించడమేమిటి..?

కొల్లిపర, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పంచాయతీల్లో జరిగిన ఆర్థిక అవకతవకలకు అంతులేదు. ప్రభుత్వం మారడంతో ఇప్పుడు అలాంటి అవకతవకలు బయటకు వస్తున్నాయి. మండలంలోని చెముడుబాడు, తూములూరు, మున్నంగి, చక్రాయపాలెం, అన్నవరపులంక గ్రామాల్లో రూ.కోటిమేర అవినీతి జరిగిందన్న విమర్శలకు కొదవలేదు. 2021-23 ఆర్థిక సంవత్సరాల్లో తూములూరు గ్రామంలో రికార్డులు పరిశీలించిన అధికారులు రూ.44.80 లక్షలు దుర్వినియోగమైనట్లు లెక్కతేల్చారు. చెముడుబాడు గ్రామంలో రూ.3.8 లక్షలు నిధుల వినియోగంపై రికార్డులు అందుబాటులో లేవంటూ జిల్లా పంచాయతీ అధికారికి వివరాలు అందించారు.

ఇతరుల పాత్రపైనా దృష్టి పెట్టాలి...అవినీతి నిగ్గుతేల్చి మూడు మాసాలైనా చర్యలు చేపట్టలేదు సరికదా..సదరు కార్యదర్శికి కూటమి ప్రభుత్వం పదోన్నతులివ్వడం గమనార్హం. గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడిన వ్యక్తికి గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా జిల్లా అధికారులు ఉద్యోగోన్నతి కల్పించడం గమనార్హం. దీంతోపాటు ఈ నిధుల దుర్వినియోగంలో భాగస్వాములను తేల్చాలి. నిధుల వినియోగం, చెల్లింపుల్లో సర్పంచిలదీ కీలకపాత్రే. ప్రతి చెల్లింపు సర్పంచి పర్యవేక్షణలోనే జరుగుతుంది. తూములూరు గ్రామ పంచాయతీలో రూ.45 లక్షల అవినీతి జరిగితే సర్పంచి పాత్రపైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని..అందుకు సహకరించిన కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తూములూరు గ్రామస్థుడు కొండా కిషోర్‌రెడ్డి కోరారు.

ఔషధ రంగంలో మెరుగైన అవకాశాలు

డాక్టర్ పురుషోత్తమరావును సత్కరిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఔషధ రంగంలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమగ్ర నైపుణ్యాన్ని సొంతం చేసుకోవాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.పురుషోత్తమరావు సూచించారు. తెనాలి ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల బీ ఫార్మసీ విద్యార్థుల ఆత్మీయ ఆహ్వాన, వీడ్కోలు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, కరస్పాండెంట్ అన్నాబత్తుని సత్యనారాయణచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడారు, అతిథిని సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

గల్లంతైన యువకుడి మృతదేహం గుర్తింపు

దయాకర్ (పాత చిత్రం)

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: వెంగళాయపాలెం సమీపంలో కాలువకు ఈ నెల 25 స్నేహితులతో కలిసి ఈతకు వచ్చి పెదకాకానికి చెందిన నంద్యాల దయాకర్(20) గల్లంతయ్యాడు. అతడి మృతదేహాన్ని జిందాల్ ఫ్యాక్టరీకి వెళ్లే రోడ్డు సమీపంలో ఉన్న కాలువలో పోలీసులు శుక్రవారం గుర్తించారు. గజ ఈతగాళ్లతో పోలీసులు రెండు రోజులు నుంచి గాలించగా ఓబులునాయుడుపాలెం సమీపంలో మృతదేహం బయటపడింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పసుపు, ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతక్కి రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పసుపు, ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లాం ఫాం పరిశోధన వ్యవసాయ సంచాలకులు పద్మలత హాజరయ్యారు. పసుపు విత్తనాలపై ప్రభుత్వం 40 శాతం రాయితీ అందిస్తుందన్నారు. మార్కెటింగ్ సౌకర్యాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీంద్ర బాబు, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ వజ్రేశ్వరి, శైలజారాణి, ఉద్యాన శాఖ అధికారి దీపిక పాల్గొన్నారు.

పంట కాలువలో మృతదేహం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం నందివెలుగు శివారులోని పంట కాలువలో సుమారు 35 సంవత్సరాల వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గ్రామీణ పోలీసులు మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

తెనాలి టౌన్: తెనాలి మండలం అంగలకుదురు గ్రామానికి చెందిన రైతు కన్నెగంటి పెద పాములయ్య శుక్రవారం మృతి చెందారు. ఆయనకు 110 సంవత్సరాలని, వ్యవసాయంలో తనకు ఉన్న పరిజ్ఞానాన్ని యువ రైతులకు పంచుతూ ఆదర్శంగా సాగారని గ్రామస్థులు వివరించారు. మునిమనవ సంతానంతోసహా కుటుంబ సభ్యులు, ప్రముఖులు నివాళి అర్పించారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: పెదనందిపాడు, న్యూస్‌టుడే: ● స్థానిక దక్షణపు వీధిలోని మురుగుకాలువ పూడిక పడి దుర్గంధం వెదజల్లి, దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను కార్యదర్శి శ్వేత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతక్కి గ్రామ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ స్తంభించిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పూడిక తీయించారు. ★ వెంకటరెడ్డిపాలెం కాజ గ్రామంలో మురుగు కాలువ పూడిపోయిందని గ్రామస్థులు 'మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా' శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పూడిక తీయించారు. ★ నవులూరు గ్రామ రుద్రు బజార్‌లో చెత్త చేరి దుర్వాసన వ్యాపిస్తోందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ ఇందు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: పొన్నెకల్లు గ్రామ శివారు ప్రధాన మురుగు కాలువలో విపరీతంగా గడ్డి, తూటాకు పెరిగింది. సమస్యను స్థానికులు గ్రామ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకువెళ్లగా.. స్పందించి పూడిక తీయించారు. ★ తాడికొండ గ్రామ శివారు తాగునీటి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు దృష్టికి నివాసితులు తీసుకెళ్లగా.. స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. ★ కంతేరు గ్రామ శివారులో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. విషయాన్ని గ్రామస్థులు తాడికొండ విద్యుత్‌శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందితో నూతన స్తంభాలు ఏర్పాటు చేయించారు.★ రావెల గ్రామ శివారు రహదారిపై వ్యర్థాలు కుప్పలుగా పడేశారు. సమస్యను స్థానికులు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అనిల్ దృష్టికి తీసుకువెళ్లగా.. కార్మికులతో శుభ్రం చేయించారు.

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఐనవోలు గ్రామంలో సైడు కాలువల్లో చెత్తావ్యర్థాలు పేరుకుపోయాయి. సమస్యను స్థానికులు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన వ్యర్థాలు తొలగింపజేసి, దోమల మందు పిచికారీ చేయించారు. ★ పెదపరిమిలో రహదారులపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయని స్థానికులు పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావుకు వివరించగా..కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

పసుపు, ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతక్కి రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పసుపు, ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లాం ఫాం పరిశోధన వ్యవసాయ సంచాలకులు పద్మలత హాజరయ్యారు. పసుపు విత్తనాలపై ప్రభుత్వం 40 శాతం రాయితీ అందిస్తుందన్నారు. మార్కెటింగ్ సౌకర్యాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీంద్ర బాబు, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ వజ్రేశ్వరి, శైలజారాణి, ఉద్యాన శాఖ అధికారి దీపిక పాల్గొన్నారు.

నేతన్నల సమస్యలు పరిష్కరించరూ..

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కారం చూపాలని ఏపీ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు కోరారు. మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దశాబ్దాలుగా చేనేతలు అన్యాయానికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ఆ కమిటీ కోకన్వీనర్లు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బండారు ఆనందప్రసాద్, రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

తాడికొండ, న్యూస్‌టుడే: లాం చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 91 యూనిట్ల రక్తాన్ని సేకరించామని కళాశాల ప్రిన్సిపల్ నాదెండ్ల రామారావు తెలిపారు. విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. శిబిరాన్ని వైద్యాధికారి వి.రమానాయక్, శివ రామకృష్ణలు పర్యవేక్షించి దాతలకు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రామారావు విద్యార్థులతో కలిసి రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థిని

కార్యదర్శులు లేక.. పర్యవేక్షణ పడక..

కీలక సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

ప్రత్తిపాడు, పెదనందిపాడు, న్యూస్‌టుడే

నడింపాలెం: అధ్వానంగా బావి

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అనేక గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు లేక పాలన కుంటుపడుతోంది. గ్రేడ్-1, గ్రేడ్-2 కార్యదర్శులు పదోన్నతిపై వెళ్లడంతో సమస్య తలెత్తింది. గ్రేడ్-3, గ్రేడ్-4 వారికి సాంకేతికపరమైన అడ్డంకులు ఉండడంతో స్వర్ణ గ్రామ కార్యదర్శులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, ఆన్‌లైన్ సేవలపై పర్యవేక్షణ కొరవడింది. పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో కార్యాలయం తలుపులు తెరవడం లేదు. దీంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి నెలకొంది. ☛ ప్రత్తిపాడులో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా ఉన్న వ్యక్తి జిల్లా పంచాయతీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో అక్కడ డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదామ్ షఫీ కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గొట్టిపాడులో పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతలు చూస్తున్నారు. నడింపాలెం, యనమదల, తుమ్మలపాలెం, కోయవారిపాలెం, పాతమల్లాయపాలెం, వంగిపురం గ్రామాలకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు లేరు. గ్రామీణ గుంటూరు మండలంలో జొన్నలగడ్డ, చినపలకలూరు, తురకపాలెం గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేరు. పెదనందిపాడులో అబ్బినేనిగుంటపాలెం, నాగులపాడు, పుసులూరు, పాలపర్రు గ్రామాలకు, కాకుమానులో కొమ్మూరు, కాకుమాను, అప్పాపురం, చినలింగాయపాలెం, పాండ్రపాడు, వట్టిచెరుకూరులో ముట్లూరు, పుల్లడిగుంట, కొర్నెపాడు, గారపాడు, కొవెలమూడి, చమళ్లమూడి గ్రామ పంచాయతీల్లో కార్యదర్శి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి స్థానంలో ఇన్‌ఛార్జిలుగా వచ్చినవారు పాలన నిర్వహిస్తున్నారు.

త్వరలో పరిష్కారం

గ్రేడ్-1, గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శులు పదోన్నతిపై వెళ్లడంతో కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేసేందుకు సరిపడ లేరు. గ్రేడ్-3, గ్రేడ్-4 వారికి పదోన్నతి ఇచ్చేందుకు కోర్టు సమస్య ఉండడంతో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శుల కొరత ఉంది. ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ అధికారి రెగ్యులర్ కార్యదర్శిగా జిల్లా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కోర్టు సమస్యలు చూసేందుకు ఆ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించాం.

- నాగసాయి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి, గుంటూరు

మెరుగైన వైద్య సేవలందించాలి

ఫిరంగిపురం న్యూస్‌టుడే: ఫిరంగిపురంలో మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రూ.2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం డీఎంహెచ్‌వో డా.విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సర్పంచి మేడా బాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి కోటేశ్వరరావు, వ్యవసాయ యార్డు ఛైర్మన్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ దుస్తుల పంపిణీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు.

సరిహద్దులు దాటి ఆలోచిస్తేనే ఆవిష్కరణలు సాధ్యం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహిస్తున్న 'పీఎం-యూఎస్‌పీ' బూట్ క్యాంప్ శుక్రవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ. . సరిహద్దులు దాటి ఆలోచించే ధైర్యం నుంచే కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వస్తాయన్నారు. కార్యక్రమంలో కాలేజియేట్ ఎడ్యుకేషన్, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రూసా నారాయణ గుప్తా, డాక్టర్ ఎ.వి. కవిత, ఇంక్యుబేషన్ హెడ్ తరుణ్ కృష్ణకుమార్ పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మహానాడులో జనసేన కార్యాలయాన్ని శుక్రవారం రాత్రి ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తొలుత పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి.. ఆ పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చిల్లపల్లి తదితరులు

భూదాన భూములపై సమగ్ర సర్వే అవసరం

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భూదాన భూములపై సమగ్ర సర్వే నిర్వహించి శ్వేతపత్రం విడుదల చేయాలని ఆచార్య వినోబా బావే భూదాన భూముల పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు. ఎర్రబాలెంలో ఉన్న అమ్మ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆ సమితి రాష్ట్ర ప్రతినిధి హుస్సేన్‌బీ, బొమ్మనబోయిన మస్తానమ్మ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి వంగర వీరరాఘవయ్య మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, నిరుపేదలకు ఆ భూములు పంపిణీ చేయాలని కోరారు.

విగ్రహం ఏర్పాటుపై చర్చలు

పేరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పేరకలపూడిలో కృష్ణుని విగ్రహం ఏర్పాటు విషయంపై గ్రామంలోని రెండు వర్గాల వారితో తహసీల్దార్ సునీత, మంగళగిరి గ్రామీణ సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకటరవి శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చర్చించారు. కాగా చర్చలు అసంపూర్తిగా ముగియడంతో రెండు వర్గాలూ సోమవారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించాయి. గ్రామంలో రామాలయం పక్కనే కృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసిన సంగతి తెల్సిందే. దీనిపై రామాలయం నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు.

అవీ ఇవీ

ఆత్మీయ సమావేశం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఆదివాసీ ఎరుకల సేవా సంఘం ఆత్మీయ సమావేశం శుక్రవారం స్థానిక రైలుపేటలోని టర్మరిక్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగింది. తొలుత గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గరిక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మేధో సంపత్తి హక్కులపై అవగాహన

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు నిర్మలా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు, పేటెంట్, డిజైన్ దాఖలు విధానంపై ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పేటెంట్లు, డిజైన్ అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ ఎన్. సూర్యవంశీ పలు అంశాలను వివరించారు. కో పేట్రన్ రెవ. సిస్టర్ జి.నిర్మల, కళాశాల ప్రిన్సిపల్ బి.పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు చేపట్టాలి

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడిలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యాన శాఖలు, కోకోకోల కంపెనీ ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రాజకుమారి పాల్గొన్నారు. రైతుల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. యాప్ ద్వారా డ్రోన్ బుక్ చేసుకునే విధానాన్ని వివరించారు.

మానవత్వం చాటిన నాయకులు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు ఆర్టీసీ బస్టాండు వద్ద మతిస్థిమితం లేని మహిళ కొన్ని రోజుల నుంచి ఉంటోంది. ఆహారం లేక అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు శుక్రవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆర్.ఆదేశ్వరరావు, తెదేపా మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.మీరాసాహెబ్ బాసటగా నిలిచారు. ఆమెకు ఆహారం, నూతన వస్త్రాలు అందజేశారు. ప్రస్తుతం ఆమెను ఆటోలో ప్రత్తిపాడు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి మెరుగుపడిన తర్వాత సీడీపీవో జి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆశ్రమానికి తీసుకెళ్లనున్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన తమిళనాడు రాష్ట్రం, చెన్నై సిటీ, అన్నానగర్ కాపురస్తురాలు మాదు మదన్ మోహన్ గారి కుమార్తె మాదు భార్గవి గారి నుండి సంజాయిషి పొందియుండుమూలముగా యావన్మందికి తెలియజేయునది.

దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి మరియు ఇతర ఆస్తులు ది.13.07.2005 తేదీన గండికోట వెంకట్రాయుడు గారి భార్య రంగమ్మ గారు వ్రాయించి మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో నెం.5879/2005 రుగా రిజిస్టర్ చేయించిన దఖలు దస్తావేజు రీత్యా కుమార్తె అయిన జలసూత్రం కాళిదాసు గారి భార్య సుశీల గారికి సంక్రమించియుండగా సదరు సుశీల గారు ది.11.09.2019 తేదీన ఇంటెస్టేట్‌గా మరణించినందున వారసత్వ రీత్యా ఆమె సంతానమైన కృష్ణా జిల్లా కానూరు గ్రామం కాపురస్తులు జలసూత్రం వాసు, జలసూత్రం నాగేంద్ర బాబు, మణికుమార్ మరియు ఇద్దరు కుమార్తెలకు సంక్రమించియున్నది. పై విధముగా సంక్రమించిన ఆస్తులలోని దిగువ షెడ్యూల్ భూమిని జలసూత్రం వాసు వగైరాలు విక్రయ ఏర్పాటు చేయగా మా క్లయింటు క్రయము పొందుటకు సిద్ధపడి విక్రయ ఎగ్రిమెంటు పొందియున్నారు.

విక్రయ విషయమై కాని, ఆస్తి విషయమై కాని ఎవరికైనను ఏవిధమైన క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారము దినములలోగా మాకు గాని, మా క్లయింటుకు గాని వ్రాత పూర్వకముగా తెలియపరచగలరు. గడువులోగా ఏ విధమైన క్లెయిములు గాని, అభ్యంతరములుగాని రాని యెడల షెడ్యూలు ఆస్తి వివాద రహితమైన ఆస్తిగా భావించి మా క్లయింటు విక్రయ దస్తావేజును రిజిస్టరు పొందుదురని యావన్మందికి తెలియజేయడమైనది. గడువు దరిమిలా వచ్చేడి క్లెయిములు పరిగణనలోకి తీసుకొబడవని కూడా తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రారు, మంగళగిరి మండలం, చినకాకాని గ్రామము సర్వే నెం.254/B బాపతు య.0.28 1/2 సెంట్లు పల్లం భూమికి **హద్దులు తూర్పు:** కగ్గా రాణి భూమి హద్దు. **దక్షిణం:** అందె రేవంత్ కుమార్ గారి భూమి హద్దు. **పడమర:** బొందు ఇంద్రాణి గారి భూమి హద్దు. **ఉత్తరం:** అమిరిశెట్టి సాంబశివరావు.

మంగళగిరి.
Dt. 27.02.2026.

లంకా శివరామ్ ప్రసాద్,
లంకా వంశీ కృష్ణ, గద్దె రవికిరణ్
అడ్వకేట్స్, మంగళగిరి.

పోలీసుల అదుపులో అత్యాచార నిందితుడు

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఓబులునాయుడుపాలేనికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు నాగరాజును నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తన కుమార్తెకు మాయమాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడ్డాడని బాలిక తల్లి షాహినా ఫిర్యాదు మేరకు నిందితునిపై పోక్సో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

చెత్త తరలింపు వాహనాల పంపిణీ

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయా పంచాయతీల పరిధిలోని క్లాప్ మిత్రలకు ట్రైసైకిళ్లు, డస్ట్ బిన్‌లు పంపిణీ చేసినట్లు కార్యాలయ ఏవో కె. రవిబాబు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవోలు సీహెచ్ వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రావు, తెదేపా నేతలు కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ చిన్న నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జవివే రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలు నేడు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించే రాష్ట్రస్థాయి జన విజ్ఞాన వేదిక ఉపన్యాస పోటీల పోస్టర్‌ను ప్రిన్సిపల్ పి.బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథులుగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ శివరాంప్రసాద్, బ్రహ్మారెడ్డి, జయదేవ్ హాజరు అవుతారని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాథ్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ పి.బాబు, తదితరులు

ప్రతి ఇంట్లో జనసేన సభ్యత్వం ఉండాలి

ఏటుకూరు(ప్రత్తిపాడు), గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పని చేసినవారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ స్పష్టం చేశారు. గుంటూరు శివారు ఏటుకూరులో ఓ ఫంక్షన్ హాలులో ఉద్యమి సభ్యత్వ నమోదుపై శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరై మాట్లాడారు. ప్రతి కుటుంబంలో జనసేన పార్టీ సభ్యత్వం ఉండేలా నమోదు చేయించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బి.అమరేశ్వరి, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ హరిప్రసాద్, పక్కన గాదె తదితరులు

దాతల బాసట.. విద్యార్థులకు ఊరట

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విద్యావ్యాప్తికి తమ వంతు కృషి చేస్తూ దాతలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. పెదనందిపాడు మండలం వరగాని మాదిరి ప్రాథమిక పాఠశాలలో దాత దిరిశాల శ్రీనివాసరావు విద్యార్థులకు రోజూ సాయంత్రం అల్పాహారం అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో నిమ్మగడ్డ నాగేశ్వరరావు, ప్రసన్నకుమారి దంపతులు పెరుగు సరఫరా చేస్తున్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం (మినరల్ వాటర్) పెద్దన్న..తన భార్య రాజ్యలక్ష్మి పేరిట కల్పించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహణకు ట్యూటర్లను ఏర్పాటు చేసి వారికి ప్రతి నెలా జీతాన్ని దాత కూరేటి భూషయ్య అందజేస్తున్నారు. ★ పాలపర్రు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మోటూరు హనుమంతరావు మెమోరియల్ ట్రస్టు, పూర్వ విద్యార్థులు ట్యూషన్ నిర్వహించేందుకు సహకరిస్తున్నారు. రాజుపాలెం, అన్నవరం గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి రవాణా వసతి కల్పించారు. ★ కొప్పర్రు పాఠశాలలోని 6 నుంచి 10 తరగతులు చదివే విద్యార్థులందరికీ మదర్ థెరిసా ట్రస్ట్ (గుంటూరు) వారు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. అల్పాహారాన్ని కూడా అందిస్తున్నారు. ★ అబ్బినేనిగుంటపాలెంలో గ్రామపెద్దల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేసి ఇద్దరు ఉపాధ్యాయులకు ప్రతి నెలా రూ.10 వేలు చెల్లిస్తున్నారు. పలు విధాలుగా భావి పౌరుల ఉన్నతికి సహకరిస్తున్న దాతలను ప్రజలు అభినందిస్తున్నారు.

వరగానిలో అల్పాహారం అందజేస్తున్న దాత శ్రీనివాసరావు

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

మేడికొండూరు: మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్ఆర్ఐఐటీ కళాశాలలో 'సరితమ్ టూకే - 26' శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం ఆటలు, పాటలు, సంగీత కార్యక్రమాలు అలరించాయి. టీవీషో 'డీ13' విజేత కావ్య నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినీ నటులు, గాయకులు డీజే సందీప్, దీపక్ మౌర్య పాటలు పాడి, ఆటలతో ఉత్సాహపరిచారు. కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శరత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్, ప్రిన్సిపల్ సంజయ్, వైస్‌ప్రిన్సిపల్ శ్రీహరిరావు, ఏవో సీతారామయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సంప్రదాయ నృత్యం

రాజధానిలో రాత్రి వేళ నల్లమట్టి చోరీ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని పరిధిలో మంగళగిరి మండలం నీరుకొండ సమీపంలో కొండవీటివాడు రిజర్వాయర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అక్కడ తవ్వి తీసిన నల్లమట్టిని ఐనవోలు సమీపంలో నిల్వ చేస్తున్నారు. అయితే మంగళగిరికి చెందిన ఒక వైకాపా నాయకుడు రాత్రి వేళ గుట్టు చప్పుడు కాకుండా రిజర్వాయర్ నుంచి తీసుకు వచ్చే మట్టిని మంగళగిరి ప్రాంతానికి తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తుళ్లూరు పోలీసులు నిఘా పెట్టడంతో శుక్రవారం మట్టి చోరీకి తాత్కాలికంగా చెక్ పడింది.

కాలువలో గల్లంతై.. విగతజీవిగా తేలి..

గుంటూరురూరల్: వెంగళాయపాలెం సమీపంలో కాలువకు ఈ నెల 25 స్నేహితులతో కలిసి ఈతకు వచ్చి పెదకాకానికి చెందిన నంద్యాల దయాకర్(20) గల్లంతయ్యాడు. అతడి మృతదేహాన్ని జిందాల్ ఫ్యాక్టరీకి వెళ్లే రోడ్డు సమీపంలో ఉన్న కాలువలో పోలీసులు శుక్రవారం గుర్తించారు. గజ ఈతగాళ్లతో పోలీసులు రెండు రోజులు నుంచి గాలించగా ఓబులునాయుడుపాలెం సమీపంలో మృతదేహం బయటపడింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దయాకర్ (పాత చిత్రం)

కారు ఢీకొని వృద్ధుడి మృతి

పెదనందిపాడు: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా అడుసుమల్లికి చెందిన కట్టా పీటర్‌పాల్ (71) ఆరోగ్యం బాగలేనందున శుక్రవారం పెదనందిపాడు పీహెచ్‌సీకి వచ్చి వైద్యునికి చూపించుకుని తిరిగి ద్విచక్రవాహనంపై అడుసుమల్లి బయలుదేరారు. ఈ క్రమంలో గార్లపాడు అడ్డరోడ్డు సమీపంలో పర్చూరు నుంచి పెదనందిపాడు వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొంది. కుడి కాలు తెగిపోయింది. 108 వాహనంలో ఆయన్ను ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పీటర్‌పాల్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుమారుడు ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



పీటర్ పాల్ (పాత చిత్రం)

మృతదేహం అప్పగించాలని ధర్నా

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామస్థులు శుక్రవారం సాయంత్రం ధర్నా చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఆందోళనకారులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పమిడిపాటి అనిల్‌కుమార్ (22) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుంటారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. గురువారం ఉదయం పని నిమిత్తం గుంటూరు వెళ్లగా.. పని ప్రాంతంలో విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డారు. ఆ విషయాన్ని సాయంత్రం వరకు సంబంధిత వ్యక్తులు బంధువులకు తెలియజేయలేదు. ఈ క్రమంలో ఘటనపై గుంటూరు పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. కాగా, జీజీహెచ్‌లో ఉన్న మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదని, తమకు అప్పగించకుండా పోలీసులు డబ్బులు అడుగుతున్నారని ఆరోపిస్తూ రోడ్డుపై బంధువులు బైఠాయించారు. గుంటూరు పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మేడికొండూరు పోలీసులు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదు. దీంతో రెండు వైపులా గంటకు పైగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామ పెద్దలు కలగజేసుకోవడంతో ధర్నా విరమించారు. కాసేపటికి మృతదేహాన్ని కొర్రపాడుకు తీసుకువచ్చారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామం, కారుమూరు రమేష్ రెడ్డి గారి కుమార్తెలు 01.శారద రెడ్డి 02. రేణుక రెడ్డి గార్ల నుండి ఇన్‌స్ట్రక్షన్స్ పొంది యావన్మందికి తెలియజేయునది.

దిగువ షెడ్యూల్ దాఖలా వ్యవసాయ భూముల విషయమైయున్నూ, నివేశన స్థలముల విషయమైయున్నూ, మా క్లయింటులకు గల భాగముల పంపిణీ వగైరా పరిహారముల కొరకు మా క్లయింట్లు తరుపున వారి తల్లి గారైన కారుమూరు రమేష్ రెడ్డి గారి భార్య ఊర్మిళా దేవి గారు గార్డియన్‌గా మా క్లయింట్లు తండ్రి గారైన రమేష్ రెడ్డి, సదరు రమేష్ రెడ్డి గారి తండ్రి ప్రభాకర రెడ్డి, సోదరుడు నాగి రెడ్డి మరియు సోదరి శ్రీమతి వజ్రాల అనురాధ గార్ల పైన ఇతరుల పైన మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో నెం.25/2019రు గా దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో భూముల విషయమై పై నలుగురు వ్యక్తులు ఎటువంటి రిజిస్టరు లావాదేవీలు జరుపకుండా ఇంజంక్షన్ పరిహారము నిమిత్తము కూడా కోరుచూ టెంపరరీ ఇంజంక్షన్ పిటీషన్ కూడా దాఖలు చేసియున్నారు. దావా విచారణ పెండింగులో ఉన్నది. ఇట్టి పరిస్థితులలో దావా వ్యవహారములు కప్పిపుచ్చి పై నలుగురు వ్యక్తులు అక్రమ పద్ధతులలో దిగువ షెడ్యూలాస్తి విషయమై యితరులతో లావాదేవీలు జరుపుటకున్నూ, రిజిస్టరు చేయుటకున్నూ ప్రయత్నములు జరుపుచున్నట్లు మా క్లయింటుకు తెలియవచ్చియున్నది, ప్రతివాదులు అట్టి చర్యలు జరిపిన యెడల అవి చట్ట రీత్యా చెల్లనేరవని మా క్లయింట్లకు ఆస్తి విషయమై గల హక్కులను బద్ధపరచజాలవని సదరు చర్యలు నిల్వలో యున్న దావా అంశములకు లోబడి యుండునని నా క్లయింటు జరుపు చట్టపరమైన చర్యలకు బద్ధులగుదరని హెచ్చరించడమైనది.

షెడ్యూలు: 1వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.523-2, య.2.05 సెంట్లు భూమి.
2వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.513-B2, B5 య.0.76 సెంట్లు భూమి.
3వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.7-1 య.2.00 సెంట్లు భూమి.
4వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.354/1A య.0.90 సెంట్లు భూమి.
5వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.67/1 య.0.36 సెంట్లు భూమి.
6వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.367 య.0.36 సెంట్లు భూమి.
7వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.524 య.0.50 సెంట్లు భూమి.
8వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.67/1B & 68/C య.1.00 సెంట్లు భూమి.
9వ అయిటము: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ డి.నెం.618/1 య.1.20 సెంట్లు భూమి.

మంగళగిరి.
Dt. 27.02.2026.

లంకా శివరామ్ ప్రసాద్,
లంకా వంశీ కృష్ణ, గద్దె రవికిరణ్
అడ్వకేట్స్, మంగళగిరి.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ తాతా కోటయ్య గారి కుమారుడు వెంకట కృష్ణారావు, డోర్ నెం.4-175, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522503 వారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా!

నా క్లయింటుకు షెడ్యూలు దాఖలా ఆస్తులను షేక్ ఖాజా మోహిద్దీన్ వగైరాల ద్వారా విక్రయ ద.నెం.2758/1992, తేది.11-08-1992, యస్.ఆర్.ఓ. మంగళగిరిగా రిజిస్టర్ పొందియున్నారు. సదరు ఆస్తులకు [illegible]

వాకా రామగోపాల్‌గౌడ్, న్యాయవాది
డి.28-02-2026 [illegible]

పబ్లిక్ నోటీసు

[illegible]

ఇట్లు: కె.పావని కుమారి, వై.సురేష్, అడ్వకేట్స్, మంగళగిరి. సెల్: 89623 42347, 98662 75515

(c) eenadu

గుంటూరు తూర్పు

హలీం పాయింట్లకు తాత్కాలిక ఫుడ్ లైసెన్స్ తప్పనిసరి

పట్నంబజారు, న్యూస్‌టుడే: హలీం పాయింట్ల వ్యాపారులు తాత్కాలిక ఫుడ్ లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కొందరు వ్యాపారులు అనుమతులు లేకుండా అవగాహనారాహిత్యంతో హలీం పాయింట్లు నిర్వహిస్తున్నారన్నారు. తాత్కాలిక ఫుడ్ లైసెన్స్ దరఖాస్తు చేయాలంటే... అద్దె ఐదారునామా, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోతో బృందావన్‌నగర్ ఒకటో లైనులోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీర 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ల 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

పాత సామగ్రి తొలగింపు

పాత అట్టపెట్టెలు తొలగిస్తున్న సిబ్బంది

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తీర్చిదిద్దిన గోడలకు వ్యాపారులు అడ్డుగా ఉంచిన పాత సామగ్రిని నగరపాలక సంస్థ సిబ్బంది తొలగించారు. 'ఇదేం పద్ధతి' శీర్షిక 'ఈనాడు'లో వచ్చిన చిత్ర కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. గాంధీపార్కు వెనక వైపున గోడలను ఆనుకుని ఉన్న పాత అట్టపెట్టెలు, సామగ్రి తీయించారు.

ఈనాడు స్పందన

నర్సింగ్ కళాశాల బస్సుకు అదనపు రక్షణ వ్యవస్థలు

బస్సును నర్సింగ్ కళాశాలకు అందజేస్తున్న తులసి రామచంద్ర ప్రభు

పట్నంబజారు, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు విరాళంగా ఇచ్చిన బస్సులో మరో రూ.3 లక్షలు వెచ్చించి ఎఫ్‌డీఎస్ఎస్, ఎఫ్ ఏపీఎస్ అగ్నిమాపక సిలిండర్, హజార్డ్ అలారం తదితర ఏర్పాట్లు చేసి తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్రప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర కళాశాల యాజమాన్యానికి శుక్రవారం అందజేశారు. గతేడాది జూన్‌లో రూ. 33 లక్షల వ్యయంతో 55 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ బస్సును రామచంద్రప్రభు కొనుగోలు చేసి ఇచ్చారు. విద్యా, వైద్య వసతుల కల్పనకు సహకారం అందిస్తున్నందుకు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వేమూరి వసుంధర కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

3న ఆలయాల మూసివేత

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మార్చి 3న చంద్ర గ్రహణం సందర్భంగా దేవాదాయశాఖకు చెందిన లాలాపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, కొత్తపేటలోని జగన్నాథస్వామి దేవస్థానం, ఆంజనేయస్వామి ఆలయాలు మూసివేస్తున్నట్లు ఈవో, సహాయ కమిషనర్ టి. సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కొర్రపాడుకు చెందిన పగిడిపాటి అనిల్‌కుమార్(22) కరెంటు పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్లుగా ప్రైవేట్ కాంట్రాక్టర్ షేక్ రజాక్ వద్ద పనికి వెళ్తున్నాడు. అరండల్‌పేట 15వ లైనులో అనిల్‌కుమార్ మరికొందరితో కలిసి విద్యుత్తు స్తంభం మార్చి సర్వీస్ వైర్లు కలిపి కనెక్షన్ ఇచ్చారు. కొన్ని ఇళ్లకు సరఫరా రాకపోవడంతో వైర్లు కనెక్షన్ ఇచ్చేందుకు స్తంభం ఎక్కారు. దీంతో విద్యుదాఘాతానికి గురై కిందపడ్డాడు. స్పృహ కోల్పోగా కార్మికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలోచనలకు సానబట్టి.. జాతీయస్థాయిలో ప్రతిభ చాటి...

న్యూస్‌టుడే, గుంటూరు విద్య

చుట్టూ సమస్యలే... శాస్త్ర సాంకేతికతను ఉపయోగిస్తే పరిష్కార మార్గాలు ఎన్నో. నిత్య జీవనం సౌకర్యంగా ఎలా మార్చుకోవచ్చో బాల మేధావులు ప్రయోగాల ద్వారా చేసి చూపిస్తున్నారు. చదువుతోపాటే పరిశోధన పైనా దృష్టి సారించి వినూత్న ఆవిష్కరణలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా ప్రోత్సాహం అందిస్తున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు పలు వైజ్ఞానిక ప్రదర్శనల్లో సత్తా చాటారు. జాతీయస్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొన్ని నమూనాలు పరిశీలిద్దాం...

స్మార్ట్ డస్ట్‌బిన్‌తో చెత్త సమస్యకు చెక్

విద్యార్థులు: జి.చందుసాయి, ఎస్.విజయ్, 9వ తరగతి

గైడ్ టీచర్: వల్లా శివశంకరరెడ్డి

పాఠశాల: కేసీ హైస్కూల్, కొత్తరెడ్డిపాలెం

ఉపయోగం: గ్రామాలు, పట్టణాలే కాకుండా అన్నిచోట్లా చెత్త, వ్యర్థాలు పెద్ద సమస్యగా పరిణమించాయి. ప్రజల్లో సామాజిక స్పృహ పెంపొందించాలనే లక్ష్యంతో స్మార్ట్ డస్ట్‌బిన్ విధానం ద్వారా పరిష్కారం చూపించారు విద్యార్థులు. ప్లాస్టిక్ బిన్‌కు సెన్సర్లు ఏర్పాటు చేశారు. చెత్త తీసుకుని దగ్గరకు రాగానే.. బిన్‌పై మూత తెరుచుకుంటుంది. అందులో చెత్త వేశాక ఆటోమేటిక్‌గా మూత పడిపోతుంది. డస్ట్‌బిన్ నిండగానే చెత్తను తరలించేందుకు వీలుగా బజర్ మోగుతుంది. దీంతో వెంటనే తొలగించి శుభ్రం చేసేందుకు వీలు కలుగుతుంది. ఇలాంటి బిన్‌లను ప్రతి చెత్త పాయింట్ వద్ద, ఇళ్లు, దుకాణాల్లో ఉంచితే సమస్య పరిష్కారమవుతుందని విద్యార్థులు వివరించారు. ఈ ప్రాజెక్టు జాతీయస్థాయి సైన్స్ ఎక్స్‌పోనకు ఎంపికైంది.

శాస్త్రీయ ఆవిష్కరణల్లో విద్యార్థుల ఘనత

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

స్మార్ట్ యాక్సిడెంట్ డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ సిస్టం

విద్యార్థులు: ఇ.జ్యోతిర్మయి, బీహెచ్.అనుశ్రీ, 9వ తరగతి

గైడ్ టీచర్: రామాంజనేయులు

పాఠశాల: జడ్పీ హైస్కూల్ పాఠశాల, వేములూరిపాడు

ఉపయోగం: రహదారి ప్రమాదాల నివారణ.. ఒక వేళ సంభవించినా బాధితులకు వేగంగా వైద్య సహాయం అందేలా అప్రమత్తం చేసే నమూనా ఇది. ద్విచక్ర వాహనాలు, కార్లు రహదారిపై వెళ్తున్నప్పుడు అకస్మాత్తుగా ఏదైనా అడ్డు వస్తే వాహనాల్లో అమర్చిన సెన్సర్ల ద్వారా ఆటోమేటిక్ బ్రేక్ పడి వేగం తగ్గి.. పూర్తిగా ఆగిపోతుంది. తద్వారా ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. డ్రైవర్లు రాత్రి సమయాల్లో నిద్రలోకి జారుకోకుండా కళ్లు మూడు, నాలుగు సెకన్లకు మించి మూస్తే వెంటనే బజర్ మోగుతుంది. మద్యం తాగి వాహనాలు నడపాలని ప్రయత్నించినా.. శిరస్త్రాణం, సీటు బెల్టు డ్రైవింగ్‌కు యత్నించినా.. అవి స్టార్ట్ కాకుండా సెన్సార్లు నియంత్రిస్తాయి. అనుకోని సందర్భాల్లో ప్రమాదాలు జరిగితే.. లైవ్ లొకేషన్‌ను బాధితుల తరపున వ్యక్తులకు తెలియజేస్తుంది. వారు ట్రాక్ చేయొచ్చు. ఈ నమూనా పుణెలోని అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస వైజ్ఞానిక ప్రదర్శనలో జాతీయస్థాయిలో ఆరోస్థానంలో నిలిచింది.

ఇద్దరు డీఎస్పీల నియామకం

శ్రీనివాసరావు

మధుసూదనరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ, సౌత్ డీఎస్పీలు ఇటీవల బదిలీ అయిన నేపథ్యంలో వారి స్థానంలో ఇద్దరు డీఎస్పీలను ఇన్‌ఛార్జులుగా నియమిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు గుంటూరు పశ్చిమ సబ్‌డివిజన్ డీఎస్పీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గుంటూరు నేర విభాగ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మధుసూదనరావుకు గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

వెంకటాద్రిపేటలో కట్టడి.. ముట్టడి

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ అజీజ్, సీఐలు వీరయ్యచౌదరి, శివప్రసాద్, వెంకటప్రసాద్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వెంకటాద్రిపేటలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు కట్టడి.. ముట్టడి (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. పాత నేరస్థులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల నివాసాల్లో తనిఖీలు చేశారు. అనుమానాస్పద వ్యక్తుల ఆధార్‌కార్డులు, వాహనాల పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాల్లేని 51 వాహనాలను జప్తు చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గంజాయి కేసుల్లో ఉంటే ఉన్నత చదువులు, ఉద్యోగాలకు అనర్హులవుతారని స్పష్టం చేశారు. ఏమైనా సమస్యలున్నాయా అని స్థానికులను అడగా.. రైల్వేగేటుతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని చెప్పారు. న్యూగుంటూరు వద్ద దొంగల బెడద ఉందని కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ తెలిపారు. పోలీసు గస్తీ పెంచాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి రహిత జిల్లాకు సహకరిస్తామని స్థానికులతో సీఐ వీరయ్య చౌదరి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీ అజీజ్ ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, లాలాపేట, పాతగుంటూరు సీఐలు శివప్రసాద్, వెంకటప్రసాద్, అళహరి శ్రీనివాసరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

పాల కేంద్రాల్లో కొనసాగుతున్న తనిఖీలు

రైలుపేటలోని పాల కేంద్రంలో పాలు, పెరుగు నమూనాలు తీస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలో పలు పాల కేంద్రాలల్లో శుక్రవారం మూడో రోజు కూడా ఆహార భద్రత నియంత్రణశాఖ అధికారులు తనిఖీలు చేశారు. రైలుపేటలోని మూడు పాల కేంద్రాల్లో పాలు, పెరుగు, నెయ్యి పరిశీలించి ఆరు నమూనాలు సేకరించారు. నిర్వాహకులు ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. ఇక నుంచి లేబుల్స్ లేకుండా కవర్లలో పాలు, పెరుగు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నరసింహులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైల్వే వివాదాల పరిష్కారంలో ఆర్బిట్రేషన్ కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న సుధేష్ణసేన్

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైల్వే పరిపాలనలో ఆర్బిట్రేషన్ అత్యంత ముఖ్యమైందని డీఆర్ఎం సుధేష్ణసేన్ అన్నారు. రైల్వేలో వివాదాల పరిష్కారం అంశంపై శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం, ఫోర్టిఫై లెక్చర్ సిరీస్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. రైల్వే అధికారులు వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రైల్వేలో కాంట్రాక్టు వివాదాలను గణనీయమైన సంఖ్యలో ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్నిచర్, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పో ప్రారంభం

ఫర్నిచర్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ప్రాంప్ట్ ట్రేడ్ ఫేర్స్ ఎండీ ఉదయకుమార్ తదితరులు

గోరంట్ల, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని 'ఎ' కన్వెన్షన్‌లో ఫర్నిచర్, లైఫ్ స్టైల్ ఎక్స్‌పో శుక్రవారం ప్రారంభమైంది. దీనిని క్రౌన్, కంఫర్ట్, సిద్ధేశ్వర, ఇన్‌ఫ్లూయెన్స్ ఫర్నిచర్స్, డి-డిజైనో హబ్, మురుగన్ ఫైన్ ఆర్ట్స్, ప్రాంప్ట్ ట్రేడ్ ఫేర్స్ ఎండీ ఉదయకుమార్ ప్రారంభించారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకు ఈ ఎక్స్‌పో జరుగుతుందని, 50 శాతం తగ్గింపుతో విక్రయిస్తున్నట్లు తెలిపారు. కర్వింగ్, లగ్జరీ, రిక్లైనర్ సోఫాలు, టేక్‌వుడ్ మంచాలు, గార్డెన్ ఫర్నిచర్స్, డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఎక్స్‌పో ఉంటుందని, వివరాలకు 93611 50255, 88259 24372 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

మాట్లాడుతున్న మాల్యాద్రి. పక్కన అరుణ్‌కుమార్, హనుమంతరావు, శ్రీనివాసరావు, అంజిబాబు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వీధి కుక్కలు దాడులు ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయని, వాటి దాడులు అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. నగర కార్యదర్శి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. వీధి కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ ఇచ్చి వదిలేయడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని ప్రజలకు పూర్తి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు హనుమంతురావు, శ్రీనివాసరావు, అంజిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగం పేరుతో మోసం

పట్నంబజారు, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3.60 లక్షలు తీసుకొని మోసగించిన వ్యక్తిపై శుక్రవారం లాలాపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన తిన్నలూరి నారాయణమూర్తికి 2024లో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తనకు సాఫ్ట్‌వేర్ కంపెనీల నిర్వాహకులతో పరిచయం ఉందని, అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించానని నమ్మబలికాడు. తన కుమార్తెకు కూడా ఉద్యోగం ఇప్పించాలని నారాయణమూర్తి కోరగా.. అందుకు రూ.3.60 లక్షలు ఇవ్వాలని వెంకటేశ్వర్లు చెప్పాడు. ఆ నగదు తీసుకుని ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించలేదని, డబ్బు కూడా తిరిగివ్వలేదని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పత్రికా ప్రకటన

కెనరా బ్యాంకు, ఏ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, విజయవాడ వారు జారీచేసిన స్థిరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన తేదీ: 12.02.2026ను ఖండిస్తూ జారీచేయబడిన పత్రికా ప్రకటన. సదరు వేలం ప్రకటనలో తెలియజేసిన వరుస నెంబరు 2 నందు ఉదహరించిన 2/13, D.No: 5-14-8/2, బ్రాడీపేట, గుంటూరు నందలి విక్రయ దస్తావేజు నెం: 4942/2013, 4943/2013, 4944/2013 & 4945/2013 మొత్తం 1431.33 చ.గ స్థిరాస్తిని M/s విజయ భువనేశ్వరి కాటన్ ఫైబర్స్, గుంటూరు (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ శ్రీమతి కంచెర్ల అరుణ కుమారి, భర్త:శంకరరావు) వారు అన్యాక్రాంతం చేసి అక్రమంగా కెనరా బ్యాంకు నుండి ఋణం పొందియున్నారు. సదరు ఆస్తులు వారికి చెందినవి కావు మరియు పై ఉదహరించిన ఆస్తులు ది.గుంటూరు సిటీ కో-ఆపరేటివ్ సెంట్రల్ వినిమయదారుల స్టోర్సు లిమిటెడ్, గుంటూరు వారు శ్రీ మారెళ్ళ వెంకట నరసింహారావు, తండ్రి: లక్ష్మీ నరసింహారావు మరియు వెంకట లక్ష్మీ సత్యా ప్రసాదరావు, లక్ష్మీ హనుమంత దాసు మరియు వెంకట సుబ్బారావు గార్ల నుండి విక్రయ దస్తావేజు నెం: 1180/1965ద్వారా రూ.23,618/లు చెల్లించి సంఘము కొనుగోలు చేయుట జరిగినది. ఈ విషయమై డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి, గుంటూరు వారు గౌరవనీయ IVవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, గుంటూరు వారి యెదుట I.A No:1028/2022 in O.S No: 100/2016, I.A No:369/2025 & 370/2025 నమోదు చేయుట జరిగినది. ఈ విషయమై గౌరవనీయ న్యాయస్థానం వారి యెదుట విచారణలో ఉన్నది. కావున సదరు వేలం ప్రకటనలో తెలియజేసిన ప్రతిపాదిత ఆస్తులు వేలములో ఎవరేని కొనిన యెడల ఈ కార్యాలయము తీసుకొను తదుపరి చర్యలకు మీరే బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

లిక్విడేటరు, గుంటూరు. ఫోన్ నెం: 9100109187

సమాజసేవలో భాగస్వాములు కావాలి

రక్తదానం చేస్తున్న చలపతి విద్యార్థులు

తాడికొండ, న్యూస్‌టుడే: లాం చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 91 యూనిట్ల రక్తాన్ని సేకరించామని కళాశాల ప్రిన్సిపల్ నాదెండ్ల రామారావు తెలిపారు. విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. రక్తదాతలను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. శిబిరాన్ని వైద్యాధికారి వి.రమానాయక్, శివరామకృష్ణలు పర్యవేక్షించి దాతలకు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రామారావు విద్యార్థులతో కలిసి రక్తదానం చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

మాట్లాడుతున్న ఐదో అదనపు సివిల్ జడ్జి కె.లత. వేదికపై సీఐ సింగయ్య, ఏపీపీ పవన్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని ఐదో అదనపు సివిల్ జడ్జి కె.లత స్పష్టం చేశారు. శుక్రవారం పోలీసు కల్యాణమండపంలో ట్రాఫిక్ నిబంధనలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఐదో అదనపు సివిల్ జడ్జి కె.లత మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడిపితే ఆరు నెలల జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధిస్తారన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి వాహనం ఇవ్వడం నేరమన్నారు. పేదలు, మహిళలు, వికలాంగులు, వెనుకబడినవర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సింగయ్య, ఏపీపీ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న వైద్య ప్రదర్శన

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య ప్రదర్శన తిలకించేందుకు శుక్రవారం విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ప్రదర్శన నేటితో ముగియనుంది. ఇప్పటివరకు 80 వేలమంది ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 28 చివరి రోజు కావటంతో ప్రజలు వినియోగించుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి కోరారు.

వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్పించిన పోలీసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఇందిరాప్రియదర్శినీ కాలనీలో తిరుగుతున్న వృద్ధురాలిని శుక్రవారం లాలాపేట పోలీసులు గుర్తించారు. సుమారు 75 సంవత్సరాల వయసు ఉన్న ఆమెను కుటుంబ వివరాలు అడుగగా, తన పేరు రవణమ్మ అని చెప్పింది. ఈ మేరకు పోలీసులు ఆమెను బ్రాడీపేటలోని నిర్మల్ హృదయ్‌లో చేర్పించారు.

TAMILNAD MERCANTILE BANK LTD.
Guntur(Patnam Bazar) Branch, D.No.22-7-12, Chaparalavari Street, Patnam Bazar, Guntur-522003, Andhra Pradesh,

TMB Tamilnad Mercantile Bank Ltd. Be a step ahead of life

VEHICLE FOR SALE

Quotations are invited for sale of below mentioned vehicle of our bank in Good running condition (as is where is condition).

Make	Registration No.	Month & Year	Reserve Price
Force Toofan CL (11+D) - BS III	AP 37 CY 1735	2016	Rs.2,00,000/- (Exclusive of GST)

Interested persons can quote their quotation in a sealed cover superscribed as **"Quotation for Force Toofan CL (11+D) Seater model (Diesel-Grey)-AP37CY1735"** along with a Demand Draft in favour of **Tamilnad Mercantile Bank Ltd** for **Rs.10,000/- (Rupees Ten Thousand only)** drawn on any bank payable at Thoothukudi towards Earnest Money Deposit should be sent to the following address on or before **4.30 PM on 10-03-2026.**
Tamilnad Mercantile Bank Ltd - Guntur (Patnam Bazar) Branch, Address: D.No: 22-7-12, Chaparalavari Street, Patnam Bazar, Guntur -522003, Andhra Pradesh, India.
The deposit amount will be refunded to the unsuccessful bidder. Vehicle can be inspected during office hours at the above mentioned address. Ownership change of vehicle will be made only to the successful bidder's name. The bid amount should be quoted exclusive of GST Amount.
(GST as applicable should be paid separately by the bidder for the bid amount).
The Bank reserves the right to accept or reject any / all offers without assigning any reason there for.

Date : 28-02-2026 Sd/- Authorized Officer,
Place : Guntur Tamilnad Mercantile Bank Ltd., Guntur (Patnam Bazar)Branch.

చెత్త తీయరు.. మురుగు పారదు...

ఆటోనగర్ విస్తీర్ణం
ఎకరాలు: 283
ప్లాట్లు: 2,681

ఆటోనగర్ వంద అడుగుల రోడ్డు వెంబడి ఉన్న డ్రెయిన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలు

ఆటోనగర్ (పెదకాకాని), న్యూస్‌టుడే: ఆటోనగర్‌లో పారిశుద్ధ్య పరిస్థితి దారుణంగా ఉంది. ఎటు చూసినా పేరుకుపోయిన చెత్త, పూడిక తీయని కాలువలు దర్శనమిస్తున్నాయి. వాహనాల మరమ్మతుల కోసం ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి వాహనదారులు వస్తుంటారు. ఎటు చూసినా పిచ్చిమొక్కలు, వ్యర్థాలు నిండిన ఖాళీ స్థలాలు కనిపిస్తున్నాయి. ఏటా పన్నులు వసూలు చేసే 'ఐలా' మాత్రం మౌలిక వసతులు కల్పించటం లేదు. వాహనాలు మరమ్మతులు చేసిన తరువాత సీటు కవర్లు, చెక్కముక్కలు, ఎలాస్టిక్ వస్తువులు వంటి వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. వాటిని తరలించాల్సిన 'ఐలా' ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో స్థానిక మెకానిక్‌లు ఖాళీ స్థలాలు, రోడ్డు అంచులు, మురుగుకాలువల్లో పడేస్తున్నారు. దీంతో పాటు అరకొరగా ఉన్న డ్రెయిన్లలో కుప్పలుగా వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కొందరు వాటిని తగులబెడుతున్నారు. ఫలితంగా పర్యావరణం కలుషితమవుతోంది. ఫేజ్-1, 2, 3, 4గా ఉన్న ఆటోనగర్‌లో మాత్రం పారిశుద్ధ్య కార్మికులు, చెత్త తరలించే వాహనాలు సరిపడా లేకపోవటం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి స్వచ్ఛ ఆటోనగర్‌లా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో భాగంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పంచుమర్తి కల్పన శుక్రవారం తెలిపారు. ఆర్.అగ్రహారంలోని బాలాజీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసే శిబిరాన్ని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుంది.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

నేడు ఉచిత వైద్య శిబిరం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో భాగంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పంచుమర్తి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.అగ్రహారంలోని బాలాజీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా ఈఎన్‌టీ, కన్సల్టేషన్, ఎండోస్కోపీ పరీక్షలు చేసి.. అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు.

ధర వరలు

టమాట 11, వంగ 16, బెండ 17, పచ్చిమిర్చి 35, కాకర 36, బీర 37, క్యాలిఫ్లవర్ 22, క్యాబేజీ 16, క్యారెట్ 24, దొండ 24, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 24, దోస 24, సొర 12, పొట్లకాయ 20, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 45, చామదుంప 23, బీట్‌రూట్ 24, మునగ 15, కీరదోసకాయ 38, బీన్స్ 50, క్యాప్సికమ్ 50, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55,
- న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? ఎన్జీవో కాలనీలో పార్కు వద్ద రహదారి పక్కన చెత్తతో కూడిన వ్యర్థాలు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. **- స్థానికులు**

✔ పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్**

? ఏటీ అగ్రహారం ఏడో లైన్‌లో సైడ్ కాలువల్లో మురుగు ముందుకు కదలకపోవడంతో దోమలతో ఇబ్బంది పడుతున్నాం.

✔ సిబ్బందిని పంపి కాలువల్లో పూడికలను తొలగిస్తాం.
- ఎ.రాము, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

పాల కేంద్రాల్లో కొనసాగుతున్న తనిఖీలు

పట్నంబజారు: నగరంలో పలు పాల కేంద్రాలల్లో శుక్రవారం మూడో రోజు కూడా ఆహార భద్రత నియంత్రణశాఖ అధికారులు తనిఖీలు చేశారు. రైలుపేటలోని మూడు పాల కేంద్రాల్లో పాలు, పెరుగు, నెయ్యి పరిశీలించి ఆరు నమూనాలు సేకరించారు. నిర్వాహకులు ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. ఇక నుంచి లేబుల్స్ లేకుండా కవర్లలో పాలు, పెరుగు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

చిట్టి బుర్రలు.. సృజనాత్మక ఆవిష్కరణలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతకు, ప్రతిభకు కొదవ లేదు. వారిలోని మేధస్సును గుర్తించి అవకాశాలిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయి. ఇందుకు ఈ చిన్నారులే నిదర్శనం. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనల్లో వినూత్న ప్రాజెక్టులతో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపారు. వారి ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాయి. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల నమూనాలివీ..

పవర్ జనరేషన్ ఆన్ రోడ్ డివైడర్స్

అన్ని కాలాల్లో విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సాధ్యపడదు. అందుకే వినూత్న తరహాలో పవన విద్యుత్తు ఉత్పత్తి చేసే నమూనా తయారు చేశాం. మనకు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వేల కిలోమీటర్ల జాతీయ రహదారి ఉంది. రోడ్డు మధ్యలో డివైడర్స్‌పై టర్బయిన్లు అమర్చితే. . వాహనాల వేగానికి అవి నిరంతరం తిరుగుతూ విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. వాటి ద్వారా జాతీయ రహదారి సమీపంలోని గ్రామాలు, పట్టణాలకు నిరంతరాయంగా విద్యుత్తు అందించవచ్చు.
- జి.పల్లవి, పి.పూర్ణ చంద్రిక, పి.శుకృతి, బ్రిలియంట్ స్కూల్, చౌడవరం

రైతు బంధు.. సోలార్ ట్రాప్

పంట పొలాల్లో కీటకాలను నాశనం చేసే సోలార్ ట్రాప్ ఇది. పగటిపూట బ్యాటరీ సూర్యకాంతి ద్వారా ఛార్జి అవుతుంది. దీనిని సోలార్ ప్యానెల్ గ్రహించి ఎలక్ట్రికల్ సర్క్యూట్ ద్వారా విద్యుత్తు శక్తిగా మార్చి బ్యాటరీలో నిల్వ చేస్తుంది. ఇది నిల్వ చేసిన శక్తిని రాత్రి సమయంలో ట్రాప్‌లో అమర్చిన లైట్, ఫ్యాన్ ఉపయోగించుకుంటుంది. ఈ సమయంలో రాత్రిపూట ఎగిరే కీటకాలు ఎల్‌ఈడీల ద్వారా విడుదలయ్యే అతినీలలోహిత కాంతి ద్వారా ఆకర్షణకు గురై నీటి తొట్టెలో చిక్కుకుంటాయి. మిరప పంటపై ఆశించే పేనుబంక పురుగుల బారి నుంచి కాపాడడానికి తక్కువ ఖర్చుతో తయారు చేసిన నమూనా ఇది. **-ఎస్.ప్రవల్లిక, డి.మేఘమాల, బాసర స్కూల్, నల్లపాడు**

ముగిసిన బ్రహ్మోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం: బ్రాడీపేట 5/17లోని శ్రీబడబానల ప్రతాప వీరాంజనేయ స్వామి ఆలయ 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈసందర్భంగా గురు ప్రార్థన, మండల పూజ, మంత్రానుష్టాన హోమాలు చేశారు. మూల విరాట్టుకు అభిషేకం, అర్చన తదితరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పన్నాల విశ్వనాథం, ఉపాధ్యక్షుడిగా కాకాని శివాజీ, కోశాధికారిగా అప్పారావు, కార్యదర్శిగా కృష్ణమూర్తి, సభ్యులుగా రాజగోపాల్, రాంబాబు ఎన్నికయ్యారని నిర్వాహకులు తెలిపారు.

పది పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 149 పరీక్ష కేంద్రాల్లో 26,699 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, స్ట్రాంగ్ రూం నుంచి ఎస్కార్ట్ ద్వారా కేంద్రాలకు ప్రశ్నపత్రం తీసుకురావడంతో పాటు నిర్ణీత సమయంలో ఇన్విజిలేటర్లకు సక్రమంగా పంపిణీ చేసేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకుడు లింగేశ్వరరావు, డీఈవో సలీంబాషా, కామన్ బోర్డు డైరెక్టర్ తిరుమలేష్, ఎంఈవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

వైభవంగా లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ

గుంటూరు సాంస్కృతికం: మారుతినగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ మారుతి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, లక్ష్మీగణపతి లక్ష మోదక యాగ సహిత లక్ష్మీగణపతి ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా గోపూజ, బాల సువాసిని పూజలు, యంత్ర స్థాపన, లక్ష్మీగణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగాయి. అనంతరం యాగ పూర్ణాహుతి నిర్వహించి మహా కుంభాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యుడు కొర్రపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

బ్రహ్మోత్సవ పూర్ణాహుతి చేస్తూ..

వైభవంగా శేష వాహన సేవ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేంకటేశ్వర మహామంత్ర హోమం, లంకా విజయబాబు ఆధ్వర్యంలో స్వామికి శేషవాహన సేవ జరిగాయి. సభా కార్యక్రమాల్లో భువనేశ్వరి పీఠం కమలానందభారతి స్వామి, శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, యాబలూరి లోకనాథ శర్మ, నిర్వికల్పానందగిరి స్వామి, నారాయణం ప్రసాదాచార్యులు, ఎంవీ సత్యవతి ప్రసంగించారు.

సభా కార్యక్రమానికి నోరి నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ పాలమండలి ఉపాధ్యక్షుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఐక్యంగా సాగితేనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం

కలెక్టరేట్(గుంటూరు): ఏపీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం ఏపీ ఎన్జీవో సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, ప్రభుత్వంతో సమన్వయంపై సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జేఏసీ ప్రధాన ధ్యేయమన్నారు. అన్ని సంఘాలు ఐక్యంగా ముందుకు సాగినపుడే ఉద్యోగుల సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా జేఏసీ కార్యవర్గ ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతలు బసవలింగారావు, కళాధర్, గౌస్ రబ్బాని, కె.పిచ్చయ్య, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఘంటసాల శ్రీనివాసరావు

ఉద్యోగుల సమష్టి కృషితోనే గ్రంథాలయాల అభివృద్ధి

కలెక్టరేట్(గుంటూరు): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో గ్రంథాలయానికి రావాల్సిన సెస్సును జమ చేయించేలా ఉద్యోగులు కృషి చేయాలని గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ భీమినేని వందనాదేవి అన్నారు. అరండల్‌పేటలోని గ్రంథాలయం సంస్థ కార్యాలయంలో శుక్రవారం సంస్థ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. వందనాదేవి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధిలో ఉద్యోగులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాత సామగ్రి, బిల్డింగ్ పాత కలపను బయటకు పంపేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగులంతా పని వేళలో సమయపాలన పాటించి ముఖ ఆధారిత హాజరు నమోదు చేసుకోవాలన్నారు. పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ వందనాదేవి

ఫర్నిచర్, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పో ప్రారంభం

గోరంట్ల, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని 'ఎ' కన్వెన్షన్‌లో ఫర్నిచర్, లైఫ్ స్టైల్ ఎక్స్‌పో శుక్రవారం ప్రారంభమైంది. దీనిని క్రౌన్, కంఫర్ట్, సిద్ధేశ్వర, ఇన్‌ఫ్లూయెన్స్ ఫర్నిచర్స్, డి-డిజైనోహబ్, మురుగన్స్ ఫైన్ ఆర్ట్స్, ప్రాంప్ట్ ట్రేడ్ ఫేర్స్ ఎండీ ఉదయకుమార్ ప్రారంభించారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకు ఈ ఎక్స్‌పో జరుగుతుందని, 50 శాతం తగ్గింపుతో విక్రయిస్తున్నట్లు తెలిపారు. కర్వింగ్, లగ్జరీ, రిక్లైనర్ సోఫాలు, టేక్‌వుడ్ మంచాలు, గార్డెన్ ఫర్నిచర్స్, డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఎక్స్‌పో ఉంటుందని, వివరాలకు 93611 50255, 88259 24372 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

ఫర్నిచర్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ప్రాంప్ట్ ట్రేడ్ ఫేర్స్ ఎండీ ఉదయకుమార్ తదితరులు

సమాజసేవలో భాగస్వాములు కావాలి

తాడికొండ: లాం చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 91 యూనిట్ల రక్తాన్ని సేకరించామని కళాశాల ప్రిన్సిపల్ నాదెండ్ల రామారావు తెలిపారు. విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. రక్తదాతలను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. శిబిరాన్ని వైద్యాధికారి వి.రమానాయక్, శివరామకృష్ణలు పర్యవేక్షించి దాతలకు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రామారావు విద్యార్థులతో కలిసి రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న చలపతి విద్యార్థిని

నర్సింగ్ కళాశాల బస్సుకు అదనపు రక్షణ వ్యవస్థలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు విరాళంగా ఇచ్చిన బస్సులో మరో రూ.3 లక్షలు వెచ్చించి ఎఫ్‌డీఎస్ఎస్, ఎఫ్ఏపీఎస్ అగ్నిమాపక సిలిండర్లు, అత్యవసర ద్వారానికి హజార్డ్ అలారం తదితర ఏర్పాట్లు చేసి తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్రప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగేష్ చంద్ర కళాశాల యాజమాన్యానికి శుక్రవారం అందజేశారు. గతేడాది జూన్‌లో రూ.33 లక్షలతో 55 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ బస్సును రామచంద్రప్రభు కొనుగోలు చేసి ఇచ్చారు. విద్యా, వైద్య వసతుల కల్పనకు సహకారం అందిస్తున్నందుకు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వేమూరి వసుంధర కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

బస్సును నర్సింగ్ కళాశాలకు అందజేస్తున్న తులసి రామచంద్ర ప్రభు

నేటితో ముగియనున్న వైద్య ప్రదర్శన

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య ప్రదర్శన తిలకించేందుకు శుక్రవారం విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ప్రదర్శన నేటితో ముగియనుంది. ఇప్పటివరకు 80 వేలమంది ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 28 చివరి రోజు కావటంతో ప్రజలు వినియోగించుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి కోరారు.

పత్రికా ప్రకటన

కెనరా బ్యాంకు, ఏ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, విజయవాడ వారు జారీచేసిన స్థిరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన తేదీ: 12.02.2026ను ఖండిస్తూ జారీచేయబడిన పత్రికా ప్రకటన. సదరు వేలం ప్రకటనలో తెలియజేసిన వరుస నెంబరు 2 నందు ఉదహరించిన 2/13, D.No: 5-14-8/2, బ్రాడిపేట, గుంటూరు నందలి విక్రయ దస్తావేజు నెం: 4942/2013, 4943/2013, 4944/2013 & 4945/2013 మొత్తం 1431.33 చ.గ స్థిరాస్తిని M/s విజయ భువనేశ్వరి కాటన్ ఫైబర్స్, గుంటూరు (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ శ్రీమతి కంచెర్ల అరుణ కుమారి, భర్త:శంకరరావు) వారు అన్యాక్రాంతం చేసి అక్రమంగా కెనరా బ్యాంకు నుండి ఋణం పొందియున్నారు. సదరు ఆస్తులు వారికి చెందినవి కావు మరియు పై ఉదహరించిన ఆస్తులు ది.గుంటూరు సిటీ కో-ఆపరేటివ్ సెంట్రల్ వినిమయదారుల స్టోర్సు లిమిటెడ్, గుంటూరు వారు శ్రీ మారేళ్ళ వెంకట నరసింహారావు, తండ్రి: లక్ష్మి నరసింహారావు మరియు వెంకట లక్ష్మి సత్యా ప్రసాదరావు, లక్ష్మి హనుమంత దాసు మరియు వెంకట సుబ్బారావు గార్ల నుండి విక్రయ దస్తావేజు నెం: 1180/1965ద్వారా రూ.23,618/లు చెల్లించి సంఘము కొనుగోలు చేయుట జరిగినది. ఈ విషయమై డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి, గుంటూరు వారు గౌరవనీయ IVవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, గుంటూరు వారి యెదుట I.A No:1028/2022 in O.S No: 100/2016, I.A No:369/2025 & 370/2025 నమోదు చేయుట జరిగినది. ఈ విషయమై గౌరవనీయ న్యాయస్థానం వారి యెదుట విచారణలో ఉన్నది. కావున సదరు వేలం ప్రకటనలో తెలియజేసిన ప్రతిపాదిత ఆస్తులు వేలములో ఎవరేని కొనిన యెడల ఈ కార్యాలయము తీసుకొను తదుపరి చర్యలకు మీరే బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

లిక్విడేటరు, గుంటూరు. ఫోన్ నెం: 9100109187

నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జాతరలో రజకులపై దాడి చేసి రెండు నెలల చిన్నారి ప్రాణాలు తీసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. రింగ్‌రోడ్డులోని ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ గొడవకు కారణమైన గ్రామ సర్పంచిని వెంటనే పదవి నుంచి తొలగించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య, శ్రీధర్, అంజయ్య, సాయికృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి ఏవోలుగా ఉద్యోగోన్నతి

జిల్లాపరిషత్తు(గుంటూరు): జిల్లాపరిషత్తు పరిధిలోని నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలన అధికారులు (ఏవోలు)గా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.సురేష్‌బాబు (పట్టిచెరుకూరు), పాండురంగ స్వామి (అమరావతి), బి.శ్రీనివాసమూర్తి (నిజాంపట్నం), వి.శ్రీనివాసరావు (దుర్గి)కు ఆయా మండల పరిషత్తు కార్యాలయాల్లో ఏవోలుగా పోస్టింగ్ ఇస్తూ జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా క్యాంప్ కార్యాలయంలో పదోన్నతుల ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో జ్యోతిబసు, డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ, గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్, 'ఎ' విభాగం ఏవో నిర్మలభారతి పాల్గొన్నారు.

ఉత్సాహంగా విజ్ఞాన ప్రదర్శన

ఎస్వీఎన్‌కాలనీ: జేకేసీ కళాశాలలోని పలు విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న సైన్స్ ఎక్స్‌పో ఉత్సాహంగా సాగుతోంది. ఉపగ్రహ ప్రయోగాలు, ఏఐ, ఆహారకల్తీ, జీవ ఎరువుల తయారీ, మానవ శరీర నిర్మాణంలో గణిత సూత్రాల ప్రాముఖ్యత, తదితర అంశాలతో రూపొందించిన నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వివిధ పాఠశాలలకు చెందిన 1,320 మంది విద్యార్థుల ప్రదర్శనను తిలకించినట్లు ప్రిన్సిపల్ పి.గోపీచంద్ పేర్కొన్నారు.

హలీం పాయింట్లకు తాత్కాలిక ఫుడ్ లైసెన్స్ తప్పనిసరి

పట్నంబజారు: రంజాన్ మాసంలో హలీం పాయింట్లు నిర్వహించే వ్యాపారులు తాత్కాలిక ఫుడ్ లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నగరంలోని కొందరు వ్యాపారులు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా హలీం పాయింట్లు నిర్వహిస్తున్నారన్నారు. తాత్కాలిక ఫుడ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేయాలంటే.. అద్దె ఖరారునామా, ఆధార్ కార్డు, పాస్‌పోస్టు సైజు ఫొటోతో కృష్ణనగర్ ఒకటో లైనులోని తమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

TAMILNAD MERCANTILE BANK LTD.

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead of life

Guntur(Patnam Bazar) Branch, D.No.22-7-12, Chaparalavari Street, Patnam Bazar, Guntur-522003, Andhra Pradesh,

VEHICLE FOR SALE

Quotations are invited for sale of below mentioned vehicle of our bank in Good running condition (as is where is condition).

Make	Registration No.	Month & Year	Reserve Price
Force Toofan CL (11+D) - BS III	AP 37 CY 1735	2016	Rs.2,00,000/- (Exclusive of GST)

Interested persons can quote their quotation in a sealed cover superscribed as **"Quotation for Force Toofan CL (11+D) Seater model (Diesel-Grey)-AP37CY1735"** along with a Demand Draft in favour of **Tamilnad Mercantile Bank Ltd** for **Rs.10,000/- (Rupees Ten Thousand only)** drawn on any bank payable at Thoothukudi towards Earnest Money Deposit should be sent to the following address on or before **4.30 PM on 10-03-2026.**

Tamilnad Mercantile Bank Ltd - Guntur (Patnam Bazar) Branch, Address: D.No: 22-7-12, Chaparalavari Street, Patnam Bazar, Guntur -522003, Andhra Pradesh, India.

The deposit amount will be refunded to the unsuccessful bidder. Vehicle can be inspected during office hours at the above mentioned address. Ownership change of vehicle will be made only to the successful bidder's name. The bid amount should be quoted exclusive of GST Amount.

(GST as applicable should be paid separately by the bidder for the bid amount). The Bank reserves the right to accept or reject any / all offers without assigning any reason there for.

Date : 28-02-2026 Sd/- Authorized Officer,
Place : Guntur Tamilnad Mercantile Bank Ltd., Guntur (Patnam Bazar)Branch.

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. మేడికొండూరు మండలం కొర్రపాడుకు చెందిన పగిడిపాటి అనిల్‌కుమార్(22) కరెంటు పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్లుగా ప్రైవేట్ కాంట్రాక్టర్ షేక్ రజాక్ వద్ద పనికి వెళ్తున్నాడు. అరండల్‌పేట 15వ లైనులో అనిల్‌కుమార్ మరికొందరితో కలిసి విద్యుత్తు స్తంభం మార్చి సర్వీస్ వైర్లు కలిపి కనెక్షన్ ఇచ్చారు. కొన్ని ఇళ్లకు సరఫరా రాకపోవడంతో వైర్లు కనెక్షన్ ఇచ్చేందుకు స్తంభం ఎక్కారు. దీంతో విద్యుదాఘాతానికి గురై కిందపడ్డాడు. స్పృహ కోల్పోగా కార్మికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే వివాదాల పరిష్కారంలో ఆర్బిట్రేషన్ కీలకం

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైల్వే పరిపాలనలో ఆర్బిట్రేషన్ అత్యంత ముఖ్యమైందని డీఆర్ఎం సుధేష్ణసేన్ అన్నారు. రైల్వేలో వివాదాల పరిష్కారం అంశంపై శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం, ఫోర్టిపై లెక్చర్ సిరీస్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. రైల్వే అధికారులు వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో
పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారిన వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రపాల్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోతుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కపిలేశ్వరపురం ఆర్ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లాడు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు ఇటీవల కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆదరువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం పాటించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా వీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై వేసిన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో.. స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశారు. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికి చట్టబద్ధత లేకపోతే ఎలా?' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. అలాగైతే నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తితిదే బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభాసంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29న తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జలవనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా.. దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్ వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు ఇచ్చింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవులప్పుడు వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆగాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్‌, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనిపై టోల్‌ఫీజుతో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకు అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. మున్ముందు వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్గం ఆదరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. మున్ముందు అవీ తొలగిస్తారు.

టోల్ గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేర ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో బిల్ట్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (బీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఆ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్ అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం- అనకాపల్లి మధ్య కొన్ని సెక్షన్లలో బీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశవ్యాప్తంగా ఇప్పటికి ఆరు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలోని తమిళనాడు పరిధిలోని తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

డీసీఎంఎస్ అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ 2026-27 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లకు మహాజన సభ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అధ్యక్షతన కన్నావారితోటలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మహాజన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ సొసైటీ ద్వారా మరిన్ని వ్యాపార కార్యకలాపాల నిర్వహణ దిశగా ముందుకు తీసుకెళ్లి, గుంటూరు డీసీఎంఎస్‌ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గం, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే అది సాధ్యమవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని సొసైటీ ఆస్తులను పరిరక్షించుకోవడంతో పాటూ, ప్రతి నెలా స్థిరమైన ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో సొసైటీలో ఆర్థికపరమైన ఇబ్బందులు లేవు ఉద్యోగుల జీతాలు, వ్యాపార కార్యకలాపాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. నగర శివారులోని సొసైటీకి చెందిన స్థలంలో కల్యాణ మండపాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 53 డీసీఎంఎస్ సొసైటీలు, పీఏసీఎస్‌ల ద్వారా రూ.100 కోట్ల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల తదితర వ్యాపారాలు చేసినట్లు తెలిపారు. డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరంలో లాభాల వివరాలు సభ్యులకు తెలియజేశారు. సమావేశంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డీసీఎంఎస్ కార్యాలయ మేనేజర్ కె.శ్రీనివాసరావు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ హరిబాబు

మధ్యంతర భృతి ప్రకటించాలి

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పాత తాలూకా కేంద్రాల వద్ద ధర్నా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం రివర్స్ పీఆర్సీతో నష్టం చేయగా.. కూటమి ప్రభుత్వం అదే బాటలో వెళ్తోందని, వెంటనే పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పాత తాలూకా కేంద్రాల్లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేసి తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. గుంటూరు జోన్ కన్వీనర్ పి.నాగశివన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.బసవలింగారావు మాట్లాడుతూ పీఎఫ్, సీపీఎస్ బకాయిలు అరకొరగా చెల్లించి పండగ చేసుకోమనడం దారుణమన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు 20 నెలలుగా గ్రాట్యుటీ చెల్లించలేదని చెప్పారు. ప్రభుత్వం స్పందించకపోతే పదోతరగతి పరీక్షలు ముగిశాక అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఏపీటీఎఫ్ జీవో కమిటి రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ టెట్‌పై పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 10న చలో దిల్లీ చేపట్టామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ జూనియర్‌లను చీఫ్ సూపరింటెండెంట్లుగా, సీనియర్‌లను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించడం విడ్డూరంగా ఉందన్నారు. ధర్నాలో జిల్లా కమిటీ సభ్యులు జి.దాసు, పి.లక్ష్మీనారాయణ, చక్కా వెంకటేశ్వరరావు, పి.శివరామకృష్ణ, కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లు రమేష్, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

పరిశోధనలు విస్తృతం చేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులకు ఉపయోగపడేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి జె.వి.రమణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని లాం కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం కేవీకే అధిపతి ఎం.యుగంధర్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జె.వి.రమణ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య, మత్స్య విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపాలని సూచించారు. రైతుల ఆదాయం పెరిగేలా కేవీకేలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎస్వీవీయూ వీసీ జె.వి.రమణ

అనంతరం చేప పిల్లలను చెరువులో వదిలారు. సమావేశంలో ఎస్వీవీయూ విస్తరణ విభాగం సంచాలకులు శోభామణి, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ సత్యనారాయణ, ఆంగ్రూ ముఖ్య శాస్త్రవేత్త మోహన్‌రెడ్డి, లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్, ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, జేడీఏలు పద్మావతి, అన్నపూర్ణ, కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఏజీపీగా నాగేంద్రబాబు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా (ఏజీపీ) మెట్రా నాగేంద్రబాబును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నగరంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1994 నుంచి న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్రబాబు.. 18 ఏళ్ల పాటు రేపల్లె పురపాలక సంఘానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.

మేనేజ్‌మెంట్ పోటీల్లో సత్తా

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో జరిగిన మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ మీట్‌లో తమ కళాశాల ఎంబీఏ విద్యార్థులు 11 మంది ప్రతిభ చాటి బహుమతులు సాధించారని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక ఆధారిత మేనేజ్‌మెంట్ విద్య ద్వారా విద్యార్థులను కార్పొరేట్ ప్రపంచానికి తగినట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్ మేకర్స్‌లో విభాగంలో ముగ్గురు, రీల్స్ పోటీలో ఒకరు మొదటి స్థానాన్ని సాధించి విన్నర్ ట్రోఫీ అందుకున్నారన్నారు. స్టాక్ మార్కెట్ గేమ్ విభాగంలో ముగ్గురు ద్వితీయ స్థానంలో, మరో ముగ్గురు తృతీయ స్థానంలో నిలిచారని చెప్పారు. కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ గోపాలకృష్ణ, అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్లు రవీంద్ర, శ్రీనివాసరావు, ఎంబీఏ విభాగాధిపతి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు

సీజేఐ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కలెక్టరేట్(గుంటూరు), తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో ఆదివారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పర్యటించనున్నారు. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ, ఏపీ హైకోర్టు గెస్ట్‌హౌస్‌కు శంకుస్థాపన, హైకోర్టు జడ్జిల రెసిడెన్షియల్ ఎన్‌క్లేవ్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ లక్ష్మీపార్థసారథి, జేసీ అశుతోష్ శ్రీవాస్తవలు పరిశీలించారు. అనంతరం జ్యుడీషియల్, సీఆర్డీఏ, పోలీస్, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

◆ సీజేఐ పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో సమీక్షించారు. ఆయా ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. అధికారులకు విధులు కేటాయించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.

పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఫిర్యాదుపై విచారణకు జీవోల జారీ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రెవెన్యూపరంగా తనకు అన్యాయం జరిగిందంటూ పెనుమూలికి చెందిన సాదినేని విజయలక్ష్మి చేసిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్ శుక్రవారం జీవో 319, 320లను జారీ చేశారు. తమ కుటుంబ ఆస్తులకు సంబంధించిన విషయంలో తన పేరును అడంగల్ నుంచి అక్రమంగా తొలగించారంటూ సాదినేని విజయలక్ష్మి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో తహసీల్దార్‌గా పనిచేసి ప్రస్తుతం విజిలెన్స్ అధికారిగా తాడేపల్లిలో పనిచేస్తున్న సంగా విజయలక్ష్మి, ఉద్యోగ విరమణ చేసిన శామ్యూల్ వరప్రసాద్‌లను విచారించేందుకు ఐఏఎస్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవను నియమించారు. ఆయన తన నివేదికను ఆరు వారాల్లో సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలిని నివేదిక సమర్పణ అధికారిగా నియమించారు.

మందుల తయారీలో ఏఐ పాత్ర కీలకం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: మందుల తయారీలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తోందని గుంటూరు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ చెప్పారు. శుక్రవారం ఏఎన్‌యూలోని ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏఐ, మెషీన్ లెర్నింగ్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ పేరుతో నిర్వహించిన జాతీయ సదస్సును ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. డ్రగ్ డిస్కవరీలో నూతన మందులు కనుగొనడం, వాటిని అభివృద్ధి చేయడంతో ఏఐ చాలా కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న కెమికల్ కాంపౌండ్లను కంప్యూటర్ ద్వారా స్క్రీనింగ్ చేసి సరైన ఔషధ తయారీకి దోహదం చేస్తుందని రెహమాన్ వెల్లడించారు. అనంతరం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజోమూర్తి, సదస్సు సంచాలకులు డాక్టర్ సుజన తదితరులు పాల్గొన్నారు.

సదస్సు సావనీర్ విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

బస్సును ఢీకొన్న లారీ

17 మంది ప్రయాణికులు సురక్షితం

పెదకాకాని, న్యూస్‌టుడే: గుంటూరు-2 డిపోనకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సు గుంటూరు బస్టాండ్ నుంచి 17 మందితో శుక్రవారం ఉదయం విజయవాడకు బయలుదేరింది. పెదకాకాని వైజంక్షన్ వద్ద సర్వీసు రోడ్డులోంచి హైవేపైకి వస్తున్న క్రమంలో కర్ణాటకకు చెందిన లారీ బస్సు కుడి భాగాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

ఘటన స్థలంలో బోల్తా పడ్డ వాహనం

మేనమామపై కేసు పెట్టడం ఇష్టం లేక భవనం పైకి ఎక్కి దూకబోయిన బాలిక

నచ్చజెప్పి కిందకు దించిన పోలీసులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మేనమామపై కేసు పెట్టడం ఇష్టం లేక ఓ బాలిక భవనం పైకి ఎక్కి కిందకు దూకబోయింది. ఎట్టకేలకు పోలీసులు, స్థానికులు నచ్చజెప్పి కిందకు తీసుకొచ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడికొండూరుకు చెందిన 15 సంవత్సరాల బాలిక అయిదో తరగతి వరకు చదివి ప్రస్తుతం ఖాళీగానే ఉంటుంది. మేనమామ దయాసాగర్ బాలికతో చనువుగా ఉంటున్నాడు. ఎక్కువగా వారిద్దరు ఫోన్‌లో మాట్లాడుతుండడం గమనించి బాలిక తల్లి మందలించారు. దిశ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టేందుకు ఆమె కుమార్తెను గుంటూరు తీసుకొచ్చారు. అరండల్‌పేట పదో లైనులో తెలిసిన వారిని కలిసి మాట్లాడి అక్కడకు తీసుకెళ్లేందుకు వచ్చారు. ఈ విషయమై తల్లీకుమార్తెల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో బాలిక అక్కడున్న భవనం పైకి ఎక్కి దూకేందుకు ప్రయత్నించింది. స్థానికులు విషయాన్ని అరండల్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు, పోలీసులు అక్కడకు చేరుకుని బాలికకు నచ్చజెప్పి భవనం పైనుంచి కిందకు తీసుకొచ్చారు. అరండల్‌పేట ఠాణాకు తల్లీకుమార్తెలను తరలించి విచారిస్తున్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు మూడేళ్ల జైలు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: కట్నం కోసం భార్యను వేధించి.. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన భర్తకు మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు ప్రధాన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.కుముదిని శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మేడికొండూరు మండలం పేరేచర్లకు చెందిన పల్లపు దుర్గాప్రసాద్‌కు.. గుంటూరు సంగడిగుంటకు చెందిన శివరంజనితో 2007లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. తనకు మరికొంత కట్నం తీసుకురావాలని భార్యను వేధింపులకు గురి చేసేవాడు. విసిగిపోయిన శివరంజని.. 2022 ఫిబ్రవరి 26న శీతలపానీయంలో ఎలుకల మందు కలిపి తాగింది. అపస్మారక స్థితికి చేరిన ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 6న మృతి చెందింది. మేడికొండూరు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ దుర్గాప్రసాద్‌పై నేరం రుజువు చేసింది.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువులో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార నియమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 **Passcode:** 115422

మంగళాద్రివాసా.. మహిమాన్విత రూపా..

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆరో రోజైన శుక్రవారం స్వామివారిని చిన్న శేష వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల ముఖ మండపం వద్ద కైంకర్యపరులు దేవర భాగవతార్చన, పద్మశాలీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సింహవాహనంపై విహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - మంగళగిరి, న్యూస్‌టుడే

నెమలి వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె..

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ రోజు ఉదయం స్వామి వారిని పెండ్లి కుమారునిగా అలంకరించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ఆలయ సహాయ కమిషనర్ ఎస్.సంధ్య, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

సృజనకు సై.. నవ్యతకు జై!

ఆలోచనల్లో జనహితం.. అవి ప్రయోగాల్లో నవ్యపథం. మేలుకొలిపేలా.. మేలుకొల్పేలా.. ఆశ్చర్యం ఆయువు నుంచే మేధో అడుగులు. సృజనకు జేజేలు పలుకుతూ.. ఆధునికతకు సాంకేతికత జోడిస్తూ.. వైజ్ఞానిక పథంలో దూసుకెళ్తున్న ప్రతిభకు. **నేడు జాతీయ సైన్స్ దినోత్సవం** పురస్కరించుకొని.. అద్భుతాలు ఆవిష్కరిస్తున్న యువ, బాల తరంగాల విజ్ఞాన వికాసంపై ప్రత్యేక కథనం.

గ్రీన్ టెక్నాలజీతో భళా..

రావి, మర్రి, మారేడు, మామిడి, ఉసిరి, వేప, వెలగ, చింత వృక్షాల పెంపుతో... ప్రాణవాయువును పెంచి కాలుష్య రహిత సమాజానికి బాటలు వేయవచ్చు. సౌర, పవన శక్తి వినియోగంతోనూ మరింత మేలు చేయవచ్చని ఆధారాలతో ప్రాజెక్టును తీర్చిదిద్దాం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఈ ప్రాజెక్టు ఎంపికైంది. అబ్దుల్ కలామ్ యంగ్ సైంటిస్ట్ అవార్డు కూడా అందుకున్నాం.
విద్యార్థినులు - జి.విజయదుర్గ, ఐ.రుక్మిణి - గైడ్ జె.నాంచారమ్మ, (మైలవరం గిరిజన సంక్షేమ బాలికల గురుకులం)

తాగునీటి నాణ్యత కనిపెట్టొచ్చు..

అతి తక్కువ ఖర్చుతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి తాగునీటి నాణ్యతను కనుగొనే అంశమిది. ఐవోటీని ఏఐతో అనుసంధానం చేశాం. ఇందులో రెండు ఈఎస్పీ 32 కంట్రోలర్ వినియోగించాం. మొదటిది నీటి పీహెచ్, టీడీఎస్, టర్బిడిటీ, ఉష్ణోగ్రతలను కనుగొంటుంది. రెండో కంట్రోలర్ ఆ విలువలను పంపిస్తుంది. తర్వాత ఏఐ ద్వారా నీటి క్వాలిటీ ఇండెక్స్‌ను ర్యాండమ్ ఫారెస్ట్ రిగ్రెషన్ ఆల్గారిథమ్ ద్వారా అంచనా వేసేలా రూపొందించాం. తద్వారా తక్కువ ఖర్చు, తక్కువ విద్యుత్తు వినియోగంతో నీటి నాణ్యత తెలియజేయవచ్చు.
- బేబీ మానస బృందం (పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ఐటీ విభాగం)

క్యాన్సర్ ముప్పు.. ముందే తొలగు



ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి ప్రాణాలు రక్షించేలా రోబోటిక్స్, ఆటోమేషన్‌తో క్యాన్సర్ నిర్ధారణ పరికరాన్ని రూపొందించాం. ఆర్థిక పరిస్థితి కారణంగా చాలా మంది క్యాన్సర్ ఉందని గుర్తించలేక మృతి చెందుతున్నారు. బయోసెన్సర్లు, ఇమేజింగ్, ఆటోమేటెడ్ సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్త పరికరం రూపొందించాం. దీంతో క్యాన్సర్‌ను ముందే గుర్తించి ప్రాణాలు కాపాడుకోవచ్చు. చాలా తక్కువ ఖర్చుతోనే లభిస్తున్న దీన్ని ఉపయోగించి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను గ్రామీణ ప్రాంతాల్లోనూ చేయొచ్చు. **- పి.లక్ష్మీఈశ్వరి, బీఎస్సీ బయోకెమిస్ట్రీ విద్యార్థిని, సిద్ధార్థ మహిళా కళాశాల**

నీటి పొదుపు.. మేటి మలుపు

వాననీటిని ఒడిసిపట్టి నీటిపొదుపు.. భూగర్భ జలాల పెంపునకు ఇదో మంచి ప్రయత్నం. ఇక్కడ నుంచి వ్యవసాయానికి నీటిని ఓ పైపు ద్వారా ట్యాంకులోకి వెళ్లేలా చేసి నిల్వ చేయాలి. ఆ నీటిని వినియోగించే విధానంలో ఇంట్లో ఉన్న తోటకు వినియోగిస్తే నీటి సమస్య ఉండదు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు ఎరువు, గోశాల నుంచి వచ్చే గోమయంతో పంచగవ్య కషాయాలను సాగు, పెరటితోటలకు వినియోగించాలి. సహజ సిద్ధ వ్యవసాయం, వనరులను సద్వినియోగం చేసి అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చు. **- ఎన్. నవకిషంత్, ఎం.ప్రణీత్, మైనార్టీ గురుకుల పాఠశాల, బందరు**

సైన్స్ సమగ్ర మహోత్సవ్‌లో భళా

ఆటోమేటిక్ విద్యుత్తు ఆన్/ఆఫ్..

సెన్సార్‌తో విద్యుత్తును ఆటోమేటిక్‌గా నియంత్రించే చక్కటి నమూనా తీర్చిదిద్దాం. మానవ స్పర్శ ద్వారా ఇంటిలో విద్యుత్తు దీపాలు వెలిగి, బయటకు వెళ్లగానే ఆరిపోతున్నాయి. విద్యుత్తు పొదుపునకు చక్కటి మార్గమిది.
- సి.హెచ్.సంతోష్, కె.కార్తిక్, ఎస్.విజయ్ (ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల, మారేడుమిల్లి, పోలవరం జిల్లా)

చిన్నారులను రక్షించేలా..

బోరు బావిలో పడిన చిన్నారులను యంత్రాలతో రక్షించే నమూనాను ఆవిష్కరించాం. బోరు బావిలోని చిన్నారితో మాట్లాడడం, ఆక్సీజన్ అందించడం, తెరపై బొమ్మ కనిపించేలా చేయడం, సులువుగా వెలికితీయడానికి ఉపకరిస్తుంది. **(కల్లిమఠం మున్సిపల్ స్కూల్, రాయదుర్గం, అనంతపురం జిల్లా)**

- న్యూస్‌టుడే,ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ సిటీ, మైలవరం, మచిలీపట్నం (గొడుగుపేట), కానూరు

తుప్పు పడుతున్నాయ్.. గోడలు కూలుతున్నాయ్..!

నందివాడ మండలం పోలుకొండ చంద్రయ్య కాలువ లాకుల సమీపంలో ఉప కెనాల్ లాకులు శిథిలావస్థకు చేరాయి. లాకుల గోడలపై పిచ్చిమొక్కలు మొలిచి, గోడలు దెబ్బతిని బీటలు వారాయి. గేట్లను పైకి లేపే ఇనుప కమ్మీలు తుప్పుపట్టి విరిగిపోతున్నాయి. అధికారులు స్పందించి లాకులకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. -ఈనాడు, కృష్ణా

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.18
సహరి: (ఆదివారం) ఉదయం: 5.06

సీజేఐ పర్యటనకు భద్రత కట్టుదిట్టం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మార్చి 1న విజయవాడలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో విమానాశ్రయంలో సీజేఐకు స్వాగతం, మార్గమధ్యలో భద్రత, ఇతర ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, కలెక్టర్ డీకే బాలాజీలతో కలిసి రాష్ట్ర పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి శ్యామలరావు శుక్రవారం విమానాశ్రయం ఆవరణలో సమీక్ష నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తీసుకోవాల్సిన ప్రొటోకాల్ విషయాలపై సమాలోచనలు చేశారు. మధ్యాహ్నం 01:20 గంటలకు విమానాశ్రయం చేరుకోనున్న సీజేఐ.. రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 6:30 గంటలకు విమానాశ్రయం చేరుకొని దిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. కార్యక్రమంలో విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, టెర్మినల్ మేనేజర్ అంకిత్, అగ్నిమాపకశాఖ అధికారి ఏసురత్నం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, డీఎస్పీ ధర్మేంద్ర పాల్గొన్నారు.

కళాంజలి

కూచిపూడి శ్రీసిద్ధేంద్రయోగి నాట్యకళావేదికపై శుక్రవారం నాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా లలితా సింధూరి బృందం అభినయం ఇది.
- కూచిపూడి, న్యూస్‌టుడే

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి

కొర్రమీను సాగుకు రాయితీపై రుణం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, కూచిపూడి

కొర్రమీను సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. డ్వాక్రా మహిళలకు గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ద్వారా రాయితీపై రుణాలు ఇప్పించి సాగు చేయిస్తోంది. రామ్‌కీ, ఉదయ్ ఆక్వా సంస్థల సహకారంతో ఘంటసాల మండలం చిటూర్పులో కొడాలి వెంకటలక్ష్మి, మొవ్వ మండలం చిన ముత్తేవిలో సి. కస్తూరిబాయిని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సాగు చేయిస్తున్నారు.

వెంకటలక్ష్మి

★ 10 సెంట్ల సొంత స్థలం, బోరు, విద్యుత్తు కనెక్షన్ ఉంటే ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద రూ. 4.40 లక్షల రుణాన్ని రూ. 1.50 లక్షల రాయితీపై ఇస్తున్నారు. ఆ సొమ్ముతో షెడ్డు, ట్యాంకు, చెరువు తవ్వించి, రెండు పంటలకు సీడ్, ఫీడ్ ఇస్తున్నారు. 5 సెంట్లలో షెడ్డు వేసి వెయ్యి పిల్లలు పెరిగేందుకు వీలుగా 15 వేల లీటర్ల ట్యాంకు నిర్మించగా... మిగిలిన స్థలంలో చెరువు తవ్వుతున్నారు. ఒకసారి పంట చేతికి వచ్చే సరికి రూ. లక్ష వరకు పెట్టుబడి కాగా.. ఒక్కో చేప కేజీ పెరుగుతుంది. బయట మార్కెట్లో అమ్ముకోవచ్చు. లేదా ఆక్వా సంస్థే కిలో రూ. 240-300 వెచ్చించి కొంటుంది.

మొదట 8 నెలలు.. తరువాత 4 నెలలే..

మాకున్న 12 సెంట్లలో షెడ్డు, ట్యాంకు, చెరువు ఏర్పాటు చేశారు. రెండు పంటలకు కొర్రమీను పిల్లలు, మేత అందించారు. మొదట 4 నెలలు ట్యాంకులో 1000 పిల్లలు పెంచాం. అవి అర కిలో పెరిగాక చెరువులో వదిలాం. రెండో పంటగా మరో వెయ్యి పిల్లలు ట్యాంకులో పెంచాం. మొదటి పంట పట్టుబడికి 8 నెలలు కాగా.. తరువాత 4 నెలలకే పట్టవచ్చు. మొదట 725 కిలోల దిగుబడి వచ్చింది. కేజీ రూ. 240కు ఆక్వా సంస్థ కొనుగోలు చేసింది. లాభసాటిగా ఉంది.
- సి.కస్తూరిబాయి, చినముత్తేవి, మొవ్వ మండలం

రైతులకు అదనపు ఆదాయం

ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మహిళా రైతులకు అవకాశం కల్పిస్తోంది. కొర్రమీను చేపలకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ట్యాంకు, చెరువులోని వృథా నీరు పొలానికి నత్రజనిగా వాడొచ్చు. దాంతో యూరియా అవసరం చాలా వరకు తగ్గుతుంది. **- డీకే బాలాజీ, కలెక్టర్**

కట్టూబొట్టు.. అందాల కనికట్టు

అలరించిన 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్' ఫ్యాషన్ షో

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం టెక్నో కల్చరల్ ఫెస్ట్‌లో యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్'తో జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. సుమారు 50 మంది విద్యార్థులు పురాణాలు, ఇతిహాసాల్లోని పాత్రలకు సంబంధించిన వస్త్రధారణలో మెరిశారు. ఆద్యంతం భారతీయ ప్రాచీన సంస్కృతి ప్రతిబింబించింది. ఇందులో ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన విద్యాసాగర్ బృందం ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుంచి వచ్చిన డా.ఫాతిమా బిల్ గ్రామీ, ఎస్ఆర్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, గురుప్రీత్ సింగ్, ప్రొ.సోనీవాద్వాలు ఫ్యాషన్ షోకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

రోడ్డు, రైలు మార్గాలకు 3.5 ఎకరాల భూమి అప్పగింత

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: జాతీయ రహదారి 216 నుంచి మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు అనుసంధానంగా నిర్మించే రోడ్డు, రైలు మార్గాలకు అవసరమైన 3.5 ఎకరాల భూమిని ఏపీ మారిటైమ్ బోర్డుకు అప్పగించాలని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలోని 7-5, 14-2, 128-1, 217-2, 218-1, 290-2 తదితర పది సర్వే నంబర్లలోని 3.5 ఎకరాల భూమిని రోడ్డు కమ్ రైలు మార్గాల అనుసంధానానికి కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఆదేశాలిచ్చింది. మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ. 62,62,300 చొప్పున మొత్తం రూ. 2,19,18,050 చెల్లించాలని పేర్కొంది. కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా బదిలీ, లీజుకు ఇవ్వకూడదు. 0.90సెంట్లలోని నీటి వనరులను ఎట్టి పరిస్థితుల్లో చెరపకూడదు. ప్రవాహానికి ఆటంకం కలిగించకూడదు. కేటాయింపు జరిగిన మూడేళ్లలో భూమిని ఉద్దేశించిన అవసరానికి వినియోగించుకోవాలి. భూమి కేటాయింపుపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

6వ వర్ధంతి

మంచితనం, మమతానురాగాలు మాకు పంచి ఆత్మీయత, అనుబంధాలతో మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకొని, మాకై జీవితాంతం శ్రమించి మా జీవితాలకు బంగారు బాట ఏర్పాటు చేసిన కీ॥శే॥ శ్రీమతి పామర్తి లక్ష్మీ గారు మా నుండి దూరమై నేటికి ఆరు సంవత్సరాలు గడిచిననూ వారి మధుర జ్ఞాపకాలు మరువలేకున్నాం.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీమతి పామర్తి లక్ష్మీ గారు
(కీ॥శే॥ పామర్తి వెంకటస్వామి గారి భార్య)
చిలకలపూడి, మచిలీపట్నం

మరణం : 28-02-2020 | 6వ వర్ధంతి 28-02-2026

కుమారుడు : పామర్తి రాజా కోడలు : అరుణకుమారి

కుమార్తెలు: బాలం దుర్గాభవాని, కట్టా జ్యోతి

మనుమలు, మనుమరాండ్రు: పామర్తి హర్ష కార్తికేయ, పామర్తి గుణసాగర్, బాలం జితేంద్ర, కట్టా యశస్వీ, కట్టా సుజిగణేష్

కొత్తది కట్టలేక.. పాతది కూల్చలేక..

ఏడేళ్లుగా పిచ్చిమొక్కల మధ్య నూతన భవన పునాదులు

నందివాడ మండలం రుద్రపాక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో అత్యంత దుర్భర పరిస్థితి నెలకొంది. పాత భవనం శిథిలమవడంతో మూడొంతులు కూలగొట్టారు. కొత్త భవన నిర్మాణానికి నిధులు లేక ఏడేళ్లుగా పునాదుల దశలోనే నిలిచిపోయింది. విష పురుగులు ఆస్పత్రిలోకి వస్తుండడంతో సిబ్బంది, రోగులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. నెలకు 3వేల మంది రోగులకు సేవలు అందించేందుకు ఇక్కడ ఇద్దరు వైద్యులు, 14 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ పీహెచ్‌సీకి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.
-ఈనాడు, కృష్ణా, నందివాడ (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

ఓ గదిలో గట్టిపడిపోయిన సిమెంటు బస్తాలు

స్థానిక కోటా పెంచుకోవాలంటే సభ్యత్వ నమోదే పునాది

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కూటమిలో స్థానిక కోటా పెంచుకోవాలంటే జనసేన సభ్యత్వ నమోదే పునాది అని ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. శుక్రవారం జనసేన సభ్యత్వ నమోదుపై స్థానిక ఆర్. కె. ప్యారడైజ్‌లో నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణంగా ఎన్నికల తర్వాత ప్రతిపార్టీ గ్రాఫ్ పడిపోతుందని, పవన్ కల్యాణ్ వల్ల పార్టీ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతోందన్నారు. దిల్లీలో జనసేన పార్టీ ఎంపీ అనగానే ఎక్కువ గౌరవం లభిస్తుందని, అందరూ ఆత్మీయంగా మాట్లాడతారని తెలిపారు. సభ్యత్వ నమోదుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తాను కూడా 10 రోజులు బాధ్యతాయుతంగా పనిచేస్తానని చెప్పారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ఇతర పార్టీలు అనుసరిస్తున్న పంథా మనకు వద్దన్నారు. అంకిత భావం ఉన్న కార్యకర్తల నుంచే సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, గడ్డం రాజు, గళ్లా తిమోతి, పినిశెట్టి ఛాయాదేవి, మండలి వెంకట్రామ్, నరేష్, చలమలశెట్టి రమేష్, పంచకర్ల సురేష్, బూరగడ్డ శ్రీకాంత్, మండలి రాజేష్ తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి. పక్కన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

డిజిటల్ అరెస్టు లేదనేది గుర్తించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో ఉండాలని, డిజిటల్ అరెస్టు అనే పదం చట్టంలో ఎక్కడా లేదనేది గుర్తించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు అన్నారు. వార్షిక సాధారణ పరిశీలన, సమీక్షలో భాగంగా ఆయన శుక్రవారం మధ్యాహ్నం ఉయ్యూరు పట్టణ పోలీసు స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉయ్యూరులో డిజిటల్ అరెస్టు అంటూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నుంచి ధైర్యంగా బయటపడిన విశ్రాంత ఉద్యోగి కోట శివశంకర్ వృద్ధ దంపతులను సీఐ కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ ఘనంగా సన్మానించారు. డిజిటల్ అరెస్టు పేరుతో ఎన్నో గంటలు ఇబ్బంది పడిన ఆయా దంపతులు ధైర్యంగా పట్టణ పోలీసులకు ఇచ్చిన సమాచారంతో సీఐ రామారావు నేతృత్వంలో బృందం ఘటనా స్థలానికి చేరుకుని సైబర్ నేరం బారిన పడకుండా కాపాడడం అభినందనీయమన్నారు. సైబర్ నేరాలపై పోలీసుశాఖ అన్ని కోణాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో గన్నవరం డీఎస్పీ సి. హెచ్. శ్రీనివాస్, పట్టణ సీఐ రామారావు, ఎస్సైలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగి కోట శివశంకర్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

డ్రగ్స్ కేసులో గ్రీష్మ కోసం వేట

మొబైల్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి..

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసులో తాజాగా రాజేష్ అరెస్టుతో కదలిక వచ్చింది. దీంతో తప్పించుకుని తిరుగుతున్న మరో కీలక నిందితురాలైన ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ కోసం మళ్లీ వేట ప్రారంభించారు. ఇప్పటికే ఆమె కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఆమె విజయవాడ కోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైంది. ఇదే కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న మహేష్ విచారణలో గ్రీష్మ పాత్ర గురించి వెలుగులోకి వచ్చింది. ఇద్దరూ బెంగళూరులో ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఆ కళాశాలలో పలువురికి గ్రీష్మ డ్రగ్స్ సరఫరా చేసేదని తేలింది. ఈమె నుంచి మహేష్ కొనేవాడు. మహేష్ అరెస్టు తర్వాత నుంచి అజ్ఞాతంలోకి వెళ్లింది. ఈమెను ప్రశ్నిస్తేనే మత్తు మందు సరఫరా మూలాలు వెలుగులోకి వచ్చే వీలుంది. గతంలో ఆమె కోసం ప్రత్యేక బృందం గాలించినా ఫలితం లేకపోయింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన జగదీష్‌కుమార్, అఖిలేష్ విజయవాడ నుంచి తరచూ బెంగళూరు వెళ్లి మహేష్ నుంచి ఎండీఎంఏ కొని తెచ్చేవారని దర్యాప్తులో తేలింది. ఈమె ఫోన్‌ను పోలీసులు ట్రాక్ చేయగా. . గుడివాడ, హైదరాబాద్, బెంగళూరు చూపించింది. తర్వాత ఫోన్ స్విచాఫ్ చేసింది. ఆమె స్నేహితుల ఫోన్లపై నిఘా ఉంచారు. వారి వేరే నంబర్లతో టచ్‌లో ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
జన్మదిన శుభాకాంక్షలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

9 కిలోమీటర్లు.. 84 మంది ప్రాణాలు

మృత్యుదారిలా మారిన ఎన్‌హెచ్ 16 మార్గం

రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు న్యూస్‌టుడే

- గత నెల 17న ప్రసాదంపాడుకు చెందిన చక్రాల వేణు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఎనికేపాడు వద్ద రోడ్డుపై నడుస్తుండగా గన్నవరం వైపు నుంచి వస్తున్న ప్రైవేట్ అంబులెన్సు వెనక నుంచి ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ప్రమాదంలో వేణు అక్కడికక్కడే మృతి చెందాడు.
- గత నెల 24న ఎనికేపాడుకు చెందిన జగదీష్ రాత్రి 10 గంటల సమయంలో బెంజిసర్కిల్ వైపు వెళ్తున్నాడు. రామవరప్పాడు రింగ్ సమీపంలో బారికేడ్ ఢీకొని ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడగా తలకు తీవ్ర గాయమవడంతో అక్కడికక్కడే మరణించాడు.

తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే రామవరప్పాడు రింగ్ ప్రాంతం..

అరచేతిలో ప్రాణాలు.. 9 కిలోమీటర్లు ఉన్న మహానాడు జంక్షన్ నుంచి గూడవల్లి సెంటర్ వరకు ఉన్న నగరంలోనుంచి వెళ్లే ఎన్‌హెచ్16 మార్గం మృత్యుదారిగా మారింది. రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు జాతీయ రహదారిపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రహదారి విస్తరణ కాకపోవడం, రెండు వైపులా సర్వీసు రోడ్లు లేకపోవడమే ఇందుకు కారణం. భారీ వాహనాలు ఎక్కువగా తిరగడం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

మహానాడు జంక్షన్ నుంచి గూడవల్లి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు..

సంవత్సరం	క్షతగాత్రులు	మృతులు
2024	83	46
2025	59	31
2026 (ఇప్పటి వరకు)	06	07

ఈ ప్రాంతాల్లోనే..: మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్, రామవరప్పాడు ఆంజనేయ స్వామి ఆలయం, పేరంటాలమ్మ ఆలయం ఎదుట, ఫోర్డ్ షోరూం ఎదుట, శక్తి కల్యాణ మండపం, ఎస్ఈఆర్ సెంటర్, ఎస్సార్కే కళాశాల సమీపంలో, బెస్ట్‌ప్రైస్ ఎదుట, నిడమానూరు బ్రిడ్జి వద్ద, వాల్వో షోరూం ఎదుట, గూడవల్లి సెంటర్ తదితర ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

చర్యలు తీసుకోవాలిలా..: డివైడర్ దాటకుండా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి. బారికేడ్లకు కూడా రేడియం స్టిక్కర్లు అమర్చాలి. రోడ్డు దాటేందుకు కొన్ని ప్రాంతాలు ఎంపిక చేసి బ్లింకర్లతో పాటు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి. బ్లాక్ స్పాట్‌లు తెలిసేలా సూచిక బోర్డులు పెట్టాలి. ప్రతీ కూడలి వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేసి సిబ్బంది కేటాయించాలి.

మహిళలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ బాలాజీ

సంజీవని వైద్యాలయంలో సేవలు బాగున్నాయ్

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని రవిప్రకాశ్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో సేవలు బాగున్నాయని కలెక్టర్ బాలాజీ అన్నారు. వైద్యాలయంలో ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే విభాగాలను శుక్రవారం సందర్శించి రోగులకు ఉచితంగా అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరును సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి వెంకటేశ్వరరావు సత్కరించారు. పలువురు డయాలసిస్ రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందేలా చూడాలని కలెక్టరును కోరారు. తహసీల్దార్ మస్తాన్, సహాయ ఏవో ప్రకాశ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రమేష్‌బాబు, సుభాష్‌చంద్రబోస్, గోపాలకృష్ణ, లక్ష్మణ, సుబ్బారావు, రోటరీ ప్రతినిధులు ఆనంద్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, నేడు, రేపు అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని సొలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (28 ఫిబ్రవరి & 1 మార్చి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపాలి.

మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 20500 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సత్తా

భవానీపురం, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోని ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు గత కొన్ని రోజులుగా కృష్ణా జిల్లాలోని కొండ పావులూరులో జరుగుతున్న వివిధ రకాల విన్యాస పోటీలు శుక్రవారం ముగిశాయి. వీటిల్లో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో ఒడిశా.. ఏపీ బెటాలియన్ ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం ద్వితీయ స్థానాన్ని సాధించింది. వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ముగింపు కార్యక్రమంలో ఐజీపీ బి.రాజకుమారి అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు.

ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందానికి బహుమతి అందిస్తున్న ఐజీపీ రాజకుమారి తదితరులు

‘జగన్ పాలనలో క్రీడాకారులకు చేసిందేమీ లేదు’

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జగన్ పాలనలో బ్యాట్ పట్టుకొని ఫొటోలు దిగడం తప్ప.. క్రీడాకారులకు చేసిందేమీ లేదని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. విజయవాడ శాప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాటి వైకాపా పాలనలో యర్రాజీ జ్యోతి వంటి అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌కి కనీస గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడలకు వేదికగా విజయవాడ ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియం రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామన్నారు. ఖేలో ఇండియా నిధులతో చేపట్టిన స్టేడియం పనులను వచ్చే నెల 4వ తేదీ టెండరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాలు నిర్మాణం, ప్రో కబడ్డీ నిర్వహించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ వేదికగా త్వరలో సినీ హీరోలు, ఎమ్మెల్యేల మధ్య ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ నిర్వహించనుండటం ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి రెండో దశ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. శాప్ చరిత్రలోనే కాకుండా దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారన్నారు. ముఖ్యమంత్రి సంపూర్ణ సహకారంతోనే ఈ కార్యక్రమాలన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. వచ్చే నెల 6న జరిగే లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

కులదూషణ కేసులో నిందితులకు జైలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: కులం పేరుతో దూషించడంతో పాటు దాడి చేసి గాయపరిచిన నిందితులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జిల్లాలోని కృష్ణా పరిధిలోని జగ్గయ్యపేట ఆర్టీసీ కాలనీకి చెందిన య.ప్రేమ్‌సాగర్ ఆ ప్రాంతంలో పశువులను మేపుతున్న సమయంలో ఓదగేనగర్‌కు చెందిన వి.రామారావు, నాగేశ్వరరావు అక్కడికి వచ్చి అతన్ని కులం పేరుతో దూషించారు. దీంతో పాటు అక్కడ ఉన్న గొడ్డలి విసరగా ఆయన గాయపడ్డాడు. 2017 డిసెంబరు 15న జరిగిన ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు జగ్గయ్యపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం నిందితులకు నేరం రుజువు కావడంతో వివిధ సెక్షన్ల కింద జైలుశిక్ష, జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి, పదో అదనపు జిల్లా జడ్జి బి.బాబూనాయక్ తీర్పు చెప్పారు. దాడి కేసులో ఒక్కొక్కరికీ మూడు నెలల జైలు, రూ.1000 జరిమానా, కులం పేరుతో దూషించిన కేసులో ఏడాది జైలు, రూ.5వేల జరిమానా, బహిరంగంగా దూషణలకు పాల్పడిన కేసులో ఏడాది జైలు, రూ.5వేలు జరిమానా విధించారు. శిక్షలన్నీ ఏకకాలంలో అమలు చేయాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ బోగిరెడ్డి వెంకన్నబాబు 10 మంది సాక్షులను విచారించి వాదనలు వినిపించారు.

మత్స్యకార వర్గాల ఐక్యతతోనే అభివృద్ధి

రాఘవయ్య పార్కు కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత్స్యకార వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఐక్యతతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాల వారీగా మత్స్యకారుల వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగాలు.. రాజకీయాల్లో మన స్థానం ఏంటనే విషయాన్ని ప్రశ్నించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తూ.. అపారమైన అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ కేవలం వేటకే పరిమితమై.. వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రతిఒక్కరికీ వివరించి రాయితీలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని రవీంద్ర పేర్కొన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ.. మత్స్యకార వర్గాలన్నీ రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ఉంటూ సమస్యలపై చర్చించాలని అన్నారు. జిల్లా స్థాయిలో కొత్త కమిటీలు ఏర్పాటైనందున సభ్యులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నడకుదిటి అర్జున, చింతకాయల ముత్యాలు, కాటా గోపి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు చిలకలపూడి పాపారావు, బొమ్మన శ్రీధర్, కొల్లు పెద్దిరాజు, సీఆర్ రాజన్, భాజపా నాయకుడు బొమ్మిడి గణేష్, కార్పొరేషన్ల డైరెక్టర్లు, రాష్ట్రంలోని ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర, వేదికపై వెంకటరమణ, పెద్దిరాజు తదితరులు

సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే : నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఆదేశించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య, తహసీల్దార్ వి.రాజకుమారి, జడ్పీటీసీ సభ్యుడు కె.శామ్యూల్, సర్పంచి డి.రామకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు: నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ గ్రామీణ డీసీపీ బి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన నెమలి ఆలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రాంగణంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, భక్తుల రాకపోకల సమయంలో తొక్కిసలాట లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ కె.గిరిబాబు, ఎస్సై జి.అనిల్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో మాధురి, పక్కన అధికారులు

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 14వ తేదీన నిర్వహిస్తున్నామని, రాజీ పడదగిన కేసులకు అందరూ సహకరించాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో పోలీసులు, బీమా సంస్థలు, ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకుల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో రాజీ అయితే భవిష్యత్‌లో దానిపై ఏ కోర్టులోనూ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో సీఐలు ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, జె.ఆర్.కె.హనీష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం

అపరాల కొనుగోలుకు ప్రభుత్వ అనుమతి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి అపరాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు జేసీ ఎం.నవీన్ తెలిపారు. మినుము క్వింటాకు రూ.7,800, పెసలు రూ.8,768గా మద్దతు ధర నిర్ణయించారన్నారు. నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయశాఖ ద్వారా ఈ-పంట నమోదు చేయించుకున్న రైతుల నుంచి మినుము, పెసలు షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేస్తారన్నారు. అపరాలు విక్రయించాలనుకున్న రైతులు తమ పేర్లను సమీప రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని సూచించారు.

ముగిసిన ఏపీ పోలీసు ఖోఖో జట్టు శిక్షణ

స్టేడియం కమిటీని అభినందిస్తున్న ఖోఖో జట్టు సభ్యులు

గుడివాడ, న్యూస్‌టుడే: కశ్మీర్‌లో మార్చి 7 నుంచి 12వ తేదీ వరకూ జరిగే ఆలిండియా పోలీసు ఖోఖో టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ పోలీసు ఖోఖో జట్టు విజయం సాధించాలని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టేడియంలో జట్టుకు గత నెల రోజులుగా ఇస్తున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. జట్టు సభ్యులు జాతీయ కోచ్ మడకా ప్రసాద్, స్టేడియం నిర్వాహకులు కిలారు రంగప్రసాద్, యలవర్తిలను ఘనంగా సత్కరించారు. స్టేడియం కమిటీ అన్ని వసతులు కల్పించి తమకు శిక్షణ ఇచ్చిందని సైబర్ క్రైమ్ సీఐ గణేష్ తెలిపారు. జట్టు సభ్యులు పాల్గొన్నారు.

కొండలమ్మ హుండీ ఆదాయం రూ.12.58 లక్షలు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: వేమవరం శ్రీకొండలమ్మ తల్లి దేవస్థాన హుండీ ఆదాయాలను శుక్రవారం లెక్కించారు. గడిచిన 31 రోజులకు గానూ మొత్తం రూ. 12.58 లక్షల నగదు లభించినట్లు ఈవో కొండలరావు వెల్లడించారు. సూపర్‌వైజర్ అరుణ, ఛైర్మన్ ఈడే విష్ణుమోహన్, సభ్యులు వడ్లమూడి రవీంద్రబాబు, కళ్లేపల్లి సుగుణశేఖర్, తూము రాజ్యలక్ష్మి, మన్నెం వీరనాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు పర్యవేక్షించారు.

హుండీ ఆదాయం లెక్కిస్తూ..

హోమియో వైద్య కళాశాలతో గుడివాడకు మంచి పేరు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలకు ఎంతో ఘన చరిత్ర ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని కళాశాల 80వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుడివాడ హోమియో వైద్య కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులున్నాయని అందుకే హోమియో అనగానే గుడివాడ గుర్తుకు వస్తుందన్నారు. గత ప్రభుత్వం విధానాల వలన ఈ కళాశాలలో పీజీ సీట్లను నిలుపుదల చేస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి మళ్లీ పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నేటి సమాజంలో చాలా దీర్ఘకాలిక, జీవన శైలి వ్యాధులకు హోమియోలో ఉత్తమ వైద్యం అందుతుందన్నారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

పోటీలలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

‘పంచాయతీ కార్మికులపై వివక్ష తగదు’

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ కార్మికుల విషయంలో ప్రభుత్వం చూపుతున్న వివక్ష మానుకోవాలని ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా చౌక్‌లో శుక్రవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఎం.పోలినాయుడు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులతో పాటు పంచాయతీ కార్మికులు సమానంగా పనిచేస్తున్నా వేతనాల విషయంలో వివక్ష చూపడం బాధాకరమన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి పంచాయతీలను పరిశుభ్రం చేసే కార్మికుల కోసం బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 22 నెలలు గడుస్తున్నా కార్మికుల సమస్యలపై స్పందించలేదన్నారు. కార్మికుల ప్రమాదకర మృతికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. జీవో నెం.680 ప్రకారం గ్రీన్ అంబాసిడర్లకు రూ.10వేల జీతం ఇవ్వాలని కోరారు. ప్రధానమైన ఏడు డిమాండ్ల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘ నాయకులు గణేష్, ప్రభుశేఖర్, ఎం.రామకృష్ణ, మౌనిక, నాగేంద్రమ్మ, కృష్ణకుమారి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ పంచాయతీల నుంచి వచ్చిన కార్మికులు నిరసనలో పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సంఘ కార్యదర్శి పోలినాయుడు

సమ్మోహనం.. నాట్యోత్సవం

కూచిపూడి, న్యూస్‌టుడే: నాట్యక్షేత్రమైన కూచిపూడి శ్రీసిద్ధేంద్రయోగి నాట్యకళావేదికపై శుక్రవారం నిర్వహించిన కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు అలరించాయి. శ్రీరామలింగేశ్వరస్వామివార్ల కల్యాణ మహోత్సవాలలో భాగంగా ముందుగా కళానికేతన్ స్కూల్ ఆఫ్ కూచిపూడి (హైదరాబాద్) నుంచి విద్యార్థులు పలు అంశాలను ప్రదర్శించారు. గీతం యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లలితాసింధూరి ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు అలరించాయి. శ్రీసిద్ధ డ్యాన్స్ అకాడమీ(వరంగల్) నాట్యాచారిణి ఝాన్సీలక్ష్మి శిష్యురాలు శ్రీవేద భామాకలాపం ఆకట్టుకుంది.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మచిలీపట్నం కార్పొరేషన్: ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రంజాన్ సందర్భంగా బాబుల్ ఇల్మ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని 28వ డివిజన్ గాడీఖానా వద్ద రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అతిథులుగా ప్రసంగించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫా అందజేశారు. అతిథులు, ట్రస్టు నిర్వాహకులు హుస్సేన్‌ను అభినందించారు. ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్, తెదేపా రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), ఏఎంసీ ఛైర్మన్ కుంచే దుర్గాప్రసాద్(నాని), కూటమి నాయకులు ఇలియాస్‌పాషా, హుస్సైనీ, పిప్పళ్ల కాంతారావు పాల్గొన్నారు.

తోఫా పంపిణీ చేస్తున్న మంత్రి రవీంద్ర, కొనకళ్ల

బ్రాయిలర్ ధరలు (కిలో |కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. 8142292071

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, విజయవాడ: శ్రీశరణంలాడ్జి, పాతబస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

100% **బ్యాంక్** లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం. ✆ 81214 07585.

GENERAL

Paradise: 2/3BHK Flat at Paradise, Hayathanagr near LB Nagar. Gated Community with Club House & Amenities 2BHK from Rs.52 Lacs onwards. Modi Builders-7677120120.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

2BHK, 1015 Sft, North East Corner Flat at LIC Colony Gunadala Road, Vijayawada for Sale. Ph: 9491130821, 9440609745.

విజయవాడ క్రీత Govt హాస్పిటల్ దగ్గర NTR కాలనీలో న్యూ 4BHK ప్రీమియం ఫ్లాట్, (3,200Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

VJA, **ప్రజాశక్తి** నగర్ నారాయణస్కూల్ ప్రక్కన గ్రూప్‌హౌస్ నందు గ్రౌండ్‌ఫ్లోర్ 1035చ||అ|| 2BHK ఫ్లాట్ కార్‌పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99854 60188.

HOUSE FOR SALE

కంకిపాడు లాక్‌విలేజ్ 25సెంట్ల స్థలం అప్‌స్టేర్ బిల్డింగ్ +12 కొబ్బరి + 5 మామిడిచెట్లు + ప్రహరీ + W-N-SE స్థలం అమ్మబడును. ✆ 96198 61798 / 99898 15888

LAND FOR SALE

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, 15 ఎకరాల మంచి వ్యవసాయ పొలం, NSP మేజర్ కాల్వ ఆనుకొని పొలం అమ్మబడును. Ph: 7842599975.

PLOT FOR SALE

TADIGADAPA

తాడిగడప బందరురోడ్డుకి 1Km (లిప్రా కాలనీ) కిలారు శ్రీరాములు గారి కాలనీలో వెంటనే ఇంటినిర్మాణమునకు అనువైన 100 చ||గ||ల నుండి స్థలములు అమ్మకమునకు కలవు. 81210 01123

GENERAL

అమరావతి విజయవాడకి చేరువలో, మైలవరంకి దగ్గరగా వెంచర్‌లో ప్లాట్లు కలవు గజం 2500 /- మాత్రమే. ✆ 9966744545

1చ||గ|| రూ.3000/- నుండి కంచికచర్ల అమరావతి రింగు రోడ్డు రైల్వేస్టేషన్ హైవేకి దగ్గరలో (నో బ్రోకర్స్) సంప్ర: 78939 42229.

అమరావతి - ధరణికోట మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు అతితక్కువ ధరలో స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 81858 61578.

726గ|| (15సెంట్లు) 3లక్షల 50వేలకే దర్శి దగ్గరలో ఇళ్ళకి, తారురోడ్డుకి, ఎయిర్‌పోర్ట్‌కి, రైల్వేస్టేషన్‌కి దగ్గరలో (నో బ్రోకర్స్). ✆ 78939 42229.

WANTED

కొనుగోలు చేయుటకు 1300 S.Ft టు 2000 S.Ft వరకు గ్రౌండ్ ఫ్లోరు-కానూరు, పోరంకి & తాడేపల్లి ఏరియాలలో ఆఫీస్ కొరకు కావలెను ✆ 99669 98000

JOBS

Required Support and Marketing Staff Qual: B.Sc.(Computers) Exp. Preferred. Contact: Kireeti Soft Technologies Ltd. ✆ 98497 11644.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

Wanted B.Com Graduate or a CA Drop out Preferably Male to Work in an Audit Office. Mail your Resume to kowthahr@gmail.com and inform Pavan on ✆ 99596 11004.

Wanted Office Assistant with Tally Computer Knowledge @ Office Vijayawada One Town. ✆ 98668 26111.

క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పని చేయుటకు 10 ఆపై చదివి 30సం||లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999

అమరావతి, విజయవాడ ఏరియా, పోరంకి ఏరియాలలో గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ మరియు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు టీమ్స్ కావలెను. ✆ 99125 12356

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం : 30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

ప్రముఖ బ్యాంకింగ్ సంస్థలో పనిచేయడానికి రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, వ్యాపార వ్యక్తులు, VRS & టెలీకాలర్స్ పార్ట్‌టైం/ఫుల్‌టైం వెంటనే కావలెను. 75691 71738

అనుభవంగల క్వాలిఫైడ్ నర్సులు ANM/GNM కావలెను. పున్నమ్మ ఫిజియోథెరపి హాస్పిటల్, జడగం వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ ✆ 98852 22525

ప్రముఖ నిర్మాణ సంస్థలో ఆఫీస్ స్టాఫ్, సైట్ స్టాఫ్, టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మీడియేటర్స్ మరియు రియల్ఎస్టేట్ ఏజెంట్స్ కావలెను. ✆ 77024 66003 / 89777 59919.

SECURITY GUARDS

అమరావతి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను, మంచిజీతం, ESI, PF మరియు ఇతర లాభాలు. సంప్రదించండి: 6305960882.

ప్రముఖ బ్యాంకులలో పనిచేయుటకు అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 21 to 45, అర్హత: 10th, PF, ESI కలదు. ✆ 9652240528, 9704964931, 9491884025

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

లీజులపై ఫిర్యాదు.. రంగంలోకి అధికారులు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం కొప్పల్లి గ్రామంలో చెరువుల లీజులను చెల్లించడం లేదని ఇటీవల సర్పంచి పూర్ణిక్ష దుర్గాభవానీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై మచిలీపట్నం డీఎల్‌పీవో రజావుల్లా పెడన డిప్యూటీ ఎంపీడీవో హేమప్రకాశ్‌ను విచారణకు ఆదేశించారు. ఈ విచారణలో భాగంగా శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించి పంచాయతీ కార్యదర్శి నుంచి వివరాలు సేకరించారు. మొత్తం మూడు చెరువులకు రూ.6 లక్షల వరకు చెల్లించాల్సి ఉండగా శుక్రవారం రూ.1.50 లక్షలు అప్పటికప్పుడు చెల్లించారు. ఈ మొత్తం రూ.3 లక్షలకు చేరుకుందని, త్వరలో మిగిలిన మొత్తాన్ని వసూలు చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో చెప్పారు.

ధర వరలు

టమాట 14, వంగ 16, బెండ 18, పచ్చిమిర్చి 38, కాకర 26, క్యాబేజీ 16, క్యారెట్ 26, దొండ 25, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 22, దోస 24, సొర 07.08, అరటికాయ 7.6, చిక్కుళ్లు 24, బీర 24, చామదుంప 24, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 24, కీరదోస 35, బీన్స్ 50, క్యాప్సికం 60, అలసందలు 24, పెండలం దుంప 26, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. **శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఏవైనా ఫిర్యాదులు చేయాలంటే ఎస్టేట్ అధికారిని సంప్రదించవచ్చు.** -మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి: నావికేర్
మినీ రేవతి: ద్రెజిల్‌ఆశోక్
సిరికృష్ణ: మన శంకర వరప్రసాద్
సిరికాంప్లెక్స్: విష్ణు విన్యాసం

అవసరాలు చూస్తాం.. అందుబాటులోకి తెస్తాం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తాం. అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని **ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు** అన్నారు. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందినవారి సమస్యలు విని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బందరు, పెడన నియోజకవర్గాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు ప్రాంతాలకు అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని, వివిధ సమస్యలను డీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను ప్రస్తావించిన వారి వివరాలు, దరఖాస్తు సంఖ్యలతో సహా నమోదు చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీఎం హామీ ఇచ్చారు.

? మచిలీపట్నం నుంచి భట్టిప్రోలు, రేపల్లె మీదుగా గుంటూరుకు ఓ సర్వీసు ఏర్పాటు చేయాలి. **-భోగేశ్వరరావు, మచిలీపట్నం**

డీఎం: ప్రస్తుతం ఉన్న బస్సులను ఆయా రూట్లలో సర్దుబాటు చేశాం. రేపల్లె మీదుగా గుంటూరు రూటు పరిశీలించి సర్వీసు ఏర్పాటుకు కృషి చేస్తాం.

? మచిలీపట్నం నుంచి విజయవాడ వెళ్లే పల్లెవెలుగు, నాన్‌స్టాప్ సర్వీసుల్లో కొన్ని ఎక్స్‌ప్రెస్ కూడా కోనేరుసెంటర్ నుంచి బైపాస్‌రోడ్డు మీదుగా వెళ్తున్నాయి. ఏ బస్సు ఎటువైపు వెళ్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నాం. **-ప్రసాదు, నాగేశ్వరరావు, మచిలీపట్నం**

✔ ఇటీవల కోనేరుసెంటరు నుంచి మూడు స్తంభాల కూడలి వరకు రోడ్డు నిర్మాణంలో భాగంగా విజయవాడ బస్సులను బైపాస్ మీదుగా నడిపాం. ప్రస్తుతం గతంలో మాదిరిగానే తిరుగుతున్నాయి. బైపాస్ రోడ్డులో ఒక సర్వీసు మాత్రమే తిరుగుతోంది. డిపో సిబ్బంది చేత ప్రకటించేలా చర్యలు తీసుకుంటాం.

? మచిలీపట్నం నుంచి చిన్నాపురం మీదుగా కోడూరు వరకు ఒక బస్సు తిరుగుతోంది. రద్దీ ఎక్కువగా ఉంటోంది. మరో బస్సు ఏర్పాటు చేయాలి. **-సురేష్, చిన్నాపురం**

✔ మరో బస్సు ఏర్పాటు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తాం.

? బంటుమిల్లి నుంచి పెడన, కప్పలదొడ్డి, ఆకుమర్రు, గూడూరు మీదుగా విజయవాడ వెళ్లేందుకు ఓ సర్వీసు ఏర్పాటు చేయాలి. దీనిపై అర్జీలు ఇచ్చాం. **-కె.లోకనాథం, పెడన విశ్వేశ్వరరావు, కప్పలదొడ్డి**

✔ ఆ రూటు పరిశీలించాం. బంటుమిల్లి నుంచి పెడన, గూడూరు మీదుగా మంగళగిరి ఎయిమ్స్‌కు ఓ సర్వీసు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. పెడన నుంచి విజయవాడ బస్సు తిరగడం కష్టం అవుతుంది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? మచిలీపట్నం- విజయవాడ బస్సులు రద్దీగా ఉంటున్నాయన్న కారణంతో చాలా స్టేజీల్లో ఆపడం లేదు. **-శ్రుతి, బందరు**

✔ బస్సులు ఆపే విషయంలో ఆర్టీసీతో పాటు ప్రైవేటు బస్సు డ్రైవర్లకు సమావేశాలు పెట్టి ఆదేశాలు జారీ చేస్తున్నాం. అలా వెళ్తే వాటి నంబర్లు నోట్ చేసుకుని మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం.

? మచిలీపట్నం నుంచి జగిత్యాల, కరీంనగర్, వరంగల్‌కు ఓ సర్వీసు ఏర్పాటు చేయాలి. **-రాంబాబు, కంకిపాడు**

✔ ప్రయాణికుల కోరికను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

? మచిలీపట్నం నుంచి బంటుమిల్లి మీదుగా ఏలూరుపాడు వరకు బస్సు ఏర్పాటు చేయాలి. **-వెంకటేశ్వరరావు, పెడన**

✔ ప్రయాణికుల సంఖ్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? మచిలీపట్నం-పామర్రు వరకు షటిల్ సర్వీసులు నడపాల్సిన అవసరం ఉంది. స్త్రీశక్తి వచ్చిన తరవాత పల్లెవెలుగు సర్వీసులు అన్నీ రద్దీగా ఉంటున్నాయి. షటిల్ సర్వీసులతో గూడూరు, తరకటూరు, నిడుమోలు పరిసర ప్రాంతాల వారికి ఉపయుక్తంగా ఉంటుంది. **-తురగా ప్రసాద్, తరకటూరు, గూడూరు మండలం**

✔ షటిల్ సర్వీసుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. మీ అవసరాన్ని ఉన్నతాధికారులకు వివరించి పరిష్కరించేలా చూస్తాం.

మూడు సీజన్లకు సమగ్ర వ్యవసాయ ప్రణాళిక

మచిలీపట్నం(కోనేరు సెంటరు): రైతు సేవాకేంద్రాల పరిధిలో పంటల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా రాబోయే మూడు సీజన్లకు సమగ్ర వ్యవసాయ ప్రణాళిక తయారుచేయనున్నట్లు మచిలీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) తెలిపారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నామన్నారు. రైతులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు నేరుగా లాభాలు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన, తదితర ప్రయోజనాల అంశాలను ... తెలిపారు. రైతు సంక్షేమం కోసం బీమా, రుణ సౌకర్యాలతో పాటు పకడ్బందీ ప్రణాళికలు ... పేర్కొన్నారు. ... 15 శాతం వృద్ధి సాధించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకులు చిట్టి సీతారామయ్య, వాటపల్లి రాము, రంగ, పణికుమార్‌లు పాల్గొన్నారు.

పరిశుభ్రత మన అందరి బాధ్యత

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గోపాలరావు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు అన్నారు. శుక్రవారం నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత, చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రంగా ఉంచుకుని పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బృంద ప్రతినిధి ఏకాంత్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేష్, శివప్రసాదు తదితరులు పాల్గొని తడి, పొడి, హానికరమైన వ్యర్థ విభజనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు ఆదేశాలతో సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో కలంకారీ స్టాల్

పెడన: రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కలంకారీ స్టాల్‌ను పెడన, పామర్రు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా శుక్రవారం సందర్శించారు. కలంకారీ స్టాల్‌ను అసెంబ్లీలో ఏర్పాటు చేయడంతో ఈ హస్తకళలకు మరింత విస్తృత ప్రచారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ హస్తకళలకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటు చేస్తోందన్నారు. క్లస్టర్‌తో పరిశ్రమ రూపురేఖలు మారిపోతాయని, కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. కలంకారీలో రూపుదిద్దుకుంటున్న హస్తకళల వివరాలను స్టాల్ నిర్వాహకుడు జీవన్ తెలిపారు.

స్టాల్ నిర్వాహకుడితో పెడన, పామర్రు ఎమ్మెల్యేలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? పట్టణ తోటమూల గృహ నిర్మాణ, వెలుగు కార్యాలయాల ఎదురుగా మురుగు బోదె పొంగిపొర్లుతోంది. కార్యాలయాల్లోకి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. **- పొదుపు మహిళలు**

✔ ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. **- డి.కొండయ్య, పురపాలక కమిషనర్, పెడన** - పెడన గ్రామీణం, న్యూస్‌టుడే

స్పందన: నగరంలోని జగన్నాథపేటలో ప్రధాన రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

☛ నగరంలోని జిల్లా కోర్టు కూడలి నుంచి నాయర్‌బడ్డీ సెంటరుకు వెళ్లే రహదారి పక్కన వేసిన ఇసుక గుట్ట రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి రోడ్డుపై ఉన్న ఇసుక పక్కకు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సాంకేతిక సమాచారంతో నడుస్తున్న వర్చువల్ ల్యాబ్

రుద్రవరం (మచిలీపట్నం రూరల్) : వర్చువల్ ల్యాబ్‌లపై నిపుణుల సలహాలు పాటించాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కూన రాంజీ పేర్కొన్నారు. శుక్రవారం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ వి.శంకర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక సమాచారంతో నడుస్తున్న వర్చువల్ ల్యాబ్ వెబ్‌సైట్ అనుసరించాలని కోరారు. రాంజీ మాట్లాడుతూ భవిష్యత్తును మంచిగా మలుచుకునేందుకు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే అంశాల గురించి ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో బాబా ప్రసాద్, హసీమ్‌బేగ్ తదితరులు

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు వినియోగించుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, వసతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని కాలేఖాన్‌పేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయనతో పాటు ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్ అతిథులుగా పాల్గొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో 560 మార్కులు సాధించిన ఒక మైనార్టీ విద్యార్థికి ఇంటర్ ఫీజు తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. విశ్రాంత అధ్యాపకులు దిట్టకవి వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం నారాయణరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టి బుర్రలు.. గట్టి ఆవిష్కరణలు..

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ప్రతి ఒక్కరిలోనూ భిన్నమైన ఆలోచనలు ఉంటాయి. వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే చాలు వారు ప్రతిభ చాటుకుని ఉన్నతంగా రాణించడంతో పాటు సామాజిక అవసరాలు తీర్చేలా ఎదుగుతారు. అలా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రసాంకేతిక, విజ్ఞాన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాల్లో బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ఊహలకు రూపాలు ఇచ్చి అనేక నమూనాలు తీర్చి దిద్ది జిల్లా స్థాయిలో తమ ప్రతిభచాటుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు తీర్చిదిద్దిన ప్రయోగాలు, వాటి ఉపయోగాలు తెలుసుకుందాం..

పర్యావరణ పరిరక్షణ.. పలువురికి ఉపాధి

ప్లాస్టిక్‌ను పాడేయకుండా తిరిగి వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడినట్లు అవుతుందని బంటుమిల్లి మండలం అర్తమూరు జడ్పీ హెచ్‌ఎస్ 9వ తరగతి విద్యార్థిని **జి.మోక్షిత** చెబుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్నముక్కలుగా చేసి ద్రావణంగా మార్చిన తరవాత డ్రమ్ములు, బక్కెట్లు తదితర వస్తువులు తయారు చేయవచ్చని, ఈ ప్రక్రియలో వచ్చే గాలిని శుద్ధిచేసి ఆక్సిజన్ సిలిండర్‌లోకి ఎక్కించి ఆస్పత్రుల్లో వినియోగించుకోవచ్చని చెబుతోంది. ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే అవసరాలకు ఉపయోగపడే పరికరాలను రూపొందించడంతో పాటు అనేక మందికి ఉపాధికూడా కల్పించవచ్చని వివరించింది.

స్వచ్ఛతలో మేము సైతం

స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మేము సైతం అంటూ పెడన మండలం నందిగామ జడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థులు ముందుకొచ్చారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న **పి.వినయ్, పోలగాని వినయ్** చెత్త సేకరణలో పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడకుండా స్మార్ట్ డస్ట్ పాన్ అనే పరికరాన్ని తీర్చిదిద్దారు. ఇది చెత్తను ఆటోమేటిక్‌గా సేకరించేలా రూపొందించారు. ఖాళీ సీసాని శుభ్రం చేసి దానికి ఒక బ్రష్ అనుసంధానించారు. ఒక మోటార్, వైర్లు, స్విచ్ అమర్చి అవి స్విచ్ వేయగానే తిరిగే బ్యాటరీ అమర్చారు. స్విచ్ వేయగానే మోటారు తిరుగుతూ బ్రష్‌ను కూడా తిప్పుతుంది. దీంతో ఆటోమేటిక్‌గా చెత్త డస్ట్ పాన్‌లోకి చేరుతుంది. దీనివల్ల చెత్త సేకరణ సులువుగా, వేగవంతంగా చేయవచ్చని వివరించారు. వీరు తీర్చిదిద్దిన నమూనా అందరి మన్ననలు అందుకుంది.

ఏపీఎన్జీవోస్ భవన నిర్మాణం త్వరలోనే పూర్తి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: త్వరలోనే ఏపీఎన్జీవోస్ భవన నిర్మాణం పూర్తి చేస్తామని సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు అన్నారు. సంఘం కార్యాలయం ప్రాంగణంలో పలు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, కోశాధికారి శోభన్‌బాబు, సంయుక్త కార్యదర్శి రమాదేవి, నగర అధ్యక్షులు లక్ష్మీశ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ సూచనలకు అనుగుణంగా సంఘ భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు.

ముక్తేశ్వరరావు నియామకం హర్షణీయం

ఫణికుమార్, ధర్మప్రచార పరిషత్ ప్రతినిధులు

మచిలీపట్నం (గొడుగుపేట): స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా ముక్తేశ్వరరావు నియామకం హర్షణీయమని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, టీటీడీ ధర్మప్రచార పరిషత్ ప్రతినిధులు తురగా ప్రసాద్, జొన్నలగడ్డ మాధవి అన్నారు. శుక్రవారం ఈడేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేవాలయాలను ధార్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ముక్తేశ్వరరావు కృషి చేయాలన్నారు. మహిళలతో భజన కార్యక్రమాల నిర్వహణ, ఎస్సీకాలనీల్లోని దేవాలయాల్లో తితిదే ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిని విస్తృతం చేయడంతో పాటు జిల్లా, మండల స్థాయిలో ధార్మిక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు కృషి చేస్తోందని తెదేపా నగర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణసంఘ నాయకులు వేమూరి సాయి అన్నారు.

డ్రోన్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యాన డ్రోన్‌ల వినియోగంపై కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యశాలలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. రుతుపవన వర్షాలకు ముందు పొడి భూముల్లో 30 నుంచి 32 రకాల మిశ్రమ విత్తనాలను చల్లేందుకు డ్రోన్ పరిజ్ఞానం ఎంతో ఉపకరిస్తుందన్నారు. దీని వల్ల సమయం ఆదా కావడంతో పాటు కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. గన్నవరం, వీరపనేనిగూడెంలలో డ్రోన్ వినియోగాన్ని ప్రయోగాత్మంగా చేపట్టారని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ వ్యవసాయ శాస్త్రవేత్త సాంబయ్య డ్రోన్ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పద్మావతి, జ్యోతి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం పార్థసారథి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధారాణి, ఏడీ మణిధర్, డ్రోన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

వ్యాపార మెలకువలపై అవగాహన కీలకం

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: స్వయం సహాయ సంఘాల ద్వారా వ్యాపారం నిర్వహించే వారికి మెలకువలపై అవగాహన అత్యంత కీలకమని కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘాల పరంగా వ్యాపారాలను వృద్ధి చేసుకునేలా ఒక వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం మార్చి 10న పెనమలూరు మండలం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అమ్మకం, కొనుగోలుదారుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. మార్కెటింగ్, రుణ సౌకర్యాలు, వినియోగదారుల ప్రాధాన్యతలు, వివిధ రకాల ఉత్పత్తుల తయారీ, తదితర అంశాలపై పూర్తి అవగాహన పొందవచ్చని చెప్పారు. అవరోధాలను ఎలా అధిగమించాలి, వ్యాపార లైసెన్సులు ఎలా పొందాలి, కొనుగోలుదారులను ఆకట్టుకునే విధానాలపై సలహా, సూచనలు అందిచేందుకు పలువురు జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. జేసీ నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో చంద్రశేఖరరావు, ఎల్డీఎం రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.



రూపాయి డాక్టర్ ఇకలేరు

తీర ప్రాంతంలో 36 ఏళ్లుగా సేవలు



తిరుపతిరాజు (పాత చిత్రం)

నిడమర్రు, తాడివెన్ను (కృత్తివెన్ను): కృత్తివెన్ను మండలంలోని అండర్ టన్నెల్ దిగువన ఉన్న ఏడు పంచాయతీల ప్రజలకు సేవలు అందించిన రూపాయి డాక్టర్ ఇకలేరు. గురువారం రాత్రి 9గంటలకు డా.పొత్తూరు తిరుపతిరాజు చనిపోయారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కూటమి నాయకులు ఉదయాన్నే నిడమర్రు పంచాయతీ తాడివెన్ను గ్రామానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఖమ్మం జిల్లా నుంచి 1990లో ఈ ప్రాంతానికి వచ్చి సుమారు 36 ఏళ్ల పాటు తీర ప్రాంతంలో రూపాయి డాక్టర్‌గా సేవలు గడించారు. గ్రామీణ వైద్యుడిగా ఆయన అందించిన సేవలను ఆయా గ్రామాల ప్రజలు గుర్తు చేసుకున్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతి

రిలే దీక్షలో అంగన్‌వాడీ సిబ్బంది, సంఘ నేతలు

కలెక్టరేట్ (మచిలీపట్నం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే తగిన విధంగా స్పందిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నాచౌక్‌లో రిలే దీక్షలు కొనసాగిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సంఘ నాయకులు ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి, రైతు సంఘ నాయకులు నారాయణరావు, సీఐటీయూ నాయకుడు చంద్రపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయని పక్షంలో చలో విజయవాడ కార్యక్రమంలో ఎటువంటి రాజీ పడమన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని చెప్పారు. సంఘ నాయకులు పార్వతి, గోపిలక్ష్మి, కృష్ణవేణి, దేవకన్య, తదితరులతో పాటు జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, సహాయకులు దీక్షలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

మచిలీపట్నం కార్పొరేషన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ సంఘ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నగరంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటిపూడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిషన్ వేయాలని, పెండింగులో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులపై యాప్స్ భారం తగ్గించాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.రామ్‌గోపాల్, నాయకులు శాయన చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

విధులకు గైర్హాజరు.. ప్రొఫెసర్‌పై చర్యలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల జనరల్ సర్జరీ ప్రొఫెసర్ శ్రీనివాస్ సీతారం అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడంపై చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సదరు అధికారి విధుల ఉల్లంఘనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ ఉత్తర్వులు అందిన 10 రోజుల్లోగా శ్రీనివాస్ తన వివరణను రాతపూర్వకంగా సమర్పించాలని ఆదేశించింది. నిర్దేశించిన గడువులోగా స్పందించకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపింది.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

? కాలేజీలు, ప్రముఖ విద్యా సంస్థల క్యాంపస్‌లు, 10వేల జనాభా కలిగిన ఉపగ్రామాలున్న ఆర్టీసీ బస్ సర్వీసులు తగ్గించారు. గతంలో మూడు సర్వీసులు 12 సార్లు వచ్చేవి. ప్రస్తుతం ఒకటికే పరిమితం చేశారు. వేలాది మంది నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. - ప్రయాణికులు ✔ రహదారి పూర్తిగా పాడవడంతో పాటు కనీస సంఖ్యలో ప్రయాణికులు సర్వీసులను ఉపయోగించుకోనందున కుదించాల్సి వచ్చింది. రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. త్వరలో సర్వీసులు పెంచుతాం. - ఉయ్యూరు, గవర్నర్‌పేట డిపోల బాధ్యులు - న్యూస్‌టుడే, కంకిపాడు

స్పందన : ✦ గన్నవరం రాయ్‌నగర్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికుల సమస్యను మేమున్నాం మీకు తోడుగా ద్వారా సమస్యను ఈవో చెన్నకేశవులు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగింపజేశారు. ✦ ఉంగుటూరు మండల కేంద్రంలో తాగునీరు రోడ్డుపై వృథాగా పోతోందని స్థానికుల సమస్యను ఎంపీడీవో సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

గర్భిణులు, బాలింతలకు కిల్కారీ సేవలు

పెనమలూరు, న్యూస్‌టుడే: కిల్కారీ సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ కిల్కారీ ప్రోగ్రామ్ అధికారి రాజు, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ హరిప్రీత్ సూచించారు. పెనమలూరు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం కిల్కారీ సేవలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సాయి లలిత, అధికారులు పాల్గొన్నారు.

వీవీపీఎస్ఐటీలో సితార్-2026 నేడు

కానూరు: వీపీ సిద్ధార్థ కళాశాలలో సితార్- 2026 జాతీయ స్థాయి టెక్నోఫెస్ట్ శనివారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,500 మంది విద్యార్థులు సాంకేతిక, సాహిత్య, సాంస్కృతిక పోటీల్లో పాల్గొంటారన్నారు. 52 ఫుడ్‌స్టాల్స్, గేమ్ స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

డయల్ యువర్ డీఎం నేడు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం ఆర్టీసీ డిపో ఆవరణలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ప్రజా రవాణాకు సంబంధించిన సమస్యలు, సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. 87909 96090 నంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజల ఇబ్బందులు తీర్చడమే ధ్యేయం

శంకుస్థాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ప్రజల ఇబ్బందులు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో కేంద్ర ప్రభుత్వ జల్‌జీవన్ మిషన్ నిధులతో రూ.3.01 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో విజయవాడ రూరల్ ప్రాంతానికి ప్రత్యేకంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా కార్యాలయం ఏర్పాటుకు అంగీకారం లభించిందన్నారు. గన్నవరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గూడవల్లి నరసయ్య, రూరల్ మండలం తెదేపా అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్నా రామారావు, నాయకులు ఆనంద్, కొండ, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పెనమలూరు నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.10.24 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తాం..సమస్య పరిష్కరిస్తాం

డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి విశేష స్పందన

కానూరు, పోరంకి, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే

ఈనాడు మీతోడు

తాడిగడప పురపాలిక పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని కమిషనర్ షేక్ నజీర్ అన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఈఈ భూషణం, ఏసీపీలు శ్రీలక్ష్మి, అరుణలు పాల్గొన్నారు.

? పోరంకి సెంటర్‌లోని మసీదు వద్ద రోడ్డుపై నియంత్రిక ఏర్పాటు చేశారు. వెనకకు మార్చాలి. అక్కడే వ్యర్థాలు పడేస్తున్నారు. దీనికితోడు ఈ ప్రాంతంలో వర్షం వచ్చినప్పుడు నీరు ఇళ్లలోకి వస్తుంది. చర్యలు చేపట్టాలి. - సత్యప్రసాద్, పోరంకి

ప్రజల సమస్యలు ఫోనులో వింటున్న కమిషనర్ నజీర్, అధికారులు

కమిషనర్: ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

డ్రెయిన్లు నిండుతున్నాయ్.. దోమలు కుడుతున్నాయ్

? కానూరు మన కల్యాణ మండపం రోడ్డులోని యడ్లపల్లి సత్యం వీధికి కొన్ని రోజులుగా పారిశుద్ధ్య సిబ్బంది రావడంలేదు. డ్రెయిన్లు కూడా లేవు. కొత్తవి నిర్మించాలి. - శ్రీనివాసరావు, దీపిక, కానూరు

? కామయ్యతోపు విజయలక్ష్మి సినిమా హాలు పక్కన సత్యసాయి అపార్టుమెంటు ఎదురుగా చాలా రోజుల నుంచి డ్రెయిన్లను శుభ్రం చేయడం లేదు. -కోటేశ్వరరావు, కానూరు

? కానూరు ఎస్‌బీఐ కాలనీలో దోమల సమస్య విపరీతంగా ఉంది. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయి. - రామాంజనేయులు, శ్రావణి

? కానూరు మేడసాని వెంకయ్య వీధిలో డ్రెయిన్లు లేవు. పారిశుద్ధ్య సిబ్బంది సరిగా రావడంలేదు. ఆ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువైంది. - జి.సతీష్, కానూరు

? కానూరు పోలీసుస్టేషన్ పక్కరోడ్డులో మురుగు రోడ్లపై పారుతోంది. దోమల సమస్య కూడా అధికంగా ఉంటోంది. - కోగంటి సత్యనారాయణ, కానూరు

? కానూరు రాయల్‌గ్రీన్‌సిటీ పక్కన ఖాళీస్థలంలో మురుగు, పిచ్చిమొక్కలు పెరిగి దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. -సురేష్, కానూరు

? కానూరు చలసానినగర్ 3వ లైన్‌లో ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారు. ఇబ్బందిగా ఉంది. - వెంకటరత్నం, కానూరు

? పోరంకి తారకరామానగర్-1లో పారిశుద్ధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలి. - నాదెళ్ల వెంకటేశ్వరరావు

? టైమ్ ఆస్పత్రి సమీపంలో గ్యాస్ గోడౌన్ రోడ్డులో మురుగు రోడ్డుపై పారుతోంది. - శ్రీనివాసరావు, కానూరు

? కానూరు మహదేవపురంకాలనీలోని 1, 2, 4, 5 రోడ్లలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. రోడ్లపై మురుగు పారుతోంది. - ఉదయ్‌కుమార్, టి.రాజశేఖర్, కొల్లి శ్రీనివాస్, శ్రీరంగారావు, పాండురంగారావు,

కమిషనర్: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. ఖాళీ స్థలాలను చదును చేయించేలా చర్యలు తీసుకుంటాం. డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. మురుగుపారేలా సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. ఇంజినీరింగ్ ఈఈ భూషణం ఇతర సిబ్బందిని పంపి కాలనీల్లోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తాం.

నీటి వృథా అరికట్టండి

? కానూరు కామయ్యతోపు చలసానినగర్ 4వ రోడ్డులో పైపులైను పగిలిపోయి నీరు వృథాగా పోతున్నాయి. - కోటేశ్వరరావు, స్థానికుడు

? తాడిగడప విద్యానగర్‌కాలనీలో గత కొన్ని రోజులుగా నీరు రావడంలేదు. - రమేష్, తాడిగడప

? యనమలకుదురు సిద్ధార్థ నగర్-2లో వాటర్‌ పైపులైను వేయాలి. - జగన్‌మోహనరావు, సుబ్రహ్మణ్యం

కమిషనర్: వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం.

? కానూరు నవతారోడ్డులో రోడ్లపైనే వాహనాలు నిలపడం, మరమ్మతులు చేస్తున్నారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. - బాలకుమార్, కానూరు

కమిషనర్: అవసరమైన చర్యలు తీసుకుంటాం.

ఇరుకు రోడ్లతో ఇబ్బందులు

? పోరంకి వీఆర్‌కే కాలనీలో డ్రెయిన్లు, రోడ్లు వేయించాలి. ఖాళీ స్థలాలపై చర్యలు చేపట్టాలి. - వీరభద్రం, ? కానూరు కల్యాణ నగర్‌లో అంతర్గత రోడ్లు వేయాలి. - ఏడీవీ ప్రసాదరావు

? యనమలకుదురు తాడిగడప డొంకరోడ్డును వెడల్పు చేయాలి. ఆక్రమణలు తొలగించి స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. - ఇస్మాయిల్ బాషా,

? పోరంకి లక్ష్మీనరసింహాగార్డెన్స్ నుంచి ప్రియా ఫుడ్స్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. - టి.గౌరీశంకర్, పోరంకి, ? పోరంకి కర్షుపడి రామారెసిడెన్సీ ఎదురుగా ఉన్న వీధిదీపం వెలగడంలేదు. చర్యలు తీసుకోవాలి. - గంగాధర్, పోరంకి

? కానూరు మురళీనగర్ పార్కుదారిలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. - శ్రీనివాసరావు, కానూరు

కమిషనర్: ప్రాధాన్య క్రమంలో అన్ని ప్రాంతాల్లో రోడ్లు నిర్మిస్తాం. దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. స్పీడ్‌బ్రేకర్లు వేయిస్తాం.

పాత పింఛను విధానం పునరుద్ధరించాలి

గండిగుంట (ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) ఉయ్యూరు జోనల్ కన్వీనర్ డీవీఎన్ సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలో పరిష్కారం కాని ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా శుక్రవారం ఉయ్యూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి, ఉపాధ్యాయులకు యాప్‌ల పని భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.శివాజీ గణేశ్, కె.సీతారామయ్య, మురళీకృష్ణ, పి.సత్యనారాయణ, కోటేశ్వరరావు, హసన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ సురేశ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు.

యోగాతో ఆరోగ్యం..వికాసం

ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు (కంకిపాడు), న్యూస్‌టుడే: క్రమబద్ధమైన యోగాభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని 'శాంతివన్ యోగా ఫౌండేషన్' అధ్యక్షుడు లంక జగన్నాథం చెప్పారు. ప్రొద్దుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగా ప్రక్రియలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ఆసనాలు వేయించారు. యోగా వ్యక్తిగత, సామాజిక రుగ్మతలకు పరిష్కారం చూపుతుందని, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మనోవికాసం పెంచుతుందన్నారు. ప్రధానోపాధ్యాయిని అరుణకుమారి, వ్యాయామ ఉపాధ్యాయిని సుజాత తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించుకోండి

విద్యార్థినుల నృత్యాభినయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాలను అత్యున్నత స్థాయిలో నిర్దేశించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. హనుమాన్‌జంక్షన్‌లోని విశ్వకవి పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలైన సందర్భంగా శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాఠశాల నిర్వాహకులు కొమ్మినేని లలిత, ముఖర్జీ దంపతుల సేవలు అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. ఎంతో దూరదృష్టి ఉన్న చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి లోకేశ్ మార్గదర్శకత్వంలో గన్నవరం నియోజకవర్గాన్ని ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, చలమలశెట్టి రమేష్, దుట్టా శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్న సంతర్పణ

కానూరు, న్యూస్‌టుడే : కానూరు శ్రీవేణుగోపాలస్వామి ఆలయ 8వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం 7 వేల మంది భక్తులకు ఆలయ అభివృద్ధి దాత అన్నె వేణుగోపాలకృష్ణమూర్తి దంపతుల నేతృత్వంలో అన్నప్రసాద వితరణ జరిగింది.

నూతన కార్యవర్గం నియామకం

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు శ్రీరాఘవేంద్ర సమేత శ్రీభావన ఋషి దేవస్థాన ప్రాంగణంలో పద్మశాలీసంఘ నూతన కమిటీ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తుమ్మలచెర్ల పానకాలరావు(గోపీ)ని నియమించారు. యనమలకుదురుకు చెందిన బట్టు శ్రీనివాసరావును కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా నియమించి వారికి నియామకపత్రాలు అందించారు.

ప్రారంభమైన తిరునాళ్లు

తెన్నేరు (కంకిపాడు): తెన్నేరులో శ్రీలక్ష్మీతిరుపతమ్మ 105వ వార్షిక ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం తిరుపతమ్మ, గోపయ్య కల్యాణం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. మార్చి 4 వరకు జరిగే తిరునాళ్లకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించారు.

ఉపయోగించండి.. వెతలు తీర్చండి

వేలేరు సచివాలయంలో నిరుపయోగంగా ఫాగింగ్ యంత్రం

కాలంతో సంబంధం లేకుండా గ్రామాల్లో 365 రోజులు దోమలు విజృంభిస్తున్నాయి. చీకటి పడగానే గుంపులు గుంపులుగా జనంపై దాడి చేస్తున్నాయి. దీంతో జనాలు రోగాల బారిన పడుతున్నారు. వీటి నివారణకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రామ సచివాలయాలకు ఫాగింగ్ యంత్రాలు సమకూర్చారు. ఇవి చిన్నపాటివి కావడం, తరచుగా ఉపయోగించేందుకు అవసరమైన రసాయనాలు లేకపోవడంతో దాదాపుగా అన్నిచోట్ల నామమాత్రంగానే వినియోగిస్తున్నారు. ఉన్నతాధికార్లు స్పందించాలి - **న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

మురుగునీళ్లే వస్తున్నాయ్

కడవకొల్లు శివారు పొట్లపాడులో చేతి పంపు నుంచి కొన్ని నెలలుగా నీళ్లు మురికిగా వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. వేసవి కాలం నేపథ్యంలో పంపును మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కడవకొల్లు(ఉయ్యూరుగ్రామీణం)**

రోడ్లపై తిరుగుతూ..అన్నిటికీ అడ్డొస్తూ..

కన్యకాపరమేశ్వరి వీధిలో ఇలా

కంకిపాడు గ్రామస్థులకు వీధి శునకాలు, పందుల బెడదకు గాడిదలు తోడయ్యాయి. దాదాపు వంద వరకు వేకువ జామునే ఆహారం కోసం వీధుల్లో సంచరిస్తున్నాయి. వీటి యజమానులు పగలంతా ఊరిమీదకు వదిలేసి చీకటిపడ్డాక తోలుకు పోతున్నారు. వీధులను పాడు చేయడమేకాకుండా వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. స్థానికుల ఫిర్యాదులు రావడం అధికారులు చర్యలు తీసుకోవడం. అనతి కాలంలోనే సమస్య మొదటికి రావడం సాధారణమైంది. - **న్యూస్‌టుడే, కంకిపాడు**

ఫ్లెక్సీలతో నింపేస్తే ఎలా..?

వేలేరులో గ్రామ సచివాలయాల కూడలి వద్ద గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వైకాపా నాయకులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు గ్రామస్థులు హైకోర్టులో పిటీషన్ వేయడంతో విగ్రహ ఏర్పాటుపై స్టే ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పటికే నిర్మించిన విగ్రహ దిమ్మెను ఆర్అండ్‌బీ అధికార్లు తొలగించకపోవడంతో ప్రస్తుతం రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఫ్లైఓవర్‌కు అతి సమీపంలో ఇలా అడ్డుగా ఈ నిర్మాణం ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అప్పట్లో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేయగా, ఇప్పుడు ఫ్లెక్సీల వల్ల కూడా అదే పరిస్థితి నెలకొంది.

- **న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

పక్కకు వెళ్లితే.. ప్రమాదమే

కోసుకుపోయిన మార్జిన్

కాటూరు-ఉయ్యూరు ప్రధాన రహదారిలో కాటూరు కూడలికి సమీపంలో మార్జిన్ పూర్తిగా కోసుకుపోయింది. రాత్రి సమయంలో ఏ మాత్రం పక్కకు వెళ్లిన ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్జిన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కాటూరు (ఉయ్యూరుగ్రామీణం)**

ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం, పెద ఓగిరాల గ్రామ కాపురస్తులు అయిన శ్రీ గుంటక కృష్ణారెడ్డి గారి కుమారుడు గుంటక గోపిరెడ్డి గారి సంజాయిషీ పొంది, ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.. నా క్లయింటుకు తోట్లవల్లూరు మండలం, బొడ్డపాడు గ్రామములో, రీసర్వే నెంబరు 10/4, 10/10 దాఖలా, య.0.50 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నది. సదరు ఆస్తి వారికి రిజిష్టర్డు వీలునామా నెంబరు 7-బికె-3/1972 ద్వారా సంక్రమించినది. సదరు దస్తావేజును నా క్లయింటు ది. 20-12-2025న బొడ్డపాడులో జిరాక్సు తీయించుకొనుటకు వెళ్ళుచుండగా సదరు పైన తెలిపిన దస్తావేజు దారిలో పడిపోయినట్లు గమనించినారు. దరిమిలా సదరు దస్తావేజు విషయమై ఆ ప్రాంతమంతయూ వెతికియున్నారు. ఎంత వెతికిననూ ఏ విధమైన ఆచూకీ దొరకలేదు. దరిమిలా, నా క్లయింటు సదరు దస్తావేజు పోయిన విషయమై తోట్లవల్లూరు పోలీసు వారికి అర్జీ దాఖలు చేసుకొనియున్నారు. సదరు అర్జీ దాఖలా సదరు తోట్లవల్లూరు పోలీసువారు ది. 16-1-2026న పోయిన దస్తావేజు దొరకలేదు అని ఒక సర్టిఫికెటు మంజూరు చేసియున్నారు. కనుక ఈ విషయమై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు కానీ, క్లయిములు కానీ, చెల్లదగు బాకీలు గానీ వున్నయెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రసుకు 7 రోజుల లోగా లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. గడువు తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును ఏవిధముగానూ బైండు చేయవని యిందుమూలముగా యావన్మందికీ తెలియచేయడమైనది.

ఇట్లు: **ఉప్పులూరి ప్రకాశం,** అడ్వకేటు
27-20-45, మ్యూజియం రోడ్డు, విజయవాడ-2
విజయవాడ, తేది: 25-02-2026

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

పూజల్లో పాల్గొన్న విగ్రహ దాతలు, భక్తులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం శ్రీగాయత్రి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 10.09 గంటలకు ఆలయ ప్రాంగణంలో విగ్రహాల దాతలు నర్రా సాంబశివరావు, ఝాన్సీలక్ష్మీ, నర్రా సాంబశివరావు, రాధారాణి దంపతులు, శనగవరపు వెంకటేశ్వరశర్మ, శనగవరపు వెంకటగోపాలకృష్ణ, హైమ దంపతుల సౌజన్యంతో విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు కిశోర్, రవికుమార్, వెంకటగోపాలకృష్ణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కనులపండువగా తిరుపతమ్మ కల్యాణం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లిలో కొలువైన శ్రీ తిరుపతమ్మ, గోపయ్యగార్ల తిరునాళ్ల మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 10 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉదయం అమ్మవారి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. అంతకుముందు లంక వంశస్థులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం మేళతాళాలు, కోలాటాలు, చెక్క భజనలతో సుంకర వారి గ్రామప్రభల మధ్య అమ్మవారి ఊరేగింపు ప్రారంభమైంది. ఆలయ కమిటీ సభ్యులు కృష్ణప్రసాద్, రవి శ్రీనివాస్, కోటేశ్వరరావు, బాలాజీ, నానిబాబు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పన్నులు సత్వరమే చెల్లించాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నివాస యజమానులు, పరిశ్రమల నిర్వాహకులు సత్వరమే ఇంటి పన్నులు చెల్లించాలని ఎంపీడీవో జోగేశ్వరరావు సూచించారు. శుక్రవారం రేమల్లె, మల్లవల్లి, కొత్తపల్లి, మడిచర్ల గ్రామాల్లో పర్యటించిన ఆయన, వసూళ్ల పురోగతిని కార్యదర్శులతో సమీక్షించారు. రోజు వారీ లక్ష్యాలు పెట్టుకుని వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, మార్చి 15 నాటికి 100 శాతం వసూళ్లు జరగాలన్న ఉన్నతాధికార్ల ఆదేశాలకు అనుగుణంగా శ్రద్ధ వహించాలన్నారు. ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో సుభాష్, కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

మామిడి సాగుపై శిక్షణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడి తోటల నిర్వహణ పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గన్నవరం మండలం సూరంపల్లి, కట్టుబడిపాలెంలోని రైతులకు శాస్త్రవేత్త రాధారాణి శుక్రవారం అవగాహన కల్పించారు. యాజమాన్య చర్యలు, పురుగులు-రోగాల నియంత్రణ, పూత నుంచి పండ్ల దశ వరకు పాటించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ఉద్యానసాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఆ శాఖాధికారి హరిచంద్ వివరించారు.

ఏఐతో విప్లవాత్మక మార్పులు

పటమట: రోజు రోజుకీ అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా భవిష్యత్తులో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఎస్ఆర్‌కే కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ అన్నారు. ఎనికేపాడులోని కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో బ్రెయినో విజన్ సహకారంతో శుక్రవారం 'హ్యాకథాన్-వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ ఏఐ' కార్యక్రమం నిర్వహించారు. పలు కళాశాలల నుంచి సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొని రియల్ టైమ్ ప్రాజెక్టులను రూపొందించగా ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్.నారాయణస్వామి, కళాశాల ఛైర్మన్ అప్పారావు పాల్గొన్నారు.



ఆటోలో మర్చిపోయిన కెమెరాల బ్యాగ్ అప్పగింత

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆటోలో మర్చిపోయిన రూ.1.50 లక్షలు విలువ చేసే కెమెరాలు ఉన్న బ్యాగ్‌ను వన్‌టౌన్ పోలీసులు ఆరు గంటల వ్యవధిలో గుర్తించి బాధితుడికి శుక్రవారం అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం.. రామవరప్పాడుకు చెందిన వీడియోగ్రాఫర్ మల్లేశ్వరరావు కాళేశ్వరరావు మార్కెట్‌కు ఆటోలో వచ్చి కెమెరా బ్యాగ్‌ను మరిచిపోయాడు. వెంటనే వన్‌టౌన్ సీఐ గుణరామ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. స్పందించిన సిబ్బంది మార్కెట్ సీసీ కెమెరాల్లో ఆటోను గుర్తించి డ్రైవర్ వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విలువైన కెమెరాలు దొరకడంతో వీడియోగ్రాఫర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

గన్నవరం గ్రామీణం: ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై యువతకు అవగాహన అవసరమని జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు తెలిపారు. గన్నవరం మండలం సూరంపల్లి సిపెట్ ఆవరణలో జిల్లా పరిశ్రమల కేంద్రం(డీఐసీ) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త కావాలి అనే సీఎం చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల స్థాపన ప్రోత్సాహకాలను వివరించారు. ఎమ్ఎస్ఎమ్ఈ, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏడీ బాల సుబ్రహ్మణ్యం, మనీషా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

దీపాలు వెలగవు.. లోపాలు తొలగవు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే

జాతీయ రహదారి భద్రతా నిర్వాహకుల నిర్లక్ష్యం రోజురోజుకూ పెరిగిపోతోంది. డివైడర్లపై మొక్కల పెరుగుతున్నా వాటిని తొలగించకపోవడంతో అవి మానులైపోతున్నాయి. అలాగే సర్వీస్ రహదారుల్లో ఉన్న వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతాయో తెలియని పరిస్థితి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున నడకకు వచ్చే వారికి సర్వీస్ రహదారుల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు చెందుతున్నారు.

దారిలోనే కంకర..ఇసుక..: అంతేకాక ఇసుక, కంకర లారీలు ఈ రహదారిలో వెళుతున్న సమయంలో అండర్‌పాస్‌ల వద్ద ఫ్లైవోవర్‌ను తగిలి ఆయా సామగ్రి కింద పడి రహదారిపై

జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్‌పై అంధకారం

పేరుకుపోతోంది. దీంతో పలుమార్లు ద్విచక్రవాహన దారులు ప్రమాదాల బారిన పడ్డారు. ఇటీవల ఓ మహిళ బస్సును దాటించే క్రమంలో జారి బస్సు చక్రాల కింద పడి మృత్యువాత పడింది. దీనిపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నా పట్టించుకునేవారు లేకపోవడం గమనార్హం.



గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

భక్తి శ్రద్ధలతో అన్నాభిషేకం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న రేణుకా పరమేశ్వరుడికి ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమ క్రతువులు నిర్వహించి అన్నాభిషేకం చేశారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అప్పారావు, ఆలయ ఛైర్మన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, లక్ష్మీరాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

మొవ్వ (కూచిపూడి): ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించి బోధనా కార్యక్రమాలకే పరిమితం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. నేతలు నాగరాజు, శివలక్ష్మి, వెంకటేశ్వరరావు, పద్మావతి, మాణిక్యాలరావు, కిశోర్‌బాబు, భగవాన్, దుర్గాప్రసాద్, నాగసోమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

జాతీయ సైన్సు దినోత్సవం నేడు

మెరుగైన జీవనానికి వినూత్న ఆవిష్కరణలు

గుడివాడ, మంటాడ(పమిడిముక్కల): చిన్నారులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. తమ బుర్రలకు పదును పెట్టి మనం నిత్యం ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాల్ని కనుగొంటున్నారు. ఆయా ఆలోచనల్ని ప్రాజెక్టుల రూపంలో తీర్చిదిద్ది ప్రశంసలు అందుకుంటున్నారు. వాటిలో కొన్నింటిని పరిశీలిస్తే...

మట్టి లేకుండా మొక్కల పెంపకం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: జుఝవరం ఉషోదయ పాఠశాల 9వ తరగతి విద్యార్థి **గోపి** మట్టి లేకుండా నీటిలో పోషకాలు కలిపి మొక్కలను పెంచే విధానంపై ప్రాజెక్టు రూపొందించాడు. టీచర్ లక్ష్మీ తిరుపతమ్మ మార్గదర్శకత్వంలో హైడ్రోపోనిక్ ఫార్మింగ్‌ని ఆవిష్కరించాడు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ బాటిళ్లను మొక్కల పెంపకానికి ఉపయోగించి బౌల్‌లో ఉన్న పోషక ద్రావణాన్ని మోటారు సహాయంతో పైభాగానికి పంపి మొక్కల వేర్లకు అందేలా చేశాడు. ప్రిన్సిపల్ ఎండీ రఫీ జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల ఎంపికకి పంపారు.

స్మార్ట్ ప్లాంటేషన్ పరికరంతో ఆదా!

రైతులకు సమయం, కూలీల ఖర్చు ఆదా అయ్యేలా స్మార్ట్ ప్లాంటేషన్ పరికరాన్ని ఏజీకే పాఠశాల విద్యార్థులు **పి.లోహిత్ సాయి, వి.ఫణీంద్ర కల్యాణ్**‌లు పవన్ కుమార్ పర్యవేక్షణలో తయారు చేశారు. దీనికి ఒక ప్లాస్టిక్ పైపు, ఇనుప ఊచలు మాత్రం చాలు. దీని ద్వారా మంచిగా దుక్కి దున్నిన పొలంలో వరుసగా మొక్కకు మొక్కకు కొంత ఖాళీ ఉంచి మరీ నాట్లు వేసుకోవచ్చు.

వాన నీటిని ఒడిసిపట్టి...

వాన నీటితో పంటల సాగుతో పాటు గృహ అవసరాలకు ఎలా వాడుకోవచ్చో తెలియజేస్తూ గుడివాడకు చెందిన ఏజీకే పురపాలక సంఘ పాఠశాల విద్యార్థులు **షేక్. మొబీన్, ఎం. లోధియా ఆర్యన్, జి.ఉదయ్** ఓ ప్రాజెక్టు రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. గైడ్ టీచర్ కె.పవన్ కుమార్ సూచనలతో రూపొందించిన ఈ ప్రాజెక్టును జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు.

వీధి దీపాల వెలుగుల నియంత్రణ

వీధి దీపాల్ని ఆటోమేటిక్‌గా నియంత్రించే పరికరాన్ని ఏజీకే పాఠశాల విద్యార్థులు **పి. లోహిత శ్రీ, ఎం.ఒలీవల** రూపొందించారు. వీధి దీపాల్ని తెల్లవారాక కూడా ఆపకపోవడం వల్ల చాలా వృథా అవుతుంటుంది. ఈ పరికరం అమరిస్తే.. ప్రజలు, వాహనాలు ఆ వీధి దీపం ముందుకు రాగానే వెలుగుతాయి. తర్వాత ఆరిపోతాయి. దీనిద్వారా విద్యుత్తును పొదుపుగా వాడుకోవచ్చు.

సౌర శక్తి సద్వినియోగంతో ఎంతో మేలు

మన విశ్వంలో అంతులేని ఇంధన వనరు సౌరశక్తి. దాన్ని సద్వినియోగం చేసుకుంటే మనకు చాలా వరకు డబ్బు, ఇంధనం ఆదా అవుతాయని వారి ప్రాజెక్టు ద్వారా వివరించారు చిన్నారులు **సీహెచ్. తేజశ్రీ, బి.శరణ్య.** సోలార్ ప్యానెల్స్‌ను ఎక్కడ వినియోగించాలో, ఎలా ఇంధనాన్ని నిల్వ చేసుకోవాలో తెలియజేశారు.

విద్యార్థిని పేరు : పడమట రిషిత

తండ్రి : వీరబాబు

గ్రామం : వీరంకి

తరగతి: 8వ తరగతి

ప్రదర్శన అంశం: సూర్యఘర్ పథకం ఫలవంతమయ్యేందుకు గ్రామాల్లో సోలార్ ఎనర్జీ ఎలా పొందాలి? దానితో విద్యుత్ ఆదా దీనిపై అప్పటి జిల్లా విద్యాశాఖాధికారి నుంచి ప్రశంసాపత్రం పొందారు.

ఉపాధ్యాయుని పేరు : మామిళ్లపల్లి శ్యామ్ కుమార్

స్కూలు : జడ్పీ హెచ్, హనుమంతపురం.

అంశం : అగ్ని ప్రమాదాలు, వేడి, పొగ సంభవించినప్పుడు సెన్సార్లు ఉపయోగించి ప్రత్యేక యంత్రం ద్వారా గ్రహించి వాటర్ ట్యాంకు నుంచి నీటిని ఇంటిపైనా, లోపల వెదజల్లి అగ్నిని నియంత్రించే యంత్రం.

❖ ఈ అంశానికి మామిళపల్లి శ్యామ్‌కుమార్ జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ప్రథమ స్థానంలో నిలిచి సౌత్ఇండియా పోటీలకు ఎంపికయ్యారు.

ప్రతిష్ఠామూర్తుల అలంకరణ

రామాలయంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం పాగోలు పంచాయతీ లంకతోట గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల నూతన విగ్రహాల ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా జరిగింది. వేద పండితులు లవకుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. విగ్రహాల దాత బొప్పిడి కిషోర్‌బాబు, భక్తులు, దాతలు వీర్ల కార్తికేయ, వీర్ల నాగమునీశ్వరరావు, దేవనబోయిన బాబ్జీ, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వీర్ల వెంకటసుబ్బయ్య దంపతులు పూజలు చేశారు. యువనేత మండలి వెంకట్రామ్ విచ్చేసి స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. నిర్వాహకులు మధు, వీరబాబు, వెంకట్రామయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పర్యవేక్షించారు. చల్లపల్లి మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, జనసేన నేతలు పాల్గొన్నారు.

అంకమ్మతల్లి సంబరాలు

పురిటిపాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని పురిటిపాడులో బొర్రా వంశస్థుల అంకమ్మతల్లి సంబరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జమ్మిచెట్టు వద్ద మహిళలు పాలపొంగళ్లను వండి నైవేద్యంగా సమర్పించారు.

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులో శ్రీగంగాభవానీ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా శుక్రవారం మహాచండీ యాగం వైభవోపేతంగా జరిగింది. ధర్మకర్త కోట యుగంధరరావు పర్యవేక్షించారు.

కె.కొత్తపాలెం గ్రామంలో నూరుశాతం సీసీ రహదారులు

కె.కొత్తపాలెం (మోపిదేవి), న్యూస్‌టుడే: కె.కొత్తపాలెం గ్రామ పంచాయతీ నూరు శాతం సీసీ రహదారుల లక్ష్యం సాధించింది. ఈ గ్రామంలో సీసీ రహదార్ల నిర్మాణానికి నిధులు మంజూరైన నేపథ్యంలో ఇప్పటికే కరకట్ట దిగువన నది వెలుపల ప్రాంతంలో పనులు జరిగాయి. గౌడపాలెంలో మిగిలిన 15వ సీసీ రహదారి నిర్మాణ పనులను సర్పంచి కొక్కిలిగడ్డ మాధవి శుక్రవారం ప్రారంభించారు. రూ. 10.65 లక్షల అంచనాతో 165 మీటర్ల పొడవున ఈ అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో నూరు శాతం సీసీ రహదారుల నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. సర్పంచ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రహదారి పనులు పరిశీలిస్తున్న నాయకులు

ఏకతాటిపై తెలుగు తమ్ముళ్లు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంగా నెలకొన్న విభేదాల్ని తెలుగు తమ్ముళ్లు పక్కన పెట్టి సమైక్యతను చాటారు. పార్టీ నేత బొబ్బా గోవర్ధన్ నేతృత్వంలో ఇరువర్గాలు కలసి పార్టీ కోసం పనిచేయాలని నిర్ణయించి చేతులు కలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయడమే తమ లక్ష్యమని నేతలు ప్రకటించారు.

మార్గం.. సుగమం

శేరిదగ్గుమిల్లి(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ఎట్టకేలకు మండలంలోని శేరిదగ్గుమిల్లి రహదారి అభివృద్ధి పనులు శుక్రవారం పూర్తయ్యాయి. రూ. 40 లక్షలతో గతేడాది పనులు చేపట్టగా నిధులు విడుదల కాక గుత్తేదారు కేవలం జీఎస్బీ పోసి వదిలేశారు. ఎట్టకేలకు నేడు నిధులు మంజూరు కావడంతో శుక్రవారం బీటీ రహదారి నిర్మాణం పూర్తి చేశారు. సర్పంచి లక్ష్మీరాణి నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

జనసేన సభ్యత్వ నమోదు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మాజేరులో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం జరిగింది. యువనేత మండలి వెంకట్రామ్ పర్యవేక్షించగా, వైకాపాకి చెందిన వార్డు సభ్యురాలి భర్త తిరుమలశెట్టి గంటేశ్వరరావు సభ్యత్వం తీసుకున్నారు. జనసేన చల్లపల్లి మండల అధ్యక్షుడు చోడగం విమల్ కృష్ణ, సొసైటీ ఛైర్మన్‌లు తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు, బొందలపాటి వీరబాబు పాల్గొన్నారు.

సహజ రంగులపై శిక్షణ

ఘంటసాల, న్యూస్‌టుడే: చిట్టూర్పులో మహిళలకు సహజ రంగులపై శుక్రవారం అవగాహన కల్పించారు. గృహవిజ్ఞాన శాస్త్రవేత్త జి.కృష్ణకుమారి మాట్లాడుతూ వస్త్రాలపై పలు రకాల ప్రింటింగ్ పద్ధతులను, రసాయన రంగులు, విక్రయ విధానాలను గూర్చి వివరించారు. సర్పంచి గూడపాటి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచి గుత్తికొండ రాజ్యలక్ష్మి, ఈవో అబ్దుల్ నయీం, మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు శిక్షణ ఇస్తున్న కృష్ణవేణి

ఆక్రమణల తొలగింపు అనుమతులకు వినతి

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలో ఆక్రమణల తొలగింపు కోసం అనుమతులు కోరుతూ శుక్రవారం కూచిపూడి వచ్చిన కలెక్టర్ బాలాజీకి పంచాయతీ కార్యదర్శి అంకబాబు, సర్పంచి వెంకటరమణ విజయలక్ష్మి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ, చట్టపరమైన చర్యలతో వాటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

కోడూరులోని ప్రధాన కూడలిలో మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆటో యూనియన్ సభ్యులు, కూటమి నాయకులు —కోడూరు, న్యూస్‌టుడే

సృజనాత్మకత వెలికితీతకు దోహదం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయని దోసపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బీవీఎన్ఎల్ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం సైన్స్ డేను పురస్కరించుకుని వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. వాటర్ అలారం అనే అంశంపై 9వ తరగతి విద్యార్థి కె.మహీధర్ ప్రదర్శన చేసి చూపించాడు. ఇంట్లో వాటర్ ట్యాంక్ నిండిన వెంటనే అలారం మోగి మోటార్ ఆగిపోతుందని చెప్పాడు.

❖ ఈకో ఫ్రెండ్లీ మౌస్ ట్రాప్ ద్వారా కెమికల్స్ అవసరం లేకుండా ఎలుకలను పట్టుకునే విధానాన్ని 9వ తరగతి విద్యార్థి పి. విజయ కాంత్ ప్రదర్శనలో చూపించాడు. ❖ ఈ-మోషన్ సెన్సార్ పరికరం ద్వారా ఇంట్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే కదలికలను తెలియజేస్తుందని 9వ తరగతి విద్యార్థి వి.సాధక్‌పాల్ చెప్పాడు. ❖ ఈ-హైడ్రోఫోనిక్స్ పరికరం ద్వారా మట్టి అవసరం లేకుండా మొక్కలను పెంచే విధానాన్ని విద్యార్థి ఎం.నవయుగ ప్రదర్శనలో తెలిపాడు. వీటిని ఉపాధ్యాయిని కె.తేజావతి పర్యవేక్షించారు.

వాటర్ ట్యాంక్ అలారం గురించి తెలియజేస్తున్న విద్యార్థులు

ఉపాధిహామీ పనులతో గ్రామాల అభివృద్ధి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్ అనూష అన్నారు. యలమర్రులోని ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో 118 పనులు చేసి రూ.84 లక్షలను ఖర్చు చేశామన్నారు. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యం

కూచిపూడి, న్యూస్‌టుడే: దివిసీమలోని పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో కూచిపూడిలోని సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశామని సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూచిభొట్ల ఆనంద్ అన్నారు. వైద్యాలయంలో శుక్రవారం కూచిపూడి రోటరీక్లబ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆనంద్‌కు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ సర్పంచి వెంకటరమణ విజయలక్ష్మి, ఆస్పత్రి ప్రతినిధులు, పెద్దలు ఆనంద్‌ను సత్కరించారు. మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ శివరామయ్య, ఎంపీడీవో సుహాసిని, రోటరీ క్లబ్ నిర్వాహకులు హనుమకుమార్, అమరబాలేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కార్యదర్శి అంకబాబు పాల్గొన్నారు.

ఆనంద్‌ను సత్కరిస్తున్న కూచిపూడి రోటరీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

అవీ ఇవీ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. దీవి నరసింహమూర్తి, ధర్మకర్త పోతరాజు భాస్కర్‌రావు పర్యవేక్షించారు.

అవనిగడ్డ: స్థానిక గీతామందిరంలో శుక్రవారం సామూహిక భగవద్గీత పారాయణం చేశారు. ధర్మకర్త వై. శ్రీహరిబాబు పర్యవేక్షించారు.

కోడూరు, న్యూస్‌టుడే: విశ్వనాధపల్లి శ్రీఅద్దంకి నాంచారమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ.174077లు వచ్చినట్లు ఇన్‌ఛార్జి ఈవో టీవీవీ. మోహనరావు తెలిపారు. పాలక మండలి అధ్యక్షులు తోట వెంకట సూర్య నరసింహారావు, సభ్యులు సోమశేఖరరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులో శివరామ కృష్ణా క్షేత్రం నిర్మాణానికి భోగిరెడ్డిపల్లికి చెందిన బొగ్గవరపు వెంకటసుబ్బారావు, మహాలక్ష్మి దంపతులు రూ.101116లు విరాళంగా అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కూచిపూడి: కృష్ణా విశ్వవిద్యాలయంలో ఇన్నోవిజన్-26 నేషనల్ సైన్స్ డే ఎక్స్‌పో పోటీలలో మొవ్వ వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు శామ్యూల్‌రాజ్, లోకేష్‌బాబు, కమ్రాన్ అబ్బాస్ పరిశోధనాత్మక పోస్టర్లను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు.

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలో శ్రీ బాలాత్రిపురసుందరీ అమ్మవార్ల కల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామివార్లను పెండ్లి కుమారుడు, కుమార్తెగా చేశారు.

ఐనపూరు (పమిడిముక్కల): పాఠశాల పూర్వ విద్యార్థి రాజేంద్ర కుమార్ పాఠశాలకు రూ. 20 వేలు విలువైన రెండు ఇనుప బీరువాలను విరాళంగా అందజేసినట్టు ఐనపూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలరావు తెలిపారు.

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం బొమ్ములూరు గ్రామ పరిధిలో బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్న ముగ్గుర్ని రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. రూ. 2500 స్వాధీనం చేసుకుని ఎస్.ఐ ఎన్.చంటిబాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు.

గురజాడ (పమిడిముక్కల): గురజాడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి పదవీ విరమణ చేసిన ఎలవర్తి శ్రీనివాసరావును శుక్రవారం సత్కరించారు. డీవైఈవో పద్మారాణి, ఎమ్మీవో శ్రీనివాస్, ఉపసర్పంచి సుకూర్‌ఖాన్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని మండల విద్యుత్తుశాఖ ఏఈ దేవదాసు తెలిపారు. పెనమకూరు, కనకవల్లి, తోట్లవల్లూరు గ్రామాల్లో అంతరాయం కలుగుతుందన్నారు.

మొవ్వ (కూచిపూడి): మొవ్వ శ్రీమండవ జానకి రామయ్య, సులోచన క్షేత్రయ్య కల్యాణ మండపంలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ జనార్దన్ సహకారంతో ఉచితంగా పలు వైద్య పరీక్షలు జరుగుతాయన్నారు.

ఉద్యోగ ప్రకటన

ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఈ క్రింది కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

➤ అకౌంటెంట్ -1 ➤ స్వీపర్స్ -2

అకౌంటెంట్‌కు అర్హతలు: 1) ఎం.బి.ఎ, బి.కామ్ అకౌంట్స్ చేసి ఉండాలి. 2) అకౌంటెంట్‌గా మినిమమ్ 2 సంవత్సరముల అనుభవం ఉండి ఫైనల్ అకౌంట్స్ స్టేట్‌మెంట్స్ చేయగలిగియుండాలి. 3) ఇంగ్లీషు లెటర్ డ్రాఫ్టింగ్ వచ్చి ఉండాలి. 4) TALLY కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండాలి. 5) జి.యస్.టి. రిటర్న్ మీద అనుభవం కలిగి ఉండాలి. 6) తెలుగు మరియు ఇంగ్లీషు టైపింగ్ వచ్చి ఉండాలి.

➤**కన్సాలిడేటెడ్ జీతము:** అకౌంటెంట్‌కు **రూ. 20,000/-** మరియు **స్వీపర్‌కు జీతము** (8 గంటల డ్యూటీ) **రూ.9,000/-** ఇవ్వబడును. ➤25 నుండి 35 సంవత్సరముల మధ్య వయస్సు వున్నవారు తమ దరఖాస్తులను **ది. 06-03-2026 సాయంత్రం గం॥ 05:00ల లోపు** ఈ క్రింది చిరునామాకు సమర్పించవలెను.

ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ ఆఫీసు, గుడివాడ - 521 301, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఎన్టీఆర్ స్టేడియం కమిటి, గుడివాడ ✆ 96422 11444

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము

ఉండ్రపూడి, పోలవరం క్రాస్ రోడ్, పామర్రు మండలం, కృష్ణా జిల్లా

సీల్డు టెండరు ప్రకటన

కృష్ణా జిల్లా, ఉండ్రపూడి, పోలవరం క్రాస్ రోడ్ నందు వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ది. 26-03-2026 నుండి ది. 28-03-2026 వరకు జరుగు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భముగా ఈ దిగువ చూపిన పట్టిక దాఖలా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	చేయవలసిన పని / సప్లయి చేయవలసిన వాటి వివరం	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాలపరిమితి
1	షామియానా మెటీరియల్ సప్లయ్ చేయుట	5,000/-	200/-	శ్రీరామ నవమి కళ్యాణోత్సవములు సందర్భముగా ది. 26-03-2026 నుండి ది. 28-03-2026 వరకు
2	దేవస్థానము నందు లైటింగ్ డెకరేషన్ చేయుట	2,000/-	200/-	
3	భోజనములు తయారు చేయుట (సుమారుగా 25,000 వేల మందికి)	2,000/-	200/-	
4	క్యాటరింగ్ సప్లయర్స్	2,000/-	200/-	
5	తాటాకు, బాదులు, వాసాలు సప్లయ్ చేయుట	2,000/-	200/-	
6	కళ్యాణ మండపము డెకరేషన్ చేయుట	2,000/-	200/-	
7	మైకు మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు చేయుట	2,000/-	200/-	
8.	కూలీలను సప్లయి చేయుట	2,000/-	200/-	

ముఖ్య షరతులు: 1) ఈ టెండరు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి జరుపబడుచున్నది. 2) టెండరు షెడ్యూలు జారీ చేయు తేది 4-3-2026 నుండి 10-3-2026 వరకు 3) టెండరు షెడ్యూలు దాఖలు చేయు తేది: 11-3-2026 మధ్యాహ్నం 3 గంటల వరకు 4) టెండరు తెరచు తేది: 11-3-2026 మధ్యాహ్నం 3.30 గంటలకు 5) ధరావతులు శ్రీ స్వామి వారి దేవస్థానము పేర డి.డి. తీసి షెడ్యూలు జతపర్చవలెను. వివరములకు ఆలయము కార్యాలయము నందు సంప్రదించగలరు.

శ్రీ స్వామి వారి సేవలో

ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

కార్యనిర్వహణాధికారి

ఉండ్రపూడి/ పోలవరం క్రాస్ రోడ్,

తేది: 26-02-2026

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం, బకాయిల చెల్లింపు, 12వ పీఆర్సీ ఛైర్మన్ నియామకం వంటి విషయాలపై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బసవలింగారావు, వి.సాంబశివరావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఘంటసాల, న్యూస్‌టుడే: వృత్తి నైపుణ్యాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని విజయవాడ చేనేత సేవా కేంద్రం ఏడీ జ్ఞానశేఖర్ అన్నారు. ఘంటసాలలో 45 రోజుల శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలన్నారు. ఏడీని సొసైటీ అధ్యక్షుడు అందె జగదీష్, మహిళలు సత్కరించారు. ఢిల్లీబాబు, చిత్రంజన్‌సాయి, నాంచారమ్మ, రామమోహనరావు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల సందడి

మంటాడ (పమిడిముక్కల), న్యూస్‌టుడే: మంటాడలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిరోజు శుక్రవారం స్వామివారిని పెండ్లి కుమారునిగా చేశారు. ఉదయం స్వామివారికి, శ్రీదేవి భూదేవిలకు ప్రత్యేక పూజలు జరిపారు. శనివారం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జాతీయ రహదారిపై ప్రమాదం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి సమీపంలో జాతీయ రహదారి 216 వద్ద శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో చల్లపల్లి వైపు నుంచి మోపిదేవి వస్తున్న ఇన్నోవా కారును, అవనిగడ్డ నుంచి చల్లపల్లి వైపు వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు వేగంగా ఢీకొనడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చిన్నకారు ఎయిర్ బెలూన్ తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. చిన్నకారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతినగా, ఆర్టీసీ అద్దె బస్సు ఎడమ వైపు ముందు భాగంలో స్వల్పంగా దెబ్బతింది. మోపిదేవి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

చోరీలతో బెంబేలు

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు పట్టణంలో ఇటీవల పలు దుకాణాల్లో జోరుగా చోరీలు జరుగుతున్నాయి. కూడలిలో ఉన్న దుకాణాల్లో వెనుక తలుపులు తెరిచి డబ్బులు పట్టుకుపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాత్రివేళల్లో పోలీసులు గస్తీని ముమ్మరం చేయడం ద్వారా చిన్న చోరీలను అరికట్ట వచ్చని దుకాణదారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారిన వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రపాల్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోతుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కపిలేశ్వరపురం ఆర్ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లాడు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు ఇటీవల కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆదరువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో.. స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్లో రెండు నెల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికి చట్టబద్ధత లేకపోతే ఎలా' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఉద్యోగుల ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. ఆలాగైతే నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించారు. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తిరిగి బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికను తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభా సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆరిమిల్లి రాధాకృష్ణ, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29న తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జలవనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, బాధ్యతలేని బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణ రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు ఇచ్చింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవులప్పుడు వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని చెన్నై-కోల్‌కతా హైవేలో విజయవాడ-గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాల్లో టోల్‌బూత్, బారియర్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమర్చుతారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనివల్ల టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకు అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. ముందుగా వీటిని తొలగిస్తారు. విజయవాడ బైపాస్ మార్గం ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లేని ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. ముందుముందు అవీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేరకు ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్లొచ్చో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్లను అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - ఆనందపురం మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశ వ్యాప్తంగా ఆరు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకోవాలని బదులు నిశ్శబ్దం వహించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.
– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

ఐఆర్ఆర్ కేసులో అభ్యంతరాల దాఖలుకు గడువు

మార్చి 11వ తేదీకి తదుపరి విచారణ

ఈనాడు - అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అభ్యంతరాలను ఫైల్ చేసేందుకు ఫిర్యాదికి కోర్టు గడువు ఇచ్చింది. వైకాపా హయాంలో సీఐడీ నమోదు చేసిన ఈ కేసు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ఫిర్యాది అయిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతని తరఫున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు. 2024లో సీఐడీ ఫైల్ చేసిన అభియోగపత్రం వివరాలు, 2026లో దాఖలు చేసిన కేసు ఉపసంహరణ పిటిషన్ కానీ తమకు ఇవ్వలేదన్నారు. పోలీసులు కోర్టులో ఫైల్ చేసిన ప్రతి ఉత్తర్వు నకలు ఫిర్యాదికి ఇవ్వాల్సి ఉన్నా.. అందజేయలేదన్నారు. తమకు గత రాత్రి మాత్రమే 450 పేజీల ఆర్‌సీఎస్ ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ, అది చదివి అభ్యంతరాలు ఫైల్ చేసేందుకు గడువు కావాలని కోర్టును శ్రావణ్ కుమార్ కోరారు. ● సీఐడీ తరఫున న్యాయవాది ఉన్నం అఖిల్ చౌదరి వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి ప్రతి పత్రాన్ని ఫిర్యాదికి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా న్యాయాధికారి భాస్కర్‌రావు జోక్యం చేసుకుంటూ. . మరోసారి పరిశీలించి, ఏ పత్రం ఇవ్వాలో అవి ఇస్తామన్నారు. ఫిర్యాది తన అభ్యంతరాలు దాఖలు చేసేందుకు విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేశారు. ● ఆధారాలు ఉన్న ఐఆర్ఆర్ కేసును మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద మూసివేయాలని చూస్తున్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని ఆధారాలు ఉన్న పెద్ద కేసును మూసివేయాలని చూడడం అన్యాయమన్నారు. అధికారంలో ఉన్నామని ఏమైనా చేయొచ్చు అని అనుకోవడం తగదన్నారు.

మ్యూల్ ఎకౌంట్స్ కేసు నిందితుడి లొంగుబాటు వాయిదా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మ్యూల్ ఎకౌంట్స్ కేసులో నిందితుడు సుబ్రమణి రాజా వెంకట్ లొంగుబాటు వాయిదా పడింది. ఈ కేసులో ఏ5గా ఉన్న వెంకట్‌ను పట్టుకునేందుకు విజయవాడ నుంచి సైబర్ క్రైం ప్రత్యేక బృందం చెన్నైలోని తిరువొత్తియార్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. నిందితుడి కుటుంబ సభ్యులకు ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడిని శుక్రవారం విజయవాడ తీసుకువస్తామని అతని తరఫున న్యాయవాది పోలీసులకు తెలిపారు. అయితే శుక్రవారం ఆయన విజయవాడ రాలేదు. సోమవారం వచ్చి లొంగిపోతాడని న్యాయవాది పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతను పట్టుబడితేనే మ్యూల్ ఎకౌంట్స్ కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు అంటున్నారు.

అంతర్ వర్సిటీ పురుషుల చెస్ పోటీలకు 'కేఆర్‌యూ' జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడులోని భారతీదాసన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల చెస్ పోటీలో తలపడే కృష్ణా విశ్వవిద్యాలయం (కేఆర్‌యూ) జట్టును.. ఎంపిక కమిటీ ఛైర్మన్, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రఘురామ్ శుక్రవారం వెల్లడించారు. పి.జ్యోతి కిరణ్, కె.వెంకట సాయి కుమార్‌రెడ్డి, వై.రాజేష్ (కేబీఎన్ కళాశాల), జి.హరిహర రుత్విక్‌రాజ్ (ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల), కోన వెంకట చరణ్ (ఆంధ్రా లయోల కళాశాల), ఎస్.మహేష్ (పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల) జట్టులో స్థానం సాధించారని పేర్కొన్నారు.

క్రీడాకారులతో రఘురామ్, వెంకటేశ్వరరావు, మన్మథరావు, తిలక్

క్రీడాకారులకు టాటా అకాడమీల్లో శిక్షణ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాప్ లీగ్-2026లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయి శిక్షణ అందించేందుకు టాటా స్టీల్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చిందని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఫుట్‌బాల్, హాకీ, ఆర్చరీ బాలబాలికల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఎంపిక చేసి జంషెడ్‌పూర్‌లోని టాటా అకాడమీల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు టాటా సంస్థ ముందుకు రావడం సంతోషంగా ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ ఎస్.భరణి పేర్కొన్నారు.



ప్రతిభావంతులతో ప్రవీణ్ ఆదిత్య తదితరులు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో వెంకటేశ్వర్లుకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వర్షాలక్ష్మాణి

శాస్త్రీయ ఆలోచనల వేదిక సైన్స్ సమగ్ర మహోత్సవ్

ఈనాడు, అమరావతి- ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆవిష్కరణశక్తి, శాస్త్రీయ ఆలోచనలకు విజ్ఞాన ప్రదర్శన వేదికగా నిలిచింది. విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కే26 ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండీ ప్రవీణ్ ఆదిత్య, సైన్స్ సిటీ సీఈఓ కేశినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. వాటిని రూపొందించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తొలుత ప్రవీణ్ ఆదిత్య జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిత్య మాట్లాడుతూ.. చిన్న నాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన విషయాలు తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. చిట్టూరి హైస్కూల్ సెక్రటరీ డి.సుజాత, ప్రిన్సిపల్ హారిక, స్టెమ్ వరల్డ్ ఎండీ సి.క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా.. ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2కే26'కు అరుదైన ఘనత లభించింది. ఫిబ్రవరి 23న.. రెండు గంటల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 'సైన్స్ సమగ్ర మహోత్సవ్' నిర్వహించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. రాష్ట్రంలోని 4,118 పాఠశాలల్లో ఏక కాలంలో 30 వేల మంది విద్యార్థులు ఈ ఘనతలో భాగస్వాములయ్యారు. విజయవాడలోని చిట్టూరి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలో నిర్వాహకులకు.. ఇండియా, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మహోత్సవ్‌లో విద్యార్థుల ప్రాజెక్టులను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిపుణుల జ్యూరీ వడపోసింది. వేల ప్రాజెక్టుల్లో నుంచి జిల్లాకొకటి చొప్పున ఎంపిక చేసింది. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల ఆవిష్కరణ శక్తిని, శాస్త్రీయ ఆలోచనలను వెలికితీసేందుకు ఈ వేదిక తోడ్పడిందని.. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండీ ప్రవీణ్ ఆదిత్య, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు వెల్లడించారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న వారిద్దరూ.. విజేతలకు బహుమతులు అందించారు. రెండు అరుదైన రికార్డులు సాధించడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. విజేతలకు ప్రతిభా పురస్కారాలు, ధ్రువీకరణ పత్రాలు, సమ్మర్ ఇన్నోవేషన్ క్యాంప్‌లో ప్రవేశం.. లాంటి అవకాశాలు కల్పించారు.

విజ్ఞాన ప్రదర్శనకు హాజరైన విద్యార్థులు

మద్యం కేసు నిందితులకు 13 వరకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. వీరి రిమాండ్ గడువు శుక్రవారం ముగియనుండడంతో సిట్ అధికారులు నిందితులను న్యాయస్థానంలో హాజరుపర్చారు. వీరికి రిమాండ్ పొడిగించాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది మెమో సమర్పించారు. దర్యాప్తు పురోగతి గురించి న్యాయాధికారి భాస్కర్‌రావు.. ఐవో శ్రీహరిని అడిగారు. రెండు ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశామని.. కొందరు సాక్షులను విచారించామని చెప్పారు. మార్చి 13 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు. పార్లమెంటు సమావేశాల కోసం కోర్టు నుంచి అనుమతి తీసుకోవడంతో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రాలేదు. కృష్ణమోహన్‌రెడ్డి రాలేదు.. అతని తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ పొడిగింపు తర్వాత నిందితులను విజయవాడ, గుంటూరు కారాగారాలకు తరలించారు. ● బెయిల్ మంజూరు చేసే సమయంలో ఉత్తర్వుల్లో పేర్కొన్న విధంగా పాస్‌పోర్టు అప్పగించారా? అని నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని న్యాయాధికారి ప్రశ్నించారు. తన పాస్‌పోర్టు గడువు తీరిందన్నారు. అయినా కోర్టుకు అప్పగించాల్సిందేనని న్యాయాధికారి అన్నారు. వెంటనే అంజేస్తానని నిందితుడు చెప్పాడు. కారు ప్రమాదంలో తన కాలికి గాయమైందని, ఇబ్బందిగా ఉందని.. ప్రత్యేక వసతులు కావాలని నిందితుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి న్యాయాధికారికి విన్నవించారు. చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లాల్సి ఉందన్నారు. దీనిపై పిటిషన్ వేసుకోవాలని, వైద్య రికార్డులు సమర్పించాలని సూచించారు.

ప్రోత్సహిస్తే పర్యాటక శోభే

నందిగామ గ్రామీణం, కంచికచర్ల, జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

మునేరు, కృష్ణానదీతీరంలో కొలువైన పురాతన పుణ్యక్షేత్రాలు, బౌద్ధక్షేత్రాలతో పర్యాటక ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ క్షేత్రాల్లో వసతులు కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయంతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో అవకాశం..

జగ్గయ్యపేట మండలం ముక్త్యాల వద్ద కృష్ణానది ఉత్తరవాహినిగా ప్రవహిస్తోంది. ఇక్కడ నదీగర్భంలో శివాలయం వర్షాకాలం మూడు మాసాలపాటు నీటిలో ఉంటుంది. ఒడ్డున భవానీముక్తేశ్వరస్వామి క్షేత్రం ఉంది. ఇక్కడ కృష్ణానదిలో బోటు షికారు ఏర్పాటు చేస్తే పర్యాటకులు పెరుగుతారు.

★ కృష్ణానది ఒడ్డునే వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఉంది. ఇక్కడ బోటు షికారుకు అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా వసతి, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలి. ★ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సమీపంలోని తిరుమలగిరి కొండపై వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ఇక్కడ వల్మీకంలో(పుట్ట) స్వామివారు వెలిశారు. ఇక్కడ వసతులు సమకూరితే ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల భక్తులు వస్తారు. ★ మునేటితీరాన పెనుగంచిప్రోలు లక్ష్మీతిరుపతమ్మ దేవాలయం, చందర్లపాడు మండలం గుడిమెట్లవద్ద కృష్ణాతీరంలో కొండపై పురాతన ద్వారక వేంకటేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయాలు ఉన్నాయి. వీటిని అనుసంధానిస్తూ టెంపుల్ టూరిజం ఏర్పాటు చేయాలి. ★ ఈ విషయమై పర్యాటక శాఖ అధికారిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా జగ్గయ్యపేట, ముక్త్యాల వద్ద కృష్ణానదిలో బోటు షికారుకు కృషి చేయగా నదిలో లోతులేక తిప్పడానికి వీలు పడలేదని తెలిపారు. ముక్త్యాల వద్ద గతంలో పర్యాటకశాఖ రెస్టారెంట్ నిర్మించినా ప్రారంభానికి నోచలేదు. పీపీపీ విధానంలో దీని నిర్వహణ అప్పగించాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు.

కృష్ణానది తీరాన వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

★ కంచికచర్ల మండలం

గొట్టుముక్కల సమీపంలోని అటవీ ప్రాంతంలో కొండపై స్వయంభూగా వెలిసిన మద్దులమ్మ తల్లి ఆలయం అటు ఆధ్యాత్మిక క్షేత్రంగా, ఇటు పర్యాటక ప్రాంతంగానూ పేరొందింది. అటవీ ప్రాంతంలో కొండల నడుమ వెలిసిన ఈ క్షేత్రం వర్షాకాలంలో పర్యాటకులకు ఆహ్లాదంగా ఉంటుంది. కొండల పైనుంచి జాలువారే జలపాతాల్లో యువత కేరింతలు కొడుతుంటారు. జాతీయ రహదారికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి రవాణా సౌకర్యాలు కల్పించాలి.

పురాతన బౌద్ధక్షేత్రాలు.. జగ్గయ్యపేటలోని దనంబోడు, నందిగామ మండలం రామిరెడ్డిపల్లికొండపై (గుమ్మడిదుర్రు), వీరులపాడు మండలం అల్లూరులో బౌద్ధక్షేత్రాలు ఉన్నాయి. ఈ మూడు బౌద్ధక్షేత్రాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసి రవాణా సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థులు సందర్శించడానికి వీలుంది. విజ్ఞాన, విహార కేంద్రాలుగా మారతాయి.

దుర్గమ్మ ఆశీస్సులతో ఉభయ రాష్ట్రాల అభివృద్ధి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాలు దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు ప్రసాదాలు అందజేశారు.

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారి

పసిడితో మెరిసిన మణిరత్నం

విజయవాడ క్రీడలు: హరియాణా రాష్ట్రం సోనీపట్‌లో ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగిన జూనియర్ ఏషియా కప్ స్టేజ్-2 ఆర్చరీ పోటీల్లో రాష్ట్రానికి చెందిన తిరుమూరు గణేష్ మణిరత్నం పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం 14 పాయింట్లు స్కోర్ చేసి ప్రథమ స్థానంలో నిలిచారని రాష్ట్ర విలువిద్య సంఘం ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బెవర వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ఇరాక్‌లో జరిగే వరల్డ్ ర్యాంకింగ్ టోర్నీలో తలపడేందుకు ఆయన అర్హత సాధించారని తెలిపారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

మంగళాద్రివాసా.. మహిమాన్విత రూపా..

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఆరో రోజైన శుక్రవారం స్వామివారిని చిన్న శేషవాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల ముఖ మండపం వద్ద కైంకర్యపరులు దేవకీ భగవన్నారాయణ, పద్మజ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సింహవాహనంపై విహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – మంగళగిరి, న్యూస్‌టుడే

నెమలి వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె..

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ రోజు ఉదయం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చూడతారు. ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

సృజనకు సై.. నవ్యతకు జై!

ఆలోచనల్లో జనహితం.. ఆవిష్కరణల్లో నవ్యపథం. మేలుకోరేలా.. మేలుకొల్పేలా.. అక్షరాలయం నుంచే మేధో అడుగులు. సృజనకు జీవం పోస్తూ.. ఆధునికతకు సాంకేతికత జోడిస్తూ... వైజ్ఞానిక పథంలో దూసుకెళ్తున్న కృషిపథం. **నేడు జాతీయ సైన్స్ దినోత్సవం** పురస్కరించుకొని.. అద్భుతాలు ఆవిష్కరిస్తున్న యువ, బాల తరంగాల విజ్ఞాన వికాసంపై ప్రత్యేక కథనం.

గ్రీన్ టెక్నాలజీతో భళా..

రావి, మర్రి, మారేడు, మామిడి, ఉసిరి, వేప, వెలగ, చింత వృక్షాల పెంపుతో.. ప్రాణవాయువును పెంచి కాలుష్య రహిత సమాజానికి బాటలు వేయవచ్చు. సౌర, పవన శక్తి వినియోగంతోనూ మరింత మేలు చేయవచ్చని ఆచరణాత్మక ప్రాజెక్టును తీర్చిదిద్దాం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఈ ప్రాజెక్టు ఎంపికైంది. అబ్దుల్ కలామ్ యంగ్ సైంటిస్ట్ అవార్డు కూడా అందుకున్నాం.

విద్యార్థినులు - బి.విజయదుర్గ, ఐ.రుక్మిణి - గైడ్ జె.నాంచారమ్మ, (మైలవరం గిరిజన సంక్షేమ బాలికల గురుకులం)

తాగునీటి నాణ్యత కనిపెట్టొచ్చు...



అతి తక్కువ ఖర్చుతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి తాగునీటి నాణ్యతను కనుగొనే అంశమిది. ఐవోటీని ఏఐతో అనుసంధానం చేశారు. ఇందులో రెండు ఈఎస్‌పీ 32 కంట్రోలర్ వినియోగించగా మొదటిది నీటి పీహెచ్, టీడీఎస్, టర్బిడిటీ, ఉష్ణోగ్రతలను కనుగొంటుంది. రెండో కంట్రోలర్‌కు ఆ విలువలను పంపిస్తారు. తర్వాత ఏఐ ద్వారా నీటి క్వాలిటీ ఇండెక్స్‌ను ర్యాండమ్ ఫారెస్టు రిగ్రషన్ అల్గారిథమ్ ద్వారా అంచనా వేసేలా రూపొందించారు. తద్వారా తక్కువ ఖర్చు, తక్కువ విద్యుత్తు వినియోగంతో నీటి నాణ్యత తెలియజేయవచ్చు.

- బేబీ మానస బృందం (పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ఐటీ విభాగం)

క్యాన్సర్ ముప్పు.. ముందే తొలగు

ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి మరణాలు తగ్గించేలా రోబోటిక్స్, ఆటోమేషన్‌తో క్యాన్సన్ నిర్ధారణ పరికరాన్ని రూపొందించా. ఆరోగ్య పరిస్థితి క్షీణించే వరకు చాలా మంది క్యాన్సర్ ఉందని గుర్తించలేక మృతి చెందుతున్నారు. బయోసెన్సార్లు, ఇమేజింగ్, ఆటోమేటెడ్ సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్త పరికరం రూపొందించా. దీంతో క్యాన్సర్‌ను ముందే గుర్తించి ప్రాణాలు కాపాడుకోవచ్చు. చాలా తక్కువ ఖర్చుతోనే లభిస్తున్న దీన్ని ఉపయోగించి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను గ్రామీణ ప్రాంతాల్లోనూ చేయొచ్చు. **- పి.లక్ష్మీఈశ్వరి, బీఎస్సీ బయోకెమిస్ట్రీ విద్యార్థిని, సిద్ధార్థ మహిళా కళాశాల**

నీటి పొదుపు.. మేటి మలుపు

వాననీటిని ఒడిసిపట్టి నీటిపొదుపు.. భూగర్భ జలాల పెంపునకు ఇదో మంచి ప్రయత్నం. ఇళ్లపై నుంచి వృథాగాపోయే నీటిని ఓ పైపు ద్వారా ట్యాంకులోకి వెళ్లేలా చేసి నిల్వ చేయాలి. ఆ నీటిని బిందుసేద్య విధానంలో ఇంట్లో ఉన్న తోటలకు వినియోగిస్తే నీటి సమస్య ఉండదు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు ఎరువు, గోశాల నుంచి వచ్చే గోమయంతో పంచగవ్య కషాయాలను సాగు, పెరటితోటలకు వినియోగించాలి. సహజ సిద్ధ వ్యవసాయం, వనరులను సద్వినియోగంతో అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చు. **- ఎన్. నవకిషంత్, ఎం.ప్రణీత్, మైనార్టీ గురుకుల పాఠశాల, బందరు**

సైన్స్ సమగ్ర మహోత్సవ్‌లో భళా

ఆటోమెటిక్ విద్యుత్తు ఆన్/ఆఫ్..

సెన్సార్‌తో విద్యుత్తును ఆటోమెటిక్‌గా నియంత్రించే చక్కటి నమూనా తీర్చిదిద్దాం. మానవ స్పర్శ ద్వారా ఇంటిలో విద్యుత్తు దీపాలు వెలిగి, బయటకు వెళ్లగానే ఆరిపోతున్నాయి. విద్యుత్తు పొదుపునకు చక్కటి మార్గమిది.

- సి.హెచ్.సంతోష్, కె.కార్తిక్, ఎస్.విజయ్ (ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల, మారేడుమిల్లి, పోలవరం జిల్లా)

చిన్నారులను రక్షించేలా..

బోరు బావిలో పడిన చిన్నారులను యంత్రాలతో రక్షించే నమూనాను ఆవిష్కరించాం. బోరు బావిలోని చిన్నారితో మాట్లాడడం, ఆక్సీజన్ అందించడం, తెరపై బొమ్మ కనిపించేలా చేయడం, సులువుగా వెలికితీయడానికి ఉపకరిస్తుంది. **(కల్లిమఠం మున్సిపల్ స్కూల్, రాయదుర్గం, అనంతపురం జిల్లా)**

– న్యూస్‌టుడే,ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ సిటీ, మైలవరం, మచిలీపట్నం (గొడుగుపేట), కానూరు

కట్టూబొట్టు.. అందాల కనికట్టు

అలరించిన 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్' ఫ్యాషన్ షో

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం టెక్నో కల్చరల్ ఫెస్ట్‌లో యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం 'సాగా ఆఫ్ ది డివైన్ థీమ్'తో జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. సుమారు 50 మంది విద్యార్థులు పురాణాలు, ఇతిహాసాల్లోని పాత్రలకు సంబంధించిన వస్త్రధారణలో మెరిశారు. ఆద్యంతం భారతీయ ప్రాచీన సంస్కృతి ప్రతిబింబించింది. ఇందులో ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన విద్యాసాగర్ బృందం ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుంచి వచ్చిన డా.ఫాతిమా బిల్ గ్రామీ, ఎస్ఆర్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, గురుప్రీత్ సింగ్, ప్రొ.సోనీవాద్వాలు ఫ్యాషన్ షోకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.18

సహరి: (ఆదివారం) ఉదయం: 5.08

సీజేఐ పర్యటనకు విస్తృత బందోబస్తు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మార్చి ఒకటో తేదీన విజయవాడ పర్యటనకు వస్తున్న సందర్భంగా అధికారులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా తదితరులు శుక్రవారం పరిశీలించారు. లోక్‌భవన్, హోటల్ నోవోటెల్, పటమట డొంక రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుని విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు సూచనలు చేశారు. డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, ఎస్.వి.డి.ప్రసాద్, ఏడీసీపీలు ఎం.బి.ఎం.మురళీకృష్ణ, కోటేశ్వరరావు, సెంట్రల్ ఏసీపీ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీపీ రాజశేఖరబాబు, జేసీ ఇలక్కియా, డీసీపీ కృష్ణకాంత్ పటేల్

త్వరపడితే మీరు.. తల్లడిల్లనీరు!

ఎ.కొండూరు ప్రాజెక్టుకు తుది దశలో కష్టాలు

ఈనాడు, అమరావతి

'కిడ్నీ బాధితులకు స్వచ్ఛజలాలు అందించేందుకు రూ.50 కోట్లతో నిర్మిస్తున్న కృష్ణా జలాల ప్రాజెక్టుకు.. తుది దశలో గండాలు తప్పడం లేదు. నిరుడు ఆగస్టుకే ప్రాజెక్టును పూర్తిచేసి ఆరంభించాలనేది లక్ష్యం. అపై.. ఈ ఏడాది జనవరికి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రారంభిస్తామన్నారు. అయితే.. ఫిబ్రవరి దాటిపోతున్నా ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియకుంది. పంప్‌హౌస్, ట్యాంకులు, పైప్‌లైన్ పనులు ఎప్పుడో పూర్తిచేసి..ఇంటింటికీ నల్లాలనూ వేశారు. ట్రయల్‌రన్ దిగ్విజయంగా పూర్తయితే.. 21 పంచాయతీల్లో 38 తండాలకు కృష్ణా జలాలు అందుతాయి. కానీ.. నెలలుగా ఆలస్యం జరుగుతోంది.'

ఎ.కొండూరు పరిధి గిరిజన తండాల్లో.. పదేళ్లలో 300 మందికి పైగా కిడ్నీ వ్యాధులతో చనిపోయారు. వైకాపా హయాంలో ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టేశారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలైనా పెట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అత్యంత వేగంగా పనులు చేపట్టారు. ప్రధాన ట్యాంకు, పంప్‌హౌస్, పైప్‌లైన్, తండాల్లో సంపులు, ట్యాంకులు, నల్లాలన్నీ వేశారు. ట్రయల్‌రన్‌లో సమస్యలు గుర్తించి.. పరిష్కరించాక.. జనవరిలో ఆరంభిస్తామన్నారు. రోజుకు 32 లక్షల లీటర్ల స్వచ్ఛ జలాలు 50 వేల మందికి అందిస్తామని తెలిపారు. కానీ.. చివరిలో చతికిల పడి.. ప్రాజెక్టు లక్ష్యం నీరు గారిపోతోంది.

కుదప కృష్ణా జలాల సంపు వద్ద ఎప్పుడో సిద్ధమైన ప్రధాన ట్యాంకు, పైపులైన్

క్షేత్రంలో సమస్యలు అనేకం..

✪ ప్రాజెక్టు పనులు పూర్తిచేసినా.. నీటి పంపిణీకి సమస్యలు తప్పడంలేదు. ప్రాజెక్టు పురోగతి పర్యవేక్షణకు తగిన సిబ్బంది లేరు. ✪ కొత్తగా కట్టిన ట్యాంకులు.. పాత వాటిని చాలాచోట్ల ప్రాజెక్టుకు అనుసంధానించారు. ✪ గతంలో చేతి పంపులకు మోటార్లను పెట్టి.. భూగర్భ జలాలను పాత ట్యాంకులకు ఎక్కించేవారు. ఇప్పటికీ ఆ కనెక్షన్లను కొన్నిచోట్ల తప్పించలేదు. ✪ ట్యాంకు ఖాళీ అయితే.. మళ్లీ భూగర్భ జలాలను ఎక్కించేస్తున్నారు. ఈ భూగర్భ జలాలే కలుషితం అయ్యాయని ఏళ్లుగా గగ్గోలు పెడుతున్నారు. ✪ ఈ నీళ్లు సగం ట్యాంకులో ఉండగా.. కృష్ణా జలాలు వదులుతుంటే.. రెండూ కలిసిపోతున్నాయి. ✪ కొన్ని ప్రాంతాల్లో వాల్వ్‌లు సరిగా బిగించలేదు. దీంతో సంపుల్లో నీటిని ఎగువ ప్రాంతాలకు పంపింగ్ చేయడం కష్టమవుతోంది. ఆ ప్రెజర్‌కు పైప్‌లైన్లు ఊడిపోతున్నాయి. ✪ నల్లా కనెక్షన్లు గ్రామాలకు ఇచ్చినా.. అవీ సరిగాలేవు. నీళ్లు రావడం లేదనీ.. క్లోరినేషన్ సరిగా చేయడంలేదని తండావాసులు వాపోతున్నారు. చేసేదిలేక చాలా తండాల్లో క్యాన్ల నీటినే కొని తెచ్చుకుంటున్నారు.

కేంద్రీయ విద్యాలయానికి ముందడుగు

ఐదు ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు, అమరావతి - నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ముందడుగు పడింది. రూ.3.75 కోట్ల విలువైన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. 2023 సెప్టెంబరులో జరిగిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ సమావేశంలో నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తొలిసారి కేంద్రం పచ్చజెండా ఊపింది. తర్వాత ఆ ప్రతిపాదనను పక్కన పెట్టేయడంతో.. ఎంపీ కేశినేని శివనాథ్ 2024 ఆగస్టు నుంచి పలుమార్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి నందిగామలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రాలను అందించారు. కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులనూ సంప్రదించారు. ఎట్టకేలకు 2025 అక్టోబరులో నందిగామకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేస్తూ కేంద్రం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది.

ప్రస్తుతం రూ.40 లక్షలతో రహదారి నిర్మాణం: నందిగామలోని రాఘవపురంలో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఆ స్థలానికి సరైన మార్గం లేకపోతే.. రూ.40 లక్షల సీఎస్సార్ నిధులతో రహదారి ఏర్పాటు చేయిస్తున్నారు. దీంతో అడ్డంకులన్నీ తొలగిపోయాయి. ప్రభుత్వం తాజాగా జీవో నంబరు 145 జారీ చేస్తూ.. ఆ ఐదు ఎకరాలను అధికారికంగా కేటాయించింది. ఈసందర్భంగా కేంద్ర

గతంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విన్నవిస్తున్న ఎంపీ కేశినేని చిన్ని

రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంపీ, ఎమ్మెల్యే సౌమ్య ధన్యవాదాలు తెలిపారు.

మంచి అవకాశం.. నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ద్వారా.. స్థానికంగా విద్యారంగానికి ఇదో మంచి అవకాశమని సౌమ్య తెలిపారు. ఆమె శుక్రవారం మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యాలయాన్ని మంజూరు చేయించారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటనలతో కాలం వెళ్లదీశారని.. తాము వచ్చాక. . కార్యరూపంలోకి తెచ్చామన్నారు.

డ్రగ్స్ కేసులో గ్రీష్మ కోసం వేట

మొబైల్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి..

ఈనాడు - అమరావతి: ఎండీఎంఏ కేసులో తాజాగా రాజేష్ అరెస్టుతో కదలిక వచ్చింది. దీంతో తప్పించుకుని తిరుగుతున్న మరో కీలక నిందితురాలైన ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ కోసం మళ్లీ వేట ప్రారంభించారు. ఇప్పటికే ఆమె కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఆమె విజయవాడ కోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైంది. ఇదే కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న మహేష్ విచారణలో గ్రీష్మ పాత్ర గురించి వెలుగులోకి వచ్చింది. ఇద్దరూ బెంగళూరులో ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఆ కళాశాలలో పలువురికి గ్రీష్మ డ్రగ్స్ సరఫరా చేసేదని తేలింది. ఈమె నుంచి మహేష్ కొనేవాడు. మహేష్ అరెస్టు తర్వాత నుంచి అజ్ఞాతంలోకి వెళ్లింది. ఈమెను ప్రశ్నిస్తేనే మత్తు మందు సరఫరా మూలాలు వెలుగులోకి వచ్చే వీలుంది. గతంలో ఆమె కోసం ప్రత్యేక బృందం గాలించినా ఫలితం లేకపోయింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన జగదీష్‌కుమార్, అఖిలేష్ విజయవాడ నుంచి తరచూ బెంగళూరు వెళ్లి మహేష్ నుంచి ఎండీఎంఏ కొని తెచ్చేవారని దర్యాప్తులో తేలింది. ఈమె ఫోన్‌ను పోలీసులు ట్రాక్ చేయగా.. గుడివాడ, హైదరాబాద్, బెంగళూరు చూపించింది. తర్వాత ఫోన్ స్విచాఫ్ చేసింది. ఆమె స్నేహితుల ఫోన్లపై నిఘా ఉంచారు. వారి వేరే నంబర్లతో టచ్‌లో ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

సంకేతం.. సరిలేక సంకటం!

ఏలూరు రోడ్డులో చుట్టుగుంట కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ కొన్ని పనిచేయక వాహనచోదకులు తికమక పడుతున్నారు. మాచవరం నుంచి సీతారాంపురం వచ్చీ వెళ్లే దిశగా... ఏ సిగ్నల్ కూడా వెలగకపోవడంతో చోదకులకు ఆగాలో.. వెళ్లాలో తెలియకుంది. ముందుకు వెళితే సీసీ కెమెరాల్లో ఫొటోలు తీసి చలానాలు వేస్తారేమోననే భయంతో చాలాసేపు ఆగిపోతున్నారు. మిగిలిన వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ఆగాక కాస్త సమయం తీసుకుని అనుమానంతో ముందుకెళ్తున్నారు. - **ఈనాడు, అమరావతి**

సదా మా జ్ఞాపకాలలో సజీవంగా...

ప్రథమ వర్ధంతి

కీ॥శే॥ ఆచంట శివరాంప్రసాద్ (గణి) గారు

20.09.1950 - 11.03.2025

అపారమైన ప్రేమ.. అంతులేని ఆప్యాయత.. అందరి యెడల ఆదరణ..
అన్ని కలగలసిన అరుదైన వ్యక్తిత్వం మీది...
మా అందరి జీవితాలపై చిరకాలం నిలిచిపోయే చిరునవ్వు సంతకం మీది..
మీరు లేరన్నది ఒక చేదు నిజం.. మీతో గడిపిన ప్రతి క్షణం ఒక తీపి జ్ఞాపకం.. ఏడాది గడిచినా..
ఆ స్మృతులను స్మరించుకుంటూ మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని
భగవంతుడిని మనసారా ప్రార్థిస్తూ.. అంజలి ఘటిస్తున్నాము..

భార్య: ఆచంట కామేశ్వరి

కుమారుడు - కోడలు: ఆచంట శ్రీకాంత్ - బిందు భార్గవి
మనుమలు: శ్రీహన్, శ్రీనిత్

కుమార్తె - అల్లుడు: మిక్కిలినేని రాజ్యలక్ష్మి - భానుప్రసాద్
మనుమడు: సంహిత్

పెద్దన్నయ్య: ఆచంట చంద్రశేఖరరావు (లేటు) - బాలామణి (రాణి)
ఆచంట రామబ్రహ్మం (రాము) - ఉమ
ఆచంట గోపిచంద్ - పావని
దేవినేని దుర్గాభవాని - శ్రీనివాస్

చిన్నఅన్నయ్య: ఆచంట వెంకటసుబ్బారావు (లేటు) - లక్ష్మి
ఆచంట శ్రీనివాస్ - మాధవీలత
నందమూరి నాగమణి - చంద్రశేఖర్

మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

ఏ ప్రాణం పోకూడదని..

కంచె ధ్వని చేసేలా, కాంతి పంట అంతా పడేలా ఏర్పాటు చేశారిలా...

రైతులు ఎండనక వాననక ఎంతో కష్ట పడి పండించిన పంట జంతువుల బారిన పడి నష్టపోతుం టారు. దీనికి పరిష్కా రంగా పొలం చుట్టూ అనధికారికంగా విద్యుత్తు కంచెలు ఏర్పాటు చేయడం వల్ల మూగజీవాలతో పాటు, రైతులు, మను షులు కూడా ప్రాణాలు కోల్పోతు న్నారు. దీనికి పరిష్కారంగా చిత్తూరు జిల్లా నింద్ర చవరంబాకం జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాల విద్యార్థులు డి.మనోజ్, టి.అభినయ్ తమ చిట్టిబుర్రలకు పదును పెట్టి ఓ ఉపాయం కనుక్కు న్నారు. పంటకు రక్షణగా తీగలతో ఏర్పాటు చేసిన కంచెకు ఖాళీ ప్లాస్టిక్ సీసాలలో రాళ్లు వేసి, మువ్వలు, గిలకలు వంటివి కట్టాలి. గాలికి లేదా ఏదైనా జంతువు ఈ కంచెను తాకగానే అవి కదిలి ధ్వని వచ్చేలా ఏర్పాటు చేయడంతో జంతు వులు పంట జోలికి రాకుండా దూరంగా వెళ్లి పోతాయి. మరోవైపు ఒక చెట్టు లేదా కర్రకు అద్దాలు వేలాడదీసి వాటిపై టార్చిలైటు నుంచి వచ్చే కాంతి పడేలా ఏర్పాటు చేశారు. అద్దాలు గాలికి తిరుగుతూ, ఊగుతూ టార్చి లైటు నుంచి వచ్చే కాంతి అటూఇటూ పరా వర్తనం చెందడం కారణంగా పొలం అంతా కాంతి కదులుతూ ఉండడంతో ఎవరో లైట్ వేస్తున్నారు.. వస్తున్నారని జంతువులు భ్రమించి పంట దరిచేరవని చెప్పారీ చిన్నా రులు. ఆంధ్రప్రదేశ్ సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కె26 పేరున రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి ఎంపిక చేసిన అత్యుత్తమ 30 ఆవిష్కరణలను విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో శుక్రవారం ప్రదర్శించారు. ఇందులో భాగంగా మనిషిదైనా, మూగజీవానిదైనా ఏ ప్రాణమూ పోకూడదని విద్యార్థులు ఉంచిన ప్రదర్శన ఆకట్టుకుంది.

- ఈనాడు, అమరావతి

తాజాదనం తగ్గదు..

స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్ పనితీరు వివరిస్తున్న విద్యార్థులు

సాధారణంగా కూరగాయలు, పండ్లు తాజాదనం కోసం రిఫ్రిజిరే టర్లను ఉపయోగిస్తాం. ఇవి విద్యుత్తు ఉంటేనే పనిచేస్తాయి. పైగా ఖర్చుతో కూడుకున్నవి. ఫ్రిజ్ నుంచి వచ్చే క్లోరోఫ్లోరో కార్బన్ కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణ సమతు ల్యత దెబ్బతింటుంది. పైగా ఫ్రిజ్‌లో ఉంచిన వాటిలో పోషక విలువలు సైతం తగ్గుతాయని, దీనికి ప్రత్యామ్నాయంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట ఎస్ఎస్‌వీవీ ప్రభుత్వ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవ్, విఘ్నేష్, మణికంఠ బయాలజీ ఉపాధ్యాయురాలు మేక రామ లక్ష్మి ఆధ్వర్యంలో 'స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్ అనే నూతన పరికరాన్ని తయారు చేశారు. 'జింక్ నానోకోటింగ్ వేసిన అల్యూమినియం డబ్బాలో పండ్లు, కూరగాయలు ఉంచుతాం. వాటిపై ఒక పాత్రలో యాక్టివ్ కార్బన్, జియోలైట్ యాక్టివ్ కార్బన్ క్రిస్టల్స్ నింపిన బ్యాగు ఉంచుతాం. ఇవి తేమను పీల్చడం, పండ్లు, కూర గాయలు పండేటపుడు వచ్చే ఇథిలీన్ వాయువులను పీల్చుకుం టాయి. ఈ కారణంగా త్వరగా అవి పాడవ్వవు. బయట వాతా వరణం కన్నా 5 నుంచి 7 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ కారణంగా నాలుగు నుంచి వారం రోజుల వరకూ వస్తువులు పాడవ్వవని' తెలిపారు. వాడకాన్ని బట్టి మూడు నుంచి 6 నెల లకు ఈ జియోలైట్ క్రిస్టల్స్ పనిచేస్తాయి. నానోకోటింగ్ కార ణంగా సూక్ష్మజీవులు లోపలకు వెళ్లవు. మనకు కావాల్సినంత స్థాయిలో దీనిని తయారు చేసుకోవచ్చని, దీనికి రూ.800 ఖర్చు అయిందని చెప్పారు. ఇంకా ఈ స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్‌లో ఆహారం పాడైతే తెలిసేలా ఎరుపురంగు లైటుతో పాటు బజర్ మోగేలా, బాగుంటే ఆకుపచ్చరంగు లైటు, డిస్‌ప్లే సైతం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో సైన్స్‌సమగ్ర మహోత్సవ్-2కె26 పేరున రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసిన ఉత్తమ ప్రదర్శనలలో భాగంగా విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో శుక్రవారం ఈ ప్రదర్శన ఆకట్టుకుంది.

- ఈనాడు, అమరావతి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, నేడు, రేపు అన్ని కులాల (బిజినెస్) వ్యాపార వర్గాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (28 ఫిబ్రవరి & 1 మార్చి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 20500 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సీఎం చంద్రబాబు వల్లే సామాజిక మండలికి జీవం

ఛైర్మన్ బాలకోటయ్యను సన్మానిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక మండలికి ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి జీవం పోశారని మండలి ఛైర్మన్ పోతం బాలకోటయ్య తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక మండలి బోర్డు నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్, ఎన్టీఆర్ జిల్లా సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ఆప్కాబ్ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఉత్తర అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి కోమటి జయరాం, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ సంయుక్తంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సామాజిక మండలిని మూసేసిందని, దీని అవసరాన్ని గుర్తించి చంద్రబాబు జీవో 284 ద్వారా నూతన విధివిధానాలతో తిరిగి అమల్లోకి తీసుకు వచ్చారన్నారు. సాంఘిక సంక్షేమ డైరెక్టర్ లావణ్య వేణి, ఛైర్మన్ బాలకోటయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీ కేశినేని శివనాథ్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్, తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్ డి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

కలల వారధి నిలిచింది!

కీలక సమయంలో ముందుకు సాగని పనులు

మాదిపాడు వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన

జగ్గయ్యపేట గ్రామీణం, వత్సవాయి, అచ్చంపేట, న్యూస్‌టుడే

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం మాదిపాడు-ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం మధ్య కృష్ణా నదిపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులు గత మూడు నెలలుగా ముందుకు సాగడం లేదు. కొన్ని పిల్లర్ల మార్పులకు ఆమోదం, గుత్తేదారు బిల్లుల కోసం ఎదురుచూస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సరైన సమయంలో పనులు సాగకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

✪ నాబార్డు నిధులు రూ.60.54 కోట్ల అంచనాతో 13 పిల్లర్లతో 460 మీటర్ల పొడవున వారధి నిర్మాణం చేపట్టారు. విజయవాడకు చెందిన వల్లభనేని కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ టెండరు దక్కించుకుంది. కూటమి ప్రభుత్వం చొరవతో 2024 డిసెంబరులో పనులు ప్రారంభించింది.

✪ ఇప్పటి వరకు మాదిపాడు వద్ద రెండు పిల్లర్లు నిర్మించారు. వాటికి అవసరమైన గడ్డర్లు, బీములు తయారుచేసే యార్డులో ఉంచారు. సుమారు రూ.5కోట్ల విలువైన పది శాతం పని పూర్తయ్యింది. ఈ సీజన్‌లో 5 పిల్లర్ల వరకు నిర్మించాలని లక్ష్యం నిర్ణయించారు.

ప్రస్తుతం పడవలోనే ప్రయాణాలు

మూడు జిల్లాలకు ప్రయోజనం

✪ వంతెన నిర్మాణంతో పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాలు, తెలంగాణలోని సూర్యాపేట జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ జిల్లాల మధ్య ప్రయాణ దూరం 60 కి.మీ వరకు తగ్గుతుంది. మాదిపాడు ఆవలి ఒడ్డున ఉన్న సిమెంట్ ఉత్పత్తులు రవాణా సులభతరం అవుతుంది. పుణ్యక్షేత్రాలు మాదిపాడు సత్రమ్మ దేవాలయం, పులిచింతల ప్రాజెక్టు, అమరావతి, వేదాద్రి, ముక్త్యాల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, కోటిలింగాల క్షేత్రం సందర్శనకు దూరం తగ్గుతుంది. పడవ ప్రయాణాలు వల్ల ప్రమాదాలు తగ్గుతాయి. రవాణా, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుంది.

పది రోజుల్లో పనులు ప్రారంభిస్తాం

కొన్ని డిజైన్ల మార్పులతో ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారుల వద్దకు ప్రతిపాదనలు వెళ్లాయని వాటి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని రూ.5 కోట్ల పనులకు రూ.3 కోట్లు బిల్లు మంజూరైందని గుత్తేదారు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పది రోజుల్లో నిర్మాణాలను తిరిగి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, సీపీ రాజశేఖరబాబు, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి, డీసీపీ సరిత తదితరులు

డ్రగ్స్‌తో భవిత చిత్తు చేసుకోవద్దు

కంచికచర్ల, న్యూస్‌టుడే: యువత భవితను చిత్తు చేస్తున్న డ్రగ్స్‌ను అంతమొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాయజ్ఞం చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. డ్రగ్స్ దండయాత్ర కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు చేస్తున్న సైకిల్ ర్యాలీ కంచికచర్ల చేరుకున్న సందర్భంగా స్థానిక మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువశక్తి దేశ నిర్మాణానికి ఉపయోగపడాలన్నారు. యువత చేతిలో ఉండాల్సింది పుస్తకాలు అని అన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ వద్దు..(డ్రగ్స్) ముద్దు అని నినదించాలని కోరారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉందని, అందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ.. యువశక్తే దేశానికి బలంగా మారాలని, తల్లిదండ్రులు ఆశయాలను నిజం చేయాలని, డ్రగ్స్ బారి కావద్దని విద్యార్థులకు సూచించారు. సీపీ రాజశేఖరబాబు, డీసీపీ సరితలు మాట్లాడుతూ.. డ్రగ్స్ కేసులతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయన్నారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న మహిళా పోలీసులు రేవతి, హైమావతి, శైలజ, త్రివేణి, ఉషారాణిలను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ర్యాలీగా వచ్చిన మహిళా పోలీసులకు కంచికచర్ల పోలీసులు, కళాశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీసీపీ లక్ష్మీనారాయణ, నందిగామ ఏసీపీ బాలగంగాధర్‌తిలక్, గ్రామీణ సీఐ డి.చవాన్, ఎస్సైలు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మత్స్యకార వర్గాల ఐక్యతతోనే అభివృద్ధి

మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర, వేదికపై వెంకటరమణ, పెద్దిరాజు తదితరులు

రాఘవయ్య పార్కు కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత్స్యకార వర్గాలన్నీ ఏక తాటిపైకి వచ్చి ఐక్యతతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ... మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాల వారీగా మత్స్యకారుల వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగాలు.. రాజకీయాల్లో మన స్థానం ఏంటనే విషయాన్ని ప్రశ్నించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తూ.. అపారమైన అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ కేవలం వేటకే పరిమితమై.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రతిఒక్కరికీ వివరించి రాయితీలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని రవీంద్ర పేర్కొన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ... మత్స్యకార వర్గాలన్నీ రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ఉంటూ సమస్యలపై చర్చించాలని అన్నారు. జిల్లా స్థాయిలో కొత్త కమిటీలు ఏర్పాటైనందున సభ్యులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నడకుదిటి అర్జున, చింతకాయల ముత్యాలు, కాటా గోపి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు చిలకలపూడి పాపారావు, బొమ్మన శ్రీధర్, కొల్లు పెద్దిరాజు, సీఆర్ రాజన్, భాజపా నాయకుడు బొమ్మిడి గణేష్, కార్పొరేషన్ల డైరెక్టర్లు, రాష్ట్రంలోని ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహిద్దాం

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ

చిట్టినగర్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల నిర్వహణలో అత్యంత పారదర్శకత, సమన్వయంతో లోపాలకు తావు లేకుండా వ్యవహరించాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ సూచించారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, విద్యాశాఖ జిల్లా అధికారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తతతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల స్వీకరణ, భద్రత, పంపిణీ ప్రక్రియలో గోప్యత వంటివి పరీక్షా కేంద్రాల్లో తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మంచినీటి సౌకర్యం, కూర్చునేందుకు బల్లలు, సీటింగ్ ఏర్పాట్లు కల్పించాలని వివరించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ప్రతి చీఫ్ సూపరింటెండెంట్ తమ పరిధిలోని సిబ్బందితో ముందస్తు సమావేశాలు నిర్వహించి బాధ్యతలను స్పష్టంగా వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల డీవైఈవోలు, డీసీఈబీ కార్యదర్శి ఎస్‌కె ఉమర్ అలీ, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్.రాంబాబు, చీఫ్ సూపరింటెండెంట్లు, పలువురు అధికారులు, జిల్లా సమన్వయకర్తలు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని మృతి కేసు విచారణాధికారిగా రఘునందన్

భవానీపురం: ఇటీవల విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అనుమానాస్పదంగా మృతి చెందిన వైద్య విద్యార్థిని బి.దీపిక మృతిపై విచారణ చేసేందుకు విచారణాధికారిగా డీఎంఈ రఘునందన్‌ను నియమించారు. ఏపీ వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్‌ను.. విద్యార్థిని తండ్రి ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘ నాయకులు సచివాలయంలో శుక్రవారం కలిసి దీపిక మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సౌరభ్‌గౌర్ విచారణాధికారిగా రఘునందన్‌ను నియమించారు. మార్చి 2న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందిస్తామని కోదండరామిరెడ్డి తెలిపారు.

కాలువలకు 4,320 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి శుక్రవారం 4,320 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అందులో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 1,702, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 2,618 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.



101వ జయంతి

మా జీవితాలలో వెలుగులు నింపిన మహనీయులు, మహేశ్వరి ఫైనాన్స్ వ్యవస్థాపకులు మా తండ్రి గారు కీ.శే. మాజేటి వెంకట్రావ్ గారి 101వ జయంతి సందర్భంగా మరచిపోలేని మధుర జ్ఞాపకాలను మననం చేసుకుంటూ..

కుమారులు: కీ.శే. మాజేటి ప్రభాకరరావు, మాజేటి రామ్‌ప్రసాద్, మాజేటి కిషోర్

కుమార్తె: అద్దేపల్లి నిర్మల మరియు కుటుంబ సభ్యులు

కీ.శే. మాజేటి వెంకట్రావ్ గారు 1925 – 2026

శివాలయం వీధి, విజయవాడ-1 ✆ 92471 04767

'ఉపాధ్యాయులపై యాప్‌ల భారం'

మాట్లాడుతున్న పాండురంగ వరప్రసాద్

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు పాఠశాలలను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు ఎక్కువగా ఉన్నాయని, యాప్‌ల భారం అధికంగా ఉందని చెప్పారు. నూతన ఆవాస ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు వేములపల్లి రాధిక మాట్లాడుతూ. . ప్రభుత్వ వ్యవస్థ మొత్తం పదో తరగతి పరీక్షలపైనే దృష్టి పెట్టిందని, మిగతా తరగతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమగ్ర లక్ష్యాలు సాధించడానికి మొత్తం విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని కోరారు. 100 శాతం ఫలితాలు సాధించాలని పదో తరగతి విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తరువాత నూతన పీఆర్సీతో పాటు మధ్యంతర భృతి ఇస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా.. స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే పీఆర్సీ వేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు నయీమ్ అహ్మద్, వెంకట దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో మాధురి, పక్కన అధికారులు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే : నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఆదేశించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య, తహసీల్దార్ వి.రాజకుమారి, జడ్పీటీసీ సభ్యుడు కె.శామ్యూల్, సర్పంచి డి.రామకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు: నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ గ్రామీణ డీసీపీ బి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన నెమలి ఆలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రాంగణంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, భక్తుల రాకపోకల సమయంలో తొక్కిసలాట లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ కె.గిరిబాబు, ఎస్సై జి.అనిల్ పాల్గొన్నారు.

252 మంది విద్యార్థుల గైర్హాజరు

మాచవరం, న్యూస్‌టుడే: ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంలో శుక్రవారం జరిగిన ప్రథమ సంవత్సర పరీక్షకు 252 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి బి.ప్రభాకరరావు తెలిపారు. మొత్తం 2,298 మంది విద్యార్థులకు గాను.. 2,046 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసు నమోదు కాలేదని ఆయన తెలిపారు.

నాణ్యమైన వ్యవసాయోత్పత్తులు అందించడమే ధ్యేయం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఫుడ్ బాస్కెట్ ద్వారా స్థానికంగా ఉత్పత్తయ్యే నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించడమే లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శంకర్ నాయక్ అన్నారు. జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అభ్యున్నతి కోసం రెడ్డిగూడెం, ఎ.కొండూరు, జి.కొండూరు మండలాల ఫుడ్ బాస్కెట్ కమిటీ సభ్యులతో వెంకటేశ్వరనగర్‌లోని రైతు నిలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అవుతున్న పంటల మార్కెటింగ్, ధరల స్థిరీకరణ, రైతులకు నేరుగా లాభాలు చేకూరే విధానాలపై చర్చించారు. కూరగాయలు, ధాన్యాలు, పండ్లను సమీకరించి సరైన ప్రణాళికతో మార్కెటింగ్ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో రైతులను సమన్వయం చేసుకొని ఉత్పత్తుల సేకరణ, నిల్వ, రవాణా అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, న్యూట్రిషన్ అధికారులు మౌనిక, కుసుమ, వివిధ మండలాల కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

నెక్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 లైవ్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. 8142292071

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువుపెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, విజయవాడః శ్రీశరణంలాడ్జి, పాతబస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం. ✆ 81214 07585.

GENERAL

Paradise: 2/3BHK Flat at Paradise, Hayathanagr near LB Nagar. Gated Community with Club House & Amenities 2BHK from Rs.52 Lacs onwards. Modi Builders-7677120120.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

EENADU Classifieds

2BHK, 1015 Sft, North East Corner Flat at LIC Colony Gunadala Road, Vijayawada for Sale. Ph: 9491130821, 9440609745.

విజయవాడ క్రీస్తురాజపురం Govt హాస్పిటల్ దగ్గర NTR కాలనీలో న్యూ 4BHK ప్రీమియం ఫ్లాట్, (3,200Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

VJA, **ప్రజాశక్తి** నగర్ నారాయణస్కూల్ ప్రక్కన గ్రూప్‌హౌస్ నందు గ్రౌండ్‌ఫ్లోర్ 1035చ||అ|| 2BHK ఫ్లాట్ కార్‌పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99854 60188.

HOUSE FOR SALE

కంకిపాడు లాక్‌విలేజ్ 25సెంట్ల స్థలం అప్‌స్టేర్ బిల్డింగ్ +12 కొబ్బరి + 5 మామిడిచెట్లు + ప్రహరీ + W-N-SE స్థలం అమ్మబడును. ✆ 96198 61798 / 99898 15888

LAND FOR SALE

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, 15 ఎకరాల మంచి వ్యవసాయ పొలం, NSP మేజర్ కాల్వ ఆనుకొని పొలం అమ్మబడును. Ph: 7842599975.

PLOT FOR SALE

TADIGADAPA

తాడిగడప బందరురోడ్డుకి 1Km (లిప్రా కాలనీ) కిలారు శ్రీరాములు గారి కాలనీలో వెంటనే ఇంటినిర్మాణమునకు అనువైన 100 చ||గ||ల నుండి స్థలములు అమ్మకమునకు కలవు. 81210 01123

GENERAL

అమరావతి విజయవాడకి చేరువలో, మైలవరంకి దగ్గరగా వెంచర్‌లో ప్లాట్లు కలవు గజం 2500 /- మాత్రమే. ✆ 9966744545

1చ||గ|| రూ.3000/- నుండి కంచికచర్ల అమరావతి రింగు రోడ్డు రైల్వేస్టేషన్ హైవేకి దగ్గరలో (నో బ్రోకర్స్) సంప్ర: 78939 42229.

అమరావతి - ధరణికోట మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు అతితక్కువ ధరలో స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 81858 61578.

726గ|| (15సెంట్లు) 3లక్షల 50వేలకే దర్శి దగ్గరలో ఇళ్ళకి, తారురోడ్డుకి, ఎయిర్‌పోర్ట్‌కి, రైల్వేస్టేషన్‌కి దగ్గరలో (నో బ్రోకర్స్). ✆ 78939 42229.

WANTED

కొనుగోలు చేయుటకు 1300 S.Ft టు 2000 S.Ft వరకు గ్రౌండ్ ఫ్లోరు-కానూరు, పోరంకి & తాడేపల్లి ఏరియాలలో ఆఫీస్ కొరకు కావలెను ✆ 99669 98000

JOBS

Required Support and Marketing Staff Qual: B.Sc.(Computers) Exp. Preferred. Contact: Kireeti Soft Technologies Ltd. ✆ 98497 11644.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

Wanted B.Com Graduate or a CA Drop out Preferably Male to Work in an Audit Office. Mail your Resume to kowthahr@gmail.com and inform Pavan on ✆ 99596 11004.

Wanted Office Assistant with Tally Computer Knowledge @ Office Vijayawada One Town. ✆ 98668 26111.

క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పని చేయుటకు 10 ఆపై చదివి 30సం||లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999

అమరావతి, విజయవాడ ఏరియా, పోరంకి ఏరియాలలో గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ మరియు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు టీమ్స్ కావలెను. ✆ 99125 12356

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం : 30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

ప్రముఖ బ్యాంకింగ్ సంస్థలో పనిచేయడానికి రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, వ్యాపార వ్యక్తులు, VRS & టెలీకాలర్స్ పార్ట్‌టైం/ఫుల్‌టైం వెంటనే కావలెను. 75691 71738

అనుభవంగల క్వాలిఫైడ్ నర్సులు ANM/GNM కావలెను. పున్నమ్మ ఫిజియోథెరపి హాస్పిటల్, జడగం వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ ✆ 98852 22525

ప్రముఖ నిర్మాణ సంస్థలో ఆఫీస్ స్టాఫ్, సైట్ స్టాఫ్, టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మీడియేటర్స్ మరియు రియల్‌ఎస్టేట్ ఏజెంట్స్ కావలెను. ✆ 77024 66003 / 89777 59919.

SECURITY GUARDS

అమరావతి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను, మంచిజీతం, ESI, PF మరియు ఇతర లాభాలు. సంప్రదించండి: 6305960882.

ప్రముఖ బ్యాంకులలో పనిచేయుటకు అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 21 to 45, అర్హత: 10th, PF, ESI కలదు. ✆ 9652240528, 9704964931, 9491884025

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

అనుమతిపత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: గోపినేనిపాలెం గ్రామానికి చెందిన మాడుగుల పుల్లారావు వైద్య చికిత్సలకు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ జగ్గయ్యపేటలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. తీవ్రగాయాలతో విజయవాడలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పుల్లారావుకు ఎమ్మెల్యే చొరవతో రూ.2.75 లక్షలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేశారు. సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ★ జుజ్జూరు దక్షిణ ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుడు నాగేశ్వరరావు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి మీర్జావలి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. ★ జుజ్జూరు తులసమ్మ బాయి ఏరియాలో కొన్ని కుటుంబాలకు తాగునీరు సరఫరా కావడం లేదని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి మీర్జావలి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి కుళాయికి మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, వీరులపాడు

ఉత్సాహంగా వీడ్కోలు వేడుక

పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

చందర్లపాడు, న్యూస్‌టుడే: తోటరావులపాడు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను సత్కరించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించాలని డీవైఈవో యు.గురునాథం సూచించారు. సర్పంచి ఎం.లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, కమిటీ ఛైర్మన్ కె.రాజశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముళ్లపాడు రోడ్డు పునర్నిర్మాణానికి శ్రీకారం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలుకు వచ్చే ముళ్లపాడు ఆర్‌అండ్‌బీ రోడ్డు పునర్నిర్మాణ పనులకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ముళ్లపాడు అడ్డరోడ్డు వద్ద నుంచి పెనుగంచిప్రోలు మీదుగా మక్కపేట వరకు 14 కి.మీ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. ముళ్లపాడు అడ్డరోడ్డు నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు కనుమరుగై కంకర రాళ్లు పైకి లేచి, గుంతలు పడ్డాయి. దీనివల్ల ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని 'ఈనాడు'లో పలు కథనాలు ఇవ్వటంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. అమ్మవారి తిరునాళ్లు మార్చి 4 నుంచి ప్రారంభమౌతుండటంతో పనులు చేపట్టారు. ముళ్లపాడు అడ్డరోడ్డు సమీపంలోని 0.6 కి.మీ నుంచి 2.6 కి.మీ(ముళ్లపాడు) వరకు రోడ్డు పునర్నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారు. రెండు రోజుల్లో రోడ్డు నిర్మించనున్నారు. 2.6 కి.మీ నుంచి 14.7 కి.మీ వరకు రోడ్డు అత్యవసర మరమ్మతులకు రూ.39 లక్షలు మంజూరు చేసినట్లు ఆర్‌అండ్‌బీ డీఈ పరుశురాముడు తెలిపారు.

లేగదూడల ప్రదర్శన

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. 52 దూడలు ప్రదర్శనకు రాగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దూడల యజమానులకు బహుమతులను సహకార సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ అందజేశారు. పాడి పశువులు, లేగ దూడల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అధికారులు నాగభూషణం, మోషిన్, వెంగళరావు, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ నాయక్, ప్రదీప్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

మాట్లాడుతున్న శైలజ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాఘవాపురం ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం హబ్ అంగన్‌వాడీ కేంద్రాలపై శిక్షణ నిర్వహించారు. ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వైవీ శైలజ చిన్నారుల్లో భాషాభివృద్ధి, శరీరాభివృద్ధి, సామాజిక భావోద్వేగాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి మూడు మాసాలకోసారి తల్లులకు వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. మాగల్లు సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు హాజరయ్యారు. ఐసీడీఎస్ సూపరువైజరు తారాబీ పాల్గొన్నారు.

మురుగు కాలువలో పూడికతీత

కంచికచర్ల, న్యూస్‌టుడే : స్థానిక విజయరాణి పాఠశాల సమీపంలో డ్రెయిన్‌లో వ్యర్థాలు చేరి మురుగు కదలక..రహదారిపై చేరుతుందని ఈనాడులో ఈనెల 26న 'వీధిలో మురుగు' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది శుక్రవారం ఉదయం వీధిలోని కాలువల్లో పేరుకున్న వ్యర్థాలను తొలగించారు. రహదారిపై చేరిన మురుగును శుభ్రం చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

కొలతలు నమోదు చేస్తున్న సీహెచ్‌వో వర్షిణి

నందిగామ గ్రామీణం: మాగల్లు జడ్పీ ఉన్నత, ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాలసురక్ష(ఆర్‌బీఎస్‌కె) కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక విలేజ్‌క్లినిక్ సీహెచ్‌వో వర్షిణి 105 మంది విద్యార్థులకు 4డీ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధనలు.. ప్రజోపయోగం

నందిగామ గ్రామీణం, కంచికచర్ల, న్యూస్‌టుడే : ప్రజలు రోజువారీ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా వీరి పరిశోధనలు జరుగుతున్నాయి. ఇద్దరు విద్యార్థులు ఇలాంటి రెండు నమూనాలు తయారు చేసి శెభాష్ అనిపించుకున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వారి నేపథ్యం, కృషిపై కథనం.

సైనికులకు తోడ్పడే పరికరం రూపొందించి.. నందిగామకు చెందిన యువకుడు **దర్శి అభిషిక్త్** మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ ఫైనల్ చదువుతున్నాడు. దేశ సైనికులకు ఉపయోగపడే మినీయేచర్ స్టెల్త్‌రోవర్ ప్రాజెక్టు రూపొందించారు. ఇది బంకర్లలో రెండు కిలోమీటర్ల దూరంలో దాగి ఉన్న శత్రువులను గుర్తించి ఫొటో తీస్తుంది. దీని ద్వారా శత్రువులను తుదముట్టించడానికి వీలుపడుతుంది. బొగ్గుగనులు కూలిన సమయంలో అందులో ఎంతమంది కూరుకుపోయారనే సమాచారాన్ని తెలుసుకోవచ్చు. అగ్నిప్రమాదాల్లో చిక్కుకున్న వారిని గుర్తించడానికి ఈ రోవర్ ఉపకరిస్తుంది. ఈ పరికరం తయారీకి రూ.5 వేలు ఖర్చయ్యిందన్నారు. గత ఏడాది కళాశాలలో నిర్వహించిన ప్రదర్శనలో ఈరోవర్‌కు ప్రథమ బహుమతి వచ్చిందని అభిషిక్త్ తెలిపారు.

ప్రాజెక్టు నమూనా చూపుతున్న ప్రిన్సిపల్ ఎం.శశిధర్, విద్యార్థులు

బాధితులకు అండగా.. వర్చువల్ రియాలిటీ తోడుగా... విపత్తుల వేళ బాధితులకు సహాయం అందించడానికి చాలా ఆటంకాలు తలెత్తుతాయి. ముఖ్యంగా వరదలు వచ్చిన సమయంలో ఆయా ప్రాంతాలకు వెళ్లి సహాయం అందించడం కత్తి మీద సామే. అటువంటి సమస్యలకు పరిష్కారంగా వర్చువల్ రియాలిటీ(వీఆర్) సాంకేతికత ఆధారంగా పని చేసే పరికరాన్ని తయారు చేసి శెభాష్ అనిపించుకున్నారు పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ(మూడవ సంవత్సరం) విద్యార్థులు **నరేంద్రరెడ్డి, దేవి శ్రీజ, గాయత్రి, స్రవంతి.** అధ్యాపకుల ప్రోత్సాహంతో తయారు చేసిన ఈ పరికరం మానవ రహితంగా బాధితులకు కావాల్సిన ఆహారం, ఔషధాలు తదితరాలను అందించడంలో సహాయ పడుతుంది.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త ప్రభావతి

గ్రామీణ మహిళల ఉపాధి కల్పనకు కృషి.. కేవీకేలో గృహవిజ్ఞాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ రాచూరి ప్రభావతి గ్రామీణ మహిళలకు పుట్టగొడుగుల పెంపకం, టైఅండ్‌డై వస్త్రాల తయారీలో శిక్షణ ఇస్తున్నారు. గుంటూరు జిల్లా తెనాలి చెందిన ఆమె ఎమ్మెస్సీ అగ్రికల్చర్, హోంసైన్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి బంగారు పతకం అందుకున్నారు. రైతులు పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో విషప్రభావానికి గురికాకుండా ప్రత్యేక దుస్తులకు డిజైన్‌చేసి పేటెంట్ పొందారు. జిల్లాలో మహిళలకు చేతివృత్తుల్లో శిక్షణకు 100కుపైగా శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఎక్కువ శిక్షణ శిబిరాలు నిర్వహించినందుకు అవార్డు అందుకున్నారు. కిచెన్ గార్డెన్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

సాగులో సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ.. కేవీకేలో ఉద్యాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ కొత్త కడప లక్ష్మీకళ రైతులకు శాస్త్రవిజ్ఞానం అందిస్తున్నారు. గిద్దలూరుకు చెందిన ఆమె ఉద్యాన విభాగంలో సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్ట్ (ఎస్ఎంఎస్)గా తనదైన ముద్రవేస్తున్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. గవర్నర్ చేతులమీదుగా బంగారు పతకం అందుకున్నారు. మిరప, మామిడి సాగులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు సూచిస్తున్నారు. అధిక దిగుబడినిచ్చే పండ్ల మొక్కల సాగును ప్రోత్సహిస్తున్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులు అమలు చేసేలా కృషి చేస్తున్నారు.

రైతులకు సూచనలు చేస్తున్న లక్ష్మీకళ

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో కంచికచర్ల తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయులకు యాప్స్ భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండో పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల ఏపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్

సీతారాంపురం: ప్రపంచ అరుదైన వ్యాధుల దినం సందర్భంగా అమరావతి రేర్ డీసీజెస్ ఆర్గనైజేషన్ (ఏఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్థానిక బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కళాశాల వద్ద శుక్రవారం '3కే రన్ ఫర్ రేర్-2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌డీవో స్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభారాణి సుంకర మాట్లాడుతూ...అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్ నిర్వహించామని తెలిపారు. కండర క్షీణత (మస్కులర్ డిస్ట్రోఫీ), స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) వంటి అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

ప్రవేశ పరీక్షల తేదీ మార్పు

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో జరగాల్సిన ప్రవేశ పరీక్షలు తేదీల్లో మార్పులు చేసినట్లు ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు తెలిపారు. కొన్ని అనివార్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 5వ తరగతి, ఇంటర్‌లో చేరే విద్యార్థులకు మార్చి ఒకటో తేదీన పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి 2వ తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్షలు 8వ తేదీకి మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. ఈ మార్పును విద్యార్థులు గమనించి ఆ తేదీలో పరీక్షలకు హాజరు కావాలన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న వేదపండితులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో రామకోటి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం సీతారాముల కల్యాణాన్ని జయన రామగోవింద, కవిత, నాగవెంకట సతీష్, జ్యోతిర్మయి దంపతులు కన్యాదాతలుగా చేయించారు. స్వామివారికి తలంబ్రాలు, నూతనవస్త్రాలు బహూకరించారు. భక్తులు కనులారా కల్యాణం వీక్షించారు. శ్రీరామపట్టాభిషేకం వేడుక నిర్వహించారు. నోరి నారాయణమూర్తి(తెనాలి) సుందరాకాండ కథాగానం వీనులవిందుచేసింది. కమిటీ సభ్యులు ఆయన్ను సత్కరించారు. బాలాజీ గణపతి సచ్చిదానంద దత్తాత్రేయస్వామి భజన సమాజం సభ్యులు సంకీర్తనలు ఆలపించారు. రామకోటి గ్రంథాలను పూజించారు. మహంకాళి వెంకన్న, మౌళి బృందం అయ్యప్ప భక్తిపాటలు ఆలపించింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, కార్యదర్శి వెంకటసత్యనారాయణగుప్తా, కోశాధికారి కొత్త నాగప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

జుజ్జూరులో యజ్ఞం

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : జుజ్జూరులోని శ్రీయజ్ఞ ఆర్య దేవాలయం ప్రాంగణంలో ఈనెల 25వ తేదీ నుంచి ప్రథమాగ్నిష్టోమ యజ్ఞం నిర్వహిస్తున్నారు. లోకకల్యాణం కోసం మూర్తి వేంకట లక్ష్మీనరసింహ, కామేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మూడోరోజు కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మంత్రోచ్ఛారణతో యజ్ఞ క్రతువులు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వీరులపాడు, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను జుజ్జూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల సామాజిక భవనంలో శనివారం నిర్వహించనున్నట్లు ఏపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. 2024-25 సంవత్సరంలో మండల పరిధిలోని 22 గ్రామాల్లో చేపట్టిన 1200 ఉపాధి హామీ పనులకు రూ.5.30 కోట్లు ఖర్చు చేశామన్నారు. మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల తీర్మానాలపై ఈ ప్రజా వేదికలో చర్చించనున్నారు.

వృద్ధులను ఆదరించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రియాజ్

నందిగామ గ్రామీణం: సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులు, మానసిక దివ్యాంగులను ఆదుకోవాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ సూచించారు. శుక్రవారం మాగల్లు [illegible] వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో సౌకర్యాలు పరిశీలించారు. న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పిల్లలు పోషించాలని చెప్పారు. [illegible] కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అబ్దుల్ కరీం, ఆశ్రమ నిర్వాహకులు [illegible], న్యాయవాదులు పాల్గొన్నారు.

శివాలయ పనులు పరిశీలన

ఆలయం వద్ద నాయకులతో మాజీ ఎంపీ లగడపాటి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆలయ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ ఆహ్వానం మేరకు మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకుడు వాసిరెడ్డి బెనర్జీ సతీమణి భవాని జీవిత స్మృతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి లగడపాటి నివాళులర్పించారు. నాయకులు మోహనరావు, సీతారామయ్య, గోపాలకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, అప్పారావు, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటసీతారామయ్య, మాజీ సర్పంచి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ముళ్లపాడులో మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్‌ను సత్కరించారు. శుక్రవారం పెనుగంచిప్రోలు నుంచి విజయవాడ వెళ్తున్న ఆయనకు గ్రామ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు నివాసంలో సత్కరించారు. గతంలో ఎంపీగా గ్రామాభివృద్ధికి ఆయన అందించిన సహకారాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. సర్పంచి లావణ్య, వైస్ ఎంపీపీ వాసు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం టెండర్ ఖరారు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామకు కృష్ణానది నుంచి తాగునీరందించే శాశ్వత మంచినీటి పథకం పనులను మేఘా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకుంది. నందిగామతోపాటు ఇతర పురపాలక సంఘాల పరిధిలో ఏఐఐబీ నిధుల ద్వారా మంచినీటి పథకం నిర్మాణానికి కూటమి ప్రభుత్వంలో టెండర్లు పిలిచారు. దీనిలో మేఘా సంస్థకు అవకాశం దక్కింది. చందర్లపాడు మండలం కాట్రేనిపాడు నుంచి నందిగామకు తాగునీరందించే స్కీమ్ గత తెదేపా ప్రభుత్వంలో ఏఐఐబీ నిధులు మంజూరు చేశారు. టెండర్లు ఖరారు చేసి పనులకు 2019లో శంకుస్థాపన చేశారు. వైకాపా ప్రభుత్వంలో దీన్ని రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలిచి శంకుస్థాపన చేసినా పనులు చేయలేదు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.103 కోట్లతో తిరిగి అంచనాలు తయారు చేశారు. ఇందుకు ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే సౌమ్య కృషి చేశారు. ఇప్పుడు టెండర్లు ఖరారు కావడంతో నిర్మాణానికి అవసరమైన స్థలాలను మున్సిపాలిటీ నుంచి అప్పగించాల్సి ఉంది. కృష్ణానది వద్ద ఇంటెక్ వెల్ నిర్మించనున్నారు. దీంతోపాటు అనాసాగరంలో స్టోరేజీ ట్యాంక్, పట్టణంలో మూడు చోట్ల రిజర్వాయర్లు నిర్మించనున్నారు. దీని కోసం మున్సిపాలిటీ అధికారులు స్థలాలను సిద్ధం చేశారు. పాలకవర్గం ఆమోదంతో స్థలాలను నిర్మాణసంస్థకు అప్పగించనున్నట్లు మున్సిపల్ ఏఈ ఫణిశ్రీనివాసరావు తెలిపారు. ఈపథకం పూర్తయితే 2050 సంవత్సరం వరకు పెరిగే జనాభాకు సైతం ఇబ్బంది లేకుండా పది ఎమ్ఎల్‌డీల తాగునీరు అందుబాటులోకి వస్తుంది.

భక్తిభావంతో పసుపు కుంకుమల సమర్పణ

మాట్లాడుతున్న డీసీపీ లక్ష్మీనారాయణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి పుట్టింటి పసుపు, కుంకుమలను రాజకీయాలకు అతీతంగా భక్తిభావంతో సమర్పించేందుకు సహకరించాలని విజయవాడ గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ కోరారు. అమ్మవారి పుట్టింటి గ్రామమైన అనిగండ్లపాడులో శుక్రవారం రాత్రి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ మార్చి ఏడో తేదీన పుట్టిల్లు కొల్లా శ్రీనివాసరావు గృహం నుంచి అధికారికంగా పసుపు, కుంకుమలు సమర్పించనున్నారని చెప్పారు. గ్రామస్థులు తమ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ఆలయానికి ఊరేగింపుగా వస్తుంటారని తెలిపారు. ఈ క్రమంలో అందరూ క్రమశిక్షణతో, భక్తితో కార్యక్రమం ఊరేగింపు విజయవంతంగా జరిపించాలని కోరారు. పార్టీల జెండాలు, పాటలు, నాయకుల డైలాగ్‌లు పెట్టడానికి వీల్లేదన్నారు. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు సాయంత్రం నిర్ణయించిన సమయానికే ఊరేగింపు బయలుదేరాలని కోరారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకుడు గోపీబాబు, ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు అచ్యుతరావు, పొన్నం బాలాజీ, నాయకులు పాల్గొన్నారు.

7న అనిగండ్లపాడు బండ్లకే అనుమతి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీ తిరుపతమ్మ తిరునాళ్లలో మార్చి 7న అమ్మవారి పుట్టింటి గ్రామమైన అనిగండ్లపాడు నుంచి వచ్చే పసుపు, కుంకుమ బండ్లు, ప్రభలకు మాత్రమే అనుమతి ఇస్తున్నట్లు ఎస్సై అర్జున్ తెలిపారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆదేశాలు మేరకు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈ సారి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. మిగిలిన ప్రాంతాలకు చెందిన బండ్లు, ప్రభలు మార్చి 6, 8 తేదీల్లో ఆలయానికి రావాలని సూచించారు. ఊరేగింపులో డీజే వాహనాలు ఊరు బయట నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మైకులు ఉన్న వాహనాలకు మాత్రమే అనుమతి ఉందన్నారు.

భూ యజమానులకు పరిహారం చెల్లించాలని తీర్మానం

మున్సిపల్ సమావేశంలో ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కౌన్సిలర్లు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో సీఎం రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా భూములిచ్చిన యజమానులకు నష్టపరిహారం చెల్లించేందుకు మున్సిపల్ కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానించారు. స్థానిక బాబుజగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో శుక్రవారం ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. సీఎం రోడ్డు 35 అడుగుల వెడల్పు చేసేందుకు అంగీకరించి భూములిచ్చిన 55 మంది యజమానులకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.38,60,355 నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయించారు. వీరిలో అన్ని పత్రాలు సమర్పించిన 8 మందికి రూ.6,91,601 పరిహారం చెల్లించడానికి కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపాలిటీలో ఆప్కాస్ పరిధిలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పారిశుద్ధ్య విభాగంలో 17 ఉద్యోగాల భర్తీకి కొత్తవారిని నియమించడానికి పేర్లు ప్రతిపాదిస్తూ తీర్మానించారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ ఫణిశ్రీనివాసరావు, మేనేజర్ దేవి, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్లలో గుర్తు తెలియని ద్విచక్ర వాహనం దగ్ధమైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..అర్ధరాత్రి సమయంలో స్థానిక పాత భావనా థియేటర్ ఎదురుగా ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం మంటల్లో కాలుతుండడం గమనించిన రహదారిపై వెళ్లే వాహనదారులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను ఆర్పేశారు. అప్పటికే ద్విచక్ర వాహనం దాదాపుగా కాలిపోయింది. ఘటనా స్థలంలో అగ్గి పెట్టె లభించడంతో ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా ద్విచక్ర వాహనం కాల్చారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిమాపక శాఖ అధికారులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటనపై విచారణ నిర్వహిస్తున్నారు.

డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి

మృతిచెందిన శివశంకర్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో స్కూటీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతిచెందారు. శుక్రవారం చిల్లకల్లు గ్రామానికి చెందిన గంధం శివశంకర్ స్కూటీపై వెళ్తూ డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. శివశంకర్ కంచికచర్ల మండలం పరిటాలలో టీ స్టాల్ నిర్వహిస్తున్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

పూజ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ

జి.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామాల్లో పొడి చెత్తను సేకరించేందుకు ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్, ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, డిప్యూటీ ఎంపీడీవో వై.బసవ లింగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు నూతక్కి అపర్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లాటరీ టిక్కెట్ల విక్రయాలపై పోలీసుల దాడులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో నిషేధిత లాటరీ టిక్కెట్ల విక్రయాలపై పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో లాటరీ టిక్కెట్ల విక్రయాలపై ఈనెల 15న 'ఈనాడు'లో 'జోరుగా నిషేధిత లాటరీ టిక్కెట్ల విక్రయం' శీర్షికతో వచ్చిన కథనంపై పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పందించారు. గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు కంచికచర్ల, నందిగామలో దాడులు చేశారు. నందిగామలో ముగ్గురు వ్యక్తులపై ఎస్సై సూర్యవంశీ కేసు నమోదు చేశారు. పోలీసులు దాడుల నేపథ్యంలో రెండు ప్రాంతాల్లో పలువురు విక్రయదారులు పరారైనట్లు సమాచారం.

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారి వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నివరకు సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా చెల్లెలి పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేము లపల్లిలో జరిగిన ఈ దారుణాన్ని పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో వారి సంబంధాన్ని తెన్నేమంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రమోళీకు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారని కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు పట్టుకెళ్లారు. ఆమె వెంట సూర్యప్రకాష్ కూడా వరకు రాగానే వాగ్వాదానికి దిగారు. వెనుగు లాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో పదేపదే మోది అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోయారు. మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఇన్‌స్పెక్టర్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కపిలేశ్వరపురం ఆర్ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితుతో కలిసి పరామర్శకు వెళ్లారు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు జీవిత కాలీయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆదరువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్మలే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం పాటించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా వీరపురపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో... స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికే చట్టబద్ధత లేకపోతే ఎలా?' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. అలాగైతే నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తిరిగి బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభాసంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29న తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జలవనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీఎస్ఐఎస్ వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

సంగీత, విజయ్

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు ఇచ్చింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందున్న గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవుల్లయితే వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీఎన్ఎస్, ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనిపై టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకు అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. మున్ముందు వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్గం ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తుండగా.. అక్కడ టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. మున్ముందు అవీ తొలగిస్తారు.

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేరకు ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీఓటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్ అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లతో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో పంచుతుంది. దీనికి వీలుగా వ్యాపారం ఉండే సెక్షన్లను ఎంపిక చేసి.. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలోని తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: ● తిరువూరు 16వ వార్డులోని డ్రెయిన్లలో పిచ్చిమొక్కలు పెరిగాయని స్థానికుడు అచ్యుతరావు సమస్యను 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన శానిటరీ అధికారి విజయ్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వాటిని తొలగింపజేసి శుభ్రం చేయించారు. ● తిరువూరు 12వ వార్డులోని డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు రామకోటేశ్వరరావు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. స్పందించిన శానిటరీ అధికారి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక సఖి వన్ స్టాప్ కేంద్రంలో కాంట్రాక్టు పద్ధతిలో పలు ఉద్యోగాలకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసీడీఎస్ అధికారి కృష్ణకుమారి తెలిపారు. వీటికి దరఖాస్తు చేసుకొనే వారు ఈ నెల 27 మార్చి 4 వరకు తమ అర్జీలను తిరువూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94408 14590 నంబరు సంప్రదించాలని కోరారు.

రోబోటిక్స్ రంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

పోటీల్లో పాల్గొన్న వారితో నిర్వాహకులు

తిరువూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహ అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. స్థానిక శ్రీనిధి పాఠశాలలో సైన్స్ రోబోటిక్ లీగ్- 2026ను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రోబోటిక్స్ రంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. డీఎస్ఈఓ శ్యామ్ సుందర్, ప్రైవేటు పాఠశాలల సంఘం ఛైర్మన్ మోహన్‌రావు, శ్రీనిధి పాఠశాల ఛైర్మన్ సూరిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు దర్పణం.. ఆవిష్కరణలు సొంతం

కొండపల్లి, గంపలగూడెం, న్యూస్‌టుడే

ప్రతి విద్యార్థిలోనూ చిన్న ఆలోచనలు ఉంటాయి. వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే ఉత్తమ ప్రతిభ చాటుతారు. శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు. ఈ క్రమంలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనల్లో మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలల విద్యార్థులు నమూనాలు తీర్చిదిద్ది ఆకట్టుకుంటున్నారు. నేడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వారు తయారు చేసిన వాటి గురించి తెలుసుకుందాం.

వ్యర్థ జలాలతో విద్యుత్తు ఉత్పాదన: వ్యర్థ జలాలతో విద్యుత్తు ఉత్పాదన చేయడం భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరం. ఇది గృహాలకు, పరిశ్రమలకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో రోజు లక్షల లీటర్ల వ్యర్థ జలాలు వస్తున్నాయి. వీటిని రీసైక్లింగ్ చేయడంతో పాటు హైడల్ ప్రాసెసింగ్‌లో విద్యుత్తు ఉత్పాదన చేయడం తమ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఈ విధంగా పట్టణాల సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో, ఎడారి ప్రాంతాల్లో ఈ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే విద్యుత్తు కష్టాలు తీరుతాయి. - జి.దీక్షిత, వి.విహారిక, 9వ తరగతి, జడ్పీ బాలికోన్నత పాఠశాల, కొండపల్లి

తక్కువగా కార్బన్ ఉద్గారాలతో..: తాము రూపొందించిన న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ప్రత్యేక ఆకర్షణగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా అను విద్యుత్తు నిరంతరం తక్కువగా కార్బన్ ఉద్గారాలతో పెద్ద మొత్తంలో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. సైన్స్ ఉపాధ్యాయులు పర్యవేక్షణలో దీన్ని రూపొందించి జిల్లా స్థాయి సైన్స్ పోటీలకు సిద్ధమవుతున్నాం. - కె.రాహుల్ గాంధీ, జి.సుశాంత్, 9వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుగొలను

జి.నందిని, ఎం.సింధుప్రియ, 9వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుగొలను

పరిశుభ్రత లక్ష్యంగా..: గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత కోసం వీధుల్లో చెత్త సేకరణ, కేంద్రాల్లో ఎరువులుగా మార్చేందుకు ఆధునిక యంత్రం ఉపయోగపడుతుంది. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి రీసైక్లింగ్ చేసి పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత లక్ష్యంగా సైన్స్ ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ఈ ప్రాజెక్టు రూపొందించాం. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. - పి.యామిని,

కళాశాలకు బీరువా వితరణ

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక వీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన ఇనుప బీరువాను కళాశాలలో 2004- 06 మధ్య చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం వితరణ చేశారు. నందేటి రాజేష్, గజ్జల బాబు, బోడె రాజనిబాబు, రమావత్ తిరుపతిరావులు అధ్యాపకుడు ఏలీషా, రాధాకృష్ణ ద్వారా కళాశాలకు అందజేశారు.

ఏపీ ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సత్తా

భవానీపురం, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోని ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు గత కొన్ని రోజులుగా కృష్ణా జిల్లాలోని కొండ పావులూరులో జరుగుతున్న వివిధ రకాల విన్యాస పోటీలు శుక్రవారం ముగిశాయి. వీటిల్లో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో ఒడిశా.. పదో బెటాలియన్ ఏపీ ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ద్వితీయ స్థానాన్ని సాధించింది. త్వరలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ముగింపు కార్యక్రమంలో ఐజీపీ బి.రాజకుమారి అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు.

రేపటి నుంచి శ్రీలక్ష్మి అచ్చం పేరంటాళ్లమ్మ జాతర

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని వినగడప సమీప గట్టు వద్ద శ్రీలక్ష్మి అచ్చం పేరంటాళ్లమ్మ అమ్మవారి జాతర ఆదివారం నుంచి ప్రారంభమవుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ కాకాని శ్రీనివాసరావు తెలిపారు. గుడిలో జరిగే జాతరకు ఏ.కొండూరు, గంపలగూడెం, ఎర్రుపాలెం, రెడ్డిగూడెం, తిరువూరు మండలాల నుంచి భక్తులు తరలివస్తారని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

పూజ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో పొడి చెత్తను సేకరించేందుకు ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్, ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, డిప్యూటీ ఎంపీడీవో వై.బసవ లింగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నూతక్కి అనిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా గొల్లపూడి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 8.30 నుంచి 9.30 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పి.రవిచంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సాంకేతిక వినియోగంతో నైపుణ్యాలు పెంపు

సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారి లావణ్య

ఏ.కొండూరు, న్యూస్‌టుడే: జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ర్యాంప్ పథకంపై అవగాహన సదస్సును స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారి ఎం.లావణ్య మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణాభివృద్ధికి కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల విస్తరణ, రుణ సౌకర్యం, నూతన సాంకేతిక వినియోగం, నాణ్యత పెంపు, మార్కెటింగ్, ఎగుమతులకు సహకారం అందిస్తున్నట్లు వివరించారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

'జగన్ పాలనలో క్రీడాకారులకు చేసిందేమీ లేదు'

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: జగన్ ఐదేళ్ల పాలనలో బ్యాట్ పట్టుకొని ఫొటోలు దిగడం తప్ప.. క్రీడాకారులకు చేసిందేమీ లేదని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి వైకాపా పాలనలో యర్రాజి జ్యోతి వంటి అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌కు కనీస గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడలకు వేదికైన విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియం రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామన్నారు. ఖేలో ఇండియా నిధులతో చేపట్టిన స్టేడియం పనులకు వచ్చే నెల 4వ తేదీ టెండరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం, ప్రో కబడ్డీ నిర్వహించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖపట్నంలో సినీ హీరోలు, ఎమ్మెల్యేల మధ్య ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి రెండు విడతల క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. శాప్ చరిత్రలోనే కాకుండా దేశంలోనే ఎక్కడాలేని విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో భారీ స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారన్నారు. సీఎం చంద్రబాబు సంపూర్ణ సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని సాధ్యమవుతున్నాయన్నారు. వచ్చే నెల 6న జరిగే లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు.

బ్రాంచి కాలువకు అరకొర నీరు విడుదల

మైలవరం, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారుల ఒత్తిడి మేరకు ఎగువ రాష్ట్రం తెలంగాణ నుంచి సాగర్ మూడో జోన్‌కు నీరు విడుదల చేశారు. ఈ క్రమంలో గురువారం జోన్ పరిధిలోని మద్దులపర్వ వద్ద మైలవరం బ్రాంచికి నీటిని మళ్లించారు. అయితే దాదాపు వెయ్యి క్యూసెక్కులకు పైగా సామర్థ్యం ఉన్న కాలువలో ప్రస్తుతం కేవలం 250 క్యూసెక్కుల నీరు సరఫరా కావడంతో రెండ్రోజులైనా ఇవి ఇంకా మండలానికి చేరలేదు. శుక్రవారం సాయంత్రానికి 13వ కి.మీ.గా ఉన్న కృష్ణారావుపాలెం లాకుల వద్దకు చేరింది. కనీసం 500 క్యూసెక్కుల నీటినైనా బ్రాంచి కాలువకు విడుదల చేస్తే అన్ని ప్రాంతాలకు కొంత మేరకు అందుతుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము సైతం నీటి సరఫరా పెంచేలా చర్యలు తీసుకుంటామని ఎన్నెస్పీ డీఈ ప్రభు తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

దీపాలు ఏర్పాటు చేస్తున్న ఎస్సై సతీష్ కుమార్

జి.కొండూరు, న్యూస్‌టుడే: అతివేగం కారణంగా ప్రధాన రహదారిపై జరిగే ప్రమాదాల నివారణకు జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ శుక్రవారం పలు చర్యలు చేపట్టారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే ప్రధాన మలుపుల వద్ద వేగాన్ని గుర్తించి వాటిని ఏర్పాటు చేయించారు. వేగ నియంత్రణకు బారికేడ్లు, రేడియం స్టిక్కర్లు అంటించారు. సిబ్బంది ఆయనతో పాటు ఉన్నారు.

అధ్వానంగా.. పారిశుద్ధ్య నిర్వహణ

విస్సన్నపేటలో పారిశుద్ధ్యం నిర్వహణ అధ్వానంగా మారుతోంది. నెలలుగా డ్రెయిన్లలో చెత్త పేరుకుని మురుగు నిలుస్తున్నా పంచాయతీ అధికారులు, సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదని పలు కాలనీల నివాసితులు ఆవేదన చెందుతున్నారు. ఎన్టీఆర్ కాలనీలో సిమెంటు రోడ్డు వేసి ఏళ్లు గడుస్తున్నా వాటి పక్కన డ్రెయిన్ల నిర్మాణం ఊసేలేదు. కమ్మ బజారు యాదవుల బజారులో కాలువల నిండా మురుగు ఉన్నా మురుగు ఉత్పత్తి పెరిగి కంటిమీద కునుకు కరవైందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విస్సన్నపేట

పట్టుకోవడమే.. పట్టించుకునేది లేదు!

బాధ్యత మరిచిన కొందరి తీరుతో పంచాయతీలో వీధి కుళాయిల నుంచి నిరంతరం తాగునీరు వృథాగా పోతుంది. స్థానిక పంచాయతీలోని పొందుగల రోడ్డు, పలు ప్రధాన మార్గాల్లో స్థానికులు అవసరాల కోసం కుళాయిలను ఏర్పాటు చేశారు. ఉదయం పూట సరఫరా జరుగుతుంది. సరఫరా నిలిచిన సమయంలో నీరు పట్టుకొని కుళాయి బిగించడాన్ని విస్మరిస్తుండడంతో మరుసటి రోజు ఎవరైనా ఆపే వరకు లీటర్ల కొద్దీ నీరు వృథా అవుతుంది. - న్యూస్‌టుడే, మైలవరం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ప్రవేశ పరీక్షల తేదీ మార్పు

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో జరగాల్సిన ప్రవేశ పరీక్షల తేదీల్లో మార్పులు చేసినట్లు ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు తెలిపారు. కొన్ని అనివార్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 5వ తరగతి, ఇంటర్‌లో చేరే విద్యార్థులకు మార్చి ఒకటో తేదీన పరీక్షలు జరుగుతాయన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి 2వ తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్షలు 8వ తేదీకి మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. ఈ మార్పును విద్యార్థులు గమనించి ఆ తేదీలో పరీక్షలకు హాజరు కావాలన్నారు.

ఇలాగైతే నీరు ఎలా పట్టుకోవాలి?

మునగపాడులోని ఎస్సీ ఏరియాలో చేతి పంపు వద్ద ప్లాట్‌ఫామ్ పగిలిపోయి దుస్థితికి చేరాయి. దీంతో నీరు పట్టుకునేందుకు నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. మరో మూడు చేతి పంపుల పరిస్థితి ఇలానే ఉందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వాటి వద్ద ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

దీప్లానగర్‌లో చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దీప్లానగర్, పాత కొండూరు, పోలిశెట్టిపాడు, వల్లంపట్ల గ్రామాల్లో ఆయన పర్యటించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని చెప్పారు. విజయవాడ నుంచి వచ్చేటప్పుడు చీమలపాడు సెంటర్‌లో మొక్కజొన్న పొత్తులు అమ్ముతున్న వారి వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. కాసేపు మొక్కజొన్నలు కాల్చి విక్రయించారు. తెదేపా నాయకులు గద్దె కృష్ణారెడ్డి, వసుపు డేవిడ్ రాజు, గోపీరాజు, సర్పంచి బి.చిట్టిబాబు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్

సీతారాంపురం, న్యూస్‌టుడే : ప్రపంచ అరుదైన వ్యాధుల దినం సందర్భంగా అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేషన్ (ఏఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్థానిక బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కళాశాల వద్ద శుక్రవారం '3కే రన్ ఫర్ రేర్-2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌డీవో స్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభారాణి సుంకర మాట్లాడుతూ...అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్ నిర్వహించామని తెలిపారు. కండర క్షీణత (మస్క్యులర్ డిస్ట్రోఫీ), స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) వంటి అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

యథేచ్ఛగా విక్రయాలు.. అధిక ధర వసూలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల పరిధిలో కొందరు నకిలీ సిగరెట్లను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. పక్షం రోజులుగా గోల్డ్‌ఫ్లాక్ కింగ్‌సైజ్ సిగరెట్ల నకిలీవి మార్కెట్‌లోకి వచ్చాయి. ప్రతి దుకాణంలో ఇవి అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. గంపలగూడెం, తోటమూల తదితర గ్రామాల్లో వీటి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. వారం కిందట వరకు కింగ్‌సైజ్ గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్ పెట్టె హోల్ సేల్‌గా రూ.160, రిటైల్‌గా రూ.170కు విక్రయించారు. ఇప్పుడు ధరలు పెరిగాయనే సాకుతో రూ.200 నుంచి రూ.210 వరకు నకిలీవి అమ్ముతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

దానంతటే అదే కాలుతోంది

తోటమూలలోని పలు దుకాణాల్లో నకిలీ గోల్డ్ ఫ్లాక్ సిగరెట్లు విక్రయిస్తున్నారు. ప్రతి రోజూ ఇదే రకం తాగడం అలవాటు. గతంలో ఒకటి 5 నిమిషాలకు పైగా కాల్చే వాడిని, ఇప్పుడు నిప్పు అంటించాక ఒక నిమిషంలో దానంతటే అదే కాలిపోతోంది. ఒకసారి పొగ పీల్చగానే పెదాలు మంట పుడుతున్నాయి. ఇదేమిటని ఒక దుకాణదారుని ప్రశ్నిస్తే నకిలీ వస్తున్నాయని తెలిపాడు. అధికారులు స్పందించి దుకాణాల్లో సోదాలు చేసి నియంత్రించాలి. **- కర్రి రామారెడ్డి, తోటమూల**

స్పందించారు.. ఉపాధి చూపారు

మునగపాడులో కూలీల హాజరు నమోదు చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్

జి.కొండూరు, న్యూస్‌టుడే : మునగపాడు గ్రామంలో ఉపాధి దొరక్క గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'తిరుగుతున్నా పట్టించుకోరు.. ఉపాధి చూపించరు!' అనే శీర్షికన ఈ నెల 24న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్, ఏపీవో భాస్కర్ స్పందించారు. మునగపాడులోని జనాలకు ఉపాధి చూపించారు. ప్రస్తుతం గ్రామంలో క్షేత్ర సహాయకుడు లేకపోవడంతో టెక్నికల్ అసిస్టెంట్, చెరువు మాధవరం క్షేత్ర సహాయకుడు మస్టర్లు తీసుకుంటున్నారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎంఈవో నరసింహారావు

కొణిజెర్ల (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని కొణిజెర్ల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంఈవో పీవీడీఎల్.నరసింహారావు వార్షిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, దస్త్రాలు, బడి భోజనం నిర్వహణను పరిశీలించారు. జీఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పరిశీలకులు కె.యోహాన్, సీహెచ్.శ్రీనివాసరావు, హెచ్ఎం నాగలక్ష్మి, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

మండల పరిధిలోని దీప్లానగర్ తండా-చైతన్య నగర్ తండా మధ్య విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారి(31)పై ఉన్న మలుపు ప్రమాదకరంగా మారి నిత్యం ఏదో ఒక ప్రమాదం సంభవిస్తూనే ఉంది. అక్కడ ఎటువంటి సూచికలు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తండా వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఎ.కొండూరు**

అత్యధిక సభ్యత్వాలు నమోదయ్యేలా చర్యలు

మైలవరంలో సభ్యత్వ నమోదు చూపుతున్న జనసేన నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే : జిల్లాలో, నియోజకవర్గాల్లో అత్యధిక పార్టీ సభ్యత్వాలు నమోదయ్యేలా నాయకులు చర్యలు తీసుకోవాలని విప్, జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో ఆ పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. గతంలో జిల్లా వ్యాప్తంగా 50 వేల సభ్యత్వాలు ఉన్నాయని, ప్రస్తుతం అందుకు రెట్టింపు పెరగాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వెబ్ డిజైనింగ్‌తో ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రవి

మైలవరం, న్యూస్‌టుడే : వెబ్ డిజైనింగ్‌పై అవగాహన, శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇళ్లా రవి తెలిపారు. కళాశాలలో ఎక్సెల్లర్ సంస్థ సహకారంతో, వెబ్ డిజైనింగ్‌పై అయిదు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఉప ప్రిన్సిపల్ పి.రంగారావు, కోఆర్డినేటర్ ఎన్.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ శక్తి సొంతం

రంజాన్ ఉపవాస దీక్షాదారులకు శారీరక శక్తిని అందించేందుకు గంజి ఎంతో శ్రేష్ఠమైందని ముస్లింలు భావిస్తారు. ఈ నేపథ్యంలో ఉపవాసాలు చేసే వారికి కొండపల్లి పురపాలిక పరిధిలోని 12 మసీదుల్లో దీన్ని పంపిణీ చేస్తున్నారు. ఇందులో తక్షణ శక్తిని ఇచ్చే మిశ్రమాలు కలుపుతారు. దీక్షాదారులతో పాటు గ్రామస్థులు, పాదాచారులకు ఈ గంజిని ప్రత్యేకంగా అందజేయడం కొండపల్లి జామియా మసీదు ప్రత్యేకత. **- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం**

ప్రతిభ చాటారు.. బహుమతులు పొందారు

ప్రశంసా పత్రాలతో ఎల్బీఆర్‌సీఈ విద్యార్థులు

మైలవరం, న్యూస్‌టుడే : బిహార్‌లోని భాగల్పూర్, మార్వాని కళాశాలలో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు తెలిపారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యంపై నిర్వహించిన వారం రోజుల శిబిరంలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొనగా రాష్ట్ర బృందం తరఫున కళాశాలకు చెందిన బీఎస్ హరిప్రసాద్, విద్యార్థులు పి.సౌజన్య, పి.లలిత, వి.రేవంత్, సీహెచ్ కిరణ్ పాల్గొన్నట్లు చెప్పారు. వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర బృందం మొదటి బహుమతి సాధించినట్లు వివరించారు. ఈ మేరకు విద్యార్థులను, ప్రోగ్రాం అధికారి శివహరిప్రసాద్‌ను ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే : సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల చెస్ పోటీలకు స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విద్యార్థి కె.సందీప్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. మార్చి 2 నుంచి భారతిదాసన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే పోటీల్లో సందీప్ పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్‌తో పాటు వ్యాయామ విభాగాధిపతి రాజ్‌కుమార్ అభినందించారు.

విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

గొల్లపూడిలో దేవినేని..

గొల్లపూడి, న్యూస్‌టుడే : బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలనులో స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి చిన్నారులు, గ్రామస్థులు నివాళులర్పించారు. విప్లవవీరుడు దేశం కోసం చేసిన త్యాగాలను వక్తలు వివరించారు.

పెనుగొలనులో ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు, గ్రామస్థులు

హ్యాండ్ బ్యాగు మాయం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనానికి తగిలించిన హ్యాండ్ బ్యాగు మాయమైందని కొత్తపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందింది. ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి ముత్యాలమ్మ చెరువు ప్రాంతంలో నివసించే షేక్ సిరాజుద్దీన్ గొల్లపూడి వన్ సెంటర్‌లో ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నారు. ఈనెల 26వ తేదీన చిట్టినగర్ సమీపంలోని అల్లీనగర్, అప్పికట్ల జోసఫ్ వీధిలోని బావమరిది సాధిక్ హుస్సేన్ ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. అనంతరం రాత్రి 12.45 గంటల సమయంలో ఇంటికి వెళ్దామని బయటకు వచ్చి తన ద్విచక్ర వాహనానికి బ్యాగ్ తగిలించాడు. అందులో అతని భార్య హ్యాండ్ సంచి ఉంది. ఈలోపు బావమరిది ఒకసారి ఇంట్లో రమ్మని పిలవడంతో లోపలికి వెళ్లారు. పది నిమిషాల అనంతరం తిరిగి వాహనం వద్దకు వచ్చేలోగా సంచిలోని హ్యాండ్ బ్యాగు కనిపించ లేదు. దానిలో రూ.1500 నగదు, బంగారం చెవిదిద్దులు-2 జతలు, వెండి పట్టీలు-జత, వెండి ఉంగరాలు-2, వెండి చెవిదిద్దులు-జత ఉన్నాయి. దీంతో బాధితుడు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నేరవిభాగం పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తెదేపా నాయకుడి మృతికి నివాళి

కొండపల్లి, న్యూస్‌టుడే : తెదేపా కొండపల్లి మాజీ అధ్యక్షుడు వై.సుబ్బానాయుడు(73) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన ఈయన మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అన్నారు. సుబ్బానాయుడు మృతి విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లోని ఖాళీ సమయంలో కొండపల్లికి చేరుకొని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

'రాష్ట్రంలో రాక్షస పాలన'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందనడానికి నిదర్శనమే జోగి ఇంటిపై దాడి అని తెలుగు అకాడమీ మాజీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఆమె శుక్రవారం పరామర్శించారు. పోలీసుల సమక్షంలో ఈ దాడులు జరగడం దుర్మార్గమన్నారు. పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సత్తా

భవానీపురం, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోని ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు గత కొన్ని రోజులుగా కృష్ణా జిల్లాలోని కొండ పావులూరులో జరుగుతున్న వివిధ రకాల విన్యాస పోటీలు శుక్రవారం ముగిశాయి. వీటిల్లో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఏనిమిది బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో ఒడిశా, పదో బెటాలియన్ ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం ద్వితీయ స్థానాన్ని సాధించింది. త్వరలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ముగింపు కార్యక్రమంలో ఐజీపీ బి.రాజకుమారి అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు.

ధర వరలు



వంకాయలు-16/18, టమాటా-13, బెండ-18, పచ్చిమిర్చి-38, కాకర-26, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-26, దొండ-24, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-22, దోస-24, సొర-8/7, పొట్ల-25, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-70, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట) - 2. 50, కంద-40, బీట్ రూట్-24, కీర దోస-35, బీన్స్-50, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను) - 36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి - 20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.లో) వర్తిస్తాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కరెన్సీ నగర్ – 80085 74652

స్పందన: 5వ డివిజన్ గుణదల గంగిరెద్దుల దిబ్బ వైఎస్ఆర్ కాలనీ 9వ ఖానా వద్ద అపరిశుభ్రత తాండవిస్తోందని స్థానిక నివాసి జీవన్ కుమార్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.

◆ నాలుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, వెటర్నరీ కాలనీల్లో మురుగు డ్రైనేజీ పొంగుతోందని స్థానిక నివాసితులు రాజాబాబు, రమేష్‌లు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

◆ కృష్ణలంక 21వ డివిజన్ పచ్చమేడ బజారులో 21-11/106 విద్యుత్ స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి వెంకటేశ్వరరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

వీరి ఆవిష్కరణలు.. ప్రజలకు మేలు

జాతీయ సైన్సు దినోత్సవం నేడు

విజయవాడ సిటీ, పటమట, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెడుతూ వినూత్న ఆవిష్కరణలు చేపడుతున్నారు. నూతన ఔషధాల తయారీపై పరిశోధనలు చేస్తున్నారు. ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో మరిన్ని అద్భుతాలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వివిధ ప్రాజెక్టులను రూపొందిస్తున్నారు. నేడు జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఏఐతో ఔషధ పరిశోధనలు: కృత్రిమ మేధ సాయంతో డైక్లోఫెనాక్ ఔషధాన్ని తయారు చేసింది సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఎం.ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.లక్ష్మీచందన. ఈ ఔషధం శరీరంలోని హానికరమైన పదార్థాలను, వాపు, మంటను తగ్గిస్తుందని, కణాలు దెబ్బతినకుండా సహాయపడుతుందని ఆమె చెబుతోంది. గుండె, రక్తనాళాల సమస్యలు ఉన్న వారిలో రక్తప్రవాహాన్ని మెరుగుపరిచి గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుందని వివరించింది.

గాయాలను తగ్గిస్తుంది..: మధుమేహం ఎక్కువైనప్పుడు పాదాలలో ఏర్పడే గాయాలను తాను తయారుచేసిన ఆయింట్‌మెంట్‌తో తగ్గించవచ్చని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఫార్మాడీ నాలుగో సంవత్సరం చదువుతున్న సయ్యద్ రుక్సానా చెబుతోంది. గ్రీన్ టీ పొడి నుంచి ఏపిగేనిన్ క్యాటెచిన్, నారింజ తొక్కల నుంచి తీసిన హెస్పెరిడిన్ ఉపయోగించి దీన్ని తయారు చేశానని, త్వరలో మార్కెట్‌లోకి తీసుకొస్తామంటోంది.

పరిధి.. వేగం తెలిపే సమాచార పరికరం: విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ఎంత వేగంతో వెళుతున్నారు, కళాశాలకే వెళుతున్నారా? షికార్లు చేస్తున్నారా అనేది తల్లిదండ్రులు తమ 'జీపీఎస్ ట్రాకర్ ఫర్ బైక్ ప్రాజెక్టు' ద్వారా తెలుసుకోవచ్చంటున్నారు సిద్ధార్థ మహిళా కళాశాలలో బీఎస్సీ(ఎలక్ట్రానిక్స్) ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రేష్మ, పూజిత. నిర్దేశించిన వేగం కంటే ఎక్కువగా వెళ్లినా, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి సమాచారం తల్లిదండ్రుల చరవాణులకు వస్తుందని తెలిపారు.

గాలి కాలుష్యం నిరోధించేలా..: గాలి కాలుష్యాన్ని గుర్తించి ఆటోమేటిక్‌గా శుభ్రం చేసే స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫైర్ పరికరాన్ని రూపొందించారు పటమటలోని ఎన్ఎస్ఎం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆద్విక్, లిఖిత, ఆరాధ్య, మనీష. గాలి నాణ్యతను గుర్తించి సెన్సర్లు, ఫిల్టర్ వ్యవస్థతో ఇది పని చేస్తుందని, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా శుద్ధి చేస్తుందని విద్యార్థులు వివరించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ సిటీ నమూనా..: పటమట ఎన్ఎస్ఎం పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు కాశిక మిత్ర, వెరోనికా, బి.లిఖిత శ్రీ, ఎస్.కె.జాస్మిన్ 'సైన్స్ అండ్ టెక్నాలజీ సిటీ' నమూనా ప్రాజెక్టు రూపొందించారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా రూపొందించిన ఈ నమూనాలో స్మార్ట్ ట్రాఫిక్ వ్యవస్థ, సౌరశక్తి వినియోగం, పర్యావరణ హిత నిర్మాణాలు వంటి అంశాలున్నాయి.

ప్రజాదర్బార్‌తో ప్రభుత్వం దృష్టికి సమస్యలు

ప్రజలతో మాట్లాడుతున్న గద్దె అనురాధ, ఆచంట సునీత తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం ఉద్దేశించి ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం పార్టీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనురాధ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చారు కానీ స్థలం ఎక్కడుందో చూపించకుండా మోసం చేశారన్నారు. దీనిపై లబ్ధిదారులు ఎక్కువగా వినతి పత్రాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు. తెదేపా అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు మరో రూ.లక్ష రుణాన్ని ఇచ్చే పథకాన్ని వచ్చే నెలలో సీఎం చంద్రబాబు ప్రాంభించనున్నారని తెలిపారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు దార్శనికతతోనే డ్వాక్రా సంఘాల ఏర్పాటు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం అందించిన దార్శనికత గల నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజారును శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మహిళలను ప్రోత్సహించి వారితో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం సంఘాల నిధులను కూడా వినియోగించుకుందన్నారు. నిరంతరం రద్దీగా ఉండే బస్‌స్టేషన్ ఆవరణలో డ్వాక్రా బజార్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటువంటి స్టాళ్ల ఏర్పాటుతో ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆలయాలకు, డ్వాక్రా బజార్‌లకు ఆదరణ పెంపొందుతుందన్నారు. డ్వాక్రా బజారు నిర్వాహకురాలు దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్‌ను ప్రారంభించి స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పూర్తిస్థాయిలో చర్యలు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: బెంజిసర్కిల్ పరిసర ప్రాంతాలతోపాటు నగరంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. 9వ డివిజన్‌లోని ప్రధాన రద్దీ ప్రాంతమైన బెంజిసర్కిల్, లారీ ఓనర్స్ అసోసియేషన్, డీవీ కన్వెన్షన్ హాల్ పరిసరాల్లో వాహనాలు, స్థానికుల రాకపోకలు సాగించడానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకునేందుకు జాతీయ రహదారుల విభాగం పీడీ, నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీర్‌తో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో తొలగించిన లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ పార్కింగ్ స్థలం సమస్య, పటమటలంక వాసులు స్క్యూబ్రిడ్జి కింద నుంచి పకీర్‌గూడెం వైపు రావడానికి రహదారి నిర్మాణంపై ఎంపీ, ఎమ్మెల్యే జాతీయ రహదారుల విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. కొత్త బస్టాండ్ నుంచి స్క్యూబ్రిడ్జి వరకు, కనకదుర్గమ్మ వారధి వద్ద ప్రజలు దిగేందుకు, ఎక్కేందుకు వీలుగా పైవంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు. జి.కొండూరు పరిసర ప్రాంతాల్లో 18 గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం చేపట్టిన వాటర్ ట్యాంకుల మార్పు 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మరో 10 రోజుల్లో నగరానికి పట్టిన చీడ పోతుంది

నగరాభివృద్ధికి రూ.3 వేల కోట్లతో డీపీఆర్. తయారుచేయటానికి ఒప్పుకోని మున్సిపల్ కౌన్సిల్ నగరానికి పట్టిన చీడ అంటూ ఎంపీ కేశినేని మండిపడ్డారు. మరో పది రోజుల్లో ఆ చీడ పోతుందన్నారు.

చర్చిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ 2014-19 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కృషితో బెంజిసర్కిల్ వద్ద రెండు పైవంతెనల నిర్మాణం జరిగిందని, దాని వల్ల కొంతమేర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమైనప్పటికీ పెరుగుతున్న రద్దీ దృష్ట్యా మరిన్ని చర్యలు అవసరమని వివరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు చెన్నుపాటి క్రాంతి శ్రీ, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించరూ..

సిద్ధం కృష్ణారెడ్డి వీధి ఇలా

రాణిగారితోట సిద్ధం కృష్ణారెడ్డి వీధి ఆక్రమణలతో నిండిపోయింది. వాహన పార్కింగ్, టిఫిన్..తదితర బళ్ల ఏర్పాటు అధికమవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతోందని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు అరికట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కృష్ణలంక**

వేగ నిరోధకాలు ఏర్పాటుచేయరూ..

లబ్బీపేట వైవీ. రావు హాస్పిటల్ రోడ్డు నుంచి పకీర్ గూడెం వైపు వెళ్లే మార్గంలో వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున రెండు వైపులా వేగ నిరోధకాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

మురుగుతో అవస్థలు

బెత్లేహేమ్ నగర్‌లోని చిన్న చర్చి రోడ్డు మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగుతోంది. దీంతో రోడ్డు మొత్తం మురుగుతో నిండింది. అధికారులు స్పందించి మురుగు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పటమట

రాకపోకలకు ఇక్కట్లు

ఎంజీరోడ్డు నుంచి పైడయ్య వీధిలోకి వెళ్లే చోట ద్విచక్రవాహనాలు నిలుపుతున్నారు. దీని వల్ల రహదారి ఇరుకుగా మారి వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

రోడ్డుపైనే రంగులు.. ప్రజల అగచాట్లు

గురునానక్ రోడ్డు చివరన ఆటో టెక్నీషియన్ హాలు పక్కనే రోడ్డుపై పెయింటింగ్ వేస్తూ వాహనచోదకులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతంలో రంగులు వేయడం నిషేధించాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

కాలువల్లో పూడికతీత

మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధిలో మురుగు ప్రవహించకపోవడంపై 'పక్కా కాలువ లేక.. మురుగు పోక' శీర్షికన శుక్రవారం ఈనాడులో వచ్చిన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. శానిటరీ, మలేరియా అధికారులు యంత్ర సాయంతో పూడిక తీయించారు. దోమల మందు చల్లించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. న్యాయమూర్తి జి.లెనిన్ బాబు విచారణ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 17 మందిపై నమోదు చేసిన కేసులను విచారించి రూ.3,150 జరిమానా విధించారు. అధికారులు మాట్లాడుతూ రహదారులపై చెత్తవేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినా, రహదారులపై జంతువులను ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు డి.సోమరాజు, శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరుపుతున్న న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు

పరిసరాల శుభ్రతతోనే దోమల నుంచి రక్షణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా, నీరు నిలిచి ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని రాధా నగర్, తదితర ప్రాంతాల్లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కామేశ్వరరావు మాట్లాడుతూ కూలర్లు, పూలకుండీల్లో నీటిని తరచుగా మార్చాలని పేర్కొన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమ తెరల వినియోగం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. శానిటరీ, మలేరియా ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న అధికారులు, సిబ్బంది

ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ప్లాస్టిక్ చేతి సంచులు విక్రయించే దుకాణాలపై నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కొన్నాళ్లుగా నిషేధిత సంచుల విక్రయాలు దుకాణాల్లో జోరుగా సాగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించకపోవటంతో పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న వాటి వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ వాటి విక్రయాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సీఎంహెచ్‌వో కె.అర్జునరావు నేతృత్వంలో శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ఆకస్మిక దాడులు చేశారు. 4వేల కేజీలు(నాలుగు టన్నులు) ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను సీజ్ చేసి రూ.3లక్షల జరిమానా విధించారు. అత్యధికంగా 37వ డివిజన్‌లోని దుకాణాల్లోనే సంచులను స్వాధీనపరచుకున్నారు. సీఎంహెచ్‌ఓ అర్జునరావు మాట్లాడుతూ ప్రజలు పర్యావరణహితమైన వస్త్ర సంచులు, జనపనార సంచులు, కాగితపు సంచులు మాత్రమే వాడాలన్నారు.

స్వాధీనం చేసుకున్న సంచులు

కూలిన ప్రహరీ.. తప్పిన ప్రమాదం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ ఎంజీ రోడ్డు సమీపంలో ఓ బహుళ అంతస్తుల భవనం నిర్మించే క్రమంలో సెల్లారు ఏర్పాటు చేయడానికి శుక్రవారం నేలను తవ్వుతున్నారు. లోతుగా తవ్వడం వల్ల వాటి పక్కనే ఉన్న ఓ గృహానికి సంబంధించిన ప్రహరీ కుప్పకూలిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న నగరపాలక సంస్థ అధికారులు అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

వృత్తి పన్ను చెల్లింపులపై నిబంధనలు తప్పనిసరి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వృత్తి పన్ను చెల్లింపులపై ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వాణిజ్య పన్నుల విభాగం పార్కు రోడ్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పాతబస్తీ శివాలయం వీధిలోని బెజవాడ జ్యువెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో వృత్తి పన్ను చెల్లింపులపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గతంలో స్థానిక సంస్థలు వసూలు చేసే వృత్తిపన్నును 2025 నుంచి ప్రభుత్వం వాణిజ్య విభాగానికి అప్పగించిందన్నారు. తమ వద్దఉన్న డేటా ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాల్సిన వివరాలు సంబంధిత వర్గాలను సంప్రదించి చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒక చోట పని చేస్తున్న వారి ఆధార్ కార్డు, పాన్ కార్డు, వారి వేతనం ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈసందర్భంగా పలువురు వ్యాపారులు అడిగిన ప్రశ్నలకు వాణిజ్య పన్నుల విభాగం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు ధనూరి, సత్యనారాయణ, సీనియర్ అకౌంటెంట్ గఫూర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో బెజవాడ జ్యువెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొర్రా వెంకట కృష్ణరావు, విజయవాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోన శ్రీహరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'జగన్ పాలనలో క్రీడాకారులకు చేసిందేమీ లేదు'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జగన్ ఐదేళ్ల పాలనలో బ్యాట్ పట్టుకొని ఫొటోలు దిగడం తప్ప.. క్రీడాకారులకు చేసిందేమీ లేదని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. విజయవాడ శాప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి వైకాపా పాలనలో యర్రాజి జ్యోతి వంటి అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌కి కనీస గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడలకు వేదికగా విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియం రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామన్నారు. ఖేలో ఇండియా నిధులతో చేపట్టిన స్టేడియం పనులకు వచ్చే నెల 4వ తేదీ టెండరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. గుంటూరులోని బీఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాలు నిర్మాణం, ప్రొ కబడ్డీ నిర్వహించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ వేదికగా త్వరలో సినీ హీరోలు, ఎమ్మెల్యేల మధ్య ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర శాసన సభ, శాసనమండలి రెండో విడత క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. శాప్ చరిత్రలోనే కాకుండా దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో భారీ స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారన్నారు. ముఖ్యమంత్రి సంపూర్ణ సహకారంతోనే ఈ కార్యక్రమాలన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. వచ్చే నెల 6న జరిగే లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని శుక్రవారం మొగల్రాజపురంలోని పులే అంబేడ్కర్ భవన్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. డీవైఎఫ్ఐ, పీఎన్ఎం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు జి.రామన్న, ఎస్.అనిల్ కుమార్, కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఆజాద్ పోరాట స్ఫూర్తితో నిరుద్యోగులను ఐక్యం చేసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వి.రమణ, వి.శివకుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సృజన... నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థులు సృజన, నైపుణ్యాలను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలను రూపొందించాలని శ్రీచైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రినగర్‌లోని శ్రీచైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ రావి పద్మ, ప్రిన్సిపల్ యు.రజిత, డీన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రోబోటిక్, సెన్సర్, డ్రోన్‌లకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.

ప్రాజెక్టు వద్ద విద్యార్థులు

ఆకాశమంత అమ్మకు అశ్రునీరాజనం
15వ వర్ధంతి

కీ॥శే॥ శ్రీమతి కన్నెగంటి అన్నపూర్ణదేవి గారు
W/o. కీ॥శే॥ కన్నెగంటి రెడ్డమ్మ చౌదరి గారు - తెనాలి
Ex ఛైర్మన్: గుంటూరు జిల్లా కేంద్ర సహకారబ్యాంక్
దైవభక్తిలో, ధార్మిక కార్యక్రమాలకు వితరణలో, మానవీయ విలువలకు మీరే మాకు స్ఫూర్తి...
జన్మజన్మలకు మీరే మాకు తోడు నీడై ఉండాలి... మీ ఆశయసాధనకై
శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ చౌదరి & శ్రీమతి అన్నపూర్ణదేవి ఫౌండేషన్
ఛైర్మన్: కన్నెగంటి రామరాయ చౌదరి (రాము) తెనాలి, విజయవాడ

(c) eenadu

విజయవాడ పశ్చిమ

అలరించిన కూచిపూడి నృత్యం

నృత్యాభినయంలో కళాకారిణులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా విజయవాడకు చెందిన కోట సరిత శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను శుక్రవారం అలరించింది. కళావేదికపై కళాకారిణులు శివస్తుతి, నర్తన గణపతి, నమఃశివాయ తదితర భక్తి గీతాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాకారిణులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

కల్తీ అరికట్టాలని వినతులు

భాజపా నాయకులకు వినతిపత్రం ఇస్తున్న నగర పౌరులు

భవానీపురం, న్యూస్‌టుడే: ఆహార పదార్థాల్లో కల్తీ అరికట్టాలని భాజపా నాయకులను విజయవాడ నగరానికి చెందిన పలువురు కోరారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారధి కార్యక్రమానికి వచ్చిన పలువురు వినతి పత్రం అందజేశారు. పాలు, నూనె, టీ పొడి, తేనె, తదితర పదార్థాల్లో కల్తీ జరుగుతుందని అరికట్టాలని కోరారు. కల్తీ ఆహార పదార్థాలను తినడం వల్ల ప్రజలు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భాజపా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దుర్గ గుడి పాలకమండలి సభ్యుడు ఎ.శ్రీనివాసరావు, పానకాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పాలక మండలి సభ్యుడు టి.రామకృష్ణ, టుబాకో బోర్డు ఛైర్మన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్

సీతారాంపురం, న్యూస్‌టుడే: ప్రపంచ అరుదైన వ్యాధుల దినం సందర్భంగా అమరావతి రేర్ డిసీజ్ ఆర్గనైజేషన్ (ఏఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్థానిక బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కళాశాల వద్ద శుక్రవారం '5కె రన్ ఫర్ రేర్-2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌డీవో స్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభా రాణి సుంకర మాట్లాడుతూ... అరుదైన వ్యాధులపై అవగాహన కోసం ఈ రన్ నిర్వహించామని తెలిపారు. కండర క్షీణత (మస్కులర్ డిస్ట్రోఫీ), స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్‌ఎంఏ) వంటి అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధిత పిల్లలు, కుటుంబ సభ్యులకు సామాజిక మద్దతు అవసరాన్ని తెలియజేయడం, సమాజంలో చైతన్యం పెంపొందించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎస్‌ఎంఏతో బాధ పడుతున్న చిన్నారి పునర్విక వంటి అనేక మంది పిల్లలు ఖరీదైన చికిత్స, వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి పిల్లలకు సమాజం నుంచి ఆర్థిక, నైతిక మద్దతు ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ✔ బ్రాహ్మణ వీధిలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన వెటర్నరీ అధికారులు సిబ్బందితో కుక్కల్ని పట్టారు. ✔ జన్మభూమి అపార్ట్‌మెంట్ రోడ్డు మార్గంలో చెత్త పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో వాటిని తరలించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? జక్కంపూడి కాలనీ మార్గంలో మొదటి గేటు కాలువలో మురుగు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. - రాకేష్, స్థానికుడు. ✔ కాల్వలో పూడిక తీయిస్తాం. - ఆనంద్ కృపాల్, స్థానిక శానిటరీ అధికారి. ? వించిపేట నైజాం గేట్ వద్ద కాలువలో పూడిక పేరుకుపోయింది. - శిరీష, స్థానికురాలు. ✔ పరిశీలిస్తాం. - ఆయుబ్, స్థానిక శానిటరీ అధికారి. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: హెడ్ వాటర్ వర్క్స్ ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ ఈఈ రవిరాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు లైన్ల, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల నిర్వహణ నిమిత్తం లోటస్ అపార్ట్‌మెంట్, తాజ్ మసీద్ వీధి, కుమ్మరిపాలెం, రావిచెట్టు సెంటరు ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఆ సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

వంకాయలు-16/18, టమాటా-13, బెండ-18, పచ్చిమిర్చి-38, కాకర-26, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-26, దొండ-24, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-22, దోస-24, సొర-8/7, పొట్ల-25, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-70, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట) - 2.50, కంద-40, బీట్ రూట్-24, కీరదోస-35, బీన్స్-50, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను) - 36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి - 20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

కూర్చోలేం... నిల్చోలేం..

అధ్వానంగా బస్‌స్టాప్‌లు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో బస్ షెల్టర్‌లు లేక ప్రయాణికులు రోడ్డుపై నిరీక్షించాల్సి వస్తోంది. ఎండలో ఉంటూ.. వానలో తడుస్తూ బస్సు వచ్చే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి. ప్రధాన కూడళ్లలో ఎటువంటి నీడ లేక ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఒకవేళ ఎక్కడైనా బస్ షెల్టర్ ఉన్నా అక్కడ ప్రయాణికులు ఉండరు.

నిరుపయోగంగా..

ఏయే ప్రాంతాల్లో..

సాయిరామ్ కూడలి, కలరా ఆసుపత్రి, చిట్టిగారి పార్క్, బంగారయ్య కొట్టు సెంటర్, వాగు సెంటర్, నెహ్రూబొమ్మ కూడలి, చేపల మార్కెట్, పంజాసెంటర్, బీఆర్టీ రోడ్డు, రాజకుమారి తదితర ప్రాంతాల్లో రెండు వైపులా బస్ షెల్టర్లు లేవు. దీంతో ఎండైనా వానైనా ప్రజలు రోడ్డుపైనే బస్సు వచ్చే వరకు వేచి చూడాలి. అధికారులు స్పందించి బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

★ ఎన్ని నిర్మించాలి : 12 బస్ షెల్టర్లు
★ వేచి ఉండే ప్రయాణికులు: దాదాపు 2500 మంది
★ ఎంత మేర నిధులు అవసరం: సుమారు రూ. మూడు కోట్లు

పాతబస్తీలో..

గట్టు వెనుక ప్రాంతాలు భవానీపురం, సితార కూడలి, విద్యాధరపురం, ఊర్మిళానగర్ కూడలి, కబేళా కూడలి తదితర ప్రాంతాల్లో కూడా సరైన షెల్టర్లు లేవు. ఐదు కూడళ్లలో ఒక వైపు బస్ షెల్టర్ల ఏర్పాటు ఉంది. దీంతో రోడ్డుపై బస్సు కోసం ఎదురు చూస్తూ తీవ్ర యాతన పడుతున్నామని మహిళలు, వృద్ధులు వాపోతున్నారు.

★ పాతబస్తీలో రోడ్డు మార్గాలన్నీ ఇరుకుగా ఉంటాయి. ఈనేపథ్యంలో ఎక్కడైనా సిటీ బస్సు నిలిపిన చోట వెనుక ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని. చాలాచోట్ల బస్ షెల్టర్‌లు లేకపోవడంతో ప్రయాణికుల కోసం రోడ్డుపైనే బస్సును నిలుపుతున్నామని డ్రైవర్లు చెబుతున్నారు.

★ రానున్నది వేసవి కాలం కారణంగా బస్ షెల్టర్లలో తాగేందుకు మంచినీరు కూడా దొరకదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్ స్టాప్‌లు లేక రోడ్డుపై నిలబడుతున్న ప్రయాణికులకు రోడ్డు ఆవరణ అంతా అధ్వానంగా ఉండడంతో తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: బెంజిసర్కిల్ పరిసర ప్రాంతాలతోపాటు నగరంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. 9వ డివిజన్‌లోని ప్రధాన రద్దీ ప్రాంతమైన బెంజిసర్కిల్, లారీ ఓనర్స్ అసోసియేషన్, జ్యోతి కన్వెన్షన్ హాల్ పరిసరాల్లో వాహనాలు, స్థానికుల రాకపోకలు సాగించడానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకునేందుకు శుక్రవారం జాతీయ రహదారుల విభాగం పీడీ, నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీర్‌లతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో తొలగించిన లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ పార్కింగ్ స్థలం సమస్య, పటమటలంక వాసులు స్క్యూబ్రిడ్జి కింద నుంచి పకీర్‌గూడెం వైపు రావడానికి రహదారి నిర్మాణంపై ఎంపీ, ఎమ్మెల్యే జాతీయ రహదారుల విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. కొత్త బస్టాండ్ నుంచి స్క్యూబ్రిడ్జి వరకు, కనకదుర్గమ్మ వారధి వద్ద ప్రజలు దిగేందుకు, ఎక్కేందుకు వీలుగా పైవంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విచారణ జరుపుతున్న న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని శానిటరీ ఇన్‌స్పెక్టరు నమోదు చేసిన కేసులపై సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు విచారణ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 17 మందిపై నమోదు చేసిన కేసులను విచారించి రూ.3,150 జరిమానా విధించారు. అధికారులు మాట్లాడుతూ రహదారులపై చెత్తవేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినా, రహదారులపై జంతువులను ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు బి.సోమరాజు, శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నుంచి రక్షణ

ప్రదర్శనగా వెళ్తున్న అధికారులు, సిబ్బంది

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా, నీరు నిలిచి ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని రాధానగర్, తదితర ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కామేశ్వరరావు మాట్లాడుతూ కూలర్లు, పూలకుండీల్లో నీటిని తరచూ మార్చాలని పేర్కొన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమ తెరల వినియోగం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. శానిటరీ, మలేరియా ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌తో ప్రభుత్వం దృష్టికి సమస్యలు

పటమట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రభుత్వానికి నివేదించేందుకు ఉద్దేశించి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చారు కానీ స్థలం ఎక్కడుందో చూపించకుండా మోసం చేశారన్నారు. దీనిపై లబ్ధిదారులు ఎక్కువగా వినతి పత్రాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు. తెదేపా అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు మరో రూ.లక్ష రుణాన్ని ఇచ్చే పథకాన్ని వచ్చే నెలలో సీఎం చంద్రబాబు ప్రాంభించనున్నారని తెలిపారు.

జనసైనికుల భద్రతే పార్టీ లక్ష్యం

సభ్యత్వం తీసుకుంటున్న జనసైనికుడు

చిట్టినగర్, న్యూస్‌టుడే: జనసైనికుల భద్రతే తమ పార్టీ లక్ష్యమని కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. 48వ డివిజన్, ఆంజనేయ వాగులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. సభ్యత్వ తీసుకోవడం వల్ల పార్టీకి సేవలు అందించడంతో పాటుగా కుటుంబానికి భరోసా ఇస్తుందన్నారు. డివిజన్‌లో పది రోజుల పాటు సభ్యత్వం నమోదు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు సభ్యత్వ తీసుకోవాలని సూచించారు. శుక్రవారం 50 వరకు సభ్యత్వాలు నమోదైనట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పెద బాబు, వేవిన నాగరాజు, దుక్క దుర్గారావు, జగదీష్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

నివాళులర్పిస్తున్న ఏసీపీ దుర్గారావు, పక్కన సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే విధంగా నేటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఏసీపీ ఎస్.దుర్గారావు పేర్కొన్నారు. 50వ డివిజన్ మహంతిపురం, రాములవారిపేట రోడ్డులో స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ ఆటో యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో చలివేంద్రం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల అడుగు జాడల్లో నడవడం భారతీయుల అందరి బాధ్యత అన్నారు. చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు దోహదపడతాయని అన్నారు. సీపీఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు మాట్లాడుతూ.. మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన బి.రామారావు, కె.సతీష్‌లను అభినందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రావు, ఇ.వి.నారాయణ, నాయకులు రమేష్, రాంబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అతివలకు.. ఆర్థిక భరోసా

అంతర్జాతీయ దర్జీల దినోత్సవం నేడు

భవానీపురం, న్యూస్‌టుడే

టైలరింగ్‌లో మహిళలు స్వయం ఉపాధి పొందుతూ రాణిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. గత కొన్నేళ్లుగా 'ది గొల్లపూడి టైలర్స్ సంక్షేమ సంఘం' సారథ్యంలో అధ్యక్షుడు బాషా, దాత ఆలపాటి సుబ్బారావు ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా కుట్టుమిషన్లను అందిస్తూ మహిళలకు భరోసా కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు గొల్లపూడి, భవానీపురంలోని వంద మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. దీంతో వారు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. నేడు అంతర్జాతీయ దర్జీల దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

కుటుంబ పోషణ భారంగా మారడంతో

భర్త కొన్నేళ్ల కిందట చనిపోయారు. కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారిన సమయంలో టైలరింగ్ నేర్చుకున్నాను. గత ఏడేళ్లుగా ఉపాధి పొందుతున్నాను. పిల్లలను చదివించుకుంటున్నాను. - కోటేశ్వరమ్మ(ఎస్ఎస్ఎస్ కాలనీ)

జీవనోపాధికి మార్గం సుగమం

నా భర్త ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నారు. ఇద్దరు పిల్లలున్నారు. భర్త సంపాదనే కాకుండానే నేను సంపాదించాలనే ఉద్దేశంతో టైలరింగ్ నేర్చుకున్నాను. కుట్టు మిషన్ పొందిన తర్వాత చిన్నగా దుస్తులు కుట్టడం ప్రారంభించాను. గత ఐదేళ్లుగా టైలరింగ్ ద్వారా కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నాను. భర్తకు సహకారంతోపాటు పిల్లల చదువులకు సంపాదించడం సంతోషంగా ఉంది. - అక్తరున్నీసా(మౌలానగర్)

వందకుపైగా కుట్టుమిషన్లు అందించాం..

టైలర్ల దినోత్సవాన్ని గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నాం. ఔత్సాహికులకు ప్రోత్సాహకంగా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ పని ప్రారంభించాం. అందుకు దాత సుబ్బారావు ముందుకు వచ్చి సహకారం అందించారు. మిషన్లు పొందిన మహిళలు ప్రస్తుతం దుకాణాలు పెట్టుకోవడం, ఇంటి వద్ద టైలర్లుగా రాణిస్తున్నారు. - బాషా(అధ్యక్షుడు, ది గొల్లపూడి టైలర్స్ సంక్షేమ సంఘం)

బస్టాండ్ ఆవరణలో డ్వాక్రా బజార్ ప్రారంభం

స్థానిక మహిళలతో మాట్లాడుతున్న విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ డిపార్చర్ బ్లాక్‌కు ఎదురుగా అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని డ్వాక్రా బజార్‌ను ప్రారంభించారు. శనివారం నుంచి 45 రోజుల వరకు నిత్యం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ డ్వాక్రా బజారులో 26 జిల్లాలు 16 రాష్ట్రాల చేతి వృత్తుల వారు దుకాణాలు ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వృత్తి పన్ను చెల్లింపులపై నిబంధనలు తప్పనిసరి

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు, పక్కన డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు ధనూరి, సత్యనారాయణ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వృత్తి పన్ను చెల్లింపులపై ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వాణిజ్య పన్నుల విభాగం పార్కు రోడ్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పాతబస్తీ శివాలయం వీధిలోని బెజవాడ జ్యువెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో వృత్తి పన్ను చెల్లింపులపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో స్థానిక సంస్థలు వసూలు చేసే వృత్తి పన్నును 2025 నుంచి ప్రభుత్వం వాణిజ్య విభాగానికి అప్పగించిందన్నారు. తమ వద్ద నున్న డేటా ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాల్సిన వివరాలు సంబంధిత వర్గాలను సంప్రదించి చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒక చోట పని చేస్తున్న వారి ఆధార్ కార్డు, పాన్ కార్డు, వారి వేతనం ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈసందర్భంగా పలువురు వ్యాపారులు అడిగిన ప్రశ్నలకు వాణిజ్య పన్నుల విభాగం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు ధనూరి, సత్యనారాయణ, సీనియర్ అకౌంటెంట్ గఫూర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో బెజవాడ జ్యువెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొర్రా వెంకట కృష్ణారావు, విజయవాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోన శ్రీహరి సత్యనారాయణ, కేఎస్ఆర్ నాయుడు, ఉపాధ్యక్షుడు పి.రామారావు పాల్గొన్నారు.

ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సత్తా

బృందానికి బహుమతి అందిస్తున్న ఐజీపీ రాజకుమారి తదితరులు

భవానీపురం, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోని ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు గత కొన్ని రోజులుగా కృష్ణా జిల్లాలోని కొండ పావులూరులో జరుగుతున్న వివిధ రకాల విన్యాస పోటీలు శుక్రవారం ముగిశాయి. వీటిల్లో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో ఒడిశా.. పదో బెటాలియన్ ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం ద్వితీయ స్థానాన్ని సాధించింది. త్వరలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ముగింపు కార్యక్రమంలో ఐజీపీ బి.రాజకుమారి అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు.

ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

స్వాధీనం చేసుకున్న సంచులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ప్లాస్టిక్ చేతి సంచులు విక్రయించే దుకాణాలపై నగర పాలక సంస్థ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కొన్నాళ్లుగా నిషేధిత సంచుల విక్రయాలు దుకాణాల్లో జోరుగా సాగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించకపోవటంతో పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న వాటి వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ వాటి విక్రయాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సీఎంహెచ్‌వో కె.అర్జునరావు నేతృత్వంలో శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ఆకస్మిక దాడులు చేశారు. 4వేల కేజీలు(నాలుగు టన్నులు) ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను సీజ్ చేసి రూ.3లక్షల జరిమానా విధించారు. అత్యధికంగా 37వ డివిజన్‌లోని దుకాణాల్లోనే సంచులను స్వాధీనపరచుకున్నారు. సీఎంహెచ్‌ఓ అర్జునరావు మాట్లాడుతూ ప్రజలు పర్యావరణ హితమైన వస్త్ర సంచులు, జనపనార సంచులు, కాగితపు సంచులు మాత్రమే వాడాలన్నారు.

ఆటోలో మర్చిపోయిన కెమెరాల బ్యాగ్ అప్పగింత

మల్లేశ్వరరావుకు బ్యాగ్ అప్పగిస్తున్న వన్‌టౌన్ రైటర్ నాగరాజు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆటోలో మర్చిపోయిన రూ.1.50 లక్షలు విలువ చేసే కెమెరాలు ఉన్న బ్యాగ్‌ను వన్‌టౌన్ పోలీసులు ఆరు గంటల వ్యవధిలో గుర్తించి బాధితుడికి శుక్రవారం అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామవరప్పాడుకు చెందిన వీడియోగ్రాఫర్ మల్లేశ్వరరావు కాళేశ్వరరావు మార్కెట్‌కు ఆటోలో వచ్చాడు. ఈ క్రమంలో కెమెరాలు ఉన్న బ్యాగ్‌ను అందులో మరచిపోయాడు. దీంతో వెంటనే వన్‌టౌన్ సీఐ గుణరామ్‌ను కలిసి జరిగిన విషయంపై ఫిర్యాదు చేశారు. స్పందించిన సిబ్బంది కాళేశ్వరరావు మార్కెట్ సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఆటోను గుర్తించి డ్రైవర్ వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆరు గంటల వ్యవధిలో తిరిగి విలువైన కెమెరాలు దొరకడంతో వీడియోగ్రాఫర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. రైటర్ నాగరాజు మల్లేశ్వరరావుకు బ్యాగ్ అప్పగించారు.

'జగన్ పాలనలో క్రీడాకారులకు చేసిందేమీ లేదు'

మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు, చిత్రంలో శాప్ బోర్డు సభ్యులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జగన్ ఐదేళ్ల పాలనలో బ్యాట్ పట్టుకొని ఫొటోలు దిగడం తప్ప.. క్రీడాకారులకు చేసిందేమీ లేదని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. విజయవాడ శాప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి వైకాపా పాలనలో యర్రాజి జ్యోతి వంటి అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌కి కనీస గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడలకు వేదికగా విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియం రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామన్నారు. ఖేలో ఇండియా నిధులతో చేపట్టిన స్టేడియం పనులకు వచ్చే నెల 4వ తేదీ టెండరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. విశాఖ వేదికగా త్వరలో సినీ హీరోలు, ఎమ్మెల్యేల మధ్య ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి రెండో విడత క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. శాప్ చరిత్రలోనే కాకుండా దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో భారీ స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారన్నారు. వచ్చే నెల 6న జరిగే లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

బంగారు.. వెండి ఆభరణాల చోరీ

చిట్టినగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనానికి తగిలించిన హ్యాండ్ బ్యాగు మాయమైందని కొత్తపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందింది. ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి ముత్యాలమ్మ చెరువు ప్రాంతంలో నివసించే షేక్ సిరాజుద్దీన్ గొల్లపూడి వన్ సెంటర్‌లో ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నారు. ఈనెల 26వ తేదీన చిట్టినగర్ సమీపంలోని అల్లీనగర్, అప్పికట్ల జోసఫ్ వీధిలోని బావమరిది సాధిక్ హుస్సేన్ ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. అనంతరం రాత్రి 12.45 గంటల సమయంలో ఇంటికి వెళ్దామని బయటకు వచ్చి తన ద్విచక్ర వాహనానికి బ్యాగ్ తగిలించాడు. అందులో అతని భార్య హ్యాండ్ సంచి ఉంది. ఈలోపు బావమరిది ఒకసారి ఇంట్లో రమ్మని పిలవడంతో లోపలికి వెళ్లారు. పది నిమిషాల అనంతరం తిరిగి వాహనం వద్దకు వచ్చేలోగా సంచిలోని హ్యాండ్ బ్యాగు కనిపించలేదు. దానిలో రూ.1500 నగదు, బంగారం చెవిదిద్దులు-2 జతలు, వెండి పట్టీలు-జత, వెండి ఉంగరాలు-2, వెండి చెవిదిద్దులు-జత ఉన్నాయి. దీంతో బాధితుడు ఫిర్యాదు చేయగా నేరవిభాగం పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఓబీసీ డిమాండ్ల సాధనకు 16న పార్లమెంట్ ముట్టడి

సీతారాంపురం, న్యూస్‌టుడే: సమగ్ర జన గణనలో భాగంగా ఓబీసీ కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. వచ్చే నెల 16న పార్లమెంట్ ముట్టడిస్తామని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. సీతారాంపురంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 52 శాతానికిపైగా జనాభా కలిగిన ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో ఓబీసీ రిజర్వేషన్ల బిల్లు వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రథమ వర్ధంతి
మీ ఆశయాలు చిరస్మరణీయం.. సదా మీ స్మృతులతో..



జననం : 13-02-1934
మరణం : 12-03-2025
కీ॥శే॥ శ్రీ కొనకళ్ళ వెంకట రామారావు గారు
భార్య : కొనకళ్ళ జానకీకాళికాంబ (లేటు)
కుమారులు — కోడళ్ళు
కొనకళ్ళ వెంకట రత్నకుమార్ - లీలావతి
కొనకళ్ళ జగన్మోహనరావు (లేటు) - సీతామహాలక్ష్మి
కొనకళ్ళ లోకేశ్వరరావు (లేటు) - శశికళ
కొనకళ్ళ హేమసుందర రత్నాకర్ - మిత్రవింద
కొనకళ్ళ దామోదర గుప్త - సుప్రియలక్ష్మి
అల్లుళ్ళు — కుమార్తెలు
గుడివాడ ప్రకాశరావు - గంగాశివ నాగలక్ష్మి
వేములు వెంకటేశ్వరరావు - చంద్రకళ
మనుమరాండ్రు, మనుమలు: గాయత్రీ శ్రీవర్షిణి, నవ్య, హర్షవర్ధన్, హరిణి సుప్రజ వరప్రధాయిని, వెంకట వేదాంత హర్షిత్, నాగ అలేఖ్య, వెంకట స్పందన మరియు కుటుంబ సభ్యులు
కొనకళ్ళ వెంకట శేషావతారం & సన్స్
శ్రీ లక్ష్మీ నర్సింహ ఇండస్ట్రీస్, కాళేశ్వరి స్టీల్స్
సంవత్సరీకము: ది. 28-02-2026 శనివారం: ఊన ఆబ్దికము మ. 12 గం॥లకు ఇష్ట బంతి ది. 01-03-2026, ఆదివారం మొదటి ఆబ్దికము భవానిపురం, ప్రగతి న్యూ HIG; H.B. కాలనీ, 7వ లైన్ HIG; 5II లోని మా స్వగృహమునందు జరుగును

(c) eenadu

విజయవాడ మధ్య

ధర వరలు

వంకాయలు-16/18, టమాటా-13, బెండ-18, పచ్చిమిర్చి-38, కాకర-26, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-26, దొండ-24, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-22, దోస-24, సొర-8/7, పొట్ల-25, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-70, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట) - 2.50, కంద-40, బీట్ రూట్-24, కీరదోస-35, బీన్స్-50, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను) - 36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి - 20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

జూనియర్ కళాశాలను అప్‌గ్రేడ్ చేయండి

శాసనసభలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, పాయకాపురం జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్న అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒక్కటే మాత్రమే ఉందని వివరించారు. ఇక్కడ అత్యధికులు పేద కుటుంబాలు ఉంటున్నాయని, పై చదువులు చదవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలను రూ.20 కోట్ల ఖర్చుతో డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చేయవచ్చన్నారు. గతంలో ఈ కళాశాలలోనే మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు.

విద్యార్థుల యుక్తి.. విజ్ఞాన శక్తి

మధురానగర్, అజిత్‌సింగ్‌నగర్, ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

విజ్ఞాన శాస్త్రం కొత్త పుంతలు తొక్కుతోంది. నూతన ఆవిష్కరణలు తెరపైకి వస్తున్నాయి. చిన్నారుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయులు ప్రయత్నిస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీస్తున్నారు. పిల్లలతో ప్రాజెక్టులు తయారు చేయించి వివిధ ప్రాంతాల్లో నిర్వహించే పోటీల్లో ప్రదర్శించేలా గురువులు చొరవ చూపుతున్నారు. నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా కొన్ని ప్రాజెక్టులపై కథనం.

వినూత్నం... వాటర్ సైకిల్

నీరు ఆవిరిగా మారడం... ఆవిరి తిరిగి మేఘాల్లోకి చేరడం.. తరువాత వర్షంలా కురవడం.. ఆ వాన నీటిని మొక్కలు పీల్చుకోవడం.. తరువాత అవి ఆవిరిని విడుదల చేయడం.. ఇలా ప్రక్రియ కొనసాగుతుంది. నీరు ఓ సైకిల్‌లా తిరుగుతూ ఉంటుంది. దానినే వాటర్ సైకిల్ అంటున్నారు సత్యనారాయణపురం ఏకేటీపీఎం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎం.అమృత, పి.సిరివర్ధిని, ఎస్.మోక్షిత.

భూకంపాలు తెలియజేసే అలారం

భూకంపాలు వచ్చినపుడు ప్రకంపనలు వస్తాయి. వాటిని గుర్తించి హెచ్చరించేందుకు ప్రత్యేక అలారం వ్యవస్థను రూపొందించారు ఏకేటీపీఎం పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎస్.శంకర నారాయణ, పి.హేమంత్, ఆర్.రోహిత్. చిన్న ప్రకంపనలను సైతం గుర్తించి అలారం మోగేలా దీనిని రూపొందించారు. పెద్ద అపార్ట్‌మెంట్లు, నివాసాల్లో వినియోగించుకుంటే ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి ఉపయోగపడుతుంది.

పాము కాటు నుంచి రక్షించే కర్ర

మన దేశంలో ఏటా 48,000- లక్ష మంది రైతులు పాము కాటు వల్ల మరణిస్తున్నారని అంచనా. అన్నదాతలను పాము కాటు నుంచి రక్షించేలా ఎలక్ట్రానిక్ వైబ్రేషన్ కర్ర రూపొందించారు ప్రకాశం జిల్లా దర్శిలోని ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు పి.తమన్ తేజ, కె.శాలెంరాజు, కె.రామారావు

ఓజోన్ పొరకు రక్షణ..

కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతిని.. సూర్య కిరణాలు మనకు నేరుగా తాకడం వల్ల చర్మ వ్యాధులు వస్తున్నాయి. అందువల్ల ఫ్యాక్టరీలు, వాహనాల కాలుష్యం నివారణకు చేపట్టాల్సిన కార్బన్ ప్యూరిఫికేషన్ ప్రక్రియపై అనకాపల్లి జిల్లా ఆరిపాక ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఎం.మాధురి, కె.వర్షిణి, ఎస్.కోమలిక వివరించారు.

ప్లాస్టిక్ నుంచి ఇంధనాల తయారీ

ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి విష వాయువులు రాకుండా రియాక్టర్‌లో కరిగించి ద్రవ రూప ఇంధనం, బ్యాటరీలు, ఈథేన్ వంటి మండే వాయువులను తయారు చేయవచ్చని బాపట్ల జిల్లా చుండూరు బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులు పి.కృపాకల్యాణ్, వి.జాన్ విలియం, జి.వెంకటమోహన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు...

మానవ తప్పిదాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో 'సౌరశక్తితో పనిచేసే ఆటోమెటిక్ బ్రేకింగ్ సిస్టమ్' ప్రాజెక్టు తయారు చేశారు అజిత్‌సింగ్‌నగర్ ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు. వాహనం ముందున్న అడ్డంకిని సెన్సార్ గుర్తించిన వెంటనే, డ్రైవర్ జోక్యం లేకుండానే బ్రేకులు పడేలా నమూనా రూపొందించారు. ఈ ప్రాజెక్టును పది, తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.పవన్ కుమార్, కె.ప్రేమనాథ్, పి.ఖాసిహుస్సేన్‌ఖాన్ కలిసి తయారు చేశారు. దీని వల్ల ప్రమాదాలు తగ్గడమే కాకుండా, ఇంధన ఆదా, కాలుష్య నియంత్రణ సాధ్యపడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.

ధాన్యం తడిచిపోకుండా..

ధాన్యం ఆరబోసినప్పుడు అకస్మాత్తుగా వర్షం పడి రైతులు నష్టపోతున్నారు. సెన్సార్ ద్వారా వాన రాకను గుర్తించి ఆటోమెటిక్‌గా ధాన్యంపై టార్పాలిన్ కప్పి ధాన్యం తడవకుండా చేసే నమూనాను పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం రేలంగి పాఠశాల విద్యార్థులు పి.పాండు, జి.పవన్ ప్రదర్శించారు.

ఏఐవైఎఫ్ పదవికి రాజేంద్రబాబు రాజీనామా

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు పరుచూరి రాజేంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీపీఐ రాష్ట్ర నాయకత్వం... పార్టీ విధానాలకు వ్యతిరేకంగా కొన్ని పార్టీలు, వ్యక్తుల కోసం పని చేస్తూ కులాలు, మతాల పేరుతో విభజిస్తున్నట్లు ఆరోపించారు. పార్టీని కొంత మంది వ్యక్తుల చేతుల్లో బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాడర్‌తో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

ఓబీసీ డిమాండ్ల సాధనకు 16న పార్లమెంట్ ముట్టడి

సీతారాంపురం, న్యూస్‌టుడే: సమగ్ర జన గణనలో భాగంగా ఓబీసీ కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. వచ్చే నెల 16న పార్లమెంట్ ముట్టడిస్తామని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. సీతారాంపురంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 52 శాతానికిపైగా జనాభా కలిగిన ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో ఓబీసీ రిజర్వేషన్ల బిల్లు వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీలను సామాజికంగా, రాజకీయంగా అణచివేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓబీసీ అంశాలపై పార్లమెంట్‌లో ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా వచ్చే నెల 17న ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వచ్చే నెల 18న దిల్లీలో ఓబీసీల జాతీయ సదస్సు ఉంటుందని, వివిధ రాష్ట్రాల ఓబీసీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో నాయకులు చాటపర్తి పోసిబాబు, సుబ్బారావు, దేవరకొండ రమాదేవి, యు.పేరయ్య, ఎం.శివనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంగిరేకుల వరప్రసాద్ యాదవ్

ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం బీఆర్‌టీఎస్ రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 'ప్రతి నెలా ప్రజా సేవల ప్రతిబింబం, విజన్ యాక్షన్ ప్లాన్ 2047' జనవరి సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గాన్ని 2047 నాటికి ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలు, పీ4 కింద అందిస్తున్న ఆర్థిక సహాయాల వివరాలు పుస్తకంలో పొందుపరిచినట్లు చెప్పారు. కార్యక్రమంలో బొండా సిద్ధార్థ, ఘంటా కృష్ణమోహన్, వెంకట్, ఎస్.కె.గౌస్, కొమ్మినేని సురేష్, గొట్టుముక్కల వెంకీ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, సిద్ధార్థ, కృష్ణమోహన్, గౌస్, వెంకట్ తదితరులు.

ఉగాది వేడుకలకు మంత్రికి ఆహ్వానం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: డెమోక్రటిక్ పీఆర్‌టీయూకు అనుబంధంగా పని చేస్తున్న జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్... ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విద్యా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, మార్చిలో నిర్వహించే ఉగాది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని సేవాదళ్ జాతీయ కన్వీనర్ డి.శ్రీను మంత్రి కందుల దుర్గేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మంత్రిని కలిశారు. విజయవాడ కేంద్రంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మంత్రికి వివరించారు. డైరీ అందజేసి మంత్రిని సత్కరించారు. జనసేన నాయకుడు శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: యూరో కిడ్స్ ప్లేస్కూల్ వార్షికోత్సవం శుక్రవారం హనుమంతరాయ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వైద్యులు వెంకట రమణ, వినోద్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ ప్రసన్నరెడ్డి బహుమతులు అందజేశారు.

యూపీఐ చెల్లింపులో పొరపాటు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: యూపీఐ చెల్లింపులో భాగంగా ఒకరికి బదులు మరొకరికి వెళ్లిపోయిన డబ్బులను సైబర్ క్రైం పోలీసులు వెనక్కి తెప్పించి యజమానికి ఇప్పించారు. అసిస్టెంట్ లోకో పైలట్‌గా పని చేస్తున్న వేముల అరుణ్‌కుమార్ శుక్రవారం ఉదయం ఓ నంబరుకు రూ.33,200 పంపించారు. పొరపాటున ఓ నంబరుకు బదులు మరో నంబర్ నమోదు చేయడంతో డబ్బులు వేరే వ్యక్తికి పోయాయి. విషయాన్ని గుర్తించి ఆ నంబరుకు ఫోన్ చేసి చెప్పారు. ఆ తరువాత అవతలి వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఏం చేయాలో తోచక సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ❖ సైబర్ క్రైం పోలీసులు డబ్బులు వెళ్లిన చరవాణి నంబరు వివరాలు తీశారు. నున్నకు చెందిన దుర్గాప్రసాద్‌గా గుర్తించారు. సైబర్ నేరాల విచారణకు ప్రతి స్టేషన్‌లో ఒక అధికారి, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు శుక్రవారమే ఏర్పాటు చేశారు. నున్న స్టేషన్‌లో సైబర్ నేరాలకు ఇన్‌ఛార్జిగా నియమితులైన ఎస్సై సోనియాకు కేసు అప్పగించారు. ఆమె నున్న గ్రామానికి వెళ్లి దుర్గాప్రసాద్ చిరునామా తెలుసుకుని అతన్ని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. దుర్గాప్రసాద్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిగా గుర్తించారు. అతని నుంచి డబ్బులు అసిస్టెంట్ లోకో పైలట్‌కు ఇప్పించారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో ఘర్షణ

మధురానగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ గంగానమ్మ గుడి సెంటరులో గురువారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణ గొడవకు దారి తీసింది. లెనిన్ సెంటరులో ఉండే బూదాల సురేష్‌బాబు పూల అలంకరణ చేస్తుంటారు. గురువారం రాత్రి 8.15 గంటల సమయంలో గంగానమ్మ గుడి వద్ద రోడ్డు దాటుతుండగా ఆటో వచ్చి ఢీ కొట్టింది. అదేమని ప్రశ్నిస్తే.. ఆటోడ్రైవర్ ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. అడ్డువచ్చిన బంగారునాయుడు అనే వ్యక్తిని కూడా కొట్టడంతో అక్కడ ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. గాయాలైన సురేష్‌బాబు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

❖ ప్రయాణికుల కోసం ఎదురు చూస్తున్న తనపై ఒక వ్యక్తి దాడి చేసినట్లు ఆటోడ్రైవర్ ఎండీ సూరజ్ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీ అండ్ టీ కాలనీకి చెందిన సూరజ్ గంగానమ్మ గుడి వద్ద ఆటో నిలిపి ఉంచగా.. ఒక వ్యక్తి అక్కడికి వచ్చి అకారణంగా తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేమని ప్రశ్నిస్తే.. అతను ఫోన్ చేయగానే 50 మంది వరకు వచ్చి తనను కొట్టి ఆటోను ధ్వంసం చేసినట్లు వాపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'కీలక మార్గాలను విస్మరించడం తగదు'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల భాగస్వామ్య సదస్సులో కొన్ని కీలకమైన మార్గాలను విస్మరించడం విస్మయానికి గురి చేసిందని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్‌కు ఒక లేఖ రాసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. నోవోటెల్ హోటల్ నుంచి నిడమానూరు గ్రామం వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను మెట్రో ప్రాజెక్టు బూచిగా చూపించి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దాన్ని విస్తరిస్తే నగరంలోని ట్రాఫిక్‌పై లోడ్ తగ్గుతుందని, రాకపోకలు సజావుగా సాగుతాయని తెలిపారు. జాతీయ రహదారుల శాఖ చేపట్టే ప్రాజెక్టుల్లో ప్రాధాన్య క్రమంలో ఆ భాగాన్ని కూడా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ తూర్పు బైపాస్ నిర్మాణానికి తగిన అనుమతులు, నిధులు కేంద్రం నుంచి తీసుకురావాలని కోరారు.

శారదా డిగ్రీ కళాశాల
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్, విజయవాడ. Ph: 2430406
B.A., B.Com (General / Computers), B.Sc. (Computers, ELE, VC, Data Science, Artificial intelligence)

ప్రకటన

నా క్లయింట్ శ్రీ సోము దుర్గయ్య (లేట) గారి దత్తత కుమారుడు సోము సురేష్ కుమార్ వయస్సు 66 సం॥లు గాంధీ నగర్, సన్యాసిరాజు వీధి కాపురస్థులు విజయవాడ నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింట్ ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్డు దాఖలా స్థిరాస్తిని దత్తత ద్వారా రిజిష్టర్డు వీలునామా రీత్యా సర్వహక్కులతో సంక్రమించి, విజయవాడ గాంధీనగర్, సన్యాసిరాజు వీధి మరియు కృష్ణమూర్తి వీధుల మధ్య గల చ॥గలు 967.5 ల స్థిరాస్తిని సర్వహక్కులతో అనుభవించుచూ అందలి చ॥గ 800 స్థిరాస్తిలో శ్రీ గౌరి శంకర్ హైట్స్ అను పేరుతో అపార్ట్‌మెంట్ నిర్మాణం అభివృద్ధికి ఇచ్చి అనుభవించుచున్నారు. మరియు మిగిలిన 167.5 చ॥గజముల స్థిరాస్తి నందు ద్వారకామాయి అను గృహమును తన సొంతసొమ్ముతో నిర్మించుకొని పూర్తి హక్కులతో అనుభవించుచున్న తనకు తప్ప మరెవరికీ ఏ విధమైన హక్కులు లేవు. ఈ స్థిరాస్తి పై తనఖాలు, అప్పులు, అగ్రిమెంటులు ఎవరైనా చేసిన ఎడల అవి చెల్లనేరవు.

షెడ్యూలు: తూర్పు: కృష్ణమూర్తి వీధి 20 అడుగుల వెడల్పు గల వీధి, దక్షిణం: చుక్కపల్లి అరుణ్ కుమార్ గారి ఆస్తి హద్దు, పడమర: 40 వ.అడుగుల సన్యాసిరాజు వీధి హద్దు, ఉత్తరం: చుక్కపల్లి అమర్ కుమార్ ఆస్తి హద్దు. ఈ హద్దుల మధ్య గల 967.5 గల స్థిరాస్తి గాంధీనగర్ రెవెన్యూ హద్దు నెం. బ్లాక్ నెం.3 ఎమ్‌టియస్ నెం.886/2 రు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ డోరు నెం.26-13-46.

వెలగా సురేష్, అడ్వకేట్
లోటస్ ల్యాండ్ మార్క్, సెక్టార్ నెం.1, రోడ్ నెం.7, విల్లా నెం.11, అయోధ్య నగర్, విజయవాడ-3,
సెల్: 9912119999

Court Notice

In the Court of the XIVth addl. District court Cum Addl. family Court at Vijayawada
G.W.O.P No: 5/2026

Between:-
సామంతపూడి సుధ, భర్త లేట వెంకట రవీంద్ర వరప్రసాదరాజు, డోర్ నెం:21-1-30/ఎ, అమ్మిరాజు వీధి, ముత్యాలంపాడు, విజయవాడ-11, ఎన్టీఆర్ జిల్లా. ....పిటీషనరు

మరియు

నిల్.....................రెస్పాండెంట్సు

పై నెంబరు పిటీషన్ లో పిటీషనరు తన పైనెవరు కుమార్తె అయిన సామంతపూడి గాయత్రి గారికి వారసత్వంగా వచ్చిన యీదిగువ షెడ్యూలు ఆస్తిని సదరు గాయత్రి గారి భవిష్యత్తు,విద్యను దృష్టిలో పెట్టుకొని వాటి అవసరముల నిమిత్తం యీ దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు పర్మిషను కోరుతూ దాఖలు కాబడిన పిటీషను శ్రీకోర్టు వారు నోటీసు ఉత్తర్వులు జారీచేసి ది.09-03-2026వ తేదీకి వాయిదా వేసినారు.కనుక ఈ జనరల్ పబ్లిక్ నోటీసుపై ఎవరికైనా అభ్యంతరములు వున్నయెడల సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. జేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించెదరని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

మైనరు వాటా అమ్మబడు షెడ్యూలు ఆస్తి :-
ఎన్టీఆర్ జిల్లా,(లోగడ కృష్ణాజిల్లా),విజయవాడ జిల్లా రిజిష్ట్రారు వారి పరిధిలోని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని, విజయవాడ, ముత్యాలంపాడు, అమ్మిరాజు వీధి,లోని డోర్ నెం: 21-1-42, అసెస్‌మెంట్ నెం: 130014, (క్రొత్త అసెస్‌మెంట్ నెం:1073054620, ఎన్.టి.యస్ నెం:32, బ్లాక్ నెం:31,రెవిన్యూ వార్డు నెం: 15 లోని 1/4 అవిభక్త వాటా 33.13 చ.గలు అవిభక్త వాటా మొత్తం 132-545చ.గ (110.82 చ.మీలు)లందులోని ఫ్లాట్‌నెం:1 ఫస్ట్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాలో 810 చ.అ లు లో కామన్ ఏరియా లో 200 చ.అలు మరియు పార్కింగ్ 20చ.అ లు తో సహా ఆస్తికి హద్దులు:- తూర్పు :రోడ్డు దక్షిణం:సామంతపూడిపెద్దిరాజు గారి ఆస్తి పడమర: కొలవెన్ను నాగలక్ష్మి గారి ఆస్తి, ఉత్తరం:రోడ్డు పైహద్దుల మధ్య1/4 వాటా 33.13 చ.గలు స్థలం అన్ని యీజ్‌మెంట్ హక్కులతోసహా
మార్కెట్ విలువ 2,35,625/-
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 09-03-2026

Vijayawada, Dt.26.02.2026
ఇట్లు:- వలివేటి లక్ష్మీనారాయణ యం.మల్లిఖార్జున రెడ్డి పిటీషనరు తరుపు న్యాయవాదులు, గవర్నరుపేట,విజయవాడ-520002.

కళాకారులు, సమాజ సేవకులకు సత్కారం అభినందనీయం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: సమతా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో ప్రముఖ రంగ స్థల కళాకారుడు చింతా కృష్ణమూర్తి వర్ధంతి సభ, సమితి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గోళ్ల నారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రంగ స్థల కళాకారుడు దంగేటి సూర్యప్రకాశరావుకు 'రంగస్థల యశస్వి', సంఘ సేవకుడు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామకృష్ణకు 'ఉద్యోగి రత్న' బిరుదు ఇచ్చి సత్కరించారు. పౌరాణిక కళాకారుడు జొన్నలగడ్డ విజయకుమార్‌ను ఘనంగా సన్మానించారు. రచయిత, నిర్మాత, దర్శకుడు మాదాల గోపాలకృష్ణకు 'రంగ సింహ' చింతా కృష్ణమూర్తి అభినందన పురస్కారం అందించారు. కార్యక్రమానికి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ ఎ.వి.శేషసాయి, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏఎండీ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ.. కళాకారులు, సమాజ సేవకులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎక్స్ రే ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయులు, వేముల హజరత్తయ్య పాల్గొన్నారు.

దంగేటి సూర్యప్రకాశరావును సత్కరిస్తున్న ఇంతియాజ్, జస్టిస్ ఏవీ శేషసాయి, జస్టిస్ సోమయాజులు తదితరులు

అలరించిన నాటక ప్రదర్శన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మకత సమితి సౌజన్యంతో చింతా వెంకట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం (అడవి సన్నివేశం) ప్రేక్షకులను ఆకట్టుకుంది. శుక్రవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళా వేదికపై జై శబరీష కళా నాట్య మండలి ఆరో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు పి.వి.ఎన్.కృష్ణ పాల్గొని మాట్లాడుతూ... నాటకానికి జీవం పోసినట్లు ప్రదర్శించారని కొనియాడారు. పౌరాణిక రంగస్థల కళాకారుడు అగురు త్రినాథ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాకారుడు సామవేదం బాలసుబ్రహ్మణ్యంను సన్మానించారు. నటులు గుమ్మడి జీవన్ కుమార్, విజయకుమార్, జీవీ రంగారెడ్డి, నిమ్మగడ్డ ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

నాటకంలో ఓ సన్నివేశం

అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్

సీతారాంపురం, న్యూస్‌టుడే: ప్రపంచ అరుదైన వ్యాధుల దినం సందర్భంగా అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేషన్ (ఏఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్థానిక బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కళాశాల వద్ద శుక్రవారం '3కే రన్ ఫర్ రేర్-2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌డీవో స్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభారాణి సుంకర మాట్లాడుతూ. ..అరుదైన వ్యాధులపై అవగాహనకే రన్ నిర్వహించామని తెలిపారు. కండర క్షీణత (మస్కులర్ డిస్ట్రోఫీ), స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) వంటి అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధిత పిల్లలు, కుటుంబ సభ్యులకు సామాజిక మద్దతు అవసరాన్ని తెలియజేయడం, సమాజంలో చైతన్యం పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎస్ఎంఏతో బాధ పడుతున్న చిన్నారి పునర్విక వంటి అనేక మంది పిల్లలు ఖరీదైన చికిత్స, వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి పిల్లలకు సమాజం నుంచి ఆర్థిక, నైతిక మద్దతు ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న శోభారాణి సుంకర

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విచారణ చేస్తున్న న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు విచారణ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 17 మందిపై నమోదు చేసిన కేసులను విచారించి రూ.3,150 జరిమానా విధించారు. అధికారులు మాట్లాడుతూ రహదారులపై చెత్తవేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినా, రహదారులపై జంతువులను ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు డి.సోమరాజు, శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నుంచి రక్షణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా, నీరు నిలిచి ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని రాధానగర్, తదితర ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కామేశ్వరరావు మాట్లాడుతూ కూలర్లు, పూలకుండీల్లో నీటిని తరచుగా మార్చాలని పేర్కొన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమ తెరల వినియోగం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. శానిటరీ, మలేరియా ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది ప్రదర్శన

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం దొరుకుతోందని తెదేపా నాయకుడు బొండా సిద్ధార్థ అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. సిద్ధార్థ మాట్లాడుతూ... ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శాసనసభలో అభివృద్ధి అంశాలపై గళమెత్తడమే కాకుండా, కార్యాలయ స్థాయిలో ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులతో సమన్వయం చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ప్లాస్టిక్ చేతి సంచులు విక్రయించే దుకాణాలపై నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కొన్నాళ్లుగా నిషేధిత సంచుల విక్రయాలు దుకాణాల్లో జోరుగా సాగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించకపోవటంతో పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న వాటి వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ వాటి విక్రయాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సీఎంహెచ్‌వో కె.అర్జునరావు నేతృత్వంలో శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు ఆకస్మిక దాడులు చేశారు. 4వేల కేజీలు(నాలుగు టన్నులు) ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను సీజ్ చేసి రూ.3లక్షల జరిమానా విధించారు. అత్యధికంగా 37వ డివిజన్‌లోని దుకాణాల్లోనే సంచులను స్వాధీనపరచుకున్నారు. సీఎంహెచ్ఓ అర్జునరావు మాట్లాడుతూ ప్రజలు పర్యావరణహితమైన వస్త్ర సంచులు, జనపనార సంచులు, కాగితపు సంచులు మాత్రమే వాడాలన్నారు.

న్యాయవాదులకు ఉచిత వైద్య పరీక్షలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం న్యాయవాదులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల పరీక్షలు ఉచితంగా చేశారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు తదితరులు శిబిరాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ మోహన్స్ డయాబెటిక్ స్పెషాలిటీ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరిగాయి.

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానము
మాచవరం, విజయవాడ-4. ఎన్.టి.ఆర్. జిల్లా

సీల్డ్ టెండర్లు కొరకు ప్రకటన

ఎన్.టి.ఆర్. జిల్లా, మాచవరం నందు వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానమునకు ఈ క్రింద తెలిపిన వివిధ వస్తు సామగ్రిని ఒక సంవత్సర కాల పరిమితికి సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. స్వామి వారి లాకెట్ చేతి కంకణములు, లామినేషన్ ఫొటోలు, రౌండ్ స్టిక్కర్లు, స్వామివారి అలంకరణ నిమిత్తం పువ్వుల దండలు సప్లయి చేయు హక్కునకు సీల్డ్ టెండర్ జరుపబడును. టెండరుదార్లు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, పాన్ నెంబర్, ఫోన్ నెంబర్ మరియు వస్తు సేవల పన్ను ఖాతా నెంబర్ (జి.ఎస్.టి) కలిగిన కార్డు నకళ్ళను దేవస్థానము కార్యాలయము నందు సమర్పించి ఈ క్రింద తెలిపిన ధరావత్తులను డి.డి. రూపంలో మరియు టెండర్ షెడ్యూళ్ల కొరకు రూ. 200/-ల నగదు చెల్లించి షెడ్యూళ్ళు పొందవలెను.

వ.నెం	సప్లయి చేయవలసిన వస్తువులు	ధరావత్తు రూ.	కాలపరిమితి
1.	ఎర్రతాడుతో ఆంజనేయ శ్రీ స్వామి లాకెట్, శ్రీ స్వామివారి కంకణాలు	10,000/-	01-04-2026 నుండి 31-03-2027 వరకు అనగా 1 సం॥ కాల పరిమితికి
2.	ప్రతిరోజూ 2 అడుగులు పూలదండలు- చిన్నవి-3, 3 అడుగులు పూలదండలు పెద్దవి-1, పూలమాలలు-15 మూరలు ప్రతిరోజూ	10,000/-	
3.	1. శ్రీ స్వామివారి లామినేషన్ ఫొటోలు 2. శ్రీ స్వామివారి పాకెట్ సైజు ఫొటోలు, 3. శ్రీ స్వామివారి స్టిక్కర్లు	10,000/-	

టెండర్ షెడ్యూళ్ళు ఇచ్చు తేదీలు: ది. 01-03-2026 నుండి ది. 05-03-2026 వరకు, పూర్తిచేసిన టెండర్ షెడ్యూళ్లు స్వీకరించు తేది: 06-03-2026 ఉదయం 10-00 వరకు, టెండర్లు తెరచు తేది: 06-03-2026 ఉదయం 11-00 గం.లకు దేవస్థానం వద్ద. ఇతర వివరముల కొరకు ఆఫీస్ నందు సంప్రదించగలరు.

సోడిశెట్టి కృష్ణప్రసాద్, ఛైర్మన్ **శ్రీమతి పి.లోకేశ్వరి,** కార్యనిర్వహణాధికారిణి
శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానము, మాచవరం, విజయవాడ-4. సెల్: 85003 22239

తూర్పు గోదావరి జిల్లాలో
పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారిన వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రపాల్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై బలంగా మోదడంతో అతను ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకుని వెళ్లిపోతుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్బన్ ఇన్‌ఛార్జ్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడిలో ఒకే పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కమలేశ్వరపురం ఆర్‌ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కోవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లాడు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు ఇటీవల కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆధారంగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం వహించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో... స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వట్లేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికే చట్టబద్ధత లేకపోతే ఎలా?' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. అలాగైతే నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తితిదే బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభా సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జలవనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు ఇచ్చింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవులప్పుడు వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనివల్ల టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకూ అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. ముందుముందు వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. ముందుముందు అదీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేరకు ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్లు అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశవ్యాప్తంగా ఐదు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

ఐఆర్ఆర్ కేసులో అభ్యంతరాల దాఖలుకు గడువు

మార్చి 11వ తేదీకి తదుపరి విచారణ

ఈనాడు - అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అభ్యంతరాలను ఫైల్ చేసేందుకు ఫిర్యాదికి కోర్టు గడువు ఇచ్చింది. వైకాపా హయాంలో సీఐడీ నమోదు చేసిన ఈ కేసు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ఫిర్యాది అయిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతని తరఫున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు. 2024లో సీఐడీ ఫైల్ చేసిన అభియోగపత్రం వివరాలు, 2026లో దాఖలు చేసిన కేసు ఉపసంహరణ పిటిషన్ కానీ తమకు ఇవ్వలేదన్నారు. పోలీసులు కోర్టులో ఫైల్ చేసిన ప్రతి ఉత్తర్వు నకలు ఫిర్యాదికి ఇవ్వాల్సి ఉన్నా.. అందజేయలేదన్నారు. తమకు గత రాత్రి మాత్రమే 450 పేజీల ఆర్‌సీఎస్ ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ, అది చదివి అభ్యంతరాలు ఫైల్ చేసేందుకు గడువు కావాలని కోర్టును శ్రావణ్ కుమార్ కోరారు. ● సీఐడీ తరఫున న్యాయవాది ఉన్నం అఖిల్ చౌదరి వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి ప్రతి పత్రాన్ని ఫిర్యాదికి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా న్యాయాధికారి భాస్కర్‌రావు జోక్యం చేసుకుంటూ.. మరోసారి పరిశీలించి, ఏ పత్రం ఇవ్వాలో అవి ఇస్తామన్నారు. ఫిర్యాది తన అభ్యంతరాలు దాఖలు చేసేందుకు విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేశారు. ● ఆధారాలు ఉన్న ఐఆర్ఆర్ కేసును మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద మూసివేయాలని చూస్తున్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని ఆధారాలు ఉన్న పెద్ద కేసును మూసివేయాలని చూడడం అన్యాయమన్నారు. అధికారంలో ఉన్నామని ఏమైనా చేయొచ్చు అని అనుకోవడం తగదన్నారు.

మ్యూల్ ఎకౌంట్స్ కేసు నిందితుడి లొంగుబాటు వాయిదా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మ్యూల్ ఎకౌంట్స్ కేసులో నిందితుడు సుబ్రమణి రాజా వెంకట్ లొంగుబాటు వాయిదా పడింది. ఈ కేసులో ఏ5గా ఉన్న వెంకట్‌ను పట్టుకునేందుకు విజయవాడ నుంచి సైబర్ క్రైం ప్రత్యేక బృందం చెన్నైలోని తిరువొత్తియార్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. నిందితుడి కుటుంబ సభ్యులకు ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడిని శుక్రవారం విజయవాడ తీసుకువస్తామని అతని తరఫున న్యాయవాది పోలీసులకు తెలిపారు. అయితే శుక్రవారం ఆయన విజయవాడ రాలేదు. సోమవారం వచ్చి లొంగిపోతాడని న్యాయవాది పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతను పట్టుబడితేనే మ్యూల్ ఎకౌంట్స్ కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు అంటున్నారు.

అంతర్ వర్సిటీ పురుషుల చెస్ పోటీలకు 'కేఆర్‌యూ' జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడులోని భారతీదాసన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల చెస్ పోటీలో తలపడే కృష్ణా విశ్వవిద్యాలయం (కేఆర్‌యూ) జట్టును.. ఎంపిక కమిటీ ఛైర్మన్, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రఘురామ్ శుక్రవారం వెల్లడించారు. పి.జ్యోతి కిరణ్, కె.వెంకట సాయి కుమార్‌రెడ్డి, వై.రాజేష్ (కేబీఎన్ కళాశాల), జి.హరిహర రుత్విక్‌రాజ్ (ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల), కోన వెంకట చరణ్ (ఆంధ్రా లయోల కళాశాల), ఎస్.మహేష్ (పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల) జట్టులో స్థానం సాధించారని పేర్కొన్నారు.

క్రీడాకారులతో రఘురామ్, వెంకటేశ్వరరావు, మన్మథరావు, తిలక్

క్రీడాకారులకు టాటా అకాడమీల్లో శిక్షణ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాప్ లీగ్-2026లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయి శిక్షణ అందించేందుకు టాటా స్టీల్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చిందని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఫుట్‌బాల్, హాకీ, ఆర్చరీ బాలబాలికల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఎంపిక చేసి జెంషెడ్‌పూర్‌లోని టాటా అకాడమీల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు టాటా సంస్థ ముందుకు రావడం సంతోషంగా ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ ఎస్.భరణి పేర్కొన్నారు.



ప్రతిభావంతులతో ప్రవీణ్ ఆదిత్య తదితరులు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో వెంకటేశ్వర్లుకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వర్షా లఖ్యాణి

శాస్త్రీయ ఆలోచనల వేదిక సైన్స్ సమగ్ర మహోత్సవ్

ఈనాడు, అమరావతి- ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆవిష్కరణశక్తి, శాస్త్రీయ ఆలోచనలకు విజ్ఞాన ప్రదర్శన వేదికగా నిలిచింది. విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కే26 ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండీ ప్రవీణ్ ఆదిత్య, సైన్స్ సిటీ సీఈఓ కేశినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. వాటిని రూపొందించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తొలుత ప్రవీణ్ ఆదిత్య జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిత్య మాట్లాడుతూ.. చిన్న నాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన విషయాలు తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. చిట్టూరి హైస్కూల్ సెక్రటరీ డి.సుజాత, ప్రిన్సిపల్ హారిక, స్టెమ్ వరల్డ్ ఎండీ సి.క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా.. ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2కే26'కు అరుదైన ఘనత లభించింది. ఫిబ్రవరి 23న.. రెండు గంటల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 'సైన్స్ సమగ్ర మహోత్సవ్' నిర్వహించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. రాష్ట్రంలోని 4,118 పాఠశాలల్లో ఏక కాలంలో 30 వేల మంది విద్యార్థులు ఈ ఘనతలో భాగస్వాములయ్యారు. విజయవాడలోని చిట్టూరి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలో నిర్వాహకులకు.. ఇండియా, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మహోత్సవ్‌లో విద్యార్థుల ప్రాజెక్టులను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిపుణుల జ్యూరీ వడపోసింది. వేల ప్రాజెక్టుల్లో నుంచి జిల్లాకొకటి చొప్పున ఎంపిక చేసింది. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల ఆవిష్కరణ శక్తిని, శాస్త్రీయ ఆలోచనలను వెలికితీసేందుకు ఈ వేదిక తోడ్పడిందని.. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండీ ప్రవీణ్ ఆదిత్య, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు వెల్లడించారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న వారిద్దరూ.. విజేతలకు బహుమతులు అందించారు. రెండు అరుదైన రికార్డులు సాధించడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. విజేతలకు ప్రతిభా పురస్కారాలు, ధ్రువీకరణ పత్రాలు, సమ్మర్ ఇన్నోవేషన్ క్యాంప్‌లో ప్రవేశం.. లాంటి అవకాశాలు కల్పించారు.

విజ్ఞాన ప్రదర్శనకు హాజరైన విద్యార్థులు

మద్యం కేసు నిందితులకు 13 వరకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. వీరి రిమాండ్ గడువు శుక్రవారం ముగియనుండడంతో సిట్ అధికారులు నిందితులను న్యాయస్థానంలో హాజరుపర్చారు. వీరికి రిమాండ్ పొడిగించాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది మెమో సమర్పించారు. దర్యాప్తు పురోగతి గురించి న్యాయాధికారి భాస్కర్‌రావు.. ఐవో శ్రీహరిని అడిగారు. రెండు ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశామని.. కొందరు సాక్షులను విచారించామని చెప్పారు. మార్చి 13 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు. పార్లమెంటు సమావేశాల కోసం కోర్టు నుంచి అనుమతి తీసుకోవడంతో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రాలేదు. కృష్ణమోహన్‌రెడ్డి రాలేదు.. అతని తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ పొడిగింపు తర్వాత నిందితులను విజయవాడ, గుంటూరు కారాగారాలకు తరలించారు. ● బెయిల్ మంజూరు చేసే సమయంలో ఉత్తర్వుల్లో పేర్కొన్న విధంగా పాస్‌పోర్టు అప్పగించారా? అని నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని న్యాయాధికారి ప్రశ్నించారు. తన పాస్‌పోర్టు గడువు తీరిందన్నారు. అయినా కోర్టుకు అప్పగించాల్సిందేనని న్యాయాధికారి అన్నారు. వెంటనే అంజేస్తానని నిందితుడు చెప్పాడు. కారు ప్రమాదంలో తన కాలికి గాయమైందని, ఇబ్బందిగా ఉందని.. ప్రత్యేక వసతులు కావాలని నిందితుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి న్యాయాధికారికి విన్నవించారు. చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లాల్సి ఉందన్నారు. దీనిపై పిటిషన్ వేసుకోవాలని, వైద్య రికార్డులు సమర్పించాలని సూచించారు.

ప్రోత్సహిస్తే పర్యాటక శోభే

నందిగామ గ్రామీణం, కంచికచర్ల, జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

మునేరు, కృష్ణానదీతీరంలో కొలువైన పురాతన పుణ్యక్షేత్రాలు, బౌద్ధక్షేత్రాలతో పర్యాటక ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ క్షేత్రాల్లో వసతులు కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయంతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు.

కృష్ణానది తీరాన వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

ఈ ప్రాంతాల్లో అవకాశం..

జగ్గయ్యపేట మండలం ముక్త్యాల వద్ద కృష్ణానది ఉత్తరవాహినిగా ప్రవహిస్తోంది. ఇక్కడ నదీగర్భంలో శివాలయం వర్షాకాలం మూడు మాసాలపాటు నీటిలో ఉంటుంది. ఒడ్డున భవానీముక్తేశ్వరస్వామి క్షేత్రం ఉంది. ఇక్కడ కృష్ణానదిలో బోటు షికారు ఏర్పాటు చేస్తే పర్యాటకులు పెరుగుతారు. ★ కృష్ణానది ఒడ్డునే వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఉంది. ఇక్కడ బోటు షికారుకు అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా వసతి, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలి. ★ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సమీపంలోని తిరుమలగిరి కొండపై వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ఇక్కడ వల్మీకంలో(పుట్ట) స్వామివారు వెలిశారు. ఇక్కడ వసతులు సమకూరితే ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల భక్తులు వస్తారు. ★ మునేటితీరాన పెనుగంచిప్రోలు లక్ష్మీతిరుపతమ్మ దేవాలయం, చందర్లపాడు మండలం గుడిమెట్లవద్ద కృష్ణాతీరంలో కొండపై పురాతన ద్వారక వేంకటేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయాలు ఉన్నాయి. వీటిని అనుసంధానిస్తూ టెంపుల్ టూరిజం ఏర్పాటు చేయాలి. ★ ఈ విషయమై పర్యాటక శాఖ అధికారిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా జగ్గయ్యపేట, ముక్త్యాల వద్ద కృష్ణానదిలో బోటు షికారుకు కృషి చేయగా నదిలో లోతులేక తిప్పడానికి వీలు పడలేదని తెలిపారు. ముక్త్యాల వద్ద గతంలో పర్యాటకశాఖ రెస్టారెంట్ నిర్మించినా ప్రారంభానికి నోచలేదు. పీపీపీ విధానంలో దీని నిర్వహణ అప్పగించాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు.

★ కంచికచర్ల మండలం గొట్టుముక్కల సమీపంలోని అటవీ ప్రాంతంలో కొండపై స్వయంభూగా వెలిసిన మద్దులమ్మ తల్లి ఆలయం అటు ఆధ్యాత్మిక క్షేత్రంగా, ఇటు పర్యాటక ప్రాంతంగానూ పేరొందింది. అటవీ ప్రాంతంలో కొండల నడుమ వెలిసిన ఈ క్షేత్రం వర్షాకాలంలో పర్యాటకులకు ఆహ్లాదంగా ఉంటుంది. కొండల పైనుంచి జాలువారే జలపాతాల్లో యువత కేరింతలు కొడుతుంటారు. జాతీయ రహదారికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి రవాణా సౌకర్యాలు కల్పించాలి.

పురాతన బౌద్ధక్షేత్రాలు.. జగ్గయ్యపేటలోని ధనంబోడు, నందిగామ మండలం రామిరెడ్డిపల్లికొండపై (గుమ్మడిదుర్రు), వీరులపాడు మండలం అల్లూరులో బౌద్ధక్షేత్రాలు ఉన్నాయి. ఈ మూడు బౌద్ధక్షేత్రాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసి రవాణా సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థులు సందర్శించడానికి వీలుంది. విజ్ఞాన, విహార కేంద్రాలుగా మారతాయి.

దుర్గమ్మ ఆశీస్సులతో ఉభయ రాష్ట్రాల అభివృద్ధి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాలు దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు ప్రసాదాలు అందజేశారు.

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారి

పసిడితో మెరిసిన మణిరత్నం

విజయవాడ క్రీడలు: హరియాణా రాష్ట్రం సోనీపట్‌లో ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగిన జూనియర్ ఏషియా కప్ స్టేజ్-2 ఆర్చరీ పోటీల్లో రాష్ట్రానికి చెందిన తిరుమూరు గణేష్ మణిరత్నం పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం 14 పాయింట్లు స్కోర్ చేసి ప్రథమ స్థానంలో నిలిచారని రాష్ట్ర విలువిద్య సంఘం ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బెవర వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ఇరాక్‌లో జరిగే వరల్డ్ ర్యాంకింగ్ టోర్నీలో తలపడేందుకు ఆయన అర్హత సాధించారని తెలిపారు.

(c) eenadu

దాహమేస్తోంది మాస్టారూ!

బడుల్లో అందుబాటులో లేని తాగునీటి ప్లాంట్లు

కూంద్రంలో నిరుపయోగంగా ప్లాంట్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

కూంద్రం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలకు మంజూరైన శుద్ధయంత్రాన్ని ఇప్పటికీ బిగించనే లేదు. దీంతో విద్యార్థులు సమీప చేతిపంపు నుంచి క్యాన్‌లతో మంచినీరు తెచ్చుకుంటున్నారు.

★ అనకాపల్లి పట్టణం భీమునిగుమ్మంలో ఉన్న అంబేడ్కర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 200పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి తరగతికి చెందిన విద్యార్థులు రోజూ సమీపంలోని ప్రైవేటు వాటర్ ప్లాంట్ నుంచి మంచినీటిని క్యాన్‌లతో మోసుకెళ్తుంటారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి.

ప్రభుత్వ బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని నాటి వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. రూ. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఆర్‌ఓ ప్లాంట్లు నాసిరకానివి కట్టబెట్టింది. దీంతో ఇవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఫలితంగా విద్యార్థులకు తాగునీరు కరవవుతోంది. ఇప్పటికే చాలా పాఠశాలల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. ఎండలు పెరిగితే దాహంకేకలు ఎక్కువవుతాయి.

అనకాపల్లి జిల్లాలో 344 పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా.. 248 పాఠశాలలకు ప్లాంట్లు మంజూరయ్యాయి. ఇందులో 160పైగా పాఠశాలల్లో ప్లాంట్లు ఇప్పటికీ అమర్చలేదు. వాటిని బిగించేందుకు ఫిర్యాదు చేసినా.. ఇప్పటికీ సమస్యను పరిష్కరించలేదని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే చందాలు వేసుకుని బాగుచేసినా.. కొన్నాళ్లకు మళ్లీ మరమ్మతుకు గురవడంతో మూలకు చేర్చారు.

« ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 100 మంది విద్యార్థులు ఉంటే సరఫరా చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌కు రూ. 24 వేల నుంచి రూ. 70 వేల వరకు వెచ్చించారు.

« 300 మంది విద్యార్థులలోపు ఉన్నత పాఠశాలలకు టైప్-3 కింద రూ. 1.84 లక్షలు, 300 నుంచి 500 మంది ఉన్న పాఠశాలలకు టైప్-4 కింద రూ. 4.8 లక్షల విలువ చేసే యంత్రాలు సరఫరా చేశారు. ఇందులో చాలా వరకు ఇప్పటికీ బిగించనే లేదు.

ఉపాధ్యాయులకు భారం..

మరమ్మతులకు గురైన ఆర్వో ప్లాంట్లపై ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదు చేసిన వారంలో బాగు చేయాలి. నిర్వాహకులు వచ్చి ఉచితంగానే మరమ్మతులు చేయించాల్సి ఉంది. అయిదేళ్లపాటు వాటి నిర్వహణకుగాను ఒప్పందం ఉంది. కానీ.. మరమ్మతులు చేసేందుకు యంత్రాల లోపల సామగ్రి దెబ్బతిందని, దూరం నుంచి వచ్చామంటూ ఉపాధ్యాయులను డబ్బులు అడుగుతున్నారు.

« తరచూ ప్లాంట్లు పాడైపోతుండటంతో సొంతంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాడైపోయిన శుద్ధజల యంత్రాలను బాగు చేయించి, విద్యార్థుల దాహార్తి తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం..

గత ప్రభుత్వంలో పాఠశాలలకు సరఫరా చేసిన శుద్ధజల యంత్రాల్లో కొన్ని ఇప్పటికీ బిగించని మాట వాస్తవమే. యంత్రాలు పనిచేయని వాటిని ఇప్పటికే గుర్తించాం. సంబంధిత కంపెనీకి చెప్పాం. యంత్రాలు అమర్చినప్పటి నుంచి ఐదేళ్ల వరకు ఆ కంపెనీలే వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలి. ఈ సమస్యపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించాం. త్వరలో సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటాం.

– నరసింహరావు, ఈఈ, సమగ్రశిక్షా, అనకాపల్లి

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ విజయకృష్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2,53,987 మంది లబ్ధిదారులకు రూ.107.67 కోట్ల మేర పింఛను నగదు పంపిణీ చేస్తామన్నారు.

జిల్లాలోని 24 మండలాలతో పాటు అనకాపల్లి జీవీఎంసీ, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల పరిధిలో లబ్ధిదారులకు శనివారం ఉదయం నుంచే పంపిణీ ప్రారంభం అవుతుందన్నారు. 100 శాతం పంపిణీ పూర్తి చేస్తామన్నారు. తొలిరోజు అందుకోలేనివారికి మార్చి 2న అందిస్తామన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: శనివారం
సాయంత్రం 6:06 గంటలకు
సహర్: ఆదివారం
తెల్లవారుజాము 5:00 గంటలకు

మూడంచెలు.. కొత్త హంగులు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం మూడంచెల విధానం అమల్లోకి తెచ్చింది. జిల్లాలోని 24 మండలాల్లో 465 స్వర్ణ గ్రామ, 57 వార్డు కార్యాలయాలు ఉన్నాయి. సుమారు 3693 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీటిని జనాభా ఆధారంగా గ్రామ, వార్డు కార్యాలయాలను మూడు కేటగిరీలుగా విభజించి సేవలు అందించేందుకు 6, 7, 8 మంది చొప్పున ఉద్యోగులు ఉండేలా సర్దుబాటు చేశారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండేలా జిల్లా, మున్సిపల్, మండలస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించారు. నిరంతరం కార్యాలయాల పనితీరు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఆయా మండలాల్లో డిప్యూటీ ఎంపీడీవోలను, పురపాలక శాఖలో అదనపు కమిషనర్ స్థాయి అధికారులను నియమించారు. ఇప్పటికే ఆయా చోట్ల పర్యవేక్షణకు సంబంధిత శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీంతోపాటు జిల్లా కేంద్రంలో శాశ్వత అధికారి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

పాలేరులో కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ప్రింటర్

★ గత ప్రభుత్వ హయాంలో మంజూరుచేసిన కంప్యూటర్లు, ప్రింటర్లు పాడై మూలకు చేరాయి. దీంతో పౌర సేవలు తీవ్ర ఆలస్యాలు ఏర్పడుతున్నాయి. ఇబ్బందులు అధిగమించి, ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలు అందించేందుకు స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో పాడైన కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్ స్థానంలో కొత్తవి సమకూర్చేందుకు సుమారు రూ. 20 లక్షల నుంచి 30 లక్షల మేర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇందుకు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా మార్చి మొదటి వారంలో కంప్యూటర్ సామగ్రి అందించనున్నారు. దీంతోపాటు కార్యాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు ఒక్కో కార్యాలయానికి నెలకు రూ. 1000 వరకు కేటాయించనున్నారు.

మరింత నాణ్యమైన పౌరసేవలు: ఇప్పటికే పలు స్వర్ణ గ్రామ కార్యాలయాలకు కొత్తగా ప్రింటర్లు అందుబాటులోకి తెచ్చారు. దీంతోపాటు ఆన్‌లైన్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇక నుంచి నిరంతరం సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ ఉంటుంది. గ్రామాల్లో మెరుగైన పౌర సేవలు అందుతాయి. – వై.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ

సర్వాంతర్యామి.. సదాస్మరామి!

- వైభవంగా ఉపమాకలో వెంకన్న వార్షిక కల్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అనిత

నెమలిపింఛాల దండలు, వజ్రాభరణాలతో సతీసమేతంగా స్వామివారు

నక్కపల్లి, న్యూస్‌టుడే: అందరి నోటా గోవిందా అన్న పలుకే.. అందరి అడుగులు ఉపమాక వైపే.. అందరి చూపులు కలియుగ దైవం మీదనే.. అశేష భక్తజనం వెల్లువలా తరలిరాగా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున మూడు గంటలకు కొండపై నిజరూపానికి ప్రత్యేక పూజల తర్వాత భక్తులకు దర్శనాలు మొదలయ్యాయి. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేయడం మేలు చేసింది. మొత్తం లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. మరోవైపు కొండమీదకు వెళ్లే మెట్లమార్గం ఇసుక వేస్తే రాలనంతగా మారింది. మధ్యాహ్నం ధ్వజారోహణ నిర్వహించారు. ధ్వజపటాన్ని ముందుగా తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ఆవరణ, పరిసరాల్లో ఎటుచూసినా జనసంద్రంగా మారింది.

కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలు తెస్తున్న హోం మంత్రి అనిత

★ హోం మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆలయానికి వచ్చిన ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులతో కలిసి ఆమె తిలకించారు. ఈ సందర్భంగా ఆమె పలువురు కళాకారులను సత్కరించారు. తిరుమల నుంచి వచ్చిన లడ్డూ ప్రసాదాల విక్రయాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తితిదే రూ. 5.4 కోట్లు మంజూరు చేయడంతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు.

'నిల్వ' దోపిడీ

కె.కోటపాడు, న్యూస్‌టుడే : పంటలకు సాగునీరు అందించేందుకు శారదానదిపై సుమారు రూ. అరకోటి నిధులతో కె.కోటపాడు మండలం మల్లంపాలెం వద్ద గ్రోయిన్ నిర్మించారు. సరిగ్గా అక్కడే ఇసుక తవ్వకందారులు ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో అదికాస్తా ధ్వంసమైంది. నదిని ఆనుకుని ఉన్న నాలుగు కాలువల మొగలూ దెబ్బతిన్నాయి. అయినా ఇదేమీ లెక్క చేయడం లేదు. వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటికీ ఇసుక తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి.

చౌడువాడలో పెదపైడిమాంబ ఆలయం వద్ద నిల్వ చేసిన ఇసుక పోగు

★ మల్లంపాలెం పరిసర గ్రామాలకు చెందిన కొందరు నదిలో తవ్విన ఇసుకను టైరుబళ్లు, ట్రాక్టర్ల ద్వారా సమీప ప్రాంతాలకు తరలించి భారీగా నిల్వ చేస్తున్నారు. సెలవు రోజులు, అధికారులు బిజీగా ఉండే రోజుల్లో అమ్మకాలు చేస్తున్నారు. తవ్వకాల కారణంగా నదీ గర్భం లోతుగా మారి శివారు ప్రాంతాలకు నీరందట్లేదు. జగ్గురాజు కాలువ, సెరి, గరుగుబిల్లి, శేమునాపల్లి కాలువలు నీరు ప్రవహించక పోవడంతో పూడికతో నిండిపోయి మెరకగా మారాయి. మల్లంపాలెం వద్ద శారదా నదిపై, చౌడువాడ వద్ద రాయపురాజుపేట కాలువ మొగ పైన రెండు గ్రోయిన్లను రూ.సుమారు కోటితో ఏర్పాటు చేశారు. వీటిని నిర్మించి ఆరు నెలలు కాకముందే రెండు గ్రోయిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. తరువాత మరో రెండు దఫాలుగా రూ.మరో కోటి వెచ్చించి మళ్లీ మరమ్మతులు చేశారు. కానీ ఇసుక తవ్వకాలు అరికట్టకపోవడంతో ఫలితం లేకుండాపోయింది.

★ శారదానదిలో ఇసుకను తవ్వి, అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం. కాలువలు, గ్రోయిన్లు ఉన్నచోట ఇసుకను తీయడం నేరం. ఈ విషయంలో సహకరించాలని మండల సర్వసభ్య సమావేశాలలో సర్పంచులను, ఎంపీటీసీ సభ్యులను అధికారులను కోరాం.

– సత్యంనాయుడు, డీఈ, జలవనరులశాఖ, కె.కోటపాడు

అన్నదాతలకు డిజిటల్ కష్టం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఆర్‌ఎస్‌కేకు ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులు

అన్నదాతకు ఇప్పుడు యూపీఏ చెల్లింపుల అవస్థలు అధికమవుతున్నాయి. రైతు సేవా కేంద్రాల (ఆర్‌ఎస్‌కే)లో కొనుగోళ్లు అన్నింటికీ సొమ్మును ఫోన్‌పే ద్వారానే చెల్లించాలంటూ అధికారులు పట్టుబడుతున్నారు. ఇన్నాళ్లు లేని ఈ విధానం తప్పనిసరి చేయడంతో కర్షకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఇటీవల రైతు ఒకరు తనకు ఫోన్‌పే గురించి తెలియదని .. డబ్బులు తీసుకొని ఎరువులు ఇవ్వమంటే లేదంటున్నారని పీజీఆర్‌ఎస్‌లో ఉన్న జిల్లా కలెక్టర్‌కు ఫోను చేసి ఆవేదన వ్యక్తం చేశారు. వేరే రైతులు లేదా బంధువులు ఎవరి నుంచి అయినా సహకారం తీసుకొని ఈ విధానంలోనే సొమ్ము చెల్లించాలని ఆర్‌ఎస్‌కే సిబ్బంది సూచించడంతో అన్నదాత అయోమయానికి గురవుతున్నాడు.

★ రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు పురుగుల మందు తదితర కొనుగోలుకు గతంలో రైతులు నగదు చెల్లించేవారు. ప్రభుత్వ ఆదేశాలతో ఫిబ్రవరి నెల ఒకటి నుంచి ఫోన్‌పే చేస్తేనే ఎరువులు పొందగలరంటూ కేంద్రాల సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. రైతుల్లో చాలా మంది వద్ద సాధారణ ఫోన్లే ఉంటున్నాయి. దీంతో వారంతా ఇబ్బందికి గురవుతున్నారు. కొందరు తెలిసిన వారిని వెతికిపట్టుకొని కాళ్లావేళ్లా పడి వారి ఫోన్లతో డబ్బులు కట్టించేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

★ ఎరువులు తదితర వాటికి రైతులు చెల్లించే సొమ్ము అంతా ఆర్‌ఎస్‌కేల్లో ఉండడంతో ఇబ్బందులకు కారణమవుతోందని చెబుతున్నారు. ఈ డబ్బు సకాలంలో మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వానికి జమ కావడంలేదు. వెంటనే సర్కారు చెల్లించాల్సిన అవసరం లేక పోవడం సొమ్ము కేంద్రాల్లోనే నిల్వ ఉండడం వల్ల దుర్వినియోగానికి అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ పరిస్థితి నివారించేందుకు పూర్తి పారదర్శకతకు ఇప్పుడు యూపీఐ చెల్లింపులు తప్పనిసరి చేశారు. ఇప్పుడు రైతులు కొందరికి కేంద్రాల నుంచి ఎరువులు పొందడంలో పాట్లు తప్పడం లేదు.

★ జిల్లాలో 290 ఆర్‌ఎస్‌కేల పరిధిలో 2.80 లక్షల మంది రైతులు ఉన్నారు. ఫిబ్రవరి నెల ముందు వరకు వీరిలో 20 శాతం మంది మాత్రమే ఫోన్‌పేతో ఎరువులు కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ దీనిని పాటించాల్సిందే అంటున్నారు. ప్రభుత్వ సూచనలతో ఇది తప్పనిసరి అయిందని జిల్లా వ్యవసాయాభివృద్ధి అధికారిణి ఆశాదేవి తెలిపారు. ఇతర జిల్లాల్లో ఇది శతశాతం అమలవుతోందన్నారు. వీలు పడినవారు సచివాలయాల ఇన్‌ఛార్జులు, తెలిసిన తోటి రైతులు సహకారం తీసుకోవాలన్నారు. రైతుల ఇబ్బందుల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వైద్యులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

❖ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వైద్యుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

❖ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

❖ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

చేసింది తప్పు.. తేరుకున్నాక కనువిప్పు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: టీనేజీ వయస్సులో చేసిన తప్పు రెండు కాళ్లు పోగొట్టుకునేలా చేసింది. ఇది భరించలేక తండ్రితో కలిసి ఆత్మహత్యాయత్నం పాల్పడగా తండ్రి మృతిచెందారు. కొంతకాలానికి తల్లి చనిపోయింది. చేసిన తప్పు కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఆ తరవాత తన తప్పు తెలుసుకున్నారు. బతుకు ఎంత విలువైనదో గుర్తించాడు. పట్టుదలతో జీవన పయనాన్ని కొత్తగా ప్రారంభించాడు.

అనకాపల్లిలోని కొట్నీవీధికి చెందిన తూమి బాజ్జి, దుర్గకు ఇద్దరు సంతానం వీరిలో కుమారుడు శ్రీను 2003లో 19 ఏళ్ల వయస్సులో స్నేహితులతో కలిసి జూదం ఆడాడు. ఉన్న బంగారు ఉంగరం తాకట్టుపెట్టాడు. ఇంట్లో వారికి తెలిస్తే ఏమవుతుందోనన్న భయం.. పరువు పోతుందన్న అవమాన భారంతో లక్ష్మీదేవిపేట వద్ద రైల్వే పట్టాలపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రైలు చక్రాలు కాళ్లమీదగా వెళ్లడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే ఇతనిని కేజీహెచ్‌కు తరలించారు. రెండు కాళ్లు తొలగించిన వైద్యులు ఇతన్ని బతికించారు.

కుమారుడి స్థితిని చూసి తండ్రి బాజ్జి చలించిపోయాడు. ఇలా ఎందుకు చేశావంటూ ఏడ్చాడు. కాళ్లు లేని జీవితం వద్దంటూ శ్రీను చెప్పడంతో ఇద్దరం కలిసే చనిపోదామని ఆసుపత్రిలోనే తండ్రీ, కొడుకులు ఇద్దరూ పురుగు మందు తాగారు. వీరిలో శ్రీను చనిపోయినట్లుగా భావించి ఆసుపత్రి సిబ్బంది మార్చురీకి తరలించారు. ఇద్దరు వైద్యులు శ్రీనును పరిశీలించి కొనఊపిరి ఉన్నట్లు గుర్తించి వెంటనే చికిత్స అందించారు. కోమాలో ఉన్న శ్రీను 13 రోజుల తరవాత కళ్లు తెరిచాడు. ఇతని తండ్రి బాజ్జి పురుగుల మందు తాగి ఆసుపత్రికి కొంత దూరంలో మృతిచెందాడు. తండ్రి మృతిచెందాడని తెలిసి రోదించాడు. ఇలా రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చావు చివరి అంచుల వరకు వెళ్లి బతికిన శ్రీను తాను చేసిన తప్పు తెలుసుకుని ఏదైనా సాధించాలన్న తలంపుతో రెండు కాళ్లు లేకపోయినా పండ్ల దుకాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొన్నేళ్ల క్రితం తన తల్లి అనారోగ్యంతో మృతిచెందింది.

అనకాపల్లిలో పండ్ల కొట్టు నిర్వహిస్తున్న శ్రీను

ఒక్క క్షణం ఆలోచించి ఉంటే..: 'జీవితంలో తప్పు చేయొచ్చు. అపజయం రావచ్చు. కోరుకున్నది దక్కకపోవచ్చు. నిరాశకు గురై ఆత్మహత్య ఒక్కటే శరణ్యం అనుకోకూడదని' శ్రీను చెబుతున్నాడు. 'ఆనాడు జూదం ఆడడం, డబ్బు పోగొట్టుకోవడంతో తనతో పాటు కుటుంబ సభ్యుల పరువుపోతుందని భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను. ఒక్కక్షణం ఆలోచిస్తే తన జీవితం మరోలా ఉండేదన్నారు. అప్పటి నుంచి జూదం జోలికి పోలేదని, పండ్ల కొట్టు పెట్టుకుని స్వయం ఉపాధి పొందుతూ రోజుకు రూ.400 నుంచి రూ. 500 వరకు సంపాదిస్తున్నట్లు' తెలిపారు. ప్రభుత్వ పింఛన్ నెలకు రూ.6వేలు వస్తోందన్నారు.

మంత్రి పర్యటనతో మేల్కొన్న అధికారులు

భద్రతా ఏర్పాట్లపై సీఐ నరసింగరావుతో చర్చిస్తున్న అదనపు ఎస్పీ దేవప్రసాద్

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రాంబిల్లి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు ఎస్పీ దేవప్రసాద్, పరవాడ డీఎస్పీ మోహనరావు చెప్పారు. బ్లూజెట్ కంపెనీ ఆవరణలో సీఐ నరసింగరావుతో చర్చించారు. కంపెనీ ప్రతినిధి ప్రసాద్‌తో మాట్లాడారు. మంత్రితో పాటు భూమిపూజలో పాల్గొనే అధికారులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంపెనీ స్వాగత ద్వారాన్ని సుందరంగా అలంకరించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్‌కు నాన్ సెజ్‌లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సెజ్ కంపెనీలకు వెళ్లే ప్రధాన మార్గంలో గుంతలను ఏపీఐఐసీ అధికారులు పూడ్చుతున్నారు. వెలగని దీపాలను పునరుద్ధరిస్తున్నారు. [illegible] ఐపీసీ కార్యాలయం నుంచి పూడిమడక వరకు వేగ నిరోధకాలు నిర్మించినా వాహనదారులను అప్రమత్తం చేయడానికి ఇప్పటివరకు చొరవ చూపలేదు. తాజాగా గురు, శుక్రవారాల్లో వీటికి రంగులు వేశారు.

ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తం

ఈవీఎం గోదాం తనిఖీలో డీఆర్వో సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈవీఎం గోదాం వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాం తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు, ప్రధాన ద్వారం వద్ద సీల్స్ పరిశీలించారు. గోదాం లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం డీఆర్వో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల జాబితా నవీకరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలన్నారు. ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలు విషయంలో బూత్‌స్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. శుద్ధమైన ఓటరు జాబితాకు సహకరించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగా ఐసీఎస్ఈ కరిక్యులం సిలబస్

శ్రీప్రకాష్ సినర్జీ విద్యాసంస్థల్లో ప్రారంభం

పాయకరావుపేట, తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యా సంస్థలు స్థాపించి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టామని శ్రీప్రకాష్ సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. గత 49 ఏళ్లలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వచ్చి, తాజాగా 'శ్రీప్రకాష్ సినర్జీ స్కూలు' పేరిట ఐసీఎస్ఈ సిలబస్‌ను ఘనంగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీబీఎస్ఈ కరిక్యులంతో ప్రసిద్ధి చెందిన తమ విద్యాసంస్థలు ఇపుడు ఐసీఎస్ఈ కరిక్యులంతో అంతర్జాతీయ మాన్యత కలిగిన విద్యను అందిస్తున్నాయన్నారు. కొత్త సిలబస్ ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు. పూర్వ విద్యార్థులు పలువురు మాట్లాడుతూ.. తాము నేర్చుకున్న సిలబస్ తమ భవిష్యత్తుకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కార్యక్రమంలో తుని, పాయకరావుపేట పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ్‌ప్రకాష్ హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

నిఘా వ్యవస్థల బలోపేతమే కీలకం

కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఐపీసీ కార్యదర్శి డాక్టర్ వి.కలైసెల్వన్, మెడ్‌టెక్ జోన్ సీఈవో డా.జితేంద్ర శర్మ, తదితరులు

ఈనాడు, విశాఖపట్నం: ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (పీవీపీఐ), మెటీరియోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (ఎంవీపీఐ)లో పాల్గొనే ప్రాంతీయ కేంద్రాల తొలి వార్షిక సమావేశం శుక్రవారం మెడ్‌టెక్ జోన్‌లో నిర్వహించారు. ఇండియన్ ఫార్మాకోపోయియా కమిషన్ (ఐపీసీ) కార్యదర్శి, సైంటిఫిక్ డైరెక్టర్ డాక్టర్ వి.కలైసెల్వన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఔషధాలు, వైద్య పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతికూల ఔషధాల వల్ల కలిగే దుష్పరిణామాలను గుర్తించేందుకు నిఘా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. నియంత్రణ సంస్థలు, ఆసుపత్రులు, ఏడీఆర్ పర్యవేక్షణ, వైద్య పరికరాల పర్యవేక్షణ కేంద్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా ఫార్మాకోవిజిలెన్స్, మెటీరియోవిజిలెన్స్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయాలన్నారు. రోగుల భద్రతను బలోపేతం చేయడం, ప్రజారోగ్యాన్ని కాపాడంలో ఇది కీలకమని పేర్కొన్నారు. మెడ్‌టెక్ జోన్ సీఈవో డా.జితేంద్ర శర్మ మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వైద్య పరికరాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రోగులకు సురక్షితమైన వైద్య పరికరాలను తక్కువ ధరకే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏడీఆర్ 2.0 మొబైల్ యాప్‌ను విడుదల చేశారు. మెడ్‌టెక్ జోన్‌లోని కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ (కేఐహెచ్‌టీ), ఐపీసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కేఐహెచ్‌టీ సీవోవో డా.కవితా కచ్రూ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో 'పది' కీలకం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థులకు పదో తరగతి కీలకమని, పరీక్షల్లో ప్రతిభ చూపి మంచి ఫలితాలు సాధించాలని డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. పట్టణంలో జీవీఎంసీ పట్టణ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన నమూనా, పాత ప్రశ్నాపత్రాలను సాధన చేయాలన్నారు. పదో తరగతి మార్కులు ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. సబ్జెక్టుల్లో సందేహాలు నివృత్తి చేసుకోవడానికి ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వినియోగించుకోవాలని సూచించారు. ఎంఈఓ శ్రీదేవి, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ శ్రీధర్‌రెడ్డి హెచ్ఎంలు బ్రహ్మాజీ, నరసింహం పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

నేడు ఇన్‌ఛార్జి మంత్రి రాక

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో రూ. 2300 కోట్లతో ఏర్పాటు చేయనున్న బ్లూజెట్ ఫార్మా పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి హాజరు కానున్నారు. మార్చి 7న అనకాపల్లిలో ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్‌లో పరిపాలన, భద్రతా, రవాణా ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కార్మికుడిని అడ్డగించి దోపిడీ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజవరం డెక్కన్ పరిశ్రమ కార్మికుడిపై గుర్తు తెలియని అల్లరి మూకలు దాడి చేసి గాయపరిచారు. బాధితుడు అడపా ఆనంద్ కథనం ప్రకారం.. గురువారం రాత్రి పరిశ్రమలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా ఎస్.నర్సాపురం దారిలో ఓ వ్యక్తి లిఫ్టు అడిగి ఎక్కాడు. కొంత దూరం వెళ్లిన తరవాత ఈ వాహనాన్ని మరో ఇద్దరు వ్యక్తులు కలిసి అడ్డగించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి తనపై పిడిగుద్దులతో దాడి చేసి చరవాణి, పర్సు తీసుకుని పరారయ్యారు. తీవ్ర గాయాలతో తుని ఆసుపత్రిలో బాధితుడు చేరాడు. ఈ ఘటనపై పాయకరావుపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

1st BirthDay Greetings
మొదటి జన్మదిన శుభాకాంక్షలు

చి॥ యామని వెంకట సంజయ్ వేణు
DOB: 28-02-2025
చిరునవ్వుల దరహాసం, బుడిబుడి నడకల మా వెంకట సంజయ్ వేణుకు మొదటి జన్మదిన శుభాకాంక్షలు
నాన్న: యామని సత్యనాగ మల్లేశ్వర సందీప్
అమ్మ: యామని అరుణకుమారి
తాతయ్య: మావూరు ధర్మారావు
అమ్మమ్మ: మావూరు కళ్యాణి
పెదనాన్న: జాన చంద్రశేఖర్
పెద్దమ్మ: జాన ఆశాలత
అక్కయ్య: జాన యశస్విని
అన్నయ్య: జాన హరిచరణ్
తాతయ్య: కీ.శే. యామని రామకృష్ణ
నానమ్మ: కీ.శే. యామని సత్యనీలవేణి
మరియు బంధుమిత్రుల అభినందనలతో..

AUTO

VEHICLES FOR SALE

Tata Harrier EV Empowered 75(Topend), 16.5K Driven, 2025 Model Car for Sale. Call 8008630999, 7989879528.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FOR SALE

ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు
సుజాత నగర్, పెందుర్తి, BRTS రోడ్డు నందు 2 అంతస్తులు గల ప్రముఖ రెస్టారెంట్‌లోని ఎక్విప్‌మెంట్‌తో కలిపి హోటల్ అమ్మకమునకు కలదు.
8 ఏసీలు, 150 సీటింగ్ కెపాసిటీతో కుర్చీలు, సోఫాలు, రిసెప్షన్ సెటప్, క్రాకరీ సెటప్, కిచెన్ ఎక్విప్‌మెంట్, అన్ని రకాల వంట సామాగ్రి, రిఫ్రిజిరేటర్స్, చిమ్నీ, బ్లోయర్స్, స్టవ్స్‌తో కలిపి రెస్టారెంట్ అమ్మకమునకు కలదు.
Contact Genuine Persons Only
Ph : 99592 95427

BUILDING CONSTRUCTION

భవనాల నిర్మాణ సామాగ్రి జాకీలు మరియు ఆక్రో స్పాన్‌లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 8886603355, 9959434268.

EDUCATION

BPT (4 1/2 Years) Seats available Paramedical DMLT, DECG, DMIT, DANS, D.Cardio DDIALY @ SUN COLLEGE. Ph.: 9573365333.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

2BHK New Premium Flat N/F Ready to occupy (100%Loan) Nr. BVKCollege Opp.V.T. High School, Dwarakanagar. 9542794669/ 9492458777.

2BHK Flat for Sale. 950 Sft F-402 Car Parking. Sampath Enclave, Near V Hotel, Dwarakanagar. ✆ 9848473724.

KURMANNAPALEM

3 BHK 1223 Sft 4 Yrs Old S/W Facing with Cupboard/ Lift/ Carparking, Vadlapudi, Nr. Sivalayam, VSEZ Road. Price 48L. ✆ 9949701827

MURALINAGAR

FLATS FOR SALE
3 BHK 2210 sft East Facing F/10, 2400 sft - West Facing F/3&4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP.
9885553333
7036553333

N A D

2Bhk 865 sft S/f 3rd & 5 flor 2Bhk 820 sft N/f 5th floor for sale @ 4300 at Vimanagar. ✆ 9446139989

SEETHAMMADHARA

1000sft 2BHK South face full vastu 5yrs resale; Seethammadhara (Near NRI Hospital), Price: 1.05CR (negotiable). Phone: 9848521803

SUJATHANAGAR

3BHK wood work E/F 1350 sft, 6Yrs. old 100sft Road, 50L & 2 BHK1060sft. W/F, 2yrs old, 38L. Sujatanagar ✆ 7997274447, 8639168165.

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599

HOUSE FOR SALE

BEACH ROAD

Villa for Sale G+2 4BHK 4000 Sft. Villa 235 Sqyrds Lift 2 Car parking, Near Novotel Maharanipeta, Vizag. ✆ 8333820202.

N A D

NAD గణేష్ నగర్‌లో 200 sq.ydలో 3 ఫ్లోర్ బిల్డింగ్ సేల్‌కి ఉంది. రెంటల్స్ 40,000. ఫోన్: 8143237296

PENDURTHI

120 గజాల్లో E/N & N/F లలో G+1 ఇల్లులు- 2 & 145 గజాలు N/F సైటుగాని లేదా ఇల్లు కట్టించి ఇవ్వబడును. పెందుర్తి మెయిన్‌రోడ్ నుండి 700 మీటర్ల దూరం (అఖిలేశ్వరి హాస్పటల్ డౌన్) ✆ 8096206939.

SUJATHANAGAR

NewDeluxe E/F 3Floors Building VUDA forSale at Sujathanagar Sellar+2 Main Road 500Mtsonly. 2.50 Cr. Ready occupy. 7013267476

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురంరోడ్డు హైవేకి 1/2km తారురోడ్డుఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

NH:16కి 2.5KM దూరంలో 20 ఎకరాల భూమి పీషిణి హైవేకి 6KM దూరంలో 5 ఎ॥లు కొబ్బరితోట అమ్మకమునకు కలదు. Cont: 9985843846.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA Approved Plots. Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH-16, Nr. Pendurthi. 9398694446

PLOTS FOR SALE
560 Sq. yds at DORATHOTA ROAD, Beside Indore Stadium, Opp Varun college, BHIMILI.
300 Sq. yds at GANDIGUNDAM, Very near to national highway
URGENT SALE
✆ 9849999852

ఆనందపురం- పెందుర్తి హైవేకి దగ్గరలో 93 చ॥గ॥లు వుడా అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. గజం 14,000/- రూ. ✆ 8759199999.

BHEEMILI

Owner Sale 420yds West face Blu J Golden Lotus Layout, Opp. Bheemili Stadium, with Loan Facility ₹ 20,000/yd. ✆ 7674892236

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ॥ ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

100 గజాలు, 3 లక్షలకే భోగాపురం-రణస్థలం హైవేకి 8kmలో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 7995031448

GAJUWAKA

గాజువాక మండలం వడ్లపూడి గ్రామంలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ శ్రీ తిరుమలనగర్ మెయిన్‌రోడ్ నందు ఇంటి స్థలం 220 చ॥గ॥ అమ్మకం. 9848114509.

జగ్గు జంక్షన్ గాజువాక సమీపంలో E/W ఫేసింగ్ 100 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం రేటు : 20,000/-. 7093097815, 9000143999

KOTHAVALASA

266 sq.yds Plot is for sale in katakapalli, kothavalasa in sai survarna layout. ✆ 9642870440

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Bhemili 6 Line Nr. Beach Rd. 200, 400 SYds. VUDA Plot 23,000/- Pvt Plot 1800 & 1300 @ 15K. 8822909999.

PENDURTHI

పెందుర్తి BRTS దగ్గరలో డ్వాక్రా ఆఫీసదరి N/F117, 127, 140 చ॥గ॥ 3బిట్లు లేదా మొత్తంగాఅమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్‌లోన్ సౌకర్యం. 9985344833.

VZM ROAD

PLOT FOR SALE
201 చ.గ. స్థలం విజయనగరం MVGR ENGG. కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
9908008388
8886723336

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290 Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 7,20,000/- (1BHK, రెయిన్‌డాన్స్& పూల్) MNR స్పేస్. 9393120181, 7675873076

LEASE/ SALE

GENERAL

LEASE / SALE
13,000 Sft. (S+G+2)
434 Sq.Yds. కమర్షియల్ బిల్డింగ్ గాజువాక మెహర్‌నగర్‌లో లీజు / సేల్‌కు కలదు. లీజు: 2.5 లక్షలు. సేల్: 5 కోట్లు. Fire Sefty & 25 Kwts Own ట్రాన్స్‌ఫార్మర్ కలదు.
✆ 9063322465

TO LET

MADHURAWADA

3BHK, 3rd ఫ్లోర్, 304, శ్రీవెంకటేశ్వర రెసిడెన్సీ, FCI లేఅవుట్ PM పాలెం, మధురవాడ, వైజాగ్. 24 గం॥ వాటర్, కార్ పార్కింగ్. ✆ 9490557700.

WANTED

ANAKAPALLI

వృద్ధాశ్రమం (Old Age Home) ప్రారంభించుటకు G+2 లేదా G+3 భవనం అద్దెకు కావలెను. విస్తారమైన గదులు, మంచి గాలి & వెలుతురు, నీటి సౌకర్యం ఉండాలి. ఆసక్తి గల యజమానులు సంప్ర: 9908432317

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK(or)3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకుకావలెను. ✆9848299619.

SECOND SALE

Office Furniture for Sale. New looking Furniture and Computers. Contact ✆ : 8905890542.

JOBS

Wanted Accounts Manager(Male) having knowledge in Tally to Work at Vizag. Email Resume to: info@premcoals.in

Job Vacancies: Managers M/F- 7nos are Required For A MultiCrore Org For Its Vizag Region. VRS/ RETD From Govt/ Banking are Preferred or 40+Age, 10yrs Any Experienced Can Attend. Income: 70000/-PM. For Interview Cont: Gowri Nemani On 28Feb & 1Mar. Call: 9154574619/ 9848197936.

Wanted Fresh or Experience Quality Engineers, Production and Site Supervisors, Security and Drivers for Readymix Concrete Company in Madhurawada, Vizag. ✆ 91333 34925, 63040 72436.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618/ 7207713145

FIRST TIME IN VIZAG
GOLDEN OPPORTUNITY
India's leadings MNC Company inviting
All RETIRED Gazetted Officers, BANKERS, NRI's, STEEL PLANT VRS & State | Central RETIRED Employees
FIXED SALARY + INCOME Upto 12 LAKHS
PENSION FACILITY
Family Medical Benefit
Please Contact for Details
92484 31540
ROOPA HR Manager
D.No. 48-14-92, Near Ramatalkies Road
Vizag-530013

MANAGERS REQUIRED
FAMOUS INFRA CO. LOOKING FOR EXP. MANAGERS
House Wives, Rtd. / VRS Employees are Preferred
Salary / Commission Base up to 5 Lakhs
P. NAGENDRA BABU
B.S. LAYOUT, VIZAG
✆ 9160571649

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd. VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైఫ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం -Incen కలదు. 9550097707

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్ కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

మా కంపెనీలో పనిచేయుటకు Telecallers (M) Marketing Executives (M) Min. 1 Year Exp. కావలెను. Ct: 6309160945.

ద్వారకానగర్ 3rd లైన్‌లో గల మా రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ గుడ్ లుకింగ్ ఉన్న Females కావలెను. జీ: 15k to 20k అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 9160226026.

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌ను కెరీర్‌గా భావించి మంచి ఆదాయం సంపాదించుకోవాలనుకునే ఆలోచన ఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడి PRO's కావలెను. Qlf: Degree. జీతం: 10K. ✆ 9848677745.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్శిల్‌బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌దీపక్ పంజాబీడాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700

ఇంటర్‌పాసై హిందీ మాట్లాడగల రిసెప్షనిస్టులు & రూమ్‌బాయ్స్ కావలెను. హౌస్‌కీపింగ్ కొరకు భర్త,భార్య కావలెను. వసతి, భోజనం గలదు. జాబిలి లాడ్జి, వైజాగ్. 9848359977, 9666162396

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

Experienced కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. సంప్ర:Airtel Office, అక్కయ్యపాలెం, విశాఖపట్నం. ✆ 9848609250, 9502234134.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs.12,000/-) భోజనం, రూమ్. 9441335999.

విశాఖలో ప్రముఖ ISO సంస్థలో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. 1. అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్ (M/F) వయస్సు 40- 15 No's. 2. మేనేజర్స్/ మేనేజర్ ట్రైనీస్ (M/F), 30+ 10 No's. 3. ఫ్రంట్‌లైన్ మేనేజర్స్- స్త్రీలకు మాత్రమే. నోఫీజ్ వర్క్ అర్హతః అన్ని రంగాల్లో పదవీ విరమణ చేసినవారు, మార్కెటింగ్‌లో అనుభవం కలవారు. జీతం, ఇతర అలవెన్స్‌లు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూలు 28 Feb & 1 మార్చి. 9985461280.

ప్రముఖ స్వీట్స్‌షాప్‌లో పనిచేయుటకు క్యాషియర్, హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ద్వారకానగర్ 4th లైన్, వైజాగ్. సంప్రదించండి. ✆ 9100115555.

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూవలరీ షాపులో పనిచేయుటకు గన్‌మెన్ కావలెను. (గన్ + గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం. 30/31 రో. జీతం: 40000-PF: 2000. రూమ్ ఫ్రీ. 9989617278, 7893197794.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసి ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

సభ్యత్వ నమోదు చేస్తున్న నగేష్

కూటమి పాలనలో అభివృద్ధి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదుకు స్పందన లభిస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ అధ్యక్షుడు తోట నగేష్ తెలిపారు. పట్టణంలో శుక్రవారం సభ్యత్వ నమోదుకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తోందన్నారు. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.మూర్తి, ఐ.సూరిబాబు, మంచాల గోపి తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

అనకాపల్లి పట్టణం: రాజా: **హాయ్ బల్వంత్,** రామచంద్ర: **సన్‌ఆఫ్,** వెంకటేశ్వర: **100 డేస్ లవ్‌స్టోరీ,** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒక రాజు,** స్క్రీన్2: **ఆల్ఫా,** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు,** షిర్డిసాయి: **విష్ణువిన్యాసం**
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **విష్ణువిన్యాసం** స్క్రీన్-2: **సన్‌ఆఫ్**

రూ. 15 కోట్ల ఇంటి పన్నుల వసూలు లక్ష్యం

కోటవురట్ల, న్యూస్‌టుడే: నర్సీపట్నం డివిజన్ పరిధిలో రూ. 15 కోట్ల ఇంటి పన్నులను వసూలు చేయడమే లక్ష్యమని డీడీఓ నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం కోటవురట్లలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఉప ఎంపీడీఓ కూర్మారావు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఇప్పటివరకు రూ. 11 కోట్లు వసూలైనట్లు తెలిపారు. పన్ను వసూళ్లలో నక్కపల్లి ప్రథమస్థానంలో, పాయకరావుపేట చివరిలో ఉందని చెప్పారు.

వేసవి నాటికి శుద్ధజలాలు సిద్ధం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణ వాసులకు శుద్ధిచేసిన తాగునీటిని అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేపట్టింది. వైకాపా హయాంలో శంకుస్థాపన చేసి అసంపూర్తిగా వదిలేసిన పనులను గత ఏడాది నుంచి తిరిగి ఆరంభించారు. 17 కిలోమీటర్ల మేర రూ.32 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనుల్లో భాగంగా అగనంపూడి నుంచి అనకాపల్లి వరకు పైపులైన్ల ద్వారా ఏలేరు కాలువ నుంచి వచ్చే నీటిని శుద్ధి చేసి అందజేయనున్నారు. శారదా నది వద్ద వాటర్ హౌస్‌లో శుద్ధి చేయని తాగునీటిని ఇప్పటి వరకు అందిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పైపులైన్ల పనులను చేపడుతున్నారు. ఇప్పటికే పైపులైన్ల పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం రేబాక, లంకెలపాలెం, గుండాల ప్రాంతాల్లో పైపుల అనుసంధాన పనులు జరుగుతున్నాయి. మరో రెండునెలల్లో వీటిని పూర్తి చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలనేది లక్ష్యం పెట్టుకున్నారు. రానున్న వేసవి నాటికి ఏలేరు కాలువ నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ తాగునీటి విభాగం అధికారులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశించారు. ఈ మేరకు పనులను వేగవంతంగా చేశారు.

తాగునీటి పైపుల పనులు

చెత్త తరలింపు కేంద్రంపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణం నడిబొడ్డున ఉన్న కంపోస్టు యార్డు స్థానంలో కేవలం తరలింపు కేంద్రం అందుబాటులో ఉంటే సరిపోతుందని తాజాగా తేల్చారు. ప్రస్తుతం అనకాపల్లి పట్టణానికి సంబంధించిన చెత్తను ఇక్కడి జీవీఎంసీ కార్యాలయ ఆవరణలో నిల్వ చేస్తున్నారు. ఇక్కడి నుంచి చెత్తను లారీల్లో విశాఖ తరలిస్తున్నారు. ఏరోజు చెత్తను ఆరోజే ఇక్కడ నుంచి లారీల్లో తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణం మొత్తం మీద రోజుకు 80 టన్నుల నుంచి 90 టన్నుల చెత్త పోగవుతోంది. దీన్ని తరలింపు చేసేందుకు కొద్ది పాటి స్థలం ఉన్నా సరిపోతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తరలింపు కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు ముమ్మరం చేశారు. దీనిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై ఇటీవల జీవీఎంసీ ఉన్నతాధికారులు చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను అధికారులు పరిశీలించారు.

అనకాపల్లిలో కంపోస్టు యార్డు

★ పట్టణం నడిబొడ్డును జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలోనే కంపోస్టు యార్డు ఉన్న కారణంగా కార్యాలయానికి వచ్చే ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. దీన్ని ఆనుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు చుట్టుపక్కల నివాసాలు కూడా ఉన్నాయి. ఇదే ప్రాంతంలో చెత్తను ఉన్న కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే ప్రాంతంలో పలు వాణిజ్య సముదాయాలు కూడా విస్తరించాయి. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో యార్డ్‌ను తరలించాలనే గట్టి పట్టుదలతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఉన్నారు. ఈ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

పొంచి ఉన్న పెను ప్రమాదం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరు ప్రధాన మార్గంలో, పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో రహదారిని ఆనుకొని ఉన్న మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. జాతీయ రహదారికి వెళ్లే ఈ మార్గంలో డీఎస్పీ కార్యాలయం, గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో రహదారి పక్కన మ్యాన్‌హోల్ ఉంది. దీని వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు, పాఠశాలల బస్సులు తదితర వాహనాలు తిరుగుతుంటాయి. రైల్వే పై వంతెనను ఆనుకొని ఉండటంతో ఇక్కడ మార్గం ఇరుగ్గా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. వెంటనే దీని చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఇక్కడ జరిగే ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నారు.

కొత్తూరులో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్

అ వీ ఇ వీ

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా క్రమశిక్షణతో సన్నద్ధం కావాలని ఏఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. ఏఎస్ఏవీ ఆధ్వర్యంలో పది తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ నమూనా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలు విద్యార్థుల్లో భయాందోళనలను తగ్గిస్తాయని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఏఎస్ఏవీ జిల్లా అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 800 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఎస్.రాయవరం పరిధిలోని 11 పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలిచిన 11 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మద్యం, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రజలను చైతన్యం తేవాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ సూర్యనారాయణ కోరారు. ధర్మవరం-అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యం, మాదక ద్రవ్యాల వల్ల అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారుతున్నారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి నానిబాబు, కాకినాడ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రేపు మెగా కంటి వైద్య శిబిరం

అచ్యుతాపురం: హరిపాలెం-అందలాపల్లి శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో మార్చి 1న సత్యసాయి మందిరం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు భజన మండలి ప్రతినిధి కర్రి ఆదినాగేశ్వరరావు తెలిపారు. మందులు అందించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని చెప్పారు.

డిప్యూటీ ఎంపీడీఓగా సత్యనారాయణ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట డిప్యూటీ ఎంపీడీఓగా వై.సత్యనారాయణను నియమించారు. ప్రస్తుతం ఆయన శ్రీరాంపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. పాయకరావుపేట ఈవోగా శివరాంను నియమించారు.

ఉచిత బీమా అమలు చేయండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అనకాపల్లిలో సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉరిగిటి శివ సూర్యనారాయణ, పల్లా శ్రీరాములు, యలమంచిలి అప్పారావు, పట్నాల అప్పలరాజు, ఎదిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆందళోన కార్యక్రమంలో ప్రతినిధులు

వేడుకలో మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ తదితరులు | ప్రసాదాల పంపిణీ | ఆలయ ప్రాంగణంలో జనసందోహం

కోలాటం ఆడుతున్న మహిళలు

పోటెత్తిన భక్తజనం.. ఉప్పొంగిన సేవాభావం

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న ఆలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఎదురు సన్నాహ వేడుక వైభవంగా సాగింది. స్వామివారిని గరుడ వాహనంలో, అమ్మవారిని శేష వాహనంలో ఊరేగించారు. తెలుగు పండితులు గాయత్రీదేవి స్వామివారి పెళ్లిమాటల కార్యక్రమాన్ని వివరించారు. మంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్ హాజరయ్యారు. ఈ వేడుకలకు తరలివచ్చిన భక్తులకు పలు ధార్మిక సంస్థలు, భక్తులు, దాతలు సేవలందించారు. మంత్రి అనిత ఆధ్వర్యంలో దాదాపు 20 వేల మజ్జిగ ప్యాకెట్లు అందించారు. హెటిరో ఆధ్వర్యంలో 30 వేల తాగునీటి సీసాలు, లక్ష నీళ్ల ప్యాకెట్లు, సత్యసాయి భజన మండలి, మదర్‌థెరిస్సా సంఘం ఆధ్వర్యంలో, మెట్ల మార్గంలో ఎలమంచిలి ట్రాన్స్‌కో విభాగం ఆధ్వర్యంలో మజ్జిగ అందించారు. తునికి చెందిన శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో పులిహోర, పొంగలి, బిరియాని... హెటెరో ఉద్యోగుల ఆధ్వర్యంలో దాదాపు 40 వేల మందికి భారీ అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. నక్కపల్లిలో పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మజ్జిగ, శీతల పానీయాలు అందించారు. కళాకారుల కూచిపూడి, భరతనాట్యం ఆకట్టుకున్నాయి.

★ నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు సీఐలు, ఎస్సైలతో కలిసి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయంతోపాటు పరిసరాల పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. దీంతో పాటు డ్రోన్ కెమెరాతో నిరంతరం నిఘా పెట్టారు. తితిదే ఆధ్వర్యంలో లడ్డూ విక్రయాలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపట్టారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి స్థలాన్ని కాపాడాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గ్రామస్థుల ఉమ్మడి అవసరాలకు వినియోగించే స్థలాన్ని కాపాడాలని తెదేపా నాయకుడు రెడ్డి నగేష్ కోరారు. గ్రామనడిబొడ్డున ఉండే 2.5 సెంట్ల స్థలంపై గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఆదే స్థలంపై పంచాయతీ పాలకవర్గం శుక్రవారం సమావేశమైందని తెలియడంతో తెదేపా నాయకులు, గ్రామస్థులు పంచాయతీ కార్యాలయానికి శుక్రవారం ర్యాలీగా చేరుకున్నారు. గ్రామసభను రద్దు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకటించడంతో నాయకులు వినతి పత్రం అందించి వెనుతిరిగారు. తరవాత ఇదే అంశంపై గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం చేసినట్లు తెదేపా నాయకులకు, గ్రామస్థులకు తెలియడంతో మండిపడ్డారు.

తెదేపా నాయకులు, గ్రామస్థుల ర్యాలీ

జెట్టీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ

పాయకరావుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: వెంకటనగరంలో హోంమంత్రి అనిత ఇటీవల పర్యటించిన సందర్భంలో తీరంలో మినీ జెట్టీ ఏర్పాటు చేయాలని మత్స్యకారులు వినతి మేరకు మత్స్యశాఖ ఏడీ శ్రుతి ఈ గ్రామంలో పర్యటించారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకారులకు కావాల్సిన అవసరాలపై వివరాలు సేకరించారు. చేపలు నిల్వ చేసేందుకు ప్రత్యేక శీతల గదులు, ఐస్ పెట్టెలు వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. చేపలు ఎండబెట్టుకోవడానికి సిమెంట్ ప్లాట్‌ఫాంలు నిర్మించాలని సర్పంచి వంకా రమణ, బీసీ నాయకుడు వంకా శివ కోరారు.

మత్స్యశాఖ అధికారిణితో మత్స్యకారులు

వైభవంగా కనకదుర్గ విగ్రహ ప్రతిష్ఠ

మునగపాక, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: చూచుకొండలో శుక్రవారం కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఆలయ గోపురంపై కళాశాల ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా హోమం చేశారు. వేదమంత్రాల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం వేలాది మందికి అన్న సమారాధన చేశారు. ఎస్.రాయవరం వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గణపతి, నాగబంధం రాతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. భీశెట్టి గంగరాజు, కొణతాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు విగ్రహాలను అందజేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు

కోటవురట్ల, న్యూస్‌టుడే: సుంకపూరులో నల్లమారమ్మ తల్లి నూతన ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు. సుమారు 20 లక్షలతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, భాస్కరరావు తదితరులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఎలమంచిలి గ్రామీణం, మునగపాక, కోటవురట్ల, న్యూస్‌టుడే: తోటాడ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ సైన్సు డే సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులను నమూనాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, విద్యార్థులు పాల్గొన్నారు. జంపపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, సైన్సు ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. కొడవటిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఉపాధ్యాయిని విజయలక్ష్మి ఆధ్వర్యంలో చిత్రాలను గీశారు. మేటిగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవరాజు, నాగేశ్వరరావు, నర్సింహమూర్తి, సర్వలక్ష్మి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్ ప్రాజెక్టుతో విద్యార్థులు

శక్తిమంతులుగా యువత మారాలి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: సమస్యలకు పరిష్కారం చూపే శక్తిమంతులుగా యువత మారాలని దాడి విద్యాసంస్థల ఛైర్మన్ దాడి రత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమాన్ని ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాలో 18 కళాశాలల నుంచి 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, విద్యుత్తు నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, విశ్రాంత ఎంఈఓ శిష్టల తమ్మిరాజు, ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, ఎస్.దయామాధురి, రెడ్డి లీలాప్రసాద్ పాల్గొన్నారు.

త్వరలోనే అర్హులకు పింఛన్లు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అర్హులందరికీ త్వరలోనే పింఛన్లు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సామాజిక భవనాలు నిర్మించాలని, రహదారులు, కాలువలు ఏర్పాటు చేయాలని పలువురు వినతులు అందజేశారు. నాయకులు కర్రి బాబి, సబ్బవరపు గణేష్, గొంతిన శ్రీనివాసరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, డాక్టరు కె.కె.వి.నారాయణరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, పోలారపు త్రినాథ్ పాల్గొన్నారు.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అన్ని వినతులు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో అర్జీదారులు తరలివచ్చారు. తెదేపా నాయకులు కరణం రవికుమార్, గొర్లె నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

మొక్కలు మాయం.. చెల్లింపుల్లో చేతివాటం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సామాజిక తనిఖీల్లో సంతకాలు, వేలిముద్రలు లేకుండా నగదు చెల్లింపులు, మొక్కలు లేకపోయినా నాటినట్లు చూపించారని సామాజిక తనిఖీలో వెలుగు చూసింది. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ప్రజా వేదిక బహిరంగ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు 32 పంచాయతీల్లో 2037 ఉపాధి పనులకు సంబంధించి నివేదికలను ప్రకటించారు. డ్వామా పీడీ పూర్ణిమాదేవి, విజిలెన్స్ అధికారిణి శ్రీలలిత, ఏపీడీ మణికుమార్, ఎంపీడీవో ఆశాజ్యోతి, అంబుడ్స్‌మేన్ వేణుగోపాల్, ఎంపీపీ సూరిబాబు, ఎస్ఆర్పీ సీహెచ్.రామచందరరావు మాట్లాడారు.

పనుల్లో జరిగిన అవినీతి ఇలా..

★ కూండ్రంలో సంతకాలు, వేలిముద్రలు లేకుండా పలువురికి వేతనాలు ఇచ్చారు. కనీస వేతనం రూ. 307 కాగా కేవలం రూ. 286 వేతనం మాత్రమే వచ్చింది.

సిబ్బందిని ప్రశ్నిస్తున్న డ్వామా పీడీ పూర్ణిమ

★ రొంగలివానిపాలెంలో 236 జాబ్‌కార్డులు ఉండగా 86 కార్డులకు మాత్రమే వంద రోజులు పనులు కల్పించారు. మస్తర్లలో తేడాలు ఉన్నాయి. 100 మొక్కలకు 67 మొక్కలు మాత్రమే క్షేత్రస్థాయిలో ఉన్నాయి. 33 మొక్కలు కనిపించలేదు.

★ వెంకుపాలెంలో 363 జాబ్ కార్డుల కుటుంబాలు ఉండగా కేవలం ఆరు కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పనులు కల్పించారు. రూ.320 అదనంగా వేతనాలు చెల్లించారని గుర్తించారు. ★ కుంచంగిలో 5ఏ రిజిస్టర్, రోజ్‌గారి దివస్ యోజన నిర్వహించలేదు. చెరువు గట్లపై నాటిని మొక్కలు కనిపించలేదు. క్షేత్ర సహాయకుడి నుంచి రికవరీకి ఆదేశించారు.

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: సీపీఆర్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎన్టీఆర్ ఆసుపత్రి వైద్యులు పృథ్వీ తెలిపారు. పట్టణంలో జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోటరీక్లబ్, ఎన్టీఆర్ ఆసుపత్రి అధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన రోగులకు తక్షణమే సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షులు బుద్ద శ్రీనివాసరావు, వైద్యులు దివాకర్, ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఆలయ నిర్మాణానికి విరాళాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పెదపల్లిలో శివాలయ నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళాన్ని అందించిన దాత దాసరి కుమార్‌ను శుక్రవారం గ్రామంలో సన్మానించారు. భాజపా నాయకులు పప్పు ఈశ్వరరావు, కోడిగుడ్డు రమణ, దాసరి గణేష్, మణిప్రకాష్, నారాయణరావు పాల్గొన్నారు. అలాగే ఆలయ నిర్మాణానికి నిధులు ఇచ్చిన దాతలందరినీ ఆలయం వద్ద సన్మానించారు.

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో రూ.ఐదుకోట్ల వ్యయంతో చేపట్టిన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి విశ్రాంత ఎస్పీ పెంటకోట సత్యనాయణ జ్ఞాపకార్థం వారికుటుంబసభ్యులు రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. ఈ చెక్కును శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డీఐజీ (రైల్వే) పెంటకోట శాంతారాం సతీమణి శిరీషా, యల్లపు కిరణ్మయి, బొడ్డేడ నాగసుభాషిణి, సూరిశెట్టి సుధారాణి, వెలగా ప్రవీణ పాల్గొన్నారు.

దాత దాసరి కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

నేటి నుంచి ప్రజా చైతన్య కార్యక్రమాలు

మాకవరపాలెం: వికసిత్ భారత్ గ్రామ సంవాద్ పేరుతో గ్రామాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఛాయాసుధ తెలిపారు. శనివారం నుంచి మార్చి 28 వరకు గ్రామాల్లో వీబీజీ రామ్ జీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉపాధి కార్మికులకు 125 రోజుల పనికి చట్టబద్ధమైన హామీ, నిరుద్యోగ భృతి, అలస్య చెల్లింపు నిబంధనలు, గ్రామస్థాయిలో సకాలంలో పనులు, పారదర్శకతతో చెల్లింపులు తదితర విషయాలను తెలియజేస్తామన్నారు.

క్రీడా కిట్లు అందుకున్న విద్యార్థులు

క్రీడల్లోనూ రాణించాలి

మునగపాక, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని గణపర్తి సర్పంచి చదరం గణేష్‌నాయుడు సూచించారు. గణపర్తి ఉన్నతపాఠశాలలో మహేంద్ర కంపెనీ 80 మంది విద్యార్థినులకు శుక్రవారం క్రీడాకిట్లు పంపిణీ చేశారు. విద్యార్థినుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేందుకే కిట్లను అందజేస్తున్నామని అసోసియేట్ చదరం అలేఖ్య అన్నారు. ప్రధానోపాధ్యాయిని రోజామణి, రూప, లక్ష్మీనారాయణ, దేముడుబాబు, చింతకాయల అమర్, ఉమా సరస్వతి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి సత్తెమ్మతల్లి రహదారిలో గోతులు పడ్డాయి. – కె.రమణబాబు, అనకాపల్లి. ✓: రహదారి బాగు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గవరపాలెం జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల భవనం వద్ద పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. – ప్రభాకరరావు, అనకాపల్లి ✓: పిచ్చి మొక్కలు తొలగిస్తాం.– చక్రవర్తి, జోనల్ కమిషనర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నునపర్తిలో కాలువలు లేక వీధుల్లో మురుగు ప్రవహిస్తోంది. – వీరునాయుడు, నునపర్తి
✓: కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. –మధు, పంచాయతీ కార్యదర్శి

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారి వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ముల్లో ఇద్దరు వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... ద్వారపూడికి చెందిన వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రశేఖర్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని నెల్లూరు జిల్లాలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకెళ్తుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఇన్‌ఛార్జి డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కపిలేశ్వరపురం ఆర్ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించారు. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లారు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం మళ్లీ చిగురించి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆధారువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ముళ్లే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం పాటించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో... స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశారు. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికి చట్టబద్ధత లేకపోతే ఎలా?' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడి ఏమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తితిదే బోర్డు సమావేశంలో పాల్గొనడానికి వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభాసంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29న తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జల వనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్ వివాహేతర సంబంధం ఏర్పడినట్టు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరం విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు జారీ చేసింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవుల్లోనూ వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేలా మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్‌ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేటును ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్‌ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనివల్ల టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకు అక్కడ ఏర్పాట్లు ఉంటాయి. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. ముమ్మందుగా వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. ముమ్మందు అదీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేర ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేలో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీఓటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షను అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని సెక్షన్లకు టీఓటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశవ్యాప్తంగా ఐదు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

అనకాపల్లి సుందరీకరణకు ప్రణాళికలు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీమరశెట్టి రామకృష్ణ తెలిపారు. జాతీయ రహదారి బైపాస్ నుంచి శారదా నది వంతెన వరకు, పూడిమడక కూడలి నుంచి గుండాల కూడలి వరకు ఉన్న 265 ఎల్‌ఈడీ రోప్ లైట్స్‌ను శుక్రవారం నాయకులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ట్రాఫిక్ సీఐ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

★ పట్టణంలోని జనసేన కార్యాలయంలో శుక్రవారం వివిధ సమస్యలపై నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీమరశెట్టి రామకృష్ణ వినతులు స్వీకరించారు. వీటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మార్చి 8న నూకాంబిక ఆలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వాన పత్రికను దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, సహాయ కమిషనర్ శ్రీధర్ అందించారు.

లైట్స్‌ను ప్రారంభిస్తున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామకృష్ణ, అధికారులు, నాయకులు

స్వచ్ఛరథం ప్రారంభం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఆమె క్యాంపు ఆఫీసు వద్ద ప్రారంభించారు. స్వచ్ఛరథం రోజుకు ఒక పంచాయతీలో ప్రజల నుంచి పొడి చెత్తను తీసుకుని, చెత్త విలువ ఆధారంగా నిత్యావసర సరకులు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీఓ మీనాకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పరిపాలనాధికారి రమేష్‌బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం వద్ద హోంమంత్రి అనిత, అధికారులు

కాలుష్యం గుప్పెట్లో/ ఉప్పుటేరు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కాలుష్యం నుంచి కాపాడాలని మత్స్యకారుల మౌనరోదనలు ఉప్పుటేరులో కలిసిపోతున్నాయి. ఫార్మా, రసాయన పరిశ్రమలు పుణ్యమా! అని ఉప్పుటేరు నల్లగా మారుతోంది. దీనిపై ఆధారపడి వేలాది మంది మత్స్యకారులు, వందలాది రైతులు ఉన్నారు. ఉప్పును పండించడానికి అవస్థలు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరుసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని పూడిమడకకు చెందిన మత్స్యకార నాయకుడు చేపల తాతయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత జలాలతో చేపల చనిపోవడం, ఇదే నీటితో ఉప్పును తయారుచేయడం వల్ల వేలాదిమంది అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నల్లగా మారిన ఉప్పుటేరును చూపుతున్న స్థానికుడు

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొప్పాక వంతెన వద్ద నిర్మానుష్య ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. శుక్రవారం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. 45-50 ఏళ్ల వయసు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఐదు రోజుల క్రితం వ్యక్తి మృతిచెందడంతో గుర్తుపట్టలేని విధంగా మృతదేహం మారింది. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి శరీరంలోని ఎముకలకు గాయాలు ఉన్నట్లు గుర్తించామని, దీన్ని పరీక్షకు పంపినట్లు ఫోరెన్సిక్ వైద్యులు రాకేష్ తెలిపారు. విషప్రయోగం జరిగి ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వివరాలు తెలిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయి. 5.6 అడుగుల ఎత్తు, ఆకుపచ్చ రంగు హాఫ్ హ్యాండ్స్ టీ షర్టుపై నలుపు రంగు కాటన్ షర్టు ధరించి ఉన్నాడు. మెడలో పూసల దండ ఉంది. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రావణి

అక్రమ లేఅవుట్లపై చర్యలు

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో అనుమతులు లేని లేఅవుట్లలో రోడ్లు, కాలువలను వీఎంఆర్‌డీఏ సహాయ ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలగించారు. నిబంధనలను అతిక్రమించి పనులు చేపడితే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రెండు అక్రమ లేఅవుట్లలో పనులు నిలిపివేశామన్నారు. ఈయన వెంట మునగపాక కార్యదర్శి రమేష్ ఉన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద బైక్‌లతో హల్‌చల్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద బైక్‌లపై చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తున్న యువకులకు రూ.10,070 అపరాధ రుసుం విధించామని సీఐ ధనుంజయరావు చెప్పారు. వీరిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కేంద్రాల వద్ద అమిత వేగంతో ద్విచక్రవాహనాలను నడుపుతూ ఫీట్లు చేస్తున్న వీరు పరీక్షలు రాయడానికి వస్తున్నవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా ప్రవర్తిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

యువకులకు కౌన్సెలింగ్ చేస్తున్న సీఐ ధనుంజయరావు

ఏటికొప్పాక లక్కబొమ్మల పరిశీలన

లక్కబొమ్మల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఏటికొప్పాకలో లక్కబొమ్మలను పరిశీలించారు. వీరంతా బస్సులో ఏటికొప్పాక చేరుకున్నారు. అక్కడ హస్తకళాకారులు తయారుచేస్తున్న బొమ్మలను చూసి కళాకారులతో మాట్లాడారు. జాతీయస్థాయి అవార్డు పొందిన కళాకారులను కలిసి వారి నైపుణ్యాన్ని తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుశీల తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు అందిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి సబ్‌జైలును శుక్రవారం మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు, న్యాయమూర్తి పి.విజయ తనిఖీ చేశారు. ఇక్కడ రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. వీరి సమస్యలు తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఆరోగ్యం బాగాలేకపోతే వైద్య సేవలు అందిస్తామన్నారు. జైలులో సమస్యలుంటే చెప్పాలని కోరారు. జైలు ఆవరణ పరిశీలించారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ పి.సుబ్బారావు, ప్యానెల్ న్యాయవాది బి.హరిశంకరరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి పి.విజయ

సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తికి చర్యలు తీసుకోండి



లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే **కొణతాల రామకృష్ణ** కోరారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2007లో ఈ ప్రాజెక్టు మొదలు పెట్టారని, 2017లో చంద్రబాబు జీవో ఇచ్చి టెండర్లు పిలిచారన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పనులను పట్టించుకోలేదన్నారు. ఇది పూర్తయితే ఉత్తరాంధ్రకు ఎనిమిది లక్షల సాగునీరు అందుతుందన్నారు. విశాఖకు 3.20 లక్షల ఎకరాలు, విజయనగరంలో 3.9 లక్షల ఎకరాలు, నర్సీపట్నంలో 75 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు రూ.600 కోట్లు కేటాయించారన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ చేపట్టి ఎనిమిదేళ్లు అవుతున్నా చెల్లింపులు ఇవ్వలేదన్నారు.

నిరుపేద గిరిజనులకు సాయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నిరుపేద గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టేలా వనవాసి కల్యాణ యోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పౌర్ణమి సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.కె.వి.ఎ.నారాయణరావు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సాయం అందించడం అభినందనీయమన్నారు. భారత వికాస పరిషత్ రీజనల్ కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ మార్చి 1న దేవరాపల్లి మండలం చింతలపూడిలో 60 నిరుపేద గిరిజన కుటుంబాలకు వంటపాత్రలతోపాటు రగ్గులు అందజేస్తామన్నారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీతో పాటుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. నిర్మలా ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పిళ్లా నిర్మల, భారతవికాస పరిషత్ అనకాపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ఏబీవర్మ, పౌర్ణమిసేవా సంస్థ కార్యదర్శి పెతకంశెట్టి ఆదికోటి పాల్గొన్నారు.

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 37 అంశాలతో అజెండా కాపీలను కార్పొరేటర్లకు అందజేశారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

రౌడీషీటర్ దారుణ హత్య

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదుహత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. మాడుగుల మండలంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. ఒమ్మలి, సత్యవరం, గాదిరాయి గ్రామాల సమీపంలో రోడ్డు పక్కనే రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహం ఉండటం పలువురు వాహనదారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు జంపెన గ్రామానికి చెందిన పెచ్చేటి ఉపేంద్ర(27)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చోడవరం తరలించారు. తండ్రి పెచ్చేటి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాల ప్రకారం.. హత్యకు గురైన ఉపేంద్ర గతంలో జిల్లాలో ఐదుగురిని హత్య చేశాడు. మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు హత్యలు, మాకవరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు హత్యలు, మునగపాక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక హత్య చేసినట్లు కేసులున్నాయి. దీంతో పాటు మాడుగుల పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. ఇటీవల విజయనగరం జిల్లా వేపాడలో రెండు చోరీ కేసులు కూడా నమోదయ్యాయి. దీనిపై జైలు శిక్ష అనుభవిస్తూ బెయిల్‌పై గ్రామానికి వచ్చాడు. అదే అదనుగా చూసుకొని శత్రువులే ఈ పని చేసి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటన స్థలాన్ని శుక్రవారం ఉదయం పోలీసులు పరిశీలించి ఆధారాలు సేకరించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో కె.కోటపాడు సీఐ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జంపెన, ఒమ్మలి, గాదిరాయి, సత్యవరం తదితర గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఉపేంద్ర (పాతచిత్రం)

నిషేధిత భూముల తొలగింపులో అక్రమాల్లేవు

2.49 ఎకరాల్లో మార్కెట్ యార్డుకు సేకరించిన 1.38 ఎకరాలు పోగా..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి నార్త్ సర్వే నంబరు 1539/5లోని 2.49 ఎకరాల నిషేధిత భూమిలో ఎలాంటి అక్రమాలు జరగలేదని రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అనకాపల్లి అధ్యక్షులు సింగంపల్లి వాసు, కార్యదర్శి వై.శ్రీరామమూర్తి తెలిపారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణానికి చెందిన కాండ్రేగుల సూరి అప్పారావు తనకు 2.49 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చిందని... దీన్ని 22ఏ నుంచి మినహాయించాలని 2017లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇది దేవాదాయ శాఖ పరిధిలో ఉండడంతో ఈ దరఖాస్తును అప్పటి కలెక్టర్ తిరస్కరించారన్నారు. 2021లో అప్పారావు భార్య చినతల్లి తిరిగి దరఖాస్తు చేసుకున్నారన్నారు. రికార్డులు పరిశీలించగా 2.49 ఎకరాల్లో 1.38 ఎకరాలు మార్కెట్ యార్డుకు ఇవ్వడంతో దీనికి సంబంధించిన నష్ట పరిహారాన్ని కోర్టులో జమచేసినట్లు తెలిసిందన్నారు. కాండ్రేగుల చినతల్లి దరఖాస్తు చేసుకున్న మిగిలిన 1.11 ఎకరాల భూమి దేవాదాయశాఖ పరిధి 22ఏ(1)సీ కింద ఉందన్నారు. ప్రభుత్వం సేకరించిన భూమిని సంరక్షించుకోడానికి 22ఏ 1బీలో చేర్చే అధికారం కలెక్టర్‌కు ఉందన్నారు. దీని ప్రకారం భూమిని సంరక్షించారే తప్ప ప్రైవేటు వ్యక్తులకు అప్పగించలేదన్నారు. 1.11 ఎకరాల భూమి దేవాదాయశాఖ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు కొటారి సురేష్‌నాయుడు, విజయ్‌కుమార్, పీవీ రత్నం, జయశ్రీ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

రహదారి పనులు ప్రారంభం

నాతవరం, న్యూస్‌టుడే: మన్యపురట్ల గ్రామం మధ్యలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఐదేళ్లుగా బురదమయంగా మారింది. దీంతో సభాపతి అయ్యన్నపాత్రుడు రూ. 15 లక్షల నిధులు మంజూరు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా శుక్రవారం పనులు ప్రారంభించారు. 200 మీటర్ల పొడవు, 22 అడుగులు వెడల్పున సిమెంటు రహదారి నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

మాకవరపాలెం: కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల రహదారుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నారని తెదేపా మండల ఉపాధ్యక్షుడు చిరంజీవి అన్నారు. పల్లెపండగ 2.0లో భాగంగా బూరుగుపాలెం శివారు రామరాయుడుపాలెం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి సభాపతి అయ్యన్నపాత్రుడు నిధులు మంజూరు చేశారని చిరంజీవి తెలిపారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

రోడ్డు పనులు ప్రారంభించిన చిరంజీవి తదితరులు

నేడు విద్యుత్తు సరఫరా ఉండదు

చోడవరం: చోడవరం, గాంధీగ్రామం, పేట, అన్నవరం, లక్కవరం, గవరవరం, దామునాపల్లిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ నర్సీపట్నం డీఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. వెంకన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని జన్నవరం, బెన్నవోలు తదితర గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

మాడుగుల: మండలంలోని ఎ.కోడూరు గ్రామ సచివాలయంలో శనివారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పింఛన్లు పంపిణీ చేస్తారని ఎంపీడీఓ కొంకి అప్పారావు తెలిపారు. లబ్ధిదారులంతా అందుబాటులో ఉండాలని కోరారు.

అంతన్నారు.. ఇంతన్నారు.. అభివృద్ధి మరిచారు

చోడవరం, న్యూస్‌టుడే: దశలవారీగా స్వయంభూ గౌరీశ్వరాలయ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. రూ. 50 లక్షలతో పనులు చేసేందుకు గతేడాది ఫిబ్రవరిలో ఎమ్మెల్యే రాజు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. మరో రూ. 50లక్షలతో శతచండీయాగం మండపం స్థానంలో మూడంతస్తుల కల్యాణ మండపం నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. ఏడాదైనా ఎలాంటి పురోగతి కనిపించపోవడంతో భక్తులు పెదవి విరుస్తున్నారు. ఈ ఏడాది కల్యాణపులోవ పోతురాజుబాబు ఉత్సవాలు నిర్వహించినట్లుగా గౌరీశ్వరాలయాన్ని అభివృద్ధి చేయడానికి శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

▮మత్స్య వంశీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి ఉత్తరం వైపు పుష్కరిణి, దక్షిణం వైపు ముస్లింల కబరస్థాన్ ఉన్నాయి. దాదాపు మూడున్నర ఎకరాల స్థలంలో విస్తరించి ఉంది. దక్షిణం వైపు 1975-76లో నిర్మించిన శతచండీయాగ కల్యాణ మండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దీంతో దాన్ని తొలగించి ఆ స్థానంలో మూడంతస్తుల భవనం నిర్మాణానికి ఆలోచన చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మొదటి అంతస్తు భక్తులు ఉండేందుకు గదులు, ఆపైన అర్చకుల వసతి ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం మొదటి విడతగా రూ.50లక్షల వ్యయంతో పనులు చేపట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

▮మరో రూ.50 లక్షలతో పుష్కరిణి ఆధునికీకరించే పనులకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు. ఇందులోని నీటిని బయటికి పంపేందుకు ఏర్పాటు చేశారు. స్థానిక నాయకుల మధ్య బేధాభిప్రాయాల కారణంగా పనులు నిలిచిపోయాయి. మూడు నెలల్లోనే పనులు పూర్తిచేయడానికి ప్రారంభంలో సంకల్పించినా అవికాస్తా నేటికీ ప్రారంభం కాలేదు.

▮పుష్కరిణి, ఆ పక్కనే స్వయంభూ శివలింగం వెలిసిన ఆలయాలు చాలా తక్కువగా ఉంటాయని ఆధ్యాత్మిక పెద్దలు చెబుతుంటారు. అలాంటి ప్రాధాన్యం ఉన్న చోడవరం శివాలయంలో శివలింగం ముక్కలుగా ఉంది. క్రమంగా దెబ్బతింటూ వస్తోంది. శృంగేరి పీఠాధిపతుల సూచనలతో శివలింగం జీర్ణోద్ధరణ పనులు చేపడితే మంచిదని భక్తులు విశ్వసిస్తున్నారు.

కాలుష్య కాసారంగా పుష్కరిణి

ఖరీఫ్‌కు యూరియా కేటాయింపు పెంచుతాం

సొసైటీలో మాట్లాడుతున్న ఛైర్మన్ తాతారావు

రావికమతం, న్యూస్‌టుడే: రానున్న ఖరీఫ్‌లో ఎక్కువగా సరఫరా చేసేందుకు అధికారులతో చర్చించి కేటాయింపులు జరిగేలా కృషి చేస్తామని డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు తెలిపారు. రావికమతం మండలానికి శుక్రవారం వచ్చిన ఆయన చినపాచిల, రావికమతం, మేడివాడ సహకార సంఘాలను సందర్శించి ఆయా సంఘాల పనితీరు, రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. సహకార సంఘాలు పటిష్ఠంగా ఉంటేనే రైతులకు సులువుగా వ్యవసాయ రుణాలు అందుతాయన్నారు. సహకార సంఘాల్లో అవకతవకలు జరగకుండా నిరోధించేందుకు 98 ప్రాథమిక సహకార సంఘాలను కంప్యూటరీకరణ చేసినట్లు తెలిపారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని నిరుద్యోగుల ఉపాధి కోసం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ మంజూరు చేయించుకుంటే రుణాలు ఇస్తామని చెప్పారు. ఎంఎస్ఎంఈ చిరు వ్యాపారాలు, డెయిరీ, పౌల్ట్రీలకు ఎం.ఎస్.ఎం.ఈ నుంచి ప్రతిపాదనలు తెచ్చుకుంటే డీసీసీబీ ద్వారా రుణాలు ఇస్తామన్నారు. నోడల్ అధికారి ఎం.వి.వి.కిషోర్, రావికమతం డీసీసీబీ బ్రాంచి మేనేజర్ నారాయణమూర్తి, రావికమతం పీఏసీఎస్ ఛైర్మన్ ఉప్పలూరి నాగేశ్వరరావు, సీఈవోలు పాల్గొన్నారు.

టైలర్స్ 'డే' శుభాకాంక్షలు
సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
భవాని కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ వర్క్స్ & బోటిక్
చుడీదార్, శారీ జిగ్‌జాగ్, బ్లౌజ్‌లు (మోడల్స్), గాగ్రాచోళి, స్కూల్ & కాలేజ్ యూనిఫారమ్స్ కుట్టబడును. మగ్గం వర్క్స్ చేయబడును.
ప్రొ॥ P. గంగాభవాని
అబీద్ సెంటర్, శ్రీ నూకాలమ్మ గుడి వెనుక, నర్సీపట్నం
ఫోన్: 9989497918, 9963287676

టైలర్స్ డే శుభాకాంక్షలు
టైలర్స్ డే సందర్భంగా నర్సీపట్నం పట్టణ ప్రాంత ప్రజలకు, మా తోటి టైలర్స్ సోదరులకు, మిత్రులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
TEX TAILORS
SKPT Building, Main Road, Narsipatnam
గాయత్రి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్
"బట్టను అందంగా మలిచి నీ అందాన్ని పెంచే వాడు ఆత్మగౌరవాన్ని కాపాడేవాడు - టైలర్"
మాస్టర్: P. రాము సెక్రెటరీ
Cell: 9849268246

టైలర్స్ డే శుభాకాంక్షలు
నర్సీపట్నం పట్టణ ప్రాంత ప్రజలకు, మాతోటి టైలర్ల సోదర సోదరీమణులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
జీవన డిజైనర్స్
కంప్యూటర్ ఎంబ్రాయిడరీ & మగ్గం వర్క్
OUR SERVICES
ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, నర్సీపట్నం - 531116. సెల్: 9347116317, 7702574277

టైలర్స్ డే శుభాకాంక్షలు
సోదర, సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
ఆంధ్ర ఖాదీ ఎంపోరియం
SKPT బిల్డింగ్, నర్సీపట్నం. సెల్: 9247465036
మా వద్ద: స్కూల్, కాలేజ్ యూనిఫామ్స్ మరియు అన్ని ప్రముఖ కంపెనీల సూటింగ్స్, షర్టింగ్ మరియు పట్టు శారీస్, ఫ్యాన్సీ డిజైనర్ శారీస్ హోల్‌సేల్ ధరలకే లభించును.

కోమళ్లపూడిలో జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కోమళ్లపూడిలో శుక్రవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. బురదవాని చెరువు మధ్యలో ఈ నెల 23న శివపార్వతుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. గట్టుపై జ్యోతిర్లింగాలు, ధ్వజస్తంభం, ఆలయ ముఖద్వారాన్ని నిర్మించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే రాజు, విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ, డీసీసీబీ వైస్ ఛైర్మన్ కోన తాతారావు, చక్కెర పరిశ్రమ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, విగ్రహదాత బుదిరెడ్డి దేముడుబాబు తదితరులు శివపార్వతులను దర్శించుకుని పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. జిల్లా స్థాయి ఎడ్లపరుగు పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శివపార్వతుల సేవలో ఎమ్మెల్యే తదితరులు

వడ్డాది వెంకన్న కల్యాణోత్సవాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకన్న 153వ వార్షిక కల్యాణోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దొంగ పెండ్లి, అంకురార్పణతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ సమీపంలోని పుట్టదగ్గర ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తుల రాకతో రద్దీ నెలకొంది. గిరిజాలంతా పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ కోటేశ్వరరావు, ఎస్సై శ్రీనివాసరావు తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. స్థానిక యువకుల ఆధ్వర్యంలో భక్తులకు విశేష సేవలు అందిస్తున్నారు. ఎక్కడికక్కడ ప్రసాదాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఆలయం వద్ద విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసిన శాశ్వత శంఖుచక్రనామాలు

ఘనంగా రాజులుబాబు సంబరం

నాతవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రం నాతవరంలో శుక్రవారం ఆదివి రాజులుబాబు జాతర నిర్వహించారు. కోలాటం, చిడతల భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో పూజలో పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈసారి రెండురోజుల కార్యక్రమాలను రూపొందించామని కమిటీ ప్రతినిధి ఎస్.లోవ తెలిపారు.

ఆలయానికి ఊరేగింపుగా వస్తున్న భక్తులు

పెద్దింటమ్మ ఉత్సవాలు ప్రారంభం

రోలుగుంట, న్యూస్‌టుడే: కుసర్లపూడి పెద్దింటమ్మ ఉత్సవాలకు శుక్రవారం ఉదయం శ్రీకారం చుట్టారు. తెల్లవారుఝాము నుంచే అమ్మవారిని దర్శనార్థం భక్తులు బారులు తీరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్.రాజు, సర్పంచి మడ్డు అప్పలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అ వీ ఇ వీ

నేటి నుంచి ప్రజా చైతన్య కార్యక్రమాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ గ్రామ సంవాద్ పేరుతో గ్రామాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఛాయాసుధ తెలిపారు. శనివారం నుంచి మార్చి 28 వరకు గ్రామాల్లో వీబీజీ రామ్ జీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉపాధి కార్మికులకు 125 రోజుల పనికి చట్టబద్ధమైన హామీ, నిరుద్యోగ భృతి, అలస్య చెల్లింపు నిబంధనలు, గ్రామస్థాయిలో సకాలంలో పనులు, పారదర్శకతతో చెల్లింపులు తదితర విషయాలను తెలియజేస్తామన్నారు. ఏపీఓ కాశీ పాల్గొన్నారు.

రెండో రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మాడుగుల, న్యూస్‌టుడే: ఇంటర్ రెండో రోజు పరీక్షలు మాడుగుల ప్రభుత్వ కళాశాలలో ప్రశాంతంగా జరిగాయి చరిత్ర బోటనీ పరీక్షలు నిర్వహించారు. 277మంది హాజరు కావలసి ఉండగా 38 మంది రాలేదు. 239 మంది హాజరైనారు. 14. సెక్షను అమలుతో పోలీసు సిబ్బంది ఉన్నారు. పరీక్ష నిర్వహణాధికారి సి.ఎస్. బి. నారిబాబు వివరాలు తెలిపారు.

వీరభద్రపురానికి రహదారి కలేనా?

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పినకోట పంచాయతీ వీరభద్రపురం గ్రామానికి 2014లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఇప్పటికీ పూర్తి చేయలేదు. అసంపూర్తిగా రోడ్డును వదిలేయడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని పాంగి దేముడు, రాజు, అప్పలస్వామి తదితరులు కోరుతున్నారు.

ఘాట్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం

చింతపల్లి: లంబసింగి ఘాట్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. చింతపల్లి వైపు వస్తున్న భారీ ట్యాంకరు మలుపులో సాంకేతిక సమస్యతో ఆగిపోయింది. రోడ్డుకు ఇరువైపులా ఆర్టీసీ బస్సులు, వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్సై వీరబాబు సిబ్బందితో అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఇంటి పన్నుల వసూలుపై దృష్టి

కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న నాగలక్ష్మి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ప్రజలు ఇంటి పన్నులు వసూళ్లపై కార్యదర్శులు బాధ్యత వహించాలని డివిజన్ అభివృద్ధి అధికారిణి నాగలక్ష్మి అన్నారు. పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటి పన్నుల వసూలుపై ఆమె శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్తు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మండలంలో సుమారు రూ. 94 లక్షల పన్నులతో పాటు మరో రూ. 29.23 లక్షలు బకాయి ఉన్నాయని.. మార్చి 15 నాటికి వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీఓ ఛాయసుధ, డిప్యూటీ ఎంపీడీఓ మేరీజోన్సు పాల్గొన్నారు.

ఉంటే మాత్రం.. ఉపయోగమేంటి..

మాకవరపాలెం, న్యూస్‌టుడే: బూరుగుపాలెంలోని చెత్తసంపద కేంద్రం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నప్పటికీ ఉపయోగంలోకి రాలేదు. దీంతో గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన వ్యర్థాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా, గ్రామ శివారులో రహదారికి ఇరువైపుల వేస్తున్నారు. మరీ ఎక్కువగా పోగుపడితే వాటికి నిప్పంటిస్తున్నారని, ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా ఉన్నత పాఠశాల ఎదురుగా వ్యర్థాలు

ఉపాధి కార్మికులకు 125దినాల పనిహక్కు

చోడవరం, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారులందరూ ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్నారు. చోడవరం మండలంలో గంధవరంలో జరుగుతున్న పనులను ఎంపీడీఓ సీతారామస్వామి పర్యవేక్షించారు. దాహార్తి తీర్చేందుకు మజ్జిగను కూలీలకు అందించారు.

మజ్జిగ అందజేస్తున్న ఎంపీడీఓ సీతారామస్వామి

మాడుగుల, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వికసిత భారత్-రోజ్‌గార్ గ్యారంటీ అజీవికా మిషన్ (విబి-జీరామ్‌జీ) పథకంగా మార్చిన సంగతి విదితమే. దీనిపై గ్రామాల్లో అవగాహన కోసం ఆరు వారాలు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఎంపీడీఓ కొంకి అప్పారావు తెలిపారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈనెల 27నుంచి వచ్చేనెల 30వరకూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడానికి ఉత్తర్వులను జారీ అయ్యాయని ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏపీఓ ఈశ్వరరావు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, నర్సీపట్నం గ్రామీణం: కొత్త చట్టంపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ శివప్రసాదనారాయణ తెలిపారు. ▮ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కూలీలకు 125 రోజుల పని హక్కుగా లభించనుందని ఏపీఓ సత్యవతి అన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: వీబీ జీరామ్‌జీ ద్వారా గ్రామీణ ప్రాంతంలో మరింత అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. పేరు మార్పు తదితర పరిణామాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

ముఖ ఆధారిత చెల్లింపులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ జీరామ్‌జీ పథకంలో కూలీలకు ఇకపై ముఖఆధారిత చెల్లింపులు జరుగుతాయని ఎంపీడీఓ సాంబశివరావు పేర్కొన్నారు. రోజుకు ఒకసారి సొమ్మువారి ఖాతాలో జమ అవుతుందన్నారు. అవకతవకలకు తావులేకుండా జీరామ్‌జీ పథకంలో చర్యలు తీసుకురానున్నారు. ఈ పథకం గురించి కూలీలకు పూర్తిగా అవగాహన కల్పించేందుకు మార్చి నెలాఖరు వరకు 32 పంచాయతీల్లో సదస్సులు నిర్వహిస్తున్నారు.

రాజ్యాంగంతో అందరికి సమాన హక్కులు

రావికమతం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమాన హక్కులు కల్పించిందని తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్ చెప్పారు. రావికమతం ఎస్సీ కాలనీలో శుక్రవారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులను అవమానించడం రాజ్యాంగ ఉల్లంఘనగా పేర్కొన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ నుంచి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, వీఆర్వో శంకర్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు అంబేడ్కర్

బాల్య వివాహాలతో అనర్థాలెన్నో..

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడానికి ప్రయత్నిస్తే పెళ్లి కుమారుడిపై పోక్సో కేసులు తప్పదని ఐసీడీఎస్ సీడీపీవో రమణి తెలిపారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఒఎల్‌పురం, చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లిలో శుక్రవారం ర్యాలీలు నిర్వహించి చట్టాలను గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అతిక్రమించిన తల్లిదండ్రులు, పెళ్లిపెద్దలు, పురోహితుడుపైనా కేసు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసుల ద్వారా గ్రామాల్లో నిఘా ఉంచుతున్నామని వివరించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ సుంకర రమణ - రాజ్యలక్ష్మీ గారు
ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ A.P.S.R.T.C. నర్సీపట్నం డిపో
వృత్తినే దైవంగా భావించి 41 సం॥లుగా A.P.S.R.T.C. లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా అంకితభావంతో పనిచేసి సహ ఉద్యోగుల మన్ననలు పొంది, కుటుంబ ఉన్నతికై శ్రమించి నేడు పదవీ విరమణ చేస్తున్న శుభ సందర్భంగా శ్రీ సుంకర రమణ గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని మనసారా ఆకాంక్షిస్తూ...
అమ్మ: సుంకర యల్లమ్మ
కుమారుడు: సుంకర వెంకట అశోక్ నాయుడు
కుమార్తె - అల్లుడు
బెజవాడ రూప - శివ
మనుమలు: బెజవాడ యజ్ఞేశ్ దామోదర నాయుడు, బెజవాడ జయచంద్ర నాయుడు
కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
వృక్షో రక్షతి రక్షితః
ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ...
శ్రీమతి & శ్రీ పెనుమత్స వెంకటరవివర్మ గారు
ఫారెస్ట్ రేంజ్ అధికారి, చోడవరం రేంజ్.
సా మిల్లుల ఓనర్స్ అసోసియేషన్
చోడవరం ఫారెస్ట్ రేంజ్ పరిధి

మేమున్నాం.. మీకు తోడుగా
నర్సీపట్నం - 80085 74743 | చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740 | చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: ఎ.ఎల్.పురం నుంచి కొంగసింగి వెళ్లే రహదారి మార్గంలో గ్రామంలో ఊడ్చిన చెత్త పోస్తున్నారు. దీంతో రోడ్డు పక్కనున్న కాలువ పూడుకుపోయి మురుగు నిలిచి పోవడంతో దోమలు పెరుగుతున్నాయి. - రాంబాబు, స్థానికుడు

, ✓: రోడ్డు పక్కన పేరుకు పోతున్న చెత్త సమస్యను పరిష్కరించాలని సమీప నివాస గృహాల వారు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడ పరిస్థితులు పరిశీలించి చెత్తను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు, కార్యదర్శి

స్పందనకు వందనం

నీటి సదుపాయం ఏర్పాటు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేటలో ఇరవై కుటుంబాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్లకు నీటి సదుపాయం నిలిచిపోయింది. మరుగుదొడ్లకు నీటిని సరఫరా చేసే ట్యాంకు కూలిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఈనెల 7న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ పాలకవర్గం కార్యాలయం నుంచి నీరు సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశారు.

తారురోడ్డును ఆక్రమించేశారు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడులో తారురోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిపారు. ముందుగా రోడ్డు అంచులను ఆక్రమించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో రొడ్డుపైకి వచ్చేశారు. ఈ పరిస్థితి మండలంలోని అనందపురం, కొరువాడ, లంకవానిపాలెం, వారాడ, ఎ.కోడూరు, గోండుపాలెం, చౌడువాడ, కె.సంతపాలెం గ్రామాల్లోనూ ఉంది. అధికారుల పట్టించుకొని వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వాహనదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కె.కోటపాడులో రోడ్డుపైకి వచ్చిన నిర్మాణాలు

మెరుగైన ఫలితాలే లక్ష్యంగా చదవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

రోలుగుంట, న్యూస్‌టుడే: పదోతరగతిలో మెరుగైన ఫలితాలను సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులపై తపన పెరిగి ఎంతోదూరం తీసుకెళ్తుందని మండలంలోని బి.బి.పట్నం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్రావు విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో పది విద్యార్థులు ఇళ్లకు వెళ్లి పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారో ఉపాధ్యాయులతో సమీక్షలు నిర్వహించడంతోపాటు అక్కడే వివిధ సబ్జెక్టులకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోనూ వారి తల్లిదండ్రులతో సమావేశపరిచి సూచనలిస్తున్నారు. పిల్లలు చదివే సమయంలో టీవీలు, సెల్‌ఫోన్లు దూరంగా ఉంచాలని తద్వారా నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవకాశాలుంటాయన్నారు.

మత్తుకు బానిసైతే జీవితం నాశనం

గొలుగొండ: చిన్న వయస్సులో పిల్లలు క్రమశిక్షణ గల చదువుపై దృష్టి సారించి దురలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా ఈగల్ టీమ్ సభ్యుడు రామకోటి, ప్రిన్సిపల్ కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ అంబేడ్కర్ గురుకులంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గంజాయి, మత్తు మందులు వలన యువత బంగారు భవిష్యత్తు పాడవుతుందని చెప్పారు. కృత్రిమంగా మత్తునిచ్చే పదార్థాలు అక్రమ రవాణా వ్యవహారాలను గుర్తిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

గిరిజన సంక్షేమ శాఖకు దక్కని ప్రాధాన్యం

అనంతగిరి: పదో తరగతి పరీక్షల పర్యవేక్షణకు సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రాధాన్యం దక్కలేదని ఆశ్రమ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్టాసి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో 90 శాతం గిరిజన సంక్షేమ పాఠశాలలే ఉన్నాయని.. పరీక్షల నిర్వహణకు చీఫ్, డీఓ, ఇన్విజిలేటర్ల బాధ్యతలు ఒక్కరికీ కేటాయించకపోవడం దారుణమన్నారు.

జోగుంపేట కార్యదర్శి తొలగింపు

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట సచివాలయంలో కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్‌ను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈనెల 17న తన స్వగ్రామం రోలుగుంట మండలం బుచ్చింపేటలో గ్రామదేవత పండగకు రవికుమార్ హాజరయ్యారు. ఈ క్రమంలో అక్కడ అశ్లీల నృత్యాలను అడ్డుకునేందుకు వచ్చిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో ఆయనపై కేసు నమోదు చేశారు. దీనిపై కలెక్టరు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ చెప్పారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ కశిరెడ్డి మాణిక్యాలరావు - శంకరమ్మ గారు
కశిరెడ్డి శంకరమ్మ గారు... మూడు దశాబ్దాలుగా ANM (MPHA-F) గా నిబద్ధతతో, ప్రేమతో మరియు అంకితభావంతో మీరు అందించిన ఆరోగ్య సేవలు, మీ సేవాజీవితం, మీ వృత్తి ప్రస్థానం.... కుటుంబ సభ్యులమైన మాకు ఆదర్శం మరియు గర్వకారణం.
వృత్తిపరంగా మీరు చూపిన నిబద్ధత ఎంత గొప్పదో, కుటుంబపరంగా మీరు నిర్వర్తించిన బాధ్యత, మీరు అందించిన ప్రేమ కూడా అంతే ఆదర్శనీయం...
ఈ మలి దశలో మీ జీవితం పరిపూర్ణమైన ఆరోగ్యం మరియు సంతోష సౌభాగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. హృదయపూర్వక శుభాకాంక్షలతో...
మీ కుటుంబ సభ్యులు & ఆత్మీయులు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **కపుల్ ఫ్రెండ్లీ** (మార్నింగ్, ఫస్ట్ షో), **హే బల్వంత్** (మ్యాట్నీ, సెకెండ్ షో), స్క్రీన్-2 - **విష్ణు విన్యాసం**

అప్పన్న స్వామికి వెండి వస్తువుల బహూకరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని ఎన్‌జీవోస్ కాలనీకి చెందిన నేతి విశ్వనాథ్ చంద్రిక సుమారు 2.760 కిలోల బరువైన వేలాడే వెండి దీపపు కుందులను బహూకరించారు. వెండి వస్తువులను ఈవో జె.వెంకటరావు, డిప్యూటీ ఈవో సింగం రాధకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

గురుకుల ప్రవేశ పరీక్ష తేదీల్లో మార్పు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి సంబంధించి మార్చి 2న జరగాల్సిన ప్రవేశ పరీక్ష మార్చి 8కి మార్చడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయకర్త జి.గ్రేస్ తెలిపారు. మార్చి 8న 6, 7 తరగతుల వారికి ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 8 నుంచి 10వ తరగతుల వారికి మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా రిజర్వేషన్ సీట్లు కేటాయిస్తామన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా హెల్ప్‌లైన్ నెం.0891-2799641ను సంప్రదించవచ్చని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మీదుగా పారే రైవాడ కాలువ పక్కనున్న డీఎంకే కళాశాల దగ్గర మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. - వి. చిన్నంనాయుడు ✓: మురుగు నివారణ చర్యలు చేపడతాం. - చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి

?: గొట్టివాడ కాలనీలో రోడ్డు పక్కనే చెత్త పారబోస్తుండటంతో ఈ రహదారి మీదుగా వెళ్లేవారికి తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. - డి.అప్పలనాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి సబ్బవం

వేపగుంట, న్యూస్‌టుడే : ?: కృష్ణరాయపురం 80 అడుగుల రహదారిలో ఉన్న గెడ్డలో చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. - నీలకంఠరావు, స్థానిక నివాసి. ✓: సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. - ప్రసాద్‌రావు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

ఆలోచనలు మెదిలే... ఆవిష్కరణలు మెరిసే..!

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

పెందుర్తి, పరవాడ, న్యూస్‌టుడే

నేటి విద్యార్థులు చదువుతో పాటు నూతన ఆవిష్కరణలపైనా దృష్టి సారిస్తున్నారు. తమలోని ఆలోచనలకు పదును పెట్టి, సమాజానికి ఉపయుక్తంగా ఉండే నమూనాలు సిద్ధం చేస్తున్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో మెరిశారు.

విద్యుత్తు సైకిల్... రయ్‌రయ్..!

సైకిల్‌తో తరుణ్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, తదితరులు

"మాది పెందుర్తి అయ్యప్పకాలనీ. నేను పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ డిప్లమో చివరి ఏడాది చదువుతున్నా. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొత్తవలస సమీప దేశపాత్రునిపాలెం రాయల్ ఈవీ విద్యుత్తు స్కూటర్ల తయారీ యూనిట్‌లో శిక్షణ పొందాను. అక్కడ నేర్చుకున్న నైపుణ్యాలతో బ్యాటరీతో నడిచే సైకిల్‌ను తయారు చేశా. మోటారు, బ్యాటరీ, కంట్రోలర్, యాక్సిలరేటర్ తదితర పరికరాలతో 24 ఓల్టుల బ్యాటరీ యూనిట్‌ను సిద్ధం చేసి పాత సైకిల్‌కు అమర్చాను. వాటి సాయంతో సైకిల్ నడుస్తుంది. ఈ మేరకు రూ.7 వేలు ఖర్చయింది. నాలుగు గంటల పాటు ఛార్జింగ్ పెడితే, గంటకు 40 కిలోమీటర్ల వేగంతో దాదాపు 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చు. బ్యాటరీ ఛార్జింగ్ అయిపోతే సైకిల్‌ను సాధారణంగా తొక్కుకుంటూ వెళ్లొచ్చు. భవిష్యత్తులో బీటెక్ పూర్తి చేసి సొంతంగా ఈవీ స్కూటర్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తా". - వీరమల్ల తరుణ్

పెందుర్తి, న్యూస్‌టుడే : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'వైజ్ఞానిక రంగంలో మహిళల పాత్ర' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రతిభ చూపిన వి.కోమల్, ఎస్.పృథ్వీరాజ్, ఎం.లక్షితకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు అధ్యాపకులు బి.రామసుధీర, వై.శ్వేత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జి.మోహన్‌కుమార్ పర్యవేక్షించారు.

- **ప్రాజెక్టు:** జల విద్యుత్తు తయారీ
- **పాఠశాల:** పి.భోనంగి, సంస్కృతి గ్లోబల్‌స్కూల్
- **విద్యార్థులు:** నిషిత, శ్రీతి (8వ తరగతి)
- **తయారీ విధానం:** ఆనకట్ట, నీటి నిల్వకేంద్రం, టర్బైన్, జనరేటర్, విద్యుత్తు సరఫరా వ్యవస్థలను ఉపయోగించి జల విద్యుత్తు తయారు చేశారు. నీటిప్రాజెక్టులోని నీటిని ఎత్తయిన ప్రదేశం నుంచి ప్రవహింపజేసి టర్బైన్‌లు తిప్పాలి. విద్యుత్తును ఇళ్లకు సరఫరా చేసే నమూనాను ప్రదర్శించారు.
- **ఉపయోగాలు:** జలవిద్యుత్తు వాడకం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు ఇంధన వనరులపై ఆధారపడటం తగ్గుతుంది. శక్తి అవసరాలను తీర్చడంలో ఉపయోగపడుతుంది.

- **ప్రాజెక్టు:** స్మార్ట్ వీల్‌ఛైర్
- **పాఠశాల:** లంకెలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల
- **విద్యార్థులు:** ఎన్.దినేష్, టి.సుశాంత్ (9వతరగతి)
- **తయారు చేసిన విధానం:** 2 డీసీ మోటార్లు, మదర్‌బోర్డు, 4 టైర్లు, కంట్రోలర్ బోర్డు, యూఎస్‌బీ కేబుళ్లను ఉపయోగించి స్మార్ట్ వీల్‌ఛైర్‌ను తయారు చేశారు.
- **ఉపయోగాలు:** స్మార్ట్ వీల్‌ఛైర్ వృద్ధులకు, దివ్యాంగులకు, ఆటో కంట్రోల్‌తో బాగా ఉపయోగపడుతుంది. దీంతో స్వతంత్రంగా వారి పనులు వారు చేసుకోవచ్చు.

సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నపం

సీఎం చంద్రబాబుకు వినతి అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పెందుర్తి, సబ్బవరం న్యూస్‌టుడే : పెందుర్తి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందించారు. సబ్బవరం మండలంలో అసంపూర్తిగా ఉన్న కాపు కల్యాణ మండపం పూర్తి చేయాలని, అయ్యన్నపాలెం పంచాయతీ పరిధి భూదేవి చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న సీఎం సహాయనిధి చెక్కులు విడుదల చేయాలని కోరారు. ఆయా వినతులపై సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

రేపు మేయర్, ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రూ.5.30 కోట్లు వెచ్చించి సీసీరోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారన్నారు.

అ వీ ఇ వీ

కొత్త సీసీ రోడ్డు నిర్మాణం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ బీసీ కాలనీ సచివాలయం నుంచి పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మించారు. ఇక్కడ కొన్నేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు శిథిలావస్థకు చేరుకుని పిక్కలు పైకి తేలడం, గుంతలు పడడంతో అటుగా ప్రయాణించడానికి వాహనచోదకులు అవస్థలు పడేవారు. పిచ్చిమొక్కలు, విషపురుగుల సంచారం ఎక్కువగా ఉన్నందున రాత్రి సమయంలో భయాందోళనకు గురయ్యేవారు. కాలనీ పరిసర ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. దీంతో నిరుపయోగంగా ఉన్న రహదారి స్థానంలో నూతన సీసీరోడ్డు వేయడంతో ఇబ్బందులు తీరాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే : చింతలగ్రహారం కాలనీ గోపాలకృష్ణ ఆలయం వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరిగే వేడుకల్లో ధ్వజారోహణం, భగవద్గీత పారాయణం, మహాకుంభాభిషేకం, విష్ణుసహస్రనామ పారాయణం, భజనలు, శ్రీకృష్ణ తులసీపూజ, శాంతికల్యాణం, తిరువీధి ఉత్సవం ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త ఆళ్ల తాతారావు తెలిపారు. తొలిరోజు స్వామివారి ప్రత్యేక పూజలతో పాటు వార్షికోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 4న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని తాతారావు పేర్కొన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు

బాధ్యతలు స్వీకరిస్తున్న దేముడు, పాల్గొన్న అధికారులు, ఎంపీటీసీ సభ్యులు

ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ

పెందుర్తి, న్యూస్‌టుడే : పెందుర్తి ఎంపీపీగా నియమితులైన ఉప ఎంపీపీ-1 ఐరిక దేముడు శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో గుండు అప్పలరాజు, కార్యాలయం పరిపాలన అధికారి కొల్లు వెంకట్రావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఆయనకు ఎంపీటీసీ సభ్యులు మాలతి, హేమబిందు, స్వప్న, వెంకటరమణ, అప్పలరాజు తదితరులు అభినందనలు తెలిపారు.

రూ.7.50 లక్షలతో పరికరాల వితరణ

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద 97వ వార్డు చినముషిడివాడ శాంతినగరం జడ్పీ ఉన్నత పాఠశాలకు అవసరమైన సైన్స్ ల్యాబ్ ఏర్పాటుతో పాటు, ఇతర ఉపకరణాలను విరాళంగా అందించింది. ఈ మేరకు రూ.7.50 లక్షలు ఖర్చు చేసింది. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీజీఎం డి.శ్రీనివాసరావు, హెచ్ఆర్ ప్రశాంత్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్ శానాపతి వసంత చేతుల మీదుగా ఆయా ఉపకరణాలను హెచ్ఎం వాణికి అప్పగించారు.

సామగ్రి అందిస్తున్న షిప్‌యార్డు సీజీఎం శ్రీనివాసరావు, కార్పొరేటర్ వసంత, తదితరులు

మాట్లాడుతున్న ఏపీఎం గోవిందరావు

పేదల ఉపాధికి ప్రాధాన్యం

పెందుర్తి, న్యూస్‌టుడే : పేదల ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చేలా... కేంద్ర ప్రభుత్వం 'వీబీ జీ రామ్ జీ' పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు అన్నారు. శుక్రవారం పెందుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, పథకంపై అవగాహన కల్పించారు. పథకం విధి విధానాలు, అర్హులైన వారికి కలిగే లబ్ధి, ఇతర ప్రయోజనాలను వివరించారు. అనంతరం పథకం ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంపీపీ ఐరిక దేముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు హేమబిందు, స్వప్న, మాలతి, వెంకటరమణ, అప్పలరాజు, కో-ఆప్షన్ సభ్యుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

'హిందువులకు క్షమాపణలు చెప్పాలి'

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వైకాపా నాయకులు వ్యవహరిస్తున్నారని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. కాళ్లకు చెప్పులు ధరించి, చేతులతో వేంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మండలంలో నిరసన వ్యక్తం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు రాష్ట్రంలో హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

రూ.45 లక్షలతో అభివృద్ధి పనులు

ఎస్ఆర్‌పురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలోని ఎన్టీఆర్ కాలనీలో ఒకే రోజు ఏడు వీధుల్లో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టడంపై నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆదేశాల మేరకు రూ.45 లక్షల వ్యయంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వీధుల్లో సుమారు 556 మీటర్ల పొడవులో రహదారులను నిర్మించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ కాలనీలో పనులు పర్యవేక్షిస్తున్న సిబ్బంది

కుటుంబం చెంతకు బాలుడు

పెందుర్తి, న్యూస్‌టుడే : ఒడిశా నుంచి అదృశ్యమైన బాలుడిని పెందుర్తి పోలీసులు కుటుంబం చెంతకు చేర్చారు. శుక్రవారం సీఐ కె.వి.సతీష్‌కుమార్ తెలిపిన వివరాలివి. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బాలుడు ఎం.మురళీపాత్రో ఈనెల 26న ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. పెందుర్తి రైల్వేస్టేషన్ సమీపంలో సంచరిస్తుండగా, సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాలుడి వివరాలు ఆరా తీసి, కుటుంబ సభ్యులను పెందుర్తి రప్పించారు. శుక్రవారం బాలుడిని అప్పగించారు.

బాలుడిని అప్పగిస్తున్న పోలీసులు

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

కోటనరవ(వేపగుంట), న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కోటనరవలో తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం తమ సిబ్బందితో కోటనరవ ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, తుప్పలు తొలగించారు. స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులకు మొక్కల పెంపకంపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న కృష్ణ

CHANGE OF NAME

I, YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM, residing at D.No. 7-105/11, Nakshtra Residency, Chanickya Nagar, Chinamushidivada Village, Pendurthy, Visakhapatnam-530051, A.P. Previously called as YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM, have changed My name to YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM, henceforth I will be called as YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM for all purposes

CHANGE OF NAME

I, YENNI NANDINI W/o YENNI SRINIVAS RAO, residing at D.No.7-105/11, Nakshtra Residency, Chanickya Nagar, Chinamushidivada Village, Pendurthy, Visakhapatnam-530051, A.P. Precisely called as KALYANI BURNALA W/o YENNI SRINIVAS RAO, have changed My name to YENNI NANDINI W/o YENNI SRINIVAS RAO, henceforth will be called as YENNI NANDINI W/o YENNI SRINIVAS RAO for all purposes

ఉరేసుకొని లారీ డ్రైవర్ ఆత్మహత్య

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: భెల్ కర్మాగారం పరిపాలనా కార్యాలయం ఎదురుగా ఉన్న మైదానంలో లారీ క్యాబిన్‌కు ఉరేసుకొని డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన విజ్జీ(45) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భెల్‌లో లోడింగ్ కోసం లారీని మైదానంలో పార్కు చేసిన విజ్జీ శుక్రవారం ఉదయం క్యాబిన్‌కు తాడు కట్టి ఉరి వేసుకున్నాడు. అటుగా వెళ్తున్న కార్మికులు గుర్తించి భెల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు కారణాలు, మృతుడి కుటుంబ వివరాలు తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే : కృష్ణానగర్‌లో నూతనంగా నిర్మించిన సంకల్ప విజయశక్తి నూకాంబిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నాగిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో అప్పలరాజుశర్మ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి విగ్రహంతో పాటు ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ ఏడాది ఉగాది పర్వదినం నుంచి నెల రోజుల పాటు అమ్మవారి కొత్తఅమావాస్య ఉత్సవాలను జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ధర్మకర్త నాగిశెట్టి నాగరాజు తెలిపారు. రాత్రి వేద పండిత సభతో పాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు నాగరాజు, పార్వతీ, హైమావతి పాల్గొన్నారు.

వైభవంగా తిరుమంజన సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే : వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో శ్రీవారిని అభిషేకించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు. ఆలయంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా మహాలక్ష్మీ అమ్మవారికి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు.

శ్రీవారికి అభిషేకం చేస్తున్న అర్చకుడు, సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

'ఏయూలో ప్రశాంతత నెలకొల్పాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న ఆందోళనలను శాంతింపజేసి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏయూ వీసీ ఆర్ఎస్ఎస్ అనుకూల వైఖరి వీడాలని, ఏయూ విద్యార్థినులపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఏయూలో యూజీసీ నిబంధనలు అమలు చేసి, గొడవలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ.కుమార్, పి.మణి, బి.రమణి, కె.కుమారి, సీపీఐ నాయకులు ఎస్‌కే.రెహమాన్, ఎం.మన్మథరావు, జి.రాంబాబు, క్షేత్రపాల్‌రెడ్డి, వనజాక్షి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

సుస్థిర చేపలవేటపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్యకారులు సుస్థిర చేపలవేట విధానాలు అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎస్ఎస్‌వై) పథకంలో భాగంగా శుక్రవారం చేపలరేవు సమీప సిఫ్‌నెట్ కేంద్రంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చేపలవేటకు వినియోగించే వల కన్నుసైజు, ట్రావెల్ వలల్లో మడికన్ను సైజు, దీర్ఘచతురస్రాకార వలల్లో కన్ను వినియోగం, మత్స్యసంపద పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధి... తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, సిఫ్‌నెట్ డీడీ హృషికేష్ బిష్ణోయ్, సిఫ్‌నెట్ డీడీ డాక్టర్ మహదేవ్‌రామ్, వర్షిణి, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన వారితో మత్స్యశాఖ, సిఫ్‌నెట్ అధికారులు, శాస్త్రవేత్తలు

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వారా, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మార్కండరాజుపేట ప్రాంతానికి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నాడు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రహదారి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

100 శాతం పన్ను వసూళ్లపై దృష్టి

సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అభివృద్ధి అధికారి మంజుల వాణి

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలో పంచాయతీలు శతశాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అభివృద్ధి అధికారి ఎస్.మంజుల వాణి అన్నారు. ఆమె శుక్రవారం సబ్బవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎవరైతే పన్నులు శతశాతం వసూలు చేయరో వారిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, సర్పంచి దెడ్డం ప్రసాదరావు, మేజరు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బొగ్గు లారీల కాలుష్యం నియంత్రించాలి

పరవాడ, న్యూస్‌టుడే: బొగ్గు, బూడిద లారీల కాలుష్యం నుంచి పరవాడ ప్రాంత ప్రజలను కాపాడాలని కోరుతూ శుక్రవారం స్థానిక సినిమా హాలు కూడలిలో స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. బొగ్గులారీలు ఓవర్ లోడుతో రాకపోకలు సాగించడం వల్ల బొగ్గు రోడ్డుపై రాలి దుమ్ము, ధూళి ఎగరడంతో మిగిలిన వాహనదారులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లారీల రాకపోకలు నిలుపుదల చేయాలని.. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకట్రావు, వెంకునాయుడు పాల్గొన్నారు.

పరవాడలో ఆందోళన చేస్తున్న ప్రజలు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

Sri SUDHA RAO Garu
Sr. MANAGER, HPCL (VR)
Sri RAMA Garu

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అధికారులు, సహచరులు మన్ననలు పొంది, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ భావిజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ...

బావలు - చెల్లెళ్ళు: కొటాన అప్పారావు Ex. RECS Chairman - లక్ష్మణమ్మ
కొటాన సూర్యనారాయణ Teacher - గంగాభవాని
తమ్ముళ్ళు - మరదళ్ళు: గండి అప్పారావు - సుజాత
Teacher
గండి రవి - దేవి
మేనకోడళ్ళు : తారకేశ్వరి MBBS, భాగ్యశ్రీ B.Tech, మనీషా B.Tech
మేనల్లుళ్ళు : మోహన్‌కుమార్ B.Tech, సాయివికాష్ B.Tech
కుమార్తెలు : జ్ఞానప్రసూన, నిహిర
కుమారుడు : వెంకట సాయి ఈషాన్

(c) eenadu

గుట్టుగా.. మట్టి దందా!

రూ.లక్షల్లో అక్రమార్జన

యల్లనూరు, న్యూస్‌టుడే: పంటల సాగుకు మట్టే ఆధారం.. అదే మట్టి అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ భూములు, ఇంటి పట్టాల స్థలాల్లో కొందరు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. కల్లూరు గ్రామంలో ఇలాంటి పరిస్థితి కొనసాగుతోంది. రెండేళ్లుగా తవ్వకాలు జరుపుతున్నా ఎవరికీ పట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

★ కల్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబరు 797లో 21.50 ఎకరాల బంజరు భూమి ఉంది. ఇందులో ఎనిమిది మంది పట్టాలు చేయించుకున్నారు. ఆ భూమిలో మట్టిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు. రోజుకి 20 టిప్పర్లతో నిరంతరాయంగా తరలిస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. టిప్పర్ మట్టిని రూ.4,800 వరకు విక్రయిస్తున్నారు. రోజూ రూ.2 లక్షల వరకు అక్రమార్జన గడిస్తున్నారు.

సాగుతోందిలా..! వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మట్టిదందాను కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇతనికి కల్లూరు ప్రాంత స్థానిక అధికార పార్టీ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలిసింది. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన వ్యక్తి కల్లూరులో సర్వేనంబర్ 590, 591, 593లోని భూమిని కొనుగోలు చేశారు. సదరు వ్యక్తి కొన్న భూములకు ఆనుకొని ఉన్న సర్వేనంబర్ 797లో 21.50 ఎకరాల బంజరు భూమి ఉంది. ఆ భూమిలో పలుచోట్ల మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. మైనింగ్ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వీరిలో కొంతమందికి మామూళ్లు అందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మట్టి తవ్వకాలపై యల్లనూరు తహసీల్దారు రామును వివరణ కోరగా తవ్వకాలకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. తవ్వకాలు జరుపుతున్నట్లైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కలుషిత తాగునీటి నివారణకు చర్యలు

బోయవీధిలో మురుగు కాలువకు దూరంగా మార్చిన తాగునీటి పైపులైన్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో తాగునీరు కలుషితం కాకుండా నివారణ చర్యలకు ఉపక్రమించారు. ఈ నెల 26న 'గొంతు దిగని జలం.. నిలువెల్లా గరళం' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన నగరపాలక కమిషనరు జశ్వంత్‌రావు, ఎస్‌ఈ రాజశేఖర్ నగరంలో ఎక్కడైనా మురుగు కాలువల్లో తాగునీటి పైపులుంటే యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో ఆ విభాగం సిబ్బంది బోయవీధి, ఆసార్ వీధిలోని మురుగు కాలువలు, వాటి పక్కనున్న పైపులను తొలగించారు.

పెన్నా కాలువల్లో కృష్ణా పరవళ్లు!

హంద్రీనీవాతో పీఏబీఆర్ కుడికాలువ అనుసంధానం

పంపనూరు వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ

ఈనాడు, అనంతపురం: రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు తక్కువ ఖర్చుతో నీరందించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి కాలువ కింద చెరువుల్ని కృష్ణా జలాలతో నింపాలని ఆలోచిస్తోంది. ఈమేరకు పీఏబీఆర్ కాలువను హంద్రీనీవాతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఇటీవల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో రెండు కాలువల అనుసంధానంపై ప్రస్తావించారు. తర్వాత సీఎం చంద్రబాబును కలిసి వివరించారు. ఈనేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరిపి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపనున్నారు.

ఎక్కడ.. ఎలా? పీఏబీఆర్ కుడికాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం, శింగనమల నియోజకవర్గాల్లోని చెరువులకు నీరందిస్తున్నారు. పీఏబీఆర్ నిండకపోతే కాలువ కింద ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతోంది. హంద్రీనీవాలో నీటి లభ్యత ఉండటంతో కృష్ణా జలాలను మళ్లించి చెరువుల్ని నింపే అవకాశం ఉంది. ఈమేరకు ఆత్మకూరు మండల పరిధిలోని 244.200 కి.మీ. వద్ద ఆఫ్‌టేక్ పాయింట్ నిర్మించి సమీపంలోని పీఏబీఆర్ కుడికాలువ(48 కి.మీ)ను అనుసంధానం చేస్తారు. ఇందుకు 4.70 కి.మీ. లింక్ కెనాల్‌ను నిర్మించాల్సి ఉంది. అనుసంధానం పూర్తయితే ఆత్మకూరు, రాప్తాడు, అనంత గ్రామీణం, నార్పల, కనగానపల్లి, సీకేపల్లి, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని 49 చెరువులకు నీరందించవచ్చు.

రూ.4.50 కోట్లతో అంచనాలు

రెండు కాలువల అనుసంధానానికి 2025-26 లెక్కల ప్రకారం రూ.4.50 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా హంద్రీనీవా నుంచి 0.90 టీఎంసీల నీటిని కేటాయించనున్నారు. కాలువ నిర్మాణానికి 7ఎకరాల వరకు భూసేకరణ చేయాల్సి ఉంది. మధ్యలో అటవీ ప్రాంతంలో 2.50 కిలోమీటర్ల మేర స్ట్రీమ్ ట్రైనింగ్, ఎర్త్ వర్క్, ఛానెల్ మెరుగుదల పనులు చేపట్టాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

వ్యర్థాలు.. ప్రమాదకారకాలు

తాడిపత్రి నుంచి పెద్దపప్పూరు వెళ్లే రహదారికి ఇరువైపులా గ్రానైట్ వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తాయి. గ్రానైట్ ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వచ్చే వ్యర్థాలను అక్కడ పడేస్తున్నారు. అవి ఎంతో పదునుగా ఉంటాయి. అటువైపు రాకపోకలు సాగించినప్పుడు వాహనాలు పట్టుతప్పితే ప్రాణాలకే ముప్పు ఉంటుందని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని దూరంగా తరలించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

- ఈనాడు, అనంతపురం

ఖాద్రీశుడి వైభవం..

బ్రహ్మోత్సవ సంబరం

శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులకు పూజలు చేస్తున్న అర్చకులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. అంకురార్పణలో భాగంగా ప్రకృతి ఆరాధన పూజలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథిచార్యుల ఇళ్లకు వెళ్లి స్వాగతం పలికి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయంలో మేదిని పూజలు (భూదేవి ఆరాధన), అంకురార్పణ దేవత ఆరాధన, బీజావాహనం, అజస్ర దీపారాధన నిర్వహించారు. యాగశాలలో శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులను కొలువుదీర్చారు. విశేష పూజలు నిర్వహించి, యజ్ఞాన్ని ప్రారంభించారు. అంకురార్పణకు ఆలయంలోని ఈశాన్య భాగంలో మట్టికి పూజలు చేసి యాగశాలకు తీసుకొచ్చారు. విత్తనాలను నాటేందుకు పాలికాది, రాఖా దేవతలను ఆరాధించారు. కుండల్లో మట్టి నింపి నవధాన్యాలతో అంకురార్పణ చేశారు. ఉత్సవాల ఆరంభ పూజల సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు కల్యాణోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (శనివారం) శ్రీవారి కల్యాణోత్సవం ఉంటుంది. కల్యాణ వేదిక, ప్రాంగణాన్ని ప్రత్యేక పుష్పాలతో ముస్తాబు చేశారు. స్వామి, అమ్మవార్లకు మంత్రి సవిత ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. కల్యాణోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కన్నడ, తమిళనాడు రాష్ట్రాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొననున్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ, ఐఐటీ, నీట్ శిక్షణలో ప్రవేశాలకు నిర్వహించనున్న పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. ఈ పరీక్షలు ఒకే రోజు 16 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఐదో తరగతికి, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటలకు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి, మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు ఐఐటీ, నీట్ శిక్షణ ప్రవేశానికి పరీక్షలు నిర్వహిస్తారు. ఐదో తరగతిలో మొత్తం 1,280 సీట్లు ఉండగా... 7,039 మంది పోటీ పడుతున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 1,120 సీట్లకుగాను 4,036 మంది దరఖాస్తు చేసుకున్నారు. నీట్, ఐఐటీ శిక్షణకు సంబంధించి 2,829 మంది దరఖాస్తు చేసుకున్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే పరీక్షలు మార్చి 8న జరుగుతాయి. కురుగుంట, పెద్దపప్పూరు, కొర్రపాడు, తిమ్మాపురం, బ్రహ్మసముద్రం, గుత్తి, కణేకల్లు, కురుగుంట పాఠశాల, ఉరవకొండ, అమరాపురం, నల్లమాడ, హిందూపురం, కాళసముద్రం, మలుగూరు, హిందూపురం బాలురు, రొళ్ల విద్యాలయాల్లో పరీక్షలు జరుగుతాయని ఉమ్మడి జిల్లా సమన్వయకర్త జయలక్ష్మి తెలిపారు. హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం హెల్ప్‌డెస్క్ నంబర్లు 99493-54106, 94409-49528, 90102-23222లో సంప్రదించాలన్నారు.

3 నుంచి జనగణనపై శిక్షణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం చేపట్టిన జనగణన-2027 తొలి దశపై శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 3 నుంచి 5వ తేదీ దాకా నిర్వహించనున్నట్లు డీఆర్‌ఓ మాలోల తెలిపారు. జేఎన్‌టీయూ కంప్యూటర్ ల్యాబ్‌లో ఛార్జ్ అధికారులకు తర్ఫీదు ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 200 మంది అధికారులు పాల్గొంటారు. తర్వాత జేఎన్‌టీయూలో ఏర్పాట్లను డీఆర్‌ఓ, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.

నారసింహ సేవ.. మరింత చేరువ

కియోస్క్ యంత్రం నుంచి పొందిన సేవా టికెట్‌ను చూపుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, న్యూస్‌టుడే: భగవంతుని సేవ.. మరింత చేరువయ్యేలా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి దర్శనం, కేశఖండన, అభిషేకం, అర్చన, నివేదన, లడ్డూ ప్రసాదం, తులాభారం, నామకరణం, వాహనపూజ వంటి ఆర్జిత సేవా టికెట్లను పొందే యంత్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, యశోదాదేవి దంపతులు ఆర్జిత సేవా టికెట్ల కియోస్క్ యంత్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టికెట్ల కోసం వరుసలో గంటలపాటు ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. సులభంగా సేవలు పొందేందుకు మూడు యంత్రాలను సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఫోన్‌పేతో తగిన సేవలను ఎంచుకుని టికెట్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

60 మంది వీఆర్‌ఓలకు స్థానాల కేటాయింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 వీఆర్‌ఓలుగా పదోన్నతి పొందిన 60 మంది క్షేత్ర రెవెన్యూ అధికారులకు స్థానాలు కేటాయిస్తూ జేసీ విష్ణుచరణ్ నియామకపత్రాలను జారీ చేశారు. ఈనెల 11న వంద మందికి పదోన్నతి కల్పించిన సంగతి తెలిసిందే. ఇందులో 50 మందిని శ్రీసత్యసాయి జిల్లాకు.. 60 మందిని అనంత జిల్లాకు కేటాయించారు. తాజాగా 60 మందికి సీనియార్టీ జాబితా ఆధారంగా స్థానాలను కేటాయించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
అనంతపురం	6.29	5.20
గుంతకల్లు	6.32	5.16
తాడిపత్రి	6.30	5.13



నైపుణ్యం..

ఉపాధికి సోపానం

సీఎఫ్‌సీలో మహిళలకు తర్ఫీదు

రాయదుర్గంలో శిక్షణ పొందుతున్న మహిళలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలోని సీఎఫ్‌సీ (కామన్ ఫెసిలిటీ సెంటర్) దుస్తుల తయారీకి వరంగా మారింది. గ్రామీణ ప్రాంత మహిళలకు జీన్స్ దుస్తుల తయారీపై శిక్షణ ఇచ్చి.. స్థానిక గార్మెంట్స్ యూనిట్లలో ఉపాధి కల్పించనున్నారు. మరి కొందరికి బ్యాంకులు ద్వారా స్వావలంబనకు రుణాలు మంజూరు చేయించనున్నారు. వైకాపా పాలనలో మూతపడిన సీఎఫ్‌సీ.. ఈనెల 9న పునఃప్రారంభమైంది. కేంద్రాన్ని తిరిగి తెరిచి అందుబాటులోకి తెస్తే మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలు కథనాలను 'ఈనాడు' ప్రచురించింది. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ స్పందించి.. డీఆర్‌డీఏ పీడీ పర్యవేక్షణలో వెలుగు దుర్గా దేవి మహిళా మండలి ఆధ్వర్యంలో కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు.

★ ప్రధానంగా పట్టణ సమీపంలోని పల్లేపల్లి, జుంజురాంపల్లి, ఆర్‌బీ వంక, ఆయతపల్లి, టి.వీరాపురం తదితర గ్రామాలకు చెందిన మహిళలు జీన్స్ దుస్తుల తయారీపై శిక్షణ పొందుతున్నారు. ప్రతి బ్యాచ్‌లో 30 మందికి 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఏడాదిలో మొత్తం నాలుగు బ్యాచ్‌లు ఉంటాయి. ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించారు.

★ శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి రూ.60 చొప్పున భోజనానికి, రవాణా ఛార్జీ చెల్లిస్తారు.

కూలి పనులకు స్వస్తి

- సి.మల్లమ్మ, టి.వీరాపురం.

మూడేళ్ల క్రితం భర్త శ్రీనివాసులు గుండెపోటుతో చనిపోయాడు. కూతురుకి పెళ్లి చేశాను. ఇద్దరు పిల్లలను చదివిస్తున్నాను. గ్రామంలోనే రోజువారీగా కూలిపనులకు వెళ్లే దాన్ని.. రూ.300 ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పనులు మానేసి ప్రస్తుతం దుస్తుల తయారీలో శిక్షణ పొందుతున్నా. పూర్తి చేస్తే ఇంటి వద్దే ఉపాధి లభిస్తుంది.

గార్మెంట్స్ యూనిట్లలో కొలువు

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ఇచ్చి... రాయదుర్గంలోని గార్మెంట్స్ యూనిట్లలో ఉపాధి కల్పిస్తాం. బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తాం. మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-గోవిందప్ప, వెలుగు ఏపీఎం

నెట్టికంటయ్య ప్రతిమ ఊరేగింపు

ప్రతిమను ఊరేగింపుగా తీసుకొస్తున్న ఈవో, వేదపండితులు, అర్చకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం బాలాలయంలో శనివారం ఉదయం 9గంటలకు టేకుతో తయారు చేసిన ఆంజన్న ప్రతిమ ప్రతిష్ఠాపన ఉంటుందని ఆలయ ఉపకమిషనర్ విజయరాజు పేర్కొన్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానంలో తయారైన స్వామివారి ప్రతిమ శుక్రవారం కసాపురం చేరుకుంది. ఆలయ ప్రాంగణం నుంచి స్వామి ప్రతిమను ఊరేగింపుగా ఈవో, వేదపండితులు, అర్చకులు ఆలయంలోకి తీసుకొచ్చారు. జై శ్రీరామ్, జై హనుమాన్, గోవిందా.. గోవిందా.. నామస్మరణలు ప్రతిధ్వనించాయి. శనివారం బాలాలయ ప్రతిష్ఠాపన తరువాత నిత్యకైంకర్యాలు, భక్తులకు సర్వదర్శనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుగణమ్మ, ఏఈవో వెంకటేశ్వరుడు, ఆలయాధికారులు, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థిని మృతి.. విచారణాధికారిగా రఘునందన్

విజయవాడ (భవానీపురం), న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో అనుమానాస్పదంగా మృతి చెందిన అనంతపురం జిల్లా వైద్య విద్యార్థిని బి.దీపిక కేసుకు సంబంధించి విచారణాధికారిగా డీఎంఈ రఘునందన్‌ను నియమించారు. ఏపీ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్‌ను విద్యార్థిని తండ్రి అయిన ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సచివాలయంలో శుక్రవారం కలిసి సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. మార్చి 2న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందిస్తామని కోదండరామిరెడ్డి తెలిపారు.

నరసింహుడికి సారె సమర్పణ

ఆలయంలో సారెతో భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి గుంటూరు సమీపంలోని ఏటుకూరు గ్రామానికి చెందిన కాపులు శుక్రవారం సారె తెచ్చారు. ఆలయం లోపల సారెను పెట్టి, దీపాలు వెలిగించి ఆరాధన చేశారు. ఇంటి నుంచి తెచ్చిన వస్త్ర, వస్తు, కానుకలను తలపై మోసుకెళ్లి స్వామికి సమర్పించారు. తమ ఇలవేల్పు అయిన స్వామికి మొక్కుబడిగా సారెను సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

అన్నదాతకు తీరని చింత

దిగుబడులున్నా ధర తగ్గుముఖం

మార్కెట్‌యార్డుకు వచ్చిన చింతపండు

కళ్యాణదుర్గం (గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపండు మార్కెట్‌కు ఉమ్మడి జిల్లాలో హిందూపురం తర్వాత కళ్యాణదుర్గానికి ప్రాధాన్యం ఉంది. ఇక్కడి చింతపండు విక్రయాలు ఎక్కువగానే జరుగుతుంటాయి. పట్టణంలోని స్థానిక దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ప్రతి శుక్రవారం చింతపండు సంత నిర్వహిస్తారు. నియోజక వర్గంతో పాటు కర్ణాటక నుంచి రైతులు ఎక్కువ దకు చింతపండును తీసుకొచ్చి వేలం ద్వారా విక్రయాలు జరుపుతారు. యార్డు వైస్‌చైర్మన్ లక్ష్మీదేవి, కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్ జరుగుతున్న వేలాలను పర్యవేక్షించారు. ఫిబ్రవరిలోనే చింతపండు సంతకు ఎక్కువగా వచ్చిందని, ఇనామ్ ప్రకారమే విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

వివరాలిలా : పలు గ్రామాల నుంచి రైతులు చింతపండును సంతకు తీసుకొచ్చారు. ఫ్లవర్ రకం క్వింటాలు ధర రూ.7,800 - రూ.9,500, కరిపులి రకం కింటాలు ధర రూ.13 వేల - రూ.17 వేల వరకు ధర పలికింది. మొత్తం 911 క్వింటాళ్ల చింతపండు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధరలు తగ్గుముఖం పట్టడంతో గిట్టుబాటు కావడం లేదని అన్నదాతలు వాపోయారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

భక్తి జ్యోతి.. ఉత్సవ కాంతి

జ్యోతులు పడుతున్న భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు మోసే జ్యోతులు ప్రత్యేకతను చాటుతున్నాయి. ఖాద్రీశుని తిరునాళ్లకు ప్రాచీన కాలం నుంచి కదిరి పరిసర ప్రాంతాల్లోని గొడ్డువెలగల, కొక్కంటి గ్రామాల నుంచి జ్యోతులతో వచ్చే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. రాత్రిళ్లు జరిగే ఉత్సవాల్లో ఇష్టదైవం నృసింహస్వామిని దర్శించుకునేందుకు వెలుతురు అవసరం. అందుకు పూర్వం దీప, జ్యోతి కాంతులే ప్రధానం. భక్తులు భగవంతున్ని కనులారా దర్శించుకునేందుకు జ్యోతులు పట్టేవారు. గొడ్డువెలగలలో నరసింహస్వామి కంబాల రాయుడిగా వెలియటంతో గ్రామస్తులు ఇలవేల్పుగా కొలుస్తారు. కొక్కంటి నాయుళ్ల పాలెగాళ్లు ఉండేవారు. దీంతో ఆ రెండు గ్రామాల నుంచి కదిరిలో జరిగే బ్రహ్మోత్సవాలకు జ్యోతులు పడుతూ స్వామి సేవలో తరిస్తున్నారు. జ్యోతులను ఉత్సవాలకు తెచ్చే ముందు ఆయా గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత మోసుకుని కాలినడకతో వస్తారు. బ్రహ్మగరుడ సేవ నుంచి ఉత్సవాలు ముగిసే వరకు జ్యోతులు మోస్తారు.

చెన్నకేశవుడికి శేషవాహన సేవ

యాడికి: చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై శాస్త్రోక్తంగా ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అంతకుముందు ఆలయంలో ఉత్సవాలు, హోమకార్యాలు, అభిషేకాలు చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.

అందుబాటులో ఆర్టీసీ కార్గో కంటైనర్

అనంతపురం (అశోకనగర్), న్యూస్‌టుడే: ఆర్టీసీ రవాణాలో మరో అడుగు ముందుకేసింది. రాయదుర్గం నుంచి అనంతపురం జిల్లాలోని పలు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాల మీదుగా విజయవాడకు కార్గో కంటైనర్ ద్వారా సరకు తరలింపునకు అవకాశం కల్పించింది. పార్శిల్ బుకింగ్‌కు కార్గో జిల్లా అధికారి చరవాణి నంబరు 7331147271తో పాటు సంబంధిత డిపో మేనేజర్ల నంబర్లను సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా జిల్లాధికారి శ్రీలక్ష్మి తెలిపారు.

రవాణా సమయం, మార్గాల వివరాలు..

సమయం	కంటైనర్ వచ్చే ప్రాంతం
మధ్యాహ్నం 3	రాయదుర్గం
సాయంత్రం 6	పామిడి
రాత్రి 7	అనంతపురం
రాత్రి 9	తాడిపత్రి
మరుసటి రోజు ఉదయం	విజయవాడ

వేడుకగా లంకాదహనం

లంకాదహనాన్ని ప్రారంభిస్తున్న మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి లంకాదహనాన్ని నిర్వహించారు. మఠంలో స్వామి మూల విగ్రహం చెంత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని అశ్వ వాహనంపై లంకాదహన ప్రదేశానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్ర స్వామి ఆదేశాలతో కార్యక్రమాన్ని మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ప్రారంభించారు. సుమారు అరగంట పాటు సాగిన లంకాదహనంలో మిరిమిట్లు గొలిపే బాణసంచా చూపరులను ఆకట్టుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో మఠం పరిసరాలు కిక్కిరిశాయి. ఈవో విజయ్‌కుమార్, అర్చకుడు విరూపాక్షి, మఠం సిబ్బంది గోపి, నారాయణ స్వామి, మధు, వెంకటేశ్, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై ఉత్సవమూర్తి

నెట్టికంటయ్య ఆలయ హుండీ ఆదాయం రూ.26.49 లక్షలు

కానుకలను లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

గుంతకల్లు పట్టణం, న్యూస్ టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ కానుకల లెక్కింపు జరిగింది. గడిచిన 29 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 26. 49 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఉపకమిషనర్ విజయరాజు తెలిపారు. ఈవో, ఆలయ ధర్మకర్త సుగుణమ్మ, ఏఈవో వెంకటేశ్వర్లు, బ్యాంకు అధికారుల, పోలీసుల సమక్షంలో హుండీల్లోని కానుకలను సేవా సమితి సభ్యులు లెక్కించారు. ఆలయ హుండీల ద్వారా రూ. 25,56,798 ఆదాయం వచ్చింది. అన్నదానం హుండీ ద్వారా రూ. 92,260 వరకు సమకూరిందని ఈవో పేర్కొన్నారు. గుంతకల్లు గ్రూప్ టెంపుల్ ఈవో మల్లికార్జున, పర్యవేక్షకుల వెంకటేశులు, రామ్మోహన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో భాజపా జెండా రెపరెపలు

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మాధవ్, నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భాజపా పతాకాలను అన్ని గ్రామాల్లో ఎగరాలన్నదే సంకల్పమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. సంస్థాగతంగా బూతు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన పండిట్ దీన్‌దయాళ్ ప్రశిక్షణ రాయలసీమ స్థాయి శిక్షకుల శిక్షణా శిబిరానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని స్థాయిల కమిటీలు నియమించి ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. ప్రజాసమస్యలను జనతా వారధి ద్వారా కలెక్టర్, జేసీ, ఆర్డీఓ, తహసీల్దార్లు, ఇతర జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఏడు కాలంశాల ప్రకారమే భాజపా ప్రజల్లోకి దూసుకెళ్తుందన్నారు. మార్చి 7 నుంచి ఏప్రిల్ 15వరకు మండల స్థాయిలో శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అనుబంధ సంస్థల కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద్, కార్యదర్శి ఎస్. శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, నంద్యాల, కర్నూలు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, రామకృష్ణ పరమహంస, రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి, రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పుష్పలత పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

తొగట వీర క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, ఫిబ్రవరి 28న), రేపు (ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించికొనబడును. (రిజర్వ్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

REAL ESTATE

హిందూపురం రైల్వే స్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

JOBS

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. ✆ : 6302037812

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

Rajahamsa Grand ఇన్ Hotel నందు రూమ్ బాయ్స్‌గా పనిచేయుటకు కావలెను. సంప్రదించండి: 9948266888.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సం||రాల నుండి 40 సం||రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

మా కంపెనీలో పనిచేయుటకు Computer Operator పురుషులు కావలెను. అర్హత: Computer వచ్చి ఉండాలి, వయస్సు 40లోపు, జీతం: 9000 to 10000. సంప్ర: ATP. ✆ 9493181828.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

4న తిరుపతిలో ఉద్యోగ మేళా

అనంతపురం (విద్యుత్తు): ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో మార్చి 4న ఉద్యోగ మేళా నిర్వహించనుందని ఆ సంస్థ ఛైర్మన్ ఎల్. శివశంకర్ తెలిపారు. విద్యుత్తు పంపిణీ సంస్థలో ఉద్యోగాలు లేకపోయినా ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థల్లో ఖాళీ ఉద్యోగాల భర్తీకి ఈ మేళా జరుపుతున్నట్లు చెప్పారు. పది, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన వారు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-VII ADDITIONAL DISTRICT JUDGE :: KADAPA, ANDHRA PRADESH

M.V.O.P. No. 146/2025

Kota Anantha Narasimhulu & 3 Others. ...Petitioner

Vs

Patan Mohammed Shareef, S/o P.Mahaboob Khan, aged not known, but major, Hindu, Owner-cum-Driver of the Lorry bearing No.AP 21 TW 7443 resident of 3-845, Tailors Colony, Tadipatri Town & Mandal, Annantapur District. ...Respondent No.1

NOTICE TO RESPONDENT No.1

The above M.V.O.P. is filed by the petitioner and 3 Others against you and others, it is posted on 06.03.2026 for your appearance before the above Court. You may appear on that day by 10.30 A.M. before the above Court and raise objections if any, otherwise orders will be passed against you.

// BY ORDER OF THE COURT //

M.SAI NIRANJAN BABU, B.A., B.L.,
M.SAI VAMSI KRISHNA, B.Com., LL.B, DCL
Advocates, Kadapa.

మహిళా సర్పంచిపై వైకాపా నాయకుడి తిట్లదండకం

సామాజిక మాధ్యమాల్లో ఆడియో వైరల్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మహిళా సర్పంచిపై వైకాపా బీసీ నాయకుడు చరవాణిలో దుర్భాషలాడాడు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బుక్కరాయసముద్రం పంచాయతీలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కార్యవర్గ నియామకం విషయంలో ఇద్దరి మధ్య చరవాణిలో వాదోపవాదాలు జరిగాయి. దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచి పార్వతిపై బీసీ సంఘం నాయకుడు ఆదినారాయణ నోటికొచ్చినట్లు మాట్లాడటమే కాకుండా హెచ్చరికలు జారీ చేశాడు. సర్పంచి పార్టీ నుంచి బయటకు వెళ్తేనే వైకాపా బలోపేతమవుతుందని పేర్కొన్నాడు. ఈ వ్యవహారానికి సంబంధించి బుక్కరాయసముద్రంలోని వైకాపా కార్యాలయంలో మరోమారు సమావేశమైన ఇరువర్గాలు పరస్పరం వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.

మృత్యువులోనూ వీడని బంధం

రోడ్డు ప్రమాదంలో బావాబామ్మర్దుల దుర్మరణం

రంగస్వామి, పవన్‌కుమార్

గుత్తి, న్యూస్‌టుడే : ఆ ఇద్దరూ వరుసకు బావాబామ్మర్దులు. ప్రాణస్నేహితుల్లా మెలిగేవారు. ఎక్కడికైనా కలిసే వెళ్లడం అలవాటు. బంధువులకు సంబంధించి శుభకార్యం ఉండటంతో ఇద్దరూ వెళ్లారు. తర్వాత స్వగ్రామానికి బయలుదేరారు. ఒకరికి ఇటీవలే పెళ్లి కుదిరింది. ఆ కబుర్లు చెప్పుకొంటూ సంబరంగా ఇంటికి వస్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొని ఇద్దరూ మృత్యువాతపడ్డారు. ఇసురాళ్లపల్లికి చెందిన రంగస్వామి(25), పవన్‌కుమార్(24) గుత్తిలో తమకు తెలిసిన వారి శుభకార్యానికి గురువారం రాత్రి వెళ్లారు. కార్యక్రమం తర్వాత స్వగ్రామానికి వెళ్తుండగా తాడిపత్రి వైపు నుంచి గుత్తికి వస్తున్న బొలెరో వాహనం శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఢీకొంది. ఈఘటనలో ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతిచెందారు. రంగస్వామికి ఉగాది రోజున వివాహం చేయాలని పెద్దలు నిశ్చయించారు. అంతలో మృత్యువాత పడటం అందర్నీ కలచి వేసింది. బంధువులు, మిత్రులు గుత్తి ఆసుపత్రికి చేరుకొని మృతదేహాలను చూసి బోరున విలపించారు. తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించారు. ఈఘటనా స్థలాన్ని సీఐ రామారావు, ఎస్ఐ సురేశ్ పరిశీలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మాజీ సైనికుల సంక్షేమానికి పెద్దపీట

మాట్లాడుతున్న డాక్టర్ సత్యప్రసాద్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ సైనికుల సంక్షేమానికి కూటమి సర్కారు కట్టుబడి ఉందని రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ డాక్టర్ పి.సత్యప్రసాద్ తెలిపారు. ఆయన శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఉదయం వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం మాజీ సైనికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉన్నత విద్య, ఉద్యోగాల్లో మాజీ సైనికులకున్న రిజర్వేషన్ శాతాన్ని 2 నుంచి 5 శాతం పెంచడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. అన్ని జిల్లాల్లో సైనిక సంక్షేమ శాఖకు సొంత భవనాలు నిర్మిస్తామన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అనంతలోని భవనాన్ని సగానికి పైగా తొలగించారు. కొత్త భవన నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరినట్లు తెలిపారు. భవన నిర్వహణకు ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా స్వయం సమృద్ధి సాధించేలా నిర్మాణం చేస్తామన్నారు. మెడిసిన్, ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో మాజీ సైనికుల పిల్లలకు రిజర్వేషన్ శాతం పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు అర్హులకు అందేలా రెవెన్యూ అధికారులతో చర్చించామన్నారు. మాజీ సైనికుల భూముల ఆక్రమణపై చర్యలు తీసుకునేలా హోం మంత్రితో చర్చించామన్నారు. రాయలసీమకు సైనిక నియామక కార్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ డి. షేకన్న ఆయనకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్, సీనియర్ సహాయకుడు గిరీశ్, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

సైనికుల కుటుంబాలకు ఆర్థిక సాయం: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఆర్. పార్వతి, డి. శ్రావణిల భర్తలు సైన్యంలో పనిచేస్తూ మరణించారు. ఒక్కో కుటుంబానికి రూ. లక్ష చొప్పున సత్యప్రసాద్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన సాకే నరేష్ కుటుంబాన్ని గార్లదిన్నెకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఉద్యోగం, ఇంటి స్థలం, భూమి మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మూడు రోజుల కిందట వృద్ధురాలి మృతి

ఎవరికీ చెప్పని మతిస్థిమితం లేని కుమార్తె

బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం పంచాయతీలో ముచ్చులోళ్ల లక్ష్మీదేవి(76) తీవ్ర అనారోగ్యంతో మృత్యువాతపడ్డారు. ఈమె మూడు రోజుల కిందటే మృతిచెందినా మతిస్థిమితం లేని కుమార్తె చంద్రకళ ఎవరికీ సమాచారమివ్వలేదు. ఇద్దరికీ కొంత కాలంగా మానసిక స్థితి బాగోలేదు. దీనికి తోడు లక్ష్మీదేవికి ఆరోగ్యం బాగోలేక మృతిచెందారు. తల్లి మృతదేహం పక్కనే కుమార్తె ఉన్నా ఎవరికీ చెప్పలేదు. శుక్రవారం ఉదయం ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి బుక్కరాయసముద్రం పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధురాలు అనారోగ్యంతోనే మృతిచెందారని పోలీసులు ధ్రువీకరించారు.

THIS IS WHERE KIDS GROW, DAYS SLOW DOWN, AND HOME FEELS REAL.

VISIT OUR READY HOMES TODAY.

PRICE Rs. 5500 Per SFT

8,000+ SFT CLUBHOUSE
BANQUET HALL
WELL-EQUIPPED GYM
GROCERY STORE
YOGA/READING/GUEST ROOM

CR HOMES

Bellary Road, Rachanapalli, beside CRITWomen's Engg. college Anantapur

AHUDA APPROVED

FOR BOOKING : 95048 11999/12999

by SUSHEELA REDDY CONSTRUCTIONS

పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చండి

కలెక్టరేట్ ముందు బైఠాయించిన ఆందోళనకారులు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం తగదని సీటీఐయూ నాయకులు విమర్శించారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు ముందు పంచాయతీ కార్మికులు బైఠాయించి నిరసన తెలిపారు. తొలుత సంగమేశ్ సర్కిల్ నుంచి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రి పవన్‌కల్యాణ్ ఫొటో మాస్కులు ధరించి ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనంగా రూ. 21వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వోకు అందజేశారు. నిరసనలో మధు, గోపాల్, శివప్రసాద్, రామాంజినేయులు పాల్గొన్నారు.

ఆరడుగుల స్థలానికీ.. ఆపసోపాలు

ట్రాక్టర్‌లో మహిళ మృతదేహం

కళ్యాణదుర్గం (గ్రామీణం, న్యూస్ టుడే: మండలంలోని విట్లంపల్లిలో ఓ సామాజికవర్గానికి చెందిన 18 కుటుంబాల వారు నివసిస్తున్నారు. గురువారం ఇదే సామాజిక వర్గంలో ఓ మహిళ అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు శుక్రవారం గ్రామంలో గతంలో మాదిరిగానే ఖననం చేసేందుకు వెళ్లగా స్థానికులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు దిక్కుతోచని స్థితిలో మృతదేహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి కళ్యాణదుర్గం తహసీల్దారు కార్యాలయానికి నిరసన తెలిపేందుకు బయలుదేరారు. విషయం తెలుసుకొన్న రెవెన్యూ సిబ్బంది గ్రామంలో పలుచోట్ల ప్రభుత్వ స్థలం కోసం అన్వేషించారు. చివరకు సాయంత్రం 4.30 గంటలకు గ్రామ సమీపంలోని వంకలో వారి ఆచారం మేరకు అంత్యక్రియలు పూర్తిచేశారు.

ప్రభుత్వానికి నివేదిస్తాం

విషయం దృష్టికి రాగానే రెవెన్యూ సిబ్బంది గ్రామానికి వెళ్లి ప్రభుత్వ స్థలాల కోసం వెతికారు. ఆ సామాజిక వర్గానికి చెందిన వారిని ఖననం చేసేందుకు అనువైన ప్రదేశాన్ని చూపుతాం. స్థలం దొరక్కపోతే ప్రభుత్వానికి నివేదిస్తాం. - భాస్కర్, తహసీల్దారు

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

36వ ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, న్యూస్‌టుడే: హంద్రీనీవా పథకంలో అంతర్భాగమైన 36వ ప్యాకేజీ పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో శుక్రవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. రాయలసీమలో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు చేపట్టడంతో కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెరిగిందన్నారు. ముఖ్యంగా 36వ ప్యాకేజీ కింద ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలో దాదాపు 1,08,395 ఎకరాలు సాగులోకి వస్తుందని చెప్పారు. 36-సి కింద రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో రూ.267 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా ఉన్న మిగులు భూముల రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ మునివేలు చెప్పారు. శుక్రవారం దర్గా హొన్నూరు గ్రామంలో దర్గాకు సంబంధించిన భూముల గ్రామంలో మిగులు భూములను పరిశీలించారు. జాయింట్ ఎల్పీఎం తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మునివేలు, ఆర్వో రామన్న, నాగరాజు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

ర్యాలీగా వస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కాలేదని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఓబన్న, రాష్ట్ర సమితి సభ్యుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఉరవకొండలో ఏపీటీఎఫ్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఏపీటీఎఫ్ నాయకులు లోకేశ్, వేణుగోపాల్, భువనేశ్వరచౌదరి, నజీర్‌అహ్మద్, మునిస్వామి, నారాయణస్వామి, రంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆశల గూడు.. పూర్తయ్యేదెన్నడో?

తొమ్మిదేళ్లుగా ఇదే పరిస్థితి

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణ శివారున మల్లాపురం లేఅవుట్‌లో గత తొమ్మిదేళ్లుగా టిడ్కో ఇళ్లు పూర్తికి నోచుకోవడం లేదు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఇద్దరు గుత్తేదారులు మారినా నిర్మాణానికి నోచుకోలేదు. ఫలితంగా నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అధికారులు మాత్రం ఎపుడు పూర్తిచేస్తారో తెలపకుండా కాలయాపన చేస్తున్నారు. భవనాలు ఎపుడు పూర్తవుతాయో తెలియక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

నాడు తీసుకున్నారు.. తిరిగి ఇవ్వకున్నారు

మల్లాపురం లేఅవుట్‌లో 21వ బ్లాకులో నిర్మాణాలు ప్రారంభించారు. ఒక్కో బ్లాకులో మొత్తం 48 ఇళ్ల చొప్పున 21 బ్లాకుల్లో 1008 ఇళ్లు నిర్మించారు. మొదట్లో మూడు పద్ధతుల్లో ఇళ్ల నిర్మాణమంటూ లబ్ధిదారులతో డబ్బులు వసూలు చేశారు. చివరకు అందరికే 300 చదరపు అడుగుల ఇళ్లనే నిర్మించారు. 430 చదరపు అడుగుల మేర ఇళ్ల నిర్మాణాలకు ఒక్కొక్కరితో రూ.25 వేలు చొప్పున 48 మంది నుంచి రూ.12 లక్షలు వసూలు చేశారు. 365 చదరపు అడుగులు ఇళ్లకు 110 మందితో రూ.1250లు చొప్పున రూ.13.75 లక్షలు కట్టించుకున్నారు. 300ల చదరపు నిర్మాణాల పేరిట 850 ఇళ్లకు రూ.500లు చొప్పున రూ.4.25 లక్షలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇళ్లన్నీ 300 చదరపు అడుగుల మేర నిర్మించడంతో అప్పట్లో రూ.25.75 లక్షలు వెనక్కి ఇస్తామని చెప్పారు. పదేళ్లు గడుస్తున్నా లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.

మల్లాపురం లేఅవుట్‌లో టిడ్కో ఇళ్లు

రూ.20 కోట్ల పనులకు గ్రహణం

టిడ్కో భవనాల్లో ఫినిషింగ్ పనులు ఆగిపోయాయి. డోర్లు, విద్యుదీకరణ, టైల్స్, మరుగుదొడ్లు, రంగులు వేయలేదు. బ్లాకుల్లో కొన్నింటికి తెల్ల రంగు వేసినా మిగిలిన వాటికి వేయలేదు. టిడ్కో ఇళ్లకు రూ.60 కోట్లు కేటాయించగా రూ.40 కోట్ల పనులు జరిగాయి. మరో రూ.20 కోట్ల పనులు నిలిచిపోయాయి. దీనిపై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రభుత్వానికి శాసనసభలో విన్నవించారు.

చర్యలు తీసుకుంటాం

టిడ్కో భవనాల పూర్తికి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంబంధిత మంత్రి, అధికారులతో చర్చించారు. త్వరలో ఇళ్ల పూర్తికి ఆయన హామీ ఇచ్చారు.

- వి.దివాకర్‌రెడ్డి, కమిషనర్

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, అందించే ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, వయస్సు 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

కూడేరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 02-03-2026 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

పారదర్శకంగా ఓటర్ జాబితా తయారుచేయండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలో కచ్చితమైన ఓటర్లను ఉంచి, డబుల్ ఓటర్లను తొలగించాలని తెదేపా, భాజపా ప్రతినిధులు ప్రత్యేక ఉప కలెక్టర్, నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి పద్మావతిని కోరారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులపై నియోజకవర్గస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహించాలని వైకాపా నాయకులు కోరారు. పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. తహసీల్దార్లు భోగనగౌడ్, అనిల్‌కుమార్, నరేశ్, ఈడీటీ వరప్రసాద్, మార్కెట్ యార్డు ఛైర్మన్ విజయభాస్కర్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక ఉప కలెక్టర్, నియోజకవర్గ అధికారి పద్మావతి

ఆర్టీసీ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ విజేత రాయదుర్గం

రాయదుర్గం, న్యూస్‌టుడే: అనంతపురం, సత్యసాయి జిల్లాల ఆర్టీసీ ఎంప్లాయిస్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ కప్‌ను రాయదుర్గం జట్టు కైవసం చేసుకుంది. అనంతపురంలోని పీటీసీ గ్రౌండ్‌లో ఆర్టీసీ ఎంప్లాయిస్ క్రికెట్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ జరిగింది. ఇందులో 8 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో రాయదుర్గం, పుట్టపర్తి జట్లు తలపడ్డాయి. పుట్టపర్తి డిపో జట్టుపై 85 పరుగుల భారీ తేడాతో రాయదుర్గం సూపర్‌కింగ్స్ (ఎంప్లాయీస్) విజయభేరి మోగించింది. విజేత జట్టుకు రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మి కప్‌తో పాటు అవార్డును అందజేశారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. రాయదుర్గం డీఎం.శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు.

డిపో మేనేజర్ శ్రీనివాసరావుతో ఉద్యోగులు

సైనిక్ పాఠశాల ప్రవేశ ఫలితాల్లో రెండో ర్యాంకు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సైనిక్ పాఠశాల ప్రవేశ ఫలితాల్లో గోళ్ల గ్రామానికి చెందిన మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, రమేష్‌ల కుమారుడు యోగేశ్వర్‌నాయుడు ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు, దేశస్థాయిలో 222 ర్యాంకు సాధించాడు. విద్యార్థి ఒంటిమిద్ది ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. పరీక్షలో 300 గాను 283 మార్కులు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

యోగేశ్వర్ నాయుడు

అమ్మవారి సేవలో ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ కనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

2న కల్యాణమండపం ప్రారంభం

కంబదూరు, న్యూస్‌టుడే: కదిరిదేవరపల్లి గ్రామం లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపాన ఎమ్మెల్యే సొంత నిధులు సుమారు రూ.80 లక్షలతో నిర్మించిన కల్యాణమండపం మార్చి 2న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి కొనసాగుతున్న ఏర్పాట్లను శుక్రవారం తెదేపా యువ నాయకుడు ధర్మతేజ మండల నాయకులతో కలసి పరిశీలించారు.

విద్యార్థుల శిక్షణపై ప్రత్యేక దృష్టి

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ) అభివృద్ధికి కృషి చేస్తానని ప్రిన్సిపల్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన తెనాలి ఐటీఐ నుంచి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. శిక్షణార్థుల హాజరును పెంచడంతో పాటు, శిక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఇక్కడ పనిచేసిన రవీంద్ర తాడిపత్రి ఐటీఐ కళాశాలకు వెళ్లారు.

రామారావు

పునాదులకే పరిమితం.. విధులకు ఆటంకం

శెట్టూరు మండలం లక్ష్మంపల్లిలో సచివాలయ నిర్మాణం పిల్లర్లకే పరిమితమైంది. దీంతో గ్రామ పంచాయతీ గదుల్లోనే ప్రస్తుతం సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. భవనం ఇరుకుగా ఉండటంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఈవోఆర్డీ రఘురామ్‌రావును వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. **- న్యూస్‌టుడే, శెట్టూరు**

పెచ్చులూడుతోంది.. పుచ్చపగులుతోంది

స్థానిక ఆర్టీసీ బస్టాండు పైకప్పు దెబ్బతిని సిమెంటు పెచ్చులూడి పడుతోంది. దీంతో ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండులో కంట్రోలర్ పాయింట్ వద్ద పైకప్పు పెచ్చులూడి పడిపోయి రెండేళ్లు గడుస్తున్నా మరమ్మతుకు నోచుకోలేదు. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి మరమ్మతు చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కణేకల్లు

పొదలు కమ్మేసి.. ప్రమాదం దాపురించి

రాయదుర్గం పట్టణం నుంచి మల్లాపురం తండాకు వెళ్లే పంచాయతీరాజ్ ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో వాహదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంక మలుపు, కల్వర్టు వద్ద ముళ్లపొదలు పెరగడంతో పాటు పలుచోట్ల రోడ్డు కోతకు గురైంది. వాహనాలు రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు పిచ్చిమొక్కల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం గ్రామీణం**

నియంత్రిక వాలును ఏ వైపో

విడపనకల్లు మండలం పాల్తూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ ఆనుకుని ఉన్న విద్యుత్తు నియంత్రిక దిమ్మె ప్రమాదకరంగా మారింది. దిమ్మె పూర్తిగా శిథిలం కావడంతో రాళ్లు పక్కకు వాలిపోయాయి. పాఠశాల విద్యార్థులు అక్కడికి అప్పుడప్పుడు వెళ్తుంటారు. గాజుల మల్లాపురం వెళ్లే రహదారి పక్కనే ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు

ఉచిత శిక్షణకు నమోదు చేసుకోండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: చిన్న ముష్టూరు వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీఎంకేవీవై ఆధ్వర్యంలో వెబ్ డెవలపర్ కోర్సుపై 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ అశ్రఫ్‌అలీ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు మార్చి 8 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రంతో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు ఉన్నాయన్నారు. వివరాలకు 88978 10480ను సంప్రదించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడయిన నరిశెట్టి కీర్తన్, తండ్రి లేట్ నరిశెట్టి శ్రీనివాస్, వీరి నివాసం డోర్ నంబరు 268-బి బస్టాండు, లక్ష్మీపురరోడ్డు, బళ్ళారి టౌన్, కర్ణాటక రాష్ట్రము వారి తరపున తెలియజేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మా కక్షిదారుడయిన నరిశెట్టి కీర్తన్ తాతగారయిన నరిశెట్టి కేశవనాయుడు (లేట్) స్వయార్జితముగా సంపాదించబడి తన పేర రిజిష్టరు కాబడిన, ఉరవకొండ టౌన్ సర్వే నంబరు 526 A.B.C/3. D2, డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ హైదరాబాద్ వారిచే అప్రూవల్ కాబడిన L.P.నంబరు 32/83, ప్లాట్ నంబరు 60కి సంబంధించి 08-04-1993వ తేది డాక్యుమెంటు నంబరు 307/1993 క్రింద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ పత్రం మా కక్షిదారుడు బళ్ళారి నుండి ఉరవకొండకు బస్సులో వస్తూ, ఉరవకొండ బస్టాండులో తన బ్యాగులో వుంచుకొన్న ఒరిజినల్ విక్రయ పత్రం 21-02-2026వ తేదీన పోగొట్టుకోవడం జరిగినది. పై తెలిపిన ఒరిజినల్ విక్రయ పత్రం ఎవ్వరికయినా దొరికినయెడల, మా కక్షిదారునికి గాని లేక ఈ క్రింది తెలిపిన అడ్రస్ దారునికి గాని, ఫోన్ ద్వారా గాని, స్వయముగా కాని తెలియజేసిన తగుపారితోషికం యివ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమయినది

A.రామమోహన్, M.A., B.L.,
A.నవీన్, B.Tech., L.L.B,
Advocates, Uravakonda,
Cell Nos: 8106371019, 9493886881

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: పులకుర్తి పంచాయతీ పరిధిలోని హోసగుడ్డం గ్రామం ఆంజనేయస్వామి సమీపంలో మురుగు చేరి దుర్వాసన వస్తోంది. **- స్థానికులు**

సమాధానం: మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- యోగానంద, డిప్యూటీ ఎంపీడీవో**

సమస్య: మురడిలోని ఎస్సీ కాలనీ, పెద్దమడి కాలనీ, హిర్ధాళప్ప దొడ్డి ఏరియాలోని కాలువల్లో మురుగు పేరుకుపోయింది. **- గ్రామస్థులు**

సమాధానం: మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- సోమనాథ్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: కల్యం గ్రామం ఎస్సీ కాలనీలో ట్యాంకుకు నీరు సరఫరా కావడంలేదు. **- స్థానికులు**

సమాధానం: నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం. **- రాజు, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

సమస్య: పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో రెండుచోట్ల కాలువలోంచి మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. **- మల్లయ్య**

సమాధానం: నిధులు మంజూరైన వెంటనే మురుగు కాలువలు నిర్మిస్తాం. **- వి.దివాకర్‌రెడ్డి, కమిషనర్**

సమస్య: పట్టణంలోని జేఆర్ఎస్ కాలనీకి అయిదు రోజులుగా తాగునీరు రావడంలేదు. **- గంగమ్మ**

సమాధానం: పైపులైన్ లీకేజీ వల్ల తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. సమస్య పరిష్కరిస్తాం. **- నరసింహులు, ఏఈ**

సమస్య: పట్టణంలోని చికెన్ మార్కెట్‌లో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. **- ఆదామ్**

సమాధానం: త్వరలోనే వీధి కుక్కల బెడదను అరికడతాం. **- వి.దివాకర్‌రెడ్డి, కమిషనర్**

– న్యూస్‌టుడే, రాయదుర్గం

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

రాయదుర్గం,న్యూస్‌టుడే: ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకొని స్వావలంబన సాధించాలని జిల్లా మెప్మా పీడీ విశ్వజ్యోతి సూచించారు. పట్టణంలోని చౌడేశ్వరీ సీఆర్‌సీ సెంటర్‌లో శుక్రవారం మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాల్లో రాణించాలన్నారు. మెప్మా ఐబీ భవాని, ఎల్ హెచ్.వాసుదేవరెడ్డి, అక్షరాంధ్ర కోఆర్డినేటర్ పరమేశ్వరప్ప, సీఎంఎం.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్చేహళ్లిలో ఘనంగా బ్రహ్మంగారి రథోత్సవం

శెట్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని బచ్చేహళ్లిలో వీరబ్రహ్మంగారి రథోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రథాన్ని ప్రధాన వీధుల గుండా లాగారు. భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆశ్రమంలో ఆరాధన మహోత్సవాలు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కెంచానపల్లిలో సిద్ధారూఢ స్వామి ఆశ్రమంలో శుక్రవారం శివానంద భారతి స్వామి, విద్యానంద భారతి స్వాముల ఆధ్వర్యంలో 76వ ఆరాధన మహోత్సవాలు భక్త జనసందోహం నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి సుప్రభాతసేవ, వేదావతి హగరిలో గంగపూజ, పుష్పాలంకరణ, మహామంగళ హారతి, ధ్వజారోహణం వంటి కార్యక్రమాలు చేపట్టారు. 27 నుంచి మార్చి 3 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

గోపాలకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మల్లిపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గోపాలకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉదయం పురోహితులు హోమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. తెదేపా నాయకులు ధర్మతేజ, నారాయణ, రామాంజనేయులు, కుబేరయాదవ్, రాజు, రామ్మోహన్ దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ఆకట్టుకున్న గురవయ్యల నృత్యాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని గవిమఠం ప్రాంగణంలో శుక్రవారం గురవయ్యల నృత్యాలు, పాలుతాగు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా కురుబ సామాజికవర్గం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

పాలు తాగుతున్న గురవయ్యలు

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కణేకల్లు, న్యూస్‌టుడే: రచ్చుమర్రి గ్రామంలో యల్లమ్మ, సుంకలమ్మ, నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గణపతి, నవగ్రహ, దిక్పాలక పూజలు నిర్వహించి ఆయా విగ్రహాలను గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

ఆలయంలో ఏకాదశి పూజలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఉంతకల్లు గ్రామంలో రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయంలో శుక్రవారం ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం స్వామికి ప్రత్యేక జలంతో అభిషేకం నిర్వహించారు. రాత్రి పల్లకీ మహోత్సవం జరిపారు.

గుత్తేదారుణం.. వాహనదారులకు శాపం

ఉరవకొండ, న్యూస్‌టుడే: నాలుగు కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన రహదారులు మున్నాళ్లకే దుస్థితికి చేరుకుంటున్నాయి. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలివ్వడంతో శిథిలావస్థకు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్నాయి. ఇటువంటి రోడ్లపై వెళ్లాలంటే వాహనదారులు అవస్థలు పడుతున్నారు.

నాలుగేళ్లకే గుల్లగా మారి

ఉరవకొండ పట్టణంలో గత వైకాపా ప్రభుత్వంలో వీరశైవనగర్, సీపీఈ నగర్, పదో వార్డు తదితర ప్రాంతాల్లో ఉపాధి పథకానికి అనుసంధానంగా రూ.లక్షలు వెచ్చించి సిమెంటు దారులను నిర్మించారు. వీటిని నిర్మించి నాలుగేళ్లు తిరగకుండానే శిథిలావస్థకు చేరాయి. నిర్మాణ సమయంలో అప్పటి పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు నాణ్యతా ప్రమాణాలను పాటించిన దాఖలాలు లేవు. వాస్తవంగా ఈ దారులు కనీసం పదేళ్లు అయినా నాణ్యంగా ఉండాలి. కాని చాలా వీధుల్లోని దారులు ఇప్పటికే క్రమంగా కంకర తేలుతున్నాయి. వాహన రాకపోకలు అధికమయ్యే సరికి దుస్థితికి చేరుకున్నాయి. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడంతో నాణ్యతకు గుత్తేదారు తిలోదకాలు ఇచ్చారు. అప్పటి అధికార పార్టీ నాయకుల మెప్పు పొందడానికి గుత్తేదారులు అడ్డదారులు తొక్కారు. అధికారులు ఈ విషయం తెలిసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరించారు. అధికారుల నిర్లక్ష్యానికి రహదారులు పనికి రాకుండా పోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యతా ప్రమాణాలను పాటించని వాటి వివరాలను సేకరించి, తగిన మరమ్మతులు చేయించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. చిన్నపాటి జల్లులు పడినా సీసీరోడ్లపై నీరు నిలుస్తోంది. దీంతో అవి మరింత దెబ్బతింటున్నాయి.

వీరశైవనగర్‌కు వెళ్లే దారి కంకర తేలిందిలా

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం

క్షేత్రస్థాయిలో రహదారులను పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. **- రాఘవేంద్ర, పీఆర్ ఏఈఈ**

చిరుత దాడిలో ఆవుదూడ మృతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చిరుత దాడిచేయడంతో ఆవుదూడ మృతిచెందిన ఘటన మండలంలోని దురదకుంట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామంలోని శ్రీరాములు అనే రైతుకు చెందిన ఆవుదూడను చిరుత శుక్రవారం దాడి చేసి చంపింది. గ్రామ సమీపంలోని పశువుల దొడ్డిలో 20 పశువులను కట్టి రైతు కట్టేశారు. సమీపంలోని కొండ ప్రాంతం నుంచి చిరుత వచ్చి మందపై దాడిచేసింది. ఈ క్రమంలోనే ఆవుదూడపై దాడిచేసి చంపింది. దీని విలువ సుమారుగా రూ.45 వేలు ఉంటుందని ఆయన వాపోయారు.

బస్సులో బంగారు ఆభరణాల చోరీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: బస్సులో బంగారు ఆభరణాలు చోరీ అయిన శుక్రవారం ఘటన చోటుచేసుకుంది. కూడేరు మండలానికి చెందిన ఓ మహిళ వజ్రకరూరు నుంచి ఉరవకొండకు బంధువుల కారులో వచ్చింది. అక్కడి నుంచి స్వగ్రామానికి బస్సులో బయలుదేరారు. బస్సు ఎక్కేముందే ఆమె తన రెండు తులాల బంగారు ఆభరణాలను బస్సు దుస్తులున్న సంచిలో ఉంచారు. బస్సు దిగి, వాటిని చూసుకోగా, ఆభరణాలు కనిపించకపోవడంతో ఉరవకొండ పోలీసుల దృష్టికి తెచ్చారు. అనంతరం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామిరెడ్డి, నాయకులు డేనియల్, వాసుమూర్తి, జయచంద్ర, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంగాభవాని ఆలయ హుండీ కానుకల లెక్కింపు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని గంగాదేవిపల్లి గ్రామ సమీపంలో ఉన్న గంగాభవాని ఆలయ హుండీలోని కానుకలను శుక్రవారం లెక్కించారు. 8 నెలల కాలంలో రూ.3,22,086 ఆదాయం వచ్చినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కారులు వస్సూరుస్వామి, రామాంజనేయులు, పాలక మండలి ఛైర్మన్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య: గుంతకల్లులో మున్సిపల్ కూరగాయల మార్కెట్‌పై భాగాన మూత్రశాలల వద్ద చెత్త, కుళ్లిన కూరగాయల కుప్పలు పేరుకుపోతున్నాయి. - రాజు

సమాధానం: వెంటనే చెత్తకుప్పలను తొలగిస్తాం. - రాజా, శానిటేషన్ కార్యదర్శి, 18వ సచివాలయం

సమస్య: మార్కెట్‌లో దిగువన కుండల విక్రయించే చోట పెద్ద వద్ద అపరిశుభ్రంగా ఉంటోంది. - షాదిక్

సమాధానం: వెంటనే పరిసరాలను శుభ్రం చేయిస్తాం.

వృద్ధులకేదీ.. రేషన్!

● కాగితాల్లోనే ఇంటింటికీ పంపిణీ

రేషన్ తెచ్చుకోలేని ఆగాపే ఆశ్రమ వృద్ధులు

యాడికి, న్యూస్‌టుడే : నడవలేని వృద్ధుల ఇళ్ల వద్దకు ప్రతినెలా చౌకధరల డీలర్లు వెళ్లి నిత్యావసర సరకులు పంపిణీ చేయాల్సి ఉన్నా యాడికి మండలంలో అమలు కావడం లేదు. కేవలం ప్రకటనలే తప్పా క్షేత్రస్థాయిలో పంపిణీ జరగడం లేదు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుల సంఖ్య మండలంలో వందకు పైగానే ఉంది. వీరి ఇంటికి వెళ్లి రేషన్ అందించాల్సి ఉన్నా ఏ ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవు.

ప్రతి నెలా కోటా వదులుకుంటూ..

యాడికిలోని కమలపాడు రోడ్డులో ఆగాపే వృద్ధాశ్రమం నడుస్తోంది. వెంకటలక్ష్మమ్మ, హుసేన్‌బీ, చిట్టా ఈశ్వరమ్మ, నాగమ్మ, అశోక్, శ్రీరాములు, సారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి ఇలా పది మందికి పైగా నడవలేని వృద్ధులు ఉన్నారు. ఒక్కొక్కరికీ ఐదు కిలోల బియ్యం వస్తున్నా తెచ్చుకోలేక నెలనెలా వదిలేస్తున్నారు. దీని డీలర్లు మిగిలించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. * ఆశ్రమానికి సమీపంలో మూడు చౌకధర దుకాణాలున్నా సరకులు అందించడంలో విఫలమవుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని రేషన్ అందించాలని ఆశ్రమ వృద్ధులు కోరుతున్నారు.

నది దాటలేక.. రాకపోకలు సాగించలేక!

శింగనమల, న్యూస్‌టుడే : మండలంలోని నిదనవాడ గ్రామంలో ఉన్న పెన్నానదిలో వంతెన లేక వాహనాల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నదిపై వంతెన లేని కారణంగా రైతులు అవతలి వైపు ఉన్న పంట పొలాలకు వెళ్లాలంటే నదిని దాటుకొని వెళ్లాల్సి వస్తోంది. ఇసుక ఉండటంతో వాహనాలు కూరుకుపోతున్నాయి. రాత్రివేళ ప్రయాణం ఇబ్బందికరంగా ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఆంజనేయస్వామి, పప్పూరు అశ్వర్థ స్వామి దేవస్థానాలకు వెళ్లాలంటే నదిని దాటుకొని వెళ్లాల్సి వస్తోంది.

నదిలో కష్టంగా వెళ్తున్న ట్రాక్టర్

అన్ని వర్గాల వారికి ఇబ్బందిగా..

నది మరింత ఉద్ధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు చెబుతున్నారు. మండలం నుంచి పలు వ్యాపారాల నిమిత్తం, కూలి పనుల కోసం తాడిపత్రి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరులోని కొన్ని గ్రామాల వారు వెళ్తుంటారు. కోటకొండ

గ్రామాలను చుట్టేసి వెళ్లాల్సిందే

నది మార్గం కాపోతే తరిమెల, సలకంచెరువు గ్రామాల నుంచి చుట్టూ తిరిగి వెళ్లాలని, సమయం వృథా అవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

పుట్లూరు, తాడిపత్రి గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 02-03-2026 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

కష్టపడిన వారికే పార్టీలో గుర్తింపు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: సీపీఐలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని పలువురు నాయకులు అన్నారు. సీపీఐ వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీలో ఉంటూ ఇటీవల మరణించిన కుటుంబాలను పెద్దవడుగూరు మండల శాఖ సీనియర్ నాయకుడు లింగన్న ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సీపీఐ మండల కమిటీ మాజీ కార్యదర్శులు నారాయణ, హుసేన్‌పీరా, రంగస్వామి, అల్లాబక్ష్, శేషగోపాల్, సుధాకర్‌రాజ్, శ్రీనివాసరెడ్డి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం.. వివాదాస్పదం

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలం నగరూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నారాయణస్వామి, నాగేంద్ర కుటుంబానికి చెందిన ఇళ్ల సమీపంలోని ఖాళీస్థలం మీదుగా నాలుగు రోజుల కిందట సిమెంట్ రోడ్డు వేశారు. ఆ ఇద్దరు తమ స్థలంలో రోడ్డు ఎలా వేస్తారంటూ కోర్టుకెళ్లారు. గతంలోనూ రోడ్డు వేసేందుకు వెళ్లగా అడ్డగించిన కారణంగా ఈ స్థల వివాదంపై రెవెన్యూ, సర్వేయర్, పోలీసుల బృందం పరిశీలించారు. కొలతలు వేయగా రెండు కుటుంబాల వారు స్థలాన్ని ఆక్రమించినట్లు తేల్చి, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు నోటీసులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం సిమెంట్ రోడ్డు వేశాక రాకపోకలు సాగుతున్నాయి. ఆక్రమణలు జరుగుతుండటంతో సమస్య పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్సీ కాలనీలో వేసిన సిమెంటు రోడ్డు

చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘన నివాళి

గుత్తి, న్యూస్‌టుడే : స్వాతంత్య్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని శుక్రవారం గుత్తిలో విశ్రాంత ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. స్థానిక తాలూకా యూనిట్ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు కుళ్లాయిబాబు, శమ్మూల్, నారాయణశెట్టి, నారాయణరెడ్డి, గోవిందప్ప పాల్గొన్నారు.

వైభవంగా అంజన్న విగ్రహావిష్కరణ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : పెద్దవడుగూరులో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయం ప్రాంగణంలో ప్రముఖ అర్చకులతో అర్చనలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు.

ముఖ్యమంత్రి దృష్టికి తాడిపత్రి ప్రగతి

తాడిపత్రి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రిలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో జేసీ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో విద్యుత్తు బిల్లులు ఆదా చేసేందుకు ఎక్కడా లేని విధంగా సోలార్ ప్లాంట్ ద్వారా సుమారు రూ.22 లక్షల ఆదాయం వస్తుందని, ఆధునిక పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్, శ్మశానవాటిక ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు.. జేసీ ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఐటీశాఖా మంత్రి నారా లోకేశ్‌ను జేసీ కలిశారు. దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి అశ్వర్థ ఆలయ అభివృద్ధికి రూ.2కోట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలతో ఆయన ముచ్చటించారు.



సీ.ఎం నారాచంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

యాదవుల సంక్షేమానికి కృషి చేయాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు తగిన ప్రాధాన్యమివ్వాలని గుంతకల్లుకు చెందిన యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ మస్తాన్, చైర్మన్ నరసింహులను కోరారు. శుక్రవారం విజయవాడలో గొల్లపూడి బీసీ భవనంలో యాదవ కార్పొరేషన్ మూడో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులకు జనాభా ప్రాతిపదికన పదవులు ఇవ్వాలని, కల్యాణ మండపాల నిర్మాణాలకు స్థలాలు కేటాయించాలని విన్నవించారు. డిమాండ్లను చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తామని ఛైర్మన్ చెప్పినట్లు ఆయన తెలిపారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

గుత్తి, న్యూస్‌టుడే : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గుత్తి రెవెన్యూ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. 30 శాతం ఐఆర్ ఇవ్వాలని కోరారు. డీఏ బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల సాధనకు దశలవారీగా ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం తహసీల్దారు పుణ్యవతికి వినతిపత్రమిచ్చారు. ఈకార్యక్రమంలో ఏపీటీఎఫ్ గుత్తి, గుంతకల్లు, పెద్దవడుగూరు మండలాలకు చెందిన నాయకులు నాగరాజు, రామచంద్ర, వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, మాధవి, సుబ్బారావు, మస్తాన్, లక్ష్మణ్‌నాయుడు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

భక్తిశ్రద్ధలతో వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

యల్లనూరు, న్యూస్‌టుడే: జంగంపల్లి గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయ 33వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వామికి వేకువజాము నుంచి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

అలంకారప్రాయంగా నీటిట్యాంకు

కనుంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. ట్యాంకు ఏర్పాటు చేశారే తప్పా నీరు సరఫరా కావడం లేదు. బిందెలతో నీటిని తీసుకొచ్చి పిల్లల అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకులోకి నీరు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

నడిరోడ్డుపైనే వాహనాలు

తాడిపత్రిలోని ప్రధాన కూడళ్లలో రోడ్డుపైనే బస్సులు, ఆటోలు, ఇతరత్రా వాహనాలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. దీంతో వెనుక వస్తున్న వాహనదారులు తీవ్ర అవస్థ పడుతున్నారు. తాడిపత్రిలోని బస్టాండు కూడలి, యల్లనూరు రోడ్డు, పోలీస్‌స్టేషన్ కూడలి, కర్ణాటక బ్యాంకుల వద్ద ఉన్న ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితి ఉంది. దీనిపై పట్టణ సీఐ ఆరోహణరావును వివరణ కోరగా రహదారులపై వాహనాలను నిలపకుండా అందరికీ కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

రోగులకు ఉక్కపోత

గుంతకల్లులో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోని కొత్త భవనంలో ఓపీ గదుల వద్ద వరండాల్లో ఫ్యాన్లు తిరగక రోగులు అవస్థ పడుతున్నారు. కొన్ని నెలలుగా ఓపీ గదుల వద్ద ఉన్న మూడు ఫ్యాన్లు తిరగడం లేదు. వేసవి మొదలు కావడంతో ఐదు రోజుల నుంచి ఎండలు పెరుగుతున్నాయి. ఆసుపత్రి అధికారులు స్పందించాలని రోగులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ఒరిగేలోపు స్పందించండి!

తాడిపత్రిలోని సుంకులమ్మ కాలనీలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇది రహదారి మధ్యలో ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్లుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

రహదారి సగమే వేశారు!

తాడిపత్రి మండలంలోని యర్రగుంటపల్లి నుంచి జూటూరుకు వెళ్లే దారి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. ఈమార్గంలో నిత్యం రైతులు పండించిన పంటలను ఇంటికి తరలిస్తుంటారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దారి లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ ఏఈ సురేష్‌రెడ్డిని వివరణ కోరగా పరిశీలించి తమ పరిధిలోకి వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడ రహదారి వేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-న్యూస్‌టుడే, తాడిపత్రి

విద్యలో ఉత్తమంగా రాణించాలి

హరినాథ్‌కు సూచనలు అందిస్తున్న విద్యాధికారులు

శింగనమల, న్యూస్‌టుడే : పెరవలి గ్రామంలో శుక్రవారం వంద రోజుల విద్యా ప్రణాళిక అమలులో భాగంగా ఎంఈవోలు నరసింహరాజు, శివప్రసాద్ పెరవలి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లారు. పిల్లల్ని పరీక్షల సమయంలో టీవీలు, చరవాణులకు దూరంగా ఉంచాలని తలిదండ్రులకు సూచించారు. చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శ్రద్ధగా, ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, పీడీ నరసింహారెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బలప్రదర్శనలు

ఇరుసును ఎత్తుతున్న యువకుడు

యాడికి, న్యూస్‌టుడే : యాడికి లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజు ఒక పోటీని ఏర్పాటు చేసి అందర్నీ ఆకర్షిస్తున్నారు. మొదటి రోజు రాతిగుండు పోటీలు పెట్టి ఔరా అనిపించారు. రెండో రోజు ఇరుసు పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. 74 కిలోల ఇరుసును ఒంటి చెత్తో ఎత్తి నిలబెట్టడానికి నలుగురు పోటీ పడ్డారు. మూడు విడతలుగా ఇరుసును ఎత్తే పోటీని నిర్వహించగా కల్లూరు గ్రామానికి చెందిన కొండకింద రాజు మొదటి స్థానంలో నిలవగా, అతనికి రూ.10 వేలు, రెండో స్థానంలో నిలిచిన నాగిరెడ్డిపల్లికి చెందిన రామనందకు రూ.6వేలు, మూడో స్థానంలో నిలిచిన ఉప్పరపల్లికి చెందిన వీరేశ్‌కు రూ.4 వేల నగదును దాతలు తోరెడ్డి రాజారెడ్డి, వంకం నాగమయ్య, కూన వెంకటస్వామి అందజేశారు.

ఉద్యమంగా జనసేన సభ్యత్వాన్ని చేపడతాం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ సమోదు కార్యక్రమం ఉద్యమంలా నిర్వహిద్దామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కరాయసముద్రంలో పార్టీ పరిశీలకులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేయాలన్నారు. జనసేన నాయకులు చొప్పచంద్ర, ఎర్రిసామి, నాగేంద్ర, కృష్ణమూర్తి, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి, న్యూస్‌టుడే: జనసేన పార్టీలో సభ్యత్వ నమోదు అత్యంత కీలకమని ఆపార్టీ తాడిపత్రి నియోజకవర్గ బాధ్యుడు కదిరి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాడికి పార్టీ కార్యాలయంలో సభ్యులతో సమావేశం నిర్వహించారు. అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలతో ప్రతి నాయకుడు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలోకి వెళ్లి బాధ్యతతో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ సునీల్, ఉపాధ్యక్షుడు జాకీర్, ఆచారి, నాగభుషణం, వెంకటేశ్, రహిమాన్, ఓబయ్య, అల్లా పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో చోరీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం చెరువుకట్టపై వెలసిన షిర్డీ సాయిబాబా ఆలయంలో ఓ గుర్తు తెలియని దుండగుడు ఆలయంలో ఉన్న శఠగోపం అత్యంత చాకచక్యంగా చోరీ చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం సాయంత్రం సాయిబాబా ఆలయంలో స్వామి దర్శనం కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులను ఎప్పటిలాగే ఆలయంలోకి అనుమతించారు. భక్తుడి రూపంలో ఆలయంలో ప్రవేశించిన దొంగ ఎవరికీ అనుమానం రాకుండా స్వామిని దర్శించుకుని మందిరంలో కలియతిరుగుతూనే 500 గ్రాముల బరువున్న వెండి శఠగోపాన్ని తన బ్యాగులో వేసుకుని వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని రాత్రి ఆలస్యంగా గుర్తించిన అర్చకులు శుక్రవారం బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రముఖ సంగీత విద్వాంసుడు మృతి

నారాయణస్వామి

నార్పల, న్యూస్‌టుడే : నార్పల మండల పరిధిలోని బి.పప్పూరు గ్రామానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసుడు, సీనియర్ హార్మోనిస్ట్ డా.ఎం.నారాయణస్వామి(80) గురువారం తెల్లవారు జామున మృతిచెందారు. ఆయన మృతి కళా, ఆధ్యాత్మిక లోకానికి తీరని లోటని గ్రామస్థులు, శిష్యులు పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 26న తన మరణం సంభవిస్తుందని ముందుగానే రాసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన మృతికి పలువురు నివాళి అర్పించారు.

కాలువ మరమ్మతులు, పూడికతీతకు ఆదేశాలు

అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో కేశవనాయుడు

యల్లనూరు, న్యూస్‌టుడే : యల్లనూరులోని బొప్పేపల్లి చెరువును ఆర్డీఓ గుత్తా కేశవనాయుడు పరిశీలించారు. ఆయన పుట్లూరు మండలంలోని సుబ్బరాయుడు సాగర్ డ్యామ్ నుంచి కొండాపురం మీదుగా బొప్పేపల్లి చెరువుకు వెళ్లే మార్గంలో కొన్ని చోట్ల కాలువ మరమ్మతులు, పూడిక తీత పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పుట్లూరు మండలం తహసీల్దార్ శేషారెడ్డి, యల్లనూరు మండలం తహసీల్దార్ రాము, పుట్లూరు ఎస్ఐ సురేంద్ర బాబు, యల్లనూరు ఎస్ఐ రామాంజుల రెడ్డి , ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయాలి

రక్తదాతలకు ప్రశంసాపత్రాలిస్తున్న డీన్ శీలారెడ్డి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సెంట్రల్ వర్సిటీ డీన్ శీలారెడ్డి విద్యార్థులకు, వర్సిటీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్, అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వర్సిటీ ప్రతినిధులు రక్తదానం చేసిన విద్యార్థులను, ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆచార్యులు గరికపాటి గురజాడ, లక్ష్మణప్రసాద్, దిపాంకర్‌డే తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

నార్పల, న్యూస్‌టుడే: నార్పలలో జువారీ ఫార్మా హబ్, జైకిసాన్ జంక్షన్ ఆధ్వర్యంలో ఉచిత గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. వంద మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్‌కు చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేష్ హాజరై రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.

పాత శుద్ధజల కేంద్రానికి రంగులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : నీలంపల్లి గ్రామంలో పాత శుద్ధజల కేంద్రానికి రంగులు వేసి మళ్లీ బిల్లులు చేసుకునేందుకు యత్నించారు. దీన్ని ప్రశ్నించినందుకు తలారి పుల్లయ్య అనే వ్యక్తి తనను చంపుతాని బెదిరిస్తున్నాడని నాగలింగ సీఐ పుల్లయ్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు 2017లో అప్పటి తెదేపా ఎంపీ దివాకర్‌రెడ్డి రూ.5లక్షలతో నీలంపల్లిలో నాగలింగేశ్వరస్వామి ఆలయానికి దగ్గర బోరు వేసి శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. తర్వాత వైకాపా పాలనలో కేంద్రాన్ని మూసివేశారు. తాజాగా పుల్లయ్య అనే వ్యక్తి పాత కేంద్రానికే రంగులు వేసి కొత్తగా యంత్రాలు తీసుకొచ్చి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోటా కింద రూ.8 లక్షలతో శుద్ధజల కేంద్రాన్ని నిర్మించినట్లు బిల్లులు చేసుకోవడానికి యత్నిస్తున్నాడని ఆరోపించారు. దీన్ని ప్రశ్నిస్తే 'నీ అంతుచూస్తానని పుల్లయ్య బెదిరింపులకు గురిచేస్తున్నాడని', తనకు రక్షణ కల్పించాలని బాధితుడు నాగలింగ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ పుల్లయ్య విచారణ చేపట్టారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలో ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. రోటరీపురం గ్రామం వద్ద అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలను నిలిపివేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. సీఐ పుల్లయ్య ధర్నా వద్దకు చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. 15 రోజుల్లో సమస్యలకు పరిష్కారం లభించేలా జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడతామని హామీ ఇవ్వడంతో ధర్నా ముగించారు.కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రాయుడు, కుళ్లాయప్ప, శివారెడ్డి, శ్రీనివాసులు, వెంకటకొండ, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభతో మెరిశారు!

● కరాటేలో రాణిస్తున్న విద్యార్థులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రికి చెందిన ఇద్దరు విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. ఇటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో బంగారు, కాంస్య పతకాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

కిక్ కొడితే పతకమే

రిషిక్‌రెడ్డి

తాడిపత్రి మండలంలోని వెంకటరెడ్డిపల్లికి చెందిన రవీంద్రారెడ్డి, కృష్ణకుమారి దంపతుల కుమారుడు రిషిక్‌రెడ్డి. తండ్రి రవీంద్రారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ కుమారుడిని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. కుమారుడికి ఇష్టమైన కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. తండ్రి ఆశయానికి తగ్గట్టుగా ఉదయం, సాయంత్రం సమయాల్లో కరాటేలో శిక్షణ తీసుకుంటూ రాష్ట్రస్థాయిలో ఆరు బంగారు పతకాలు అందుకున్నారు. గతేడాది మంగళగిరి, సామర్లకోట, మచిలీపట్నం, కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకాలు సాధించాడు. ఆత్మరక్షణ విద్యలో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు.

ఐదేళ్లుగా కఠోర సాధన

మనోహర్‌రెడ్డి

తాడిపత్రిలోని సీపీఐ కాలనీకి చెందిన మాధవరెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమారుడు మనోహర్‌రెడ్డి. మాధవరెడ్డి హమాలీగా పని చేస్తూ కుమారుడిని ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నాడు. అంతేకాకుండా ఐదేళ్లుగా కరాటేలో కఠోర శిక్షణ ఇప్పిస్తున్నాడు. కుమారుడు తన ఆట తీరుతో ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో పలు చోట్ల కరాటే పోటీల్లో పాల్గొని ఏడు బంగారు పతకాలు సాధించాడు. గతేడాది మంగళగిరి, మచిలీపట్నం, కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకాలు సాధించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కాకుండా కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు.

రూ.2.52 కోట్ల నగదు పట్టివేత

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల ఠాణా సమీపంలో సరైన బిల్లులు లేకుండా కారులో తరలిస్తున్న రూ.2.52 కోట్లను పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను శుక్రవారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి ఎర్రగుంట్ల పోలీసు స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ముద్దనూరు వైపు నుంచి కారులో వస్తున్న వారు పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఎస్ఐ నాగమురళీ, సిబ్బందితో కలిసి కారును చుట్టుముట్టి తనిఖీ చేయగా రూ.2.52 కోట్లు పట్టుబడింది. కారులో నగదు తీసుకెళ్తున్న వ్యక్తులు ప్రొద్దుటూరు మండలం గోపవరానికి చెందిన ఇబ్రహీం, బోధనం అమీర్‌బాబులుగా గుర్తించి విచారించారు. ప్రొద్దుటూరుకు బంగారు వ్యాపారి మీరావలీ 1.5 కిలోల బంగారాన్ని మహారాష్ట్రకు చెందిన శంకర్ నారాయణతో కలిసి గుంతకల్లులో విక్రయించి నగదు తీసుకురావాలని వీరికి సూచించారు. ఆ నగలను తీసుకెళ్లి రూ.2.52 కోట్లు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో గుంతకల్లు సమీపంలో కారులో నుంచి శంకర్‌నారాయణ దిగారు. బంగారు వ్యాపారి మీరావలీకి నగదును చేర్చాలని ఇద్దరు వ్యక్తులకు చెప్పారు. ఈ నేపథ్యంలో కారులో పట్టుబడిన నగదుకు సంబంధించి బిల్లులు లేకపోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగిస్తున్నట్లు సీఐ వివరించారు.

(c) eenadu

నరసింహుడికి సారె సమర్పణ

ఆలయంలో సారెతో భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి గుంటూరు సమీపంలోని ఏటుకూరు గ్రామానికి చెందిన కాపులు శుక్రవారం సారె తెచ్చారు. ఆలయం లోపల సారెను పెట్టి, దీపాలు వెలిగించి ఆరాధన చేశారు. ఇంటి నుంచి తెచ్చిన వస్త్ర, వస్తు, కానుకలను తలపై మోసుకెళ్లి స్వామికి సమర్పించారు. తమ ఇలవేలు అయిన స్వామికి మొక్కులుగా సారెను సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

అన్నదాతకు తీరని చింత

దిగుబడులున్నా ధర తగ్గుముఖం

మార్కెట్‌యార్డుకు వచ్చిన చింతపండు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపండు మార్కెట్‌కు ఉమ్మడి జిల్లాలో హిందూపురం తర్వాత కళ్యాణదుర్గానికే ప్రాధాన్యం ఉంది. ఇక్కడి చింతపండు విక్రయాలు ఎక్కువగానే జరుగుతుంటాయి. పట్టణంలోని స్థానిక దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ప్రతి శుక్రవారం చింతపండు సంత నిర్వహిస్తారు. నియోజకవర్గంతో పాటు కర్ణాటక నుంచి రైతులు అధికంగా ఇక్కడకు చింతపండును తీసుకొచ్చి వేలం ద్వారా విక్రయాలు జరుపుతారు. యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్ జరుగుతున్న వేలాలను పర్యవేక్షించారు. ఫిబ్రవరిలోనే చింతపండు సంతకు ఎక్కువగా వచ్చిందని, ఇనామ్ ప్రకారమే విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

వివరాలిలా : పలు గ్రామాల నుంచి రైతులు చింతపండును సంతకు తీసుకొచ్చారు. ఫ్లవర్ రకం క్వింటాలు ధర రూ. 7,800 - రూ. 9,500, కరిపులి రకం క్వింటాలు ధర రూ.13 వేల - రూ.17 వేల వరకు ధర పలికింది. మొత్తం 911 క్వింటాళ్ల చింతపండు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధరలు తగ్గుముఖం పట్టడంతో గిట్టుబాటు కావడం లేదని అన్నదాతలు వాపోయారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏడాది పొడవునా విద్యార్థులు ఒత్తిడి మధ్యే చదువుతుంటారు. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులు ఉంచే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

భక్తి జ్యోతి.. ఉత్సవ కాంతి

జ్యోతులు పడుతున్న భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు మోసే జ్యోతులు ప్రత్యేకతను చాటుతున్నాయి. ఖాద్రీశుని తిరునాళ్లకు ప్రాచీన కాలం నుంచి కదిరి పరిసర ప్రాంతాల్లోని గొద్దువెలగల, కొక్కంటి గ్రామాల నుంచి జ్యోతులతో వచ్చే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. రాత్రిళ్లు జరిగే ఉత్సవాల్లో ఇష్టదైవం నృసింహస్వామిని దర్శించుకునేందుకు వెలుతురు అవసరం. అందుకు పూర్వం దీప, జ్యోతి కాంతులే ప్రధానం. భక్తులు భగవంతున్ని కనులారా దర్శించుకునేందుకు జ్యోతులు పట్టేవారు. గొద్దువెలగలలో నృసింహస్వామి కంబాల రాయుడిగా వెలియటంతో గ్రామస్థులు ఇలవేల్పుగా కొలుస్తారు. కొక్కంటి నాయక్ల పాళెగాండ్ల కాలం నుంచి ప్రారంభించారు. దీంతో ఆ రెండు గ్రామాల నుంచి కదిరిలో జరిగే బ్రహ్మోత్సవాలకు జ్యోతులు పడుతూ స్వామి సేవలో తరిస్తున్నారు. జ్యోతులను ఉత్సవాలకు తెచ్చే ముందు ఆయా గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత మోసుకుని కాలినడకతో వస్తారు. బ్రహ్మగరుడ సేవ నుంచి ఉత్సవాలు ముగిసే వరకు జ్యోతులు మోస్తారు.

చెన్నకేశవుడికి శేషవాహన సేవ

యాడికి: చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై శాస్త్రోక్తంగా ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అంతకుముందు ఆలయంలో ఉత్సవాలు, హోమకార్యాలు, అభిషేకాలు చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.

అందుబాటులో ఆర్టీసీ కార్గో కంటైనర్

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: సరకు రవాణాలో ఆర్టీసీ మరో అడుగు ముందుకేసింది. రాయదుర్గం నుంచి అనంతపురం జిల్లాలోని పలు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాల మీదుగా విజయవాడకు కార్గో కంటైనర్ ద్వారా సరకు తరలింపునకు అవకాశం కల్పించింది. పార్శిళ్ల బుకింగ్‌కు కార్గో జిల్లా అధికారి చరవాణి నంబరు 7331147271తో పాటు సంబంధిత డిపో మేనేజర్ల నంబర్లను సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా జిల్లాధికారి శ్రీలక్ష్మి తెలిపారు.

రవాణా సమయం, మార్గాల వివరాలు..

సమయం	కంటైనర్ వచ్చే ప్రాంతం
మధ్యాహ్నం 3	రాయదుర్గం
సాయంత్రం 6	పామిడి
రాత్రి 7	అనంతపురం
రాత్రి 9	తాడిపత్రి
మరుసటి రోజు ఉదయం	విజయవాడ

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించికొనబడును. (రిజిస్టర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

JOBS

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. ✆ : 6302037812

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

Rajahamsa Grand ఇన్ Hotel నందు రూమ్ బాయ్స్‌గా పనిచేయుటకు కావలెను. సంప్రదించండి: 9948266888.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సం||రాల నుండి 40 సం||రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

మా కంపెనీలో పనిచేయుటకు Computer Operator పురుషులు కావలెను. అర్హత: Computer వచ్చి ఉండాలి, వయస్సు 40లోపు, జీతం: 9000 to 10000. సంప్ర: ATP. ✆ 9493181828.

వేడుకగా లంకాదహనం

లంకాదహనాన్ని ప్రారంభిస్తున్న మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి లంకాదహనాన్ని నిర్వహించారు. మఠంలో స్వామి మూల విగ్రహం చెంత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని అశ్వ వాహనంపై లంకాదహన ప్రదేశానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్ర స్వామి ఆదేశాలతో కార్యక్రమాన్ని మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ప్రారంభించారు. సుమారు అరగంట పాటు సాగిన లంకాదహనంలో మిరిమిట్లు గొలిపే బాణసంచా చూపరులను ఆకట్టుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో మఠం పరిసరాలు కిక్కిరిశాయి. ఈవో విజయ్‌కుమార్, అర్చకుడు విరూపాక్షి, మఠం సిబ్బంది గోపి, నారాయణ స్వామి, మధు, వెంకటేశ్, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై ఉత్సవమూర్తి

గ్రామాల్లో భాజపా జెండా రెపరెపలు

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మాధవ్, నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భాజపా పతాకాలను అన్ని గ్రామాల్లో ఎగరాలన్నదే సంకల్పమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. సంస్థాగతంగా బూతు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన పండిట్ దీన్‌దయాళ్ ప్రశిక్షణ రాయలసీమ స్థాయి శిక్షకుల శిక్షణా శిబిరానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని స్థాయిల కమిటీలు నియమించి ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. ప్రజాసమస్యలను జనతా వారధి ద్వారా కలెక్టర్, జేసీ, ఆర్డీఓ, తహసీల్దార్లు, ఇతర జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఏడు కాలంశాల ప్రకారమే భాజపా ప్రజల్లోకి దూసుకెళ్తుందన్నారు. మార్చి 7 నుంచి ఏప్రిల్ 15వరకు మండల స్థాయిలో శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అనుబంధ సంస్థల కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద్, కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, నంద్యాల, కర్నూలు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, రామకృష్ణ పరమహంస, రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి, రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పుష్పలత పాల్గొన్నారు.

నెట్టికంటయ్య ఆలయ హుండీ ఆదాయం రూ.26.49 లక్షలు

కానుకలను లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ కానుకల లెక్కింపు జరిగింది. గడిచిన 29 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 26.49 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఉపకమిషనర్ విజయరాజు తెలిపారు. బ్యాంకు అధికారుల, పోలీసుల సమక్షంలో హుండీల్లోని కానుకలను సేవా సమితి సభ్యులు లెక్కించారు. ఆలయ హుండీల ద్వారా రూ. 25,56,798 ఆదాయం వచ్చింది. అన్నదానం హుండీ ద్వారా రూ. 92,260 వరకు సమకూరిందని ఈవో పేర్కొన్నారు. గుంతకల్లు గ్రూప్ టెంపుల్ ఈవో మల్లికార్జున, పర్యవేక్షకుల వెంకటేశులు, రామ్మోహన్, ఈవో, ఆలయ ధర్మకర్త సుగుణమ్మ, ఏఈవో వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

తొగట వీర క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, ఫిబ్రవరి 28న), రేపు (ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

4న తిరుపతిలో ఉద్యోగ మేళా

అనంతపురం (విద్యుత్తు): ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో మార్చి 4న ఉద్యోగ మేళా నిర్వహించనుందని ఆ సంస్థ ఛైర్మన్ ఎల్.శివశంకర్ తెలిపారు. విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఉద్యోగాలు లేకపోయినా ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థల్లో ఖాళీ ఉద్యోగాల భర్తీకి ఈ మేళా జరుపుతున్నట్లు చెప్పారు. పది, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన వారు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు.

మహిళా సర్పంచిపై వైకాపా నాయకుడి తిట్లదండకం

సామాజిక మాధ్యమాల్లో ఆడియో వైరల్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మహిళా సర్పంచిపై వైకాపా బీసీ నాయకుడు చరవాణిలో దుర్భాషలాడాడు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బుక్కరాయసముద్రం పంచాయతీలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కార్యవర్గ నియామకం విషయంలో ఇద్దరి మధ్య చరవాణిలో వాదోపవాదాలు జరిగాయి. దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచి పార్వతిపై బీసీ సంఘం నాయకుడు ఆదినారాయణ నోటికొచ్చినట్లు మాట్లాడటమే కాకుండా హెచ్చరికలు జారీ చేశాడు. సర్పంచి పార్టీ నుంచి బయటకు వెళ్తేనే వైకాపా బలోపేతమవుతుందని పేర్కొన్నాడు. ఈ వ్యవహారానికి సంబంధించి బుక్కరాయసముద్రంలోని వైకాపా కార్యాలయంలో మరోమారు సమావేశమైన ఇరువర్గాలు పరస్పరం వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.

మృత్యువులోనూ వీడని బంధం

రోడ్డు ప్రమాదంలో బావాబామ్మర్దుల దుర్మరణం

రంగస్వామి, పవన్‌కుమార్

గుత్తి, న్యూస్‌టుడే : ఆ ఇద్దరూ వరుసకు బావాబామ్మర్దులు. ప్రాణస్నేహితుల్లా మెలిగేవారు. ఎక్కడికైనా కలిసే వెళ్లడం అలవాటు. బంధువులకు సంబంధించి శుభకార్యం ఉండటంతో ఇద్దరూ వెళ్లారు. తర్వాత స్వగ్రామానికి బయలుదేరారు. ఒకరికి ఇటీవలే పెళ్లి కుదిరింది. ఆ కబుర్లు చెప్పుకొంటూ సంబరంగా ఇంటికి వస్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొని ఇద్దరూ మృత్యువాతపడ్డారు. ఇసురాళ్లపల్లికి చెందిన రంగస్వామి(25), పవన్‌కుమార్(24) గుత్తిలో తమకు తెలిసిన వారి శుభకార్యానికి గురువారం రాత్రి వెళ్లారు. కార్యక్రమం తర్వాత స్వగ్రామానికి వెళ్తుండగా తాడిపత్రి వైపు నుంచి గుత్తికి వస్తున్న బొలెరో వాహనం శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఢీకొంది. ఈఘటనలో ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతిచెందారు. రంగస్వామికి ఉగాది రోజున వివాహం చేయాలని పెద్దలు నిశ్చయించారు. అంతలో మృత్యువాత పడటం అందర్నీ కలచి వేసింది. బంధువులు, మిత్రులు గుత్తి ఆసుపత్రికి చేరుకొని మృతదేహాలను చూసి బోరున విలపించారు. తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించారు. ఈఘటనా స్థలాన్ని సీఐ రామారావు, ఎస్ఐ సురేశ్ పరిశీలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మాజీ సైనికుల సంక్షేమానికి పెద్దపీట

మాట్లాడుతున్న డాక్టర్ సత్యప్రసాద్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ సైనికుల సంక్షేమానికి కూటమి సర్కారు కట్టుబడి ఉందని రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ డాక్టర్ పి.సత్యప్రసాద్ తెలిపారు. ఆయన శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఉదయం వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం మాజీ సైనికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉన్నత విద్య, ఉద్యోగాల్లో మాజీ సైనికులకున్న రిజర్వేషన్ శాతాన్ని 2 నుంచి 5 శాతం పెంచడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. అన్ని జిల్లాల్లో సైనిక సంక్షేమ శాఖకు సొంత భవనాలు నిర్మిస్తామన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అనంతలోని భవనాన్ని సగానికి పైగా తొలగించారు. కొత్త భవన నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరినట్లు తెలిపారు. భవన నిర్వహణకు ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా స్వయం సమృద్ధి సాధించేలా నిర్మాణం చేస్తామన్నారు. మెడిసిన్, ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో మాజీ సైనికుల పిల్లలకు రిజర్వేషన్ శాతం పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు అర్హులకు అందేలా రెవెన్యూ అధికారులతో చర్చించామన్నారు. మాజీ సైనికుల భూముల ఆక్రమణపై చర్యలు తీసుకునేలా హోం మంత్రితో చర్చించామన్నారు. రాయలసీమకు సైనిక నియామక కార్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ డి.షేకన్న ఆయనకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్, సీనియర్ సహాయకుడు గిరీశ్, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

సైనికుల కుటుంబాలకు ఆర్థిక సాయం: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఆర్.పార్వతి, డి.శ్రావణిల భర్తలు సైన్యంలో పనిచేస్తూ మరణించారు. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున సత్యప్రసాద్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన సాకే నరేష్ కుటుంబాన్ని గార్లదిన్నెకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఉద్యోగం, ఇంటి స్థలం, భూమి మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మూడు రోజుల కిందట వృద్ధురాలి మృతి

ఎవరికీ చెప్పని మతిస్థిమితం లేని కుమార్తె

బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం పంచాయతీలో ముచ్చులోళ్ల లక్ష్మీదేవి(76) తీవ్ర అనారోగ్యంతో మృత్యువాతపడ్డారు. ఈమె మూడు రోజుల కిందటే మృతిచెందినా మతిస్థిమితం లేని కుమార్తె చంద్రకళ ఎవరికీ సమాచారమివ్వలేదు. ఇద్దరికీ కొంత కాలంగా మానసిక స్థితి బాగోలేదు. దీనికి తోడు లక్ష్మీదేవికి ఆరోగ్యం బాగోలేక మృతిచెందారు. తల్లి మృతదేహం పక్కనే కుమార్తె ఉన్నా ఎవరికీ చెప్పలేదు. శుక్రవారం ఉదయం ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి బుక్కరాయసముద్రం పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధురాలు అనారోగ్యంతోనే మృతిచెందారని పోలీసులు ధ్రువీకరించారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-VII ADDITIONAL DISTRICT JUDGE :: KADAPA, ANDHRA PRADESH
M.V.O.P. No. 146/2025
Kota Anantha Narasimhulu & 3 Others.
...Petitioner
Vs
Patan Mohammed Shareef, S/o P.Mahaboob Khan, aged not known, but major, Hindu, Owner-cum-Driver of the Lorry bearing No.AP 21 TW 7443 resident of 3-845, Tailors Colony, Tadipatri Town & Mandal, Annantapur District.
...Respondent No.1
NOTICE TO RESPONDENT No.1
The above M.V.O.P. is filed by the petitioner and 3 Others against you and others, it is posted on 06.03.2026 for your appearance before the above Court. You may appear on that day by 10.30 A.M. before the above Court and raise objections if any, otherwise orders will be passed against you.
// BY ORDER OF THE COURT //
M.SAI NIRANJAN BABU, B.A., B.L.,
M.SAI VAMSI KRISHNA, B.Com., LL.B, DCL
Advocates, Kadapa.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు
8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును



'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పట్టవా?'

ప్రసంగిస్తున్న ఓబులు, శిబిరంలో మహిళలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగినా వేతనం పెంచకపోవడం దారుణమన్నారు. కనీస వేతనంగా రూ.32వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గర్భిణి, బాలింతలు, పిల్లలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్‌వాడీలకు 2019 నుంచి జీతాలు పెరగకపోవడం అన్యాయమన్నారు. ఐసీడీఎస్‌కు 50 ఏళ్లు గడిచినా నిధుల కేటాయింపులు సక్రమంగా జరగడం లేదన్నారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితరాలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్బన్, రూరల్ తేడా లేకుండా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. మార్చి 2న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్‌ఓకు ఇచ్చారు. నిరసనలో సీఐటీయూ నాయకులు గోపాల్, రామాంజనేయులు, అంగన్‌వాడీల సంఘం నాయకురాళ్లు శకుంతల, రమాదేవి, కాత్యాయిని, శ్రీదేవి, మేరీ, షాహీనా, మహాలక్ష్మి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చండి

కలెక్టరేట్ ముందు బైఠాయించిన ఆందోళనకారులు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం తగదని సీటీఐయూ నాయకులు విమర్శించారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు ముందు పంచాయతీ కార్మికులు బైఠాయించి నిరసన తెలిపారు. తొలుత సంగమేశ్ సర్కిల్ నుంచి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రి పవన్‌కల్యాణ్ ఫొటో మాస్కులు ధరించి ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనంగా రూ. 21వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వోకు అందజేశారు. నిరసనలో మధు, గోపాల్, శివప్రసాద్, రామాంజినేయులు పాల్గొన్నారు.

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

ఎన్ఎస్ఎస్‌తో విస్తృత సేవలు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థులు విస్తృత సేవలు చేస్తున్నారని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు తెలిపారు. జేఎన్‌టీయూలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సేవాపథకం సలహా సంఘం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తమ విద్యార్థులు రకరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతీయస్థాయి పురస్కారాలు కైవసం చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. 2025-26 ఏడాదికి కేంద్రం నుంచి మంజూరైన నిధులు, విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలు, సేవా కార్యక్రమాల వివరాలను వివరించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు రామకృష్ణ, రాష్ట్ర ప్రతినిధి సుధాకర్, ఓఎస్‌డీ దేవకుమార్, కోఆర్డినేటర్ మమత తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: మూడో రోడ్డు 4వ క్రాస్‌లో డ్రైనేజీలో తీసిన మట్టిని పక్కన కుప్పగాపోసి నెల గడిచినా తీయడం లేదు.
- అక్కిరాజు నాగరాజు, స్థానికుడు
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
సమస్య: భాగ్యనగర్ మసీదు క్రాస్ నుంచి శివారు వరకు వీధిదీపాలు వెలగడం లేదు.
- వాసు, స్థానికుడు
సమాధానం: వెంటనే వీధిదీపాలు ఏర్పాటు చేయిస్తాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ, డీఈ దక్షాయణి సమాధానాలు ఇచ్చారు.)
-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌతమి: **సన్ ఆఫ్,** ఎస్వీ సినిమా: **అతడు,** నీలిమ: **ఉత్తుత్త హీరోలు,** త్రివేణి: **ది రైజ్ ఆఫ్ అశోక,** తరంగిణి: **100 డేస్ లవ్‌స్టోరీ,** శాంతి : **విష్ణు విన్యాసం,** సుధా : **మన శంకర వరప్రసాద్.**

ఎన్‌సీసీ క్యాడెట్‌కు ఘన సన్మానం

నగరంలోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థి రాఘవ ఎన్‌సీసీ క్యాడెట్‌గా ఇటీవల దిల్లీలో జరిగిన రిపబ్లిక్ పరేడ్‌లో పాలుపంచుకున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం అతడిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ పద్మశ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కమాండింగ్ అధికారి మోనిషాసుబ్బా, చిన్నవెంకటమ్మ, రామాంజనేయులు, వైస్‌ప్రిన్సిపల్ సహదేవుడు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, అనంతపురం విద్య**

డంపింగ్‌యార్డులో పొగ నియంత్రణకు ఆదేశం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరం శివారులోని డంపింగ్‌యార్డులో పొగ రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరపాలక కమిషనరు జశ్వంత్‌రావును ఆదేశించారు. ఆయన శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం ఫోన్ ద్వారా కమిషనరుకు సూచనలు చేశారు. అక్కడ ఎవరు నిప్పు పెడుతున్నారు? తరచు ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఎవరు బాధ్యులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రధాన రహదారి నుంచి గురుదాసు కాలనీకి వెళ్లే గుంతల మట్టిదారి

సీసీ రోడ్లకు వినతి

రాప్తాడు, న్యూస్‌టుడే: గురుదాసు కాలనీలోని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు విన్నవించారు. అనంతపురం రూరల్ ఉప్పరపల్లి పంచాయతీ ఎన్‌హెచ్ 42 రహదారి నుంచి కాలనీకి వెళ్లే మట్టి రోడ్డుపై గుంతలు పడటంతో గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో కనీస వసతులు కల్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పొగచూరిన స్వచ్ఛత

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. చెత్త సేకరణకు అద్దె ట్రాక్టర్లు ఉన్నా, ఎక్కడ సేకరిస్తున్నారో తెలియడం లేదు. నగరపాలక వాహనాలు డీజిల్ తాగడమే తప్ప తిరగవు. పారిశుద్ధ్యం పర్యవేక్షించాల్సిన ప్రజారోగ్య అధికారిని ఏడాది దాటుతున్నా నియమించకపోవడం గమనార్హం. ఇంజినీరింగ్ పనులు పర్యవేక్షించే అధికారికే అదనపు బాధ్యతలు అప్పగించడంతో నిర్వహణ దారితప్పింది. పారిశుద్ధ్య విభాగం నుంచే వచ్చిన ఇద్దరు అధికారులున్నా వారికి బాధ్యతలు అప్పగించకపోవడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మూడు ట్రిప్పులకు లెక్కలేవీ: ప్రతి వాహనం కచ్చితంగా డంపింగ్ యార్డుకు మూడు ట్రిప్పుల చెత్తను తీసుకెళ్లాల్సి ఉన్నా, వాటి లెక్కలు పారదర్శకంగా లేవు. రోజుకు నగరంలో 140 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. నగరపాలక సొంత వాహనాల్లో కాంపాక్టర్లు 13, ట్రాక్టర్లు 13, టిప్పర్లు 5, ఆటోలు 3, మినీ లారీలు 5 కలిపి మొత్తం 39 ఉన్నాయి. అద్దె ప్రాతిపదికన మరో 16వరకు ట్రాక్టర్లున్నాయి. వాటికి నెలనెలా డీజిల్ బిల్లు రూ.25లక్షల నుంచి రూ.30లక్షల వరకు అవుతున్నా చెత్త పూర్తిగా తరలించడం లేదు.

విద్యుత్తు నగర్-2లో ఇదీ పరిస్థితి

ఖాళీ ప్రదేశాలు చెత్తమయం

నగరంలో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉన్నా చెత్తతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కాలువల్లో పడేస్తున్నారు. చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో నగరవాసులు ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడే పడేస్తున్నారు. విద్యుత్తునగర్-2 ట్యాంకు వెనుకవైపు నివాస సముదాయాలు ఉన్నాయి. కొంత భాగం ఖాళీ ప్రాంతం ఉండటంతో అక్కడ చెత్తను వేశారు. పక్కనే కాలువ దాంతో నిండిపోయింది. చెత్తతో కలిసి మురుగునీరు ముందుకు వెళ్లక దుర్వాసన, దోమలతో ఆ ప్రాంతవాసులు తల్లడిల్లుతున్నారు.

కుప్పగా చేర్చి.. తగలబెడుతూ..

పారిశుద్ధ్య కార్మికులు చెత్తను ఒకచోటుకు ఊడ్చి అక్కడే తగులబెడుతున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ చెత్తను కాలుస్తూ పొగ కాలుష్యానికి కారణమవుతున్నారు. ఆకురాలే కాలం కావడం, సేకరణ లేకపోవడంతో ఇళ్లలోని చెత్తను రోడ్లు, కాలువల్లో పారబోస్తున్నారు. నగరంలోని అరవింద్‌నగర్ టిడ్కో కార్యాలయం, సచివాలయాల వద్ద మంటలు పెట్టడంతో పొగ రోడ్డు మీదకు రావడంతో స్థానికుల కళ్లు నులుముకుంటూ వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.

కోర్టు రోడ్డు ఆంజనేయస్వామి ఆలయంలో...

✤ ఉదయం 6.30 నుంచి పంచామృతాభిషేకం ✤ 8 గంటలకు ఆకు పూజోత్సవం ✤ 8.30 నుంచి 11.45 వరకు సింధూరపు అర్చనలు ✤ 12కు అన్నప్రసాదం వితరణ ✤ 12.30కు మంగళ హారతులు ✤ సాయంత్రం 5.30కు ఆకు పూజలు, అర్చనలు ✤ వడమాల సేవలు, సింధూరపు అర్చనలు

స్వామి సన్నిధిలో...

హౌసింగ్‌బోర్డు లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం, సర్వదర్శనం ప్రారంభం ✧ 8.30కు మహా మంగళ హారతులు ✧ 12 గంటలకు అన్నప్రసాదం వితరణ ✧ 5కు సర్వదర్శనం ప్రారంభం ✧ 6కు ఉచిత హోమియో వైద్య సేవ ✧ 6.30కు పాదుకా సేవ.

ఆర్ఎఫ్ రోడ్డు వేంకటేశ్వరాలయంలో..

ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ ✤ 6కు అభిషేకం, క్షీరాభిషేకం ✤ 6.30కు ప్రథమ అర్చన ✤ 8కు నివేదన, హారతి ✤ 10.30కు మధ్యాహ్న నివేదన, మహా మంగళ హారతులు ✤ 11కు కవాట బంధనం ✤ సాయంత్రం 5.30కు ఆరాధన ✤ 6కు సామూహిక విష్ణు పారాయణం ✤ రాత్రి 7.30కు నివేదన, మహామంగళ హారతులు * 8.15కు ఊంజల్ సేవ ✤ 8.30కు ప్రసాదం వితరణ * 8.45కు పవళింపు సేవ.

అన్నవరం సత్యదేవాలయంలో...

✦ ఉదయం 6 గంటలకు మూలమూర్తులకు పంచామృతాభిషేకం ✦ 7కు సామూహిక హోమం ✦ 8.30కు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ✦ సాయంత్రం 6.30కు అన్నదానం ✦ 7.30కు ప్రాకార రథోత్సవం ✦ 8.00కు నక్షత్ర హారతులు ✦ 8.15కు ఊంజల్‌సేవ

పాపంపేట శివ, సీతారామాలయంలో..

ఉదయం 7గంటలకు సుప్రభాతం ✤ 8 నుంచి 9.15 వరకు రుద్రాభిషేకం, పంచమృతాభిషేకం ✤ 9.30కు అలంకరణ సేవ ✤ 10 గంటలకు మహామంగళ హారతులు ✤12కు మహా నివేదన ✤ 12.30కు తీర్థప్రసాదాల వితరణ ✤ సాయంత్రం 6కు రుద్రాభిషేకం ✤ మహామంగళ హారతులు

-న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

'ఎమ్మెల్యే భూదందాలు దారుణం'

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీశ్, పక్కన నాయకులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: నగరంలో భూదందాలు, విలువైన స్థలాలు, ప్లాట్ల కబ్జాలకు పాల్పడుతున్న అర్బన్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులకు వ్యతిరేకంగా బాధితులతో కలిసి మార్చి నెలాఖరులో కలెక్టరేటు వద్ద ఆందోళన చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ తెలిపారు. ఆయన శుక్రవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరుల దౌర్జన్యాలకు బాధితులుగా మారిన వారు తమ పార్టీని సంప్రదిస్తున్నారన్నారు. పాపంపేట భూమి విషయంలో ప్రజలతో కలిసి ధర్నాలు చేసి, మంత్రులకు సమస్యను తెలిపితే ఆ కబ్జాను ఆపివేశారన్నారు. అక్కడి స్థానిక ఎమ్మెల్యే వారి అనుచరులను మందలించి అదుపులో పెట్టారని గుర్తుచేశారు. అనంతపురం నగరంలో దౌర్జన్యాలు, కబ్జాలు జరుగుతున్నా ఎమ్మెల్యేకు చెందిన పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలోనూ ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వీటిని సీఎం చంద్రబాబు దృష్టికి తెస్తామన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంపై ప్రత్యేక కార్యాచరణ

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, పీడీ శ్రీదేవి, డీసీఓ అరుణకుమారి, డీఎంహెచ్ఓ ఈబీదేవి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'గర్భిణి, బాలింత, పిల్లల్లో నెలకొన్న పౌష్టికాహార లోపాన్ని ప్రధాన సామాజిక రుగ్మతగా భావించాలి. దీని నిర్మూలనకు క్షేత్రస్థాయిలో సీడీపీఓ, పీహెచ్‌సీ వైద్యులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపకల్పన చేయాలి' అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో ఐసీడీఎస్, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఐసీడీఎస్, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేసినపుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. పోషణ లోపం, పలురకాల జబ్బుల నిర్మూలన, ఆరోగ్యంపై అవగాహన తదితర అంశాలపై సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే చాలామంది పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేరన్నారు. గర్భిణులు, బాలింతల్లోనూ ఈ సమస్య ఉందన్నారు. తల్లిపాలు తాగించాలని ప్రతి అమ్మకు చెప్పాలన్నారు. మూడు మాసాలు విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రాజెక్టు, మండల స్థాయిలోనే కార్యాచరణ ప్రణాళిక తయారీ చేయాలన్నారు. పిల్లలకు ఎలాంటి ఆహారం తినిపించాలి, ఎలా పెంచాలో ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు అవగాహన కల్పించాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు నమోదు కావడానికి వీల్లేదని, బాల్య వివాహాలను నిర్మూలించాలని స్పష్టం చేశారు. ఐసీడీఎస్ పీడీ ఎం.శ్రీదేవి, డీసీఓ అరుణకుమారి, డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల శాఖ డీఎం రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులు ఎలా తాగాలి సారూ..

నగరంలోని రైల్వేస్టేషన్‌లో ఒకటో నంబరు ప్లాట్‌ఫారంపై ప్రయాణికుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన దిమ్మెను శుభ్రం చేయకపోవడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. నీరు తాగుదామని వెళితే వాంతి చేసుకోవాల్సిందేనని ప్రయాణికులు మండిపడుతున్నారు. రైల్వే సిబ్బందిలో ఎలాంటి చలనం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి శుభ్రం చేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, అనంతపురం(మూడోరోడ్డు)

పొంచి ఉన్న ప్రమాదం



మారుతీనగర్ మొదటి క్రాస్‌లో ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్తు స్తంభాన్ని వేపచెట్టు చుట్టేసింది. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ జరిగితే, ఎవరైనా తెలియకుండా ఇనుప స్తంభం ముట్టుకుంటే షాక్ కొట్టే ప్రమాదం ఉంది. ప్రస్తుతం సిమెంటు స్తంభాలు వాడుతున్న విషయం తెలిసిందే. దీన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ఇనుప స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రుద్రంపేట

కల్వర్టు ఇలా.. రాకపోకలు ఎలా?

నగరంలోని రాంనగర్ రిలయన్స్ స్మార్ట్ పాయింట్ సమీపంలోని కల్వర్టుపై వేసిన సిమెంటు రాయి తొలగి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సబ్‌రిజిష్టర్ కార్యాలయం ఉండటంతో ఈ కల్వర్టుపై ద్విచక్ర వాహనచోదకులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కిందపడి గాయాలపాలవడం ఖాయం. సంబంధిత అధికారులు స్పందించి బాగు చేయించాలని వాహనచోదకులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కమలానగర్

సాంకేతిక శిక్షణతో నైపుణ్యం పెంపు

రుద్రంపేట: సాంకేతిక శిక్షణ ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుందని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లె వెంకటకృష్ణకిశోర్ తెలిపారు. ఇక్కడి కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం 'ఆధునిక సాంకేతికత' సదస్సు జరిగింది. బెంగళూరుకు చెందిన టెక్నో ల్యాబ్ ఇన్‌స్ట్రుమెంట్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రాడార్, క్షిపణి వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్‌బాబు, ఏఓ మనోహర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ దీప్తి జోర్దానా, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాల్లో అన్నదానం

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేసు కోసి అందరికీ పంచారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాల్లో అన్నదానాలు చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అనంతపురము.
E.P. No. 74/2024 in O.S. No: 301/2009
Between:-
The Life Insurance Corporation Of India Represented by it Divisional Manager, Kadapa ... D.Hr
And
M.Nagendra S/o Late M.Gangappa, Major,. Hindu, R/o D.No.3-800-A, Tapovanam, Anantapuramu city .. J.Dr.
వేలము ప్రకటన
అర్జీదారుడు తన E.P. మొత్తము రాబట్టుకొనుటకు J.Dr. కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నాడు. వేలములో పాల్గొనదలచిన వారు 16-03-2026 తేది ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
House Property bearing D.No.3-800-A, situated in RD and SRD of Anantapuramu within the A.Narayana Puram Panchayat limits (Tapovanam).
H.D.No. 3-800-A, 3rd Cross, Tapovanam, Anantapuramu Rural Mandalam, Govt.Dry, Sy.No. 182 & 190 plot No.9, measuring 202.10 Sq.Metres. Bounded by: East: Plot No.28, West: Road, North:Plot No.8, South: Plot No.10
అమీన విలువ: రూ.50,00,000/-, డి.హెచ్.ఆర్. విలువ: రూ:16,00,000/-, మార్కెట్ విలువ: రూ. 15,12,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
భాస్కర రవిప్రసాద్, న్యాయవాది, అనంతపురం, సెల్: 9849663288

సైన్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల సత్తా

జాతీయస్థాయి ఖగోళ శాస్త్రం ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభచాటిన హౌసింగ్‌బోర్డులోని భాష్యం పాఠశాల విద్యార్థులను జిల్లా ఎస్పీ, జగదీష్, డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు. శుక్రవారం విద్యార్థులు జిల్లా ఎస్పీని కలిశారు. జాతీయ స్థాయిలో 100లోపు ర్యాంకులు 11 మందికి, వెయ్యిలోపు 16 మందికి వచ్చాయని ప్రిన్సిపల్ బాలకృష్ణ తెలిపారు. **- న్యూస్‌టుడే, అనంతపురం విద్య**

రూ.2.52 కోట్ల నగదు పట్టివేత

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల రాణా సమీపంలో సరైన బిల్లులు లేకుండా కారులో తరలిస్తున్న రూ.2.52 కోట్లను పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను శుక్రవారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ముద్దనూరు వైపు నుంచి కారులో వస్తున్న వారు పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఎస్ఐ నాగమురళీ, సిబ్బందితో కలిసి కారును చుట్టుముట్టి తనిఖీ చేయగా రూ.2.52 కోట్లు పట్టుబడింది. కారులో నగదు తీసుకెళ్తున్న వ్యక్తులు ప్రొద్దుటూరు మండలం గోపవరానికి చెందిన ఇబ్రహీం, బోధనం అమీర్‌బాబులుగా గుర్తించి విచారించారు. ప్రొద్దుటూరుకు బంగారు వ్యాపారి మీరావలీ 1.5 కిలోల బంగారాన్ని మహారాష్ట్రకు చెందిన శంకర్ నారాయణతో కలిసి గుంతకల్లులో విక్రయించి నగదు తీసుకురావాలని వీరికి సూచించారు. ఆ నగలను తీసుకెళ్లి రూ.2.52 కోట్లు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో గుంతకల్లు సమీపంలో కారులో నుంచి శంకర్‌నారాయణ దిగారు. బంగారు వ్యాపారి మీరావలీకి నగదును చేర్చాలని ఇద్దరు వ్యక్తులకు చెప్పారు. ఈ నేపథ్యంలో కారులో పట్టుబడిన నగదుకు సంబంధించి బిల్లులు లేకపోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగిస్తున్నట్లు సీఐ వివరించారు.

ప్రముఖ సంగీత విద్వాంసుడు మృతి



నార్పల, న్యూస్‌టుడే : నార్పల మండలం బి.పప్పూరుకు చెందిన సంగీత విద్వాంసుడు, సీనియర్ హార్మోనిస్ట్ **డా. ఎం.నారాయణస్వామి** (80) గురువారం తెల్లవారు జామున మృతిచెందారు. ఆయన మృతి కళా, ఆధ్యాత్మిక లోకానికి తీరని లోటని గ్రామస్థులు, శిష్యులు పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 26న తన మరణం సంభవిస్తుందని ముందుగానే రాసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన మృతికి పలువురు నివాళి అర్పించారు.

పట్టురైతులకు రాయితీ పరికరాలు

వివిధ పరికరాలు చూపుతున్న విజయ్‌కుమార్, ఎస్‌వోలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: వాణిజ్య పంటలతో పోలిస్తే మల్బరీ సాగు లాభదాయకమని జిల్లా పట్టుపరిశ్రమ అధికారి విజయకుమార్ తెలిపారు. ఆయన శుక్రవారం పట్టుపరిశ్రమ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో యాంత్రీకరణ పథకం కింద పట్టు రైతులకు రాయితీ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. అర్హులైన కర్షకులకు మంజూరు పత్రాలందజేసి మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఏడాదికి 8-10 పంటలు తీయవచ్చన్నారు. జిల్లాలో అనంతపురం, కళ్యాణదుర్గం డివిజన్లకు కలిపి 25 యంత్ర పరికరాల యూనిట్లు రాగా, ఎస్సీలకు 5, ఎస్టీలకు 5, ఇతర రైతులకు 15 చొప్పున మంజూరు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం చొప్పున రాయితీ వర్తిస్తుందన్నారు. కత్తెర్లు (చిన్నవి, పెద్దవి), పవర్ స్ప్రేయర్, పవర్ టిల్లరు, కటింగ్ యంత్రం, పవర్ వీడర్, తైవాన్ స్ప్రేయర్ల పంపిణీకి కలెక్టర్ అనుమతి ఇచ్చారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోలు మెహతాజ్‌బేగం, సుమా ముక్తాశ్రీ పాల్గొన్నారు.

512 మందికి కంటి వైద్య పరీక్షలు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: 'క్లియర్ విజన్-బ్రైటర్ ఫ్యూచర్' అనే నినాదంతో జేఎన్‌టీయూలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం ముగిసింది. ఎన్ఎస్ఎస్ యూనిట్-2 అధికారి కళ్యాణిరాధ ఆధ్వర్యంలో విద్యార్థులు, బోధన, బోధనేతర ఉద్యోగుల కోసం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 512 మందికి కంటి వైద్య పరీక్షలు జరిగాయని, అవసరమైన వారిని శస్త్ర చికిత్సకు సిఫార్సు చేసినట్లు అధికారి కళ్యాణిరాధ తెలిపారు.

శాస్త్రీయ నృత్యంలో డాక్టరేట్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కూచిపూడి-భరతనాట్యం విభాగంలో ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యానికి విదేశీ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని కలెక్టర్ ఆనంద్ అన్నారు. నగరానికి చెందిన డాక్టర్ వన్నూరు హరిత ఇటీవల అమెరికాలోని బోస్టన్ గ్లోబల్ యూనివర్సిటీలో శాస్త్రీయ నృతం ప్రదర్శించారు. తనకు ఇచ్చిన డాక్టరేట్ ధ్రువపత్రం, జ్ఞాపికతో ఆమె శుక్రవారం కలెక్టర్‌ను కలిసి చూపించారు. ప్రస్తుతం ఆమె బెంగళూరులో ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శాస్త్రీయ నృత్యంపై మమకారంతో ఉద్యోగం చేస్తూ దేశవిదేశాల్లో ప్రదర్శనలు ఇవ్వడాన్ని కలెక్టర్ ప్రశంసించారు.

అవార్డుతో హరితను సత్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్

రంగమేదైనా రాణిస్తున్నారు

ఆత్మకూరు, రాప్తాడు, న్యూస్‌టుడే: రంగమేదైనా పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తూ కుటుంబాలకు అండగా ఉంటున్నారు. బృందాలుగా ఏర్పడి లాభాలు కళ్లచూస్తున్నారు. వెలుగు సంఘాల ద్వారా రుణాలు పొందడంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల సాయంతో వ్యవసాయం, వ్యాపారాలు చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వారి విజయాలను తెలుసుకుందాం రండి...

తలుపూరులో ప్రకృతి సేద్యం

ఆత్మకూరు మండలంలో 126 మహిళా రైతు సంఘాలున్నాయి. ఇందులో 27 సంఘాల్లో ఒంటరి మహిళా రైతులున్నారు. భర్తలు దూరమైనా వెరవకుండా బృందంగా ప్రకృతి సేద్యం చేస్తున్నారు. తలుపూరులో 25మంది అతివలు రెండు బృందాలుగా ఏర్పడి రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నారు. సజ్జ, ఆముదం, కంది, గోరుచిక్కుడు, అనుములు, ఆకుకూరలు తదితర 25 రకాల పంటలను సేంద్రియ ఎరువులతో పండిస్తున్నారు. పంటను అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద, మార్కెట్‌కు తరలించి విక్రయించి సంపాదిస్తున్నట్లు బృందంలోని సభ్యురాలు రతమ్మ తెలిపారు.

విత్తన శుద్ధి చేస్తున్న మహిళలు

క్లాంపులు తయారుచేస్తూ..

రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లికి చెందిన **స్వరూపరాణి** మహిళా సంఘంలో సభ్యురాలు. రూ.2లక్షల బ్యాంకు రుణం, శ్రీనిధి కింద రూ.లక్ష, సీఐఎఫ్ ద్వారా రూ.లక్ష అప్పుగా తీసుకున్నారు. తమ వద్దనున్న కొంత డబ్బు చేర్చి 'గ్లోరి ఫ్రాబ్రికేషన్' మిషనరీ వర్క్‌షాపు ఏర్పాటు చేసుకున్నారు. ఈ యంత్రంతో ద్విచక్ర వాహనాలకు వాడే క్లాంప్‌లు తయారుచేస్తున్నారు. వీటిని అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, కడప, నంద్యాల జిల్లాల్లోని ద్విచక్ర వాహనాల షోరూమ్‌లకు సరఫరా చేస్తున్నారు. అంతేగాకుండా వివిధ పట్టణాల్లోని మెకానిక్ షాపులకు విక్రయిస్తున్నారు. తాను సంపాదించడంతో పాటు వర్క్‌షాపులో మరో ముగ్గురు మహిళలకు ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

(c) eenadu

గుట్టపై కన్నేసి.. గుట్టుగా తవ్వేసి!

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'మన ఊరు.. మన భూమి.. కొండా, గుట్ట, వాగు, వంక ఊరుమ్మడి ఆస్తి' అన్న ఇంగితం కొందరిలో లోపిస్తోంది. అధికారుల అండతో స్వార్థపరులు యథేచ్ఛగా ప్రకృతి వనరుల విధ్వంసం కొనసాగిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. వీరి చర్యలతో గతంలో ఇక్కడ గుట్ట, కొండ, వాగు, వంకలు ఉండేదని చెప్పుకునే పరిస్థితి. బళ్లారి-నాయుడుపేట నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు ఏడాది కిందట పూర్తయ్యాయి. దీంతో పీలేరు పరిసర ప్రాంతాల్లో భూములను రోడ్డుకు సమాంతరంగా పూడ్చడానికి మట్టి నిల్వలు అవసరం ఏర్పడింది. ఇదే అదనుగా గుట్టలపై కన్నేసి... గుట్టుగా తవ్వేసి మట్టిని తరలిస్తున్నారు.. ఆపై చదును చేసి ఆక్రమిస్తున్నారు.



ఏపీఐఐసీ లేఅవుట్-4లో తవ్వేసిన గుట్ట

ఎక్కడెక్కడంటే..

పీలేరు మండలం ముడుపుల వేముల, బోడుమల్లువారిపల్లె, గూడరేవుపల్లె, ఎర్రగుంటపల్లె పంచాయతీల పరిధిలో కుంటలను తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమ తరలింపును అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ● స్థిరాస్తి వ్యాపారులు వారి ప్లాట్ల ఎత్తు పెంచుకునేందుకు మట్టి నిల్వల కోసం సమీపంలోని గుట్టలు, కొండలపై వాలి పోతున్నారు. యంత్రాలతో మట్టి తవ్వి తరలిస్తున్నారు.

వెంటాడుతున్న గ్రాసం కొరత

పాడి పశువులను మేత కోసం గ్రామాల సమీపంలోని వాగులు, వంకలు, కొండ గుట్టలకు తీసుకెళ్లేవారు. కొందరి స్వార్థ ప్రయోజనాలకు ఆ పరిస్థితి ఇప్పుడు లేకుండా పోతోంది. దీంతో రైతులు నేపియర్ గడ్డిపైనే ఆధారపడుతున్నారు. మట్టి తరలింపుతో కుంటలు, వాగులు కొన్ని రోజుల్లో మాయం కానున్నాయి. మట్టి నిల్వలను లీజుకిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశం ఉన్నా అధికారులు పట్టించు కోవడం లేదు.

కట్టడి చేస్తూనే ఉన్నాం

మట్టి తరలింపును నియంత్రిస్తాం. అక్రమ మట్టి నిల్వలను తరలించడం చట్ట రీత్యా నేరం. మట్టిని తవ్వి తరలిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి చర్యలు చేపడుతాం.
- శివకుమార్, తహసీల్దార్

మాదక ద్రవ్యాల నివారణకు కఠిన చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ ధీరజ్‌తో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్‌హెచ్‌వోలు ఈగల్ క్లబ్ సభ్యులతో సమన్వయం చేసుకుని మాదకద్రవ్యాలను నివారించాలన్నారు. నికోటిన్ ఉండే కూల్‌లిప్‌ను వినియోగించకుండా చూడాలన్నారు. జిల్లాలో డ్రోన్ నిఘా పెంచాలన్నారు. గ్రామ స్థాయిలో 3కే రన్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసేలా చైతన్యం తీసుకురావాలన్నారు. మదనపల్లెలో వ్యసన విముక్తి కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో గోడప్రతులు ఆవిష్కరించారు. పోలీసు, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్, అధికారులు

కోపమెక్కువ.. తీపిపై మక్కువ

▶ ప్రమాద స్థాయిలో బీపీ, మధుమేహం ▶ ఏటికేడు పెరుగుతున్న బాధితుల సంఖ్య

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : జిల్లాలో రక్తపోటు, చక్కెర వ్యాధి విస్తరిస్తోంది. ఒకప్పుడు 50 సంవత్సరాలు పైబడినవారే రక్తపోటు, మధుమేహం బారిన పడేవారు. ఈ పరిస్థితులు ఇప్పుడు మారాయి. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల యువత నుంచి వృద్ధుల వరకు రక్తపోటు, మధుమేహం బారిన పడుతున్నారు. ఇటీవల వైద్యాధికారులు నిర్వహించిన సర్వేలో బాధితులు పెరుగుతున్నట్లు గుర్తించారు.

జిల్లాలో బాధితుల సంఖ్య	
రక్తపోటు	2,76,967
మధుమేహం	1,83,311
రెండూ	3,50,803

ఆరోగ్య సూత్రాలు పాటించాల్సిందే

జిల్లాలో మధుమేహం, రక్తపోటు బాధితులు జాగ్రత్తలు పాటించకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని వైద్యులు అంటున్నారు. కనీసం 150 నిమిషాల సాధారణ, 75 నిమిషాల కఠిన వ్యాయామాలు చేయాలి. పొగ తాగడం నిలిపివేయాలి. రాత్రి 7 నుంచి 9 గంటల సమయం నిద్రించాలి. వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం, యోగ వంటి వాటితో మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి. రోజంతా తగిన నీరు తీసుకోవాలి. చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలి. వయసుతో పనిలేకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలి. గింజ ధాన్యాలు, పెద్ద మొత్తంలో పండ్లు, కూరగాయలు, పప్పులు, విత్తనాలు, శాఖాహార ప్రోటీన్లు, మాంసాహారులైతే చికెన్, చేపలు, వెన్న తీసిన పాలతో కూడిన పోషకాహారం తీసుకోవాలని, రక్తంలో కొవ్వు శాతం అదుపులో ఉంచుకోవాలనివైద్యులు అంటున్నారు.

రక్తపోటు పరీక్ష చేయించుకుంటున్న యువకుడు

జాగ్రత్తలు తప్పనిసరి

మధుమేహం, రక్తపోటు బాధితులు ఎప్పటికప్పుడు వైద్యుల వద్ద పరీక్షలు చేయించుకోవాలి. శరీరంలో చక్కెరశాతం పెరగకుండా చూసుకోవాలి. వ్యాధి బారిన పడిన వారిలో ఎక్కువ మంది రక్తపోటుతో బాధపడుతున్నారు. ఇందుకు సరైన శారీరక శ్రమ లేకపోవడం వల్లే జరుగుతోంది. ఒకేచోట ఎక్కువ సమయం కూర్చోవడం, ఆహారంపై నియంత్రణ లేకపోవడం, ముఖ్యంగా ఆహారపు అలవాట్లలో మార్పులు రావడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. పౌష్టికాహారంతో పాటు సరైన వ్యాయామాలు చేస్తూ ఉంటే చక్కెర వ్యాధితో పాటు రక్తపోటు అదుపులో ఉంటుంది. **- డాక్టర్ శ్రీధర్, జిల్లా సర్వైలెన్స్, 104 నోడల్ అధికారి, మదనపల్లె**

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

రాలిన ఆకు.. రగులుకోనీకు

☛ నిప్పుతో పొంచి ఉన్న ముప్పు ☛ మోగుతున్న 'అగ్ని' ప్రమాద ఘంటికలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్న అడవుల్లో 'అగ్ని' ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. వేసవికి ముందే ఈసారి అడవుల్లో మంటలు చెలరేగి అపార నష్టాన్ని మిగుల్చుతున్నాయి. ఎండిన ఆకులు, బోద, ఎండు గడ్డి, కంప చెట్లు ఏ మాత్రం నిప్పు బారిన పడినా భారీ ముప్పు తప్పడం లేదు. పశువులు, గొర్రెల కాపరులు కొత్త గడ్డి మొలుస్తుందని నిప్పు పెడుతుండగా, రైతులు చెత్తను కాల్చేందుకు పెట్టిన నిప్పు దారి మళ్లి అడవులకు విస్తరిస్తోంది.

కేంద్ర, రాష్ట్రాల సహకారం

● జిల్లాలో 1,62,692 హెక్టార్లలో విస్తరించిన అడవుల్లో ప్రతి ఎండా కాలంలో భారీగా వృక్ష, జంతు సంపద కాలి బూడిదగా మారుతోంది. అటవీశాఖ స్థానికుల సహకారంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం కష్టంగా ఉంది. అందుకే ఈసారి జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, నివారణ సంస్థ (ఎన్‌డీఆర్‌ఎఫ్), రాష్ట్ర ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, నివారణ సంస్థ (ఎస్‌డీఆర్‌ఎఫ్) సహకారాన్ని తీసుకోవాలని అటవీశాఖ నిర్ణయించింది.

● అగ్ని ప్రమాదాల నివారణ కోసం కొత్త సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోవడంపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్టు (భోపాల్) దేశంలోని అటవీ శాఖ అధికారులకు కేరళలో కార్యశాల నిర్వహించింది. గత ఏడాది మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యశాలలో కొన్ని నిర్ణయాలను అమలు చేయాలని తీర్మానించింది.

● ఇదే అంశంపై తిరుపతిలోనూ ఇటీవల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్ అటవీ ప్రాంతంలో ఈ నెల 19న మంటలను ఆర్పడంపై అటవీశాఖతో కలసి ఇరుసంస్థలు మాక్‌డ్రిల్‌ను నిర్వహించాయి.

బి.కొత్తకోట మండలం సూరపువారిపల్లె వద్ద కాలుతున్న అడవి

డ్రోన్ సాంకేతికతతో రెస్క్యూ

■ చెట్ల ఆకులతో అడవుల్లో మంటలను ఆర్పుతూ వస్తుండగా మరోవైపు మంటలు వేగంగా విస్తరించడం వల్ల అదుపు చేయలేకపోతున్నారు. ఇకపై డ్రోన్‌ను వినియోగించి అగ్నిప్రమాద తీవ్రతను అంచనా వేసి సిబ్బంది రంగంలోకి దిగుతారు. కొన్ని రకాల గ్యాస్‌లను వినియోగించి మంటలను ఆర్పుతారు. ■ రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నవారికి ప్రమాదం జరగకుండా ప్రత్యేక దుస్తులు, పరికరాలు ఇస్తారు. పెద్ద తరహాలో ప్రమాదాలు జరిగినప్పుడు నిపుణులను కార్యరంగం లోకి దించి నష్టాన్ని తగ్గిస్తారు.

అగ్గి పడితే కొండలు బుగ్గే

❖ బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్ అటవీ ప్రాంతంలోని సూరపువారిపల్లె వద్ద ఇటీవల మంటలు చెలరేగి వృక్ష సంపద కాలిపోయింది. నిమ్మనపల్లె మండలం ఓబులేసుని కొండలోనూ అటవీ సంపద బూడిదగా మారడం రానున్న రోజుల్లో ప్రమాదాలు పెరుగుతాయనడానికి సంకేతంగా కన్పిస్తోంది.

❖ తంబళ్లపల్లె మండలం మల్లయ్య కొండ, సాధుకొండ, ములకలచెరువు మండలంలోని కనుకొండ, చౌడేపల్లె మండలం చుక్కావారిపల్లె, సోమల మండలం పేటూరు, మధునమల్లె, వాలుకొండ, దుర్గమ్మకొండ, పులిచెర్ల మండలం కల్లూరు, గోగిలమ్మ, మొగిలమ్మ వంక, సదుం మండలం జోగివారిపల్లె, శీతపగట్టు అటవీ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లోనూ అగ్ని ప్రమాదాలు ఏడాదికేడాది పెరుగుతుండటం అటవీ సమీప గ్రామాల ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.

స్కాన్ చేస్తే చాలు.. కళ్లముందే సేవలు!

కలికిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల వెంట ప్రయాణించే వారికి ప్రాజెక్టుల వివరాలు తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. హైవేల పక్కన పట్టణాలను ఆనుకొని ప్రత్యేక బోర్డులపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేస్తే రహదారి నిర్మాణం, ఖర్చు, గుత్తేదారు, సమీపంలో ఉండే పట్టణం, నిర్వహణ అధికారి పేరు, ఫోన్ నంబర్లు తెలుస్తాయి. వీటితో పాటు సమీపంలో ఉన్న టోల్‌ప్లాజాలు, వాటి మేనేజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు సమీపంలో ఉండే సదుపాయాలు, వైద్యసేవలు, ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, పోలీసుస్టేషన్, అధికారి ఫోన్ నంబరు, వాహనాలు నిలిపే స్థలం, వాహనాలు మరమ్మతులు చేసే ప్రాంతం, గాలి తనిఖీ కేంద్రాలు, అత్యవసర విభాగం అధికారులు ఫోన్ నంబర్, ప్రాజెక్టు మేనేజర్ పేరు, ఫోన్ నంబర్, ఆసుపత్రి వివరాలు, దేవాలయాలు ఇలా సమగ్ర వివరాలు తెలుసుకోవడానికి స్కాన్ చేస్తే సరిపోతుంది. సాంకేతిక మార్పు ద్వారా ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందిస్తోంది. ప్రాజెక్టు సమాచారం పేరుతో తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. స్కాన్ చేసిన తరువాత సమాచారాన్ని తెలుసుకోవడానికి 23 భాషల్లో అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వం చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో పారదర్శకత పెంచడంతో పాటు ప్రజలను వీటిలో భాగస్వామ్యం చేయడానికి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఎటువంటి తేడాలు ఉన్నా నేరుగా ఫోన్ చేసి అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించారు.

మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారిపై గండబోయనపల్లె వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ బోర్డు

తంబళ్లపల్లె తెదేపా ఇన్‌ఛార్జిగా శంకర్ యాదవ్

అధికారిక ప్రకటన చేయనున్న అధిష్ఠానం

ఈనాడు, అన్నమయ్య, న్యూస్‌టుడే, ములకలచెరువు: తంబళ్లపల్లె నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ నియామకం జరగనుంది. ఈ మేరకు అధికారికంగా ఆదివారం ప్రకటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలకు అధిష్ఠానం నుంచి శుక్రవారం ఫోన్ల ద్వారా కబురు అందింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయానికి ఆదివారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిల సమక్షంలో శంకర్ యాదవ్ ఇన్‌ఛార్జి నియామకం ప్రకటన జరుగనుంది. నియోజకవర్గం నుంచి 2009లో తెదేపా ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కొంతకాలానికి వైకాపాలో చేరారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో జి.శంకర్ యాదవ్‌ను తెదేపా రంగంలోకి దింపగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019లో ఎన్నికల్లో శంకర్‌యాదవ్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పార్టీలో చురుగ్గా లేరనే కారణంతో పాటు ఇతరత్రా పరిణామాల నేపథ్యంలో గత సాధారణ ఎన్నికల్లో తెదేపా జయచంద్రారెడ్డిని రంగంలోకి దింపగా స్వయంకృతాపరాధంతో పాటు పార్టీ నేతల వెన్నుపోట్లు కారణంగా వైకాపా చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డి నిందితుడు కావడం, పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురికావడంతో ప్రత్యామ్నాయ నేత కోసం పార్టీ అన్వేషణ చేసింది. గత తప్పిదాలను క్షమించి తనకు అవకాశం ఇవ్వాలని శంకర్‌యాదవ్ పార్టీ అధిష్ఠానానికి పలుమార్లు విన్నవించుకున్నారు. సామాజిక సమీకరణలు, నియోజకవర్గంలో పరిచయాలు ఉండటం తదితర కారణాలను దృష్టిలో పెట్టుకుని ఓ అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు ఆయన నియామకంపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

శంకర్ యాదవ్

కరవు మండలాలకు ఉపశమనం

ఈనాడు, అన్నమయ్య: ఉమ్మడి జిల్లాలో కరవు ప్రభావం తీవ్రంగా ఉన్న 9 మండలాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఉపశమనం ప్రకటించింది. ఉపాధి హామీ పథకం (నరేగా) కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి 50 రోజుల అదనపు పనిదినాలను కేంద్రం మంజూరు చేసింది. ఈ మేరకు గాలివీడు, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వాల్మీకిపురం, కురబలకోట, మదనపల్లె, నిమ్మనపల్లి, రామసముద్రం, వీరబల్లి మండలాలు లబ్ధి పొందనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులతో పంటలు బాగా దెబ్బతిన్నాయి. వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ పేద కుటుంబాలకు అదనపు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీనిపై సమీక్షించిన కేంద్రం కరవు ప్రభావిత మండలాలకు అదనపు పని దినాలు మంజూరు చేయడం ద్వారా ఉపశమనం కల్పించేందుకు నిర్ణయించింది. నరేగా కొత్త చట్టం కింద ఏడాదికి 125 రోజుల పనిదినాలు కల్పించనున్నారు. ఇప్పుడు అదనంగా 50 రోజులు మంజూరు కావడంతో లబ్ధిదారులకు మొత్తం 175 రోజుల వరకు ఉపాధి లభించే అవకాశం ఉంది. ఇది ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు, భూమిలేని కూలీలు, మహిళలకు పెద్ద ఊరటనిచ్చే చర్యగా భావిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

రంజాన్ వేళలు	ఇఫ్తార్ శనివారం (సా)	సహర్ ఆదివారం (ఉ)
మదనపల్లె	6.29	5.12
రాయచోటి	6.28	5.10

ఐఐటీలో.. డెకాయిట్

☛ ఘనంగా టెక్నో.. కల్చరల్ ఫెస్ట్

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏడాదికో పర్యాయం నిర్వహించే సాంకేతిక పండుగ (టెక్నో ఫెస్ట్) తిరుపతి ఐఐటీలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రధానంగా నూతన ఒరవడి సృష్టించిన ప్రయోగాలు, సాంకేతిక క్రీడ, సరిగామ్, మర్డర్ మిస్టరీస్, కథలు, రచనలు తదితర వంటి విభాగాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు కార్యక్రమాలను ప్రొఫెసర్ శశిధర్ గుమ్మా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రాత్రి ఈవెంట్‌లో 'డెకాయిట్' చిత్ర హీరో హీరోయిన్‌లు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ తమదైన జోష్‌తో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ చలన చిత్రంలోని పాటను ఆవిష్కరించడంతో ఒక్కసారిగా విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో ప్రాంగణం మార్మోగింది.

జోష్ నింపుతున్న అడివి శేష్, మృణాల్ ఠాకూర్

టెక్నోఫెస్ట్‌లో సందడి చేస్తున్న యువతరం

ఓంకారం.. భవితకు శ్రీకారం

ప్రతి విద్యార్థి జీవితానికి కీలక మలుపైన పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటి ఉన్నత భవితకు శ్రీకారం చుట్టడానికి విద్యార్థులు సన్నద్ధం అయ్యారు. పరీక్షలు దగ్గర పడుతుండడంతో అన్ని గురుకులాల్లో వీడ్కోలు సమావేశాల హడావిడి ప్రారంభమైంది. శుక్రవారం పీలేరు ఏపీఆర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లోకేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థినులు వివిధ రకాల పూలతో ఓం ఆకారం వద్ద కొవ్వొత్తులు వెలిగించి గురువుల ఆశీర్వాదం పొందారు. **- న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

అక్షరమే.. అతివలకు ఆయుధం

■ 72,240 మందికి ప్రత్యేక తరగతులు ■ అక్షరాంధ్ర ఉల్లాస్‌తో ప్రయోజనం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యంపై దృష్టి పెట్టింది. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, రుణ వసతి కల్పించడం వంటి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేస్తోంది. దీనికి తోడు ఇల్లాలి విద్య.. ఇంటికి వెలుగని గుర్తించి నిరక్షరాస్యత నిర్మూలనకు అక్షరాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. మహిళలు చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజంలోనూ మార్పులు సాధ్యమవుతాయని అక్షరాస్యత కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులను వాలంటీర్లు బోధిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కంభంవారిపల్లె**

జిల్లాలో ఇలా..

జిల్లాలో 72,240 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు అధికారులు ప్రణాళికను తయారు చేశారు. వీరిని తీర్చిదిద్దడానికి 5,203 మంది వాలంటీర్లను నియమించారు. పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీరు చొప్పున నియమించి, తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని డీపీవో, డీఆర్డీఏ, మెప్మా పీడీలు పర్యవేక్షిస్తున్నారు.

● జిల్లాలో వంద శాతం లక్ష్యంగా అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు అక్షరాస్యులు కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో మహిళా విద్యను ప్రోత్సహిస్తూ, మహిళా సమాఖ్య, ఉపాధి హామీ పథకాల్లో చదువురాని వారిని గుర్తించారు.

అక్షరాలు నేర్పుతున్న వాలంటీరు

● యానిమేటర్లు సాయంత్రం వేళ గుర్తించిన మహిళలకు పాఠాలు చెబుతున్నారు. ప్రాథమిక అక్షరాస్యత, డిజిటల్ విద్య, ఆర్థిక విద్య, జీవన నైపుణ్యాలపై తరగతులు నిర్వహిస్తున్నారు. అక్షరాలను గుర్తించడం, రాయడం, చదవడం నేర్పిస్తారు. బస్సులపై ఊర్ల పేర్లు గుర్తించడం, పత్రికలు చదివేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం

జిల్లాలో ఈ ఏడాది 72,240 మంది వయోజనులను అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేశాం. క్షేత్రస్థాయిలో వారికి శిక్షణ ఇచ్చి, వారు నేర్చుకున్న అంశాలపై పరీక్ష నిర్వహించి, ధ్రువపత్రాలు అందజేస్తాం. **- వెంకట సుబ్బారెడ్డి, డీడీ వయోజన విద్య**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099
91547 72006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

దిగుబడి భళా.. ధర చూస్తే డీలా!

★ తోటల వద్ద 30 కిలోల పెట్టె రూ.150

బోడిరెడ్డిగారిపల్లెలో కాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: రోజురోజుకీ టమాట ధరలు తగ్గుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి తీరా దిగుబడి వస్తున్న సమయంలో గిట్టుబాటు ధర లేకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో నవంబరు చివర వారం నుంచి డిసెంబరు మొదటి వారంలో నాటిన వారి తోటల్లో ఇప్పుడిప్పుడే ఆశించిన మేర దిగుబడులు వస్తున్నాయి. ఎకరా విస్తీర్ణంలో సాగుకు రూ.2 లక్షలకు ఖర్చు తగ్గడం లేదని వాపోతున్నారు. అదే కౌలు రైతులయితే ఈ ఖర్చు మరీ పెరుగుతోంది. ఎకరానికి 30 కిలోల పెట్టెల లెక్కన వెయ్యి పెట్టెల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇందులో సగం దిగుబడులకు ఒక ధర ఉంటే.. ఆపైన దిగుబడులు సైజు తగ్గడం తదితర కారణాలతో ధర తగ్గుతుంది. కనీసం 30 కిలోల పెట్టె రూ.300కు తగ్గకుండా తోటల దగ్గర పలికితేనే రైతులకు పెట్టుబడి దక్కుతుంది. లేకపోతే నష్టమే. శుక్రవారం చిన్నమండెం ప్రాంతంలో 30 కిలోల పెట్టె రూ.150 పలికింది. అయినా ఆశించిన మేర వ్యాపారుల లారీలు రాకపోవడంతో రైతులు ఎదురు చూడక తప్పలేదు.

తెలంగాణ నుంచి రాష్ట్రానికి..

ధరలు పతనమవడానికి పలు కారణాలని వ్యాపారులు చెబుతున్నారు. ఒకటి తెలంగాణలో వస్తున్న దిగుబడులను విజయవాడ తదితర ప్రాంత మార్కెట్లకు రైతులే తెస్తుండటంతో అక్కడ వ్యాపారులు ఇక్కడకు రావడం లేదంటున్నారు. తక్కువ ధరకే సరకు వస్తుండటం, రవాణా ఖర్చులు లేకపోవడంతో వ్యాపారులు ఇక్కడకు రాలేదని చెబుతున్నారు. దీనికి తోడు మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో దిగుబడులు వస్తుండటంతో ధర తగ్గుముఖం పట్టింది. శుక్రవారం తమిళనాడు నుంచి వాహనాల్లో సరకు తీసుకెళ్లేవారు మాత్రమే తోటల దగ్గర కొనుగోలు చేశారు. బోడిరెడ్డిగారిపల్లె దగ్గర ఓ రైతు 15 కిలోల పెట్టె కేవలం రూ.50కే విక్రయించాడు. కూలీల ఖర్చు తీసేస్తే రైతులకు మిగిలేది అందులో సగమే. ధర తక్కువైనా కొనుగోలుదారులు వస్తే కాయలు కోస్తామని అంటున్నారు. మార్కెట్‌కు వెళ్లాలంటే కోత కూలి, రవాణా ఖర్చులకు సరిపోతుందని అందుకే తోటల దగ్గర విక్రయాలకు మొగ్గు చూపుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

వెబ్ డెవలపర్ కోర్సులపై శిక్షణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: వెబ్ డెవలపర్ కోర్సులపై ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మదనపల్లె ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సమన్వయకర్త నవీన్ తెలిపారు. 3, 4 నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. వివరాల కోసం నవీన్ 95532 02509ను సంప్రదించాలని సూచించారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా చేరండి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద పిల్లలు ఉచితంగా చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ అనురాధ తెలిపారు. శుక్రవారం సంబంధిత వివరాలు తెలుపుతూ బ్యానర్ ఆవిష్కరించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసేందుకు అన్ని ఎంఈవో కార్యాలయాలు, సచివాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తామన్నారు. మార్చి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సందేహాలకు 1800 425 8599ను సంప్రదించాలన్నారు. సెక్టోరియల్ అధికారులు కరుణాకర్, సుమతి, అసదుల్లా, యశోద, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్యానర్ ఆవిష్కరిస్తున్న సమగ్ర శిక్షా ఏపీసీ అనురాధ, అధికారులు

రాయచోటి నూతన కమిషనర్‌గా రమణారెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా పోకల రమణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ జి.రవికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా సీడీఎంఏకు (పురపాలక పరిపాలన శాఖ డైరెక్టర్‌కు) రిపోర్టు చేసుకోవాలని ఆదేశించింది. రమణారెడ్డి ప్రస్తుతం రాజధాని అమరావతి సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సెక్షన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనను మున్సిపల్ కమిషనర్‌గా నియమించినట్లు ఉత్తర్వుల్లో ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

ఎమ్మెస్సీ, బీఎడ్ సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో జరిగిన ఎమ్మెస్సీ రెండో సెమిస్టర్, బి.ఎడ్ మూడో సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు వివరాలు పొందవచ్చని డీన్ ఆచార్య సురేంద్ర బాబు సూచించారు.

ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మే 4న ఎడ్‌సెట్- 2026 ప్రవేశ పరీక్ష జరుగుతుందని విద్యాశాఖ ఆచార్యులు శ్రీనివాసకుమార్ తెలిపారు. విద్యార్థులు మార్చి 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అపరాధ రుసుంతో ఏప్రిల్ 4 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

ఉచితంగా క్షయ నిర్ధారణ పరీక్షలు

గాలివీడు, న్యూస్‌టుడే: గళ్ల పరీక్షల ద్వారా క్షయ నిర్ధారణ చేయవచ్చని జిల్లా రక్తపూత నిపుణుడు పి.గంగన్న తెలిపారు. పక్కీరారెడ్డిగారిపల్లె సమీప సంచార జాతుల గుడారాల్లో శుక్రవారం క్షయపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. క్షయ నివారణకు మందులు ఉచితంగా అందజేస్తామని, బాధితులు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున ఆరు నెలల వరకు వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. గాలివీడు పీహెచ్‌సీలో గళ్ల పరీక్షలు చేయించి ఒకరికి వ్యాధి నిర్ధారించారు. మరో ఇద్దరిని అనుమానితులుగా గుర్తించి మందులు పంపిణీ చేశారు. రక్తపూత నిపుణులు బాలయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాకు 266 స్పౌజ్ పింఛన్ల మంజూరు

గాలివీడు, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పాటు కొత్తగా మంజూరు చేసిన 266 మంది వితంతువులకు (స్పౌజ్) పింఛన్లు శనివారం అందించనున్నారు. సామాజిక పింఛను తీసుకుంటూ మరణించిన వ్యక్తి భార్యకు కొత్తగా పింఛను మంజూరు చేశారు. గాలివీడు, రామాపురం, కలికిరి మండలాల్లో 24 మంది, మదనపల్లె- 20, వాల్మీకిపురం- 15, పుంగనూరు, సోమలలో 28 మందికి మంజూరయ్యాయి. బి.కొత్తకోట, సదుంలో 26, పీలేరు, రాయచోటిలో 24, చిన్నమండెం, మదనపల్లె మున్సిపాలిటీ, ములకలచెరువు, పెద్ద తిప్పసముద్రంలో 44, కంభంవారిపల్లె, రాయచోటి పట్టణం, లక్కిరెడ్డిపల్లెలో 30 మందికి అందించనున్నారు. గుర్రంకొండలో 9, రామసముద్రం, తంబళ్లపల్లెలో 14, పెద్దమండ్యం, పుంగనూరు మున్సిపాలిటీ, సంబేపల్లెలో 18, కురబలకోట, నిమ్మనపల్లెలో 8, కలకడ, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో ఆరుగురు కొత్తగా పింఛన్లు అందుకోనున్నారు. ఈ మేరకు నిధులు సైతం విడుదల చేశారు.

అంగన్‌వాడీ కార్యకర్తల దీక్ష

కళ్లకు గంతలతో అంగన్‌వాడీ కార్యకర్తలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, ప్రాజెక్టు అధ్యక్షురాలు మధురవాణి కోరారు. మదనపల్లె ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చట్ట ప్రకారం వేతనాలు పెంచాలని, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. అర్హులకు పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిటు, ఐద్వా, వ్యకాసం, అంగన్‌వాడీ సంఘం నాయకులు హరేంద్రశర్మ, విజయకుమారి, వెంకటరమణ, గంగాదేవి, చంద్రావతి, నీలావతి తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి ప్రణాళికకు జనగణనే ప్రధానం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: దేశాభివృద్ధి ప్రణాళికలకు జనగణన ప్రధానమని కలెక్టర్ నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అధికారులకు జనగణనపై శిక్షణ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు. ఈ వివరాలతో విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక వసతుల ప్రణాళికలు, రాష్ట్రాలకు కేటాయించే నిధులు ఇస్తారన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. సబ్‌కలెక్టర్ కల్యాణి, డీఆర్వో మధుసూదన్‌రావు, ఆర్డీవో శ్రీనివాస్, సర్వే, దస్త్రాల అధికారి భరత్‌కుమార్, డీపీవో రాధమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

కలికిరి, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలు-2026లో భాగంగా నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో ఎంజీపీఏపీబీసీడబ్ల్యూఆర్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు హనీష, సుప్రియ, చందన అగర్వాల్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానాచార్యులు సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గురువారం రాయచోటి డైట్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. 14 మండలాల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని సుప్రియ ప్రథమ బహుమతి సాధించి ప్రశంసలు అందుకుందన్నారు. ఆమెకు రూ.5 వేల నగదు బహుమతి, ధ్రువపత్రం, జ్ఞాపిక ఇచ్చారని చెప్పారు. ప్రధానాచార్యులు సోమశేఖర్ విద్యార్థినులను అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు సాధించాలని ఆకాంక్షించారు.

మెలకువలు తెలుసుకో.. మార్కులు తెచ్చుకో

పదో తరగతి విద్యార్థులకు గురువుల సూచన

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి చదువుతున్న 22,165 మంది విద్యార్థులు ఆయా పాఠ్యాంశాల్లో మెలకువలు తెలుసుకొంటే మంచి మార్కులు సాధించవచ్చని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళిక అమల్లో ఉంది. దీనికి తోడు కలెక్టరు నిశాంత్‌కుమార్ ప్రత్యేక చొరవతో పాఠశాలలకు నియమించిన గెజిటెడ్ అధికారులు విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తూ వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నారు. వచ్చే నెల 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థులు ఎలాంటి భయానికి, ఒత్తిళ్లకు లోనుకాకుండా ఉండాలని సూచిస్తున్నారు. కష్టం అనుకొనే పాఠ్యాంశాల్లోనూ ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చని ఆయా పాఠ్యాంశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు.

మోడల్ ప్రశ్నపత్రాల సాధన ఉత్తమం..

గణితంలో మంచి మార్కులు సాధించేందుకు వంద రోజుల ప్రణాళికలో ఇచ్చిన మోడల్ ప్రశ్న పత్రాలను ఎక్కువగా సాధన చేయాలి. ముఖ్యంగా 1, 2, 3, 4, 7, 13, 14 అధ్యాయాలను బాగా సాధన చేయడంతో 60 మార్కుల వరకు సాధించుకోవచ్చు. మొదటి అధ్యాయంలో కరణీయ సంఖ్య, రెండో దానిలో గ్రాఫ్, సూత్రం రాసి పదాలను వివరించడం, చిత్రపటాలు గీయడం, నియమాలు వంటి ప్రశ్నలను సాధన చేయడంతో మంచి మార్కులు వస్తాయి.

- సదాఖత్, గణిత ఉపాధ్యాయుడు, చాకిబండ ఉన్నత పాఠశాల

బొమ్మలే జీవశాస్త్రానికి పట్టు..

బొమ్మలను ఎక్కువగా సాధన చేయడంతో సీ, డీ గ్రేడులో ఉన్న విద్యార్థులు మంచి మార్కులు పొందవచ్చు. మొదటి, రెండో పాఠంలో ప్రయోగాలు నేర్చుకోవడం ద్వారా 8 మార్కుల ప్రశ్నలు సులభంగా రాయవచ్చు. అనువంశికత పాఠంలోని మూడు వ్యాసరూప ప్రశ్నల్లో ఒక ప్రశ్న తప్పకుండా వస్తుంది. ప్రత్యుత్పత్తి పాఠం నుంచి బొమ్మలు ఎక్కువగా అడుగుతున్నారు. పర్యావరణ విద్య పాఠాన్ని అధ్యయనం చేయడం ద్వారా 10 మార్కులు సాధించవచ్చు. పరీక్ష రాసే విద్యార్థులు మంచి చేతి రాతతో పాటు బొమ్మలు చక్కగా గీసి భాగాలు సక్రమంగా గుర్తిస్తే మంచి మార్కులు పొందే అవకాశం ఉంది.

-టీవీ రమణయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, మల్లూరు హైస్కూల్

ప్రణాళికతో చదివితే విజయం..

భౌతిక, రసాయన శాస్త్రాలు కష్టం అనుకుంటారు. కానీ ప్రణాళిక ప్రకారం చదివితే మంచి మార్కులు సాధించవచ్చు. అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి. ముఖ్యంగా 10 నుంచి 12వ పాఠం వరకు ఎక్కువగా సాధన చేయాలి. వంద రోజుల ప్రణాళికలో ఉన్న మాదిరి ప్రశ్నపత్రాల్లో అధికంగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. బొమ్మలు, ఒకటి, రెండు మార్కుల ప్రశ్నల జవాబులతో మార్కులు సులభంగా పొందవచ్చు. పరీక్షలో కూడా ఒత్తిడికి లోనుకాకుండా మంచి రాతతో రాయాలి.

-పి.రెడ్డెమున్ని సుధాకర్, ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు, మల్లూరు హైస్కూల్

ఆంగ్లం అంటే భయం వీడాలి..

ఆంగ్ల పరీక్ష అంటే ముందుగా విద్యార్థులు భయం వీడాలి. పాఠ్యాంశాలను సక్రమంగా చదవడం ద్వారా 30 మార్కులు రాబట్టుకోవచ్చు. గ్రామర్ ప్రశ్నల్లోనే జవాబు దాగి ఉంటుంది. జాగ్రత్తగా చదివి రాయడంతో 20 మార్కులు పొందే అవకాశం ఉంది. గతంలో జరిగిన పరీక్షలకు సంబంధించి, ప్రభుత్వం ఇచ్చిన మాదిరి ప్రశ్నపత్రాలను చదివితే ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించవచ్చు. పరీక్షల వరకు కష్టపడి విద్యార్థులు చదువుకోవాలి.

- షర్ఫుద్దీన్, ఆంగ్ల ఉపాధ్యాయుడు, చిన్నమండెం ఆదర్శ పాఠశాల

జాతీయ లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా ఐదో అదనపు కోర్టు న్యాయమూర్తి ఎస్.కృష్ణన్‌కుట్టి

రాయచోటి, న్యూస్‌టుడే: మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐదో అదనపు కోర్టు న్యాయమూర్తి ఎస్.కృష్ణన్ కుట్టి కోరారు. కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షిదారులు రాజీ చేసుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని, పోలీసు అధికారులు, న్యాయవాదులు కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న కక్షిదారులకు లోక్‌అదాలత్ చక్కటి అవకాశమన్నారు. పోలీసు, ఎక్సైజ్, రవాణా, రెవెన్యూ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు కక్షిదారులతో చర్చించి రాజీ మార్గాన్ని ఎంచుకునేలా చూడాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఇ.ప్రసూన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి.సుయోధన, లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సి.వి.రమణమూర్తి, డీఎస్పీ కృష్ణమోహన్, సీఐలు చలపతి, కుళ్లాయప్ప, మస్తాన్, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై వినతి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జిల్లా అధ్యక్షుడు రామచంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపల్లెలో డీఈవోకు వినతిపత్రం ఇచ్చారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యక్షుడు గణేష్‌భూపతి, జిల్లా కార్యదర్శి రామమూర్తి, నాయకులు సాంబశివ, రెడ్డిబాషా ఉన్నారు.

డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె మండలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు గ్రామీణ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. మండలంలోని వలసపల్లె పంచాయతీలోని హంద్రీనీవా కెనాల్ కాలువకు 150 మీటర్ల దూరంలోని చెట్ల పొదల్లో పురుషుని మృతదేహం పాతిపెట్టి ఉన్నట్లు స్థానికులు వీఆర్వో నాగేశ్వర్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన పోలీసులకు తెలియజేయడంతో శుక్రవారం సీఐ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఒక చెయ్యి బయటకు ఉండటంతో కుక్కలు పీక్కుతిన్నట్లు చెప్పారు. ఎవరైనా చంపేసి పాతి పెట్టి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఉపాధ్యాయుడిపై హత్యాయత్నం

రాయచోటి, న్యూస్‌టుడే: స్థానిక ఎన్జీవో కాలనీలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్‌రెడ్డిపై ఆయన భార్య రమాదేవి, కుమార్తె హత్యాయత్నానికి పాల్పడ్డారని పోలీసులు శుక్రవారం తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా వీరి నడుమ ఘర్షణ జరిగిందన్నారు. దీనిలో కిరణ్‌కుమార్‌రెడ్డిని వారు చాకుతో గాయపరిచారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాల చోరీ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని కృష్ణాపురం, అలీమాబాద్‌వీధిలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఇంటి ముందు ఉంచిన వాహనాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతానికి గురై కార్మికుడికి తీవ్రగాయాలు

డి.అబ్బవరం(రాయచోటి), గ్రామీణ, న్యూస్‌టుడే: దిగువ అబ్బవరంలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు చేస్తున్న ఓ కార్మికుడు షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. గుర్రంకొండకు చెందిన వినోద్ గుత్తేదారు దగ్గర విద్యుత్తు పనులు చేసేందుకు వచ్చారు. ఎల్‌సీ తీసుకొని స్తంభంపై తీగలు లాగుతున్న సమయంలో సబ్‌స్టేషన్ నుంచి ఎల్‌సీ రిటన్ చేయడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడని స్థానికులు తెలిపారు. తీగలకు మంటలు అంటుకుని వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. సబ్‌స్టేషన్ నుంచి ఎల్‌సీ విషయం మరిచిపోయి ఆపరేటర్ నిర్లక్ష్యంగా వ్యవహరించాడని స్థానికులు ఆరోపించారు. వెంటనే క్షతగాత్రుడిని ప్రథమ చికిత్స అనంతరం వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారని ఎస్పీడీసీఎల్ సిబ్బంది తెలిపారు.

గొలుసుంటే బియ్యం రావంటూ..

45 గ్రాముల బంగారు చైన్ అపహరణ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: వేలిముద్రలు వేసి రేషన్‌కార్డు అప్‌డేట్ చేసుకోవాలని నమ్మించి ఓ వృద్ధురాలి మెడలో ఉన్న 45 గ్రాముల బంగారు గొలుసు అపహరించిన ఘటన బి.కొత్తకోటలో జరిగింది. సీఐ గోపాల్‌రెడ్డి వివరాల మేరకు.. స్థానిక ఇందిరమ్మ కాలనీలో వృద్ధురాలు ఆదిలక్ష్మి ఇంటి వద్ద ఒంటరిగా ఉన్నారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు అధికారులమని చెప్పారు. రేషన్ బియ్యం రావాలంటే కొత్త ఫొటో, వేలి ముద్రలు అప్‌డేట్ చేయాలని చెప్పడంతో ఆమె నమ్మి ఫొటో తీసుకోవడానికి అంగీకరించారు. కానీ మెడలో బంగారు గొలుసు ఉంటే రేషన్ ఆపేస్తారని చెప్పడంతో ఆదిలక్ష్మి గొలుసు పక్కన పెట్టారు. ఒకరు ఫొటో తీస్తుండగా, మరొకరు కాజేసి పారిపోయారు. మోసపోయినట్లు గుర్తించి వృద్ధురాలు కేకలు వేయడంతో స్థానికులు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని సీఐ చెప్పారు.

ఉద్యమంలా సభ్యత్వ నమోదు చేపట్టాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని పార్టీ నేత, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్ అధ్యక్షతన 'ఉద్యమి' పేరుతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. శ్రీనివాసులు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. సభ్యత్వం తీసుకుంటే ప్రమాదాల్లో ఆకస్మిక మృతి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తుందని వివరించారు. తమ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.2 కోట్ల సొంత నిధులతో కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. త్వరలో పార్టీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టి విధివిధానాలు జారీ చేస్తామన్నారు. కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ నాయకులు కలప రవి, మోహన్‌కృష్ణ, సుధాకర్, రవి, రెడ్డెప్ప, గురుమోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీనివాసరావు

కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోండి

ధర్నా చేస్తున్న విద్యుత్తు కాంట్రాక్ట్ ఉద్యోగులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నారాయణయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా చేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో డిస్కంలో పనిచేస్తున్న కార్మికులను సంస్థలో విలీనం చేయాలన్నారు. ఉద్యోగాలను శాశ్వతం చేయాలని, విశ్రాంత బెనిఫిట్స్ రూ.10 లక్షలు, ఇన్సూరెన్స్ రూ.కోటి, కుటుంబ భద్రత, కనీస వేతనం రూ.27,953 ఇవ్వాలని నినాదాలు చేశారు. ఏవో నాగభూషణంకు వినతిపత్రం అందజేశారు. నిరసనలో సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, నగేశ్‌గౌడ, ఖదీర్‌అహ్మద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

12వ పీఆర్‌సీ ప్రకటించాలి

రాయచోటి, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 12వ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ కోరారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ నరసింహకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మార్చి 10న చలో దిల్లీ నిరసన కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హరిబాబు, మహమ్మద్ అలీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని డిమాండ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికుల బకాయిలు చెల్లించాలని ఏపీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామయ్య, సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. కొన్ని పంచాయతీల్లో 8 నుంచి 13 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం మంజూరు చేసినా జీతాలు చెల్లించడం లేదన్నారు. పంచాయతీ నిధులను కొందరు సర్పంచులు కాజేశారన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిటు కోశాధికారి హరేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు

EENADU Classifieds

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీసాయి చిల్డ్రన్ హాస్పిటల్: MD., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology ... 24X7 ... ✆ 63035 53359.

JOBS
WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives. CTR. ✆ 90715 55186/ 9902365703.
Wanted Female Telecallers PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆ 99940 91579, 99409 19959
MYPATTA COMPANY ...
TEAM LEADERS ... Con: 90000 88636.
MCA ✆ 9440351657.
Contact: 95025 61265.
✆ 6305919944.
SECURITY GUARDS
✆ 92463 63624.
jobsimfl@gmail.com
✆ 72880 04466
35319, 78428 27593.
✆ 95733

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
Smart Homes ... 2 BHK, 3 BHK Flats ... RERA Project. 9505502246.
PLOT FOR SALE
GENERAL
✆ 90590 54095
తిరుపతి IIT ... 25x40 ... West ... ✆ 80997 85333.
LEASE/ RENT
GENERAL
Semi-permanent shed with partly open & partly sheet roofing. Size (161'x71') 330 Ankanas. Water & Power Supply Available at Karakambadi Cont: 8074585465.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
80085 13290
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును
గమనిక

రాయచోటి
• రాయచోటి • పీలేరు

వైభవంగా అక్కదేవతలకు పెద్దపూజ

వాల్మీకిపురం: పొంతల కొండపై అక్కదేవతల ఆలయంలో శుక్రవారం అక్కదేవతల పెద్దపూజ వైభవంగా నిర్వహించారు. పుష్పపల్లకిలో అమ్మవారు వాల్మీకి క్షేత్ర మాడవీధుల్లో విహరించారు. పూజారి రామకృష్ణ ఆధ్వర్యంలో యువకులు ఆట్టహాసంగా మట్టిప్రతిమలతో అమ్మవారి ముందు నడిచారు. పొంతల కొండకు అమ్మవారు చేరుకోవడంతో పెద్ద పూజ నిర్వహించారు. అన్నదానం భారీగా చేపట్టారు.

ప్రభుత్వ స్థలంలో నిలిచిన నిర్మాణాలు

ఆవులశెట్టిగారిపల్లి సమీప ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డుకున్నారు. ఈ నెల 24న 'తవ్వేయ్.. అడిగేదెవరు.!' శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించారు. అనుమతి లేకుండా ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

వ్యర్థాల తొలగింపు

గాలివీడు రోడ్డు మార్గంలో కుండీల వద్ద చెత్త, వ్యర్థాల నిల్వలు పేరుకుపోయిన సమస్యపై పురపాలక సంఘ అధికారులు స్పందించారు. చెత్తాచెదారాలు తొలగించి శుభ్రం చేశారు. **-న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

తొలగిన చెత్తాచెదారం

స్థానిక సాయిరాం వీధిలో ఇళ్ల మధ్య చెత్తాచెదారం సమస్యపై పంచాయతీ అధికారులు స్పందించారు. వెంటనే సిబ్బందిచే తొలగింపజేశారు. **-న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

రోడ్డు పనుల పునరుద్ధరణ

స్థానిక పెద్దూరు రోడ్డులో స్తంభించిన రాకపోకల సమస్యపై అధికారులు స్పందించారు. నిలిచిన పనులు మొదలుపెట్టారు. స్థానికులు సహకరించాలని సర్పంచి లక్ష్మీదేవి కోరారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

రూ.మూడు కోట్లతో రోడ్డు నిర్మాణం

పనులు పరిశీలిస్తున్న డీఈఈ సురేష్‌నాయక్

పీలేరు, న్యూస్‌టుడే: రూ.మూడు కోట్లతో తరిగొండ-సరిమడుగు రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆర్‌అండ్‌బీ డీఈఈ సురేష్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ మార్గం 14 కిలోమీటర్లు ఉందన్నారు. మధ్యలో పల్లెల వద్ద సిమెంట్ రోడ్డు వేస్తున్నామన్నారు. మిగిలినచోట్ల తారురోడ్డు వేస్తున్నట్లు చెప్పారు. పనులు మరో మూడు నెలల్లో పూర్తవుతాయని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్వగ్రామమైన కలికిరి నగిరిపల్లె నుంచి జాతీయ రహదారిని ఉన్న కడప మార్గం 14 కిలోమీటర్ల మేర రూ.4 కోట్లతో తారురోడ్డు పనులు పూర్తిచేశామన్నారు. పీలేరు- తలుపుల మార్గంలో గూడరేవుపల్లె వద్ద వంకపై రూ.4.5 కోట్లతో వంతెన నిర్మాణానికి, పీలేరు మండలం అగ్రహారం చెరువు వద్ద రోడ్డు దెబ్బతినడంతో, సదరు రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని డీఈఈ పేర్కొన్నారు.

పెద్ద శేషుడిపై చిద్విలాసుడు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మంగళవాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల గోవిందనామాలు, కోలాటాలు, చెక్కభజనలు, గోవిందనామ స్మరణ నడుమ ఉభయ దేవేరులతో కొలువైన చిద్విలాసుడు తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహుడు అంగరంగ వైభవంగా శుక్రవారం తరిగొండ తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం స్వామిని తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. రాత్రి పెద్ద శేష వాహనంపై స్వామి దేవేరులతో కలిసి పురవీధుల్లో విహరిస్తూ కనువిందు చేశారు. తితిదే అధికారులు, సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

చిన్నమండెం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని చాకిబండ స్టేట్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, విక్స్ సంస్థ ఉమ్మడి కడప జిల్లా క్లస్టర్ సమన్వయకర్త హరికృష్ణ పేర్కొన్నారు. చాకిబండ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని విక్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సంస్థ కౌన్సిలర్లు కవిత, అంజనేయులు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో సీసీరోడ్డు పనులు

గాలివీడు, న్యూస్‌టుడే: స్థానిక కదిరి రోడ్డు నుంచి గాలివీటమ్మ ఆలయం మీదుగా పీహెచ్‌సీ దారి వరకు రూ.45 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను తెదేపా నేత లక్ష్మీప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఇప్పటివరకు మండలంలో రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు హేమకుమార్‌రెడ్డి, మాజీ సర్పంచి మహమ్మద్ రియాజ్, భద్రప్ప నాయుడు, వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యుడు మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఈ సిగ్నళ్లు.. పనిచేయవంతే..!

✦ దెబ్బతిన్న పరికరాలు ✦ కూడళ్లలో వెలగని లైట్లు ✦ పట్టణవాసికి తప్పని ఇబ్బందులు

శివాలయం కూడలిలో పనిచేయని సిగ్నల్ లైట్లు

అస్తవ్యస్తంగా మారిన కంట్రోల్ బోర్డు

న్యూస్‌టుడే, రాయచోటి

రాయచోటి పట్టణంలో ప్రధాన రహదారులపై ఉన్న కూడళ్ల అభివృద్ధిని అధికారులు గాలికొదిలేశారు. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని అక్కడ ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వాహనాలు ఇష్టారీతిన రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా సిబ్బంది లేక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇక సిగ్నళ్లు వెలగకపోవడంతో ప్రజల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. వీటి నిర్వహణను అటు పోలీసులు, పురపాలక అధికారులు పట్టించుకోకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి.

అంతా ఇష్టానుసారంగా..

పట్టణానికి జాతీయ రహదారులు అనుసంధానంగా ఉండటంతో కూడళ్ల సంఖ్య ఎక్కువ. ప్రతి కూడలిలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండటంతో రాణా, బంగ్లా, శివాలయం కూడళ్లలో గతంలో ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. రాయచోటి నడిబొడ్డున కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి వెళ్తుంది. కడప రింగ్ రోడ్డు నుంచి చిత్తూరు రింగ్ రోడ్డు వరకు ఆరు కిలో మీటర్ల మేర పట్టణ పరిధిలో వెళ్తుంది. ఈ రహదారిపై వేంపల్లి క్రాస్, వీరబల్లి రోడ్డు, రాణా, బంగ్లా, శివాలయం కూడళ్లు ఉన్నాయి. రాజంపేట, సుండుపల్లి, కదిరి ప్రాంతాలకు వెళ్లే వాహనాలన్నీ రాణా కూడలి నుంచి వెళ్లాలి. ఆర్టీసీ బస్టాండు, కడప, చిత్తూరు మార్గాల నుంచి వెళ్లే బస్సులు, ఇతర వాహనాలు ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే వాహనాలన్నీ నేతాజీ కూడలి నుంచి వెళ్లాలి. చిత్తూరు, పీలేరు, చెన్నై, మదనపల్లె, బెంగళూరు వెళ్లే వాహనాలన్నీ శివాలయం కూడలి మీదుగానే వెళ్లాయి. ఇలా నిత్యం వాహనాల తాకిడి ఎక్కువే.

✦పట్టణ జనాభా: 1.13 లక్షలు
✦ రింగ్‌రోడ్డుతో కలిపి ప్రధాన కూడళ్లు: 14
✦ ట్రాఫిక్ సిగ్నళ్లు: 3
✦ రహదారులపై తిరిగే వాహనాలు: 500-800
✦ పర్యవేక్షణ: మున్సిపల్, పోలీసుశాఖ

వెలిగితే ఒట్టు..

ఈ కూడళ్లలో 2022లో మున్సిపల్ అధికారుల నిర్వహణలో పోలీసులు ట్రాఫిక్ సిగ్నల్ సిస్టం ఏర్పాటు చేశారు. ఆపై వాటిని పట్టించుకోక తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. శివాలయం కూడలి వద్ద రక్షణ కొరవడి దెబ్బతిన్నాయి. నేతాజీ కూడలి, రాణా వద్ద మరమ్మతుకు గురైనా నెలల తరబడి బాగు చేయక ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. కూడళ్ల వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల తల్లీ బిడ్డతో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని మరో వాహనం ఢీకొంది. తల్లీబిడ్డ కింద పడినా అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. ఇక పాదచారులు సర్కిల్‌లో రోడ్డు దాటేందుకు గంటల కొద్దీ వేచిఉంటారు. పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో దెబ్బతిన్న సిగ్నళ్లకు వెంటనే మరమ్మతులు చేయించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం..

పట్టణంలో వాహనాల రద్దీ దృష్ట్యా కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేయించాం. దెబ్బతిన్న వాటిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. వాహనదారులు కూడళ్లలో పరిమిత వేగంతో నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవు.
-కృష్ణమోహన్, డీఎస్పీ, రాయచోటి

ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రూ.6.7 కోట్లతో 39 ఆలయాల నిర్మాణం

సంబేపల్లె: హిందూ ధార్మిక పరిరక్షణకే నూతన ఆలయాల నిర్మాణాలను గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతోందని తెదేపా నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పీఎన్‌కాలనీ గ్రామంలోని శంకరాపురం, దాసరివాండ్లపల్లె లేఅవుట్‌లో నూతనంగా నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. లక్ష్మీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 39 ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం తితిదే శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.6.7 కోట్లు మంజూరు చేసిందన్నారు. శంకరాపురం, దాసరివాండ్లపల్లె లేఅవుట్‌లలో నిర్మించనున్న రామాలయాలకు ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించడం హర్షణీయమన్నారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచులు గోపాల్, గిడ్డయ్య, మైనారిటీ నాయకులు మునాఫ్, తెదేపా నాయకులు రామచంద్ర, సుబ్బారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పితే అంతే..!

పట్టణంలోని బంగ్లా సర్కిల్ వద్ద ఇనుప రెయిలింగ్ విరిగిపోయి ప్రమాదకర స్థితిలో ఉంది. ఎప్పుడేం జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన రెయిలింగ్ విరిగిపోవటంతో అది ఎవరికి తగులుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొరపాటున ద్విచక్ర వాహనదారులు ఏమరుపాటుగా ఉండి అటుగా వెళ్తే ఆ పైపునకు తగిలి పడిపోతున్నారు. పురపాలక అధికారులు చొరవ చూపి ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

విరిగినా పట్టించుకోరా..!

గాలివీడు-మదనపల్లె ప్రధాన రోడ్డు అరవీడు పంచాయతీ కొత్తపల్లి వద్ద విద్యుత్తు స్తంభాన్ని వాహనం ఢీకొని కింద భాగం విరిగిపడింది. చెట్టు కొమ్మలపై కేబుల్ సాయంతో స్తంభం వేలాడుతున్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డుపై వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తుంటాయి. రెండు వారాలుగా ఇలానే ఉన్నా.. ఈ సమస్య పరిష్కారం కాలేదు. విద్యుత్తు కేబుల్ ఉండటంతో స్తంభం కింద పడలేదు. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గాలివీడు

ఈ గుంతలు.. గుర్తుకు రావా..?

సూరప్పగారిపల్లె నుంచి కృష్ణాపురం వరకు ఉన్న రహదారి గుంతలు పడి, కంకర తేలి నడవడానికి ఇబ్బందిగా మారింది. ఈ రహదారి అధ్వానంగా ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. మోకాలి లోతు గుంతలు పడ్డాయి. ద్విచక్ర వాహనాలు, పాదచారులు చాలా అవస్థ పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుర్రంకొండ

కంకర తేలి.. రాకపోకలకు ఇబ్బంది

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలకు విద్యార్థులు రాకపోకలు సాగించే మార్గంలో 15 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన సీసీరోడ్డుపై సిమెంటు లేచిపోవడంతో కంకర రాళ్లు తేలాయి. ఉన్నత పాఠశాలలోని 350 మంది, జూనియర్ కళాశాలలోని 250 మంది విద్యార్థులు ప్రతిరోజూ ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. సీసీరోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ సీసీరోడ్డు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కలికిరి

వీబీ జీ రామ్ జీపై అవగాహన

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు ఏప్రిల్ నుంచి వీబీ జీ రామ్ జీగా మారనుందని ఉపాధి ఏపీవో నాగరాజ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నెల రోజులు కొత్త పేరుపై ప్రజలు, శ్రామికుల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో కరపత్రాల పంపిణీ, గోడప్రతుల ద్వారా తెలియజేస్తామని, క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు.

పీఎంఈజీపీని సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు గ్రామీణ: పీఎంఈజీపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం పీలేరులో ఈ పథకం కింద మంజూరైన యూనిట్‌ను ప్రారంభించారు. యూనిట్ నిర్వాహకులు ప్రియాంక, వెంకటేష్, ఆంజనేయులు, సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రై డే పాటించండి

గాలివీడు, న్యూస్‌టుడే: దోమల నివారణకు ప్రతి శుక్రవారం దండయాత్ర చేపట్టాలని లక్కిరెడ్డిపల్లి సబ్‌యూనిట్ మలేరియాధికారి జయరామయ్య తెలిపారు. స్థానిక గాలివీడు పంచాయతీ కస్బాలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి, బయట ప్రాంతల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండే పాత్రలు, డ్రమ్ములు వెంటనే ఖాళీ చేయాలన్నారు. జ్వరాలు సోకినవారు నయం కోసం పీహెచ్‌సీలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఎంపీహెచ్ఏ మల్లికార్జున, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యూజీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

రాయచోటి, న్యూస్‌టుడే: అనంతపురం జేఎన్‌టీయూ నిర్వహించిన యూజీ, పీజీ ఫలితాల్లో పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల కరస్పాండెంట్ కె.పి.వి.సుబ్బయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. యూజీ విభాగంలో బి.టెక్ ఉత్తీర్ణత 72 శాతం, పీజీ విభాగంలో ఎంబీఏలో ఉత్తీర్ణత 77 శాతం, ఎంటెక్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించామని ఆయన పేర్కొన్నారు.

ఇష్టంతో చదివితేనే ఉన్నత స్థాయి

కలకడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అవధాని, తెలుగుపండితులు లోకా జగన్నాథశాస్త్రి అన్నారు. కె.బాటవారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. దాత చంద్రశేఖర్ పదో తరగతి విద్యార్థులకు.. పరీక్షలు రాయడానికి పెన్ను, అట్ట, స్కేలు తదితర సామగ్రి వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీధర్, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఈశ్వర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకులు శుభ్రం చేయండి

కలికిరి, న్యూస్‌టుడే: క్రమం తప్పక తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి శుద్ధ జలాన్ని విద్యార్థులకు అందజేయాలని ఎంఈవోలు సురేష్, నాగార్జున.. వసతి గృహ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సమీకృత బాలుర వసతిగృహంలో నీటి సరఫరా ట్యాంకు శుభ్రతను పరిశీలించారు. వసతిగృహ పరిసరాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

లేగదూడలకు నట్టల నివారణ

రామాపురం, న్యూస్‌టుడే: లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాపించాలని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు మాలకొండయ్య తెలిపారు. రాచపల్లి పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లిలో శుక్రవారం పశువుల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పశువుల ప్రదర్శన ప్రారంభించారు. పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు. పోషకాహారంతో బాగా పెంచిన పశువుల యజమానులకు ఆయన బహుమతులు అందజేశారు. డాక్టర్ రాజా తిమ్మారెడ్డి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
We, MUTALA RAMJAN VALI and MUTALA RAZIYA BEE, R/o D.No. 9/28-10-1, Variga Road, Masapet, Rayachoty, Annamayya (Dist), A.P. we are the Parents **MUTALA AHMAD** (New Name) previously our Son called as **MUTALA AHMED** (Old Name), we have changed our Son's name as **MUTALA AHMAD** (New Name).



సేంద్రియ ఎరువులే శ్రేయస్కరం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

కలకడ, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసే పంటలకు సేంద్రియ ఎరువులే శ్రేయస్కరమని కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. స్థానిక మన గ్రోమోర్ కేంద్రంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్త మాట్లాడుతూ సేంద్రియ ఎరువు కర్బనం వినియోగించడంతో భూమి బాగా గుల్ల బారి నీటిని నిలువరించుకుంటుందన్నారు. టమాటా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువులు, మందుల వినియోగంపై వివరించారు. మన గ్రోమోర్ ఏరియా మేనేజర్లు రాజేశ్, తిరుపతయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ: భార్యాభర్తలకు గాయాలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మండలంలోని టి.రాసుపల్లె పంచాయతీ చింతలవారిపల్లెకు చెందిన మల్లికార్జునరెడ్డి, గిరిజమ్మ తమ ద్విచక్ర వాహనంపై గుర్రంకొండ ఎదురుమిట్ట నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. మార్గమధ్యలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వారి ద్విచక్ర వాహనాన్ని సిమెంట్ లారీ ఢీకొంది. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా ఇదే అదనుగా డ్రైవర్ లారీతో పరారయ్యాడని, కేసు నమోదు చేశామని ఏఎస్సై బొజ్జానాయక్ చెప్పారు.



(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

మహిళా దినోత్సవానికి రారండి

మదనపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా కార్యదర్శి పద్మజ, జిల్లా అధ్యక్షుడు గురుప్రసాద్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉద్యోగినులకు కరపత్రాలు అందజేశారు. మార్చి 7న జరగనున్న సదస్సుకు అందరూ తరలిరావాలని కోరారు.

కరపత్రాలు చూపుతున్న ఉద్యోగినులు

సంఘ నాయకులు ఉమాశంకర్, బాబు, కిరణ్, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని కోనేటివారిపల్లిలో మారెమ్మకు శుక్రవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆది, సోమవారాల్లో తిరుణాల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ★ పుంగనూరు: స్థానిక విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుకాల పూజలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

అలంకరణలో మారెమ్మ

ప్రవక్త మార్గం అందరికీ ఆదర్శం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం అందరికీ ఆదర్శమని ప్రభుత్వ సర్‌ఖాజీ హజరత్ జలాలుద్దీన్ పేర్కొన్నారు. రంజాన్‌మాసం సందర్భంగా శుక్రవారం జుమ్మా నమాజ్‌కు ముందు మసీదుల్లో మత గురువులు ధార్మికోపన్యాసం చేశారు. జామియా మసీదులో సర్‌ఖాజీ మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడిస్తే ఆధ్యాత్మికత అలవడుతుందన్నారు. ఇస్లాం మత ధర్మాలు పాటిస్తే సాధికారత లభిస్తుందన్నారు.

భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ భవనాలను బాగు చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీరాజ్ ఇంజినీర్లను జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు ఆదేశించారు. మదనపల్లెలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అంగన్‌వాడీ భవనాలను పరిశీలించారు. రామాచర్లపల్లె, బసినికొండ, శాంతినగర్, చీకలబైలులోని కేంద్రాల్లో పనులు చేయాల్సి ఉందన్నారు. బసినికొండ హౌసింగ్‌కాలనీకి అనుసంధాన రోడ్డు కోసం రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్‌నాయక్, డీఈఈ శివప్రసాద్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు కాసులు.. చోదకులకు అవస్థలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. ఇక్కడున్న ఇరుకైన రోడ్లను సైతం ఆక్రమించి వ్యాపారాలు చేయడం, వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. కొందరు యజమానులు సెల్లార్లను అద్దెకు ఇవ్వడంతో పరిస్థితి దారుణంగా మారుతోంది.

కానరాని తనిఖీలు..

పట్టణ ప్రణాళికా విభాగం నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయో. లేదోనని అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించాలి. వాణిజ్య ప్రాంతాల్లో షాపింగ్‌మాల్స్, ఇతర సముదాయాలను తనిఖీ చేయాలి. నిబంధనలు ఉల్లంఘించే యజమానులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. భవన నిర్మాణ ప్రణాళిక ఇచ్చే సమయంలోనే సెల్లార్ నిర్మించాలని నిబంధన ఉంది. కానీ పట్టణంలో ఇవేవీ పట్టించుకోకుండా కొందరు నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

సీటీఎం రోడ్డుపైనే నిలిపిన వాహనాలు

ట్రాఫిక్ నియంత్రిస్తాం..

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతున్నాం. రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నాం. షాపింగ్‌మాల్స్, వాణిజ్య సముదాయాల యజమానులు తప్పనిసరిగా పార్కింగ్ స్థలం ఉండేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే నోటీసులు జారీ చేసి చర్యలు చేపడతాం.

- ప్రమీల, కమిషనర్, మదనపల్లె

రాకపోకలకు 5 అడుగులే..

మదనపల్లె పట్టణంలో సీటీఎం, అవెన్యూ, కదిరి, గాంధీ రోడ్లు, అప్పారావు, ఆర్అర్ వీధులు, నెహ్రూబజార్ ప్రాంతాల్లో రద్దీ ఎక్కువ. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయి. సీటీఎం రోడ్డు, ఆర్అర్ వీధిలో వాణిజ్య దుకాణాలు ఉన్నాయి. ఇక్కడ భవన యజమానులు పార్కింగ్‌లకు కేటాయించాల్సిన సెల్లార్లను అద్దెకు ఇచ్చేశారు. దీంతో ఆర్టీసీ బస్టాండు నుంచి గొల్లపల్లె రింగురోడ్డు కూడలి వరకు వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఆర్అర్ వీధిలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేయగా మధ్యలో ఉన్న 5 అడుగుల స్థలంలో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

చంద్రశేఖర ఆలయంలో అంకురార్పణ నేడు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలోని చంద్రశేఖర స్వామి ఆలయంలో శనివారం నుంచి మార్చి 7 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకుడు బాలసుబ్రహ్మణ్యం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అంకురార్పణ, ధ్వజారోహణం, కల్యాణం, బ్రహ్మరథోత్సవం, దీపోత్సవం, వసంతోత్సవం, త్రిశూలస్నానం, గ్రామోత్సవం, శయనోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ★ **కల్పవృక్ష వాహనంపై శ్రీవారు..** పుంగనూరు పట్టణంలో కల్యాణ వెంకటరమణ స్వామికి కర్పూర హారతులు అందించారు. స్వామివారు కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకరణలో పట్టణ వీధుల్లో విహరించారు. ★ **రామసముద్రం:** చెంబకూరులోని గట్టు వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. అర్చకులు రామచంద్రభట్టార్ ప్రత్యేక పూజలు చేశారు.

అలంకరణలో స్వామి వారు

అక్క దేవతల ఊరేగింపు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని చెంబకూరు, టేకుపల్లెలో శుక్రవారం అక్క దేవతలకు గ్రామస్థులు పూజలు చేశారు. దేవతల ప్రతిమలను ఊరేగించారు. వర్షాలు కురవాలని కోరారు. ★ **తిరుణాలకు ఏర్పాట్లు.. ములకలచెరువు:** కోనేటివారిపల్లిలో లక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి తిరుణాలకు ఏర్పాట్లు చేశారు. శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాత్రి స్వామి వారిని ఆలయానికి తీసుకువస్తామన్నారు.

పాతది కూల్చరు.. కొత్తది నిర్మించరు

మదనపల్లె పురపాలికలోని పదో వార్డులో నిర్మించిన ఈఎస్ఎల్ఆర్ ట్యాంకు కూలేందుకు సిద్ధంగా ఉంది. పిల్లర్లు, ట్యాంకు కింది భాగంలో పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతంలో కొత్త ట్యాంకు నిర్మాణానికి రూ.1.70 కోట్ల అంచనాతో కౌన్సిల్ అనుమతి రావడంతో టెండర్లు పూర్తి చేశారు. కానీ పనులు మాత్రం ఆయిల్లోగా ప్రారంభించడం లేదు. రీటెండర్లు పిలవాల్సి ఉందని డీఈఈ ప్రవీణ్ తెలిపారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం

పాఠాలు ఆగాయి.. వాహనాలు వచ్చాయి

రామసముద్రం మండలం కురిజలలో ఉన్న పాఠశాల భవనం దుస్థితి ఇది. బడిని మూసేయడం స్థానికులు సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. వరండాలో ట్రాక్టర్, ఆవరణలో పశువులు, భవనంలో వ్యవసాయ పరికరాలు, పాత దుస్తులు ఉంచుతూ సొంత భవనంలా మార్చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఆక్రమణకు అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు. చర్యలు చేపడతామని ఎంఈవో హేమలత తెలిపారు.

- న్యూస్‌టుడే, రామసముద్రం

నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టండి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఏఐను సమర్థంగా వినియోగించాలని కోయంబత్తూరుకు చెందిన గేట్వేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సీవో శబరినాథ్ ముత్తు అన్నారు. శుక్రవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం నిర్వహించారు. ముత్తు మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రార్ ప్రదీప్‌కుమార్, డీన్ చంద్రప్రకాశ్ గుప్త, విభాగాధిపతి ఆర్.కల్పన, సమన్వయకర్త చొక్కనాథన్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీని లాభాల్లో నడిపిద్దాం

సోమల, న్యూస్‌టుడే: ప్రభుత్వ సహాయం, కమిటీ సభ్యుల సమష్టి సహకారంతో మార్కెట్ కమిటీని లాభాల బాటలో నడిపిద్దామని ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు అన్నారు. యార్డులో కొత్త కమిటీ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మౌలిక సదుపాయాల కల్పన, నిధుల కోసం ముఖ్యమంత్రి, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పుంగనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజల వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో అప్పాజీ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మండల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యులు తెలియజేసిన సమస్యలను సమీక్షించారు. గత సమావేశంలో వచ్చిన వినతులపై చర్చించారు. పురపాలక డీఈఈ మహేశ్, ఎంఈవో కేశవులు, వైద్యాధికారి హరిగోపాల్, కమిటీ సభ్యులు రామయ్య పాల్గొన్నారు.

మల్లయ్యకొండపై విగ్రహాల ప్రతిష్ఠ

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండపై పునర్నిర్మించిన ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఈవో మునిరాజా ఆధ్వర్యంలో వినాయకుడు, ఆంజనేయ, ఏనుగుమల్లమ్మ ఆలయాల్లో విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి దంపతులు, ఆలయ మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి దంపతులు, కూటమి నేతలు రెడ్డెప్పరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసులు పూజలు చేశారు.

'మానసిక క్షోభకు గురిచేయడం తగదు'

చౌడేపల్లె, న్యూస్‌టుడే: వ్యక్తిగత కక్షలతో తనను మానసికంగా క్షోభకు గురి చేస్తున్నారని చెరుకువారిపల్లె బీపీఎం ధనలక్ష్మి ఆవేదన చెందారు. గత ఏప్రిల్ నుంచి వంద శాతం తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. పోస్టాఫీసులో నగదు ఉంచకూడదని చెప్పి ఓ తనిఖీ రూ.8.26 లక్షలు స్వాధీనం చేసుకున్నారని, ఎస్పీకి అప్పగించి రసీదు తెస్తానని చెప్పారన్నారు. కానీ ఎస్పీని అడిగితే అధికారికి నగదు ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయా అన్ని ప్రశ్నించారన్నారు. ఆ అధికారికి కొందరు పోస్టుమాస్టర్లు సాయం చేస్తూ, తనను ఇబ్బంది పెడుతున్నారని ధనలక్ష్మి తెలిపారు.

ఆస్తుల విషయంలో ఘర్షణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి కోసం జరిగిన ఘర్షణ దాడులకు దారి తీసింది. మదనపల్లెలోని ఇందిరానగర్‌కు చెందిన వేములయ్య, సిద్ధమ్మకు ఇద్దరు కుమారులు సత్యనారాయణ, రాంనారాయణ ఉన్నారు. వీరి మధ్య గొడవలతో చెరో కుమారుడి వద్ద ఉంటున్నారు. సిద్ధమ్మ సొంతపనిపై రాయవరం వెళ్లగా, వేములయ్య, రాంనారాయణ ఇందిరానగర్‌లో ఉన్న సోదరుడి ఇంటికి గొడవకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ధ్వంసం చేసి లోపలున్న వారిని బయటకు గెంటేందుకు యత్నించారు. బాధితులు 112కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చేరుకొని ఇరువర్గాలతో మాట్లాడారు.

క్షయ నిర్మూలనలో భాగస్వామ్యం అవసరం

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: క్షయ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా క్షయ, లెప్రసీ నియంత్రణ అధికారి రాధిక, రమేష్‌బాబు, శ్రీధర్ అన్నారు. శుక్రవారం మదనపల్లెలోని క్షయ విభాగం యూనిట్‌లో జిల్లాలో టీబీ ముక్త్ కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారో తెలుసుకొని, లోపాలు సరిదిద్దడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

రాయితీపై సూక్ష్మసేద్య పరికరాలు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: సూక్ష్మ సేద్యం పరికరాలను రాయితీపై రైతులకు ప్రభుత్వం అందజేస్తోందని ఆ విభాగం అధికారిణి లక్ష్మీప్రసన్న తెలిపారు. బూర్లపల్లెలో రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయం లాభసాటి చేసేందుకు తొలిసారిగా ప్రభుత్వం చరవాణి ద్వారా సలహాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యానాధికారి భీమేష్, ఏపీఎంఐపీ రమణ, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో జ్ఞానం పెరుగుతుందని బీటీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కదిరిరోడ్డు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శుక్రవారం విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత, విద్యార్థులతో పాటు అందరికీ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సీపీఐ నాయకులు సాంబశివ, మురళి, తిరుమల, దేవ, మస్తాన్, రాధ, జానకమ్మ, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సుకు ఏఐ వినియోగించాలి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు మార్పు చెందాలని హిందూస్థాన్ ఎన్విక్యా టెక్ ఇంజినీరు రాజగోపాల్, విజయభారతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు అన్నారు. ఇటీవల జరిగిన ఏఐ సమ్మిట్‌కు ఆదర్శంగా పట్టణంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రజా శ్రేయస్సు, మానవాభివృద్ధికి ఉపయోగపడేలా ప్రాజెక్టులు ఉండాలన్నారు. త్వరలో ఏఐ యూనివర్సిటీ రాబోతుందని, విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఈఈ రాజగోపాల్

డాక్టర్ అజంతుల్లాఖాన్, ప్రిన్సిపల్ నిశ్చిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘాభివృద్ధికి కృషి

అధ్యక్షుడు పాండును అభినందిస్తున్న సభ్యులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య సంఘం రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు బింగి పాండు తెలిపారు. మదనపల్లె కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సభ్యులు ఆయనను అభినందించారు. పది రోజుల్లో పూర్తిస్థాయి కార్యవర్గం ఏర్పాటుకు చర్యలు చేపడతానని పాండు తెలిపారు. మాజీ అధ్యక్షుడు ఓంప్రకాశ్, నాయకులు సతీష్, ఎస్. గిరిధర్, వినోద్, ఆనంద్, వెంకటేష్, చంద్రమౌళి, మధుసూదన్, నగేష్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని వాల్మీకివీధికి చెందిన లక్ష్మీనారాయణ (57) ద్విచక్ర వాహనంపై శుక్రవారం నీరుగట్టువారిపల్లె వైపు వెళ్తుండగా ప్రైవేటు బస్సు ఢీకొంది. తీవ్రగాయాలైన ఆయనను స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ● కలకడ మండలం గొల్లపల్లెకు చెందిన ఆనంద్ (20) ద్విచక్రవాహనంపై శుక్రవారం తరిగొండ వస్తుండగా వంకలో పడి గాయాలపాలయ్యాయి.

నేడు పురపాలక అత్యవసర సమావేశం

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు పురపాలక కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ అలీంబాషా తెలిపారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

వారపు సంత వేలం వాయిదా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: గతేడాది వారపు సంత వేలం నిర్వహణలో చోటు చేసుకున్న అక్రమాలు బయట పెట్టాలని పలువురు డిమాండు చేశారు. శుక్రవారం బి.కొత్తకోటలో వారపుసంత, ప్రైవేటు బస్టాండు, దినసరి మార్కెట్ నుంచి ఏడాది పాటు ఫీజు వసూలు చేసేందుకు వేలం నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. నగర పంచాయతీ మేనేజరు రాము, ఆర్ఐ రెడ్డిమస్తాన్ పాల్గొన్నారు. గతేడాది ఇద్దరితో గోప్యంగా పాట నిర్వహించి, తక్కువ ధరకు ఖరారు చేశారని, ఆ వివరాలు వెల్లడించి ప్రక్రియ ప్రారంభించాలని కొందరు డిమాండ్ చేశారు. దీంతో గందరగోళం నెలకొని వేలం వాయిదా వేస్తున్నట్లు కమిషనరు రమాదేవి ప్రకటించారు.

ధర్నా చేస్తే కేసులు పెడతారా..?

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రాజ్యాంగం అందరికీ భావ ప్రకటన స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు కల్పించిందని, అన్నమయ్య జిల్లాలో మాత్రం పోలీసులు అవకాశం ఇవ్వడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపేందుకు పోలీసులు అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు. ధర్నాలు చేస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. కలెక్టరేట్‌కు రాకుండా ప్రజలను అడ్డుకోవడం తగదన్నారు. మదనపల్లెలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సీపీఐ నాయకులు హరేంద్రశర్మ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా బీసీ సెల్ కార్యదర్శిగా సాంబశివయ్య

సోమల, న్యూస్‌టుడే: వైకాపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని కరకమందకు చెందిన సాంబశివయ్య ఎంపికైనట్లు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ఎంపీపీ ప్రభాకర్, సయ్యద్‌బాషా, నాయకులు మోహన్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.


సాంబశివయ్యను అభినందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ఎస్సై బాధ్యతల స్వీకరణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె రెండో పట్టణ ఎస్ఐగా నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చౌడేపల్లె నుంచి బదిలీపై మదనపల్లె వచ్చారు. ఇన్నాళ్లు ఇక్కడ పనిచేసిన రహీముల్లా ఒకటో పట్టణ ఠాణాకు బదిలీ అయ్యారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని నాగేశ్వరరావు తెలిపారు.


నాగేశ్వరరావు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెసర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి. పుంగనూర్ బ్రాంచ్ మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖల స్థిరాస్తి Sri. Mogarala Mahesh Naidu, S/o. Mogarala Sriramulu Naidu, Door No.1-26, Gangapuram Village, Diguvapalli Group, Kagathi Post, Chowdepalli Mandal, Chittoor District, A.P., గారికి చెందిన ఆస్తి అని, సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు Sri. Mogarala Mahesh Naidu, S/o. Mogarala Sriramulu Naidu గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నఎడల నేటి నుండి 7 దినములలోగా క్రింది కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTIES

Item No.1: Chittoor District, Punganur Sub-District - Chowdepalli Mandal and MPP, Digivapalli Gramapanchayath area, Diguvapalli Revenue and Survey Group, Diguvapalli, Punganur to Boyakonda Road, western side bearing Sy.No. 18/11A Ac. 0.37 cents Wet in this vacant site.
Measurements: East-West on northern side 14.9 Ft or 4.544 Mtrs, East-West on southern side 47.4 Ft or 14.457 Mtrs, North-South on eastern side 52.8 Ft or 16.104 Mtrs, North-South on western side 50.3 Ft or 15.341 Mtrs.
Total 1605.78 Sq. Ft or 178.42 Sq. Yards.

SITUATES WITHIN THE FOLLOWING BOUNDARIES:-
East : Vacant Site of applicant's Donor.
West: Vacant Site of Mogaral Jayalakshmamma and vacant site of Donee.
North : 25 ft width Road.
South: Vacant site of Mogarala Jayalakshmamma.

Item No.2: Chittoor District, Punganur Sub-District-Chowdepalli Mandal and MPP, Digivapalli Gramapanchayath area, Diguvapalli Survey Group and Revenue village under Kesimi Reddy Tank area, bearing Sy.No. 18-9H, Wet, Ac. 0.07 cents out of Ac. 0.45 in this vacant site.
Measurements: East-West 87.1 Ft or 26.548 Mtrs, North-South 35 Ft or 10.668 Mtrs, Total 3048.5 Sq. Ft or 338.72 Sq. Yards.

SITUATES WITHIN THE FOLLOWING BOUNDARIES:-
East : Land of applicant's donor M. Jayalakshmamma;
West: Lands of applicant and of Raja Reddy;
North : Land of applicant;
South : Land of applicant's donor M. Jayalakshmamma.

కె. లక్ష్మీపతి., బికాం., ఎల్.ఎల్.బి., అడ్వొకేటు, పలమనేరు.
సెల్:7013127065 & 9440559356.

పాల నాణ్యత తనిఖీ చేయాలని వినతి

గుణశేఖర్ పిళ్లైకు వినతిపత్రం ఇస్తున్న పునీత్‌కుమార్.

మదనపల్లె పట్టణం, అర్బన్, న్యూస్‌టుడే: మదనపల్లె పురపాలక సంఘంలో విక్రయిస్తున్న పాల నాణ్యత తనిఖీ చేయాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్‌కుమార్ కోరారు. పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లైకు వినతిపత్రం అందజేశారు. కల్తీ పాలు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా, హానికరమైన రసాయనాలు, పామాయిల్ కలిపి తయారు చేస్తున్న కల్తీ పాలు మార్కెట్‌లోకి వస్తున్నాయన్నారు. త్వరలోనే ఫుడ్‌సేఫ్టీ అధికారులతో సంయుక్త దాడులు నిర్వహిస్తామని గుణశేఖర్ తెలిపారు.

సభ్యత్వాల నమోదులో ముందుండాలి

ములకలచెరువు, పుంగనూరు, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన సభ్యత్వాల నమోదు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు కె.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ములకలచెరువు, పుంగనూరులో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో భారీగా నమోదు చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పదవులు లభిస్తాయని ఇన్‌ఛార్జి సాయినాథ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబు, అమర్, రమేష్‌బాబు, సూరి, హరిప్రసాద్, చిన్నారాయల్, విరూపాక్షి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

హరిప్రసాద్, శ్రీనివాసరావును సత్కరిస్తున్న నాయకులు

విద్యార్థులు చదువులో రాణించాలి

రామసముద్రం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థితికి చేరాలని హెచ్ఎం రమేష్‌బాబు సూచించారు. చెంబకూరు, రామసముద్రం ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలన్నారు. ఎంఈవోలు హేమలత, ఆంజనేయులు, హెచ్ఎం వెంకటరమణనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● **సోమల, న్యూస్‌టుడే:** పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కన్నవారి కలలు నిజం చేయాలని ఎంఈవో శివరత్నమ్మ, హెచ్ఎం వాసుదేవయ్య సూచించారు. మండలంలోని కందూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం పది విద్యార్థులకు వీడ్కోలు పలికారు.

బంగారు పతకాలు చూపుతున్న విద్యార్థులు

(c) eenadu

పేరలి కాలువ వంతెనపై కూలిన రక్షణ గోడ భాగం

కూలే వరకు కళ్లప్పగింతేనా!

నిత్యం పర్యాటకుల రాకపోకలతో రద్దీగా ఉండే బాపట్ల- సూర్యలంక మార్గంలో పేరలి కాలువ వంతెన రక్షణ గోడ శిథిలావస్థకు చేరి కూలిపోతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి కాల్వలో పడిపోయే ప్రమాదం ఉంది. నాలుగేళ్ల క్రితం మెడికల్ ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లడంతో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన రక్షణ గోడ భాగం సైతం దెబ్బతిని కాంక్రీటు పెచ్చులూడి ఇనుపచువ్వలు బయటపడ్డాయి. ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి రక్షణ గోడలకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, బాపట్ల

నమో.. నరసింహా

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం స్వామివారి చిన్న శేషవాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సింహవాహనంపై విహరించారు. -న్యూస్‌టుడే, మంగళగిరి

సృజనశీలురు.. ఆవిష్కర్తలు

నమూనాల రూపకల్పనలో ప్రతిభ | జాతీయ సైన్స్ దినోత్సవ ప్రత్యేకం

న్యూస్‌టుడే, బాపట్ల

ఉపాధ్యాయుల ప్రోత్సాహం.. కొత్తగా ఏదైనా సాధించాలనే తపన.. పట్టుదల విద్యార్థులు పరిశోధనలు చేసేలా ప్రేరణ కలిగిస్తున్నాయి. సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు సాధించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగటానికి అడుగులు వేస్తున్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రయోగాత్మక నమూనాలతో ప్రతిభ చాటి బహుమతులు గెలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరిశోధనల్లో మేటి అనిపించుకుంటున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఓ ఉపాధ్యాయిని ప్రతిభా పాటవాలు, వారి నమూనాల ప్రత్యేకతలు తెలుసుకుందాం..

రోడ్డు ప్రమాదాలు నివారించే అలారం

అర్ధరాత్రులు, వేకువన డ్రైవర్లు నిద్రమత్తులోకి జారుకుని రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ఏటా వందల మంది చనిపోతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విద్యార్థులు యాంటీ స్లీప్ అలారం డ్రైవర్స్ ప్రాజెక్టు రూపొందించారు. వాహన చోదకుల కోసం కంటిని పర్యవేక్షించే కళ్లద్దాలు రూపొందించారు. మూడు సెకన్లు లేదా అంతకన్నా ఎక్కువ సమయం కళ్లు మూతపడితే అందులోని సెన్సార్ వెంటనే స్పందించి కారులో అమర్చిన అలారానికి సిగ్నల్ పంపిస్తుంది. అలారం పెద్ద శబ్దంతో మోగి నిద్రమత్తులో ఉన్న డ్రైవర్‌ను మేల్కొలిపేలా అప్రమత్తం చేస్తుంది. ఆటోమేటిక్‌గా నెమ్మదిగా బ్రేకులు పడి వాహనం రోడ్డు పక్కన ఆగిపోతుంది. ఈ నమూనా పలువురి ప్రశంసలు అందుకుంది. జిల్లాస్థాయిలో ఉత్తమ నమూనాగా ఎంపికై పురస్కారాన్ని గెలుచుకుంది. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలోనూ దీన్ని విద్యార్థులు ప్రదర్శించారు.

- అయూబ్‌ఖాన్, యశ్వంత్ సాయికుమార్, యడ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఎనిమిదో తరగతి

రైతులకు మేలు చేసేలా

రైతులకు మేలు చేసేలా తక్కువ ఖర్చుతో సరికొత్తగా బహుళ ప్రయోజనకర వ్యవసాయ యంత్ర పరికరాలు రూపకల్పన చేసింది. పొగాకు కట్టలు తేలికగా కట్టడానికి టుబాకో నిట్టింగ్ యంత్రం, విత్తనాలు తేలికగా నాటడానికి మరో కొత్త పరికరం, మిర్చి రైతులకు కళ్లు మంటలు పుట్టకుండా ఫుట్ క్లిప్పర్స్ ప్రయోగాత్మకంగా రూపొందించింది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ నమూనాగా ఎంపికై పురస్కారాలు అందుకుంది. సంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో మూడో ఉత్తమ నమూనాగా ప్రశంసలు అందుకుంది. విద్యార్థిని రూపొందించిన పరికరాలను మార్కెట్లో అందుబాటులోకి తీసుకొస్తే సాగుదారులకు ప్రయోజకరంగా ఉంటుంది.

- యాస్మిన్, 9వ తరగతి, జడ్పీహెచ్ఎస్, బూదవాడ

నడకతో విద్యుత్తు ఉత్పత్తి

పునరుత్పాదక ఇంధన వనరుల సౌరశక్తిని గరిష్ఠ స్థాయిలో వినియోగించి పర్యావరణ కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించే నమూనాలు రూపొందించారు. బహుళ అంతస్తుల భవనాలు, నివాస గృహాల్లో సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్యానళ్లు ఏర్పాటు చేసి అవసరాలకు పూర్తిగా దీనిని వినియోగించటం, పార్కుల్లో పాదచారులు టైల్స్‌పై నడిచే సమయంలో ప్రత్యేక పలకల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసి నిల్వ చేయటం ద్వారా రాత్రి వీధి దీపాలు వెలిగించేలా వినూత్న ప్రయోగం చేపట్టారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ నమూనాగా పురస్కారాలు అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రత్యేక సృజన పురస్కారాన్ని గెలుచుకుంది. ఈ నమూనాకు అందుకోవడం విశేషం.

- బత్తుల నీలిమ, భౌతికశాస్త్ర ఉపాధ్యాయిని, జడ్పీ బాలికోన్నత పాఠశాల, వేటపాలెం

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఉంటోంది. ఇది ఒత్తిడిని పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థైర్యం పెంపొందించుకునే మెళకువలను సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైమ్ మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

నెట్టలేక.. నెట్టుకు రాలేక..!

జీజీహెచ్‌లో ఈ తరహా దృశ్యాలు నిత్యకృత్యమే

- జీజీహెచ్‌లో ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోల కొరతతో ఇబ్బందులు
- రోగుల సహాయకులపైనే భారం

ఈనాడు – అమరావతి

నెట్టడానికి మనుషుల్లేరు.. నెట్టుకొచ్చే పరిస్థితుల్లేవు. జీజీహెచ్‌లో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత పీడిస్తున్నా.. పరిష్కారం కావడం లేదు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నా ఫలితం సున్నా. చివరకు తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకునేందుకు చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. మృతదేహాలు తరలించడానికి సైతం రోగుల సహాయకులే పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారం కొంత మేర లభిస్తున్నా.. పూర్తిస్థాయి పరిష్కారానికి దోహదపడడం లేదు.

ఈ సిబ్బంది ఎందుకంటే..

- నిత్యం దాదాపు 5 వేలమంది రోగులు వస్తున్న ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు, జీడీఏల పాత్ర చాలా కీలకం. సాధారణ విభాగాల నుంచి అత్యవసర సేవల వరకు అన్నిచోట్లా రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వీరు తప్పనిసరి. చనిపోయినవారిని శవాగారానికి లేదా మహాప్రస్థానం వాహనాల్లోకి తరలించాలన్నా. వీరు ఉండాల్సిందే.
- ప్రస్తుతం 50 మంది ఎఫ్ఎన్‌వోలు, 60 మంది ఎంఎన్‌వోలు ఉన్నట్టు అధికారిక లెక్క.
- మరో 150 మంది వరకు అవసరమని అధికారులు చెబుతున్నారు.

సహాయకులకు కష్టాలే..

రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వారి వెంట వచ్చిన సహాయకులు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్నిచోట్ల ర్యాంపులు సరిగా లేక.. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, స్కానింగ్ కోసం ఒక భవనం నుంచి మరో భవనంలోకి తరలించడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని విభాగాల వద్ద సరిపడా స్ట్రెచర్లు లేక సహాయకులు చేతులపై మోసుకెళ్తున్నారు.

వృద్ధాప్య సమస్య...

ప్రస్తుతం ఉన్న సిబ్బందిలో అనేక మంది వృద్ధాప్యం బారిన పడ్డారు. రోగుల తరలింపునకు వీరిని కేటాయించడం లేదు. కొన్ని విభాగాల్లో ఇటీవల కొందరు ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రోజుకు 20 నుంచి 30 మృతదేహాలను శవాగారానికి వస్తుండగా.. తరలింపునకు మరో దారి లేక పారిశుద్ధ్య కార్మికులను వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతస్థాయికి నివేదించినట్టు జీజీహెచ్‌వర్గాలు తెలిపాయి.

బడ్జెట్ కేటాయింపు ఇలా..

- రాష్ట్రంలో 3,500 మంది ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత ఉందని అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.5.25 కోట్ల వరకు వేతనాలకు అవసరం.
- ప్రస్తుతం ఉన్నవారికి రూ.3.60 కోట్ల వరకు వ్యయమవుతోంది.
- జీజీహెచ్‌లో 150 ఖాళీల భర్తీకి ఏడాదికి రూ.2.70 కోట్ల బడ్జెట్ అవసరమని జీజీహెచ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

నిఘా నీడలో పది పరీక్షలు

న్యూస్‌టుడే, బాపట్లటౌన్ : పదో తరగతి పరీక్షలు నిఘా నీడలో జరగనున్నాయి. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు చూచిరాతకు పాల్పడుతున్నారని, మరికొన్ని కేంద్రాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మార్కు ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నారనే ఆరోపణలున్నాయి. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో అక్రమాలకు పాల్పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. చూచి రాసి ఉత్తీర్ణులైన వారు పైతరగతుల్లో తేలిపోతున్నారు. దీంతో అసలుకే మోసం వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసి వాటిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్ర వ్యాప్తంగా పది పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభమై ఏప్రిల్ ఒకటో తేదీతో ముగుస్తాయి. జిల్లాలో మొత్తం పరీక్ష కేంద్రాలు 82 కాగా పరీక్ష రాసే విద్యార్థులు 15,944 మంది ఉన్నారు. వీరిలో 7881 మంది బాలురు, 7899 మంది బాలికలు ఉన్నారు. ఇందులో సప్లిమెంటరీ రాసే బాలురు 96 మంది ఉండగా బాలికలు 68 మంది ఉన్నారు. నిరుడు మొత్తం విద్యార్థులు 16182 మంది పరీక్ష రాయగా 13586 (83.96శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. నిరుడితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో పరీక్ష రాసే వారి సంఖ్య స్వల్పంగా తగ్గింది. ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్, సి, డి, గ్రేడ్ విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా స్టడీ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా చదివించారు. ఈ విషయమై డీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని, విద్యార్థులకు చూచి రాస్తూ దొరికితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరిస్తారని, పరీక్ష కేంద్రాల వద్దకు తరచూ స్క్వాడ్ వస్తుంటుందని చెప్పారు.

పేదల బియ్యం.. పెద్దల పరం

తనిఖీలు చేయని అధికారులు

స్వర్ణ(కారంచేడు), పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వాలు రాయితీ భారాన్ని మోస్తూ రేషన్ బియ్యం అందిస్తుండగా కొందరికి మాత్రం లాభదాయంగా మారుతోంది. ఒకటో తేదీ వస్తే నేరుగా ఇళ్లకే వెళ్లి లబ్ధిదారుల చేత వేలిముద్రలు తీసుకుని లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అరకొరగా దాడులు చేసి కేసులు నమోదు చేసిన అధికారులూ ప్రస్తుతం వారికి వంత పాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్చూరు నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన ఒకరు దీనిలో కేంద్ర బిందువుగా ఉన్నట్లు తెలిసింది. ఇతనికి ఒంగోలుకు చెందిన మరో వ్యక్తి సహకారం అందిస్తున్నాడని సమాచారం. ప్రతినెలా మొదటి వారంలో చీరాల, కారంచేడు ప్రాంతాల్లోని వీరు తమ అనుయాయులతో కలిసి చౌకడిపోల వద్ద లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు సేకరిస్తూ బియ్యాన్ని కేజీ రూ. 12 కొనుగోలు చేస్తున్నారు. అలాగే కొన్నిసార్లు ఇళ్లకు వెళ్లి కార్డుదారుల నుంచి వేలిముద్రలు తీసుకుంటున్నారు. గతంలో తమకు రేషన్ ద్వారా ఆదాయం బాగానే ఉండేదని, పూర్తిగా అక్రమార్కుల దెబ్బతో ఏ మాత్రం ఆశాజనకంగా లేదని ఓ డీలర్ వాపోయాడు. ఉదయం సేకరించిన బియ్యాన్ని రాత్రి సమయాల్లో గుట్టుచప్పుడు కాకుండా చీరాల, కారంచేడు, స్వర్ణ, పర్చూరు మీదుగా చిలకలూరిపేట ఆపై మార్టూరు నుంచి కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్నట్లు సమాచారం. దీనికి కొందరు పోలీస్ సిబ్బంది సహకరిస్తూ అక్రమ రేషన్‌తో వచ్చే వాహనాల నంబర్లను ముందుగానే తెలుసుకుని, వాటికి లైన్‌క్లియర్ చేస్తున్నట్లు స్వయంగా ఆ శాఖలోని కొందరు సిబ్బంది గుసగుసలాడుకోవటం గమనార్హం.

పంపిణీపై దృష్టిసారించక.. సివిల్ సప్లయ్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చౌకడిపోలను సకాలంలో తనిఖీ చేయకపోవడం, పేదలకు అందజేస్తున్న రేషన్ పంపిణీపై దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది. గతంలో ఆధిపత్య పోరుతో ఈ అక్రమదందాలోని వ్యాపారులు ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకుని వాహనాలను అధికారులకు పట్టించిన సందర్భాలు లేకపోలేదు. ఈ కోవలోనే గతేడాది అక్రమ రేషన్‌బియ్యంతో చీరాల నుంచి చిలకలూరిపేట వెళ్తున్న ఓ లారీని కారంచేడు వద్ద, చిలకలూరిపేట వెళ్తున్న మినీ ఆటోను పర్చూరు బొమ్మల కూడలిలో అధికారులు పట్టుకుని కేసులు నమోదు చేశారు.

వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు కృషి : కొలుసు

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

బాపట్ల, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబుతో మాట్లాడి బాపట్ల వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రాంతీయ సమన్వయకర్త, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, మద్దులూరి మాలకొండయ్య, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్‌తో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మంత్రి కొలుసు మాట్లాడుతూ పిడుగురాళ్ల- వాడరేవు జాతీయ రహదారి 167ఏ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలో పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పర్యాటక రంగాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నల్లమడ వాగు ఆధునికీకరణ పనులపై విస్తృతంగా చర్చించారు. వేసవిలో పట్టణాలు, గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతలపై ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల గోవాలో పర్యటించి ఉత్తమ పర్యాటక విధానాలు అధ్యయనం చేసి జిల్లాలో అమలుపై సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత డీఆర్సీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

పర్యాటక హబ్ మాస్టర్ ప్లాన్ అందజేత.. సూర్యలంక కేంద్రంగా పర్యాటక క్లస్టర్, బాపట్ల జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దటానికి కలెక్టర్ వినోద్‌కుమార్ నేతృత్వంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వానికి శుక్రవారం అందజేశారు. సూర్యలంక- రామాపురం మధ్య 15 కి.మీ. బీచ్ ఫ్రంట్ పర్యాటక అభివృద్ధి, తీరంలో రవాణా అనుసంధానత పై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. అమరావతి సచివాలయానికి వెళ్లిన కలెక్టర్ మాస్టర్ ప్లాన్ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారు.

ఆపత్కాలంలో ఆదుకునేలా..

క్షతగాత్రులకు ఆర్థికంగా ఆసరా

గుర్తుతెలియని వాహనాలు ఢీకొన్న ఘటనల్లో మృతులకు బీమా

న్యూస్‌టుడే, బాపట్ల, ఉల్లిపాలెం (నగరం)

రహదారులపై గుర్తు తెలియని వాహనాలు ఢీకొని (హిట్ అండ్ రన్) ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత వాహనాన్ని గుర్తిస్తేనే బాధితులకు థర్డ్‌పార్టీ బీమా వర్తిస్తుంది. లేకుంటే ఆ కుటుంబాలు పరిహారం దక్కక రోడ్డున పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారికి అండగా నిలవనుంది. హిట్ అండ్ రన్ కేసుల్లో మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు అందిస్తోంది. ఈ తరహా కేసుల పరిష్కారం కోసం రెవెన్యూ, సాధారణ బీమా, న్యాయ, పోలీసు, రవాణాశాఖ అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు.

- హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకోవటానికి 2022 ఏప్రిల్ 12న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దీనిపై సరైన అవగాహన లేక బాధితుల్లో చాలామంది సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రమాదం జరిగిన 90 రోజుల్లోగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. బాధితులు తహసీల్దారు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో పరిహారానికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తు ఫారం కలెక్టరేట్, రవాణాశాఖ కార్యాలయాల్లో లభిస్తుంది. ఇందులో ఫారం-1, 4ను పూర్తి చేయాలి. క్షతగాత్రులు ఫారం-1లో వ్యక్తి గత వివరాలు, ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం, గాయాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలి. పోలీసు ఎఫ్ఐఆర్, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు అందజేయాలి. మృతులకు సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రం అందించాలి. ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందితే ఫారం-4 తోపాటు వైద్యశాల నుంచి తీసుకున్న బిల్లులు జత చేయాలి. ప్రమాదం సంభవించిన మూడు నెలల్లోగా కారణమైన వాహన వివరాలు తెలియకపోతే హిట్ అండ్ రన్ కేసుగా పోలీసులు పరిగణిస్తారు. కేసు వివరాలు తహసీల్దారుకు పంపిస్తారు. బాధితులు, మృతుల కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోకపోయినా తహసీల్దారు సుమోటాగా తీసుకుని పరిహారం వచ్చే విషయాన్ని వారికి తెలియజేస్తారు.

15 రోజుల్లోగా పరిహారం

ఈ కేసుల్లో పరిహారం అందించేందుకు కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రాంతాన్ని తహసీల్దారు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికను ఆర్డీవోకి పంపిస్తారు. ఆర్డీవో ఫారం-2ను జత చేసి కలెక్టర్‌కు పంపుతారు. కలెక్టర్, ట్రాఫిక్, రవాణా, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన కమిటీ దీనిని ఆమోదిస్తుంది. అక్కడ నుంచి సాధారణ బీమా కౌన్సిల్‌కు పంపి బాధితుల బ్యాంకు ఖాతాలో 15 రోజుల్లోగా పరిహారం నగదు జమ చేస్తారు. హిట్ అండ్ రన్ కేసుల బాధితులను ఆదుకోవటానికి కేంద్రం తెచ్చిన కొత్త పథకంపై వాహనదారులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా రవాణా శాఖాధికారి పరంధామరెడ్డి తెలిపారు. మృతులు, క్షతగాత్రులకు బీమా పరిహారం అందేలా పోలీసు, రెవెన్యూ శాఖలతో కలిసి సమన్వయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

యువశక్తి.. సమాజానికి దీప్తి

పంచాయతీకి ఒక యూత్ క్లబ్ ఏర్పాటుకు సన్నాహాలు

యువత దేశానికి విలువైన సంపద. వారు సరైన మార్గంలో పయనిస్తూ సమాజ సేవలో భాగస్వాములైతే అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యావంతులైన యువతతో యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేసి గ్రామీణులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించే ప్రణాళిక సిద్ధమైంది. ప్రతి పంచాయతీలో ఓ యూత్ క్లబ్ ఏర్పాటు చేయనున్నారు.

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 786 యూత్ క్లబ్‌లున్నాయి. పల్నాడు జిల్లా పరిధిలో 247 ఏర్పాటయ్యాయి. క్లబ్ ఏర్పాటు చేసి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉన్నవే ఎక్కువ. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీకి ఒక యూత్ క్లబ్ ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి. జిల్లాలోని 530 పంచాయతీల్లోనూ వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో యూత్ క్లబ్‌లో 15 మంది సభ్యులు ఉంటారు. ఎక్కువమంది యువకులు ముందుకొస్తే ఎన్నైనా ఏర్పాటు చేసుకునే అవకాశం ఇచ్చారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్‌తో పాటు క్రీడల్లో ప్రోత్సహించే విధంగా బ్లాక్ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. 18-29 ఏళ్లలోపు వయసు ఉండి సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్న వారిని వలంటీర్లుగా నియమించి వారితో ప్రభుత్వ పథకాలపై ప్రచారం, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత, వ్యాధులపై అవగాహన, రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వారికి నెలకు రూ.5 వేలు గౌరవ వేతనంగా అందిస్తారు. ఆపదమిత్ర శిక్షణ పొందిన యువత సేవల్ని విపత్తుల సమయంలో ఉపయోగించుకుంటారు.

- సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ, దాచేపల్లి, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, మాచర్ల, దాచేపల్లి, అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ, ముప్పాళ్ల, నాదెండ్ల, యడ్లపాడు, కారంపూడి తదితర ప్రాంతాల్లో యువజన సంఘాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి. యువతలో ప్రేరణ నింపి వారితో యూత్ క్లబ్‌లు ఏర్పాటుచేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లనున్నారు. ఆదర్శ యువజన సంఘాలకు ప్రోత్సాహకాలతోపాటు యువజన దినోత్సవం, ఆగస్టు 15, జనవరి 26 సందర్భంగా అవార్డులు అందజేయనున్నారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేలా రాష్ట్ర, జాతీయస్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు. యువ చైతన్యం, సహజ హితం లక్ష్యంగా మేరా యువ భారత్ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆ విభాగం ఉమ్మడి గుంటూరు జిల్లా బాధ్యురాలు కిరణ్మయి తెలిపారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి పంపులు, బోర్లు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. అధికారులు బృంద స్ఫూర్తితో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానిదేనని పేర్కొన్నారు. దివ్యాంగులు, ఎస్టీల సమస్యలపై ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. జేసీ భావన మాట్లాడుతూ కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రవేశపెట్టిన సేవా సేతు వినూత్న కార్యక్రమమన్నారు. సేవా సేతులో ఎక్కువ మంది భాగస్వాములు కావాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న పాల్గొన్నారు.



(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (28 ఫిబ్రవరి & 1 మార్చి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
చిరునామా: ఈనాడు కార్యాలయం, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

బాపట్ల ఆర్డీవో అదనపు బాధ్యతల స్వీకరణ

రేపల్లె అర్బన్: బాపట్ల ఆర్డీవో గ్లోరియా రేపల్లె ఆర్డీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. రేపల్లె రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. మార్చిలో పట్టాదారు పుస్తకాల పంపిణీకి అధికారులకు సూచనలు చేశారు. నిర్దేశిత భూముల సమస్యలను పరిష్కరించి జాబితాలను సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలను పరిష్కరించేలా దృష్టి సారించాలని ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు. తహసీల్దార్లు మోర్ల శ్రీనివాసరావు, మేకా శ్రీనివాసరావు, పద్మావతి, నాంచారయ్య, నెహ్రూబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ మెరైన్ సంస్థకు 2.41 ఎకరాలు కేటాయింపు

బాపట్ల: చీరాల మండలం కావూరివారిపాలెంలో 2.41 ఎకరాల ప్రభుత్వ భూమిని రూ.48.20 లక్షలకు ఏపీఐఐసీ ద్వారా రాయల్ మెరైన్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాయల్ మెరైన్ సంస్థకు ప్రభుత్వ భూమి కేటాయించాలని 2025 మే 20న కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు వెళ్లాయి. జనవరి 7న సీసీఎల్ఏ ప్రతిపాదనలు పరిశీలించి ఆమోదం తెలిపింది. దీంతో ప్రభుత్వం ఆ భూమిని కేటాయిస్తున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: కావూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం జిల్లాలోని అర్హులైన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం బాపట్లలోని తన కార్యాలయంలో ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ కె.విజయలక్ష్మితో కలిసి గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. గురుకుల పాఠశాలలో బాలికలకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రులు గమనించి, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో 80 సీట్లు, 6, 7, 8, తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను మార్చి 31లోపు ఆన్‌లైన్ ద్వారా పంపాలన్నారు. ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద 100 కు పైగా పడకల ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్
అఫిలియేటెడ్ కొట్టక్కల్ ఆర్య వైద్యశాల (కేరళ)
కీళ్ళనొప్పులు, డిస్క్‌ప్రాబ్లమ్స్, పక్షవాతం, చర్మవ్యాధులు, సెక్స్ సమస్యలు
డా॥ కొండా వేంకటేశ్వర్లు
ఆయుర్వేద & కేరళ పంచకర్మ వైద్య నిపుణులు
AYURVEDIC Body Massage & Steam Bath
మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వంటి వ్యసనాలకు కౌన్సిలింగ్ & చికిత్స
భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక, యమ్.జి. ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు. 94408 70099

జనుము రైతుకు దక్కని ధర

దిగుబడులు తగ్గడంతో పాటు కొనేవారు లేరని వేదన

మార్టూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే

విత్తనాలను జల్లెడ పడుతున్న కూలీలు

ప్రతికూల వాతావరణంలోనూ రైతులకు అండగా నిలిచే పంట జనుము(జూట్). తక్కువ పెట్టుబడితో ఆశించిన దిగుబడులు, మార్కెట్‌లో అధిక ధర పలకడంతో మెట్ట ప్రాంత కర్షకులకు నల్లబంగారంగా పేరుగాంచింది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో రెండు దశాబ్దాలుగా ఈ సాగుకు పెట్టింది పేరు. ప్రస్తుతం పెట్టుబడి భారం అధికమై దిగుబడులు సన్నగిల్లడంతో పాటు ధరలేక అప్పుల ఊబిలో కూరుకుపోయామని రైతులు వాపోతున్నారు.

ఈ ఏడాది మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల రైతులు 4,500 ఎకరాల్లో జనుమును సాగు చేశారు. అధిక వానలు, వర్షాభావ పరిస్థితులు తట్టుకుని తగిన దిగుబడులు వచ్చే ఈ పంట ఈ ఏడాది సాగుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఎకరాకు కేవలం 4-6 క్వింటాల దిగుబడులు రావడమే ఇందుకు కారణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.45 వేలు పెట్టుబడి పెట్టగా ప్రస్తుత మార్కెట్‌లో క్వింటా రూ.8 వేలు పలకడంతో నష్టాల ఊబిలో కూరుకుపోయామని ఆందోళన చెందుతున్నారు.

జనుము విత్తనాలకు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో మంచి గిరాకీ ఉండటంతో పలువురు కోల్‌కతా వ్యాపారులు గుంటూరు, ఒంగోలు, చిలకలూరిపేట ప్రాంతాల్లో రోజులపాటు మకాంవేసి స్థానిక కమీషన్ దారులతో గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు చేసి, కోల్‌కతాకు ఎగుమతి చేస్తారు. అక్కడ నుంచి మంచి గిరాకి ఉన్న వీటిని పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తారు. మార్చి తొలి వారం వరకు ఈ వ్యాపారులు ఇక్కడ ఉండి అందుబాటులో ఉన్న విత్తనాలను కొనుగోలు చేస్తారు. ఆ తరువాత మిగిలినది ఏం చేసుకోవాలో పాలుపోక రైతులు అయోమయంలో పడుతున్నారు. ప్రస్తుతం 200 లారీల సరకు రైతులు పండించగా ఇతర ప్రాంత వ్యాపారులు సుమారు 125 లారీల సరకును కొనుగోలు చేసి ఎగుమతి చేశారు. ఇంకా రైతుల వద్ద 75 లారీల నిల్వలు పేరుకుపోయాయి. ఈ పరిస్థితుల్లో వారు కొనకపోతే తాము పండించిన పంటను రోడ్ల వెంట పారబోయడం మినహా చేసేది ఏమీలేదని వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి: వెంకటేష్, రైతు

రెండు దశాబ్దాలుగా మా ప్రాంత రైతులు జనుమును నల్ల బంగారంగా భావించి సాగు చేస్తున్నారు. మూడు నాలుగేళ్ల క్రితం క్వింటా రూ.24 వేలు పలికింది. కాలానుగుణంగా విస్తీర్ణం తగ్గడం, దళారుల బెడద పెరిగి ధరలు పడిపోవడంతో ఈ సాగును రైతులు క్రమంగా వదిలేస్తున్నారు. ఎకరాకు రూ.20 వేల కౌలు చెల్లించి, మరో రూ.25 వేలు పెట్టుబడి పెచ్చిస్తే కేవలం ఐదు క్వింటాళ్ల దిగుబడి రాలేదు. ప్రస్తుతం గ్రామాల్లో కొనుగోలుదారులు కనిపించడం లేదు. ప్రభుత్వం జూట్‌ను పరిగణనలోకి తీసుకుని మద్దతు ధర కల్పిస్తే అప్పుల ఊబి నుంచి బయటపడతాం.

దివ్యాంగులకు నూరు శాతం రాయితీపై వాహనాలు

మాట్లాడుతున్న జేసీ భావన

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం నూరు శాతం రాయితీపై మూడు చక్రాల మోటారు వాహనాలు అందజేస్తోందని జేసీ భావన అన్నారు. శుక్రవారం లబ్ధిదారుల ఎంపికకు కలెక్టరేట్లో మౌఖిక పరీక్ష నిర్వహించారు. వాహనాల కోసం మొత్తం 109 దరఖాస్తులు వచ్చాయి. 92 మంది అభ్యర్థులు మౌఖిక పరీక్షకు హాజరయ్యారు. జేసీ మాట్లాడుతూ జిల్లాకు 60 వాహనాలు కేటాయించినట్లు తెలిపారు. మహిళలకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకారం వాహనాలు కేటాయిస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ సువర్ణ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ జాతీయ సాహస శిబిరానికి ఎంపిక

ఉమను అభినందిస్తున్న ప్రిన్సిపల్ హిమబిందు

బాపట్ల, న్యూస్‌టుడే: హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం మనాలిలో నిర్వహించే ఎన్‌సీసీ జాతీయ సాహస శిబిరానికి బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల క్యాడెట్ ఉమ ఎంపికైంది. జాతీయ శిబిరానికి ఎంపిక చేసేందుకు గుంటూరులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో 40 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. ఉమ ప్రతిభ చూపి ఏప్రిల్ 17 నుంచి 26 వరకు నిర్వహించే శిబిరంలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఉమను కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, వైస్ ప్రిన్సిపల్ పావని, సీఈసీ విభాగాధిపతి వెంకటేశ్వర్లు, ఎన్‌సీసీ అధికారి నవీన అభినందించారు.

పుట్టగొడుగుల పెంపకంతో ఆదాయం

మహిళా రైతుకు సామగ్రి అందజేస్తున్న ఆచార్యురాలు ప్రసన్నకుమారి

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో మహిళా రైతులు పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆదాయాన్ని పొందాలని ఏజీ కళాశాల మొక్కల తెగుళ్ల విభాగాధిపతి, ఆచార్యురాలు వి.ప్రసన్నకుమారి అన్నారు. మర్రిపూడి తోటపాలెంలో ఎస్జీ రైతులకు శుక్రవారం పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగుల్లో అధిక పోషక విలువలు ఉంటాయని తెలిపారు. ఇంటి వద్దే సులభంగా పెంచవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఏజీ బీఎస్సీ నాల్గో సంవత్సరం విద్యార్థులు పుట్టగొడుగుల పెంపక విధానాన్ని రైతులకు వివరించారు. మహిళా రైతులకు సంచి, విత్తనాలు, బావిస్టిన్ సంచి, పుట్టగొడుగుల సాగు పుస్తకాన్ని పంపిణీ చేశారు. సహాయ ఆచార్యులు అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నేతలు

మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు కోరారు. మార్టూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. టెట్ మినహాయించాలని డిమాండ్ చేశారు. తాలూకా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, వినతిపత్రం అందజేశారు. నాయకులు మాదుగుల సుబ్బారావు, బుర్రా, వీరయ్య, జయకుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

పాల ప్యాకెట్ పరిశీలిస్తున్న ఆహార భద్రతా తనిఖీ అధికారి ప్రణీత్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పాలు కల్తీ చేసి విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆహార భద్రతా తనిఖీ అధికారి ప్రణీత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాల డిపోల్లో ఆయన తనిఖీ చేశారు. ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పాలనే విక్రయించాలన్నారు. నిల్వ ఉంచిన, పాడైపోయిన పాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

అటల్‌జీ ప్రయోగశాలలతో విద్యార్థుల్లో సృజన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

సైన్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తి అంకురించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు అక్కరకొస్తున్నాయి. 2020లో కేంద్ర సహాయంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. జిల్లాలో రూ.1.10 కోట్లతో 11 ఉన్నత పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. వీటిలో ఎనిమిది ప్రభుత్వ, మూడు ప్రైవేటు పాఠశాలలున్నాయి. ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ఆవిష్కర్తలుగా మలిచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మెంటార్ పోస్టులను సైతం భర్తీ చేసింది. వారంలో ఒకసారి వీరు పాఠశాలలకు వెళ్లి తరగతులు నిర్వహించి, ప్రయోగాలు చేస్తారు. ఒక్కో పాఠశాలలో రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వీటితో పాటు ఇతర వసతుల కోసం మరో రూ.2 లక్షలు మంజూరు చేశారు. పక్కాగా ప్రయోగాలు చేపట్టి వీటికి చెందిన నిర్వహణ పత్రాలు అధికారులు అందిస్తే ఏటా మరో రూ.2 లక్షలు అందజేస్తారు. కానీ కొన్నిచోట్ల ఈ పత్రాలు సక్రమంగా పంపకపోవడంతో ఈ ప్రత్యేక నిధులు మంజూరు కావడం లేదు. ప్రస్తుతం జిల్లాలో సూర్యలంక కేంద్రీయ విద్యాలయం, కొల్లూరు మండలం చిలుమూరు శ్రీరామ రూరల్ కళాశాల, యద్దనపూడి, చెరుకుపల్లి, గుళ్లపల్లి, కొల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలు, నగరంపాలెం, యద్దనపూడి సాంఘిక సంక్షేమ పాఠశాలలు, చీరాలలో ప్రైవేటు పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయి.

★ అటల్ ల్యాబ్‌లతో పాటు జిల్లాలో మరో 12 ఉన్నత పాఠశాలల్లో స్టెమ్ ల్యాబ్‌లు, 28 చోట్ల ఏఐ అండ్ రోబోటిక్స్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చాయి. పలు కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద స్టెమ్ ల్యాబ్ ఏర్పాటుకు సహకరించాయి. కేంద్రం నిధులతో ఏఐ ప్రయోగాలు నడుస్తున్నాయి. ★ జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 ఉన్నత పాఠశాలలు ఉండగా... అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు నడుస్తున్నాయి. ఏడాది పొడవునా ఇందులో పరికరాలను దుమ్ము దులిపే వారు లేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి ల్యాబ్‌ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి సాదిక్ తెలిపారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి, సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు.

హైడ్రో పోనిక్స్ సాగుతో లాభాలు

రైతుకు హైడ్రో పోనిక్స్ కిట్ అందజేస్తున్న ఏడీ స్మిత్

బాపట్ల, న్యూస్‌టుడే: హైడ్రో పోనిక్స్ విధానంలో తక్కువ విస్తీర్ణంలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరల సాగు ద్వారా రైతులు లాభాలు సాధించాలని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఏడీ డీడీ స్మిత్ అన్నారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు హైడ్రో పోనిక్స్ కిట్లు పంపిణీ చేశారు. ఆధునిక సాగు పద్ధతిలో నేలకు బదులు మొక్కల వేర్లకు అవసరమైన పోషకాలు నేరుగా అందించి తక్కువ నీటితో ఏడాది పొడవునా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఆధునిక సాగు విధానం సమన్వయకర్త, ఆచార్యురాలు కృపావతి, ఆచార్యులు రవిబాబు, విష్ణువర్ధన్, అశోక్‌కుమార్, లావణ్య, ఏడీఏ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఉప్పు రైతు మృతి



పల్లపోలు శ్రీకాంత్ (పాత చిత్రం)

చినగంజాం, న్యూస్‌టుడే: ఉప్పు కొఠారుల వద్ద విద్యుదాఘాతంతో సోపిరాల గ్రామానికి చెందిన ఉప్పు రైతు పల్లపోలు శ్రీకాంత్ (40) మృతిచెందారు. అందిన సమాచారం మేరకు... రోజూ మాదిరిగానే ఉప్పు కొఠారుల్లో పని చేసేందుకు భార్యాభర్తలు శ్రీకాంత్, శేషుకుమారి శుక్రవారం ఉదయం వెళ్లారు. కొంత పనిచేసుకొని ఇంటికి వచ్చారు. నీరు పెట్టేందుకు మధ్యాహ్నం శ్రీకాంత్ ఒక్కరే వెళ్లారు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఎంతకీ శ్రీకాంత్ నుంచి స్పందన రాలేదు. దీంతో భార్య వచ్చి కొఠారుల వద్ద పరిశీలించగా అప్పటికే శ్రీకాంత్ విద్యుదాఘాతానికి గురై మృతిచెంది, నీళ్లలో పడి ఉన్నాడు. గట్టుపై వెళుతుండగా వాలి ఉన్న సర్వీసు వైరు తగిలినట్లు భావిస్తున్నారు. తమకు ఆధారమైన కుమారుడు మృతితో శ్రీకాంత్ తల్లిదండ్రులు, భార్య, ఇద్దరి పిల్లల రోదనలు ఆపడం ఎవరి వల్ల కాలేదు. గ్రామంలోని అందరినీ ఆప్యాయంగా పలకరించే శ్రీకాంత్ అకాల మృతికి బంధువులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కారు ఢీకొని వృద్ధుడి దుర్మరణం



పీటర్ పాల్ (పాత చిత్రం)

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా అడుసుమల్లికి చెందిన కట్టా పీటర్‌పాల్ (71) ఆరోగ్యం బాగలేనందున శుక్రవారం పెదనందిపాడు పీహెచ్‌సీకి వచ్చి వైద్యునికి చూపించుకుని తిరిగి ద్విచక్రవాహనంపై అడుసుమల్లి బయలుదేరారు. ఈ క్రమంలో గార్లపాడు అడ్డరోడ్డు సమీపంలో పర్చూరు నుంచి పెదనందిపాడు వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొంది. కుడి కాలు తెగిపోయింది. 108 వాహనంలో ఆయన్ను ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పీటర్ పాల్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుమారుడు ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

డీసీఎంఎస్ అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లు

గుంటూరు, న్యూస్‌టుడే: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ 2026-27 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లకు మహాజన సభ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అధ్యక్షతన కన్నావారితోటలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మహాజన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ సొసైటీ ద్వారా మరిన్ని వ్యాపార కార్యకలాపాల నిర్వహణ దిశగా ముందుకు తీసుకెళ్లి, గుంటూరు డీసీఎంఎస్‌ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గం, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే అది సాధ్యమవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని సొసైటీ ఆస్తులను పరిరక్షించుకోవడంతో పాటుగా, ప్రతి నెలా స్థిరమైన ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

వీఆర్వోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కారంచేడు, న్యూస్‌టుడే: వేటపాలెం మండలం దేశాయిపేట-4 గ్రామ సచివాలయ వీఆర్వో డిప్యుటేషన్‌పై వెళ్లి పందిళ్లపల్లిలో పనిచేస్తూ నిబంధనలకు భిన్నంగా వ్యవహరించారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామానికి చెందిన కొల్లా సుబ్బారాయుడు శుక్రవారం తెలిపారు. కుంకలమర్రు సచివాలయంలో-2లో గ్రేడ్-2 వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వీఆర్వో అమూల్య 2024 డిసెంబర్ 23న డిప్యుటేషన్‌పై వేటపాలెం మండలం దేశాయిపేట-2 సచివాలయానికి వెళ్లి, అక్కడ నుంచి పందిళ్లపల్లి సచివాలయం-1,2లో అంతర్గత బదిలీ అయ్యారని, కలెక్టర్ ఆదేశాల ప్రకారం డ్యూటీ సర్టిఫికెట్‌ను దేశాయిపేట నుంచి అందించాల్సి ఉండగా పందిళ్లపల్లి నుంచి అందిస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేసి, చట్టాన్ని అతిక్రమించినందుకుపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన వివరించారు.

విద్యార్థిని మృతిపై అనుమానాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: గుంటూరులోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న సహస్ర(21) ప్రమాదవశాత్తు వాడరేవు-పిడుగురాళ్ల 167ఏ రోడ్డులో విజయనగర్ కాలనీ వద్ద నిలిచిన లారీని తన స్కూటీతో ఢీకొనడంతో గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే. సహస్ర ఇంత దూరం ఎందుకు వచ్చింది... దీని వెనుక ఎవరు ఉన్నారనే దానిపై తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులపై తమకు అనుమానం ఉన్నట్లు పోలీసులతో చెప్పినట్లు సమాచారం. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం శుక్రవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

నరసరావుపేట క్రీడలు,న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా ఖోఖో పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్రీడా పోటీలతో బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 155, 164, 175 చికెన్ విత్ స్కిన్ - 300 చికెన్ స్కిన్‌లెస్ - 310.

ముగ్గురు కూలీలకు గాయాలు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన శుక్రవారం ముప్పాళ్ల వద్ద చోటుచేసుకొంది. స్థానికుల వివరాల ప్రకారం... బాపట్ల జిల్లా పాపాయిపాలేనికి చెందిన కూలీలు ఆటోలో ఈదుమూడి సమీప పొలాల్లో శనగ కోతకు వచ్చారు. పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామం వెళుతుండగా మద్దిరాలముప్పాళ్ల వద్ద హైలెవల్ బ్రిడ్జి పైకి ఆటో ఎక్కలేక పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు:- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

VIDYANAGAR

గుంటూరు, నవభారత్ నగర్‌లో 1000 గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్రదించండి: ✆ 9704894583.

GENERAL

గోల్డెన్ సాండ్స్ బాపట్ల బీచ్ రిసార్ట్స్ నందు గల ప్లాట్ నెం.44 క్లబ్ హౌస్ దగ్గర 444.4 చ.గ.ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98851 88899.

NH-16 (బాపట్ల జిల్లా) కసగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707చ॥గ॥ (14.5 సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ.11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

గుంటూరు- న ర స రావుపేట రోడ్, పేరేచర్ల వద్ద 30 ఎకరాల CRDA & RERA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్లు. స్పాట్ రిజిస్ట్రేషన్‌తో. లోన్ సౌకర్యం. ✆ 9849886249.

LEASE

GENERAL

గుంటూరు మిర్చి యార్డ్ సమీపంలోని 720 స్క్వేర్ యార్డ్ భూమి లీజుకు ఇవ్వబడును. మరిన్ని వివరాల కొరకు: 9880282281

FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.
✆ 80082 45858 98487 06678

TO LET

COMMERCIAL

OFFICE Premises is available in Sailok Complex, 1st Floor at 6/1 Arundelpet, Guntur. With fecilities of AC, Lift & Bath Room, Contact Cell 92484 94407.

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్‌మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

గుంటూరు లక్ష్మీపురం 3వలైనులో కమర్షియల్ బిల్డింగ్ 2ఫ్లోర్స్ ఈచ్ ఫ్లోర్ 1740sft. బ్యాంక్స్/సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ ఆఫీసు/షోరూంలకు అద్దెకు. ✆ 9849900303.

JOBS

Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 98499 89951.

Wanted Accountant for Gold Show Room at Guntur. Should have experience at least 3 years. ✆ 72074 32943.

Micro Lab, Guntur is hiring experienced Microbiology Technician and Sample Collection Boy. Salary:35k / 18k. Cont:9441356804.

WANTED Proof Readers. Qua: Any Degree with Eng. Medium, Maxmuller Publication, Gorantla, Guntur. ✆ 94941 61313.

TATA కంపెనీలో లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్‌లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 9908985109.

పల్లపాడు, బెజాత్‌పురం, రావెల, పొన్నెకల్లు, జొన్నలగడ్డ, మల్లాది, అమరావతి, కర్లపూడి, మోతడక, నిడుముక్కల, తుళ్ళూరు, బడేపురం, తాడికొండ, నంబూరు, కంతేరు, కొప్పురావూరు, వెనిగండ్ల, దొండపాడు, అనంతవరప్పాడు, నెక్కల్లు మరియు పరిమి గ్రామాలలో ప్రముఖ విద్యాసంస్థ కోసం పనిచేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్. సంప్ర: 87126 18882, గుంటూరు.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌చార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం॥ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వవబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

MS Office, Excel, టైపింగ్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ (M) కావలెను. ✆ 8977254736, 9490157852 ఆటోనగర్, తెనాలి.

రాజధాని రాయల్ భూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. 10th పాస్ / ఫెయిల్, జీతం: 13000 to 60000 & ఇన్సెంటివ్. ✆ 70137 05436.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22సం॥రాల నుండి 40 సం॥రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, స్టాఫ్ (స్త్రీలు, పురుషులు) కావలెను. 10th పాస్, జీతం: 15000 వరకు + బోనస్. ✆ 94408 70099.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: సీనియర్ బ్యాచ్ ఇన్‌చార్జీలు, లింగం: పురుషులు మాత్రమే, విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 25 సం॥ల నుండి 45 సం॥రాల మధ్య ఉండవలెను. నెలకు జీతం:16000 వరకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 9248722246.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యునర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

చంద్రశేఖర్ ఆజాద్ సేవలు మరువలేనివి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: చంద్రశేఖర్ ఆజాద్ సేవలు మరువలేనివని ఆయన ఎప్పుడూ భారతీయుల హృదయాల్లో బతికే ఉంటారని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీసీ సాయిబాబు అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎంఈవో కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ అందరికీ స్ఫూరిగా నిలాచారన్నారు. న్యాయవాది భాస్కరరావు పాల్గొన్నారు.

ఆజాద్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సాయిబాబు

చిట్టి బుర్రలు.. వినూత్న ఆలోచనలు

వేమూరు, చుండూరు, న్యూస్‌టుడే: చిట్టి బుర్రలకు వినూత్న ఆలోచనలు వచ్చాయి. ఉపాధ్యాయుల సహకారంతో పలు నమూనాలు తయారు చేసి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించి బహుమతులు సాధించారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా కొందరు విద్యార్థులు వారు తయారు చేసిన వాటి గురించి వివరించి భవిష్యత్తులో ఏమి కావాలో వివరించారు.

శాస్త్రవేత్త కావాలి

నా తండ్రి కాసిం ఖాన్ నన్ను ఉన్నత స్థితిలో చూడాలని అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయన కోరిక మేరకు నేను సైన్స్‌పై ఆసక్తి పెంచుకున్నా. అదే స్ఫూర్తితో సైన్స్ ఉపాధ్యాయుని సూచనలతో రాత్రి పూట డ్రైవింగ్ చేస్తూ నిద్రలోకి జారుకునే డ్రైవర్లను ఆరు సెకన్లలో మేల్కొలిపే ఆటోమేటిక్ అలారాన్ని తయారు చేశాం. రానున్న రోజుల్లో మరింత శ్రద్ధ పెట్టి, ఉన్నత చదువులు చదువుకుని శాస్త్రవేత్త కావాలనుకుంటున్నా.
-పఠాన్ అయ్యూబ్‌ఖాన్, విద్యార్థి

సైన్సుపై పట్టు సాధించాలి

చదువుతో పాటు సైన్స్‌పై ఇంకా పట్టు సాధించి, సోషల్ ఇంజినీర్‌ను అవుతా. మా నాన్న శ్రీనివాసరావు వ్యవసాయ కూలి. ఆయన ప్రోత్సాహం, పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయుని సలహా మేరకు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నా. మా ప్రదర్శనకు ఎమర్జెన్సీ అండ్ సేఫ్టీ విభాగంలో ప్రథమ స్థానం లభించింది. **-నిడమానూరు సాయికుమార్, విద్యార్థి**

నేడు కౌన్సిల్ సమావేశం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో శనివారం ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరుగుతుందని కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. ఎజెండాలో పొందుపర్చిన 13 అంశాలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరుకావాలని కోరారు.

సైన్స్ ఉపాధ్యాయులకు సన్మానం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె శ్రీహంస జూనియర్ కళాశాలలో సైన్స్‌డేను పురస్కరించుకుని శుక్రవారం రసాలయ కళాసమితి ఆధ్వర్యంలో సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు గుత్తా పుల్లారావు, నల్లూరి అనంతలక్ష్మిని సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, కళా సమితి కార్యదర్శి కోడె గౌరీశంకర్, విశ్రాంత ఎంఈవో హరిబాబు, కరస్పాండెంట్ సత్యం పాల్గొన్నారు.

పది విద్యార్థులకు వసతుల కొరత

రేపల్లె అర్బన్, బాపట్ల, న్యూస్‌టుడే:

విద్యార్థి జీవితానికి తొలిమెట్టు పదోతరగతి. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల పరిధిలో 41 కేంద్రాలున్నాయి. వాటిలో 7,071 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఒక్కో గదికి 20 నుంచి 24 చొప్పున పిల్లలను కేటాయిస్తారు. పలు కేంద్రాల్లో గదులు, బెంచీల కొరత, సరైన తాగునీటి సదుపాయం లేదు. కొన్నిచోట్ల నాడు-నేడు కింద చేపట్టిన అదనపు తరగతుల భవన నిర్మాణ పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. పరీక్షల నాటికి పూర్తయ్యే అవకాశంలేదని తమకు ఇబ్బందులు తప్పవని విద్యార్థులు వాపోతున్నారు.

నల్లూరుపాలెంలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణం

తప్పని అవస్థలు

రేపల్లె మండలం నల్లూరుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 180 మంది పరీక్షలు రాయనున్నారు. వీరికి 9 గదులు అవసరం కాగా పాత భవనంలో ఏడు, నాడు-నేడు కింద పూర్తికాని భవనంలో రెండు గదులు ఏర్పాటు చేయనున్నారు. అసంపూర్తిగా నిలిచిన భవనానికి తలుపులు, కిటికీలు, విద్యుత్తు సదుపాయం లేదు. మండే ఎండకు అసౌకర్యానికి గురికాక తప్పదని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కూచిపూడిలో కొంతమంది రేకుల షెడ్డులో పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరైన మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేదు. పైగా పాత భవనంలోనే జంపని, వేమూరు, వరహాపురం విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. వేమూరు మండలం కుచ్చళ్లపాడు విద్యార్థులు కొల్లూరు మండలం అనంతవరం పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి రవాణా సౌకర్యం లేక పోవడం వల్ల తల్లిదండ్రులే తీసుకెళ్లాల్సిన పరిస్థితి. నాడు-నేడు పథకంలో భాగంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. దీంతో పంచాయతీ ఆధ్వర్యంలో సరఫరా అయ్యే నీటిని ట్యాంకుల్లో నింపి పిల్లలకు అందుబాటులో ఉంచుతున్నారు. అయితే వాటిని తాగేందుకు ఆసక్తి చూపక విద్యార్థులు ఇళ్ల నుంచే సీసాల్లో నీరు తెచ్చుకుని దాహార్తి తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల్లోనైనా శుద్ధజలాన్ని అందుబాటులో ఉంచుతారో లేదోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. శుద్ధజల ప్లాంట్లు పనిచేయని కేంద్రాల్లో మంచినీటి వసతి ఏర్పాటు చేస్తాం. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాం. **-శివబాబు, ఉపవిద్యాశాఖాధికారి బాపట్ల**

సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

అల్లూరు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: ప్రజలు చట్టాలను అనుసరించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అల్లూరులో గ్రామస్థులకు శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి తగిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఏఎస్సై రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

భట్టిప్రోలు: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం భట్టిప్రోలు, అద్దేపల్లి, వేమవరం, వెల్లటూరు, పల్లెకోన గ్రామాల మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా మసీదుల మత గురువులు రంజాన్ పండగ విశిష్టతను వివరించారు. ప్రతిఒక్కరూ తమ సంపాదనలో పేదలకు కొంత దానం చేయాలని సూచించారు.

కౌండిన్య IAS అకాడెమీ
SSC, RRB, IBPS మొ.లగు వాటికి కోచింగ్ క్లాసులు మార్చిలో ప్రారంభం. అత్యల్ప ఫీజు, అత్యుత్తమ ఫ్యాకల్టీ, పరిమిత సీట్లు. PS:అమ్మాయిలకు హాస్టల్ సౌకర్యం కలదు. త్వరపడండి.
వివరములకు సంప్రదించండి :
డా. ఇ.వి.నారాయణ, చైర్మన్, కౌండిన్య IAS అకాడెమీ, వెనిగండ్ల గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
సెల్ : 9966112933

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చెరుకుపల్లి నుంచి తెనాలి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. **-స్థానికులు, చెరుకుపల్లి**

✔ కొందరు బాధ్యతారాహిత్యంగా రోడ్డు పక్కనే వ్యర్థాలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **-కేజేప శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి -న్యూస్‌టుడే, చెరుకుపల్లి.**

? ఖాజీపాలెం పంచాయతీ పరిధిలోని నాంచారమ్మ ఆలయం వీధిలో ఇళ్ల మధ్యనే చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. **- లక్ష్మీపతి, ఖాజీపాలెం**

✔ పరిశీలించి వెంటనే తొలగిస్తాం. **- ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి, ఖాజీపాలెం న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

? చినమట్లపూడి ప్రభుత్వ వైద్యశాలకు సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. **-రమణ, స్థానికుడు**

✔ రహదారి పక్కన ఉన్న చెత్తను వెంటనే తొలగిస్తాం. **-కల్యాణి, కార్యదర్శి, చినమట్లపూడి -న్యూస్‌టుడే, నగరం**

? భట్టిప్రోలు మార్కెట్ యార్డు వద్ద మూడు రోడ్లు కలిసే మలుపు ప్రాంతంలో రాత్రి వేళల్లో వీధిలైట్లు కాంతి తగ్గి చీకటిగా ఉంటోంది. పెద్ద లైట్లు ఏర్పాటు చేయండి. **- గోపినాయుడు, భట్టిప్రోలు.**

✔ పెద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తాం. **- నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు -న్యూస్‌టుడే, భట్టిప్రోలు**

చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాలు

విద్యుత్తు వెలుగుల్లో దేవస్థానం

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: చందోలు చెన్నకేశవస్వామి విశ్వావసునామ వార్షిక కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామిని పెండ్లి కుమారుని చేయటం, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణం, బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేషవాహనంపై స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. భవనంవారిపాలెం వీరాంజనేయ భజన సమాజంతో భజన కాలక్షేపం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి కార్యక్రమాలు తిలకించారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

భ్రమరాంబ మల్లేశ్వరస్వామి..

అలంకరణలో మల్లేశ్వరస్వామి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం బిందుతీర్థం, స్వామిని పెళ్లి కుమారుడుని చేయడం, నిత్య బలిహరణ పూజలు జరిగాయి. రాత్రికి ధ్వజారోహణ నిర్వహించారు. 28న పుష్పసేవ, పొన్నమాను ఉత్సవం, మార్చి 1న జగాజ్యోతి, ఎదుర్కోల ఉత్సవం, కల్యాణ మహోత్సవం జరుగుతాయి. 2న దివ్య రథోత్సవం, 4న వసంతోత్సవం, సహస్ర దీపోత్సవం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

అమృతలూరు: సామగ్రి అందుకున్న విద్యార్థులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో 35 మంది పదో తరగతి పరీక్ష సామగ్రి అందజేశారు. కమిషనర్ కాకర్ల సాంబశివరావు, హెచ్ఎం శ్రీనివాసరావు, ఆదర్శ వేదిక ప్రతినిధులు కిశోర్‌బాబు, మోహనరావు, వెంకటేశ్వరరావు, సాయికృష్ణమాచార్యులు, నటరాజ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు: మూల్పూరు, తురుమెళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం దాత పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. అమృతలూరుకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి శంకరరావు జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసరావు సహకారంతో జరిగిన కార్యక్రమంలో వెంకటమురళి, రత్నప్రసాద్, భాస్కరరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరం: అద్దంకివారిపాలెం, పెద్దవరం గ్రామాల్లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సెయింట్ థెరెసా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పరీక్ష సామగ్రి అందజేశారు.

వ్యర్థాల నిర్వహణ ఊసేది

న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, స్వచ్ఛత వైపు అడుగులు పడాలని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచిస్తున్నా ఆచరణలో సాధ్యం కావడంలేదు. ఇంటింటికీ చెత్త సేకరణ అంతంత మాత్రంగానే జరుగుతోంది. తడి, పొడి వ్యర్థాల నిర్వహణ పూర్తిగా మూలనపడింది. సిబ్బంది కొరతకు తోడు క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ సరిగా లేక పోవటంతో ఏ గ్రామంలో చూసినా వ్యర్థాలను రోడ్ల పక్కన, ఊరి బయట కాలువ కట్టల మీద డంప్ చేసి దహనం చేస్తున్నారు. ప్రభుత్వం లక్ష్యం నెరవేరకపోగా కాలుష్యం ఎక్కువ అవుతోంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు అలంకార ప్రాయంగా మిగిలాయి.

నల్లమోతువారిపాలెంలో కాలువ కట్ట మీద దహనం చేస్తున్న వ్యర్థాలు

తగలబెట్టేస్తున్నారు

బాపట్ల మండలంలో మొత్తం 28 పంచాయతీలకు గాను 23 గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలున్నాయి. నందిరాజుతోట, చెరువుజమ్ములపాలెం, వెదుళ్లపల్లి గ్రామాల్లో మినహా మిగిలిన 20 పంచాయతీల్లో చెత్తను రోడ్లమీద, కాలువ కట్టల మీద పోగేసి దహనం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. అవి ఖాళీగా ఉండటంతో వాటిల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కర్లపాలెం మండలంలో 20 పంచాయతీలు ఉండగా 18 పంచాయతీల్లో చెత్త నిర్వహణ కేంద్రాలు నిర్మించారు. దమ్మనవారిపాలెం, యాజలి, కర్లపాలెం మినహాయించి మిగిలిన గ్రామాల్లో చెత్త నిర్వహణ అంతంత

కంపోస్టు ఎరువు తయారీ ఉత్తి మాట

మాత్రంగా ఉంది. దీనికి తోడు సిబ్బంది కొరత ఆయా గ్రామాల్లో వేధిస్తోంది. నందిరాజుతోటలో చెత్త సంపద కేంద్రంలో తయారు చేసిన కంపోస్టు ఎరువును స్థానిక రైతులకు కొనుగోలు చేస్తారు. అలాగే కర్లపాలెం మండలంలో దమ్మనవారిపాలెం, యాజలి గ్రామాల్లో రైతులు కంపోస్టు ఎరువును కొనుగోలు చేస్తారు. ఇలా కొద్ది గ్రామాల్లో మినహా మిగిలినచోట చెత్త నిర్వహణ కేంద్రాల అమలు సక్రమంగా లేదు. దీంతో గ్రామాల్లో ఏమూలకు వెళ్లిన చెత్త, బూడిద కుప్పలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోని చెత్త నిర్వహణపై అధికారులు దృష్టి ఉంచాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై బాపట్ల ఈవోపీఆర్డీ జి.రామకృష్ణ మాట్లాడుతూ ఇంటి పన్ను బకాయిలు వసూలు అయిన తర్వాత పూర్తి స్థాయిలో సంపద సృష్టిపై దృష్టి పెడతామని తెలిపారు.

దేవాలయాల నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ సహకారం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఆలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారం అందిస్తోందని, గ్రామస్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ కోరారు. టీటీడీ అందిస్తున్న ఈ పథకం ద్వారా 5 సెంట్లలో గుడి నిర్మాణానికి రూ.10 లక్షలు, 8 సెంట్లలో రూ. 15 లక్షలు ఆర్థిక సాయం అందించే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలు జిల్లా దేవాదాయశాఖ కార్యాలయంలో తెలుసుకోవచ్చని తెలిపారు. అన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

పోస్టుబాక్సులో ఉత్తరాలు వేస్తున్న నాయకులు, కార్యకర్తలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజబెత్ అన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలకు మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రాలకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలన్నారు. ప్రస్తుత నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు వేల సంఖ్యలో పోస్టు కార్డుల ద్వారా ఉత్తరాలు రాసి తపాలా బాక్సులో వేశారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుమలరెడ్డి, మున్సిపల్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి శామ్యూల్ దీక్షకు మద్దతు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న హరిత రాయబారులకు రూ.21 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లిప్తంగా వ్యవహరించటం తగదన్నారు. హెల్త్ అలవెన్స్ కింద రూ.6 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికుల వేతనాలు ఏడేళ్లుగా పెంచలేదన్నారు. పురపాలక కార్మికుల వేతనాలు గ్రామ పంచాయతీల్లో పని చేసే వారికి వర్తింపజేయాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని, మృతుల దహన సంస్కారాలకు రూ.20 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా నేతలు మజుందార్, శ్రీనివాసు, అగస్టీన్, ఇమ్మాన్యుయేల్, సురేష్ పాల్గొన్నారు.

చురుగ్గా దిండి బీచ్ రోడ్డు పనులు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దానిలో భాగంగా దిండి బీచ్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. కానీ రహదారి వసతి లేదు. గుర్తించిన ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేసింది. సముద్రం వరకు తారు రోడ్డు నిర్మించనున్నారు. పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పనులు సకాలంలో పూర్తయితే పర్యాటకులకు వెతలు తీరతాయి.

కొత్త ఓటర్లను జాబితాల్లో చేర్చండి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఎలక్టోరల్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన బీఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు.



పైప్‌లైన్ ఏర్పాటు

కూచినపూడి, (నిజాంపట్నం), న్యూస్‌టుడే: తీరంలో వేసవి రానున్న కారణంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. మంత్రి అనగాని ఆదేశాల మేరకు కూచినపూడి పంచాయతీలో మోటార్లు బిగించి, పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు పూర్తి అయితే వేసవిలో నీటి ఎద్దడి ఉండదు. ప్రజలకు తాగునీటి వెతలు ఉండవు.

శిథిల భవనం తొలగించండి

మండల పరిధిలోని తూర్పు పిన్నిబోయిన వారిపాలెంలో రోడ్డు పక్కన భవనం శిథిలావస్థలో ఉంది. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామం మధ్యలో ఉన్న భవనాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ శిథిల భవనాన్ని త్వరలో తొలగిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

అసంపూర్తి నిర్మాణం.. చొరవ చూపితే ప్రయోజనం

మండలంలోని అలకాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో గత తెదేపా ప్రభుత్వం స్త్రీ సంక్షేమ, ఉపాధి నిధులు రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనం ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. తుది దశ పనులు చేయడంలో గుత్తేదారుడి జాప్యంతో భవనం నిరుపయోగంగా మిగిలింది. అసంపూర్తి భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించటంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి పాలకులు స్పందించి భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

(c) eenadu

చీరాల

•చీరాల •పర్చూరు

అభివృద్ధికి నోచని ఉద్యాన వనం

పార్కులో నిరుపయోగంగా ఖాళీ ప్రాంతం

ఎంజీసీ కాలనీ(చీరాల గ్రామీణం),న్యూస్‌టుడే: చీరాల మండలం గాంధీనగర్ పంచాయతీ పరిధి ఎంజీసీ కాలనీలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు ఉద్యాన వనం అభివృద్ధికి దూరంగా ఉంది. 1981లో ఈ కాలనీకి శంకుస్థాపన చేయగా.. 1987లో ప్రారంభించారు. ఆహ్లాదకర వాతావరణం కోసం 25 సెంట్ల స్థలం కేటాయించి, అందులో పార్కును అభివృద్ధి చేశారు. దాదాపు పదేళ్ల వరకు బాగానే నడిచింది. ఇదే సమయంలో కొత్తగా పంచాయతీ ఏర్పాటు కాగా ఎన్నికల్లో గెలిచిన పాలకవర్గాలు క్రమంగా పార్కు నిర్వహణ మరవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. గత ప్రభుత్వ హయాంలో దీనిలోని అయిదు సెంట్ల స్థలాన్ని ఆరోగ్య ఉప కేంద్రం కోసం కేటాయించారు. అది పిల్లర్ల స్థాయిలో నిలిచిపోయింది. ఈ మధ్య కాలంలో పార్కు పునరుద్ధరణకు ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. దీంతో పార్కు పరిసరాలు కళావిహీనంగా మారాయి. ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఉద్యానవనానికి పూర్వ వైభవం తేవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కూలీలకు పనులు కల్పించాలి

మాట్లాడుతున్న డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ

పర్చూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద కూలీలకు 100 రోజులపాటు పని కల్పించాలని డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ చెప్పారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు జరిగిన 18వ విడత పనులపై సామాజిక తనిఖీ వేదిక నిర్వహించారు. 880 పనులకు ఆడిట్ బృంద సభ్యులు సేకరించిన వివరాలు వెల్లడించారు. ఏడాదిలో ఉపాధిహామీ పనులకు రూ.10 కోట్ల మేర ఖర్చుచేయగా, వేతన రూపంలో రూ.7 కోట్లు, సామగ్రి కింద రూ.3 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, హెచ్ ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, ఏపీవో బుల్లియ్య, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వీరరాఘవస్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

చీరాల అర్బన్: పట్టణంలోని శ్రీవేదవల్లి కనకవల్లి తాయార్ల సమేత శ్రీ వీరరాఘవస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాత్రికి గుడిలో వివిధ పూజలు చేశారు. ఈ ఉత్సవాలు మార్చి అయిదో తేదీ వరకు జరుగుతాయని చీరాల గ్రూప్ టెంపుల్స్ ఇన్‌ఛార్జి ఈవో పోతిని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్ మామిడాల శ్రీనివాసరావు, సభ్యులు పర్యవేక్షించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

అదిగో కాలనీ.. ఏదీ దారి?

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం బుర్లవారిపాలెం పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్, చీరాల వైపాస్, పొలాల మధ్య ప్రభుత్వ గృహాలను నిర్మించారు. నిరుపేదలకు దాదాపు 46 ఇళ్లు మంజూరు కాగా వీటిలో 42 వరకు నిర్మించారు. ఇప్పుడు అధిక శాతం మంది పనులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేశారు. ఇక్కడ నుంచే వీరికి కష్టాలు ప్రారంభమయ్యాయి. కూత వేటు దూరంలో జాతీయ రహదారి ఉన్నా.. అక్కడికి చేరుకోలేని పరిస్థితి. మధ్యలో మురుగు కాలువ అడ్డుగా ఉంది. దీనిపై చప్టా నిర్మాణానికి గతంలో అధికారులు రూ.5 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి పంపించినా.. నిధులు మంజూరు కాకపోవడంతో.. సమస్య కొనసాగుతోంది. వీరు ప్రస్తుతం పక్కనే ఉన్న బుర్లవారిపాలెం చేరి అక్కడ నుంచి ఎన్‌హెచ్ 167ఏ ద్వారా చీరాల, తోటవారిపాలెం, ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. దీనికి తోడు వీరిని నీటి సమస్య వేధిస్తోంది.

జాతీయ రహదారి - బుర్లవారిపాలెం ప్రభుత్వ కాలనీ మధ్య అడ్డుగా కాలువ

గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు వాటర్ ప్లాంటు నిర్మించి ఇంటింటికీ కుళాయిలు బిగించారు. కానీ ఆగంతకులు వాటిని అపహరించడంతో నీటిని వదలలేని పరిస్థితి ఉంది. కాలనీలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మొదట్లో ఇక్కడ నివసించిన వారు.. క్రమంగా విడిచి వెళుతున్నారు. అధికారులు ఇకనైనా కాలనీ కష్టాలు తీర్చాలని ఉన్నవారు కోరుతున్నారు.

గోదాం.. మరమ్మతులు చేయండి

గోదాం.. లోపల గోడ వద్ద ఇలా.. (అంతరచిత్రంలో)

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మార్కెట్ గోదాం రేకులు కొన్నిచోట్ల దెబ్బతిని, లోపల గుంతలతో శిథిలావస్థలో ఉంది. సుమారు 35 ఏళ్ల క్రితం దీన్ని నిర్మించారు. తొలుత ఈ గోదాం చీరాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉండేది. అనంతరం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోకి చేర్చారు. కొన్నేళ్లుగా దీన్ని సరిగా ఉపయోగించడం లేదు. ప్రస్తుతం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఇక్కడే ప్రారంభించారు. గోదాములో సగానికి పైగా రేకులు బాగా ఉండటంతో కొనుగోలు చేసే శనగలు పెట్టేందుకు సిబ్బంది సన్నద్ధమయ్యారు. గోదాం లోపల గుంతలు పూడ్చి, విద్యుత్తు సౌకర్యం కల్పించి మరమ్మతులు చేసి గతంలో మాదిరిగా ఉపయోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు. శిథిలావస్థకు చేరిన గోదాముకు కొద్ది దూరంలో తూర్పు వైపున మరో గోదామును సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించారు. దీనిలో పొగాకు నిల్వ చేశారు.

గుంతలో పడ్డామంటే అంతే సంగతి?

రహదారిపై గుంత

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: మండల పరిధి చెరుకూరు సమీపంలోని కొమ్మమూరు కాలువ వద్ద నుంచి రమణయపాలెం ఎత్తిపోతల పథకం వరకు వేసిన రహదారి ఏడాది తిరక్కుండానే గుంతలమయంగా మారడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెరుకూరు గ్రామ ప్రజల అభ్యర్థనతో అప్పటి కలెక్టర్ వెంకటమురళి ఆదేశాల మేరకు కిలోమీటర్ మేర రూ.39 లక్షలతో గత ఏడాది జులైలో రోడ్డుకు మరమ్మతులు చేశారు. ప్రస్తుతం రహదారి మీద పలుచోట్ల గుంతలు పడటంతో పాటు ఇరువైపులా వేసిన బరమ్స్ కుంగిపోయినట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై ఆర్ అండ్‌బీ శాఖ బాపట్ల డీఈ అరుణ బాబు వివరణ కోరగా గుత్తేదారుతో మాట్లాడి త్వరలో గుంతలు పడిన ప్రాంతంలో మరమ్మతులు చేపడతామని.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

నేడు లక్కవరంలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

మార్టూరు, న్యూస్‌టుడే: మండల పరిధి లక్కవరంలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించనున్నట్లు ఇసుకదర్శిలోని ఆయన క్యాంపు కార్యాలయ వర్గాలు శుక్రవారం రాత్రి తెలిపాయి. ఉదయం 8.30 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, కేలంపూడిలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం, 10.30 గంటలకు క్యాంపు కార్యాలయంలో 61 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తారని చెప్పారు. అనంతరం దివ్యాంగులకు ఉచిత ఎలక్ట్రికల్ సైకిళ్లను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేయడంతోపాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని వివరించారు.

యద్దనపూడి ఎంపీడీవోగా కృష్ణ

యద్దనపూడి, న్యూస్‌టుడే: ఎంపీడీవోగా పీటీవీ.కృష్ణ శుక్రవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న కృష్ణకు ఎఫ్ఏసీగా బాధ్యతలు అప్పగిస్తూ జడ్పీ సీఈవో ఉత్తర్వులు ఇచ్చినట్లు కృష్ణ తెలిపారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎంపీడీవో అఖిల్ జావెద్ గ్రూప్-1లో ఏసీగా ఎంపికవడంతో కృష్ణకు బాధ్యతలు అప్పగించారు. ఆయన్ను కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్జీఎస్ ఉద్యోగులు, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

మార్టూరు, న్యూస్‌టుడే: మండల పరిధి నాగరాజుపల్లిలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో వస్రాంనాయక్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడం వంటి సామర్థ్యాలను పరీక్షించి, ఉపాధ్యాయులకు విద్యాబోధనపై పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొబ్బేపల్లి వాసికి పురస్కారం

డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్యన్‌పడారియా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శరత్‌బాబు

మార్టూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో 11 ఏళ్లుగా చేస్తున్న నిరంతర కృషికి ఐఏఆర్ఐ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు దక్కిందని బొబ్బేపల్లి గ్రామానికి చెందిన పెంట్యాల శరత్‌బాబు శుక్రవారం తెలిపారు. దిల్లీలోని ఐఏఆర్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 35 మంది రైతులను ఎంపిక చేసి, పురస్కారాలు అందించగా రాష్ట్రంలో తనకు దక్కిందని వివరించారు. ఈ అవార్డును డైరెక్టర్ ఆఫ్ ఐఏఆర్ఐ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్యన్‌పడారియా చేతులమీదుగా అందుకున్నానని ఆయన వివరించారు.

పంట ఉత్పత్తులకు కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

అనంతవరంలో శనగల కొనుగోలు ప్రారంభించిన ఏవో కుమారి, తెదేపా నాయకులు

అనంతవరం(యద్దనపూడి), న్యూస్‌టుడే: రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఏవో కుమారి తెలిపారు. అనంతవరం, యద్దనపూడి గ్రామాల్లో శనగ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. క్వింటా మద్దతు ధర రూ.5,875 కల్పిస్తూ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా సేకరిస్తోందని తెలిపారు. రైతులు శనగ పంటల్లో 14 శాతం తేమ మించకుండా ఉండాలని, సీఎం యాప్‌లో నమోదు తప్పనిసరిగా ఏవో వెల్లడించారు. తొలుత ఆయా కేంద్రాల వద్ద కొబ్బరికాయలు కొట్టి రైతుల తరలించిన సరకును పరిశీలించి, కాటాలు వేశారు. తెదేపా నేతలు కనపర్తి నాగేశ్వరరావు, నల్లపనేని రంగయ్య చౌదరి, గుదే తారకరామారావు, కొరిటాల వంశీ, గన్నమనేని ప్రభాకర్‌రావు, రావిపాటి సీతయ్య పాల్గొన్నారు.

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మార్కెటు గోదాం (యార్డు) వద్ద శనగల కొనుగోలు కేంద్రాన్ని చింతగుంపల పీఏసీఎస్ ఛైర్మన్ బత్తుల శ్రీనివాసరావు ప్రారంభించారు. చినగంజాం డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షుడు పొద వీరయ్య, తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఏవో ఆర్.చంద్రశేఖర్, ఉప సర్పంచి చెరుకూరి రాఘవయ్య, పీఏసీఎస్ సీఈవో గంటా శేఖరబాబు, మాజీ ఛైర్మన్ తుమ్మలపెంట జయరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బండారు దానియేలు, నాగబాబు, వీరయ్య, శిఖరం సాంబశివరావు, ఎల్.రమ్య, కుసుమకుమారి రైతులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం... పవిత్రం

టోపీలు, సేమ్యా, ఖర్జూరం విక్రయాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు రోజుకు ఐదుసార్లు నమాజ్ చేస్తారు. ఈ సమయంలో ఉపవాసం ఉంటూ నీరసం లేకుండా దినసరి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శక్తినిచ్చే ఆహార పదార్థాలు స్వీకరిస్తారు. ఇందులో ఒకటి హలీమ్. దీన్ని స్థానికంగా తయారు చేసి అమ్ముతున్నారు. ఇక వీరికి అవసరమైన ఖురాన్, టోపీలు, దుస్తులు, ఖర్జూరం, అత్తరు, సేమ్యాలను ప్రత్యేకంగా పట్టణంలోని మసీదు కూడలిలో విక్రయిస్తున్నారు.

కొత్త ఓటర్లను జాబితాల్లో చేర్చండి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఎలక్టోరల్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన బీఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టరు ఆదేశాల మేరకు 90 శాతానికి చేరువయ్యేలా కృషి చేయాలన్నారు. ఈనెల శని, ఆది, మార్చిలో 8, 9 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కొత్త ఓటర్లను గుర్తించి, వారిని జాబితాల్లో చేర్చాలన్నారు. డీటీ లక్ష్మీకుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యానికి సీఎం సహాయనిధి నిధులు

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ పత్రం అందజేస్తున్న నేతలు

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: పేద ముస్లిం కుటుంబంలో కార్పొరేట్ వైద్యం అందక సతమతమవుతున్న ఓ మహిళ మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ చూపారు. ప్రభుత్వం ద్వారా సీఎం సహాయనిధికి సిఫార్సు చేయడంతో భారీగా నిధులు విడుదలయ్యాయి. కారంచేడు మండలం కుంకలమర్రుకు చెందిన రిజ్వానా వ్యవసాయ కూలీ. అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఆమెకు మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి, సీఎం సహాయ నిధికి సిఫార్సు చేశారు. దీంతో ఆమె అత్యవసర చికిత్స కోసం రూ.6 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాక పర్చూరు గ్రామానికి చెందిన కె.నాగేశ్వరరావుకు మెరుగైన వైద్యం కోసం రూ.56 వేలు విడుదల అయ్యాయి. శుక్రవారం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు బాధిత కుటుంబాల వారికి ఎల్వోసీ పత్రాలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు కామేపల్లి హరిబాబు, బంగారుబాబు, కొమ్మినేని వెంకట్, బి.అఖిల్ పాల్గొన్నారు.

రహదారి కీలకం.. అభివృద్ధికి దూరం

ఈపూరుపాలెం పోతురాజు శిల కూడలి వద్ద రోజూ ఇదే దుస్థితి

ఈపూరుపాలెం, జాండ్రపేట (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కీలకమైన రాష్ట్ర రహదారుల్లో గుంటూరు-బాపట్ల-చీరాల(జీబీసీ) రోడ్డు ఒకటిగా ప్రభుత్వం గుర్తించింది. కానీ అభివృద్ధికి మాత్రం అడుగులు ముందుకు పడటం లేదు. చీరాల నుంచి బాపట్ల మధ్య రాకపోకలు అధికంగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సులతో పాటు ఆటోలు, లారీలు బాగా తిరుగుతున్నాయి. దశాబ్దాల నుంచి ఈ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. గతంలో ఇది జాతీయ రహదారుల కింద ఉండేది. 216ఏ తోటవారిపాలెం మీదుగా వెదుళ్లపల్లి వైపు మళ్లడంతో తిరిగి ఈపూరుపాలెం ప్రాంతంలోని ప్రధాన రహదారిని రాష్ట్ర జాబితాలోకి చేర్చారు. నానాటికీ రద్దీ పెరుగుతున్నా.. అందుకు తగ్గట్లు రహదారిని వెడల్పు చేయకపోవడంతో తరచూ వాహనాలు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. ఈపూరుపాలెం పోతురాజు శిల కూడలి వద్ద ప్రతి రోజూ వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. సమస్యను చీరాల ఆర్‌అండ్‌బీ డీఈ నళిని దృష్టికి తీసుకెళ్లగా.. పీపీపీ విధానంలో ప్రభుత్వం ఈ రోడ్డును అభివృద్ధి చేసే యోచనలో ఉందని తెలిపారు. ఈ మేరకు ఇటీవల సర్వే సైతం నిర్వహించినట్లు చెప్పారు. చీరాల నుంచి ఒంగోలు ప్రధాన రహదారి సైతం అభివృద్ధికి నోచుకోవడంలేదు. జాండ్రపేట వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో తరచూ వాహనాలు అక్కడ నిలిపివేయాల్సిన పరిస్థితి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? పర్చూరు నుంచి చీరాల వెళ్లే మార్గంలోని ఉప్పుటూరు రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. మరమ్మతులు చేయాలి. - **సుబ్బయ్య, పర్చూరు** ✔ ఈ రహదారి పనులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపడతాం. - **శ్రీకాంత్, ఏఈ, ఆర్‌అండ్‌బీశాఖ**

– న్యూస్‌టుడే, పర్చూరు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ? ఇంకొల్లు-గొల్లపాలెం మధ్య ఆర్‌అండ్‌బీ రహదారి పలుచోట్ల గుంతలు పడి ద్విచక్ర వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. - **వి.ఆంజనేయులు, గొల్లపాలెం** ✔ రహదారి మరమ్మతులకు అంచనాలు వేసి, పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. – **శ్రీకాంత్, ఏఈ ఆర్‌అండ్‌బీ, ఇంకొల్లు**

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం:చినగంజాం, న్యూస్‌టుడే: కొత్తపాలెం పరిధిలోని సత్తాయిపాలెం (రాజ థియేటర్ వెనుక)లో వీధి దీపాలు వెలగడం లేదని సమస్యను పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన గ్రామ కార్యదర్శి ఆర్.వర్ధని సాయంత్రం పంచాయతీ ఒప్పంద విద్యుత్తు సిబ్బందిని పంపించి, దీపాలకు మరమ్మతులు చేయించారు.

5 నుంచి సెయింట్ ఆన్స్‌లో రజతోత్సవాలు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్చి 5, 6 తేదీల్లో రజతోత్సవాలతో పాటు జాతీయ టెక్నికల్ సింపోజియం నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్ బాబు మాట్లాడుతూ కాగిటో, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ క్విజ్, ఐడియా పిచ్చింగ్, కల్చరల్, హెకథాన్, ఫొటోగ్రఫీ, ఇస్టోర్స్, ఏఐ ఈవెంట్, స్పెషల్ బిల్డింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు రూ.5 లక్షల విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అక్రిడిటేషన్స్ డైరెక్టర్ డాక్టరు సి.సుబ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టరు వనమా దొర నాగసాయినాథ్, మేనేజరు ఆర్వీ రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయరూ..

గట్టువారి వీధిలో ఇలా..

పేరాల, న్యూస్‌టుడే: పట్టణంలోని 15వ వార్డు గట్టువారి వీధిలో బ్రహ్మంగారి చెట్టు నుంచి శాంతి థియేటర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఓ పక్కన పూర్తిగా దెబ్బతింది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఫలితంగా రోడ్డును ఆనుకొని ఉన్న డ్రైనేజీ సైతం దెబ్బతింటోంది. ఇటీవల ఈ దారిలోనే దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేసిన మున్సిపల్ అధికారులు ఇదే ప్రాంతంలో సమస్యగా మారిన రోడ్డు, మరుగు కాలువల మరమ్మతులు మాత్రం చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాడైన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

ఫిర్యాదుపై విచారణ

పత్రాన్ని చిన్నారుల నాయనమ్మకు అందజేస్తున్న మండల విద్యాశాఖాధికారులు

పర్చూరు, న్యూస్‌టుడే: తమ మనమళ్లు కొమరగిరి లీలాకృష్ణ, హర్షలకు తల్లికి వందనం నగదు జమకాలేదంటూ చిన్నారుల నాయనమ్మ మండల పరిధి కొత్తపాలెం గ్రామానికి చెందిన కొమరగిరి వెంకటరత్నం ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు.. వారు పథకానికి అర్హులైనప్పటికీ నగదు ఎందుకు జమకాలేదో వివరాలు సేకరించి నివేదిక పంపాలని మండల విద్యాశాఖాధికారులు ఎ.శివకోటేశ్వరరావు, పి.వెంకట్రామయ్యలకు సూచించారు. శుక్రవారం అధికారులు గ్రామానికి చేరుకుని చిన్నారుల వివరాలతో పాటు తెల్లరేషన్ కార్డులోని చిరునామాను, ఆధార్ కార్డులను పరిశీలించారు. ఆధార్ కార్డు అప్‌డేషన్ కాకపోవడం, తల్లి కొమరగిరి నాగమణి బల్లికురవ మండలం సోమవరప్పాడులో నివసిస్తుండటం, లీలాకృష్ణ పేరుతో ఆస్తి ఉన్నట్లు, హర్ష వివరాలు కార్డులో లేకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నివేదికను కలెక్టర్ కార్యాలయానికి ఎంఈవోలు పంపించారు.

ప్రజాదర్బారులో 40 అర్జీలు

చీరాల, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో 40 అర్జీలు వచ్చాయి. వాటిలో ఇంటిస్థలం కోసం 19, పింఛన్లకు 12, ఇతర సమస్యలపై తొమ్మిది వచ్చాయి. వీటిని ఆయా శాఖలకు పంపి ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, ఏఎంసీ డైరెక్టర్ పద్మిని, పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగమణి, పట్టణాధ్యక్షుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మేడూరికి అభినందన సభ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: కవిరాజు త్రిపురనేని రామస్వామి జాతీయ పురస్కారం పొందిన భారత హేతువాద సంఘ కార్యదర్శి మేడూరి సత్యనారాయణ అభినందన సభ మార్చి ఒకటిన నిర్వహించనున్నట్లు రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ ఉపాధ్యక్షుడు షేక్ బాబు తెలిపారు. ఇంకొల్లు ఆర్‌హెచ్‌సీలోని రావిపూడి వెంకటాద్రి సమావేశ హాలులో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సన్మానాలు, గ్రంథావిష్కరణలు, హేతువాద మానవవాద సాహిత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో భారత, ఏపీ హేతువాద సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, న్యూస్‌టుడే: విఠల్‌నగర్ ఫీడర్‌లైన్ మరమ్మతులు చేపడుతున్నందున శనివారం వైకుంఠపురం, విఠల్‌నగర్, విజిలీపేట ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.శంకర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొణికిలో నేత్రదానం

వెంకాయమ్మ (పాత చిత్రం)

కొణికి (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. కొణికి గ్రామానికి చెందిన గుత్తికొండ వెంకాయమ్మ(90) శుక్రవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ అవయవ నేత్రదాన సలహా సంఘ ప్రతినిధులు రామమోహనరావు, జెట్టి స్వామి పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బందిని పిలిపించి, మృతురాలి కార్నియాలు సేకరించారు. దాత కుటుంబ సభ్యులు సుబ్బారావు, ప్రసాద్, రవి, సుశీల, భారతమ్మ, పద్మ, అరుణలను రోటరీ ప్రతినిధులు కోటేశ్వరరావు, రాఘవరెడ్డి, నాగేశ్వరరావు అభినందించారు.

సర్వే ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

డీఆర్వోకు వినతి పత్రం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రతినిధులు కోరారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. పీఆర్సీలో చోటుచేసుకున్న అసంబద్ధ విధానాలను సవరించి, రీసర్వే విధుల్లో ఏర్పడిన ఇబ్బందులు తొలగించాలని జిల్లా సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.కల్యాణవర్మ, మహిళా కార్యదర్శి శివ దుర్గ, ఇతర ప్రతినిధులు కోరారు.

దేవాలయాల నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ సహకారం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఆలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారం అందిస్తోందని, గ్రామస్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ కోరారు. టీటీడీ అందిస్తున్న ఈ పథకం ద్వారా 5 సెంట్లలో గుడి నిర్మాణానికి రూ.10 లక్షలు, 8సెంట్లలో రూ. 15 లక్షలు ఆర్థిక సాయం అందించే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలు జిల్లా దేవాదాయశాఖ కార్యాలయంలో తెలుసుకోవచ్చని తెలిపారు. అన్నారు.

చదువుతోనే అభివృద్ధి

సోపిరాల కేంద్రంలో అభ్యాసకులకు వివరిస్తున్న మనోరంజన్, పెదసుబ్బారావు

చినగంజాం, న్యూస్‌టుడే: వెలుగు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోపిరాలలో శ్రీలక్ష్మి గ్రామ సంఘం నిర్వహిస్తున్న కేంద్రాన్ని ఆ శాఖ చీరాల డివిజన్ పర్యవేక్షకుడు కొణిదెల మనోరంజన్, ఏపీఎం జి.పెదసుబ్బారావు శుక్రవారం సందర్శించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల వయోజనులందరూ చదువుకొని అక్షర జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. చినగంజాం మండలంలో 3,200 మంది అభ్యాసకులను గుర్తించి, వారికి 255 మంది ఉపాధ్యాయులను నియమించి చదువు చెప్పిస్తున్నట్లు తెలిపారు. వీరికి మార్చి 4న ప్రీఫైనల్, 15న ఫైనల్ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం పరీక్షల నిర్వహణ విషయమై ఎంపీడీవో కె.ధనలక్ష్మి నిర్వహించిన సమీక్షలో చీరాల డివిజన్ పర్యవేక్షకుడు, ఏపీఎం, ఏపీవో లక్ష్మీదేవి పాల్గొన్నారు.

NOTICE

Under Order 21 Rule 66 and 64 CPC

మహారాజశ్రీ స్పెషల్ జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఫర్ మొబైల్ కోర్టు, గుంటూరు

EP No.359/2024 in OS No.128/2022

Between :-
జెట్టి కృష్ణమూర్తి ... DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ...JDR

To
ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు డోర్ నెం.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.06-03-2026న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వాయిదా తేది: 08-03-2026

ఇట్లు : యార్లగడ్డ రవి, న్యాయవాది
GMC No.229, 3వలైన్, రాజేంద్రనగర్, గుంటూరు 522006. Cell No. 7702402777

(c) eenadu

ఐఐటీలో.. డెకాయిట్ సందడి

■ ఘనంగా ప్రారంభమైన టెక్నో, కల్చరల్ ఫెస్ట్

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏడాదికి పర్యాయం నిర్వహించే సాంకేతిక పండుగ (టెక్నో ఫెస్ట్) తిరుపతి ఐఐటీలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రధానంగా నూతన ఒరవడి సృష్టించిన ప్రయోగాలు, సాంకేతిక క్రీడ, సర్‌గామ్, మర్డర్ మిస్టరీస్, కథలు, రచనలు తదితర వంటి విభాగాల్లో వేడుకలు నిర్వహించనున్నారు. మొదటి రోజు కార్యక్రమాలను ప్రొఫెసర్ శశిధర్ గుమ్మా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. రాత్రి ఈవెంట్‌లో డెకాయిట్ చిత్ర హీరో హీరోయిన్‌లు అడవి శేష్, మృణాల్ ఠాకూర్ తమదైన జోష్‌తో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ చలన చిత్రంలోని పాటను ఆవిష్కరించడంతో ఒక్కసారిగా విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో ప్రాంగణం మార్మోగింది.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 62,074 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.21 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 12 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. మెట్టు మార్గంలోని భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

కళ్లెదుటే అగ్గి.. బండొచ్చేలోగా బుగ్గి

❖ కొరగాని విపత్తులు, ప్రతిస్పందన శాఖ సేవలు ❖ నూతన కేంద్రాలు, సిబ్బంది నియామకం ఏదీ?

ఈనాడు- చిత్తూరు, న్యూస్‌టుడే, బృందం: వేసవి వచ్చిందంటేచాలు అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. ప్రమాదాల గురించి ఏసమయంలో ఎక్కడి నుంచి ఫోన్ వస్తుందో.. ఆలోపే ఎంత నష్టం జరుగుతుందోనన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. మారుమూల గ్రామాల సంగతి పక్కనపెడితే మండల కేంద్రాల్లోనూ వాహనాలు వచ్చేలోపు పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని శకటాలు, కేంద్రాలు మంజూరుచేసి సిబ్బందిని నియమించాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో ఉంది.

కుప్పంలోని అగ్నిమాపక కేంద్రం

రెండు నియోజకవర్గాల్లో ఒక్కటీ లేక

చిత్తూరు జిల్లాలో గంగాధరనెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో ఒక్క అగ్నిమాపక కేంద్రమూ లేదు. చిత్తూరు, పాకాల, పుత్తూరు నుంచి శకటాలు వచ్చేలోపు ఆస్తి బుగ్గి అవుతోంది. ఎస్‌ఆర్‌పురం మండలంలో ప్రమాదం జరిగితే పుత్తూరు నుంచి వచ్చేందుకు 60-75 నిమిషాలు అవుతోంది. వేసవిలో తరచూ కొండ ప్రాంతాల్లో మంటలు చెలరేగుతున్నా వాటిని ఆర్పడానికి పెద్దగా ప్రయత్నాలు చేయకపోవడానికి ఇదే ప్రధాన కారణం. వెదురుకుప్పంలో కేంద్రం మంజూరైనా శిలాఫలకానికే పరిమితమైంది.

వి.కోటకు పలమనేరు లేదా కుప్పం నుంచి

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లోని వి.కోటలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ప్రస్తుతం ఇక్కడ వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఎప్పుడైనా ప్రమాదం జరిగితే కొన్ని గ్రామాలకు కుప్పం నుంచి మరికొన్నిటికి పలమనేరు నుంచి వాహనం రావాల్సిందే. కుప్పంలో వాహనమున్నా అవసరాలకు సరిపోవడంలేదు.

చిత్తూరులో 59.. తిరుపతిలో 74 ఖాళీలు

తిరుపతి జిల్లాలో 198 పోస్టులు మంజూరు కాగా 74 ఖాళీలున్నాయి. ఇందులో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే ఫైర్‌మెన్ పోస్టులే ఎక్కువగా ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 113 పోస్టులకుగాను 59 ఖాళీలున్నాయి. ఉదాహరణకు సత్యవేడు కేంద్రంలో 9 మందికిగాను ముగ్గురే విధుల్లో ఉన్నారు. మిగిలిన ఆరు పోస్టులూ ఫైర్‌మెన్‌లే కావడం గమనార్హం.

● గతేడాది అక్టోబరులో ఏర్పేడు మండలం రాజులపాలెం సమీపంలోని అల్యూమినియం పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శ్రీకాళహస్తి నుంచి శకటం వచ్చినా దాని సామర్థ్యం సరిపోలేదు. తిరుపతి నుంచి వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

● వేసవిలో శేషాచలం అడవుల్లో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న నిప్పురవ్వ అభయారణ్యంలోని అరుదైన ఔషధ మొక్కలు, జంతు జాలాన్ని తుడిచి పెట్టేస్తున్నాయి. ఒకానొక సమయంలో ఇవి తిరుమల కొండల వరకూ వ్యాపిస్తున్నాయి. అతికష్టంపై వీటిని అదుపుచేయాల్సి వస్తోంది.

● 2022 సెప్టెంబరులో చిత్తూరు నగరంలోని రంగాచారి వీధిలోని పేపర్ ప్లేట్ల పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. భారీ అగ్నికీలలతో సిబ్బంది లోపలకు వెళ్లలేకపోయారు.

పట్టణాల్లో చిన్నవి ఉంటే

తిరుపతి, చిత్తూరు నగరాలతోపాటు పుత్తూరు, నగరి, వెంకటగిరి, శ్రీకాళహస్తి పట్టణాల్లో వీధులు ఇరుకుగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి ఉండదు. ఇక్కడ చిన్న శకటాలను అందుబాటులోకి తెస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

యాదమరి మండలం మోర్దానపల్లె సమీపంలో అమరరాజా పరిశ్రమలో మూడేళ్ల కిందట భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పట్లో చిత్తూరు, పలమనేరు సిబ్బంది మంటలు అదుపు చేయడానికి యత్నించినా మూడున్నర గంటలపాటు పరిస్థితి అలానే ఉంది. భోజన విరామం కోసం ఉద్యోగులు బయటకు రావడంతో అప్పట్లో పెనుప్రమాదమే తప్పింది.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

స్కాన్ చేస్తే చాలు.. కళ్లముందే సేవలు!

కలికిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల వెంట ప్రయాణించే వారికి ప్రాజెక్టుల వివరాలు తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. హైవేల పక్కన పట్టణాలను ఆనుకొని ప్రత్యేక బోర్డులపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేస్తే రహదారి నిర్మాణం, ఖర్చు, గుత్తేదారు, సమీపంలో ఉండే పట్టణం, నిర్వహణ అధికారి పేరు, ఫోన్ నంబర్లు తెలుస్తాయి. వీటితో పాటు సమీపంలో ఉన్న టోల్‌ప్లాజాలు, వాటి మేనేజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు సమీపంలో ఉండే సదుపాయాలు, వైద్య సేవలు, ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, పోలీసుస్టేషన్, అధికారి ఫోన్ నంబరు, వాహనాలు నిలిపే స్థలం, వాహనాలు మరమ్మతులు చేసే ప్రాంతం, గాలి తనిఖీ కేంద్రాలు, అత్యవసర విభాగం అధికారులు ఫోన్ నంబర్, ప్రాజెక్టు మేనేజర్ పేరు, ఫోన్ నంబర్, ఆసుపత్రి వివరాలు, దేవాలయాలు ఇలా సమగ్ర వివరాలు తెలుసుకోవడానికి స్కాన్ చేస్తే సరిపోతుంది. సాంకేతిక మార్పు ద్వారా ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందిస్తోంది. ప్రాజెక్టు సమాచారం పేరుతో తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. స్కాన్ చేసిన తరువాత సమాచారాన్ని తెలుసుకోవడానికి 23 భాషల్లో అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వం చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో పారదర్శకత పెంచడంతో పాటు ప్రజలను వీటిలో భాగస్వామ్యం చేయడానికి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఎటువంటి తేడాలు ఉన్నా నేరుగా ఫోన్ చేసి అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించారు.

మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారి గండ బోయనపల్లె టోల్‌ప్లాజా దగ్గర ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ బోర్డు

● చిత్తూరు మండలం తాళంబేడు పంచాయతీకి చెందిన రైతుకి 2.93 ఎకరాలు ఉంది. రీసర్వే తర్వాత రికార్డుల్లో భూమి తక్కువగా నమోదైంది. ఆ రైతు గత 12 నెలలుగా సర్వేయర్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదు. మండల సర్వేయరుకు విన్నవిస్తే.. అర్జీ ఇచ్చి వెళ్లండి అంటూ చెబుతున్నారని సదరు రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు.

● జీడీనెల్లూరు మండలంలో ఓ రైతు భూమి సర్వే చేసేందుకు మండల రెవెన్యూ అధికారుల్ని సంప్రదిస్తే లంచం అడిగారని సాక్షాత్తూ కలెక్టర్‌కే ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్పందించిన కలెక్టరు వెంటనే ఆ సర్వేయరుపై చర్యలు తీసుకున్నారు.

ఖుషీ చేస్తేనే సర్వే

చేయి తడపందే పనిచేయని సర్వేయర్లు ● జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు 6,553

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భూ వివాదాలతో రైతులు నిత్యం నరకాన్ని చూస్తున్నారు. తమ కష్టాల్ని తీర్చి గొడవలు సమసేలా చర్యలు తీసుకోవాలని గ్రామ, మండల సర్వేయర్లను ఆశ్రయిస్తుండగా కొందరు ఆసరాగా తీసుకొని డబ్బులు దండుకొంటున్నారు. నగదు ఇవ్వలేని వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఈ విషయమై రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా సర్వేయర్ల ఆగడాలు మాత్రం ఆగడం లేదు.

సార్‌ను తృప్తిపరిస్తేనే..

చిత్తూరు అర్బన్, గ్రామీణ మండలంలో గ్రామ, మండల సర్వేయర్ల అవినీతి ఆగడాలు చెప్పలేని విధంగా మితిమీరుతోంది. చిత్తూరు అర్బన్, గ్రామీణ తహసీల్దారు కార్యాలయానికి దాదాపుగా నెల వ్యవధిలో 273 దరఖాస్తులు సర్వే చేయాలని అందాయి. వాటిల్లో 199 సర్వే చేయగా.. 55 దరఖాస్తుల్ని తిరస్కరించి, వివిధ కారణాలతో పెండింగ్‌లో పెట్టారు. అర్బన్ తహసీల్దారు కార్యాలయలో సర్వే దరఖాస్తుల పరిశీలన, భూ విలువ, విస్తీర్ణం ఆధారంగా.. నగదు వసూళ్లకు ఓ కమ్యూనిటీ సర్వేయర్ చక్రం తిప్పుతూ అవినీతి కిరణమయ్యారు. చిత్తూరు మండలం తహసీల్దారు కార్యాలయంలోనూ ఇదే తంతు. ఇక్కడ వీఆర్‌ఏలదే హవా. నగదు వసూళ్లు, భూతగాదాల్ని సృష్టించడం.. సర్వే చేసిన భూముల్ని మళ్లీ సర్వే చేయించడంలో చక్రం తిప్పుతున్నారు.

చలానాలతో జేబుకు చిల్లు..

నిర్ణీత గడువులోగా సర్వే సిబ్బంది వచ్చి హద్దులు నిర్ణయించకపోవడంతో రైతుల దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో మళ్లీ నగదు చెల్లించి.. చలానాలు కడుతూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని సందర్భాల్లో సర్వే చేయకపోయినా.. పై అధికారులు అడుగుతారనే ఉద్దేశంతో సమస్య పరిష్కారమైనట్లు నమోదు చేస్తున్నారు. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే.. బెదిరింపు చర్యలకు దిగుతున్నారు. జిల్లాలో 6,553 వరకు దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయి.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

అవినీతి చేసే వారిపై స్పష్టంగా ఫిర్యాదు చేయండి. ఫిర్యాదు చేశాక సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేస్తాం. వారిపై చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, ఆర్డీవో, చిత్తూరు**

రూ.5,400 కోట్లతో తితిదే బడ్జెట్

● నేడు ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ధర్మకర్తల మండలి సమావేశం శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో జరగనుంది. తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు, ఎక్స్‌అఫిషియో సభ్యులు హాజరై వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. సుమారు రూ.5,400 కోట్లతో తీసుకువస్తున్న తితిదే 2026-2027 వార్షిక బడ్జెట్‌లో ఆదాయ, వ్యయాలను చర్చించి వివిధ విభాగాలకు నిధులు కేటాయించనున్నారు. అనంతరం దాదాపు 87 అంశాలతో తితిదేలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించనున్నారు.

చర్చించనున్న ప్రధానాంశాలు

● తిరుమలలో తితిదే-రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో అదనపు అన్నదాన భవనాన్ని అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించడంపై చర్చించనున్నారు. ● ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల పంపిణీ. ● తితిదే విద్యాసంస్థల్లో ప్రమాణాల పెంపుకోసం రూ.116 కోట్లు వెచ్చించడం.. డిజిటల్ క్లాస్‌లు, అత్యాధునిక సాంకేతికత, సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం. ● పేరూరులోని శ్రీవకుళ మాత ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసేలా గోవింద అక్షరమాల కార్యక్రమం ప్రారంభించడం. ● ఆర్మీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తితిదేలో భద్రతా సిబ్బంది నియామకం. ● అలిపిరి తనిఖీ కేంద్రంలో లగేజీ తనిఖీ కోసం ఎక్స్‌రే బ్యాగేజ్ పరికరాల ఏర్పాటు. ● తితిదే పరిధిలోని 51 మంది అర్చకులకు పదోన్నతి. ● ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా కానుకల చెల్లింపును డిజిటలైజేషన్ చేస్తూ శ్రీవారి ముడుపు పత్రాలను అందుబాటులోకి తీసుకురావడం. దీంతోపాటు పలు అంశాలు టేబుల్ అజెండాగా చేర్చి చర్చించే అవకాశాలు ఉన్నాయి.

రుయాలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం

తిరుపతి (వైద్యవిభాగం): రుయా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే అత్యవసర రోగుల నిమిత్తం డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం రూ.25 లక్షల రెండు డయాలసిస్ పరికరాలను కొనుగోలు చేశారు.

సేవలు ప్రారంభిస్తున్న రుయా ఎంఎస్ రాధ, ఎస్వీఎంసీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు

బోధపడేలా.. భవిత మారేలా!

☛ నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

పుస్తకాల్లోని పాఠాలు ఎంత చెప్పినా కొందరికి అర్థం కాకపోవచ్చు. అదే బొమ్మల ద్వారా.. ఎలా పని చేస్తాయనే ప్రయోగాలతో చూపితే అందరికి ఇట్టే అర్థమవుతుంది. అందులో భాగంగానే చిత్తూరు నగర శివారులోని గంగాకాలనీ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులు బిందు, యమున అదే రీతిలో విద్యార్థులకు బోధనలు చేస్తున్నారు. ఇక్కడి పాఠశాలలో 26 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి పాఠం అనంతరం ప్రయోగ విధానం ద్వారా బొమ్మలను వారికి చూపిస్తూ ఇట్టే అర్థమయ్యేలా చెబుతున్నారు. గుండె పని చేసే విధానంతో పాటు రక్తప్రసరణ ఎలా జరుగుతుంది.. తక్కువ నీటితో వ్యవసాయం చేసే బిందుసేద్యం విధానం విద్యార్థులతోనే తయారు చేయించి వారికి వివరిస్తూ ఇలా కనిపించారు. **- ఈనాడు, చిత్తూరు**

పాఠ్యాంశానికి అనుగుణంగా విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్న ఉపాధ్యాయినులు బిందు, యమున

మీ పంటను మీరే నమోదు చేసుకోవచ్చు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఇప్పటివరకు సాగు వివరాలను ఈ-పంటలో రైతు సేవా కేంద్రాల సహాయకులు నమోదు చేసేవారు. ఇకపై రబీ సీజన్‌లో సాగు చేపట్టిన పంటల వివరాలను ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ యాప్‌లో రైతులే స్వయంగా నమోదు చేసుకునేలా వ్యవసాయ శాఖ ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకుంది. మొబైల్ యాప్‌లో తమ పంటల వివరాలను నమోదు చేసుకునే ప్రక్రియను అందుబాటులోకి తెచ్చింది. రానున్న ఖరీఫ్‌లో అన్నదాతలే స్వయంగా నమోదు చేసుకునే వీలు కల్పించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఇలా చేయాలి

రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంపిన్‌ను సెట్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ఆధారంగా వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని భూ కమతాలు ఆ యాప్‌లో కనిపిస్తాయి.

❖ ఇప్పటివరకు రైతు సేవా కేంద్రం సహాయకుడు పంట నమోదు చేయని వివరాలను సైతం రైతులే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్సు హద్దులతో కూడిన పొలంలో ఫొటో తీసుకోవాలి.

❖ రబీ సీజన్‌లో పంట నమోదు ప్రక్రియలో భాగంగా ఏపీఎఐఎంఎస్ 2.0 ఫార్మర్ యాప్‌ను జిల్లాలోని రైతులు డౌన్‌లోడ్ చేసుకునేలా రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 89,500 మంది రైతులు డౌన్‌లోడ్ చేసుకోవాలని లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటి వరకు 11,730 మంది రైతులు డౌన్‌లోడ్ చేసుకున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు.

'సర్'.. 74.45 శాతం పూర్తి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జిల్లాలో 74.45 శాతం పూర్తి అయ్యిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉండగా.. 11,74,606 మంది ఓటర్ల వివరాల్ని మ్యాపింగ్ చేశామన్నారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల పునర్ వ్యవస్థీకరణ, బీఎల్‌వోల నియామకాల్ని చేపట్టామన్నారు. గత ఆరు నెలల్లో తొలగించిన ఓటర్ల జాబితాను అందిస్తామని, వీటిపై అభ్యంతరాల్ని సమర్పిస్తే నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. డీఆర్వో మోహన్‌కుమార్, పార్టీల ప్రతినిధులు సురేంద్రకుమార్, పరదేశి, శ్రీనివాసులు, ఉదయ్‌కుమార్, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ● ఏపీఎంఐపీ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మసేద్యం పరికరాల పంపిణీకి సంబంధించి రైతుల సర్వే పూర్తి చేయాలన్నారు. రైతుల వాటా చెల్లించిన వెంటనే మంజూరు ఉత్తర్వులు జారీ చేసి పరికరాలు అందించాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఎలక్ట్రిక్ కారు దగ్ధం

క్షేమంగా బయటపడిన టెకీ దంపతులు

గంగవరం, న్యూస్‌టుడే: బెంగళూరు చెన్నై జాతీయ రహదారిలోని గోశాల సమీపంలో ఎలక్ట్రిక్ కారు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. ప్రమాదంలో దంపతులు క్షేమంగా బయట పడ్డారు. సీఐ రాంభూపాల్ కథనం మేరకు.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న దంపతులు విజయనగరం వెళ్లి తిరుగు ప్రయాణంలో తిరుపతిలో కారుకు ఛార్జింగ్ పెట్టారు. గోశాల సమీపంలోకి రాగానే ఇంజిన్ నుంచి మంటలు రావడంతో రోడ్డు పక్కనే కారును నిలిపి అందులోంచి వెంటనే బయటకు దిగి ప్రాణాలను కాపాడుకున్నారు. కారు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ఈ ఏడాదైనా తీపి మిగిల్చేనా..?

● మామిడి బోర్డు ఏర్పాటుతోనే రైతు కలలు సాకారం

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట మామిడి. సుమారు 1.40 హెక్టార్లలో సాగవుతోంది. రెండేళ్లుగా మామిడి రైతును ప్రభుత్వం ఆదుకోవడం మినహా గుజ్జు పరిశ్రమల నుంచి ఆశించిన మేర ధరలు లభించడం లేదు. గుజ్జు కంపెనీలను ఏటా ప్రాధేయపడే బదులు మామిడి బోర్డు ఏర్పాటుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవచూపి పెండింగ్‌లో ఉన్న దస్త్రం బూజుదులపాల్సి ఉంది.

విస్తీర్ణం ఇక్కడే ఎక్కువ

రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షల హెక్టార్లలో మామిడి సాగు ఉండగా... ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కడప, ఒంగోలు, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నూజివీడు, ఏలూరు, అనంతపురం, విజయనగరం జిల్లాల్లో సాగు అధికం. అందులోనూ ఒక్క చిత్తూరు జిల్లాలోనే 1,18,975 హెక్టార్లు సాగు చేస్తున్నారు. ఏటా 15,52,637 టన్నులు పండిస్తున్నారు. హెక్టారుకు సగటున 13 మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయి. ఈ నేపథ్యంలో ఒక్క తోతాపురి మాత్రమే ఏటా 5.50లక్షల టన్నులు దిగుబడి ఉంటోంది.

గుజ్జు పరిశ్రమల ఇష్టారాజ్యం

గతంలో తోతాపురి ధరలు పతనం అయినప్పుడు అప్పటి తెదేపా ప్రభుత్వం టన్నుకు రూ.2,500, నిరుడు రూ.4వేలు అందించింది. జిల్లాలోని 42 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా యాజమానులు సిండికేట్‌గా మారి రైతులను దోచేస్తున్నారు.

ఎగుమతులకు అవకాశం..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి ఎగుమతులకు గతంలో తిరుచానూరు మార్కెట్ యార్డులో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ సదుపాయం ఏర్పాటు చేశారు. ఏటా ఇక్కడ నుంచి 5 వేల టన్నుల వరకు ప్రాసెస్ చేసి ఆయా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. సమీపంలో చెన్నై, బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉండటంతో ఎగుమతులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది.

● గతంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గతంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసి చిత్తూరులో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ సుమిత్‌కుమార్ నివేదికను నిరుడు జులైలోనే ప్రభుత్వానికి నివేదించారు. ప్రజాప్రతినిధులు చట్టసభల్లో ప్రస్తావిస్తే రైతు సమస్యలు గట్టెక్కుతాయి.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విరాళం అందిస్తున్న దాతలు దీక్షిత, మోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవర సిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అందిస్తున్న నిత్యాన్న దాన పథకానికి ఐరాల మండలం కొళ్లపల్లెకు చెందిన పాకాల దీక్షిత, మోహిత్‌రెడ్డిలు రూ.1,11,111 మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవికి శుక్రవారం అందజేశారు. దాతలు, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు చిత్తూరు రానున్న పౌరసరఫరాల శాఖ మంత్రి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం చిత్తూరు పర్యటనకు రానున్నారు. స్థానిక ఇరువారం సమీపంలోని బాలాత్రిపుర సుందరి కల్యాణ మండపంలో సాయంత్రం 4 గంటలకు చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశంకానున్నారు.

శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి

ఉద్యోగము నుండి తొలగింపు నోటీసు

Rc.No.2663/E3/2023 Dt : 25-02-2026

సూపరింటెండెంట్, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి వారి పరిపాలన పరిధిలో శ్రీమతి చందన శెలస్టా 19.07.2018 తారీఖున జూనియర్ సహాయకులుగా కారుణ్య ప్రాతిపదిక ద్వారా నియమింపబడ్డారు. తేదీ: 03.12.2024 నుండి ముందస్తుగా ఎటువంటి శెలవు మంజూరు అనుమతి పొందకుండా మరియు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయినందున FR18A రూల్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G O M s No, 127 GAD, తేదీ 15.09.2017 ప్రకారము ఆమె తనకు తానే విధులకు రాజీనామా చేసినట్లుగా భావించడమైనది. వీరి గైర్హాజరు వలన పరిపాలన కార్యక్రమములకు అసౌకర్యము కారణముగా విధుల నుండి తొలగించుటకు ప్రాథమికముగా నిర్ణయించడమైనది. ఈ మేరకు వారిని ఎందుకు సర్వీసు నుండి తొలగించవలదో వివరించుకొనుటకు నోటీసును శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి నోటీసు బోర్డు నందు ఉంచబడినది.

తేదీ 09.03.2026లోగా స్వయముగా సూపరింటెండెంట్, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి వారిని కలిసి ఏదైనా విన్నపములు, విజ్ఞాపనలు లిఖిత పూర్వకముగా సమర్పించుకొనుటకు అనుమతించడమైనది. లేని ఎడల వారిని ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి సర్వీసు నుంచి తొలగించబడును.

SUPERINTENDENT, S.V.R.R. Govt. Gen. Hospital, TIRUPATI.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానము
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

SRISAILA DEVASTHANAM

ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్- సీల్డ్ టెండరు ప్రకటన(2వ పిలుపు)

ఆర్.సి.నం.సి4/442642/2025, తేది:24.02.2026

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములోని ఈ క్రింద తెలిపిన లైసెన్సు హక్కు మంజూరు కొరకు తేది 12.03.2026న ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్ - సీల్డ్ టెండరును పరిపాలన భవనము నందు ఉదయం గం॥ 11-00ల నుండి నిర్వహించబడును. సదరు వివరములు క్రింద కనపరచడమైనది.

క్ర. సం.	వివరములు	లైసెన్సు కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	దేవస్థానం కొబ్బరికాయల గోడౌనుకు అవసరమైన పాత కొబ్బరికాయలను పీచు తీసిన తరువాత 28సెం.మీ.పరిమాణము గల కొబ్బరికాయలను సప్లై చేయు లైసెన్సు హక్కు	01.04.2026 నుండి 31.03.2027 వరకు (ఒక సంవత్సరము)	రూ.30,00,000/- డి.డి. (ముప్పై లక్షలు)

సీల్డ్ టెండరులో పాల్గొను వారు అర్జీతో పాటు ధరావత్తు పైకం రూ.30,00,000/-లు డి.డి. సమర్పించిన వారికి షెడ్యూల్ తేది. 11.03.2026 మధ్యాహ్నం గం.12.00 వరకు జారీ చేయబడును (షెడ్యూల్డ్ ఖరీదు రూ.1000/-), పూరించిన షెడ్యూల్‌తో పాటు టెండర్ షెడ్యూల్ నందు కనపరిచిన డాక్యుమెంట్స్‌ను జతపరిచి (గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించబడిన డాక్యుమెంట్లు) తేది: 12.03.2026 మధ్యాహ్నం గం.12.00లోపుగా దేవస్థానం కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు సమర్పించవలయును. ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ వివరములు కొరకు తేది: 28.02.2026 మధ్యాహ్నం గం.12.00ల నుండి **www.apeprocurement.gov.in** వెబ్‌సైట్‌ను సందర్శించి చూడగలరు. ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయ పనివేళలలో స్వయముగా గాని లేక సెల్ నం. **7032070215, 94410 96182 & 94405 69190** ద్వారా వివరములు పొందవచ్చును.

సం/- యం.శ్రీనివాసరావు,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్:www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎ.వి.సి. కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు /జిల్లా

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారితో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **27.09.2025** తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి **రుణగ్రహీతలు**
1) డి.ఆర్.శ్రీధర్ నాయుడు, తండ్రి రామమూర్తి, డి.నెం.25-55, అయ్యాకన్న వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (కస్టమర్)
2) డి.హేమలత, భర్త డి.ఆర్.శ్రీధర్ నాయుడు, డి.నెం.25-55, అయ్యాకన్న వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (గ్యారంటారు)
3) ఎస్.చంద్రిక భర్త వరదరాజులు, డి.నెం.28-12, గంటావూరు, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408(గ్యారంటారు)
4) యు.ఎ.శ్రీక్రిష్ణ చైతన్య, తండ్రి అరుణగిరి, డి.నెం.19-59, సారాయి అంగడి వీధి, పలమనేరు,చిత్తూరుజిల్లా - 517408 (గ్యారంటారు)
వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో తేది **27.09.2025** నాటికి నోటీసుతో తెలిపిన మొత్తం **రూ. 30,99,140/- (ముప్పై లక్షల తొంభై తొమ్మిది వేల ఒక వంద నలభై రూపాయలు మాత్రమే)**లను **మరియు తేది: 28.09.2025** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను చెల్లించాల్సిందిగా **తేది: 25.03.2024**న ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **PLMNRTF 2403250001** (మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ మునుపు విలీనం కాబడిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా వారు కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై వారు తేది: 09.11.2022న ఇచ్చిన సి.పి.నెం.69-76 ఆఫ్ 2002లోని ఆదేశాల మేరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది

రుణగ్రహీత మరియు గ్యారంటారు బకాయి వున్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **21.02.2026వ** తేదీన స్వాధీనపరచు కున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **తేది: 27.09.2025** నాటికి **రూ. 30,99,140/- (ముప్పై లక్షల తొంభై తొమ్మిది వేల ఒక వంద నలభై రూపాయలు మాత్రమే)లను + తేది: 28.09.2025 నాటి నుండి** దానిపై వడ్డీ మరియు ఖర్చులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ రుణ ఖాతాకు చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద రుణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు.

స్థిరాస్తుల వివరములు

చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్‌జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ & గ్రామలెక్కదాఖలా పలమనేరు టౌన్ వార్డునెం.28, గంటావూరు రెసిడెన్షియల్ ఏరియా సర్వేనెం.637/3 లో 120.61 చ.గ.
ఐటం నెం.1కి హద్దులు: తూర్పు: గంటావూరుకు వెళ్ళు రోడ్డు, పడమర: 2వ అయిటంలోని ఆస్తి, ఉత్తరం: జి.హరి స్థలం, దక్షిణం: 5అ. వెడల్పు గల లేన్ మరియు జి.సులోచనమ్మ స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240మీ. ఉత్తరం నుండి దక్షిణం: 11అ. లేదా 3.352 మీ. వెరశి 550 చ.అ. లేదా 61.11 చ.గ.లు
ఐటం నెం.2కి హద్దులు: తూర్పు: 1వ అయిటం మరియు జి.హరి స్థలం, పడమర: గోవిందరాజులుకు చెందిన డి.నెం.28-69 గల ఇల్లు, ఉత్తరం: ఎస్. చంద్రకు చెందిన డి.నెం.28-67గల ఇల్లు. దక్షిణం: 5. వెడల్పు గల లేన్ మరియు జి.సులోచనమ్మ స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 21అ. లేదా 6.400 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 25 1/2అ. లేదా 7.772 మీ. వెరశి 535 చ.అ. లేదా 59.5 చ.గ.లు

పై రెండు 1& 2 అయిటంల విస్తీర్ణం 120.61 చ.గ.లు

ప్రదేశం: పలమనేరు
తేది: 21.02.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

చదువుల్లో ఫలితాలు.. ఆటల్లో పతకాలు

నెట్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు

పల్లె విద్యార్థులు క్రీడలపై పట్టు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరిన నాటి నుంచి అటు చదువులో రాణిస్తూనే క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారు. పుత్తూరు మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించారు. **- న్యూస్‌టుడే, పుత్తూరు**

ఉదయశ్రీ గెలుపు కిరణం

పుత్తూరు మండలం తడుకు పంచాయతీ పరిధిలోని సీఎస్ కండ్రిగకు చెందిన నరేంద్రకుమార్, మల్లీశ్వరి దంపతుల కుమార్తె ఉదయశ్రీ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తోంది. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. విద్యార్థినికి చిన్నతనం నుంచి నెట్‌బాల్ క్రీడంటే ఇష్టం. దీంతో సాధన చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ నిరూపించుకుంది. అండర్-14 విభాగం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎంపికైంది. భవిష్యత్తులో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు సాధించే దిశగా సాధన చేస్తున్నట్లు చెబుతోంది. **-ఉదయశ్రీ**

ఇతరులకు ఆదర్శం..

పుత్తూరు మున్సిపాలిటీలోని కట్టకిందరామకృష్ణాపురం గ్రామానికి చెందిన గోవిందరాజులు, వనిత దంపతుల కుమార్తె **మౌనిక**. గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తండ్రి ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నారు. చిన్నతనం నుంచి ఆటలంటే మక్కువ. మండలం, జోన్, జిల్లాస్థాయిలో ప్రతిభ చాటి పతకాలు సాధించింది. ఇటీవల నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన అండర్-14 నెట్‌బాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.

ప్రతిభ చాటుతున్న.. దీపిక

పుత్తూరు మున్సిపాలిటీలోని కొత్తతిమ్మాపురానికి చెందిన షణ్ముగం, కామాక్షి దంపతుల కుమార్తె దీపిక. తండ్రి ఆర్టీసీ మెకానిక్‌గా పని చేస్తున్నారు. దీపిక నెట్‌బాల్ పోటీల్లో మండల, జోనల్, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన పోటీలో ప్రతిభ చాటుకుంది. పలుమార్లు జట్టు విజయానికి కీలకపాత్ర పోషించింది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మొదలియార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మొదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మొదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

రైతుకు దన్నుగా.. మెదడుకు పదును

రైతులు పండించే వానరక ఎంతో కష్టపడి పండించిన పంట జంతువుల బారినపడి నష్టపోతుంటారు. దీనికి పరిష్కారంగా పొలం చుట్టూ అనధికారికంగా విద్యుత్తు కంచెలు ఏర్పాటు చేయడంతో మూగజీవాలతో పాటు, రైతులు, మనుషులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి పరిష్కారంగా చిత్తూరు జిల్లా నింద్ర చవరంబాకం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు డి. మనోజ్, టి.అభినయ్ తమ చిట్టి బుర్రలకు పదును పెట్టారు. పంటకు రక్షణగా తీగలతో ఏర్పాటు చేసిన కంచెకు ఖాళీ ప్లాస్టిక్ సీసాలలో రాళ్లు వేసి, మువ్వలు, గిలకలు వంటివి కట్టారు. గాలికి లేదా ఏదైనా జంతువు ఈ కంచెను తాకగానే అవి కదిలి ధ్వని వచ్చేలా ఏర్పాటు చేయడంతో జంతువులు పంట జోలికి రాకుండా దూరంగా వెళ్లిపోతాయి. మరోవైపు చెట్టు లేదా కర్రకు అద్దాలు వేలాడదీసి వాటిపై టార్చిలైటు నుంచి వచ్చే కాంతి పడేలా ఏర్పాటు చేశారు. కాంతి అటుఇటూ పరావర్తనం చెందడంతో జంతువులు పంట దరిచేరవని చెబుతున్నారీ చిన్నారులు. ఆంధ్రప్రదేశ్ సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో సైన్స్ సమగ్ర మహోత్సవ్-2026 పేరున రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి ఎంపిక చేసిన అత్యుత్తమ 30 ఆవిష్కరణలను విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో శుక్రవారం ప్రదర్శించారు. ఇందులో భాగంగా మనిషితో, మూగజీవాలకెంతో ఏ ప్రాణమూ పోకూడదని విద్యార్థులు ఉంచిన ప్రదర్శన ఆకట్టుకుంది. **- ఈనాడు, అమరావతి**

'పది' పరీక్షల్లో అసంబద్ధత తొలగించాలి

విద్యాశాఖ ఏడీ-2 వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విధుల కేటాయింపుల్లో ఉన్న అసంబద్ధతను తొలగించాలని ఎస్టీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ-2 వెంకటేశ్వరరావుకు శుక్రవారం ఎస్టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. మార్చి 16 నుంచి జరిగే పదో తరగతి పరీక్షల్లో ఉపాధ్యాయులకు కేటాయించిన ఇన్విజిలేషన్ డ్యూటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గతంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు చీఫ్ సూపరింటెండెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లలో సీనియర్లను డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్‌గా నియమించేవారు ఇప్పుడా విధానం అమలు కాలేదని వాపోయారు. కొంతమంది ఉపాధ్యాయులను 30కి.మీ కంటే దూరంగా విధులు కేటాయించారని, 60 ఏళ్లు పైబడిన వారికి, తీవ్ర అనారోగ్యం తదితర సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు దేవరాజులరెడ్డి, లక్ష్మీపతి, రంగనాథం, గుణశేఖర్, సుబ్రహ్మణ్యం పిళ్లై పాల్గొన్నారు.

హై-రిస్కు కేసులపై దృష్టి పెట్టండి

మాతా, శిశు మరణాలు తగ్గించండి

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో హై-రిస్కు గర్భిణి కేసులను గుర్తించి.. వారిపై ప్రత్యేక దృష్టి పెట్టండి. వారికి అవసరమైన వైద్య సేవలను అందించి, మాతా, శిశు మరణాలను తగ్గించండని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుధారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం మాతా, శిశు మరణాలపై సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ గర్భందాల్చిన వెంటనే నమోదు చేయడంతో పాటు.. హై-రిస్కు కేసులను గుర్తించాలన్నారు. రక్తహీనత, ఇతర లక్షణాలను గుర్తించి, సంపూర్ణ ఆహారంతో పాటు వైద్యసేవలు అందించాలని చెప్పారు. అవసరమైతే ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేయాలని సూచించారు. గర్భిణులు ప్రసవానికి కోసం ప్రభుత్వాసుపత్రుల్లో ఆశ్రయించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, అదే స్థాయిలో వైద్యసేవలను మెరుగుపరచాలన్నారు. గత రెండు నెలల్లో నాలుగు మాతృ మరణాలు, 11 శిశు మరణాలు జరిగాయని, వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ పద్మాంజలి, వైద్యులు హనుమంతరావు, ఉషశ్రీ, లత, అనూష, పూజ, హేమవతి, శ్రీలత, వెంకటేశ్వరి, రోజారాణి, మోహన్‌బాబు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. సూపరింటెండెంట్ కోదండపాణి, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనానంతరం న్యాయమూర్తికి స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి, చిత్తూరు న్యాయ సేవ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైద్య కళాశాల స్నాతకోత్సవం

ప్రతిజ్ఞ చేస్తున్న యువ వైద్యులు

కుప్పం పట్టణం, కుప్పం, న్యూస్‌టుడే: పీఈఎస్ వైద్య కళాశాల 18వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఉపకులపతి డా. చంద్రశేఖర్ పాల్గొని 167 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. డీన్, ప్రిన్సిపల్ డా. హెచ్‌ఆర్ క్రిష్ణారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపల్ డా.ర్యాలీ పాల్గొన్నారు.

మే 4న ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

కుప్పం (గ్రామీణ), న్యూస్‌టుడే: మే 4న ఎడ్‌సెట్- 2026 ప్రవేశ పరీక్ష జరుగుతుందని ద్రావిడ వర్సిటీ ఆచార్యులు శ్రీనివాసకుమార్ తెలిపారు. విద్యార్థులు మార్చి 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అపరాధ రుసుంతో ఏప్రిల్ 4 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కిందపడి సహాయకుడి మృతి

వి.కోట, న్యూస్‌టుడే: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తూ కిందపడి లైన్ మ్యాన్ సహాయకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రాష్ట్రబూడురుకు చెందిన గణేశ్(27) లైన్‌మాన్ సహాయకుడిగా పనిచేస్తున్నారు. సాయిగార్డెన్ సిటీలో రాత్రి 10గంటల సమయంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నిమిత్తం వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడ్డాడు. గుర్తించిన తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే గణేశ్ మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చారిత్రక, సాంకేతిక భారతం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: చారిత్రక నేపథ్యమున్న భారతదేశం సాంకేతికంగా అభివృద్ధి చెందుతోందని మై భారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. అంతర్రాష్ట్ర యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా తమిళనాడులోని కడలూరు, తిరవళ్లూరు జిల్లాలకు చెందిన వాలంటీర్లు శుక్రవారం తిరుపతి జిల్లా గాదంకి వద్దనున్న నేషనల్ అట్మాస్ఫియర్ రీసెర్చ్ లాబొరేటరీ కేంద్రాన్ని సందర్శించారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఎన్‌ఏఆర్‌ఎల్ అందించే సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం చంద్రగిరిలోని కోటను, శ్రీనివాసమంగాపురం, కాణిపాకం ఆలయాలను సందర్శించారు. గణాంకాధికారి బాబు రెడ్డి, రాజకుమారి, హరీష్, గిరీష్ పాల్గొన్నారు.

చంద్రగిరి కోట వద్ద మై భారత్ వాలంటీర్లు

జీవన పత్రాల సమర్పణకు నేటితో ముగియనున్న గడువు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పింఛన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛన్ తీసుకుంటున్న వారు ఏటా జీవన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా పత్రాల సమర్పణ గడువు శనివారంతో ముగియనుంది. పింఛనర్లు సమీప ఉప ఖజానా కార్యాలయాల్లో సంప్రదించి బయోమెట్రిక్ ద్వారా జీవన ధ్రువ పత్రాన్ని సమర్పించవచ్చు. జిల్లాలో 12,500 మంది ఉండగా.. ఇప్పటివరకు 96 శాతం మంది ధ్రువీకరణ సమర్పించారు. మిగిలిన వారికి అధికారులు చరవాణిలో సంప్రదించి సమాచారం అందిస్తున్నారు.

తహసీల్దారు కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని జంగాలపల్లెకు చెందిన దేవేంద్ర అనే రైతు పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శుక్రవారం సాయంత్రం కార్యాలయం ఎదుట నిరసన చేశాడు. గ్రామం నుంచి పొలానికి వెళ్లేందుకు గతంలో దారి ఉండేది దాన్ని కొందరు ఆక్రమించడంతో ప్రస్తుతం దారి లేకుండా పోయిందని, తన సమస్య పరిష్కారం కానందుకు ఖాళీ సీసాలో పెట్రోలు పోసుకుని అంటించుకునే ప్రయత్నం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని రైతును అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని పలమనేరు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్:www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎ.వి.సి. కాంప్లెక్స్, మదనపల్లి రోడ్డు, పలమనేరు, చిత్తూరు /జిల్లా

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారితో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **28.08.2025** తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి **రుణగ్రహీతలు**
1) డి.ఆర్.శ్రీదేవి, భర్త అరుణగిరి డి.నెం.19-59, సారాయి అంగడి వీధి, పలమనేరు,చిత్తూరుజిల్లా - 517408 ప్రస్తుత నివాసం: డి.నెం.25-55, అయ్యాకన్న వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (కస్టమర్)
2) డి.రామమూర్తి, తండ్రి మునిరాజ నాయుడు, డి.నెం.25-55, అయ్యాకన్న వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (గ్యారంటారు)
3) డి.హేమలత, భర్త డి.ఆర్.శ్రీధర్ నాయుడు, డి.నెం.25-55, అయ్యాకన్న వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (గ్యారంటారు)
వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో తేది **28.08.2025** నాటికి నోటీసుతో తెలిపిన మొత్తం **రూ. 46,42,067/- (నలభై ఆరు లక్షల నలభై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే)**లను **మరియు తేది: 29.08.2025** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను చెల్లించాల్సిందిగా **తేది: 26.07.2024**న ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **PLMNRTF 2407230001** (మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ మునుపు విలీనం కాబడిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా వారు కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై వారు తేది: 09.11.2022న ఇచ్చిన సి.పి.నెం.69-76 ఆఫ్ 2002లోని ఆదేశాల మేరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది

రుణగ్రహీత మరియు గ్యారంటారు బకాయి వున్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **21.02.2026** వ తేదీన స్వాధీనపరచు కున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **తేది: 27.09.2025** నాటికి **రూ.46,42,067/- (నలభై ఆరు లక్షల నలభై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే)లను + తేది: 29.08.2025** నాటి నుండి దానిపై వడ్డీ మరియు ఖర్చులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ రుణ ఖాతాకు చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద రుణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు.

స్థిరాస్తుల వివరములు

చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్‌జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ, గ్రామలెక్కదాఖలా సర్వేనెం.166-1లో ఎ.1.82 సెంట్లు పైకి ఎ.1.67 సెంట్లు సబ్ డివిజన్ అనంతరం మరియు ఆర్.ఎస్.ఆర్. ప్రకారం సర్వేనెం.166-1ఎ2 లో ఎ.1.17 సెంట్లు పైకి 0.25 సెంట్లు లేదా 0.1012 హెక్టార్ల భూమి. హద్దులు: తూర్పు: వరదరాజులుకు చెందిన భూమి, పడమర: దాత అనగా డి.హేమలత పద్దన్న భూమి, ఉత్తరం: డి.అలివేలమ్మకు చెందిన భూమి, దక్షిణం: డి.పద్మనాభంకు చెందిన భూమి, ఈ హద్దుల మధ్య వుండు ఏకర్మ విస్తీర్ణం ఎ.0.25 సెంట్లు లేదా 0.1012 హెక్టార్లు, బోర్‌వెల్‌తో 1/4 వంతు వాటా, కరెంటు సర్వీసు అన్నీ మిలిటరీ హక్కులతో సహా.

ప్రదేశం: పలమనేరు
తేది: 21.02.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నగరపాలక కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ మేళా

దరఖాస్తుదారులకు అప్రూవల్ పత్రాలు అందిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) అమలులో భాగంగా స్థానిక నగరపాలక కార్యాలయంలో శుక్రవారం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలిక ప్రణాళిక విభాగం అధికారులు దరఖాస్తుదారులకు అప్రూవల్ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నాగేంద్ర, శుభప్రద, బాలాజీ, భవన పాల్గొన్నారు.

అక్కడ మధ్యాహ్నం పాఠశాలలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: సార్వత్రిక ఇంటర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో ఆయా కేంద్రాలున్న పాఠశాలల్లో మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు పని చేస్తాయని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం యథావిధిగా అందజేస్తామన్నారు. పరీక్షలు జరిగే వరకు ఈ మార్పు ఉంటుందని చెప్పారు.

అల్లుఅర్జున్ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కుట్టిరాయల్

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్టైలిష్ స్టార్ అల్లుఅర్జున్ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కుట్టిరాయల్‌ను నియమించినట్లు ఏపీ అల్లుఅర్జున్ అభిమాన సంఘం అధ్యక్షుడు శివశంకర్‌రావు వెల్లడించారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు పవన్‌కుమార్, చంటి, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

PLOT FOR SALE

GENERAL

నెల్లూరు సిటీలో ప్రతిష్ఠాత్మకమైన మదర్ల్యాండ్ డెవలపర్స్ వారి లేఅవుట్స్‌లో నుడా అప్రూవ్డ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్. ✆ 90590 54095

తిరుపతి IIT దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో West పేసింగ్ ప్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

LEASE/ RENT

GENERAL

Semi-permanent shed with partly open & partly sheet roofing. Size (161'x71')- 330 Ankanas. Water & Power Supply Available at Karakambadi Cont: 8074585465.

JOBS

WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives, CTR. ✆ 90715 55186/ 9902365703.

Wanted Female Telecallers Q: Degree/ B.Tech/ Any PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆: 99940 91579, 99409 19959

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

TEAM LEADERSగా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On Role/ Off Roleలో M/F కావలెను. PF+ జీతం. Q: డిగ్రీ/ MBA, MCA ✆ 9440351657.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/ DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

బిఫార్మసీ సర్టిఫికేట్ ఉండి మెడికల్ షాపునందు ఇవ్వడానికి & పనిచేయడానికి ఇంట్రస్టు ఉన్నవారు వెంటనే సంప్రదించండి. ✆ 91004 16121, 76708 86602.

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

ఇంటి వద్ద నుండి పని చేయవచ్చును. రిటైర్డ్ వర్కింగ్ ఎవరైనా ఖాళీ సమయాన్ని వెచ్చించి అధిక సంపాదన పొందవచ్చును. నా ఒక్క రోజు ట్రైనింగ్ మీ జీవితాలని మార్చగలదు ✆ 6305919944.

తిరుపతిలో ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. మంచి జీతం + అలవెన్సు Q: ఇంటర్. Contact: 95025 61265.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ / హౌస్‌కీపింగ్ కావలెను. 50 సం॥ వయస్సు, 12Hr డ్యూటీ, జీతం: 12,000 - 14,000, తిరుపతి, మదనపల్లిలో. ✆ 72880 04466

తిరుమల - తిరుపతి యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను ఆకర్షణీయమైన జీతం + భోజనం కలదు ✆ 95733 35319, 78428 27593.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

గుడిపాల, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుడిపాల పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా.. లేదా అని వైద్యాధికారిణి సంధ్యను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు, భాజపా నాయకుడు ధనంజయ నాయుడు, సీహెచ్‌వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: **సమస్య:** స్థానిక సంతపేట విజయలక్ష్మి కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. - **స్థానికులు**

సమాధానం: డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు చేపడుతాం. - **లోకేశ్, నగరపాలక ఆరోగ్యాధికారి**

నిందితుల్ని అరెస్టు చేయాలి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: మంగళగిరిలో జనసేన కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుల్ని వెంటనే అరెస్టు చేయాలని భాజపా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్వరనాయుడు, శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.

పోలీసులకు డ్రోన్ కెమెరా వితరణ

ఎస్పీ తుషార్‌డూడికి డ్రోన్ కెమెరా అందిస్తున్న జనసేన నాయకులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడికి జనసేన నాయకుడు శ్రీలోచన్‌శ్రీరామ్ శుక్రవారం డ్రోన్ కెమెరాను అందించారు. పోలీసు శాఖ ఇటీవల నేరాల నియంత్రణలో భాగంగా డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్న విషయం తెలిసిందే. నేరాల నియంత్రణతో పాటు ఆకతాయిల ఆగడాలను అరికడుతుండటంతో చిత్తూరు రెండో పట్టణ పోలీసుస్టేషన్ కోసం డ్రోన్ కెమెరాను ఎస్పీకి అందించారు. కార్యక్రమంలో శిక్షణ ఏఎస్పీ తరుణ్‌పహ్వా, చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం కలెక్టరేట్ ఎదుట శుక్రవారం భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ... ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడంతో తాము రోడ్డు పైకి రావాల్సి వచ్చిందన్నారు. గ్రాట్యూటీ వర్తింపు, పదోన్నతులతో పాటు కేంద్రాలకు కందిపప్పు, వంటనూనె సరఫరా పెంపు, ఉచితంగా వంట గ్యాస్ సరఫరా చేపట్టాలన్నారు. నాయకులు ప్రభావతి, ప్రేమ, షకీల, జ్యోతి, నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో అంగన్‌వాడీ సిబ్బంది

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వారిని లైంగిక దాడుల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని మండలాభివృద్ధి అధికారి పురుషోత్తం తెలిపారు. శుక్రవారం స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పిల్లలపై లైంగిక దాడులు-నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పుత్తూరు డీవైఈవో మహేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి దామోదరం, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరువారం కూడలి.. ఇరుకు ప్రయాణం

❖ తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
❖ తూతూమంత్రంగా ప్రత్యామ్నాయ చర్యలు

ఇరువారం నాలుగు దిక్కుల నుంచి ఇష్టారాజ్యంగా దూసుకొస్తున్న వాహనాలు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరం మీదుగా 'ఇటు తమిళనాడు.. అటు కర్ణాటక రాష్ట్రాల' వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే చిత్తూరు శివారులోని ఇరువారం కూడలి వాహనచోదకుల్లో వణకుపుట్టిస్తోంది. ఎటు వెళ్లినా.. కూడలిని దాటి వెళ్లాల్సి ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కు, బిక్కుమని కూడలిని దాటే పరిస్థితి ఎదురవుతోంది. వాటికి నిదర్శనమే.. కొన్ని రోజుల కిందట ఓ యువకుడు కారులో వస్తుండగా.. కూడలి వద్ద కంటైనర్ లారీ దూసుకొచ్చి(రాంగ్ రూట్‌లో) కారుపై పడింది. ఇలా తరచూ ఏదో ఒక ప్రమాదం సంభవిస్తున్నా.. అధికారుల్లో మాత్రం చలనం రాకపోవడం గమనార్హం.

ఒక పక్క మాత్రమే.. బారికేడ్‌లు

ఇరువారం నాలుగు రోడ్ల కూడలిలో ఓ వైపు మాత్రమే బారికేడ్లు ఉంచడంతో ప్రమాదాలకు ఆస్కారంగా మారింది. ప్రమాదం జరిగిన రోడ్డులో మాత్రమే బారికేడ్లు ఉంచి మిగిలిన మూడు మార్గాల్లో ఉంచకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● గతేడాది ఇరువారం నాలుగు రోడ్ల కూడలిలో ఓ ద్విచక్ర వాహనంలో ఇద్దరు యువకులు రోడ్డు దాటుతుండగా.. అటువైపు నుంచి వేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ● నెల రోజుల కిందట బెంగళూరు నుంచి ఓ యువకుడు కారులో వస్తూ.. కూడలి వద్ద వేగాన్ని తగ్గించాడు. ఎదురుగా వస్తున్న ఓ కంటైనర్ లారీ వేగంగా దూసుకొస్తూ.. కంటైనర్ భాగం కారుపై పడటంతో యువకుడు మృతి చెందాడు.

కూడలి చుట్టూ ప్రమాద సంకేతాలు

ఇరువారం నాలుగు రోడ్ల కూడలి చుట్టూ ప్రమాదాలు పొంచి ఉన్నాయి. నాలుగు రోడ్లు కలిసే చోట ఎలాంటి స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, స్టాపర్లు లేవు. ముఖ్యంగా ప్రమాదకరమైన కూడలి అనే సూచిక లేకపోవడం విడ్డూరంగా ఉంది. పైగా.. అక్కడ ఉన్న రోడ్ల పక్కనే గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆ మార్గంలో నిత్యం భారీ వాహనాల రాకపోకలు సాగిస్తుండగా.. రోడ్డు పక్కనే ఉన్న గోతుల్లో ప్రమాదవశాత్తు భారీ వాహనం టైరు దిగితే.. సదరు వాహనం బోల్తా పడే ప్రమాదాలు ఉన్నాయి.

ఇష్టారాజ్యంగా రాకపోకలు

కూడలిలో వాహనాల రాకపోకలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో కూడా ఇలాంటి పరిస్థితి ఉండటం గమనార్హం. ఆ కూడలిలో ఒకేసారి నాలుగు దిక్కుల నుంచి వాహనాలు దూసుకొస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

మాట్లాడుతున్న ఎంఈవో-1 వాసుదేవన్

పూతలపట్టు న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ఎంఈవో-1 వాసుదేవన్ తెలిపారు. మండలంలోని పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఆయనతో పాటు ఎంఈవో-2 మధుసూదన్‌రెడ్డి, సీఐ గోపి ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణవేణి, సర్పంచి సురేంద్ర పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 2,069 మంది హాజరు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన పరీక్షకు 2,069 మంది విద్యార్థులు హాజరయ్యారని డీఐఈవో రఘుపతి తెలిపారు. జిల్లాలో 39 పరీక్ష కేంద్రాల్లో 2,359 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉందన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని చెప్పారు.

కనీస వేతనాలు అందించాలి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: తమకు కనీస వేతనాలు అందించాలని డీఆర్వో మోహన్‌కుమార్ గ్రామ పంచాయతీ కార్మికులు విన్నవించారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. బీమా సౌకర్యం కల్పించాలని, ఇతర డిమాండ్లను నెరవేర్చాలని వినతిలో పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు గంగరాజు, కార్మిక యూనియన్ నాయకులు గోవిందప్ప, మధు పాల్గొన్నారు.

డీఆర్వో మోహన్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ఎమ్మెల్యేను కలిసిన అనుపమ

ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆర్డీవో అనుపమ

నగరి, న్యూస్‌టుడే: నగరి ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన అనుపమ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆమెతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కోసలనగరం, మాంగాడు, వీకేఆర్‌పురంలో పారిశ్రామికవాడల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ● **నింద్ర, న్యూస్‌టుడే:** నింద్ర మండల పరిధిలోని పాదిరి దళితవాడలో కొత్తగా నిర్మించిన రాధారుక్మిణి శ్రీకృష్ణదేవాలయం కుంభాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ శుక్రవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల పక్షం నిలిచేది ఏఐఏడీఎంకే

మాట్లాడుతున్న ఓ.ఎస్.మణియన్

నగరి, న్యూస్‌టుడే: తమిళనాడులో పేదల పక్షం నిలిచేది, రానున్న ఎన్నికల్లో గెలిచేది ఏఐఏడీఎంకే పార్టీ అని ఆ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి ఓ.ఎస్.మణియన్ పేర్కొన్నారు. నగరిలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆంధ్రాలోని పార్టీ నాయకులు తమిళనాడు ఎన్నికల్లో ప్రచారం చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 200 మందికి వస్త్రదానం, అన్నదానం చేశారు. ఎంజీఆర్ విగ్రహానికి, జయలలిత చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి అంబ్రోస్ విల్సన్, జిల్లా కార్యదర్శి ముత్తుకుమరన్, తిరువళ్లూరు జిల్లా కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

విద్యార్థికి ధ్రువపత్రం అందిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, కళాశాల వైస్ ఛైర్మన్ రావూరి బాలాజీ

పుత్తూరు, న్యూస్‌టుడే: యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. పుత్తూరులోని శ్రీవెంకటేశ పెరుమాళ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. నేడు యువత అన్ని రంగాల్లో రాణించి సత్తాను చాటుతున్నారన్నారు. కొందరు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, విద్యార్థులు అటువైపు వెళ్లవద్దని, మంచి మార్గాన్ని ఎంచుకుని లక్ష్యం వైపు పయనించాలన్నారు. సినీనటులు అర్చన, అయ్యర్, శివానీ నాగరం మాట్లాడుతూ విద్యార్థి జీవితం ఎంతో విలువైందని, దాన్ని గుర్తించుకుని బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ రావూరి బాలాజీ, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కళాశాల ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలు

పెనుమూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని డీఈవో రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో 71వ వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డీఈవో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో రాజేంద్రన్, హెచ్ఎం రమేష్ బాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ మునీంద్ర, విశ్రాంత ఎంఈవో వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆయన సేవలు మరువలేనివి

ఏఎస్సై శేఖర్‌ను సత్కరిస్తున్న సీఐ గోపి, పోలీసులు

పూతలపట్టు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు మరువలేనివని సీఐ గోపి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తూ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న శేఖర్‌ను శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో ఏఎస్సై జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీదేవిని సత్కరిస్తున్న అధికారులు

డిప్యూటీ ఎంపీడీవో..

పెనుమూరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీదేవి సేవలు మరువలేనివని ఎస్‌జీఎస్‌డబ్ల్యూ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి రవికుమార్ అన్నారు. మండల డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన లక్ష్మీదేవి ఈ నెల 28న పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పెనుమూరు, వెదురుకుప్పం ఎంపీడీవోలు నీలకంఠేశ్వర్‌రెడ్డి, పురుషోత్తం, ఏపీవో గుణశేఖర్, ఏవో కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై డ్వామా పీడీ ఆగ్రహం

పాలసముద్రం, న్యూస్‌టుడే: ఉపాధి కల్పించి వలసలను నివారించాలన్న ఉద్దేశంతో చేపడుతున్న ఉపాధిహామీ పనులపై మండల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో డ్వామా పీడీ రవికుమార్ మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పనులు కల్పించాలన్నారు.

కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా సుధాకర్ నాయుడు

గుడిపాల: కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడిపాలకు చెందిన ముత్తు సుధాకర్ నాయుడు ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షుడు సుజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భాజపా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి చేతుల మీదుగా సుధాకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు.. కాచిగూడ, న్యూస్‌టుడే: వృద్ధుడి అదృశ్యంపై కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం... బంగారుపాళ్యం మండలం గుండువారిపల్లెకు చెందిన చంద్రశేఖర్ (79) నగరంలోని మిధానిలోని వియ్యంకుడి వద్దకు వచ్చాడు. ఈ నెల 24న అతను తిరిగి వెళ్లడానికి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో ఎక్కించారు. తర్వాత అతను కనిపించకుండా పోయాడు. ఈ విషయమై శుక్రవారం సుబ్బారావు ఫిర్యాదు చేశారు.

ఆవేదనతో రైతు ఆత్మహత్యాయత్నం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో కంచెను తొలగిస్తున్నారన్న ఆవేదనతో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకొంది. కార్వేటినగరం మండలం దిగువ ఎర్రమరాజుపల్లెకు చెందిన రైతు వెంకటాద్రిరెడ్డి, భార్య బంగారమ్మకు గ్రామ సమీపంలో మూడున్నర ఎకరాల భూమి ఉంది. దీంతో పాటు ఒకటిన్నర ఎకరా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకొంటున్నారు. గ్రామ అభివృద్ధి పనులకు ఈ స్థలాన్ని కేటాయించాలని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకొని సర్వే చేసి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో ఉన్న కంచెను తొలగించడానికి యత్నించడంతో వాగ్వాదం చేటు చేసుకొంది. ఈ విషయమై కలత చెందిన రైతు వెంకటాద్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

చీటీల వ్యాపారి పరారీ.. పూతలపట్టు న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ఓ చీటీ వ్యాపారి అప్పులపాలై పరారయ్యారని బాధితులు వాపోతున్నారు. చీటీలతో పాటు పలురకాల వ్యాపారాలు చేస్తూ అందరితో పరిచయం పెంచుకుని సుమారు రూ.3కోట్ల వరకు అప్పు చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ది చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్ నెం:59 చిత్తూరు ప్రారంభం: 31-08-1907

మహాజన సభ సమావేశము

ఇందుమూలముగా యావన్మంది బ్యాంక్ "A" తరగతి సభ్యులకు మరియు డిపాజిట్ షేర్ హోల్డర్లకు తెలియజేయడమేమనగా మన బ్యాంకు యొక్క అర్ధసంవత్సర మహాజన సభ సమావేశము 15-03-2026 ఆదివారం ఉ.10.30 గంటలకు చిత్తూరు- వేలూరు రోడ్డులో యుండు గ్రీమ్స్‌పేట బ్యాంకు శాఖ భవనము నందు జరుగులాగున నిర్ణయించడమైనది. కావున "A" తరగతి సభ్యులు మరియు డిపాజిట్ షేర్ హోల్డర్లు సదరు సమావేశమునకు హాజరై సభను జయప్రదముగావింప కోరడమైనది.

చర్చనీయాంశములు

01. 2025-26 అర్థ సంవత్సరపు బ్యాంకు యొక్క పరిపాలన నివేదికలను ఆమోదించుట.
02. 2025-26 అర్థ సంవత్సరపు అన్ ఆడిట్ ఆస్తి అప్పుల పట్టిక, లాభనష్టముల పట్టికలను ఆమోదించుట.
03. అధ్యక్షులు వారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

గమనిక

01. మహాజన సమావేశమునకు హాజరగు సభ్యులు బ్యాంకు జారీ చేసిన గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు మరియు పాన్‌కార్డు జిరాక్స్ కాపీలను తమ వెంట దయచేసి తీసుకుని రావలెను.
02. డిపాజిట్ షేర్ హోల్డర్లు డిపాజిట్ బాండ్‌లను గుర్తింపు పత్రములుగా తీసుకొనిరావలెను.

సం/- కె. వెంకటేసు
ముఖ్య కార్యనిర్వహణాధికారి

సం/- కాండ్ర రమేష్‌నాయుడు
ఛైర్మన్

స్వచ్ఛ రథాల సంచారం.. పల్లెలు ఇక శుభ్రం

వాహనాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలతో ఇళ్లు, వీధులు, నిండిపోయి పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలుగుతున్న తరుణంలో స్వచ్ఛ రథాలతో పల్లెలను పరిశుభ్రంగా మార్చడంపై దృష్టి సారించారు. ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించి, వాటిని ఇళ్లలో లేకుండా చేయాలనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలతో గతేడాది జులై 10న గుంటూరు గ్రామీణ మండలంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. అక్కడ విజయవంతం కావడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వాటి సేవలను ప్రారంభించారు. ఇటీవల జనవరి మూడో శనివారం సీఎం చంద్రబాబు నగరి పర్యటనలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం, ఐరాల, చిత్తూరు గ్రామీణ మండలాలకు స్వర్ణ రథాలను ప్రారంభించారు. తాజాగా జీడీనెల్లూరులో జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు, డీపీవో సుధాకర్‌రావు స్వచ్ఛ రథాలను ప్రారంభించి, జిల్లాలో 27 మండలాల్లో వాటి సేవలను ప్రారంభించారు.

ఏ వస్తువులకు ఎంత ఇస్తారంటే.. (రూ.లలో)

పాత వస్తువులు	కిలో ధర
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
గాజు సీసాలు	2
స్టీలు వస్తువులు	40
అల్యూమినియం	120

నెలలో గ్రామానికి రెండు సార్లు..

నెలలో ఒక్కో గ్రామానికి రెండు సార్లు స్వచ్ఛ రథం వెళ్లేలా ప్రణాళిక రూపకల్పన చేశారు. ఏ గ్రామానికి ఏ రోజు వాహనం వెళ్తుందనే షెడ్యూలును ఎంపీడీవో రూపకల్పన చేసి ముందుగానే పల్లెల్లో ప్రచారం చేస్తారు. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్, పాత వస్తువులు, పొడి చెత్తను సేకరించనున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, న్యూస్ పేపర్లు, పుస్తకాలు, పాల ప్యాకెట్లు, కవర్లు, ప్యాకింగ్ కవర్లు, నూనె డబ్బాలు, గాజు సీసాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (కంప్యూటర్లు, చరవాణులు, కీబోర్డులు, సీడీలు వంటివి) తీసుకుని వాటికి సమానమైన నిత్యావసర సరకులు అందించనున్నారు.

స్వచ్ఛ రథాలతో గ్రామాల్ని శుభ్రంగా మారుస్తాం..

స్వచ్ఛ రథాలతో గ్రామాలను పరిశుభ్రంగా మారుస్తాం. అన్ని మండలాల్లో స్వచ్ఛ రథాలను ప్రారంభించాం. ఆయా గ్రామాల్లో స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి అందుకు తగ్గ వస్తువులను ఇస్తారు. **- సుధాకర్‌రావు, డీపీవో**

ఇసుక టిప్పర్ స్వాధీనం

పెనుమూరు: కాణిపాకం సమీపంలోని బహుదా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. నది నుంచి టిప్పర్ ద్వారా వెదురుకుప్పం మండలానికి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేపట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకుని తహసీల్దారు శ్రావణ్‌కుమార్‌కు అప్పగించినట్లు చెప్పారు.

బంగారుగొలుసు చోరీ

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బంగారు గొలుసు చోరీపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మండలంలోని గుంతూరుకు చెందిన శారద ఇంట్లో ఈ నెల 7న గుర్తుతెలియని వ్యక్తులు బీరువా తాళాన్ని పగలగొట్టి 30గ్రాముల బంగారు గొలుసును చోరీ చేశారని బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మండల పరిధి వి.మిట్టపల్లెలో కుటుంబ సాధికార సారథుల సమావేశంలో పాల్గొని వివరించారు. తెదేపా మండలాధ్యక్షుడు రాజగోపాల్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ద్రవిడలో ముగిసిన కార్యశాల

కుప్పం గ్రామీణ: ద్రవిడ విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ ఆధ్వర్యంలో మాలతి చందూర్ జాతీయ కార్యం 'దక్షిణ భారత కథ, నవలా సాహిత్యాల్లో స్త్రీల సమస్యలు, స్పందన, పరిష్కారాలు' అనే అంశంపై రెండ్రోజుల కార్యశాల శుక్రవారం ముగిసింది. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ హాజరయ్యారు. భాషా విభాగాల పీఠాధ్యక్షుడు ఆచార్య శ్రీదేవి, తెలుగుశాఖాధిపతి డాక్టర్ పజని తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే జరిమానా

రామకుప్పం, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే జరిమానాలు విధిస్తామని ఎస్సై వెంకటమోహన్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని రామకుప్పం, వి.కోట రహదారి పక్కనున్న మామిడి తోటలో మద్యం తాగుతున్న ఐదుగురిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకుని జరిమానా విధించినట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై చందనప్రియ పేర్కొన్నారు. మండలంలోని గొనితిమ్మేపల్లెలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలకు నేరాల గురించి ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు జనసేన కన్వీనర్ లీలా కృష్ణ

ఉద్యమంలా సభ్యత్వాల నమోదు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యమంలా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని జనసేన చిత్తూరు జిల్లా కన్వీనర్ లీలా కృష్ణ అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉత్సవాలా నిర్వహించాలన్నారు. ప్రతి గడపకు జనసేన ఆలోచనలు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందులో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరేష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర సాగునీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పసుపులేటి దిలీప్, నాయకులు నాగరాజు, శివ, బాబు, చందుకుమార్, హరీష్, నాని పాల్గొన్నారు.

ప్రతి రైతు నమోదు చేసుకోవాలి

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు లభించే విధంగా రైతుల నమోదు ప్రక్రియ జరుగుతోందని జిల్లా వ్యవసాయాధికారి మురళి అన్నారు. ఆయన శుక్రవారం రొంపిచెర్ల మండలంలో ఆకస్మికంగా పర్యటించి బండకిందపల్లె సచివాలయంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. చిత్తూరులో 51వేల మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రావణి, సహాయాధికారి కాదర్‌వలి, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

బాలికా విద్యకు.. గురుకులం వరం

కమ్మనపల్లి గురుకుల బాలికల పాఠశాల

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గురుకులంలో ప్రవేశం.. బాలికా విద్యకు ఓ వరం లాంటిది. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఆరేళ్ల పాటు ఉచితంగా విద్యను అభ్యసించవచ్చు. ఇక్కడ విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా గుణాత్మక విద్యాబోధన జరుగుతుంది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తారు. ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించే ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసుకుని గురుకులంలో చేర్చుకుంటారు. ప్రవేశానికి విద్యార్థుల నుంచి పోటీ ఎక్కువగానే ఉంటోంది. ప్రవేశ పరీక్షల్లో నెగ్గిన వారికి సువర్ణావకాశం లభిస్తుంది.

అధునాతన వసతులతో..

దరఖాస్తు ఇలా..

జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో 2026- 2027 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ జరుగుతోంది. 6, 7, 8 తరగతుల్లో ఖాళీల భర్తీ, జూనియర్ ఇంటర్, డిగ్రీ ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాలికలు మార్చి 31వ తేదీ లోపు ఏపీఆర్‌ఎస్.ఏపీసీఎఫ్‌ఎస్‌ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ప్రవేశ పరీక్ష..

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ 24న ఉదయం 10 నుంచి 12 గంటల వరకూ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాలి. ఏపీఆర్ జేసీ, డీసీసెట్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కూడా జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఏప్రిల్ 24న మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకూ ప్రవేశ పరీక్ష ఉంటుంది.

గుణాత్మక విద్యా బోధన

బాలికలు గురుకులంలో చేరితే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత హోదాలో ఉద్యోగులుగా స్థిరపడొచ్చు. ఉచిత వసతి, సంరక్షణ, పౌష్టిక విలువలతో కూడిన భోజనం, నిరంతర పర్యవేక్షణ, విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, శిక్షణా తరగతులు, ఆహ్లాదకర వాతావరణం, సీఎంఏ, సీపీ, నీట్, ఐఐటీ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, క్రీడలు, పాఠ్యాంశాలు, వినోదం, వికాసంతో కూడిన విద్యా ప్రణాళికను అమలు చేయడం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: దళవాయికొత్తపల్లె నుంచి శాంతి లే-ఔట్ వెళ్లే మార్గంలో డ్రైనేజీపై ఉన్న చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. **- రమేష్, స్థానికుడు**

సమాధానం: కొమ్మను తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం. **- శ్రీనివాసరావు, కమిషనర్, పురపాలిక సంఘం**

వీధి దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

కుప్పం పట్టణం : పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వీధి దీపాలు లేక పోవడంతో రాత్రిళ్లు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానికులు 'ఈనాడు'కు తెలిపారు. సమస్యపై 'మేమున్నాం.. మీకుతోడుగా..' శీర్షికన వార్తా కథనం ప్రచురించడంతో స్పందించిన పురపాలిక కమిషనర్ శ్రీనివాసరావు కూడళ్లలో వీధి దీపాలను ఏర్పాటు చేయించారు.

'ఆదాయంతో పాటు అభివృద్ధి సాధిస్తాం'

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయంతో పాటు అభివృద్ధి కూడా సాధించాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న అన్నారు. శుక్రవారం పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పలమనేరు శాసనసభ్యుడు అమరనాథరెడ్డి సహకారం తీసుకుంటామన్నారు. క్యాటిల్‌ఫారం వద్ద అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీలో రూ.10 లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వివరించారు. సమావేశంలో వైస్‌ఛైర్మన్ దిలీప్‌కుమార్, కార్యదర్శి సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

వేడుకగా నలగుండ్రాయస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో నలగుండ్రాయస్వామి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తంలో వెలసిన శ్రీనలగుండ్రాయస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో పూజలు, అర్చనలు జరిపారు. కలశారాధన హోమం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి అలివేలుమంగమ్మ, పద్మావతి సమేత శ్రీనలగుండ్రాయస్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి శేషవాహనంపై కొలువుదీర్చారు.

ఆలయ జీర్ణోద్ధరణ, మహాకుంభాభిషేకం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపల్లె పంచాయతీ కమ్మినాయనపల్లె గ్రామంలోని గంగాధరేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ, మహాకుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవతలకు మహా కుంభాభిషేకం, ప్రత్యేక హోమాలు, పూజలు చేపట్టారు.



విద్యుత్తు దీపాల వెలుగులతో..

ఉత్సవ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రత్యేక పూజలు

ఆధ్యాత్మికం

కల్లూరు, న్యూస్‌టుడే: దేవళంపేటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోసం శుక్రవారం విశ్వక్సేనారాధన, భాగవతారణ, అభిషేకం తదితర పూజలను నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు. శనివారం పుణ్యావచనం, కంకణధారణతో అంకురార్పణ, కలశ ప్రతిష్ఠ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

మోహిని వాహనంపై స్వామివారు

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: మంగళంపేటలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం స్వామివారు మోహిని ఉత్సవ వాహనం, సాయంత్రం గజ వాహనంపై పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.



ఊరేగిస్తున్న అమ్మవారు

ఘనంగా కుంభాభిషేకం

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: మండలంలోని అగరం పంచాయతీ తోడేలుగట్టు గ్రామంలో నెలకొన్న శ్రీ ప్రసన్న కుంటి గంగమ్మ దేవాలయ మహా కుంభాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకాభిషేక పూజలు జరిపి.. వేదపండితులు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవాన్ని ఊరేగించారు. పూజా కార్యక్రమంలో పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, నాయకులు హేమాంబర్ గౌడు, కన్నన్, చంద్ర, ఆర్ముగం తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని చౌడేపల్లె సీఐ సాయిప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. వాటి నుంచి ఎలా బయట పడాలి అనే విషయాలను నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాయిప్రసాద్

గ్రామస్థులతో మాట్లాడుతున్న సురేశ్‌బాబు

గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

రామకుప్పం, న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి లక్ష్యమని పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీర్ణమల, బండకొత్తూరుతండా గ్రామాల్లో పర్యటించారు. కుటుంబ సాధికార సమితి సభ్యులు చేపడుతున్న సర్వేను పరిశీలించారు. బండకొత్తూరు గ్రామంలో నెలకొన్న గ్రామదేవత ఆలయ నిర్మాణానికి గ్రామస్థులకు స్థలం ఏర్పాటు చేశారు. గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కామరాజనాయక్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, పీఏసీయస్ ఛైర్మన్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి అధికారుల కార్యవర్గ ఎన్నిక

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ఎన్జీవోల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆనందబాబు ఆధ్వర్యంలో మండల పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసప్రసాద్, ఉపాధ్యక్షులుగా రూపాదేవి, ప్రధాన కార్యదర్శిగా ప్రభుదాస్, కోశాధికారిగా రాము, సంయుక్త కార్యదర్శిగా గణేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. అధికారుల సమస్యల పరిష్కారానికి ఐక్యతతో కృషి చేస్తామని కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

శ్రీనివాసప్రసాద్‌ను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

నేడు పింఛన్ల పంపిణీ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదీనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో ఉపేంద్ర తెలిపారు.

CHANGE OF NAME

I, **PEDDANNA SUNDAR RAJU**, S/o Yellappa Peddanna, Resident of 2-28, Chekkunatham (Village & Post), Kuppam - 517425, Chittoor (Dt) A.P. Have changed my name to **PEDDANNA SUNDARA RAJU** S/o Yellappa Peddanna vide affidavit Dt: 07/02/2026 shorn before notary.

పబ్లిక్ నోటీస్

ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్- ప్రాజెక్ట్ ఫీనిక్స్, లింగాపురం దిన్నె, గుడిపల్లె మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు State level Environment Impact Assessment Authority (SEIAA), ఆంధ్రప్రదేశ్ వారు EIA నోటిఫికేషన్, 2006 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతి (Environmental Clearance) మంజూరు చేశారు.

ఆర్డర్: నెం: SEIAA/AP/INFRA2/EC/CH/02/2026/2296/281.01&281.24 తేది: 25/02/2026.

పర్యావరణ అనుమతి పత్రం ప్రతులు Andhra Pradesh Pollution Control Board (APPCB) మరియు State Level Environment Impact Assessment Authority (SEIAA), ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయి.

Place: Kuppam
Date: 28-02-2026

Ace International Limited, Kuppam Andhra Pradesh

ఎరుకల జీవితాలు కళ్లకు కట్టారు

పలమనేరు, న్యూస్‌టుడే: ఎరుకల జీవితాలను తన కథల్లో ఆవిష్కరించిన రచయిత పలమనేరు బాలాజీ అభినందనీయుడని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.కుమార్ అభిప్రాయపడ్డారు. హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి కొలకలూరి పురస్కారాన్ని రచయిత పలమనేరు బాలాజీకి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. రచయిత మనుషుల ఉద్వేగాలను, సంఘర్షణలను గుండెలకు హత్తుకునేలా రాయడం గొప్ప విషయమన్నారు. ఎరుకల జీవన గాథలు కథా సంపుటిని ఈ పురస్కారానికి ఎంపిక చేయడం సమంజసమన్నారు. కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య నిత్యానందరావు, వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతిక పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక బీసీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విజయ్‌కుమార్ పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. డీఈఈ గురురాజారెడ్డి, ఏఈ అజయ్‌శ్రీచరణ్, స్వచ్ఛభారత్ ఎంసీవో సురేష్ బాబు పాల్గొన్నారు.

మలుపు ఇటా.. అటా?

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: త్రిరాష్ట్ర కూడలి అయిన కుప్పంలో అటు తమిళనాడు.. ఇటు కర్ణాటక నుంచి నిత్యం వందలాదిగా వాహనాలు తిరుగుతుంటాయి. ఈ క్రమంలో ప్రమాదాల నివారణ కోసం అధికారులు మలుపుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల సూచికలు తిరబడగా.. మరికొన్ని చోట్ల సూచికలు బోర్డులు మాయమయ్యాయి. దీని వల్ల వాహనచోదకులు మలుపులను గుర్తించలేక ప్రమాదాల బారినపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మలుపుల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

విద్యుత్తు వృథా పట్టదా..?

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని చందం పంచాయతీ కేంద్రంలో వీధి దీపాలకు ఆన్.. ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో పగలు.. రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీని వల్ల విద్యుత్తు వృథా కావడంతోపాటు తరచూ వీధి దీపాలు మరమ్మతులకు గురవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలకు నియంత్రణ స్విచ్‌లు ఏర్పాటు చేయించి విద్యుత్తు వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

50 మందికి వైద్య పరీక్షలు

పలమనేరు : పట్టణంలోని రెక్కమానుక్రాస్ వద్ద ప్రైవేటు ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని చేపట్టారు. శుక్రవారం మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులకు సంబంధించి చికిత్సలు చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో బెంగళూరుకు చెందిన వైద్యులు ఎకో, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మొత్తం 50 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించామన్నారు.

1న ఉచిత నేత్ర వైద్య శిబిరం.. బైరెడ్డిపల్లె: స్థానిక బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో మార్చి 1న మహతి ఫౌండేషన్ సహకారంతో కుప్పం పీఈఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు.

కూచిపూడి కళను కాపాడుకుందాం.. వి.కోట: అంతరించిపోతున్న కూచిపూడి నృత్య కళను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రముఖ కూచిపూడి విద్వాన్ ఉదయ్‌కాంత్ పేర్కొన్నారు. ఈ కళ మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబిస్తుందన్నారు.

ప్రక్రియ వేగవంతం చేయండి.. వి.కోట: జన సైనికులు సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ ఛైర్మన్ రేగుళ్ల లీలాక్రిష్ణ పేర్కొన్నారు. ప్రతి జనసేనా కార్యకర్త నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. నాయకులు బాబు, రెడ్డి భాస్కర్, గజేంద్ర, శబరీష్‌రెడ్డి, ధనుంజయగౌడు, ఉదయ్‌కిరణ్ తదితరులు ఉన్నారు.

పట్టు పెంపకం.. ప్రగతి పథం

శిక్షణ ఇస్తున్న సిబ్బంది

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం నూతన విధానాలను అమలు చేస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో సిల్కు సమగ్ర-2, 3 అనే పథకాల ద్వారా రైతులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. పట్టు పరిశోధన విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

అవగాహన కార్యక్రమాలు

ఇప్పటి వరకు సిల్కు సమగ్ర-2 పూర్తయింది. మార్చి నెల నుంచి సిల్కు సమగ్ర-3 అమలు కానున్నది. 'మేరారేషమ్- మేరా అభిమాన్' అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం రైతులకు నిత్యం అవగాహన కల్పించే కార్యక్రమాలకు రూపకల్పన చేపట్టింది. చిత్తూరు జిల్లాలో గత ఏడాది ఆగస్టు నుంచి నవంబరు వరకు 14 పర్యాయాలు జిల్లాలో సదస్సులు చేపట్టారు. దీని వల్ల పండించిన పట్టు గూళ్లను నాణ్యతాపరంగా వేరు చేసి విక్రయించడం, వాటిని గుర్తించి వేరు చేయడం ద్వారా మంచి ధరలను పొందవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

అధిక దిగుబడులపై సూచనలు

రైతులకు డిస్‌ఇన్‌ఫెక్ష్ ప్రాముఖ్యత, మల్బరీ తోట యాజమాన్యం, అధిక దిగుబడిపై సలహాలు, మల్బరీకి ఫోషన్ అనే కెమికల్ ఆవశ్యకత అనే అంశాలను నేర్పిస్తారు. మార్కెట్‌కు వచ్చే సమయంలో గూళ్లను ఎలా తీసుకురావాలో సూచిస్తారు. పచ్చి గూళ్లు తీసుకురాకుండా ఏడవ రోజు కట్టిన గూళ్లను తీసుకొచ్చి అధిక ధరలను పొందే మార్గాలను నేర్పిస్తారు. మంచి గూళ్ల నుంచి నాసిరకం గూళ్లను వేరు చేస్తే వ్యాపారులు మంచి ధర ఇస్తారు. రెండూ కలిపి తెస్తే నాసిరకం గూళ్లకు వచ్చే ధరే మంచి గూళ్లతో కలిపి ఇస్తారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పురుగు నిద్రకు వెళ్లే సమయంలో సున్నం పురుగుమీద చల్లాలి. నిద్ర లేచిన తరువాత విజేత చల్లుకుని ఆకు వేసుకోవాలి. ఇంకా పురుగు ఆకు తినే సమయంలో విజేత మరో మారు చల్లుకోవాలి. పట్టు పురుగులను దూరం ఉంచి పెంచాలి. దగ్గరగా ఉంటే పాల పురుగు రోగం వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి సూచనలను ఇవ్వడం వలన రైతులు కిలో పట్టుగూళ్లను రూ.550 నుంచి రూ.800 సంపాదిస్తారు. ఇకపై వీటిని నిత్యం సమయం ఉన్నప్పుడల్లా ప్రతి గ్రామానికి వెళ్లి రైతులకు నేర్పిస్తున్నాం.

- భరత్‌కుమార్, పట్టు పరిశోధనా ఏడీ

పంటలపై ఏనుగుల దాడులు

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని అటవీ సరిహద్దు గ్రామాల్లో ఒంటరి ఏనుగు గురువారం రాత్రి మండల పరిధిలోని పీఎం తండా, పీఎంకే తండా, పంద్యాలమడుగు, గొల్లపల్లిలో పంట పొలాలను తొక్కి నాశనం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సుబ్రహ్మణ్యం, హరిబాబురెడ్డి పేర్కొన్నారు.

కుమ్మరపల్లెలో.. కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీ కుమ్మరపల్లెలో గురువారం రాత్రి ఏనుగు పంట పొలాలపై దాడి చేసి తీవ్ర నష్టం సృష్టించింది. కుమ్మరపల్లెకు చెందిన నారాయణ, గోవిందయ్య మామిడి తోటలో భీభత్సం చేసింది.

ఆటో డ్రైవర్‌పై కత్తితో దాడి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: భూవివాద విషయంలో ఓ వ్యక్తి కత్తితో ఆటో డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన పైపాళ్యంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలిలా.. మండలంలోని చిన్నబొగ్గుపల్లె గ్రామానికి చెందిన మునిరత్నం కుప్పం నుంచి ప్రయాణికులతో ఆటోలో వెళుతుండగా దారిలో అడ్డగించి కత్తితో దాడి చేశాడు. గాయపడిన బాధితుడిని స్థానికులు కుప్పం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

ఐస్ అయిపోవద్దు!

వేసవి సమీపించింది. పండ్ల రసాలు, మజ్జిగతో తయారు చేసిన చల్లటి పానీయాలు తాగేందుకు ప్రజలు మక్కువ చూపుతారు. వీటికి వినియోగిస్తున్న ఐస్ ఎక్కడ తయారవుతోంది.. అందులో వాడే నీరు మంచిదేనా అన్న పర్యవేక్షణ కొరవడింది. జిల్లాలో చాలావరకు తయారీదారులు తుప్పు పట్టిన బాక్సుల్లో బోరు నీరునింపి ఐస్ తయారు చేస్తున్నారు. వీటినే దుకాణదారులకు యథేచ్ఛగా సరఫరా చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. వీటిపై అధికారులు కనీసం దృష్టిపెట్టని పరిస్థితి నెలకొంది. -న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురంలో ఆటోపై తరలిస్తూ..

జిల్లాలో ఇలా..

అమలాపురంతో పాటు అల్లవరం, భట్నవిల్లి, ఓడలరేవు, రాజోలు, రామచంద్రపురం, ముమ్మిడివరం, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఐస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిల్లో అనధికారికంగా నడుస్తున్నవే చాలావరకు ఉన్నాయి. అధికారులు తనిఖీలకు వెళుతుంటే కేవలం మత్స్య ఉత్పత్తులు ప్యాకింగ్ చేసేందుకు వినియోగిస్తున్నామని చెబుతున్నారు. చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతాధికారి రామయ్య తెలిపారు.

ఇవీ నిబంధనలు

❖ శుద్ధ జలంతోనే ఐస్ తయారు చేయాలి. నీటిలోని మలినాలు తొలగించేందుకు రివర్స్ ఆస్మాసిస్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ❖ ఐస్ తయారీకి వినియోగిస్తున్న నీటిని పూర్తిస్థాయి పరీక్షలు చేసిన తరువాత వాటిలో టీడీఎస్, ఇతర లవణాల శాతాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించాలి. ❖ తయారీకి వినియోగించే బాక్సులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ❖ కార్మికుల చేతులకు కచ్చితంగా గ్లౌజ్‌లను వినియోగించాలి.

వివరాలు (రోజువారీ)

- ఐస్ తయారీ కేంద్రాలు: 80
- క్వింటాలు ధర: రూ.500-600
- మత్స్యఉత్పత్తుల స్టోరేజీకి వినియోగం: 800-850 టన్నులు
- జ్యూస్ షాపులకు విక్రయిస్తున్నది: సుమారు 500 కేజీలు
- ఇతర అవసరాలకు: 1 నుంచి 2 టన్నుల వరకు

పెద్దలు, పిల్లల్లో తీవ్ర ప్రభావం

కలుషిత నీటితో తయారు చేసిన ఐస్‌లోని సూక్ష్మజీవుల వల్ల అతిసారం, టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలు, గొంతు ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. నీటిలో ఫ్లోరైడ్ ఉంటే ఫ్లోరోసిస్, నైట్రేట్ శాతం ఎక్కువగా ఉంటే పిల్లలు బ్లూబేబీ సిండ్రోమ్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది.

- డాక్టర్ పృథ్వీ, చిన్నపిల్లల వైద్యనిపుణుడు, అల్లవరం సీహెచ్‌సీ

నమో నారసింహా

కనుల పండువగా కోరుకొండలో రథోత్సవం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ నరసన్న కళ్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. విశేష అలంకరణలో స్వామి, అమ్మవార్లను వేంచేయించి శుక్రవారం మధ్యాహ్నం జయ గంట మోగుతూ రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తజనం అరటిపళ్లను రథంపై ఉన్న స్వామివారికి సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ధర్మకర్త ఎస్వీ రంగరాజభట్టర్‌స్వామి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, అన్నవరం ఈవో వి.త్రినాథ రావు, ఏసీ సుబ్బారావు, రుడా ఛైర్మన్ బీవీ ఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వెలిగేలా.. ఘనకీర్తి చాటేలా..

నేడు అమలాపురంలో ప్రారంభం కానున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు సర్వం సిద్ధమైంది. పట్టణంలోని కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో శని, ఆది వారాల్లో రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి, కిమ్స్ వైద్యకళాశాల ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు) ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు కళాశాల ప్రాంగణంలో భారీ వేదికను సిద్ధం చేశారు. దీనికి నందమూరి తారక రామారావు పేరు ఖరారు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు మహాసభలు ప్రారంభం కానున్నాయి. ఏర్పాట్లను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా శుక్రవారం పరిశీలించారు.

కిమ్స్ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు

సభలు జరిగేదిలా..

తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ శుక్రవారం వెల్లడించారు. చిన్నతనం నుంచే తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించనున్నామన్నారు. సభల కోసం ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎండీ రవికిరణ్‌వర్మ వెల్లడించారు.

కట్టుదిట్టమైన భద్రత

వేలాది మంది తెలుగు భాషా ప్రేమికులు రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారి నుంచి వేదిక వరకు వచ్చే మార్గాలను ఇప్పటికే తీర్చిదిద్దారు. ప్రధాన వేదికతో పాటు అన్నవరం, భద్రాచలం, సింహాచలం, ద్వారకాతిరుమల, అయినవిల్లి తదితర ప్రముఖ ఆలయాల నమూనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు.

ప్రముఖుల ప్రొటోకాల్‌పై సమీక్ష

అమలాపురం కలెక్టరేట్: ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు 16 వేదికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ రాహుల్ మీనాతో కలిసి ప్రముఖుల ప్రొటోకాల్‌పై సమీక్ష చేశారు. మొదటి రోజు ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు హాజరవుతారన్నారు. రెండవ రోజు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర మంత్రులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రమణ, తెలంగాణ రాష్ట్రం నుంచి జస్టిస్ మోహిద్దీన్, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ చలపతిరావు, జస్టిస్ రామకృష్ణారెడ్డితో పాటు మరో 20 మంది న్యాయమూర్తులు హాజరవుతారన్నారు.

పదో తరగతి విద్యార్థులూ.. మీ సందేహాలు నివృత్తి చేసుకోండి

'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్

ముమ్మిడివరం: పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రాత్రీపగలు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లోనూ ఎన్నో సందేహాలు. అనుకున్న స్థాయిలో మార్కులొస్తాయా.. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది.. ఏఏ పాఠ్యాంశాలపై ఎక్కువ ప్రశ్నలు వస్తాయి.. వేటిపై పట్టు సాధించాలి.. ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి.. అనే సందేహాలు. వీటన్నింటినీ నివృత్తి చేసుకునేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. సబ్జెక్టు నిపుణులతో నేరుగా ఫోన్ చేసి మాట్లాడొచ్చు.

సబ్జెక్టు	ఉపాధ్యాయుడు	ఫోన్ నంబరు
తెలుగు	జి.ప్రభావతి	9866697557
హిందీ	ఎండీ తెహర్‌పాషా	9849460786
ఆంగ్లం	డా.కె.సురేఖరాణి	7095448485
గణితం	డా.టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి	9989027829
భౌతికశాస్త్రం	జీవీ సుబ్రహ్మణ్యం	9640188525
జీవశాస్త్రం	ఎం.రామలక్ష్మి	8886745834
సాంఘికశాస్త్రం	కేవీఎస్‌వీ కృష్ణారెడ్డి	9492146689

తేదీ మార్చి 1 (ఆదివారం)

సమయం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు

జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో మార్చి 7, 8 తేదీల్లో జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిశోర్‌మాక్వాన్ పర్యటించనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 7న మలికిపురం మండల పరిధిలో ఎస్సీ వసతిగృహాలు, ఎస్సీ కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటారన్నారు. 8న కలెక్టరేట్‌లో అధికారులతో జిల్లాస్థాయి సమీక్ష నిర్వహిస్తారన్నారు.

లెక్క తేలింది.. కదలిక కరవైంది

పంట కాలువలపై తొలగని ఆక్రమణలు

న్యూస్‌టుడే, మామిడికుదురు

లొల్ల లాకుల నుంచి సఖినేటిపల్లి వరకు 59 కిలోమీటర్ల మేర పి.గన్నవరం ప్రధాన పంటకాలువపై 55 వేల ఎకరాల వరి ఆయకట్టు ఉంది. రాజోలు, తాటిపాక జలవనరులశాఖ సెక్షన్ల పరిధుల్లో చూస్తే 88 వరకు ఉపకాలువలు ఉన్నాయి. పంటకాలువల్లో నీరు అటు వరి సాగుకే కాదు సమగ్ర రక్షిత మంచినీటి ప్రాజెక్టులకు కూడా ఆధారమవుతోంది. వీటిని ఆనుకుని ఇరువైపులా ఏర్పడిన ఆక్రమణలతో కాలువ వ్యవస్థ నిర్వీర్యంగా మారుతోంది.

మొగలికుదురు వద్ద నిర్మించిన కట్టడాలు

సందిగ్ధత.. తాత్సారం

జిల్లాలోని పంటకాలువలు, డ్రెయిన్లపై సుమారు 4,040 ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించడమా, లేదంటే మౌఖికంగా చెప్పి కొంత గడువులోగా తొలగించడమా అన్న సందిగ్ధతతో కొంత తాత్సారం జరిగింది. నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేకుండానే చర్యలు చేపట్టాలని ఒక దశలో నిర్ణయించారు. వీటికి సంబంధించిన జాబితా ఉన్నతాధికారులకు నివేదించడం మినహా చర్యలకు ఉపక్రమించలేదు.

రాజకీయ ఒత్తిళ్లతో..

తాటిపాకలో కాలువపై ఇరువైపులా ఆక్రమణలను పూర్తిగా తొలగించేందుకు గత ఏడాది తలపెట్టిన బృహత్తర పథకం రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో నిలిచిపోయింది. కాలువలపై దుకాణాలు, గోపురాలు, ఇళ్లు, ఇతర కట్టడాలను ఇష్టారీతిన నిర్మించేశారు. చెత్తచెదారం, మురుగునీరు నేరుగా పంటకాలువలోకే పోతోంది. కొందరు నిర్మించిన దుకాణాలను అద్దెకు ఇచ్చి స్వార్థ ప్రయోజనాలకు పాల్పడుతున్నారు. అనధికారికంగా నిర్మించిన వంతెనలకు లెక్కే లేకుండా పోయింది. తాటిపాక, రాజోలు, పొన్నమండ, కడలి, ఈదరాడ, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి తదితర చోట్ల అడ్డగోలుగా నిర్మించిన వంతెనలతో పారుదలకు విఘాతం కలుగుతోంది.

ప్రధానంగా ఇక్కడ..

✦ చాకలిపాలెం నుంచి తాటిపాక కూడలి మీదుగా ములికిపల్లి వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర పంటకాలువ పొడవునా ఇరువైపులా దాదాపు 70 వరకు అక్రమ దుకాణాలున్నట్లు గుర్తించారు. ✦ రాజోలు నుంచి శివకోటి వరకు ఉన్న పంటకాలువపై 90 వరకు అనధికారికంగా వేసిన బల్ల వంతెనలున్నట్లు నమోదు చేశారు. ✦ మానేపల్లి ఛానల్ పంటకాలువ ఆనుకుని పాశర్లపూడి, మామిడికుదురులో ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు.

కార్యాచరణకు సిద్ధం

పంటకాలువలు, డ్రెయిన్లపై ఆక్రమణలను ఇప్పటికే అధికారులు గుర్తించి ఉన్నతాధికారులకు సమర్పించారు. పలుచోట్ల పారుదల మందగించడం, జలాలు కలుషితంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిర్ణీత గడువు ఇచ్చి వాటిని తొలగిస్తాం. -గుబ్బల శ్రీనివాస్, ఛైర్మన్, గోదావరి మధ్యడెల్టా ప్రాజెక్టు కమిటీ



'పది' ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

అమలాపురం కలెక్టరేట్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి వెనకబడుతున్న వారిపై ప్రత్యేక దృష్టిసారించి ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

బి.యస్.సి. నర్సింగ్/బి.పి.టి. కు నీట్ యూజీ హాజరు తప్పనిసరి

-సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు

బి.యస్.సి. నర్సింగ్ (4 సం॥రములు)/బి.పి.టి. (5 సం॥రములు)లో కోర్సుకు సంబంధించి 2026 - 2027 సంవత్సరమునకు అడ్మిషన్ పొందగోరు అభ్యర్థులు G.O.M.S. No.26 Govt. of AP/తేది. 17-2-2026 ప్రకారం NEET-UG పరీక్షకు హాజరైతే చాలని సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లకు అనగా NEET-UG ప్రవేశ పరీక్షలో పాల్గొనడం అర్హతగా చేసినట్లు, Qualify అవ్వనవసరం లేదని ఆయన తెలిపారు. బి.యస్.సి. నర్సింగ్ ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న కోర్సు అని, ఈ కోర్సు పూర్తి చేసిన వారు దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. B.Sc. Nursing, BPT కోర్సులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆన్లైన్ ద్వారా ది. 08-03-2026 లోపు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్: 62813 81439, రాజమండ్రిలో సంప్రదించాలని కోరారు.

ADVERTISEMENT



నాణేల సేకరణలో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణంలోని భూపయ్య అగ్రహారానికి చెందిన వాకర్స్ జోన్ ఛైర్‌పర్సన్ పుత్సా రాజేశ్వరికి 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా లూయిస్ బ్రెయిలీ ముఖచిత్రంతో విడుదల చేసిన మొత్తం పది దేశాలకు చెందిన 14 నాణేలను సేకరించడం ద్వారా ఈ ఘనత సాధించారు. బెల్జియం, బ్రెజిల్, ఈక్వెడర్, ఇటలీ, పోలెండ్, థాయ్‌లాండ్, అమెరికాతో పాటు భారతదేశంలో విడుదల చేసిన నాణేలు ఆమెవద్ద ఉన్నాయి. త్వరలోనే ధ్రువపత్రం అందజేస్తామని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ యుకా మెయిల్ ద్వారా తెలిపారని శుక్రవారం ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రాజేశ్వరిని సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేదనభట్ల సాయిలక్ష్మి, మహిళా వాకర్స్‌క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి తదితరులు అభినందించారు.

లూయిస్ బ్రెయిలీ నాణేలు

పుత్సా రాజేశ్వరి

చెత్త సమస్యకు సెలవిక..

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

నిర్మాణంలో ఉన్న ప్లాస్మా కేంద్రం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో పేరుకుపోతున్న చెత్తను శుద్ధి చేసేందుకు విద్యుత్తు ఆధారిత ప్లాస్మా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి జనవరి 26న ప్రారంభించాలని భావించారు. కొన్ని కారణాల వల్ల పూర్తికాలేదు. ప్రస్తుతం ఈ కేంద్రం పనులు చివరి దశకు వచ్చాయని, త్వరలోనే దీనిద్వారా చెత్తను శుభ్రం చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

ఇవీ వివరాలు

- వార్డులు: 30
- జనాభా: 70 వేలు
- రోజువారీ పోగవుతున్న చెత్త: 34 మె.టన్నులు
- తడి చెత్త: 22 మె.ట
- పొడి చెత్త: 9 మె.ట
- ప్లాస్టిక్‌వ్యర్థాలు: 3మె.ట

★ పట్టణ పరిధిలో రోజువారీ సేకరిస్తున్న చెత్తను బైపాస్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇక్కడ 2.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వ్యర్థాలను తరుణి ఎస్టేట్ సంస్థ శుద్ధి చేస్తోంది. 2 ఎకరాల్లో మాత్రమే వ్యర్థాలు వేస్తున్నారు. స్థలం లేకపోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ప్లాస్మా కేంద్రం అందుబాటులోకి వస్తే వీటి శుద్ధి వేగంగా జరుగుతుంది.

రోజుకు 10 మెట్రిక్ టన్నులు

ప్లాస్మా కేంద్రం ద్వారా రోజుకు 10 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను కాల్చి బూడిద చేస్తారు. దీనిలో ఆరు టన్నులు పురపాలికలో సేకరించినవి, మిగిలినవి సమీప గ్రామ పంచాయతీల నుంచి సేకరించినవి. ఇది విజయవంతమైతే మరింత సామర్థ్యం ఉన్న మరో కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేసే అవకాశం ఉంది.

త్వరితగతిన పూర్తి

అమలాపురం డంపింగ్ యార్డులో నిర్మాణంలో ఉన్న ప్లాస్మా కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇది అందుబాటులోకి వస్తే రోజులు 10 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు తొలగిపోతాయి. తద్వారా సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

- నిర్మల్‌కుమార్, కమిషనర్, అమలాపురం

(c) eenadu

భీమేశ్వరుని సన్నిధిలో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కులదీప్ మాథూర్, జస్టిస్ వినీత్ మాథూర్‌లు శుక్రవారం ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. వీరికి సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సహాయ కమిషనర్ ఏవీ దుర్గాభవాని, ఆదాయ పన్ను శాఖ మాజీ చీఫ్ కమిషనర్ టీఎస్ఎన్ మూర్తి, ద్రాక్షారామ ఎస్సై ఎం. లక్ష్మణ్, రామచంద్రపురం కోర్టు సిబ్బంది వారి వెంట ఉన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం

వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

సీల్డ్ టెండరు & E -టెండరు ప్రకటన

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో 19-03-2026 ఉగాది మరియు 28-03-2026 స్వామివారి వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయ పుష్పాలంకరణ చేయుటకు ది.05-03-2026 గురువారం రోజున టెండరు నిర్వహించబడును. ఈ కార్యక్రమమునకు అర్హత, అనుభవం కలిగిన వ్యక్తులు గాని, సంస్థలు గాని పాల్గొనుటకు ఆహ్వానం.

S.No.	Name of the work	ధరావత్తు	Start date	End date
1	Supply of Garlands, Flowers, Fruits for decoration of temple on the occassion of Ugadi 19-03-2026	Rs.1,00,000/-	27-02-2026	05-03-2026
2	Supply of Garlands, Flowers, Fruits for decoration of temple on the occassion of Sri Swamy vari vaarshika Kalyanam 2026	Rs.2,00,000/-	27-02-2026	05-03-2026

మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. మిగతా వివరములకు దేవస్థానం కార్యాలయం నందు పని వేళలో సంప్రదించవలెను.

తేది: 27-02-2026 నల్లం సూర్యచక్రధరరావు

వాడపల్లి. Deputy Commissioner & Executive Officer

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ స్టేట్, గిండి, చెన్నై-600 032. ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002(54 ఆఫ్ 2002) ప్రకారము శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') యొక్క అధీకృత అధికారి అయిన ఈ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో

1) పలివెల సంజీవ రావు, తండ్రి:కృష్ణమూర్తి, మొబైల్ షాప్ బిజినెస్, డి.నెం.7-37, పాసర్లపూడి బాడవ-533 247, మామిడికుదురు మండలం, డా॥ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. (ఋణగ్రహీత)

2) పలివెల అయ్యప్ప కృష్ణమూర్తి, గృహిణి, డి.నెం.7-43, తోట వారి వీధి, పాసర్లపూడి బాడవ-533 247, మామిడికుదురు మండలం, డా॥ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. (హామీదారు/తనఖాదారు)

3) మాచ రాంబాబు, తండ్రి:నారాయణరావు, మొబైల్ షాప్ బిజినెస్, డి.నెం.7-98, పాసర్లపూడి బాడవ-533 247, మామిడికుదురు మండలం, డా॥ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (హామీదారు).

వారు ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ RVPLMTF2107300004 తేది. 30.07.2021 క్రింద చెల్లించవలసిన బకాయిమొత్తం తేది.23.10.2025 నాటికి రూ. 24,70,157/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు తేది 24.10.2025 తదుపరి వడ్డీతో సహా నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.24.10.2025 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

[illegible]

ఋణగ్రహీత మరియు హామీదారులు/తనఖాదారులు సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ... సెక్షన్ 13(4) కు అనుబంధమైన రూల్సు 8 ప్రకారము తేది. 25 ఫిబ్రవరి 2026 న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. [illegible]

... తేది.23.10.2025 నాటికి రూ. 24,70,157/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు తేది 24.10.2025 తదుపరి వడ్డీతో సహా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జికి లోబడి ఉంటుంది. [illegible]

ఆస్తి వివరములు

దస్తావేజు నెం.1460/2021 (పి.ఎమ్.డి) ... [illegible]

... గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు, అసెస్‌మెంట్ నెం.1188, జిరాయితీ పొడి భూమి ఆర్. యస్ నెం. 353/1ఎ లోని మొత్తం ఎ॥ 6.60 సెంట్లలో ఎ॥0.03 సెంట్లు లేదా145.2 చ॥గ॥లు లేదా 121.405 చ॥మీ॥ లో నిర్మితమైన ఆర్‌సిసి భవనము డి.నెం. 7-31 నకు హద్దులు: **తూర్పు:** 8 అ॥ వెడల్పు గల రోడ్డు **దక్షిణం:** జి. నాగేశ్వరరావు గారికి చెందిన స్థలము, **పడమర:** వి.వెంకటేశ్వర రావు గారికి చెందిన స్థలము. **ఉత్తరం:** టి. నాగేశ్వరరావు గారికి చెందిన స్థలము.

తేది: 25.02.2026 సం/- అధీకృత అధికారి,

ప్రదేశం: రాజమండ్రి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

చారిత్రక కట్టడం.. వ్యర్థాలతో సతమతం

ప్రపంచ చారిత్రక కట్టడంలా నిలిచిన ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వారధి చెరువలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. కాటన్‌దొర పనితీరును చాటే ఈ కట్టడాన్ని తిలకించేందుకు వచ్చే సందర్శకులకు వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. కాలువగట్టుపై ఇష్టానుసారంగా పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్లపై తీసుకొచ్చి డంప్ చేస్తున్న చెత్త నుంచి దుర్వాసన వ్యాపిస్తోంది. గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను కొన్ని సమయాల్లో దహనం చేస్తుండడంతో పొగతో స్థానికులు, వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ విషయంపై నీటి పారుదల శాఖ అధికారులను వివరణ కోరగా వ్యర్థాలు డంప్ చేయవద్దని పంచాయతీ అధికారులను పలుమార్లు హెచ్చరించామని చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కడియం

వాడ బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు వాడ బలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వాడ బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (01 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414** & **9247528829** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఆలోచన.. ఆచరణ

● అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో సాధన

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అవగాహన కల్పించి వారి ఆలోచనలకు రూపమిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం 2016లో 'అటల్ టింకరింగ్ ల్యాబ్'లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు జిల్లాలోని 43 ఉన్నత పాఠశాలల్లో ఈ ల్యాబ్‌లు ఏర్పాటయ్యాయి. ఆయా తరగతుల విద్యార్థులకు ప్రత్యేకంగా పిరియడ్‌లు కేటాయించి సాంకేతిక విద్యలో ప్రతిభ కనబరుస్తున్న వారిని మెంటార్లుగా నియమించి సైన్సు ప్రాజెక్టుల రూపకల్పనలో శిక్షణ ఇస్తున్నారు. ఒక్కో ల్యాబ్‌లో ప్రాజెక్టుల తయారీకి అవసరమైన త్రీడీ ప్రింటర్‌తోపాటు, డివైస్‌లు, వివిధ బోర్డులు, వైర్లు తదితరమైనవి అందుబాటులో ఉంచారు. ఒక సైన్స్ ఉపాధ్యాయుడిని ఇన్‌ఛార్జిగా నియమించారు. వారి మార్గదర్శనంలో విద్యార్థులు వివిధ ప్రాజెక్టులు తయారు చేసి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఉంచుతున్నారు.

ఆర్.ఏనుగుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులు

ఎన్‌సీఈఆర్‌టీలో అప్‌లోడ్..

అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల్లో తయారుచేసిన ప్రాజెక్టులను ఎన్‌సీఈఆర్‌టీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్) పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. వీటిని పరిశీలించి జాతీయస్థాయిలో ఎంపిక చేస్తారు. విద్యార్థులకు ఈ ల్యాబ్‌ల ద్వారా సృజనాత్మకత పెరుగుతుంది.

– పి.రాంబాబు, ఏఎంవో, సమగ్రశిక్ష

కోనసీమ తిరుమలలో వేగంగా అభివృద్ధి పనులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వెంకన్న ఆలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకన్న హుండీ ఆదాయం రూ.2.17 కోట్లు రావడం హర్షణీయమన్నారు. ఆలయ ఆదాయ, వ్యయాల లెక్కల్ని పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ నెలకొకసారి వివరాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం దేవస్థానం వద్ద రూ.27 కోట్లు నిల్వ ఉందన్నారు. అందులో రూ.14.45 కోట్లు ఎఫ్‌డీల రూపంలో ఉన్నాయన్నారు. 2023లో స్వామివారి కల్యాణానికి రూ.1.44 కోట్లు, 2024లో రూ.1.20 కోట్లు, 2025లో రూ.75 లక్షలు మాత్రమే ఖర్చు చేశామన్నారు. [illegible] పనులు పూర్తవుతున్నాయని, [illegible] భవన కేంద్రం [illegible] నెలాఖరుకు పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తెచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ రాజు

పాల విక్రయ కేంద్రాలు నిబంధనలు పాటించాలి

రాజోలు, మలికిపురం, న్యూస్‌టుడే: పాల విక్రయ కేంద్రాలు నిబంధనలను తప్పక పాటించి ప్రజలకు నాణ్యమైన పాలు అందించాలని జిల్లా ఆహార భద్రత అధికారి ఎ.రామయ్య అన్నారు. రాజోలు, తాటిపాక, శివకోడు, మలికిపురంలోని పలు పాల విక్రయ కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. [illegible] సూచనలు చేశారు. రైతుల నుంచి పాలు సేకరించేటప్పుడు అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. నిల్వ పాలను అమ్మరాదని హెచ్చరించారు. [illegible] హోటళ్లలో తనిఖీలు చేసి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించారు. మలికిపురంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడు పల్లపోతు బంగారం పాల్గొన్నారు.

మలికిపురంలో నిర్వహించిన తనిఖీల్లో నమూనాలు తీసుకుంటున్న జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్య

వాడపల్లి ఆలయంలో నేడు

● కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున అర్చన, ఐశ్వర్యలక్ష్మి హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతి, తీర్థప్రసాద వితరణ, 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ● మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహర్నివేదన అనంతరం దర్శనాలు. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, రాత్రి 8.30 గంటలకు పవళింపు సేవ. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వేడుకల్లో భక్తులు

వైభవం.. శ్రీవారి కల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో ఉన్న అలివేలు మంగా పద్మావతి శ్రీఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు చేసి మోహిని అవతారంలో పల్లకీ సేవ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి పర్యవేక్షణలో గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగించారు.

కమనీయం.. కల్యాణోత్సవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఉప ఆలయంలోని అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి, ఆత్రేయపురం, రాజవరం రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి, బాలా త్రిపురసుందరీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు శుక్రవారం రాత్రి కమనీయంగా జరిగాయి. [illegible] రణ, ధ్వజారోహణం, మధుపర్కప్రాశన, పాదోప్రక్షాళన, కన్యాదానం, సూత్ర, యజ్ఞోపవేత ధారణ, తలంబ్రాలు తదితర కల్యాణ క్రతువును అర్చకులు రమణీయంగా నిర్వహించారు. రథోత్సవం వైభవంగా సాగింది. స్వామివార్లకు ఆయా దేవాలయాల ఛైర్మన్లు ముదునూరి వెంకటరాజు, వేగేశ్న ప్రసాదరాజు, పులవర్తి కాశీ విశ్వనాథం పట్టువస్త్రాలు సమర్పించారు. ఈవో నల్లం సూర్యచక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరస్వామి కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా

సీహెచ్ గున్నేపల్లిలో హెలిప్యాడ్ పరిశీలన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో ఈ నెల 28, మార్చి ఒకటో తేదీల్లో నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రముఖుల రాక సందర్భంగా ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనాలు శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర గవర్నర్లు అబ్దుల్ నజీర్, కంభంపాటి హరిబాబుతో పాటు పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ పి.రామకృష్ణారెడ్డి, డీఈఈ అన్యం రాంబాబు, కాట్రేనికోన తహసీల్దార్ రవికిరణ్ తదితరులు ఉన్నారు.

నేడు వికసిత్ భారత్ యువ పార్లమెంట్

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకేలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్ -2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, జాతీయ చైతన్యం పెంపొందించడమే ఈ యువ పార్లమెంట్ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కిరాణా దుకాణాల్లో మహిళలే లక్ష్యంగా గొలుసు చోరీలు

● నిందితుల నుంచి 48 గ్రాముల బంగారం స్వాధీనం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రహదారి పక్కన ఒంటరిగా కిరాణా దుకాణాలు నిర్వహించే మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు గొలుసుల చోరీకి పాల్పడుతున్న ఇద్దరు నిందితులను శుక్రవారం ద్రాక్షారామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలివి.. రామచంద్రపురం డివిజన్ పరిధిలో వరుస గొలుసు చోరీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వీరు సీసీ కెమెరాల ద్వారా సాంకేతిక ఆధారాలు సేకరించి చోరీకి పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం మండలం అన్నాయిపేట పాలకేంద్రం వద్ద ముమ్మిడివరం మండలం మురమళ్లకు చెందిన రాయపురెడ్డి రమేష్(25), మీసాల త్రిమూర్తులు అలియస్ నాని(38)లను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరు అప్పుల్లో కూరుకుపోయారని.. వీటి నుంచి బయటపడేందుకు దుకాణాలు నిర్వహించే మహిళలను ఎంచుకొని వారి మెడలో గొలుసు తీసుకొని ద్విచక్రవాహనంపై పారిపోయేవారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 48 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

చేసిన నేరాలు ఇవీ..: ● గత ఏడాది ఆగస్టు 31వ తేదీన పెద్దాపురం ఎల్ఐసీ కార్యాలయం పక్కన ఓ కిరాణా దుకాణంలో మహిళ మెడలో బంగారు తాడు అపహరించారు. ● గత ఏడాది నవంబరు 25న పిఠాపురం -సామర్లకోట రోడ్డులో దుకాణం వద్ద సిగరెట్లు కొంటున్నట్లు నటించి మహిళ మెడలో బంగారు గొలుసు కాజేశారు. ● ఈ ఏడాది ఫిబ్రవరి 24న రామచంద్రపురం మండలం అన్నాయిపేట ఓ సూపర్ బజారు వద్ద చాక్లెట్లు కొంటున్నట్టు నటించి దుకాణంలో ఉన్న మహిళ మెడలో గొలుసు తస్కరించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599.

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/ Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ పేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

బిగ్ ఫ్లాష్ న్యూస్. ప్రతిపాదిత తుని, అన్నవరం ఎయిర్‌పోర్ట్, అన్నవరం 6 లైన్లు రోడ్డుని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ (RERA) KAUDA లే-అవుట్‌లో Open Plots, Simplex Houses, Villas, 80% బ్యాంకు Loan, ఫ్రీ సైట్ విజిట్‌కై. ✆ 96031 94449.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ✆ 92463 63624, jobsimfl@gmail.com

HYDలో క్యాటరింగ్ నందు హెల్పర్లుగా పనికి భార్యభర్తలు (జీ॥ 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి), డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూమ్‌ఫ్రీ. Ph: 78931 97794, 89784 80164.

కాకినాడ, పిఠాపురం, బిక్కవోలు లలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU for Advertisement Contact: 8008597607

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

తల్లిదండ్రులపై గౌరవం ఉండాలి

అల్లవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల పట్ల గౌరవ, మర్యాదలు కలిగి ఉండాలని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ అన్నారు. శుక్రవారం కోడూరుపాడు బీవీసీ అక్షర్ పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్య, క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఎవరైతే గురువులు, తల్లిదండ్రులను ఆరాధిస్తారో వారు కచ్చితంగా ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎండీ బోణం విజయలక్ష్మి, బీవీసీ ఛైర్మన్ కృష్ణ సతీష్ డైరెక్టర్ బండిగుప్తాపు పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న నైనా జైస్వాల్

విధి నిర్వహణలో అలసత్వం తగదు: జేసీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులు అలసత్వం వహించకుండా విధులు నిర్వహించాలని జేసీ నిశాంతి కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల్లో లోపాల సవరణకు ప్రతినెలా 2 నుంచి 9 వరకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలన్నారు. సక్రమంగా విధులు నిర్వహించి జిల్లాను సేవా రంగంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

డాబాపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మండలం గేదెల్లంకలో భవన నిర్మాణ పనిచేస్తూ ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి మృత్యువాత పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గేదెల్లంకకు చెందిన పి.బాలకృష్ణ(54) తన సోదరి ఇంటి నిర్మాణానికి సంబంధించి డాబాపై పిట్టగోడ కట్టే క్రమంలో ఇటుకలు అందించేందుకు వెళ్లి కాలుజారి పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పి.బాలకృష్ణ (పాతచిత్రం)

కన్నవారిని చూసుకునేందుకు వచ్చి..

బాలకృష్ణకు తల్లిదండ్రులు గంగిశెట్టి, సరస్వతితో పాటు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. టైలరింగ్ వృత్తి చేసుకుంటూ కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో ఉండేవారు. వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకోవడానికి ఇటీవల అక్కడి నుంచి స్వగ్రామం వచ్చేశారు. ఆకస్మికంగా మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

నిధులు కేటాయించాలని సీఎంను కోరిన బండారు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం కలిశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎంను కలిసి 2027లో నిర్వహించనున్న పుష్కరాలకుగాను నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన శెట్టిబలిజ సమ్మేళనం విజయవంతం కావడంపై సంఘీయులు హర్షం వ్యక్తం చేశారు. గంగలకుర్రు అగ్రహారంలో రాయుడు సత్తిబాబు నివాసం వద్ద సంఘం అధ్యక్షుడు మట్టపర్తి మీరాసాహెబ్‌శెట్టి అధ్యక్షతన శుక్రవారం సమావేశమయ్యారు

వైకాపా సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: శాసనమండలిలో అసభ్య ప్రవర్తన చేసిన వైకాపా సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాస నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని వీవీమెరకలో గెద్దాడ హరేరామ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలిలో సోము వీర్రాజు మాట్లాడుతున్న సమయంలో వైకాపా సభ్యులు మైక్‌ను ఇవ్వకుండా అడ్డుకుని భౌతికదాడి చేసి అసభ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఛైర్మన్ వారిపై చర్యలు తీసుకోకుండా సభను వాయిదా వేయడం విచారకరమన్నారు. అసభ్యంగా ప్రవర్తించినవారిపై చర్యలు తీసుకోవాలని భాజపా కార్యకర్తలు డిమాండ్ చేశారు. చంపాటి శివరామకృష్ణంరాజు, పోతురాజు సురేష్, బోణం నాయుడు, పాల్గొన్నారు.

మదిలో మెరిసే.. సృజన విరిసే

- విద్యార్థుల చేతుల్లో రూపుదిద్దుకున్న ప్రాజెక్టులు
- నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

న్యూస్‌టుడే, మామిడికుదురు, సఖినేటిపల్లి, అంబాజీపేట, మలికిపురం

విద్యార్థులు శాస్త్రవిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుని సామాజిక అవసరాలకు ఉపయోగపడే పలు ప్రాజెక్టులను రూపొందిస్తున్నారు. తమకు వచ్చిన ఆలోచనలకు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో రూపమిస్తున్నారు. సృజనాత్మకత చాటుతూ పలు నమూనాలు తయారుచేసి ప్రదర్శించి బహుమతులు సాధిస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు రూపొందించిన నమూనాల వివరాలివీ..

అగ్నిప్రమాదాల్లో అప్రమత్తం

● విద్యార్థులు: జంబాధి గణేష్, గుబ్బల మోక్షిత్ ✦ చదువు: 9వ తరగతి ▲ పాఠశాల: సఖినేటిపల్లి మండలం రామేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల (పీఎంశ్రీ) ■ ప్రాజెక్టు: ఫైర్ అలారం రోబో

❖ వివరణ: అగ్నిప్రమాదం సంభవిస్తే దాన్ని గుర్తించి అలారం మోగుతుంది. చుట్టుపక్కల ఉన్నవారిని అప్రమత్తం చేస్తుంది. విద్యుత్తు సరఫరా లేకున్నా పనిచేసేలా తక్కువ వోల్టేజీ బ్యాటరీలు వినియోగించారు.

అంధులకు మార్గదర్శనం

● దొమ్మేటి హరినాగచరణ్, నెల్లి పవన్ ✦ 9వ తరగతి ▲ అంబాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాల ■ స్మార్ట్ బ్లైండ్ స్టిక్ ❖ కంటి చూపు లేనివారు సురక్షితంగా నడవడానికి ఎలక్ట్రానిక్ కర్ర ఉపయోగపడుతుంది. నడిచేటప్పుడు ఏదైనా అడ్డు వస్తే అల్ట్రాసోనిక్ సెన్సార్ గుర్తించి బజర్ మోగించి అప్రమత్తం చేస్తుంది. సహాయకుడు లేకుండా అంధులు సులభంగా నడిచే స్టిక్‌ను తక్కువ ఖర్చుతో రూపొందించారు.

అనంత బావి నమూనాకు బహుమతి

● మట్టపర్తి రితికరాజశ్రీ ✦ ఆరో తరగతి ▲ మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం వివేకానంద ఉన్నత పాఠశాల ■ అనంత బావి ❖ రెండు దర్పణాలను రెండు డిగ్రీల కోణంలో ఉంచితే అనంత ప్రతిబింబాలు ఏర్పడతాయనే సూత్రం ఆధారంగా 'ఇన్ఫినిటీ వెల్' ప్రాజెక్టు రూపొందించింది. అంతులేని లోతైన సొరంగంలా దృశ్య భ్రమను సృష్టిస్తుంది. రామచంద్రపురంలో రేవతి సైన్స్ ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీల్లో రితిక ఈ ప్రాజెక్టు ప్రదర్శించి షీల్డ్, నగదు బహుమతి గెల్చుకుంది.

ప్రయోగాల దిశగా..

విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లడం ద్వారా వారిలో ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడం, సృజనాత్మక ఆవిష్కరణలు చేయించడం, నైపుణ్యాలను పెంచడం ద్వారా మామిడికుదురు మండలం పాశర్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు సూరుమేను శ్రీనివాసరావు కృషి చేస్తున్నారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనరుగా సైన్స్‌కు సంబంధించి వైవిధ్య అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. గతంలో జీవ వైవిధ్యంపై చేసిన నమూనా రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు, స్మార్ట్‌సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపికై బహుమతులు అందుకున్నాయి. కెరీర్ గైడెన్స్ రిసోర్స్ పర్సన్‌గా, జిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన పోటీల్లో న్యాయ నిర్ణేతగా ఆయన సేవలందిస్తున్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు



జీవ వైవిధ్యంపై నమూనాలతో శ్రీనివాసరావు

ప్రకటన

పుయ్యూరివారిమెరక PACS నందు పుయ్యూరి వారిమెరక గ్రామ కాపురస్తులు శ్రీ బత్తుల లక్ష్మణరావు, S/o వెంకటస్వామి గారు అంతర్వేదిపాలెం రెవిన్యూ విలేజ్ సర్వే నెం. 631/1 య. 1.56 సెంట్లు భూమి రైతుసేవా లోనుకి తాకట్టు చేసియున్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
CEO, V.V.Meraka PACS

పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం నియోజకవర్గం చరిత్రాత్మక, ఆధ్యాత్మిక, ఇంజినీరింగ్ ఇలా మూడు అద్భుతమైన విభాగాలతో ఇమిడిఉందని దీనిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం శాసన సభలో ప్రస్తావించారు. అయినవిల్లి సిద్ధివినాయకుడు, అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానాలు, ఆదుర్రు బౌద్ధ స్థూపం, కాటన్ నిర్మించిన అక్విడక్టు.. ఇలా పలు ప్రాధాన్యాలతో ఇమిడిఉన్న నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రతిభా సామర్థ్యాలతో లక్ష్యాలు సాధించాలి

మామిడికుదురు: నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రతిభా సామర్థ్యాలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం విశ్రాంత ఉప కులపతి డాక్టర్ కె.బాబ్జీ విద్యార్థులకు సూచించారు. మామిడికుదురులోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య రూపకాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లైఫ్‌లైన్ ఆసుపత్రి ఎండీ కె.భానుమతి, డీవైఈవో జి.సూర్యప్రకాశం, సమగ్ర శిక్షా ఏపీవో భీమారావు, ఎంఈవోలు ఒ.శ్రీనివాసరావు, ఎం.వెంకన్నబాబు, విశ్రాంత ఎంఈవో సత్యప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

పంటబోదెలో పూడికతీత

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం గోపాలపురంలోని పంట బోదెలో పూడిక పెరిగిపోవడంతో చేలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకువెళ్లగా పూడిక తీయించి నీరందేలా చర్యలు తీసుకున్నారు.

స్పందనకు వందనం

తాగునీటి పైపు మరమ్మతులు

మామిడికుదురు: స్థానిక ఎస్టీ కాలనీలో పైపులైన్ దెబ్బతినడంతో తాగునీరు సక్రమంగా రావడం లేదని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి గౌస్ మొహిద్దీన్, కార్యదర్శి డి.కృష్ణాజీ వద్ద ప్రస్తావించగా స్పందించారు. రంధ్రం పడిన పైపు భాగాన్ని తొలగించి మరమ్మతులు చేయించి నీటి సరఫరా సజావుగా సాగేలాచర్యలు తీసుకున్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన నడింపల్లి కృష్ణసూర్యవర్మ, రఘువర్మ కుటుంబ సభ్యులు శుక్రవారం రూ. 1,00,001, ఈతకోటకు చెందిన కలిదిండి వెంకట కాశీహన్విత్‌వర్మ కుటుంబ సభ్యులు రూ. 50,001, విశాఖపట్నంలోని పెందుర్తికి చెందిన మహాదేవ్ రూ. 30,001 చొప్పున విరాళాలు సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటాలు అందజేసి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు,

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం ఈతకోట విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ లైను పొడవునా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం సరఫరాకు అంతరాయం ఉంటుందని అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఈతకోట, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు.

'దిల్లీ మద్యం కేసు మోదీ సృష్టి'

రావులపాలెం పట్టణం: దిల్లీ మద్యం కేసు రాజకీయ కక్షతో మోదీ సృష్టించిందేనని రుజువయిందని కొత్తపేట నియోజకవర్గ ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ మెర్ల శాస్త్రులు అన్నారు. ఏపీ లిక్కర్ కేసుతో పోలిస్తే ఇది చాలా చిన్నదన్నారు. ఏపీలో మద్యం కేసును జగన్ రాజకీయ మద్దతు కారణంగా మోదీ పట్టించుకోలేదని ఆరోపించారు.

పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

రాజోలు, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలపాలిట వరమని జిల్లా తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సాయి, గంధం పల్లంరాజు అన్నారు. తాటిపాకలో శుక్రవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అధ్యక్షతన జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని 16 మంది లబ్ధిదారులకు రూ. 8,68,200 విలువ గల చెక్కులను అందజేశారు. పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ కేతా వెంకటలక్ష్మి, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఎంపీపీ శ్రీదుర్గ, పార్టీ పరిశీలకుడు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు సాయి, పల్లంరాజు, అమూల్య

రంగుల్లేక.. ప్రారంభించలేదు

వెలిచేరు జడ్పీ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తయినా ప్రారంభోత్సవం కాకపోవడంతో అందుబాటులోకి రాలేదు. రంగులు వేయలేదన్న కారణంతో ఇంకా ప్రారంభించలేదు. వెంటనే భవనం వినియోగంలోకి వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో పీవీ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా పనులు పూర్తిచేయించి భవన ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అంచులు కుంగి.. నెర్రెలు తీసి..

ఆదుర్రు బౌద్ధ స్థూపం సమీపంలో ఏటిగట్టుపై పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వేసిన 250 మీటర్ల మేర సిమెంటు రహదారి ఇటీవల నెర్రెలు తీసింది. రహదారి అంచులు కుంగిపోవడంతో రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. స్లూయిస్ పనులకు సంబంధించిన వాహనాలు తిరగడం వల్ల దెబ్బతిందని, వారితో మరమ్మతులు చేయిస్తామని సర్పంచి బళ్ల శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

గదులు నిర్మించారు.. చివరిలో వదిలేశారు

అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఏడాది కిందట రూ.లక్షలు వెచ్చించి పాత భవనంపై రెండు అదనపు తరగతి గదులు నిర్మించారు. దీనికి ఇంకా రంగులు వేయలేదని స్థానికులు తెలిపారు. భవనానికి రంగులు వేసేవిధంగా చర్యలు తీసుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్వరావు తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

గుర్రపుడెక్కతో ప్రవాహానికి ఆటంకం

గూడపల్లి నెంబర్ 2 పంట కాలువలో గుర్రపు డెక్క పెరిగి సాగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుసుమండ, గుబ్బలపాలెం, గూడపల్లి గ్రామాల్లో శివారు భూములకు సక్రమంగా నీరందని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రమేశ్‌బాబును వివరణ కోరగా పరిశీలించి గుర్రపు డెక్క తొలగించే చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

భక్తిపూర్వకంగా రంజాన్ ప్రార్థనలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: రంజాన్ మాసంలోని రెండో శుక్రవారం సందర్భంగా నగరం, మామిడికుదురులోని నస్రుమినల్లా, ఇన్నా ఫతాహన జామియా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రబోధకులు రంజాన్ మాస ప్రాశస్త్యాన్ని అందరికీ విశదీకరించారు. అనంతరం ఉపవాస దీక్షలు చేసిన వారంతా ఇఫ్తార్ స్వీకరించాక భక్తిప్రపత్తులతో పవిత్ర ఖురాన్ పఠనం జరిగింది. మొగలికుదురులోని మస్జిద్-ఎ-మునాఫ్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

22న మామిడికుదురులో బహిరంగ సభ

మామిడికుదురు, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రచురించాలని, సావిత్రిబాయి పులె జయంతిని ఉపాధ్యాయిని దినోత్సవంగా ప్రకటించాలని తదితర డిమాండ్ల సాధనకు మార్చి 22న మామిడికుదురులో బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు అంబేడ్కర్ జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు నల్లి శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ధూమ్ తడక్ బహిరంగ సభ పేరుతో మండలంలోని ఈదరాడలో శుక్రవారం ఆవిష్కరించారు.

50వేల సభ్యత్వాల నమోదు లక్ష్యం

మలికిపురం, రాజోలు, న్యూస్‌టుడే: జనసేన ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు (ఉద్యమి) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు లక్ష్యంగా సాధకులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. మలికిపురం ఎల్ఎస్ ల్యాండు మార్క్, రాజోలులోని వర్తక సంఘం భవనంలో శుక్రవారం ముఖ్య నాయకులు, గ్రామశాఖల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాటాడారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

వేడుకగా సత్యదేవుని కల్యాణోత్సవాలు

మామిడికుదురు: మాకనపాలెంలో అనంతలక్ష్మీ భూదేవి సమేత సత్యనారాయణస్వామి తిరు కల్యాణోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల మూలవిరాట్లను పలు రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి అభిషేకం చేశారు.



సత్యనారాయణస్వామి మూలవిరాట్టు

విద్యతోనే భవిష్యత్తుకు బంగారు బాట

ఆలమూరు, న్యూస్‌టుడే: భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది విద్యేనని సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి అన్నారు. విద్యార్థులు చదువుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. శుక్రవారం చెముడులంక శ్రీసత్య విద్యానికేతన్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తనికెళ్ల భరణిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కరస్పాండెంట్ విజయకుమార్, జేజే పుత్రకుమార్ పాల్గొన్నారు.

తనికెళ్ల భరణికి సన్మాన పత్రం అందిస్తున్న నిర్వాహకులు

ప్రకటన

నా క్లయింటు రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామం, ఆదిలక్ష్మీ నగర్, డోర్ నెం.8-934 కాపురస్తులు లేటు నల్లా వెంకటేశ్వరరావు గారి భార్య సత్యవతి నాకిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునదేమనగా,

నా క్లయింటుపైన, వారి కోడలైన నల్లా @ ఏపుగంటి తనూజాదేవి, వారి మనుమలైన 1. నల్లా సాయి వెంకట తాన్ మహేష్ చరణ్, 2. మాధవన్ అనిరుద్ నాయుడులపై కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No.2/2024 గా సదరు గ్రామానికి చెందిన పడాల సురేష్ రెడ్డి బాకీ కోసం దావా చేసి, నా క్లయింటు స్వార్జితపు ఆస్తిపై తోడ జప్తు పిటీషన్ దాఖలు చేసినారు. దానిని కోర్ట్ వారు నిరాకరించినారు. ఇట్లుండగా నా క్లయింటు స్వార్జితపు ఆస్తి అయిన డోర్ నం.8-934 గల ఇంటిపై వారి కోడలైన తనూజాదేవి, ఆమె తల్లితండ్రులయిన ఏపుగంటి సత్యనారాయణ, ఏపుగంటి వెంకటరమణ అనువార్లు నా క్లయింటుకు వ్యతిరేకంగా, నా క్లయింటు యొక్క పరువును రోడ్డు మీద వేయుటకు గాను తప్పుడు ప్రచారం చేయుచు, లేనిపోని ఆరోపణలు చేయుచు, వారి పరువునకు భంగం కలుగు విధంగా రావులపాలెం గ్రామం మరియు తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళపూడి గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ, బ్యానర్స్ పెట్టి అవమానించుచున్నారు. కావున నా క్లయింటుకు జరిగిన అవమానమునకు గాను వారిపై ప్రత్యేకంగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు గైకొనుచున్నాను. అలాగే నా క్లయింటు ఈ ప్రకటన దూషేణా వారు ప్రచారం చేయుచున్న తప్పుడు ఆరోపణలను ఖండించుచున్నారు. అవి అన్నియు వారు దురుద్దేశంతో చేసినవి అని, నా క్లయింటు నుండి అక్రమ లబ్ధి పొందుటకు, ఆమె పరువుకు నష్టం వాటిల్లింపచేసేందుకు చేసిన ఆరోపణలు అయివున్నవి కాబట్టి, వాటిని యావన్మంది ప్రజానీకం పరిగణనలోనికి తీసుకోవద్దని విజ్ఞప్తి చేయుచున్నాను. నా క్లయింటు స్వార్జితపు ఆస్తిపై ఎవరైనా, ఏమైనా లావాదేవీలు జరిపిన యెడల వారిపై తగు చర్యలు గైకొనబడునని హెచ్చరించడమైనది.

అంబటి పరమేశ్వరరావు
అడ్వకేట, కొత్తపేట- 533223
సెల్: 98495 64301

కొత్తపేట,
తేది.27-02-2026.

తెదేపా నాయకుడు రామకృష్ణ మృతి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఊడుమూడి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు రాణి రామకృష్ణ (66) అనారోగ్యం కారణంగా శుక్రవారం అమలాపురంలోని ప్రైవేటు ఆసుపత్రిలో మృతిచెందారు. అనేక సంవత్సరాల పాటు గ్రామ తెదేపా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి పార్టీకి సేవలందించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో క్రియాశీలంగా పనిచేశారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్‌రాజు, మండల తెదేపా కార్యదర్శి పెచ్చెట్టి వెంకటసత్యనారాయణ, మండల తెదేపా ఉపాధ్యక్షుడు తోట రామకృష్ణ తదితరులు రామకృష్ణ మృతదేహంపై తెదేపా జెండా కప్పి నివాళి అర్పించారు.

లక్షల వ్యయం.. ఏళ్లుగా నిరుపయోగం

న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్రభుత్వ భవనాల పనులు చివరి దశలో నిలిచిపోయి ఏళ్లు గడుస్తుండటంతో శిథిలస్థితికి చేరుతున్నాయి. మొగలికుదురు పరిధి జగ్గన్నపేటలో దాదాపు 17 ఏళ్ల క్రితం రూ. 7 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన అంగన్‌వాడీ, బీసీ సామాజిక భవనాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వీటికి రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తే పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు రెండేళ్ల క్రితం పంచాయతీరాజ్ అధికారులు ప్రతిపాదనలు చేసినా ఇప్పటికీ ముందడుగు పడలేదు. అప్పనపల్లి పరిధి ఉచ్చులవారిపేటలోని ఎస్సీ సామాజిక భవనానికి లోపల చప్టా పనులు చేయకుండా విడిచిపెట్టడంతో ఆరేళ్లుగా ఉపయోగానికి దూరమైంది. ఆదుర్రు పరిధిలోని గరువు వద్ద అంగన్‌వాడీ భవనం మూడేళ్లుగా స్లాబుకే పరిమితమైంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మళ్లీ ప్రతిపాదనలు చేసి పంపిస్తామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

జగ్గన్నపేటలో నిర్మాణం నిలిచిన భవనం

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

మార్చి 1 నుంచి ఉచిత శిక్షణ

యానాం : పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో ఎల్‌డీసీ, యూడీసీ పోస్టుల భర్తీకి మే 31న పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు యానాం ఓల్డేజ్ హోమ్‌లో మార్చి ఒకటి నుంచి ఉచిత శిక్షణ ఇప్పిస్తామని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రకటించారు. యానాంలోని వివిధ పాఠశాలల్లో చదివే 3 వేల మంది విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్, నెల్లూరు, విజయవాడల నుంచి నిష్ణాతులైన నిపుణులను తీసుకొచ్చి వివిధ అంశాలపై ఉద్యోగార్థులకు శిక్షణ ఇప్పిస్తామని, అల్పాహారం, ఉచిత భోజనం, స్టడీ మెటీరియల్ సమకూర్చుతామన్నారు. విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్, సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు ఇలా.. టమాట: 12, వంగ(నలుపు/తెలుపు): 22/20, బెండ: 25, పచ్చిమిర్చి: 45, కాకర: 38, బీర: 32, క్యాలీఫ్లవర్: 20, క్యాబేజీ: 18, క్యారెట్: 30, దొండ: 30, బంగాళదుంప: 20, ఉల్లి: 18/25, గోరుచిక్కుడు: 30, దోస: 26, చిక్కుడు: 28, చామదుంప: 36, కంద: 54, బీట్‌రూట్: 32, కీరదోస: 32, అల్లం: 75, క్యాప్సికం: 76, చిలకడదుంప: 40/50, గుమ్మడి: 30, ఉసిరి: 80, మునగ: 40, నిమ్మ: 70, మామిడి: 100, ఆనప: 15, పొట్ల: 20, అరటి: 6, కొత్తిమీర కట్ట: 8, కొబ్బరికాయ: 20.

ఘనంగా సీతారాముల కల్యాణం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భద్రాచలం ఉత్సవ విగ్రహాలతో సీతారాముల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు, ఐదరీలక్ష్మి, ఎండీ కె.రవికిరణ్‌వర్మ, శేషపద్మ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ శశికిరణ్‌వర్మ, వెంకటలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీవీసీలో మయూక 2026 వేడుకలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి యువజన మహోత్సవంలో భాగంగా మయూక-2026 వేడుకలను డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడ, సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను కళాశాల ఛైర్మన్ జొన్న సతీష్, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జొన్న విజయలక్ష్మి అభినందించారు. భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీవీసీ విద్యాసంస్థల ..., కళాశాల ప్రిన్సిపల్ జె.వి.జి.రామారావు, వేడుకల కన్వీనర్ కె.శ్రీనివాస్, బి.ఎస్.ఎస్.పవన్‌కుమార్, ఏవో ఐజ్జల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

'అక్షర ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డి.పెంచలయ్య సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద వాలంటీరు టీచర్లకు మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. 2030 మంది నిరక్షరాస్యులకు పాఠాలు బోధిస్తారన్నారు. నగర పంచాయతీ మేనేజర్ రామకృష్ణ, ఏఈ కె.శ్రీనివాస్, మెప్మా సిటీ మేనేజర్ సోమాని భాస్కర్ పాల్గొన్నారు.

అసంపూర్తి నిర్మాణం పూర్తయ్యేనా..

గచ్చకాయలపోర జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. సుమారు మూడేళ్ల క్రితం ప్రారంభించారు. స్లాబ్ వేశాక బిల్లుల సమస్యతో సగంలో ఆగిపోయింది. సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. ఈ నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

చిన్నారుల ఆలోచనలు.. అద్భుత ఆవిష్కరణలు

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం, ఉప్పలగుప్తం

విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంలో భాగంగా గత డిసెంబరులో అమలాపురం బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, విజయవాడలో జిల్లా, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించి ఆకట్టుకున్నారు. అధికారుల మన్ననలు పొందారు.

వ్యర్థాలతో ఎరువు తయారీ

కోడి వ్యర్థాలను ఉపయోగించి తక్కువ ఖర్చుతో చేపలకు మేతను తయారు చేసి, అనంతరం చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఎరువుగా మార్చే విధానాన్ని రామచంద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.నాగదేవి గైడ్ టీచర్ శ్రీదేవి సహాయంతో తయారు చేశారు.

తక్కువ ఖర్చుతో విద్యుత్తు ఉత్పత్తి

శరీర శ్రమ(సైక్లింగ్, నడక)తో విద్యుత్తు ఉత్పత్తి చేసే ఫుట్‌స్టెప్ పవర్ జనరేటర్ పరికరాన్ని అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.ప్రవీణ్, శివశ్రీలు రూపొందించారు. నడిచేటప్పుడు, సైకిల్ తొక్కినప్పుడు కలిగే యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చవచ్చనే నమూనాను వీరు ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయిలో ప్రదర్శించారు.

తక్కువ ఖర్చుతో ఎరువులు చల్లే యంత్రం

సౌరశక్తితో ఎరువులు చల్లే యంత్రాన్ని వన్నెచింతలపూడి-సమనస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు పి.రోహిత్, ఎం.విజయభాస్కర్‌లు గైడ్ టీచర్ జీఎన్ఎస్ సత్యనారాయణ పర్యవేక్షణలో రూపొందించారు. దీనిని ఉపయోగించి రైతులు ఎరువులు, పురుగు మందులను కూలీల సాయం లేకుండా తక్కువ ఖర్చుతో పిచికారీ చేయొచ్చు. దీంతో సమయం, పెట్టుబడి ఆదా అవుతుంది.

ప్రాజెక్టుల రూపకల్పనలో దిట్ట

యానాం : యానాంలోని శారదా విద్యానికేతన్ ఉపాధ్యాయుడు కందుకూరి సురేష్‌కుమార్ విద్యార్థులతో సైన్స్ ప్రయోగాలు చేయించి బహుమతులు పొందేలా శిక్షణ ఇస్తుంటారు. పాతికేళ్లలో 20 పర్యాయాలు పుదుచ్చేరి రాష్ట్ర, దక్షిణ భారత స్థాయిలో ఎంపికయ్యాయి. తాజాగా వాహనాల దొంగతనాలు, పెట్రోలు బంకుల్లో మోసాలు అరికట్టడానికి పదోతరగతి విద్యార్థిని చింతా షణ్ముఖప్రియతో కలిసి రూపొందించిన ప్రాజెక్టు పుదుచ్చేరి స్థాయిలో ప్రథమ స్థానం పొందింది. జనవరి 19 నుంచి 23 వరకు తెలంగాణలో జరిగిన దక్షిణభారత విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రోత్సాహక బహుమతి పొందింది.

ఇస్రో 'యువిక'లో ప్రతిభ

యానాం : ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే యువిక-2025కి యానాం జవహర్ నవోదయ విద్యాలయ 10వ తరగతి విద్యార్థి యశ్వంత్‌కృష్ణ ఎంపికై తిరువనంతపురంలోని విక్రమ్ సారాబాయి స్పేస్ సెంటర్‌లో మే 24 నుంచి జూన్ 9 వరకు శిక్షణ పొందాడు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి, గగన్‌యాన్ ప్రాజెక్టు సందర్శన, బెలూన్ లాంచింగ్, రోహిణి రాకెట్ లాంచింగ్‌లను వీక్షించడం గొప్ప అనుభూతి ఇచ్చిందని విద్యార్థి తెలిపాడు.

8న ఏఎంసీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న సత్యం, సభ్యులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ(ద్రాక్షారామ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మార్చి 8వ తేదీన జరుగుతుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత, సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం పట్టణ తెదేపా కార్యాలయంలో కూటమి పార్టీ నాయకుల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. సత్యం మాట్లాడుతూ నూతన ఏఎంసీ పాలకవర్గ ఛైర్మన్‌గా అక్కల రిష్వంత్‌రాయ్, ఇతర పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమానికి.. మార్కెట్‌శాఖ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ రిష్వంత్ రాయ్ మాట్లాడుతూ. ఈకార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, వినోద్ కుమార్, పి.లక్ష్మీభార్గవి, రాఘవేంద్రరావు, గొల్లపల్లి కృష్ణ పాల్గొన్నారు.

కథల ద్వారా గణిత బోధనతో ఫలితాలు

పుస్తకావిష్కరణలో డీఈవో తదితరులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు గణితాన్ని కథల ద్వారా బోధిస్తే ఉత్తమ ఫలితాలు పొందొచ్చనే సంకల్పంతో 'గణిత యక్షప్రశ్నలు' పుస్తకాలను గణితావధాని టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి రచించారని జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు తెలిపారు. అమలాపురంలో ఈ పుస్తకాలను జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ కార్యదర్శి హనుమంతరావుతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విష్ణుశర్మ పంచతంత్ర కథలను ఆధారంగా చేసుకుని వీటిని రచించానన్నారు. హెచ్‌ఎం బీహెచ్ రామకృష్ణ, గిడుగు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వేదశాస్త్ర, ఆగమ విద్వత్ సదస్సుకు ఆహ్వానం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మార్చి 8 నుంచి 13 వరకు తితిదే ఆధ్వర్యంలో నిర్వహించనున్న 29వ వేద శాస్త్ర, ఆగమ విద్వత్ సదస్సుకు కొత్తలంకకు చెందిన బాదంపూడి ప్రసాదశర్మ(బాబ్జి)కు ఆహ్వానం అందింది. తిరుమలలోని ధర్మగిరిలో గల ఎస్వీ వేద విజ్ఞాన పీఠంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. 10న జరిగే వార్షిక పండిత సభలో పాల్గొని సంబంధిత విభాగంలో పారాయణం చేయాలని కోరుతూ తనకు ఆహ్వానం అందినట్లు ప్రసాదశర్మ శుక్రవారం తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం శివల ఉప కేంద్రంలో మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రత్నాలరావు వెల్లడించారు. శివల పరిధిలోని బాలాంత్రం, శివల, యర్రపోతవరం, పేకేరు, భట్లపాలిక, మసకపల్లి, అద్దంపల్లి, దంగేరు గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

అభివృద్ధి కోసమే టీపీడీ ఏర్పాటు

పామర్రు, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధనలో కూడా మార్పులు చోటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే టీచర్ ప్రొఫిషియన్సీ డెవలప్‌మెంట్(టీపీడీ) ప్రవేశ పెట్టారని జిల్లా సైన్సు అధికారి గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. మండలకేంద్రం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులకు ఈ కోర్సు కోసం ఒక రోజు శిక్షణ శుక్రవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల సంఘ మండల కన్వీనర్ ఎస్‌ఆర్‌కే సత్యారామ్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పితాని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా సభ్యులు క్షమాపణ చెప్పాలి'

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించిన వైకాపా ఎమ్మెల్సీల దుశ్చర్యకు రామచంద్రపురం బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణ శివాలయం వద్ద భారత మాత విగ్రహం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. తక్షణం వైకాపా ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు దునే శ్రీనివాసు, సలాది సతీష్ నాయుడు, కొప్పెల సూర్యనారాయణ, కొప్పిశెట్టి శ్రీనివాస్, కులపాకుల కుషల్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే బోదవ్యాధి నివారణ

అల్లవరం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే బోద వ్యాధిని పూర్తిగా నిర్మూలించే వీలు కలుగుతుందని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం బెండమూర్లక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వ్యాధిగ్రస్తులకు నివారణ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నగేష్, సుస్వరసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

కురసాంపేటలో విద్యార్థుల ప్రచారం

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ప్రారంభం

యానాం, న్యూస్‌టుడే: సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సైన్స్, ఆర్ట్స్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రత్యేక శిబిరాల ప్రారంభ వేడుక శుక్రవారం ఉదయం, జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సభను మధ్యాహ్నం నిర్వహించారు. ప్రజారోగ్యం, పరిశుభ్రతను కాపాడే విషయాల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలని మున్సిపల్ కమిషనర్ ఐ.రాఘవన్ ఉద్బోధించారు. ప్రతి విషయం పట్ల శాస్త్రీయ, తార్కిక దృక్పథం అలవర్చుకోవాలని, విశ్లేషణతోనే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శరత్‌చంద్రకీర్తి సూచించారు. ఈ సమావేశాలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శాంతకుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాలలో జాతీయ సేవాపథకం సమన్వయకర్త చింతపల్లి కృష్ణసుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.శాంతరాజు, ఎస్.శ్రీనివాస్, టి.ముత్యాలు పాల్గొని ప్రసంగించారు.

పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన

కురసాంపేటలో పరిశుభ్రత, పచ్చదనం ప్రాధాన్యతల గురించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రిన్సిపల్ సీహెచ్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ అధికారి వాసంశెట్టి ఆనంద్ పాల్గొన్నారు.

ఛైర్‌పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, హాజరైన కౌన్సిలర్లు

పూడిక పేరుతో సొమ్ములు స్వాహా

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలో మురుగు కాలువల్లో పూడిక తీసేందుకు నిధులు కేటాయిస్తూ సొమ్ములు స్వాహా చేస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్లు వాడ్రేవు సాయిప్రసాద్, పెంటపాటి దేవి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్లు చింతపల్లి నాగేశ్వరరావు, కోలమూరి శివాజీ అన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘ కౌన్సిల్ బడ్జెట్, సాధారణ, అత్యవసర సమావేశాలు ఒకేసారి కౌన్సిల్ హాలులో గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ మేరకు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. గత 6 నెలల క్రితం రూ.52లక్షలు నిధులు పూడిక తొలగింపునకు కేటాయించారని మళ్లీ అదే పనికి 9వ అంశం ద్వారా రూ.19.5లక్షలు నిధులు కేటాయించారన్నారు. ఇవి ఎవరి జేబులోకి వెళ్లడానికని ప్రశ్నించారు. ఆ అంశాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేయడంతో పూడిక తొలగింపు అంశాన్ని రద్దు చేస్తున్నట్లు ఛైర్‌పర్సన్ శ్రీదేవి ప్రకటించారు. గత ఏడాది ఎస్సీల నివాసిత ప్రాంతాల అభివృద్ధికి రూ.50లక్షలు కేటాయించగా ఈ ఏడాది కేవలం రూ.26.5లక్షలు మాత్రమే కేటాయించడం ఎంత వరకు సమంజసమని వాడ్రేవు సాయిప్రసాద్ ప్రశ్నించారు. మురికి వాడల అభివృద్ధికి గతేడాది రూ.1.18కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.70.67లక్షలు మాత్రమే కేటాయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యవసరమైన వీధి దీపాలు, నీటి సరఫరాల విషయంలో బడ్జెట్‌లో చిన్నచూపు చూశారని ఆవేదన వ్యక్త పరిచారు. ఈ వాదనలను కౌన్సిలర్లు ఏకీభవించారు. అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి 27 అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, ఏఈలు సునీల్, ప్రభాకర్ ఇతర కౌన్సిలర్లు, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా అభివృద్ధి ఏదీ?

అధికారులపై ప్రధాన, ప్రతిపక్ష కౌన్సిలర్ల ధ్వజం

సమావేశంలో ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కమిషనర్ నిర్మల్‌కుమార్, నినాదాలు చేస్తున్న కౌన్సిలర్లు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో గత ఐదేళ్లుగా ఎన్ని నిధులు వెచ్చించినా అభివృద్ధి జరగడం లేదని, ప్రజా సమస్యలపై అధికారులు దృష్టిపెట్టడం లేదని పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో పూడికలు తొలగట్లేదని, సరైన పారిశుద్ధ్యం లేదని, మంచినీరు అందించాలని, దోమల నియంత్రణ చేయాలని చెబుతున్నా పరిష్కారమవ్వడం లేదని సభ్యులు ఆరోపించారు. ఇప్పటికైనా పనులు పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు యేడిద శ్రీను, పిండి అమరావతి, తిక్కా సత్యలక్ష్మి, పడాల శ్రీదేవి, అబ్బిరెడ్డి చంటి, చిక్కాల రాంబాబు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వాణిజ్య సముదాయాన్ని పూర్తిచేయండి

నాలుగు సంవత్సరాల క్రితం పురపాలక సంఘం పక్కన రూ.1.88 కోట్లతో వాణిజ్య సముదాయ నిర్మాణం మొదలు పెట్టినా ఎందుకు పూర్తి చేయలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.94 లక్షలతో పనులు ప్రారంభించి వదిలేశారని, మరో రూ.94 లక్షల పనులకు ఆమోదం పొందినా గుత్తేదారు పనిచేయడం లేదని వాపోయారు. ఇది పూర్తయితే మున్సిపాలిటీకి నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తుందన్నారు.

తాగునీరు అందించాలి

రూ.40 లక్షలు వెచ్చించి మురుగు కాలువల్లో చెత్త తొలగించేలా పనులు చేస్తున్నా, ఎక్కడా జరగలేదని తెదేపా కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మంచినీటి సరఫరా, పైపులైన్లు, మరమ్మతులకు నిధులు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదన్నారు. పగటిపూట వీధి దీపాలు వెలుగుతున్నాయని, వాటిని ఎందుకు ఆపడం లేదని వైకాపా కౌన్సిలర్ గొవ్వాల రాజేష్ ప్రశ్నించారు.

బాధితుడికి సాయం వితరణ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం మండలం చల్లపల్లిలోని ఊరపేట అంబేడ్కర్ నగర్‌కు చెందిన గోడ శిదానందం ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుండటంతో సర్పంచి ఇసుకపట్ల జయమణి, ఆమె భర్త రఘుబాబు ఎస్.యానం రవ్వప్లాంటు యాజమాన్యం, కెయిర్న్ ఎనర్జీ, వేదాంత ఉద్యోగులను సంప్రదించి ఇసుకపట్ల ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.50 వేలు నగదును శుక్రవారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పొలమూరి సత్యనారాయణ, జంగా శ్రీను, విప్పర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అపజయాన్ని విజయానికి పునాదిగా మార్చుకోవాలి

విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న అంకిత్‌కుమార్

యానాం, న్యూస్‌టుడే: అపజయం ఎదురైనా కుంగిపోకుండా మళ్లీ ప్రయత్నించి విజయానికి పునాదిగా మార్చుకోవాలని యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. మెట్టకూరు పీఎంశ్రీ నవోదయ విద్యాలయంలో శుక్రవారం విజ్ఞానజ్యోతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అంశమైనా మార్కుల కోసం కాకుండా లోతైన అవగాహన కోసం చదవాలని, క్రమశిక్షణతోనే అద్భుతమైన జీవితం ఏర్పరుచుకోవడం సాధ్యపడుతుందన్నారు. విద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ శరత్‌చంద్రకీర్తి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు, విజ్ఞానజ్యోతి కోఆర్డినేటర్ యు.జయప్రకాష్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షుడికి సత్కారం

మునేశ్వరరావును సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్‌గా ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్ మునేశ్వరరావు ఎంపిక కావడం పట్ల ఆ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముమ్మిడివరంలోని కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ జీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, 12వ పీఆర్సీని ప్రకటించాలని, ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయుల సర్వీసును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. మార్చి 3న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మడికి నాగభూషణం, ఎన్.సత్యనారాయణ, కె.రాంబాబు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

విజేతకు బహుమతి అందిస్తున్న అముడా ఛైర్మన్ స్వామినాయుడు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పశుగణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్.విజయారెడ్డి ఆధ్వర్యంలో అమలాపురం పరిధి సావరంలో లేగదూడల అందాల పోటీలు, పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోడీఎల్ కాంతారావు మాట్లాడుతూ మొదటి బహుమతి పుంగనూరు, ద్వితీయ ఒంగోలు, తృతీయ బహుమతి గిర్ ఆవుదూడలు గెలుపొందాయని తెలిపారు. పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, గోశాల రామకృష్ణ పాల్గొన్నారు.

మహాసభ కరపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మిక చట్టాల రక్షణపై పోరాటం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, దీనిపై పోరాటం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. కొంకాపల్లిలో కె.సత్తిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21, 22 తేదీల్లో ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభ కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీవీ కొండలరావు, ఊటాల వెంకటేష్, చింతపల్లి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ డే శుభాకాంక్షలు

ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.

చరిష్మా టైలర్స్

P.శ్రీనివాసరావు, సెల్: 94404 98649

టెలికం క్వార్టర్స్ ఎదురుగా, కాలేజ్ రోడ్,అమలాపురం.

టైలర్స్ డే శుభాకాంక్షలు

ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.

బాబులు టైలర్స్

K.అగ్రహారం, అమలాపురం,

సెల్: 87905 35848

इंडियन बैंक Indian Bank ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

అమలాపురం బ్రాంచ్

అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా

APPENDIX-IV {Rule - 8 (1)}

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు – 2002 నిబంధన 8 మరియు 9 తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను ఉపయోగించి ఇండియన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఋణగ్రహీతలు: 1) శ్రీ తాడి లక్ష్మణుడు, తండ్రి: తాడి నరసింహ మూర్తి, డోర్ నెం.4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం, 2) శ్రీ తాడి నాగరాజు, తండ్రి: తాడి లక్ష్మణుడు, డోర్ నెం.4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం, 3) శ్రీమతి తాడి సుమలత, భర్త: తాడి నాగరాజు, డోర్ నెం.4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం వారికి తేదీ.30.09.2025న డిమాండ్ నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం రూ.11,93,644/- (అక్షరాలా పదకొండు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలకు తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందు వలన పైన పేర్కొన్న చట్ట నిబంధనలలో నిబంధన 8 మరియు 9 తో చదివే సెక్షన్ 13(4) క్రింద అతనికి /ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు తేది.23-02-2026న స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా పైన పేర్కొన్నట్లుగా బకాయి మొత్తం రూ.11,93,644/- (అక్షరాలా పదకొండు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ దానిపై ఖర్చులకు గాను ఇండియన్ బ్యాంక్ వారికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తుల విమోచనకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం లోని సెక్షన్ 13(8) నిబంధనను గమనించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఆస్తి: శ్రీమతి తాడి లక్ష్మణుడు గారికి చెందిన ఆస్తి వివరాలు: తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సబ్ రిజిస్ట్రీ పరిధి, కేశనపల్లి గ్రామంలోని ఆర్.ఎస్.నంబర్ 369/బి, ప్రస్తుత సబ్ డివిజన్ నంబర్ ఆర్.ఎస్.నంబర్ 369/బి1ఎ లో పడమర వైపున ఉన్న 629.2 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన అనగా ఎకరా 4.40 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉన్న ఎకరా 0.22 సెంట్ల భూమిలో ఎకరా 0.13 సెంట్లు ఇళ్ల స్థలం మరియు దానిపై నిర్మించిన డోర్ నంబర్ 4-255 కలిగిన ఆర్.సి.సి భవనం. హద్దులు: తూర్పు: నల్లి సుబ్బారావు గారి భూమి, పడమర: నల్లి సత్యనారాయణ గారి భూమి, ఉత్తరం: అడబాల వెంకట నరసయ్య గారి భూమి, దక్షిణం: ప్రభుత్వ భూమి (ప్రస్తుతం ఆర్ & బి రోడ్డు).

తేది : 23-02-2026
ప్రదేశం : అమలాపురం

సం/-అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

(c) eenadu

పదో తరగతి పరీక్షలపై సందేహాలా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో ఫోన్ ఇన్

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు త్వరలో పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా సబ్జెక్టుల్లో మార్కులు ఎలా పెంచుకోవాలి..? ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించేదెలా.? ముఖ్యంగా పరీక్షల్లో ఏఏ అంశాలపై దృష్టిసారించాలి..? ఈ సమయంలో సాధన ఎలా ఉండాలి..? తదితర సందేహాల నివృత్తికి 'ఈనాడు' ఆధ్వర్యంలో నిపుణులతో ఆదివారం ఫోన్ ఇన్ నిర్వహించనున్నారు.

ఫోన్ చేయాల్సిన తేదీ: మార్చి 1, (ఆదివారం)
సమయం: మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

సబ్జెక్టు	ఉపాధ్యాయుడు	చరవాణి నంబరు
తెలుగు	జి.సత్యనారాయణ	949 157 8041
హిందీ	వేణుమాధవ్	944 028 5072
ఆంగ్లం	రాజుకిషోర్	939 029 6524
గణితం	దుర్గాప్రసాద్	939 795 1399
ఫిజికల్ సైన్సు	ఆనంద్‌బాబు	944 069 0331
నేచురల్ సైన్సు	పాల్ శంకర్	984 985 7591
సోషల్	సర్వేశ్వరరావు	944 112 0118

విశేష అలంకరణలో అమ్మవారు

ఆలయ ఆవరణలో సహస్ర జ్యోతిర్లింగార్చన

సోమాలమ్మకు జేజేలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవర నగర దేవత పాత సోమాలమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారి మూలవిరాట్‌కు పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించి కుంకుమార్చన చేశారు. ఉత్సవమూర్తిని త్రిశక్తిదేవిగా అలంకరించారు. ఆలయ ఆవరణలో సహస్ర జ్యోతిర్లింగార్చన నిర్వహించారు.

యువత.. సమిధవుతున్న భవిత

యథేచ్ఛగా గంజాయి రవాణా

● క్వారీ ప్రాంతంలో ఓ యువకుడిపై 12 గంజాయి కేసులు ఉన్నాయి. గంజాయి విక్రయిస్తుండగా గతంలోనే పోలీసులు కేసులు నమోదు చేశారు. గంజాయి మత్తులో ఇద్దరిపై హత్యాయత్నం కూడా చేశాడు.

● ఇటీవల కోటిపల్లి బస్టాండ్ వద్ద నలుగురు యువకులను అర్ధరాత్రి పోలీసులు ప్రశ్నిస్తే, గంజాయి మత్తులో వారిపైనే దాడి చేశారు.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. నాలుగు వైపుల నుంచి జాతీయ రహదారులు, సమీపంలోనే ఏజెన్సీ ప్రాంతం ఉండటంతో నగరం గంజాయి రవాణాకు ప్రధాన కేంద్రంగా మారింది. ముఖ్యంగా యువతే లక్ష్యంగా అమ్మకాలు చేస్తున్నారు.

సాయంత్రమైతే చాలు: ముఖ్యంగా ప్రతి రోజూ సాయంత్రం అయ్యేసరికి శివారు ప్రాంతాల్లో గంజాయి విరివిగా లభ్యమవుతోంది. మద్యం కొనుగోలు చేయాలంటే రూ 200 కనీసం ఖర్చు చేయాలి. ఈ ప్యాకెట్ రూ. 30 నుంచి రూ. 50కే దొరుకుతుంది. ఒక్కసారి దీనిని పీల్చితే తెల్లవారే వరకూ ఆ నిషా ఉంటుంది.

రవాణాలోనూ వారే

రంపచోడవరం, మారేడుమిల్లి దట్టమైన అడవుల నుంచి గుట్టుచప్పుడు కాకుండా నగరానికి దిగుమతి చేస్తున్నారు. 16 నుంచి 25 ఏళ్ల లోపు యువతను రవాణాకు వాడుకొంటున్నారు. కొంత మంది యువత రాత్రి అయ్యేసారికి గంజాయి తరలింపులో బిజీ అవుతున్నారు. రోజంతా పని చేస్తే ఇచ్చే రూ 400 కంటే ఒక గంట కష్టపడి గంజాయి సరఫరా చేస్తే రూ. 1000 నుంచి రూ. 2000 ఇస్తుండటంతో కొందరు దీనినే ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు.

ఎక్కడెక్కడ అంటే

● కోటిపల్లి బస్టాండ్, కోరుకొండ రోడ్డు, ఆవ ప్రాంతం, లాలా చెరువు, క్వారీ ఏరియా, గోదావరి గట్టు గంజాయికి అడ్డాగా మారుతున్నాయి. ● గోదావరి మధ్యలో లంకలు, కొవ్వూరు, లాలాచెరువు, దివాన్‌చెరువు హైవేపై దాబాల్లో గంజాయిని పౌడర్ రూపంలో దిగుమతి చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలోని లోతట్టు గిరిజన గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో సంతృప్తికరంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని నీతిఆయోగ్ అధికారిణి క్రిథియనయ్యర్ తెలిపారు. 'సంపూర్ణత అభియాన్' పథకంలో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో జరుగుతున్న పథకాలు, వాటి అమలు తీరును పరిశీలించడానికి శుక్రవారం ఆమె మారేడుమిల్లి, గుర్తేడు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

బి.యస్‌సి. నర్సింగ్/బి.పి.టి. కు నీట్ యూజీ హాజరు తప్పనిసరి

-సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు

బి.యస్‌సి. నర్సింగ్ (4 సంవత్సరములు)/బి.పి.టి. (5 సంవత్సరములు)లో కోర్సుకు సంబంధించి 2026 - 2027 సంవత్సరమునకు అడ్మిషన్ పొందగోరు అభ్యర్థులు G.O.M.S. No.26 Govt. of AP/dt.17-2-2026 ప్రకారం NEET-UG పరీక్షకు హాజరైతే గాని సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి బిపిటి కోర్సులకు కూడా ఇకనుండి NEET-UG ప్రవేశ పరీక్షలో పాల్గొనడం అర్హతగా చేసినట్లు, Qualify అవ్వనవసరం లేదని ఆయన తెలిపారు. బి.యస్‌సి. నర్సింగ్ ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న కోర్సు అని, ఈ కోర్సు పూర్తి చేసిన వారు దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. B.Sc. Nursing, BPT కోర్సులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆన్లైన్ ద్వారా ది. 08-03-2026 లోపు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్: 62813 81439, రాజమండ్రిలో సంప్రదించాలని కోరారు.

ADVERTISEMENT

కిడ్నీ బాధితులకు మెరుగైన వైద్యం

☛ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న సర్కారు
☛ హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం రానున్న వైద్య నిపుణులు

ఈనాడు, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 'కల్తీ పాలు' ఘటనలో కిడ్నీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇథనాల్ గ్లైకాల్ ప్రభావంతో సమస్య తీవ్రమైందని అంచనాకు వచ్చిన నేపథ్యంలో ప్రముఖ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ సూచనల మేరకు ముంబయి నుంచి తెచ్చిన ఇంజక్షన్లను 10 మంది బాధితులకు వేశారు. వీరి ఆరోగ్య పరిస్థితి సమీక్షించేందుకు హైదరాబాద్ నుంచి క్రిటికల్ కేర్, నెఫ్రాలజీ, న్యూరో విభాగాల ప్రముఖ వైద్య నిపుణులు శనివారం రాజమహేంద్రవరం రానున్నారు. డా. సుభాష్ కౌల్ (సీనియర్ కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్, కిమ్స్), క్రాంతికుమార్ (క్రిటికల్‌కేర్ స్పెషలిస్ట్, అపోలో), సింగంశెట్టి (ఆదర్శ్ సీనియర్ కన్సల్టెంట్, అసిస్టెంట్ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్, ఏఐజీ) వెంకటకృష్ణ చైతన్య కోడూరి (సీనియర్ కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్, న్యూరో ఇంట్రవెన్షనిస్ట్, కిమ్స్) వచ్చేవారిలో ఉన్నారు.

వెంటిలేటర్లపైనే చికిత్స

కిడ్నీ సమస్యతో రాజమహేంద్రవరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 15 మందిలో 8 మంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. 11 మందికి వెంటిలేటర్‌పై డయాలసిస్ చేస్తుండగా, మిగతా నలుగురు వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారు. కొరుకొండకు చెందిన పాలవ్యాపారి గణేశ్వరరావు నుంచి పాలుకొనుగోలు చేసిన 110 ఇళ్లకు వైద్య సిబ్బంది వెళ్లి 302 మంది ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. నమూనాల నివేదికలు శనివారం వచ్చే అవకాశం ఉంది.

'మొక్క'వోని లక్ష్యం.. మొక్కుబడితో దూరం

గోపాలపురం, కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతం 25 శాతం మాత్రమే పచ్చదనంతో కూడిన వాతావరణం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2024-25 సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా ఏడు నర్సరీల్లో 5.20 లక్షల మొక్కలు పెంచారు. వాటిలో 4. 50 లక్షలు మాత్రమే పంపిణీ చేశారు. 2025-26కు సంబంధించి జిల్లాలో 9.60లక్షల మొక్కలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నా చేరుతారో లేదో అనుమానమే.

గోపాలపురం నర్సరీలో పంపిణీకి నోచుకోని మొక్కలు

ప్రధానంగా ఈ రకాలు..

జిల్లాలో కొన్నిచోట్ల నర్సరీలు ఏర్పాటు చేసి సుమారు 36 రకాల మొక్కలు పెంచుతున్నారు. వీటిలో ప్రధానంగా చింత, వేప, గానుగ, సరుగుడు, రావి, మర్రి, ఉసిరి, పొగడ, పచ్చతురాయి, నేరేడు, సీతాఫలం, మునగ, బూరుగు, టేకు తదితర రకాలు ఉన్నాయి. ఉపాధి హామీలో భాగంగా వీటిని నాటుతున్నారు.

ఏదీ పర్యవేక్షణ..

కొవ్వూరు డివిజన్ పరిధిలో మొక్కల పంపిణీకి రెండుచోట్ల నర్సరీలు ఏర్పాటు చేసి 1.60లక్షల మొక్కలు పెంచారు. వాటిని మూడు నియోజకవర్గాల్లో పంపిణీ చేయాలి. తొలుత సక్రమంగానే జరిగినా కొన్నిరోజులకు పూర్తిగా వదిలేయడంతో కొన్ని వేల మొక్కలు నర్సరీల్లో వృథాగా ఉన్నాయి. ● ప్రతినెలా మూడో శనివారం మొక్కలు నాటించాలి. రైతులకు ఉచితంగా అందజేయాలి. ఖాళీ ప్రాంతాలు, రోడ్డుకు ఇరువైపులా, అటవీ ప్రదేశాల్లో మొక్కలు నాటించాలి. వీటిపై ఆ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

నరసన్న కల్యాణం.. పులకించిన భక్తజనం

కోరుకొండ : నమో నారసింహాయ అంటూ భక్తుల జేజేల నడుమ కోరుకొండ నరసన్న కల్యాణోత్సవాలు మార్మోగాయి. విశేష అలంకరణలో స్వామి, అమ్మవార్లను వేంచేయించి శుక్రవారం మధ్యాహ్నం జయగంట మోగుతూ రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తజనం అరటిపళ్లను రథంపై ఉన్న స్వామి వారికి సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ☛ సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణ వేదికపై లక్ష్మీనరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత అనంత పద్మనాభస్వామి వార్లను వేంచేయించి నిర్వహించిన కల్యాణోత్సవం కనువిందు చేసింది.

కోరుకొండ పురవీధుల్లో నరసన్న రథోత్సవం

స్వామి వారి కల్యాణ క్రతువు

నేడు అమలాపురంలో ప్రారంభం కానున్న ప్రపంచ తెలుగు మహాసభలు

ఘనకీర్తి చాటేలా.. గొప్పతనం తెలిపేలా

అమలాపురం గ్రామీణం : ప్రపంచ తెలుగు మహాసభలకు అమలాపురం వేదికైంది. కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో మహాసభలను ఈ నెల 28(శనివారం), మార్చి 1(ఆదివారం)న నిర్వహించనున్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి, కిమ్స్ వైద్యకళాశాల ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు) ఆధ్వర్యంలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కళాశాల ప్రాంగణంలో భారీ వేదికను సిద్ధం చేశారు. దీనికి నందమూరి తారక రామారావు పేరు ఖరారు చేశారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఏపీ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికిపాటి నరసింహారావు రానున్నారు.

కిమ్స్ ప్రాంగణంలో పర్యటిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా

సభలు జరిగేదిలా..

శనివారం ఉదయం 10 గంటలకు ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం కానున్నాయి. చిన్నతనం నుంచే తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించనున్నామని కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ తెలిపారు. తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఏర్పాట్లను కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం పరిశీలించారు.

కట్టుదిట్టమైన భద్రత

వేలాది మంది తెలుగు భాషా ప్రేమికులు రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారి నుంచి వేదికకు వచ్చే మార్గాలను ఇప్పటికే తీర్చిదిద్దారు.

జీఎన్‌ఎం పరీక్షల నిర్వహణలో లోపాలపై విచారణ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో నిర్వహించిన జీఎన్‌ఎం నర్సింగ్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో త్రిసభ్య కమిటీ శుక్రవారం విచారణ చేపట్టింది. కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, పరిపాలన అధికారి శ్రీధర్, ఆర్‌ఎంసీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మునిరత్నమ్మతో కూడిన కమిటీ రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో 44 మందిని విచారించారు. పరీక్షలకు ఓఎస్‌డీలుగా వ్యవహరించిన ఇద్దరు ట్యూటర్లతోపాటు ఆ పరీక్షల్లో విధులు నిర్వహించిన పలువురి నుంచి వివరాలు సేకరించారు. నివేదికను డీఎంఈకి అందజేయనున్నట్లు కమిటీ తెలిపింది.

వివరాలు సేకరిస్తున్న త్రిసభ్య కమిటీ సభ్యులు

కొత్తగా 363 వితంతు పింఛన్లు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా 363 వితంతు పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటికి సంబంధించి రూ. 14.52 లక్షలు విడుదలైనట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2,70,496 మంది వివిధ కేటగిరీల లబ్ధిదారులకు రూ. 118.61 కోట్ల మేర పింఛన్లు అందించనున్నట్లు చెప్పారు.

పట్టాలెక్కనున్న 'పుష్కర' ప్రణాళిక

వి.ఎల్. పురం, న్యూస్‌టుడే: గోదావరి మహా పుష్కరాలు 2027కు వివిధ ప్రాంతాల నుంచి రైళ్లలో లక్షల సంఖ్యలో తరలివచ్చే పుష్కర యాత్రికులకు స్థానిక రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన, భద్రత చర్యలపై రైల్వేశాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పుష్కర ఘాట్ సమీపంలో ఉన్న గోదావరి రైల్వేస్టేషన్‌లో పుష్కర పనుల్లో భాగంగా ఇప్పటికే రూ. 5.35 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ప్రధాన రైల్వేస్టేషన్‌లోనూ ప్రత్యేక వసతులు కల్పించనున్నారు. కొన్ని విభాగాల కార్యాలయాలు మార్పు చేస్తున్నారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు రైల్వేస్టేషన్లలో యాత్రికుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దీంతో ఆయా స్టేషన్లలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు.

కలెక్టర్ సమీక్ష: పుష్కర ఏర్పాట్లపై రైల్వేఅధికారులతో శుక్రవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్షించారు. రైల్వే పుష్కర కార్యాచరణ ప్రణాళికపై సమగ్రంగా చర్చించారు. ఎస్పీ నరసింహకిషోర్, జేసీ మేఘాస్వరూప్, నగరపాలకసంస్థ కమిషనర్ రాహుల్‌మీనా, రైల్వే సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ షణ్ముఖవడివేలు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాంలపై షెడ్ల నిర్మాణానికి సిద్ధం చేస్తున్న ఇనుప స్తంభాలు

రైళ్లల్లో వచ్చిన యాత్రికులు (లక్షల్లో)	
2003	20.29
2015	39.31
2027	64 (వస్తారని అంచనా)

కల్పించనున్న సౌకర్యాలు

● రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ మీదుగా నిత్యం 90 ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. పుష్కరాలకు ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ● ప్లాట్‌ఫామ్‌ల విస్తరణ, అదనపు తాత్కాలిక టికెట్ కౌంటర్లు. ● తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు ● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో అదనంగా మూడు ఎఫ్‌వోబీలు(కాలిబాట వంతెనలు) నిర్మిస్తారు. ● ఎస్కాలేటర్లు, లిఫ్టులు ● అదనపు భద్రత సిబ్బంది, సీసీ కెమెరాలు ● ఆయా రైల్వేస్టేషన్లలో ప్రత్యేక నిరీక్షణ ప్రదేశాలు (పుష్కరనగర్).

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

జవాబుదారి లేని పనులు..

ఉపాధి హామీలో రూ.41 లక్షల అవినీతి

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం, మండపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు లేని సమయంలో పేదలకు కనీస పని దినాలు కల్పించి వలసలు నివారించాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొంతమంది అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు దారి మళ్లుతున్నాయి. పథకం సక్రమంగా అమలు జరిగేలా, అవినీతిని నివారించేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రజల సమక్షంలో సామాజిక తనిఖీ వేదికలు నిర్వహిస్తున్నా నిధుల దుర్వినియోగం తప్పడం లేదు. 2024-2025 సంవత్సరంలో చేపట్టిన పనుల్లో రూ. 41,16,721 నిధుల గోల్‌మాల్ జరిగినట్లు వెల్లడైంది. ఆయా నిధులను రికవరీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

ఇదీ అవకతవకల తీరు..

ఉపాధి పనుల్లో బినామీలు, మృతిచెందిన వారి పేర్లు, గ్రామంలోలేని వారి పేర్లు మస్టర్ రోల్స్‌లో చేర్చి వారి పేరిట నిధులు డ్రా చేస్తారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలతో మాత్రమే చేయించాల్సిన పనులను కొన్ని చోట్ల యంత్రాల సాయంతో పూర్తి చేయించి కూలీలే చేసినట్లుగా తప్పుడు లెక్కలు చూపిస్తారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమ వద్ద జాబ్ కార్డులు ఉంచుకుని కూలీల ఖాతాల్లో వేతనం జమ అయిన సమయాల్లో వాటా తీసుకోవడం ద్వారా అవినీతికి తెర తీస్తున్నారు. సిమెంట్ రోడ్లు, భవనాల నిర్మాణంలో తక్కువ నాణ్యత కలిగిన సామగ్రిని ఉపయోగించి ఎక్కువ ఖర్చు చేసినట్లు బిల్లులు సృష్టించడం ద్వారా నిధులు జేబులో వేసుకుంటారు.

తూ.గో. జిల్లా పరిధిలో..

మొత్తం పనులు :	22,783
వేతనాలు, సామగ్రి ఖర్చు:	రూ.170,26,44,948
కల్పించిన పనిదినాలు :	51,88,788
పనిచేసిన కుటుంబాలు :	1,00,505
పనిచేసిన కూలీలు :	1,33,506
ఆడిట్ అభ్యంతరాలు :	2,02,01,394
రికవరీకి ఆదేశించినది :	రూ.41,16,721

రికవరీ చేస్తాం..

సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం, క్షేత్రస్థాయి పరిశీలనలో వివరణ ఇవ్వడం ద్వారా కొన్ని సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జవాబుదారీతనం పెంచేలా చర్యలు తీసుకుంటాము. రికవరీకి ఆదేశించిన మొత్తాన్ని వసూలు చేస్తాం. – నాగమహేశ్వరరావు, డ్వామా పీడీ, రాజమహేంద్రవరం

వాడ బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు వాడ బలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వాడ బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (01 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9247528829** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానము
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా
SRISAILA DEVASTHANAM

ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్-సీల్డ్ టెండరు ప్రకటన(2వ పిలుపు)

ఆర్.సి.నం.సి4/442642/2025, తేది:24.02.2026

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములోని ఈ క్రింద తెలిపిన లైసెన్సు హక్కు మంజూరు కొరకు తేది 12.03.2026న ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్ - సీల్డ్ టెండరుసు పరిపాలన భవనము నందు ఉదయం గం॥ 11-00ల నుండి నిర్వహించబడును. సదరు వివరములు క్రింద కనపరచడమైనది.

క్ర.సం.	వివరములు	లైసెన్సు కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	దేవస్థానం కొబ్బరికాయల గోడౌనుకు అవసరమైన పాత కొబ్బరికాయలను పీచు తీసిన తరువాత 28సెం.మీ. పరిమాణము గల కొబ్బరికాయలను సప్లై చేయు లైసెన్సు హక్కు	01.04.2026 నుండి 31.03.2027 వరకు (ఒక సంవత్సరము)	రూ. 30,00,000/- డి.డి. (ముప్పై లక్షలు)

సీల్డ్ టెండరులో పాల్గొను వారు అర్జీతో పాటు ధరావత్తు పైకం రూ.30,00,000/-లు డి.డి. సమర్పించిన వారికి షెడ్యూల్ తేది: 11.03.2026 మధ్యాహ్నం గం.12.00 వరకు జారీ చేయబడును (షెడ్యూల్ ఖరీదు రూ.1000/-), పూరించిన షెడ్యూల్‌తో పాటు టెండర్ షెడ్యూల్ నందు కనపరిచిన డాక్యుమెంట్లను జతపరిచి (గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించబడిన డాక్యుమెంట్లు) తేది: 12.03.2026 మధ్యాహ్నం గం.12.00లోపుగా దేవస్థానం కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు సమర్పించవలయును. ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ వివరములు కొరకు తేది: 28.02.2026 మధ్యాహ్నం గం.12.00ల నుండి **www.apeprocurement.gov.in** వెబ్‌సైట్‌ను సందర్శించి చూడగలరు. ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయ పనివేళలలో స్వయముగా గాని లేక సెల్ నం. **7032070215, 94410 96182 & 94405 69190** ద్వారా వివరములు పొందవచ్చును.

సం/- యం.శ్రీనివాసరావు,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

అన్నయ్యా లేవరా.. అమ్మానాన్న తట్టుకోలేరురా..!

- రోడ్డుపై వేసిన మట్టిగుట్టను దాటుతుండగా ప్రమాదం
- బీటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థి మృతి

పెదపాటి సాయి కిరణ్ (పాత చిత్రం)

నిడదవోలు, న్యూస్‌టుడే: అన్నయ్యా లేవరా.. నిన్నిలా చూస్తే అమ్మానాన్న తట్టుకోలేర్రా.. అంటూ అచేతనంగా పడి ఉన్న సోదరుడిని లేపడానికి చేస్తున్న ప్రయత్నం చూపరులను కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే.. చాగల్లు మండలం మార్కొండపాడుకు చెందిన పెదపాటి సాయికిరణ్(20) తాడేపల్లిగూడెంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం కళాశాల నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తూ నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే కాలువ రహదారిలో బసివిరెడ్డిపేట వద్ద అడ్డంగా వేసిన మట్టిగుట్టను దాడుతూ పడిపోయి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కళాశాలలో జరుగుతున్న ఫెస్ట్‌లో పాల్గొని సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరినట్లు అతని స్నేహితులు తెలిపారు. మరి కొద్దిసేపట్లో ఇంటికి చేరుకుంటాడని ఆశగా ఎదురు చూస్తున్న తల్లిదండ్రులకు ప్రమాద సమాచారం రావడంతో తల్లడిల్లిపోయారు. సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహంపై పడి రోదించడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అన్నయ్యా నీవు లేకపోతే నా పక్కన ఎవరు ఉంటారు రా.. అంటూ తమ్ముడు బాలు రోదనలు అక్కడున్న వారికి కంటతడి తెప్పించాయి. రోజూ బస్సులో కళాశాలకు వెళ్లేవాడని, ఈ రోజు ద్విచక్ర వాహనంపై వెళ్లినట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ఎస్సై జగన్‌మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

సత్వర చర్యలతో బాధితులకు సాంత్వన

మాట్లాడుతున్న డాక్టర్ రవిరాజు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో బాధితులకు సత్వర వైద్యం అందించడంతో సాంత్వన చేకూరిందని ప్రముఖ నెఫ్రాలజిస్టు, ఎన్టీఆర్ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు అన్నారు. కల్తీ పాల ఘటనలో బాధితులకు సహాయ చర్యలు అందించే ప్రక్రియలో డాక్టర్ రవిరాజును రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. ఆయన ఇప్పటికే పలుమార్లు రాజమహేంద్రవరం వెళ్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అక్కడ వైద్యం అందిస్తున్న వైద్యులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం విశాఖలోని కేజీహెచ్ ఆవరణలో డాక్టర్ రవిరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బాధితుల వైద్య పరీక్షల నివేదికలు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చికిత్స అందించేందుకు మెడికల్ రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఆ ప్రకారమే ముందుకెళ్లడంతో బాధితుల్ని కాపాడగలిగామన్నారు. ముంబయి, ఇతర నగరాల నుంచి విలువైన మందులు, వైద్య సామగ్రిని రప్పించడంలో ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందన్నారు.

కోనసీమ తిరుమలలో వేగంగా పనులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వెంకన్న ఆలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకన్న హుండీ ఆదాయం రూ.2.17 కోట్లు రావడం హర్షణీయమన్నారు. ఆలయ ఆదాయ, వ్యయాల లెక్కలన్నీ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ నెలకొకసారి వివరాలు తెలియజేస్తామన్నారు. ప్రస్తుతం దేవస్థానం వద్ద రూ.27 కోట్లు నిల్వ ఉందన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచరమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన

దిగువ వారికి
ఋణగ్రహీత/హామీదారుల వివరములు:
1.అమ్మి రాంబాబు, తండ్రి: మునుసామి, హోలీసెల్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్ బిజినెస్, నివసిస్తున్న అడ్రస్: డి.నెం.20-21, సాయి నగర్, ఎర్రకొండ, ధవళేశ్వరం: 533 125, తూర్పు గోదావరి జిల్లా.
2.కోన సత్యవతి, భర్త: శ్రీనివాసరావు, గృహిణి, డి.నెం.86-17-5/5, పెద్ద వీధి, శ్యామలాంబ స్కూల్ దగ్గర, తిలక్ వీధి, రాజమండ్రి:533 101, తూర్పు గోదావరి జిల్లా.
3.కోన గోపాల్ సాయి, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.86-17-5/5, పెద్ద వీధి, శ్యామలాంబ స్కూల్ దగ్గర, తిలక్ వీధి,రాజమండ్రి:533 101, తూర్పు గోదావరి జిల్లా.
4.పిచ్చుకల సుధర్శన్ క్రాంతి, తండ్రి:వీర్రాజు, బిజినెస్, డి.నెం. 4-14, ఎస్సి కాలనీ, జి.దొంతమూరు, రంగంపేట: 533 294, తూర్పు గోదావరి జిల్లా.
సర్/మేడమ్,
విషయం:సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 క్రింద **కోన సత్యవతి మరియు కోన గోపాల్ సాయి** గారికి చెందిన ఆస్తుల విక్రయము గురించి ఉద్దేశించిన అమ్మకం నోటీసు
లోన్ అకౌంట్ నెంబరు: RAJA4TF2207290010
1) ఇది మీకు తెలియజేయుడానికి, మేము మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) **మా రిజిస్ట్రర్డ్ ఆఫీసు:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు** 6 వ అంతస్తులో(లెవల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2 ఔరం క్యూ పార్క్,జెన్ 4/1, టీటీసి,థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై -400710, మరియు దాని శాఖలో ఒకటి **రాజమండ్రి - IV** చిరునామా డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101 , తూర్పు గోదావరి జిల్లా. వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.
2)సెక్యూర్డ్ క్రెడిటార్- **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** 23.12.2024 తేదిన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద 23.12.2024 తేది నాటికి **రూ. 53,04,004/-(అక్షరాల ఏభై మూడు లక్షల నాలుగు వేల నాలుగు రూపాయలు మాత్రమే)** బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ/ ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున,అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు)రూల్స్,2002లోని రూల్ 8 తో చదివిన చట్టంలోని సెక్షన్13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేది.28.05.2025 న స్వాధీనం చేసుకుంది మరియు ఆస్తులను తేది 08.01.2026 చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం ఎగ్జిక్యూటివ్ సహాయంతో **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.
3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా,మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేది నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది .ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ ఇ-వేలం తేదీ మరియు సమయముతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ,వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో చట్టంలోని సెక్షన్13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈనోటీసు తేది నుండి 30(ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి.మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.
ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.
మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.
స్థిరాస్థి వివరములు
RAJA4TF2207290010- రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ ,దస్తావేజు నెం.9312/2022 (MOD)ప్రకారం కోన సత్యవతి మరియు కోన గోపాల్ సాయి గారికి చెందిన స్థిరాస్థి వివరములు
తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రర్ ఏరియా,రాజమండ్రి సబ్ జిల్లా, రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్ ఏరియా, విల్ పురం,జిరాయితీ పోడి భూమి ఆర్. యస్ నెం. 284 లోని స్థలాన్ని ప్లాటులుగా విభజించి **ప్లాటు నెం.56 లో** పడమర భాగంలో 100 చ॥గ॥ లేదా 84. చ॥ మీ॥ స్థలం అందలి 538 చ॥ అ॥ ప్లింత్ ఏరియాతో క్రింది అంతస్తు మరియు 457 చ॥ అ॥ ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు మరియు 457 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తుతో కూడిన డి.నెం. 86-17-5/5 గల ఆర్‌సిసి భవనమునకు కొలతలు మరియు హద్దులు: **తూర్పు:** 45.0 అ॥ ఆపల సత్యనారాయణ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం:** 20.0 అ॥ టి. సూర్య సుమ గారికి చెందిన ప్లాటు నెం.65 లోని ఆర్‌సిసి భవనం **పడమర:** 45.0 అ॥ పి అప్పల సత్యనారాయణ గారికి చెందిన ప్లాటు నెం.55 లోని ఆర్‌సిసి భవనం **ఉత్తరం:** 30.0 అ॥ వెడల్పు గల లేవుట్ రోడ్డు 20.0 అ॥
ప్రదేశం: రాజమహేంద్రవరం
తేది:26.02.2026
సం/-అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భూసేకరణ అధికారిపై విచారణకు ఆదేశం

గోపాలపురం: తాడిపూడి ఎత్తిపోతల పథకం నల్లజర్ల పరిధిలో యూనిట్-2 భూసేకరణ అధికారిగా 2016లో పనిచేసిన ముప్పిడి సామ్రాజ్యంపై అవినీతి ఆరోపణల్లో రెండు నెలలలోపు విచారణ పూర్తిచేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అప్పట్లో భూసేకరణ విషయంలో రైతుల నుంచి లంచాలు, పనులను పెండింగ్ ఉంచడం, నివేదికలు సక్రమంగా నిర్వహించకపోవడం తదితర అంశాలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. తాజాగా ప్రభుత్వం విచారణ ఆదేశాలు జారీ చేసింది. జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘాస్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి విచారణ చేపట్టాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈఎస్ఐసీ ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేయించుకుంటున్న సిబ్బంది

మోరంపూడి: 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ కార్యాలయంలో శుక్రవారం కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈఎస్ఐసీ 75వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సేవల పక్షోత్సవాల్లో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యాలయంలోని పలువిభాగాల సిబ్బందికి బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఈఎస్ఐసీ క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ తెలజ, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధానికి అడ్డొచ్చాడని హత్య

దొడ్డిగుంటలో వెలుగుచూసిన దారుణం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సుమంత్

నాగేంద్ర (పాత చిత్రం)

రంగంపేట, న్యూస్‌టుడే: వారిద్దరిది ఒకే గ్రామం. ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొన్నాళ్లుగా మరో వ్యక్తితో ఆమె సన్నిహితంగా ఉంటున్నాడని గమనించిన భర్త నిలదీశాడు. వివాదం తలెత్తి ఆమె కన్నవారింట్లో ఉంటున్నారు. ప్రియుడు అక్కడకు వచ్చినట్లు గమనించిన భర్త నేరుగా పట్టుకునేందుకు వెళ్లి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన రంగంపేట మండలం దొడ్డిగుంటలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. బి.నాగేంద్ర (33)కు అదే గ్రామానికి చెందిన మహిళతో వివాహమైంది. ఆమెకు కొన్నాళ్లుగా సమీపంలోని గ్రామానికి చెందిన తోరాట శివతో వివాహేతర సంబంధం ఉంది. విషయం బయటపడకుండా భర్తకు భోజనంలో నిద్రమాత్రలు కలిపి ఆమె పెట్టేవారని, అతను మత్తులోకి చేరుకోగానే శివ వచ్చేవాడని తెలుస్తోంది. అనుమానం వచ్చిన భర్త ఇరువురినీ ఒకసారి గమనించి నిలదీయగా శివ తన ద్విచక్రవాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. దానిని నాగేంద్ర పోలీసులకు అప్పగించడంతో పాటు శివ వ్యవహారంపై ఫిర్యాదు చేశాడు. స్పందించని పోలీసులు ఆ వాహనాన్ని మాత్రం శివకు అప్పగించారని గ్రామస్థులు తెలిపారు.

నేరుగా పట్టుకునేందుకు వెళ్లి..

ప్రస్తుతం భార్యాభర్తల మధ్య వివాదం తలెత్తి ఒకే గ్రామంలో వేర్వేరుగా ఉంటున్నారు. దొడ్డిగుంటలోని కన్నవారింట్లో ఉన్న ఆమె వద్దకు శివ వచ్చినట్లు నాగేంద్ర గమనించాడు. నేరుగా పట్టుకునేందుకు శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఆ ఇంటి వైపు వెళ్లాడు. ఉదయాన్నే అక్కడికి సమీపంలోని ఆయిల్‌పామ్ తోటలోని గుంతలో నాగేంద్ర మృతదేహం కనిపించింది. శివే హతమార్చాడని.. ఇందుకు హతుడి భార్య, అత్త సహకరించారని నాగేంద్ర తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, రామమ్మ తదితరులు ఆరోపించారు. శరీరంపై కత్తిగాయాలతో పాటు బురదలో తొక్కిన ఆనవాళ్లు ఉన్నాయి. కాగా శివ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని సీఐ సుమంత్ తెలిపారు.

ఎస్సైపై గ్రామస్థుల ఆగ్రహం

వివాదంపై పది రోజుల క్రితమే ఎస్సై శివప్రసాద్‌కు నాగేంద్ర ఫిర్యాదు చేసినా కేసు నమోదుచేయలేదని, కనీసం శివను మందలించలేదని స్థానికులు ఆరోపించారు. పోలీసులకు అప్పగించిన వాహనాన్ని తిరిగి శివకు ఎలా ఇచ్చారని మాజీ సర్పంచి వి.అమృతప్రసాద్ ప్రశ్నించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ విద్య నిందితులను అరెస్టు చేస్తామని వెల్లడించారు. నాగేంద్ర తండ్రి వీర్రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. ప్రస్తుతం నాగేంద్ర భార్య పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితమే శివతోపాటు ఆ మహిళకు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారని సీఐ తెలిపారు.

కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్

శ్రీప్రకాష్ సినర్జీ విద్యా సంస్థల్లో ప్రారంభం

మాట్లాడుతున్న విజయ్‌ప్రకాష్

తుని పట్టణం: విద్యా సంస్థలు స్థాపించి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టామని శ్రీప్రకాష్ సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. గత 49 ఏళ్లలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వచ్చి, తాజాగా 'శ్రీప్రకాష్ సినర్జీ స్కూలు' పేరిట ఐసీఎస్ఈ సిలబస్‌ను ఘనంగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీబీఎస్ఈ కరిక్యులంతో ప్రసిద్ధి చెందిన తమ విద్యాసంస్థలు ఇపుడు ఐసీఎస్ఈ కరిక్యులంతో అంతర్జాతీయ మాన్యత కలిగిన విద్యను అందిస్తున్నాయన్నారు. కొత్త సిలబస్ ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు. పూర్వ విద్యార్థులు పలువురు మాట్లాడుతూ.. తాము నేర్చుకున్న సిలబస్ తమ భవిష్యత్తుకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కార్యక్రమంలో తుని, పాయకరావుపేట పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
దానవాయిపేట (రాజమండ్రి) బ్రాంచి, రాజమండ్రి, ఫోన్ : 0883-2461616

(నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది)

స్థిరాస్తి అమ్మకం కొరకు ముందస్తు అమ్మకపు ప్రకటన

టు : 1) **శ్రీమతి ముదునూరి బాలభారతి,** W/o. రాంబాబు, డోర్ నెం. 3-126 (దగ్గర), ఫ్లాట్ నెం. F1, మొదటి అంతస్తు, శ్రీలక్ష్మి ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం. 44, కావలగొయ్య, పిడింగొయ్య పంచాయితీ, రాజమండ్రి, తూర్పు గోదావరి-533 106, ప్రస్తుత చిరునామా : 10-116, గంగాధరం వీధి, దొమ్మేరు, పశ్చిమ గోదావరి జిల్లా-534 350, 2) **శ్రీ ముదునూరి రాంబాబు,** S/o. వెంకటరాజు, డోర్ నెం. 3-126 (దగ్గర), ఫ్లాట్ నెం. F1, మొదటి అంతస్తు, శ్రీలక్ష్మి ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం. 44, కావలగొయ్య, పిడింగొయ్య పంచాయితీ, రాజమండ్రి, తూర్పు గోదావరి-533 106, ప్రస్తుత చిరునామా : 10-116, గంగాధరం వీధి, దొమ్మేరు, పశ్చిమ గోదావరి జిల్లా-534 350, 3) **శ్రీమతి పెనుమత్స లక్ష్మిదేవి,** W/o. వెంకటరాజు, డోర్ నెం. 3-126 (దగ్గర), ఫ్లాట్ నెం. F1, మొదటి అంతస్తు, శ్రీలక్ష్మి ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం. 44, కావలగొయ్య, పిడింగొయ్య పంచాయితీ, రాజమండ్రి, తూర్పు గోదావరి-533 106, ప్రస్తుత చిరునామా : 10-116, గంగాధరం వీధి, దొమ్మేరు, పశ్చిమ గోదావరి జిల్లా-534 350,.

సబ్జెక్ట్ : నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002. SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది
ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట (రాజమండ్రి) బ్రాంచి, రాజమండ్రి నందు లోన్ నెం. MLHC/71

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002, రూల్ 3 క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 08-07-2024 న రూ. **16,76,253/-** (అక్షరములా పదహారు లక్షల డెబ్బయి ఆరు వేల రెండు వందల యాభై మూడు రూపాయిలు మాత్రమే) తేది 30-06-2024 నాటికి దర్శిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చెల్లించవలసినదిగా వారికి నోటీసులు ఇచ్చియున్నారు మరియు సెక్షన్ 13(4) క్రింద సదరు తనఖా స్థిరాస్తిని తేది 08-10-2024 న స్వాధీన నోటీసును జారీ చేయడమైనది.

SARFAESI యాక్ట్ రూల్ 8(6) క్రింద ఈ నోటీసు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ బాకీ మొత్తం రూ. **19,39,810/-** (అక్షరములా పందొమ్మిది లక్షల ముప్పయి తొమ్మిది వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే) తేది 31-01-2026 నాటికి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది. ఋణగ్రహీతలు బకాయి చెల్లించుటలో విఫలమైనచో తనఖా పెట్టిన బ్యాంకు వివరించిన దిగవ తెలిపిన ఆస్తిని ఈ నోటీసు అందిన 30 రోజుల తరువాత వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు ఈ నోటీసుకు స్పందించడంలో విఫలమైనచో అమ్మకపు నోటీసు / ఈ-ఆక్షన్/ టెండర్ ద్వారా వేలం, రిజర్వు ధర మొదలగు వివరములు తెలియజేయుచూ ప్రత్యేకంగా ప్రకటన ద్వారా తెలియజేయబడును.

షెడ్యూల్ స్థిరాస్తి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, పిడింగొయ్య పంచాయితీ, టి.ఎస్. నెం. 482 పరిధిలోగల రాజమండ్రి రూరల్, పిడింగొయ్య పంచాయితీ, కావలగొయ్య, ఓ.ఎన్.జి.సి. సైట్ వెనుకగల ఎల్.పి. నెం. 489/84, ప్లాట్ నెం. 44, శ్రీ లక్ష్మి ఎన్‌క్లేవ్, మొదటి అంతస్తులో 920 చ॥అడుగుల ప్లింత్ ఏరియాతో ఉన్నటువంటి ఫ్లాట్ నెం. F1, డోర్ నెం. 3-126P (డాక్యుమెంట్ ప్రకారం డోర్ నెం. 3-126)గాగల ఆర్.సి.సి. స్లాబ్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్.

హద్దులు:	బిల్డింగ్	ఫ్లాట్ నెం. F1		బిల్డింగ్	ఫ్లాట్ నెం. F1
తూర్పు :	40 అడుగుల వెడల్పు రోడ్డు	ప్రవేశం, కామన్ కారిడార్, లిఫ్ట్ & మెట్లు	దక్షిణం :	ప్లాట్ నెం. 43లోని స్థలం	ఓపెన్ టు స్కై
పడమర :	ప్లాట్ నెం. 37లోని స్థలం	ఓపెన్ టు స్కై	ఉత్తరం :	33 అడుగుల వెడల్పు రోడ్డు	ఓపెన్ టు స్కై

మొత్తం విస్తీర్ణం: 266.66 చ॥గజములలో అవిభాజ్యపు & విడదీయరాని 1/6వవంతు భాగమైన 44.44 చ॥గజములు

తేది:27-02-2026, రాజమండ్రి
అధీకృత అధికారి, దానవాయిపేట (రాజమండ్రి) బ్రాంచి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		18,000
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		18,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599.

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/ Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

EENADU for Advertisement Contact: 8008597607

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

బిగ్ ఫ్లాష్ న్యూస్. ప్రతిపాదిత తుని, అన్నవరం ఎయిర్‌పోర్ట్, అన్నవరం 6 లైన్లు రోడ్డుని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ (RERA) KAUDA లే-అవుట్‌లో Open Plots, Simplex Houses, Villas, 80% బ్యాంకు Loan, ఫ్రీ సైట్ విజిట్కై. ✆ 96031 94449.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ✆ 92463 63624, jobsimfl@gmail.com

HYDలో క్యాటరింగ్ నందు హెల్పర్లుగా పనికి భార్యభర్తలు (జీ॥ 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి), డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూమ్‌ఫ్రీ. Ph: 78931 97794, 89784 80164.

కాకినాడ, పిఠాపురం, బిక్కవోలులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-80** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: ఎస్పీ

ఏవీఏ రోడ్డు: జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ నరసింహకిషోర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో చేపడుతున్న 'పల్లె నిద్ర' ప్రాధాన్యం వివరించారు. పోలీసు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

పదో తరగతి.. భవితకు పునాది

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పదో తరగతి ప్రతి విద్యార్థి భవితకు పునాది వంటిదని ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అన్నారు. మంగళవారపుపేట వద్ద బీఈడీ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంకాలం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి రోజు అల్పాహారం అందిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 1976బ్యాచ్‌కు చెందిన నరసింహరాజు అల్పాహారం అందజేశారు.

విజ్ఞాన వికాసం.. ఆవిష్కరణలే చోదకం

నేడు జాతీయ సైన్సు దినోత్సవం

శ్యామలా సెంటర్, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో విద్యార్థులు చేసే సైన్సు ప్రయోగాలు భవితకు బాట వేస్తాయి. ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు వారు రూపొందించే ఆవిష్కరణలు పరిష్కారం చూపుతాయి. రాజమహేంద్రవరం నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఆ దిశగా అడుగులేస్తున్నారు. ఆ చిట్టి బుర్రల్లో మెరిసిన ఆలోచనలు ఆవిష్కరణలతో మురిశాయి.

మంటలను అదుపులోకి తెచ్చే రోబో

- **ప్రయోగం:** అగ్నిప్రమాద మానవ రహిత రోబో
- ▲ **విద్యార్థులు:** ఎం.భరణి, ఓవైస్, 9వ తరగతి
- ■ **పాఠశాల:** సిటీ మున్సిపల్ హైస్కూలు, రాజమహేంద్రవరం
- ❖ **ఉపయోగం:** అగ్ని ప్రమాదాల సమయంలో మానవ రహిత రోబో ఉపయోగ పడుతుంది. దీనికి అమర్చిన నీళ్ల ట్యాంకు ద్వారా మంటలను అదుపులోకి తీసుకొస్తుంది.

బస్సులో శౌచాలయం

● మొబైల్ వాష్‌రూం ఇన్ బస్ ▲ సాహితి, అంజలి, 9వ తరగతి ■ దివ్య హైస్కూల్, రాజానగరం ❖ బస్సుల్లో దూర ప్రయాణం చేసేటప్పుడు మహిళలు, మధుమేహం బాధితులు, చిన్నపిల్లలు మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతుంటారు. బస్సులోనే మరుగుదొడ్డి ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఉండవు.

పాముల నుంచి రక్షణ

● రైతు చేతి కర్ర ▲ డి.లిఖిత్, డి.యోగిత 7వ తరగతి ■ టౌన్ మున్సిపల్ స్కూల్ (రాజమహేంద్రవరం) ❖ రాత్రి పూట పొలాల్లో తిరిగేటప్పుడు రైతులు ఎక్కువగా పాము కాటుకు గురవుతున్న సంఘటనలు చూస్తున్నాం. ఈ సమస్యలను అధిగమించడానికి రైతు చేతి కర్ర (ఫార్మర్ స్టిక్) తయారు చేశారు. ఇది పూర్తిగా సోలార్‌తో పని చేస్తుంది. ఎటువంటి విద్యుత్తు అవసరం లేదు. ప్రత్యేక బజర్ నొక్కి ఉంచటం ద్వారా చేతికర్ర అంచుకు సంకేతాలు అందుతాయి. విజిల్ వేస్తున్నట్లు శబ్దం వస్తుంది. దీంతో పాములు, ఇతర చిన్న జంతువులు ఎవరో వస్తున్నట్లు భయపడి పక్కకు వెళ్లే ఆస్కారం ఉంది.

ఆదర్శ పట్టణం

● విద్యుత్తు వినియోగం తగ్గిస్తూ నివాసయోగ్యమైన పట్టణ నిర్మాణం ▲ జి.శ్రీనిధి, కె.పరిణతశ్రీ, 8వ తరగతి ■ శ్రీ గౌతమి, రాజమహేంద్రవరం ❖ నగరంలో ఆసుపత్రి వ్యర్థాలు, చెత్తా చెదారం, మురుగునీరు పునఃవినియోగం వల్ల ప్రతి ఒక్కరు నివసించడానికి అనువైన వాతావరణాన్ని నిర్మించటమే ప్రాజెక్టు లక్ష్యం. దీని వల్ల విద్యుత్తు వినియోగం కూడా తగ్గుతుంది.

చూపు లేకపోయినా..

● స్మార్ట్ అబ్జాకిల్ గ్లాసెస్, అండ్ వాకింగ్ స్టిక్ (త్రోడ్ ఐ) ▲ కీర్తన, అరుణ్, 8వ తరగతి ■ సూర్యదీప్ పాఠశాల, రాజమహేంద్రవరం ❖ అంధులకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది. ఎవ్వరి సాయం లేకుండా తమ అంతట తాము ఎక్కడికైనా వెళ్లడానికి స్మార్ట్ అబ్జాకిల్ గ్లాసెస్, వాకింగ్ స్టిక్ ఉపయోగపడతాయి. వీటికి అమర్చిన సెన్సార్ల ద్వారా మార్గంలో అడ్డంకులు ఉంటే బీప్ అంటూ శబ్దం వస్తుంది.

గ్యాస్ లీకైతే..

● ఎల్.పి.జి గ్యాస్ లీక్ డిటెక్టర్ ▲ మణికంఠ, దీపక్, 9వ తరగతి ■ పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల, పందలపాక ❖ గ్యాస్ లీక్ డిటెక్టర్ సిలిండర్‌కు సమీపంలో అమర్చడం ద్వారా గ్యాస్ లీక్ అయితే వెంటనే పసిగట్టవచ్చు. దీనిని వైఫైకి అనుసంధానం చేస్తే ఎక్కడ ఉన్నా వెంటనే చరవాణికి సందేశం పంపుతోంది.

క్వారీ మార్కెట్ సెంటర్‌లో నినాదాలు చేస్తున్న భాజపా శ్రేణులు

భాజపా నిరసన

దేవీచౌక్, న్యూస్‌టుడే: శాసన మండలిలో భాజపా ఫ్లోర్‌లీడర్ సోము వీర్రాజుపై వైకాపా ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు దారుణమని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. శుక్రవారం వైకాపా ఎమ్మెల్సీల వైఖరిపై రాజమహేంద్రవరం క్వారీ సెంటర్‌లో భాజపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్సీలు అనుచిత ప్రవర్తన దురదృష్టకరమన్నారు. సోము వీర్రాజులాంటి సీనియర్ నాయకుడి పట్ల వైకాపా ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై వైకాపా నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, కోడూరి లక్ష్మీనారాయణ, అడబాల రామకృష్ణారావు, నర్సిపల్లి హారిక తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్యాలయంలో ప్రజా వారధి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రజా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోడూరి లక్ష్మీనారాయణ, బొమ్ముల దత్తు, శివరామరాజు, బండి సత్యప్రసాద్, యానాపు ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఇక పట్టణాల్లోనూ గోధుమ పిండి సరఫరా

వి.ఎల్.పురం: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మరింత మంది లబ్ధిదారులకు రాయితీపై గోధుమ పిండి అందనుంది. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం నగరంలోని చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేస్తుండగా ఇప్పుడు కొవ్వూరు, నిడదవోలు, మండపేట పట్టణాల్లోని లబ్ధిదారులకు మార్చి నుంచి అందించనున్నారు. జిల్లాకు 167 టన్నుల గోధుమ పిండి కేటాయించారు. ఆరోగ్య భద్రతలో భాగంగా ఆరోగ్య భద్రతలో భాగంగా ఈ ఏడాది జనవరి నుంచి అర్బన్ మండలాల్లో గోధుమ పిండి పంపిణీ చేశారు. బయట మార్కెట్లో కేజీ పిండి ధర రూ.64 ఉండగా రేషన్ లబ్ధిదారులకు రూ.20కే అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాకు సరఫరా అయిన దానిలో రాజమహేంద్రవరానికి 132 టన్నులు, మిగతాది మండపేట, కొవ్వూరు, నిడదవోలుకు కేటాయించారు. దీని వినియోగంపై ఆసక్తి చూపే లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఇండెంట్ పెంచుతారు. దశలవారీగా గ్రామీణ మండలాల్లోనూ పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు.

పెరిగిన బియ్యం కార్డులు: రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో మండపేట విలీనం కావడంతో బియ్యంకార్డులు, చౌకదుకాణాల సంఖ్య పెరిగాయి. 5,63,094 ఉన్న కార్డుల సంఖ్య 6,55,434కు చేరాయి. 871 నుంచి 1018 వరకు దుకాణాల సంఖ్య పెరిగాయి.

నన్నయలో వాలీబాల్ టోర్నమెంట్

శ్రీకాంత్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పూర్వవిద్యార్థి జ్ఞాపకార్థంగా శ్రీకాంత్ మెమోరియల్ వాలీ బాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రారంభించిన టోర్నమెంట్‌లో ఇంజినీరింగ్ కళాశాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరరావు, బి.సుధాకర్, బి.కృష్ణ, కేర్‌టేకర్, పీడీ బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్-ప్యానెల్ చర్చ 2026-27ను శనివారం నిర్వహించనున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్ వి.వి.ఎస్.నారాయణ అతిథిగా హాజరవుతారన్నారు.

నేడు సైన్సెడ్ కార్యశాల

● సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం శాస్త్రజగతి-వికసితభారత మహిళా ఉత్సవ్ జాగృతి అనే అంశంపై కార్యశాల నిర్వహించనున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కార్యక్రమానికి ప్రధానవక్తగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ రామారావు హాజరవుతారని వివరించారు. కన్వీనర్ పి.విజయనిర్మల, టి.హైమావతి, ఎస్.రాజ్యలక్ష్మి, సుష్మ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నారాయణపురం, వాంబేకాలనీ, గెయిల్ కార్యాలయ ప్రాంతం, సత్యమ్మతల్లి గుడి ప్రాంతం, నాగమ్మతల్లి గుడి ప్రాంతం, వెంకటరామయ్యనగర్, మసీదు వీధి, బాలాజీపేట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కవలగొయ్యి రోడ్డులో ఉన్న ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ పాఠశాలను విశాఖపట్నం ఎంపీ, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛైర్మన్ ఎం.శ్రీభరత్ సందర్శించారు. 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంతోపాటు వివిధ రంగాల్లో ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి పెట్టాలని నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో కంప్యూటర్ రంగంలో వచ్చే మార్పులను విద్యార్థులకు వివరించారు. అనంతరం తరగతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలను సందర్శించారు. పాఠశాల డైరెక్టర్ యేలేటి రవిబాబు, ఛైర్‌పర్సన్ యేలేటి విజయకుమారి, సీఈవో మహశ్వి, శర్వాణి, ప్రిన్సిపల్ శేషగిరిధర్, డీన్ హర్షిణి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యూచర్ కిడ్స్ విద్యార్థులతో విశాఖ ఎంపీ శ్రీభరత్, పాఠశాల యాజమాన్యం

కూడళ్ల విస్తరణకు కృషి: ఆదిరెడ్డి

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ట్రాఫిక్ అంతరాయం లేకుండా జంక్షన్ల విస్తరణ పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కంబాల చెరువు జంక్షన్ వద్ద రూ 3.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులను తాజాగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని విస్తరణ పనులు చేపడుతున్నామన్నారు. పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నిత్యం రద్దీగా ఉండే డీలక్స్ సెంటర్‌లో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వెనుక మలుపులో మ్యాన్ హోల్ మూత దెబ్బతింది. రాత్రి సమయంలో ప్రయాణించేటప్పుడు పాదచారులు, వాహనదారులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. దీనిపై నూతన మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

అల్లుకున్న నిర్లక్ష్యం

నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలకు నిర్వహణ కొరవడింది. అడుగు భాగాల్లో తుప్పుపట్టి ఒరిగిపోయి ఉంటున్నాయి. వీటి చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి. తాడితోట దుస్తుల మార్కెట్ తూర్పుగేటు మార్గంలో విద్యుత్తు స్తంభానికి మొక్కలు అల్లుకుని ఉండటంతో వీధి దీపం పూర్తి స్థాయిలో వెలుగు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. సంబంధిత సిబ్బంది స్పందించి స్తంభాల వద్ద శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నిరుపయోగంగా సంపద కేంద్రాలు

శాటిలైట్ సిటీ సీ బ్లాక్‌లో ఉన్న సంపద కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొంతమంది వీటిని అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కొంతమంది యువకులు మద్యం సీసాలను ఆ ప్రాంతంలోనే పగలగొడుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ కేంద్రాలను వినియోగంలోనికి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

అరకొర సేవలతో తప్పని వెతలు

కడియం తామెళ్లవారి వీధిలోని ఎస్బీఐ ఏటీఎంలో అరకొర సేవలతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన సమయాల్లో చీకటిలోనే లావాదేవీలు పూర్తిచేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. కొన్ని సమయాల్లో ఏటీఎం మొరాయిస్తోందని, రెండేళ్ల నుంచి ఏసీలు పనిచేయడం చెబుతున్నారు. విద్యుత్తు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కడియం

పలకల ఏర్పాటు

స్పందనకు వందనం

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: నగరంలో నిత్యం రద్దీగా ఉండే ఆనంద్ నగర్ రోడ్డులో పాదచారులకు, వాహనదారులకు విరిగిన పలకల రూపంలో ప్రమాదం పొంచి ఉందని ఈ నెల 23న 'ఈనాడు'లో 'విరిగిన పలకలతో ఇక్కట్లు' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం కొనసాగాయి. 24 కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 524కు 430, ఒకేషనల్ విద్యార్థులు 2204కు 1982 మంది చొప్పున హాజరయ్యారు. జిల్లాలో ఎటువంటి చూచిరాతకేసు నమోదు కాలేదని ఆర్ఐవో శారద తెలిపారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం భాషా నైపుణ్యంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు భవాని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. భాషా అభ్యాసంలో సాహిత్య ప్రాముఖ్యత, పద సంపద అభివృద్ధి, ఉచ్ఛారణ నైపుణ్యం, వ్యాకరణ వినియోగం వివరించారు. సాహిత్య పాఠాల ద్వారా వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, సాఫ్ట్ స్కిల్స్ ఎలా పెంపొందుతాయో తెలిపారు. విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించి సందేహాలు నివృత్తి చేశారు. కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి చేతుల మీదుగా అతిథి అధ్యాపకురాలు భవానీని సత్కరించారు. విశ్రాంత అధ్యాపకుడు కె.ఎస్.రత్నకుమార్, అధ్యాపకులు పి.దుర్గాప్రసాద్, జె.ఆర్.ఠాగూర్, బి.జానకి, ఎ.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకురాలు భవానీని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి తదితరులు

డిజిటల్ విధానంలో జనాభా లెక్కలు : రాహుల్ మీనా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా జనాభా లెక్కలు సమర్థంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జనాభా లెక్కల సేకరణపై జిల్లా యంత్రాంగానికి మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. తొలిసారిగా డిజిటల్ విధానంలో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా పరిశీలించుకొనే అవకాశం ఉందన్నారు. జాయింటు డైరెక్టర్ చంద్రకళ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎదుర్కొవల్సిన సమస్యలు వివరించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి అప్పలకొండ, ఆర్డీవోలు భాస్కర్ రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రాహుల్ మీనా

సమగ్రాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్..: ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉండాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం సమీక్ష చేశారు. ఆదాయ వనరులు, పన్నులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్ల కోసం చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమోదించబడిన బడ్జెట్ అంచనాలకు తగినట్లు ఆదాయం సమకూరిందా లేదా పరిశీలన చేయాల్సి ఉందన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కుడిపూడి సత్తిబాబు

దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని వినతి

టి.నగర్, న్యూస్‌టుడే: శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకట రెడ్డి జయంతిని అధికారికంగా చేపట్టాలని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. గతంలో జరిగిన శెట్టి బలిజ కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

స్వచ్ఛంద సంస్థల సేవలను గుర్తించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమాజం కష్టంలో ఉన్నప్పుడు తక్షణమే ఆదుకునే యంత్రాంగమే స్వచ్ఛంద సేవాసంస్థలని విశ్రాంత అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గోపాలకృష్ణ అన్నారు. లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ స్వచ్ఛంద సేవాసంస్థల దినోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలకృష్ణ మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న వారే నిజమైన దేశభక్తులన్నారు. సమావేశానికి రావులపాలేనికి చెందిన అన్న మినిస్ట్రీస్ అధినేత ఐ.కుమార్ అధ్యక్షత వహించారు. పలు సంస్థల ప్రతినిధులను సత్కరించారు. అనూప్ కుమార్‌జైన్, జహంగీర్, మద్దాల అను, వరద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం పొందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

కందుల ఉషాలక్ష్మి మృతికి సంతాపం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : రాజమహేంద్రవరంలోని కందుల సాయి డయాబెటిస్ చికిత్స కేంద్రం వైద్యుడు కందుల సాయి సతీమణి ఉషాలక్ష్మి(66) ఇటీవల మృతి చెందడంపై ప్రముఖులు, వైద్యులు సంతాపం వ్యక్తం చేశారు. తెదేపా నాయకుడు గన్నికృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు గన్ని భాస్కరరావు, పిడుగు విజయభాస్కర్ తదితరులు కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

విజ్ఞానం పంచి.. ఆసక్తి పెంచి

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ విజ్ఞాన దినోత్సవం నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు తాము రూపొందించిన ఆవిష్కరణలు ప్రదర్శించారు. సుమారు 80 వరకు ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. వీటిని కళాశాల విద్యార్థులతోపాటు నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. సోలార్ పవర్ ఇరిగేషన్, ఆపరేషన్ సిందూర్, చంద్రయాన్-3 , జియో శాటిలైట్స్, చేపలచెరువు, జీవుల జీవ పరిణామం, పిండాభివృద్ధి, వ్యవసాయరంగంలో సున్నిత సాగు విధానం తదితర నమూనాలు ఆకట్టుకున్నాయి.

జీవుల జీవ పరిణామం నమూనాను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

● క్వాంటం టెక్నాలజీలు భవిష్యత్తు శాస్త్ర, సాంకేతిక రంగాలను మారుస్తాయని న్యూ దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబరేటరీ(ఎన్‌పీఎల్) విశ్రాంత చీఫ్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.భగవన్నారాయణ అన్నారు. శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో అతిథి ఉపన్యాసం చేశారు. విద్యార్థులు క్వాంటం టెక్నాలజీపై అవగాహన పెంచుకుని భవిష్యత్తు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలన్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : ఎస్పీ

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ నరసింహకిషోర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసుస్టేషన్‌ల పరిధిలో చేపడుతున్న 'పల్లె నిద్ర' ప్రాధాన్యం వివరించారు. పోలీసు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

ఉపగ్రహాల డేటాతో..

ప్రయోగం: ఉపగ్రహ డేటా ఆధారంగా పంటల గుర్తింపు, అంతరిక్షంలో వ్యర్థ అవశేషాల తొలగింపు **విద్యార్థులు:** కె.జయప్రశాంత్, ఎస్.క్రాంతి, జి.నిహారిక, ఎస్.కె.భాషా, ఎ.కుమారి **కళాశాల:** నన్నయ విశ్వవిద్యాలయం **వేదిక:** ఏపీ స్పేస్‌టెక్ సమ్మిట్-2026, విజ్ఞాన్ ఫౌండేషన్, నెల్లూరు **ఉపయోగం:** ఈ ప్రాజెక్టుల ద్వారా గూగుల్ ఉపగ్రహచిత్రాలు, టెస్సెరా ఎంబెడ్డింగ్స్ ఉపయోగించి వాటి డేటా ఆధారంగా మామిడి, జీడిమామిడి, నిమ్మచెటను గుర్తించవచ్చు. – న్యూస్‌టుడే, రాజానగరం

విద్యార్థుల ప్రాజెక్టులు.. విజ్ఞానానికి పునాదులు

బొమ్మూరు, హుకుంపేట, రాజానగరం న్యూస్‌టుడే: విద్యార్థులు ఆలోచనలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చు. అంతరిక్షంలో జరిగే వింతలు, పర్యావరణాన్ని రక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్మార్ట్ టెక్నాలజీతో రైతు పొలాన్ని పెంచే పద్ధతులను ప్రాజెక్టుల రూపంలో విద్యార్థులు వైజ్ఞానిక సదస్సులో రూపొందించారు. వాటి ఉపయోగాలు 'న్యూస్‌టుడే' తో పంచుకున్నారు.

స్పేస్‌లో కాలుష్య నివారణ

ప్రయోగం: కంప్రెసన్ చాంబర్

విద్యార్థులు: కె.తపస్వీరెడ్డి, అప్సానా, 8వ తరగతి **పాఠశాల:** నారాయణ స్కూల్, నిడదవోలు **ఉపయోగం:** అంతరిక్షానికి ఎన్నో ఏళ్లుగా శాటిలైట్స్ పంపిస్తున్నాం. స్పేస్‌లో ఉండే పనికిరాని పదార్థాలు ఉండిపోవడం వల్ల శాటిలైట్స్ పంపినపుడు సాంకేతిక సమస్యలు ఏర్పడతాయి. ఆ పదార్థాలను వలల ద్వారా సేకరించి కంప్రెసన్ చాంబర్ ద్వారా వాటిలో వేడిని నియంత్రించాలి. హైడ్రాలిక్ ద్వారా వాటిని రక్షణగా మార్చుకోవచ్చు. సాంకేతిక ద్వారా శాటిలైట్ మనుగడ మరింత పెరిగే అవకాశం ఉంది.

రైతులకు సాంకేతికత అవసరం

ప్రయోగం: మైక్రోకంట్రోలర్ **విద్యార్థులు:** జెస్సీ, క్రాంతి, 9వ తరగతి **పాఠశాల:** జడ్పీహెచ్ఎస్, ధవళేశ్వరం **ఉపయోగం:** టెక్నాలజీ ద్వారా పంటను రక్షించుకోవచ్చన్నదే మా ప్రాజెక్టు లక్ష్యం. పొలంలో ఏర్పాటు చేసిన మైక్రోకంట్రోలర్ రక్షణ కవచంగా ఉపయోగపడుతుంది. సోయల్ మాస్టురైజ్ సెన్సార్ భూమిలో పాతడం వల్ల పొలంలో నీరు శాతం బ్లూటూత్ ద్వారా నీరు తగ్గిందనే సంకేతం మెసేజ్ రూపంలో వస్తుంది. ఐఆర్ సెన్సార్ ఏర్పాటు చేయడం వల్ల ఎవరైనా లోపలికి వస్తే అలారం మోగుతుంది. రైతు ఇంట్లో ఉంటూ పరిస్థితి గమనించుకోవచ్చు.

బస్సులో చిన్న శౌచాలయం

ప్రయోగం: బస్సులో ఎమర్జన్సీ ఎగ్జిట్, వాష్‌రూమ్ **విద్యార్థులు:** ఎస్.జె.సాహితీ, బి.అంజలి, 9వ తరగతి **పాఠశాల:** దివ్య విద్యా సంస్థ, రాజానగరం **ఉపయోగం:** బీపీ, షుగర్ ఉన్న వ్యక్తులు బస్సు ప్రయాణంలో అతిమూత్రంతో చాలా ఇబ్బందులు పడతారు. ఈ ప్రాజెక్ట్ వల్ల బస్సు ఉన్న చిన్న శౌచాలయాన్ని ప్రయాణికులు ఏ సమయంలోనైనా ఉపయోగించుకోవచ్చు. మహిళలకు ఇది రక్షణగా ఉంటుంది. బస్సు అగ్నిప్రమాదానికి గురైతే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఇవ్వడం వల్ల వారు సురక్షితంగా ప్రాణాలు రక్షించుకోవచ్చు.

వర్షం నీరు వృథా కాకుండా

ప్రయోగం: ఖాళీ తొట్టెల ఏర్పాటు **విద్యార్థులు:** కార్తిక్, ప్రసాద్, 6వ తరగతి **పాఠశాల:** ఎంపీయూపీఎస్, సింగవరం **ఉపయోగం:** ప్రతి ఇంటిపై ఆవరణలో ఖాళీ తొట్టె ఏర్పాటు చేసి దానికి పైపులు అమర్చాలి. గార్డెన్‌లో చిన్న చిన్న రంధ్రాలు పెట్టిన వాటర్ బాటిళ్లకు వాటిని అనుసంధానం చేయాలి. దీని ద్వారా వర్షం నీరు మొక్కలకు చేరడంతో పాటు మిగిలిన అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ద్వారా నీరు దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు.

జలవిద్యుత్తు ద్వారా పంటకు నీరు

ప్రయోగం: జల విద్యుత్తు ప్రాజెక్టు **విద్యార్థులు:** కోటిపల్లి వేణుశ్రీ, కురుమళ్ల శ్రీరమాదేవి, 9వ తరగతి **పాఠశాల:** గాయత్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కానవరం **ఉపయోగం:** ఈ ప్రాజెక్ట్ ద్వారా పర్యావరణానికి హాని లేకుండా స్వచ్ఛమైన జల విద్యుత్తును ఉపయోగించుకుని పంటపొలాలకు నీరు అందించడంతో పాటు రైతులకు శ్రమ తగ్గిస్తుంది. రైతులకు నీటి సదుపాయం మెరుగుపడుతుంది. ప్రకృతి వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులకు మేలు జరుగుతుంది.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	మోరంపూడి:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

నీరు వస్తోంది..

రాఘవేంద్రనగర్ మూడో వీధిలో పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతోందని, తాగునీరు కలుషితమవుతోందని 'ఈనాడు'లో 'తాగునీరు వృథా' శీర్షికన గురువారం ప్రచురించిన అంశంపై కార్యదర్శి కాశీ స్పందించారు. వెంటనే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

వీధిలో చీకటి..

స్పందనకు వందనం

బొమ్మూరు ఏపీఐఐసీ కాలనీలో మూడు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. – గిరి, స్థానికుడు

సమాధానం: దీపాలకు వెంటనే మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. – రాణి, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు – న్యూస్‌టుడే, బొమ్మూరు

స్వచ్ఛంద సంస్థల సేవలను గుర్తించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమాజం కష్టంలో ఉన్నప్పుడు తక్షణమే ఆదుకునే యంత్రాంగం స్వచ్ఛంద సేవాసంస్థలని విశ్రాంత అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గోపాలకృష్ణ అన్నారు. లాలాచెరువులోని వృద్ధుల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ స్వచ్ఛంద సేవాసంస్థల దినోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలకృష్ణ మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న వారి సేవలను గుర్తించాలని పేర్కొన్నారు. పలు సంస్థల ప్రతినిధులను సత్కరించారు. తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ కిడ్స్ విద్యార్థులతో విశాఖ ఎంపీ శ్రీభరత్, పాఠశాల యాజమాన్యం

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కడియపులంక రోడ్డులో ఉన్న ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ పాఠశాలను విశాఖ ఎంపీ, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛైర్మన్ ఎం.శ్రీభరత్ శుక్రవారం సందర్శించారు. 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంతోపాటు వివిధ రంగాల్లో ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో కంప్యూటర్ రంగంలో వచ్చే మార్పులను విద్యార్థులకు వివరించారు. అనంతరం తరగతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలను సందర్శించారు. పాఠశాల డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి.. భవితకు పునాది

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పదో తరగతి ప్రతి విద్యార్థి భవితకు పునాది వంటిదని ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అన్నారు. మంగళవారపుపేట వద్ద వీటీ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంకాలం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి రోజూ అల్పాహారం అందిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 1976బ్యాచ్‌కు చెందిన నరసింహరాజు అల్పాహారం అందజేశారు.

క్వారీ మార్కెట్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న భాజపా శ్రేణులు

భాజపా నిరసన

దేవీచౌక్, న్యూస్‌టుడే: శాసన మండలిలో భాజపా ఫ్లోర్‌లీడర్ సోము వీర్రాజుపై వైకాపా ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు దారుణమని భాజపా జిల్లా అధ్యక్షురాలు పిక్కి నాగేంద్ర అన్నారు. శుక్రవారం వైకాపా ఎమ్మెల్సీల వైఖరిపై రాజమహేంద్రవరం క్వారీ సెంటర్‌లో భాజపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్సీల అనుచిత ప్రవర్తన దురదృష్టకరమన్నారు. సోము వీర్రాజులాంటి సీనియర్ నాయకుడి పట్ల వైకాపా ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై వైకాపా నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు, గోపి శ్రీనివాస్, కోమారి లక్ష్మీనారాయణ, ఆడబాల రామకృష్ణారావు, నర్సిపల్లి హరిక తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్యాలయంలో ప్రజా వారధి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రజా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమారి లక్ష్మీనారాయణ, బొమ్ముల దత్తు, శివరామ రాజు, బండి సత్యప్రసాద్, యానాపు ఏసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నన్నయలో వాలీబాల్ టోర్నమెంట్

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పూర్వ విద్యార్థి జ్ఞాపకార్థం శ్రీకాంత్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రారంభించిన టోర్నమెంట్‌లో ఇంజినీరింగ్ కళాశాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరరావు, బి.సుజాత, బి.కృష్ణ, కిరీటిబాబు, పీడీ బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్-ప్యానెల్ చర్చ 2026-27ను శనివారం నిర్వహించనున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. ఛార్టెడ్ అకౌంటెంట్ వి.వి.ఎస్.నారాయణ అతిథిగా హాజరవుతారన్నారు.

నేడు సైన్స్‌డే కార్యశాల ● సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం మహిళా శాస్త్రీయ జాగృతి అనే అంశంపై కార్యశాల నిర్వహించనున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కార్యక్రమానికి ప్రధానవక్తగా పద్మశ్రీ అవార్డుగ్రహీత, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ రామారావు హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. కన్వీనర్ పి.విజయనిర్మల, టి.హైమావతి, ఎస్.రాజ్యలక్ష్మి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కాలువలు లేక ఇక్కట్లు..

హుకుంపేట పంచాయతీ ఎమ్మార్వో కాలనీలో మురుగు కాలువ వ్యవస్థ సరిగా లేదు. మురుగు చెరువులను తలపిస్తున్నాయి. ఖాళీస్థలంలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. పిల్లలు, వృద్ధులు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై పలుమార్లు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని, కాలువలను నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

రోడ్డుపైనే వ్యర్థాలు..

రోడ్డుపైకి చెత్త వచ్చి చేరడంతో అటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. గోకవరం గ్రామంలోని సొసైటీ కార్యాలయం వీధి డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇక్కడ రోడ్డు పక్కన వేసిన చెత్తను సమయానికి తొలగించకపోవడంతో రోడ్డుపైకి వచ్చి చేరుతుంది. దీనికి తోడు డ్రైనేజీలలో తీసిన పూడికను తరలించకుండా అక్కడే వదిలేస్తున్నారు. పంచాయతీ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోకవరం

నిరుపయోగంగా సంపద కేంద్రాలు

శాటిలైట్ సిటీ సీ బ్లాక్‌లో ఉన్న సంపద కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొంతమంది వీటిని అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కొంతమంది యువకులు మద్యం సీసాలను ఆ ప్రాంతంలోనే పగలగొడుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఆ కేంద్రాలను వినియోగంలోనికి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

వీధి దీపాలు లేవు

హుకుంపేట నుంచి మోరంపూడికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. శాటిలైట్‌సిటీ రోడ్డు మీదుగా వెళ్లే ఈ దారి చీకటిగా ఉంటుందని వాహనచోదకులు చెబుతున్నారు. రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో అధ్వానంగా ఉంది. సాయంత్రం 6 దాటితే రాకపోకలకు కష్టంగా ఉంటోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై గ్రామకార్యదర్శి శ్రీదేవి స్పందిస్తూ ఆ ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

ఏటీఎంలో అరకొర సేవలు..

కడియం తామెళ్లవారి వీధిలోని ఎస్బీఐ ఏటీఎంలో అరకొర సేవలతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన సమయాల్లో చీకటిలోనే లావాదేవీలు పూర్తిచేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. కొన్ని సమయాల్లో ఏటీఎం యంత్రం మొరాయిస్తోందని, రెండేళ్ల నుంచి ఏసీలు పనిచేయడం చెబుతున్నారు. విద్యుత్తు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కడియం

ఐఎస్‌టీఎస్ కళాశాలకు అవార్డు

అవార్డు అందుకుంటున్న ఉపేందర్ రెడ్డి, అనూషరెడ్డి

రాజానగరం, న్యూస్‌టుడే: ది మోస్ట్ ట్రస్టెడ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఇన్ ఏపీ అవార్డును మండలంలోని తూర్పు గోనగూడెం ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల దక్కించుకుంది. శుక్రవారం ఆసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్-2026 కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ మంత్రి సత్యపాల్ సింగ్ బాఘలే చేతుల మీదుగా విద్యా సంస్థ ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ వి.అనూషరెడ్డి అవార్డు అందుకున్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఏవీఏ రోడ్డు: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం కొనసాగాయి. 24 కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 524కు 430, ఒకేషనల్ విద్యార్థులు 2204కు 1982 మంది చొప్పున హాజరయ్యారు. జిల్లాలో ఎటువంటి చూచి రాతకేసు నమోదు కాలేదని ఆర్ఐవో శారద తెలిపారు.

ప్రతిభ కనబరిచిన జీజీయూ విద్యార్థి

ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంటున్న సాద్విక్

రాజానగరం, న్యూస్‌టుడే: విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీల్లో జీజీయూ గైట్ ఫార్మసీ కళాశాల విద్యార్థి కె.సాద్విక్ ప్రతిభ కనబరిచాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నాడు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా.ఎండి ధనరాజు, ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా తదితరులు అభినందించారు.

రైతుల ఖాతాల్లోకి నగదు జమ

రాజానగరం, న్యూస్‌టుడే: భూపాలపట్నం పీఏసీఎస్‌లో 2024-25 సంవత్సరానికి గాను రైతులకు వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీని రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు మద్దిరెడ్డి సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సొసైటీలో 136 మంది రైతులకు రూ.2,13,019 రాయితీగా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రాజమహేంద్రవరం బ్రాంచ్‌లో గల రైతుల ఖాతాల్లోకి రాయితీ జమ చేస్తున్నామన్నారు. కమిటీ సభ్యులు జెట్టి సత్యనారాయణ, బచ్చు నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

కందుల ఉషాలక్ష్మి మృతికి సంతాపం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కందుల సాయి డయాబెటిస్ చికిత్స కేంద్రం వైద్యుడు కందుల సాయి సతీమణి ఉషాలక్ష్మి(66) ఇటీవల మృతి చెందడంపై ప్రముఖులు, వైద్యులు సంతాపం వ్యక్తం చేశారు. తెదేపా నాయకుడు గన్నికృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు గన్ని భాస్కరరావు, పిడుగు విజయభాస్కర్ తదితరులు సానుభూతి వ్యక్తం చేశారు.

కనుల పండువగా.. నరసన్న కల్యాణోత్సవాలు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనాన్ని ప్రారంభించారు. ఉదయం నుంచే కొండపైన, కింద ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. కొండపైన, కింద ఆలయాలు, మెట్ల మార్గం, ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న వేషధారణలు

యాత్రికులకు అన్నదానం

స్థానిక వీవీ రెడ్డిపంతుల సత్రంలో తీర్థ యాత్రికులకు, భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఉత్సవాల అయిదు రోజులూ రెండు పూటలా భోజనాలు సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సత్రంలోని భోజన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.



రథోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి

విశిష్టాద్వైత ప్రచారక సభలు

స్థానిక రంగనాథస్వామివారి ఆలయంలో 94వ విశిష్టాద్వైత ప్రచారక సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీరంగం స్థానాచార్యులు లక్ష్మీనృసింహభట్టర్‌స్వామి ప్రారంభ ఉపన్యాసంతో సభలకు శ్రీకారం చుట్టారు. శనివారం నుంచి ఉదయం, సాయంత్రం మహా పండితులు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు అందిస్తారు.

తీర్థంలో నేడు.. ఉదయం 9 గంటలకు సేవాకాలం ● రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ● రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం.

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

కొవ్వూరు పట్టణం : రాజీ మార్గంలో ఇరు పక్షాల ఒప్పందంతో కేసుల సత్వర పరిష్కారానికి సహకరించాలని కొవ్వూరు 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ కోరారు. వచ్చేనెల 14న జాతీయ లోక్‌అదాలత్ నేపథ్యంలో బ్యాంకు కేసులకు సంబంధించిన న్యాయవాదులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పెండింగులో ఉన్న బ్యాంకు కేసులు, వాటిలో రాజీ పడదగ్గవి, వాటి ప్రగతిపై సమీక్షించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జరిగే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించాలని సూచించారు.

పది విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

ఉండ్రాజవరం : తాడిపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నిడదవోలు : నిడదవోలులో హత్యకు గురైన వంట మాస్టర్ వలి బాషా కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.4.20 లక్షల చెక్కును ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజపా పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, మోర్త ప్రమోద్ కుమార్, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు కాళ్ల లక్ష్మణరావు, వెలగల శ్రీదుర్గ అనంతలక్ష్మి, కోరశిఖ చంద్రమౌళీ, తన్నీడి వీరవెంకట సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవోగా శ్యాంసన్

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో-1)గా వి.శ్యాంసన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వేగేశ్వరపురం ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న ఆయన కొవ్వూరు ఎంఈవోగా వచ్చారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, యూటీఎఫ్ నాయకులు అభినందించారు.

ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ

దేవరపల్లి : దేవరపల్లిలో జగనన్న కాలనీలో రూ.1.53 కోట్లతో మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి శుక్రవారం కూటమి నాయకులు భూమిపూజ చేశారు. ఎంపీపీ కె.వి.కె.దుర్గారావు, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి డి.సువర్ణరాజు, సర్పంచి కడిమి వీరకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు తంగేళ్ల మునేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ ఉప్పులూరి రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కుమారి పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ ఉత్సవాలు

గోపాలపురం : నందిగూడెం గ్రామ శివారులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు క్యూలైన్‌లో వెళ్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాల వితరణ

కొవ్వూరు పట్టణం : స్థానిక ఏబీఎన్ పీఆర్ ఆర్ కళాశాల ఛైర్మన్, అవంతి విద్యాసంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వాత్సల్య వృద్ధాశ్రమానికి నెలకు సరిపడే నిత్యావసరాలు, అక్కడున్న వారికి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సలహాదారు ఎన్‌వీ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : వార్షిక నిర్వహణ పనుల్లో భాగంగా దొమ్మేరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ కాపవరం ఫీడరులో శనివారం, మార్చి 2, 3 తేదీల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని ఆ శాఖ ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దొమ్మేరు, కాపవరంలో సరఫరా ఉండదన్నారు.

కృష్ణంపాలెం ఉపకేంద్రం పరిధిలో నేడు..

దేవరపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కృష్ణంపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నందున సంగాయిగూడెం, కృష్ణంపాలెంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

విజ్ఞాన వీచిక.. సృజనకు వేదిక

పీఎంశ్రీ, అటల్ టింకరింగ్ పాఠశాలల్లో భావిశాస్త్రవేత్తలు

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే : నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా మారతారు. బోధనలో సాంకేతిక, శాస్త్ర పరిజ్ఞానంతో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతోంది. పరిశోధనలు చేస్తామని, అద్భుతాలకు శ్రీకారం చుడతామని పీఎంశ్రీ పాఠశాలలు, అటల్ టింకరింగ్ ప్రయోగశాలల విద్యార్థులు ధీమాగా చెబుతున్నారు. వయసులో చిన్న అయినా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలిస్తూ పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. భావి శాస్త్రవేత్తల నిలయాలుగా పలు పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులు సైన్స్, గణితం ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకుంటున్నారు. దృశ్య రూపంలో చూసి ప్రత్యక్షంగా వాటిని రూపకల్పన చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కొందరు వైజ్ఞానిక ప్రయోగాలు చేస్తుండగా శాస్త్రవేత్తలు, ఆసక్తికర అంశాలను సేకరిస్తూ సైన్స్ పాఠ్యాంశాలపై మక్కువను చాటుకుంటున్నారు. నేడు సైన్స్ దినోత్సవం సందర్భంగా కథనం.

స్థిరమైన అభివృద్ధి సాకారానికి..



పట్టణం, పల్లె అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా కాలుష్యం పెరిగింది. భూగర్భజల మట్టం పెంపు, బయో గ్యాస్ ఉత్పత్తులు, పచ్చదనం ద్వారా కాలుష్యాన్ని నిరోధించవచ్చని సస్టైనబుల్ డెవలప్‌మెంట్ పేరుతో రూపకల్పన చేసిన ప్రాజెక్టు గతేడాది జిల్లా స్థాయిలో తృతీయ స్థానం నిలిచింది. ముగ్గురం కలిసి దీనిని రూపొందించాం. ఇంటి వద్ద కాలుష్య నియంత్రణ ఎలా చేయాలి తద్వారా మన ఊరు, జిల్లా, దేశం అనే కోణంలో ఈ ప్రయోగం చేశాం.

– షేక్ షిఫా జువేరియా, పదో తరగతి విద్యార్థిని, కొవ్వూరు

అయిదు ప్రదర్శనలు ఎంపిక..

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో ఉన్న పరికరాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. తద్వారా మా అందరికీ ఆవరణాత్మక జ్ఞానం పెరుగుతోంది. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం రోజురోజుకు పెంచుకుంటున్నాం. మా పాఠశాల నుంచి గతంలో నలుగురు జిల్లాస్థాయి, ఒకటి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వాటి స్ఫూర్తితోనే మేమంతా ముందుకు సాగుతున్నాం.

– కార్తీ దేవి ప్రియాంక, ఎన్.పూలగన్నమ్మ, 9వ తరగతి, కేవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వేగేశ్వరపురం

ప్రయోగాలపై ఆసక్తి పెరిగింది..

మండల స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చా. మా పాఠశాలలో స్టెమ్, సైన్స్ ల్యాబ్‌లు ఉండడం మా కెంతో ప్రయోజనకరం. సైన్స్ పాఠాలపై ఆసక్తి పెరిగింది. భవిష్యత్తులో మంచి ప్రయోగాలతో రాణించి శాస్త్రవేత్తగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నాను.

– బి.పవనశ్రీ, తొమ్మిదో తరగతి, చిట్యాల

కొవ్వూరు పీఎంఎం పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రయోగాలు

ప్రయోగాలు.. ఆవిష్కరణలు..

● కొవ్వూరు డివిజన్ పరిధిలో 2022వ సంవత్సరంలో పీఎంశ్రీ పథకం కింద 14 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. కొవ్వూరు పట్టణంలో మున్సిపల్, గ్రామీణంలో ఐ.పంగిడి, అన్నదేవరపేట, ఊనగట్ల, దేవరపల్లి, చిట్యాల, సమిశ్రగూడెం, సత్యవాడ, కానూరు, చాగల్లు, నల్లజర్ల, నిడదవోలు, ఉండ్రాజవరంలో ఇవి నడుస్తున్నాయి. ఒక్కో ల్యాబ్‌కు రూ.5 లక్షలు చొప్పున కేటాయించారు. కొన్ని చోట్ల సరైన స్థలం, గదుల కొరత ఉన్నా కంప్యూటర్, గణితం, జీవ, భౌతిక శాస్త్రాల సంబంధించి సైన్స్ ల్యాబ్‌లు నడుస్తున్నాయి.

● 2018 ఏడాది కాలంలో డివిజన్‌లోని 30 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయి. ఒక్కో ప్రయోగశాలకు రూ.12 లక్షల వరకు వెచ్చించారు. ఎలక్ట్రానిక్ డెవ్ కిట్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ) కోడింగ్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర సృజనాత్మకతలో సవాళ్లు, పోటీతత్వం తదితర అన్ని విభాగాల్లో తర్ఫీదునిస్తున్నారు. స్మార్ట్‌టాలీ, స్వరంతో నియంత్రించే రోబో, వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయోగాలు ఆసక్తికరంగా ఉన్నాయి.

గురుకులం భవన నిర్మాణానికి నిధులివ్వాలి

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు నియోజకవర్గంలోని బీసీ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పేద విద్యార్థులకు చదువుకు చేయూతనివ్వాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. శాసనసభ సమావేశాల్లో ఆయన శుక్రవారం మాట్లాడారు. ఇక్కడ 480 మంది విద్యార్థులకు సీటిచ్చే అవకాశం ఉన్నా భవనం లేక 190 మంది మాత్రమే చదువుతున్నారన్నారు. అధికార యంత్రాంగం పాఠశాల కోసం అయిదు ఎకరాలను మంజూరు చేసిందని, భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయించాలని కోరారు.

సత్వరమే ట్రాన్స్‌ఫార్మర్లు అందించాలి

గోపాలపురం : నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, పంటల సాగుకు విద్యుత్తు చాలా అవసరమని, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం 255 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వాటిని సత్వరమే అందించాలని, ఆయిల్‌పామ్ తోటల మధ్య నుంచి వెళుతున్న తీగలను తొలగించాలని, ఇళ్లపైనుంచి వెళుతున్న తీగలను మార్పు చేయాలని ఆయన కోరారు.

తాళ్లపూడిలో కల్యాణక్రతువు

కల్యాణం.. కమనీయం

తాళ్లపూడి: స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత మదనగోపాలస్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా జరిపించారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, హోమాలు, తులాభారం తదితర పూజా కార్యక్రమాలతోపాటు రాధామనోహర్‌దాస్ ప్రవచన కార్యక్రమం జరిగింది.

ఉండ్రాజవరం : వేలివెన్నులో రాధాకృష్ణులు, ఉండ్రాజవరంలో భూదేవి శ్రీదేవీ సమేత కేశవస్వామి, మోర్త, తాడిపర్రులో గోపాలస్వామి వార్ల కల్యాణోత్సవాలను శుక్రవారం రాత్రి నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

అనధికార నిర్మాణాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

మాట్లాడుతున్న తెదేపా పక్ష నేత సూరపనేని చిన్ని, వైకాపా సభ్యుడు రమేష్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : పుష్కరాల నేపథ్యంలో కొవ్వూరు గోష్పద క్షేత్రంలో పుణ్యస్నానాలు చేసేందుకు లక్ష మంది వస్తారని అంచనా ఉందని, ఈ తరుణంలో క్షేత్రంతోపాటు పలు ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలపై ప్రత్యేక నిఘా అవసరమని తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, భాజపా సభ్యుడు పిల్లలమర్రి మురళీకృష్ణ అన్నారు. కొవ్వూరు పురపాలక సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ బి.రత్నకుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. క్షేత్ర పరిధిలో వీధి దీపాలు, మురుగు కాలువల్లో పూడిక, పట్టణంలో బృహత్తర ప్రణాళిక అమలు, యానాది కాలనీలో సామాజిక భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు వంటి అంశాలపై చర్చానంతరం కౌన్సిల్ ఆమోదించింది. గ్రంథాలయం ఎదురుగా ఉన్న పైపులైన్ దెబ్బతినడంతో ఐదు అడుగుల గొయ్యి తవ్వి ఆరు నెలలైందని, ఇప్పటికీ మరమ్మతులు పూర్తికాకపోవడంతో ఈ ప్రదేశంలో ప్రమాదాలు జరుగుతున్నాయని మురళీకృష్ణ తెలిపారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ కుక్కలు, పందుల సంచారంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ఆశీలపాట గెజిట్ ఆధారంగా రూపొందించాలని కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లుకు సూచించారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమం

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు, నాయకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ చేపట్టడం లేదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దున్నా దుర్గారావు విమర్శించారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించి ఆర్డీవో ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. దుర్గారావు మాట్లాడుతూ మధ్యంతర భృతి, పీఆర్సీ ఏర్పాటు అంశాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం కలుగుతోందన్నారు. ఏదో ఒక రూపంలో బోధనేతర పనులు చేయిస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి దశల వారీ ఉద్యమం చేపడతామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కారింకి శ్రీనివాస్, ప్రత్తి సువర్ణరాజు, నాయకులు ప్రసాదరావు, శోభన్‌బాబు, జీవీకే రాజు, శంకరం, థామస్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఇచ్చేది ఉందా..?

నిడదవోలు: నిడదవోలు పట్టణంలోని తీరుగూడెం సమీపంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తారా..? లేదా..? అని తెదేపా కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, వైస్‌ఛైర్మన్ యలగడ బాలరాజు అధికారులను నిలదీశారు. నిడదవోలు పురపాలక సంఘ సాధారణ, అత్యవసర సమావేశాలు ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, బాలరాజు మాట్లాడుతూ నిడదవోలు స్వర్ణోత్సవాల సమయంలో నిడదవోలు వచ్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణ త్వరలోనే టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారని, తర్వాత తూతూ మంత్రంగా తుప్పలు తొలగించి వదిలేశారన్నారు. ఎన్టీఆర్‌నగర్‌లో ఇళ్లు నిర్మించుకోని వారి పట్టాలను అధికారులు బలవంతంగా ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందని బాలరాజు ప్రశ్నించారు. ఛైర్మన్ జోక్యం చేసుకుని తీసుకున్న పట్టాలను లబ్ధిదారులకు అందించాలన్నారు. పట్టణంలో కులాల పేరుతో ఉన్న పలు వీధుల పేర్లను మార్పు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

మాట్లాడుతున్న తెదేపా కౌన్సిలర్ నాగేశ్వరరావు

కోకో రైతులకు రాయితీ

నిడదవోలు, న్యూస్‌టుడే: కోకో సాగు చేసే రైతులు ఎంఐడీహెచ్ ద్వారా 35 శాతం, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా 35 శాతం రాయితీ పొందవచ్చునని డీహెచ్‌వో మల్లికార్జునరావు అన్నారు. కోరుమామిడిలో శుక్రవారం కోకో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ కోకో సాగుకు రైతులకు ఫెర్మెంటేషన్ విధానానికి 70 శాతం రాయితీ అందిస్తామన్నారు. దీనిని పొందాలంటే బ్యాంకు రుణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీ ఎ.దుర్గేష్, ఉద్యానవన శాఖాధికారి జి.రమేష్, మాండిలిస్ కంపెనీ ప్రతినిధి స్వరూప్, సొసైటీ అధ్యక్షుడు మట్టపర్తి చంద్రరావు, ఉపసర్పంచి ఉప్పల కాశీ తదితరులు పాల్గొన్నారు.

బహుళ పంటలతో ఆదాయం

ఉండ్రాజవరం : ఉద్యాన సాగులో భాగంగా బహుళ పంటలు పండించడం వల్ల అన్ని కాలాల్లో ఆదాయం పొందే అవకాశం ఉంటుందని సస్యరక్షణ శాస్త్రవేత్త విజయప్రసాద్, కొవ్వూరు ఉద్యానాధికారి సుధీర్‌కుమార్ తెలిపారు. తాడిపర్రు, వెలగదుర్రు రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సర్పంచి కరుటూరి నరేంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు దుర్గా బాలకృష్ణ, కూటమి నాయకులు, ఏవో రాజారావు పాల్గొన్నారు.

మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

పెరవలి, న్యూస్‌టుడే : కోకో, ఆయిల్‌పామ్ మొక్కలు నాటే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని శాస్త్రవేత్త ఈ.విజయప్రసాద్ తెలిపారు. ఉద్యానశాఖ, సర్వసాయి సంస్థ ఆధ్వర్యంలో ముక్కామలలో శుక్రవారం రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొమ్ము, ఎర్రకొమ్ము పురుగు, ఎలుకల నివారణ తదితర అంశాలపై వివరించారు.

గుండెపోటుతో బ్యాంకు అప్రైజర్ మృతి

వరప్రసాద్ (పాత చిత్రం)

చాగల్లు, న్యూస్‌టుడే: కొవ్వూరు ఇండియన్ బ్యాంకు శాఖ బంగారం రుణాల విభాగంలో అప్రైజర్‌గా పని చేస్తున్న వరప్రసాద్(60) గుండెపోటుతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. తాడేపల్లిగూడేనికి చెందిన ఆయన మధ్యాహ్న భోజనం అనంతరం విధులకు హాజరైన కొద్దిసేపటికే గుండెపోటుతో కుప్పకూలిపోయినట్లు మేనేజర్ మూర్తి తెలిపారు. సహచర ఉద్యోగులు సీపీఆర్ చేసి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. మృతుడు వరప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని తాడేపల్లిగూడెం తరలించినట్లు తెలిపారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి రిమాండ్

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు గణేష్ చౌక్ కూడలి వద్ద గురువారం రాత్రి సీఐ పీవీజీ తిలక్ సిబ్బందితో కలిసి విజిబుల్ పోలీసింగ్ చేస్తుండగా డి.ముప్పవరానికి చెందిన ముప్పిడి సురేష్ మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పట్టుకున్నట్లు ఎస్సై జగన్‌మోహనరావు తెలిపారు. అతనిని శుక్రవారం నిడదవోలు స్పెషల్ అడిషనల్ సెకండ్ క్లాస్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఎన్.అజయ్‌కుమార్ వారం రోజులు జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
VEHICLE : XCMG EXCAVATOR MODEL XE 210i
ENGINE No : 32D95416826
CHASSIS No : XUGB210BPPKA01207
ONLINE AUCTION :
(Will be conducted in below submitted portals)
1. Car Dekho 2. Car Trade 3. MFC eDiig
4. Bidkaro 5. Sheer Drive
Cell : 89255 95901
Contact: INDUSIND BANK - CFD
D.No: 13-1-33/2, 2nd Floor, Sri Sai Sannidhi Complex, Opp. Town Hall, Main Road, KAKINADA.

మండపేట

• మండపేట • అనపర్తి

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

పన్ను వసూలు చేస్తున్న మండల అధికారులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని మండపేట డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండపేట మండలం ద్వారపూడిలో శుక్రవారం ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టిసారించి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు వస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ, బిల్ కలెక్టర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సైన్స్ దినోత్సవం

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులతో పలు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు రామతులసి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తాజా 'ధనం' తగ్గదు..

సాధారణంగా కూరగాయలు, పండ్లు తాజాదనం కోసం రిఫ్రిజిరేటర్లను ఉపయోగిస్తాం. ఇవి విద్యుత్తు ఉంటేనే పనిచేస్తాయి. పైగా ఖర్చుతో కూడుకున్నవి. ఫ్రిజ్ నుంచి వచ్చే క్లోరోఫ్లోరో కార్బన్ కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. పైగా ఫ్రిజ్‌లో ఉంచిన వాటిలో పోషక విలువలు సైతం తగ్గుతాయని, దీనికి ప్రత్యామ్నాయంగా తూర్పుగోదావరి జిల్లా మండపేట ఎస్ఎస్‌వీవీ ప్రభుత్వ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవ్, విమ్సిస్, మణికంఠ బయాలజీ ఉపాధ్యాయురాలు మేక రామలక్ష్మి ఆధ్వర్యంలో 'స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్' అనే నూతన పరికరాన్ని తయారు చేశారు.

స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్ పనితీరు వివరిస్తున్న విద్యార్థులు

రూ.800 ఖర్చు..

ప్రొటెక్టర్‌లో ఉంచిన యాక్టివ్, జియోలైట్ కార్బన్ క్రిస్టల్, తాజా పండ్లు

'జింక్ నానోకోటింగ్ చేసిన అల్యూమినియం డబ్బాలో పండ్లు, కూరగాయలు ఉంచుతాం. దాని పై పొరలో ఒక పాత్రలో యాక్టివ్ కార్బన్, జియోలైట్ యాక్టివ్ కార్బన్ (క్రిస్టల్) నింపిన బ్యాగు ఉంచుతాం. ఇవి తేమను పీల్చడం, పండ్లు, కూరగాయలు పండేటప్పుడు వచ్చే ఇథిలిన్ వాయువును పీల్చుకుంటాయి. ఈ కారణంగా త్వరగా అవి పాడవ్వవు. బయట వాతావరణం కన్నా 5 నుంచి 7 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ కారణంగా నాలుగు నుంచి వారం రోజుల వరకూ పప్పులు పాడవ్వవని' తెలిపారు. వాడకాన్ని బట్టి మూడు నుంచి 6 నెలలకు ఈ జియోలైట్ క్రిస్టల్ మార్చాల్సి ఉంటుంది. నానోకోటింగ్ కారణంగా సూక్ష్మజీవులు లోపలకు చేరవు. మనకు కావాల్సినంత స్థాయిలో దీనిని తయారు చేసుకోవచ్చని, దీనికి రూ. 800 ఖర్చు అయిందని చెప్పారు. ఇంకా ఈ స్మార్ట్ ఫుడ్ ప్రొటెక్టర్‌లో ఆహారం పాడైతే తెలిసేలా ఎరుపురంగు లైటుతో పాటు బజర్ మోగేలా, బాగుంటే ఆకుపచ్చరంగు లైటు, డిస్‌ప్లే సైతం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో సైన్స్‌సమగ్ర మహోత్సవ్-2కే26 పేరున రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసిన ఉత్తమ ప్రదర్శనలలో భాగంగా విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో శుక్రవారం ఈ ప్రదర్శన ఆకట్టుకుంది. –ఈనాడు, అమరావతి

ఆలోచనలు ఉన్నతం.. ప్రయోగాలు అద్భుతం

మండపేట, న్యూస్‌టుడే: దేశం అభివృద్ధి చెందడానికి సైన్స్ ఎంతో దోహదం చేస్తుంది. ఈ మేరకు విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచి సృజనాత్మకత పెంపొందించేందుకు ఎంపిక చేసిన పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2021లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ప్రయోగాలు చేయించేందుకు సహాయకుడిని నియమించి విద్యార్థుల చేత ప్రయోగాలు చేయిస్తున్నారు. వారు చేసిన ఉపకరణాలు ఈ విధంగా ఉన్నాయి..

తయారు చేసిన సైన్స్ పరికరాలతో విద్యార్థులు

నీరు పోసే యంత్రం

ఈ పరికరంలోని సెన్సార్ భూమిలో తడి తగ్గిన వెంటనే మోటారు ఆన్‌చేసి మొక్కలకు నీరు వెళ్లేలా చేస్తుంది. దీనిని మరింత అభివృద్ధి చేసి టైమర్ ఏర్పాటు చేస్తే ఇళ్లలో ఉండే మొక్కలకు, ఇతర పంటపొలాలకు నీరు అందించేందుకు ఉపయోగపడుతుంది.

సెల్ఫ్‌గైడ్ వీల్‌చైర్

ఈ పరికరం దివ్యాంగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఎలక్ట్రిక్ వీల్ చైర్‌కు ఈ పరికరాన్ని అమర్చుతారు. దీని ద్వారా జోయ్‌స్టిక్ ఏర్పాటు చేసి కుర్చీలో కూర్చున్న వ్యక్తి బటన్ నొక్కితే మరొకరి సహాయం లేకుండా వెనక్కి, ముందుకు వెళ్లచ్చు.

లేజర్ సెక్యూరిటీ అలారం

అనుమతి లేని ప్రదేశాల్లోకి ఎవరు వచ్చినా ఆ వ్యక్తికి తెలియకుండా లేజర్ కిరణాలు కనిపెట్టి అలారం మోగుతుంది. సెక్యూరిటీ గార్డు లేని ప్రదేశాల్లో ఈ పరికరం ఎంతో ఉపయోగపడుతుంది.

ఆటోమెటిక్ రెయిన్ సెన్సార్

ఎండలో బట్టలు ఆరబెట్టుకుంటే వర్షం పడినప్పుడు సెన్సార్ దానిని గ్రహించి బట్టలను లోపలికి లాక్కుని తడవకుండా చేస్తుంది. అపార్టుమెంటులో ఉన్నవారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

ఆసక్తి పెరుగుతుంది..

ప్రజలకు ఉపయోగ పడేలా ఉపకరణాలు తయారు చేయడం విద్యార్థుల్లో మరింత ఆసక్తి పెరుగుతుంది. స్వయంగా చేయడం ద్వారా కొత్త ఆలోచనలు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇటువంటి అవకాశం కల్పించడం ద్వారా వారిలో నైపుణ్యం మరింత రెట్టిపవ్వడానికి దోహదపడుతుంది.

- ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండపేట

పదో తరగతి.. భవితకు పునాది

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : పదో తరగతి ప్రతి విద్యార్థి భవితకు పునాది వంటిదని ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అన్నారు. మంగళవారపుపేట వద్ద బీఈడీ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంకాలం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి రోజు అల్పాహారం అందిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 1976బ్యాచ్‌కు చెందిన నరసింహరాజు అల్పాహారం అందజేశారు.

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : ఎస్పీ

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ నరసింహకిషోర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసుస్టేషన్‌ల పరిధిలో చేపడుతున్న 'పల్లె నిద్ర' ప్రాధాన్యం వివరించారు. పోలీసు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

దస్తావేజు పోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట పట్టణం, డోరు నెం.34-16-50/4, విజయలక్ష్మి నగర్ కాపురస్తులు సూరంపూడి సీత, D/o సూర్యనారాయణ అను నేను రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం.2326/91, (SRO పిఠాపురం) ద్వారా ది 18-07-1991 సం॥ తేదీన సూరపురెడ్డి సత్యవతి తరఫున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయినటువంటి రామిశెట్టి చంద్రమ్మగారి ద్వారా కిరాయితీ పల్లం భూమి క్రయం పొంది ఉన్నాను. సదరు ఒరిజినల్ డాక్యుమెంటును మండపేట పట్టణం, విజయలక్ష్మి నగర్, డోర్ నెం. 34-16-50/4 గల మా ఇంటి వద్ద నుండి మెయిన్‌రోడ్‌లో గల జిరాక్స్ షాపునకు జిరాక్సు నిమిత్తం వెళ్లి వచ్చుచుండగా దారిలో ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. నేను ఎంత వెదికినా కనిపించలేదు. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాను. తగిన పారితోషికం ఇవ్వబడును.

సూరంపూడి సీత, D/o సూర్యనారాయణ
D.No.34-16-50/4, విజయలక్ష్మినగర్,
మండపేట. సెల్: 96529 53690

చేనేత సొసైటీ బకాయిలు చెల్లించాలి: ఎమ్మెల్యే

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం పరిధిలోగల చేనేత సొసైటీలకు రూ.15.14 కోట్ల బకాయిలు చెల్లించి ఆ రంగాన్ని ఆదుకోవాలని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండపేట నియోజకవర్గంలో 30వేల మంది చేనేత కార్మికులు, 7 చేనేత సహకార సంఘాలు ఉన్నాయన్నారు. వీరికి 2016 నుంచి 2024 వరకు గత ప్రభుత్వం రాయితీ బకాయిలు చెల్లించలేదన్నారు. 20 నుంచి 30 శాతం రాయితీ పావలావడ్డీ, 40 శాతం యార్డు రాయితీ కూడా చెల్లించలేదన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం ఆదర్శం: నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం గంజాయి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి అన్నం పెట్టే రైతులకు గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో జగన్ వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 43వేల కోట్లు ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.53.742కోట్లు కేటాయించిందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం ఓ రోల్‌మోడల్‌గా ఉందని, నాచురల్ ఫార్మింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం ఓ పథకాన్ని చేస్తే దాన్ని అనుసంధానం చేస్తూ రాష్ట్రంలోని ఉన్న అన్ని మండలాల్లోని 8357 గ్రామాల్లో ఏపీ కమ్యూనిటి బెస్ట్ న్యాచురల్ ఫార్మింగ్ అమలు చేస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ ద్వారా నానోయూరియా, నానోఫెర్టిలైజర్స్‌పై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 1 నుంచి వీబీజీ రామ్‌జీ మారుతున్న నరేగాలో కూడా రైతుల కోసం పెద్ద ఎత్తున్న కార్యక్రమాలు చేపట్టబోతున్నారని.. రాష్ట్రం దాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఏఐని వ్యవసాయానికి జోడిస్తూ రైతులకు లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

డిజిటల్ విధానంలో జనాభా లెక్కలు : రాహుల్ మీనా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా జనాభా లెక్కలు సమర్థంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జనాభా లెక్కల సేకరణపై జిల్లా యంత్రాంగానికి మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. తొలిసారిగా డిజిటల్ విధానంలో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా పరిశీలించుకొనే అవకాశం ఉందన్నారు. జాయింటు డైరెక్టర్ చంద్రకళ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎదుర్కొవల్సిన సమస్యలు వివరించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి అప్పలకొండ, ఆర్డీవోలు భాస్కర్ రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్యాలయంలో ప్రజా వారధి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రజా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోడూరి లక్ష్మినారాయణ, బొమ్ములు దత్తు, శివరామరాజు, బండి సత్యప్రసాద్, యానాపు ఏసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచంద్రశేఖర స్వామివారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయ శాఖ
దుప్పలపూడి గ్రామం– అనపర్తి మండలం– తూర్పుగోదావరి జిల్లా

భూములు (కౌలు) లైసెన్సు హక్కునకు సీల్డ్ టెండరు -కం- బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, దుప్పలపూడి గ్రామములో వేంచేసియున్న శ్రీచంద్రశేఖర స్వామివారి దేవస్థానమునకు చెందిన దుప్పలపూడి గ్రామములో గల భూములకు 6 సం.రం.ల కాల పరిమితికి లైసెన్సు (కౌలు) హక్కునకు ఈ క్రింది షెడ్యూలు ప్రకారం దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సీల్డ్ టెండరు-కం- బహిరంగవేలం నిర్వహించబడును.

వ.నెం.	భూమి వివరము సర్వే నెం.	విస్తీర్ణం య.సెం. (మెరక)	టెండరు షెడ్యూలు ఖరీదు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము	బహిరంగ వేలం జరుగు ప్రదేశము తేదీ మరియు సమయం
1	181 212 213 Total	0-33 3-50 2-93 6-76	రూ.500/-	రూ.25,000/-	ది.10-03-2026న ఉదయం 11 గం.లకు శ్రీచంద్రశేఖర స్వామివారి దేవస్థానం, దుప్పలపూడి గ్రామం, అనపర్తి మండలం, తూ.గో.జిల్లా.
2	215	5-73	రూ.500/-	రూ.25,000/-	

ముఖ్య షరతులు: 1) బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచిన వారు పాటకు ముందుగా పైన పేర్కొన్న ప్రకారము ధరావత్తు చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనుటకు అర్హులు. సీల్డ్ టెండర్లును సమర్పించువారు డిడి రూపంలో మరియు బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు నగదు రూపములో ధరావత్తు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవలెను. లీజు కాల పరిమితికి 6 సం.రం.లు. 2) సీల్డ్ టెండర్లును సమర్పించువారు టెండరు షెడ్యూల్‌తోపాటు ధరావతు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీచంద్రశేఖర స్వామివారి దేవస్థానం, దుప్పలపూడి వారి పేరున డిడి రూపంలో చెల్లించి పొందిన రశీదును తప్పనిసరిగా జతపర్చవలెను. బహిరంగ వేలం పాటలో పాల్గొను పాటదారులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పాన్‌కార్డ్ జిరాక్స్ కాపీలు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించి పాట సమయమున సమర్పించవలెను. 3) టెండర్ షెడ్యూల్ 02-03-2026 నుండి ది.09-03-2026 వరకు సాయంత్రం 5 గం॥ వరకు దేవస్థానం కార్యాలయం వద్ద పొందవచ్చును. సీల్డ్ టెండరు ది.10-03-2026 ఉదయం 10 గంటల లోపు బహిరంగ వేలం పాట జరుగు ప్రదేశ మందు గల టెండరు బాక్స్ నందు దాఖలు చేయవలెను. ధరావత్తు సొమ్మును డిడి రశీదును జతపర్చని షెడ్యూల్ తిరస్కరించబడును. సదరు సీల్డు టెండర్లు సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే బహిరంగ వేలం ముగిసిన అనంతరము తెరవబడును. 5) ఇతర షరతులు మరియు పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయం నందు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 8522995950.

దుప్పలపూడి,
ది.27-02-2026.

యు.రాజేష్
కార్యనిర్వహణాధికారి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 — మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు — ద్రాక్షారామ : 80085 74192, ద్వారపూడి : 91543 96553

మురుగు పారుదలకు చర్యలు..

సమస్య: ఇప్పనపాడు శెట్టిబలిజ పేట వీధి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు. దీంతో దుర్వాసన వస్తోంది.
- పి.సోమసుందర్, ఇప్పనపాడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆర్ఎన్‌వీవీ.సత్యనారాయణకు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

చరవాణిలోనే ఆధార్ మార్పు, చేర్పులు

పౌరులకు సులభతరం చేసిన యూఐడీఏఐ సేవలు

రాయవరం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా పౌరులకు ఆధార్ సేవలను మరింత సులభంగా అందించేందుకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI) పలుమార్పులు చేపట్టింది. ఆధార్ కార్డు డౌన్‌లోడ్, పేరు, చిరునామా, పుట్టిన తేదీ, స్త్రీ లేదా పురుష వివరాల మార్పులు, చేర్పుల కోసం ఆధార్ కేంద్రాలు, నెట్ కేంద్రాల చుట్టూ తిరిగే పనిలేకుండానే మీ చేతిలోని స్మార్ట్ ఫోన్(చరవాణి)ద్వారానే సవరించుకునే సౌకర్యాన్ని కల్పించింది. ఇటీవల విడుదల చేసిన ఆధార్ యాప్.. మీ చరవాణిలో ఉంటేచాలు చిటికెలో పనులన్నీ జరిగిపోతాయి.

ఇలా చేయండి...

గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి మై ఆధార్ (My Aadhaar) అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తికాగానే ఆధార్ వివరాలు నమోదు చేసి, ఓటీపీ, ముఖ నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. అనంతరం ఆరు సంఖ్యలతో కూడిన పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫోటోతో కూడిన ఆధార్‌కార్డు కనిపిస్తుంది. కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వీటి ద్వారా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతరులకు పంపించొచ్చు.

ప్రధాన సూచనలు...

- ఆధార్‌లో మార్పులు, చేర్పులు చేసేటప్పుడు సరైన పత్రాలు ఉపయోగించాలి.
- మొబైల్ నంబర్ ఆధార్‌కు అనుసంధానమై ఉండాలి.
- అనధికారిక వెబ్‌సైట్లను నమ్మకుండా యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించాలి.

సర్వీసులు: సర్వీస్ పేజీ తెరవగానే చరవాణి నంబరు అప్‌డేట్, అడ్రస్ అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిని ఎంపిక చేసుకుని మార్పులు, చేర్పులను ముఖ ఆధారిత నిర్ధారణ ద్వారా క్షణాల్లో పూర్తిచేసుకోవచ్చు. కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు సైతం నవీకరించుకోవచ్చు. ఆధార్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

అధికారిక వెబ్‌సైట్ : https:///uidai.gov.in
మై ఆధార్ పోర్టల్ : https:///myaadhaar.uidai.gov.in

సంప్రదింపు ఇలా..

- టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ : 1947
- ఈమెయిల్:help@uidai.gov.in
- ఫిర్యాదుల కోసం : resident.uidai.gov.in

ఇక పట్టణాల్లోనూ గోధుమ పిండి సరఫరా

రాయితీపై అందించే గోధుమ పిండి ప్యాకెట్

వి.ఎల్.పురం: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మరింత మంది లబ్ధిదారులకు రాయితీపై గోధుమ పిండి అందనుంది. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం నగరంలోని చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేస్తుండగా ఇప్పుడు కొవ్వూరు, నిడదవోలు, మండపేట పట్టణాల్లోని లబ్ధిదారులకు మార్చి నుంచి అందించనున్నారు. జిల్లాకు 167 టన్నుల గోధుమ పిండి కేటాయించారు. ఆరోగ్య భద్రతలో భాగంగా ఆరోగ్య భద్రతలో భాగంగా ఈ ఏడాది జనవరి నుంచి అర్బన్ మండలాల్లో గోధుమ పిండి పంపిణీ చేశారు. బయట మార్కెట్‌లో కేజీ పిండి ధర రూ.64 ఉండగా రేషన్ లబ్ధిదారులకు రూ.20కే అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాకు సరఫరా అయిన దానిలో రాజమహేంద్రవరానికి 132 టన్నులు, మిగతాది మండపేట, కొవ్వూరు, నిడదవోలుకు కేటాయించారు. దీని వినియోగంపై ఆసక్తి చూపే లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఇండెంట్ పెంచుతారు. దశలవారీగా గ్రామీణ మండలాల్లోనూ పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు.

పెరిగిన బియ్యం కార్డులు: మండపేట నియోజకవర్గం రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో విలీనం కావడంతో బియ్యంకార్డులు, చౌకదుకాణాల సంఖ్య పెరిగాయి. 5,63,094 ఉన్న కార్డుల సంఖ్య 6,55,434కు చేరాయి. 871 నుంచి 1018 వరకు దుకాణాల సంఖ్య పెరిగాయి.

నన్నయలో వాలీబాల్ టోర్నమెంట్

శ్రీకాంత్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పూర్వవిద్యార్థి జ్ఞాపకార్థంగా శ్రీకాంత్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రారంభించిన టోర్నమెంట్‌లో ఇంజినీరింగ్ కళాశాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వరరావు, బి.సుధాకిరణ్, బి.కృష్ణ, కీర్తి మెరీటా, పీడీ బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్-ప్యానల్ చర్చ 2026-27ను శనివారం నిర్వహించనున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్ వి.వి.ఎస్.నారాయణ అతిథిగా హాజరవుతారన్నారు.

నేడు సైన్స్‌డే కార్యశాల

● సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం శాస్త్రజగతి-వికసితభారత మహిళా ఉత్ప్రేరక జాగృతి అనే అంశంపై కార్యశాల నిర్వహించనున్నామని వీసీ ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా పద్మశ్రీ అవార్డుగ్రహీత, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వేదిక్ సైన్సెస్ డైరెక్టర్ ప్రహ్లాద రామారావు హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. కన్వీనర్ పి.విజయనిర్మల, టి.హైమావతి, ఎస్.రాజ్యలక్ష్మి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

బిక్కవోలు : మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని పందలపాక పడాల పెదపుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిర్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. బిక్కవోలు మండలం పందలపాక పడాల పెదపుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో పొగాకు ఉత్పత్తులు, మత్తుపదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఏఎంసీ ఛైర్మన్‌కు వినతి అందిస్తున్న డైరెక్టర్ వీరాజు

రహదారులు అభివృద్ధి చేయాలని వినతి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం ద్వారపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీలో శుక్రవారం మాస సమావేశం జరిగింది. కమిటీ డైరెక్టర్ రాయి వీర్రాజు తాపేశ్వరం పంచాయతీ పరిధి పేకేటిపాకలు గ్రామంలో అంతర్గత అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయాలని కోరుతూ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణకు వినతిపత్రం అందించారు.

ఘనంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

అంగరలో రథం లాగుతున్న భక్తులు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగరలో కొలువైన శ్రీరుక్మిణీ, సత్యభామా సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయ అర్చకులు సంపర భాస్కర శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి రథోత్సవం నిర్వహించారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణ చేసుకుంటూ రథాన్ని లాగారు. అంగర ఎస్సై హరీష్‌కుమార్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ త్రిపుర శెట్టి నాని, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా సూర్యభాస్కరరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, కార్యనిర్వహణాధికారిణి ఎం. శ్రీదేవి పాల్గొన్నారు.

దండు మారెమ్మ సంబరం

రాయవరం: వెంటూరు గ్రామదేవతగా భక్తుల నీరాజనాలందుకుంటున్న దండు మారెమ్మతల్లి ఆలయం వద్ద ఏకాదశి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. మారెమ్మతల్లి ఉత్సవమూర్తులతో గ్రామోత్సవాన్ని నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు రిమ్మలపూడి వేణుగోపాలదొర మాట్లాడుతూ మార్చి 1న ఆదివారం జాగరణ మహోత్సవం, సోమవారం తీర్థం నిర్వహించనున్నామన్నారు.

నందివాహనంపై...

గ్రామోత్సవంలో అగస్త్యేశ్వరస్వామి

మండపేట : కల్యాణ మహోత్సవంలో భాగంగా బాలత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామికి శుక్రవారం నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు అయినవిల్లి సుబ్రహ్మణ్యశర్మ పర్యవేక్షణలో దివిటీలు, మేళతాళాలతో ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహిచారు.

ఆసుపత్రి కమిటీలో యలమాటి

రంగంపేట, న్యూస్‌టుడే : రంగంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు **యలమాటి రాంబాబు**కి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీలో స్థానం దక్కింది. రంగంపేటకు చెందిన రాంబాబు ఆది నుంచి తెదేపాలో కొనసాగుతూ తన సేవలను అందిస్తున్నారు. తనకు ఈ బాధ్యతలు వచ్చేందుకు కారణమైన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మనోజ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు గుర్తించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమాజం కష్టంలో ఉన్నప్పుడు తక్షణమే ఆదుకునే యంత్రాంగమే స్వచ్ఛంద సేవాసంస్థలని విశ్రాంత అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గోపాలకృష్ణ అన్నారు. లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ స్వచ్ఛంద సేవాసంస్థల దినోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలకృష్ణ మాట్లాడారు.

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్వస్థ ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు 5వ వార్షికోత్సవం సందర్భంగా డా॥ కానుమిల్లి సురేష్ గారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న ఉచితంగా OP మరియు అన్నిరకముల రక్త పరీక్షలపై 50% డిస్కౌంట్‌తో వైద్య సేవలను అందిస్తున్నారు.

మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీ 1800/- నుంచి
కంప్లీట్ కార్డియాక్ స్క్రీనింగ్ కేవలం 2500/- నుంచి

SVASTHA EMERGENCY & MULTI SPECIALITY HOSPITAL

డా॥ సురేష్ కానుమిల్లి
MBBS, DA, FICM
Anesthesiologist & Critical Care Specialist

SVASTHA (స్వస్థ)
EMERGENCY & MULTI SPECIALITY HOSPITAL
D.No:31-1-24/2A, ఆలమూరు రోడ్, మండపేట
సెల్: 90443 37799, 90443 39977
Email: svasthahospitalmdp@gmail.com

NTR వైద్యసేవ, AP గవర్నమెంట్ ఎంప్లాయి హెల్త్‌స్కీమ్ (EHS) మరియు అన్ని మేజర్ కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్‌లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ముందుంది గొయ్యి.. పడితే లేవలేమోయ్!

ఏలూరు నగరం కొత్తపేట మీసాల అప్పన్నస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పది రోజుల క్రితం పైప్ లైన్ మరమ్మతులకు గొయ్యి తవ్వారు. పనులు పూర్తి చేసి.. గొయ్యి పూడ్చడం మరిచారు. ఈ ప్రాంతంలో విద్యాలయాలు ఎక్కువగా ఉండటంతో.. రోజూ వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఏమాత్రం ఏమరపాటు వహించినా, గొయ్యిలో పడిపోయే ప్రమాదముంది. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏలూరు

ఏప్రిల్‌లోనే నీళ్లు..
అప్పటి వరకు ఏలూరుకు కన్నీళ్లు

● వేసవికి ముందే సరఫరాలో కోత

ఎస్ఎస్ ట్యాంకులో అడుగంటిన నీరు

నగర జనాభా :	3 లక్షలు
నిత్యం కావాల్సిన నీరు:	38 ఎంఎల్‌డీ
సరఫరా చేస్తుంది:	32 "
ఎస్ఎస్ ట్యాంకు నిల్వ సామర్థ్యం:	3 వేలు "

ఈనాడు-ఏలూరు

ఏలూరులో వేసవికి ముందే గొంతు తడవటం లేదు. కార్పొరేషన్ అధికారులు తమ నిర్వాకాన్ని కప్పిపుచ్చుకునేందుకు పొదుపు జపం జపిస్తున్నారు. నిత్యం సరఫరాలో అరగంట కోత విధిస్తూ ప్రజల దప్పిక తీర్చడం లేదు. నగరానికి రెండు పూటలా నీటి సరఫరా చేయటానికి దెందులూరుకు సమీపంలో మూడు వేల ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకును నిర్మించారు. దీన్ని గోదావరి జలాలతో నింపి 2011 నుంచి ఇస్తున్నారు. ఇప్పటికే చెరువును పూర్తిస్థాయిలో నింపాల్సి ఉండగా కనిష్ఠ సామర్థ్యానికి నిల్వలు పడిపోయి వెలవెలబోతోంది. చెరువులో కనిష్ఠంగా 9 మీటర్ల నీళ్లు ఉండాలి. ప్రస్తుతం 5-6 మీటర్లే ఉన్నాయి. దీంతో ప్రజల అవసరాలకు సరిపోవని గత కొన్ని రోజులుగా కొన్ని ప్రాంతాలకు సాయంత్రం నీరు ఇవ్వడం లేదు. దీంతో వేసవి రాక ముందే ఎద్దడి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు శివారు ప్రాంతాల రైతులు తమ పొలాలకు కాలువ నీటిని మోటార్లు పెట్టి చెరువులోకి తోడేస్తున్నారని, దాంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

కొనసాగుతున్న కట్ట బలోపేతం పనులు

గండి పూడ్చడంలో జాప్యం..

సంవత్సరం కిందట ఎస్ఎస్ ట్యాంకుకు గండి పడింది. దీని మరమ్మతులకు ఎప్పుడో చర్యలు తీసుకోవాల్సి ఉంటే.. ఇన్నాళ్లు పట్టించుకోకుండా వేసవి కాలానికి ముందు తెరదీయటం, పనులు జరుగుతున్న వేళ నీరు నింపుకొనే అవకాశం లేకపోవటంతో సమస్య తలెత్తింది. రూ.3 కోట్ల వ్యయంతో రెండు నెలల నుంచి మరమ్మతులు జరుగుతున్నాయి. పనుల పూర్తికి మరో నెల పడుతుంది. అప్పటి వరకు నగర పౌరులకు నీటికి కష్టాలు తప్పేలా లేవు.

అర గంట తగ్గించాం

నగరంలో ఉదయం గంట సాయంత్రం అరగంట సరఫరా చేయాలి. ఎస్ఎస్ ట్యాంకులో చేపట్టిన మరమ్మతుల వల్ల సాయంత్రం అర గంట సరఫరా ఆపాం. ఇవన్నీ పొదుపు చర్యల్లో భాగమే. మిగిలిన చోట్ల 2-3 రోజులకు ఒకసారి నీళ్లిస్తున్నారు. నవంబరులో వర్షాలు పడటంతో పనుల నిర్వహణకు వీలుపడలేదు. ఆ తర్వాత నుంచి ప్రారంభించాం. మార్చిలో పనులు పూర్తవుతాయి. ఏప్రిల్ నుంచి రెండు పూటలా నీళ్లిస్తాం.

- భానుప్రతాప్, కమిషనర్, ఏలూరు

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కమ్మ** కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 28829 & 8008621414** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

7 నుంచి గాంధీ దర్శన్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పెదనింద్రకొలనులోని మహాత్మాగాంధీ భవనంలో మార్చి 7 నుంచి 'గాంధీ దర్శన్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ గాంధీ స్మారక నిధి, సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు గాంధీ జీవితం, సత్యం, అహింసా తదితరాలతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. వేసవి సెలవుల సందర్భంగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో సర్వోదయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాల విద్యార్థులు రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గాంధీ దర్శన్‌లో పాల్గొనవచ్చని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ వేగవంతం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జాబితా మ్యాపింగ్‌పై ఈఆర్వోలు, సహాయక ఈఆర్వోలు, పురపాలక కమిషనర్లతో శుక్రవారం దూరదృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఎన్నికల ప్రక్రియ అంతే అన్నారు. ఓటర్ల వివరాలు కచ్చితత్వంతో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈ నెల 27 వరకు స్వీకరించామన్నారు. తుది ఓటర్ల జాబితాను ఏప్రిల్‌లో ప్రచురిస్తారన్నారు. ఇప్పటి వరకు నూజివీడు నియోజకవర్గంలో 56.55, దెందులూరులో 58.38, పోలవరంలో 60.16, చింతలపూడిలో 69.11, ఉంగుటూరులో 60.12, ఏలూరులో 59.47, కైకలూరులో 59.69 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని ఆమె పేర్కొన్నారు.

కేంద్రీయ విద్యాలయానికి ఏడెకరాల కేటాయింపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులో కేంద్రీయ విద్యాలయానికి నూజివీడులో రూ.14 కోట్ల విలువైన ఏడు ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు కలెక్టరు, కేంద్రీయ విద్యాలయానికి శుక్రవారం సమాచారం అందించారు. ఉత్తర్వులు జారీ అయిన మూడు సంవత్సరాల్లో వినియోగించుకోవాలని, లేని పక్షంలో కేటాయించిన భూమిని కలెక్టరు తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కేంద్రీయ విద్యాలయం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రి కొలుసు పార్థసారథి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరుకు కృషి చేశారు. ఈ భూమిని రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా వేరే సంస్థలకు ఇవ్వకూడదు.

ఇక అమ్మకు భరోసా
మెరుగు కానున్న ప్రసూతి సేవలు

ఈనాడు-ఏలూరు: ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ప్రసూతి వైద్యసేవలు లోపిస్తున్నాయని ఆ మధ్య రోగుల నుంచి వ్యతిరేకత వచ్చింది. ప్రధానంగా కాన్పుల కోసం చేరిన గర్భిణులకు శస్త్రచికిత్స చేసిన తర్వాత వేస్తున్న కుట్లు ఊడిపోతున్నాయని, చీము పట్టి, రక్తం వస్తోందని ఇటీవల బాధితుల బంధువులు ఆందోళన వ్యక్తం చేయడం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దానికి స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకుంది. కొత్తగా ఏర్పడిన వైద్య కళాశాల కావడంతో వసతులు, సౌకర్యాలు అంతగా ఉండవని ఇక్కడకు రావడానికి ప్రొఫెసర్లు విముఖత చూపుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని గైనిక్, రేడియాలజీ పోస్టుల్ని సుదీర్ఘ కాలం తర్వాత భర్తీ చేయటమే కాదు.. వారు విధుల్లో చేరేలా చొరవ తీసుకుంది. ఇప్పటి వరకు గైనిక్ విభాగంలో ఒక అసోసియేట్, మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉండేవారు. కొన్నాళ్ల నుంచి కీలకమైన విభాగాధిపతి పోస్టు ఖాళీగా ఉంటోంది. దీంతో పర్యవేక్షణ లోపించి సేవలపై ప్రభావం పడుతోందని ఆ మధ్య ఆసుపత్రికి వచ్చిన ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి ఆసుపత్రి ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. ఆయన ఆ విభాగం వైద్యులతో కూడా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల వైద్యులకు పదోన్నతులు కల్పించారు. నెల్లూరులో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ కె.భవానీకి ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించి ఏలూరుకు బదిలీ చేయగా ఆమె గురువారం వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఆమె రాకతో ప్రసూతి సేవలు మెరుగుకానున్నాయి.

ఆశ్రం వైద్యులే దిక్కు

ఆసుపత్రిలో కీలకమైన రేడియాలజీ ప్రొఫెసర్ పోస్టు సుమారు రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉంది. ఆ విభాగంలో అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేరు. ప్రభుత్వ వైద్య కళాశాలగా ఏర్పాటైన తర్వాత రేడియాలజీ ప్రొఫెసర్ ఒకరు వచ్చినా ఎక్కువ కాలం లేరు. ఆసుపత్రిలో సీటీ, ఎమ్మారై పరీక్షలు చేసినా వాటిని పరిశీలించి నివేదికలు ఇవ్వడానికి ఆశ్రం వైద్య కళాశాలతో ఒప్పందం చేసుకున్నారు. రెండేళ్లకు పైగా వారే చూస్తున్నారు. వారు రిపోర్టులు ఇవ్వడానికి ఆలస్యమవుతోందని గుర్తించి కాకినాడ వైద్య కాలేజీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కుసుమలతకు పదోన్నతి ఇచ్చి ఇక్కడకు పంపారు. ఆమె ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆమె వస్తే ఇక మీదట ఆసుపత్రిలోనే అన్ని స్కానింగ్ నిర్ధారణ పరీక్షల నివేదికలు అందుతాయి.

● నా పేరు వెంకట దుర్గారావు. మాది ఉంగుటూరు మండలం చేబ్రోలు. నాకున్న ఎకరా పొలంలో స్వర్ణ సాగు చేశా. మొంథా తుపాన్‌తో చేను నేలకొరిగిపోయింది. పెట్టుబడులు కూడా రాలేదు. 70 సెంట్లకు పరిహారం రాశారు. ఇప్పటికీ రూపాయి కూడా అందలేదు.

● నా పేరు కామన చంద్రరావు. మాది యర్రమిల్లిపాడు గ్రామం. రెండెకరాల్లో సాగు చేసిన సంపతి స్వర్ణ రకం నీట మునిగింది. కోతకు రెండింతలు అదనంగా ఖర్చయ్యాయి. దిగుబడి సైతం బాగా తగ్గిపోయింది. మరో ఎకరాలో సాగు చేసిన పీఎల్‌కి కూడా నష్టం వాటిల్లింది. రెండెకరాలకు పరిహారం రాశారు. ఇంకా డబ్బులు రాలేదు.

ఏమొంథా నిర్లక్ష్యం!
నాలుగు నెలలైనా అందని నష్ట పరిహారం

పరిహారం ఇలా (హెక్టారుకు)	
పంట	చెల్లించాల్సింది
వరి, వేరుశనగ, పత్తి, బొప్పాయి	రూ.25 వేలు
మినుము, పెసర	రూ.15 వేలు
అరటి	రూ.35 వేలు
పువ్వులు, కూరగాయలు	రూ.25 వేలు

ఉంగుటూరు, భీమడోలు, న్యూస్‌టుడే: జిల్లా రైతులను మొంథా తుపాను నిండా ముంచేసి నాలుగు నెలలైంది. నేటికీ బాధిత రైతులకు రూపాయి కూడా పరిహారం అందలేదు. పెట్టుబడి రాయితీకి సాగుదారులు ఎదురుచూస్తున్నారు. ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లో వరి 39,869, మినుము 112.1, పెసర 4.7, వేరుశనగ 10.4, బొప్పాయి 8.1, అరటి 400, బంతి 2.1, పుచ్చ 3.5, కొబ్బరి 231 హెక్టార్లలో సాగు చేశారు. మొంథా తుపాన్ ప్రభావంతో గత అక్టోబరు 28న ఈదురు గాలులు, భారీ వర్షాలకు పంట నేలకొరిగింది. వరి చేలల్లోకి వర్షపు నీరు చేరి దుబ్బులు కుళ్లిపోవడంతో.. దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. పంట నష్టం గణనలో 33 శాతం నిబంధన ప్రతిబంధకంగా మారింది. దీంతో చాలా మంది రైతులు పరిహారానికి అనర్హులయ్యారు.

నష్టం వివరాలిలా (హెక్టార్లలో)	
వరి:	2,563.27
మినుము:	33.4
అరటి:	3.28
బొప్పాయి:	1

కేంద్ర బృందం పర్యటన

నష్టపోయిన వరి చేలను మండల అధికారుల నుంచి కలెక్టర్ వరకు పరిశీలించారు. పంట నష్టం వివరాలు లెక్కించారు. నవంబరు 10న కేంద్ర బృందం పర్యటించింది. బాధితులను ఆదుకుంటామని హామీ ఇస్తామని భరోసానిచ్చినా.. నేటికీ పరిహారం చెల్లించలేదు. 'పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించాం. త్వరలో నిధులు మంజూరవుతాయి' అని డీఏవో హబీబ్ బాషా తెలిపారు.

పేదలా కూల్చేద్దాం.. పెద్దలా వదిలేద్దాం!

● అయిదెకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ

● కన్నెత్తి చూడని యంత్రాంగం

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: ఇల్లు లేని నిరుపేదలు.. ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి గుడిసె వేసుకుంటే.. వారిపై ప్రతాపం చూపి కూల్చేసే అధికార యంత్రాంగం.. పెద్దలు ఆక్రమిస్తే మాత్రం కన్నెత్తి చూడటం లేదు. వారిచ్చే ముడుపులు తీసుకొని.. అక్రమార్కులకు పచ్చజెండా ఊపేస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసినా.. తామేమీ విననట్లు.. తమకేమీ కనిపించనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ భూమిలో నిర్మించిన కట్టడాలు

విలువ రూ.5 కోట్లు పైమాటే..

ఏలూరులో వెంకటాపురం విలీన పంచాయతీ. ఇక్కడి ఎన్టీఆర్ కాలనీ నుంచి సుందరయ్య కాలనీకి వెళ్లే రోడ్డు సమీపంలో.. మామిడితోట దిగువన సుమారు అయిదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీన్ని కొందరు ఆక్రమించి ప్లాట్లు వేశారు. సెంటు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారు. నగరానికి దగ్గర కావడంతో.. ఇక్కడి ఎకరా భూమి రూ.కోటి పలుకుతోంది. అక్రమార్కులు రూ.5 కోట్లు విలువైన భూమిని ఆక్రమించి.. ప్లాట్లు వేసినా అధికారులు మిన్నకున్నారు.

రాజకీయ నేతల అండదండలు

ఆ ప్లాట్లు అమ్మేసి భారీగా సొమ్ము చేసుకున్నా.. రెవెన్యూ యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఆక్రమణదారుల వెనుక రాజకీయ నాయకుల అండదండలున్నట్లు సమాచారం. వారి నుంచి అధికారులు ముడుపులు తీసుకొని ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ ఆక్రమణలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులున్నట్లు తెలుస్తోంది. ఏలూరు అర్బన్ తహసీల్దార్ గాయత్రిని వివరణ కోరగా.. రెవెన్యూ సిబ్బందితో పరిశీలించి వాస్తవమని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

కొల్లేటి సంరక్షిణి.. శరణు శరణు

పెండ్లి కుమార్తెగా జలదుర్గామాత

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు ప్రాంత సంరక్షిణిగా ప్రఖ్యాతి గాంచిన పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులతో దేవస్థానం కోలాహలంగా మారింది. చలువ పందిళ్లలో మహిళలు పాల పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ ద్రవ్యాభిషేకం, పుష్పాలంకరణ హారతి, ధూప సేవ, బాలభోగం తదితర పూజలు చేశారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు

కల్యాణానికి సన్నాహాలు

పెద్దింట్లమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శనివారం జలదుర్గా సమేత గోకర్ణేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించి జలదుర్గామాతను పెండ్లి కుమార్తెగా అలంకరించారు. తణుకు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన ఉంగరాల కిశోర్, కాటూరి జగదీశ్ దంపతులు అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ చేశారు.

అరచేతిలో డిజిటల్ లైబ్రరీ

పుస్తక ప్రియులకు ఎన్‌డీఎల్ఐ యాప్

పాలకోడేరు, భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే

గ్రంథాలయాల్లో మీకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ లభించడం లేదా... దానికి ఎందుకు చింత. చరవాణి, ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్ అందుబాటులో ఉంటే చాలు పుస్తక ప్రపంచం అంతా మీ వద్దకే వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల డిజిటల్ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ లైబ్రరీలో ఉండే వేలాది పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన వాటిని డిజిటల్ రూపంలోకి మార్చి ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయం, ఎన్‌డీఎల్ఐ యాప్‌ను ఆవిష్కరించింది.

పాఠశాల, కళాశాల స్థాయి నుంచి ఇంజినీరింగ్, న్యాయ, వైద్య విద్య, సివిల్స్ కోర్సులు, నైపుణ్యం, పరిశోధన తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు, సమగ్ర సమాచారాన్ని డిజిటల్ లైబ్రరీలో సంక్షిప్తం చేశారు. అంతే కాకుండా దేశంలో వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్న విషయ నిపుణుల వీడియో పాఠాలు కూడా వీక్షించవచ్చు. సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు, ఇతిహాసం, రామాయణం, మహాభారతం వంటి గ్రంథాలను కూడా ఇట్టే చదివేయవచ్చు. అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో అందుబాటులో ఉంచారు.

ఇలా చూడండి..

డెస్క్‌టాప్ వినియోగించే పాఠకులు, వీక్షకులు ఎన్‌డీఎల్.ఐఐటీకేజీపీ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే పలు అంశాలు కనిపిస్తాయి. ముందుగా భాషను ఎంపిక చేసుకుని అనంతరం కావాల్సిన అంశంపై క్లిక్ చేసి చదువుకోవచ్చు. ఆయా అంశాలను డౌన్‌లోడ్ చేసుకుని కంప్యూటర్‌లో సేవ్ చేసుకోవచ్చు. ఇదే విధంగా ప్లేస్టోర్‌లో నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైప్ చేసి చరవాణిలో యాప్‌ను నిక్షిప్తం చేసుకోవచ్చు. చరవాణి నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకుని డిజిటల్ లైబ్రరీని వినియోగించుకోవచ్చు.

చిక్కదనం కోసం కృత్రిమ రంగులు
కాఫీ, టీ పొడి దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ఈనాడు-ఏలూరు: తినే ఆహారం నుంచి తాగే టీ, కాఫీల దాకా సర్వం కల్తీమయం చేసి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న వ్యాపారులపై ఉక్కుపాదం మోపడమే లక్ష్యంగా యంత్రాంగం కదులుతోంది. ఇటీవల రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నేతృత్వంలో శుక్రవారం ఏలూరు నగరంలో పలు టీ, కాఫీ పొడి దుకాణాలపై తనిఖీలు చేశారు. ఐదు బృందాలుగా నిర్వహించిన ఈ తనిఖీల్లో మూడు కాఫీ, టీ పొడి హోల్‌సేల్ విక్రేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో ఒకరు అసోం టీ పొడి బ్రాండ్ అని నమ్మించేలా స్థానికంగానే దాన్ని తయారుచేసి విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని గుర్తించారు. మరో వ్యాపారి రాజమహేంద్రవరం నుంచి టీ, కాఫీ పొడి హోల్‌సేల్‌గా తీసుకొచ్చి స్థానికంగా విడి విక్రయాలు చేస్తున్నారు. అందులో సింథటిక్ తదితరాలు కలిపి అమ్ముతున్నారని వాటి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మంచి రంగు, చిక్కదనం రావటానికి కృత్రిమ రంగులు కలిపినట్లు అనుమానించి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు నమూనాలు సేకరించారు. తూనికలు-కొలతల అధికారులు పాల్గొని తూకంలో తేడాలు గుర్తించారు. ఎమ్మార్పీ ధరలు, తయారీ తేదీలు లేవు. తేడాలు వస్తే ఫిర్యాదు చేయటానికి ఫోన్ నంబర్లు లేవు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని విజిలెన్స్ ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. సీఐలు ప్రసాద్‌కుమార్, గంగాభవానీ, ఎస్సైలు రంజిత్‌కుమార్, నాగరాజుతో పాటు ఆహార, తూనికలు-కొలతల అధికారులు పాల్గొన్నారు.

పదవీవిరమణ శుభాకాంక్షలు

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో వివిధ హోదాలలో ఉత్తమ సేవలందించి, అందరి మన్ననలు పొంది, నేడు (28-02-2026) పదవీ విరమణ చేయుచున్న శ్రీ గాల్లపల్లి శ్రీనివాసరావు గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి భావిజీవితం కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ...

శ్రీ గాల్లపల్లి శ్రీనివాసరావు - శ్రీమతి విజయశ్రీ గారు

పర్యవేక్షకులు, O/o కార్యనిర్వాహక ఇంజినీర్, పంచాయతీరాజ్ డివిజన్, భీమవరం

కుమారుడు: G.మహేష్, B.Tech Civil - కోడలు: శ్రీమతి జాహ్నవి, B.Tech CSE

కుమార్తె: A.తేజస్వి, B.Tech EEE - అల్లుడు: A.గోపిరామ్, M.Tech Civil

మనుమరాలు: తేవిషి నివేదిత, మనుమడు: శ్రీ ముకుంద అగస్త్యన్

అమృతమూర్తికి అశ్రునివాళి



మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి, చినతాడేపల్లి గ్రామ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటాయి. కైవల్యం పొందిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే. పిచ్చికల రాజారావు గారు

సర్పంచ్, చినతాడేపల్లి

జననం: 29-12-1955 మరణం: 18-02-2026

భార్య: పిచ్చికల సూర్యప్రభ

కుమారుడు: పిచ్చికల నాగవెంకట శ్రీనివాస్ B.E. (Civil), P.G.D.C. (Highways) కోడలు: తారాదేవి, B.C.A.

మనుమరాలు: పిచ్చికల శ్రేష్ఠ మనుమడు: పిచ్చికల శ్రేయష్

పెద్ద కుమార్తె: B.S. మాణిక్యాంబ అల్లుడు: B.S. శ్రీనివాసరావు, B.E (Civil), AMIE, LLB Advocate, దావణగెరె, కర్నాటక

మనుమడు: B.S. ప్రశాంత్, LLB, LLM, Ph.D Advocate, దావణగెరె, కర్నాటక - Dr.కొల్లి ప్రశాంత్ ENT Surgeon

మనుమరాలు: Advocate B.S. రమ్యగాయత్రి, LLB, LLM, Ph.D,

చిన్నకుమార్తె: కొమ్మిన శ్వేత అల్లుడు: కొమ్మిన రామకృష్ణ (రాము) Ex. LSCS Chairman, కొవ్వలి

మనుమరాండ్రు: కొమ్మిన లోహిత, కొమ్మిన వైష్ణవి

పెద్దకార్యం: ది.02-03-2026 సోమవారం తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును. సెల్: 94946 67999, 94945 66666, 99484 43175

(c) eenadu

ఆకులు కాలిపోతూ..

ఆదాయాలు బూడిదవుతూ

బ్యారన్ల దగ్గంతో నష్టపోతున్న పొగాకు రైతు

☛ సీతంపేటలో ఒక రైతుకు చెందిన బ్యారన్‌లో పైన వ్యాపించిన ఆకులు జారి మంటలు వ్యాపించడంతో మొత్తం పొగాకు అంతా కాలి బూడిదైంది. సుమారు రూ.3 లక్షలు రైతుకు నష్టం వచ్చింది.

☛ కన్నాపురంలో కూడా ఈ ఇటీవల ఒక బ్యారన్లో కర్ర జారి మంటలు చెలరేగి అందు లోని పొగాకు అంతా దగ్ధమైంది. సుమారు రూ.5 లక్షలు నష్టం సంభవించింది.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే

వర్జీనియా పొగాకు పంటను దక్కించుకో వడం రైతులకు అగ్ని పరీక్షగా ఉంది. బ్యారన్లలో ఆకు కాల్పు సమయంలో చిన్నపాటి పొరపాట్లతో పొగాకు దగ్ధమై రూ.లక్షల్లో నష్టపోవాల్సి వస్తోంది. ఏటా ఇదే విధంగా గ్రామాల్లో బ్యారన్లలో నిప్పు చెలరేగి పొగాకు బూడిదైన సంఘటనలు చాలానే ఉన్నాయి. జిల్లాలోని కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం లోని వేలం కేంద్రాల పరిధిలో 12వేల మంది రైతులు వర్జీనియా పొగాకు సాగు చేస్తున్నారు. 9,018 బ్యారన్ల వరకు అధికారికంగా ఉన్నాయి. ఇదిగాక అనధికారికంగా చాలా బ్యారన్లు నిర్మించారు. ప్రస్తుతం పొగాకు తోటలు పక్వానికి రావడంతో ఆకు రాల్చులు చేసి బ్యారన్లలో ఉడికిస్తున్నారు. పొగాకు క్యూరింగ్ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యంతో ఏటా దాదాపు 50 బ్యారన్లలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇలా ప్రమాదాలు చోటుచేసు కున్న సమయాల్లో సుమారు రూ.5 లక్షల నుంచి 8లక్షల వరకు నష్టపోతున్నారు.

బీమా లేక.. సహజంగా పొగాకు బ్యారన్ల నమోదు సమయంలోనూ, పొగాకు అమ్మకాల సమయంలోనూ బీమా సొమ్మును రైతుల నుంచి కట్టించుకుంటారు. అయితే కొందరు బీమా వర్తించే విధానంపై పూర్తిగా తెలుసుకోకపోవడం, దీంతో ప్రమాద సమయంలో పూర్తిగా నష్టపోతున్నారు. సరైన అవగాహన లేకనే బీమా చేయించడం లేదని చెబుతున్నారు.

నష్టాలు అరికట్టొచ్చు.. పొగాకు బ్యారన్ల కాలి పోయినప్పుడు జరిగే నష్టాలను రైతులు గుర్తించాలి. అదే బ్యారన్లకు బీమా చేయించుకుంటే చాలా వరకు నష్టాలను అరికట్టవచ్చు.
- శివకుమార్, వేలం నిర్వహణాధికారి, కొయ్యలగూడెం వేలం కేంద్రం

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలం కొత్త ఈదర గ్రామంలో రూ.9.31 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు.. మల్లిబోయినపల్లి - కొత్త ఈదర వరకు నిర్మించిన బీటీ రహదారి ప్రారంభోత్సవం, కొత్త ఈదరలో సీసీ, బీటీ రహదారులకు శంకుస్థాపన, కొత్త ఈదరలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు శంకుస్థాపన, కొత్త ఈదర - రావిచర్ల రహదారికి పనులకు శంకుస్థాపన మంత్రి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, గ్రామ సర్పంచి బెక్కం రాజగోపాలరావు, ఎంపీటీసీ సభ్యురాలు బెక్కం సుహాసిని, నాయకులు చిట్టేని శివరామకృష్ణ, శ్రీవాసరావు, కొల్లిపర సాంబశివరావు, దొండపాటి ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో భరోసా.. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధితో భరోసా లభిస్తుందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

కొత్త ఈదరలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న పార్థసారథి, పక్కన నాయకులు

బడిలో పాఠాలు.. బరిలో పతకాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వారంతా రోజూ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెబుతూ గృహిణిగా ఇంటి పనులు నిర్వర్తిస్తుంటారు. క్షణం తీరిక లేకపోవడంతో ఒత్తిడికి లోనవుతుంటారు. దాని నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తోంది. ఈ నెల 8 నుంచి 10 వరకు గుంటూరు వేదికగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో ఏలూరు జిల్లా మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆ మహిళల విజయప్రస్థానం వారి మాటల్లోనే..

25 ఏళ్ల తర్వాత

నా పేరు పి.లక్ష్మీ తులసి. విద్యార్థి దశ నుంచే ఆటలపై మక్కువ పెంచుకున్నా. జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించా. ఉపాధ్యాయురాలిగా మారిన తర్వాత క్రీడలకు దూరమయ్యా. ఉపాధ్యాయులకు క్రీడా సంబరాల్లో భాగంగా సుమారు 25 సంవత్సరాల తర్వాత మైదానంలో అడుగుపెట్టా. సమష్టి కృషితో త్రోబాల్‌లో ఏలూరు జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాను. క్రీడా ఉపాధ్యాయుల శిక్షణతో ఇది సాధ్యమైంది.

సంతోషంగా ఉంది

నా పేరు ఐ.జ్యోతి. ఎస్సీ టీగా ఏలూరులోని బీజీటీవీ నగరపాలక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచా. రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏలూరు జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపిన జట్టులో నేనుండటం సంతోషంగా ఉంది. ఒత్తిడిని దూరం చేయడానికి క్రీడా పోటీలను నిర్వహించడం శుభపరిణామం.

చిన్న పిల్లలైపోయాం

నా పేరు బి.వి.పద్మావతి. సోషల్ ఉపాధ్యాయురాలిగా ఏలూరులోని ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నా. ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నాలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి.. మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయిలో ఎన్నో ఎంపికల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి..ఏలూరు జట్టును రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిపి..పతకాలు సాధించడం సంతోషంగా ఉంది. క్రీడా పోటీలు జరిగినప్పుడు చిన్న పిల్లలైపోయాం.

నేత్రపర్వంగా శివ కల్యాణం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడైన భ్రమరాంబ మల్లేశ్వరస్వామి కల్యాణం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది. తొలుత ఆలయ ముఖ మండపంలో విశేషంగా అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు కల్యాణ క్రతువును ఘనంగా నిర్వహించారు. ముహూర్త సమయంలో జీలకర్రబెల్లం, తలంబ్రాలు, మాంగల్య ధారణ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు.

ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వోగా శోభ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్యశాఖ ఇన్‌ఛార్జి అధికారిణిగా శోభ నియమితులయ్యారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న అమృతం శనివారంతో ఉద్యోగ విరమణ చేయనున్నారు. దాంతో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శోభకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఈమె ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఏలూరు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరును మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. యువత గంజాయి, డ్రగ్స్ జోలికెళ్లొద్దని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ.. పిల్లల ప్రవర్తన ఎలా ఉందో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. తొలి దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. ఏఎస్పీ సూర్యచంద్రరావు, డీఎంహెచ్‌వో అమృతం, డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెట్రిసెల్వి చిత్రంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు..

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బోదకులు అధిక వేగం, మద్యం తాగి వాహనాలు నడపడాన్ని పూర్తిగా నియంత్రించాలన్నారు. రహదారి భద్రత నిబంధనలు మరింత సమర్థంగా అమలు చేయాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారులపై విద్యుద్దీపాలు వెలగడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని.. సమస్యను సత్వరం పరిష్కరించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో కొందరు విద్యార్థులు ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణిస్తున్నారని, వారిని నియంత్రించాలని దిశానిర్దేశం చేశారు. ఏఎస్పీ సూర్యచంద్రరావు, ఇన్‌ఛార్జి డీటీసీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వద్దు: ఎంపీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఏజెన్సీ, మెట్ట మండలాల ప్రజలకు వైద్యసేవలు అందించే జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రి విషయంలో అశ్రద్ధ వహించవద్దని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ సిబ్బందికి సూచించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రిని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాలసిస్ యూనిట్, రోగుల వార్డుల్లో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, కావాల్సిన పరికరాలు, వసతుల తదితరాలపై వైద్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించారు. అత్యవసర వేళల్లో మినహా మిగతా వేళలకు వైద్యులు ఆసుపత్రిలోనే వైద్యం అందించాలని కోరారు. అనంతరం జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ బేబీ రమణకు సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల, అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయాసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్

ఇంటర్ పరీక్షలకు 85 శాతం హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మొత్తం 42 కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వృక్షశాస్త్రం, చరిత్ర పరీక్షలు జరిగాయి. 85 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 3,197కి 2,707 మంది పరీక్ష రాశారు. 490 మంది గైర్హాజరయ్యారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

ఎడారిని తలపిస్తూ.. వేసవికి ముందే జడిపిస్తూ

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేసవికి ముందే పెదవాగు పరీవాహకంలోని పలు గ్రామాల్లో తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. వాగులో నీరు ఇంకిపోవడంతో దాదాపు 20 గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. బోర్లు, తాగునీటి పథకాలు పని చేయక చెలమలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎడారిని తలపిస్తూ.. పెదవాగు ప్రాజెక్టు కట్ట 2022 జులైలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తెగిపోయింది. ప్రాజెక్టులో నీటి నిల్వ లేకపోవడంతో పెదవాగులో నీటి ఎద్దడి తలెత్తింది. పరీవాహక భూగర్భ జలాలు అడుగంటిపోయి కమ్మరిగూడెం నుంచి వేలేరుపాడు వరకు తాగునీటి పథకాల నుంచి నీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. అల్లూరినగర్, కమ్మరిగూడెం, సొండెగొల్లగూడెం, ఒంటిబండ, ఊట గుంపు, రామవరం, విప్పలగుంపు, రెడ్డిగూడెం, కోయమాదారం గ్రామాల గిరిజనులు కాలినడకన వెళ్లి చెలమ నీటిని పట్టుకుంటున్నారు. వాగుకు ఇరువైపులా పంటలు సాగు చేస్తున్న రైతులు 20 నుంచి 30 అడుగుల గుంతలు తవ్వి నీటిని మళ్లిస్తుండటంతో వేసవిలో నీటి ఎద్దడి ఎక్కువయ్యేలా ఉంది. వాగులో నీరు లేకపోవడంతో చేతి పంపుల్లోనూ నీరు రావడం లేదు.

నీరు పారని పెదవాగు

నీటిని పట్టుకుంటున్న అల్లూరినగర్ గిరిజనులు

యుద్ధప్రాతిపదికన చర్యలు..

పెదవాగు పరీవాహక గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాం. పనిచేయని చేతి పంపులకు మరమ్మతులు, కొత్తగా బోర్లు వేయించడంతో పాటు ఇతర నీటి వనరులపై దృష్టి సారించాం. - ఎంపీడీవో ఎం.శ్రీహరి

యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు సాగులో రైతులు తగిన యాజమాన్య పద్ధతులు, మెలకువలు పాటించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని పొగాకు బోర్డు ప్రాంతీయ మేనేజర్ (రాజమహేంద్రవరం) జె.సురేంద్రకుమార్ సూచించారు. బుట్టాయగూడెం మండలం దొరమామిడి, కోటనాగవరం, ముప్పినవారిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. సాగులో ఉన్న పొగాకు తోటలు, బ్యారన్లలో ఉడికించిన పొగాకును పరిశీలించారు. రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెల్చాలన్నారు. బ్యారన్లలో గాలి ప్రసరణ బాగా జరిగేలా కర్రలు ఉంచుకోవాలన్నారు. ఉడికించే సమయంలో తగిన సంఖ్యలో మాత్రమే కర్రలను ఎక్కించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రేడింగ్‌లో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం పర్యవేక్షణ అధికారి వై.ప్రశాంత్, జీలుగుమిల్లి ఎన్ఐఆర్‌సీఏ కేంద్రం ప్రధాన అధికారి వెంకట సుబ్బయ్య, సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్ కాకర్ల చంద్రశేఖర్, పొగాకు రైతు సంఘం ప్రతినిధి పోలిన సుబ్రహ్మణ్యం, ఐటీసీ మేనేజర్ ఆదర్ష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

దొరమామిడిలో ఉడికించిన పొగాకును పరిశీలిస్తున్న జె.సురేంద్రకుమార్

చోరీ కేసులో నిందితుడికి రిమాండ్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంటి తలపులు పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేసిన నిందితుడికి న్యాయస్థానం రిమాండ్ రిమాండ్ విధించింది. అధికారుల కథనం మేరకు.. ఏలూరు బాలయోగి వంతెన ప్రాంతంలో నివాసముంటున్న ఏడిద రూప్‌చంద్ ఈ నెల 24న రెండో పట్టణంలోని స్వాతి టవర్స్ సమీపంలోని ఓ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లాడు. నానుతాడు, మంగళసూత్రాలు అపహరించాడు. బాధితుల ఫిర్యాదుతో ఎస్సై బి.ఎం.వి.రాజా తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. రూప్‌చంద్ చోరీకి పాల్పడినట్లు నిర్ధారించుకొని శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. అతడికి న్యాయమూర్తి పద్నాలుగు రోజుల రిమాండ్ విధించారు.

వల్లభనేని వంశీ కేసు విచారణ 3కు వాయిదా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాల్సి ఉన్న నేపథ్యంలో కేసు పూర్వపరాలను తెలుసుకునేందుకు వచ్చినట్లు తెలిసింది. పోలీసులు క్రైమ్ నంబరు 208-19కు సంబంధించి ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంది. న్యాయమూర్తి కె.శ్రావణి ఈ కేసును పరిశీలించి మార్చి 3వ తేదీకి వాయిదా వేశారు. 2న మరో కేసులో న్యాయస్థానానికి హాజరు కావాల్సి ఉంది.

నూజివీడు కోర్టు బయట మద్దతుదారులతో వంశీ

గ్యాస్ ప్రమాద ఘటనలో మరో మహిళ మృతి

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో నాలుగు రోజుల కిందట జరిగిన గ్యాస్ ప్రమాద ఘటనలో మరో మహిళ మృతి చెందారు. ఈ ఘటనలో తల్లీకుమార్తెలు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నెల 24న మధ్యాహ్నం ఉండి చిక్కాలవీరన్ననగర్‌లో మాసాబత్తుల లక్ష్మి నివాసంలో లీకవుతున్న వంట గ్యాస్‌ను సరిజేసే క్రమంలో సిలిండర్ ఎగిసిపడి మంటలు వ్యాపించిన ఘటనలో లక్ష్మి(58), ఆమె తల్లి ఒగ్గు సుబ్బాయమ్మ(70), వియ్యపురాలు ఇమ్మంచి జయ, గ్యాస్ డెలివరీ బాయ్ తాడిచర్ల ప్రసాద్ తీవ్ర గాయాలపాలయ్యారు. తొలుత భీమవరం, ఆ తరువాత విజయవాడ ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రులను తరలించి వైద్యసేవలందిస్తున్నారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన వృద్ధురాలు సుబ్బాయమ్మ 24వ తేదీ రాత్రి మృతిచెందారు.

ప్రాణాలొదిలిన తల్లీకూతుళ్లు.. విజయవాడలో చికిత్స పొందుతున్న మాసాబత్తుల లక్ష్మి కోలుకోలేక గురువారం రాత్రి మృతిచెందారని ఎస్సై నసీరుల్లా తెలిపారు. 25 రోజుల కిందటే ఆమె కంటికి శస్త్ర చికిత్స చేయించుకోవడంతో పరామర్శించడానికొచ్చిన తల్లి సుబ్బాయమ్మ గ్యాస్ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. కుమార్తె లక్ష్మి కూడా మృతిచెందారు. తల్లీకుమార్తె మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇదే ప్రమాదంలో చిక్కిన తీవ్రగాయాలపాలైన గ్యాస్ డెలివరీ బాయ్ తాడిచర్ల ప్రసాద్, లక్ష్మి వియ్యపురాలు ఇమ్మంచి జయ విజయవాడలో వైద్యసేవలు పొందుతున్నారు. ప్రసాద్, జయల పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని పోలీసులు తెలిపారు.

కరిగిపోతున్న బంగారు కలలు

నూజివీడు, న్యూస్‌టుడే

వేధింపులతో తనువు చాలిస్తున్నారు

★ ఆగిరిపల్లిలో ఇంజినీరింగ్ పూర్తయిన ఓ యువతి హైదరాబాద్‌కు చెందిన యువకుడితో మూడేళ్ల కిందట వివాహమైంది. కొన్ని రోజులు ఇద్దరు బాగానే ఉన్నారు. వారికి సంతానం కలిగినతర్వాత ఇద్దరి మధ్య ఘర్షణ వచ్చింది. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేయగా సయోధ్య కుదిరింది. యువతి భర్త వద్ద కెళ్లిన పది రోజుల తర్వాత యువకుడి కుటుంబ సభ్యులు కలిసి యువతిని హత్య చేశారు. వరకట్న వేధింపులతో హత్య చేశారని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో.. భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

వరకట్నం తీసుకోవడం చట్టరీత్యా నేరం. కానీ ఇప్పటికీ ఈ సామాజిక రుగ్మత కొనసాగుతూనే ఉంది. నిత్యం ఏదో ఒకచోట మహిళలు వరకట్న వేధింపులకు బలవుతూనే ఉన్నారు. ఇందులో కొందరు హత్యకు గురవుతున్నారు. మరికొందరు అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నూజివీడు డివిజన్‌లో గత మూడేళ్లలో 121 వరకట్న వేధింపుల కేసులు నమోదయ్యాయి. యవ్వన దశను దాటి కోటి ఆశలతో వివాహ జీవితంలోకి అడుగుపెట్టిన బంగారు తల్లుల కలలు కరిగిపోతున్నాయి.

మనస్పర్థలకు ఇవే మూలం.. సరదాగా సాగే సంసారంలో భార్య, భర్తలు మధ్య చిచ్చు పెడుతున్నవి ప్రధానంగా వివాహేతర సంబంధాలు, భార్య, పిల్లల్ని వదిలేసి తిరిగే భర్తలు, నిత్యం మద్యం మత్తులో మునిగి భార్య, పిల్లల్ని వేధించటం, వరకట్న వేధింపులు, ఇరువైపుల కుటుంబసభ్యుల అనవసరమైన జోక్యం తదితరాలు.

ఇంట్లో చెప్పుకోలేక.. 'నాన్నకు చెబితే ఏమంటారో..? అమ్మకు తెలిస్తే తట్టుకోగలదా! సమాజం నన్ను ఎలా చూస్తుందో అనే భయాలే ఆమె గొంతును నొక్కేస్తున్నాయి. శక్తి బృందాన్ని సంప్రదించాలనే ధైర్యమే ఉండటం లేదు.

పిల్లలతో మాట్లాడాలి..

తల్లిదండ్రులు వారి పిల్లలను వివాహాల అనంతరం వారి వైవాహిక దాంపత్యం ఎలా సాగుతుందో కనిపెట్టాలి. పిల్లలతో రోజూ పది నిమిషాలైనా మాట్లాడి వారి ఆలోచనలు తెలుసుకోవాలి. ఏదైనా ఇబ్బంది ఉంటే సరి చేయడానికి ప్రయత్నించాలి.
- పి.విజయకుమారి, ఐసీడీఎస్ సీడీపీవో, నూజివీడు

వేధిస్తే.. జైలు శిక్ష తప్పదు..

పోలీసు అధికారులు.. మానసిక నిపుణుల పర్యవేక్షణలో భార్య, భర్తలకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇస్తున్నాం. దీంతో 30-40 శాతం మంది జంటలు కలిసిపోతున్నారు. వరకట్నం, మద్యం మత్తు, వివాహేతర సంబంధాలతో భార్యను చిత్రహింసలు పెడుతున్నట్లు గుర్తిస్తే జైలుకు వెళ్లక తప్పదు.
- కేవీవీఎన్‌వీ ప్రసాద్, డీఎస్పీ, నూజివీడు

వీఆర్వోల ఫిర్యాదులపై ఇన్‌ఛార్జి ఆర్డీవో విచారణ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం తహసీల్దారు చలపతిరావు తమను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని మండలంలో పలువురు వీఆర్వోలు చేసిన ఫిర్యాదులపై జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జి ఆర్డీవో ఐ.కిశోర్ శుక్రవారం విచారణ నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, పలువురు సిబ్బందిని విచారించారు. అనంతరం పలువురు అర్జీదారులు ఇన్‌ఛార్జి ఆర్డీవోను కలిసి తమకు ధ్రువపత్రాలు సకాలంలో ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతూ తహసీల్దారు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంజా ప్రణీత్ అనే బాలుడికి కుల ధ్రువీకరణ పత్రం జారీకి కోర్టు, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు మహిళలు కూడా తమ ఆవేదన వెలిబుచ్చారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని ఇన్‌ఛార్జి ఆర్డీవో తెలిపారు.

కిశోర్‌కు తమ ఆవేదన చెబుతున్న బాధితులు

నియంత్రిక పేలడంతో రైతు మృతి

కామవరపుకోట, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రిక పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడిన కౌలు రైతు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన కామవరపు కోటలో జరిగింది. బంధువుల వివరాల మేరకు.. గ్రామంలోని నాయకులపేటకు చెందిన బింగి రామకృష్ణ కౌలు వ్యవసాయం చేస్తుంటారు. సోమవారం మొక్కజొన్న చేనులో పంటను పాడు చేస్తున్న పక్షులను తోలుతుండగా సమీపంలోని నియంత్రిక పేలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన సమీప పొలాల్లోని రైతులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శవపరీక్షల అనంతరం మృతదేహన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, స్థానికులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

ఈఎస్ఐ వైద్యం కావాలా.. విజయవాడ వెళ్లండి!

10వేల మంది కార్మికులకు అందని సేవలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో పదేళ్ల కాలంలో పదుల సంఖ్యలో పరిశ్రమలు వచ్చాయి. వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు సరైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వారి వేతనంలో ఈఎస్ఐ కంట్రిబ్యూషన్‌ను కట్ చేసుకుంటుంది. 2016 నుంచి ఇక్కడ నుంచి 10వేల మంది కార్మికులు ఈఎస్ఐ చెల్లిస్తున్నారు. వీటి కింద అత్యవసర సమయాల్లో, వైద్య చికిత్సలు పొందాలంటే మాత్రం సుమారు 80 నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు వెళ్లాల్సి వస్తుంది. వైద్యం కోసం రెండు, మూడు రోజులు సెలవు పెట్టాల్సి వస్తోంది. దీంతో స్థానిక, గుడివాడ, ఏలూరు ఆసుపత్రుల్లో నగదు చెల్లించి వైద్యసేవలు పొందుతున్నారు. ఈఎస్ఐ చెల్లించినా సేవలు అందడం లేదని కార్మిక, ఉద్యోగుల కుటుంబాలు వాపోతున్నారు.

ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరైనా..

ముదినేపల్లిలో ముగ్గురు వైద్యులతో ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరై మూడేళ్లు గడుస్తోంది. 2023లో కేంద్ర ప్రభుత్వం డిప్యూటీ సివిల్ సర్జన్, ఇద్దరు సివిల్ అసిస్టెంటు సర్జన్లతో పాటు 18 పలు పోస్టులను మంజూరు చేసింది. అయితే డిస్పెన్సరీ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం గానీ, భవనంగానీ చూపాలని రెవెన్యూ శాఖకు ఉత్తర్వులు ఇచ్చారు. మూడేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.

కనీసం అద్దె భవనంలోనైనా..

నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యేవరకు కనీసం అద్దె భవనాల్లోనైనా డిస్పెన్సరీ నిర్వహించాలని పరిశ్రమల యాజమాన్యాలు, కార్మిక సంఘాలు కోరుతున్నాయి. దీని ద్వారా ఈఎస్ఐ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వారు వాపోతున్నారు. మంత్రులు, అధికారులకు ఇప్పటికి అనేక సార్లు వినతిపత్రాలు అందించారు. కలగా మారిన ఈఎస్ఐ ఆసుపత్రిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

కార్మికులు ఇబ్బంది పడుతున్నారు..

ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నా అందుబాటులో వైద్యం లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ వెళ్తేగాని వైద్యం అందడం లేదు. ఇప్పటికే అనేక సార్లు మంత్రులకు, అధికారులకు కార్మికుల తరుపున వినతిపత్రాలు అందించారు. స్థల సేకరణ, భవన నిర్మాణం పూర్తయ్యేవరకు కనీసం అద్దె భవనంలో నిర్వహించినా ప్రయోజనం ఉంటుంది. - లింగారెడ్డి చౌదరి, హెచ్‌ఆర్, గ్రోవెల్ పరిశ్రమ

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

ఆచంట సెంటర్ - అన్ని వసతులు గల 2BHK ఈశాన్యం ఫ్లాట్ (1100 sqft) అమ్మకమునకు కలదు. ✆ 9908413136

LAND FOR SALE

ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

JOBS

Wanted Pharma.D, B.Sc. Nursing ANM, GNM Staff to work in reputed hospital in Bhimavaram with attractive Salaries. Cont: 93982 32949.

పాలకొల్లులో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ నందు ★సేల్స్ ఆఫీసర్స్ ★ సేల్స్ మేనేజర్స్‌గా పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. Fresh/Exp. Qul: 10th to డిగ్రీ. 86398 28914

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

Hydలో క్యాటరింగ్ నందు హెల్పర్లుగా పనికి భార్యభర్తలు (జీ॥ 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.80 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి మొత్తం 27 మంది విద్యార్థులు హాజరు కాగా.. పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. వారిని కరస్పాండెంట్ వి.రఘుకుమార్, ప్రధానాచార్యురాలు పి.సాయికుమారి శుక్రవారం అభినందించారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. ఏలూరు నగరానికి చెందిన వెలిచేటి వీర వెంకట హనుమంతరావు నగదును ఆలయ కార్యాలయంలో శుక్రవారం జమ చేశారు. ఈ సందర్భంగా ఏఈవో దుర్గారావు దాత దంపతులను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

దాత దంపతులకు పత్రం అందజేస్తున్న ఏఈవో దుర్గారావు

పది రోజులైంది.. పట్టనంది!

గణపవరం చిన్న వంతెన సమీపంలో పైపులైన్ మరమ్మతులకు ఏడడుగుల గుంత ఇటీవల తవ్వారు. పైపులైన్ బాగు చేసి పది రోజులైనా.. నేటికీ గుంత పూడ్చలేదు. రాత్రివేళ పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిపడి గాయాల పాలవుతున్నారు. - న్యూస్‌టుడే, గణపవరం

పునాది వేశారు.. నిర్మాణం మరిచారు

పెదపాడు మండలం అప్పనవీడు అంగన్‌వాడీ కేంద్రం సమీపాన 2012లో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మెరక తోలి పిల్లర్లు వేసి వదిలేశారు. ప్రస్తుతం పునాది చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి.. అపరిశుభ్రంగా ఉంటోంది. - న్యూస్‌టుడే, అప్పనవీడు(పెదపాడు)

కాలువ నిర్మించక.. మురుగు కదలక

నిడమర్రు ప్రాథమిక పాఠశాల సమీప వీధిలో సీసీ రోడ్డు నిర్మించారు. డ్రెయిన్లు ఏర్పాటు చేయకపోవడంతో.. మురుగు దారిపైకి వస్తోంది. స్థానికులు మురుగులోనే నడుచుకుంటూ ఇళ్లకెళ్తున్నారు. సమస్యను పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి సంజీవరావు తెలిపారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

పాదులు పెరిగి.. అంతరాయం కలిగి!

ఏలూరు అశోక్‌నగర్‌లోని మోతేవారితోట ఎనిమిదో రోడ్డులో విద్యుత్తు స్తంభానికి పిచ్చిమొక్కల తీగలు, పాదులు ఏపుగా అల్లుకుపోయాయి. చిన్నపాటి గాలి వీచినా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. మూగజీవాలు అటువైపు వెళితే ప్రమాదం జరిగే అవకాశముంది. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

దారిలా.. ప్రయాణమెలా

పెదవేగి మండలం కూచింపూడి నుంచి న్యాయంపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. కి.మీ.ల మేర గుంతలు పడటంతో.. రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. - న్యూస్‌టుడే, న్యాయంపల్లి(పెదవేగి)

బాధితులతో సఖ్యతగా మెలగండి: ఎస్పీ

సూచనలిస్తున్న ప్రతాప్ శివకిశోర్

దెందులూరు, న్యూస్‌టుడే: న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కొచ్చే బాధితులతో సఖ్యతగా మెలగాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. స్థానిక పోలీసుస్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. స్టేషన్ కార్యకలాపాలు, దస్త్రాల నిర్వహణ, పరిసరాల శుభ్రత తదితరాలను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో నమోదైన అన్ని కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయ సహాయక్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సున్నిత ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సీఐ రాజశేఖర్, ఎస్సై శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

కలలు కల్లలయ్యాయి.. కన్నీళ్లు మిగిలాయి!

నిడమర్రు గ్రామీణం, ఉంగుటూరు- న్యూస్‌టుడే: వారి కలలు కల్లలయ్యాయి. కన్నీళ్లే తోడయ్యాయి. రోడ్డు ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి ఆ కుటుంబాలు అల్లాడుతున్నాయి. ఉంగుటూరు నియోజకవర్గంలో పలు చోట్ల చోటుచేసుకున్న ఘటనల్లో పెద్ద దిక్కు కోల్పోయి తల్లడిల్లుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యులను కదిలిస్తే చాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాలు

దయనీయ స్థితిలో..

నా పేరు పెండ్ర తిరుపతమ్మ. మాది ఉంగుటూరు మండలం కైకరం. స్థానిక చెరువు గట్టున చిన్నపాటి పాక వేసుకొని నివాసముంటున్నా. ఆర్నెల్ల కిందట వరకు భర్త చిరంజీవి(40), కుమారుడు నాగరాజు, కుమార్తె గంగోత్రితో హాయిగా బతికేదాన్ని. గతేడాది ఆగస్టు 5న నా భర్త తన యజమానితో కలిసి ద్విచక్ర వాహనంపై పొలం నుంచి ఇంటికి బయల్దేరారు. మార్గం మధ్యలో ప్రైవేటు అంబులెన్స్ ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. భర్త మరణంతో కుటుంబ బాధ్యత నాపై పడింది. దశదిన కర్మకు చేతిలో చిల్లిగవ్వలేక అప్పు చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పూట గడవడం కష్టంగా మారింది. ఓవైపు అప్పు తీర్చాలి.. మరోవైపు పిల్లలను పోషించాలి. శాయశక్తుల శ్రమిస్తూ ఇద్దరు బిడ్డలకు ఓ దారి చూపేందుకు ప్రయత్నిస్తున్నా.

కొడుకు మృతితో విషాదం

నా పేరు ఈబుచర్ల మహంకాళి. మాది నిడమర్రు గ్రామం. నాకు 70 ఏళ్లు నిండాయి. నా కుమారుడు ఈబుచర్ల రవికిశోర్‌తో కలిసి జీవించేదాన్ని. రోజూ కూలి పనికెళ్లి నన్ను పోషించేవాడు. నన్ను కంటికి రెప్పలా చూసుకునేవాడు. రొయ్య పిల్లలకు మేత తీసుకొస్తూ.. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపాన గతేడాది సంభవించిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ చనిపోయాడు. నన్ను ఒంటరి చేసి వెళ్లిపోయాడు. చెట్టంత కొడుకు మృతిని జీర్ణించుకోలేక పోతున్నా. నాకంటూ ఎవరూ లేకుండా ఒంటరిగా జీవిస్తున్నా. ఈ కష్టం పగవాళ్లకు కూడా రాకూడదు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ?దక్షిణపు వీధిలోని వెంకన్న చెరువు సమీపంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించి అపరిశుభ్రం చేస్తున్నాయి. పందులు పట్టించి దూరంగా తరలించాలి. - రామకృష్ణ

✔ పందుల పెంపకందారులకు నోటీసులిస్తాం. స్పందించకుంటే పందులను పట్టి దూరంగా తరలిస్తాం. - శివారెడ్డి, ఉప కమిషనర్

దెందులూరు, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెంలో వ్యాయామ విద్య కళాశాల సమీప రోడ్డు పక్కన చెత్త నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - నాగరాజు

✔ సిబ్బందిని పంపి చెత్త తొలగింపజేస్తాం. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. - స్టానిస్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

పెదపాడు, న్యూస్‌టుడే: ? అమృతలింగంపేట వద్ద గోగుంటకెళ్లే సప్లయ్ ఛానల్ వద్ద ర.భ.శా. రోడ్డు గోతులు పడింది. రాత్రివేళ చోదకులు గోతులు గమనించక వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. - శేఖర్, వాహనదారుడు

✔ సమస్య నా దృష్టికి రాలేదు. రోడ్డును పరిశీలించి గోతులు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - శేషు కుమార్, ర.భ.శా. ఏఈ

రైతుల అభ్యున్నతికి కృషి: చింతమనేని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. లక్ష్మీపురం మార్కెట్ యార్డులో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లక్ష్మీపురం మార్కెట్ యార్డులో రూ.20 లక్షలతో ట్యాంకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరో రూ.27 లక్షలతో ప్రహరీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ ఛైర్ పర్సన్, మాజీ ఛైర్మన్, జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, విజయవాడ కనకదుర్గమ్మ ట్రస్టు బోర్డు సభ్యురాలు మోరు శ్రావణి తదితరులు పాల్గొన్నారు. ● లక్ష్మీపురం మార్కెట్ యార్డులో కోకో రైతులతో ఎమ్మెల్యే ప్రభాకర్ సమావేశమై మాట్లాడారు. కోకో సాగుకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. రూ.100 కోట్లతో కోకో సిటీని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి షాజా నాయక్, ఇన్‌ఛార్జి ఆర్డీవో దేవకీదేవి, సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ, సుధ, శివమణి తదితరులు పాల్గొన్నారు.

జనసేనాని ఆశయాలు సాధిద్దాం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయ సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక 48వ డివిజన్‌కు చెందిన సుమారు వంద మందికి పైగా మహిళలు శుక్రవారం జనసేనలో చేరారు. వారికి అప్పలనాయుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. నాయకులు పండు, వాణిశ్రీ, సాయి తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కండువా వేస్తున్న అప్పలనాయుడు

కొనసాగిన అంగన్‌వాడీల దీక్షలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేపీ రమణ, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుందరయ్య తదితరులు మద్దతు ప్రకటించారు.

కొలువులకు దరఖాస్తుల ఆహ్వానం

దెందులూరు: గోపన్నపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన పాఠాలు బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రధానాచార్యులు భూరసింగ్ మీనా తెలిపారు. అభ్యర్థులు మార్చి 17లోపు దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలోని పంతొమ్మిదో డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సుందరయ్య కాలనీ కమిటీ గౌరవాధ్యక్షుడు సోమయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భానుప్రతాప్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సుందరయ్య కాలనీ నుంచి కొత్తూరు ఇందిరమ్మ కాలనీకెళ్లే తోటగట్టు రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కొందరు ఆకతాయిలు మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వి.శంకర్రావు, రాజు, నాయకులు చల్లా వెంకన్న, ఏఎస్ రెడ్డి, కె.రాము, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న సభ్యులు

నాయకత్వ లక్షణాల పెంపునకు 'ప్రేరణ'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి మార్చి 23న ప్రేరణ-2026 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జునుడు తెలిపారు. కళాశాలలో ఆ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణలు, సోషియో ఎకనమిక్ ఇంపాక్ట్ తదితరాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. విద్యా సంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు హరిరామకృష్ణరాజు, ప్రధానాచార్యుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, పోణంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వైనతేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన పోణంగి గ్రామ సర్వే నెం. 424/3, 425, 427 లలోయ. 5-95 సెంట్లు వ్యవసాయ భూమిని తమ సొంత ఖర్చుతో చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచుకొనే లైసెన్సు హక్కు 2026-27 నుండి 2032-33 అనగా 6 సం॥లకు లైసెన్సు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ది. 16-03-2026వ తేదీ ఉదయం 10-00 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో శ్రీ వైనతేశ్వర స్వామి వారి ఆలయం, పోణంగి గ్రామం నందు బహిరంగ వేలం పాట జరుపబడును. కావల్సినవారు ఈ క్రింది విధంగా ధరావతులు కట్టి పాటలో పాల్గొనవలెను.

S. No.	గ్రామం	R.S. No.	విస్తీర్ణం య. సెం.	ధరావతు సొమ్ము	బహిరంగ వేలం తేదీ, సమయం, ప్రదేశం
1	పోణంగి గ్రామం	424/3 425 427	5.95	రూ. 30,000/-	శ్రీ వైనతేశ్వర స్వామివారి దేవస్థానం, పోణంగి వద్ద ది. 16-03-2026 ఉ. 10.00 గంటలకు

పోణంగి
తేది: 27-2-2026

సం/- కార్యనిర్వహణాధికారి
98666 52962



ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కపుల్ ఫ్రెండ్లీ
అంబిక మినీ	హే బల్‌వంత్
సాయి బాలాజీ	విష్ణు విన్యాసం
బాలాజీ	అతడు
సత్యనారాయణ 1	సన్ ఆఫ్
సత్యనారాయణ 2	బూకి
సత్యనారాయణ 3	నవాబ్ కేఫ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఉత్తిత్తి హీరోలు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	సీతా పయనం
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఫంకీ
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	విష్ణు విన్యాసం

స్వయం ఉపాధి.. ఆర్థిక పెన్నిధి!

దెందులూరు, న్యూస్‌టుడే

మహిళల స్వయం ఉపాధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వారిని చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అడుగులేస్తోంది. ఆర్థికంగా అబివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తోంది. అతివలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాలు సాగిస్తున్నారు. క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నారు. ఓవైపు కుటుంబ పోషణకు అండగా నిలుస్తూ.. మరోవైపు పిల్లల చదువుకు తోడ్పాటునిస్తున్నారు. తమ సంపాదనలో కొంత మొత్తాన్ని భవిష్యత్తు అవసరాలకు దాచుకుంటున్నారు. దెందులూరు మండలానికి చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులపై కథనం.

ప్రతినెలా రూ.20 వేలు ఆదాయం

నా పేరు వేమన గంగాభవాని. నాది గోపన్నపాలెం. బ్యాంకు అనుసంధాన రుణం రూ.2 లక్షలు తీసుకున్నా. ఆ సొమ్ముతో పండ్ల రసాల దుకాణం ప్రారంభించా. ఖర్చులన్నీ పోను నెలకు రూ.20 వేలు ఆదాయం వస్తుంది. స్త్రీ నిధి నుంచి రూ.50 వేలు తీసుకొని వ్యాపారాన్ని వృద్ధి చేస్తున్నా. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా.

మండల వివరాలిలా..	సంఘాలు:	సభ్యులు:	బ్యాంకు అనుసంధాన రుణాలు:	స్త్రీ నిధి: రూ.5 కోట్లు
	1,678	16,780	రూ.40 కోట్లు	ఉన్నతి: రూ.40 లక్షలు

బ్యాంకు రుణాలతో ఉన్నతి దిశగా అడుగులు

మరికొందరికి పని కల్పిస్తూ..

నా పేరు కూనపరెడ్డి భార్గవి. మాది గాలాయిగూడెం. బ్యాంకు నుంచి రూ.2 లక్షలు రుణం తీసుకొని కుట్టు దుకాణం ప్రారంభించా. తాజాగా మరో రూ.లక్ష తీసుకుని దుకాణం విస్తరించా. తద్వారా మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నా. ఏపీఎంఎఫ్ఎంఈ పథకం కింద రూ.5 లక్షల రుణం తీసుకొని కొత్త కుట్టు మిషన్లు కొనేందుకు ప్రయత్నిస్తున్నా.

కుటుంబానికి ఆసరా

నా పేరు మోర్ల రమాదేవి. గాలాయిగూడెంలో నివాసముంటున్నా. బ్యాంకు రుణంతో ఎండు చేపల వ్యాపారం నిర్వహిస్తున్నా. నెలకు రూ.15 వేలు ఆదాయం వస్తోంది. బ్యాంకు వాయిదాలు సక్రమంగా చెల్లిస్తూ.. కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నా. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేశా. స్త్రీ నిధి నుంచి రుణం తీసుకుని హోల్‌సేల్ వ్యాపారంగా విస్తరించాలన్న లక్ష్యంతో ఉన్నా.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చాటపర్రు విద్యుత్తు సెక్షన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, కొమడవోలు, కోటేశ్వర దుర్గాపురం, మాధవాపురం చెరువుల్లో 11 కేవీ తీగల మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. ఆయా ప్రాంతాలకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు ఉండదని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ● పోణంగి విద్యుతు ఉపకేంద్రంలో వార్షిక మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ తెలిపారు. పోణంగి రోడ్డు, ఈనాంకుంట, శ్రీనగర్, వైఎస్సార్ కాలనీ ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

● సాయినాథ్ నగర్, చొదిమెళ్ల ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు అంబేడ్కర్ తెలిపారు. ఆర్టీవో కార్యాలయం, రాజరాజేశ్వరి నగర్, సాయినాథ్ నగర్, భాగ్యనగర్, కండ్రికగూడెం కూడలి, బాలాజీ నగర్, తాపీమేస్త్రీ కాలనీ, టైటస్ నగర్, చంద్రగుప్తా కాలనీ, ద్వారకానగర్, లంకపేట, కుమ్మరిరేవు, పుష్పలీలానగర్, స్లీపవెల్ ప్రాంతాలకు విద్యుత్తు ఉండదని ఆయన పేర్కొన్నారు.

పెదపాడు: ఏపూరు, కొక్కిరపాడు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

ఈఎస్ఐతో బహుళ ప్రయోజనాలు

సూచనలిస్తున్న బ్రాంచి మేనేజరు లక్ష్మీబాబు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఈఎస్ఐతో కార్మికులకు బహుళ ప్రయోజనాలుంటాయని ఈఎస్ఐసీ ఏలూరు బ్రాంచి మేనేజరు కె.లక్ష్మీబాబు అన్నారు. స్థానిక కార్యాలయంలో కార్మిక రాజ్య బీమా సంస్థ 75వ వార్షికోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈఎస్ఐపై కార్మికులకు అవగాహన కల్పించడానికి మార్చి 10 వరకు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మిక సంఘ నాయకుడు బి.సోమయ్య మాట్లాడుతూ.. కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయం కల్పించాలన్నారు. పురపాలక పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు

పెదపాడు: మాట్లాడుతున్న డీఈ గనిరాజు

పెదపాడు, న్యూస్‌టుడే: చిన్నపాటి సాగునీటి చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జలవనరుల శాఖ డీఈ పి.గనిరాజు సూచించారు. విజ్ఞప్తి చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో చిన్నపాటి సాగునీటి సంఘాల ఛైర్మన్లు, సభ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి అధ్యక్షత వహించారు.

ఉంగుటూరు: చిన్నపాటి నీటి వనరుల్లో ఆక్రమణలు తొలగించి, నిల్వ సామర్థ్యం పెంచాలని డ్వామా ఏపీడీ ఆర్.విక్టర్ సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో చిన్నపాటి నీటి సంఘాల అధ్యక్షులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు.

రైలు ఢీకొని మహిళ మృతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. దెందులూరు, భీమడోలు స్టేషన్ల ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలి వివరాలు తెలియరాలేదు. స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు ఏలూరు జీఆర్పీ ఎంఎస్ఎన్ ప్రసాద్ ప్రమాద స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ విల్సన్

శిరస్త్రాణం భారంగా భావించొద్దు

భీమడోలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణాన్ని భారంగా భావించవద్దని సీఐ యు.జె.విల్సన్ అన్నారు. స్థానిక పూళ్ల కూడలిలో శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. శిరస్త్రాణం ధరించని చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సుమారు 60 మంది ద్విచక్ర వాహనదారులతో అక్కడికక్కడే శిరస్త్రాణం కొనుగోలు చేయించారు.

నిరంతర నిఘాతో నేరాల నియంత్రణ

ఏలూరు గ్రామీణ: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని రెండో పట్టణ సీఐ అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక తాపీమేస్త్రీ కాలనీలో శుక్రవారం రెండో పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానితుల వివరాలు సేకరించారు. సరైన పత్రాల్లేని మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

శుభ్రతతో వ్యాధులు దూరం.. **ఏలూరు గ్రామీణ:** వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండొచ్చని మలేరియా నివారణ సహాయాధికారి జె.గోవిందరావు సూచించారు. స్థానిక జయప్రకాశ్ నగర్ కాలనీలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా శుభ్రతపై అవగాహన ప్రదర్శన చేపట్టారు.

బోర్డు బలోపేతానికి డిమాండ్.. **ఏలూరు వన్‌టౌన్:** భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నెహ్రూబాబు, ఏలూరు ప్రాంతీయ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సంఘ కమిటీ సమావేశం నిర్వహించారు.

1న మండల సమావేశం

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజ్‌మనోజ్ తెలిపారు. ఎంపీపీ శ్రీలక్ష్మి అధ్యక్షత వహిస్తారని.. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

అక్షరాంధ్ర కేంద్రాల పరిశీలన

ఉంగుటూరు: చేబ్రోలు, యర్రమళ్లలోని అక్షరాంధ్ర కేంద్రాలను ఎంపీడీవో రాజ్‌మనోజ్ శుక్రవారం పరిశీలించారు. అక్షరాలు నేర్చుకుంటున్న మహిళల సామర్థ్యాలు పరిశీలించారు.

బాలలపై లైంగిక దాడులను అరికడదాం

మాట్లాడుతున్న రవీంద్ర భారతి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: సమాజంలో బాలలపై నానాటికీ పెరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏలూరు డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్రభారతి సూచించారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో బాలలపై లైంగిక దాడులు నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పిల్లలను తల్లిదండ్రులు బాధ్యతగా పెంచాలని, సమాజ కదలికలను సైతం గమనిస్తూ ఉండాలని కోరారు. ఎంఈవో-2 సాయిబాబు, మనస్తత్వ నిపుణురాలు హిమబిందు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన సామర్థ్యాలు పెంచుకోండి

పత్రాలు ప్రదర్శిస్తున్న ప్రధానాచార్యురాలు, అధ్యాపకులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధన సామర్థ్యాలు పెంచుకోవాలని ఏఎన్‌యూ ఆర్థికశాస్త్ర విభాగాధిపతి కె.మధుబాబు సూచించారు. నారాయణపురం శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం-ఉష కాంపొనెంట్ కార్యకలాపాల్లో భాగంగా 'ఉన్నత విద్యలో పరిశోధన సామర్థ్యం పెంపు'పై రెండ్రోజుల జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. ప్రధానాచార్యురాలు కె.వసుధ అధ్యక్షత వహించారు. అకడమిక్ సమన్వయకర్త కొండా రవి, పీఎం-ఉష సమన్వయకర్త పుట్టా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి
• చింతలపూడి • పోలవరం

నూకాలమ్మకు పంచామృతాభిషేకాలు

పాల్గొన్న భక్తులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని నూకాలమ్మ ఆలయంలో శుక్రవారం విశేషపూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకాలు, మూలవిరాట్‌కు ఏకాదశ హారతి, ఇతర పూజలు చేశారు. మార్చి 2న ఆలయ ఆవరణలో చండీహోమం నిర్వహించనున్నట్లు ఆలయ శాశ్వత ఛైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు.

ఆయుధ డిపో అంటే కర్మాగారం కాదు: ఎంపీ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నేవీ ఆయుధ డిపో అంటే ఆయుధాలు తయారుచేసే పరిశ్రమ కాదని.. ఆయుధాలు భద్రపరిచే కేంద్రం మాత్రమేనని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆయన శుక్రవారం దర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. త్వరలోనే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్వామిని దర్శించుకునేందుకు మద్ది ఆలయానికి వచ్చానని చెప్పారు. ఎత్తిపోతల పనులు పూర్తయితే చింతలపూడితో పాటు నూజివీడు ప్రాంత రైతులకు ఉపయోగపడుతుందన్నారు. కొయ్యలగూడెం ప్రాంతంలో నేవీ ఆయుధ డిపోపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కొంత మంది రైతులు కేవలం తమ స్వార్థంతో డిపో నిర్మాణాన్ని ఆపాలని చూస్తున్నారని తెలిపారు. దీని నిర్మాణం పూర్తయితే చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. రైతులతో చర్చించి వారందరినీ ఒప్పించిన అనంతరం డిపో నిర్మాణం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మహేశ్ యాదవ్

స్కౌట్స్‌లో శిక్షణ.. భవితకు రక్షణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో అయిదు రోజులపాటు నిర్వహించే స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ సోపాన్ పరీక్షా శిబిరానికి ఏలూరు జిల్లాలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 83 మంది బాలబాలికలు హాజరయ్యారు. దీనిలో భాగంగా వారికి ప్రథమ చికిత్స, సామాజిక సేవ, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై తరగతులు నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తదుపరి కేటగిరి రాజ్యపురస్కార్‌కు ఎంపికై మరో 9 నెలల పాటు శిక్షణ పొందుతారని పరీశీలకులు చెబుతున్నారు. వీరిలో 50 మంది బాలికలు చురుగ్గా పాల్గొంటున్నారు. వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే..

ప్రథమ చికిత్సపై తర్ఫీదు ఇస్తున్న పరిశీలకులు

ఐఏఎస్ అవుతా.. 'మూడేళ్ల క్రితం స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరా. నైతిక విలువలు తెలిశాయి. సమయ పాలన, ఏకాగ్రత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను వివరించారు. ఐఏఎస్ కావాలన్నదే నా లక్ష్యం.' **-యడ్లపల్లి సోనీ, శ్రీనివాసపురం**

వైద్యురాలిగా సేవలందించాలని.. చదువుపై ఏకాగ్రత పెరిగింది. ఎదుటి వారితో ఎలా మాట్లాడాలో, మెలగాలో అర్థమయ్యాయి. శిక్షకురాలు దుర్గారాణి ప్రోత్సాహంతో తృతీయ సోపాన్ వరకు రాగలిగాను. వైద్యురాలై పేదలకు సేవ చేయాలన్నదే నా కల' **-కుసుమాంజలి దివ్యదుర్గ, కొయ్యలగూడెం**

ఉపాధ్యాయిని కావాలని.. 'స్కౌట్స్ అండ్ గైడ్స్ నేర్చుకోవడం వల్ల నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఆపద సమయాల్లో ప్రథమచికిత్స అందించడం, సమయ స్ఫూర్తిగా మెలగడం వంటివి తెలిశాయి. ఉపాధ్యాయిని కావాలన్నదే నా లక్ష్యం.' **-సీహెచ్. జయనాగసత్య జాహ్నవి, బొర్రంపాలెం**

ఐపీఎస్ సాధిస్తా.. 'ఐఐటీ, ఎంసెట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ధ్రువపత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిసింది. పాఠశాలలో చేరిన నాటి నుంచి సీనియర్ విద్యార్థులను చూసి ఆసక్తి పెరిగింది. ఇంటికి వెళ్లి చెప్పడంతో తల్లిదండ్రులు అంగీకరించడంతో ఇందులో చేరా. ఐపీఎస్ సాధించాలనేది లక్ష్యం.' **-వి.అఖిల, పల్లెర్లమూడి, నూజివీడు మండలం**

పాడి పశువుల ఆరోగ్యంతోనే ఆదాయం

దూడల యజమానులకు బహుమతులు అందజేస్తున్న పశువైద్యాధికారులు

టి.నరసాపురం: న్యూస్‌టుడే: పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటేనే వాటి యజమానులకు ఆదాయం లభిస్తుందని చింతలపూడి పశువైద్యశాల సహాయ సంచాలకుడు లింగయ్య అన్నారు. తిరుపతిపాడులో శుక్రవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత వైద్యం అందించారు. అనంతరం నిర్వహించిన ఆడ లేగదూడల అందాల పోటీల్లో 25 దూడలు పాల్గొన్నాయి. వాటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన దూడల యజమానులతోపాటు మిగిలిన దూడల యజమానులకు బహుమతులు అందజేశారు. .

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం ఆర్కే నగర్ ప్రాథమిక పాఠశాల సమీపంలో మురుగునీరు నిలిచిపోతుంది. **-ప్రసాద్, న్యాయవాది**

✔ చర్యలు తీసుకుంటాం. **-రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

? పట్టణంలోని మసీదు ఏరియాలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. నివాసాల మధ్య సంచరిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మార్చుతున్నాయి. **-రహీం, స్థానికుడు**

✔ పందుల యజమానులకు నోటీసులు ఇచ్చి పట్టణానికి దూరంగా తరలిస్తాం. **-రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? అగ్నిమాపక కేంద్రం కూడలి సమీపంలో ఉన్న చెరువు అలుగును కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు పరిశీలించాలి. **-సురేశ్, చింతలపూడి**

✔పరిశీలించి చర్యలు చేపడతాం. **-రాంబాబు, కమిషనర్**

ఖాతాదారులకు మెరుగైన సేవలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో ఖాతాదారులకు బ్యాంకర్లు మెరుగైన సేవలను అందించాలని ఐటీడీఏ పీవో రాములు నాయక్ కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కొత్త శాఖ కార్యాలయాన్ని దొరమామిడిలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి జ్యోతి వెలిగించారు. పీవో మాట్లాడుతూ బ్యాంకు నుంచి రుణ సదుపాయం కల్పనలో గిరిజనులు, నిర్వాసితులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ తెల్లం రమణ, సర్పంచి తెల్లం రాములు, సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కారం చంద్రశేఖర్, బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ శ్రీదేవి, శాఖ మేనేజర్ వై.ఆసిస్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న రాములు నాయక్, చిత్రంలో బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

నేత్రపర్వంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి గ్రామోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుకను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ముందు స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారు గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ అన్నారు. ఎంపీపీ గంజిమాల రామారావు అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. దిప్పకాయలపాడు పశువుల ఆసుపత్రి వైద్యురాలు సౌజన్య మాట్లాడుతూ పశువుల దాణా సరఫరా విషయంలో రైతుల అభ్యంతరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నామన్నారు. వేసవిలో పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, వ్యవసాయాధికారి పోతురాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం.. సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరవడం తగదని ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. జలవనరులశాఖ తరఫున ఏఈ హాజరు కావాల్సి ఉండగా ఆ శాఖ సిబ్బంది హాజరై ఆయన రాలేదన్న సమాచారాన్ని తెలియజేయడంతో ఎంపీడీవో అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరు కాని ఇతర శాఖల అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

సభ్యత్వ నమోదు సకాలంలో పూర్తి చేయండి: ఎమ్మెల్యే

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ క్రియాశీలక సభ్యత్వ నమోదును సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. ఈ మేరకు బర్రింకలపాడులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని రోజురోజుకూ పెద్ద ఎత్తున ప్రజలు జనసేన సభ్యత్వం తీసుకునేందుకు ముందుకొస్తున్నారన్నారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, పోలవరం, బుట్టాయగూడెం, వేలేరుపాడు, టి.నరసాపురం, కుక్కునూరు మండలాల అధ్యక్షులు పసుపులేటి రాము, తోట రవి, మెట్టు బుచ్చిబాబు, ఆడపా నాగరాజు, ములిశెట్టి యుగంధర్, గణేశుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలరాజు

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ పీరు కోరారు. జంగారెడ్డిగూడెంలోని ఇందిరానగర్ కాలనీలో 4వ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. నాయకులు చింతల నాని, ఉక్కుర్తి సీతారాం, తిరుమలశెట్టి రవి, జోగి నాగరాజు, మడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు రెండో బస్సు సర్వీసు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గ పరిధిలో గ్రామాల నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా ఆర్టీసీ అధికారులు పోలవరం నుంచి రెండో బస్సు ఏర్పాటు చేశారని ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. కొవ్వూరు నుంచి పోలవరం మీదుగా హైదరాబాద్ వెళ్లే బస్సును శుక్రవారం పోలవరం ఏరిగట్టు బస్సు స్టాపు వద్ద జెండా ఊపి ప్రారంభించారు. గతంలో హైదరాబాద్ డిపోతో పాటు కొవ్వూరు డిపో నుంచి తిరిగే సర్వీసులు ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని, హైదరాబాద్ డిపో సర్వీసు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి నాయకులు కలిసికట్టుగా కృషి చేయడంతో మళ్లీ ఆర్టీసీ అధికారులు తెలంగాణ రాష్ట్ర అధికారుల నుంచి అనుమతి తీసుకుని బస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొవ్వూరు డిపో మేనేజర్ అబిరామ్‌నాయక్ మాట్లాడుతూ కొవ్వూరులో బస్సు సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 6.30కు పోలవరం వచ్చి 6.45కు హైదరాబాద్ బయలుదేరుతుందన్నారు. విశాఖపట్నం వరకు బస్సు నడిపే విషయమై డీఎం మాట్లాడుతూ ప్రస్తుతం కొవ్వూరు నుంచి నడుపుతున్న బస్సును పోలవరం వరకు పొడిగించే విషయమై ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

బస్సు ప్రారంభిస్తున్న బొరగం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలంలోని ద్వారకాతిరుమల, లక్ష్మీపురంలో కొత్త విద్యుత్తు లైన్లు ఏర్పాటు, మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ అంబేడ్కర్ తెలిపారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరుకు వినతి

కుక్కునూరు, న్యూస్‌టుడే: మండలంలో మెరుగైన వైద్యం కోసం సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని కుక్కునూరు స్థానిక జనసేన నాయకులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. అత్యవసర సేవలకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు 70 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు మంత్రి గోపాలకృష్ణ, నాయకులు చల్లా కోటేశ్వరరావు ఉన్నారు.

మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: పవిత్ర మాసం రంజాన్ నెల రెండో శుక్రవారం ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో నమాజ్ చేశారు.

గుంత.. ప్రమాదాల చింత!

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: జీలుగుమిల్లి మండలం పి.నారాయణపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఎదురుగా తవ్విన గుంత ప్రమాదకరంగా మారింది. గ్రామంలోని తాగునీటి ట్యాంకులోకి నీటిని మళ్లించేందుకు కొన్నేళ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులు పగలడంతో నెలరోజుల కిందట గుంతను తవ్వి మరమ్మతులు చేశారు. అనంతరం పూడ్చకుండా అలాగే వదిలేయడంతో విద్యార్థులు తరచూ ప్రమాదానికి గురవుతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ నిఖిల్ మాట్లాడుతూ.. వెంటనే పూడ్పించి చదును చేయిస్తామన్నారు.

ఏకలవ్య విద్యాలయం పిలుస్తోంది!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జిల్లాలోని గిరిజన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అందించి ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు బుట్టాయగూడెం మండలం ఇప్పలపాడు సమీపాన నెలకొల్పిన బుట్టాయగూడెం ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఆహ్వానం పలుకుతోంది. 2019-20లో ఈ విద్యాలయాన్ని ఇక్కడ ప్రారంభించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ ద్వారా దీనిని నిర్వహిస్తున్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సీబీఎస్ఈ సిలబస్‌లో కోర్సులను బోధిస్తున్నారు. విద్యాలయాన్ని ప్రారంభించాక ప్రస్తుతం పదో తరగతి మూడో బ్యాచ్, ఇంటర్ మొదటి బ్యాచ్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం అవుతున్నారు.

ముప్పై చొప్పున సీట్లు

ప్రతి విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో విద్యార్థులను చేర్చుకుంటున్నారు. బాలురు, బాలికలకు ముప్పై చొప్పున సీట్లు ఉన్నాయి. వీటిలో కొవిడ్‌తో చనిపోయిన, సంచార జాతి గిరిజన, తల్లిదండ్రులు దివ్యాంగులైన కుటుంబాల్లోని పిల్లల్లో బాలురు, బాలికలకు మూడు చొప్పున సీట్లు కేటాయించారు. ఇక్కడ చేరిన విద్యార్థులకు ఇంటర్ వరకు విద్యా బోధన అందిస్తున్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈజీ గ్రూప్‌లు ఉన్నాయి.

ఏప్రిల్ 4న పరీక్ష

విద్యార్థులు ఆరో తరగతిలో చేరేందుకు అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు శనివారం వరకు గడువు ఉందని, ఏప్రిల్ 4న విద్యాలయంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మిశ్రా తెలిపారు. మిగిలిన తరగతుల్లో ఉన్న ఖాళీల్లో చేరేందుకు కూడా ఉన్నతాధికారుల ఆదేశాలను బట్టి అవకాశం కల్పించనున్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు చరవాణి నంబర్లు: 94121 02600, 88088 66822లలో సంప్రదించాలి.

చెరువుల ఆక్రమణల తొలగింపు షురూ!

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని 68 చెరువులను సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామని తహసీల్దారు ఎన్.నాగరాజు చెప్పారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలంలో భూగర్భ జలాలు 70 మీటర్ల లోతుకు అడుగంటాయన్నారు. ఇది కొనసాగితే భవిష్యత్తు తరాలకు తాగు, సాగు నీటికి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదముందన్నారు. ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ రూపొందించాలని రెవెన్యూ, జలవనరులు, వీబీజీరామ్‌జీ(ఉపాధి హామీ), ఉద్యాన, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. చెరువుల్లో పూడిక తొలగించి, గట్లను పటిష్ఠం చేసి, గట్లుపై మొక్కలను నాటించాలని అధికారులను ఆదేశించారు. వినియోగంలో ఉన్న బోరు బావుల వద్ద రీఛార్జి పిట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

1 నుంచి శ్రీనాగ కనకదుర్గ ఉత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు శ్రీ నాగ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు మార్చి 1 నుంచి 5 వరకు జరగనున్నట్లు నిర్వాహకులు పసుమర్తి సోమశేఖర్ తెలిపారు.

ఆధునిక పద్ధతులు అవలంబించండి

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: పొగాకు పంటను సాగు చేసే రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి తద్వారా మంచి దిగుబడులు సాధించాలని జాతీయ వాణిజ్య పంటల పరిశోధనా కేంద్రం(ఎన్ఐఆర్‌సీఏ) డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పొగాకు పంటలను పరిశీలించి ఉత్తమ నాణ్యతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతుల ఆదాయాన్ని మరింత పెంపొందించుకునేందుకు ఎన్ఐఆర్‌సీఏ శాస్త్రవేత్తలు రూపొందించిన విద్యుత్తు, గ్యాస్ ఆధారిత బ్యారన్ క్యూరింగ్, యాంత్రీకరణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో పొగాకు పరిశోధనా కేంద్రం(సీటీఆర్ఐ) అధికారి వైవీ.సుబ్బయ్య, ప్రాంతీయ అధికారులు ప్రసాద్, సురేంద్ర, రమేశ్ పాల్గొన్నారు.

పొగాకు తోటను పరిశీలిస్తున్న సీటీఆర్ఐ అధికారులు

ముంపు గ్రామాలను గాలికొదిలేశారు: సీపీఐ

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం ముంపు గ్రామాల అభివృద్ధిని పాలకులు, అధికారులు గాలికొదిలేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ఆరోపించారు. గుండుగూడెంలో శుక్రవారం నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలు కోకొల్లలుగా గిరిజన గ్రామాల్లో తిష్ఠ వేశాయని, వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని ఆయన కోరారు. నాయకులు కారం దారయ్య, కొన్నె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి: ఏపీటీఎఫ్

చింతలపూడి, న్యూస్‌టుడే: తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు పట్టణంలో శుక్రవారం ఒకరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ వెంటనే నియమించాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ డీఎల్ ప్రమద్వరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి దొర, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ప్రమద్వరకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉత్తమ సాధనతోనే ఫలితాలు: డీవైఈవో

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉత్తమ సాధనతోనే మెరుగైన ఫలితాలు సాధించొచ్చని ఐటీడీఏ డీవైఈవో కేఆర్‌పి కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఆశ్రమ పాఠశాలలను ఆయన సందర్శించారు. తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న కుమార్

1 నుంచి వీబీజీ రామ్‌జీ గ్రామసభలు

పోలవరం, న్యూస్‌టుడే: వచ్చే నెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వీబీజీ రామ్‌జీ పథకంపై అవగాహనతో పాటు లబ్ధిదారుల ఎంపిక చేయడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సీహెచ్. శ్రీనివాసబాబు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

టి.నరసాపురం, న్యూస్‌టుడే: తిరుమలదేవిపేటలో ఇటీవల బుగ్గల నాగదుర్గ అనారోగ్యానికి గురవడంతో శస్త్ర చికిత్స కోసం ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ సహకారంతో అతనికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.66,200 మంజూరయ్యాయి. ఆ చెక్కును శుక్రవారం తెదేపా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధితురాలికి అందజేశారు.

విద్యార్థులకు నేర్చుకొనే అవకాశం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థులు ఎన్నో అంశాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని మండల విద్యాశాఖాధికారి బుద్దుల రాముడు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ పరీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

విగ్రహాల ఆవిష్కరణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు ఫులే, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం విగ్రహాలను ఎంపీపీ రామారావు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి ఆవిష్కరించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సురేశ్, కార్యాలయ పర్యవేక్షణాధికారి కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ✦ తమకు గౌరవ వేతనం బకాయిలను ఇప్పించాలని కోరుతూ ఎంపీటీసీ సభ్యులు పలువురు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అచ్యుతాపురం పంచాయతీ శ్రీరంగ పట్నం వెళ్లే పుంత రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ గ్రామస్థులతో కలిసి సర్పంచి, ఎంపీటీసీ సభ్యురాలు ఎంపీపీ, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి:సీపీఎం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెద్దవాగుపై ఆధారపడిన గ్రామాలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మడివి దుర్గారావు, ధర్ముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి మొత్తం 27 మంది విద్యార్థులు హాజరు కాగా.. పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. వారిని కరస్పాండెంట్ వి.రఘుకుమార్, ప్రధానాచార్యురాలు పి.సాయికుమారి శుక్రవారం అభినందించారు.

ముగ్గురి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ శుక్రవారం తెలిపారు. చింతలపూడి, టి.నరసాపురం, కామవరపుకోట మండలాలకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలను ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

దాడి ఘటనలో ఒకరికి గాయాలు

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మడకంవారిగూడేనికి చెందిన సప్కా రమేశ్ అనే గిరిజనుడిపై శుక్రవారం పలువురు దాడి చేయడంతో తలకు గాయమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. . మండలంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం గాజులగొంది, మడకంవారిగూడేనికి చెందిన పలువురు రైతులకు కొంత కాలంగా పి.నారాయణపురం రెవెన్యూ పరిధిలోని భూ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో మడకంవారిగూడేనికి చెందిన రమేశ్ పొలంలో పని చేస్తుండగా, గాజులగొందికి చెందిన పలువురు వ్యక్తులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ప్రసాద్‌ను హుటాహుటిన జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఏర్పాట్లు సరిగా చేయలేదని దేహశుద్ధి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో గురువారం రాత్రి జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి సరిగా ఏర్పాట్లు చేయలేదని ఈవెంట్ మేనేజర్‌కి పెళ్లివారు దేహశుద్ధి చేసిన వైనమిది. హైదరాబాద్‌కి చెందినవారి వివాహం ద్వారకాతిరుమలలో జరిగింది. వారు పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు చేసేందుకు ఓ ఈవెంట్ మేనేజర్‌తో సుమారు రూ.14.50 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో అతను ద్వారకాతిరుమలలో సుమారు ఏడు ప్రైవేటు లాడ్జిలలో మూడు రోజులకు సుమారు 40 గదులు బుక్ చేసినట్లు తెలిసింది. అయితే డబ్బులు తీసుకుని పెళ్లికి సరిగా ఏర్పాట్లు చేయలేదని పెళ్లివారు ఈవెంట్ మేనేజర్‌కి దేహశుద్ధి చేశారు. పలు రూములకు డబ్బులు ఇవ్వలేదని లాడ్జిల యజమానులు ఈవెంట్ మేనేజర్‌పై కేసు పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈవెంట్ మేనేజర్ వారికి ప్రామిసరీ నోట్లు ఇచ్చి రాజీ చేసుకున్నట్లు తెలిసింది.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

తెదేపా నాయకులపై కేసు కొట్టివేత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు 2019 ఎన్నికల ప్రచారం నిమిత్తం నూజివీడు వచ్చిన సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు కార్లతో భారీగా ప్రదర్శన నిర్వహించారు.. డబ్బు పంపిణీకి ఎన్నికల అధికారులు కేసు పెట్టారు. అప్పటి నూజివీడు సబ్‌కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్.ఐ. రంజిత్‌కుమార్ ఈ సంఘటనపై 14 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. ఏడు సంవత్సరాలుగా నూజివీడు తెదేపా నాయకులు అట్లూరి రవీంద్ర, లావు ప్రసాద్ మరో 12 మంది న్యాయస్థానం చుట్టూ తిరిగారు. ఈ సమయంలో 14 మందిలో ఒకరు మృతి చెందారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం శుక్రవారం నూజివీడు ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.అనూష కేసును కొట్టేశారు. తెదేపా నాయకుల తరఫున సీనియర్ న్యాయవాది కాకాని విక్రమ్‌కుమార్ వాదించారు.

వార్షిక కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలోని లక్ష్మీ నృసింహస్వామి, గురజలోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో వార్షిక కల్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. లక్ష్మీ నృసింహస్వామిని, అమ్మవారిని పెండ్లి కుమారుడు, కుమార్తెగా ముస్తాబు చేశారు. రాత్రి స్వామివారికి గ్రామోత్సవం (పల్లకి సేవ) నిర్వహించారు. ఆలయాల ఈవో ఆకుల కొండలరావు, శింగనపల్లి శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ బూరగడ్డ బాలాజి, పాలకవర్గం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	80085 74698	ఆగిరిపల్లి	9121229090
ముసునూరు	93983 81268	చాట్రాయి	8008574700
కైకలూరు	73060 88555	మండవల్లి	8106099008
కలిదిండి	90594 84862	ముదినేపల్లి	8008574693

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ? దేవరంలో వీధి దీపాలు 24గంటలు వెలుగుతూనే ఉంటున్నాయి. దీనివల్ల అవి కాలిపోతున్నాయి. రాత్రులు అందరూ ఉండటంలో చీకటిగా ఉంటుంది. - రాజు

✔ వీధిదీపాల ఆగాలంటే మరో విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలి. అలాగే స్తంభాలు మార్చాల్సి ఉంది. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. త్వరలో సమస్య పరిష్కరిస్తాం. - జక్కయ్య, పంచాయతీ కార్యదర్శి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 14వ వార్డులో కన్నిగొలుగులా చెత్త సేకరణ సక్రమంగా చేయక వ్యర్థాల గుట్టలుగా పేరుకుపోయి దుర్వాసన వస్తున్నాయి. దీనిపై స్థానికుడు సురేంద్ర ‘ఈనాడు’ ‘మేమున్నాం.. మీకు తోడుగా’ ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ఫణి రాజకుమారి దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె చెత్త తొలగింపజేసి సమస్య పరిష్కరించారు.

‘ఉపాధి’లో వేతనానికి ఏదీ హామీ!

ఐదు నెలలుగా ఖాతాల్లో జమ కాని నగదు

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలోని జాబ్ కార్డుల్లో మూడు వంతుల కూలీలు ఉపాధి హామీ పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరు చేసిన పనులకు వారాంతంలో కొలతలు తీసి మరుసటి వారం వేతన నగదును వారి ఖాతాలో జమ చేయాలన్నది పథకం నిబంధన. ఇది అమలుకు దూరమై ఏళ్లు గడుస్తోంది. పథకంలో పనిచేసే శ్రామికుల పర్యవేక్షణకు సిబ్బంది నియామకం, వారికి వసతులు సమ్మగానే ఉన్నా నగదు మాత్రం సకాలంలో పడటం లేదు.

నియోజకవర్గ సమాచారం..

మండలం	కూలీలు	యాక్టివ్ కూలీలు
నూజివీడు	24,970	18,980
ఆగిరిపల్లి	22,752	17,761
ముసునూరు	26,383	23,150
చాట్రాయి	23,722	18,696

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు..

ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 97,727 మంది కూలీలు ఉన్నారు. వారిలో 78,587 మంది ఉపాధి పనుల్లో భాగస్వాములయ్యారు. వీరికి ఐదు నెలలుగా బిల్లులు అందలేదు. దీంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో దిక్కుతోచడం లేదని వాపోతున్నారు. బకాయిల కోసం వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

పనులు చేస్తున్న శ్రామికులు

★ ఇటీవల కురిసిన వర్షాల దాటికి నెల రోజులుగా సక్రమంగా కూలి పనులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న గ్రామీణులకు ఉపాధి హామీ బిల్లుల చెల్లింపులు ఆగిపోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని శ్రామికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో జమ చేస్తాం..

ఉపాధి శ్రామికులకు సంబంధించి బకాయి బిల్లులు త్వరలోనే వారి ఖాతాలకు జమ అవుతాయి. కూలీలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. - పి.శ్రీనివాస్, డ్వామా ఏపీడీ, నూజివీడు.

పెద్దింట్లమ్మకు ప్రత్యేక పూజలు

మూలలంక (కలిదిండి), న్యూస్‌టుడే: మూలలంక పెద్దింట్లమ్మ వార్షిక ఉత్సవాలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు అలంకరణలు కొత్త శోభను తీసుకొచ్చాయి.

మల్లికార్జున స్వామి, కనకదుర్గమ్మకు అభిషేకాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచలుడి కొండపై ఉన్న దుర్గా పార్వతి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత, ఫలామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ పుష్కరిణి సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో లలితా సహస్ర నామార్చన, కుంకుమ పూజలను అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షించారు.

భోగేశ్వరాలయంలో 16 రోజుల పండగ

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండిలోని పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 2న 16 రోజుల పండగ నిర్వహించనున్నట్లు ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవాల తరువాత ఈ పండగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అఖండ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు వివరించారు.

పంట కాలువల మెరుగుకు చర్యలు

మండవల్లి, న్యూస్‌టుడే: తాగు, సాగునీటి సరఫరాకు అడ్డంకులు లేకుండా పంట కాలువలను మెరుగు పరిచేలా చర్యలు చేపడుతున్నామని డీసీ ఛైర్మన్ పొత్తూరి వాసురాజు అన్నారు. మండలంలోని అయ్యవారి రుద్రవరం కైకలూరు కెనాల్‌లో నిర్వహిస్తున్న తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనులను జల వనరుల శాఖ డీఈ శిరీష, సాగునీటి సంఘ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చొరవతో నియోజకవర్గంలోని ప్రతి పంట, మురుగు కాలువలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. పంట కాలువల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో టీసీ ఛైర్మన్ బొల్లంపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ జనసేన

గుడివాడలో సభ్యత్వం అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జనసేన బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉద్యమంలా నిర్వహించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. గుడివాడలో జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధికార సమన్వయంతో పని చేసి, ప్రతి ఇంటికీ జనసేన సిద్ధాంతాలు, ఆశయాలను తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతుల దేవేంద్ర గోపాలకృష్ణ, మణి, వేడిక అప్పారావు, గజరావు సురేష్, శీలం మురళీకృష్ణ, పోకల సాయిప్రసన్న, శీలం రవికిరణ్, జక్కుల జగ్గారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య భద్రతకు చేయూత

ఎల్‌వోసీ అందిస్తున్న రఘుబాబు

ముసునూరు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే ఆర్థిక సాయం అందజేస్తోందని తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘుబాబు అన్నారు. ముసునూరు మండలం చెక్కపల్లికి చెందిన రమణ సత్యవతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఆదేశాలతో శుక్రవారం రఘుబాబు రూ.2.45 లక్షల విలువైన ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యుడికి అందజేశారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ.. పేద ప్రజల పాలిట ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందన్నారు.

కొత్త చట్టాలతో.. సత్వర న్యాయం!

అవగాహన కల్పిస్తున్న ఎస్సై శుభశేఖర్

నూజివీడు, న్యూస్‌టుడే: బ్రిటీషు కాలం నాటి చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త న్యాయ చట్టాలతో సత్వర న్యాయం జరుగుతుందని ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి ప్రధాన కూడలిలో శుక్రవారం సాయంత్రం కొత్త న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత చట్టం(బీఎన్ఎస్), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ) స్థానంలో భారతీయ నాగరికత సురక్ష సంహిత చట్టం (బీఎన్ఎస్ఎస్) చట్టాలు వచ్చాయి అన్నారు. కొత్త చట్టాల ద్వారా నేరాలు చేసిన వారికి త్వరగా శిక్ష పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బాధితులు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, సాంకేతికత వినియోగంతో ఎఫ్ఐఆర్ నమోదు నుండి విచారణ వరకు అన్నీ డిజిటలైజేషన్ చేస్తున్నారని ఫలితంగా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని ఎస్సై తెలిపారు.

డయల్ 112ను అపహాస్యం చేయొద్దు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆపద సమయంలో పోలీసు సాయం కోసం వినియోగించాల్సిన డయల్ 112.. కొందరు ఆకతాయిల చర్యలతో అపహాస్యం, దుర్వినియోగం అవుతోందని ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆగిరిపల్లిలో మాట్లాడుతూ.. ఇటీవల నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు పెరిగాయని అన్నారు. దాంతో నిజంగా ఆపదలో ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రవర్తించాలని ఎస్సై సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే డయల్ 112కు కాల్ చేయడం ద్వారా తక్షణమే పోలీసు సాయం పొందవచ్చని స్పష్టం చేశారు.

పన్నుల వసూలు లక్ష్యం చేరుకోవాలి

ఇంటి యజమానితో మాట్లాడుతున్న రాజు

చాట్రాయి, న్యూస్‌టుడే: పంచాయతీల్లో నూరు శాతం పన్నుల వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయకపోతే కార్యదర్శులను బాధ్యులుగా చేస్తామని ఎంపీడీవో బల్ల రాజు తెలిపారు. బూరుగుగూడెంలో శుక్రవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ పన్ను వసూలు చేశారు. 18 పంచాయతీల్లో రూ.71 లక్షలు మార్చి నెల చివరిలోగా వసూలు చేయాలన్నారు. గత బకాయిలు రూ.10 లక్షలకుపైగా రావాల్సి ఉందని తెలిపారు. కార్యదర్శులు విధిగా ఇంటింటికీ తిరిగి పన్ను వసూలు చేయక తప్పదన్నారు.

సాగర్ జలాలు చెరువులకు చేర్చాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: వేంపాడు మేజర్ కాలువకు సాగర్ జలాలు గురువారం రాత్రి విడుదల చేశారు. ఎన్నెస్పీ ఎడమ కాలువ 117 కి.మీ. లాకుల వద్దకు 800 క్యూసెక్కుల నీరు వస్తుండగా వేంపాడు మేజర్‌కు 300 క్యూసెక్కుల నీరు ఇచ్చినట్లు ఎన్నెస్పీ ఏఈ బ్రహ్మం తెలిపారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం వరకు సాగర్ జలాలు చేరాయన్నారు. చాట్రాయి, ముసునూరు, బాపులపాడు మండలాల పరిధిలో ఆయకట్టు చెరువులకు సాగర్ జలాలు అందించేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఆయకట్టులో రైతులు సహకరించి సజావుగా జలాలు చెరువులకు చేరేలా సహకరించాలని కోరారు. వేంపాడు మేజర్ కాలువకు జలాలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా నూతన ఆవిష్కరణలను రూపొందించేందుకు నాంది పలకాలని కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, సీఈవో ఎం.తేజసాయి తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ‘సన్‌రైజ్-2026’ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావి భారత సాంకేతిక పట్టభద్రుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి ఫెస్ట్‌లు దోహదపడతాయని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొని పేపర్, పోస్టర్, ప్రాజెక్టు, తదితర అంశాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, డి.కైలాసరావు, డి.సునీత, సాంబశివరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి మొత్తం 27 మంది విద్యార్థులు హాజరు కాగా.. పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. వారిని కరస్పాండెంట్ వి.రఘుకుమార్, ప్రధానాచార్యురాలు పి.సాయికుమారి శుక్రవారం అభినందించారు.

అటవీ భూముల పట్టాల కోసం చలో ఏలూరు

చాట్రాయి, న్యూస్‌టుడే: అటవీ భూములను సాగు చేసే పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సాగులో ఉన్న పేదల ఆధ్వర్యంలో సోమవారం ‘చలో ఏలూరు’ నిర్వహిస్తున్నామని సీపీఐఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి కలపాల వెంకటేశ్వరరావు తెలిపారు. చిత్తపూరులో శుక్రవారం ఆయన పేదలతో వ్యక్తిగత దరఖాస్తులను స్వీకరించారు. నాయకులు వేముల బక్కయ్య, పల్లిపాము భవాని కార్యక్రమంలో పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చాట్రాయి, న్యూస్‌టుడే: సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తులు ఢీకొన్న ప్రమాదంలో రాష్ట్రీయ రహదారిలో సూరంపాలెంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మోరంపూడి పెద ధర్మారావు సైకిల్‌పై పొలంలోకి వెళ్తుండగా పెట్రోల్ బంకు ఎదురుగా వెనక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో ధర్మారావుకు తలకు గాయాలవగా.. చాట్రాయి 108 వాహనంలో ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించగా విజయవాడ తరలించారు.

ఉద్యోగాలకు ఎంపికైన యువతతో ప్రిన్సిపల్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

కైకలూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని భవితకు బాటలు వేసుకోవాలని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇందులో 10 ప్రైవేటు రంగ సంస్థల అధికారులు పాల్గొని కొలువుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న 104 మంది యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 48 మంది నిరుద్యోగులు పలు రకాల ఉద్యోగాలకు ఎంపికైనట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, కళాశాల కోఆర్డినేటర్ రవికాంత్, అధ్యాపకులు వీరికి నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అడపా కేదారి, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

డీటీకి వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కైకలూరు, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తగ్గించి ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామారావు అన్నారు. విద్యారంగంలో, ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు చెందిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులు స్థానిక తాలూకా కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో డీటీ ఇబ్రహీంకు వినతిపత్రం అందించారు. యాప్‌ల భారాన్ని తగ్గించి బోధన కార్యక్రమాలకే పరిమితం చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అదనపు పోస్టులు మంజూరు చేసి ఉన్నత పాఠశాలలకు హెచ్ఎం, పీడీ పోస్టులు కేటాయించాలన్నారు. 12వ పీఆర్సీ కమిషన్ నియామకంతో పాటు 11వ పీఆర్సీ బకాయిల విడుదల, సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ఏపీఎన్జీవోస్ సంఘం మండల అధ్యక్షుడు షేక్ రహీం, ఏపీటీఎఫ్ నాయకులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సురేశ్, వెంకటరత్నం, లూయిస్, రాజారావు, పార్వతీశం, హుస్సేన్, శ్యామలరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాలు మెరుగు పర్చాలి.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని నూజివీడు ఎంఈవో-2 ఎస్.జమలయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని పడమర దిగవల్లి ఎంపీపీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఎంఈవో-2 మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నూరు శాతం ఫలితాలే లక్ష్యం.. చాట్రాయి, న్యూస్‌టుడే: నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నట్లు ఎంఈవో-1 మాసగిరి శ్రీనివాస్ తెలిపారు. సి.గుడిపాడు ఉన్నత పాఠశాలలో వంద రోజుల ప్రణాళికపై శుక్రవారం ఆయన సమీక్ష చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మర్రిబంధం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

భవిష్యత్తుకు పది కీలకం.. చాట్రాయి, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు పది పరీక్షలు కీలకమని, మంచిగా దృష్టి పెట్టి ఉత్తీర్ణతలో నూరు శాతం ఫలితాలను సాధించాలని ఎంఈవో-2 వీఎస్వీ బ్రహ్మచారి ఆకాంక్షించారు. చనుబండ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు ధ్రువపత్రాల అందజేత.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్త్రీ శక్తి భవన్‌లో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. సురక్షితంగా పరిశుభ్రంగా చేసే విధానంపై అవగాహన కల్పించారు. జిల్లా కోఆర్డినేటర్ జి.సీతారామాంజనేయులు, శిక్షకుడు బీవీ రావుల చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు ధ్రువపత్రాలు అందించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి.. మండవల్లి, న్యూస్‌టుడే: నుచ్చుమిల్లి గ్రామ పంచాయతీలో ఆర్థిక సంఘం, సాధారణ నిధుల్లో భారీగా దుర్వినియోగం జరిగిందని కొందరు గ్రామస్థులు ఆరోపించారు. ఈమేరకు సోషల్ ఆడిట్ నిర్వహించాలని కోరుతూ శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో నారాయణకు గ్రామస్థుడు తులసి, మరికొందరు శుక్రవారం వినతిపత్రం అందించారు.

చెరువుల లెక్క తేల్చాలి.. కలిదిండి, న్యూస్‌టుడే : పంచాయతీల ఆధీనంలో ఉన్న మొత్తం చెరువుల లెక్క తేల్చి, ప్రస్తుతం వాటి స్వరూపం ఏ విధంగా ఉంది? అనే అంశంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో రమణ బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులు, డీసీ ఛైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. డీసీ ఛైర్మన్లు పేటేటి సత్యనారాయణ, ముద్దం భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల విరాళం.. చాట్రాయి, న్యూస్‌టుడే: కృష్ణా, గుంటూరు జిల్లాలో నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాల్లో బహుమతులు ఇచ్చేందుకు ఉపాధ్యాయులు పి.తిరుపతయ్య, బి.చంద్రకళ దంపతులు రూ.10 వేలు విరాళంగా అందించినట్లు డీపీఆర్‌టీయూ నాయకులు డి.శ్రీను తెలిపారు. కార్యక్రమాన్ని జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్, అబ్దుల్ కలాం రీసెర్చ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రూ.36 లక్షలతో సిమెంటు రోడ్లు.. చాట్రాయి, న్యూస్‌టుడే: పర్వతాపురంలో రూ.36 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను తెదేపా నాయకులు శుక్రవారం ప్రారంభించారు. తెదేపా నాయకులు బొర్రా నాగేశ్వరరావు, చీపు చెన్నారావు, ఉయ్యాల దిలీప్ మాట్లాడుతూ అంతర్గత రహదారులను సిమెంటు రోడ్లుగా మార్చి, వాటికి డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి పార్థసారథి ద్వారా అదనపు నిధులను సమకూరుస్తామని తెలిపారు.

అవి ఇవి అన్నీ

ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు, పెద్దలు

ప్రభుత్వ బడి పిలుస్తోంది!.. పెదలంక(కలిదిండి), న్యూస్‌టుడే: ‘అధునాతన సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నాం.. మీ పిల్లలను మా బడిలో చేర్పించండి’ అంటూ పెదలంక జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పామర్తి వరప్రసాద్ కోరారు. పెదలంకలో ‘బడి పిలుస్తోంది’ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామ పెద్దలు ముద్దం భోగేశ్వరరావు, దున్న భోగేశ్వరరావు, రెడ్డి శ్రీనివాస చక్రవర్తి, ఎస్ఎంసీ ఛైర్మన్ పాకాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిల్లలకు నైతిక విలువలు బోధించాలి

మాట్లాడుతున్న సైకాలజిస్ట్ వీర్రాజు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక వేధింపులు.. చట్టాలు అనే అంశంపైన మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఇందులో సైకాలజిస్ట్ కేసీహెచ్ వీర్రాజు మాట్లాడుతూ చిన్నారులకు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. చైల్డ్ లైన్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి సాయం కోరాలన్నారు. పిల్లలను ఒంటరిగా బంధువుల గృహాల వద్ద వదలవద్దని కోరారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలను మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. నైతిక విలువల గురించి తెలపాలన్నారు. ఉపాధ్యాయిని అనూరాధ, సోషల్ వర్కర్ తదితరులు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ - ముదినేపల్లి శాఖ
ముదినేపల్లి, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (1) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ముదినేపల్లి బ్రాంచి యొక్క ఆధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సక్రమించిన అధికారములతో దిగువ వివరించిన ఋణగ్రహీతలు/ కో-ఆబ్లిగెంట్/ హామీదారు/ తనఖాదారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 24,82,291.88/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల తొంభై ఒకటి మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తేది: 21-04-2025 రిమాండు నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత: 1. స్వర్గీయ శ్రీమతి కొండేటి జ్యోతి (మరణం: 03-06-2021) గారి ఎస్టేట్‌కు ప్రాతినిధ్యం వహించువారు: (ఎ) స్వర్గీయ కొండేటి నాగరాజు తండ్రి సత్యనారాయణ, ప్లాట్ నెం. 262 శ్రీనివాసనగర్ కాలనీ, ఐసీఐఎల్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ -500062, తెలంగాణ రాష్ట్రం (బి) శ్రీ కొండేటి సతీష్ తండ్రి నాగరాజు, ప్లాట్ నెం 262, శ్రీనివాసనగర్ కాలనీ, ఐసీఐఎల్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ -500062, తెలంగాణ రాష్ట్రం , (సి) శ్రీమతి కొండేటి దివ్య తండ్రి నాగరాజు, ప్లాట్ నెం 262. శ్రీనివాసనగర్ కాలనీ, ఐసీఐఎల్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ -500062, తెలంగాణ రాష్ట్రం

2. స్వర్గీయ శ్రీ కొండేటి నాగరాజు తండ్రి సత్యనారాయణ, ప్లాట్ నెం 262 శ్రీనివాసనగర్ కాలనీ, ఐసీఐఎల్, కాప్రా సికింద్రాబాద్, పిన్ -500062, తెలంగాణ రాష్ట్రం.

3. శ్రీ బల్లెం రాంబాబు తండ్రి సుబ్బారావు, డో.నెం. 3-24 మనోజ్ హాస్పిటల్ దగ్గర, మదినేపల్లి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా పిన్ 521325, ఆంధ్రప్రదేశ్ (గ్యారంటీదారుడు) ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారులు సదరు చట్టంలోని సెక్షన్ 13 (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8 ప్రకారము తేదీ: 24-02-2026న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యక్షముగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 24,82,291.88/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల తొంభై ఒకటి మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు 24-02-2026 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణ గ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తికి సంబంధించిన పూర్తి వివరాలు: ఆస్తి వివరములు: ఏలూరు జిల్లా (గతంలో కృష్ణా జిల్లా) ముదినేపల్లి మండలం, ముదినేపల్లి RS నెంబరు 172/1, డోర్ నెం: 2-17 (పాత) మొత్తం విస్తీర్ణం: 274 చ॥గ॥ల స్థలంలో ఇల్లు మరియు గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ RCC బిల్డింగ్ కలదు. **హద్దులు: తూర్పు:** గారపాటి భాస్కరాంబకి చెందిన భూమి 58', **దక్షిణం:** గారపాటి భాస్కరాంబకి చెందిన భూమి 42', **పడమర:** చింతపల్లి వెంకటపూర్ణకుటుంబరావు కాలిబాట స్థలం 64', **ఉత్తరం:** పంచాయతీ బజారు 39'. తనఖా పెట్టిన వ్యక్తి శ్రీమతి కొండేటి జ్యోతి

తేది: 24-02-2026 సం/- ఆధీకృత అధికారి
ప్రదేశం: ముదినేపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ - ధర్మదాయ శాఖ
శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానం
శింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

తేది: 27-02-2026

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, శింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్ లో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానము నందు ఈ క్రింది వివరించిన ఐటములకు టెండర్ కం బహిరంగ వేలం పాట ది.06-03-2026 శనివారం ఉదయం 11-00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ, డిపార్టుమెంటు అధికారులు, సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి మరియు ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షములో శ్రీ స్వామివారి ఆలయము వద్ద వేలం పాటను నిర్వహించబడును కావున ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవలసినదిగా కోరటమైనది.

వ. నెం.	వేలం పాట వివరములు	పాట కాలపరిమితి	ప్రథమ ధరావత్తు	సాల్వెన్సీ
1	శ్రీ స్వామివారి దేవస్థానమునకు అన్నదానము సరుకులు మరియు లడ్డు, పులిహోర తయారీకి రసవర్గములు (కిరాణా సరుకులు మరియు శానిటరీ సామగ్రి సప్లై చేయుట)	ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు	రూ.1,00,000/-	4 లక్షలు
2	తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్స్ హక్కు	ది.01-05-2026 నుండి ది.30-04-2027 వరకు	రూ.50,000/-	4 లక్షలు
3	శ్రీ స్వామివారి దేవస్థానమునకు పూజాద్రవ్యములు (శ్రీ స్వామివారి దేవస్థానములో జరుగు వార్షిక షష్ఠి మహోత్సవములకు) సప్లై చేయుట	డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల మేరకు ఒక సంవత్సరము కాలపరిమితి	రూ.5,000/-	-
4	భక్తులచే సమర్పించబడిన ధాన్యం (క్వింటా 1కి రేటు)	దేవస్థానము గోడౌన్‌లో గల స్టాకు	రూ.25,000/-	-
5	భక్తులచే సమర్పించబడిన బియ్యం (క్వింటా 1కి రేటు)	దేవస్థానము గోడౌన్‌లో గల స్టాకు	రూ.25,000/-	-
6	శ్రీ స్వామివారి దేవస్థానమునకు బుక్ లెట్స్, ఆహ్వాన పత్రికలు, వాల్ పోస్టర్స్ మరియు పాంప్లెట్స్ ప్రింటింగ్ చేయుటకు	డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల మేరకు ఒక సంవత్సరము కాలపరిమితి	రూ.5,000/-	-
7	శ్రీ స్వామివారి దేవస్థానమునకు వచ్చే భక్తులకు సూచనలకు సంబంధించిన బోర్డులు తయారు చేయుటకు	డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల మేరకు ఒక సంవత్సరము కాలపరిమితి	రూ.5,000/-	-
8	శ్రీ స్వామివారి దేవస్థానమునకు లడ్డు, పులిహోర కంపోస్టబుల్ కవర్లు తయారు చేయుటకు	డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల మేరకు ఒక సంవత్సరము కాలపరిమితి	రూ.5,000/-	-
9	శ్రీ స్వామివారి దేవస్థానమునకు ఫొటోలు తయారు చేయుటకు	డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల మేరకు ఒక సంవత్సరము కాలపరిమితి	రూ.5,000/-	-

పాట ముఖ్య షరతులు: 1) ఈ బహిరంగ వేలంపాట హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ 30/87 చట్టమునుసరించి అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి జరుపబడును. హిందువులు మాత్రమే పాటలో పాల్గొనవలెను. 2) పాటదారులు పాటకు ముందు తగిన ఆస్తి హామీపత్రము, ఆధార్ కార్డు కాపీ, 2 పాస్ పోర్టు ఫోటోలు, పాన్ కార్డు కాపీ కార్యనిర్వహణాధికారి వారికి సమర్పించి వారి అంగీకారము మేరకు ప్రథమ ధరావత్తు చెల్లించి వేలము పాట నందు పాల్గొనవచ్చును. హెచ్చుపాటదారు ధరావత్తు తప్ప మిగతా ధరావత్తు వాపసు ఇవ్వబడును. 3) టెండరు దాఖలు చేయుటకు పై పాటలో పాల్గొనువారు బహిరంగ వేలమునకు ది.05-03-2026 సాయంత్రం 04-00 గంటల లోపు వచ్చి దేవస్థానము కార్యాలయములో రూ.500/-లు చెల్లించి టెండర్లు తీసుకొని పాటకు ముందు ది.06-03-2026 వ తేది ఉదయం 10-30 నిమిషాలకు టెండర్ బాక్సులో వేయవలెను. సీల్డు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షములో తీయబడును. 5) ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము పనిచేయు సమయములో వచ్చి అడిగి తెలుసుకొనవలెను.

శ్రీ బొంగు రవికుమార్ ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి శింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్

సం/- శ్రీమతి రుద్రరాజు గంగా శ్రీదేవి సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి Mobile No: 9491000725

(c) eenadu

ఈనాడు కాకినాడ
శనివారం ఫిబ్రవరి 28, 2026

తెలుగు వెలిగేలా.. ఘనకీర్తి చాటేలా..

నేడు అమలాపురంలో ప్రారంభం కానున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు సర్వం సిద్ధమైంది. పట్టణంలోని కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి, కిమ్స్ వైద్యకళాశాల ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు) ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు కళాశాల ప్రాంగణంలో భారీ వేదికను సిద్ధం చేశారు. దీనికి నందమూరి తారక రామారావు పేరు ఖరారు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు మహాసభలు ప్రారంభం కానున్నాయి. ఏర్పాట్లను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా శుక్రవారం పరిశీలించారు.

సభలు జరిగేదిలా... తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ శుక్రవారం వెల్లడించారు. చిన్నతనం నుంచే తెలుగు బాషాభివృద్ధికి కృషి చేస్తున్న విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించనున్నామన్నారు. సభల కోసం ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎండీ రవికిరణ్‌వర్మ వెల్లడించారు.

కిమ్స్ ప్రాంగణంలో పర్యవేక్షిస్తున్న కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా

కట్టుదిట్టమైన భద్రత వేలాది మంది తెలుగు భాషా ప్రేమికులు రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారి నుంచి వేదిక వరకు వచ్చే మార్గాలను ఇప్పటికే తీర్చిదిద్దారు. ప్రధాన వేదికతో పాటు అన్నవరం, భద్రాచలం, సింహాచలం, ద్వారకాతిరుమల, అయినవిల్లి తదితర ప్రముఖ ఆలయాల నమూనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు.

నమో నారసింహా కనుల పండువగా రథోత్సవం, కల్యాణం

కోరుకొండ, న్యూస్‌టుడే: నమో నారసింహాయ అంటూ భక్తుల జేజేల నడుమ కోరుకొండ నరసన్న కల్యాణోత్సవం, రథోత్సవం శుక్రవారం వైభవంగా సాగాయి. మధ్యాహ్నం జయగంట మోగుతుండగా స్వామి, అమ్మవార్లను రథంపై అధిరోహింపజేశారు. వేలాది మంది భక్తజనం అరటిపళ్లను రథంపై ఉన్న స్వామివారికి సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. నారసింహుని గీతాలాపనలు, వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంది. రాత్రి సుందరంగా తీర్చిదిద్దిన వేదికపై లక్ష్మీనరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత అనంత పద్మనాభస్వామివార్ల కల్యాణోత్సవం ఆగమ పండితులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. వందలాది మంది దంపతులు సామూహికంగా కల్యాణంలో పాల్గొన్నారు.

కోరుకొండ పురవీధుల్లో నరసన్న రథోత్సవం

అటు విచారిస్తారు.. ఇటు చెల్లించేస్తారు!

వైకాపా హయాంలో చేసిన పనులకు బిల్లుల బేరం

ఈనాడు, కాకినాడ

తెదేపా ప్రభుత్వంలో 2014-19 మధ్య జల వనరులశాఖ పరిధిలో నీరు-చెట్టు పథకం కింద రూ. కోట్ల పనులు చేపట్టారు. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా పనులపై విచారణ చేపట్టి గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం వైకాపా హయాంలో చేసిన పనులపై విచారణ జరుగుతున్నా బిల్లుల చెల్లింపులు మాత్రం జరిగిపోతున్నాయి. కాకినాడ నగర పాలక సంస్థలో జరుగుతున్న వ్యవహారాలే ఇందుకు ఉదాహరణ.

గత వైకాపా ప్రభుత్వంలో కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో భారీగా నిధుల దుర్వినియోగం జరిగినట్టు ఫిర్యాదులున్నాయి. సాధారణ నిధులు, స్మార్ట్ సిటీ గ్రాంట్లతో 2019-24 మధ్య చేపట్టిన పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఇలాంటి సమయంలోనే ఆయా పనులకు సంబంధించిన బిల్లులు, బకాయిల చెల్లింపులు చేయకూడదు. కానీ కొందరు గుత్తేదారులు కేసులు వేస్తున్నారని సాకుగా చూపించి వారికి సొమ్ములు చెల్లించేలా అధికారులు దస్త్రాలు నడుపుతున్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు.

కార్పొరేటర్లే గుత్తేదారులుగా..

వైకాపా హయాంలో కొందరు కార్పొరేటర్లే గుత్తేదారులుగా అవతారం ఎత్తారు. ముఖ్యంగా అప్పటి నియోజకవర్గ ప్రజాప్రతినిధితో సన్నిహితంగా మెలిగిన కొన్ని డివిజన్ల కార్పొరేటర్లు భారీగా పనులు మంజూరుచేశారు. ఆదాయం ఉన్న జనరల్ ఫండ్స్ ఊడ్చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పనులపై ఫిర్యాదులు రావడంతో విజిలెన్స్ విచారణ చేపట్టారు. రెండు నెలల కిందటే ఈ పనులకు సంబంధించిన దస్త్రాలను పంపించాలని విజిలెన్స్ అధికారులు కేఎంసీకి లేఖ రాశారు. వీటితో సంబంధం లేకుండా వైకాపా గుత్తేదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తుండడం విశేషం.

అధికారుల సలహాలతోనే..

నగరపాలక సంస్థలో కొంతమంది అధికారులు చాలాకాలంగా పాతుకుపోయి ఉన్నారు. వారిలో కొందరు ఇప్పటికీ వైకాపా నేతలకు అనుకూలంగా వ్యవహారాలు సాగిస్తున్నారు. విజిలెన్స్ విచారణలో ఉన్న పనులకు బిల్లులు చెల్లించేలా మార్గం చూపించింది కూడా ఓ ఇంజినీరింగ్ అధికారేనని ఆరోపణలున్నాయి. మీ బిల్లు కోసం కోర్టులో ఒక కేసు వేయండి మిగతా కథ అంతా నేను నడుపుతానని అభయమిచ్చినట్టు సమాచారం. ఇప్పటికి 160 పనులపై గుత్తేదారులు కోర్టులో పిటిషన్లు వేయడం గమనార్హం. దీనిపై కేఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ విజిలెన్స్ విచారణలో ఉన్నవాటికి బిల్లులు ఇవ్వడం లేదని, కోర్టు నుంచి వచ్చిన ప్రతి పిటిషన్‌ను పరిశీలించే కౌంటర్ వేస్తున్నట్లు పేర్కొన్నారు.

జీజీహెచ్‌లో ఏ చికిత్సకు ఓపీ ఎప్పుడంటే..!

మీ కోసం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి(జీజీహెచ్)కి ఉమ్మడి తూర్పుగోదావరితో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి రోగులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ప్రతి రోజు సుమారు 2500 మంది ఓపీకి, 1500 మంది ఐపీ సేవలు పొందుతుంటారు. సుమారు 24 రకాల విభాగాలకు చెందిన సేవలు ఇక్కడ అందిస్తారు. ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకూ జీజీహెచ్ ప్రధాన గేటు సమీపంలోని ఓపీ కౌంటర్ల వద్ద ఓపీ చీటీలు ఇస్తుంటారు. తరువాత అత్యవసర చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు వంగా గీత భవనంలో జారీ చేస్తారు. కొన్ని వ్యాధులకు మాత్రం ప్రత్యేకంగా నిర్దేశించిన రోజుల్లో మాత్రమే ఓపీ చూస్తారు. రోగులు గమనించి వస్తే సేవలు పొందొచ్చు.

గుండె వ్యాధులు	సోమ, బుధ, శుక్రవారాలు
నరాలు	మంగళ, గురు
న్యూరోసర్జరీ	సోమ, గురు
ప్లాస్టిక్ సర్జరీ	సోమ, గురు
పీడియాట్రిక్స్ సర్జరీ	మంగళ, శుక్ర
యూరాలజీ	బుధ, శని
వృద్ధుల ప్రత్యేక ఓపీ	ప్రతి ఆదివారం (ఉదయం 9 నుంచి 12 గంటలు)

సీఎంఆర్ బియ్యం సరఫరాలో జాప్యమెందుకు?

రైస్‌మిల్లుల్లో అధికారుల తనిఖీలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్ రైస్) బియ్యాన్ని మిల్లర్ల నుంచి సకాలంలో రాబట్టడానికి చర్యలు చేపట్టారు. ఆయా మిల్లుల్లో తనిఖీలు చేసి, నివేదిక ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ ఇప్పటికి రెండు చోట్ల తనిఖీలు నిర్వహించారు. సీఎంఆర్ రైస్‌మిల్లులకు పంపిన ధాన్యాన్ని మరపట్టి బియ్యం రూపంలో పౌరసరఫరాల సంస్థకు ఎంత మొత్తంలో అందించారు..? పెండింగ్ ఎంత ఉంది..? దానికి అనుగుణంగా సంబంధిత మిల్లులో ధాన్యం నిల్వలు ఉన్నాయా..? లేకపోతే ఏమయ్యాయి..? సీఎంఆర్ బియ్యం సరఫరాలో ఎందుకు జాప్యం జరుగుతుంది..? అనే కోణంలో ప్రభుత్వం ఆరా తీసింది. దీంతో పౌరసరఫరాల సంస్థ, శాఖకు చెందిన కస్టోడియన్ అధికారులు, సిబ్బంది జిల్లాలోని సీఎంఆర్ రైస్‌మిల్లుల్లో నిల్వలను పరిశీలిస్తున్నారు. అక్కడ ఏ,బీ రిజిస్టర్ల ప్రకారం నిల్వలు ఉన్నాయా..? అని చూశారు.

సామర్లకోట మండలం వేట్లపాలెంలోని మిల్లులో తనిఖీ చేస్తున్న జేసీ అపూర్వభరత్

గతంలో సీఎంఆర్‌కు ఇచ్చిన ధాన్యాన్ని కొందరు మిల్లర్లు అమ్మేసుకుని, బియ్యం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో తనిఖీలు జరిగితే త్వరగా సీఎంఆర్ బియ్యం పౌరసరఫరాల సంస్థకు చేరే అవకాశం ఉంటుంది.

లక్ష టన్నులు రావాలి...

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ 3,77,259 టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. వీటిని 119 సీఎంఆర్ రైస్‌మిల్లులకు తరలించారు. వీటి ద్వారా 2,35,319 టన్నుల బియ్యం పౌరసరఫరాల సంస్థ బఫర్ గోదాములు, భారత ఆహార సంస్థకు చేరాల్సి ఉంది. మంగళవారం నాటికి 1,29,834 టన్నుల బియ్యాన్ని సరఫరా చేశారు. ఇంకా 1,05,485 టన్నులు ఇవ్వాల్సి ఉంది. మార్చి 31 లోపు ఈ బియ్యాన్ని మిల్లర్లు సరఫరా చేయాలి. వీటిని పీడీఎస్‌కు వినియోగిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కెర్నల్స్ సరఫరా పూర్తిస్థాయి జరగడం లేదని మిల్లర్లు చెబుతున్నారు. అవసరమైన మేరకు ఇవి ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో సీఎంఆర్ బియ్యం డెలివరీలో ఎందుకు జాప్యం జరుగుతుందనే వాదన వినిపిస్తోంది. రూ.678 కోట్లు వెచ్చించి కొన్న ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చారు. సీఎంఆర్ బియ్యం త్వరగా అందుబాటులోకి వస్తే.. వీటిని ఎఫ్‌సీఐకి ఇవ్వడం ద్వారా కొంత మొత్తం ప్రభుత్వానికి చేరుతుంది. దీంతో రానున్న రబీలో ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బంది ఉండదు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

జలవనరుల ఆక్రమణదారులకు నోటీసులు

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో పంట కాల్వలు, డ్రెయిన్లు, చెరువులపై ఆక్రమణలను తొలగించాలని జేసీ అపూర్వభరత్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశాన్ని పంచాయతీ, రెవెన్యూ, పురపాలక, జలవనరులు, ప్రజారోగ్యశాఖ అధికారులతో నిర్వహించారు. జిల్లాలో గుర్తించిన ఆక్రమణలు, ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఆయన సమీక్షించారు. జలవనరులపై ఉన్న ఆక్రమణదారులకు తక్షణం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. గూగుల్ మ్యాప్ ద్వారా అంచనా వేసి ప్రతినెలా తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీఆర్వో తిప్పేనాయక్, ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, ఈఈలు శేషగిరిరావు, కిషోర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

మసీదుసెంటర్: వచ్చేనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, రాజీ చేసుకోదగిన క్రిమినల్, ప్రమాద, ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కాకినాడ నగరం: జిల్లాలో ఇంటర్ బోటనీ-1, హిస్టరీ-1 పేపర్లకు పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. 2,919 మంది విద్యార్థులకు గాను 2,621 మంది హాజరయ్యారు. కేంద్రాలను డీవైఈవో వి.కేశవరావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో శంఖవరం, హంసవరం ప్రాంతాల్లోని ఆదర్శ పాఠశాలల్లో (ఏపీ మోడల్ స్కూల్స్) ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో పి.రమేష్ ఒక ప్రకటనలో కోరారు. ప్రవేశ పరీక్ష ఈ ఏడాది ఏప్రిల్ 12న జరుగుతుందన్నారు. www.cse.ap.gov.in, www.apms.apdfss.in వెబ్‌సైట్‌లలో మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకుని, ఫీజు చెల్లించాలని సూచించారు. వివరాలకు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఎంఈవోలను సంప్రదించాలని డీఈవో సూచించారు.

బి.యస్.సి. నర్సింగ్/బి.పి.టి. కు నీట్ యూజీ హాజరు తప్పనిసరి

-సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు

బి.యస్.సి. నర్సింగ్ (4 సం॥రములు)/బి.పి.టి. (5 సం॥రములు)లో కోర్సుకు సంబంధించి 2026 - 2027 సంవత్సరమునకు అడ్మిషన్ పొందగోరు అభ్యర్థులు G.O.M.S. No.26 Govt. of AP/తేది.17-2-2026 ప్రకారం NEET-UG పరీక్షకు హాజరైతే చాలని సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లకు అనగా NEET-UG ప్రవేశ పరీక్షలో పాల్గొనడం అర్హతగా చేసినట్లు, Qualify అవ్వనవసరం లేదని ఆయన తెలిపారు. బి.యస్.సి. నర్సింగ్ ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న కోర్సు అని, ఈ కోర్సు పూర్తి చేసిన వారు దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. B.Sc. Nursing, BPT కోర్సులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆన్లైన్ ద్వారా ది.08-03-2026 లోపు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్: 62813 81439, రాజమండ్రిలో సంప్రదించాలని కోరారు.

ADVERTISEMENT

పడిపోతారు ఆరు గురూ..!

ఇద్దరు ప్రయాణించాల్సిన ఓ ద్విచక్రవాహనంపై ఏకంగా చిన్నారులతో కలిపి ఆరుగురు వెళుతున్న ఈ దృశ్యం కాకినాడ నగరంలోని భాను గుడి కూడలి వద్ద కనిపించింది. కనీసం వాహనం హ్యాండిల్ తిప్పటానికి కూడా అవకాశం లేదు. ఏదైనా జరిగితే తప్పు ఎవరిది?.. అవసరం ఏదైనా కావచ్చు.. ప్రాణం కన్నా ఏది ముఖ్యం కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉంది. – ఈనాడు, కాకినాడ

బాలికల రక్షణ.. అందరి బాధ్యత

సమాజంలో మహిళల, బాలికల రక్షణ, భద్రత మనందరి బాధ్యతని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. కాకినాడ పోలీసు కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పోలీసు శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పోక్సో, బాల్యవివాహాల నిర్మూలన, అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ బిందుమాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి, డీఎంహెచ్‌వో నరసింహనాయక్ హాజరై మాట్లాడుతూ బాలికలకు చదువు అత్యవసరమన్నారు. లైంగిక వేధింపులను అరికట్టడానికి పోక్సో చట్టంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. గోడపత్రాలు ఆవిష్కరించారు. బాలికా శిశు సంరక్షణ అధికారి ఉమామహేశ్వరి, సంతోషకుమారి, డా.ఫ్రాన్సిస్ తంబి, శ్రావ్యశృతి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలు

డీఆర్వో తిప్పేనాయక్

కాకినాడ కలెక్టరేట్: ఓటర్ల జాబితా శుద్ధీకరణలో భాగంగా చేపట్టనున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్)కు రాజకీయ పార్టీలు సహకరించాలని డీఆర్వో టి.తిప్పేనాయక్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం సర్ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇది ముగిసిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటింటికి సర్వే చేస్తారని చెప్పారు. ఓటర్ల సౌలభ్యం దృష్ట్యా కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని, త్వరలో ఆమోదం వస్తుందన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం ఉన్న ఓట్లు, పోలింగ్‌కేంద్రాలు, కొత్తగా నమోదు, చేర్పులు, మార్పులు, బదిలీ, తొలగింపునకు వచ్చిన దరఖాస్తుల వివరాలను తెలియజేశారు. ఆయా పార్టీల నాయకులు, అధికారులు హాజరయ్యారు.

లక్షలు పోశారు.. లక్ష్యం మరిచారు..!

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో 13 ఏళ్ల క్రితం రైతుబజారు నిర్మాణం జరిగింది. కానీ నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. శాఖల మధ్య సమన్వయ లోపం, కోర్టు కేసుల కారణంగా అది నిరుపయోగంగా మారింది. ఆ ప్రదేశం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీనిపై ప్రజాసంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. స్థానిక రాజుగారికోటలోని లేఅవుట్ స్థలంలో 67 సెంట్ల సామాజిక స్థలం కేటాయించి, పురపాలక సంఘానికి అప్పగించారు. ఆ స్థలంలో రైతుబజారు నిర్మాణానికి అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు ముందడుగు వేశారు. 2011లో అప్పటి ప్రత్యేకాధికారి పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో షెడ్లు, దుకాణాల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. దాంతో ఆ శాఖ రూ.35 లక్షలు మంజూరు చేసి 2013లో పనులకు శంకుస్థాపన చేసింది. రెండు షెడ్లు, పదిహేను దుకాణాలు, మరుగుదొడ్లు నిర్మించారు. నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడేలా ఇక్కడ రైతుబజారు నిర్మాణం పూర్తికావడంతో 2015 ఏప్రిల్‌లో ప్రారంభోత్సవం చేశారు. లే అవుట్‌లో కేటాయించిన సామాజిక స్థలం కేవలం పార్కులు, పాఠశాల, ఇతర ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఇక్కడ రైతుబజారు నిర్మించారని కొందరు కోర్టును ఆశ్రయించారు. దాంతో అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించొద్దని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు మార్కెట్ యార్డు కమిటీ అధికారులకు నోటీసులు జారీ చేశారు. దాంతో ఆ నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. దీని గురించి అడగ్గా కలెక్టర్‌తోపాటు మార్కెట్ కమిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని స్థానిక మార్కెట్ యార్డు కమిటీ కార్యదర్శి ప్రమీల పేర్కొన్నారు.

నిరుపయోగంగా రైతుబజారు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

తెప్పపై తేలియాడి.. భక్తుల మదిలో ఓలలాడి..

గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని అపర్ణా సమేత నాగేశ్వర స్వామికి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ కోనేరులో తెప్పోత్సవం అశేష భక్తజనం ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. ఉదయం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష మారేడుపత్రి పూజ, రుద్రహోమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

HUID హాల్‌మార్క్‌డ్ BIS బంగారు ఆభరణములు | సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు | 925 స్టెర్లింగ్ వెండి వస్తువులు | లక్షలకు పైగా అలరించిన డిజైన్లు | ఆన్‌లైన్ షాపింగ్ | LIVE వీడియో షాపింగ్ | జీవితకాలపు ఆభరణాల మార్పిడి సదుపాయం

వైభవ్ జ్యూయలర్స్: టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0884 666 6640 | బాలాజీ రోడ్, తుని, 99887 51777 | శ్యామల థియేటర్ జం॥, రాజమహేంద్రవరం, 0883 660 1777
మరిన్ని వివరములకు 91774 03000
Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com
VAIBHAV JEWELLERS
Relationships, By Design

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి మందగించి తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్ష ఒత్తిడిని ఏ విధంగా జయించవచ్చో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించేందుకు ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

వయోజనుల్లో అక్షర వెలుగులు నింపాలి

అక్షర ఆంధ్ర పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేస్తున్న అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. తన ఛాంబర్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ, డ్వామా, వయోజనవిద్య, డీఆర్డీఏ, గణాంక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతా కేంద్రాల్లో విధిగా హాజరు నమోదు చేయాలన్నారు. టీసీఎస్ ద్వారా వీడియో పాఠాలు వివరించాలని సూచించారు. అనంతరం జిల్లాలో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని పరిశీలించిన పరిశీలకులు యాదా రామకృష్ణ వివిధ అంశాలను కలెక్టర్‌కు వివరించారు. జడ్పీ సీఈవో వి.లక్ష్మణరావు, వయోజన విద్య డీడీ పెద్దిరాజు, డ్వామా పీడీ ఆదా వెంకటలక్ష్మి, డీఆర్డీఏ పీడీ జయంతి తదితరులు పాల్గొన్నారు.

నేడు వికసిత్ భారత్ యువ పార్లమెంట్

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకేలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత భారత్ యువ పార్లమెంట్ -2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, జాతీయ చైతన్యం పెంపొందించడమే ఈ యువ పార్లమెంట్ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ అంజనేయులు

యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఖోఖో పురుష విభాగ పోటీలు శుక్రవారం పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ డా.కె.అంజనేయులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని 12 కళాశాలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సంజీవ కుమార్, డా.చక్రవర్తి, పీడీలు డా.వర్మ, డా.రమణ, దుర్గారావు పాల్గొన్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా ఎ.ధర్మేంద్ర, కె.పట్టాభిరామ్, వర్సిటీ పరిశీలకులుగా ఎంవీఎస్ఎన్ మూర్తి వ్యవహరిస్తున్నారు.

పురస్కారం అందుకుంటున్న డా.శశి, డా.రాజ్యలక్ష్మి, వినోద్‌కుమార్

ఆర్ఎంసీకి జాతీయస్థాయి అవార్డు

సాంబమూర్తినగర్ (కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల(ఆర్ఎంసీ) బహుళ విభాగ పరిశోధన కేంద్రానికి జాతీయస్థాయిలో సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. ఈ కేంద్రం 2025 సంవత్సరానికిగాను 10కి 9 పాయింట్లు సాధించింది. న్యూదిల్లీలో నిర్వహించిన మెడికల్ కాలేజ్ కనెక్ట్-2026 కార్యక్రమంలో ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపల్ డా.శశి, నోడల్ ఆఫీసర్ డా.రాజ్యలక్ష్మి, సైంటిస్టు వినోద్‌కుమార్‌లు ఈ అవార్డు అందుకున్నారు. ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్, డా.ఐవీ రావు, డా.రాజ్యలక్ష్మి, డా.మహాలక్ష్మి, డా.బాబ్జి, ఆర్ఎంసీ వైద్యుల బృందం ఈ పురస్కారం సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

వాడ బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు వాడ బలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వాడ బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబసభ్యులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (01 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9247528829 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

న్యూస్‌టుడే, గొల్లప్రోలు, గాంధీనగర్, కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం

ప్రాజెక్టులు భళా.. బహుమతుల మేళా

విద్యార్థులతో కొత్తకొత్త అంశాలపై ప్రాజెక్టులను తయారు చేయించి ఏటేటా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే సైన్స్ ఫేర్, చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో ప్రదర్శిస్తూ 2016 నుంచి బహుమతులు సాధిస్తున్నారు గొల్లప్రోలు మండలం చెందుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు.

వేదికేదైనా విజయమే..

సైన్స్‌ఫేర్‌లో ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న చెందుర్తి విద్యార్థులు

ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయుడు గోవిందరాజులు

రాష్ట్రస్థాయిలో జరిగిన నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో కోడిగుడ్ల పెంకులతో ఔషధాలు, ఎరువులు తయారు చేసే ప్రాజెక్టును ఉపాధ్యాయుడు గోవిందరాజులు విద్యార్థులతో తయారుచేయించి ప్రదర్శించి ద్వితీయ బహుమతి పొందారు. రాజమహేంద్రవరంలో 'ఈనాడు-శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఇదే అంశానికి ద్వితీయ బహుమతి లభించింది. క్రియ పిల్లల పండగ రాష్ట్రస్థాయి పోటీల్లో ఇదే ప్రాజెక్టును ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌లలో మొక్కజొన్న దారాల నుంచి పోషకాల సేకరణ అనే ప్రాజెక్టుకు ప్రథమ బహుమతులు పొందారు. పోషక విలువలతో కూడిన గువా లీవ్స్ గ్రీన్‌టీ తయారు చేసే అంశం జాతీయ స్థాయికి ఎంపికై సదరన్ ఇండియా సైన్స్‌ఫేర్‌లోనూ ప్రథమ బహుమతి సాధించారు.

చిన్న రైతులకు బహుళ ప్రయోజనకారి!

దక్షిణ భారత సైన్స్ ఫెస్ట్‌లో ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న గొడారిగుంట పాఠశాల విద్యార్థినులు, గైడ్ టీచర్ చంద్రారెడ్డి

చిన్న కమతాల రైతులకు ఉపయుక్తంగా నిలచే బహుళ ప్రయోజనాల వ్యవసాయ సాగు పరికరాన్ని కాకినాడ గొడారిగుంట పాఠశాల విద్యార్థులు తయారుచేశారు. ఈ ప్రయోగం దక్షిణ భారత సైన్స్ ఫెస్ట్‌లో గుర్తింపు పొందింది. ఈ మిషన్ ద్వారా విత్తనాలు చల్లుకోవడం, చాళ్లు తీయటం, చేను సరిచేసుకోవటం వంటి పనులను రైతే నేరుగా చేసుకోవచ్చు. విత్తనం సైజును బట్టి సీడర్‌ను మార్చుకోవచ్చు. ఎరువులు సైతం చల్లుకోవచ్చు. దీనివల్ల కూలీల ఆదాతో పాటు పని వేగంగా జరుగుతుంది. ఈ ప్రయోగాన్ని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు చంద్రారెడ్డి మార్గదర్శకంలో విద్యార్థులు త్రిపుర, అనుష్క, బిందు, దీపిక రూపొందించారు.

బరువులు మోసేలా....

సాయి, వంశీ, చిద్విలాస్‌లు తయారు చేసిన లోడ్ కేరియర్ రోవర్

హాస్టల్ నుంచి మెయిన్‌గేటుకు వచ్చే సమయంలో లగేజ్‌ను మోసుకురావడానికి ఇబ్బంది పడిన కైట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సాయి, వంశీ, చిద్విలాస్‌లు లోడ్ కేరియర్ రోవర్ పేరిట ప్రత్యేక వాహనాన్ని తయారు చేశారు. కంప్యూటర్ విజన్ టెక్నాలజీని ఉపయోగించుకుని ఈ రోవర్‌కు ఫిక్స్ చేసిన లోకేషన్‌కు బరువులు, వస్తువులు మోసుకువెళ్లేలా దీనిని రూపొందించారు. ఆయా పరిశ్రమలు, వేర్‌హౌస్‌లలో డ్రైవర్ లేకుండానే ఇవి పనిచేయడం విశేషం. రానున్న రోజుల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా దీనిని మరింత నాణ్యంగా తయారుచేస్తామని వారు పేర్కొన్నారు.

ఏఐతో వినూత్న బోధన

రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఏఐతో బోధనాంశాన్ని ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయిని భారతి

ఏఐతో వినూత్నంగా విద్యాబోధన చేపట్టవచ్చంటూ గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న భారతి ప్రాజెక్ట్ రూపొందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఉపాధ్యాయుల విభాగంలో 'ఏఐ టూల్స్ ఫర్ టీచర్స్' అనే అంశాన్ని ప్రదర్శించారు. జిల్లా స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌కు మొదటి బహుమతి లభించడంతోపాటు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక బహుమతితోపాటు పలువురి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు(ఏఐ)వైపు దృష్టి సారించిన నేపథ్యంలో ఏఐ సాధనాలను ఉపయోగించి బోధన కోసం ఉపాధ్యాయులు టీచింగ్ టూల్స్ రూపొందించుకునే అంశాలను ఈ ప్రాజెక్ట్‌లో ప్రధానంగా ప్రదర్శించారు.

మార్చి 2న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మార్చి 2న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాసిస్ సర్వీసెస్(వర్క్ ఫ్రమ్ హోం) కంపెనీలో చాట్ ప్రాసెస్ ఉద్యోగాలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 40 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. డెక్కన్ కెమికల్స్‌లో ట్రైనీ(ప్రొడక్షన్), సీనియర్ కెమిస్టు, జూనియర్ కెమిస్టు ఉద్యోగాలకు బీఎస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులైన 27 ఏళ్లలోపు పురుషులు అర్హులని చెప్పారు.

కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్

- శ్రీప్రకాష్ సినర్జీ విద్యాసంస్థల్లో ప్రారంభం

మాట్లాడుతున్న విజయ్‌ప్రకాష్

తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యాసంస్థలు స్థాపించి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టామని శ్రీప్రకాష్ సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. గత 49 ఏళ్లలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వచ్చి, తాజాగా 'శ్రీప్రకాష్ సినర్జీ స్కూలు' పేరిట ఐసీఎస్ఈ సిలబస్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీబీఎస్ఈ కరిక్యులంతో ప్రసిద్ధి చెందిన తమ విద్యాసంస్థలు ఇపుడు ఐసీఎస్ఈ కరిక్యులంతో అంతర్జాతీయ మాన్యత కలిగిన విద్యను అందిస్తున్నాయన్నారు. కొత్త సిలబస్ ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు. పూర్వ విద్యార్థులు పలువురు మాట్లాడుతూ.. తాము నేర్చుకున్న సిలబస్ తమ భవిష్యత్తుకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కార్యక్రమంలో తుని, పాయకరావుపేట పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర నేరస్థుడికి పిఠాపురం కోర్టులో శిక్ష

పిఠాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర నేరస్థుడిని పిఠాపురంలో పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం అతడిని సీఐ శ్రీనివాస్, ఎస్సై మణికుమార్ ఆధ్వర్యంలో కోర్టులో హాజరుపరచగా స్థానిక ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి ఒక్కో కేసులో రెండేళ్ల జైలు, అతడికి సహకరించిన మరో ఆరుగురికి ఒక్కో కేసులో రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సీఐ వివరాల ప్రకారం.. పిఠాపురం పట్టణం, గ్రామీణం, గొల్లప్రోలు, కొత్తపల్లి పోలీసు స్టేషన్లతోపాటు ఇతర స్టేషన్ల పరిధిలో 48 ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు కేసులు నమోదయ్యాయి. ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు సాంకేతికత ఆధారంగా కేసుల దర్యాప్తు ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని ద్వారకానగర్‌కు చెందిన ఎస్.గంగాధర్‌ను ఈ నెల ఒకటో తేదీన అదుపులోకి తీసుకుని విచారించారు. అతని నుంచి 48 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతడికి గతంలో 15 కేసుల్లో శిక్ష పడింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కోర్టులో హాజరుపరచగా 22 కేసుల్లో నేరం నిరూపితం కావడంతో శిక్ష విధించారు. అతడికి సహకరించిన వివిధ ప్రాంతాలకు చెందిన ఆనంద్‌కుమార్, సత్తిబాబు, వీరబాబు, చక్రయ్య, లక్ష్మణరావు, నాగసత్యనారాయణలకు జరిమానా విధించారు.

గమనిక

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: 'కన్నబిడ్డను తీసుకుని కాలువలోకి దూసుకెళ్లి' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలోని చిత్రంలో తండ్రి మణికంఠ బదులు మరో యువకుడి చిత్రం ప్రచురితమైంది. సాంకేతిక కారణాలతో జరిగిన ఈ పొరపాటుకు చింతిస్తున్నాము.

ప్రొఫెసర్ గైర్హాజరుపై విచారణకు ఆదేశం

సాంబమూర్తినగర్: విశాఖపట్నం నుంచి కాకినాడ రంగరాయ వైద్య కళాశాలకు బదిలీ అయిన కార్డియాలజీ ప్రొఫెసర్ డా.ఎం.శ్రీనివాసరావు విధులకు హాజరుకాకపోవడంపై ప్రభుత్వం శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. శ్రీనివాసరావును కాకినాడ ఆర్ఎంసీకి బదిలీ చేసినా వ్యక్తిగత కారణాలతో విధుల్లోకి చేరేందుకు ఆసక్తి చూపలేదు. దీనిపై గైర్హాజరుకు గల కారణాలను 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతోపాటు ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన తెలంగాణలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సూరారం ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా రామకృష్ణారావుపేటలోని మునగాల వీధికి చెందిన పప్పు వినోద్ (34) ఉపాధి నిమిత్తం ఆరేళ్ల కిందట హైదరాబాద్ నగరానికి వచ్చాడు. సూరారంలోని ఓ విల్లాస్‌లో కాపలాదారుగా పనిచేస్తూ.. అందులోనే నివసిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోగా.. కొన్నాళ్లకు వారి మధ్య మనస్పర్ధలు తలెత్తాయి. దీంతో అతడి నుంచి భార్య విడిపోయి మరొకరిని వివాహం చేసుకుంది. దీనికి తోడు అప్పులూ అధికమవడంతో జీవితంపై విరక్తి చెందిన వినోద్.. గురువారం రాత్రి తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599.

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/ Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

బిగ్ ఫ్లాష్ న్యూస్. ప్రతిపాదిత తుని, అన్నవరం ఎయిర్‌పోర్ట్, అన్నవరం 6 లైన్ల రోడ్డుని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ (RERA) KAUDA లే-అవుట్‌లో Open Plots, Simplex Houses, Villas, 80% బ్యాంకు Loan, ఫ్రీ సైట్ విజిట్‌కై. ✆ 96031 94449.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ✆ 92463 63624, jobsimfl@gmail.com

HYDలో క్యాటరింగ్ సందు హెల్పర్లుగా పనికి భార్యాభర్తలు (జీ|| 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి), డ్యూః 12 గం|| 30/31 రో|| జీతంః 40000+ PF: 2000. రూమ్‌ఫ్రీ. Ph: 78931 97794, 89784 80164.

కాకినాడ, పిఠాపురం, బిక్కవోలులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై|| అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మన్యంవారిపాలెంలో వృద్ధుడు హత్య

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ||లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ||లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

గెడ్డం కన్నయ్య (పాత చిత్రం)

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలం మన్యంవారిపాలెం శివారులో ఓ వృద్ధుడు హత్యకు గురయ్యాడు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ఇంఛార్జి సీఐ సూర్య అప్పారావు.. జగ్గంపేట, కిర్లంపూడి ఎస్సైలు రఘునాథరావు, సతీష్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గెడ్డం కన్నయ్య (80) మృతదేహం శుక్రవారం ఓ రైతుకు చెందిన పత్తి చేనులో కనిపించింది. శరీరంపై ఉన్న గాయాలను బట్టి కన్నయ్య హత్యకు గురైనట్లు నిర్ధారించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. కన్నయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లారీ ఢీకొని నవ దంపతుల దుర్మరణం

ప్రసాద్, కావ్య (పాత చిత్రం)

కడప, బ్రహ్మంగారిమఠం: వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. జీవితమంతా సంతోషంగా గడపాలని కలలు కన్నారు. విధికి కన్ను కుట్టింది. రోడ్డు ప్రమాదం రూపంలో పెళ్లైన మూడు నెలలకే వాటన్నింటినీ కల్లలు చేసింది. ఇద్దరినీ కానరాని లోకాలకు వెళ్లేలా చేసింది. ఈ ఘటనకు సంబంధించి బి.మఠం పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు కుమ్మరికొట్టాలకు చెందిన సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి దంపతుల రెండో కుమారుడు ప్రసాద్(24) ద్విచక్ర వాహనాల మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నారు. కాకినాడ నగరానికి చెందిన కావ్య(20)ను ప్రేమించి మూడు నెలల కిందట పెళ్లిచేసుకున్నాడు. వీరిద్దరూ ద్విచక్ర వాహనంపై మైదుకూరులోని బంధువుల ఇంటికి వెళ్లారు. కాసేపటికి బద్వేలుకు తిరుగు ప్రయాణమయ్యారు. బి.మఠం సమీపంలోని దొడ్ల డెయిరీ వద్దకు రాగానే మైదుకూరు వైపునుంచి వస్తున్న లారీ వీరి వాహనాన్ని వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో చక్రాల కింద నలిగి ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరారవ్వగా.. లారీని బి.మఠం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
ఈ-మార్నింగ్స్	ఉ|| 7 - ఉ|| 11
నువ్వా నేనా	ఉ|| 11 - మ|| 2
సత్యభామ	మ|| 2 - సా|| 5
కాలేజ్ స్టైల్	సా|| 5 - రా|| 9
EFM సరాగాలు	రా|| 9 - రా|| 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 11 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

యూనియన్ నాయకుడిపై హెడ్‌కానిస్టేబుల్ దాడి

- కలెక్టరేట్‌ను ముట్టడించిన పంచాయతీ కార్మికులు

కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న కార్మికులు, వివిధ సంఘాల నాయకులు

కాకినాడ కలెక్టరేట్: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కాకినాడ కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కలెక్టరేట్ అవుట్‌పోస్టు హెడ్ కానిస్టేబుల్ పాల్.. యూనియన్ సీనియర్ నాయకుడు సీహెచ్ అజయ్‌కుమార్‌పై చేయి చేసుకోవడంతో ఒక్కసారిగా అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో కార్మికులు కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. ప్రధాన ద్వారాన్ని పోలీసులు మూసివేయడంతో అక్కడే బైటాయించి ఆందోళన చేపట్టారు. హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ, కాకినాడ గ్రామీణ కార్యదర్శి టి.రాజా, సీపీఎం నాయకులు సీహెచ్ విజయ్‌కుమార్, వాసంశెట్టి చంద్రరావు, తదితరులు అక్కడకు చేరుకున్నారు. కాకినాడ మూడో పట్టణ సీఐ కె.సత్యనారాయణ కార్మికుల వద్దకు వచ్చి చర్చించారు. యూనియన్ నాయకుడు అజయ్‌కుమార్‌కు హెడ్‌కానిస్టేబుల్ పాల్‌తో క్షమాపణ చెప్పించారు. అనంతరం సీపీఎం, సీఐటీయూ, పంచాయతీ యూనియన్ నాయకులు జేసీ అపూర్వభరత్‌ను కలిసి హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు.

భార్య హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

సర్పవరం, న్యూస్‌టుడే: సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2011లో భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి శుక్రవారం జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానాను కాకినాడ మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది విధించారు. సర్పవరం సీఐ పెద్దిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కె.గంగవరం మండలం కోట గ్రామానికి చెందిన అనసూరి వెంకటరమణ తన భార్యను హత్యచేసినట్లు నిరూపణ కావడంతో నిందితుడికి ఈ శిక్ష పడింది.

కాకినాడ

మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

కాకినాడ నగరం: మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని నగరానికి చెందిన పలువురు మత్స్యకార సంఘ నాయకులు ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు విన్నవించారు. నగరంలో 10, 12వ డివిజన్లకు చెందిన మత్స్యకారులు శుక్రవారం అమరావతి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మత్స్యకార పెద్దలతో కమిటీ వేసి రాష్ట్రంలో ఉన్న అన్ని రేవులు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో స్వేచ్ఛగా అందరూ చేపలు అమ్ముకునే పరిస్థితిని కల్పించాలని కోరారు. సంఘ నాయకులు తుమ్మల రమేష్, కొండలరావు, ఎరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, ఆంధ్రియ, వాసుపల్లి అప్పారావు తదితరులున్నారు.

ఆర్వోబీల భూసేకరణపై సమీక్ష

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో ప్రధాన రైల్వేగేట్ల వద్ద మంజూరైన ఆర్వోబీ నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణపై శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ అపూర్వ భరత్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే గుర్తించిన భూములను త్వరగా సేకరించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ద రైజ్ ఆఫ్ అశోక, కపుల్ ఫ్రెండ్లీ, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- విష్ణువిన్యాసం, కపుల్ ఫ్రెండ్లీ, విత్ లవ్, లక్ష్మి- విష్ణువిన్యాసం, సత్యగౌరి - ఉత్తుత్తి హీరోలు, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, శ్రీప్రియ - హే బలవంత్, పద్మప్రియ - విష్ణువిన్యాసం

ప్రయోగం ఫలించి.. ప్రయోజనం కలిగించి..

సోలార్ కార్‌ను రూపొందించిన భాను ప్రకాష్

న్యూస్‌టుడే, గాంధీనగర్

నిత్యం మన చుట్టూ జరిగే విషయాలే అయినా వాటికి సాంకేతికతను జోడిస్తే సమాజానికి ఉపయోగపడతాయని వారు భావించారు. ఆలోచనను ఆచరణలో పెట్టారు. ఈ క్రమంలో వారి ప్రయోగాలు విఫలమైనా మళ్లీ మళ్లీ ప్రయత్నించారు. చివరకు సఫలీకృతులయ్యారు. అందరి చేత ప్రశంసలు అందుకున్నారు.

సోలార్ పవర్... కారు సూపర్

కాకినాడకు చెందిన కల్లూరి భానుప్రకాష్ జేఎన్‌టీయూకేలో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. చదివే రోజుల్లో ప్రాజెక్టులో భాగంగా సోలార్ కార్లను రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా విద్యుత్తు మోటార్లు, సైకిల్ చక్రాలను ఉపయోగించుకుని సంవత్సరన్నర పాటు ప్రత్యేకంగా దృష్టి పెట్టి తయారు చేశారు. సోలార్ కారు ఎండ ఉన్నంత సేపూ విద్యుదుత్పత్తి చేసుకుంటూ నడిచేలా రూపొందించగా, రెండో కారును కుదుపుల ద్వారా విద్యుత్తు తయారు ఉత్పత్తి చేసుకుంటూ నడిచేలా రూపకల్పన చేశారు. సుమారు రెండు లక్షలకు పైగా ఖర్చు చేసినా దాని ప్రయోజనాలు ఫలవంతం అయ్యాయని ఆనందంగా చెబుతున్నాడు భానుప్రకాష్.

సహజ వనరుల సద్వినియోగం

ప్రకృతి మనకు అందించిన సహజ వనరులను ఉపయోగించుకుని కాలుష్యానికి ఆస్కారం లేని విద్యుత్ శక్తిని ఎలా తయారు చేయలో తెలియజేస్తూ కాకినాడ శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల 9వతరగతి విద్యార్థులు సంహిత రావు, అభినవ్‌లు చేసి ప్రాజెక్టు ఆకట్టుకుంటోంది. కాలుష్య కారణ పదార్థాలైన బొగ్గు, న్యూక్లియర్ వంటి వాటిని పట్టణాల్లో బయోగ్యాస్ ప్లాంట్‌లు, విండ్ మిల్, సోలార్ ప్యానెల్స్, హైడ్రోపవర్‌ను ఎలా ఉపయోగించుకోవచ్చో తెలియజేశారు. ఒక పట్టణానికి సరిపడా విద్యుత్తును ఆయా అంశాల వారీగా తయారు చేస్తూనే నిరంతర సరఫరాను ప్రజలకు అందజేయవచ్చని ప్రాజెక్టులో వివరించిన తీరు ఆకట్టుకుంటోంది.

తాము రూపొందించిన ప్రాజెక్టు వివరిస్తున్న సంహిత రావు, అభినవ్

బాల మేధావులు..

సాంబమూర్తినగర్ (కాకినాడ): తమ మేధస్సుకు పదును పెడుతూ.. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ.. బాలలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. చదువుతోపాటు తమలోని ఆలోచనలకు పదును పెడుతూ సమాజానికి ఉపయోగపడే పలు సైన్సు ప్రాజెక్టులతో భళా అనిపించుకుంటున్నారు.

పైజో ఎలక్ట్రిసిటీ..

కాకినాడ భాష్యం శాంతినగర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాం. పైజో ఎలక్ట్రిసిటీ అనే పరికరాన్ని తయారు చేశాం. యాంత్రిక ఒత్తిడి లేదా కదలికల ద్వారా విద్యుత్తు శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీనిని ప్రధానంగా సెన్సార్లు, స్పార్క్ లైటర్లు, అల్ట్రాసోనిక్ పరికరాలు, బజర్ల తయారీలో వీటిని ఉపయోగిస్తారు. రోడ్ల మార్గాల్లో శక్తిని సేకరించడం ఆధునిక ఎలక్ట్రానిక్ డ్రమ్‌లు, పికప్‌లలో కూడా ఇది అత్యంత కీలకమైన పరికరం.

- రిషివర్ధన్, హరికిరణ్, కీర్తన్‌బాబు, ఎనిమిదో తరగతి

సౌర రోబోట్..

నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో చదువుతున్నాను. సౌర రోబోను తయారు చేశాను. విద్యుత్తు, ఇతర ఇంధన సహకారం లేకుండా ఈ రోబో సూర్యరశ్మితో పనిచేస్తుంది. మోటార్లు, సెన్సార్లు, ఇతర భాగాలకు అందే శక్తిని.. విద్యుత్తు శక్తిగా మార్చే ఫొటోవోల్టాయిక్ ప్యానెల్‌ను కలిగి ఉంటాయి.

- నరాల గౌతమ్ వినయ్, ఎనిమిదో తరగతి

ఆవిష్కరణల వేదిక.. ఆలోచనల కరదీపిక!

గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ల్యాబ్‌లో ప్రయోగాలు చేస్తోన్న విద్యార్థులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఒకప్పుడు ప్రయోగాలంటే కళాశాలలకు వెళ్లినప్పుడు.. అదీ సైన్స్ విద్యార్థులు మాత్రమే ల్యాబ్‌లకు వెళ్లి చేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. పాఠశాల స్థాయి నుంచే పరిశోధనలు, ప్రయోగాలకు పెద్దపీట వేస్తున్నారు. సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 'అటల్ టింకరింగ్ ల్యాబ్'లు దోహదపడుతున్నాయి.

ప్రయోగాలకు కేంద్రంగా 'అటల్ ల్యాబ్‌లు'

ఒక్కో పాఠశాలకు రూ.20 లక్షల నిధులు

కేంద్ర ప్రభుత్వం 2019లో 'నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్' పథకాన్ని ప్రారంభించింది. దీని కింద పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను మంజూరు చేస్తోంది. ఎంపిక చేసిన వాటిలో ల్యాబ్‌ల ఏర్పాటు, ఇతర ఉపకరణాలకు రూ.20 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తోంది. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్ పరికరాలు, సెన్సార్లు, త్రీడీ ప్రింటర్లు, ఓపెన్ సోర్స్ మైక్రో కంట్రోలర్ బోర్డులు, అధునాతన కంప్యూటర్లు, వంటివి ల్యాబ్‌లలో ఏర్పాటు చేస్తారు. జాతీయ, ప్రాంతీయ పోటీలను నిర్వహణ ద్వారా విద్యార్థులకు ప్రయోగ జిజ్ఞాసను పెంపొందిస్తున్నారు. ఇందుకోసం ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కార్యశాలలు నిర్వహించి మార్గదర్శకం చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం 49 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉన్నాయి.

మాటతో నియంత్రించే చక్రాల కుర్చీ

సొంతంగా మాటతో నియంత్రించే చక్రాల కుర్చీ (వాయిస్ కంట్రోల్ వీల్ ఛైర్)ను తయారు చేశా. ఇది దివ్యాంగులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఇది చరవాణి, బ్లూటూత్, సెన్సార్, తదితర పరికరాల సాయంతో పనిచేస్తుంది. మాట ద్వారా ముందుకు, వెనక్కి, పక్కకు ఎలా ఎలాచెబితే అలా బండి వెళుతుంది. దీన్ని సైన్స్ ప్రదర్శనల్లో ప్రదర్శిస్తా.

- కె.సూర్యతేజ, 9వ తరగతి, నగరపాలక ఉన్నత పాఠశాల, గాంధీనగర్

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం చేసేలా..

ఇటీవల కాలంలో తరచూ బస్సులు, ఇతర వాహనాల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి జరిగే వీటితో ప్రాణ నష్టం జరుగుతోంది. దాంతో అటల్ ల్యాబ్‌లో సొంతంగా అగ్నిప్రమాద అప్రమత్తత పరికరం (ఫైర్ అలెర్ట్) పరికరాలను తయారు చేశాం. వాహనాల్లో పొగ లేదా మంటలు వస్తే వాటిని సెన్సార్ గ్రహిస్తుంది. అది ట్రాన్సిస్టర్ ద్వారా బజర్‌ను మోగిస్తుంది.

- ఎస్‌కే మబూ సుల్తాన్, 8వ తరగతి, గాంధీనగర్

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జమాతే ఇస్లామీ హింద్ కాకినాడ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆ సంస్థ కార్యాలయంలో మహిళలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు. డా.నామియా ఉపవాసం వల్ల శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, జీర్ణవ్యవస్థ విశ్రాంతి, రోగ నిరోధక శక్తి వంటి విషయాలను శాస్త్రీయ ఆధారాలతో వివరించారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్న మాట్లాడుతూ మానవులంతా ఒక్కటే అని, అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. అనంతరం 'ఇస్లాంలో మహిళ' అనే పుస్తకంతోపాటు దివ్య ఖురాన్ ప్రతులను అతిథులకు అందజేశారు.

హాజీబియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు..

రంజాన్ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మెయిన్ రోడ్డు జామియా మసీదు(పెద్ద మసీదు), కొత్తపేట నగీనా మసీదు, జె.రామారావుపేట మక్కా మసీదు, రేచర్లపేట కాలనీ హాజీబియా మసీదుతోపాటు కొత్తూరు, జగన్నాథపురం, పర్లోపేట తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం ప్రార్థనలు జరిగాయి. మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని చదివి వినిపించారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఉచిత వైద్యశిబిరం

కాకినాడ కలెక్టరేట్: స్థానిక 43వ డివిజన్‌లోని ప్రతాప్‌నగర్, ట్రెజరీకాలనీ, కాలువగట్టు ప్రాంతాలకు చెందిన పేదలకు మాజీ కార్పొరేటర్ జేడీ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వాసన్ ఐకేర్, రూబెన్ డెంటల్ క్లినిక్, ఉదయ్ ఆసుపత్రి, డాక్టర్ మోహన్ డయాబెటిక్ కేర్ వైద్యులు, సిబ్బంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కుడా మాజీ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రాంజీ, వాసంశెట్టి తంబి, గాలి ఆదినారాయణ, వీరామూర్తి, కోకా గిరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల జీతాలు పెంచే వరకు పోరాటం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జీతాలు పెంచే వరకు అంగన్‌వాడీల పోరాటం ఆగదని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి పేర్కొన్నారు. యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం రిలే దీక్షలు సీనియర్ నాయకుడు అయితాబత్తుల రామేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. మార్చి 2న విజయవాడలో తలపెట్టిన అంగన్‌వాడీ మహాధర్నాకు ప్రభుత్వం స్పందించకుంటే తీవ్రస్థాయి పోరాటం తప్పదన్నారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి సీఎం చంద్రబాబుకు అంగన్‌వాడీలు పోస్టుకార్డులు పంపించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషుబాబ్జీ, చంద్రమళ్ల పద్మ, దసలక్ష్మి, ఎస్.రాజ్, పీరమణి, శుభలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీరాణి

కమనీయం.. వేంకటేశ్వరుడి కల్యాణం

గాంధీనగర్, న్యూస్‌టుడే: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పూజలందుకుంటున్న మెహర్‌నగర్‌లోని అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మల్లిపూడి వెంకటేష్, చక్రవర్తి శివాజీ గణేష్, ప్రెసిడెంట్ మువ్వల నాగేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, పండితులు కులశేఖర్ ఆచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా జరిపారు. మార్చి 4న స్వామివారి పవళింపు సేవ, 8న మహాన్నదానం నిర్వహిస్తామని తెలిపారు.

కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఆలయ పునర్నిర్మాణంలో నియమాల ఉల్లంఘనపై ఫిర్యాదు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని మెయిన్‌రోడ్డులో టౌన్‌హాలుకు ఎదురుగా ఉన్న సీతారామస్వామి ఆలయ పునర్నిర్మాణంలో ఆగమ శాస్త్ర ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని వైష్ణవ సంఘాల ప్రతినిధులు శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ అపూర్వభరత్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సామాజిక కార్యకర్త డీవీఎన్ రమేష్ ఆధ్వర్యంలో భక్తులు వినతిపత్రం అందజేశారు. దేవాదాయశాఖ ఈవో భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా బాలాలయంలో స్వామివార్లను ప్రతిష్ఠించడం సరికాదని చెప్పారు. విగ్రహాలను కదపకుండా ఇంజినీర్ల సహకారంతో నిర్మాణం చేపట్టాలని కోరారు.

చరవాణులు వీడండి.. చదువుపై దృష్టి పెట్టండి

విద్యార్థుల నృత్యాలు

సాంబమూర్తినగర్(కాకినాడ): విద్యార్థులు చరవాణులు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని డీఈవో పి.రమేష్ సూచించారు. కాకినాడ శాంతినగర్ భాష్యం స్కూల్ కల్చరల్ డే ఉత్సవ్ శుక్రవారం కాకినాడ కళ్యాణ మండపంలో జరిగింది. జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహంగా మెలగాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రాజశేఖర్, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యుత్‌నగర్ భాష్యం పాఠశాలలో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విద్యార్థుల నృత్యాలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ దివాకర్, సువర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇక్కడ చెత్త తరలించరు.. కాల్చేస్తారు!

వ్యర్థాల సేకరణకు పుష్ కార్టులు, నిల్వకు డంపర్ బిన్నులు, తరలింపునకు కాంపాక్టర్ వాహనాలున్నా మరమ్మతులు. వెంట ఏర్పాటు చేసి వ్యర్థాలను తగలబెడుతున్నారు. 41వ డివిజన్ గాంధీనగర్‌లోని రెడ్‌క్రాస్ భవనం సమీపంలోని బహ్మంగారి గుడి ప్రాంతంలో రోజులతరబడి చెత్తను రహదారి చెంత నిల్వ చేస్తున్నారు. శుక్రవారం ఇలా తగలబెట్టేశారు. దీంతో ఈ ప్రాంతంలోని ప్రజలు పొగతో ఇబ్బంది పడ్డారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, కాల్చవద్దని స్థానికులు వేడుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

అడ్డుగా స్తంభం.. రాకపోకలకు ఆటంకం

కాకినాడ సిద్ధార్థనగర్‌లోని ఓ వీధిలో రహదారికి మధ్యలో ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దాంతో ఆ రహదారి గుండా రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే ఇరుకు రహదారి, ఆపై స్తంభం కారణంగా అవస్థలు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

అల్లుకున్న నిర్లక్ష్యం..

కాకినాడ రేవెన్యూ కాలనీలోని ఉద్యాన రహదారిలో మూడు రోడ్ల కూడలి వద్ద ఓ విద్యుత్తు స్తంభంపై పిచ్చిజాతి మొక్క తీగలు అల్లుకున్నాయి. విద్యుత్తు తీగలతోపాటు కేబుల్ వైర్లకు చుట్టుకోవడంతో గాలికి నిప్పురవ్వలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని, సంబంధిత అధికారులు స్పందించి మొక్క తీగలను తొలగించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

చౌక బియ్యం పట్టివేత

కాకినాడ కలెక్టరేట్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వారికి అందిన పక్కా సమాచారంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు స్థానిక జగన్నాథపురం, ఎంఎస్ఎన్ ఛారిటీస్‌కు సమీపంలో రేషన్ బియ్యం లోడుతో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ అర్బన్ మండల సరఫరా అధికారి తాతపూడి శ్రీనివాసరావు సమక్షంలో... వాహనంలో ఉన్న రూ.1,03,440 విలువైన 43 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి, ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని తీసుకువెళుతున్న కొనుగోలుదారుడు నార్ల నాగబాబు, సహకరించిన మధ్యవర్తి కొటికలపూడి మణికంఠను అరెస్ట్ చేశారు. వీరిని విచారించగా.. జగన్నాథపురంలోని రేషన్ డీలరు వీవీ వెంగలపూడి వీరరామకృష్ణ అలియాస్ రాంబాబు నుంచి కొనుగోలు చేసినట్లు, వీటిని ముమ్మిడి పవన్‌కుమార్ అనేక వ్యక్తికి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. దీనిపై ఎంఎస్‌వో శ్రీనివాసరావు మాట్లాడుతూ సంబంధిత డీలరు దుకాణంలో సరకు నిల్వలను తనిఖీ చేస్తామని, వ్యత్యాసాలు గుర్తిస్తే 6ఎ కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వృద్ధురాలికి సరకులు అందిస్తున్న డీలరు

వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మూడు రోజులు ముందుగానే మార్చి నెలకు సంబంధించి రేషన్ సరకులను వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల పంపిణీకి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక గాంధీనగర్‌లోని 21వ నంబరు చౌక దుకాణం పరిధిలోని 10 మంది వృద్ధులకు భాజపా నాయకుడు గోడి వెంకట్, డీలరు ఇంటింటికి వెళ్లి రేషన్ సరకులు అందజేశారు.

దంత వైద్యులకు అవగాహన

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: నోటిలో ఉండే కణాలు అదుపు తప్పి పెరగడాన్ని నోటి క్యాన్సరంటారని, దీనిని ప్రారంభ దశలో గుర్తించడం చాలా ముఖ్యమని యశోద ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.హేమంత్ ఉదయరాజు అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్తునగర్‌లోని ఎ కన్వెన్షన్ హాల్‌లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్, కాకినాడ శాఖ ఆధ్వర్యంలో దంత వైద్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. హేమంత్ ఉదయరాజు మాట్లాడుతూ రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, శక్తివంతమైన మందుల ద్వారా క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టవచ్చని చెప్పారు. శివకుమార్, కాకినాడ దంత వైద్యులు డా.వి.వి.రావు, డా.అడ్డాల సత్యనారాయణ, డా.రఘురామ్, డా.సిరాజ్, డా.చైతన్య, డా.దీపా, డా.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ ఉదయరాజుకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దంత వైద్యులు

విజ్ఞాన వ్యవస్థలను పరిరక్షించుకోవాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: భారతీయ విజ్ఞాన వ్యవస్థలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రిన్సిపల్ డా.కె.ఆంజనేయులు అన్నారు. స్థానిక కళాశాలలో 'భారతీయ విజ్ఞానం'పై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సదస్సు కన్వీనర్ డా.పసుపులేటి హరిరామప్రసాద్ మాట్లాడుతూ చరిత్రకు మూలాధారాలను ఎన్నటికీ మరచిపోకూడదన్నారు. ఇతర దేశాలకు చెందిన విద్యావేత్తలు, ప్రొఫెసర్లు రాజదమ్మ(టిబెట్), చొంప నాయుడు(బంగ్లాదేశ్), వివేకామణి త్రిపాఠి(చైనా), నిర్మల్‌మణి అధికారి(నేపాల్) తదితరులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ల ద్వారా సదస్సులో పాల్గొని ఉన్యసించారు. ప్రొఫెసర్లు డా.జీవిరత్నాకర్, డా.డి.శేషుబాబు, డా.సుభాని, ఎం.వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా సీహెచ్ వెన్నెల, సహాయ కార్యదర్శులుగా డా.హరికిషన్, వై.బుజ్జి, వి.మల్లికార్జుననాయక్ వ్యవహరించారు.

శ్రీ వారాహి అమ్మవారి (పీఠం) దేవస్థానం, కొవ్వూరు గ్రామం
దేవదాయ ధర్మదాయ శాఖ, కాకినాడ రూరల్ మండలం మరియు కాకినాడ జిల్లా
బహిరంగ వేలం మరియు టెండర్ పత్రిక ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వారాహి అమ్మవారి (పీఠం) దేవస్థానమునకు అవసరమగు ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ నందు పేర్కొన్న ఐటమ్స్ ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి సరఫరా చేయుటకు సీల్ వేసిన టెండర్లు కోరడమైనది. టెండరు తేది 10-03-2026 ఉదయం గం. 11.00లకు కొవ్వూరు గ్రామంలో శ్రీ అమ్మవారి ఆలయం వద్ద దేవదాయ శాఖ అధికారుల సమక్షమున టెండర్లు తెరువబడును.

షెడ్యూల్

వ.నెం.	ఐటమ్స్ వివరములు	ప్రథమ ధరావత్తు
1	అన్నదానము మరియు ప్రధాన ఆలయమునకు అవసరమగు రసవర్గములు (కిరాణా సామాన్లు)	రూ.20,000/-
2	కూరగాయలు సరఫరా (రైతు బజారు రేట్లు కన్నా తక్కువగా కోట్ చెయ్యాలి)	రూ.20,000/-
3	పాలు మరియు పెరుగు 1/2 లీటర్ పాకెట్స్	రూ.10,000/-
4	ఫ్లవర్ డెకరేషన్, అమ్మవారికి నిత్యము పూల దండలు	రూ.10,000/-
5	కొబ్బరి చెక్కల పాట (బహిరంగ వేలం)	రూ.10,000/-

ముఖ్యషరతులు: (1) లోయస్ట్ టెండరు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనర్ (మల్టీ జోన్-1), దేవదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి ఆమోదమునకులోబడి ఖరారు చేయబడును. (2) సదరు ప్రథమ ధరావత్తు సొమ్మును ఏదైనా జాతీయ బ్యాంకు నందు డి.డి లేదా pay ఆర్డర్ రూపేణా చెల్లించవలెను. (3) టెండరు షెడ్యూల్ ఫారమ్స్ ది.06-03-2026 నుండి ది.09-03-2026 వరకు కార్యాలయ సమయములో షెడ్యూల్ 1కి రూ.500/-లు చెల్లించి పొందవచ్చును. (4) ఏ కారణం చేతనైనా సదరు టెండరు నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని మరియు రద్దు చేయుటకు గాని దేవస్థానం అధికారులకు అధికారం కలదు. (5) మిగిలిన వివరములు కార్యాలయ పని వేళల యందు ఈ క్రింది ఫోన్ ద్వారా గాని లేదా స్వయంగా గాని సంప్రదించి తెలుసుకొనవచ్చును. సెల్ నెంబర్లు: 8985147986, 9032545457, 9966239499

శ్రీ అమ్మవారి సేవలో...

స్థలం: కొవ్వూరు, తేది: 26-02-2026. సింగిల్ ట్రస్టీ/కార్యనిర్వహణాధికారి

దాతల సహకారంతో పార్కుల సుందరీకరణ

కాకినాడ నగరం: నగరంలో ప్రధాన పార్కుల అభివృద్ధికి వాకర్లు, దాతల సహకారాన్ని తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. ఆయన శుక్రవారం కరణంగారి జంక్షన్, నరసన్న నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, కాలువలపై అక్రమ కట్టడాలను గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగ అధికారులకు సూచించారు. నరసన్న నగర్ పార్కులో సరైన పచ్చదనం లేదని మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు.. ఆయన దృష్టికి తెచ్చారు. పార్కులో ఆవరణను ఎత్తు చేయాలని, కాలి బాటలను మెరుగుపరచాలని సూచించారు. ఇంజినీరింగు అధికారులు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, స్థానికులు పేర్కొన్నారు.

13 మందికి జైలు, 28 మందికి జరిమానా

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడపుతున్న 41 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా 13 మందికి జైలు, 28 మందికి రూ.10వేలు జరిమానా విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు తెలిపారు.

సైన్స్ రంగోలి.. అదరహో

కాకినాడ గొడారిగుంట మదర్ థెరిస్సా నగరపాలక ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం వినూత్న రీతిలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీఎల్ రాజు ఆధ్వర్యంలో సైన్సు ఉపాధ్యాయులు ఎస్.కృష్ణంరాజు, డీవీ రమణ, జీవీ రమణ, అచ్యుతరామయ్య, చంద్రకళ, నాగసుజాత, వెంకటేశ్వరరావు, విష్ణుచక్రం సహకారంతో విద్యార్థినులకు సైన్సు రంగోలి పోటీలు నిర్వహించారు. మానవ శరీరంలో ఉన్న అవయవాలు, వాటి పనితీరును తెలియజేస్తూ విద్యార్థినులు గీసిన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వాసంశెట్టి మహేష్, టి.భాస్కరరావు, జి.మల్లికార్జునరావు, గోవిందరావు వ్యవహరించారు.

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కారుణ్య నియామకాలపై ప్రత్యేక దృష్టి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో జడ్పీ యాజమాన్య పరిధిలో పాఠశాలలు, ఇతర కార్యాలయాల్లో పనిచేస్తూ అకస్మికంగా మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల విషయంలో తగిన న్యాయం చేస్తున్నామని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ మృతిచెందిన ఉద్యోగి కుమార్తెకు జూనియర్ సహాయకురాలిగా ఉద్యోగం కల్పిస్తూ వేణుగోపాలరావు ఉత్తర్వులు అందజేశారు. సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు, డి.విభాగ ఏవో సుబ్రహ్మణ్యం, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్ పాల్గొన్నారు.

టైలర్స్‌డే శుభాకాంక్షలు
ఉషా, జాక్ మరియు సింగర్ కుట్టుమిషన్ల ఆథరైజ్డ్ డీలర్:
MD: ఖాజా
న్యూ రజాఖ్ ఏజెన్సీస్
సంతమార్కెట్ సెంటర్, సీరత్ కమిటీ కాంప్లెక్స్ ఎదురుగా, మార్కెట్ వీధి, కాకినాడ, సెల్: 98486 41173

పదవీ విరమణ శుభాకాంక్షలు
ది.28-02-2026న ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు
భార్య: చందన భాగ్యవతి
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పదవీ విరమణ శుభాకాంక్షలు
గత 37 సంవత్సరాలు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో సేవలందించి పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ నీలాపు సుందరరావు గారు
భార్య: శ్రీమతి విజయలక్ష్మి
కుమారులు: P.వీరబాబు, Ch.లలితాదేవి, M.సుమిత్రాదేవి
అల్లుళ్లు: P.శ్రీనివాసరెడ్డి, Ch.శ్రీనివాసరెడ్డి (వాసు), M.లక్ష్మిరెడ్డి

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రత్నప్రసాద్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

సేవలు అభినందనీయం

సర్పవరం: గత 30 సంవత్సరాలుగా నిత్యం పేదలు, దివ్యాంగులు, వృద్ధులకు అడబాల ట్రస్టు అధ్యక్షుడు రత్నప్రసాదరావు అందిస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు తెలిపారు. రమణయ్యపేటలో శుక్రవారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని రత్నప్రసాద్‌ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. సత్యనారాయణరాజు, వెంకటేశ్వరరావు, శ్రీరామశర్మ, పార్థసారథి, బాబూరావు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక విద్య

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీరమణి

సామర్లకోట: దివ్యాంగుల విద్యలో సమస్యలు అధిగమించడానికి ప్రత్యేక విద్యాశిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని ఆర్డీవో శ్రీరమణి పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట టీటీడీసీలో సీఆర్‌ఈ ప్రోగ్రాం కోఆర్డినేటర్, పెద్దాపురం మండలం పులిమేరు శాంతివర్ధన్ సంస్థ డైరెక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో 200 మంది ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఆర్డీవో ప్రారంభించారు. ఈటీసీ ప్రిన్సిపల్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణోత్సవం

పిఠాపురం: పిఠాపురంలోని పద్మావతీసమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, గజవాహనంపై గ్రామోత్సవం, ఇతర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం రాత్రి 6.30 గంటలకు శ్రీవారి శాంతికల్యాణం కనులపండువగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. సూపరింటెండెంట్ మల్లికార్జున ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బారు

సామర్లకోట: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. శుక్రవారం సామర్లకోట పట్టణంలోని తెదేపా కార్యాలయంలో అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజాదర్బారు నిర్వహించి అర్జీలు స్వీకరించారు.

కాలువలో పల్టీకొట్టిన కారు

తాళ్లరేవు: తాళ్లరేవు మండలం పటవల జాతీయ రహదారి చెంతనే ఉన్న మురుగు కాలువలోకి ఓ కారు దూసుకెళ్లి పల్టీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం తాళ్లరేవు నుంచి పటవల వస్తున్న కారు వేగంగా కాలువలోకి దూసుకెళ్లింది. అందులో ఉన్న యువకుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అనంతరం పొక్లెయిన్ సాయంతో కారును బయటకు తీశారు.

పురపాలిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

పిఠాపురం పురపాలిక అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ఆదేశాలతో రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులు సైతం విస్తృత పర్యటన చేశారు. ఇక్కడి సమస్యలు గుర్తించి, పరిష్కారాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. స్థానిక అధికారుల ద్వారా ప్రతిపాదనలు రూపొందించారు. పలు అంశాలపై పురపాలిక కమిషనర్ కనకారావు 'న్యూస్‌టుడే'కు వివరించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

ఎన్.కనకారావు, కమిషనర్

పారిశుద్ధ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

పట్టణంలోని 30 వార్డుల పరిధిలో పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశాం. ఇంటింటా చెత్త సేకరణ, ప్రతిరోజూ వీధుల్లో చెత్త తొలగింపు, కాలువల శుభ్రతకు చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం 76 మంది కార్మికులు ఉండగా అదనంగా 40 మంది నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. త్వరలోనే ఆ ప్రక్రియ మొదలవుతుంది. అదనంగా వార్డుకో కార్మికుడిని నియమిస్తాం. ఒక జేసీబీ, 3 ట్రాక్టర్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేస్తాం.

ఏలేరు నుంచి తాగునీరు

పురపాలికలో 55 వేల మందికి ప్రస్తుతం 7.1 ఎంఎల్‌డీ నీటిని భూగర్భ, పీబీసీ జలాశయం నుంచి అందిస్తున్నాం. అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.52 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి, పనులు గుత్తేదారుకి అప్పగించాం. ఏడాదిన్నరకు ఈ పనులు పూర్తయి, ఏలేరు జలాశయం నుంచి ప్రజలకు తాగునీరు సరఫరా అవుతాయి.

● ఇక్కడ మురుగు నీరు పంట కాలువల్లో కలుస్తోంది. ఎక్కువ శాతం చెరుకుల కాలువలో చేరుతుంది.

మురుగు సమస్యకు పరిష్కారం

ఇందుకోసం పట్టణంలో రెండు చోట్ల మసీదు మాన్యం, లారీ యూనియన్ కార్యాలయాల వద్ద మురుగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.20 కోట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి మంజూరయ్యాయి. స్థలాన్నికూడా సిద్ధం చేశారు. పనులు త్వరలో పట్టాలెక్కుతాయి.

● ఏడాదిలో బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్, సాధారణ నిధులు రూ.5 కోట్లు కేటాయించి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాం. 80 శాతం పనులు పూర్తయ్యాయి.

అభివృద్ధి పనులు

సంక్రాంతి సంబరాలకు వచ్చినప్పుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రూ.6 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వాటిని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం.

● పిఠాపురంలో రూ.10 కోట్ల ఆస్తి పన్ను డిమాండ్ ఉంది. కొన్ని కార్పొరేటు సంస్థల నుంచి 30 ఏళ్లుగా

పన్నుల వసూలులో..

రూ.4.5 కోట్ల పన్నులు వసూలు కావడం లేదు. మార్చి నెలాఖరుకు వసూలు చేస్తాం. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ పథకాలకు ప్రజల నుంచి స్పందన బాగానేఉంది.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వర్మ పంపిణీ చేశారు. ఇసుకపల్లి, ఉప్పాడ, అమినాబాదు, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి ఆరుగురికి రూ.4 లక్షల పరిహారం చెక్కులు అందించారు. రాంబాబు, సత్యానందరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరం.. అర్ధనారీశ్వరం

గొల్లప్రోలు: దుర్గాడ శివాలయంలో అర్ధనారీశ్వర అలంకరణలో రామలింగేశ్వరస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అలంకరణ, అమ్మవారికి లలితా సహస్రనామాలతో కుంకుమార్చన, సప్తహారతులు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆరుద్ర నక్షత్రం రోజున ప్రత్యేక అలంకరణలో అభిషేకాలు, పూజలు చేస్తున్నట్లు ఆలయ సేవాసమితి సభ్యులు తెలిపారు.

నోటి క్యాన్సర్‌పై వైద్యులకు అవగాహన

సర్పవరం: కాకినాడ విద్యుత్‌నగర్‌లోని కన్వెన్షన్ హాలులో శుక్రవారం సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో దంత వైద్యులకు నోటి క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంకాలజిస్ట్ డా.హేమంత్ ఉదయరాజు మాట్లాడుతూ మద్యం తాగడం, పొగాకు ఉత్పత్తుల వాడడం, ఇన్‌ఫెక్షన్ కారణంగా నోటి క్యాన్సర్ వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సులభమవుతుందన్నారు. దంత వైద్యులు సత్యనారాయణ, రాము, రఘురాం, సిరాజ్, చైతన్య, దీప, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయానికి విరాళం

గొల్లప్రోలు: చేబ్రోలులో నిర్మిస్తున్న భక్త మార్కండేయ భావనారుషి సీతారామాలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ రూ.2,22,222 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాంబాబుకు శుక్రవారం చెక్కును ఇచ్చారు.

లిఫ్ట్ పనితీరిలా..

సర్పవరం: భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్‌లు, షాపింగ్ మాల్స్‌లో మనం నిత్యం ఎలాంటి కష్టం లేకుండా సునాయాసంగా మనుషులతోపాటు సామగ్రి రవాణాకోసం ఉపయోగించే లిఫ్టులు చూస్తుంటాం. వాటి పని తీరు, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా కాకినాడ గ్రామీణంలోని రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రోత్సాహంతో టి.ప్రియ (8వ తరగతి), బి. టైటస్(7వ తరగతి) లిఫ్టులు పనిచేసే విధానంపై ప్రయోగం తయారు చేసి ప్రదర్శించారు. పనితీరు వివరాలు విద్యార్థులకు వివరించారు.

ప్రయోగం వివరిస్తున్న విద్యార్థులు టైటస్, ప్రియ

బాలమేధ

బాలలు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని పలు పాఠశాలల్లో సృజనాత్మక ప్రదర్శనలు ఇవీ.

హెల్త్ అండ్ క్లినిక్ ప్రాజెక్టు

గట్టి చేతులు

తాళ్లరేవు: తాళ్లరేవు మండలం పత్తిగొంది జడ్పీ ఉన్నత పాఠశాల 6, 7, 8, 9 తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేశారు. విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనివాసరావు అభినందించారు.

కాలుష్యానికి చెక్

పిఠాపురం: పిఠాపురంలోని బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు కార్బన్ అబ్జార్బర్ అనే యంత్రాన్ని తయారు చేశారు. ఈ ప్రాజెక్టు జిల్లాలో గతంలో బహుమతులు అందుకుంది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న యు.దుర్గాభవాని, 9వ తరగతి చదువుతున్న చంద్రిక సైన్స్ ఉపాధ్యాయిని సహకారంతో దీనికి రూపకల్పన చేశారు. [illegible]

యంత్రం తయారు చేసిన దుర్గాభవానీ, చంద్రిక

జనసేన శ్రేణులతో ఆత్మీయ సమావేశం

పెద్దాపురం: జనసేన త్వరలో కేంద్ర పార్టీ అవుతుందని ఆ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. నియోజకవర్గంలో 25 వేల సభ్యత్వాలు లక్ష్యమన్నారు. జిల్లా కార్యదర్శి పిట్ట జానకి రామారావు, కంచుమర్తి రాజన్న, పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తుమ్మల రామస్వామి

డివిజన్‌లో 61 శాతం పన్ను వసూలు

కాజులూరు: కాకినాడ డివిజన్‌లో 61 శాతం పన్ను వసూలు చేయడం జరిగిందని కాకినాడ డీఎల్‌పీవో టి.అన్నామణి తెలిపారు. శుక్రవారం కాజులూరు మండలంలోని గొల్లపాలెం, పెనుమళ్ల, తర్లంపూడి, చేదువాడ, కోలంక గ్రామాల్లో పన్ను వసూలు ప్రక్రియ పరిశీలించారు.

ఆలోచింపజేసిన నాటక ప్రదర్శన

గొల్లప్రోలు: తాటిపర్తిలోని శ్రీఅపర్ణా సమేత నాగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీల్లో మూడో రోజు గురువారం రాత్రి గుంటూరు కరణం సురేష్ స్మారక థియేటర్స్ సభ్యులు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందనే సందేశాన్నిచ్చారు. ఎన్.రవీంద్రారెడ్డి రచించి దర్శకత్వం వహించారు.

పుష్కరిణి శుభ్రతకు చర్యలు

పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరిగాయి. వారం ముందే పుష్కరిణిలో కలుషిత నీటిని తొలగించి కొత్తగా నింపారు. ఉత్సవాల్లో లక్ష మందికిపైగా భక్తులు ఇందులో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ నేపథ్యంలో మళ్లీ కలుషితమైంది. ఇబ్బందిలేకుండా నీటి తొలగింపునకు ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

కూలిన ఆలయ ప్రహరీ

సామర్లకోట గోదావరి కాలువ వద్దనున్న మదుగులమ్మ ఆలయ ప్రహరీ శుక్రవారం కూలింది. ఇటీవల భారీ వాహనాలు భీమేశ్వరాలయం, మదుగులమ్మ ఆలయం రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. గుర్తుతెలియని వాహనం ఆలయ ప్రహరీని ఢీకొట్టి ఉంటుందని స్థానికులు, రైతులు భావిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రైతుసంఘం నాయకులు తెలిపారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

మహారాష్ట్ర కాకినాడ 3వ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, కాకినాడ
G.W.O.P.NO.20/2026
Between:
అడబాల చిన్ని ......పిటిషనరు
And
NIL ......రెస్పాండెంట్
[illegible] సౌజన్య మైనరు అయినందున పిటిషనరు అడబాల చిన్ని గారిని గార్డియన్‌గా నియమించమని మరియు మైనరు యొక్క అభివృద్ధి, చదువు కొరకు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిలో 1/3 వ వంతు విక్రయించుటకు అనుమతులు కోరుచూ దాఖలు చేసిన G.W.O.P. లో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.16-3-2026 ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

PETITION SCHEDULE FILED BY THE PETITIONER

Previously East Godavari District, Presently Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub-Registry, Sarpavaram Gram Panchayat, Sarpavaram Village, Zeroity Wet, Patta No. 131, S.No. 278/1, full an extent of Ac.7-42 cents out of it Ac.6-81 cents, as per Present Revenue Records, ROR, 1B Adangal, Khata No.1640, L.P.No. 747, S.No. 278-1, an extent of Ac.1-14 cents or 0.460 hectors of Land is bounded as follows: **East:** Land belongs to Adabala Govindu, **West:** Land belongs to Adabala Subbayyamma, **North:** Irrigation Canal and Land belongs to others, **South:** Land belongs to Thummala Rama Mohana Rao Ramaswamy. With in the above boundaries an extent of Ac.1-14 cents or 0.460 hectors of Land with all kinds of easement rights.

G.V. Desi, Advocate
Kakinada, Mobile:94402 62977

IN THE COURT OF THE HONBLE 12TH ADDITIONAL DISTRICT JUDGE AT: PITHAPURAM.
G.W.OP.No.19/2026
Between:
1. Voota Vivek Kumar
2. Voota Vineesha Rani
(Petitioners are minors represented by their natural Guardian Mother Voota Sirisha) ... Petitioners
And
NIL ... Respondent

పై నంబరులో తెలిపిన పిటిషన్లో Voota Vivek Kumar (5 yrs), Voota Vineesha Rani (3) మైనర్లు అయినందున వారి తల్లి పిటిషనర్లకు ఈ క్రింది తెల్పిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారుడుకి వైద్యం (కాలి ఆపరేషన్), కుమార్తె చదువులు, తదితర ఇర్చుల నిమిత్తం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించమని పై పిటిషనర్ ఒరిజినల్ పిటిషన్ను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల 13-03-2026వ తేదీ 10:30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై వారియొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా కోర్టువారి ఆర్డర్‌తో తెలియజేయడమైనది.

Schedule: Previously East Godavari District, Present Kakinada District, Pithapuram Sub Registry, Pithapuram Mandal, Bhogapuram Village, Bhogapuram Panchayat, S.No. 121-3 an extent of Ac.0.58 cents situated within the following boundaries. **East :** Land of Badam Apparao; **South:** Land of Voota Apparao; **West:** Land of Keerthi Govindu; **North:** Land of Karanam Satyanarayana @ Babji.
Within the above boundaries an extent of Ac. 0.58 cents of land with all Ways, Source and Easementry Rights.

గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు, అడ్వకేట్
పాతయాదవ వీధి, శ్రీకృష్ణుడి గుడివద్ద,
పిఠాపురం, Cell: 8121678123

కనిపెట్టండి.. కబ్జాకోరుల పనిపట్టండి

– న్యూస్‌టుడే, రమణయ్యపేట, పిఠాపురం

కాకినాడ గ్రామీణంలోని పంట, మురుగు కాలువలు, వాటి గట్లు ఆక్రమణకు గురికావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రమణయ్యపేట, సర్పవరం, తిమ్మాపురం, కాకినాడ అర్బన్ ఎస్. అచ్యుతాపురం కాలనీల ప్రజలు పేట కాలువ, గాడేరు డ్రెయిన్ ఆక్రమణలతో ముంపు, మురుగు సమస్య ఎదుర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్నేళ్లుగా ఆక్రమణలు విచ్చలవిడిగా పెరిగి కాలువ నిడివి తగ్గి వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ముంపుగా మారి సమీప కాలనీలను చుట్టుముడుతోంది.

రమణయ్యపేట-తిమ్మాపురం మధ్య ఆక్రమణలతో నిడివి తగ్గిన కాలువ

అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ కాలువలు, గట్ల ఆక్రమణ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రక్షాళన చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని శుక్రవారం సంబంధిత శాఖ మంత్రిని కోరడం సమస్య తీవ్రతను చెబుతోంది. పెద్దయెత్తున కాలనీ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఆక్రమణలు తొలగించాలని వినతి పత్రాలు అందిస్తున్నారు. ఆయన ఇది వరకు ఇదే అంశంపై చెప్పినా అధికారుల్లో చలనం రాలేదు. కాలువ విస్తీర్ణం, నిడివిపై రెవెన్యూశాఖ సర్వే చేసి అప్పగించాలని డ్రెయిన్స్ శాఖ అధికారులు తప్పించుకుంటున్నారు. వెంటనే అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి ఆక్రమణల అంతు తేల్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పంచాయతీ, కార్పొరేషన్‌కు బదిలీ చేయాలని..

తిమ్మాపురం, రమణయ్యపేట ప్రాంతాల్లో ప్రవహించే పేట కాలువ, గాడేరు మురుగు కాలువల పరిధిలో వ్యవసాయ పంటలు లేవు. నివాస ప్రాంతాలుగా మారిపోవడంతో ఈ కాలువలు రైతులకు ఉపయోగపడడం లేదు. నిధుల కొరతతో దీని నిర్వహణ బాధ్యతలు చేపట్టలేకున్నాం. వీటిని ఆయా పరిధిలోని పంచాయతీ, కాకినాడ కార్పొరేషన్లకు బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు లేఖలు రాశాం.

– వరప్రసాద్, డ్రెయిన్స్ ఏఈ, కాకినాడ గ్రామీణం

ప్రమాదంలో నలుగురికి గాయాలు

పిఠాపురం: జగ్గయ్యచెరువు ప్రాంతానికి చెందిన జి.వరలక్ష్మి, ఎల్.వరలక్ష్మి, హరిణి మార్కెట్‌లో కూరగాయలు కొనుక్కుని తిరుగు ప్రయాణంలో ఉప్పాడ బస్టాండ్ కూడలి వద్ద ఆటో ఎక్కారు. కుంతీమాధవస్వామి ఆలయం దగ్గరకు వచ్చేసరికి ఆటో, బస్సు ఢీకొన్నాయి. ఆటో డ్రైవర్ కాంతారావుతో సహా ముగ్గురూ గాయపడ్డారు. పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

ఆక్రమణదారులకు నోటీసులు

గొల్లప్రోలు: చెరువులు, కాలువలు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్ రామ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. చినజగ్గంపేటలోని మూడు చెరువుల్లో 22 మంది ఆక్రమణదారులు ఉన్నట్లు గుర్తించి మొదటి విడత నోటీసులు జారీ చేశామన్నారు. రెండో విడత నోటీసులు 11 మంది తీసుకున్నట్లు జలవనరులశాఖ ఏఈ పద్మజ తెలిపారు. మిగిలిన వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. కొడవలి, మల్లవరంలలో ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. పుష్కర, ఇతర పంట కాలువల్లో ఆక్రమణలను గుర్తించాలని తహసీల్దార్ ఆదేశించారు. ఎంపీడీవో సలాట్ రాజు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్, ఏఈలు పద్మజ, అయ్యప్ప పాల్గొన్నారు.

శ్రీ వారాహి అమ్మవారి (పీఠం) దేవస్థానం, కొవ్వూరు గ్రామం
దేవదాయ ధర్మదాయ శాఖ, కాకినాడ రూరల్ మండలం మరియు కాకినాడ జిల్లా

బహిరంగ వేలం మరియు టెండర్ పత్రిక ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వారాహి అమ్మవారి (పీఠం) దేవస్థానమునకు అవసరమగు ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ నందు పేర్కొన్న ఐటమ్స్ ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి సరఫరా చేయుటకు సీల్ వేసిన టెండర్లు కోరడమైనది. టెండరు తేది 10-03-2026 ఉదయం గం. 11.00లకు కొవ్వూరు గ్రామంలో శ్రీ అమ్మవారి ఆలయం వద్ద దేవదాయ శాఖ అధికారుల సమక్షమున టెండర్లు తెరువబడును.

షెడ్యూల్

వ.నెం.	ఐటమ్స్ వివరములు	ప్రథమ ధరావత్తు
1	అన్నదానము మరియు ప్రధాన ఆలయమునకు అవసరమగు రసవర్గములు (కిరాణా సామాన్లు)	రూ.20,000/-
2	కూరగాయలు సరఫరా (రైతు బజారు రేట్లు కన్నా తక్కువగా కోట్ చెయ్యాలి)	రూ.20,000/-
3	పాలు మరియు పెరుగు 1/2 లీటర్ పాకెట్స్	రూ.10,000/-
4	ఫ్లవర్ డెకరేషన్, అమ్మవారికి నిత్యము పూల దండలు	రూ.10,000/-
5	కొబ్బరి చెక్కల పాట (బహిరంగ వేలం)	రూ.10,000/-

ముఖ్యషరతులు: (1) లోయస్ట్ టెండరు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనర్ (మల్టీ జోన్-1), దేవదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి ఆమోదమునకులోబడి ఖరారు చేయబడును. (2) సదరు ప్రథమ ధరావత్తు సొమ్మును ఏదైనా జాతీయ బ్యాంకు నందు డి.డి లేదా pay ఆర్డర్ రూపేణా చెల్లించవలెను. (3) టెండరు షెడ్యూల్ ఫారమ్స్ ది.06-03-2026 నుండి ది.09-03-2026 వరకు కార్యాలయ సమయములో షెడ్యూల్ 1కి రూ.500/-లు చెల్లించి పొందవచ్చును. (4) ఏ కారణం చేతనైనా సదరు టెండరు నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని మరియు రద్దు చేయుటకు గాని దేవస్థానం అధికారులకు అధికారం కలదు. (5) మిగిలిన వివరములు కార్యాలయ పని వేళల యందు ఈ క్రింది ఫోన్ ద్వారా గానీ లేదా స్వయంగా గానీ సంప్రదించి తెలుసుకొనవచ్చును. సెల్ నెంబర్లు: 8985147986, 9032545457, 9966239499

శ్రీ అమ్మవారి సేవలో...

స్థలం: కొవ్వూరు, తేది: 26-02-2026. సింగల్ ట్రస్టీ/కార్యనిర్వహణాధికారి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: అమినాబాదు శివారు రహదారి వెంట వ్యర్థాలు వేయడంతో దుర్వాసనతో రాకపోకలు సాగించలేకున్నాం. – శ్రీనివాస్

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజు పారిశుద్ధ్య సిబ్బంది పంపి వ్యర్థాలు తరలించారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురం విద్యుత్తు నగర్‌లో మురుగు కాలువలు చెత్త, చెదారంతో నిండాయి. దుర్వాసన వస్తోంది. – విజయ్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో పూడిక తీత పనులు చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: కాకినాడ అర్బన్ ఒకటో డివిజన్ గొల్లపేటలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. – వెంకట్రావు

పరిష్కారం: శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావుకు చెప్పగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు. – న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: గొల్లప్రోలు గాంధీనగర్‌లో రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: స్థానిక బంగారమ్మగుడివీధిలో రహదారిపై చెత్తపోగులున్నాయి. తొలగింపు చర్యలు తీసుకోవాలి. – నాగేశ్వరరావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి తొలగించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సగం పనులు.. సరిచేసేదెవరు..?

– న్యూస్‌టుడే, సర్పవరం

బెర్మలు నిర్మించని సీసీ రహదారి

కాకినాడ గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు నిర్మిస్తున్నారు. వాటికి ఇరువైపులా గ్రావెల్ బెర్మలను మాత్రం ఏర్పాటు చేయడం లేదు. దాంతో రహదారుల నాణ్యత దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సీసీ రహదారుల అంచులు ఎత్తుగా ఉండడంతో కాలనీల్లో వాహనాలను ఇళ్లలోకి తీసుకువెళ్లడం, తిరిగి బయటకు తేవడం కష్టంగా మారుతోందని, చేసేదిలేక వాహనాలను రహదారికి పక్కనే నిలుపుతున్నామని చెబుతున్నారు. ఇలా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ఇతరులతో గొడవలు తప్పడం లేదని వాపోతున్నారు. ఎదురెదురుగా వస్తున్న ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు తప్పుకోవడానికి కూడా రోడ్డు అంచు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. వలసపాకల, కొవ్వాడ గ్రామాల్లోని పలు కాలనీల్లో పరిస్థితులు మరింత అధ్వానంగా ఉన్నాయి.

త్వరలో ఏర్పాటు చేస్తాం..

గ్రామాల్లో నిర్మించిన సీసీ రహదారులకు ప్రాధాన్య క్రమంలో గ్రావెల్‌తో బెర్మలు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే అంచనాలు తయారు చేశాం. వీలైనంత త్వరగా కాలనీవాసుల ఇబ్బందులు తొలగిస్తాం. – కృష్ణ, ఇంజినీరింగ్ సహాయకుడు



తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

తుని, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ పురపాలక కౌన్సిల్ నిర్ణయాలు తీసుకున్నారు. కార్యాలయంలో ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి అధ్యక్షతన సమావేశం శుక్రవారం నిర్వహించారు. అజెండాలోని 27 అంశాలు చర్చించి, ఆమోదించారు. వీటిలో ఏపీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3 కోట్లతో ఆయా వార్డుల్లో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కార్యాలయంలో రూ.14.95 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేయనున్న లిఫ్టు పనులను ఛైర్‌పర్సన్ భువన సుందరి, కమిషనర్ ఎ.వెంకట్రావు, సభ్యులు ప్రారంభించారు. వైస్‌ఛైర్మన్ ఆచంట సురేష్, డీఈ సీహెచ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

కోటనందూరు: ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో పి.వెంకటనారాయణ అన్నారు. బొద్దవరంలో శుక్రవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఆయన పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అన్ని రకాల రుచులతో ఆహారోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

తొండంగి: తొండంగి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆహారోత్సవం (ఫుడ్‌ఫెస్టివల్) నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థి ఒక్కో వంటకంతో ఆకట్టుకున్నారు. పులిహోర, చికెన్, పాయసం, గులాబ్‌జాం తదితర వంటలను ఆస్వాదిస్తూ భుజించారు.

ఆవిష్కరణలు భళా..!

నేడు జాతీయ సైన్సు దినోత్సవం

విద్యార్థుల ఆసక్తి, సృజనతో అనేక కొత్త ఆవిష్కరణలు చేస్తూ భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి బాటలు వేసుకుంటున్నారు. నిత్య జీవితంలో అవసరమయ్యే అనేక ప్రాజెక్టులు తయారు చేసి శెభాష్ అనిపించుకుంటున్నారు. తుని జడ్పీ బాలికోన్నత పాఠశాల, తుని గ్రామీణ, రౌతులపూడి, తొండంగి విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

ప్రాజెక్టు: తక్కువ ఖర్చుతో డ్రోన్ తయారీ

విద్యార్థులు: పి.నిస్సి, స్వాతి, మోక్షిత (9వ తరగతి) ఉపాధ్యాయుడు: రమేష్.. రెండు రోజుల్లో రూ.400 ఖర్చుతో బ్యాటరీలతో నడిచే డ్రోన్ నమూనా సిద్ధం చేశారు. దీనికోసం కార్డుబోర్డు అట్టలు, 3వోల్ట్స్ సామర్థ్యం ఉన్న 4 మోటార్లు, ఇన్వర్టర్, తీగలు వంటివి ఉపయోగించారు. డ్రోన్లు ఎలా పనిచేస్తాయి, వాటి వల్ల ఉపయోగాలను తోటి మిత్రులకు వివరించారు.

ప్రాజెక్టు: నీటితో విద్యుత్తు తయారీ ప్రాజెక్టు

విద్యార్థులు: ప్రభావతి, కావ్య

సహకరించిన ఉపాధ్యాయుడు: రమేష్

అట్టలు, చెక్కలు, మోటారు, ప్లాస్టిక్ చెంచాలు, బ్యాటరీలు వినియోగించి రూ.200 ఖర్చుతో 3 రోజుల్లో దీన్ని తయారుచేశారు. ఎత్తైన ప్రాంతం నుంచి నీరు పడుతున్నపుడు టర్బైన్లు తిరగడంతో విద్యుత్తు ఎలా ఉత్పత్తి అవుతుందో చూపించారు. - న్యూస్‌టుడే, తుని

ఆకట్టుకున్న ఆకు అద్దుకోత

తొండంగి: సాధారణ వస్త్రం, థర్మాకోల్ షీట్స్, సహజరంగులు, అట్టముక్కలు, గిఫ్ట్స్ తదితర వస్తువులను ఉపయోగించి మందారపువ్వు ఆకు అద్దుకోత ప్రాజెక్టును చేసి విద్యార్థులు ఆకట్టుకున్నారు. కేపీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు గ్రీష్మ, దుర్గ, కాత్యాయిని, హెచ్‌ఎం సత్యనారాయణ, సైన్సు ఉపాధ్యాయురాలు శ్రీదేవి సూచనలతో ఈ ప్రాజెక్టును తయారు చేశారు. ఇంకా వర్షం నీరు రీసైక్లింగ్ చేసే యంత్రం, తుంపర సేద్యం, మానవశరీర నిర్మాణం తదితర ప్రాజెక్టులు చేసి ప్రదర్శించారు.

ఆకట్టుకున్న ప్రాజెక్టులు

రౌతులపూడి: రౌతులపూడి శ్రీవేద పాఠశాలలో సైన్సు దినోత్సవ వేడుకలను అల్లు సత్తిబాబు, బండారు నాగు, ఎన్మల కోటిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. శాస్త్ర, సాంకేతిక అంశాలకు సంబంధించి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.

మీలో ఎవరు సైన్సు మేధావి ?

తుని గ్రామీణం: తేటగుంట జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు 'కౌన్ బనేగా కరోడ్‌పతి' తరహాలో 'మీలో ఎవరు సైన్సు మేధావి'ని ఉపాధ్యాయులు నిర్వహించారు. 15 ప్రశ్నలకు గాను 13 ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పిన మహాలక్ష్మీ టీం సభ్యులు రూ.రెండు వేలు గెలుచుకున్నారు. హెచ్‌ఎం సత్యనారాయణ ఉపాధ్యాయులు ప్రకాష్, శోభారాణి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యమే మహాభాగ్యం' ప్రాజెక్టు

విద్యార్థులు తయారు చేసిన చార్టు

తుని గ్రామీణం: హంసవరం ఆదర్శపాఠశాల ఏడో తరగతి విద్యార్థులు వైకుంఠపాళి రూపంలో చేసిన ఆరోగ్యమే మహాభాగ్యం ప్రాజెక్టు ఆకర్షణగా నిలిచింది. గంగా, పావని, హర్షిత చేసిన ప్రాజెక్టులో మంచి ఆహార అలవాట్లు ఉండే వారి ఎదుగుదల, జంక్‌ఫుడ్స్, చెడు అలవాట్లు ఉండేవారిలో ఏర్పడే అనారోగ్యాలను వివరించారు. ఉపాధ్యాయురాలు పద్మజా సూచనలు అందజేశారు.

ఘనంగా తాళ్లూరు వేంకటేశ్వరస్వామి తిరునాళ్లు

ప్రత్యేక పూజలందుకున్న స్వామి

గండేపల్లి, న్యూస్‌టుడే: తిరుమల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన తాళ్లూరు తిరునాళ్ల ఘనంగా జరిగింది. తాళ్లూరు మఠంలోని వేంకటేశ్వరస్వామి తీర్థమహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. భక్తులు ఆలయం ముందున్న గజేంద్ర పుష్కరిణిలో స్నానమాచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామి వారి గరుడ, హంస, శేష వాహనాలపై స్వామివారిని ఊరేగించారు.

వనదుర్గ ఆలయంలో..

ధర్మవరంలో రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాలస్వామి

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఖడ్గమాల పూజ శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు ఖడ్గమాల స్తోత్రంతో ఉండే శ్రీ చక్రం ఇచ్చి పూజ చేయించారు. అనంతరం చండీహోమం, పూర్ణాహుతి వైదిక బృందం ఆధ్వర్యంలో జరిగింది.

వైభవంగా రాజగోపాలస్వామి కల్యాణం

ప్రత్తిపాడు: ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాలస్వామి కల్యాణం శుక్రవారం రాత్రి కనుల పండువగా జరిగింది. కల్యాణ ఉత్సవాలతో మార్చి 1న సదస్యం, 2న స్వామి వారి రథయాత్ర, 3న పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయవర్గాలు తెలిపాయి.

ఏలేశ్వరం: ఏలేశ్వరం వీహెచ్‌పీ కన్వీనర్ ఇందిరాప్రియదర్శిని ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దుర్గామాత ఆలయంలో సత్సంగం జరిగింది. జిల్లా ప్రతినిధి కటకం బాబు, రమాదేవి, మంగ తదితరులు పాల్గొన్నారు.

తొండంగి: ఆనూరులో నిర్మించనున్న నూకాలమ్మ ఆలయానికి నాయకులు యనమల రాజేష్, అప్పలరాజు, ఈశ్వరరావు శంకుస్థాపన చేశారు.

జోరు వద్దు.. క్షేమంగా వెళ్లు..!

కేసులంటే కుర్రకారుకు బేఖాతరు

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, ఏలేశ్వరం

కుర్రకారు వాహనం నడుపుతుంటే చూసే వారికి గుండె బేజారవుతోంది. వీధులు, పల్లె రోడ్లు, హైవే ఏదైనా వారికి ఒకటే..! ప్రమాదాలకు కారణమవుతున్నారు. నిదానంగా వెళ్లి.. పరీక్షలు రాయడానికి వాహనాన్ని ఉద్రేకంగా నడుపుతూనే వెళ్తున్నారు. ఎదురొచ్చే వాహనచోదకుల ప్రాణాలకు సవాలు విసురుతున్నారు. ప్రత్తిపాడు, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో కుర్రకారు వాహన చోదకత్వం తరచూ ప్రమాదాలను కళ్లకుకడుతోంది. ద్విచక్రవాహన ప్రమాదం అంటే యువతే అధికంగా ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. వాహనవేగానికి మద్యపానం తోడవుతోంది. యువత, కళాశాల విద్యార్థులు ఇందులో చిక్కుకుంటున్నారు. వారాంతాలు, సాయంత్రం వేళల్లో పార్టీలు వెళ్లడం వాహనాలపై ఇద్దరు, ముగ్గురు పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ప్రయాణించడం పరిపాటి అయింది.

ఇరుకు సందుల్లోనూ ముగ్గురు కుర్రాళ్లు దూసుకెళ్తూ..

ఇలా కళ్లెం వేస్తున్నా..

కత్తిపూడి రవాణాశాఖ యూనిట్ పరిధిలోని 6 మండలాల్లో 40 కి.మీ హైవే ఉంది. 130 కి.మీ. గ్రామీణ రోడ్లు ఉన్నాయి.

రహదారి భద్రత కోసం గత నవంబరులో అధికారులు తనిఖీలు నిర్వహించగా 26 కేసులు యువతపైనే నమోదు చేశారు. ● నమోదు చేసిన కేసుల్లో ముగ్గురు ఒకే వాహనంపై వెళ్లడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి కారణాలే అధికం. ● 32 మంది మైనర్లు బండి నడుపుతూ పట్టుపడటంతో వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ● కళాశాలకు వేగంగా వెళ్తున్న విద్యార్థులను అడ్డగించి 16 వాహనాలపై కేసు రాశారు. రూ.30 వేలు జరిమానా విధించారు. ● 8 కాలేజీల వద్ద నిఘా ఉంచినపుడు ప్రతి మూడు వాహనాల్లో రెండింటిపై ముగ్గురు, అంతకంటె ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.

సమష్టి బాధ్యతతోనే..

నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల నిబంధనలు పాటిస్తూ వెళ్లేవారూ ఇబ్బందులో చిక్కుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అవసరం లేకుండా వాహనం ఇవ్వడం సబబు కాదని కత్తిపూడి ఎంవీఐ శ్రీనివాస్ తెలిపారు. తనిఖీలు నిర్వహిస్తున్నపుడు తప్పించుకునే ప్రయత్నంలో కుర్రాళ్లు ఏ ప్రమాదాన్ని తెస్తారోనని ఆందోళన ఉంటోందన్నారు.

తునిలో యూజీడీకి చర్యలు చేపట్టండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివ్య

తుని పట్టణం, న్యూస్‌టుడే : తుని పట్టణంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ (యూజీడీ) తెచ్చి స్వచ్ఛ తునిగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని ఆ శాఖ మంత్రికి ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆమె శుక్రవారం మాట్లాడారు. తుని పట్టణం జాతీయ రహదారికి ఆనుకుని, వ్యాపార కేంద్రంగా ఉంది. పట్టణ జనాభా 65 వేలు. నిత్యం పలు ప్రాంతాల నుంచి సుమారు 10 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నాయి. ఆయా పరిశ్రమల్లో అనేక మంది ఉద్యోగులు ఇక్కడే నివాసముంటున్నారు. ప్రభుత్వం చొరవతో అభివృద్ధి చెందుతుంది. ఈ పరిస్థితుల్లో 1995లో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందులు వస్తుండటంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అనుమతి ఇవ్వాలని ఆమె కోరారు.

పోలియో నిర్మూలనకు సైకిల్ ర్యాలీ

కోటనందూరు చేరుకున్న ర్యాలీ బృందం

కోటనందూరు: పోలియో రహిత సమాజం కోసం అవగాహన కల్పించడానికి ఇచ్ఛాపురం నుంచి విజయవాడ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టామని ట్రస్టు ఆసుపత్రి ఎండీ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ర్యాలీలో భాగంగా తన బృందంతో శుక్రవారం కోటనందూరు చేరుకున్న ఆయన ఇప్పటివరకు 500 కి.మీ.పూర్తి చేశామన్నారు. నిధులు సేకరించి పోలియో వ్యాధి నిర్మూలన కార్యక్రమాలకు వినియోగిస్తున్నామన్నారు. గోపాలరాజు, మల్లిఖార్జునరావు తదితరులు ర్యాలీలో ఉన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

కిర్లంపూడి: జగ్గంపేట నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ రామచంద్రపురం గ్రామంలో ప్రారంభించారు. గ్రామ సర్పంచి తుమ్మలపల్లి సాయి గుణశేఖర్‌కు ఆన్‌లైన్‌లో నమోదుచేసి క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేశారు.

మార్చి 1న ప్రవేశ పరీక్షలు

రౌతులపూడి: ఎ.మల్లవరం గురుకుల పాఠశాల, కళాశాలలో మార్చి 1న గురుకులాల్లో చేరేందుకు పలు ప్రవేశ పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటలకు వరకూ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 12 నుంచి 1.30 వరకూ ఇంటర్ ప్రవేశ పరీక్ష, సాయంత్రం 3 నుంచి 4.30 వరకూ ఐఐటీ, నీట్ కోచింగ్ ప్రవేశానికి పరీక్ష ఉంటుందన్నారు.

డెయిరీ తనిఖీ

శాంపిల్స్ తీసుకుంటున్న అధికారులు

శంఖవరం, న్యూస్‌టుడే: కల్తీ పాలు ఘటన నేపథ్యంలో డెయిరీలలో ఆహారభద్రతా అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. కొంతంగి కొత్తూరు గ్రామంలో నిర్వహిస్తున్న సహస్ర మిల్క్‌డెయిరీని ఎఫ్ఎస్‌వో కేశవప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది తనిఖీలు చేశారు. పాలు, పెరుగు, నెయ్యి, పన్నీర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలు, ఆవు, గేదె నెయ్యి శాంపిల్స్ తీసుకుని కాకినాడ ల్యాబ్ పంపించామన్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో ల్యాబ్ లేకుండానే నిల్వ చేసి అమ్మకాలు జరుపుతున్నారన్నారు. పరీక్షల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

వారధిపై అంధకారం.. రాకపోకలకు అవస్థలు

గోనేడ- తామరాడ గ్రామాల మధ్య ఏలేరు ప్రధాన కాలువపై ఉన్న వంతెన వెంబడి విద్యుత్తు సౌకర్యంలేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చీకటిలో వంతెనపై ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి వారధిపై విద్యుత్తు సౌకర్యం కల్పించి ప్రమాదాలను నివారించాలి. - న్యూస్‌టుడే, కిర్లంపూడి

క్షేమం కన్నా గమ్యమే ముఖ్యమా?

జనానికి ప్రయాణాలు పెరిగాయి. బస్సుల్లోనూ కిక్కిరిసే వెళ్తుండగా.. ఆటోల్లో ఇలా ఏమాత్రం భద్రత లేని ప్రయాణాన్ని సాగిస్తున్నారు. ఏలేశ్వరం నుంచి నర్సీపట్నం రోడ్డులో తరచూ ఇవే దృశ్యాలు. సంత రోజున మరీనూ! ఏ నిబంధనలు అయినా సౌకర్యంగా జీవించడానికేనని ఎప్పటికి తెలుసొస్తుందో! - న్యూస్‌టుడే, ఏలేశ్వరం

వెలగని దీపాలు.. ప్రమాదాలకు ఆస్కారం

హైవేపై వెలగని దీపాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట, జడ్.రాగంపేట రహదారిపై దీపాలు వెలగడం లేదు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. హైవే అధికారులు స్పందించాలని వాహన చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

ప్రధాన రహదారిపై పలకలు ధ్వంసం

ప్రధాన రహదారిపై పలకలు ధ్వంసం

శంఖవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రం శంఖవరంలోని శివాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టుపై సిమెంట్ పలకలు ధ్వంసమయ్యాయి. దీంతో కాలువలు ఉన్న మురుగు కదలడం లేదు. స్థానికులు దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు తిరగడంతో పలకలు ధ్వంసమై ప్రయాణానికి ఇబ్బందిగా ఉంది. అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

'పది' విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

రౌతులపూడిలో విద్యార్థుల సందడి

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'పది' విద్యార్థులకు వీడ్కోలు వేడుక నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత చదువులు చదవాలని హెచ్‌ఎం కోళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు వరప్రసాద్, చిన్ని బాలబాలాజీ, నాగేశ్వరరావు తదితరులు అన్నారు.

ఆలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఆలయ కమిటీ, ట్రస్టు బోర్డు నియామకాల్లో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పించాలని ఆ సంఘం జిల్లా మాజీ కార్యదర్శి రాజాన చినబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం జె.అన్నవరంలో కాకినాడ, పోలవరం జిల్లాలకు చెందిన ఈ సంఘం సభ్యులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ.. ఆదరణ పథకం ద్వారా ఇస్తున్న పరికరాలు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లస్థలాలు, పింఛను మంజూరులో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సంఘం అధ్యక్షుడిగా గోలుకొండ సుబ్బారావు, సభ్యులుగా సత్తిబాబు, గంగాధర్, అపాపరావు తదితరులు ఎన్నికయ్యారు.

మూగజీవాలను కుక్కేసి.. తరలించి

హైదరాబాద్, న్యూస్‌టుడే: వాహనంలో గుట్టుచప్పుడు కాకుండా మూగజీవాలను తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వాహనాన్ని వెంబడించి ఆపారు. హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్ ఠాణా పరిధిలో ఈ ఘటన జరిగింది. శుక్రవారం వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా..వేగంగా వచ్చిన లారీని వెంబడించి ఆపి తనిఖీ చేశారు. అందులో ఆరు ఆవులు, నాలుగు మగ దూడలు ఉన్నాయి. వాటికి కనీసం నీరు, గాలి గడ్డి లేకుండా తుని నుంచి నగరంలోని బహదూర్‌పుర కబేళాకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ శంకరయ్య, కూలీ నూకరాజులను అదుపులోకి తీసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దాసరి ఆదినారాయణరావు పశువుల అక్రమ రవాణా చేస్తున్నట్లు డ్రైవర్ చెప్పాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి గోవులకు నీరు అందించారు. అనంతరం పశువులను నగరంలోని గోశాలకు తరలించారు.

తవ్వేయ్.. తరలించెయ్..!

ఖజానాకు గండి..

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు పైసా ఆదాయం రాకుండా కొండలు, మట్టిగుట్టలు కరిగిపోతున్నాయి. ఇటీవల ఏ రహదారిలో చూసినా రోడ్డంతా ఆవరించే టిప్పర్లతో పోలవరం మట్టి, గ్రావెలు, కంకర మెట్ట నుంచి రవాణా అవుతోంది. ఎర్రవరం నుంచి కత్తిపూడి, ప్రత్తిపాడు-సామర్లకోట రహదారులపై వీటి జోరు మిగతా చోదకులను కంగారు పెట్టిస్తోంది. రూ.కోట్లు విలువ చేసే సహజ సంపద తరలిపోతున్నా ఏ యంత్రాంగమూ ఆరా తీయడం లేదు. మెట్టలోని నియోజకవర్గాల్లో 20 ప్రదేశాల్లో తవ్వకాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. రేయింబవళ్లు తవ్వకాలు, తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. గత నెల రోజుల్లో సాగిన మట్టి వ్యాపారం భారీ మొత్తంలోనే ఉంటుందని చెపుతున్నారు. పట్టణాల్లోనూ, హైవే వెంబడి విస్తరిస్తున్న స్థిరాస్తి వ్యాపారులకు ఎక్కడికక్కడ రాజకీయ పెద్దలు అండదండలతోనే సిండికేటుగా మట్టిని, గ్రావెల్‌ను మాయం చేస్తున్నారు. కొందరు నాయకులకు ఉపాధి చూపడానికి ఇదే మార్గంగా ఉంది. జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలోని పోలవరం కాలువ వెంబడి కొండలా ఉండే మట్టిగుట్టలను 12చోట్ల కైంకర్యం చేశారు. తాజాగా హైవే వెంబడి ప్రత్తిపాడు కొండను తవ్వుతున్నారు. గనులు, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో దృష్టిపెడితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. అక్రమార్జనకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు సూచిస్తున్నారు.

ప్రత్తిపాడు-ధర్మవరం మధ్య పోలవరం మట్టి మాయమైన తీరుకు నిదర్శనం

పాడి రైతులకు పలు పథకాలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తులను పెంచాలని ఆత్మ ఛైర్మన్ ఎన్.సూర్యప్రకాష్ సూచించారు. ఎన్.సూరవరం గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. పశువులకు ఆవాసం కల్పించేందుకు గోకులాల పేరుతో రూ.రెండు లక్షలు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడీ కె.రాజేష్, బీటీఎం బాబురావు, వైద్యాధికారి మోహన్, నాయకులు చింతంనీడి అబ్బాయి, చందు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

కోటనందూరు: ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి చేస్తే విజయం సాధ్యమని ఎస్సై టి.రామకృష్ణ అన్నారు. అల్లిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 'పది' విద్యార్థులకు శుక్రవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రాజవరంలో పోలీసుల పల్లెనిద్ర

రౌతులపూడి: రాజవరం గ్రామంలో శుక్రవారం రాత్రి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు 'పల్లె నిద్ర' నిర్వహించారు. గ్రామాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు.

రౌతులపూడిలో రక్తదాన శిబిరం

రౌతులపూడి: రౌతులపూడిలో శుక్రవారం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సేవా సంఘం వార్షికోత్సవం సందర్భంగా 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కాకినాడకు చెందిన అక్షయ బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి

విశాఖపట్నం: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివీ.. తుని ఎంఆర్‌పేటకి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నారు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం గుర్తింపు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చేపూరు గ్రామ శివారున సబ్బవరపు గణేష్ కోళ్లఫారం ఎదురుగా ఎన్‌హెచ్-16 రోడ్డుపై విభాగిని మధ్యలో ఏదో గుర్తుతెలియని వాహనం గుద్ది వెళ్లిపోవడంతో ఒక వృద్ధుడి మృతదేహం గుర్తించారు. దీనిపై చేపూరు వీఆర్వో అనిత ఫిర్యాదు చేయడంతో తుని గ్రామీణ ఎస్సై కేసు నమోదు చేశారు.

ప్రధాన కూడళ్లలో షెల్టర్లు కరవు..!

ప్రమాదకరంగా రోడ్లపై పడిగాపులు

శంఖవరం, కోటనందూరు, తొండంగి న్యూస్‌టుడే: ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లోని ప్రజలు అవసరాలు దృష్ట్యా పట్టణాలకు ఇతర ప్రదేశాలకు రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. అయితే చాలా గ్రామాల్లో బస్సులు నిలిపే ప్రదేశాల వద్ద నిలువ నీడ లేక ఎండకు, వర్షానికి తడుస్తూ అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల దాతలు నిర్మాణం చేసినవి ఉండగా చాలాచోట్ల షెల్టర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. రెండు నియోజకవర్గాల్లోని రద్దీగా ఉన్న ముఖ్య ప్రదేశాల్లో రోజూ గంటల తరబడి బస్సుల రాకకోసం ఎదురుచూస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో అవసరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలో కత్తిపూడి నుంచి శంఖవరం మీదుగా రౌతులపూడి, కోటనందూరు మండలాలకు వెళ్లే వారికి కత్తిపూడి ప్రధాన కూడలి. జాతీయ రహదారి కూడలి యర్రవరం నుంచి ఏలేశ్వరం, లింగంపర్తి, ప్రత్తిపాడు మండలంలోని రాచపల్లి, ఒమ్మంగి, ఉత్తరకంచి, శరభవరం గ్రామాల ప్రజలు ప్రయాణం చేయాలన్నా నీడలేని పరిస్థితి. ప్రధాన కూడళ్ల నుంచి రోజూ వేలాది మంది కార్యాలయాలకు, పట్టణాలకు వివిధ అవసరాల నిమిత్తం తరలివెళుతుంటారు. కత్తిపూడిలో శంఖవరం కూడలి వద్ద గంటల పాటు వేచి ఉంటారు. నీడ లేకపోవడంతో ఒక్కోసారి వృద్ధులు ఎండకి తట్టుకోలేక కింద పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో వీరు బస్సుల్లోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. దీంతో ప్రధాన జంక్షన్లు అన్నీ మరింత రద్దీగా మారాయి. కనీస నీడ వసతి కూడా లేక ఎండ, వేడికి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

సత్వరమే నిర్మించాలి..

కోటనందూరు కూడలి నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉంటుంది. ఇక్కడి నుంచి నర్సీపట్నం, కాకినాడ, తుని పట్టణాలకు వెళ్లే వారు రోజూ వందలాది మంది గంటల తరబడి వేచి ఉంటారు. తొండంగి మండలంలోని అద్దరిపేట, ఒంటిమామిడి, కె.పెరుమాళ్లపురం, ఏవి.నగరం మీదుగా కాకినాడకు ప్రయాణికులు, విద్యార్థులు ఈ మార్గాల్లోనే ప్రయాణిస్తారు. ఇటువైపు బస్సులు వెళ్లే ఏ గ్రామాల్లోని షెల్టర్‌లు లేవు.

● వచ్చే ఏడాది రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఆ సమయానికి ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో ఆ ప్రాంతాల్లో బస్‌షెల్టర్ల నిర్మాణం త్వరగా చేపట్టి బస్సుల కోసం వేచి ఉండే వారికి నీడ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కోటనందూరు: ప్రధాన కూడలి వద్ద ప్రయాణికులు

(c) eenadu

ఈనాడు కర్ణాటక

శనివారం ఫిబ్రవరి 28, 2026

విద్యార్థీ .. విజయోస్తు!

బెంచీలపై రోల్ నంబర్లు రాస్తున్న లెక్చరర్లు

నేటి నుంచి ద్వితీయ మాధ్యమిక పరీక్షలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ద్వితీయ మాధ్యమిక విద్య విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 17 వరకు 1217 కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షల్లో 7,10,363 మంది విద్యార్థులు హాజరవుతుండగా, వారిలో 6,46,801 మొదటిసారి పరీక్ష రాస్తున్న వారు ఉన్నారు. మరో 50,540 మంది రిపీటర్లు ఉండగా, 13022 మంది ప్రైవేటుగా పరీక్షకు హాజరవుతున్నారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రాలను విక్రయిస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనల వలలో పడవద్దని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప విద్యార్థులకు హితవు పలికారు. పేపర్ లీకులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

రూ.5.24 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్న రూ.5.24 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను నగర సీసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని విక్రయిస్తున్న ఇద్దరు మహిళలతో పాటు 16 మంది నిందితులను అరెస్టు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శుక్రవారం ఇక్కడ ప్రదర్శించిన మాదక ద్రవ్యాలను ఆయన తిలకించారు. 1,939 గ్రాముల ఎండీఎంఏ ఎక్స్‌టీసీ పిల్స్, 230 గ్రాముల ఎండీఎంఏ క్రిస్టల్, 48 కిలోల గంజాయి, 306 గ్రాముల హైడ్రోగంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కర్ణాటకం మళ్లీ షురూ

- డీకే కోసం డిన్నర్ రాజకీయం
- అధిష్ఠానంపై ఒత్తిడికి కసరత్తు

ఈనాడు, బెంగళూరు

అధికార కాంగ్రెస్‌లో రాజకీయ కోలాహలానికి ఇప్పట్లో తెరపడేలా కనిపించటం లేదు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మద్దతుదారులు విదేశీ పర్యటనతో నాయకత్వ మార్పు గందరగోళానికి ఆసక్తికరమైన డీకోడింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు డీకే మద్దతుదారులు గురువారం రాత్రి ఓ హోటల్‌లో సమావేశమై సిద్ధరామయ్య శిబిరాన్ని ఢీకొట్టే ప్రయత్నం చేశారు. వీరిద్దరి శిబిరాలను కాదని మంత్రి సతీశ్ జార్ఖిహోళి, రాజణ్ణలతో కూడిన తటస్థ బృందం ఒకటి దిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తోంది. పార్టీలో ఇంత అయోమయం నెలకొన్నా అధిష్ఠానం ఏమీ పట్టనట్లు ఉండటమే సర్వత్రా చర్చకు దారితీస్తోంది.

ప్రియతమ నేతను సీఎం చేయాల్సిందే.. హోటల్‌లో డీకే మద్దతుదారుల భేటీ



డీకే శివకుమార్ శక్తి పెరుగుతోందా?

పుట్టిన రోజు నెపం మాత్రమేనా?

గురువారం రాత్రి బళ్లారి రహదారిలోని ఓ హోటల్ రాజకీయ నేతల వాహనాల చప్పుళ్లతో సందడి చేసింది. దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ విందు పార్టీకి హాజరయ్యారు. ఆ విందు మాగడి ఎమ్మెల్యే హెచ్.సి.బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేయగా, ఈ పార్టీకి సీపీ యోగీశ్వర్, హెచ్.డి.వెంకటేశ్, డా.రంగనాథ్, అనేకల్ శివణ్ణ, కదలూరు ఉదయ్, గణిగరవి, శరత్ బచ్చేగౌడ, శివగంగా బసవరాజ్, శాంతనగౌడ, హరీశ్‌గౌడ, గణేశ్ హుక్కేరి, ప్రకాశ్ కోళివాడ్, నయనమోటమ్మ, ఎన్.ఎ.హ్యారిస్, మంథర్‌గౌడతో పాటు మంత్రులు డి.సుధాకర్, మంకాళ్ వైద్య తదితరులు హాజరయ్యారు. వీరంతా కేవలం ఓ పార్టీకి హాజరయ్యారనుకుంటే పొరపాటే. డీకే తరఫున దిల్లీకి వెళ్లిన వారు, ఆయన ముఖ్యమంత్రి కావాలని సంతకాలతో అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చినవారు వీరే కావటమే ఇక్కడ చర్చనీయాంశం. ప్రత్యక్షంగా 20 మంది ఎమ్మెల్యేలు కనిపించినా గుట్టుచప్పుడు కాకుండా మరో 10 మంది ఎమ్మెల్యేలు, ఒకరిద్దరు మంత్రులు ఈ పార్టీకి హాజరైనట్లు సమాచారం.

అగ్రనేతలకు హెచ్చరిక!

వీరంతా ఇప్పటికే బహిరంగంగా నాయకత్వ మార్పుపై మాట్లాడినవారు కాగా తాజాగా వారి స్వరాన్ని మరింత పెంచారు. మాకు ఎవరి నాయకత్వం ఉన్నా ఒకటే. కాని పార్టీలో ప్రస్తుతం అంతా అయోమయంగా ఉంది. నాయకత్వ మార్పుపై మా నియోజకవర్గాల్లో ప్రజలంతా నిలదీస్తున్నారు. ఈ సందిగ్ధత ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీ ఎదురుదెబ్బ తప్పదని బర్డే బాయ్ హెచ్.సి.బాలకృష్ణ హెచ్చరించారు. వీలైనంత త్వరగా అధిష్ఠానం జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దాదాపు ఇదే తరహాలో మైసూరు ఎమ్మెల్యే తన్వీర్ శేఠ్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాజకీయాలు కూడా మాట్లాడామని కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్, నయన మోటమ్మ చెప్పగా, పార్టీ చేసినంత మాత్రానా నాయకత్వ మార్పు సాధ్యమా అని గణిగ రవి అభిప్రాయపడ్డారు. మేమంతా వీలైతే దిల్లీకి వెళ్లి పార్టీలో ప్రస్తుతమున్న సందిగ్ధ, పరిణామాలపై అధిష్ఠానానికి చెప్పేందుకు కూడా సిద్ధమని ఆత్మీయులకు చెబుతున్నారు.

శక్తి ప్రదర్శన ఫలమెంత?

ఈ డిన్నర్ సమావేశంపై డీకే శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు డిన్నర్ పేరిట సమావేశాలు, విదేశీ పర్యటనలు చేయటం సహజమే. వీరిని నేనేలా అడ్డుకోగలను. పైగా ఈ సమావేశానికి నాకు ఎలాంటి సంబంధం కూడా లేదని ఎప్పటిలాగానే స్పందించారు. అధిష్ఠానం నుంచి స్పష్టమైన సందేశం, నిర్ణయం వెల్లడి కాకపోవటంతోనే డీకే తరఫున ఎమ్మెల్యేలు బలాన్ని ప్రదర్శించేందుకు ఈ విందు రాజకీయం మొదలైనట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రస్తుతం బహిరంగంగా 20మంది ఎమ్మెల్యేలు డీకేకు మద్దతిస్తుండగా, మరో 20 మంది పరిస్థితి బట్టి మద్దతిచ్చేందుకు సిద్ధమని తెలుస్తోంది. వీరెన్ని ప్రయత్నాలు చేస్తున్నా దిల్లీకి వచ్చిన వారికి సమయాన్ని కేటాయించేందుకు ఏఐసీసీ మల్లికార్జున మినహాయించి ఏ అగ్రనేత ఆసక్తి చూపకపోవటం ప్రస్తావించాల్సిన అంశం. గత నెలలో ఇదే బృందం దిల్లీ వెళ్లగా తనతో మాట్లాడేందుకు కేసీ వేణుగోపాల్ సుముఖత చూపకపోవటం, రాహుల్‌గాంధీ నివాసం కూడా ద్వారాలు తెరవకపోవటంతో అసంతృప్తికి గురై వెనక్కి తిరిగారు. అగ్రనేతలు డీకే శివకుమార్‌తో చర్చించేందుకు ఆలోచిస్తున్న సమయంలో మేమేం చేయగలమని సిద్ధరామయ్య వర్గం ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారు. బహుశ ఈ అయోమయ రాజకీయాలకు రానున్న బడ్జెట్ సమావేశాల తర్వాత ఓ ముగింపు దొరికే అవకాశం ఉందని మాత్రం అంచనా వేయగలం.



వివిధ వర్ణాల పూల అలంకరణలో అమ్మవారు

బనశంకరికి భక్త నీరాజనం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: రాహుకాల పూజలు చేసేందుకు బనశంకరి అమ్మవారి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శాకంబరి దేవి ఆలయం ఆవరణలో నిమ్మ డొప్పల్లో దీపాలు వెలిగించి, అమ్మవారికి హారతి ఇచ్చి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ వంటశాలకు నిత్యావసర వస్తువులు, బెల్లం, బియ్యం, పప్పుధాన్యాలను తులాభారసేవ ద్వారా భక్తులు అందించారు.



నడిబొడ్డున..ప్రకృతి రమణీయ తోరణం

బెనగానహళ్లి చెరువు వద్ద సుందరమైన దృశ్యాలు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: శీతాకాలం ముగిసి వేసవి ప్రారంభం కావడంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రకృతి రమణీయ దృశ్యాలను నగర ప్రజలు ఆస్వాదిస్తున్నారు. అందులో ఒకటి బెనగానహళ్లి. ఓ వైపు బెనగానహళ్లి మెట్రో స్టేషన్, అవుటర్ రింగ్ రోడ్డు పక్కన బెనగానహళ్లి చెరువు దాని చుట్టూ గులాబీ పూలతో కూడిన వృక్షాలు ప్రజలను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. రహదారిపై సంచరించే వాహనదారులు, మెట్రో ప్రయాణికులు ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏటా వేసవి ప్రారంభంలో ఆ ప్రదేశం పర్యాటక ప్రదేశంగా మారిపోతోంది.

వేతనజీవుల గర్జన

బెంగళూరు (యలహంక),న్యూస్‌టుడే: గౌరవ వేతనం పెంచాలని, విధులు నుంచి తొలగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇక్కడ స్వతంత్ర ఉద్యానవనంలో ఏఐయూటీయూసీ నేతృత్వంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వందలాది మంది ఆశా కార్యకర్తలు వచ్చి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆక్రోశం వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖకు సంబంధించి గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నామని, ఏడువేలు మంది కార్యకర్తలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని కార్మిక సంఘం నాయకురాలు రమా టి.సి. అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళా కాంగ్రెస్ కన్నెర్ర

మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం స్థానిక స్వాతంత్ర్య ఉద్యానవనంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలని పట్టుబట్టారు. ఎపీస్టెయిన్ ఫైల్స్ విషయంలో మంత్రి వ్యాఖ్యలపై మహిళలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా కేపీసీసీ మహిళా అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి, తదితరులు ఆందోళనకు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర మంత్రి వ్యాఖ్యలు మహిళా లోకాన్ని కించపరిచేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. **-బెంగళూరు, న్యూస్‌టుడే**

సుబ్బారెడ్డికి సుప్రీం ఉపశమనం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి ఎన్నిక చెల్లదని కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఎన్నికల ప్రమాణపత్రంలో ఆస్తులకు సంబంధించి తప్పుడు వివరాలు ఇచ్చారని భాజపా అభ్యర్థి మునిరాజు ఫిర్యాదుతో విచారణ అనంతరం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దాన్ని ప్రశ్నిస్తూ సుబ్బారెడ్డి వేసుకున్న అర్జీని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిల పీఠం ముందుకు వెళ్లింది. సీనియరు న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్త కామత్‌లు సుబ్బారెడ్డి తరపున వాదనలు వినిపించారు. న్యాయస్థానాలు ఛార్టెడ్ అకౌంటెంట్ల పని చేయవని ధర్మాసనం పేర్కొంది. తదుపరి ఆదేశాల వరకు స్టే కొనసాగుతుందని ప్రకటించిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ ఏడాది సెప్టెంబరుకు వాయిదా వేసింది. సుబ్బారెడ్డి ఎన్నికపై విధించిన స్టే తొలగిపోవడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు.

వినయ్ కులకర్ణికి బెయిలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: ధార్వాడ జిల్లా పంచాయతీ సభ్యుడు యోగేశ్ గౌడ హత్య కేసులో పరప్పన అగ్రహార కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న ఎమ్మెల్యే వినయ్ కులకర్ణికి సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేసింది. బెయిలు కోసం పలుసార్లు వేసుకున్న అర్జీలను చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం, కర్ణాటక హైకోర్టు కొట్టి వేసింది. యోగేశ్ గౌడ 2016 జూన్ 15న హత్యకు గురయ్యారు. కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టి కులకర్ణిని అరెస్టు చేశారు. ఉన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన బెయిలును సుప్రీం కోర్టు రద్దు చేయడంతో 2025 జూన్ 13న ఆయనను మళ్లీ అరెస్టు చేసి కారాగారానికి పంపించారు. బెయిలు షరతులను పూర్తి చేసిన వెంటనే వినయ్ కులకర్ణి కారాగారం నుంచి బయటకు రానున్నారు.

నాకోసం ఎవరూ దిల్లీకి వెళ్లొద్దు-డీకే

ఈనాడు, బెంగళూరు: నా కోసమని ఎవరూ దిల్లీకి వెళ్లొద్దని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సూచించారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ మంత్రివర్గంలో చేరాలనుకుంటే దిల్లీకి వెళ్లండి. నాకు మద్దతిచ్చేందుకు దిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. గురువారం రాత్రి ఎమ్మెల్యే బాలకృష్ణ పుట్టిన రోజున సందర్భంగా సమావేశమైన పలువురు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారంపై ఆయనిలా స్పందించారు. కొందరు నేరుగా నేను ముఖ్యమంత్రి కావాలని అభిలషిస్తున్నారు. ఇలా వ్యక్తిగతమైన అభిప్రాయాలు బయటపెట్టొద్దని హితవు పలికారు. వారంతా మంత్రి కావాలని కోరుకోవటంలో తప్పులేదు. నేను, మహదేవప్ప, పరమేశ్వర, హెచ్‌కే పాటిల్..ఇలా చాలా మంత్రి చిన్న వయసులోనే మంత్రులమయ్యాం. మాకూ ఇలాంటి అవకాశం వచ్చేలా చేయమని పలుసార్లు నాతో మనవి చేసుకున్నారని డీకే శివకుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీరి ఆసక్తిని కేపీసీసీ అధ్యక్షుడిగా అధిష్ఠానం వద్ద చర్చిస్తానని హామీ ఇచ్చారు.

కేసీ రెడ్డి జీవితం ఆదర్శనీయం

కేసీ రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కేసీ రెడ్డి రాజకీయ, వ్యక్తిగత జీవితాన్ని నేటి యువత, రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. కేసీ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని విధానసౌధ ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద మంత్రి ప్రియాంక్ ఖర్గే, న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, కేసీరెడ్డి కుటుంబ సభ్యురాలు కవితా రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం నివాళి అర్పించి మాట్లాడారు. కర్ణాటకలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమల ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని పలుసార్లు కారాగారానికి వెళ్లారని, మైసూరు సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా సేవలు అందించిన ఆయన నిజాయతీకి పెద్దపీట వేసేవారని గుర్తు చేసుకున్నారు.

కాన్ఫరెన్స్ ప్రారంభం

ప్రతిష్ఠాత్మక గేమింగ్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ (జీఏఎఫ్ఎక్స్) సదస్సు శుక్రవారం బెంగళూరులో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ప్రియాంక్ ఖర్గే, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

నేతల మధ్య ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి కుమారస్వామి

అప్పుడు మాదే అధికారం

దళపతి దేవేగౌడ ఉద్ఘాటన

కార్యకర్తలకు నమస్కరిస్తున్న దేవేగౌడ

విజయపుర, న్యూస్‌టుడే: కర్ణాటకలో 2028 ఎన్నికల్లో భాజపా-దళ్ పొత్తుతో గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అత్యంత అవినీతికి పాల్పడుతోందని దుయ్యబట్టారు. విజయపురలో శుక్రవారం నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. తాను కన్నుమూసేలోగా ఉత్తమ పాలన, పాలకులు కర్ణాటకలో రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం ఎన్డీఏతో పొత్తులో ఉన్నామని, కర్ణాటకలో అన్ని ఎన్నికల్లోనూ పొత్తుతోనూ ముందుకు వెళతామని స్పష్టం చేశారు. పొత్తుకు సంబంధించి స్థానిక నేతలు చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని చెప్పారు. దళ్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సాధనలు, కుమారస్వామి జారీ చేసిన పథకాలు, ఆలమట్టికి పునర్జీవం, రైతులు, మహిళలు, కార్మికులకు చేసిన సేవలను యువ నాయకుడు నిఖిల్ కుమారస్వామి వివరించారు. దళ్ సాధనలకు సంబంధించిన పుస్తకాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి విడుదల చేశారు. కర్ణాటకలో అధికార పార్టీ కేవలం కుర్చీ కోసమే అన్నట్లు వ్యవహరిస్తోందని, గుత్తేదారులకు బకాయిలు విడుదల చేయడంలో, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమైందని కుమార దుయ్యబట్టారు. కార్యక్రమానికి వచ్చిన ఒక కార్యకర్త నడుము వద్ద తుపాకీ పెట్టుకుని వచ్చినట్లు గుర్తించి భద్రత సిబ్బంది అడ్డుకున్నారు. తుపాకీకి అనుమతి ఉన్నప్పటికీ, కార్యక్రమానికి హాజరయ్యేందుకు అనుమతించమని వెనక్కు పంపించారు.

దైవదర్శనానికి వెళ్తుంటే .. ఎదురొచ్చిన మృత్యువు

- శ్రీశైలం దర్శనానికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం
- తల్లి, ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే దుర్మరణం

ప్రమాదానికి గురైన కారు ఇదే..

డోన్ నేరవిభాగం, డోన్, బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: దైవదర్శనానికి వెళ్తున్న వారిని క్రేన్ రూపంలో మృత్యువు ఎదురొచ్చింది.. మల్లన్న దర్శనం కాకుండానే అనంత లోకాలకు పయనమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా డోన్ పట్టణ శివారు జగదూర్తి స్టేజీ సమీపంలో హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఘోర రహదారి ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో తల్లి, ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు.. బెంగళూరు మహదేవనగరకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రమోద్, అతని భార్య శాంత (36), కుమారుడు సిద్ధార్థ (6), కుమార్తె భార్గవి (5)లతో కలిసి కారులో శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి శ్రీశైల మల్లన్న దైవదర్శనానికి వెళ్తున్నారు. నంద్యాల జిల్లా డోన్ శివారు జగదూర్తి గ్రామం స్టేజీ సమీపంలో అపసవ్య దిశలో ఎదురుగా వస్తున్న క్రేన్‌ను వీరు వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. క్రేన్‌ను బలంగా ఢీకొట్టి పక్కనే ఉన్న పొలాల్లో దూసుకెళ్లడంతో బండరాళ్లు తగిలి కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రగాయాలకు గురయ్యారు. కారులో ఉన్న ప్రమోద్, శాంతలు తీవ్రగాయాలకు గురై బయటపడినా, శాంత ప్రమాదస్థలం నుంచి కొద్దిదూరం నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలిపోయారు. తల్లి శాంతతో పాటు, కుమారుడు, కుమార్తె అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రగాయాలకు గురైన ప్రమోద్‌ను 108 వాహనంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే గ్రామీణ సీఐ రాకేష్, ఎస్సై మమతలు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. జాతీయ రహదారి కావటంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చేశారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది.

మృతిచెందిన శాంత, ఇద్దరు చిన్నారులు

అతివేగంలో కారు.. అపసవ్య దిశలో క్రేన్

జగదూర్తి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతదేహాలను చూసి అక్కడున్న వారు చలించిపోయారు. బెంగళూరు వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు ఎదురుగా అపసవ్యదిశలో వస్తున్న క్రేన్‌ను కుడిభాగాన బలంగా ఢీకొంది. దీంతో క్రేన్‌కు ఉన్న రెండు చక్రాలు ఊడిపోయి పక్కకు పడ్డాయి. కారు కూడా రోడ్డు పక్కకు దూసుకుపోయి పూర్తిగా దెబ్బతింది. సమీప పొలాల్లో ఉన్న వారు ప్రమాద ఘటన వద్దకు చేరుకుని క్షతగాత్రులను కాపాడేందుకు ప్రయత్నించినా ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆశతో దైవదర్శనానికి వెళ్తున్న ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందటంపై స్థానికులు దిగ్భ్రాంతి చెందారు. ప్రమాదం కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

టన్ను ముగ్గుపిండితో మంత్రి చిత్రం

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్ర కార్మికశాఖ, ధార్వాడ జిల్లా బాధ్య మంత్రి సంతోష్‌లాడ్ 51వ పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు హొసపేటెలో వినూత్నంగా ఆయన బొమ్మవేశారు. సుమారు టన్ను ముగ్గు పిండివాడి వంద వరకు అడుగుల్లో ఆయన బొమ్మను చిత్రీకరించారు. పట్టణంలోని జిల్లా క్రీడామైదానంలో ఈ వినూత్న ప్రయోగం జరిగింది. ఏడుగురు కళాకారులు సుమారు 10గంటలు శ్రమించి ఈ చిత్రం రూపొందించారు. దీని కోసం నాలుగు రంగులు వాడారు. జిల్లా యువకాంగ్రెస్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా నిరుపేదలకు అన్నదానం చేశామని కాంగ్రెస్ యువ నాయకుడు భరత్‌కుమార్ తెలిపారు.

సంతోష్‌లాడ్

కొత్త వేషధారణలో సూరజ్ రేవణ్ణ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణ కొత్త లుక్‌లో కనిపించారు. మేఘాలయ పర్యటనలో ఉన్న ఆయన ఎలిఫెంట్ పోల్స్ వద్ద సంప్రదాయక వీరుని వేషంలో చేతిలో కత్తి, డాలు పట్టుకుని ఫొటోలకు పోజులిచ్చారు. తన స్నేహితులతో కలిసి ఆయన మేఘాలయ పర్యటనకు వెళ్లారు. కొన్ని ఫొటోలను తన సామాజిక మాధ్యమాల్లో ఉంచగా, మిశ్రమ ప్రతిస్పందన లభించింది.

కనుల పండువగా గోణిబసవేశ్వర రథోత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హరపనహళ్లి తాలూకా ప్రజల ఆరాధ్య దైవం కూలహళ్లి గోణిబసవేశ్వర రథోత్సవం శుక్రవారం సాయంత్రం కనుల పండువగా జరిగింది. తాలూకాలో జరిగే రథోత్సవాల్లోనే ప్రసిద్ధి చెందింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు రథోత్సవానికి తరలి వచ్చారు. స్వామి వారికి చెందిన ధ్వజం ఆరతి వస్తువులను వేలం వేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. వాటిని దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడతారు. ఈ ఏడాది స్వామివారి వస్తువులను నీలగుంద అజ్జయ్య అనే వ్యక్తి రూ.4,51,000కు దక్కించుకున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

తొగట వీర క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 28న), రేపు (ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

సర్వం సిద్ధం

- నేటి నుంచి ద్వితీయ పీయూసీ పరీక్షలు
- బళ్లారి: 15,652 విద్యార్థులు
- విజయనగర: 14,810 పరీక్షార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: నేటి నుంచి ప్రారంభమవుతున్న ద్వితీయ పీయూసీ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటకు కన్నడ, అరబిక్ పరీక్ష ప్రారంభమవుతుంది. మార్చి 17న హిందూస్థానీ సంగీతంతో పరీక్షలు ముగుస్తాయి. ద్వితీయ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి విద్యాశాఖ మంత్రి జిల్లా పాలనాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో ఈ ఏడాది డీసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరీక్షల ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 30,453 విద్యార్థులు

ఉమ్మడి బళ్లారి జిల్లాలో ద్వితీయ పీయూసీకి మొత్తం 30,453 మంది విద్యార్థులు నమోదు చేయించుకున్నారు. వారిలో తాజా విద్యార్థులు 25,664 మంది, ప్రైవేట్ విద్యార్థులు 967, మళ్లీ హాజరవుతున్న వారు 3805 మంది, ఇంప్రూవ్‌మెంట్‌కు 17 మంది విద్యార్థులు హాజరవుతున్నారు.

బళ్లారి జిల్లాలో తాజా విద్యార్థులు

తాలూకాలు	బాలురు	బాలికలు	మొత్తం
బళ్లారి	3989	5508	9497
కంప్లి	273	378	651
కురుగోడు	103	142	245
సండూరు	530	733	1263
సిరుగుప్ప	685	945	1630
మొత్తం	5580	7706	13,286

విజయనగర జిల్లాలో...

తాలూకా	బాలురు	బాలికలు	మొత్తం
హడగలి	512	708	1220
హగరిబొమ్మనహళ్లి	818	1156	1974
హొసపేటె	1535	2143	3678
కూడ్లిగి	479	686	1185
కొట్టూరు	942	1331	2273
హరపనహళ్లి	857	1211	2068
మొత్తం విద్యార్థులు	5143	7235	12,398

43 మంది పరీక్ష కేంద్రాలు

పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా

సిద్ధం అయిన పరీక్ష గది

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 43 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలతో పాటు ఫ్యాన్, లైటు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. సీసీ కెమెరాలను వెబ్ కాస్టింగ్ కనెక్షన్ జిల్లా పంచాయతీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌కు అనుసంధానం చేశారు. కేంద్రంలోనే కూర్చుని పరీక్ష తీరును పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు డీసీ తెలిపారు. పరీక్ష కేంద్రాల వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. విద్యార్థులు హాల్ టికెట్లను చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చన్నారు. బళ్లారి జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలున్నాయి. బళ్లారి-12, సండూరు-2, సిరుగుప్ప-3, కంప్లి, కురుగోడులో ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో సిద్ధం చేశారు. విజయనగర జిల్లాలో మొత్తం 23 పరీక్ష కేంద్రాలుండగా వాటిలో హొసపేటె-7, హరపనహళ్లి-5, కూడ్లిగి-2, హగరిబొమ్మనహళ్లి-3, కొట్టూరు-2, హడగలి-3 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

40 నిమిషాలు ముందుగా చేరుకోవాలి

పరీక్ష కేంద్రాలకు 40 నిమిషాలు ముందుగానే చేరుకోవాలి. నిర్దేశించిన సమయం తర్వాత వస్తే పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదని ఇప్పటికే ప్రకటించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వ్యవస్థ, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. పోలీస్ భద్రత కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ కూడా ప్రకటించారు.

అంగరంగ వైభవంగా దుర్గాంబికా తిరునాళ్లు

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: ప్రతి రెండేళ్లకోసారి జరిగే దావణగెర గ్రామదేవత దుర్గాంబికా అమ్మవారి తిరునాళ్లు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వేల మంది భక్తులు క్యూలో వచ్చి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకొన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పొర్లుదండాలు, అడుగడుగునా నమస్కారాలు, వేపాకు దుస్తులు ధరించి పూజలలో పాల్గొన్నారు. దావణగెరె జిల్లా బాధ్యమంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్, లోక్‌సభ సభ్యురాలు ప్రభా మల్లికార్జున్ దంపతులు అమ్మవారి పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. వందల సంఖ్యలో జోగతులు విచ్చేసి అమ్మవారికి పూజలు చేశారు. పలువురు భక్తులు జానపద వాద్యాలతో వచ్చి భజనల్లో పాల్గొన్నారు. అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో జంతు బలిని నిషేధించారు. పది రోజుల పాటు జరుగనున్న తిరునాళ్లలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటున్నారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్, ఎంపీ ప్రభా మల్లికార్జున్ దంపతులు

దేవాలయం ముంగిట మండపం

అదనపు ప్రధాన కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి ఉమా మహాదేవన్ శుక్రవారం హొసపేటె తాలూకాలో పర్యటించారు. ఉదయం ఆమె చిలకనహట్టి అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కేంద్రంలో ఎలాంటి భోజనం ఇస్తున్నారని స్వయంగా చిన్నారుల్ని అడిగి తెలుసుకున్నారు. కోడిగుడ్లు, ఉడకబెట్టిన పప్పుధాన్యాలు, పోషకాహారం రోజూ పిల్లలకు ఇవ్వాలని సూచించారు. తర్వాత గర్భిణులు, బాలింతలతో మాట్లాడి సమస్యల్ని తెలుసుకున్నారు. ప్రభుత్వం పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ నుంచి సమకూర్చే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సీడీపీఓ సింధు ఎలిగార్, అధికారులు హాజరయ్యారు.

చిలకనహట్టి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఉమా మహాదేవన్

ప్రజలకు సత్వర సేవలు అందించాలి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో సకాలంలో సేవలు అందించాలని.. వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్ స్థానిక రెవెన్యూ, నగరసభ అధికారులకు సూచించారు. ఆయన ప్రభుత్వ కార్యాలయాల్లో సాధారణ పరిశీలనలో భాగంగా సిరుగుప్ప తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ బయట ఉన్న రైతులు, ప్రజల వద్దకు నేరుగా వెళ్లి ఏం పనుల మీద వచ్చారంటూ ఆరా తీశారు. ఇక్కడ అధికారులు పనులు చేస్తున్నారా, ఎలా స్పందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. తహసీల్దార్ గౌసియాబేగం, నగరసభ కమిషనర్ గంగాధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న డీసీ నాగేంద్రప్రసాద్

హోంగార్డు అధికారికి సీఎం బంగారు పతకం

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె హోంగార్డు ప్లటూన్ కమాండర్ వాల్యానాయక్ 2025వ ఏటా సీఎం బంగారు పతకానికి ఎంపికయ్యారు. చాలా ఏళ్ల నుంచి హొసపేటెలో విధులు నిర్వహిస్తున్న వాల్యానాయక్ కర్తవ్యంలో చూపిన చొరవ, శ్రద్ధవల్ల ఆయన్ను ఈ పతకానికి ఎంపిక చేశారు. శాంతి, భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు చేదోడుగా ఉంటూ, చురుగ్గా వ్యవహరించారు. ఇదే కాకుండా పర్యావరణ, ఆరోగ్య జాగృతిపై పలు సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వాల్యానాయక్‌ను హోంగార్డు జిల్లా అధికారి బసవరాజ్ అగసర్, ప్రశాంత్ పాటిల్, ఎస్.ఎం.గిరీశ్, పరశురామ్‌లు అభినందించారు.

కమాండర్ వాల్యానాయక్

ఆరు గంటలు చదివితే విజయం

సిరివార (రాయచూరు, న్యూస్‌టుడే) : మనిషి ఏదైనా సాధించకపోతే జీవితానికి సార్థకత చేకూరదని ప్రముఖ రచయిత, పత్రికా సంపాదకుడు ఎ.టి.పాటిల్ అన్నారు. సిరివార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాలూకా కసాప పరీక్షలకు ఎలా సిద్ధం కావాలన్న అనే విషయంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి కనీసం ఆరు గంటలు ఏకాగ్రతతో చదివితే అత్యుత్తమ మార్కులు సాధిస్తారని తెలిపారు. నిర్భయంగా పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పారు. కసాప గౌరవాధ్యక్షుడు చుక్కి సూగప్ప, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు హాజిచౌద్రి, ప్రిన్సిపల్ హనుమంత కోరాపూరు, అధ్యాపకురాలు పద్మావతి, ఉపాధ్యాయుడు మౌనేశ్, సిరివార తాలూకా విలేకర్ల సంఘం అధ్యక్షుడు హనుమేశ్ పాల్గొన్నారు.

జ్యోతిని వెలిగిస్తున్న ప్రముఖులు

కామాంధుడికి యావజ్జీవ కారాగారం

గంగావతి, న్యూస్‌టుడే: మహిళపై అత్యాచారానికి పాల్పడి ఆ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పెట్టిన కామాంధుడైన ఉపాధ్యాయునికి గంగావతి అదనపు జిల్లా న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. మహ్మద్ అజారుద్దీన్ అనే ఈ వ్యక్తి సింధనూరు తాలూకా సింగాపుర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసేవాడు. కారటగిలో ఇంట్లో పాఠాలు చెబుతానంటూ దివ్యాంగ బాలిక తల్లితో పరిచయం పెంచుకున్నాడు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడి ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పెట్టాడు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కారటగి పోలీసులు 2022లో కేసు నమోదు చేశారు. కారటగి సీఐ వీఎస్ హిరేమఠ న్యాయస్థానానికి అభియోగపత్రం సమర్పించారు. నేరం నిజమని రుజువు కావడంతో న్యాయమూర్తి సదానంద నాగప్పనాయక్ భారతీయ దండ సంహిత సెక్షన్376(2) ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష, రూ.3లక్షల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. బాధితురాలి పరంగా ప్రభుత్వ న్యాయవాది ఎస్. నాగలక్ష్మి వాదించారు.

దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ దెబ్బతీసింది

బళ్లారి, న్యూస్‌టుడే: దిల్లీలో భారత ఏఐ ఇంప్యాక్ట్ సమావేశ ప్రాంగణంలో కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేయడంపై భాజపా మహిళా మోర్చా భగ్గుమంది. శుక్రవారం నగరంలో వారు నిరసన తెలిపారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు హంపి రమణ నేతృత్వంలో కార్పొరేటర్ సురేఖగౌడ, సుగుణ హిరేమఠ్, నగర విభాగం అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ తదితరులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని కాంగ్రెస్ కార్యకర్తలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిల్లీలో అంతర్జాతీయ కంపెనీ ప్రతినిధులు వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ కార్యకర్తలు అశ్లీల ప్రదర్శన నిర్వహించి దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు.

గడిగి చెన్నప్ప కూడలిలో నిరసన చేపట్టిన భాజపా మహిళా మోర్చా శ్రేణులు

సామరస్య సందేశంతో సర్వధర్మ రథోత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: స్థానిక కొట్టూరుస్వామి మఠం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సామరస్య సందేశాన్ని చాటే సర్వధర్మ సమన్వయ రథోత్సవం కనుల పండువగా జరిగింది. మఠం ఆవరణం నుంచి పాదగట్టె ఆంజనేయ ఆలయం వరకు రథాన్ని భక్తులు లాగారు. అన్నీ ధర్మాల గురువులు, గ్రంథాలను రథంలో ప్రత్యేకంగా చెక్కారు. బసవణ్ణ, క్రీస్తు, పైగంబర్ చిత్రాలను పొందుపరిచారు. హొసపేటె ప్రజలు సామరస్యానికి మారుపేరని చాటేందుకే ఏటా ఈ రథోత్సవాన్ని జరుపుతున్నామని కొట్టూరు మఠం బసవలింగ స్వామీజీ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీల హక్కులను నీరుగారుస్తున్న కాంగ్రెస్'

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అమలు చేయక వారి హక్కుల్ని నీరు గారుస్తోందని లోక్‌సభ సభ్యులు గోవిందకారజోళ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణలో న్యాయమూర్తి నాగమోహన్ దాస్ కమిషన్ నివేదిక ప్రతిపాదనలు అమోదించక రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు తీవ్రమయిన అన్యాయం చేస్తోందని విమర్శించారు. సిద్ధరామయ్య సర్కారు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ఉద్యోగాలను ఎలాంటి జాప్యం చేయక వెంటనే భర్తీ చేయాలన్నారు.

పేదల్ని ఆదుకొన్న బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: సోమలాపూరు గ్రామంలో కాలువ గట్టుకు అనుకొని నివాసముంటున్న సుమారు 100 పేద కుటుంబాలకు నగర ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి తాత్కాలికంగా తొలగించి ఊరటనిచ్చారు. తహసీల్దారుతో మాట్లాడి సర్దుబాటు చేశారు. సుమారు 40 ఏళ్ల నుంచి కాలువ గట్టుపై నివాసాలు ఏర్పరచుకున్న పేద కుటుంబాలకు నీటి పారుదల శాఖ నుంచి ఖాళీ చేయమంటూ తరచూ సూచనలు అందుతున్నాయి. దీంతో శుక్రవారం వీరంతా తమ కష్టాన్ని బాదర్లికి చెప్పి సమస్యకు పరిష్కారం చూపమని వేడుకొన్నారు.

సోమలాపూరు గ్రామస్థుల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న బాబూగౌడ బాదర్లి

EENADU eClassifieds

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

JOBS

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కొప్పళలో ఆశా కార్యకర్తల ప్రదర్శన

హామీ ఏమైంది సారూ!

గంగావతి,న్యూస్‌టుడే: వేతనం పెంపు కోరుతూ కొప్పళలో ఆశా కార్యకర్తలు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 14 నెలలవుతున్నా అమలుకాలేదన్నారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన హామీని సైతం నెరవేర్చలేదన్నారు. దీంతో ఆశా కార్యకర్తల జీవితం అగమ్యగోచరమైందన్నారు. గత నాలుగు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెలా 5న వేతనం ఇవ్వాలని కోరారు. జిల్లాధ్యక్షుడు శరణు గడ్డి, కార్యదర్శి కౌశల్య, శోభా, గాయత్రి పాల్గొన్నారు.

ఈ-వేలంలో తలపాగా దక్కించుకున్న ప్రతాప్

చామరాజనగర, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీకి ప్రముఖులు, ఆయా కార్యక్రమాల నిర్వాహకులు వివిధ సందర్భాల్లో బహుమతులు ఇస్తుంటారు. వాటిని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు ఈ-వేలం ద్వారా విక్రయిస్తుంటాయి. మహారాష్ట్రలో సాధువు తుకారాం శిలామందిరాన్ని ప్రధాని 2022 జూన్ 14న ప్రారంభించారు. ఆ సమయంలో విఠల మూర్తి బొమ్మ ఉన్న మహారాష్ట్ర శైలి సర్కారీ పేట తలపాగాతో మోదీని నిర్వాహకులు సత్కరించారు. ఈ-వేలంలో చామరాజనగరలోని రోటీ ఘర్ యజమాని ఎస్.ప్రతాప్ దాన్ని రూ.3,600కు కొనుగోలు చేసుకున్నారు. ప్రధాని ప్రారంభించి ముద్రా పథకం ద్వారా తాను రుణాన్ని తీసుకుని హోటల్‌ను నెలకొల్పానని, అదే అభిమానంతో ఈ-వేలంలో పాల్గొన్నానని ప్రతాప్ తెలిపారు. ఈ తలపాగాను తన హోటల్‌కు వచ్చే వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శిస్తానని ఆయన పేర్కొన్నారు.


మోదీ ధరించిన తలపాగా

మంగళూరులో మళ్లీ నైతిక పోలీసుగిరీ

మంగళూరు, న్యూస్‌టుడే: రేవునగరి మంగళూరు శివార్లలోని అత్తావర బాబుగుడ్డె వద్ద కొందరు మైనరు విద్యార్థులపై కొందరు యువకులు దాడి చేసి, నైతిక పోలీసు గిరీకి పాల్పడ్డారు. ఒక బాలుడ్ని కులం పేరిట దూషిస్తూ వీడియో తీసుకున్నారు. వీడియో వైరల్ కావడంతో మంగళూరు దక్షిణ ఠాణా పోలీసులు బాలుర నుంచి ఫిర్యాదులు తీసుకుని కార్యచరణ చేపట్టారు. స్టీవన్ మొంతేరో, అతని కుమారుడు అవిల్‌ను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చేపట్టామని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బీఎన్ఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేసుకున్నారు.

రైల్వే లైను కోసం నిరంతర పోరాటం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరుగుప్ప మార్గంలో రైల్వే బ్రాడ్‌గేజ్ నిర్మాణం అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని రైల్వే కార్యాచరణ సమితి అధ్యక్షుడు మహేశ్వర స్వామి పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సభ్యులు శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2012-13లో కార్యాచరణ సమితి ప్రతిపాదన మేరకు బళ్లారి, సిరుగుప్ప, సింధనూరు, లింగసూగురు నూతన బ్రాడ్‌గేజ్ నిర్మాణానికి నాటి కేంద్రమంత్రి మల్లికార్జున ఖర్గే సర్వేకు ఆదేశించారు. అనంతరం కర్ణాటక నుంచి సదానందగౌడ రైల్వే మంత్రి అయ్యారు. ఆయనకు విషయం వివరించగా బళ్లారి నుంచి గబ్బూరు వరకు విస్తరణకు ఆదేశించారు. అయితే 13 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇటీవల కేంద్ర సహాయమంత్రి సోమణ్ణను కలిసి విజ్ఞప్తి చేశాం..ఆయన సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి విన్నవించగా ఆయన భూమి కేటాయించేందుకు అంగీకరించారు. వచ్చే నెల 9న దిల్లీకి వెళ్లి కేంద్ర రైల్వే మంత్రి, ఆర్థికమంత్రి తదితరుల్ని కలిసి వివరిస్తామని చెప్పారు. ఈ రైల్వే లైన్ ఏర్పాటయితే ఇక్కడ పండించే నాణ్యమైన సోనామసూరి బియ్యం, ధాన్యం, ఇతర ఆహార ఉత్పత్తులు దేశ వ్యాప్తంగా సకాలంలో ఎగుమతి చేసేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. మాజీ శాసనసభ్యులు ఎం.ఎస్.సోమలింగప్ప, టి.ఎం.చంద్రశేఖరయ్య స్వామి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ, సీనియర్ న్యాయవాది హెచ్.కె.మల్లికార్జున స్వామి, బియ్యం మిల్లుల సంఘం అధ్యక్షుడు ఎన్.జి.బసవరాజప్ప, సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేలు సోమలింగప్ప, స్వామితో కలిసి మాట్లాడుతున్న రైల్వే కార్యాచరణ సమితి ప్రతినిధులు

మాదకద్రవ్యాలు దొరికాయంటూ ఆందోళన

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

బళ్లారి, న్యూస్‌టుడే: పాఠశాల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. విద్యార్థులు బానిసలుగా మారుతున్నారని ఆరోపిస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) సభ్యులు శుక్రవారం నగర శివార్లోని ప్యూపిల్ ట్రీ పాఠశాలలో ఆందోళన నిర్వహించారు. ఆందోళనలో పాల్గొన్న ఏబీవీపీ సభ్యులను అదుపులోకి తీసుకుని బళ్లారి గ్రామీణ పోలీసుస్టేషన్‌కు తరలించి చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. శుక్రవారం పాఠశాల ముందు ఏబీవీపీ సభ్యులు నిరసన చేపట్టింది. అయితే దీనికి పోలీసుల శాఖ నుంచి అనుమతి తీసుకోలేదని చెబుతున్నారు. పాఠశాల పరిపాలన విభాగం అడ్డుకోవడంతో ఆగ్రహించిన కార్యకర్తలు అకస్మాత్తుగా పాఠశాలలోకి చొరబడి కుర్చీలు, పూల కుండలను పగలగొట్టారు. మేము పాఠశాలను శుభ్రం చేయడానికి వస్తే మాదక ద్రవ్యాలు దొరికాయని ఏబీవీపీ సభ్యుడు అభిషేక్ హిరేమఠ్ ఆరోపించారు. ఈ అల్లర్ల ఘటన తెలిసిన వెంటనే ఎస్పీ డి.సుమన్ పెన్నేకర్, డీఎస్పీ గోవిందరాజులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

పూల కుండీలను పగులగొట్టి నిరసన తెలుపుతున్న ఏబీవీపీ కార్యకర్తలు

గంజాయి లేదు

పాఠశాల నిర్వహణ బోర్డు అధిపతి ప్రభురాజ్ జగిరదార మాట్లాడుతూ ఏబీవీపీ కార్యకర్తల పాఠశాలలో అల్లర్లు చేశారు. వారు చాలా మందిపై దాడి చేశారు. విద్యను అందించేది మేము, పాఠశాలలో గంజాయి సరఫరా చేయడమేంటని ప్రశ్నించారు.

వీడియో విడుదల

పాఠశాలలో విద్యార్థినులు సిగరెట్లు తాగుతున్న వీడియోను విడుదల చేసిన వీబీవీపీ విద్యార్థులు గంజాయికి బానిసలయ్యారని ఆరోపించింది. అయితే ఈ వీడియో పాతదని పోలీసులు చెబుతున్నారు. అలాంటి వీడియో ఉంటే దానిని పోలీసులకు ఇచ్చి ఉండాలని పాఠశాల ఛైర్మన్ తెలిపారు.

(c) eenadu

1న పోలీస్ మారథాన్

హొసపేటె, న్యూస్‌టుడే: 'మన పోలీస్-మన గర్వం' అనే నినాదంతో మార్చి 1న హొసపేటెలో మారథాన్ పోటీలను ఏర్పాటు చేశామని ఎస్పీ జాహ్నవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5, 10 కిలోమీటర్ల రెండు విభాగాల్లో మారథాన్ పోటీలు నిర్వహించనున్నారు. టీబీడ్యాం ప్రవేశద్వారం నుంచి సాయిబాబా కూడలిగుండా పునీత్‌రాజ్ కుమార్ కూడలి వరకు 5 కిలోమీటర్లు, టీబీడ్యాం వైకుంఠ అతిథి గృహం నుంచి సాయిబాబా కూడలి మీదుగా పునీత్‌రాజ్‌కుమార్ రహదారి వరకూ 10 కిలోమీటర్ల మారథాన్‌కు ఏర్పాట్లు చేశారు. రెండూ విభాగాల్లో మూడేసి బహుమతులు చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు. యువకులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎస్పీ కోరారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

స్వాతంత్ర్య యోధుడికి ఘనంగా నివాళులు

నివాళులర్పిస్తున్న క్రాంతిచక్రబళగ ప్రతినిధులు

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి క్రాంతిచక్రబళగ ప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశం కోసం ప్రాణత్యాగం చేసిన యోధుడన్నారు. కార్మిక నేత భారద్వా, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శివకుమార్ మాలీపాటిల్, జంబణ్ణ ఐలి, విశ్వనాథ్ సోనార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదు



మాట్లాడుతున్న అల్లమప్రభు

బళ్లారి, న్యూస్‌టుడే: కె.పి.ఎస్. మ్యాగ్నెట్ ప్రభుత్వ పాఠశాలలను రుణాలు తీసుకుని ప్రారంభించడం సరికాదు. ఈ పథకంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులకు దూరమవుతారు. ప్రజలు చెల్లించిన పన్నులతో ప్రభుత్వ పాఠశాల పటిష్ఠం చేసి, విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త అల్లమప్రభు ప్రభుత్వానికి సూచించారు. బళ్లారి ఏఐడీఎస్‌వో నేతృత్వంలో శుక్రవారం గాంధీభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఐడీఎస్‌వోతో పాటు పలువురు కె.పి.ఎస్ మ్యాగ్నెట్ పాఠశాలలకు వ్యతిరేకంగా పోరాడుతున్నా ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు వెళ్లడం సరికాదన్నారు. ఏఐడీఎస్‌వో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అభయ దివాకర్ మాట్లాడుతూ ఎవరూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయలేదని చెప్పారు. కె.పి.ఎస్. మ్యాగ్నెట్ పాఠశాలలకు వ్యతిరేక పోరాటానికి విద్యార్థులు, దళితులు, బాలికలు, శిక్షణ ప్రేమికులు, గ్రామీణ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. సంఘటన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరత్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదన్నారు. సభ్యులు డాక్టర్. ప్రమోద్, విజయలక్ష్మి, గురల్లి రాజ, జగదీశ్ తదితరులు మాట్లాడారు.

దివ్యాంగుల సౌకర్యాలకే అధిక ప్రాధాన్యం

దివ్యాంగులకు త్రిచక్రవాహనాల వితరణ

వాహన తాళం అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: శారీరక, మానసిక దివ్యాంగులంటూ జాలిచూపులు తగవు.. వారిలో ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి వెన్నుతట్టి ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఇ. అన్నపూర్ణ సూచించారు. జిల్లాలోని వివిధ పరిశ్రమల సామాజిక బాధ్యత నిధి (సీఎస్‌ఆర్) కింద దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలను ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ వితరణ చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి మద్దతు ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని వివిధ పరిశ్రమల యజమానులు, సిబ్బంది తమ సామాజిక బాధ్యత కింద ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని దృష్టి లోపం ఉన్నవారికి బ్రెయిలీ లిపిని నేర్పించడానికి శిబిరాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. సీఎస్‌ఆర్ నిధులను దివ్యాంగుల అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారిస్ సుమైర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం లేకపోవడం అతి పెద్ద వైకల్యమన్నారు. కార్యక్రమంలో మేయర్ పూజారి గాదెప్ప మాట్లాడారు. అనంతరం సీఎస్‌ఆర్ నిధుల నుంచి 53 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు విడుదల చేస్తున్న ఉపకులపతి, రిజిస్ట్రార్, ఆచార్యులు, అధ్యాపకులు

పుస్తకాల ద్వారానే లక్ష్యాల సాధన

బళ్లారి, న్యూస్‌టుడే: విభిన్న జీవిత అనుభవాలతో పాటు, వివిధ జ్ఞాన విభాగ పుస్తకాల ద్వారానే విద్యా వ్యవస్థ లక్ష్యాలను సాధించగలమని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.మునిరాజు పేర్కొన్నారు. బిజినెస్ కళాశాల సభాభవనంలో శుక్రవారం నిర్వహించిన నాల్గో సెమిస్టర్ కన్నడ పాఠ్యపుస్తకాలు, కల సౌరభ-3, విజ్ఞాన సౌరభ-3, కన్నడ పుస్తకాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. మంచి పాఠ్యపుస్తకాలను రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో భవిష్యత్తు అవకాశాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ప్రసార విభాగం ముఖ్యమైన పని చేస్తోందన్నారు. కన్నడ సాహిత్య అకాడమీ సభ్యుడు ఆచార్యులు చిక్కరాగి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రచురించిన పాఠ్యపుస్తకాలు ప్రాచీన ఆధునిక కవుల సంగమం, విభిన్న జ్ఞానభాండాగారాలు, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడంతో సహాయపడతాయన్నారు. కళాశాల ప్రధానాచార్యులు రామచంద్ర పాఠ్యపుస్తకాలు ప్రాముఖ్యం గురించి వివరించారు. రిజిస్ట్రార్ తిప్పేరుద్ర విశ్వవిద్యాలయంలో పుస్తకాలు, వాటి ప్రాముఖ్యం గురించి పరిచయం చేశారు. కార్యక్రమంలో రాజశేఖరయ్య, నాగన్న కిలారి, మల్లికార్జున, సర్వమంగళ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

'కుమార ప్రకటన ప్రజా వ్యతిరేకం'

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైల, శివకుమార్, ఉగ్ర నరసింహగౌడ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రకృతి సంపదను భవిష్యత్తు తరాలకు మిగిల్చాలని సుప్రీంకోర్టు ఏడాదికి 30 మిలియన్ టన్నుల ముడి ఇనుప ఖనిజం తవ్వకాలు మాత్రమే చేయాలని పరిమితి విధించింది. దీనికి వ్యతిరేకంగా కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి చిక్కమగుళూరులోని కుదరేముఖ (కె.ఐ.ఒ.సి.ఎల్), భద్రావతిలోని విశ్వేశ్వరయ్య స్టీల్ కంపెనీలకు (వి.ఐ.ఎస్.ఎల్) గనుల కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం, స్థానికులు సహకరించడం లేదని పేర్కొనడం సరికాదని గని బాధిత ప్రాంత, పునశ్చేతన పోరాట సమితి సభ్యులు శ్రీశైల, ఎం.టి.శివకుమార్, ఉగ్రనరసింహగౌడ, ఉత్తర కర్ణాటక రైతు సంఘం సంచాలకుడు ఎం.ఎల్.కె.నాయుడు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సండూరు తాలూకాలో మొత్తం 32,000 హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉండగా, ప్రస్తుతం 10,000 హెక్టార్లలో గనులు తవ్వకాలు చేస్తున్నారు. సండూరు తాలూకాలో కె.ఐ.ఒ.సి.ఎల్‌కు 1000 ఎకరాలు, వి.ఐ.ఎస్.ఎల్ 150 ఎకరాల గనులు లీజుకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. దీన్ని స్థానికులతో పాటు, ప్రకృతి ప్రేమికులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. విచ్చలవిడిగా గనుల తవ్వకాలకు అనుమతులిస్తే సుమారు 1,30,000 చెట్లు నాశనం అయ్యే ప్రమాదముందన్నారు. కుమారస్వామికి రాష్ట్రంపై ప్రేమ, అభిమానం కంటే పొరుగు ప్రాంతంలో ఉన్న విశాఖ ఉక్కుకర్మాగారం పైనే శ్రద్ధ ఎక్కువని.. కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.11వేల కోట్లు విడుదల చేయించారన్నారు. ఆ నిధులేవో రాష్ట్రానికి విడుదల చేయించి బళ్లారి జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మించొచ్చు కదాని సూచించారు. విలేకరుల సమావేశంలో సోమశేఖర్ గౌడ, నాగరాజు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సు బోల్తా.. విద్యార్థులకు గాయాలు

కిటికీ నుంచి పిల్లల్ని బయటకు తీస్తున్న స్థానికులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా అరగినమర క్యాంపులోని శ్రీవెంకటేశ్వర ప్రైవేటు స్కూలు బస్సు బోల్తాకొట్టిన ప్రమాదంలో అందులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. చోదకుడి చాకచక్యంతో పెద్దప్రమాదమే తప్పినట్లయిందని సమీపవాసులు వెల్లడించారు. సాయంత్రం ఈ స్కూలు బస్సు విద్యార్థులను వారి స్వస్థలాల్లో విడిచేందుకు బయలుదేరింది. హెడిగినాళ మార్గంలో విద్యార్థులను ఎక్కించుకుని బయలుదేరగా ప్రమాదం జరిగే సమయానికి 12 మంది విద్యార్థులు మాత్రం బస్సులో ఉన్నారు. ఎద్దలడొడ్డి గ్రామం విద్యార్థులను దించేసిన అనంతరం హెడిగినాళ గ్రామానికి బయలుదేరగా ఇంతలో బస్సు బ్రేకులు ఫెయిలయ్యాయి. గమనించిన చోదకుడి వాహనాన్ని నిలబెట్టేద్దామని ప్రయత్నించి సాధ్యం కాక పక్కనున్న ఖాళీ చేల వైపు మళ్లించాడు. అక్కడ బస్సు పూర్తిగా ఒరిగిపోయి బోల్తా కొట్టింది. సమీప ప్రజలు వెంటనే గుమిగూడి కిటికీల నుంచి అందులో ఉన్న విద్యార్థులను వెలుపలకు తీశారు. అయితే చేతులు, కాళ్లకు చిన్నపాటి గాయాలు తప్ప అందరూ సురక్షితంగా బయటపడ్డారు.

ఎట్టకేలకు జొన్న కొనుగోలు కేంద్రాలు

తాలూకా అధికారులతో చర్చిస్తున్న లింగసుగూరు ఏసీ

సింధనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో జొన్న కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు తహసీల్దారు అరుణ్ దేశాయ్ వెల్లడించారు. శుక్రవారం లింగసుగూరు అసిస్టెంట్ కమిషనరు బసవణ్ణప్ప కలశెట్టి ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాల అంశంపై వ్యవసాయ, గోదాములు, ఏపీఎంసీ తదితర శాఖల అధికారులతో సమావేశమై చర్చించారు. మార్చి 4న సింధనూరులో కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తొలుత అధికారికంగా నాలుగున ఉదయం 11 గంటలకు టీఏపీసీఎంఎస్ సొసైటీ ఆవరణలో కేంద్రాన్ని ప్రారంభిస్తామని తహసీల్దారు తెలిపారు. దీనిని ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఆరంభిస్తామని, జొన్నలను ఎంఎస్‌పీ ధరలో స్వీకరిస్తారు, రైతులు నాణ్యంగల జొన్నలను కేంద్రాలకు తేవాలి, ముందుగా తెచ్చిన వారికి తొలి ప్రాధాన్యముంటుందని వివరించారు.

ధార్మికక్షేత్రానికి పెట్టింది పేరు విజయనగర

వేదికపై ముత్తైదువుకు ఒడి నింపుతున్న బసవలింగ స్వామి

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర ప్రాంతం ధార్మిక కార్యక్రమాలకు పెట్టింది పేరు కొట్టూరేశ్వర మఠం బసవలింగ స్వామీజీ పేర్కొన్నారు. సర్వధర్మ సమన్వయ రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం మఠం ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్రలేఖన శిబిరం, ముత్తైదువులకు ఒడి నింపే కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడారు. విజయనగర రాజుల కాలంలో కూడా పెద్ద ఎత్తున ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవని గుర్తు చేశారు. ఆ పరంపర నేటికీ కొనసాగుతుండటం గర్వకారణమని కొనియాడారు. మఠం ఆధ్వర్యంలో కనీసం నెలకోసారైన ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ధార్మిక జాగృతి తీసుకొస్తున్నామని స్వామీజీ తెలిపారు. చిత్రలేఖన పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి చాలా మంది యువ కళాకారులు పాల్గొని అద్భుతమైన చిత్రాలు గీశారు. ఈ సందర్భంగా 101 మంది ముత్తైదువులకు ఒడినింపే కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. వీరశైవ లింగాయత్ సమాజం ప్రముఖులు పాల్గొన్నారు.

పిల్లలకు కళలపై మక్కువ పెంచాలి

కోలాటం ఆడుతున్న కళాకారులు

భరతనాట్యం చేస్తున్న అశ్రిత

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: పిల్లల్లో కళలపై ఆసక్తి పెంపొందించేందుకు పోషకులు కృషి చేయాలని అనుభవజ్ఞుడైన కళాకారుడు గోటూరు చంద్రశేఖరయ్య స్వామి పేర్కొన్నారు. గురువారం రాత్రి వీరభద్రేశ్వర బయలాట కళాకారుల సంఘం ఆధ్వర్యంలో హొంగిరణ రంగమందిరంలో ఏర్పాటు చేసిన ఫాల్గుణ మాస సాంస్కృతిక సంభ్రమ కార్యక్రమాన్ని ఆయన డోలువాయిద్యం వాయించి ప్రారంభించారు. ఆనాడు నాటక ప్రదర్శనలు తిలకించేందుకు వేలాది మంది వచ్చే వారన్నారు. నేడు అలాంటి పరిస్థితి కన్పించడం లేదన్నారు. చరవాణి, సినిమా, సీరియల్స్ మోజులో పడిపోయారన్నారు. పిల్లలకు విద్యతోపాటు కళలపై మక్కువ కల్పిస్తే సంస్కారంతో పాటు ఉత్తములుగా ఎదుగుతారన్నారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు యల్లనగౌడ శంకరబండ మాట్లాడుతూ కళాకారులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కుమారగౌడ, విద్యాబృందం ఆలపించిన కీర్తనలు, రంగగీతాలు, వసుంధర, శ్రీజ బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అతిథులను ఘనంగా సత్కరించారు. కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాగనగౌడ, కళాకారులు ఎం.రామాంజనేయులు, తిప్పేస్వామి, రామచంద్ర, ఉపన్యాసకులు మంజునాథ్, నృత్య కళాకారులు అశ్రిత, గౌరి, విద్య, పరిమళ, అమృత, శోను, దీక్ష, దీప్తి, రాధాకృష్ణ, అమూల్య, ప్రీతి బాంధవి, శివరుద్రయ్య పాల్గొన్నారు.

డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న కార్మిక శాఖాధికారి

ప్రభుత్వ పథకాలు సద్వినియోగపర్చుకోండి

కంప్లి, న్యూస్‌టుడే: వాహనచోదకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకోవాలని సారథి చాలకర అభివృద్ధి సంఘం కల్యాణ కర్ణాటక విభాగ సంఘటనా సంచాలకుడు అస్లాం బాషా సూచించారు. కంప్లి అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం ఏర్పాటైన డ్రైవర్ల జాగృతి సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనచోదకులు సురక్ష సంచార నియమాలు పాటించాలన్నారు. కంప్లి తాలూకా అధ్యక్షుడు బి.ఆనంద్ మాట్లాడుతూ కంప్లిలో 50 మందికి పైగా డ్రైవర్లు ఉన్నారు. ప్రభుత్వ స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్మిక శాఖాధికారి విఘ్నేశ్, గంగావతి మంజునాథ, అల్తాఫ్ హుసేన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సహాయధనానికి దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: సండూరు తాలూకా కురుకుప్ప పురసభ పరిధిలోని ఎస్.సి.ఎస్.పి పథకం కింద లబ్ధిదారులకు సహాయధనం కోసం అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పురసభ ముఖ్య అధికారి ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి గల లబ్ధిదారులు ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, జాతి, ఆదాయ ప్రమాణపత్రాలు, ఫొటోలు తదితరాల్ని జత చేసి వచ్చేనెల 7 లోపు పురసభలో సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

బస్సు ప్రాంగణం వద్ద మృతదేహం

బళ్లారి: నగర కేంద్ర బస్సు ప్రాంగణం విద్యుత్తు స్టోర్ గది వద్ద సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఎత్తు 5.6 అడుగులు, గడ్డం, మీసాలు ఉన్నాయి. ఎడమ చేతిపై పాము చిత్రం పచ్చబొట్టు ఉంది. సంబంధికులు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.

నూతన కార్యాలయ నిర్మాణానికి ఆమోదం

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: పట్టణం నడిబొడ్డున గల ఉద్యానవనాల శాఖకు చెందిన 6.30 ఎకరాల భూమిలో జిల్లా పాలనాధికారి నూతన కార్యాలయ నిర్మాణం పనుల్ని చేపట్టడానికి ఆ శాఖ మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్ ఆమోదించినట్లు జిల్లా బాధ్యమంత్రి డి సుధాకర్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎన్.వై. గోపాలకృష్ణ, టి.రఘుమూర్తి, కేసీ వీరేంద్ర తదితరులతో కలిసి మంత్రి మల్లికార్జున్‌తో ఈ విషయం చర్చించామన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

27-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.67	1607.98
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	405	7,378
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.759	33.763

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధ్యం

విజేతగా నిలిచి సైకిల్‌ను గెలుచుకున్న విద్యార్థిని రిత్వికా కరిగార్

హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే: విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధ్యమని హుబ్బళ్లి స్వర్ణ సమూహ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్ అన్నారు. ధార్వాడ అంబేడ్కర్ భవనంలో పాజిబుల్ టు గెదర్ సంస్థ శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా పరిసర మిషన్ కార్యక్రమంలో దుకాణ యజమానులకు కాగితపు సంచులను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముందుకు వస్తే భవిష్యత్తులో ప్లాస్టిక్ ముక్త భారత్ ఏర్పడుతుందన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు పి.విజయలక్ష్మి పరిసరాల సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్ మాట్లాడుతూ ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ కవర్లకు బదులు పిల్లలు తయారుచేసిన కాగితపు సంచులు దుకాణాలకు ఇవ్వడం మంచిదన్నారు. కాగితపు సంచుల తయారీ పోటీలో 8 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జేఎస్ఎస్ మంజునాథేశ్వర ఆంగ్ల పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా, అదే పాఠశాల నాలుగో తరగతి విద్యార్థిని రిత్విక కరిగార్ విజేతగా నిలిచి సైకిల్ గెలుచుకొంది. మరో నలుగురు విద్యార్థులు చేతి గడియారాలను సొంతం చేసుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.ఎస్. కెళదిమఠ, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బసవేశ్వర రథోత్సవం

ఉత్సవమూర్తిని రథం వద్దకు పూలపల్లకీలో ఊరేగింపుగా తీసుకొస్తున్న నిర్వాహకులు

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: బసాపురంలోని మావినహళ్ల బసవేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజల తర్వాత సాయంత్రం 4కు వందల మంది భక్తులు వెంటరాగా అందంగా అలంకరించిన పూల పల్లకీలో విగ్రహాలను రథం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి పూజలు చేసి హారతులు పట్టిన తర్వాత భక్తులు రథాన్ని లాగి మొక్కులను తీర్చుకొన్నారు. రథం పైకి అరటిపండ్లు, మిరియాలు వెదజల్లి భక్తిని చాటుకొన్నారు. రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌కె బసవరాజన్, నేతలు అనిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లోనైనా న్యాయం చేస్తారా?

డీసీ కార్యాలయం ముందు బైఠాయించిన ఆశాలు

అదనపు పాలనాధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న ఆశా కార్యకర్తలు

బళ్లారి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మార్చి 6న ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో ఆశాలకు ప్రకటించిన హామీలు నెరవేర్చడానికి నిధులు కేటాయించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర సంయుక్త ఆశా కార్యకర్తల జిల్లా సమితి శుక్రవారం డీసీ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. స్థానిక రాజ్‌కుమార్ రహదారిలోని నగరూరు నారాయణరావు ఉద్యానవనం నుంచి ఆశా కార్యకర్తలు ప్రదర్శనగా డీసీ కార్యాలయానికి ప్రదర్శన చేపట్టారు. ఆశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహధనం రూ.15 వేలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దీన్ని ఎన్నికల ప్రణాళికలో కూడా ప్రకటించిందని గుర్తుచేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీసీ కార్యాలయం అధికారి చేతుల మీదుగా ముఖ్యమంత్రికి పంపాలని కోరారు.

నిధులు కేటాయించాలని వినతి

హొసపేటె: ప్రభుత్వం నుంచి సరైన సౌకర్యాలు అందక ఆశా కార్యకర్తలు తీవ్ర నిరాశ ఎదుర్కొంటున్నారని సంఘం జిల్లాధ్యక్షురాలు పి.ఎ.గీతా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేయింబవళ్లు తమ సేవలను సద్వినియోగం చేసుకుంటున్న ప్రభుత్వం, చాలీచాలని సౌకర్యాలు కల్పిస్తోందని దుయ్యబట్టారు. పని పెంచారు కాని, గౌరవవేతనం మాత్రం పెంచకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఆశా కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అదనపు పాలనాధికారి ఇ.బాలకృష్ణప్పకు వినతిపత్రం సమర్పించారు. ప్రముఖులు కె.ఎస్.గౌరమ్మ, వీరమ్మ, మహేశ్వరి, అన్నపూర్ణ, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

కంప్లి, న్యూస్‌టుడే: కార్మికశాఖ మంత్రి సంతోష్ లాడ్ 51వ పుట్టిన రోజును పురస్కరించుకుని వీరశైవ మహాసభ, ఎమ్మెల్యే గణేశ్ అభిమానులు కంప్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోగులకు పండ్లు, రొట్టె, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరశైవ మహాసభ జిల్లా అధ్యక్షుడు హొసకోటె జగదీశ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సంతోష్ లాడ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బి.నారాయణప్ప, కరి బసవనగౌడ, బళె మల్లికార్జున, హెచ్.గంగాధర్, కె.లింగప్ప, హెచ్.మంజునాథ, పంపారెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పాలకా.. వినిపిస్తోందా దాహార్తి కేక

నగర శివార్లలో భూగర్భజలాలు తగ్గుముఖం

నగర శివార్లలో అడుగంటిన ఓ చెరువు

సారక్కి చెరువులో తగ్గిపోయిన నీటి మట్టం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: వేసవి ప్రారంభానికి ముందు నగరంలోని పలు ప్రదేశాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో పాటు 65 వార్డుల్లో భూగర్భజలాల మట్టం తక్కువైనట్లు భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్‌సీ) వెల్లడించింది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా ఆయా వార్డుల్లోని భూగర్భ జలాలను గుర్తించారు. విజయనగర, శివాజినగర, చామరాజపేట, కెంగేరి, కోరమంగల తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తక్కువవుతున్నట్లు గుర్తించారు. కేంద్ర భూగర్భజలాల సంస్థ, కర్ణాటక భూగర్భ జలాలు, భూ విజ్ఞాన శాఖ సంయుక్తంగా ఆయా ప్రదేశాల్లో భూగర్భ జలాలను గుర్తించి సర్వే నిర్వహించారు. ఈ సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆయా ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నియంత్రణకు బెంగళూరు జలమండలి ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేసింది. ఎద్దడి ఉన్న ప్రాంతాలకు కావేరి నీరు సరఫరా చేయాలని నిర్ణయించారు. పాడుపడిన బోరుబావులను మరమ్మతులు చేయిస్తారు.

14 చెరువుల్లోకి నీటి తరలింపు

● వాటితో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న భూగర్భజలాల మట్టం పెంచేందుకు 14 చెరువులను శుద్ధీకరించిన నీటితో నింపుతారు. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ఆయా వార్డుల్లో 1250 సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేస్తారు. 117 మండలి ట్యాంకర్లు, 104 ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు. 196 శుద్ధీకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్ని కార్యక్రమాలకు రూ.10.14 కోట్లు వ్యయం చేస్తామని మండలి ఎండీ డాక్టర్ రామ్‌ప్రసాత్ మనోహర్ తెలిపారు. చెరువులను శుద్ధీకరించిన నీటితో నింపితే భూగర్భజలాల మట్టం పెరిగి బోరుబావుల్లోకి నీరు వస్తుంది. ఇందుకోసం భూగర్భ జలాల మట్టం తక్కువగా ఉండే చుట్టు పక్కల చెరువులను ఎంపిక చేశారు. గతేడాది కూడా చెరువులకు శుద్ధీకరించిన నీరు సరఫరా చేసిన విషయం తెలిసిందే.

నాయండనహళ్లి చెరువుకు శుద్ధీకరణ నీటి సరఫరా

నీటిఎద్దడి తలెత్తిన ప్రాంతాలివే..

● భూగర్భజలాల మట్టం గణనీయంగా తగ్గుముఖం పట్టిన వార్డులు ఇలా ఉన్నాయి. జక్కూరు, దొడ్డబొమ్మసంద్ర, శెట్టిహళ్లి, మల్లసంద్ర, టి.దాసరహళ్లి, జాలహళ్లి, సంజయనగర, హెబ్బాళ్, నాగవార, హొరమావు, రామమూర్తినగర, కమ్మనహళ్లి, కేజీహళ్లి, కావల్ బైరసంద్ర, మనోరాయనపాళ్య, దొడ్డబిద్దరకల్లు, పీణ్యా పారిశ్రామిక వాడ, నందిని లేఔట్, జేసీనగర, లింగరాజపుర, కె.ఆర్.పురం, ఎ.నారాయణపుర, కాడుమల్లేశ్వరం, మహాలక్ష్మీపుర, శక్తిగణపతినగర, శంకరమఠ, గాయత్రి నగర, హొయసల నగర, శివాజి నగర, గాంధీ నగర, దయానంద నగర, బసవేశ్వర నగర, వృషభావతి నగర, అగ్రహార దాసరహళ్లి, ఆగర, బిన్నిపేట, కెంపాపుర అగ్రహార, విజయనగర, హొసహళ్లి, మారుతిమందిర, మూడలపాళ్య, నాగరభావి, నాయండనహళ్లి, ఛలవాదిపాళ్య, చామరాజపేట, సిద్ధాపుర, కోరమంగల, శ్రీనగర, గాలి ఆంజనేయస్వామి దేవస్థాన, దీపాంజలి నగర, కెంగేరి, హొసకెరెహళ్లి, గిరినగర, కత్తిగుప్పె, కరిసంద్ర, పట్టాభిరామనగర, గురప్పన పాళ్య, మడివాళ, బొమ్మనహళ్లి, బీటీఎం లేఔట్, సారక్కి, కుమారస్వామి లేఔట్, యలచేనహళ్లి, గొట్టిగెరె, కొణనకుంటె ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం తగ్గుముఖం పట్టినట్లు ఐఐఎస్‌సీ శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఎండిన పాతబావులను శుద్ధీకరణ నీటితో నింపుతున్నారిలా

9 మంది విదేశీయుల అరెస్టు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: అక్రమంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తొమ్మిది మంది విదేశీయులను సీసీబీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని వారి స్వదేశాలకు పంపించారు. బాగలూరు, వైట్‌ఫీల్డ్, పరప్పన అగ్రహార, మాదనాయకనహళ్లి పోలీసుస్టేషన్ పరిధిలో వీసా గడువు ముగిసిన విదేశీయులు నివసిస్తున్నట్లు గుర్తించారు. వారికి వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఫారినర్స్ డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

తుపాకీ, బుల్లెట్లు స్వాధీనం

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: అక్రమంగా ఆయుధాలను సరఫరా చేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ నివాసి జావీద్ ఆలం (20), జయనగర నివాసి సైయద్ మసూద్ (26)లను సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి దేశీయ తుపాకీ, 50 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ తెలిపారు. అక్రమంగా తుపాకులు, బుల్లెట్లను నిందితులు నగరానికి తీసుకొచ్చి వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు.

నిందితుడికి కటకటాలు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: పని చేస్తున్న నగల దుకాణంలో బంగారు నగలు, వెండి వస్తువులను దొంగిలించి పరారైన రాజస్థాన్ బ్యావర్ నివాసి దర్శవీర్ సింగ్ (23)ను భారతినగర పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.33.50 లక్షల విలువ చేసే 239 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు.

రూ.81.66 లక్షల నగదు స్వాధీనం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: స్నేహితుడితో కలిసి తాను పని చేస్తున్న కార్యాలయం తాళాలను పగలకొట్టి రూ.91.76 లక్షల నగదు దోచుకుని పరారైన నిందితుల ధనంజయ, ప్రవీణ్‌ను సదాశివనగర పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారినుంచి రూ. 81.66 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. బీఈఎల్ రహదారిలో ఉన్న బిల్డర్ అండ్ మైనింగ్ కంపెనీ యజమాని ఈనెల 19న విధులు ముగించుకుని కార్యాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడ పని చేస్తున్న నిందితుడు ధనంజయ తన స్నేహితుడికి ఫోన్ చేసి పిలిచి కార్యాలయం తాళాలను పగలకొట్టి నగదు దొంగిలించి పరారయ్యారు. మరుసటి రోజు యజమాని కార్యాలయానికి వచ్చినప్పుడు దొంగతనం బయటపడింది. ఆయన సదాశివనగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు వచ్చిన సమాచారం మేరకు శివమొగ్గలో ఓ నిందితుడిని అరెస్టు చేశారు. అతడిచ్చిన సమాచారం మేరకు మరోనిందితుడిని అరెస్టు చేశారు. దొంగిలించిన నగదు స్వాధీనం చేసుకున్నారు.

రూ.35 లక్షల విలువైన నగలు పట్టివేత

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: తాను పని చేస్తున్న ఇంట్లో బంగారు నగలు, వెండి వస్తువులను దొంగిలించిన నిందితురాలు సుజాతను జీవీనగర పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.35 లక్షల విలువైన 7.5 గ్రాముల బంగారు నగలు, 12.5 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చెల్లఘట్టలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో ఆమె పని చేస్తున్నారు. ఇంటి యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరుకు వెళ్లారు. ఆ సమయంలో పని మనిషి ఇంట్లో ఉన్న బంగారు నగలు, వెండి వస్తువులను దొంగిలించి పరారైనట్లు డీసీపీ డాక్టర్ విక్రమ్ ఆమటె తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజీ-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	115
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	45
ముల్లంగి-	50
నిమ్మకాయ-	280

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	45
పైనాపిల్-	65
బొప్పాయి-	40
ఆరంజి-	110
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

మాజీ సైనికులకు ఉద్యోగ మేళా

ఉద్యోగ మేళాకు హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ పరిధిలో ఉన్న మాజీ సైనిక సంక్షేమశాఖ (డీఓఈఎస్‌డబ్ల్యూ), డీజీఆర్ సంయుక్తంగా శుక్రవారం నగరంలోని ఎంఈజీ సెంటర్‌లో మాజీ సైనికుల ఉద్యోగ మేళాను నిర్వహించారు. ఉద్యోగ మేళాలో 850 మంది మాజీ సైనికులు పాల్గొన్నారు. 51కి పైగా కంపెనీలు వచ్చాయి. 780 మంది మాజీ సైనికులను ఆయా కంపెనీలు ఉద్యోగాలు కల్పించాయి. కార్యక్రమాన్ని ఎంఈజీ సెంటర్ లెఫ్టినెంట్ జనరల్ కమాండెంట్ జేకే గెరా, డీజీఆర్ డైరెక్టర్ కమాండర్ విక్రాంత్ కోకర్ తదితరులు కలిసి ఉద్యోగ మేళాను ప్రారంభించారు. బీఈఎల్, జెన్‌ప్యాక్ట్, సిమెండియా, టొయోటా కిర్లోస్కర్, ఆటో పార్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మాజీ సైనికులు సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. అర్హత కలిగిన మాజీ సైనికులను ఉద్యోగ నియామకాల కోసం ఎంపిక చేశారు.

నేడు జీకేవీకే ఆవరణలో
శనివారం రైతుల సంత

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరం చుట్టు పక్కల గ్రామాల్లో రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు అందించేందుకు బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈనెల 28న జీకేవీకే ఆవరణలో శనివారం సంత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. సంతను వ్యవసాయ శాఖ మంత్రి చెలువ రాయస్వామి ప్రారంభిస్తారు. రైతులు పండించిన పండ్లు కూరగాయలు, చిరుధాన్యాలతో పాటు మహిళా స్వయం సహాయ బృందాలు తయారు చేసిన వస్తువులు, వివిధ రకాల మొక్కలు ప్రత్యేకంగా ఆయుర్వేద మొక్కలను ప్రదర్శనలో ఉంచి విక్రయిస్తారు. జీకేవీకే ఆవరణలో పండే వివిధ మామిడి కాయలు, పనస పండ్లు, సపోటా, జామ తదితర పండ్లను ప్రదర్శనలో ఉంచుతారు. ఆవరణలో పండించే ఆకుకూరలను తక్కువ ధరలకు నగరవాసులకు అందిస్తారు. ప్రదర్శన ఉదయం ఏడుగంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

ఈ-వేలంలో తలపాగా
దక్కించుకున్న ప్రతాప్



మోదీ ధరించిన తలపాగా

చామరాజనగర, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీకి ప్రముఖులు, ఆయా కార్యక్రమాల నిర్వాహకులు వివిధ సందర్భాల్లో బహుమతులు ఇస్తుంటారు. వాటిని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు ఈ-వేలం ద్వారా విక్రయిస్తుంటాయి. మహారాష్ట్రలో సాధువు తుకారాం శిలామందిరాన్ని ప్రధాని 2022 జూన్ 14న ప్రారంభించారు. ఆ సమయంలో విఠల మూర్తి బొమ్మ ఉన్న మహారాష్ట్ర శైలి వర్కారీ పేట తలపాగాతో మోదీని నిర్వాహకులు సత్కరించారు. ఈ-వేలంలో చామరాజనగరలోని రోటీ ఘర్ యజమాని ఎస్.ప్రతాప్ దాన్ని రూ.3,600కు కొనుగోలు చేసుకున్నారు. ప్రధాని ప్రారంభించి ముద్రా పథకం ద్వారా తాను రుణాన్ని తీసుకుని హోటల్‌ను నెలకొల్పానని, అదే అభిమానంతో ఈ-వేలంలో పాల్గొన్నానని ప్రతాప్ తెలిపారు. ఈ తలపాగాను తన హోటల్‌కు వచ్చే వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శిస్తానని ఆయన పేర్కొన్నారు.

పాఠశాలకు బాంబు బెదిరింపులు

మంగళూరు, న్యూస్‌టుడే: మంగళూరులోని లార్డ్స్ సెంట్రల్ పాఠశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ-మెయిల్‌లో వచ్చిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందజేశారు. బాంబు నిష్క్రియదళం, శ్వాన దళ సిబ్బందితో వచ్చిన పోలీసులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి, అవి ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. ఈ-మెయిల్ పంపించిన నిందితులను గుర్తించేందుకు సైబర్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మంగళూరులో మళ్లీ నైతిక పోలీసుగిరీ

మంగళూరు, న్యూస్‌టుడే: రేవునగరి మంగళూరు శివార్లలోని అత్తావర బాబుగుడ్డె వద్ద కొందరు మైనరు విద్యార్థులపై కొందరు యువకులు దాడి చేసి, నైతిక పోలీసు గిరీకి పాల్పడ్డారు. ఒక బాలుడ్ని కులం పేరిట దూషిస్తూ వీడియో తీసుకున్నారు. వీడియో వైరల్ కావడంతో మంగళూరు దక్షిణ ఠాణా పోలీసులు బాలుర నుంచి ఫిర్యాదులు తీసుకుని కార్యచరణ చేపట్టారు. స్టీవన్ మొంతేరో, అతని కుమారుడు అవిల్‌ను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చేపట్టామని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బీఎన్ఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేసుకున్నారు.

విమానాశ్రయానికి మరోసారి గుర్తింపు

మంగళూరు, న్యూస్‌టుడే: బజ్పెలోని మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రపంచంలో అత్యుత్తమ ఎరైవల్స్ విభాగం ఎయిర్‌పోర్టుగా గుర్తింపు దక్కింది. వరుసగా రెండేళ్ల నుంచి ఎరైవల్స్ విభాగంలో ఈ గుర్తింపు తమకు దక్కిందని విమానాశ్రయం అధికారులు తెలిపారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్, హైస్పీడ్ వైఫై, లాంజ్, వేగంగా అందే బ్యాగేజ్, విమానాశ్రయం నుంచి త్వరగా బయటకు వచ్చే అవకాశాలను ఏసీఐ ఏఎస్‌క్యూ సంస్థ పరిగణనలోకి తీసుకుని ఉత్తమ ర్యాకింగ్, పురస్కారాన్ని అందించింది. ఈ ఏడాది తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో విమానాశ్రయం ప్రతినిధులు సెప్టెంబరు 2న పురస్కారాన్ని అందుకోనున్నారు.

వైద్యునికి రూ.21 లక్షల వంచన

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో ఎక్కువ లాభం వస్తుందని కొందరు వంచకులు డాక్టర్ ఆదర్శ్ సుందర్‌ను వంచించారు. ట్రేడింగ్‌లో కొంత నగదు మదుపు చేస్తే ఎక్కువ లాభం వస్తుందని వాట్సప్ గ్రూపులో సూచించారు. మొదట కొంత మొత్తం మదుపు చేయగా, లాభం అంటూ అదనపు మొత్తాన్ని ఆయన ఖాతాకు నిందితులు బదిలీ చేశారు. అనంతరం దశల వారీగా రూ.21.85 లక్షలను పెట్టుబడి పెట్టించి, వాట్సప్ గ్రూపు ఖాతాను నిలిపి నిందితులు కనిపించకుండా పోయారు. తాను మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

ఇద్దరి అరెస్టు

దావణగెరె, న్యూస్‌టుడే: మ్యూల్ (నకిలీ) ఖాతాలను నిర్వహిస్తున్న వారికి సహకరిస్తున్న ఆరోపణలపై ఒక ఇంజినీరింగ్ విద్యార్థి (19), హొన్నాళి తాలూకా కుంకువ గ్రామానికి చెందిన పరశురామ అనే యువకుడ్ని దావణగెరె సైబర్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ నకిలీ ఖాతాలను నిర్వహించేవారికి సహకరిస్తూ రూ.కోట్ల నగదు లావాదేవీలను నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులతో కార్యాచరణ నిర్వహించి అరెస్టు చేశారు. వీరి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవెలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

JOBS

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఘనంగా కర్ణాటక జానపద అకాడమీ పురస్కారాల ప్రదానం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని రవీంద్రకళాక్షేత్రలో శుక్రవారం పండగ వాతావరణంలో కళకళలాడింది. కర్ణాటక జానపద అకాడమీ 2025వ సంవత్సరం పురస్కారాలను ప్రదానం చేశారు. 30మంది జానపద కళాకారులకు పురస్కారాలు, ఇద్దరు జానపద రచయితలకు 2024వ సంవత్సరం పుస్తక బహుమానాన్ని అందజేశారు. డొల్లుకుణిత, వైవిధ్య వేషధారణలు, బంజారా వేషధారణలలో కళాకారిణులు, జానపద నృత్యవిన్యాసాలలో కళాకారుల ప్రదర్శన చూపరులకు సంపూర్ణానందాన్ని ఇచ్చింది. కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ ఎస్ తంగడిగి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన కళాకారులకు ప్రశస్తులు ప్రదానం చేసి అభినందించి మాట్లాడారు. జానపదులు చూడ్డానికి కొంచె మొరటుగా ఉంటారని, వీరి చేతలు, మనసులు ఎంతో మృదువైనవన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నిపుణులైన జానపద కళాకారులను ప్రశస్తులకు గుర్తించామన్నారు. జానపద మహిళా ఉత్సవాలను అకాడమీ ద్వారా నిర్వహిస్తామని, అందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ గొల్లహళ్లి శివప్రసాద్ మాట్లాడుతూ చిత్రసంతవలే జానపద సంత కూడా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. జానపద కళాకారులు మన దేశ సంస్కృతి నిర్మాతలుగా ఆయన వర్ణించారు. ముఖ్య అతిథులుగా కర్ణాటక రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.సునందమ్మ, ప్రముఖ పటాకుణిత (తలపై పటాన్ని పెట్టుకుని చేసే జానప దనృత్యం) కళాకారుడు కదలగెరె శివణ్ణ గౌడ, కన్నడ సంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మంజునాథస్వామి, అకాడమీ రిజిస్ట్రార్ నమ్రత.ఎస్, అకాడమీ సభ్యులు హాజరయ్యారు. అసంఖ్యాక ప్రేక్షకులు, కళాకారులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

వివిధ వేషాల ప్రదర్శనలో కళాకారులు

ప్రసంగిస్తున్న మంత్రి శివరాజ్ తంగడిగి

పుస్తక బహుమానం పొందిన రచయితలు

కాంగ్రెస్, భాజపాలకు తిరస్కరణ తప్పదు

బెంగళూరులో అరవింద్ కేజ్రీవాల్‌ను తలపించే కటౌట్‌ను ఊరేగిస్తున్న ఆప్ కార్యకర్తలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో భాజపా, కాంగ్రెస్ నేతలను తిరస్కరించే సమయం వచ్చిందని ఆప్ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు పేర్కొన్నారు. తమ పార్టీ వ్యవస్థాపకుడు అరవింద్ కేజ్రీవాల్, సీనియర్ నేత మనీశ్ సిసోడియా తదితరులపై నమోదైన అక్రమ మద్యం కేసులను కొట్టివేస్తూ సీబీఐ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కుమారకృపలోని పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను తలపించే కటౌట్‌కు దిష్టి తీసి, గుమ్మడికాయ కొట్టి, ఊరేగించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దిల్లీ, పంజాబ్‌లో గెలిచి, ఇతర రాష్ట్రాలలో పోటీ చేస్తూ ముందంజలోకి వెళ్తున్న ఆప్‌ను అడ్డుకునేందుకే కేంద్రం తప్పుడు కేసులు నమోదు చేయించిందని ఆరోపించారు. సమావేశంలో పార్టీ నాయకులు సీతారామ్ గుండప్ప, సంచిత్ సెహ్వాని, జగదీశ్ సందం, ప్రకాశ్ నెడుంగడి, బసవరాజ ముదిగౌడర్ తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో జనసందోహం

కన్నుల పండువగా గోణిబసవేశ్వర రథోత్సవం

హొసపేటె : విజయనగర జిల్లా హరపనహళ్లి తాలూకా ప్రజల ఆరాధ్యదైవం కూలహళ్లి గోణిబసవేశ్వర రథోత్సవం శుక్రవారం సాయంత్రం కనుల పండువగా జరిగింది. తాలూకాలో జరిగే రథోత్సవాలన్నింటిలో ప్రసిద్ధి చెందింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు రథోత్సవానికి తరలి వచ్చారు. స్వామి వారికి చెందిన ధ్వజం ఇతర వస్తువులను వేలం వేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. వాటిని దక్కించుకోవటానికి భక్తులు పోటీ పడతారు. ఈ ఏడాది స్వామి వారి వస్తువులను నీలగుంద అజ్జయ్య అనే వ్యక్తి రూ.4,51,000లకు దక్కించుకున్నారు.

ఖర్జూర .. నోరూరించెర!

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: ఖర్జూరంలో ఔషధ గుణాలు, పౌష్టికత ఎక్కువగా ఉంటాయి. ముస్లింలకు పవిత్రమాసం రంజాన్‌లో ఉపవాసం ఉండేవారు సాయంత్రం ఉపవాస విరమణ (ఇఫ్తార్) సమయంలో ఒక ఖర్జూరాన్ని తింటారు. రోజంతా ఉపవాసంతో శరీరంలో చక్కెర ప్రమాణం తగ్గిపోయి నీరసంగా మారిన దేహానికి ఒక ఖర్జూరం బాగా శక్తినిస్తుందని వైద్య నిపుణులు సైతం అంగీకరిస్తున్నారు. ఎడారి దేశాల్లో అపారంగా పండే ఖర్జూరకు భారత్‌లోనూ చక్కని డిమాండ్ ఉంది. రంజాన్‌ను పురస్కరించుకుని శివాజీనగరలోని రసెల్ మార్కెట్‌లో ఖర్జూర మేళాను ఏర్పాటు చేశారు. ప్రపంచంలో 300కుపైగా ఖర్జూర రకాలు ఉన్నప్పటికీ వాటిలో 100 రకాలు మాత్రమే విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. మేళాలో తాము 42 రకాల ఖర్జూరాలను విక్రయానికి ఉంచామని రసెల్ మార్కెట్ వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇద్రీస్ విలేకరులకు తెలిపారు. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ట్యునీసియా, దక్షిణాఫ్రికాల నుంచి దిగుమతి చేసుకున్న ఖరీదైన ఖర్జూరాలకు కూడా చక్కని డిమాండ్ ఉందన్నారు. నగరంలో ఏటా 15 టన్నుల ఖర్జూరాలు విక్రయం జరుగుతోందని తెలిపారు. ఈ ఏడాది మేళాలో ఎనర్జీ టానిక్, డేట్ సిరప్, ఖర్జూర హల్వాలను అందుబాటులో ఉంచారు. కిలో రూ.100 నుంచి రూ.2 వేల వరకు ధర పలికే ఖర్జూర రకాలు ఇక్కడ విక్రయిస్తున్నారు. మధుమేహ బాధితుల కోసం మేడ్జల్ రకం ఖర్జూర ఉండగా, కల్మి, మరియం, అంబర్, మబరూమ్, సుక్రి తదితర రకాలకు చక్కని డిమాండ్ ఉంది. ఈ మేళా మార్చి రెండో వారం వరకు కొనసాగనుంది.

వివిధ రకాల విడి ఖర్జూరాలు

పెట్టెల్లో సిద్ధం చేసిన రకరకాల ఖర్జూరాలు

ఖర్జూర గెలను చూపిస్తున్న వ్యాపారి

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

డీకే శివకుమార్‌ను కలిసిన కుంచం వెంకటసుబ్బారెడ్డి

ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను శుక్రవారం ఇక్కడ రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. సమితి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆలమట్టి ఎత్తు పెంచితే ఆంధ్రప్రదేశ్ ఎడారిగా మారుతుందని, పక్క రాష్ట్రం ప్రయోజనాలను గమనించాలని, ఎత్తి పెంచే అంశాన్ని మరోసారి పరిశీలించాలని డీసీఎంకు విన్నవించినట్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రదేశాలను అభివృద్ధి చేయాలని కోరారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (బాణసవాడి)

సీమంతానికి హెలికాప్టర్ ద్వారా పుష్పవృష్టి

మంగళూరు, న్యూస్‌టుడే : భార్యను సంతోషపెట్టేందుకు భర్త సహజంగా బంగారు నగలో, ఖరీదైన చీరలో ఇతర, కానుకలో అందిస్తుంటారు. ఇందుకు భిన్నంగా మంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త ప్రకాశ్ కుంపల తన భార్య సీమంతాన్ని వినూత్నంగా జరిపించారు. అడ్యార్ గార్డెన్‌కు చెందిన ఆయన ఒక హెలికాప్టర్‌ను రెండు గంటల పాటు అద్దెకు తీసుకున్నారు. సీమంతం జరుగుతున్న మైదానం వద్దకు వచ్చిన ఆ హెలికాప్టర్ వేదికపై పడేలా గులాబీ రేకులను కురిపించింది.

గులాబీ రేకులను వెదజల్లుతున్న హెలికాప్టర్

హోసూరు కబుర్లు

వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవానికి ఏర్పాట్లు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు తాలూకా బాగలూరు సర్జాపుర రోడ్డు చొక్కనాథపురం గ్రామంలో వెలసిన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మ రథోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించడానికి ఘనంగా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయం, రథాన్ని పూలతో అలంకరిస్తున్నారు. రథోత్సవం సందర్భంగా మూడు రోజులు భక్తులకు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రథోత్సవాన్ని విజయవంతం చేయడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, దాతలు, చొక్కరసనపల్లి గ్రామస్తులు సహకరిస్తున్నారు. సర్జాపురం, బాగలూరు, హోసూరు, బెంగళూరు, మాలూరు, చిక్కతిరుపతి తదితర ప్రాంతాల నుంచి బస్సు సదుపాయం ఉంది. ప్రజాప్రతినిధులు హాజరై దేవతలకు మొక్కులు చెల్లిస్తారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు : కలెక్టర్

హోసూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ త్వరలో నోటిఫికేషన్ ప్రకటించనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రమైన కృష్ణగిరిలో చెన్నై జాతీయ రహదారి వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనంలో ఓట్లను లెక్కించడానికి చర్యలు చేపట్టారు. ఈ భవనాన్ని కలెక్టర్ దినేశ్‌కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఓట్లు లెక్కింపు భవనంలో విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులను పరిశీలించారు. కృష్ణగిరి జిల్లాలో హోసూరు, తళి, వేపనహళ్లి, బర్గూరు, కృష్ణగిరి, ఊత్తంగరై (6) అసెంబ్లీ స్థానాల్లో నమోదైన ఓట్లను లెక్కించడానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ దినేశ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ వెంట అధికారులు గోపు, కవిత, పెరియసామి, సంపత్తు, తహసీలార్లు పాల్గొన్నారు.

హోసూరులో నేడు ఘంటసాల వర్ధంతి

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కామరాజ కాలనీలోని ఆంధ్ర సాంస్కృతిక సమితి భవనంలో శనివారం సాయంత్రం అమర గాయకులు ఘంటసాల 52వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు ఒక ప్రకటనలో ప్రకటనలో పేర్కొన్నారు. సంగీత సాహిత్య వేదిక, ఆంధ్ర సాంస్కృతిక సమితి కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఘంటసాల వెంకటేశ్వరరావు, పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం స్వరాభిషేకం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ గాయకులు కాకినాడ శివప్రసాద్, హోసూరు లక్ష్మీవిశ్వనాథన్, గాయత్రి, బేరికె జానకిరాం తదితరులు పసందైన పాటలను వినిపిస్తారు. హోసూరు ప్రాంత ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సంగీత సాహితీ వేదిక ప్రతినిధి ఎస్.టి.రాజు, హోసూరు మిత్ర బృందం గౌరవ అధ్యక్షుడు ఆర్.శ్యాంసింగ్ తదితరులు తెలిపారు.

పుదూర్‌లో రేషన్ షాపు ప్రారంభం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు ఆనేగొళ్ల పంచాయతీ పుదూర్ గ్రామంలో 150 కుటుంబాలు ఉన్నాయి. వీరు నిత్యావసర సరకుల కోసం 4 కి.మీ దూరంలో ఉన్న దొడ్డ బేళూరుకు వెళ్తున్నారు. మా గ్రామానికి కొత్త రేషన్ షాపు కావాలని స్థానికులు తళీ ఎమ్మెల్యే రామచంద్రన్‌ను కోరగా మంజూరు చేశారు. శుక్రవారం గ్రామంలో కొత్త రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కృష్ణప్ప, మాజీ కౌన్సిలర్ రమేష్, జయరాం, మాజీ పంచాయతీ అధ్యక్షులు, సంగీత వెంకటరామన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి రమేష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రన్ తదితరులు

వైభవంగా నాగమునేశ్వరస్వామి రథోత్సవం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు ఒన్నుగురుకి గ్రామంలో నాగమునేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం స్వామికి అభిషేకం, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. అలంకరించిన ఉత్సవమూర్తిని తేరులో ఉంచి ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు కర్ణాటకలోని ఆనేకల్, బెంగళూరు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదానం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

రథోత్సవంలో భక్తజనం

ఆధునిక విజ్ఞాన పితామహుడు.. సీవీ రామన్

- నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : ఆధునిక భారత భౌతిక శాస్త్ర పితామహుడు, భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డు (1930) గ్రహీత, ప్రముఖ విజ్ఞాని సర్ సీవీ రామన్ అంటే అతిశయోక్తి కాదు. 1928 ఫిబ్రవరి 28వ తేదీన రామన్ పరిశోధనలలో రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు ఏటా ఫిబ్రవరి నెల 28వ తేదీన జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహిస్తున్నారు. భౌతికశాస్త్రంలో ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ఖండం విజ్ఞాని. తొలి శ్వేత జాతీయేతరుడు కూడా. బెంగళూరుతో అతనికి ప్రత్యేక అనుబంధం ఉంది. అతని జీవితంలో సగ భాగం బెంగళూరులో గడిపారు. తమిళనాడులోని తిరుచ్చినాపల్లిలో చంద్రశేఖర్ వెంకట రామన్ (సీవీ రామన్) 1888 ఫిబ్రవరి 11న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రామనాథన్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు 8 మందిలో రెండో సంతానంగా జన్మించారు. రామనాథన్ అయ్యర్ కుటుంబం వృత్తి రీత్యా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్టణానికి బదిలీ కావడంతో సీవీ రామన్ బాల్యం, మెట్రిక్యులేషన్ వరకు అక్కడే చదివారు. తర్వాత మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో బీఏ, ఎంఏ (భౌతిక శాస్త్రం) 1907లో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఉత్తీర్ణులయ్యారు. 19వ ఏట ఇండియన్ ఫైనాన్స్ సర్వీస్ పరీక్ష పాసై కోల్‌కతాలో అసిస్టెంట్ అకౌంట్స్ జనరల్‌గా ఉద్యోగం పొందారు. అక్కడ అయనకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కల్టివేషన్ సైన్స్ (ఐఏసీఎస్) సంస్థతో పరిచయం ఏర్పడి స్వతంత్రంగా కాంతి విభాగంలో పరిశోధనలు కొనసాగించారు. అతని పరిశోధనలను గుర్తించిన కోల్‌కతా విశ్వవిద్యాలయం 1917లో అతనిని ఆచార్యుడిగా నియమించింది. ఆచార్యుడిగా కొనసాగుతూ

నోబెల్ పురస్కారాన్ని స్వీకరించినప్పటి చిత్రం

1928లో అత్యంత ప్రముఖమైన రామన్ ఎఫెక్ట్ పరిశోధనలను కనుగొన్నారు. పారదర్శకమైన వస్తువులో కాంతి రేఖలు పయనించినపుడు మరో వైపు కాంతి రేఖలు వక్రంగా బయట పడటాన్ని పరిశోధనలలో గుర్తించారు.



విద్యార్థులకు బోధిస్తున్న రామన్

ఈ పరిశోధనలకు 1930లో అతనికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నోబెల్ పురస్కారం లభించింది. 1933లో అప్పటి మైసూరు మహారాజు కృష్ణదత్తరాజ ఒడయార్-4 ఆహ్వానం పై సీవీ రామన్ బెంగళూరుకు వచ్చి భారతీయ విజ్ఞాన సంస్థ తొలి భారతీయ డైరెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. 1948 వరకు ఈ పదవిలో కొనసాగిన అతను పదవీ విరమణ తర్వాత బెంగళూరులోనే రామన్ పరిశోధనల కేంద్రాన్ని ప్రారంభించి విజ్ఞాన రంగంలో పరిశోధనలకు ఊతం ఇచ్చారు. 1970 ఫిబ్రవరి 21 తేదీన తన సంస్థ ప్రాంగణంలోనే చివరి శ్వాస వదిలారు. భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన సేవలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి.

విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బీదర్‌లో వచన గ్లోబల్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బాల్కి మఠాధిపతి నాడోజ బసవలింగ పట్టదేవరు డిమాండ్ చేశారు. మఠాధిపతులు తోటద సిద్ధరామయ్య, శివానంద మహాసవఆమి, విరక్తిమఠ హందిగుంద, భాల్కి, కుంబళగోడు బసవమండపాల మఠాధిపతులు, మంత్రులు ఎంబీ పాటిల్, ఈశ్వర ఖండ్రే, ఎమ్మెల్యే బీఆర్ పాటిల్‌తో కలిసి సిద్ధరామయ్యను భేటీ అయ్యారు. అధికారులు, మంత్రులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని సిద్ధరామయ్య హామీ ఇచ్చారు.

సిద్దును సత్కరిస్తున్న మఠాధిపతులు

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక పరిధిలోని బ్యాటరాయనపుర తదితర ప్రాంతాల్లో బెంగళూరు ఉత్తర నగర పాలికె పారిశుద్ధ్య కార్మికులు, మాల్స్, స్థానిక సంస్థల కార్యకర్తలు కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఏషియన్ మాల్ ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ప్రదేశాలను శుభ్రం చేశారు. పాదచారి మార్గంపై ఉన్న చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. గోడలకు సున్నం వేసి అనంతరం వివిధ చిత్రాలను గీశారు. ప్రజలు స్వేచ్ఛగా సంచరించే విధంగా ఆమార్గాన్ని మార్చారు. ఇప్పుడు ఆప్రదేశం పూర్తిగా మారిపోయినట్లు అధికారులు తెలిపారు. స్వచ్ఛత పరిశుభ్రత కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

శుభ్రత పనుల్లో పాల్గొన్న కార్యకర్తలు

ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలి

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గంలో చిరు వ్యాపారులకు ప్రధాన మంత్రి స్వానిధి పథకం కింద ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు పేర్కొన్నారు. బాగలగుంట బీబీఎంపీ ప్రధాన కార్యాలయంలో జాయింట్ కమీషనర్ పల్లవి అధ్వర్యంలో గుర్తింపు కార్డులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిరు వ్యాపారి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకోవాలన్నారు. ఫుట్‌పాత్‌లపై పెట్టకుండా ప్రభుత్వ అధికారులు నిర్ణయించిన స్థలంలోనే పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ రాయితీ రుణాలను తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారులు, బీబీఎంపీ అధికారులు వ్యాపారులు పాల్గొన్నారు.

కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, జాయింట్ కమిషనర్ పల్లవి

వేదికపై వివస్వన్‌శాస్త్రి, రోహిత్‌పుంజా, నాగరాజ్, హితాశెట్టి తదితరులు

సాంకేతిక శక్తిలో భారత్ పరుగులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : సాంకేతిక సంస్కృతి రెండు కలిసినపుడే భారత్ వంటి దేశాలు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతాయని జీఈ హెల్త్‌కేర్ సంస్థ ఉపాధ్యక్షుడు వివస్వాన్ శాస్త్రి అభిప్రాయపడ్డారు. శుక్రవారం బెంగళూరు నిట్టె మీనాక్షి సాంకేతిక మహావిద్యాలయంలో జాతీయ స్థాయి సాంకేతికత, సంస్కృతి 'అనాద్యంత-2026' ఉత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనదేశం ప్రపంచస్థాయిలో సాంకేతిక శక్తి కేంద్రంగా దూసుకెళుతోందన్నారు. నిట్టె శిక్షణా సంస్థ ట్రస్టీ రోహిత్‌పుంజా, బుల్లితెర, సినీనటుడు విరాట్ మాట్లాడారు. ప్రిన్సిపల్ హెచ్.సి.నాగరాజ్, ప్రముఖులు హితా డి.శెట్టి, రామచంద్ర, జె.సుధీర్‌రెడ్డి, అనుగ్రహ, హృద్యా పాల్గొన్నారు.

దాసప్ప ఆసుపత్రి తనిఖీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలో ఉన్న జీబీఏ దాసప్ప ఆసుపత్రిని శుక్రవారం ఇక్కడ ఉన్నతాధికారులతో కలిసి చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు సందర్శించారు. అక్కడి సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న చికిత్స విధానం, మందులు నిల్వ తదితర వాటిని పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్‌లో వైద్య సౌకర్యాలను పరిశీలించిన ఆయన ఏడాది కాలంలో జరిగిన ఆపరేషన్ వివరాలను సేకరించారు. జీబీఏ ఆసుపత్రులకు పేదలు వస్తున్నందున వారికి మంచి వైద్యం అందించాలని సూచించారు. పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని తెలిపారు.

ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు, తదితరులు

పౌరులకు సామాజిక న్యాయం అవసరం

పావగడ : భారతదేశంలో నివసించే ప్రతి పౌరుడు వివక్షకు గురి కాకుండా రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు, విధులు కల్పించబడ్డాయని, ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అవసరమని స్థానిక సివిల్ న్యాయమూర్తి వి.మాదేశ్ పేర్కొన్నారు. ఎస్.ఎస్.కె.కళాశాల, తాలూకా న్యాయవాదుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం, న్యాయంపై అవగాహన కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. సామాజిక నేపథ్యం, కులం, లింగం, మతం వంటి వివక్షత లేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయం ప్రాథమిక ఉద్దేశమన్నారు. స్వాతంత్ర్యానికి ముందు వ్యక్తులు పుట్టిన ఆధారంగా గుర్తించేవారని, బాలికల పరిస్థితి దయనీయం, మహిళలు వంటింటికి మాత్రమే పరిమితమయ్యేవారన్నారు. ప్రతి మనిషికి విద్య అందాలన్నారు.

జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న న్యాయమూర్తి వి.మాదేశ్ తదితరులు

సామాజిక న్యాయం అందనప్పుడు సమాజంలో ఎదుగుదల ఉండదని, బ్రిటిష్ పాలనలో భారతీయులకు జరిగిన వివక్షత అందరికి తెలిసిందేనని అదనపు సివిల్ న్యాయమూర్తి సి.ఎస్.మునిరత్నమ్మ వివరించారు. కార్యక్రమంలో తాలూకా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.రంగనాథప్ప, కార్యదర్శి హెచ్.చంద్రప్ప, ప్రభుత్వ న్యాయవాదులు సన్నీరప్ప, రమేష్‌బాబు, ప్యానెల్ న్యాయవాది కె.ఆర్.జయసింహ, కళాశాల ప్రిన్సిపల్ వినయ్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సొరంగ మార్గం పరిశీలన

పరిశీలిస్తున్న రవిశంకర్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని నమ్మ మెట్రో నాగవార-డైరీ కూడలి వరకు పింక్ కారిడార్ 13.5 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని శుక్రవారం బీఎంఆర్‌సీఎల్ ఎండీ డాక్టర్ రవిశంకర్ పరిశీలించారు. సొరంగమార్గంలో పట్టాలు అమర్చడం, విద్యుత్తీకరణ, ప్రజలు సంచరించే ప్రత్యేక మార్గం, సిగ్నల్ వ్యవస్థ తదితర వాటిని పరిశీలించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తర నుంచి దక్షిణ వైపు గులాబీ కారిడార్ మార్గంలో రైలు సంచరించేందుకు ఇప్పటి నుంచి అవసరమైన అన్ని ప్రయత్నాలు చేపట్టారు.

ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ విజేత స్ట్రైడ్ జట్టు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం మైదానంలో జరిగిన ఏ డివిజన్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో స్ట్రైడ్ ఫుట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. ఆసక్తికరంగా జరిగిన ఈ పోటీలో స్ట్రైడ్ జట్టు యోహాన్‌దాస్ జాకోబ్ సాధించిన ఏకైక గోల్‌తో 1-0 ప్రత్యర్థి టెక్కో జట్టుపై విజయం సాధించింది. శాంతినగర ఎమ్మెల్యే, అఖిలభారత ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షుడు, కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు ఎన్ఏ హ్యారిస్, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం జనరల్ సెక్రెటరీ ఎం.కుమార్, సంఘం ఇతర పదాధికారులు విజేత, రన్నరప్ జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.

బహుమతి అందుకుంటున్న విజేతలు

ఉత్సాహంగా మహిళల క్రాస్‌కంట్రీ పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ఆళ్వాస్ శిక్షణ ప్రతిష్ఠాన కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలభారత అంతర విశ్వవిద్యాలయాల మహిళల క్రాస్‌కంట్రీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. శుక్రవారం మూడబిదిరేలో నిర్వహించిన ఈ పోటీల్లో 133 విశ్వవిద్యాలయాల నుంచి 680 మంది క్రీడాకారులు, 210 మంది కోచ్‌లు, దైహిక శిక్షకులు పాల్గొన్నారు. ఈ పోటీలో ఆళ్వాస్ మహిళల జట్టు ఓవరాల్ ప్రశస్తిని పొందింది. ముగింపు కార్యక్రమంలో ప్రతిష్ఠాన అధ్యక్షుడు ఎం.మోహన్ ఆళ్వా, ప్రముఖులు గులాబ్ సింగ్, సుందర్, జెరాల్డ్ సంతోష్ డిసౌజా, ప్రిన్సిపల్ కురియన్ విజేతలకు బహుమతులను అందజేశారు.



పోటీలో పరిగెడుతున్న మహిళలు

హాకీ మాజీ క్రీడాకారుడు మంగళరాజ్ మృతి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక హాకీ ఆటగాళ్లలో ఒకరైన ఎస్.మంగళరాజ్ (84) అనారోగ్యంతో కన్నుమూశారు. ఇతను జాతీయ పోటీలో కర్ణాటక జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. నగరంలోని గవీపురం హాకీ క్లబ్ తరఫున, 1960లో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొన్నారు. తర్వాత హెచ్‌ఏఎల్ కోచ్‌గా పనిచేశారు. జాతీయ పోటీలో పాల్గొనే కర్ణాటక జట్టుకు కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. మంగళరాజ్ మృతికి కర్ణాటక హాకీ సంఘం అధికారులు, సిబ్బంది వర్గాలు సంతాపం వ్యక్తం చేశారు.

నేడు హుబ్బళ్లికి జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి రాక

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే : హుబ్బళ్లి రాజనగర కేఎస్‌సీఏ మైదానంలో కర్ణాటక-జమ్ముకశ్మీర్ జట్ల మధ్య జరుగుతున్న రంజీ పోటీల ఫైనల్స్‌ను వీక్షించేందుకు జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా విచ్చేయనున్నారు. ఈ మేరకు మైదానంలో భద్రతా వ్యవస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు హుబ్బళ్లి పోలీసు కమిషనర్ ఎన్.శశికుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. తొలిసారి జమ్ముకశ్మీర్ జట్టు ఫైనల్స్ చేరుకున్న సందర్భంగా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఆయన రానున్నారు. శనివారం పోటీ చివరిరోజు. జమ్ముకశ్మీర్-కర్ణాటక జట్ల మధ్య జరిగే తుది పోరు కోసం టికెట్ల అమ్మకాలు ఊపందుకున్నాయి. పెద్దసంఖ్యలో ప్రేక్షకులు విచ్చేయనున్నారు. కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) కన్వీనర్ వీరణ్ణసవడి మాట్లాడుతూ రంజీ ఫైనల్స్ హుబ్బళ్లిలో జరగడం ఆనందంగా ఉందన్నారు. కేఎస్‌సీఏ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ శశికుమార్

సంగణ్ణ బసప్పకు జాతీయ పురస్కారం

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : కన్నడ భాషాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న గోవా, కర్ణాటక జాగృతి వేదిక కన్నడ సంస్కృతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగణ్ణ బసప్ప బిరాదార్‌కు కన్నడ సాంస్కృతిక కళా భాగస్వామ్యంతో జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ కన్నడిగర సాంస్కృతిక సదస్సుకు అధ్యక్షుడిగా అవార్డు అందుకున్నామన్నారు. బీజాపూర్ చెందిన డాక్టర్ సంగణ్ణ బసప్ప సమాజాభివృద్ధికి కృషిచేశారని సీనియర్ పాత్రికేయుడు రవీశ్, విజయ కర్ణాటక పత్రిక పాత్రికేయుడు హనుమంతరాజు అభినందించారు. కార్యక్రమంలో అఖిల హక్కుల పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అంజనప్ప, కేపీసీసీ కోఆర్డినేటర్ రమేశ్, కార్మిక విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్‌ఖాన్, సాంస్కృతిక సదస్సు నిర్వాహకులు మహేశ్‌బాబు, జి.జగదీశ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న డాక్టర్ సంగణ్ణ బసప్ప

ప్రత్యేక రాయలసీమ ముసాయిదా ప్రవేశపెట్టాలి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక రాయలసీమ ముసాయిదాను ప్రవేశపెట్టి ఆమోదించాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముసాయిదాను ఆమోదించి కేంద్రానికి పంపించాలని కోరారు. అభివృద్ధి కోసం రాయలసీమను ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-3 సవరించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. రాయలసీమ ప్రజల మనోభావాలను గౌరవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. పెద్దలు చేసుకున్న శ్రీబాగ్ ఒప్పందం చరిత్ర కలిసి పోకుండా అందరు రాయలసీమకు న్యాయం చేయాలన్నారు. విద్య, వైద్యం, నీటి పారుదల అంశాల్లో వెనకబడిన రాయలసీమకు న్యాయం కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న కుంచం వెంకటసుబ్బారెడ్డి తదితరులు

రేపటి నుంచి అంతర్జాతీయ టెన్నిస్ పోటీలు

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే : అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు కలబురగి వేదికైంది. మార్చి ఒకటి నుంచి చంద్రశేఖర పాటిల్ మైదానంలో ప్రతిష్టాత్మకమైన ఐటీఎఫ్ డబ్ల్యూ-35 మహిళల ప్రొఫెషనల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం కానున్నాయి. మార్చి ఎనిమిది వరకు జరిగే ఈ పోటీలో భారత్‌తో పాటు వివిధ దేశాల క్రీడాకారిణులు పాల్గొంటున్నారు. రూ.30వేల అమెరికన్ డాలర్లతో నిర్వహించే ఈపోటీల్లో థాయ్‌లెండ్, నెదర్‌లాండ్స్ సహా పదకొండు దేశాల నుంచి క్రీడాకారిణులు పాల్గొంటున్నారు. స్థానిక అభిమానులు సమీపం నుంచి పోటీలను చూసే అవకాశం కలుగనుందని ఐటీబీటీ మంత్రి, కర్ణాటక లాన్ టెన్నిస్ సంఘం ఉపాధ్యక్షుడు ప్రియాంక్‌ఖర్గె తెలిపారు. తొలి రోజు అర్హత పోటీలు, మార్చి మూడు నుంచి మెయిన్‌డ్రా ప్రారంభం కానున్నాయి.

వైష్ణవీ అడ్కర్

ప్రస్తుత పోటీలో భారత వర్ధమాన క్రీడాకారిణి వైష్ణవీ అడ్కర్ పాల్గొంటుండడం విశేషం. ఇటీవల బెంగళూరులో జరిగిన డబ్ల్యూ-100 టెన్నిస్ పోటీలో ఫైనల్ దాక చేరుకొన్న ఈమె సానియామిర్జా తర్వాత సాధన చేసిన భారత క్రీడాకారిణిగా పేరు పొందింది. ఈ పోటీల్లో భారత టాప్ క్రీడాకారిణులు అంకితారైనా, శ్రీవల్లి, రష్మి కాభమిడిపతి, జీల్‌దేశాయ తదితరులు పాల్గొంటున్నారు.

విధానసౌధలో ఖాదీ వస్త్రాల విక్రయం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఇకపై శనివారం నుంచి ఖాదీ వస్త్రాలను తప్పనిసరిగా ధరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు, సిబ్బంది ఖాదీ వస్త్రాలను కొనుగోలుకు చేసుకునేందుకు అనువుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మినీ విధానసౌధల వద్ద వారాంతాల్లో ఖాదీ వస్త్రాల విక్రయాన్ని ఖాదీబోర్డు ప్రారంభించింది. విధానసౌధలోనూ ఖాదీ బోర్డు ప్రతినిధులు చీరలు, వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులను ప్రదర్శన, విక్రయాలకు ఉంచారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, మంత్రి కేహెచ్ మునియప్ప, అధికారులు వస్త్రాలను ప్రదర్శనలో కొనుగోలు చేసుకున్నారు.

చీరలను చూస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్

యడియూరప్పకు శుభాకాంక్షల వెల్లువ

బెంగళూరు (మల్లేశ్వరం) : మాజీ ముఖ్యమంత్రి, భాజపా అగ్రనేత, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు బీఎస్ యడియూరప్ప శుక్రవారం తన 84వ పుట్టిన రోజును ఆచరించుకున్నారు. డాలర్స్ కాలనీలోని ఆయన నివాసం శుభాకాంక్షలు చెప్పేందుకు నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు తరలివచ్చారు. ఉదయం గోపూజ, స్థానిక ఆలయాలకు వెళ్లి ఆయన పూజలు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం హోం మంత్రి అమిత్‌షా, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ, కేంద్ర మంత్రులు హెచ్‌డీ కుమారస్వామి, శోభాకరంద్లాజె, సోమణ్ణ, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై, గోవింద కారజోళ తదితరులు ఫోన్, ట్వీట్, మరికొందరు భేటీ అయి శుభాకాంక్షలు చెప్పారు. చిత్రదుర్గలో మేలో యడియూరప్పకు 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్నందుకు భారీ స్థాయిలో శుభాకాంక్షలు చెబుతామని గోవింద కారజోళ వెల్లడించారు. యడియూరప్ప అభిమానులు రంగుల ముగ్గులతో భారీ చిత్రాన్ని వేసి ఆయనకు అంకితం ఇచ్చారు.



యడియూరప్పకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బొమ్మై

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

బనశంకరికి భక్తనీరాజనం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : శుక్రవారం రాహుకాల పూజలు చేసేందుకు బనశంకరి అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శాకంబరి దేవి ఆలయం ఆవరణలో నిమ్మ డొప్పల్లో దీపాలు వెలిగించి, అమ్మవారికి హారతి ఇచ్చి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వంటశాలకు నిత్యావసర వస్తువులు, బెల్లం, బియ్యం, పప్పుధాన్యాలను తులభారసేవ ద్వారా భక్తులు అందించారు.

వివిధ వర్ణాల పూల అలంకరణలో అమ్మవారు

హట్టిలో పేలుడు వస్తువులు స్వాధీనం

రాయచూరు : జిల్లాలోని లింగసుగూరు తాలూకా హట్టి బంగారు గనుల కంపెనీ ప్రధాన ద్వారం ముందు పేలుడు వస్తువులు కన్పించాయి. ఎస్పీ అరుణాంగ్షు గిరి వెల్లడించిన వివరాలు.. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మేదనాపూరు గ్రామం నుంచి హట్టి పట్టణంలోకి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ముఖ్య గేట్ ముందు రోడ్డుకు వేగ నిరోధకాలు ఉన్నందున బైక్‌కు బ్రేక్ వేసినప్పుడు వెనుక సంచిలో ఉన్న వస్తువులు కింద పడ్డాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న హట్టి ఠాణా పోలీసులు పడిన 16 కాట్రేజిలను పరిశీలించారు. పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నియమాలను ఉల్లంఘించి ప్రమాదకర వస్తువులను రవాణా చేసిన అపరచిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు.

కర్ణాటకం మళ్లీ షురూ

- డీకే కోసం డిన్నర్ రాజకీయం
- అధిష్ఠానంపై ఒత్తిడికి కసరత్తు

ఈనాడు, బెంగళూరు

ప్రియతమ నేతను సీఎం చేయాల్సిందే-హోటల్‌లో డీకే మద్దతుదారులు

డీకే శివకుమార్ శక్తి పెరుగుతోందా?

అధికార కాంగ్రెస్‌లో రాజకీయ కోలాహలానికి ఇప్పట్లో తెరపడేలా కనిపించటం లేదు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మద్దతుదారులు విదేశీ పర్యటనతో నాయకత్వ మార్పు గందరగోళానికి ఆసక్తికరమైన డీకోడింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు డీకే మద్దతుదారులు గురువారం రాత్రి ఓ హోటల్‌లో సమావేశమై సిద్ధరామయ్య శిబిరాన్ని డీకొట్టే ప్రయత్నం చేశారు. వీరిద్దరి శిబిరాలను కాదని మంత్రి సతీశ్ జార్ఖిహొళి, రాజణ్ణలతో కూడిన తటస్థ బృందం ఒకటి దిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తోంది. పార్టీలో ఇంత అయోమయం నెలకొన్నా అధిష్ఠానం ఏమీ పట్టనట్లు ఉండటమే సర్వత్రా చర్చకు దారితీస్తోంది.

పుట్టిన రోజు నెపం మాత్రమేనా?

గురువారం రాత్రి బళ్లారి రహదారిలోని ఓ హోటల్ రాజకీయ నేతల వాహనాల చప్పుళ్లతో సందడి చేసింది. దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ విందు పార్టీకి హాజరయ్యారు. ఆ విందు మాగడి ఎమ్మెల్యే హెచ్.సి.బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేయగా, ఈ పార్టీకి సీపీ యోగీశ్వర్, హెచ్.డి.వెంకటేశ్, డా.రంగనాథ్, అనేకల్ శివణ్ణ, కదలూరు ఉదయ్, గణిగరవి, శరత్ బచ్చేగౌడ, శివగంగా బసవరాజ్, శాంతనగౌడ, హరీశ్‌గౌడ, గణేశ్ హుక్కేరి, ప్రకాశ్ కోళివాడ్, నయనమోటమ్మ, ఎన్.ఎ.హ్యారిస్, మంథర్‌గౌడతో పాటు మంత్రులు డి.సుధాకర్, మంకాళ్ వైద్య తదితరులు హాజరయ్యారు. వీరంతా కేవలం ఓ పార్టీకి హాజరయ్యారనుకుంటే పొరపాటే. డీకే తరపున దిల్లీకి వెళ్లిన వారు, ఆయన ముఖ్యమంత్రి కావాలని సంతకాలతో అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చినవారు వీరే కావటమే ఇక్కడ చర్చనీయాంశం. ప్రత్యక్షంగా 20 మంది ఎమ్మెల్యేలు కనిపించినా గుట్టుచప్పుడు కాకుండా మరో 10 మంది ఎమ్మెల్యేలు, ఒకరిద్దరు మంత్రులు ఈ పార్టీకి హాజరైనట్లు సమాచారం.

అగ్రనేతలకు హెచ్చరిక!

వీరంతా ఇప్పటికే బహిరంగంగా నాయకత్వ మార్పుపై మాట్లాడినవారు కాగా తాజాగా వారి స్వరాన్ని మరింత పెంచారు. మాకు ఎవరి నాయకత్వం ఉన్నా ఒకటే. కానీ పార్టీలో ప్రస్తుతం అంతా అయోమయంగా ఉంది. నాయకత్వ మార్పుపై మా నియోజకవర్గాల్లో ప్రజలంతా నిలదీస్తున్నారు. ఈ సందిగ్ధత ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి ఎదురుదెబ్బ తప్పదని బర్త్‌డే బాయ్ హెచ్.సి.బాలకృష్ణ హెచ్చరించారు. వీలైనంత త్వరగా అధిష్ఠానం జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దాదాపు ఇదే తరహాలో మైసూరు ఎమ్మెల్యే తన్వీర్ శేర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాజకీయాలు కూడా మాట్లాడామని కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్, నయన మోటమ్మ చెప్పగా, పార్టీ చేసినంత మాత్రానా నాయకత్వ మార్పు సాధ్యమా అని గణిగ రవి అభిప్రాయపడ్డారు. మేమంతా వీలైతే దిల్లీకి వెళ్లి పార్టీలో ప్రస్తుతమున్న సందిగ్ధత, పరిణామాలపై అధిష్ఠానానికి చెప్పేందుకు కూడా సిద్ధమని అత్యధికులు చెబుతున్నారు.

శక్తి ప్రదర్శన ఫలమెంత?

ఈ డిన్నర్ సమావేశంపై డీకే శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు డిన్నర్ పేరిట సమావేశాలు, విదేశీ పర్యటనలు చేయటం సహజమే. వీరిని నేనెలా అడ్డుకోగలను. పైగా ఈ సమావేశానికి నాకు ఎలాంటి సంబంధం కూడా లేదని ఎప్పటిలాగానే స్పందించారు. అధిష్ఠానం నుంచి స్పష్టమైన సందేశం, నిర్ణయం వెల్లడి కాకపోవటంతోనే తన తరపున ఎమ్మెల్యేల బలాన్ని ప్రదర్శించేందుకు ఈ డిన్నర్ రాజకీయం మొదలైనట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రస్తుతం బహిరంగంగా 20మంది ఎమ్మెల్యేలు డీకేకు మద్దతిస్తుండగా, మరో 20 మంది పరిస్థితి బట్టి మద్దతిచ్చేందుకు సిద్ధమని తెలుస్తోంది. వీరెన్ని ప్రయత్నాలు చేస్తున్నా దిల్లీకి వచ్చిన వారికి సమయాన్ని కేటాయించేందుకు ఏఐసీసీ మల్లికార్జున మినహాయించి ఏ అగ్రనేత ఆసక్తి చూపకపోటం ప్రస్తావించాల్సిన అంశం. గత నెలలో ఇదే బృందం దిల్లీకి వెళ్లగా తనతో మాట్లాడేందుకు కేసీ వేణుగోపాల్ సుముఖత చూపకపోవటం, రాహుల్‌గాంధీ నివాసం కూడా ద్వారాలు తెరవకపోవటంతో అసంతృప్తికి గురై వెనక్కి తిరిగారు. అగ్రనేతలు డీకే శివకుమార్‌తో చర్చించేందుకు ఆలోచిస్తున్న సమయంలో మేమేం ఏం చేయగలమని కొందరు ఎమ్మెల్యేలు అభిప్రాయడుతున్నారు. బహుశ ఈ అయోమయ రాజకీయాలకు రానున్న బడ్జెట్ సమావేశాల తర్వాత ఓ ముగింపు దొరికే అవకాశం ఉందని మాత్రం అంచనా వేయగలం.

నేతల మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి

అప్పుడు మాదే అధికారం

దళపతి దేవేగౌడ ఉద్ఘాటన

విజయపుర, న్యూస్‌టుడే : కర్ణాటకలో 2028 ఎన్నికల్లో భాజపా-దళ్ పొత్తుతో గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అత్యంత అవినీతికి పాల్పడుతోందని దుయ్యబట్టారు. విజయపురలో శుక్రవారం నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. తాను కన్నుమూసే లోగా ఉత్తమ పాలన, పాలకులు కర్ణాటకలో రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఏతో పొత్తులో ఉన్నామని, కర్ణాటకలో అన్ని ఎన్నికల్లోనూ పొత్తుతోనూ ముందుకు వెళతామని స్పష్టం చేశారు. పొత్తుకు సంబంధించి స్థానిక నేతలు చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని చెప్పారు. దళ్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సాధనలు, కుమారస్వామి జారీ చేసిన పథకాలు, ఆలమట్టికి పునర్జీవం, రైతులు, మహిళలు, కార్మికులకు చేసిన సేవలను యువ నాయకుడు నిఖిల్ కుమారస్వామి వివరించారు. దళ్ సాధనలకు సంబంధించిన పుస్తకాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి విడుదల చేశారు. కర్ణాటకలో అధికార పార్టీ కేవలం కుర్చీ కోసమే అన్నట్లు వ్యవహరిస్తోందని, గుత్తేదారులకు బకాయిలు విడుదల చేయడంలో, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమైందని కుమార దుయ్యబట్టారు. కార్యక్రమానికి వచ్చిన ఒక కార్యకర్త నడుము వద్ద తుపాకీ పెట్టుకుని వచ్చినట్లు గుర్తించి భద్రత సిబ్బంది అడ్డుకున్నారు. తుపాకీకి అనుమతి ఉన్నప్పటికీ, కార్యక్రమానికి హాజరయ్యేందుకు అనుమతించమని వెనక్కు పంపించారు.

'బడ్జెట్‌లో సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలి'

విలేకర్లతో మట్లాడుతున్న అక్బర్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యమివ్వాలని ఎస్‌డీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు అక్బర్ హుస్సేన్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ రూపొందించిన మాదిరి జనతా బడ్జెట్ ప్రణాళికను ఇది వరకే ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ రాయచూరులో వర్తుల రహదారి (రింగ్ రోడ్డు) నిర్మాణానికి నిధులను కేటాయించాలని, జవుళి పార్కు, కర్ణాటక స్టేట్ రిజర్వు పోలీస్ (కేఎస్‌ఆర్‌పీ) బెటాలియన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించేలా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒత్తిడి తేవాలని కోరారు. సమావేశంలో పార్టీ ప్రతినిధులు అబ్దుల్ మతీన్, తౌసిఫ్ అహ్మద్, షేక్‌దావూద్, మహ్మమద్ అతీఫ్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పోరుబాట

నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

రాయచూరు, న్యూస్‌టుడే : ఆశా కార్యకర్తలు ఉద్యమబాట పట్టారు. సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నిరసన చేశారు. 'సంయుక్త ఆశా కార్యకర్తల సంఘం' ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి టిప్పుసుల్తాన్ ఉద్యానవనం వరకు చేపట్టిన ర్యాలీలో వందలాది మంది హాజరయ్యారు. భరోసాలను తీర్చాలని ముక్తకంఠంతో నినదించారు. జిల్లా అధ్యక్షుడు ఇ.వి.బడిగేరా ప్రసంగిస్తూ రూ.10 వేల గౌరవ వేతనాన్ని ఖరారు చేస్తామని, వెయ్యి రూపాయలను పెంచుతామని, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక మేరకు గౌరవ ధనాన్ని అధికం చేస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఒత్తిడి తెచ్చారు. దొడ్డిదారిలో ఆశాలను ఇంటికి సాగనంపేందుకు పనితీరు ఆధారంగా పదోన్నతి కల్పిస్తామంటూ వెలువరించిన ఆదేశాన్ని ఉపసంహరించాలని, పదేళ్ల సేవలందించిన సూపర్‌వైజర్లను తిరిగి నియమిస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చాలని కోరారు. పదవీ విరమణ చేసిన వారికి పశ్చిమబంగా తరహాలో గ్రాట్యుటీ చెల్లించాలని, శస్త్ర చికిత్సలకు ప్రత్యేక నిధిని కేటాయించాలని, ఆరోగ్య చికిత్సల మరు చెల్లింపుల విధానాన్ని తేవాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు ప్రతినిధులు ఎన్.ఎస్.వీరేశ్, అణ్ణప్ప, మల్లమ్మ, ఈరమ్మ, శ్రీదేవి, శైలజా, సుజాత, లక్ష్మి నేతృత్వం వహించారు.

పేదల్ని ఆదుకొన్న బాదర్లి

సోమలాపూరు గ్రామస్థుల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న బాబూగౌడ బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: సోమలాపూరు గ్రామంలో కాలువ గట్టుకు ఆనుకొని నివాసముంటున్న సుమారు 100 పేద కుటుంబాలకు నగర ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి తాత్కాలికంగా తొలగించి ఊరటనిచ్చారు. తహసీల్దారుతో మాట్లాడి సర్దుబాటు చేశారు. సుమారు 40 ఏళ్ల నుంచి కాలువ గట్టుపై నివాసాలు ఏర్పరచుకున్న పేద కుటుంబాలకు నీటి పారుదల శాఖ నుంచి ఖాళీ చేయమంటూ తరచూ సూచనలు అందుతున్నాయి. దీంతో శుక్రవారం వీరంతా తమ కష్టాన్ని బాదర్లికి చెప్పి సమస్యకు పరిష్కారం చూపమని వేడుకొన్నారు.

ఎట్టకేలకు జొన్న కొనుగోలు కేంద్రాలు

సింధనూరు, న్యూస్‌టుడే : పట్టణంలో జొన్న కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు తహసీల్దారు అరుణ్ దేశాయ్ వెల్లడించారు. శుక్రవారం లింగసుగూరు అసిస్టెంట్ కమిషనరు బసవణ్ణప్ప కలశెట్టి ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాల అంశంపై వ్యవసాయ, గోదాములు, ఏపీఎంసీ తదితర శాఖల అధికారులతో సమావేశమై చర్చించారు. మార్చి 4న సింధనూరులో కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తొలుత అధికారికంగా నాలుగున ఉదయం 11 గంటలకు టీఏపీసీఎంఎస్ సొసైటీ ఆవరణలో కేంద్రాన్ని ప్రారంభిస్తామని తహసీల్దారు తెలిపారు. దీనిని ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఆరంభిస్తామని, జొన్నలను ఎంఎస్‌పీ ధరలో స్వీకరిస్తారు, రైతులు నాణ్యంగల జొన్నలను కేంద్రాలకు తేవాలి, ముందుగా తెచ్చిన వారికి తొలి ప్రాధాన్యముంటుందని వివరించారు.

భాషతో వ్యక్తిత్వ వికాసం

ప్రసంగిస్తున్న తాడిపత్రి శ్రీనివాస్

రాయచూరు, న్యూస్‌టుడే : వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే భాషపై పట్టు సాధించాలని నవోదయ విద్యా సంస్థల రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. నగరంలోని ఎల్‌వీడీ కళాశాలలో శుక్రవారం భాషా సంవహన కౌశల్యాభివృద్ధిపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ జ్యోతిని వెలిగించి ప్రారంభించి ఉపన్యసించారు. విజయాల సాధనకు ప్రసంగించే భాష, మాటలు, రాయడం దోహదపడుతాయని తెలిపారు. విద్యాదశ నుంచే భాషపైన నైపుణ్యాన్ని సంపాదించాలని సలహా ఇచ్చారు. కన్నడ అధ్యాపకురాలు శివలీలా మాట్లాడుతూ ప్రతిభ ప్రదర్శనకు ఉపకరిస్తుందని చెప్పారు. మెరుగైన భాష ద్వారానే ఎంతో మంది శరణులు, సాహితీవేత్తలు, రచయితలు, ప్రముఖులు గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. ఆంగ్ల అధ్యాపకుడు అనిల్ ప్రసంగిస్తూ పరిజ్ఞానాన్ని పెంచుకోవడం అలవరచుకోవాలన్నారు. సహాయ అధ్యాపకుడు శ్యామ్ గాయకవాడ ఉపన్యసిస్తూ భాషా నైపుణ్యం కలిగిన వారు అనర్గళంగా ఆకట్టుకునేలా ప్రసంగిస్తారని, నాయకత్వ లక్షణాలు బహిర్గతమవుతాయని చెప్పారు. ఉప ప్రిన్సిపల్ ఆంజనేయ, హిందీ విభాగం ముఖ్యురాలు అరుణా హీరేమఠ, పద్మావతి, ఉమామహేశ్వరి, మంజునాథ్, హనుమంతరాయ, హుస్సేనప్ప పాల్గొన్నారు.

ఆంగ్లేయులను గడగడలాడించిన చంద్రశేఖర్

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ అజాద్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఏఐడీవైఓ శుక్రవారం ఠాగూర్ విద్యాసంస్థలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అజాద్ చిత్రపటానికి ప్రిన్సిపల్ బి.ఎం.విరూపాక్షి పూలమాల వేసి ఇతరులతో కలసి నివాళులర్పించారు. ఏఐడీవైఏ జిల్లాధ్యక్షుడు చెన్నబసవ అజాద్ జీవితం-ఆలోచనలు అనే అంశంపై ప్రసంగించారు. భరతమాత స్వేచ్ఛ కోసం చదువుకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దుమికిన ఆయన రామప్రసాద్ బిస్మిల్, అశ్వకుల్లా ఖాన్, భగత్‌సింగ్, సుఖదేవ్‌తో కలసి ఆంగ్లేయులను ముప్పుతిప్పలు పెట్టిన యోధుడని కీర్తించారు. సహచరుల ప్రాణాలు పోయినా పోరాటస్ఫూర్తిని వదలని ధీరుడని అభివర్ణించారు. సమసమాజ స్థాపన జరగాలన్న చంద్రశేఖర్ కలలు సాకారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కారణమైన అజాద్ లాంటి ఎందరో యోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. అధ్యాపకురాలు సవితా మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనకు యువత, విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థీ .. విజయోస్తు!

నేటి నుంచి ద్వితీయ మాధ్యమిక పరీక్షలు

బెంచీలపై రోల్ నంబర్లు రాస్తున్న లెక్చరర్లు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ద్వితీయ మాధ్యమిక విద్య విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 17 వరకు 1217 కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షల్లో 7,10,363 మంది విద్యార్థులు హాజరవుతుండగా, వారిలో 6,46,801 మొదటిసారి పరీక్ష రాస్తున్న వారు ఉన్నారు. మరో 50,540 మంది రిపీటర్లు ఉండగా, 13022 మంది ప్రైవేటుగా పరీక్షకు హాజరవుతున్నారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రాలను విక్రయిస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనల వలలో పడవద్దని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప విద్యార్థులకు హితవు పలికారు. పేపర్ లీకులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

నేరు విక్రయం.. బహుళ ప్రయోజనం

ఆశాపూరు రహదారిన ఆటోలో విక్రయం

రాయచూరు, న్యూస్‌టుడే : జనవరి నుంచి టమాటా ధర పడిపోయింది. హోల్‌సేల్ మార్కెట్‌లో రైతులకు జవహరి రకానికి డబ్బా (25 కిలోలు)కు రూ.100 ఇస్తున్నారు. కిలో రూ.4 వస్తుంది. టీ ధర రూ.10. టీతో పోలిస్తే రూ.6 తక్కువకే అన్నదాతలు అమ్ముకోవాలి. గతంలో ఇంత తక్కువకు అమ్ముకోలేక పడేసేవారు. అన్నదాతల్లో మార్పు మొదలైంది. వ్యాపారి వద్దకు వెళ్లి కాస్త ధర పెంచమని బతిమాలడం లేదు. రవాణా ఆటోల్లో టమాటాను ఉంచుకుని నేరుగా ప్రజలకు విక్రయించుకుంటూ ఆదాయాన్ని పొందుతున్నారు. రాయచూరులోని ముఖ్య రహదారుల్లో విక్రయ వాహనాలు కన్పిస్తున్నాయి. కిలో రూ.10కు ఇస్తున్నారు. మార్కెట్‌లో ఇంతే ఉంది. అంతదూరం వెళితే సమయం వృథా అవుతుందని భావిస్తున్న ప్రజలు చౌకగా లభిస్తున్నందున ఎగబడి కొంటున్నారు. రేటు స్వల్పంగా ఉన్నందున అధిక మోతాదులో కొనుగోలు చేస్తున్నారు. దళారీ లేనందున రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం కల్గుతోంది. రాయచూరు తాలూకా చంద్రబండ, యరేగరా ఫిర్కా పరిధిలో టమాటాను అత్యధికంగా సాగు చేస్తారు. స్వల్ప నీటి వినియోగం, రెండు మాసాలకే చేతికి వస్తున్నందున మెట్ట భూముల్లో పండిస్తున్నారు. కూరగాయల్లో ఉల్లిని, ఎండుమిరపను వాహనాల్లో విక్రయిస్తుండగా.. ప్రస్తుతం ఆ కోవలోకి టమాటా చేరుంది. స్థానిక రైతులే కాక, ఉమ్మడి గద్వాల్ (తెలంగాణ) రైతులు అమ్ముకుంటున్నారు. తాలూకాలోని కొంతమంది కర్ణాటకలోని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

ఎనిమిది ఆటోల్లో విక్రయిస్తున్నాం

ఎనిమిది ఆటోల్లో రాయచూరులో విక్రయిస్తున్నామని యరగేరా రైతు వెంకటేశ్ తెలిపారు. ఒక్కో వాహనంలో తెస్తున్న ఐదు క్వింటాళ్లు సాయంత్రం లోపు ఖాళీ అవుతున్నాయని చెప్పారు. పొలంలో టమాటా మాత్రమే పండిస్తున్నందున నష్టం రావడం లేదని వెల్లడించారు.

యడియూరప్పకు శుభాకాంక్షల వెల్లువ

రంగుల ముగ్గులో ఒదిగిన యడియూరప్ప

యడియూరప్పకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బొమ్మై

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, భాజపా అగ్రనేత, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు బీఎస్ యడియూరప్ప శుక్రవారం తన 84వ పుట్టిన రోజును ఆచరించుకున్నారు. డాలర్స్ కాలనీలోని ఆయన నివాసం శుభాకాంక్షలు చెప్పేందుకు నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు తరలివచ్చారు. ఉదయం గోపూజ, స్థానిక ఆలయాలకు వెళ్లి ఆయన పూజలు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం హోం మంత్రి అమిత్‌షా, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ, కేంద్ర మంత్రులు హెచ్‌డీ కుమారస్వామి, శోభాకరంద్లాజె, సోమణ్ణ, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై, గోవింద కారజోళ తదితరులు ఫోన్, ట్వీట్, మరికొందరు భేటీ అయి శుభాకాంక్షలు చెప్పారు. చిత్రదుర్గలో మేలో యడియూరప్పకు 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్నందుకు భారీ స్థాయిలో శుభాకాంక్షలు చెబుతామని గోవింద కారజోళ వెల్లడించారు. యడియూరప్ప అభిమానులు రంగుల ముగ్గులతో భారీ చిత్రాన్ని వేసి ఆయనకు అంకితం ఇచ్చారు.

రూ.35 లక్షల విలువైన నగలు పట్టివేత

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : తాను పని చేస్తున్న ఇంట్లో బంగారు నగలు, వెండి వస్తువులను దొంగిలించిన నిందితురాలు సుజాతను జేబీనగర పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.35 లక్షలు విలువైన 7.5 గ్రాముల బంగారు నగలు, 12.5 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చెల్లఘట్టలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో ఆమె పని చేస్తున్నారు. ఇంటి యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరుకు వెళ్లారు. ఆ సమయంలో పని మనిషి ఇంట్లో ఉన్న బంగారు నగలు, వెండి వస్తువులను దొంగిలించి పరారైనట్లు డీసీపీ డాక్టర్ విక్రమ్‌ఆమటి తెలిపారు.

కల్తీ కల్లు విక్రయ కేంద్రంపై దాడి

స్వాధీనం చేసుకున్న ప్యాకెట్లు

రాయచూరు, న్యూస్‌టుడే : నగరంలోని గద్వాల్ రహదారి వీరాంజినేయ కల్యాణ మంటపం సమీపంలోని కొరవరవీధి దగ్గర్లో కల్తీ కల్లు విక్రయం కేంద్రంపై ఎక్సైజు శాఖ పోలీసులు దాడి చేశారు. పక్కా సమాచారంతో గురువారం సాయంత్రం ఏఎస్ఐ యల్లప్ప నేతృత్వంలో విక్రేత ఉరుకుందమ్మను అదుపులోకి తీసుకున్నారు. విచారిస్తున్న సమయంలో పోలీసుల కళ్లుగప్పి నిందితురాలు పారిపోయింది. రెండు ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. ఒక దానిలో సీహెచ్ పౌడర్ మిశ్రమంతో తయారు చేసిన 73 ప్యాకెట్లు, ఇంకో సంచిలో 80 లభించాయి. స్వాధీనం చేసుకున్న 203 లీటర్లను ప్రయోగశాలకు పంపారు.

(c) eenadu

ప్రమాదకరంగా బతుకుబండి

కూలీలు ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఎలాంటి మార్పు రావడం లేదు. ఆస్పరి నుంచి దేవనకొండ వైపు వెళ్తున్న వేరుసెనగ నూర్పిడి యంత్రంపై కూలీలు ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఆస్పరి

బోగీలో భోజనం

ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే కోచ్ రెస్టారెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ప్రజలను ఆకట్టుకునేలా రైల్వే కోచ్‌ను తీర్చిదిద్దారు. బోగీ బయటి భాగంలో వివిధ రంగులతో చిత్రాలతో ముస్తాబు చేశారు. లోపలి భాగంలో కూర్చొని తినేందుకు ప్రత్యేకంగా కుర్చీలు వేసి విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. 24 గంటల పాటు ఈ రెస్టారెంట్‌లో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, ఆదోని సాంస్కృతికం

గురుకులం పిలుస్తోంది

- ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు
- ఉమ్మడి జిల్లాలో ఏకైక కళాశాల

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఆర్ఈఐఎస్) నిర్వహణలో ఉన్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది. ఏపీఆర్‌జేసీ ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేవతి తెలిపారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

- బనవాసిలోని కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ కోర్సులు కలిపి 130 సీట్లు ఉన్నాయి. కార్పొరేట్ తరహాలో బోధన సాగుతోంది. విద్యార్థినులకు జేఈఈ, నీట్ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.
- దరఖాస్తు చేసుకొన్న వారికి ఏప్రిల్ 24వ తేదీన మధ్యాహ్నం 2:30- 5:00 గంటల సమయంలో ప్రవేశ పరీక్ష ఉంటుంది.. అందులో సాధించిన మెరిట్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. వెబ్‌సైట్ https://aprs.apcfss.in లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

2025-2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31వ తేదీ గడువు ఉందన్నారు.

అమ్మకానికి ఆర్‌యూ భూములు

- రూ.40 కోట్ల విలువైన స్థలాల కబ్జా
- ప్లాట్లు వేసి రూ.కోట్లు మేస్తున్న వైనం

ఈనాడు, కర్నూలు

రాయలసీమ విశ్వవిద్యాలయం(ఆర్‌యూ) భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కుకున్నాయి. నగర శివారులోని రాయలసీమ విశ్వవిద్యాలయానికి పసుపల గ్రామ పరిధిలో 111.81 ఎకరాలు, బి.తాండ్రపాడు పరిధిలో 45.79 ఎకరాలను ప్రభుత్వం కేటాయించారు. ఈ భూమి ఒకే ప్రాంతంలో లేదు. మరోవైపు ఆయా స్థలాలు వంకర్లు, మలుపులు తిరిగి ఉండటంతో ప్రహరీ నిర్మించాలంటే భారీగా ఖర్చయ్యే పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆక్రమణలకు గురికాకుండా ఉన్న ప్రాంతాల్లో ప్రహరీ నిర్మించి వదిలేశారు. విశ్వవిద్యాలయం చుట్టు పక్కల స్థలాల విలువ అనూహ్యంగా పెరిగిపోవడం.. వర్సిటీ భూముల రక్షణను అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అక్రమార్కులకు కలిసివచ్చింది. యథేచ్ఛగా ఆక్రమించుకుని ప్లాట్లు వేసి సొమ్ము చేసుకుంటున్నారు.

సరిహద్దులపై అవగాహన కరువు

రాయలసీమ విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములకు సంబంధించిన సరిహద్దులపై ఒక్క ఉద్యోగికి కూడా అవగాహన లేదు. వీటిని పరిరక్షించేందుకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేకపోయింది. సాధారణంగా ఎక్కువ భూములున్నప్పుడు 'ఎస్టేట్ కార్యాలయం' ఏర్పాటు చేసి పరిరక్షించే బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఆ వ్యవస్థ ఏర్పాటుకాకుంటే కనీసం భూముల పరిరక్షణ బాధ్యతలను ఎవరికైనా కేటాయిస్తుంటారు. ఈ పని కూడా చేయకపోవడంతో అక్రమార్కులు కన్నేసి ఆక్రమించేస్తున్నారు.

విశ్వవిద్యాలయానికి సంబంధించిన పసుపలలో సర్వే నంబరు 44/2ఎ, 44/2బిలో సుమారు 8.68 ఎకరాలు ఉంది. భూమిని వదులు చేసి లేఅవుట్ వేశారు. ఆ సర్వే నంబరులో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం లేకపోవడంతో ఆ భూమికి సంబంధించిన పాత సర్వే నంబరు వేసి గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు చేసేశారు. సుమారు 120 మందికి ప్లాట్లు అమ్మేయడం గమనార్హం. రూ.40 కోట్ల విలువైన స్థలాలను అమ్మేశారు.

అక్రమార్కులకు అండగా..

అక్రమార్కులకు రిజిస్ట్రేషన్ విభాగ అధికారులు సహకరించారన్న ఆరోపణలున్నాయి. వాస్తవానికి పసుపల గ్రామ పరిధిలోని 44/2 సర్వే నంబరును 44/2ఎ, 44/2బి కింద సబ్ డివిజన్ చేశారు. ఆ రెండు సర్వే నంబర్లను నిషేధిత భూముల జాబితాలో కూడా చేర్చారు. దీంతో సాంకేతికంగా 44/2 సర్వే నంబరు లేనట్లే. అయినప్పటికీ పాత సర్వే నంబరుతో రిజిస్ట్రేషన్ విభాగ అధికారులు రిజిస్ట్రేషన్ చేశారు. ఫలితంగా ఆయా భూములు కొనుగోలు చేసినవారు నష్టపోవాల్సిన దుస్థితి తలెత్తింది. అక్రమ లేఅవుట్ విషయమై వి.మురళీధరరెడ్డి అనే వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా విచారణ జరుగుతోంది. సర్వే నంబరు 44/2 నిషేధిత భూముల జాబితాలో లేకపోవడంతో తాము రిజిస్ట్రేషన్ చేశామని లోకాయుక్తకు పంపిన నివేదికలో కర్నూలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

ఉన్నతాధికారులకు లేఖ

- డాక్టర్ విజయకుమార్ నాయుడు, రిజిస్ట్రార్, ఆర్‌యూ

రాయలసీమ విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూముల సర్వే చేసి అప్పగించాలని ఉన్నతాధికారులకు లేఖ రాశాం. భూముల సర్వే కూడా పూర్తైంది. హద్దులు గుర్తించి మాకు అప్పగించాల్సి ఉంది. ఆ ప్రక్రియ త్వరలో పూర్తవుతుంది. వర్సిటీ భూముల్లో చేసే ఎలాంటి రిజిస్ట్రేషన్లు చెల్లవు. ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేసినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

4న ఉద్యోగమేళా

కర్నూలు (వెంకటరమణ కాలనీ), న్యూస్‌టుడే: ఏపీఎస్‌డీసీ ఆధ్వర్యంలో మార్చి 4న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్‌డీసీ సీఈవో శివశంకర్ లోతేటి తెలిపారు. వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగమేళా జరుగుతుందని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ముఖాముఖికి హాజరుకావొచ్చన్నారు.

ఏఐ కెమెరాలతో నిఘా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులో 722 మ్యాట్రిక్స్ సీసీ కెమెరాలతో పాటు 100 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచినట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు. ఆయా కెమెరాలు 24 గంటలపాటు పనిచేస్తుంటాయని, కంట్రోల్‌రూం సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారని చెప్పారు. వాహనాల అపహరణకు పాల్పడినా.. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా సీసీ టీవీల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇస్రోకు వెళ్లొద్దాం పదండి

- తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవకాశం

విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం.. రాకెట్ల తయారీ.. ఉపగ్రహాల నమూనా.. శాస్త్రవేత్తలతో ముఖాముఖి.. రిమోట్ సెన్సింగ్.. డీప్ స్పేస్ నెట్‌వర్క్.. రేడియో టెలిమెట్రి ట్రాకింగ్.. స్పేస్‌ప్రోబ్స్, రోవర్లు, ల్యాండర్లు, గ్రహాల మినరాలజీ మ్యాపింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్ణయించింది. యంగ్ సైంటిస్ట్ పేరుతో యువ విజ్ఞాని (యువికా 2026) పేరుతో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆహ్వానం పలుకుతోంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ప్రయాణ, భోజన వసతి సౌకర్యాలు ఇస్రో ఉచితంగా కల్పించనుంది. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

- **అర్హత:** 2026 జనవరి ఒకటి నాటికి 8వ తరగతి ఉత్తీర్ణులై తొమ్మిదో తరగతిలో చదువుతున్న విద్యార్థులై ఉండాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1173 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉండగా.. ఇందులో 72,440 మంది విద్యార్థులు తొమ్మిదో తరగతి అభ్యసిస్తున్నారు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ క్విజ్, ఎనిమిదో తరగతి మార్కులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వైజ్ఞానిక ప్రదర్శనలు, క్రీడల్లో ప్రతిభ చూపడం తదితర అంశాల ఆధారంగా ఎంపిక ఉంటుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తారు. ఎంపికైన విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరు అంతరిక్ష కేంద్రాలకు వెళ్లే అవకాశం కల్పిస్తారు.
- **శిక్షణ సమయం:** 2026 మే 11 నుంచి 22వ తేదీ వరకు.
- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ:** మార్చి 31.
- **ఎంపిక జాబితా విడుదల:** మొదటిది ఏప్రిల్ 13, రెండోది ఏప్రిల్ 20.
- **వెబ్‌సైట్ చిరునామా:** www.isro.gov.in
- **శిక్షణ కేంద్రాలు:** బెంగళూరు, తిరువనంతపురం, శ్రీహరికోట, అహ్మదాబాద్, హైదరాబాద్, షిల్లాంగ్, జోధ్‌పూర్, దేహ్రాదూన్, మహేంద్రగిరి.

సమ్మోహనం.. జగన్మోహన రూపం

ప్రహ్లాదవరదస్వామి జగన్మోహన రూపంలో ప్రదర్శనమిచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున మోహినీ అలంకరణలో స్వామి పల్లకిలో బయలుదేరారు. ఊరేగింపులో భాగంగా మఠానికి చేరుకున్న స్వామిని పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ మొదటి పూజ చేశారు. అక్కడి నుంచి స్వామి మేళతాళాలతో ఊరేగుతూ ఛత్రవట నృసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణలు పఠిస్తూ రెండో పూజ జరిపారు. ప్రహ్లాద కైంకర్య సభ్యులు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంత స్వామిని కొలువుదీర్చారు. ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఇంటికి చేరుకున్న స్వామికి కుటుంబ సమేతంగా స్వామిని ఆరాధించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు ఆలయ ఆవరణలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం జరిపారు. రాత్రి విశేష అలంకరణలో ప్రహ్లాదవరద స్వామి శరభవాహనంపై విహరించారు. ఎగువ అహోబిలంలో ఉదయం జ్వాలా నృసింహస్వామిని వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకిపై కొలువుదీర్చి ఉత్సవం జరిపారు. రాత్రి విశేష అలంకరణలో జ్వాలా నృసింహస్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువుదీరి ఆలయ పుర వీధుల్లో ఊరేగారు.

- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

ఉత్సవాల్లో కీలక ఘట్టమైన స్వామి కల్యాణోత్సవం ఎగువ అహోబిలంలో శనివారం రాత్రి జరగనుంది. జ్వాలా నృసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవారికి కల్యాణం నిర్వహించనున్నారు. మార్చి 1వ తేదీ రాత్రి దిగువ అహోబిలంలో కల్యాణోత్సవం ఉంటుంది. విద్యుద్దీపాలతో అలంకరించడంతో ఆలయ గోపురం, తిరువీధులు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేపడుతున్నారు.

మలి సంధ్యలో సైబర్ కలత

- వృద్ధులను మోసగిస్తున్న నేరగాళ్లు

1 కర్నూలుకు చెందిన ఓ విశ్రాంత అధికారి (80) చరవాణికి సంక్షిప్త సమాచారం వచ్చింది. ఆన్‌లైన్ ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలొస్తాయంటూ సమాచారం ఉండటంతో దానిని నమ్మేశారు. వెంటనే ఫోన్‌లో సంప్రదించారు. సైబర్ నేరగాడు చెప్పిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పలు దఫాలుగా రూ.54.44 లక్షలు పంపారు. రూ.9.26 కోట్ల లాభం వచ్చిందంటూ సైబర్ నేరగాడు సమాచారం పంపి ఆ మొత్తం తీసుకొనేందుకు మరికొంత నగదు పంపాలని సూచించటంతో మోసపోయినట్లు గ్రహించారు.

2 కర్నూలు ఎన్.ఆర్. పేటలోని ఏటీఎం సెంటరుకు ఓ వృద్ధుడు (72) వెళ్లారు. అక్కడే కాపుకాసిన ఓ దుండగుడు ఆయనకు సాయం చేసే వ్యక్తిలా నమ్మించాడు. డబ్బులు డ్రా చేసుకునేందుకు సహకరిస్తూ పిన్ నంబరు గ్రహించాడు. చివర్లో ఆ వృద్ధుడు ఏటీఎం కార్డుకు బదులు మరో కార్డు చేతిలో పెట్టి ఉడాయించాడు. ఆ తర్వాత ఖాతా నుంచి రూ.25 వేలు డ్రా అయినట్లు వృద్ధుడి చరవాణికి సంక్షిప్త సమాచారం రావడంతో ఏటీఎం కార్డు మారిందని గ్రహించి బ్యాంకును సంప్రదించారు.

- న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

కర్నూలులో వయో వృద్ధులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని పలువురు నేరాలకు పాల్పడుతున్నారు. తెలివిగా వారి చరవాణి నంబర్లు సేకరించి వివిధ రూపాల్లో మోసగిస్తున్నారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంటు, డిజిటల్ అరెస్టు, క్రెడిట్ కార్డు, ప్రభుత్వ ప్రయోజనాల పేరుతో వారి బ్యాంకు ఖాతాలోని నగదు ఖాళీ చేస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగులే లక్ష్యం

గతంలో ఉద్యోగ విరమణ చేసిన చాలా మంది వృద్ధులకు సైబర్ నేరాలపై అవగాహన తక్కువ. చరవాణులకు వచ్చే సమాచారాన్ని, అపరిచితుల ఫోన్‌కాల్స్‌ను గుడ్డిగా నమ్మేస్తుంటారు. వారి అడిగిన వివరాలు, బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలు సైతం చెప్పేస్తున్నారు. బ్యాంకులకు సహాయ సహకారాలు అందించే థర్డ్ పార్టీల నుంచి, పలు విశ్రాంత ఉద్యోగుల సంఘాల నుంచి సైబర్ నేరగాళ్లు సులువుగా చరవాణి నంబర్లు సేకరించి వృద్ధులను నిలువునా ముంచేస్తున్నారు.

1930 నంబరుకు ఫోన్ చేస్తే

బాధితులు వెంటనే 1930 నంబరును సంప్రదించాలి. వెంటనే పోలీసులు స్పందించి సైబర్ నేరగాళ్లకు నగదు అందకుండా చర్యలు తీసుకుంటారు. లేకుంటే స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు.

రకరకాల పేర్లు చెప్పి..

- కొందరు సైబర్ నేరగాళ్లు పలువురు వృద్ధులకు ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని.. జీవన ప్రమాణ పత్రం అందించకపోతే పింఛను ఆపేస్తామని చెప్పి బెదిరిస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలు తెలుసుకుని మోసగిస్తున్నారు.
- ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ.27.60 లక్షలను తమ ఖాతాలో జమ చేయించుకున్నారు.
- ఏటీఎంల వద్ద దొంగలు కాపు కాసి సాయం చేస్తున్నట్లు నమ్మించి వివరాలు సేకరించి ఏటీఎం కార్డులు మార్చేసి సొత్తు కొల్లగొడుతున్నారు.

ఒళ్లు గుల్లబారుతోంది

కర్నూలు ఎఫ్‌సీఐ కాలనీకి వెళ్లే వంద అడుగుల రహదారి అధ్వానంగా ఉంది. ఆరు నెలల కిందట రహదారి వెడల్పు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా కంకర పేర్చి కొంతమేర పనులు పూర్తి చేసి వదిలేశారు. ఫలితంగా ఆయా ప్రాంతాలకు చెందిన కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జనం విన్నవిస్తున్నారు. - ఈనాడు, కర్నూలు

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (శని)	సహెరీ (ఆది)
కర్నూలు	6:30	5:15
నంద్యాల	6:26	5:15
ఆదోని	6:27	5:14
ఆళ్లగడ్డ	6:26	5:19
బనగానపల్లి	6:28	5:11



-న్యూస్‌టుడే (కర్నూలు పాతబస్తీ)

వీధిరాతింతే.. దీపాలు వెలగవంతే

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పురపాలక సంఘాల్లో నిర్వహణ "గాలిలో దీపం"లా మారింది. 2014-19లో తెదేపా అధికారంలో ఉండగా ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు. నిర్వహణ బాధ్యతలు ఈఈఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్)కు అప్పగించారు. ఏడేళ్ల కాలపరిమితితో ఒప్పందం చేసుకొన్నారు. అధికారంలోకి వచ్చిన వైకాపా బిల్లులు చెల్లించకపోవడంతో సదరు సంస్థ తప్పుకొంది. పట్టణ వీధుల్లో కారుచీకట్లు కమ్ముకొన్నాయి.



పురపాలిక	వార్డులు	దీపాలు
కర్నూలు	52	27,345
నంద్యాల	42	10,367
ఆదోని	42	9,900
ఎమ్మిగనూరు	34	5,926
డోన్	32	4,943

కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో పోస్టల్ కాలనీ ఎదురుగా ఉన్న రోడ్డులో వెలగని వీధి దీపం

- న్యూస్‌టుడే, ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల పురపాలికలు, డోన్ పట్టణం, కర్నూలు నగరపాలక సంస్థ

బిల్లులు చెల్లించని గత సర్కారు

- ఎల్ఈడీ దీపాల నిర్వహణకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెదేపా హయాంలో రూపొందించారు. ఇది అందుబాటులోకి వస్తే ఒక చోట కూర్చుని దీపాలు వెలిగించడం, ఆర్పివేయడం వంటివి చేయొచ్చు. ఎక్కడెక్కడ వెలగడం లేదో గుర్తించి సమస్య పరిష్కరించే విధానం అమలు చేయాలని భావించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోలేదు. గుత్తేదారు సంస్థకు సకాలంలో బిల్లులు చెల్లించలేదు.
- కాలనీల్లో చీకట్లు కమ్ముకోవడంతో కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఏటా నిధుల నిల్వలు బట్టి దీపాలు కొనుగోలు చేసే పరిస్థితికి తెచ్చారు. ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదు. దీపాల కొనుగోలు పేరుతో గుత్తేదారులతో కుమ్మక్కై, నిధులు పక్కదారి పట్టించారనే ఆరోపణలున్నాయి.

- కర్నూలు నగరపాలక సంస్థలో దీపాల నిర్వహణకు ఏటా రూ.10-20 లక్షలు ఖర్చు చేస్తున్నారు. విలీన గ్రామాల్లోనూ ఎలాంటి మార్పు కనిపించడం లేదు. లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడు, షరీన్‌నగర్, మామిదాలపాడు, స్టాంటన్‌పురం, వీకర్‌సెక్షన్ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు అవసరం. వెయ్యికి పైగా దీపాలు కాలిపోవడం, మరమ్మతుకు గురవడం వంటి సమస్యలు ఉన్నాయి.
- ఆదోనిలో ప్రస్తుత బడ్జెట్‌లో దీపాల కొనుగోలుకు రూ.10 లక్షలు పొందుపరిచారు. ఏటా రూ.10 లక్షల మేర దీపాల కొనుగోలుకు ఖర్చు చేస్తున్నారు. పట్టణంతో పాటు శివారులోని కేవీఆర్.కాలనీ, కల్లుబావి, బీసీ.కాలనీ, మహాయోగి లక్ష్మమ్మనగర్, మైనారిటీ కాలనీ, వాల్మీకి నగర్, కొత్తబస్టాండు ప్రాంతం, రాయనగర్ వైపు.. పట్టణంలో నలుదిక్కులా వెయ్యి దీపాల వరకు అమర్చాల్సి ఉంది.
- ఎమ్మిగనూరు పురపాలికల్లో రెండేళ్ల కిందట దీపాల కోసం రూ.5 లక్షలు ఖర్చు చేశారు. ఆ తర్వాత ఊసే లేదు. కొత్తగా 800 దీపాలు అవసరమవుతాయి. ఉన్న వాటిలో 200లకు పైగా వెలగడం లేదు. సాయినగర్, సాయిగణేష్ కాలనీ, లక్ష్మణ్ టాకీస్, అబ్బాస్ నగర్, ఎస్సీ కాలనీ, బాబు జగ్జీవన్‌రామ్ కాలనీ, మైనారిటీ కాలనీలో వీధి దీపాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

పల్లెల్లో స్వచ్ఛ అడుగులు

గత వైకాపా సర్కారు కేంద్రం ఇచ్చిన నిధులను ఇతర వాటికి మళ్లించింది. పల్లెలను 'మురుగు'లో ముంచింది. 'కూటమి' ప్రభుత్వం రాగానే గ్రామాల పరిశుభ్రతపై దృష్టి సారించింది. స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర పేరుతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా పల్లెల్లో ఇంటింటా చెత్తను తరలించేందుకు ఈ-ఆటోలు, తోపుడు బండ్లు, ట్రాక్టర్ ట్రాలీలు పంచాయతీలకు కేటాయించింది. ఎక్కడా వ్యర్థాలు పోగుపడకుండా అధికారులకు ఆదేశాలిచ్చింది. ఇంటింటి నుంచి చెత్త సేకరించే అంశంపై పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి నిరంతరం నిఘా పెట్టారు. నిత్యం గ్రామీణ ప్రజలకు నేరుగా ఫోన్ చేసి ఆరా తీస్తున్నారు. చెత్త సరిగా తరలిస్తున్నా ? పల్లెల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది.. తదితర వివరాలు సేకరిస్తున్నారు.

- న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ

వాహనం	కర్నూలు	నంద్యాల
ఈ.ఆటోలు	8	8
తోపుడుబండ్లు	66	442
త్రిచక్ర వాహనాలు	214	590

నిత్యం చెత్త తరలిస్తున్నారా

అవును 63.1 | లేదు 36.9

ప్రతి పంచాయతీకి ట్రాలీ

2024 ఎన్నికల ముందు వైకాపా ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాకు 171 ట్రాక్టర్లు కేటాయించింది. ట్రాక్టర్లు మాత్రమే కేటాయించి చేతులు దులిపేసుకుంది. ట్రాలీలు లేకపోవడంతో ట్రాక్టర్లను వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సుమారు ఏడాదిన్నరపాటు పంచాయతీ కార్యాలయాల వద్ద ట్రాక్టర్లు వృథాగా ఉండిపోయాయి. దీనిని గమనించిన కూటమి ప్రభుత్వం మూడు నెలల కిందట ట్రాక్టర్లు కేటాయించిన పంచాయతీలకు ట్రాలీలను మంజూరుచేసింది. ఫలితంగా చెత్త తరలింపునకు అవకాశం ఏర్పడింది.

730 సంపద సృష్టి కేంద్రాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 970 గ్రామ పంచాయతీలున్నాయి. కర్నూలు జిల్లాలో 390, నంద్యాలలో 340 సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2,850 క్లాప్‌మిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నారు. వీటిల్లో తడి పొడి చెత్తను వేరుచేసి వర్మీకంపోస్టు ఎరువు తయారు చేసి రైతులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

స్మార్ట్ ఆర్‌సీ కార్డు

మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్‌సీ), డ్రైవింగ్ లైసెన్స్(డీఎల్) కార్డులను పంపిణీ చేసేందుకు 'కూటమి' ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు రవాణా శాఖ చర్యలు చేపట్టింది.

- న్యూస్‌టుడే, నంద్యాల నేరవిభాగం

- ఒక్కో కార్డుకు రూ.200 ఫీజుతో పాటు, పోస్టులో పంపేందుకు రూ.35 కలిపి రూ.235 చొప్పున ఖర్చు అవుతోంది. గత వైకాపా సర్కారు బకాయిలు చెల్లించకపోవడంతో గుత్తేదారు సంస్థ స్మార్టు కార్డుల సరఫరా ఆపేశారు. 2023-24 నుంచి అసలు స్మార్ట్ కార్డుల జారీ విధానమే మరిచిపోయారు. దీంతో లక్షల సంఖ్యలో కార్డులు పెండింగ్ ఉండేవి.
- కూటమి అధికారంలోకి వచ్చాక స్మార్ట్ కార్డుల జారీ చేయాలని నిర్ణయించారు. 2024 అక్టోబరు 1 నుంచి రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్సులు పొందిన వారికి ఆర్‌సీ, డీఎల్ స్మార్ట్‌కార్డులు ఇచ్చేందుకు ఫీజులు వసూలు చేయడం ఆరంభించారు.
- చిప్ ఉన్న స్మార్ట్ కార్డులోని డేటా తెలియాలంటే చిప్ రీడర్లు కావాలి. రవాణా శాఖ వాటిని కొనుగోలు చేయాలి. చిప్ లేని, క్యూఆర్ కోడ్‌తో కూడిన కార్డుల్లో కేంద్ర రవాణా శాఖకు చెందిన వాహన్, పరివాహన్ పోర్టళ్లతో లింక్ కావడంతో అప్‌డేట్ సమాచారం ఉంటుంది. చిప్‌తో కూడిన ఒక్కో కార్డుకు రూ.57, ప్రింటింగ్, పోస్టల్ ఖర్చులు కలిపి మొత్తం రూ.115 వరకు అవుతుంది. అదే క్యూఆర్ కోడ్‌తో ఉండే కార్డులకు రూ.72 అవుతోంది. దీంతో క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులే ఇవ్వాలని నిర్ణయించారు.

2023-24 నుంచి పెండింగ్ ఉన్నవి

కార్డులు	నంద్యాల	కర్నూలు
ఆర్‌సీ	80,017	40,000
డీఎల్	41,870	40,000

ఉపాధి పలుకు.. తేనెలొలుకు

బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న యువత

పోషక విలువలు అధికంగా ఉన్న తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.. కిలో రూ.వందల్లో ధర పలుకుతోంది.. రైతులు, గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తున్నారు... పూలు, పండ్లు, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు, గ్రామీణ యువత కొద్దిపాటి శ్రమ, పెట్టుబడితో ప్రారంభించి మంచి ఆదాయం పొందొచ్చు. తేనెటీగల పెంపకానికి పొలం ఉన్న రైతులు మాత్రమే కాకుండా కౌలు రైతులు, కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లోనూ పెంచేందుకు అనువైన ప్రదేశాలని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

- వసతితో పాటు భోజనం ఉచితంగా వారం రోజుల పాటు అందజేస్తారు. ప్రస్తుతం 25 మందికి శిక్షణ ఇస్తున్నారు. వీరంతా ఉమ్మడి కర్నూలు, వైఎస్సార్ కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన వారు. శిక్షణ తీసుకోవడానికి ఆసక్తి ఉన్న వారు 807 442 0092 నంబరులో సంప్రదించొచ్చు.

ఆదాయానికి అవకాశం - స్వామి, చనుగొండ్ల

నాకున్న మూడెకరాల పొలంలో దానిమ్మ సాగు చేశా. పండ్ల తోటలో తేనెటీగల పెంపకం చేపట్టాలనుకున్నా. కల్తీ లేని తేనెకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దీని ద్వారా అదనంగా ఆదాయం పొందవచ్చునని భావిస్తున్నా. తేనెటీగలు ఉంటే పండ్ల దిగుబడి పెరుగుతుంది.

సద్వినియోగం చేసుకుంటా - అంథోని, దేవిబెట్ట

బోరు పొలం నాలుగు ఎకరాల్లో చీనీ సాగు చేశా. తేనెటీగల పెంపకం ఎలా చేపట్టాలో తెలియదు. ఉచిత శిక్షణ ఇస్తుండటంతో తీసుకుంటున్నా. చీనీ తోటలు తేనెటీగల పెట్టెలు పెట్టి పెంచాలనే ఉద్దేశంతో శిక్షణకు వచ్చా. గతంలోలాగా పొలాల్లో తేనెటీగలు కనిపించడంలేదు. ఫలితంగా పంటలపై ప్రభావం చూపుతుంది. తేనెటీగలు పెంచితే అన్ని రకాలుగా ఉపాధి, పండ్ల తోటల దిగుబడి పెరిగేందుకు దోహదపడుతుంది.

భవిష్యత్తులో ఉపయోగం -నీరజ, బీఎస్సీ విద్యార్థిని

తిరుపతిలో బీఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్నా. మా సొంతూరు తట్టినేరిలో ఎకరం పొలం ఉంది. తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి పొందవచ్చని తెలుసుకున్నా. తేనెటీగల పెంపకంపై అవగాహన పెంచుకుని రైతులను చైతన్యవంతులు చేయాలని శిక్షణ తీసుకుంటున్నా. ఈ శిక్షణ నాకు భవిష్యత్తులోనూ ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నా.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు పద్మశాలి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయాన్ని వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫోటోలను క్రింద తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ను ఫోలో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

వంతెన.. ప్రమాదం చెంతన

సంజామల మండలంలోని పేరుసోముల గ్రామంలోని వంతెన ప్రమాదకరంగా ఉంది. ఏళ్ల నాటి వంతెన కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. వాహనాలు ఢీకొట్టడంతో రక్షణ గోడలు దెబ్బతిని కూలిపోయాయి. కోవెలకుంట్ల, తాడిపత్రి పట్టణాలకు ఇదే మార్గంలో పెద్దసంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పలుమార్లు అధికారులకు వాహనదారులు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ · శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒకింత ఆందోళన మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి ఆనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాలి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ఉగాది నాటికి 9,466 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఏపీ గృహ నిర్మాణశాఖ జనరల్ మేనేజర్ వెంకట రమణ ఆదేశించారు. ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి, గృహ నిర్మాణశాఖ ఈఈలు, డీఈలు, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్షన్-3 కింద జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో గోదాముల్లో ఉన్న ఇంటి నిర్మాణ సామగ్రిని మార్చి నెలాఖరు నాటికి లబ్ధిదారులకు సరఫరా చేసి వాటిని ఖాళీ చేయించాలన్నారు.

వేగవంతంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జేసీ, పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాలులో పాణ్యం నియోజకవర్గ సమగ్ర ఓటరు సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.

బీమాతో కార్మికులకు ధీమా

■ అంగన్‌వాడీలకు పలు పథకాలు వర్తింపు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమ పథకాలు వర్తింపజేయకుండా నిర్లక్ష్యం చేసింది. సమస్యలను పరిష్కరించాలని 43 రోజుల పాటు రోడ్డెక్కినా అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించింది. గతంలో వారు ప్రమాదంతో గాని అనారోగ్యంతో మరణించినా వారికి ఎలాంటి సంక్షేమం అందేది కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాల బడులు పనిచేసే అంగన్‌వాడీల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. దీనికోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గ్రాట్యుటీ వర్తింపు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతులు వంటివి కల్పించారు. ఇప్పుడు వారికి ఆరోగ్య భద్రత కల్పించేలా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వర్తింపజేస్తోంది. దీనివల్ల ఎవరైనా ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతి చెందితే వారి కుటుంబాలకు బీమా రక్షణగా నిలుస్తుంది.

పీఎంఎస్‌బీవై

18-70 ఏళ్లలోపు వయస్సు వారందరికీ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన(పీఎంఎస్‌బీవై) వర్తింపజేయనున్నారు. పథకం లబ్ధికి వార్షిక ప్రీమియంగా రూ.20 నగదు చెల్లిస్తే సరిపోతుంది. ఇది ప్రమాదవశాత్తు మరణానికి వర్తిస్తుంది. వ్యక్తి మృతి చెందినా, పూర్తి వైకల్యం సంభవించినా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.లక్ష అందిస్తారు.

పీఎంజేజేబీవై

ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై)కు నంద్యాల జిల్లాలో 1,025 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 1,173 మంది సహాయకులు(18-50 ఏళ్లలోపు వారు) అర్హులుగా గుర్తించి బీమా వర్తింపు చేశారు. వారు ఏడాదికి రూ.436 నగదును బ్యాంకు ఖాతా ద్వారా చెల్లిస్తే రూ.2 లక్షల బీమా వర్తిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, సహజ మరణం పొందినా బీమా నగదు అందుతుంది. 50 ఏళ్ల పైబడిన వారికి ఇది వర్తించదు.

జిల్లాలో ఇలా..

నంద్యాల జిల్లాలో 6 అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో 1,663 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,653 మంది కార్యకర్తలు, 1,575 మంది సహాయకులు పని చేస్తున్నారు. వీరందరికీ పీఎం సురక్ష బీమా యోజన పథకం ఎంతో ఉపయోగం. బీమా ప్రయోజనాలు వస్తాయి. అందరికీ బీమా ప్రీమియం కట్టించి వారికోసం వారి కుటుంబాలకు రక్షణ కల్పించేలా స్త్రీ శిశు సంక్షేమ అధికారులు చొరవ చూపిస్తున్నారు. అర్హులంతా ప్రీమియం చెల్లించి బీమా పథకాల్లో చేరాలని ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవి కోరారు.

విపణిలో గందరగోళం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ.నామ్ 2.0 కొత్త వెర్షన్ అమలు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ అధికారులు ప్రకటించారు. కమీషన్ ఏజెంట్లు రైతుల చరవాణి నంబర్లతో లాట్ ఐడీలు తెచ్చుకున్నారు. . తీరా 10.30 తర్వాత పాత పద్ధతినే అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అందరూ అయోమయానికి గురయ్యారు.

గోదాముల నిర్మాణాల్లో పురోగతి తప్పనిసరి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో బహుళ ప్రయోజన గోదాముల నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాకు 73 బహుళ ప్రయోజన గోదాములు మంజూరవగా.. 50 మాత్రమే పూర్తయ్యాయని, అందులో 22 మాత్రమే సంఘాలకు అప్పగించారన్నారు. మిగిలిన వాటిని వచ్చే మార్చి 15 నాటికి అప్పగించాలన్నారు. సహకార సంఘాల వ్యాపారాభివృద్ధి కోసం జన ఔషధి కేంద్రాలను నిర్వహిస్తున్నారని, వీటిని ప్రభుత్వ ఆసుపత్రుల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తే పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సహకార సంఘం అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి జి.వెంకటకృష్ణ, డీఏవో పీఎల్ వరలక్ష్మి, కేడీసీసీ బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ డా.ఎ.సిరి

తలసరి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోండి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో జీడీపీ, తలసరి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. సమాచారశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన స్వర్ణాంధ్ర-2027 క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, డ్రిప్ ఇరిగేషన్ తదితర రంగాల్లో రైతుల తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, సమాచారశాఖ ఉప సంచాలకులు జయమ్మ, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా. హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కార్యకర్తలతో చిలకం మధుసూదన్‌రెడ్డి, మల్లప్ప తదితరులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ సాధకులు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదోనిలో నియోజకవర్గ బాధ్యుడు మల్లప్ప అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అనంతరం జనసేన సైనికులకు సభ్యత్వనమోదు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాజశేఖర్, రేణువర్మ, తాహెర్‌వలి, పులిరాజు, మహేశ్, శ్యామ్, తిరుమలరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వీరశైవుల సంక్షేమం కూటమితోనే సాధ్యం

మాట్లాడుతున్న తుల్జాపూర్ స్వప్న

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వీరశైవ లింగాయత్‌ల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న తెలిపారు. స్థానిక వీరశైవ కల్యాణ మండపంలో శుక్రవారం వీరశైవుల ఆత్మీయుల సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో వీరశైవుల అభివృద్ధి తోడ్పాటు అందిస్తోందన్నారు. ప్రధానంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా ఆర్థికంగా ముందడుగు వేసేందుకు దోహదపడుతుందన్నారు. కేంద్రంలో తమను ఓబీసీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్థానికంగా రుద్రభూమి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వీరశైవ, జంగమ సంఘం పెద్దలు నీలి రాజశేఖర్, దేవిశెట్టి ప్రకాష్, దేశాయి చంద్రన్న, నాగరత్నమ్మ, ఎర్రిస్వామి, తిమ్మన్నగౌడ్, కన్నె కల్యాణ్‌కుమార్, కన్నె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెల్లో భాజపా జెండా రెపరెపలు

● పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

వందేమాతర గీతాన్ని ఆలపిస్తున్న రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మాధవ్, నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భాజపా పతాకాలను అన్ని గ్రామాల్లో ఎగరాలన్నదే సంకల్పమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. సంస్థాగతంగా బూతు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలిపారు. అనంతపురంలోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన రాయలసీమ స్థాయి శిక్షకుల శిక్షణా శిబిరానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని స్థాయిల కమిటీలు నియమించి ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. ప్రజాసమస్యలను జనతా వారధి ద్వారా కలెక్టర్, జేసీ, ఆర్డీఓ, తహసీల్దార్లు, ఇతర జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఏడు కాలంశాల ప్రకారమే భాజపా ప్రజల్లోకి దూసుకెళ్తుందన్నారు. మార్చి 7 నుంచి ఏప్రిల్ 15వరకు మండల స్థాయిలో శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అనుబంధ సంస్థల కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద్, కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, నంద్యాల, కర్నూలు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, రామకృష్ణ పరమహంస, రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి తదితరులు ఉన్నారు.

చిన్నారి కుటుంబానికి చేయూత

పునర్వికశ్రీ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కర్నూలు (వెంకటరమణ కాలనీ), న్యూస్‌టుడే : చిన్నారి పునర్వికశ్రీ ఆరోగ్యం కోసం మేము సైతమంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు తమ వంతు చేయూత అందించారు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూ.70 వేలను చిన్నారి కుటుంబసభ్యులకు అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఆనంద్‌బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిఉదయ్, రంగప్ప తదితరులు శుక్రవారం తెలిపారు.

బంగారు వ్యాపారి కుచ్చుటోపి

ఎమ్మిగనూరు నేరవార్తలు, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ఓ బంగారు వ్యాపారి కుచ్చుటోపి పెట్టడంతో బాధితులు శుక్రవారం పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. ఆభరణాలు తయారీ చేసే ఒక వ్యాపారి బంగారాన్ని కూడబెట్టుకొని సొమ్ము చేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి.

మృత్యువేగం

◆ శ్రీశైలం దర్శనానికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం
◆ కర్ణాటకకు చెందిన తల్లి, ఇద్దరు పిల్లలు దుర్మరణం

డోన్ నేరవిభాగం, డోన్, న్యూస్‌టుడే: అతివేగానికి ముగ్గురు బలయ్యారు. డోన్ పట్టణ శివారు జగదుర్తి స్టేజీ సమీపంలో హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఘోర రహదారి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రమోద్, అతని భార్య శాంత(36), కుమారుడు సిద్ధార్థ(6), కుమార్తె భార్గవి(5)లతో కలిసి కారులో శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి శ్రీశైలం దైవదర్శనానికి వెళ్తున్నారు. నంద్యాల జిల్లా డోన్ శివారు జగదుర్తి గ్రామం స్టేజీ సమీపంలో అపసవ్య దిశలో ఎదురుగా వస్తున్న క్రేన్‌ను వీరు వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. క్రేన్‌ను బలంగా ఢీకొట్టడంతో పక్కనే ఉన్న పొలాల్లో దూసుకెళ్లడంతో బండరాళ్లు తగిలి కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రగాయాలకు గురయ్యారు. కారులో ఉన్న ప్రమోద్, శాంతలు తీవ్రగాయాలకు గురై బయటపడినా, శాంత ప్రమాదస్థలం నుంచి కొద్దిదూరం నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలిపోయారు. తల్లి శాంతతో పాటు, కుమారుడు, కుమార్తెలు అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రగాయాలకు గురైన ప్రమోద్‌ను 108 వాహనంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే గ్రామీణ సీఐ రాకేష్, ఎస్సై మమతలు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

అతివేగం.. నిర్లక్ష్యం.. ప్రమాదం

○ 40 మంది కూలీలకు గాయాలు

ఆస్పరి, ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం బయల్దేరిన కూలీలు గాయాలపాలయ్యారు. డ్రైవరు నిర్లక్ష్యం.. అతివేగం.. అజాగ్రత్తగా నడపడం వల్ల వాహనం బోల్తాపడి సుమారు 40 మంది కూలీలు గాయాలపాలైన ఘటన శుక్రవారం ఉదయం ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామ సమీపంలో జరిగింది. బాధితులు, ఆస్పరి సీఐ గంగాధర్ తెలిపిన వివరాల మేరకు.. ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామానికి చెందిన సుమారు 45 మంది గ్రామస్థులు పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో మొక్కజొన్న పంటలో కూలీ పనుల కోసం బొలెరో ట్రాలీ ఆటోలో బయల్దేరారు. కొద్ది దూరం ప్రయానించగానే.. వాహనం డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంగా నడపడం వల్ల వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చెన్నకేశవ, అనితమ్మ, రాధమ్మ, రంగన్న, వెంకటరావు, చంద్ర, వీరేశ్, అరవింద్, అశ్వీనీ, లక్ష్మి, చిన్నతో పాటు 29 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు తరలించారు.

ఆదోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

నమ్మించి.. వంచించి

ఆదోని గ్రామీణం, నేరవార్తలు, న్యూస్‌టుడే: ఒంటరిగా ఉన్న మహిళకు అండగా ఉంటానని మాయమాటలు చెప్పి వంచనకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం జరిగింది. ఆదోని మండలం పెద్దతుంబళం ఎస్సై విద్యశ్రీ, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామానికి చెందిన వీరేష్‌కు కపటి గ్రామానికి చెందిన రేణుక(30)తో వివాహం జరిగింది. వీరికి తొమ్మిది, 11 సంవత్సరాల వయసున్న కుమారులు ఉన్నారు. భర్త వీరేష్ మూడేళ్ల కిందట రహదారి ప్రమాదంలో మృతిచెందారు. అప్పటి నుంచి రేణుక పిల్లలతో కలిసి ఒంటరి జీవితం గడుపుతున్నారు. పెద్దతుంబళం గ్రామానికి చెందిన ప్రభువు ఒంటరి మహిళను నమ్మించి, మాయ మాటలు చెప్పి, కుటుంబానికి అండగా ఉంటాని.. వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ప్రస్తుతం అతను పట్టించుకోకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఫిబ్రవరి 14న ఆమె పురుగు మందు తాగారు. కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రేణుక గురువారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తల్లి చనిపోవడంతో ఆ చిన్నారులు అనాథాలుగా మారారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

హొళగుంద, న్యూస్‌టుడే: పెద్దగోనేహాళ్ గ్రామానికి చెందిన మాల మంగమ్మ(27) శుక్రవారం విద్యుదాఘాతంతో మృతిచెందారు. మహిళ తన ఇంటి ఎదుట విద్యుత్తు మోటార్ ప్లగ్ తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై, అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.

Chit Groups are available at our KURNOOL BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
FT D	40	50,000	20,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr.P.VENKATESULU, for further details. Mobile No. 98662-13475, Landline: 08518-220939.

ఐదుగురి బలవన్మరణం

- వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరేసుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాములపాడు మండలంలోని తుమ్మలూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరీఫ్ హుసేన్(21) వైఎస్సార్ జిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల పరీక్షల ప్రిపరేషన్ సెలవులు రావడంతో ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లి ఫాతిమాబీ కుమారుడి మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తమ కుమారుడు మృతికి గల కారణం కనుగొని.. న్యాయం చేయాలని ఫాతిమాబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు

మృతి చెందిన ఆరీఫ్ హుసేన్

పెళ్లి కాలేదని..

గుంప్రమాన్‌దిన్నె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: వివాహం కాలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కత్తి నాగేష్(25) తనకు పెళ్లి వయస్సు వచ్చినా వివాహం కాలేదని, జీవితంపై విరక్తి చెంది ఈనెల 25వ తేదీన పురుగు మందు తాగారు. గుర్తించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తల్లి మహాలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు తెలిపారు.

అనారోగ్యంతో మనస్తాపం చెంది..

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు గంగ కాలువలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాములపాడు మండలంలోని బనకచెర్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాష్యం సుశీలమ్మ(50) గత కొన్నేళ్లుగా భుజం, మెడ నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదని మనోవేదనకు గురైంది. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గ్రామ సమీపంలోని తెలుగు గంగ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. మృతురాలి కుమారుడు హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ వివరించారు.

భాష్యం సుశీలమ్మ (పాత చిత్రం)

జీవితంపై విరక్తితో..

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం పాణ్యం చెరువులో దూకి బజంత్రి వెంకటసుబ్బయ్య(62) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు పాణ్యంకు చెందిన బజంత్రి వెంకటసుబ్బయ్య కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూడేళ్ల క్రితం భార్య జయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. భార్య మృతితో ఒంటరిగా ఉంటూ మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. గురువారం రాత్రి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం గుర్తించిన స్థానికుల సమాచారం మేరకు మృతదేహాన్ని బయటకు తీశారు. కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఆటోకు ఉరేసుకొని డ్రైవర్

ఆస్పరి, న్యూస్‌టుడే: ఆటోకు ఉరేసుకొని డ్రైవర్ రాఘవేంద్ర (31) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం బైలు పత్తికొండ, డి.కోటకొండ గ్రామాల మధ్య జరిగినట్లు ఆస్పరి సీఐ గంగాధర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. గోనెగండ్ల మండలం అగ్రహారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర (రఘు) మండలంలోని దొడగొండ గ్రామంలో శుభకార్యక్రమం ముగించుకొని, తన అక్కవాళ్ల గ్రామమైన డి.కోటకొండకు బయల్దేరారు. మార్గ మధ్యలో ఆటోను రహదారి పక్కన నిలిపి, లగేజీ క్యారియర్‌కు నైలాన్ తాడు కట్టి, మెడకు బిగించుకొని ఉరేసుకున్నారు. రాఘవేంద్ర పొలం కౌలుకు తీసుకొని సాగు చేశారు. పంటలు సరిగా పండక అప్పులు అధికమయ్యాయి. మృతుడికి భార్య సువర్ణమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకొని మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాఘవేంద్ర (పాతచిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

కర్నూలు నంద్యాల చెక్ పోస్ట్ లో మల్లికార్జున ఫర్నిచర్ నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. సంప్ర॥ Cell: 98493 50328.

BUSINESS OFFER

బంగారం,వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

WE ARE HIRING
• SERVICE ADVISER 5 years experience
• Sr TECHNICIANS 3 years experience
• HELPER EXPERIENCE PERSONS
NAVATA AUTOMOTIVES
NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool.
✆ 9246494959

EDUCATION

విద్యార్థులకు వారి కెరీర్ విద్యా ప్రవేశాల గురించి సలహాలు సూచనలు చేయడానికి టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, ప్రిన్సిపల్స్‌ను ఖాళీ సమయంలో ఫ్రీలాన్స్ - జాబ్ పద్ధతిన చేయడానికి ఆహ్వానం ట్రైనింగ్ ఇవ్వబడును. కర్నూలు. ✆ 72077 70916, 89777 97830.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

MARRIAGE SERVICES

అన్ని కులముల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. వనజారావు క్విక్ మ్యారేజెస్, S.V. కాంప్లెక్స్, కర్నూలు. సంప్రదించండి: 93938 23550, 08518 249195.

JOBS

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

ప్రముఖ కోచింగ్ సెంటర్ కర్నూలులో మహిళా టెలీకాలర్స్ కావలెను. అర్హత, అనుభవాన్ని బట్టి జీతం గలదు. ✆ 88864 44720, 79818 86828.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ నారాయణదాసు ఆధ్వర్యంలో పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీరంగడు, సోమశేఖర్, కారం నాగరాజు, రామచంద్ర, టీఎండీ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: మండల విద్యాధికారి-1 బూసాలరెడ్డి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఆదోని ఎమ్మార్సీ భవనంలో ఘనంగా సన్మానించారు. ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్, మండల విద్యాధికారి-2 శ్రీనివాసులు ఆయనను సన్మానించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: మండలంలో అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఇప్పటికే సిబ్బంది బ్యాంకు నుంచి నగదు తీసుకున్నట్లు వివరించారు.

సంక్షిప్త సమాచారం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేదల భూములను పెద్దలకు అప్పగిస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరేశ్, నారాయణ, ఉపాధ్యక్షుడు లింగన్న అన్నారు. ఆదోని పాతపట్నం ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ చట్ట సవరణ బిల్లుల కాపీలను శుక్రవారం దహనం చేసి, ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తిక్కన్న, శ్రీరాములు, కృష్ణ, బాలకృష్ణ, రామాంజనేయులు, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: రోజుల తరబడి తొట్లు, డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉంచితే.. అవి దోమలకు నిలయాలవుతాయని వైద్యులు రాగిణి, శ్రీలక్ష్మి, వైద్య బృందం పేర్కొన్నారు. ఫ్రైడే- డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దికెర, పెరవలి, హంప తదితర గ్రామాల్లో శుక్రవారం స్థానికులకు అవగాహన కల్పించారు.

ఆలయ భూమి కాపాడాలి

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని శుక్రవారపేట మారెమ్మవ్వ ఆలయానికి చెందిన 315 సర్వే నంబరులో ఆక్రమణకు గురైన భూమిని కాపాడాలని భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. 4.2 ఎకరాల భూమిని వైకాపా నాయకులు కబ్జా చేశారని భాజపా ఉత్తర మండల అధ్యక్షుడు మహదేవ్ అన్నారు. నాయకులు యువరాజ్, సురేష్, చంద్ర, మునెప్ప, రామకృష్ణ, రత్నబాయి, సుశీల పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

బొమ్మిరెడ్డిపల్లి (వెల్దుర్తి), న్యూస్‌టుడే: బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని భీమలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సద్గురు సర్వ గురు రాఘవేంద్ర స్వామి ఆరాధన కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెర్నేకల్ (దేవనకొండ), న్యూస్‌టుడే: తెర్నేకల్‌లోని లక్ష్మీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని హజరత్ దివానే మొగిశాక ఉరుసు శనివారం నుంచి ప్రారంభం అవుతుందని దర్గా కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. దర్గాను విద్యుద్దీపాలతో అలంకరించారు.

కరిడిమల (దేవనకొండ), న్యూస్‌టుడే: కరిడిమల గ్రామంలో శనివారం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ స్థాపన చేపట్టనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. నూతన ఆలయాన్ని అలంకరించారు. ఆవరణలో శుక్రవారం పూజలు చేశారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

పత్తికొండ ఆర్డీవోగా కొండయ్య

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఆర్డీవోగా వి.కొండయ్యను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్ ఆకస్మిక బదిలీతో.. ఆయన స్థానంలో కొండయ్యకు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈయన అదనపు బాధ్యతలు చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: నిత్యం అధికారులు ఉండే ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయం వద్ద చెత్తాచెదారం పేరుకుపోతోంది. – రామకృష్ణ, రమేష్, ఆస్పరి ✔: చెత్తాచెదారం తొలగిస్తాం. పారిశుద్ధ్యపనులు చేయిస్తాం. – విజయరాజు, పంచాయతీ కార్యదర్శి, ఆస్పరి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఉపరితల నీటి ట్యాంకు వద్ద రహదారి మధ్యలో కల్వర్టుపై గుంత ఏర్పడింది. వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్య పరిష్కరించాలి. – ఉరుకుందు, ఆదోని ✔: ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్య పరిష్కరిస్తాం. – నయీమ్ అహ్మద్, పురపాలక కమిషనర్, ఆదోని

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని బోగస్థలవిలో నీరు పచ్చగా మారింది. క్లోరినేషన్ చేయాలి. – వెంకప్ప, మద్దికెర ✔: పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. – సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

హాలహర్వి, న్యూస్‌టుడే: ?: హాలహర్వి బీసీ కాలనీలో నీటి కొళాయి వద్ద నీరు నిల్వ ఉండి నెలరోజులుగా దుర్గంధం వెదజల్లుతోంది. రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దీనిపై చర్యలు తీసుకోవాలి. – నాగరాజు, హాలహర్వి ✔: వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి, హాలహర్వి

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: గుంతకల్లు-ఆలూరు రహదారిలో పలు చోట్ల వేగనిరోధక దిమ్మెలు రంగులు వేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – చంద్రశేఖర్, నగరడోణ ✔: రహదారుల భవనాల శాఖ అధికారులకు సమస్య తీసుకెళ్లి సూచికలు ఏర్పాటు చేయిస్తాం. – అల్లాబకష్, ఎంపీడీవో, చిప్పగిరి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: దూదేకొండ గ్రామంలోని బీసీ కాలనీలో దారులు బురదమయంగా ఉన్నాయి. – రాజప్ప, కాలనీవాసి, దూదేకొండ ✔: కొన్ని వీధుల్లో సీసీ రహదారులు లేక మురుగు రహదారులపై పారుతోంది. పారిశుద్ధ్య పనులు చేపడతాం. – మునిస్వామి, పంచాయతీ కార్యదర్శి

వేసవి గండం.. వృథాతో జలగాటం

☛ గ్రామాల్లో పైపులైన్ల లీకేజీ

☛ కలుషిత నీటితో సతమతం

పరిశీలన

అడ్డుకట్ట వేసేదెవరు

జొన్నగిరి(తుగ్గలి), న్యూస్‌టుడే: జొన్నగిరి గ్రామంలో పైపులైన్ దెబ్బతిని నీరు వృథాగా పోతోంది. గ్రామంలో 7,566 జనాభా ఉంది. వేసవి ప్రారంభమైందని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా.. దెబ్బతిన్న పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. రోజుల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదోని గ్రామీణ నీటిసరఫరా విభాగం

మండలాలు: 14 గ్రామాలు: 415
ఎస్ఎస్ ట్యాంకులు: 24
• తాగునీటి సమస్య తలెత్తే గ్రామాలు: 120
• సమస్య తీవ్రత ఉండే గ్రామాలు: 28
• గత వేసవి ప్రణాళిక అంచనా: రూ. 3. 19కోట్లు
• ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులకు గత ప్రతిపాదనలు: రూ. 491లక్షలు
డివిజన్ పరిధిలోని మండలాలు: ఆదోని, హోళగుంద, మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, కౌతాళం, ఆలూరు, చిప్పగిరి, దేవనకొండ, ఆస్పరి, హాలహర్వి.

తాగునీరు పొలంలో పారు

హాలహర్వి, న్యూస్‌టుడే: బాపురం జలాశయం నుంచి ఆలూరు మండలానికి తాగునీరు సరఫరా చేసే పైపులైన్ హాలహర్వి మండల కేంద్రం శివారులో లీకవుతోంది. గత కొన్ని రోజులుగా నీరు వృథా అవుతున్నా.. అధికారులు దృష్టి సారించడం లేదు. ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. వృథాకు అడ్డుకట్ట వేయకపోతే.. వేసవిలో తాగునీటి కష్టాలు తప్పవని పల్లెజనం ఆందోళన చెందుతున్నారు.

పాత పైపులతో అవస్థ

ఆస్పరి, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ అయిన ఆస్పరిలోని పాత పైపులైన్‌కు రంధ్రాలు పడి నీరు వృథా అవుతోంది. దీనికి తోడు పలు చోట్ల పైపులు కాల్వల్లో ఉండటంతో మురుగు కలుస్తోంది. కుళాయిల్లో కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో రోగాల బారిన పడుతున్నారు. రంధ్రాలు పడిన గొట్టాలు తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రజారోగ్యానికి పొగబెడుతున్నారు

ఆదోని పట్టణంలోని బి.ఎన్. టాకీస్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి చెత్తకు నిప్పు పెట్టారు. ఆ ప్రాంతమంతా పొగ కమ్ముకోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో వస్త్ర, కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్స్ ఉన్నాయి. ఇక్కడ పోగైన చెత్తకు నిప్పు పెట్టారు. పొగతో చుట్టుపక్కల వారంతా ఊపిరాడక అవస్థలు పడ్డారు. ఇలాంటివి నిత్యం జరుగుతున్నా.. పురపాలక ప్రజారోగ్య విభాగం నియంత్రించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

తాగునీటి పథకాలకు గ్రహణం

చిప్పగిరి మండలంలోని తాగునీటి పథకాలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. చిప్పగిరిలో రూ. 53 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు, తిమ్మాపురంలో రూ. 35 లక్షలతో భూగర్భ ట్యాంకు నిర్మించారు. తుది దశలోని పనులు పూర్తిచేయకుండా వదిలేశారు. పథకాలు పూర్తిచేయకుండా ఇలాగే వదిలేస్తే.. తాగునీటి ఇబ్బందులు తప్పేలా లేవు. మండలంలోని తాగునీటి పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఖాజీపురం, చిప్పగిరి, బెల్డోణ ఎస్ఎస్ ట్యాంకు నుంచి వచ్చే తాగునీరు మట్టి వాసన వస్తోంది. ఫిల్టరు బెడ్లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

ఘనంగా జల్లి నాగన్న తాత ఉరుసు

అరేకల్(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: అరేకల్ గ్రామంలో శుక్రవారం జల్లినాగన్న తాత ఉరుసు ఘనంగా నిర్వహించారు. తాతకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి గుర్రాన్ని ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరసింహులు

నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాల నివారణ

ఈనాడు చొరవ

చిప్పగిరి, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటిస్తే.. సగం రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఎస్సై నరసింహులు అన్నారు. చిప్పగిరిలో 'ఈనాడు' ఆధ్వర్యంలో రహదారి నిబంధనలు- ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చిప్పగిరి సర్పంచి దాసరి గోవిందరాజులు, పోలీసులు పాల్గొన్నారు.

మన మిత్ర సేవలు సులభతరం చేయాలి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన మిత్ర యాప్ సేవలను మరింత సులభతరం చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆయన శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడారు. చరవాణి సంఖ్య 95523 00009 రాష్ట్రంలో మన మిత్ర యాప్‌తో వివిధ శాఖలకు సంబంధించిన 920 సేవలు ఉచితంగా అందిస్తోందన్నారు. పన్నుల చెల్లింపు మొదలు కుల, ఆదాయ, బస్సు టికెట్లు, ఆధ్యాత్మిక సమాచారం.. తదిర అనేక రకాల సేవలు పొందొచ్చన్నారు. ఇప్పటి వరకు 1.53 కోట్ల మంది వినియోగించుకున్నారన్నారు. సేవల విలువ లెక్కిస్తే సుమారు రూ. 67 కోట్లు అవుతుందన్నారు. అవినీతి రహిత, పారదర్శకంగా ఉండేలా యాప్‌ను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సేవలను మరింత సులభతరం చేసేలా చూడాలన్నారు. ప్రధానంగా ఆర్థిక చెల్లింపులు చేశాక రసీదులు, నిర్ధారణలు ఆలస్యంగా వస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారన్నారు. సేవలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు.

పల్లె కబుర్లు

నార్లాపురం (వెల్దుర్తి), న్యూస్‌టుడే: కుక్కల దాడిలో గాయపడిన జింక పిల్లను వెల్దుర్తికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పెద్ద రంగడు కాపాడి పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. నార్లాపురం సమీపంలోని పొలాల్లో సంచరిస్తున్న జింక పిల్లపై కుక్కలు దాడి చేశాయి. జింక పిల్లను వాటి బారి నుంచి కాపాడి వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్‌కు అప్పగించారు. అటవీశాఖ అధికారులకు అందిస్తామని వారు పేర్కొన్నారు.

ముక్కెల్ల (తుగ్గలి), న్యూస్‌టుడే: మారెల్ల, ముక్కెల్ల, బొంది మడుగుల, నునుసరాల్ల గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థులకు ధ్యానంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ధ్యాన, శాకాహార ప్రచార కార్యదర్శులు బంగ్లా ఆంజనేయ రెడ్డి, బన్నూరి నారయణ పలు సూచనలు చేశారు.

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఈవోలు ఈరన్న, శ్రీనివాసరెడ్డి అన్నారు. గూళ్యం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేసి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు చేశారు.

అమృతాపురం (హాలహర్వి), న్యూస్‌టుడే: అమృతాపురం గ్రామంలో వెలసిన టోపి మారెమ్మవ్వ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు.

దేవనబండ (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: దేవనబండ గ్రామంలో శుద్ధజల కేంద్రం నిర్వహణకు సంబంధించి శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన వడ్డే వెంకటేశ్వర్లు రూ. 1. 10లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, ఉప సర్పంచి ఈరన్న, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గజ్జహళ్లి (హొళగుంద), న్యూస్‌టుడే: గజ్జహళ్లి గ్రామంలో 2023 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు చేసిన రీ-సర్వేలో అవకతవకలు జరిగాయని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని, తప్పులు సరిచేయాలని రైతులు ముల్లా సుకూర్, హుసేని, రామాచారి తదితరులు డిమాండ్ చేశారు.

డి.కోటకొండ (ఆస్పరి), న్యూస్‌టుడే: డి.కోటకొండ గ్రామానికి చెందిన వీఆర్ఏ తలారి చిన్న రామాంజనేయులు అనారోగ్యంతో మృతిచెందినట్లు ఆస్పరి తహసీల్దారు రామేశ్వరెడ్డి తెలిపారు. మృతుడికి భార్య రుక్మిణమ్మ, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భీమేష్, ఆర్ఐ రంగస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విచిత్ర వేషధారణలో విరక్తి మఠం యువకులు

విరక్తి మఠం.. హోలీ సంబరం

హొళగుంద, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని విరక్తి మఠం యువకుల హోలీ సంబరాలు మొదలయ్యాయి. వారం రోజుల పాటు విచిత్ర వేషధారణలతో, హాస్య సన్నివేశాలతో అలరించనున్నారు. కామన వేడుకలు శుక్రవారం మొదటి రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం విరక్తి మఠం దగ్గర కాముడి బొమ్మను తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. యువకులు యువతుల వేషధారణలో బీరప్ప డోళ్లతో కుంభాలతో ఊరేగింపుగా ఆంజనేయ స్వామి గుడి వరకు చేరుకొని తిరిగి విరక్తి మఠం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

మన్మథస్వామికి ప్రత్యేక పూజలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని కిలిచినపేట అంబాభవాని ఆలయంలో వెలసిన మన్మథస్వామి సన్నిధిలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్చి 3న హోలీ పండగ పురస్కరించుకొని ఆదోనిలో కొలువైన

మన్మథస్వామి సన్నిధిలో భజనలు చేస్తున్న భక్తబృందం

మన్మథస్వామికి ఐదు రోజుల పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మార్చి 2న రాత్రి పూల రథోత్సవం, రతీమన్మథుడి కల్యాణ, నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. 3న తెల్లవారు జామున కామదహనం అనంతరం రంగులపండుగ ప్రారంభమవుతోందన్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

హాలహర్వి, న్యూస్‌టుడే: నిట్రవట్టి గ్రామంలో హోలీ సందర్భంగా రతి మనుధుల విగ్రహాలు కొలువుదీర్చారు. అంతకుముందుకు విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. మంగళవారం హోలీ సందర్భంగా ప్రత్యేక వేషధారణ ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.

కొలువుదీరిన రతి మన్మథ విగ్రహాలు

ఉపాధి హామీలో రూ.1.38 లక్షలు పక్కదారి

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ. 1.38 లక్షలు దుర్వినియోగమైనట్లు సామాజిక తనిఖీ బృందం తేల్చింది. ఉపాధి కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభలో డ్వామా పీడీ మాధవీలత పాల్గొన్నారు. దుర్వినియోగమైన ఉపాధి నిధులు బాధ్యుల నుంచి రికవరీకి పీడీ ఆదేశాలు జారీ చేశారు. జొన్నగిరి గ్రామంలో రూ. 1.72 లక్షలతో రీ-ప్లాంటేషన్ పనులు చేయించాలని ఏపీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ లోకేష్, లక్ష్మన్న, ఏపీవోలు రామకృష్ణ, హేమసుందర్, ఈసీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో పాల్గొన్న డ్వామా పీడీ మాధవీలత, ఏపీడీ లక్ష్మన్న

జిల్లా సాధనే అందరి లక్ష్యం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధించే వరకు దీక్షలు కొనసాగిస్తామని శుక్రవారం కోట్ల కూడలిలో జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. నాయకులు జగన్, కిరణ్, భూదెప్ప, వీరేష్ దత్తు తదితరులు మాట్లాడారు.

దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదడుకు పదును.. ఆవిష్కరణల నెలవు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: చిట్టి బుర్రలో పుట్టెడు ఆలోచనలు మెదులుతుంటాయి. వాటిని ఆవిష్కరించి.. భావి ఇంజినీర్లుగా మారేందుకు అడుగులు ముందుకేస్తున్నారు. ఆదోని పట్టణానికి చెందిన కొందరు విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి వినూత్న ఆవిష్కరణలతో అబ్బురపరుస్తున్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో వారు రూపొందించిన ప్రయోగాలను వివరించారు.

పనులు చేసే రోబో

ఆదోని పట్టణానికి చెందిన విద్యార్థినులు రషీదా, తేజశ్విని, నవదీపిక, అంకిత, పల్లవి, స్నేహ, లావణ్య కలిసి అసిస్టెంట్ రోబో తయారు చేశారు. ఇంట్లో పని మనిషిలా పనులు చేయడంతో పాటు.. హోటళ్లలో సర్వర్‌గా సైతం సేవలందించేలా రూపొందించారు. బ్యాటరీలు, కాట్‌బోర్డులు, సెన్సార్‌లు, రిమోట్, చక్రాలు తదితర సామగ్రి వినియోగించి తయారు చేశారు. ఈ రోబో పనితీరును విద్యార్థినులు ప్రదర్శించారు. పలువురు ప్రశంసించారు. దీని తయారీకి రూ. 3,500 వెచ్చించినట్లు విద్యార్థినులు తెలిపారు.

నడకతో ఆరోగ్యం

సేతుమాధవ్, అవినాశ్, ప్రేమ్‌తో పాటు మరో తొమ్మిది మంది విద్యార్థులు కలిసి వాకింగ్ సైకిల్‌ను ఆవిష్కరించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న వీరు ఆరోగ్య ప్రాధాన్యతను వివరిస్తూ.. ఆవిష్కరణను రూపొందించారు. సాధారణంగా వ్యాయామం చేసేందుకు ఇంట్లో నిల్చున్న చోటే రోలర్ సైకిల్‌ను వినియోగిస్తారు. విద్యార్థులు వినూత్నరీతిలో ఆలోచించి వాకింగ్ సైకిల్‌ను తయారు చేశారు. దీనిపై నడిస్తే సైకిల్ ముందుకెళ్లడంతో పాటు నడక వల్ల కలిగే ప్రయోజనాలు పొందొచ్చు. మనం ఎక్కడికైనా వెళ్లాలంటే ఈ సైకిల్‌పై నడిస్తే గమ్యస్థానం చేరుకోవచ్చు. దీని తయారీకి ఇనుప ఫ్రేమ్‌లు, సైకిల్ చక్రాలు, బేరింగ్, వాకింగ్ రోలర్, పైపులు తదితర సామగ్రి వినియోగించారు. పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ. 7వేలు ఖర్చైనట్లు విద్యార్థులు తెలిపారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని మిల్టన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ రమేశ్‌బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో వెంకటేశు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నమూనాలను తిలకిస్తున్న అతిథులు

దేవనకొండ, న్యూస్‌టుడే: సైన్స్ లేనిదే మానవుని మనుగడ లేదని ఉపాధ్యాయులు గంగాధర్‌రెడ్డి, సీమా, ఖాసీం అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.

ట్రాఫిక్ సిగ్నల్ నమూనాను వివరిస్తున్న విద్యార్థులు

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఔషధ రంగంలో ఏఐ కీలకం

జాతీయ సదస్సులో పాల్గొన్న వివిధ ప్రాంతాల అధ్యాపకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ఔషధ రంగంలో ఏఐ కీలకంగా మారుతుందని ఎర్రకోట సెయింట్‌జాన్స్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. కళాశాలలో శుక్రవారం 'జాతీయ స్థాయి ఔషధ రంగంలో ఏఐ రంగం కీలకం' అనే అంశంపై అవగాహన సదుస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోగులను మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నాణ్యమైన మందులను ఏఐ ద్వారా తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాగేష్, అధ్యాపకులు మల్లప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.9,700

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.9,700, మధ్యస్థ ధర రూ.7,851 కనిష్ఠ ధర రూ.4,200కు వ్యాపారులు కొన్నారు. మార్కెట్‌కు 218 మంది రైతులు 6,566 వేరుసెనగ బస్తాలు అమ్మకానికి తెచ్చారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,934, మధ్యస్థ ధర రూ.5,850, కనిష్ఠ ధర రూ.5,761 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.6,650 మధ్యస్థ ధర రూ.6,458, కనిష్ఠ ధర రూ.6,120కు కొన్నారు. మొక్కజొన్న క్వింటా గరిష్ఠ ధర రూ.1,682, మధ్యస్థ ధర రూ.1,672, కనిష్ఠ ధర రూ.1,662 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గ్రామంలో మురుగు కాల్వలు చెత్తా చెదారంతో నిండి దుర్వాసన వస్తోంది. **-వీరేష్, దైవందిన్నె** ✔: మురుగు కాల్వలు శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. **-విజయలక్ష్మి, ఈవోఆర్డీ**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: రామయ్య కొట్టాలలో మురుగు కాల్వలు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. **- లక్ష్మన్న, కాలనీవాసి** ✔: కాల్వలను శుభ్రం చేయిస్తాం **- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
?: జీఎం పెట్రోల్ బంకు వెనుక భాగంలో విద్యుత్తు స్తంభాలు ఉన్నా వీధి దీపాలు లేవు. **- సుభాష్, కాలనీవాసి** ✔: కొత్త వీధి దీపాలు అమర్చుతాం. **- నీరజ, డీఈ**
?: పట్టణంలో ఏర్పాటు చేసిన చెత్తకుండీలు దెబ్బతిని చెత్త రోడ్డుపై పడుతోంది. **-అనీల్‌కుమార్, హెచ్‌బీఎస్ కాలనీ** ✔: చెత్తను తొలగింపజేస్తాం. **-శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
?: కొత్త ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- ప్రభాకర్, కాలనీవాసి** ✔: నీటి సమస్య రాకుండా చూస్తాం. **- నీరజ, డీఈ**

కోసిగి, న్యూస్‌టుడే: ?: పాత సంత మార్కెట్‌లో ఉన్న బీసీ వసతిగృహం ఆవరణలో అపరిశుభ్రత నెలకొంది. పలువురు ఆరు బయటకు వెళ్తున్నారు. **- విద్యార్థులు, బీసీ వసతి గృహం** ✔: కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. అక్కడకు ఎవరూ రాకుండా తగు చర్యలు చేపడతాం. **-రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, కోసిగి**
?: ఆసనూరు గ్రామంలో ప్రధాన రోడ్డుపై వాహనాలు తిరిగే దారిలో చెత్త కుప్పలు వేస్తున్నారు. **- హనుమంతు, ఆసనూరు** ✔: రోడ్డుకు అడ్డంగా ఉన్న చెత్త దిబ్బలను తొలగిస్తాం. **-ఉదిరయ్య, సర్పంచ్, ఆసనూరు**
?: కోసిగి మండలం చింతకుంటలో పాఠశాల సమీపంలో ఉన్న కాలనీలో వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. **- రాజు, చింతకుంట** ✔: లైన్‌మెన్‌ను పంపించి విద్యుత్తు వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తాం. **- ఈరేష్, ఇన్‌ఛార్జి విద్యుత్తు శాఖ ఏఈ, కోసిగి**
?: కోసిగిలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. **- ఉసేని, సాతనూరు** ✔: ఆయా కాలనీలను పరిశీలించి తాగునీటి ఎద్దడి పరిష్కరిస్తాం. **-తిమ్మరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కోసిగి**
?: కడపాల ఎస్సీ కాలనీలో కాలువలు నిండి మురుగు ముందుకు కదలడం లేదు. **-నాగరాజు, సాతనూరు** ✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రైనేజీ శుభ్రం చేయిస్తాం. **-రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, కోసిగి**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: కల్లుకుంట దిగువ బీసీ కాలనీలో కాలువలు, కల్వర్టులు, సీసీ రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- తమ్మన్న, గ్రామస్థుడు** ✔: సమస్యలను గ్రామ కార్యదర్శి ద్వారా పరిశీలన చేయిస్తాం. పంచాయతీలో నిధులు అనుసరించి పనులు చేయిస్తాం. **-ప్రభావతిదేవి, ఎంపీడీవో**

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: కొండాపురంలో రహదారికి ఇరువైపులా కాలువలు నిర్మించాలి. **- రామదాసు, కొండాపురం** ✔: పంచాయతీ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. **- మహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో**

పాల కేంద్రాల్లో నమూనాల సేకరణ

నమూనాలు సేకరిస్తున్న ఆహార భద్రతాధికారి రాజగోపాల్

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కల్తీ పాలతో ఇటీవల రాష్ట్రంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో పట్టణంలో పాల అమ్మకాల కేంద్రాలను శుక్రవారం ఆహార భద్రతాధికారి రాజగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆరు పాల అమ్మకాల కేంద్రాల్లో నమూనాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ సేకరించిన నమూనాలను పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. పరీక్షల్లో కల్తీ ఉన్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మార్చి 2, 3 తేదీల్లో దేవర

కోసిగి: మండలంలోని జంపాపురం గ్రామంలో వెలసిన దేవమ్మ, మారెమ్మ అవ్వల దేవర ఉత్సవాలు మార్చి 2, 3 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి వలస వెళ్లిన వారు వెళ్లి శుక్రవారం పండగ కోసం పిల్లా పాపలతో ఊరికి చేరుకున్నారు.

చేతి చమురు వదులుతోంది

◆ పారిశుద్ధ్య వాహనాలకు మరమ్మతులు కరవు
◆ సొంత డబ్బులు వెచ్చిస్తున్న కార్మికులు

మరమ్మతులకు గురైన కంప్యాక్టర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వాహనాల మరమ్మతుల కోసం నిధులు కేటాయించాల్సిన అధికారులు తూతూ మంత్రంగా ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. టైర్లు అరిగినా, బ్యాటరీలు పని చేయకపోయినా డ్రైవర్లు, కార్మికులే భరించాల్సి వస్తోంది. పంక్చర్లు పడితే డ్రైవర్ల చేతి చమురు వదిలించుకోవాల్సిందే. కండిషన్ లేని వాహనాలు నడుపుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు లేదు. డ్రైవర్లు, కార్మికులు పడుతున్న కష్టాలను పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

★ పెద్ద కంప్యాక్టర్‌కు టైర్లు, షాక్‌అప్ గేర్లు, ప్లేట్లు, బ్యాటరీ మరమ్మతులకు గురైంది. డంపర్ బిన్లు ఎత్తేందుకు షాప్‌గేర్‌లో రింగులు, రేకులు విరిగాయి. వీటితో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.
★ చిన్న కంప్యాక్టర్లకు వీటికి టైర్లు వేసి మూడేళ్లు గడిచాయి. కింద భాగంలో కట్టలు దెబ్బతిన్నా మరమ్మతులు చేపట్టలేదు. వీటి గడువు ముగిసిపోయింది. డీజిల్ నెలకు కనీసం ఒక్కో దానికి 400 లీటర్లు పైగానే వినియోగిస్తున్నారు. వాహనాలు కండిషన్‌లో లేక మైలేజీ రాక అధిక నిధులు ఖర్చవుతున్నాయి.
★ ట్రాక్టర్లకు బ్యాటరీలు లేవు, టైర్లు లేవు, ట్రాలీ ప్లాట్‌ఫారాలు విరిగిపోయాయి. ట్రాలీ వంగిపోయి ప్రమాదకరంగా మారాయి.
★ లారీకి బ్యాటరీలు, టైర్లు లేవు. గతంలో ఈ లారీ కర్నూలులో బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదాలకు గురైంది.
★ డోజర్‌కు కట్టలు, బుష్‌లు వేసి మూడేళ్లు పైబడటంతో అరిగిపోయాయి.
★ ఆటోలు రెండు మూలన చేరాయి.

మరమ్మతులకు నిధులు కేటాయించాం – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

వాహనాల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాం. ఆయా వాహనాలకు మరమ్మతుల చేపడతాం. అన్నీ వాహనాలను కండీషన్‌లో ఉంచేలా చూస్తాం. పారిశుద్ధ్య నిర్వహణకు ఇబ్బందులు రాకుండా చేస్తాం.

★ స్వీపింగ్ యంత్రాలు రూ.60 లక్షలతో కొనుగోలు చేసి రెండేళ్లుగా మూలన పడేశారు.

పారిశుద్ధ్య పనుల కోసం వాహనాలు
కంప్యాక్టర్ పెద్దవి - 1
చిన్న కంప్యాక్టర్లు - 2
ట్రాక్టర్లు - 5, ఆటోలు: 2
స్వీపింగ్ యంత్రాలు: 2
నాళాలు: 3, డోజర్: 1

పట్టణ జనాభా: 1.35 లక్షలు
రోజు చెత్త సేకరణ: 44 మెట్రిక్ టన్నులు
డీజిల్‌కు ఖర్చు నెలకు: 6-7 లక్షల రూపాయలు
పట్టణ విస్తీర్ణం: 14.50 చదరపు కి.మీ
పారిశుద్ధ్య కార్మికులు: 179

నేడు పురపాలక సర్వసభ్య సమావేశం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ గంగిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురపాలక ఛైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కౌన్సిలర్లు, అన్నీ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

పింఛన్ల పంపిణీని జయప్రదం చేయాలి

కోసిగి, న్యూస్‌టుడే: శనివారం చేపట్టనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలి తెదేపా మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి ఓ ప్రకటనలో కోరారు. మండలంలోని కందుకూరులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి హాజరవుతారని తెలిపారు.

బడి దారి.. అధ్వానంగా మారి

మండలంలోని టీపీ కల్లూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కన కాలి దారి గుంతలు పడి, రాళ్లు తేలి అధ్వానంగా మారింది. వర్షాకాలంలో ఈ దారి గుండా వెళ్లాలంటే బురదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మట్టి తోలించి చదును చేయించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

మాట్లాడుతున్న సీఐ రామాంజులు

చిలకలదోణిలో పల్లె నిద్ర

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం మండలం చిలకలదోణిలో శుక్రవారం రాత్రి సీఐ రామాంజులు, ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలతో వారు సమావేశం నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, ఐవీఆర్ఎస్ కాల్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, కొత్తచట్టాల గురించి అవగాహన కల్పించారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని విద్యానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 నాగభూషణం, ఎంఈఓ 2 రాగన్న, పాఠశాల స్థల దాత కుటుంబసభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని సూచించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నైపుణ్యాల పెంపుతో ఉద్యోగావకాశాలు

అవగాహన సదస్సులో విద్యార్థులు, అధ్యాపక బృందం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సదస్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుశీలమ్మ పేర్కొన్నారు. వెబినార్‌లో భాగంగా కళాశాలలో శుక్రవారం రసాయన శాస్త్రంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రయోగాల కొత్త విషయాలు కనిపెడితే మన ప్రతిభ బయటపడుతుందన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తామన్నారు. అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ మండిపడ్డారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షల్లో మెరిట్ సాధించిన ఉపాధ్యాయులుగా ఎంపికై 30 ఏళ్ల సర్వీసు చేసిన అనంతరం మళ్లీ టెట్ అర్హత పరీక్ష సాధించాలని చెప్పడం దారుణమన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రంగన్న, పాపన్న, హేమంత్‌కుమార్, వీరేష్, జట్టప్ప, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ పరశురాం, రాఘవరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఏప్రిల్ నుంచి కూలీలకు 125 పని దినాలు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: నరేగా చట్టం స్థానంలో ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి వీబీజీ రాంజీ చట్టం అమల్లోకి రానుందని ఏపీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన చట్టం ప్రకారం కూలీలకు పనిదినాలు 100 నుంచి 125 రోజులకు పెంచారన్నారు. ఇక నుంచి కూలీలకు హాజరు, వేతనాలు డిజిటల్ వ్యవస్థ ద్వారా జరుగుతాయన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు, లక్ష్మన్న, ఈసీ ఖాదర్‌బాషా, క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సాగుపై అవగాహన అవసరం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునాతన వ్యవసాయ పద్ధతులు, ఇతర అంశాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి పేర్కొన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా హోళగుంద మండలం హెబ్బటం ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం బనవాసి కేవీకేకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీచందన పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో తాగునీరు, పారిశుద్ధ్యం పనులు అధ్వానంగా ఉన్నాయని.. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం నాయకుడు చిన్నిప్రసాద్ కోరారు. పురపాలక ఛైర్మన్ డాక్టర్ రఘుకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో రహదారులు గుంతలమయంగా మారాయన్నారు. కాల్వల్లో పూడిక తొలగక దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. శివారు కాలనీల్లో మౌలిక వసతులు లేవని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అంగన్‌వాడీలను విస్మరించిన ప్రభుత్వం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని యూనియన్ నాయకులు నాగశిరోమణి మండిపడ్డారు. తమ డిమాండ్ల కరపత్రాలను విడుదల చేసి శుక్రవారం నినాదాలు చేపట్టారు. తమకు కనీస వేతనం కింద రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు.

నేడు వీరశైవ లింగాయత్ ఛైర్మన్ రాక

ఎమ్మిగనూరు: వీరశైవలింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ స్వప్న శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో పర్యటించనున్నట్లు వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం ఎమ్మిగనూరు తాలూకా నాయకుడు నాగరాజు గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో వీరశైవలింగాయత్ కల్యాణ మండపంలో సభ ఏర్పాటు చేశామన్నారు. వీరశైవులు పాల్గొనాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గోకారమయ్య ఉరుసు

బురాన్‌దొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని బురాన్‌దొడ్డిలో శుక్రవారం గోకారమయ్య ఉరుసు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో కిరణ్‌కుమార్ స్వగృహం నుంచి తెల్లవారుజామున గంధం మోసుకొని గ్రామ వీధులగుండా మేళతాళాలతో ఊరేగించి దర్గాకు చేర్చారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి వంటలు వండి నైవేద్యం సమర్పించారు. శనివారం కిస్తీతో ఉరుసు ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

పలుకుదొడ్డిలో ముగిసిన కిస్తీ

పలుకుదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పలుకుదొడ్డి గ్రామంలో శుక్రవారం బడేఖాన్ ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి భక్తులు ఇళ్ల నుంచి అన్నం పాత్రలతో ఊరేగింపుగా వచ్చి దర్గాకు చేరారు. దర్గాలో రోలులో పోసి ఆనందోత్సాహాల మధ్య ప్రసాదం పంచుకున్నారు.

మురుగులో నుంచే రాకపోకలు

పట్టణంలోని చేనేత కాలనీకి వెళ్లే మార్గంలో మురుగు చేరి రాకపోకలకు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది గత కొంత కాలంగా పనులు చేపట్టకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది. ఈ మార్గంలో నిత్యం కొండపేట, చేనేత కాలనీ, లక్ష్మీనగర్‌లకు రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

జనసేన సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

మాట్లాడుతున్న జనసేన జిల్లా ఇన్‌ఛార్జి మధుసూదన్ రెడ్డి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పార్టీ కర్నూలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చిలక మధుసుధన్ రెడ్డి హాజరయ్యారు. జనసేనాని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ రాష్ట్రంలో బలపడిందన్నారు. అన్ని గామాల్లో కార్యకర్తలు సమావేశాలు ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామని పార్టీ మంత్రాలయం బాధ్యుడు తెలిపారు.

కోసిగి, న్యూస్‌టుడే: జనసేన నాయకులు, సైనికులు, వీర మహిళలు పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పార్టీ మండల యువ నాయకుడు రమేష్ గౌడ్ ఓ ప్రకటనలో కోరారు. మార్చి 10వ తేదీ లోపు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. దీని వల్ల రూ.5 లక్షలు జీవిత బీమా, రూ.50 వేలు ప్రమాద బీమా పొందే అవకాశముందన్నారు. కొత్త సభ్యత్వం, సభ్యత్వం రెన్యువల్ కోసం ఆధార్ కార్డు, పాస్ ఫొటో, నామినీ ఆధార్, రూ.400 నగదు, చరవాణి నంబరు తీసుకురావాలన్నారు.

అధికారిపై క్రమశిక్షణ చర్యలు

కోడుమూరు, న్యూస్‌టుడే: గూడూరు కమిషనరు(ఎఫ్ఏసీ)గా విధులు నిర్వహించిన ఎస్.ప్రసాద్‌గౌడ్‌పై రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ క్రమశిక్షణ చర్యలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. నాడు అధికార వైకాపా ప్రవేశపెట్టిన 'వైఎస్ఆర్ ఆసరా' బహిరంగ కార్యక్రమంలో ప్లకార్డులు చూపించి.. సభకు హాజరైన వారికి ప్లకార్డులు అందజేసి జగన్‌కు జేజేలు పలికించారు. ఒక కార్యకర్తలా రాజకీయ విషయాలపై మాట్లాడినట్లు ఉన్నతాధికారుల నివేదికలో రుజువైంది. దీంతో ఆయనపై ప్రభుత్వం జరిమానా విధించాలని ఆదేశాలు జారీచేసింది. అలాగే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఘనంగా పుష్ప రథోత్సవం

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: పోలకల్‌లోని సోమేశ్వరస్వామి బ్రహోత్సావాల్లో భాగంగా శుక్రవారం రాత్రి పుష్ప రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అందుకున్న సోమేశ్వరస్వామి, గంగా, పార్వతీ దేవి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన పుష్పరథంలో కొలువుదీర్చి బసవన్న గుడివరకు ఊరేగించారు.

సాంకేతిక గ్రహచారం.. అందని పరిహారం

✦ పలు కారణాలతో ఉల్లి రైతులకు అందని సాయం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: 2025-26 సంవత్సరంలో రైతులు పెద్ద ఎత్తున ఉల్లి సాగు చేశారు. అతి వృష్టి, ధరల ప్రభావంతో భారీగా నష్టపోయారు. వారి కష్టాలను చూసిన ప్రభుత్వం వెంటనే స్పందించింది. ఓ వైపు మద్దతు ధర కల్పించింది. మరోవైపు ఉల్లి రైతులెవరూ నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక సాయాన్ని అందించింది. హెక్టారుకు రూ.50 వేలు ప్రకటించి రైతుల ఖాతాల్లో జమ చేసింది. అయితే ఇప్పటికీ ఆ నగదు జమ కాలేదంటూ పలువురు మొరపెట్టుకుంటున్నారు. తమకు సాయం అందేలా చూడాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

మూడు సార్లు తిరిగాను – శివుడు, కోడుమూరు



నేను 2 ఎకరాల్లో ఉల్లి పంట వేశాను. ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు పెట్టాను. ప్రభుత్వం అందించిన సాయం బ్యాంకులో జమ కాలేదు. దీంతో కార్యాలయానికి 3 సార్లు వెళ్లినా లాభం లేదు. పాసు పుస్తకం, బ్యాంకు వివరాలు సైతం ఇచ్చాను. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. ఇప్పటి వరకు డబ్బులు పడలేదు.

పంట నమోదు కాకపోతే రావు – మదన్‌మోహన్, ఉద్యాన శాఖ అధికారి

ఉల్లి పంట వేసిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం నగదు జమ చేసింది. ఈ పంటలో నమోదు చేసుకోకున్నా, బ్యాంకు వివరాలు సరిగా లేకపోయినా నగదు పడదు. ఏవైనా సమస్యలుంటే రైతు సేవా కేంద్రంలో సంప్రదిస్తే సరి చేస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం అందేలా చూస్తాం.

బ్యాంకు వివరాల సక్రమంగా లేవంటున్నారు – రామకృష్ణ, కోడుమూరు



నేను 1.53 ఎకరాల్లో ఉల్లి పంటను సాగు చేశాను. ఎకరాకు రూ.30 వేలు ఖర్చు చేశాను. అధిక వర్షాలతో పంట నష్టపోయాను. ప్రభుత్వం సాయం ప్రకటించినా నాకు ఇప్పటివరకు అందలేదు. గతంలో బ్యాంకు పేరు మారటంతో డబ్బులు పడలేదని చెబుతున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

కోసిగి, న్యూస్‌టుడే: వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని భారతీయ అంబేద్కర్ మిషన్ నియోజకవర్గ అధ్యక్షుడు పరుసాని భీమారెడ్డి కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 26న నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షునిగా తనను ఎన్నిక చేశారని.. ఇందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రధాన కార్యదర్శిగా మునెప్ప, ఉపాధ్యక్షుడు నర్సప్ప, కార్యదర్శిగా వామన్న, సహాయ కార్యదర్శి రాజు, గౌరవ అధ్యక్షుడిగా నర్సయ్య, కో ఆర్డినేటర్‌గా వెంకయ్య, ఇతర సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

(c) eenadu

మధ్యవర్తిత్వం కేసుల స్వీకరణకు చర్యలు

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: నగరంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో మధ్యవర్తిత్వంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి శుక్రవారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో మార్చి 7వ తేదీ వరకు మధ్యవర్తిత్వం కేసులు స్వీకరించనున్నట్లు చెప్పారు. పలితంగా వివాదాల దశకు కేసులు వెళ్లకుండానే పరిష్కరించుకోవచ్చన్నారు. దీనిని సద్వినియోగం చేసుకునేలా కక్షిదారులను అవగాహన కల్పించాలని చెప్పారు. న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

నేడు, రేపు ప్రత్యేక ఓటరు సవరణ శిబిరాలు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలను పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోలు సాయంత్రం వరకు అందుబాటులో ఉండి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు (గ్రామీణ) : 85000 05408
ఓర్వకల్లు : 63004 66875

?: కల్లూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. - **సురేష్**

?: నరసింహారెడ్డి నగర్‌లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. వెంటనే పూడిక తొలగించాలి. - **స్థానికులు**

✔: ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం. - **నగరపాలక అధికారులు**

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

రమణీయం.. రథోత్సవం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్.కొంతలపాడులో వెలసిన అంబా సహిత యాగంటీశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం తెల్లవారుజామున రమణీయంగా సాగింది. ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందంగా తీర్చిదిద్దిన తేరుపై కొలువుదీర్చారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. తెదేపా నేత గౌరు వెంకటరెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కర్నూలు గ్రామీణ సీఐ చంద్రబాబునాయుడు, ఎస్సై సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, తెదేపా మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిశీలన గృహం తనిఖీ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: నగరంలోని బాలల పరిశీలన గృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి శుక్రవారం తనిఖీ చేశారు. బాలలకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. అక్కడే ఉన్న జువైనల్ జస్టిస్ బోర్డు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి హుస్సేన్‌బాషా, బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ జుబేదాబేగం, జువైనల్ జస్టిస్ బోర్డు ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ సరోజనమ్మ, సభ్యులు సునీత, మాధవి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పైపై పనులు.. వ్యర్థాలతో గుబులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగర పరిధిలోని కాలువల్లో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. పూడికతీత పనులు సరిగా జరగకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో మురుగు రోడ్లపైకి చేరుతోంది. జనం ఫిర్యాదు చేస్తున్నా తీసుకుంటున్న చర్యలు శూన్యమే.

కర్నూలు నగర పరిధిలో 1,500కు పైగా కాలనీలున్నాయి. నగరంలో సుమారు 1,070 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. 200 మంది డీసిల్ట్ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతిరోజూ మధ్యాహ్నం వేళల్లో కాలువల్లో వ్యర్థాలను తొలగించాల్సి ఉంది. నగరంలోని చాలా కాలనీల్లో పూడికతీత పనులు సక్రమంగా జరగడం లేదన్న విమర్శలున్నాయి. కృష్ణానగర్, రాజ్‌విహార్ సెంటర్, వీకర్ సెక్షన్ కాలనీ, బుధవారపేట, శరీన్‌నగర్, గణేశ్ నగర్ తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

దుర్గంధం భరించలేక..

కర్నూలు ఎ.క్యాంపు సమీపంలో ఉన్న కాలువలో రోజుల తరబడి వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటిని సకాలంలో తొలగించడం లేదు. ఫలితంగా భరించరాని దుర్గంధం వస్తుండటంతో ఈ మార్గంలో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు ముందుకు ప్రవహించక సమస్యలు ఎదురవుతున్నాయి. దీనికితోడు రహదారికిరువైపులా కాలువ తక్కువ ఎత్తులో ఉండటంతో మట్టి మొత్తం చేరుతోంది.

తనిఖీలు కానరాక..

నగర పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి రోజూ ఉదయం ఇంటింటి చెత్త సేకరణ పూర్తైన తర్వాత మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్యాంగ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. ప్రతి కాలనీలో కాలువలను శుభ్రం చేసి ఆ వ్యర్థాలను దూరప్రాంతాలకు తరలించాల్సి ఉంది. నగరంలో ఈ పరిస్థితి కానరావడం లేదు. కొన్ని ప్రాంతాల్లో పైపైన పనులు చేసి మమ అనిపించేస్తున్నారు. పారిశుద్ధ్య తనిఖీదారుల పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

◆ నగరంలో అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ

❖ నగరంలోని చాలా ప్రాంతాల్లో కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. పలువురు పక్కా కట్టడాలు చేపట్టినా నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించడం లేదు. ఫలితంగా పారిశుద్ధ్య సిబ్బంది కాలువల్లో వ్యర్థాలను తొలగించలేని పరిస్థితి ఏర్పడింది.

❖ కొన్ని ప్రాంతాల్లో కట్టడాలు తొలగించినా తిరిగి చేపడుతున్నారు. మరికొందరు కాలువలపై బండలు పరచడంతో పాటు రహదారులను సైతం ఆక్రమించి వాహనాల పార్కింగ్‌కు ఉపయోగించుకుంటున్నారు.

❖ కొందరు పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరుకాకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా నగరంలో పారిశుద్ధ్యం అటకెక్కుతోందన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో నగరపాలక అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నగరంలో వార్డులు : 52
జనాభా : సుమారు 8 లక్షలు
కాలువల పొడవు : 650 కి.మీ.లు

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కర్నూలు నగర శివారులోని గోదాగోకుల క్షేత్రంలో మూడో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి వైభవంగా ముగిశాయి. ఈనెల 21వ తేదీన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి, అమ్మవార్లు ప్రతిరోజూ వివిధ వాహనాలపై ఊరేగారు. చివరి రోజైన శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

1న నూతన కార్యవర్గం ఏర్పాటు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఆదేశాలమేరకు ఏపీ ఐకాస జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు ప్రక్రియను మార్చి 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.జవహర్‌లాల్, ఎంసీ కాశన్న శుక్రవారం తెలిపారు. మార్చి 1న ఎన్జీవో హోంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

గమనించకుంటే మలుపు తిప్పేస్తుంది

కర్నూలు కిసాన్ ఘాట్ రోడ్డులో ఈత కొలను ఎదురుగా హంద్రీ వంతెనకు సమీపంలో రక్షణ గోడ నిర్మించలేదు. ఈ మార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనాలు మలుపు తిరిగే ప్రాంతంలో రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – **ఈనాడు, కర్నూలు**

రహదారి.. అధ్వానంగా మారి

కల్లూరు మండల పరిధి చిన్నటేకూరు గ్రామంలోని విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో సర్వీసు రోడ్డు అధ్వానంగా మారింది. గుంతలమయంగా మారి కంకర తేలింది. రాకపోకలు సాగించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరారు.

– న్యూస్‌టుడే, చిన్నటేకూరు (కల్లూరు గ్రామీణ)

రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థి

సేవాగుణం అవసరం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ ఇందిరాశాంతి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. 30 మంది విద్యార్థులు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి వెంకటకృష్ణుడు, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో శుక్రవారం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు కొనసాగాయి. న్యాయ నిర్ణేతలుగా రవితేజ, అనురాధ, హరి, పూజ వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

స్వామి నారాయణ్ పాఠశాలకు భారీ రాయితీ

ఈనాడు, కర్నూలు : కర్నూలులో ఏర్పాటు చేయనున్న స్వామి నారాయణ్ అంతర్జాతీయ గురుకుల పాఠశాలకు భారీ రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆ సంస్థకు లక్ష్మీపురం గ్రామంలో పదెకరాలను ఎకరా రూ. 71.36 లక్షల చొప్పున ఇవ్వాలని భావించింది. భారీ పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహించేందుకు ఇస్తున్న రాయితీలను సంస్థకు కూడా ఇవ్వాలని నిర్ణయించి ఎకరాకు రూ.లక్షగా నిర్ణయించి మొత్తం రూ.10 లక్షలు చెల్లించాలని సూచిస్తూ శుక్రవారం జీవో ఇచ్చింది.

జనగణనను విజయవంతం చేయాలి

శిక్షణలో మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జనగణన-2027 ప్రక్రియను విజయవంతం చేయాలని జేసీ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. నగరంలోని జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం జేసీ పాల్గొని మాట్లాడారు. ప్రతి పౌరుడి వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. గృహ జాబితా నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జనగణన అధికారి, జాయింట్ డైరెక్టర్ డా. జగన్నాథ్, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ భరిహా, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ డే శుభాకాంక్షలు
అపూర్వ అక్షర్‌ధామ్ సమీపంలో
అయోధ్య నగర్
రూ.48.99 లక్షలు
@ నందికొట్కూరు రోడ్, కర్నూలు.
(1) కేవలం రూ॥ 2 లక్షలు మాత్రమే చెల్లించండి! ఇల్లు సొంతం చేసుకోండి (2BHK - 850 sft) (2) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు.
9966986866 9963254517

సంక్షిప్త సమాచారం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : బాలిబాలికల రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు మార్చి 8వ తేదీన గన్నవరంలో జరుగుతాయని రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు శుక్రవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, విజయ్, వీరన్నపై 2018లో పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును న్యాయస్థానం కొట్టేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రామకృష్ణ శుక్రవారం తెలిపారు. అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ సీపీఎం అని చెప్పారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పనిచేసే ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్తు భవన్ వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు.

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ గృహ నిర్మాణశాఖ జనరల్ మేనేజర్ వెంకట రమణ ఆదేశించారు. ఆయన శుక్రవారం జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవితో కలిసి ఓర్వకల్లు మండలం నన్నూరు లేఅవుట్‌ను తనిఖీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు.

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కర్నూలు పార్కు రోడ్డులో ఉన్న ఇస్కాన్ ఆలయంలో బలభద్రుడు, సుభద్ర, జగన్నాథుడికి శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేశారు. రఘునందన్‌ప్రభు ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. పాతబస్తీలోని చిన్నఅమ్మవారిశాల, పెద్దఅమ్మవారిశాల, కాళికాంబ ఆలయం, మణికంఠ అయ్యప్పస్వామి ఆలయాల్లో ఏకాదశి పూజలు జరిపారు.

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే: కృష్ణానగర్‌లోని బాలికల వసతి గృహానికి బీసీ సంఘం నేత నక్కలమిట్ట శ్రీనివాసులు శుక్రవారం ఆర్వో ప్లాంటును అందించారు. రూ.50 వేలతో దీనిని అందించి ప్రారంభించారు. వసతిగృహ అధికారిణి వెంకట ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: చంద్ర గ్రహణం నేపథ్యంలో ఆస్పరి మండలం హరిగేరి గ్రామ నల్లగుట్ట శ్రీకూర్మక్షేత్రంలో గ్రహణ మేళాను మార్చి 3న నిర్వహిస్తున్నట్లు క్షేత్ర నిర్వాహకులు ఏజీ నరేష్ తెలిపారు. గోడ పత్రాలను కర్నూలులో ఆవిష్కరించారు.

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ముంబయిలో జరిగే వెస్ట్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల చదరంగం పోటీల పరిశీలకులుగా ఆర్‌యూ క్రీడల సమన్వయకర్త డా. శివకిషోర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా డా. శివకిషోర్‌ను ఆర్‌యూ ఉప కులపతి డా.వెంకట బసవరావు అభినందించారు.

సరైన ధరలకు కొనుగోలు చేయండి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్‌కు అత్యధికంగా వాము, కందుల దిగుబడులు వస్తున్నాయని.. సరైన ధరలకు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు వ్యాపారులను కోరారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, పాలకవర్గ సభ్యులు సువార్తమ్మ, జయశ్రీ యాదవ్, శ్రీధర్, మహమ్మద్ అలీ, మాధవస్వామి తదితరులు శుక్రవారం మార్కెట్‌ను సందర్శించారు. తూకాల సమయంలో జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచించారు.


తూకాలను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడుతున్న పాలకవర్గ సభ్యులు

న్యాయవాదిపై బార్ అసోసియేషన్ చర్యలు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన న్యాయవాది పవన్‌కుమార్‌పై జిల్లా బార్ అసోసియేషన్ సస్పెన్షన్ వేటు వేసింది. కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్‌సింహా తనపై దాడి చేసి దూషించారని ఆరోపిస్తూ పవన్‌కుమార్.. బార్ అసోసియేషన్ మద్దతు కోరిన నేపథ్యంలో సంఘం నాయకులు, న్యాయవాదులు స్పందించారు. సీఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వారం రోజులు విధులు బహిష్కరించారు. కాగా సీఐతో రాజీ కావడాన్ని జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. స్థానిక కార్యాలయంలో నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు. సస్పెన్షన్ వేటు వేయాలని తీర్మానించారు. న్యాయవాది పవన్‌కుమార్‌పై బార్ కౌన్సిల్ కూడా చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని ఎన్.కొంతలపాడులో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. తెదేపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, గుట్టపాడు సర్పంచి మోహన్‌రెడ్డి తదితరులు హాజరై ప్రారంభించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 20 జతల వృషభాలు తలపడగా తెలంగాణ రాష్ట్రంలోని శ్రీ జోగులాంబ గద్వాల జిల్లా బుడ్డారెడ్డిపల్లె వృషభాలు మొదటి స్థానంలో నిలిచి రూ. 50 వేలు గెలుచుకున్నాయి. సాంబవరానికి చెందిన ప్రభాకరరెడ్డి వృషభాలు, బేతంచెర్లకు చెందిన మేకల భాను వృషభాలు సైతం నగదు బహుమతులు గెలుచుకున్నాయి.

పోటీలను ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

జనసేనలో పలువురి చేరిక

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పీబీవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో కర్నూలు శాలివాహన సంఘం నగర అధ్యక్షుడు కేవీ మధు, కేసీ నాగన్న, సంజీవయ్య, తిరుపతయ్య తదితరులు శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. ఆ పార్టీ నేత సురేష్‌బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డా. కేవీఎస్‌ఆర్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన 'వక్త-2026' జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.నవీన్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం విద్యార్థినులను అభినందించారు. ప్రతిఒక్కరూ చదువుతోపాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు

ఆధిక్యంలో కర్నూలు సి జట్టు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగర శివారులోని ఆదర్శ విద్యా మందిరం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఏ ఇస్ఫాన్ మెమోరియల్ క్రికెట్ టోర్నీలో భాగంగా అండర్-14 క్రికెట్ లీగ్ పోటీలు.. కర్నూలు సి, నంద్యాల బి జట్ల మధ్య శుక్రవారం జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కర్నూలు సి జట్టు 59 ఓవర్లకు 257 పరుగులు చేసింది. నంద్యాల బి జట్టు 21.5 ఓవర్లలో 112 పరుగులకే ఆలౌటైంది.

సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలి

కర్నూలు విద్య : పదో తరగతి పరీక్ష విధులకు సంబంధించి అసంబద్ధతలను తొలగించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు. ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీనియర్లను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా నియమించాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, రమణయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ నేతలు

టైలర్స్ డే శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, టైలర్ సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
Since 1980
SHOLAPUR TAILORS
Specialist in: Gents Wear
Shop No.14, Nalanda Complex,
Rajvihar Centre, Kurnool- 518001. (A.P)
Cell: 8859 69929
Ravi Kishan Rao Tikare
Proprietor

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో నేడు ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీమతి చిలుకూరి పూజా గారికి ఇవే మా శుభాకాంక్షలు..
శ్రీ టి.జి. పాండురంగయ్య శెట్టి
శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయ ఛైర్మన్
శ్రీ టి.జి. భరత్
మంత్రి గారి ఆశీస్సులతో
ప్రొ॥ చిలుకూరి ప్రదీప్ రాజ్
శ్రీమతి చిలుకూరి పూజా గారు
శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం డైరెక్టర్, కర్నూలు
శ్రీ రాజమారుతి జ్యువెలర్స్
Shop No.28, S.V.C. షరాఫ్ బజార్, కర్నూలు.
Cell: 98852 37977.

పేదలకు చేయూత అభినందనీయం


సరకులు అందజేస్తున్న కార్మిక శాఖ అధికారులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: రంజాన్ నేపథ్యంలో పేద ముస్లిం కుటుంబాలకు సరకులు ఉచితంగా పంపిణీ చేసినట్లు రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు ఎం.సుమలత తెలిపారు. 48వ వార్డు పరిధిలోని రోజా వీధిలో విశ్రాంత ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, హుసేనమ్మ దంపతుల సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా సహాయ కార్మిక అధికారులు కేశన్న, హేమాద్రి పాల్గొని సరకులు అందించారు. వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేదలకు నిత్యావసర సరకులు అందించి ఆదుకోవడం అభినందనీయమని చెప్పారు.

ఎత్తులు వేసి.. చిత్తు చేసి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చదరంగం రేటింగ్ పోటీల్లో నగర క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. అసోసియేషన్ 2025-26 వార్షిక క్రీడల్లో భాగంగా నిర్వహించిన జాతీయస్థాయి అండర్-16 పోటీల్లో కర్నూలుకు చెందిన విద్యార్థులు రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించి పతకాలు కైవసం చేసుకుంటున్నారు.

☛ చదరంగంలో విద్యార్థుల ప్రతిభ

మెరిసిన శశాంక్



కర్నూలు మారుతీ మెగా సిటీకి చెందిన శ్రీ వెంకట శశాంక్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అతను ఏడాది కిందట ఓ అకాడమీలో ఇమామ్ హుస్సేన్ వద్ద శిక్షణ పొందాడు. 2024 డిసెంబరులో బెంగళూరులో జరిగిన పోటీల్లో 1,418 రేటింగ్ సాధించాడు. గతేడాది మేలో హైదరాబాద్‌లో జరిగిన ఫిడె రేటింగ్ రాపిడ్ చెస్ పోటీల్లో 1,443 రేటింగ్‌లో కొనసాగాడు. ఈ ఏడాది జనవరిలో కర్ణాటక రాష్ట్రం.. శిరుగుప్పలో జరిగిన పోటీల్లో పాల్గొని బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. ఫిబ్రవరి మొదటి వారంలో బళ్లారిలో జరిగిన పోటీల్లో పసిడి పతకం అందుకోవడం విశేషం.

రితేష్ హవా



కర్నూలు దేవనగర్‌కు చెందిన కురవ రితేష్‌కృష్ణ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అతను గత రెండేళ్లుగా చదరంగంలో శిక్షణ పొందుతున్నాడు. గతేడాది మేలో హైదరాబాద్‌లో జరిగిన ఫిడె రేటింగ్ రాపిడ్ చదరంగం పోటీల్లో ఆరో స్థానం సాధించాడు. ఈ ఏడాది జనవరిలో కర్ణాటక రాష్ట్రం శిరుగుప్పలో జరిగిన అండర్-16 జాతీయస్థాయి చదరంగం పోటీల్లో ప్రత్యర్థులతో తలపడి వెండి పతకం అందుకున్నాడు. ఫిబ్రవరి మొదటి వారంలో కర్ణాటక రాష్ట్రం.. బళ్లారిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకం గెలుచుకున్నాడు. రేటింగ్ మెరుగు పరుచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావడమే తన లక్ష్యమని రితేష్‌కృష్ణ పేర్కొన్నాడు.

బాధ్యతల అప్పగింత

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు రేంజ్ అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ సోమన్న వ్యక్తిగత కారణాలతో నెల రోజులపాటు సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో కడప రేంజ్ అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ సీతారామరావుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

ఆందోళన ఉద్ధృతం చేస్తాం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలదుర్గమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్. హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చౌడేశ్వరి హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లలిత మాట్లాడారు.

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పదవీ విరమణ & సన్మాన మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పాండు రంగయ్య పైపూరు గారు - శ్రీమతి హువీల రాణి గారు
సూపరింటెండింగ్ ఇంజినీరు, హంద్రీనీవా సుజల స్రవంతి సర్కిల్ నెం.I, కర్నూలు.
విధి నిర్వహణలో అంకిత భావంతో తనదైన ప్రత్యేక శైలిలో జలవనరుల శాఖలో వివిధ హోదాలలో పనిచేసి అందరి మన్ననలు పొంది కుటుంబ ఉన్నతికి అహర్నిశలు కృషి చేసి నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ పాండురంగయ్య పైపూరు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
కుమార్తె: శ్రీమతి హావన వర్ష | కుమారుడు: శ్రీ మంజుహర్ష పైపూరు
అల్లుడు: శ్రీ మేకల నవీన్ | కోడలు: శ్రీమతి మానస
మనుమడు: ఇవాన్ కౌశల్ | మనుమరాలు: అమైర హర్ష

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

పవిత్ర రంజాన్ మాసం రెండో శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా, హఫీజ్‌లు రంజాన్ నెల విశిష్టతపై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఆయా మసీదుల ఆవరణలో పేదలకు దానధర్మాలు చేశారు. పొదిలి పట్టణంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, పొదిలి

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శని సా.6-24

సహరీ : ఆది ఉ.5-07

14 నెలలు... 18 మరణాలు

- పామూరు పరిసరాల్లో పెరుగుతున్న ప్రమాదాలు

జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో పామూరు ఒకటి. ఇటు కనిగిరి వైపు నుంచి వచ్చే ఎన్‌హెచ్-565... అటు కందుకూరు వైపు నుంచి వచ్చే జాతీయ రహదారి 167బీ ఇక్కడే కలుస్తాయి. ఓ విధంగా చెప్పాలంటే ఈ ప్రాంతానికి రాజమార్గాలే రింగ్ రోడ్లలా ఉన్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా... తగిన రక్షణ చర్యలు లేక ప్రస్తుతం ఇవే ప్రమాద హేతువులుగా మారాయి. గత 14 నెలల్లో ఇక్కడ చోటు చేసుకున్న దుర్ఘటనల్లో ఏకంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. - న్యూస్‌టుడే - పామూరు

జాతీయ రహదారులు కలిసే చోట పరిస్థితి ఇది

- 24 - గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు చోటుచేసుకున్న ప్రమాదాలు
- 18 - దుర్ఘటనల్లో మృతి చెందిన వారు
- 4.2 - క్షతగాత్రులైన వారు

ప్రమాదకర ప్రాంతాలివే

- 565, 167బీ జాతీయ రహదారులు కలిసే కూడలిలో ఎటునుంచి ఏ వాహనం వస్తుందో, ఎటువైపు మలుపు తిరుగుతుందో తెలియక గందరగోళం నెలకొంటోంది. ఇక్కడ వాహనాల నియంత్రణ దిశగా కనీస చర్యలు లేక ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది.
- గోపాలపురం నుంచి మోట్రావులపాడు వెళ్లే దారిలోని కీలక మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేక వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పుతున్నాయి.
- నుచ్చుపొద పెట్రోలు బంకు పరిసరాలు. ఎటువంటి సంజ్ఞలు లేకుండా ఒక్కసారిగా వేగం తగ్గించి... లోపలకు, బయటకు వాహనాలు మలుపు తిరుగుతున్నాయి.
- భూమిరెడ్డిపల్లి నుంచి రావిగుంటపల్లి టోల్‌ప్లాజా వరకు... రహదారిలో ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో అతి వేగం, ఓవర్‌టేక్ చేయడం కారణంగా దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.
- అనుసంధాన మార్గాల నుంచి హైవే పైకి ఒక్కసారిగా వాహనాలు వచ్చేస్తున్నాయి.

తక్షణ చర్యలు అవసరం

- రెండు హైవేలు కలిసే చోట ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించాలి.
- భూమిరెడ్డిపల్లె నుంచి టోల్‌ప్లాజా మధ్య వాహనాల వేగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.
- రహదారి మలుపుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (01 మార్చి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు

9154772006, 9154366099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్ట్‌లు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఒంగోలు గిత్తను కాపాడుకుందాం!

- రైతులకు పశువైద్యాధికారుల అవగాహన
- పశు సంవర్ధకశాఖ ప్రణాళిక

ఒంగోలు జాతి వృషభ రాజాలకు పుట్టిన గడ్డపై పూర్వ వైభవం తీసుకొస్తే... ఈ జాతిని తరువాత తరాలవారికి అందించినట్లే.. నానాటికి తగ్గిపోతున్న ఈ జాతి పశువులను సంరక్షణకు పశు సంవర్ధకశాఖ అధికారులు ఆలస్యంగానైనా కళ్లు తెరిచారు. పశు వైద్యులు తమ పరిధిలో కనీసం ఒక రైతు అయినా వీటిని పెంచుకునే విధంగా ప్రణాళిక రూపొందించారు. - ఈనాడు, ఒంగోలు

అధికారులకు ఒంగోలు గిత్తల ప్రాశస్త్యం వివరిస్తున్న నాటి పశుపోషకుడు చలమయ్య

గతంలో ఒంగోలు జాతి ఎద్దులను అరక దున్నేందుకు, పండిన పంటను ఇంటికి చేర్చేందుకు వినియోగించేవారు. వ్యవసాయ యాంత్రీకరణతో వాటి ప్రాధాన్యం తగ్గిపోయింది. వీటిని పెంచేవారు తగ్గిపోవడంతో దేశవాళీ రకమైన ఈ రకం పశువులు తగ్గిపోతున్నాయి. ఇప్పుడిప్పుడు నాటు ఆవు పాలకు డిమాండు పెరుగుతుండడం, ప్రకృతి సేద్యానికి సంబంధించి గోమూత్రం, పేడకు డిమాండు పెరగడంతో ఆవుల పెంపకానికి మొగ్గు చూపుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఒక్కో పశువైద్యుడు తన పరిధిలో ఒక పాడి రైతును ఎంపిక చేసుకుని ఈ రకం కోడెలు గానీ, పెయ్యలు గానీ పెంచుకుంటే ఎలాంటి ప్రయోజనాలుంటాయో తెలియజేయజేసే కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు.

ప్రయోజనాలు తెలియజేసి...

జెర్సీ, హెచ్‌ఎఫ్ రకాలను ప్రస్తుతం పాలు కోసం పెంచుతున్నారు. అవి మూడు, నాలుగు ఈతలు తరువాత పాలు ఇచ్చే పరిస్థితి ఉండదు. అదే ఒంగోలు జాతి ఆవులు 15 ఏళ్ల పాటు పాలు ఇస్తాయి. నెయ్యికి అత్యధిక ధర లభిస్తుంది. ఒంగోలు జాతి దూడలను ఉత్పత్తి చేసే చదలవాడ పశు క్షేత్రాన్ని పశు వైద్యాధికారులు శ్రీనివాసరావు, జయచంద్రా, మురళికృష్ణ పరిశీలించారు. ఉత్పత్తి, వీటి పెంపకంపై పశు క్షేత్రం పర్యవేక్షకులు రవి వారికి వివరించారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తాం

ఒంగోలు జాతి పశువులు అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో వైద్యాధికారులతో అవగాహన సదస్సు నిర్వహించాం. ప్రతి పశువైద్యుడు తమ పరిధిలో ఒక రైతు వీటిని పెంచుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆలోచన చేస్తున్నాం.

- శ్రీనివాసరావు, ఈవో, పశు అభివృద్ధి సంస్థ

దేవుడా... మమ్మల్ని కాపాడయ్యా!

- దేవాదాయశాఖ జాబితాలో రైతుల పట్టా భూములు
- సమస్య పరిష్కారానికి ఏళ్లతరబడి ఎదురుచూపులు

న్యూస్‌టుడే, మార్కాపురం, తర్లుపాడు

జిల్లాలోని చాలామంది రైతులకు చెందిన పట్టా భూములు అధికారుల తప్పిదాలతో దేవాదాయశాఖ భూములుగా మార్పు చెందాయి. రైతులకు చెందిన వారి సొంత పట్టా భూములు దేవస్థానం పేరిట చూపిస్తున్నాయి. గత ఏడేళ్లుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో తమ కుటుంబ అవసరాలకు భూములను విక్రయించుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. తన భూమిని దేవాదాయశాఖ నుంచి తొలగించాలని అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా పరిష్కారం కాకపోవడంతో గత వైకాపా ప్రభుత్వ హయాంలో తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తమ భూముల సమస్యలను పరిష్కరించాలని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని పలువురు రైతులు దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

- మార్కాపురం మండలం బోడపాడు, మార్కాపురం పట్టణానికి చెందిన ఆరుగురు రైతులకు సర్వే నంబరు 106లో 15.20 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇది మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం కింద నమోదైంది. రైతుల పట్టా భూమి తప్పుగా నమోదు కావడంతో సమస్య పరిష్కారానికి 2019 నుంచి రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పలుమార్లు వినతిపత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కాలేదు.
- తర్లుపాడు మండలం పోతలపాడుకు చెందిన 12 మంది రైతులకు 25 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇది పొదిలి మండలం పోతవరం నిర్మమహేశ్వరుడి దేవస్థానం పేరిట నమోదైంది. మా భూములను దేవాదాయశాఖ నుంచి తొలగించాలని రైతులు ఏళ్లుగా తిరుగుతున్నా పరిష్కారం కాకపోవడంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఇటువంటి సమస్యలతో 150 ఎకరాల వరకు ఉండడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై మార్కాపురం జిల్లా దేవాదాయశాఖ కార్యాలయం పరిపాలన అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యపై ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

మీ కోసం కార్యక్రమంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దారు చిరంజీవి, అధికారులు

వంతెనలతోనే సాంత్వన!

తీగలేరు వాగు కష్టాలు తీర్చాలని ప్రజల వేడుకోలు

నల్లమలలో కురిసిన వర్షపునీరు తీగలేరు వాగు ద్వారా గుండ్లకమ్మ నదికి చేరుతుంది. ఆ క్రమంలో ఆ వాగు పెద్దదోర్నాల మండలంలోని కొన్ని గ్రామాల ముఖ ద్వారాల మీదుగా వెళుతుంది. ఆ గ్రామాల ప్రజలు భారీ వర్షాలు కురిసినప్పుడు తీగలేరు వరద నీటిని దాటి బాహ్యప్రపంచంలోకి రాలేకపోతున్నారు. వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏడాదిలో వారం, పది రోజుల పాటు ఈ పరిస్థితి నెలకొంటుంది. గతేడాది భారీ వర్షాలు కురవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై వంతెనల నిర్మాణానికి పాలకులు హామీలిస్తున్నారే తప్ప కార్యరూపం దాల్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీగలేరు వాగుపై వంతెనల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

తీగలేరు వాగు ఎగువ చెర్లోపల్లె, గంటవానిపల్లె, చిన్నదోర్నాల ముఖద్వారాల మీదుగా ప్రవహిస్తుంది. ఆ మూడుచోట్ల చిన్నపాటి చప్టాలు ఉన్నాయి. వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ గతంలో ప్రకటనలొచ్చినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఎగువ చెర్లోపల్లె సమీపంలో వాగుపై వంతెన నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. వంతెనతో పాటు రహదారికి నిధులు మంజూరు చేయాలని స్థానిక నాయకులు కోరడంతో పనులు టెండర్ల స్థాయిలోనే నిలిచిపోయాయి. గంటావానిపల్లె సమీపంలో తీగలేరు వాగుపై వంతెన నిర్మాణానికి గత వైకాపా పాలనలో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణకు నోచుకోలేదు.

చిన్నదోర్నాల సమీపంలో తీగలేరు వరదనీటి ప్రవాహం

- చిన్నదోర్నాల సమీపంలోని మార్కాపురం- పెద్దదోర్నాల రహదారిని ఆరేళ్ల కిందట విస్తరించి వంతెన నిర్మాణం విస్మరించారు. దీనికి ప్రత్యేకంగా నిధులు మంజూరవుతాయని అధికారులు చెప్పారే ఇంతవరకు అతీగతీ లేదు. తీగలేరు వాగు ప్రవహించే సమయంలో పెద్దారవీడు మండలం కుంట మీదుగా పెద్దదోర్నాలకు చేరుకుంటాయి. సుమారు 40 కిలోమీటర్లకుపైగా దూరం ప్రయాణించాల్సి రావడంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగు ఉద్ధృతంగా ప్రవహించే సమయంలో చిన్నదోర్నాల, కటకానిపల్లె, చింతల అగ్రహారం, రామచంద్ర కోట తదితర గ్రామాల నుంచి పెద్దదోర్నాలకు రాకపోకలు నిలిచిపోతాయి.

జగదాంబకు పూజలు

మార్కాపురం పట్టణంలో జగదాంబ సమేత మార్కండేశ్వర దేవస్థానంలో శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

- న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

వాహన చోదకుడిని వెంబడించిన చిరుత

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకుడిని చిరుత పులి వెంబడించిన సంఘటన సీఎస్‌పురం మండలం తుంగూడు ఘాట్ రహదారిలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... దర్శిగుంట్లకు చెందిన వేముల శ్రీరాం కొమరోలు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో తుంగూడు ఘాట్ రహదారిలోని మలుపు వద్ద పులి వెంబడించింది. దీంతో వాహనంపై వేగంగా వెళ్లిపోవడంతో తప్పించుకున్నారు. ఈ విషయమై కనిగిరి ఎఫ్‌ఆర్‌వో ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ తుంగూడు అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందన్నారు. ఈ మార్గంలో ఒంటరిగా ప్రయాణించకపోవడమే మేలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు

స్పందనకు వందనం

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని ఎల్ఎంకే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువగా ఉన్న అంశంపై 'ఈనాడు' ఈ నెల 24న '9లో ఇద్దరు... 7లో ముగ్గురు' శీర్షికన ప్రచురితమైన కథనంపై డీఈవో రేణుక స్పందించారు. పాఠశాలలో విధుల నిర్వహిస్తున్న 11 మంది ఉపాధ్యాయుల్లో ఇద్దరు ఎస్జీటీలతోపాటు పీఈటీ, గ్రేడ్-2 తెలుగు పండిట్‌లను ఇతర ప్రభుత్వ పాఠశాలలకు సర్దుబాటు చేశారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల హాజరు నమోదుకు అనుగుణంగా మిగులు ఉపాధ్యాయులను అవసరాలకు అనుగుణంగా అవసరమయ్యే పాఠశాలలకు నిబంధనల ప్రకారం సర్దుబాటు చేస్తామని డీఈవో తెలిపారు.

ఆక్రమించేశారు కుంట... సాగు చేసేశారు పంట!

గిద్దలూరు మండలం గడికోట రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 405లో 32.16 ఎకరాల్లో అక్కన్న కుంట ఉంది. దంతరపల్లె గ్రామసమీపంలోని కత్తిమ వంక ద్వారా అక్కన్న కుంటకు వరదనీరు చేరుతుంది. సంజీవరాయునిపేటకు చెందిన పలువురు అక్కన్నకుంటకు నీరు వెళ్లే కాలువతోపాటు రహదారిని ఆక్రమించి పంటలు సాగుచేస్తున్నారు. మరికొందరు ఏకంగా కుంటను ఆక్రమించి పొలాలు సాగుచేయడంతోపాటు కంచెను సైతం ఏర్పాటు చేయడంతో కుంటలోకి పశువులు, స్థానికులు వెళ్లేందుకు వీల్లేకుండాపోయింది. మరోపక్క రెవెన్యూశాఖాధికారులు సర్వే నంబరు 405ను కుంటగా వెబ్ ల్యాండ్‌లో నేటికీ నమోదు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గిద్దలూరు తహసీల్దారు ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ గడికోటలో సర్వే నంబరు 405లో ఉన్న కుంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

చోదకులను ఇరుకున పెడుతోంది!

జాతీయ రహదారిపై గుడ్లూరు మండలం ఏలూరుపాడు వద్ద రైల్వే వంతెన ఇరుకుగా ప్రమాదకరంగా మారింది. వంతెన మధ్యలో తాత్కాలిక డివైడర్లు పెట్టడంతో రాత్రి వేళల్లో వీటిని ఢీకొని వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- ఈనాడు, ప్రకాశం న్యూస్‌టుడే, గుడ్లూరు

ఎందరున్నా వంద రోజులే!

ఉమ్మడి కుటుంబాలకు ఉపాధి కష్టాలు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలోని సాంకేతిక మెలికలు పేద కుటుంబాలకు సమస్యగా మారాయి. రోజువారీ పనుల నిమిత్తం జారీ చేసే ఉపాధి (జాబ్) కార్డులో ఎంత మంది పేర్లున్నా కార్డుకు వంద రోజులే పని కల్పిస్తున్నారు. తద్వారా ఆయా కుటుంబాలు స్థానికంగా ఎలాంటి ఇతరత్రా పనులు అందుబాటులో లేక దూర ప్రాంతాలకు వలసలు పోవాల్సి వస్తోంది. గతంలో ఉమ్మడి కుటుంబంగా ఉండే వారు పెళ్లిళ్ల అనంతరం భార్యాభర్తలు వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఉపాధి కార్డులు జారీ చేయాలని అధికారులకు విన్నవిస్తున్నా జాప్యం జరుగుతోందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక కార్డులో నాలుగైదు పేర్లున్నా అందరికీ కలిపి వంద రోజులే పని కల్పిస్తుండడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని వాపోతున్నారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 1,497 కుటుంబాలకు వంద రోజులు పూర్తి కావడంతో అందులో ఎక్కువ మంది ఖాళీగానే ఉంటున్నారు. వీరందరూ ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు ఉపాధి పనులకు అనర్హులే.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

2025-26 సంవత్సరానికి జారీ చేసిన జాబ్ కార్డులు, పూర్తయిన పనిదినాలు

- మొత్తం జారీ చేసిన ఉపాధికార్డులు : 4.11 లక్షలు
- ఉపాధి పనికి వచ్చిన కుటుంబాలు: 3.62 లక్షలు
- కూలీలు : 6.31 లక్షలు
- అనుమతి ఇచ్చిన పనిదినాలు: 1.15 కోట్లు
- ఇప్పటివరకు పూర్తయిన పనిదినాలు : 1.03 కోట్లు
- సరాసరి వేతనం : రూ. 252.59
- వంద రోజుల పనిదినాలు పూర్తయిన కుటుంబాలు: 1,497

పశ్చిమ ప్రకాశంలో...

పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ మంది కూలీలు వ్యవసాయ సీజన్ అనంతరం ఉపాధి పనులపైనే ఆధారపడుతున్నారు. నిబంధనల మేరకు ఎంత మంది సభ్యులున్నా ఒకే కుటుంబంగా పరిగణిస్తూ వంద రోజుల పనిదినాల లక్ష్యంతో మస్తర్లు వేస్తున్నారు. దాని ఫలితంగా 3 నుంచి 4 వారాల్లోనే వంద రోజుల పనిదినాలు ముగిసిపోతున్నాయి. ఆ తర్వాత ఏడాది పాటు ఖాళీగా ఉండాల్సి వస్తోందని కూలీలు ఆవేదన చెందుతున్నారు. కొత్త ఉపాధి కార్డు కావాలంటే పాత కార్డు నుంచి వేరు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా పాత కార్డులోని సభ్యులను విభజించి కొత్త కార్డు ఇచ్చేందుకు వారి ఆధార్ నంబరును తొలగించాలి. ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతా పుస్తకం, కార్యదర్శి జారీ చేసిన పత్రాలను జిల్లా అధికారులకు పంపించాలి. ఈ ప్రక్రియలో జాప్యంతో కూలీలు పనులకు దూరమవుతున్నారు.

అభివృద్ధి చేస్తున్నాం.. ఓట్లేస్తారని వదిలేయొద్దు!

-ఈనాడు, ఒంగోలు

దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు సాకారం చేస్తున్నాం.. మార్కాపురం జిల్లా ప్రకటించాం.. రాయలసీమ జిల్లాలతో పాటు మీ ప్రాంతాలను ఉద్యాన పంటల ప్రధాన కేంద్రం (హబ్)గా ఎంపిక చేశాం. . ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం.. రాబోయే ఎన్నికల్లో గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సూచించారు. అన్ని వర్గాలను ఆకర్షించేందుకు క్షేత్రస్థాయిలో ముందుకు కదలాలని ఉద్బోధించారు.

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అభివృద్ధి పనులు, నియోజకవర్గాల వారీగా ప్రధాన సమస్యలను కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సీఎంకు నివేదించారు. జిల్లాలో సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయి.. పరిష్కారం ఎలాగనే దానిపై చర్చకు వచ్చాయి. అభివృద్ధి పనులు కొనసాగించాలని, బాధ్యతలు చేపట్టి కొద్ది నెలలే అయినందున, ఇప్పుడున్న పరిస్థితులను మార్చాలని, మెరుగ్గా పని చేయాలని కలెక్టర్, ఎస్పీకి ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్నాం కదా.. అని కూర్చోవద్దు.. తెదేపాకు కొంచెం దూరంగా ఉన్న వర్గాలు కూడా మనకు చేరువయ్యేలా చూడండి.. ప్రధానంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ఒకటి, రెండు వర్గాలకు మరింత దగ్గర కావాల్సి ఉంది. వారితో సమావేశాలు నిర్వహించండి.. మనం చేస్తున్న ప్రయత్నం ఏంటో వారికి తెలియజేయండి.. వచ్చే ఎన్నికల్లో ఇప్పటి కంటే కూడా ఎక్కువ శాతం ఓట్లు సాధించాలి. మనం గెలవాలన్నది లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక

ఇప్పటి వరకు పింఛన్ల పంపిణీకి ఎన్నిసార్లు వెళ్లారు.. ప్రజలకు ఎంత చేరువగా ఉన్నారు.. స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు నిర్వహణ.. ప్రజా సమస్యలపై చొరవ.. తదితర అంశాల ఆధారంగా ప్రతి ఎమ్మెల్యే పనితీరు నివేదికను సీల్డు కవర్‌లో పెట్టి ఎవరిది వారికి అందించారు. పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. తిరిగి ప్రతి ఒక్కరితో విడివిడిగా సమావేశం అవుతానన్నారు.

ఉగ్ర... పట్టు పెంచుకోవాలి...

తెలుగుదేశం పార్టీ సారథిగా అందరితో మాట్లాడి, జిల్లా అంతటా గట్టిగా పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో సీఎం చంద్రబాబు అంటుండగా, తాను నెల రోజులే అయిందని ఉగ్ర చెప్పే ప్రయత్నం చేశారు. ఆ సమయం సరిపోతుందని... గట్టిగా మాట్లాడాలి.. పార్టీని ముందుండి నడిపించాలని సూచించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో వర్గపోరు లేకుండా చూసుకోవాలని, ఎంపీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కృష్ణప్రసాద్‌ను కలుపుకొని పోవాలన్నారు.

(c) eenadu

ఒంగోలులోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉప కులపతి డీవీఆర్ మూర్తి

బీఈడీ పరీక్ష కేంద్రాల తనిఖీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏకేయూ ఆధ్వర్యంలో జరుగుతున్న బీఈడీ పరీక్షలను శుక్రవారం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి పరిశీలించారు. మూడు రోజులుగా బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఉప కులపతి నగరంలోని లక్ష్మీప్రణవి డిగ్రీ కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు కంభంలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలినేని

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పార్టీ సభ్యత్వ నమోదు గతం కన్నా రెట్టింపు స్థాయిలో చేసి జనసేన బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, ఆ పార్టీ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి తన గృహంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. ఎక్కువైతే అధికంగా సభ్యత్వ నమోదు చేస్తారో అక్కడి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించడానికి కృషి చేస్తానన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చడంతోపాటు, వైకాపాలో ఉండగా తనపట్ల ఆయన చూపిన అభిమానానికి కృతజ్ఞతగా జనసేనలో చేరినట్లు తెలిపారు. భవిష్యత్తులో పవన్‌కల్యాణ్ మరింత ఉన్నతస్థాయికి చేరేలా అందరూ కష్టపడాలన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ విషయంలో తాను భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని కోరగా కొందరు దాన్ని వక్రీకరించి నాటి వైఎస్ జగన్ బావమరిది కాబట్టి యూట్యూబ్ చేస్తున్నారని ప్రచారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుకూరి బాబు, గొర్రెపాటి శ్రీనివాసరావు, రాయపాటి అరుణ, జడా బాలనాగేంద్ర, వెలనాటి మాధవరావు, మలగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో జిల్లా ప్రజాప్రతినిధులు

అసెంబ్లీకి విద్యార్థులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డీజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గంలో ఉపకార వేతనాల ద్వారా చదువుతున్న 100 మంది విద్యార్థులు శుక్రవారం శాసనసభను సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు ఎలా నిర్వహిస్తున్నారు, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు ఎలా చర్చిస్తున్నారో విద్యార్థులకు విజ్ఞానయాత్రలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డీజేఆర్ ట్రస్టు నిర్వాహకులు దామచర్ల నాగసత్యలత తదితరులు పాల్గొన్నారు. ❖ మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు 29 మంది శుక్రవారం శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. తొలుత శాసనసభ ప్రాంగణాన్ని సందర్శించారు. అనంతరం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవీలత, గణిత ఉపాధ్యాయుడు మధుప్రసాద్ పాల్గొన్నారు.

కాంతులీనుతున్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పరిసరాలు

విద్యుత్తు కాంతుల్లో శింగరకొండ క్షేత్రం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : వార్షిక తిరునాళ్లకు శింగరకొండ క్షేత్రం ముస్తాబవుతోంది. ఆలయ పరిసరాల్లో విద్యుద్దీపాలు అమర్చారు. శనివారం నుంచి మూడురోజుల పాటు జరిగే తిరునాళ్ల సందర్భంగా నామ్ రహదారి నుంచి దేవాలయం మీదుగా చక్రాయపాలెం మలుపు వరకు విద్యుత్తు దీపాలు కాంతులీనుతున్నాయి. ఆలయం ఎదుట చెరకుగడలతో వేదిక సిద్ధం చేశారు. రాత్రి సమయంలో క్షేత్రం వద్దకు చేరిన వారందరికీ భోజనశాల వద్ద ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కారులోంచి మంటలు రేగి దగ్ధమైన ఘటన మైదుకూరు - సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సి.ఎస్.పురం ఆర్‌కేపల్లి గ్రామానికి చెందిన నారాయణ... శుక్రవారం ఉదయం బెంగళూరు నుంచి బస్సులో పామూరు వచ్చారు. అక్కడి నుంచి స్నేహితుడి కారు తీసుకుని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి పామూరు వస్తుండగా కంభంపాడు సమీపంలో గొర్రెలు, మేకలు అడ్డం రావడంతో కారును ఆపారు. వాహనంలోంచి పొగలు వస్తున్న విషయాన్ని కాపరులు గుర్తించి చెప్పడంతో ఆయన అప్రమత్తమై కారు నుంచి దిగిపోయారు. అంతలోనే మంటలు వ్యాపించి పూర్తిగా వాహనం కాలిపోయింది.

కాలిపోతున్న కారు

కాలువలో జారిపడి రైతు మృతి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: సాగర్ కాలువలో జారిపడి ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన కోటపాడు సమీపంలోని పంగులూరు మైనర్ కాలువలో చోటుచేసుకుంది. ఎస్సై వినోద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం కోటపాడు గ్రామానికి చెందిన **ఆవుల నాగేశ్వరరెడ్డి** (53) గురువారం ఉదయం మొక్కజొన్న పంటకు నీరందించేందుకు వెళ్లి పంగులూరు మైనర్ కాలువ డ్రాపు వద్ద జారిపడ్డారు. ప్రవాహ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయారు. గురువారం రాత్రి 8 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కాలువ వద్దకు వెళ్లి చూడగా, చెప్పులు, ఫోన్ కన్పించాయి. అర్ధరాత్రి వరకూ స్థానిక రైతులతో కలిసి గాలింపు జరపగా, చినమల్లవరం వెళ్లే రోడ్డులో డ్రాపు వద్ద మృతదేహం కనిపించింది. ఈ మేరకు శవ పంచనామా అనంతరం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినోద్‌బాబు తెలిపారు.

యువ ఇంజినీర్లు.. సరికొత్త రోబోలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సరికొత్త ఫీచర్లతో యువ ఇంజినీర్లు రూపొందించిన రోబోలు రైజ్ కళాశాల ఫ్యూజన్ ఫెస్ట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మూడు రోజులపాటు జరిగే ఫెస్ట్‌లో రెండోరోజు శుక్రవారం రైజ్ కృష్ణసాయి, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలల మెకానికల్ విభాగం బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు తయారు చేసిన రోబోలను ప్రదర్శించారు. అదే బ్రాంచికి చెందిన ముగ్గురు విద్యార్థులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ డ్రోన్‌ను రూపొందించి ఔరా అనిపించారు.

రోడ్డు ప్రమాదాలు నిరోధిస్తుంది

❖ ప్రాజెక్టు పేరు: అబ్‌స్టాకిల్ అవైడింగ్ రోబో
◗ విద్యార్థులు: కె.అనుకుమార్, జి.గణేష్‌కుమార్, కె.గణేష్, కె.రవికుమార్, ఎన్.మన్మోహన్
❑ **రోబో ప్రత్యేకత:** మార్గం మధ్యలో ఏదైనా అడ్డంకులు వస్తే గుర్తించి సంకేతాలిస్తుంది. దీంతో ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.

గీచిన గీత దాటదు..



❖ లైన్ ఫాలోవర్ రోబోట్
◗ కె.హరిచరణ్, టి.వంశీ, ఉదయశ్రీ, ఎన్.సాగర్
❑ నిర్దేశించిన మార్గంలో గీత తప్పకుండా పయనించడం దీని ప్రత్యేకత. ఒకసారి ప్రోగ్రామింగ్ సెట్ చేసి పెడితే ఎన్నిసార్లు అయినా ఆదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంది. బాంబును గుర్తించే సెన్సార్ కూడా దీనిలో అమర్చారు.

వస్తువుల రవాణా సులభం..

❖ పిక్ అండ్ ప్లేస్ రోబోట్
◗ టి.మనీష్‌మిత్ర, డి.తిరుపతి, ఎస్.మనోజ్, దివాకర్, శ్రీలత
❑ ఈ రోబోట్‌తో వస్తువులు ఒకచోట నుంచి మరోచోటకు సులభంగా రవాణా చేయవచ్చు. దీనికి చేతులు కూడా ఉండటంవల్ల చిన్నవస్తువులను కూడా పట్టుకొని నిర్దేశించిన చోటుకు చేరుస్తుంది. హోటళ్లు, మాల్స్‌లో వీటిని వినియోగించవచ్చు.

బహుళ ప్రయోజనకారిగా..

❖ సర్వైలెన్స్ డ్రోన్
◗ ఎం.తేజ, కె.విద్యాభార్గవి, కె.మనోహర్, వరప్రసాద్
❑ కొత్త ఫీచర్స్‌తో తయారు చేసిన ఈ డ్రోన్‌లో కెమెరా ఉంటుంది. పొలాలు, అడవుల్లోకి పంపించినప్పుడు అది తీసే ఫొటోలు, వీడియోలు అప్పటికప్పుడే మన మొబైల్‌లో చూడవచ్చు. పొలంలో చీడపీడల ఉధృతిని తెలుసుకోవచ్చు. పంట ఏ ప్రదేశంలో ఎలా ఉంది. నీరు పొలం అంతా తడిసిందా లేదా ఇలా బహుళప్రయోజనం ఉంది. మార్కెట్‌లో ధర కన్నా 50 శాతం తక్కువ వ్యయంతో రూపొందించవచ్చని తెలిపారు.

నిండా పాచి... ప్రజారోగ్యానికేదీ పూచీ?

కొమరోలు మండలం ఇడమకల్లులోని సింగిల్ ఫేజ్ రక్షిత నీటి పథకం ఇది. పై మూత లేకపోవడంతో ట్యాంకు నిండాక నీరు కారి చుట్టూ పాచి పట్టి... పరిసరాలు సైతం అధ్వానంగా మారాయి. సమీప గృహాల వారు ఈ నీటినే వినియోగిస్తుంటారు. పంచాయతీ అధికారులు ట్యాంకు శుభ్రతను విస్మరించారు. నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

వాగు మింగారు... వరద మిగిల్చారు!

కనిగిరి పట్టణంలోని అమరావతి మైదానం వెనుక ఉన్న వాగును కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించారు. దీంతో నాలుగు నెలల క్రితం కురిసిన వర్షం నీరు బయటకు వెళ్లే దారి లేక ఇలా నిలిచిపోయింది. ప్రస్తుతం ఇది పాచి పట్టి మురుగు తటాకంలా మారింది. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికి ఓ ఇరవై సార్లు ఇక్కడి ఆక్రమణలను చూసి వెళ్లారు. తొలగిస్తామని చెబుతున్నారే తప్ప ఇంతవరకు ఒక్క అడుగు ముందుకు వేయలేదు. దుర్వాసన భరించలేక... రాత్రివేళ దోమల బెడద తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పరిసర నివాసితులు వాపోతున్నారు. జిలా అధికారులైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

పీఎంశ్రీ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ

దర్శి, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలలపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కేంద్ర మానవ వనరులశాఖ సంయుక్త కార్యదర్శి ఘయాజుద్దీన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన దర్శి ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను కొన్ని ప్రశ్నలడిగి వారి సామర్థ్యాలను అంచనా వేశారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యా ప్రమాణాలు, పాఠశాల ఆవరణలోని వాతావరణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పురోగతి గురించి ప్రిన్సిపల్ హసీనాబాను, ఉపాధ్యాయులు మూర్తి వివరించారు. అనంతరం దర్శి భవిత కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగ విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో రేణుక, సమగ్రశిక్ష అదనపు పీడీ అనిల్‌కుమార్, సురేష్‌కుమార్, జాలరత్నం, నాగేంద్రనాయక్, ఎంఈవోలు మాలకొండయ్య, రమాదేవి పాల్గొన్నారు.

❖ **డయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేయరూ..**

దర్శి పర్యటనకు వచ్చిన ఘయాజుద్దీన్ అహ్మద్‌ను తెదేపా పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ (చిన్నా) తదితరులు కలుసుకుని స్థానికంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనాథ్, అనూష, ఇతరులు పాల్గొన్నారు.

దర్శి భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న ఘయాజుద్దీన్ అహ్మద్, డీఈవో రేణుక

అట్టహాసం..కలశ ప్రతిష్ఠాపనోత్సవం

❖ శింగరకొండలో మొదలైన సందడి

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : ప్రసన్నాంజనేయుని కలశ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శింగరకొండలోని స్వామి వారి ఆలయ రాతిముఖ మండప ద్వారగోపురాలపై శుక్రవారం వాటిని ప్రతిష్ఠించారు. చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివంగత మానం ఉమాకాంతం జ్ఞాపకార్థం కుమార్తె కోగంటి బేబీసావిత్రి-నారాయణరావు దంపతుల తరపున కుమారుడు-కోడలు శ్రీకాంత్‌బాబు-శ్రీవిద్య వాటిని సమకూర్చారు. సుమారు రూ.1.30 లక్షల విలువైన 15 కాంస్య కలశాలను గ్రామం నుంచి ఊరేగింపుగా బయలుదేరారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు ఆధ్వర్యంలో మేళతాళాలతో ఆలయం ప్రాంగణంలోకి తీసుకొచ్చారు. అనంతరం గణపతి పూజ, పంచగవ్య స్నపన, అలంకరణ చేశారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం రాతి ముఖ మండపానికి గల మూడు ద్వార గోపురాలపై ప్రతిష్ఠించారు. వేద పండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఉపప్రధానార్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, అర్చకులు వేలమూరి శ్రీరామ్మూర్తి, అన్నవరపు సత్యనారాయణ, చదలవాడ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, కోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చిన్నకొత్తపల్లికి చెందిన మానం మురళీమోహన్‌దాస్ కార్యక్రమానికి సంధానకర్తగా పనిచేశారు.

కలశాలతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న దాత, అధికారులు, పాలకులు, అర్చకులు

పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగానికి సంబంధించి పుల్లలచెరువు మండలం చాపలమడుగు పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావును సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పనులకు సంబంధించిన ఎం.బుక్‌లు, డిప్యూటీ ఎంపీడీవో కౌంటర్ సంతకం లేకుండా రూ.12.32 లక్షల నిధులు డ్రా చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పంచాయతీ అధికారులు కలెక్టర్‌కు నివేదించారు.

సమగ్ర జనాభా లెక్కల సేకరణకు చర్యలు

ఒంగోలు కలెక్టరేట్: సమగ్రంగా 2027 జనాభా లెక్కల సేకరణ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సెన్సస్ విభాగం ఏడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సదరు ప్రక్రియపై స్థానిక ప్రకాశం భవన్‌లో జిల్లాలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏఎస్వోలకు మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సారి జనాభా లెక్కల సేకరణ డిజిటల్ విధానంలో చేపట్టబోతున్నట్లు వివరించారు. అందులో భాగంగా ప్రతి మండలాన్ని రెవెన్యూ గ్రామాలుగా, ప్రతి గ్రామాన్ని బ్లాక్‌లుగా విభజించి వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఇళ్ల గణన, రెండో విడతలో జనాభా గణనతోపాటు, కుల గణన కూడా చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణ రకం, అందులో ఉన్న విద్యుత్తు, తాగునీటి సౌకర్యాలు తదితర 33 వివరాలను ఈ సర్వేలో సేకరించబోతున్నట్లు తెలిపారు. డీఆర్వో ఓబులేసు మాట్లాడుతూ.. శిక్షణ పొందిన వారు తిరిగి మండల స్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఈవో రేణుక తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు ప్రభుత్వ కానుక

❖ వారి పిల్లల కోసం విద్య, వివాహ రుణాలు ❖ తొలి విడతగా పట్టణ ప్రాంతాల్లో అమలు

న్యూస్‌టుడే – కనిగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని పొదుపు సంఘాల సభ్యుల కోసం... ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పేరిట ప్రభుత్వం రెండు ప్రత్యేక పథకాలను అందుబాటులోకి తెస్తోంది. గ్రూపులోని సభ్యుల కుమార్తెల వివాహానికి, పిల్లల ఉన్నత చదువులకు వీటి ద్వారా పావలా వడ్డీకే రుణాలు అందనున్నాయి. మెప్మా ఆధ్వర్యంలో వీటిని అమలు చేయనున్నారు.

పథకాలపై సభ్యులకు అవగాహన కల్పిస్తున్న మెప్మా ఉద్యోగులు

పరిమితి లేకుండా రూ.లక్ష వరకు...

మార్కాపురం జిల్లా వరకు కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు మున్సిపాలిటీలతో పాటు పొదిలి నగర పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 4,937 పొదుపు సంఘాలు ఉండగా... 49,203 మంది సభ్యులున్నారు. వీరికి మెప్మా ద్వారా పావలా వడ్డీ చెల్లింపు పద్ధతిలో రెండు పథకాలు అమలు కానున్నాయి. విద్యా లక్ష్మి కింద పిల్లల చదువుకు, కల్యాణ లక్ష్మి కింద కుమార్తెల వివాహానికి... రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందజేయనున్నారు. సభ్యుల చేసుకున్న దరఖాస్తును త్వరితగతిన పరిశీలించి... అర్హతను బట్టి వెంటనే సదరు సభ్యుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. తీసుకున్న రుణం మొత్తం 48 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని... సకాలంలో, సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న వారికి ఏ విధమైన ఆంక్షలు, పరిమితులు లేకుండా రుణం మంజూరు చేస్తారు. ఈ పథకాలతో తమ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

అంగన్‌వాడీలపై చిన్నచూపు తగదు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలపై మార్చి 2న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద వరసగా మూడో రోజైన శుక్రవారం రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నట్లు విమర్శించారు. అంగన్‌వాడీల విషయంలో చిన్నచూపు చూస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు వేతనాల పెంపుతోపాటు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నెరుసుల మాలతి, జి.వెంకటేశ్వర్లు, ఎస్.గీత, టి.రాము, వి.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్వో ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియపై స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటి వరకు 75.44 శాతం పూర్తయిందన్నారు. ఈ నెల 28, మార్చి ఒకటి, మార్చి 7, 8 తేదీల్లో 4 రోజులు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకునేలా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

జాతీయ రహదారిపై కూలిన చెట్టు

దారికి అడ్డంగా పడిపోయిన చింత చెట్టు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: అనంతపురం - అమరావతి జాతీయ రహదారిపై పందిళ్లపల్లి టోల్‌గేట్ సమీపంలో శుక్రవారం... భారీ చింతచెట్టు విరిగి రోడ్డుపైకి ఒరిగిపోయింది. దీంతో సుమారు గంట సమయం రాకపోకలకు అంతరాయం కలిగింది. దశాబ్దాల నాటి చెట్టు పుచ్చుపట్టి గుల్లబారడంతో విరిగిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వాహనదారుల సమాచారంతో జాతీయ రహదారి ప్రాజెక్ట్ మేనేజర్ మల్లికార్జునరెడ్డి పెట్రోలింగ్ సిబ్బందితో అక్కడకు చేరుకుని... చెట్టును పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

50 మంది గ్రేడ్-6 కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 50 మంది గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులను స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో ఎం.వెంకటేశ్వరరావు కార్యదర్శులకు అందజేశారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

EDUCATION
DISTANCE EDUCATION
ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLISc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. శ్రీహర్ష డిగ్రీకాలేజి, ఒంగోలు. 9849124970, 9030568558.

REAL ESTATE
FLAT FOR SALE
ఒంగోలు శ్రీరామచంద్రనగర్ ఆశ్రమములవద్ద ఇండిపెండెంట్ 2400SFT 3BHK ఐదంతస్తుల ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91627 83079.

LAND FOR SALE
వ్యవసాయభూమి అమ్మకమునకు ప్రకాశం జిల్లా దర్శి మం. వెంకటాయపాలెం సర్వేనం. 33 & 35 నందుగల 16.24 ఎకరాలు (మెట్ట) వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన ఫోన్ నెం: 90000 18931.

PLOT FOR SALE
రిజిస్ట్రేషన్ రెడీ. రాజుపాలెం ORR కు దగ్గరలో Gnt-Hyd. హైవే పై 5 నిమిషాలలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. CRDA & RERA అప్రూవ్డ్ వెంచర్. ప్లాట్ గజం 11 వేలు. 8885556620.
గోల్డెన్ సాండ్స్ బాపట్ల బీచ్ దగ్గర్లో గల ప్లాట్ నం.44 వద్ద 444.4 చ.గ. ప్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 98851 88899.

JOBS
WANTED Exp. Female Telecallers/Computer Operators in Rdu. Consultancy in VIP Rd.Ongole. Sal:15k 20k, Q: Degree ✆ 9052975353.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్ పనిచేయుటకు కావలెను. జీతం 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హత: 10th నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 నుండి 50 లోపు ఉండవలెను. ఫోన్: 9248733330.
ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజిలో పనిచేయుటకు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కావలెను. సెల్: 88865 66626, 95814 56389.

ఒంగోలులోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పనిచేయుటకు మేనేజర్, క్యాషియర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. అర్హతలను బట్టి జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.
ఏపీలో ప్రముఖ మెడికల్ కంపెనీ కి సబ్ స్టాకిస్ట్స్, డిస్ట్రిబ్యూటర్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 30వేలు, TA/DA కలదు ✆ 92463 63624, jobsinf1@gmail.com
ఫ్రాంచైజ్ ఒంగోలులో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90306 89662
కస్టమర్ రిలేషన్ షిప్ పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ అవసరం. 8125110304
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జ్ పనిచేయుటకు కావలెను. జీతం 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. ఫోన్: 9248733330.
ఒంగోలు, పొదిలి, మార్కాపురం ఏరియాలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (జూనియర్/సీనియర్) కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలదు. ✆ 97050 87004, 89190 99587.

గమనిక

ఈనాడు ప్రకటనలు బుకింగ్ కొరకు సంప్రదించండి
97011 12824 ఒంగోలు
80087 09902 మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

పక్కాగా 'ఇతరుల' సమస్యకు పరిష్కారం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిర్దేశాల మేరకు భూముల కంప్యూటరీకరణ ప్రక్రియను సక్రమంగా చేపట్టాలని కనిగిరి ఆర్డీవో ఎం.వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఇతరులు, సున్నా ఖాతాలపై వీఆర్వోలు, సర్వేయర్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ గ్రామాల వారీగా ఇతరుల కింద నమోదైన సర్వే నంబర్లను గుర్తించి... ఆయా భూములను సర్వే చేసి ఎవరి ఆధీనంలో ఉన్నది తెలుసుకోవాలన్నారు. ఆ మేరకు రైతుల వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి... అన్నీ సక్రమంగా ఉంటే ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా జాగ్రత్త వహించాలన్నారు. తహసీల్దార్ కేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ర్యాలీ

కనిగిరి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని యూటీఎఫ్ కనిగిరి మండల ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం కోరారు. 'ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో విద్యార్థులతో కలిసి శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. సింగిల్ విండో అధ్యక్షుడు కమతం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: పి.సి.పల్లి: మిరప, బత్తాయి, దానిమ్మ తోటలకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాం.
– తలకొండపాడు, ముద్దపాడు రైతులు

✓: ఉన్నతాధికారులకు నివేదించి సమస్య పరిష్కరిస్తాం. – రంగా కృష్ణ, వ్యవసాయాధికారి

?: రాచర్ల: ఫారం గురుకుల పాఠశాల సమీపంలో రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.
– శ్రీనివాసులు

✓: గిద్దలూరు-రాచర్ల మధ్య కొంతమేర తొలగించాం. మిగతా ప్రాంతంలోనూ శుభ్రం చేస్తాం. – రాంబాబు, ఆర్అండ్‌బీ డీఈ

?: కంభం: చారిత్రక చెరువు కట్టకు వెళ్లే దారిలో అంకాలమ్మ ఆలయం వద్ద గుంతలు ఏర్పడ్డాయి. – రమేష్

✓: గుంతలు పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటాం. – పాపారావు, ఆర్అండ్‌బీ జేఈ

సిమెంట్ రోడ్డే మురుగు కాలువలా!

గిద్దలూరు మండలం కొంగళవీడు పంచాయతీ చంద్రారెడ్డిపల్లెలో పరిస్థితి ఇది. కాలువలు లేక సిమెంట్ రోడ్డుపైనే మురుగు పారుతూ పాచి పట్టి దుర్గంధం వెలువడుతోంది. దోమల సంగతి సరేసరి. పక్కా కాలువల ఏర్పాటు చేయాలని ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని... కూటమి ప్రభుత్వమైనా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

లక్ష్యం చేరని రూ.లక్షల ఖర్చు

❑ బడుల్లో నిరుపయోగంగా ఆర్వోప్లాంట్లు

న్యూస్‌టుడే – కనిగిరి, పామూరు

ప్రభుత్వ బడుల విద్యార్థులకు శుద్ధి జలాలు అందజేసేందుకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్లు లక్ష్యానికి దూరమై నిరుపయోగంగా మారాయి. వీటి ఏర్పాటు నుంచే నిర్వహణపరమైన సమస్యలతో చాలా వరకు మూలకు చేరాయి. దీంతో పలు పాఠశాలల్లో పిల్లలు ఇంటి నుంచే నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది.

కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో మూలకు చేరిన ప్లాంట్

బాధ్యత పట్టని ఏజెన్సీ...

'నాడు - నేడు' తొలివిడతలో భాగంగా అప్పటి వైకాపా ప్రభుత్వం కనిగిరి నియోజకవర్గం పరిధిలో 111; గిద్దలూరు నియోజకవర్గంలో దాదాపు 140 ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేసింది. పిల్లల సంఖ్య ఆధారంగా ఒక్కో ప్లాంట్‌కు రూ.70 వేలు నుంచి రూ.4 లక్షలు ఖర్చు చేసింది. ఓ ఏజెన్సీ ద్వారా వీటిని ఏర్పాటు చేశారు. వీరే పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చూడాల్సి ఉంది. ప్లాంట్ల ఏర్పాటు తర్వాత సదరు ఏజెన్సీ వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రారంభించిన కొద్ది రోజులకే అన్నీ మూలకు చేరాయి. బాగుచేయాలని వారికి ఫోన్ చేసినా స్పందన ఉండడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రస్తుతం కనిగిరి పరిధిలో 31, గిద్దలూరులో 15 వరకు పనిచేస్తున్నా... ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, దాతల చొరవతోనే అవి అందుబాటులోకి వచ్చాయి.

బాగు చేస్తేనే ప్రయోజనం...

ప్రస్తుతం ఎండల తీవ్రత పెరగడంతో పిల్లలు దాహార్తి తీర్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయులు, మరికొన్ని చోట్ల దాతల తోడ్పాటుతో డబ్బా నీటిని తెప్పిస్తున్నారు. ఆ అవకాశం లేని చోట విద్యార్థులు ఇంటి నుంచి సీసాలతో నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. లేదంటే బోరు నీటినే తాగాల్సి వస్తోంది. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం కావడంతో ఇది ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. జిల్లా యంత్రాంగం స్పందించి ఆయా ప్లాంట్లను అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది.

నమ్మండి ఇది పశువైద్యశాలే!

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామీణ పశు వైద్యశాల దుస్థితి ఇది. గ్రామానికి చెందిన మురుకుంట రామసుబ్బయ్య దాదాపు యాభై ఏళ్ల క్రితం పశు వైద్యశాల ఏర్పాటుకు స్వంతంగా పోటు భవనం నిర్మించి ఇచ్చారు. నేటికీ ఇక్కడే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు... కనీస నిర్వహణ లేక వరండాలోని పెంకులు పూర్తిగా పడిపోయి దూలాలు మిగిలాయి. లోపలి గది శ్లాబు పెచ్చులూడి పడుతోంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించేలా చూడాలని పోషకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవ వైభవం

గిద్దలూరు పట్టణం: నరవ గ్రామంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణం చేపట్టారు. అర్ధరాత్రి దాటిన తరువాత స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ ఈడుల చెన్నకేశవరెడ్డి దంపతులు, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పామూరు, న్యూస్‌టుడే: పడమర కట్టకిందపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ వాసుదేవరావు శుక్రవారం తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు పట్టీని పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. తెదేపా నాయకులు యారవ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు అల్పాహార సేవ

● ఈనాడు చొరవతో శ్యామల కాశిరెడ్డి వితరణ

కనిగిరి, న్యూస్‌టుడే: కంచర్లవారిపల్లి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు... 'ఈనాడు', డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అల్పాహారం అందజేశారు. సుమారు 150 మందికి ఎంఈవో నారాయణరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వీలుగా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న కనిగిరి, వెలిగండ్ల, పొదిలి తదితర ప్రాంతాల వారికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జి.హనుమంతరావు, టి.గురవయ్య, మణిరాజ్, రఘురామ్, గురుప్రసాద్, నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కంచర్లవారిపల్లి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఎంఈవో నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

కంభం, న్యూస్‌టుడే: కంభం నుంచి మార్కాపురం వైపు వెళ్తున్న ఆటోను వెనుకగా వచ్చిన కారు అధిగమించే క్రమంలో... ఒక్కసారిగా బ్రేకు వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. జంగంగుంట్ల పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్న ప్రమాదంలో తురిమెళ్ల గ్రామానికి చెందిన కొమరోలు ఈశ్వర్‌కు గాయాలయ్యాయి. కంభం 108 సిబ్బంది క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం మెరుగుపడితేనే గ్రామాలు బాగుంటాయని ఈవోఆర్డీ జయప్రకాశ్‌బాబు పేర్కొన్నారు. వేములపాడులో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. గృహస్థులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సిబ్బందికి అందజేయాలన్నారు. సచివాలయ పరిధిలో చేపడుతున్న సర్వేలపై సిబ్బందికి సూచనలు చేశారు. సర్పంచి కొండయ్య, స్థానికులు పాల్గొన్నారు.

కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

కళ తప్పి... చిక్కులు మిగిల్చి!

రాచర్ల మండలం ఆకవీడు గ్రామం మధ్యలోంచి వెళ్లే చెరువు కాలువ ఇది. నిండా వ్యర్థాలతో పూడిపోయింది. దీనికితోడు ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. దీంతో గత ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో కురిసిన వర్షాలకు అలుగు పారి వరద వెళ్లే దారిలేక... ప్రధాన రహదారిపైనే నెల రోజులకు పైగా నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాలువను బాగు చేయాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి శివనాగేశ్వరావు స్పందిస్తూ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రాచర్ల

కంభం చెరువును అభివృద్ధి చేయండి

గిద్దలూరు పట్టణం, కంభం - న్యూస్‌టుడే: ఆసియాలోనే అతి పెద్దదైన కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. అసెంబ్లీలో శుక్రవారం నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఆయన సతీమణి చెరువు నిర్మాణం చేపట్టారని వివరించారు. పర్యాటకంగా అభివృద్ధి చేస్తే కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పూడిక తీసి, కాలువలు బాగు చేస్తే ఆయకట్టులోని చివరి భూములకు సైతం నీరందుతుందని... సభ ద్వారా సంబంధిత మంత్రులకు విన్నవించారు.

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరులో వెలిగొండ ఆయకట్టు పెంచాలని వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరందించే ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంచాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు విన్నవించారు. వెలిగొండ పూర్తయితే గిద్దలూరు నియోజకవర్గం మీదుగా కడప జిల్లాకు జలాలు వెళ్తాయన్నారు. ఇక్కడ మాత్రం తక్కువ విస్తీర్ణానికే నీరందించేలా గతంలో ప్రతిపాదించారన్నారు. ఈ నేపథ్యంలో వర్షం మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న స్థానిక రైతులకు వెలిగొండ జలాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసి వసతులు కల్పించాలని... గిద్దలూరు రహదారులు భవనాలశాఖ అతిథిగృహం నూతన భవన నిర్మాణం, సగిలేరుపై చెక్‌డ్యాంలు, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్నతీకరించాలని విన్నవించారు. గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

గుంతలు.. సగమే మరమ్మతులు!

బేస్తవారపేట మండలం ఆర్.కొత్తపల్లి రహదారి నిండా గోతులతో అధ్వానంగా మారింది. దీంతో ఇటుగా కోనపల్లి లోయకు వెళ్లే సుమారు ఇరవై గ్రామాల ప్రజలు, వందలాది వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతుల్లో భాగంగా కొన్ని గుంతలు పూడ్చి మిగతా వదిలేయడంతో సమస్య నెలకొంది. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. రహదారులు, భవనాల శాఖ జేఈ పాపారావు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రీసర్వే తప్పిదాల పరిశీలన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ముండ్లపాడులో శుక్రవారం ఉదయం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో రీసర్వే జరిగిన సమయంలో వివరాల నమోదులో తప్పులు దొర్లాయి. ఆ మేరకే పాసుపుస్తకాలు వచ్చాయి. వీటిని సరిచేసేందుకు రైతుల నుంచి వివరాలు, ఆధారాలు సేకరించారు. అన్ని వివరాలు పరిశీలించి ఈకేవైసీ చేయించారు. తప్పులు లేకుండా కొత్త పాసు పుస్తకాలు మంజూరు చేస్తారని వీఆర్వో అరిగెల వెంకటరామయ్య తెలిపారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కంభం, న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో స్థానిక సహకార బ్యాంకు ఆధ్వర్యంలో శనగలు, కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం ప్రారంభిస్తారని పీఏసీఎస్ ఛైర్మన్ కేతం శ్రీనివాసులు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు.

నేడు

ఓటరు జాబితాల మ్యాపింగ్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద... ఓటర్ల జాబితా మ్యాపింగ్‌నకు శనివారం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.వెంకటశివరామిరెడ్డి తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఆయా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. మార్చి 7, 8 తేదీల్లోనూ ఈ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

చిన్నారికి అభినందన

కంభం, న్యూస్‌టుడే: యర్రబాలెం మోడల్ పాఠశాల మూడో తరగతి విద్యార్థిని నల్లబోతుల శ్రీలక్ష్మి తెలుగు, ఆంగ్లం పాఠాలు అనర్గళంగా చదవడంతో ఎస్‌సీఈఆర్‌టీ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు అబ్దుల్‌సత్తార్, శ్రీనివాసులుతో పాటు ప్రధానోపాధ్యాయుడు పత్తి రాజశేఖర్, ఉపాధ్యాయులు మనోహర్‌రెడ్డి, సునీల్ తదితరులు శుక్రవారం... బాలికను అభినందించి బహుమతులు అందజేశారు.

తౌషిక్ మృతిపై విచారణకు డిమాండ్

కనిగిరి, న్యూస్‌టుడే: సింగరాయకొండలోని నవోదయ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి తౌషిక్ మృతి ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కనిగిరి పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఘటనపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అనంతరం సీఐ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రెండుమూడు రోజుల్లో అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

దారి ఇలా... వెళ్లేదెలా?

కొండారెడ్డిపల్లి పంచాయతీ రసీదుపురం ఎస్సీకాలనీలో నిండా చిల్లచెట్లు పెరిగి సీసీ రోడ్డును కమ్మేశాయి. కాలనీలో ఉన్న మొత్తం నాలుగు దారుల పరిస్థితీ ఇలానే ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రోడ్లు సైతం పగుళ్లిచ్చాయని... గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని, కూటమి సర్కారైనా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులు చరవాణి వీడి పుస్తక పఠనం అలవరుచుకోవాలని కడప రామకృష్ణ మఠం కార్యదర్శి స్వామి అనుపమానంద మహరాజ్ పేర్కొన్నారు. మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో ఏ సమస్య తలెత్తినా ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థులు నిజాయతీగా, బాధ్యతగా మెలగాలన్నారు. వివేకానందుడి బోధనల పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధానీబాషా, ఉపాధ్యాయులు, మఠం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులతో రామకృష్ణ మఠం కడప కార్యదర్శి అనుపమానంద మహరాజ్

ఉత్సాహంగా వీడ్కోలు వేడుక

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో పెద్దిరాజు పేర్కొన్నారు. ముప్పాళ్లపాడు, వాలిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మాల కొండయ్య, రామ్మోహన్‌ల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలో మాట్లాడారు. పరీక్షలు రాసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ముందుగా సరస్వతీ పూజ నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంఈవో-2, రమణయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనరేటర్... కాస్త పట్టించుకోరూ!

విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు వీలుగా... అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో కనిగిరి తహసీల్దారు కార్యాలయానికి ఇచ్చిన రూ.80 వేల విలువైన జనరేటర్ ఇది. నిర్వహణ విషయంలో స్పష్టత కొరవడి ఇలా వదిలేయడంతో... ఎండకు ఎండి వానకు తడిచి తుప్పు పట్టి పనికిరాకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దానిని బాగుచేయించడమో లేదంటే తొలగించడమో చేయాలని పలువురు సూచిస్తున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

ప్రతిభ చాటిన పిల్లలకు పతకాలు

రాచర్ల, న్యూస్‌టుడే: ఆకవీడు జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువులో ప్రతిభ చాటి తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు పతకాలు అందించారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపాహారం పంపిణీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు... పూర్వ విద్యార్థి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఇమ్మడి తిరుపతయ్య శుక్రవారం అల్పాహారం సమకూర్చారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతుల్లో ఉన్న పిల్లలకు ఇబ్బంది లేకుండా ఈ చర్యలు తీసుకున్నారు. ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



(c) eenadu

మార్కాపురం
• మార్కాపురం • యర్రగొండపాలెం

మధ్యాహ్న భోజన మెనూ అమలు తప్పనిసరి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం, వెల్లంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రాంతీయ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఆ పాఠశాలల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. లైబ్రరీ సైన్సు ల్యాబ్‌ను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. జీఎల్ఎఫ్ఎన్ 75 రోజుల ప్రణాళిక గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంఈవోలు కె.తులసి, మల్లికార్జుననాయక్, టి.రాజశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

గిద్దలూరులో వెలిగొండ ఆయకట్టు పెంచాలని వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరందించే ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంచాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు విన్నవించారు. వెలిగొండ పూర్తయితే గిద్దలూరు నియోజకవర్గం మీదుగా కడప జిల్లాకు జలాలు వెళ్తాయన్నారు. ఇక్కడ మాత్రం తక్కువ విస్తీర్ణానికే నీరందించేలా గతంలో ప్రతిపాదించారన్నారు. ఈ నేపథ్యంలో వర్షం మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న స్థానిక రైతులకు వెలిగొండ జలాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసి వసతులు కల్పించాలని... గిద్దలూరు రహదారుల భవనాలశాఖ అతిథిగృహం నూతన భవన నిర్మాణం, సగిలేరుపై చెక్‌డ్యామ్‌లు, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్నతీకరించాలని విన్నవించారు. గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

పరీక్ష కేంద్రంలో విద్యార్థులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు చరిత్ర, వృక్షశాస్త్రం, వృత్తి విద్య సబ్జెక్టులను 54 మంది విద్యార్థులు శుక్రవారం పరీక్షకు హాజరయ్యారు. 67 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 13 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ వి.మహాలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

మార్కాపురంలో అవగాహన కల్పిస్తున్న సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు

మార్కాపురం: మార్కాపురం పట్టణ పరిధిలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు హెచ్చరించారు. శుక్రవారం మార్కాపురం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఖాళీ ప్రదేశాల్లో మద్యం తాగి పడేసిన సీసాలను తీసివేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. మార్కాపురంలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగిన వారు ఎక్కడపడితే అక్కడ సీసాలు పడేయడం వల్ల ప్రజలకు గాజు పెంకులు కాళ్లకు కుచ్చుకోని గాయాలపాలవుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా

వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్తు ఏఈ కిశోర్

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వేసవిలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు విద్యుత్తు ఏఈ కిశోర్ అన్నారు. శుక్రవారం పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామంలో ఆయన విద్యుత్తు వినియోగదారులతో సమావేశం నిర్వహించారు. వేసవిలో అధిక విద్యుత్తు వినియోగంతో వోల్టేజి సమస్యలు వస్తాయని, దీంతో ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయే పరిస్థితి వస్తుందన్నారు. సమస్యలు ఉన్న చోట విద్యుత్తు సిబ్బందికి తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు.

అటవీ ఉద్యోగిపై చెంచు గిరిజనుల దాడి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: నెక్కంటి రేంజ్ పరిధిలోని పెద్దారుట్ల బీట్ అధికారి మదన్‌మోహన్‌పై చెంచు గిరిజనులు దాడి చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. ఆయనకి, చెంచుగిరిజనుల మధ్య చిన్నపాటి వివాదం చోటు చేసుకోవడంతో వారి వద్ద ఉన్న కొడవలితో దాడి చేశారు. ఆయన పెద్దదోర్నాల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పట్టణ పరిధి పెరిగిందిగా!

◆ నూతన మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోదం

న్యూస్‌టుడే, మార్కాపురం

మార్కాపురం పట్టణ ముఖచిత్రం

మార్కాపురం పురపాలక సంఘం నూతన మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పట్టణ పరిధి పెరిగింది. మార్కాపురం కేంద్రంగా జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కేంద్రం రోజురోజుకు విస్తరిస్తోంది. పట్టణ శివారు ప్రాంతం సైతం విస్తరిస్తోంది. శివారు ప్రాంతాల్లో నివాసాలు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు ఊపందుకున్నాయి. పట్టణ పరిధిలోని పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, వివిధ రకాల సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు నివాసాల మధ్యలో ఉన్నాయి. వీటన్నింటినీ వేరు చేసేందుకు, ఒకే చోట ఒకే రంగం ఉండేందుకు కొత్త ప్రణాళికలు తయారు చేసి నూతన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ప్రభుత్వానికి పంపించడంతో ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించి జీవో 32ను విడుదల చేసింది. మార్కాపురం పురపాలక సంఘం పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం 22.85 చదరపు కిలోమీటర్లు ఉండగా, తాజాగా ప్రభుత్వం ఆమోదించిన మేరకు 52.68 చదరపు కిలోమీటర్లకు పెరిగింది.

◗ ప్రభుత్వం నూతనంగా ఆమోదించిన మాస్టర్ ప్లాన్‌తో క్రమబద్ధమైన పట్టణ అభివృద్ధి జరగనుంది. ఈ విధానంతో నివాస, వాణిజ్య, పరిశ్రమ, పచ్చని ప్రాంతాలు స్పష్టంగా విభజించనున్నారు. తద్వారా పట్టణం ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చెందుతుంది. ఇంటి నిర్మాణాలకు తగిన ప్రాంతాలు కేటాయించనున్నారు. దీంతో ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నివాస వసతులు అందుబాటులోకి రానున్నాయి. విశాలమైన రహదారులు, సరైన ట్రాఫిక్ నిర్వహణతోపాటు పార్కింగ్ సదుపాయాలతో కూడిన ప్రయాణం సులభతరం కానుంది. గ్రీన్ బెల్ట్, పార్కులు, జలాశయాల రక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. డిజిటల్ మ్యాపింగ్, స్పష్టమైన జోనింగ్‌తో అక్రమ నిర్మాణాలపై కఠిన నియంత్రణ ఉంటుంది. వాణిజ్య, పరిశ్రమల ప్రాంతాల అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. తాగునీరు, విద్యుత్తు, మురుగునీటి వ్యవస్థలు మెరుగుపడనున్నాయి. వైద్యశాలలతో పాటు

పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రత్యేక ప్రాంతాలు కేటాయించనున్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని పట్టణ విస్తరణకు అవకాశం ఉండడంతోపాటు నివాస, వాణిజ్య, పారిశ్రామిక జోన్లు ఏర్పాటవుతాయి.

నూతన ప్లాన్‌తో అభివృద్ధికి ఊతం

ప్రభుత్వం ఆమోదించిన నూతన మాస్టర్ ప్లాన్‌తో పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు పట్టణ శివారులో, వాణిజ్య సముదాయాలన్నీ ఒకే చోట ఉంటాయి. రహదారులు విస్తరణతోపాటు పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

– డి.వి.ఎస్.నారాయణరావు, కమిషనర్

2న మహా ధర్నా విజయవంతానికి పిలుపు

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకుడు అన్వర్

మార్కాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల వేతనాల పెంపుకై మార్చి 2న విజయవాడలో మహా ధర్నాను నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ అన్వర్ తెలిపారు. మార్కాపురంలో శుక్రవారం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేట్టారు. ఈ దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విజయవాడ నగరంలో లక్ష మందితో మహా ధర్నా చేస్తున్నామని ఆ ధర్నాలో మార్కాపురం జిల్లాలోని అంగన్‌వాడీలు అందరూ తప్పనిసరిగా పాల్గొన్నాలని ఆయన పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల చేయాలన్నారు. కనీస వేతనం రూ.28 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాల నాగయ్య, నాగరాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎస్.లక్ష్మి, అంజలి, ప్రభావతి, రమా, మల్లీశ్వరి, హెబ్సిబా, హెలెన్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డు ఇలా.. గమ్యం చేరేదెలా?

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: 565 జాతీయ రహదారిపై కనిగిరి-దొనకొండ, ఒంగోలు- మార్కాపురం సమీపంలో కొనకనమిట్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన కిలో మీటరు బోర్డులో అక్షరాలు కనిపించడం లేదు. దీంతో కనిగిరి నుంచి కర్నూలు ప్రాంతానికి వెళ్లే వాహనదారులు దారి తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బోర్డులో అక్షరాలు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల మండలంలోని సలనూతల గ్రామంలో కాలువలు లేక వీధుల్లోనే మురుగు నిలిచి అవస్థలు ఎదుర్కొంటున్నాం. సమస్యను పరిష్కరించగలరు. - వెంకటయ్య, స్థానికుడు.
✓: ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే కాలువలు ఏర్పాటు చేస్తాం.
– శ్రీదేవి, ఈవోపీఆర్డీ.

?: మండలంలోని సిద్ధవరం పంచాయతీ చేరెడ్డిపల్లె గ్రామానికి పైపులైను ఏర్పాటు చేయలేదు. సాగర్ నీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – బ్రహ్మయ్య, స్థానికుడు
✓: ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే సమస్యను పరిష్కరిస్తాం.
జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ

?: మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వ్యాప్తి అధికంగా ఉంది. సమస్య పరిష్కరించగలరు.
– వెంకటేశ్వర్లు, పెద్దనాగులవరం గ్రామం.
✓: పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. – గురువులు, పంచాయతీ కార్యదర్శి.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

?: చింతల అగ్రహారంలో మురుగు కాలువలు లేకపోవడంతో రహదారిపైకి మురుగు నీరు ప్రవహిస్తుంది. సమస్యను పరిష్కరించగలరు.
– వెంకటరెడ్డి, చింతల అగ్రహారం
✓: ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.
– భ్రమరాంబిక, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, దోర్నాల

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

?: యల్లారెడ్డిపల్లె గ్రామంలో బీసీ కాలనీలో రెండు వీధుల్లో తాగునీరు రావడంలేదు. సమస్యను పరిష్కరించగలరు.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు.
✓: పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాం. జడ్‌సన్‌పాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ.

తర్లుపాడు, న్యూస్‌టుడే

?: మంగళకుంట నుంచి కలుజువ్వలపాడు వెళ్ల రహదారిలో 200 మీటర్ల రోడ్డు ముళ్లపొదలతో నిండిపోయింది. – రవి, మంగళకుంట
✓: గ్రామసర్పంచితో చర్చించి రహదారిపైకి వచ్చిన ముళ్ల చెట్లను త్వరలోనే తొలగిస్తాం.
– వీరబ్రహ్మాచారి, పంచాయతీ అధికారి, మంగళకుంట.

మలుపులు... ప్రమాద నిలయాలు

మండలంలోని భూపతిపల్లె గ్రామంలో గుండ్లకమ్మనదికి సమీపంలో భారీ మూలమలుపు ఉంది. తర్లుపాడు- కంభం ప్రధాన రహదారిలో ఈ మూలమలుపు ఉండటంతో వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే మార్కాపురం

బాబోయ్.. వానరాల గుంపు

తర్లుపాడు మండలంలోని మీర్జాపేట, నాగెళ్లముడుపు, ఉమ్మారెడ్డిపల్లి, చెన్నారెడ్డిపల్లి, గొల్లపల్లి, రోలుగుంపాడు, తాడివారిపల్లి తదితర గ్రామాల పరిధిలో అడవి భూమి ఎక్కువగా ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అధిక సంఖ్యలో కుక్కలను, కోతులను ఇక్కడ వదిలి పోతున్నారు. అవి వ్యవసాయ పంటల్లో పైర్లు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో మహిళలపై కుక్కలు, కోతులు దాడి చేస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గరవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోతులను, కుక్కలను ఆయా గ్రామాల నుంచి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తర్లుపాడు

రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శేషసేనారెడ్డి

మార్కాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా నూతన అధ్యక్షుడిగా యేర్వ శేషసేనారెడ్డి నియమితులైనట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నరేష్‌కుమార్‌రెడ్డి, టి.గోపాల్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డి సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రెడ్డి సంఘంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎండకు ఎండి.. వానకు తడిసి!

మార్కాపురం రైల్వేస్టేషన్ వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో షెడ్‌లు లేకపోవటంతో వాహనాల టైర్లు, బాటరీలు వేడెక్కి పాడవుతున్నాయని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 'అమృత్ భారత్ పథకం' ద్వారా స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నా, పార్కింగ్ షెడ్‌లకు పట్టించుకోవటం లేదు. పార్కింగ్ ఫీజుల వసూళ్లపై పెట్టిన శ్రద్ధ గుత్తేదార్లు వాహనాల రక్షణపై పెట్టడం లేదు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు, పార్కింగ్ గుత్తేదారులకు మరమ్మతులు చేయాలని ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు. మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే

భోజన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న భద్రత డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు షేక్షావలీ

పేదలకు ఆహారం అందజేత

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రంజాన్ నెల పురస్కరించుకుని భద్రత డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు షేక్ షేక్షావలీ శుక్రవారం పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో పేదలకు సాయమందించడంలో భాగంగా 300 మందికి భోజనం అందించినట్లు ఆయన తెలిపారు.

క్రీడలతో మానసిక వికాసం

చదరంగం విజేతలకు బహుమతులు అందజేస్తున్న అగ్నిమాపక అధికారి రామకృష్ణ

మార్కాపురం, న్యూస్‌టుడే: క్రీడలు శరీరకంగా దోహదం పడుతాయని మార్కాపురం అగ్నిమాపక శాఖ అధికారి రేగలడ్డ రామకృష్ణ అన్నారు. మార్కాపురంలో శుక్రవారం జిల్లా చదరంగం యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సీనియర్ ఓపెన్ కేటగిరిలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 11మంది పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా మార్కాపురంకు చెందిన కాలంగి చెన్నయ్య, ద్వితీయ స్థానంలో నూతలపాటి వీరయ్య, తృతీయ స్థానంలో కనిగిరికి చెందిన కొమరాల శ్రీనివాసులు, నాల్గవ స్థానంలో మార్కాపురంకు చెందిన పి.బసవేశ్వరరావులు నిలిశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మార్కాపురం అగ్నిమాపకశాఖ అధికారి రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.వీర, ఆర్.ఆదిలక్ష్మి, ఆర్బిటర్‌గా షేక్ అబ్దుల్ నబీ వ్యవహరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం త్రిపురాంతకం మండలం రాజుపాలెం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని వెల్లంపల్లికి చెందిన దూదేకుల సిద్దయ్య ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనిలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను రాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృతి..

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం మండలం పందివానిపల్లెలో వీధి కుక్కల దాడిలో 11 గొర్రెలు, పొట్టేలు పిల్లలు మృతి చెందాయి. వీటి యాజమానులు బత్తుల బొర్రయ్య, అంజయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి వద్ద కట్టేసి ఉండగా ఉదయం వీధి కుక్కలు గుంపులుగా వచ్చి ఒక్కసారిగా దాడి చేసి చంపేశాయి. గ్రామంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు వీటిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

అల్పాహారం అందజేస్తున్న దాతలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 185 పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వీరికి అల్పాహారం అందించేందుకు దాత ముందుకొచ్చారు. పట్టణానికి చెందిన గుత్తేదారు గ్రంధిశిల సూర్యం సోదరులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయ్యేవరకు అల్పాహారం అందజేసేందుకు ముందుకొచ్చినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్కే.ఖాసీం శుక్రవారం తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు దాతలను అభినందించారు.

అధ్వానంగా రహదారి

రహదారిపై తేలిన కంకర రాళ్లు

అసానాబాద్ గ్రామానికి వెళ్లే రహదారి కంకర రాళ్లతో అధ్వానంగా తయారైంది. కర్నూలు-గుంటూరు రహదారి నుంచి 1.5 కి.మీల దూరంలో ఉన్న ఆ గ్రామానికి గత తెదేపా ప్రభుత్వం ఆ రహదారికి నిర్మాణ పనులు చేపట్టారు. కంకర రాళ్లు ఎక్కువగా ఉండటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. –పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

మార్కాపురం గ్రామీణం: ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతి(ఐఆర్)ని జూన్ 2024 నుంచి ప్రకటించాలని మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఎస్కే నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి ఆనందరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. 11వ పీఆర్సీ బకాయిలు కూడా ఇంకా ఉద్యోగుల ఖాతాల్లో జమకాలేదని, 12వ పీఆర్సీ సమయం కూడా రెండు సంవత్సరాలు దాటినా ఇంకా ప్రకటించకపోవడం విడ్డూరమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే అందించాలన్నారు. అనంతరం ఆయా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉప తహసీల్దారు శ్రీనివాసులుకు అందించారు. **పొదిలి, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.తిరుమల అన్నారు. శుక్రవారం పొదిలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు.. ఉద్యోగుల సమస్యలు ఎన్ని ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, 30 శాతం ఐ.ఆర్. ప్రకటించాలని, ఉపాధ్యాయ పెన్షనర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం తహసీల్దారు కార్యాలయంలో డీటీ శ్రీనివాసులుకు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

వేతనాల కోసం కార్మికుల ధర్నా

నగర పంచాయతీ ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

పొదిలి, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. అధికారులు కార్మికులకు పండుగ రోజుల్లో కూడ వేతనాలు చెల్లించకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వారి కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. అధికారులు వేతనాలు చెల్లించకపోతే మార్చి 5 నుంచి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండపై అసత్యాలు తగవు'

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టుకు తెదేపా ప్రభుత్వం తప్ప మరెవరూ నిధులు ఖర్చు చేయలేదని ముఖ్యమంత్రి చెప్పడం సరికాదని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ కన్వీనర్ అన్నా రాంబాబు పేర్కొన్నారు. జవహర్‌నగర్‌కాలనీలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తే తామూ స్వాగతిస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్రీహోల్డ్ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటే తప్పుపట్టడం సరికాదన్నారు. ఆ మాటున ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవచ్చన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు బానప రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. నా క్లయింట్ M/s. SPP Estates and Projects Pvt. Ltd., విజయవాడ వారు మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం, ఇసుక త్రిపురవరం గ్రామం యందు యర్రగొండపాలెం S.R.O.యందు రిజిస్టర్ కాబడియున్న డాక్యుమెంట్ నెం. 1296/2015, 1225/2022 & 4543/2022, 1895/2014, 1297/2015, 6738/2019 ద్వారా చల్లా రమేష్, గుత్తా సునీత, పెద్ది అనసువర్చల, గుత్తా వెంకటేశ్వర్లు వారి పేర్లపై సర్వే నెం. 704-2A యందు 2 A.C., 699-2 యందు 5 A.C., 703-1 యందు 5.41 A.C. , 703-2 యందు 5.42 A.C. , 717-1 యందు 3 A.C. , 717-2 యందు 0.19 A.C. వెరశి 21.02 A.C. విస్తీర్ణముగా ఉన్న మెట్ట భూమిని పై వారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నా క్లయింట్ నిర్ణయించుకున్నారు. పై ఆస్తి మీద ఎవరేని వ్యక్తి(లు), సంస్థ(లు) లేదా ఎవరికైనా హక్కు, టైటిల్, క్లయిమ్ లేదా ప్రయోజనం ఉన్నా లేదా వాటిని కలిగియున్నట్లు ప్రకటిస్తున్నా, వారు 7 రోజుల్లోగా తమ క్లెయిమ్(లు)కు మద్దతుగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. సదరు గడువు ముగిసిన తర్వాత అందిన ఎట్టి క్లయిములు అంగీకరించబడవు. మరియు సదరు లావాదేవీలకు ఎలాంటి అక్షేపణలు లేవని భావించబడును. మరియు నా క్లయింట్ పైన తెలిపిన యజమానితో పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన సదరు కొనుగోలు వ్యవహారంలో ముందుకు సాగుతాము.

సం/- పులి శ్రీనివాసరావు, అడ్వకేట్
డోరు నెం. 41-20/5-58, కల్పన ప్రింట్స్ రోడ్డు, కృష్ణలంక, విజయవాడ-520 013, సెల్: 95535 27999.

(c) eenadu

నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాధించిన నైపుణ్యాలు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు ఎంతో దోహదపడతాయని జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో బీకాం విద్యార్థులకు నిర్వహించిన పైథాన్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో పైథాన్ ప్రోగ్రామింగ్‌కు ఉన్న ప్రాధాన్యత వివరించారు. ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, డీన్ ఆఫ్ అకాడమిక్ ప్రగతిరెడ్డి, ప్రిన్సిపల్ కేడీవీ సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అధికారులు డా.యూవీ ఎస్ కుమార్, సంపత్‌కుమార్ ఉన్నారు.

స్మార్ట్ ఆర్సీ కార్డు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్(డీఎల్) కార్డులను పంపిణీ చేసేందుకు 'కూటమి' ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు రవాణాశాఖ చర్యలు చేపట్టింది.

● ఒక్కో కార్డుకు రూ.200 ఫీజుతో పాటు, పోస్టల్ పంపేందుకు రూ.35 కలిపి రూ.235 చొప్పున ఖర్చు అవుతోంది. గత వైకాపా సర్కారు బకాయిలు చెల్లించకపోవడంతో గుత్తేదారు సంస్థ స్మార్ట్ కార్డుల సరఫరా ఆపేశారు. 2023-24 నుంచి అసలు స్మార్ట్ కార్డులు జారీ విధానమే మరిచిపోయారు. దీంతో లక్షల సంఖ్యలో కార్డులు పెండింగ్ ఉండేవి.

● కూటమి అధికారంలోకి వచ్చాక స్మార్ట్ కార్డుల జారీ చేయాలని నిర్ణయించారు. 2024 అక్టోబరు 1 నుంచి రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్సులు పొందిన వారికి ఆర్సీ, డీఎల్ స్మార్ట్‌కార్డులు ఇచ్చేందుకు ఫీజులు వసూలు చేయడం ఆరంభించారు.

● చిప్ ఉన్న స్మార్ట్ కార్డులోని డేటా తెలియాలంటే చిప్ రీడర్లు కావాలి. రవాణా శాఖ వాటిని కొనుగోలు చేయలేదు. చిప్ లేని, క్యూఆర్ కోడ్‌తో కూడిన కార్డుల్లో కేంద్ర రవాణా శాఖకు చెందిన వాహన్, పరివాహన్ పోర్టల్‌తో లింక్ కావడంతో అప్‌డేట్ సమాచారం ఉంటుంది. చిప్‌తో కూడిన ఒక్కో కార్డుకు రూ.57, ప్రింటింగ్, పోస్టల్ ఖర్చులు కలిపి మొత్తం రూ.115 వరకు అవుతుంది. అదే క్యూఆర్ కోడ్‌తో ఉండే కార్డులకు రూ.72 అవుతోంది. దీంతో క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులే ఇవ్వాలని నిర్ణయించారు.

2023-24 నుంచి పెండింగ్ ఉన్నవి

కార్డులు	నంద్యాల	కర్నూలు
ఆర్సీ	80,017	40,000
డీఎల్	41,870	40,000

గురుకులం పిలుస్తోంది

● ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు
● ఉమ్మడి జిల్లాలో ఏకైక కళాశాల

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఆర్ఈఐఎస్) నిర్వహణలో ఉన్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది. ఏపీఆర్‌జేసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేవతి తెలిపారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

● బనవాసిలోని కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ కోర్సులకు కలిపి 130 సీట్లు ఉన్నాయి.. కార్పొరేట్ తరహాలో బోధన సాగుతోంది. విద్యార్థులకు జేఈఈ, నీట్ పరీక్షల సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

● దరఖాస్తు చేసుకొన్న వారికి ఏప్రిల్ 24వ తేదీన మధ్యాహ్నం 2:30- 5:00 గంటల సమయంలో ప్రవేశ పరీక్ష ఉంటుంది.. అందులో సాధించిన మెరిట్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. వెబ్‌సైట్ https://aprs.apcfss.in లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

2025-2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31వ తేదీ గడువు ఉందన్నారు.

ఇస్రోకు వెళ్లొద్దాం పదండి

● తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవకాశం

విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం.. రాకెట్ల తయారీ.. ఉపగ్రహాల నమూనా.. శాస్త్రవేత్తలతో ముఖాముఖి.. రిమోట్ సెన్సింగ్.. డీప్ స్పేస్ నెట్‌వర్క్.. రేడియో టెలిమెట్రి ట్రాకింగ్.. స్పేస్‌ప్రోబ్స్, రోవర్లు, ల్యాండర్లు, గ్రహాల మినరాలజీ మ్యాపింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్ణయించింది. యంగ్ సైంటిస్ట్ పేరుతో యువ విజ్ఞాని (యువికా 2026) పేరుతో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆహ్వానం పలుకుతోంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ప్రయాణ, భోజన వసతి సౌకర్యాలు ఇస్రో ఉచితంగా కల్పించనుంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

● **అర్హత:** 2026 జనవరి ఒకటి నాటికి 8వ తరగతి ఉత్తీర్ణులై తొమ్మిదో తరగతిలో చదువుతున్న విద్యార్థులై ఉండాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1173 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉండగా.. ఇందులో 72,440 మంది విద్యార్థులు తొమ్మిదో తరగతి అభ్యసిస్తున్నారు.

● **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ క్విజ్, ఎనిమిదో తరగతి మార్కులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వైజ్ఞానిక ప్రదర్శనలు, క్రీడల్లో ప్రతిభ చూపడం తదితర అంశాల ఆధారంగా ఎంపిక ఉంటుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తారు. ఎంపికైన విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరు అంతరిక్ష కేంద్రాలకు వెళ్లే అవకాశం కల్పిస్తారు.

● **శిక్షణ సమయం:** 2026 మే 11 నుంచి 22వ తేదీ వరకు.

● **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ:** మార్చి 31.

● **ఎంపిక జాబితా విడుదల:** మొదటిది ఏప్రిల్ 13, రెండోది ఏప్రిల్ 20.

● **వెబ్‌సైట్ చిరునామా:** www.isro.gov.in

● **శిక్షణ కేంద్రాలు:** బెంగళూరు, తిరువనంతపురం, శ్రీహరికోట, అహ్మదాబాద్, హైదరాబాద్, షిల్లాంగ్, జోధ్‌పుర్, దేహ్రాదూన్, మహేంద్రగిరి.

గంగకు గండ్లు

■ మరమ్మతులకు నోచుకోని అండర్ టన్నెళ్లు

నంద్యాల పట్టణం, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: అండర్ టన్నెళ్ల మరమ్మతులు అటకెక్కడం తెలుగు గంగ కాలువకు శాపంగా మారింది. ఈ కాలువ పూర్తిగా నల్లమల అడవిలో ఉంటుంది. అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు ప్రధాన కాలువ మీదుగా కిందకు వెళ్లేందుకు ఇవి సాఫీగా వెళ్లడానికి అండర్ టన్నెళ్లు నిర్మించారు. వీటి మరమ్మతులు, ఆధునికీకరించేందుకు ప్రధాన కాలువ లైనింగ్ పనుల్లోనే నిధులను కేటాయించారు. కానీ నాలుగేళ్ల క్రితం పనులు చేసిన గుత్తేదారు సంస్థ వీటిని పక్కన పెట్టి కేవలం లైనింగ్ పనులపైనే దృష్టి సారించింది.

తెలుగు గంగ ప్రధాన కాల్వ 8.6 కి.మీ వద్ద నిర్వహణకు నోచుకోని అండర్ టన్నెల్

మట్టి కరిగి.. గండి పడి

● వెలుగోడు రిజర్వాయరు 0 కి.మీ నుంచి 91 కి.మీ వరకు మొత్తం 37 బ్లాక్‌ల పరిధిలో 73 అండర్ టన్నెళ్లు ఉన్నాయి. రాతితో నిర్మించిన వాటి చాలా వరకు దెబ్బతిన్నాయి. రాళ్లను తొలగించి మట్టితో నిర్మాణాన్ని పటిష్ఠం చేసి ఆ తర్వాత సిమెంట్ లైనింగ్ చేయాలి. కానీ గుత్తేదారు సంస్థ కేటాయించిన పనుల్లో 18 అండర్ టన్నెళ్ల ఆధునికీకరించాల్సి ఉండగా ఒక్క పనీ చేయలేదు.

● పాత కట్టడాల్లో మట్టి కరిగిపోయి నిర్మాణం దెబ్బతిని వరద సమయంలో ఆకృతిని దెబ్బతీశాయి. వర్షపు నీరు ప్రధాన కాలువలోకి చేరుతున్న క్రమంలో లైనింగ్ కోతకు గురైంది. కట్టలు తెగి గండ్లు పడుతున్నాయి. ఈ క్రమంలోనే 8వ కి.మీ నుంచి 9వ కి.మీ వరకు 20 రోజుల వ్యవధిలోనే రెండు గండ్లు పడ్డాయి.

పూర్తిగా దెబ్బతిన్నాయి

● తెలుగు గంగ వెంట అటవీ మార్గంలోనే అండర్ టన్నెళ్లు ఉన్నాయి. వెలుగోడు రిజర్వాయరు 0 కి.మీ నుంచి 91 కి.మీ వరకు మొత్తం 37 బ్లాక్‌ల పరిధిలో 73 అండర్ టన్నెళ్లు ఉన్నాయి. వీటిలో 30 టన్నెళ్ల వరకు పూర్తిగా దెబ్బతిన్నాయి.

● బ్లాక్ నంబరు 3 వద్ద 5.540 కి.మీ వద్ద తొలుత అండర్ టన్నెల్ నిర్మించారు. 6.415 కి.మీ నుంచి 6.985కి.మీ వరకు మూడు, బ్లాక్ నంబరు 4లో 7.68 కి.మీ నుంచి 9వ కి.మీ వరకు మూడు, బ్లాక్ నంబరు 5లో 16.625 కి.మీ వరకు ఐదు, బ్లాక్ నంబరు 6, 7లలో 18.150 కి.మీ వరకు నాలుగు అండర్ టన్నెళ్లు ఉన్నాయి. వీటిని 30 ఏళ్ల క్రితం వీటిని రాయితో నిర్మించారు. ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని చోట్ల గేట్లు పనిచేయడం లేదు.

పట్టించుకోని గుత్తేదారు

● తెలుగుగంగ ప్రధాన కాలువ లైనింగ్ పనులు జరిగిన 0 నుంచి 18.20 కి.మీ వరకు 18 అండర్ టన్నెల్స్ ఉన్నాయి. గుత్తేదారు సంస్థ రూ.547.18 కోట్లకు ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం కుదుర్చుకొంది.

● అండర్ టన్నెళ్ల నిర్మాణానికి సగటున ఒక్కో దానికి రూ.50 లక్షల వ్యయం కాగా.. మరమ్మతులు, ఆధునికీకరణకు సగటున రూ.20 లక్షల వరకు అంచనా వేసి నిధులు మంజూరు చేశారు.

● మొదట అండర్ టన్నెల్ పనులు చేసి ఆ తర్వాత మిగతావి చేయాల్సి ఉండగా పట్టించుకోలేదు. కేవలం లైనింగ్ పనులు చేసుకుంటూ పోయారు.

● 18 కి.మీల పొడవునా లైనింగ్ జరిగిన ప్రాంతంలో పలు చోట్ల వాగులు, వంకలు ఉన్నాయి. వీటి ద్వారానే పదుల సంఖ్యలో చెరువులు నిండుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని పనులు చేయించాల్సిన టీజీపీ అధికారులు గుత్తేదారులకే వంత పాడటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

వైభవంగా మల్లన్న స్వర్ణ రథోత్సవం

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీమల్లికార్జున స్వామికి విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో వేకువజామున శ్రీస్వామివారి మూలమూర్తికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం రథశాల వద్ద శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులు కొలువుదీర్చిన స్వర్ణ రథాన్ని పూలమాలలతో ముస్తాబు చేశారు. అర్చకులు స్వామిఅమ్మవార్లకు మంగళహారతులు సమర్పించి పూజలు జరిపారు. భక్తజనం శివనామ స్మరణలతో గంగాధర మండపం వద్ద నుంచి నంది మండపం వరకు స్వర్ణ రథోత్సవం శోభాయమానంగా నిర్వహించారు. పూజల్లో హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు, దేవస్థానం ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

సమ్మోహనం.. జగన్మోహన రూపం

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రహ్లాదవరద స్వామి జగన్మోహన రూపంలో దర్శనమిచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున మోహినీ అలంకరణలో స్వామి పల్లకిలో బయలుదేరారు. ఊరేగింపులో భాగంగా మఠానికి చేరుకున్న స్వామిని పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ మొదటి పూజ చేశారు. అక్కడి నుంచి స్వామి మేళతాళాలతో ఊరేగుతూ ఛత్రవట నృసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణలు పఠిస్తూ రెండో పూజ జరిపారు. ప్రహ్లాద కైంకర్య సభ్యులు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంత స్వామిని కొలువుదీర్చారు. ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఇంటికి చేరుకున్న స్వామికి కుటుంబ సమేతంగా స్వామిని ఆరాధించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు ఆలయ ఆవరణలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం జరిపారు. రాత్రి విశేష అలంకరణలో ప్రహ్లాదవరద స్వామి శరభవాహనంపై విహరించారు. ఎగువ అహోబిలంలో ఉదయం జ్వాలా నృసింహస్వామిని వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకిపై కొలువుదీర్చి ఉత్సవం జరిపారు. రాత్రి విశేష అలంకరణలో జ్వాలా నృసింహస్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువుదీరి ఆలయ పుర వీధుల్లో ఊరేగారు.



మోహినీ అలంకరణలో ప్రహ్లాదవరదస్వామి

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

ఉత్సవాల్లో కీలక ఘట్టమైన స్వామి కల్యాణోత్సవం ఎగువ అహోబిలంలో శనివారం రాత్రి జరగనుంది. జ్వాలా నృసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవారికి కల్యాణం నిర్వహించనున్నారు. మార్చి 1వ తేదీ రాత్రి దిగువ అహోబిలంలో కల్యాణోత్సవం ఉంటుంది. విద్యుద్దీపాలతో అలంకరించడంతో ఆలయ గోపురం, తిరువీధులు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

కూలిన గోడ.. దాగిన మృత్యువు

బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : డోన్ నియోజకవర్గ పరిధిలో పలు ప్రాతాల్లో పలు రహదారుల్లో మలుపులు మృత్యు కేంద్రాలుగా మారాయి. బేతంచెర్ల-బగానపల్లి, వెల్దుర్తి, బుగ్గానిపల్లె రైల్వేస్టేషన్ సమీపంలోని మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా ఉన్నాయి. ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో నాపరాయి, రంగురాళ్ల గనులు విస్తారంగా ఉన్నాయి.

● పలుకూరు, రామకృష్ణాపురం, మీరాపురం తదితర ప్రాంతాల నుంచి నాపరాయి, రంగురాళ్లను ట్రాక్టర్లు, లారీల్లో బేతంచెర్లకు తరలిస్తుంటారు. వీటితో పాటు ఈ మలుపుల్లో బనగానపల్లి, తాడిపత్రి, కోవెలకుంట్ల, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల నుంచి కర్నూలుకు వాహనాలు వెళ్తుంటాయి. ప్రమాదవశాత్తు మలుపుల్లో వచ్చిపోయే వాహనాలు కనపడక పోవడంతో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలు లేకపోలేదు. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది కార్మికులు, ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురై మృతిచెందారు.

● బేతంచెర్ల- బనగానపల్లి రహదారిలోని మలుపుల్లో సరైన సూచికలు, బోర్డు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నాపరాయి ట్రాక్టర్లు, లారీలు, బస్సులు ఈ రహదారిలో నిత్యం వెళ్తుంటాయి. మలుపుల్లోని నాగిరెడ్డి బద్దె మలుపు వద్ద గతంలో నాపరాయి లారీ బోల్తాపడిన ఘటనలో 13 మంది మృతి చెందిన సంఘటన ఉంది. మలుపులు లేకుండా వంతెన రహదారి నిర్మిస్తే కొంతమేర ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

బేతంచెర్ల శివారు గొర్లగుట్ల సమీపంలో ప్రమాదకర మలుపులు

● బేతంచెర్ల- సిమెంట్‌నగర్, సిమెంట్‌నగర్-తమ్మరాజుపల్లె వెళ్లే రహదారిలో మలుపులు అధికంగా ఉన్నాయి. ఈ మలుపుల్లో ప్రమాదాల నియంత్రణ కోసం నిర్మించిన రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. ప్రమాద సూచికలు సైతం విరిగిపోయాయి.

● ప్యాపిలి మండలంలోని నేరేడుచెర్ల- రాచర్లకు వెళ్లే దారిలో ప్రమాదకర మలుపులున్నాయి. వాహనాలు అతివేగంగా వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇక్కడ రక్షణ గోడలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

● ప్యాపిలి మండలంలోని చిగురుమాను మెట్ట-గోపాలనగరం రహదారిలో రక్షణ గోడ శిథిలమైంది. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరిచినా, పట్టు తప్పినా లోయలో పడే ప్రమాదం ఉంది.

● డోన్ మండలంలోని ధర్మవరం నుంచి కన్నపకుంట, కమలాపురం గ్రామాలకు వెళ్లే రహదారిలో మలుపులు ఎక్కువగా ఉన్నాయి.

ఉపాధి పలుకులు.. తేనెలొలుకు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పోషక విలువలు అధికంగా ఉన్న తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.. కిలో రూ.వందల్లో ధర పలుకుతోంది.. రైతులు, గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తున్నారు... పూలు, పండ్లు, కూరగాయలు సాగు చేస్తున్న రైతులు, గ్రామీణ యువత కొద్దిపాటి శ్రమ, పెట్టుబడితో ప్రారంభించి మంచి ఆదాయం పొందొచ్చు. తేనెటీగల పెంపకానికి పొలం ఉన్న రైతులు మాత్రమే కాకుండా కౌలు రైతులు, కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లోనూ పెంచేందుకు అనువైన ప్రదేశాలని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

● వసతితో పాటు భోజనం ఉచితంగా వారం రోజుల పాటు అందజేస్తారు. ప్రస్తుతం 25 మందికి శిక్షణ ఇస్తున్నారు. వీరంతా ఉమ్మడి కర్నూలు, వైఎస్సార్ కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన వారు. శిక్షణ తీసుకోవడానికి ఆసక్తి ఉన్న వారు 807 442 0092 నంబరులో సంప్రదించొచ్చు.

భవిష్యత్తులో ఉపయోగం

– నీరజ, బీఎస్సీ విద్యార్థిని

తిరుపతిలో బీఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్నా. మా సొంతూరు తట్టినేరిలో ఎకరం పొలం ఉంది. తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి పొందవచ్చని తెలుసుకున్నా. తేనెటీగల పెంపకంపై అవగాహన పెంచుకుని రైతులను చైతన్యవంతులు చేయాలని శిక్షణ తీసుకుంటున్నా. ఈ శిక్షణ నాకు భవిష్యత్తులోనూ ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నా.

అదనపు ఆదాయానికి అవకాశం

– స్వామి, చనుగొండ్ల

నాకున్న మూడెకరాల పొలంలో దానిమ్మ సాగు చేశా. పండ్ల తోటలో తేనెటీగల పెంపకం చేపట్టాలనుకున్నా. కల్తీ లేని తేనెకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దీని ద్వారా అదనంగా ఆదాయం పొందవచ్చునని భావిస్తున్నా. తేనెటీగలు ఉంటే పండ్ల దిగుబడి పెరుగుతుంది.

వీధిరాతింతే.. దీపాలు వెలగవంతే

■ శివారు కాలనీల్లో కారుచీకట్లు

ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల పురపాలికలు, డోన్ పట్టణం, కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పురపాలక సంఘాల్లో నిర్వహణ "గాలిలో దీపం"లా మారింది. 2014-19లో తెదేపా అధికారంలో ఉండగా ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు. నిర్వహణ బాధ్యతలు ఈఈఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్)కు అప్పగించారు. ఏడేళ్ల కాలపరిమితితో ఒప్పందం చేసుకొన్నారు. అధికారంలోకి వచ్చిన వైకాపా బిల్లులు చెల్లించకపోవడంతో సదరు సంస్థ తప్పుకొంది. పట్టణ వీధుల్లో కారుచీకట్లు కమ్ముకొన్నాయి.

బిల్లులు చెల్లించని గత సర్కారు

● ఎల్ఈడీ దీపాల నిర్వహణకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెదేపా హయాంలో రూపొందించారు. ఇది అందుబాటులోకి వస్తే ఒక చోట కూర్చుని దీపాలు వెలిగించడం, ఆర్పివేయడం వంటివి చేయొచ్చు. ఎక్కడెక్కడ వెలగడం లేదో గుర్తించి సమస్య పరిష్కరించే విధానం అమలు చేయాలని భావించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన ప ట్టించుకోలేదు. గుత్తేదారు సంస్థకు సకాలంలో బిల్లులు చెల్లించలేదు.

పురపాలిక	వార్డులు	దీపాలు
కర్నూలు	52	27,345
నంద్యాల	42	10,367
ఆదోని	42	9,900
ఎమ్మిగనూరు	34	5,926
డోన్	32	4,943

● కాలనీల్లో చీకట్లు కమ్ముకోవడంతో కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఏటా నిధుల నిల్వలు బట్టి దీపాలు కొనుగోలు చేసే పరిస్థితికి తెచ్చారు.

● నంద్యాలలో 1400 దీపాల అవసరం ఉన్నా.. నేటికీ కొనుగోలు చేయలేదు. గతేడాది రూ.40 లక్షలతో సామగ్రి కొనుగోలు చేసినా.. ఇంతవరకు బిల్లులు చెల్లించలేదు. మూడేళ్లలో సుమారు రూ.కోటి వరకు గుత్తేదారులకు బకాయిలున్నాయి. వందకు పైగా దీపాలు పాడయ్యాయి. నంది డెయిరీ నుంచి బొమ్మలసత్రం, ఐటీసీ కూడలి, నూనెపల్లె, అయ్యలూరుమెట్ట, చెరువుకట్ట ప్రాంతం, పొన్నాపురం రైల్వేవాకిలి, విజయ డెయిరీ ప్రాంతం, గెలివి వే బ్రిడ్జి చాబోలు మార్గం, వైఎస్ఆర్. నగర్, రైతునగరం, నందమూరి కాలనీ, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాల అవసరం అధికంగా ఉంది.

● డోన్ పట్టణంలో తారకరామ నగర్, వైఎస్ఆర్.నగర్, విజయ భాస్కర్‌రెడ్డి కాలనీ ప్రాంతాలతో పాటు ఉపరితల వంతెన మార్గం, రైల్వేస్టేషన్ రహదారి తదితర ప్రాంతాల్లో 80 దీపాలు వెలగడం లేదు. ఏటా రూ.15-20 లక్షలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● ఎమ్మిగనూరు పురపాలికల్లో రెండేళ్ల కిందట దీపాల కోసం రూ.5 లక్షలు ఖర్చు చేశారు. ఆ తర్వాత ఊసే లేదు. కొత్తగా 800 దీపాలు అవసరమవుతాయి. ఉన్నవాటిలో 200లకు పైగా వెలగడం లేదు. సాయినగర్, సాయిగణేష్ కాలనీ, లక్ష్మణ్ టాకీస్, అబ్బాస్ నగర్, ఎస్సీ కాలనీ, బాబు జగ్జీవన్ రామ్ కాలనీ, మైనారిటీ కాలనీలో చీకట్లు కమ్ముకొన్నాయి.

పల్లెల్లో స్వచ్ఛ అడుగులు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గత వైకాపా సర్కారు కేంద్రం ఇచ్చిన నిధులను ఇతర వాటికి మళ్లించింది. పల్లెలను 'మురుగు'లో ముంచింది. 'కూటమి' ప్రభుత్వం రాగానే గ్రామాల పరిశుభ్రతపై దృష్టి సారించింది. స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర పేరుతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా పల్లెల్లో ఇంటింటా చెత్తను తరలించేందుకు ఈ-ఆటోలు, తోపుడు బండ్లు, ట్రాక్టర్ ట్రాలీలు పంచాయతీలకు కేటాయించింది. ఎక్కడా వ్యర్థాలు పోగు పడకుండా అధికారులకు ఆదేశాలిచ్చింది. ఇంటింటి నుంచి చెత్త సేకరించే అంశంపై పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి నిరంతరం నిఘా పెట్టారు. నిత్యం గ్రామీణ ప్రజలకు నేరుగా ఫోన్ చేసి ఆరా తీస్తున్నారు. చెత్త సరిగా తరలిస్తున్నా ? పల్లెల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది.. తదితర వివరాలు సేకరిస్తున్నారు.

వాహనం	కర్నూలు	నంద్యాల
ఈ.ఆటోలు	8	8
తోపుడుబండ్లు	66	442
త్రిచక్ర వాహనాలు	214	590

730 సంపద సృష్టి కేంద్రాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 970 గ్రామ పంచాయతీలున్నాయి. కర్నూలు జిల్లాలో 390, నంద్యాలలో 340 సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2,850 క్లాప్‌మిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నారు. వీటిల్లో తడిపొడి చెత్తను వేరుచేసి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేసి రైతులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

ప్రతి పంచాయతీకి ట్రాలీ

2024 ఎన్నికల ముందు వైకాపా ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాకు 171 ట్రాక్టర్లు కేటాయించింది. ట్రాక్టర్లు మాత్రమే కేటాయించి చేతులు దులిపేసుకుంది. ట్రాలీలు లేకపోవడంతో ట్రాక్టర్లను వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సుమారు ఏడాదిన్నరపాటు పంచాయతీ కార్యాలయాల వద్ద ట్రాక్టర్లు వృథాగా ఉండిపోయాయి. దీనిని గమనించిన కూటమి ప్రభుత్వం మూడు నెలల కిందట ట్రాక్టర్లు కేటాయించిన పంచాయతీలకు ట్రాలీలను మంజూరుచేసింది. ఫలితంగా చెత్త తరలింపునకు అవకాశం ఏర్పడింది.

మృత్యువేగం

ముగ్గురు కర్ణాటక వాసుల దుర్మరణం

డోన్ నేరవిభాగం, డోన్, న్యూస్‌టుడే: అతివేగానికి ముగ్గురు బలయ్యారు. డోన్ పట్టణ శివారు జగదుర్తి స్టేజీ సమీపంలో హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో ఘోర రహదారి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.

. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రమోద్, అతని భార్య శాంత(36), కుమారుడు సిద్ధార్థ(6), కుమార్తె భార్గవి(5)లతో కలిసి కారులో శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్తున్నారు. నంద్యాల జిల్లా డోన్ శివారు జగదుర్తి గ్రామం స్టేజీ సమీపంలో అపసవ్య దిశలో ఎదురుగా వస్తున్న క్రేన్‌ను వీరు వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. క్రేన్‌ను బలంగా ఢీకొట్టడంతో పక్కనే ఉన్న పొలాల్లో దూసుకెళ్లడంతో బండరాళ్లు తగిలి కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్ర గాయాలకు గురయ్యారు. కారులో ఉన్న ప్రమోద్, శాంతలు తీవ్రగాయాలకు గురై బయటపడినా, శాంత ప్రమాదస్థలం నుంచి కొద్దిదూరం నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలిపోయారు. తల్లి శాంతతో పాటు, కుమారుడు, కుమార్తెలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలకు గురైన ప్రమోద్‌ను 108 వాహనంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే గ్రామీణ సీఐ రాకేష్, ఎస్సై మమతలు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. జాతీయ రహదారి కావటంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చేశారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

అతివేగంలో కారు.. అపసవ్య దిశలో క్రేన్

జగదుర్తి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతదేహాలను చూసి అక్కడున్న వారు చలించిపోయారు. బెంగళూరు వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు ఎదురుగా అపసవ్యదిశలో వస్తున్న క్రేన్‌ను కుడిభాగాన బలంగా ఢీకొంది. దీంతో క్రేన్‌కు ఉన్న రెండు చక్రాలు ఊడిపోయి పక్కకు పడ్డాయి. కారు కూడా రోడ్డు పక్కకు దూసుకుపోయి పూర్తిగా దెబ్బతింది. సమీప పొలాల్లో ఉన్న వారు ప్రమాద ఘటన వద్దకు చేరుకుని క్షతగాత్రులను కాపాడేందుకు ప్రయత్నించినా ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆశతో దైవదర్శనానికి వెళ్తున్న ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందటంపై స్థానికులు దిగ్భ్రాంతి చెందారు. ప్రమాదం కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు పద్మశాలి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి పద్మశాలి అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

వంతెన.. ప్రమాదం చెంతన

సంజామల మండలంలోని పేరుసోముల గ్రామంలోని వంతెన ప్రమాదకరంగా ఉంది. ఏళ్ల నాటి వంతెన కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. వాహనాలు ఢీకొట్టడంతో రక్షణ గోడలు దెబ్బతిని కూలిపోయాయి. కోవెలకుంట్ల, తాడిపత్రి పట్టణాలకు ఇదే మార్గంలో పెద్దసంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పలుమార్లు అధికారులకు వాహనదారులు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

మొక్కలకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తూ మొక్కలు నాటుతున్నా.. క్షేత్ర స్థాయిలో అధికారుల ఉదాసీనతతో లక్ష్యం నెరవేరడం లేదు. ఉయ్యాలవాడ మండలంలో 2019లో ఉపాధి హామీ పథకం కింద రూ.2 లక్షల ఖర్చుతో పుచ్చకాయలపల్లె- కాకరవాడ గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా 2 కి.మీ. మేర మొక్కలు నాటారు. ఏపుగా పెరిగిన పచ్చని చెట్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. అధికారులు స్పందించి నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాకరవాడ(ఉయ్యాలవాడ)

బీమాతో కార్మికులకు ధీమా

■ అంగన్‌వాడీలకు పలు పథకాలు వర్తింపు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయకుండా నిర్లక్ష్యం చేసింది. సమస్యలను పరిష్కరించాలని 43 రోజుల పాటు రోడ్డెక్కినా అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించింది. గతంలో వారు ప్రమాదంతో గాని అనారోగ్యంతో మరణించినా వారికి ఎలాంటి సహాయం అందేది కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాల బడుల్లో పనిచేసే అంగన్‌వాడీల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. దీనికోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా గ్రాట్యూటీ వర్తింపు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతులు వంటివి కల్పించారు. ఇప్పుడు వారికి ఆరోగ్య భద్రత కల్పించేలా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వర్తింపజేస్తోంది. దీనివల్ల ఎవరైనా ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతి చెందితే వారి కుటుంబాలకు బీమా రక్షణగా నిలుస్తుంది.

పీఎంఎస్‌బీవై

18-70 ఏళ్లలోపు వయస్సున్న వారందరికీ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన(పీఎంఎస్‌బీవై) వర్తింపజేయనున్నారు. పథకం లబ్ధికి వార్షిక ప్రీమియంగా రూ.20 నగదు చెల్లిస్తే సరిపోతుంది. ఇది ప్రమాదవశాత్తు మరణానికి వర్తిస్తుంది. వ్యక్తి మృతి చెందినా, పూర్తి వైకల్యం సంభవించినా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.లక్ష అందిస్తారు.

పీఎంజేజేబీవై

ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై)కు నంద్యాల జిల్లాలో 1,025 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 1,173 మంది సహాయకులు(18-50 ఏళ్ల లోపు వారు) అర్హులుగా గుర్తించి బీమా వర్తింపు చేశారు. వారు ఏడాదికి రూ.436 నగదును బ్యాంకు ఖాతా ద్వారా చెల్లిస్తే రూ.2 లక్షల బీమా వర్తిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, సహజ మరణం పొందినా బీమా నగదు అందుతుంది. 50 ఏళ్లు పైబడిన వారికి ఇది వర్తించదు.

జిల్లాలో ఇలా..

నంద్యాల జిల్లాలో 6 అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో 1,663 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,653 మంది కార్యకర్తలు, 1,575 మంది సహాయకులు పని చేస్తున్నారు. వీరందరికీ పీఎం సురక్ష బీమా యోజన పథకం వర్తింపుతో బీమా ప్రయోజనాలు వస్తాయి. అందరితో బీమా ప్రీమియం కట్టించి వారితోపాటు వారి కుటుంబాలకు రక్షణ కల్పించేలా స్త్రీ శిశు సంక్షేమ అధికారులు చొరవ చూపిస్తున్నారు. అర్హులంతా ప్రీమియం చెల్లించి బీమా పథకాల్లో చేరాలని ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవి కోరారు.

ఆలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు, ఈవో రమేష్‌నాయుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక కమాండ్ కంట్రోల్ రూం హాల్‌లో ధార్మిక సదస్సును దాసరి శ్రీనివాసులు, ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ రమేష్‌నాయుడు, సభ్యురాలు గంగమ్మ, ఈవో ఎం.శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ...రానున్న గోదావరి, కృష్ణ పుష్కరాలను పురస్కరించుకొని రాష్ట్రంలోని నదులకు ఇరువైపులా దేవతా వృక్షాలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. వచ్చే నెల 7వ తేదీన సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రకాశం బ్యారేజీ నుంచి హంసలదీవి వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దీపం వెలగని గుడులు, ఆదరణకు నోచుకోని దేవాలయాల్లో దీపం వెలిగించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. సదస్సుల్లో ఆ సంస్థ సమన్వయ కర్తలు, అర్చక సమాఖ్య, కార్యకర్తలు హాజరయ్యారు.

నేత్రపర్వంగా పల్లకిసేవ

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

ఎస్సీ, ఎస్టీ బాధితులకు తక్షణ న్యాయం

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ బాధిత కేసుల్లో సంబంధీకులకు తక్షణ న్యాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం స్థానిక పీజీఆర్‌ఎస్ హాల్‌లో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్పీ సునీల్ షొరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, డీఆర్వో రామునాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి చింతామణి, ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో అధికార యంత్రాంగం బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించి ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. 2022 నుంచి 2025 డిసెంబరు వరకు 365 మంది నిందితులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు అయ్యాయని తెలిపారు. 639 మంది బాధితులకు రూ.8.74 కోట్ల పరిహారంగా అందించామని తెలిపారు. సఫాయి కర్మచారులకు వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహానంది దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్ స్కావెంజర్లకు రక్షణ పరికరాల పంపిణీ, విధి సమయాల అమలు వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ ఎఫ్‌ఐఆర్ నమోదు విషయంలో బాధితులు ముందుకు రావడానికి అవగాహన పెంపు అవసరమన్నారు. సమావేశంలో డీవీఎంసీ కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, రవికాంత్ బాబు, రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకోండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో కాలనీ, పొన్నాపురం ఎస్సీ కాలనీల్లో ఎస్సీఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లను ఆమె ప్రారంభించారు. ప్లాంట్ పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ ఎస్‌ఈ సుధాకర్, ఈఈ, డీఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార పథకాల అమలు వేగవంతం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో కంప్యూటీకరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా సహకార అధికారి ఎన్.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సహకార శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాల పురోగతి, లక్ష్యాల సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. డ్రోన్లు కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. సొంత భవనం లేని సహకార సంఘాలకు రూ.24 లక్షల అంచనాలతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

బంగారు రుద్రాక్షమాల, హారం బహూకరణ



బంగారు దండలను విరాళంగా అందజేస్తున్న దాతలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు శుక్రవారం బాపట్లకు చెందిన కూరపాటి మాధవి కుటుంబ సభ్యులతో కలిసి 43 గ్రాముల బంగారు రుద్రాక్ష మాల, 30 గ్రాముల హారాన్ని కానుకగా అందజేశారు. బంగారు దండలను అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షకులు జి.రవి, ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, సావిత్రికి అందజేశారు.

అన్నప్రసాద వితరణకు రూ.5 లక్షల విరాళం

పర్యవేక్షకుడికి విరాళం డి.డి. అందజేస్తున్న దాత

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ పథకానికి శుక్రవారం కొత్తగూడెంకు చెందిన సి.హెచ్.సీతారాంబాబు రూ.5,11,116లను విరాళంగా అందజేశారు. దాతకు పర్యవేక్షకులు కె.శివప్రసాద్ స్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపిక బహూకరించి సత్కరించారు.

ఖైదీల సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ

సూచనలు చేస్తున్న న్యాయమూర్తి అమ్మన్నరాజా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ ఉప కారాగారంలో 'బోర్డు ఆఫ్ విజిటర్స్ కమిటీ' ఏర్పాటు చేశామని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్న రాజా అన్నారు. శుక్రవారం ఉపకారాగారంలో ఆయన కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ కమిటీ గుర్తిస్తుందన్నారు. ఉప కారాగారాన్ని తరచూ తనిఖీలు చేయడం, లోటుపాట్లను గుర్తించడం ఈ కమిటీ చేస్తుందన్నారు. ఖైదీల న్యాయ పరమైన ఇబ్బందులను ఈ కమిటీ గుర్తించి పరిష్కారానికి చర్యలను తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్‌జైలర్ షేక్ బాబు పాల్గొన్నారు.

ఉగాది ఉత్సవాల సమన్వయ సమావేశం నేడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: నంద్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉగాది మహోత్సవాల సమన్వయ సమావేశం జరుగనుంది. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఈవో శ్రీనివాసరావుతో పాటు అధికారులు హాజరుకానున్నారు. వచ్చే నెల 16 నుంచి 20వ వరకు జరగనున్న మహోత్సవాలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించనున్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి

సమావేశంలో మాట్లాడుతున్న కిలారి రోశయ్య

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉండాలని జనసేన నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు కిలారి రోశయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిలారి రోశయ్య మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదులో దూసుకెళ్లాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26వ తేదీన ప్రారంభమైన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందన్నారు. తొలిరోజే లక్ష మంది సభ్యత్వం తీసుకున్నారన్నారు. పార్టీని నమ్ముకున్న ఏ కార్యకర్తకూ అన్యాయం జరగదన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య, బాబు హుస్సేన్, పి.నాగేంద్ర, వెంకటసుబ్బయ్య, జమాల్ బాషా పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానము
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

SRISAILA DEVASTHANAM

ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్- సీల్డ్ టెండరు ప్రకటన(2వ పిలుపు)

ఆర్.సి.నం.సి4/442642/2025, తేది:24.02.2026

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములోని ఈ క్రింద తెలిపిన లైసెన్సు హక్కు మంజూరు కొరకు తేది 12.03.2026న ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్ - సీల్డ్ టెండరును పరిపాలన భవనము నందు ఉదయం గం॥ 11-00ల నుండి నిర్వహించబడును. సదరు వివరములు క్రింద కనపరచడమైనది.

క్ర. సం.	వివరములు	లైసెన్సు కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	దేవస్థానం కొబ్బరికాయల గోడౌనుకు అవసరమైన పాత కొబ్బరికాయలను పీచు తీసిన తరువాత 28సెం.మీ. పరిమాణము గల కొబ్బరికాయలను సప్లై చేయు లైసెన్సు హక్కు.	01.04.2026 నుండి 31.03.2027 వరకు (ఒక సంవత్సరము)	రూ.30,00,000/- డి.డి. (ముప్పై లక్షలు)

సీల్డ్ టెండరులో పాల్గొను వారు అర్జీతో పాటు ధరావత్తు సైకం రూ.30,00,000/-లు డి.డి. సమర్పించిన వారికి షెడ్యూల్ తేది: 11.03.2026 మధ్యాహ్నం గం.12.00 వరకు జారీ చేయబడును (షెడ్యూల్ ఖరీదు రూ.1000/-), పూరించిన షెడ్యూల్‌తో పాటు టెండర్ షెడ్యూల్ నందు కనపరిచిన డాక్యుమెంట్స్‌ను జతపరిచి (గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించబడిన డాక్యుమెంట్లు) తేది: 12.03.2026 మధ్యాహ్నం గం.12.00లోపుగా దేవస్థాన కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు సమర్పించవలయును. ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ వివరముల కొరకు తేది: 28.02.2026 మధ్యాహ్నం గం.12.00ల నుండి **www.apeprocurement.gov.in** వెబ్‌సైట్‌ను సందర్శించి చూడగలరు. ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయ పనివేళలలో స్వయముగా గాని లేక సెల్ నం. **7032070215, 94410 96182 & 94405 69190** ద్వారా వివరములు పొందవచ్చును.

సం/- యం.శ్రీనివాసరావు,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఎన్‌కోర్డ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఎస్పీ సునీల్ షొరాణ్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల వినియోగంపై ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నాటుసారా తయారు చేస్తున్న చెంచు తండాలు, మారుమూల గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా దిగుమతి అవుతున్న గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతోందని అన్నారు. ఏఎస్పీ యుగంధర్‌బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న ఆటో.. ఒకరి మృతి

- 12 మందికి తీవ్ర గాయాలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలం గొరుమానుకొండ, సీతారామ్‌పురం గ్రామాల మధ్య శుక్రవారం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మధుకృష్ణ మృతి చెందగా మరో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్, వడ్డేపేట కాలనీలకు చెందిన వ్యవసాయ మహిళా కూలీలు ఓర్వకల్లు మండలం కాల్వ హుస్సేనాపురం గ్రామంలో పత్తి కోత పని నిమిత్తం ఆటోలో వెళ్తున్నారు. శుక్రవారం ఉదయం బేతంచెర్ల నుంచి హుస్సేనాపురం గ్రామానికి కూలీలతో వెళ్తున్న ఆటో గోరుమానుకొండ, సీతారామ్‌పురం గ్రామాల మధ్య ప్రమాదవశాత్తు అదుపు తప్పి లోయలో బోల్తా పడి చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఒ.మధుకృష్ణ(23) తీవ్రంగా గాయపడటంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మిగిలిన ప్రయాణికులు వెంకటలక్ష్మి, రాములమ్మ, మంజుల, తులసి, లక్ష్మీదేవి, మీనాక్షమ్మ, రామతులసి, మద్దిలేటమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, మక్కల లక్ష్మీదేవి, ఈశ్వరమ్మలకు గాయాలు కావడంతో బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి పంపించారు. విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

నలుగురి బలవన్మరణం

- వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలు

మృతి చెందిన ఆరీఫ్ హుసేన్

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరేసుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాములపాడు మండలంలోని తుమ్మలూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరీఫ్ హుసేన్(21) వైఎస్సార్ జిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల పరీక్షల ప్రిపరేషన్ సెలవులు రావడంతో ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లి ఫాతిమాబీ కుమారుడి మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తమ కుమారుడు మృతికి గల కారణం కనుగొని.. న్యాయం చేయాలని ఫాతిమాబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు

పెళ్లి కాలేదని..

గుంప్రమాన్‌దిన్నె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: వివాహం కాలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కత్తి నాగేష్(25) తనకు పెళ్లి వయస్సు వచ్చినా వివాహం కాలేదని, జీవితంపై విరక్తి చెంది ఈనెల 25వ తేదీన పురుగు మందు తాగారు. గుర్తించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తల్లి మహాలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు తెలిపారు.

అనారోగ్యంతో మనస్తాపం చెంది..

భాష్యం సుశీలమ్మ (పాత చిత్రం)

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు గంగ కాలువలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాములపాడు మండలంలోని బనకచెర్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాష్యం సుశీలమ్మ(50) గత కొన్నేళ్లుగా భుజం, మెడ నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదని మనోవేదనకు గురైంది. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గ్రామ సమీపంలోని తెలుగు గంగ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. మృతురాలి కుమారుడు హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ వివరించారు.

జీవితంపై విరక్తితో..

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం పాణ్యం చెరువులో దూకి బజంత్రి వెంకట సుబ్బయ్య(62) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు పాణ్యంకు చెందిన బజంత్రి వెంకటసుబ్బయ్య కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూడేళ్ల క్రితం భార్య జయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. భార్య మృతితో ఒంటరిగా ఉంటూ మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. గురువారం రాత్రి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం గుర్తించిన స్థానికుల సమాచారం మేరకు మృతదేహాన్ని బయటకు తీశారు. కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
బంగారం,వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. ✆ 7382114647

కర్నూలు నంద్యాల చెక్ పోస్ట్ లో మల్లికార్జున పర్నిచర్ నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cell: 98493 50328.

WE ARE HIRING
SERVICE ADVISER 5 years experience
Sr TECHNICIANS 3 years experience
HELPER EXPERIENCE PERSONS
NAVATA AUTOMOTIVES NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool. ✆ 9246494959

EDUCATION
✆ 72077 70916, 89777 97830.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

MARRIAGE SERVICES
అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు ... 93938 23550, 08518 249195.

JOBS
✆ 92163 63624, jobsimfl@gmail.com ... 88864 44720, 79818 86828.

గమనిక

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

చదువుతోనే ఉన్నత శిఖరాలకు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో రూ.16 లక్షలతో నిర్మించిన భోజనశాల షెడ్డు, ఆదర్శ తరగతి గదులను ప్రారంభించారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రైవేటు లిమిటెడ్ హెడ్ మదన్ మోహన్, కృష్ణగిరి తొఫూర్ బోలోరెడ్ ప్రైవేటు లిమిటెడ్, ఎండీ-ఎన్ఎవో

భోజనశాల షెడ్డును ప్రారంభిస్తున్న డీఈవో, దాతలు

అధ్యక్షులు దీపక్ విశ్వకర్మ కలిసి రూ.16 లక్షలతో నిర్మాణాలు చేపట్టారన్నారు. పాఠశాలలో రూ.4 లక్షలతో కబడ్డీ మ్యాట్, ఒక ఎకరాల స్థలంలో మియావాకి మినీ ఉద్యానవనం నిర్మించి ఇస్తామని దాతలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా

నారాయణపురం(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: బండిఆత్మకూరు మండలంలోని నారాయణపురం గ్రామ సమీపంలో తెలుగు గంగ ప్రధాన కాల్వకు గండిపడి పూడ్చివేసిన ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. గండి పడిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం

గండి పూడ్చివేసిన ప్రాంతం

చేశారు. దీంతో ఈఈ శంకర్‌రెడ్డి, డీఈ నవజీవన్‌రెడ్డి, ఏఈలు శివనాయక్‌తో పాటు కేసీ కెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టీజీపీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు కందర్ల మనోహర్ చేదరిలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి గండిని పూడ్చివేశారు. ఇక్కడి ప్రాంతంతో పాటు దిగువ ప్రాంతాలైన ఆళ్లగడ్డ, అహోబిలం, చాగలమర్రి ప్రాంతాల్లో పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరు సరఫరా కొనసాగిస్తామన్నారు. వేగవంతంగా గండిని పూడ్చివేయడంతో ఎమ్మెల్యే బుడ్డా రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు-మిడుతూరు మధ్యలోని రెండు గోదాముల్లో పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. గత ఐదు రోజులుగా వివిధ కంపెనీ ప్రతినిధులు పొగాకును కొంటున్నారు. కిలో రూ.140 నుంచి రూ.163 వరకు ధర వేస్తున్నారు. కొన్ని బేళ్లను తిరస్కరించారు. అధిక వర్షాల కారణంగా ఆర్థికంగా నష్టపోయామని పండిన పంట అంతా కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన పొగాకు బేళ్లు

237 మంది గైర్హాజరు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాల్లో ఇంటర్ పరీక్ష జరిగాయి. మొత్తం 1999 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో శంకర్ నాయక్ తెలిపారు. 237 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

పిచ్చి మొక్కల తొలగింపు

స్పందనకు స్పందనం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం బర్మాశాల వీధిలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి కన్పించకుండా ఉంది. ఈ సమస్యపై గురువారం 'ఈనాడు'లో 'నియంత్రిక.. కన్పించకుండా..' అనే శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ అధికారులు నియంత్రిక వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మరమ్మతులు చేపట్టారు.

నిర్లక్ష్యం వీడితేనే.. నీళ్లు వచ్చేది

☛ అసంపూర్తి ట్యాంకులతో ప్రజలకు తాగునీటి కష్టాలు

నంద్యాల రైతునగరం, పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు తెదేపా ప్రభుత్వం 2017లో హరిజనవాడ, రాయల్ కాంపౌండ్లలో నీళ్ల ట్యాంకుల నిర్మాణం చేపట్టింది. దాదాపు 80శాతం పనులు పూర్తయిన తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటి నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్కో ట్యాంకు 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారు. ఈ ట్యాంకుల నీటితో దాదాపు 8 వార్డుల ప్రజలకు తాగునీరు అందుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలు నీళ్ల ట్యాంకుల నిర్మాణం త్వరగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి ఎద్దడి ఎక్కువ

నంద్యాల పురపాలక పరిధిలో 42 వార్డుల్లో దాదాపు 3 లక్షల మంది ఉన్నారు. ప్రజలకు రోజువారీ అవసరాలకు సరిపడా నీరు సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలో 21 వార్డుల్లో దినం మరుసటిరోజు నీటిని విడుదల చేస్తున్నారు. ఎండా కాలంలో నీటి ఎద్దడి మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రజలకు తాగునీటి కష్టాలు తొలగించాలని భావించిన అప్పటి తెదేపా ప్రభుత్వం ఎన్టీ ఉప ప్రణాళిక కింద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టింది. రూ.4.34 కోట్ల వ్యయంతో 2017 ఆగస్టులో పనులు ప్రారంభించారు. హరిజనవాడ, రాయల్ కాంపౌండ్లలో నీళ్ల ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకు దాదాపు 80శాతంపైగా పనులు పూర్తయ్యాయి. మిగతా 20శాతం పనులు పూర్తయితే ప్రజల దాహార్తి తీర్చవచ్చు.

పట్టణంలో ఉన్న నీటి ట్యాంకులు	: 18
పురపాలక శాఖ ఆధీనంలో ఉన్నవి	: 15
నిర్మాణంలో ఉన్నవి	: 02

హరిజనవాడలో చివరి దశలో నిలిచిన నీళ్ల ట్యాంకు నిర్మాణం

40 వేల మందికి ఉపయోగం

- హరిజనవాడ, రాయల్ కాంపౌండ్‌లో నిర్మాణంలో ఉన్న ట్యాంకులను పూర్తి చేస్తే దాదాపు ఎనిమిది వార్డుల్లో నీటి సమస్య తీర్చవచ్చని అధికారులు చెబుతున్నారు.
- రాయల్ కాంపౌండ్ ట్యాంకు పూర్తయితే హనీఫ్ నగర్, శ్యాంనగర్, రాయల్ కాంపౌండ్, దేవనగర్, వీసీ కాలనీ ప్రజలకు నీటి సమస్య ఉండదు.
- హరిజనవాడ ట్యాంకు పూర్తయితే హరిజనవాడ, పీవీనగర్, మాల్దార్ పేట, తెలుగుపేట, సుంకులమ్మ వీధి, 3, 40, 41, 42 వార్డుల్లో ప్రజలకు నీటి కొరత తీరుతుంది.
- ఈ రెండు ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితే సుమారు 20 వేల మంది ప్రజలకు ఉపయోగపడుతుంది.

మహానందీశునికి ఘనంగా పల్లకి సేవ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన గంగాకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ఘనంగా, భక్తి శ్రద్ధలతో పల్లకి సేవ నిర్వహించారు. శుక్రవారం రాత్రి

పల్లకి ఉత్సవంలో పండితులు, భక్తులు

వేద పండితులు శాంతారామ్‌భట్, నాగేశ్వరశర్మ, హనుమంతరాయశర్మ, అర్చకులు మామిళ్లపల్లి రాఘవేంద్ర శర్మ, ధర్మతేజ వేదోక్తంగా పూజలు చేశారు. అనంతరం అంతర ప్రాకారోత్సవాన్ని చేశారు.

హుండీ ఆదాయం రూ.35.05 లక్షలు

మహానంది, న్యూస్‌టుడే: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మహానంది దేవస్థానంలోని హుండీల్లో 27 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.35,05,573లు వచ్చినట్లు ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం అభిషేక మండపంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.మోహన్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో ఎర్రమల్ల మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర్‌రెడ్డి, నీలకంఠేశ్వరరాజుపాల్గొన్నారు.

భ్రమరాంబాదేవికి కొబ్బరికాయల సమర్పణ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో కొలువైన శ్రీభ్రమరాంబాదేవికి శుక్రవారం దేవస్థానం సిబ్బంది కొబ్బరికాయలు సమర్పించారు. ముందుగా శ్రీస్వామివారి ఆలయం నుంచి హారతి తీసుకొని మంగళవాయిద్యాల మధ్య అమ్మవారికి సమర్పించారు. ఏప్రిల్ 7వ తేదీన శ్రీభ్రమరాంబాదేవికి కుంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రతువులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ముగిసిన జగజ్జనని ఆలయ వార్షికోత్సవాలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని జగజ్జనని ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం జగజ్జనని అమ్మవారికి ప్రభాత పూజ, చండీ హవనం, బలి ప్రదానం, పూర్ణాహుతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గుంతలు.. ప్రమాదకరంగా మారి

నంద్యాల శివారులోని అయ్యలూరు మెట్ట నుంచి ఆళ్లగడ్డ వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. రాత్రి సమయాల్లో వీటిని గమనించకుండా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభాలు

సున్నిపెంటలోని అక్కమ్మ సెంటర్ నుంచి ఆశ్రమం అభివృద్ధిలో భాగంగా రూ.8 కోట్లతో సీసీ రహదారి నిర్మాణం చేపట్టారు. రహదారి మధ్యలోని విద్యుత్తు స్తంభాలను తొలగించి.. రోడ్డు వేయాలి. కానీ స్తంభాలను తొలగించకుండానే రోడ్డు వేశారు. వాటిని తొలగించకుంటే రోడ్డుపై వాహనాలు వెళ్లడం కూడా కష్టమేనని స్థానికులు వాపోతున్నారు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. మార్చిలో పనులు పూర్తి చేయాలన్న ఉద్దేశంతో పనులు చేపడుతున్నామన్నారు. తర్వాత విద్యుత్తు స్తంభాలను తొలగిస్తామన్నారు. -న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

పడితే ప్రాణాలు పోతాయ్

నంద్యాల నుంచి, ఆళ్లగడ్డ, గిద్దలూరుకు వెళ్లే రహదారిలో అయ్యలూరిమెట్ట సమీపంలో ఉన్న కేసీ కాలువపై రక్షణ గోడలు లేవు. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన వద్ద ఎలాంటి విద్యుత్ దీపాలు లేవు. వంతెనపై వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు అదుపు తప్పి కాలువలో పడితే ప్రాణాలకే ప్రమాదం. అధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని వాహన చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం

కూలిపోక ముందే చర్యలు చేపట్టండి

వెలుగోడు పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. 90 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో సుమారు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ట్యాంకు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకుంది. ఈ ట్యాంకు నుంచి సుంకులమ్మ వీధి, రాజావీధి, తెలుగుపేట, గుర్రంపేట, అమ్మవారిశాల, రెడ్డిగారివీధి, నీరుకట్టు పేట కాలనీలకు నీరు సరఫరా అవుతుంది. ట్యాంకు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉండడంతో ఎక్కడ కూలుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. -న్యూస్‌టుడే, వెలుగోడు

ఆలయానికి భూమిపూజ

జిల్లెల్ల(గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని జిల్లెల్లలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వై రామయ్య ఆధ్వర్యంలో పురాతన విగ్రహాలకు నిర్మిస్తున్న ఆలయానికి

భూమిపూజ చేస్తున్న పీఠాధిపతి జయదేవానంద స్వామీజీ తదితరులు

భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఈశ్వరీదేవీ, శ్రీదేశీమాత విగ్రహాలకు గండికోట క్షేత్ర పీఠాధిపతి జయదేవానంద స్వామీజీ పర్యవేక్షణలో అర్చకుడు కాకరవాడ సుబ్బయ్య శర్మ ప్రత్యేక పూజలు చేసి నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామ పెద్దలు ఇంజేటి చిన్న తిమ్మారెడ్డి, వీరపార్థుడు, శివారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వీహెచ్‌పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలే ఉద్యమాలకు పునాది

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తలే ఉద్యమాలకు బలమైన పునాది అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దివంగత కమ్యూనిస్టు నేత నల్లకన్ను జీవితం ప్రతి ఒక్క కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని అన్నారు. డ్రగ్స్, వైద్య మాఫియాను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగి, శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. సమావేశంలో బాబా ఫకృద్దీన్, రఘురాం మూర్తి, రమేష్‌బాబు, సూర్య ప్రతాప్, ఎర్రిస్వామి, శశిధర్‌రెడ్డి, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

మహా వృక్షాన్ని తొలగించొద్దు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల కేఎన్ఎం పాఠశాల వద్ద ఉన్న మహావృక్షాన్ని తొలగించవద్దని ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు. పట్టణంలోని కేఎన్ఎం పురపాలక పాఠశాల చెట్టు వద్ద పాఠశాల పూర్వ

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ చెట్టు ఎన్నో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిచ్చిందన్నారు. దివంగత అబ్దుల్ అజీజ్ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా విద్యార్థులకు ఇక్కడే స్ఫూర్తి కల్పించారని అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రామకృష్ణ, నాయకులు అబులైస్, కృష్ణమూర్తి, దిబ్బారావు, ఫిదా హుస్సేన్, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై అవగాహన కల్పించేలా చిత్రాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న అక్రమాలపై అవగాహన కల్పించే విధంగా చిత్రాలు నిర్మించడం అభినందనీయమని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో వెబ్ సిరీస్ 'సెట్' పోస్టర్, ట్రైలర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెబ్ సిరీస్ నటులు నవీన్ జేబీ, క్యాథరిన్, లిఖిత్, దర్శకులు వంశీ, నిర్మాత ప్రణయ్, బంటి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పగిడ్యాల,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పగిడ్యాల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మల్లికార్జునరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆదర్శ పాఠశాలల్లో విద్యాభ్యాసానికి ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదన్నారు.

జలాశయ కట్టకు మరమ్మతులు చేయాలి

మిడుతూరు,న్యూస్‌టుడే: మిడుతూరు మండలం అలగనూరు జలాశయం ఆనకట్టకు ప్రభుత్వం వెంటనే మరమ్మతులు నిర్వహించాలని ఆనకట్ట కింద ఉన్న సాగు రైతులు పేర్కొన్నారు. శుక్రవారం తలముడిపి, గడివేముల, పులిమద్ది, బూజనూరు గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఆనకట్ట కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ జలాశయం ద్వారా సాగునీరు, తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేదని, కట్ట మరమ్మతులకు గురి కావడంతో పంటలు పండక, తాగేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నామని అన్నారు. ఆనకట్టకు మరమ్మతులు నిర్వహించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు విన్నవించారు.

మరమ్మతులకు గురైన అలగనూరు జలాశయం కట్ట

అక్షయ్.. అదుర్స్

☛ షటిల్ బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న బాలుడు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడలపై ఆసక్తితో షటిల్ బ్యాడ్మింటన్ నేర్చుకున్నాడు. నిత్యం సాధన చేసి పోటీల్లో పతకాలు సాధిస్తున్నాడు. నంద్యాలకు చెందిన అక్షయ్ చిన్న వయసులోనే రాకెట్ పట్టాడు. గత మూడేళ్ల నుంచి ఖాళీ సమయాల్లో రోజుకు మూడు గంటల పాటు షటిల్ బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్న క్రీడాకారుడిపై 'న్యూస్‌టుడే' కథనం.

నంద్యాల పట్టణం శ్యామ్‌నగర్‌కు చెందిన ఆంజనేయులు, రాధ దంపతుల కుమారుడు అక్షయ్. ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్నాడు. గత మూడేళ్ల నుంచి స్థానిక నందిపైపుల ఇండోర్ స్టేడియంలో నాగార్జున దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. పాఠశాల ముగియగానే రాకెట్ పట్టి స్టేడియంలో కఠోరంగా శ్రమిస్తున్నాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్నాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్‌లో మంచి ర్యాంకింగ్ సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపాడు.

ప్రాక్టీస్ చేస్తున్న అక్షయ్...

సాధించిన విజయాలు...

- 2025 నంద్యాలలో జులైలో నందిపైపుల ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని సింగిల్స్ వెండి, డబుల్స్ బంగారు పతకాలు సాధించాడు.
- 2025 అక్టోబరు ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-13 షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లి ప్రశంసా పత్రం తీసుకున్నాడు.
- 2025 అక్టోబరులో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని వెండి పతకం సాధించాడు.
- 2025 నవంబరులో అండర్-14 మచిలీపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నాడు.
- నవంబరులో కడపలో నిర్వహించిన అండర్-11 రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని సింగిల్స్‌లో కాంస్య పతకం అందుకున్నాడు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఐసీడీఎస్‌కు బడ్జెట్‌ను పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షీబా రాణి డిమాండు చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం నుంచి పద్మావతి నగర్ ఆర్చి వరకు అంగన్‌వాడీలు, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ర్యాలీ చేపట్టారు. నిర్మల, మద్దులు, సునీత, నాగరాణి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

నంద్యాలలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ, సీఐటీయూ నాయకులు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు రమేష్, మురళి డిమాండు చేశారు. నంద్యాలలో శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోతే సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాలేఖ, డి.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతే మహిళల బలం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఐక్యతే మహిళల బలమని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి జి.చంద్రకళ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.ప్రభావతిలు పేర్కొన్నారు. విజయవాడలో మార్చి 7న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ వాణిజ్య పన్నుల శాఖ, మున్సిపల్ కార్యాలయం, ప్రజారవాణా శాఖ తదితర విభాగాలను సందర్శించి మహిళా ఉద్యోగులను ఆహ్వానించారు.

ముగిసిన వేడుకలు

పాండురంగాపురం (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పాండురంగాపురం గ్రామ 33వ వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి. శుక్రవారం ఉదయం శ్రీరుక్మిణీ సమేత పాండురంగ స్వామికి ఏకాదశి, రుద్రాభిషేకాలు నిర్వహించారు. గరుడ సేవ, గ్రామోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు కొండా మోహన్ రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పున్నారెడ్డిలు పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో నిందితుడికి యావజ్జీవం

హైదరాబాద్, న్యూస్‌టుడే: జంట హత్యల కేసులో నిందితుడికి న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మెహిదీపట్నం ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ కథనం ప్రకారం.. నంద్యాల నడిగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ హుస్సేన్(56)కు సుల్తానా బేగంతో వివాహేతర సంబంధం ఉంది. హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఆమె కొమర్తయ్యతో కలిసి ఉండగా 2015, జూన్ 4న ఆసిఫ్‌నగర్‌లోని బంకులో పెట్రోలు కొన్న షేక్ హుస్సేన్.. కొమ్మరయ్య, సుల్తానాబేగంపై పోసి నిప్పంటించాడు. ఇద్దరూ చనిపోయారు. ఈ కేసులో షేక్ హుస్సేన్‌కు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, గుడ్ షెప్పర్డ్ స్కూల్ వద్ద కాల్వలు శుభ్రం చేయడంలేదు. దోమల బెడద అధికంగా ఉంది. **-శ్రీనివాసచారి, స్థానికుడు**

?: పట్టణంలోని నౌమాన్‌నగర్‌లో కోతుల బెడద అధికంగా ఉంది. కాల్వలు శుభ్రం చేయడంలేదు. దోమలు అధికంగా ఉన్నాయి. **-సలాం, స్థానికుడు**

✔: కోతులను పట్టిస్తాం. కాల్వలు శుభ్రం చేయించి, దోమల మందు పిచికారి చేయిస్తాం...

లక్ష్మీ నారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: అగ్నిమాపక కేంద్రం పక్కగా ఉన్న మినీ ట్యాంకుకు బిరడాలు లేవు. నీళ్లు వృథాగా పోతున్నాయి. **-ఖాజా, స్థానికుడు.**

?: వడ్లపేటలో చేతిపంపు వద్ద ఉన్న వీధి దీపం వెలుగుతూ ఆరిపోతోంది. రాత్రి సమయంలో చీకటిగా ఉంది. **-వెంకట్, స్థానికుడు.** ✔: మినీ ట్యాంకునకు బిరడాలు అమర్చుతాం. వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.

-షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

మార్కెట్ యార్డులో సీటు వివాదం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాల టెక్కె మార్కెట్ యార్డులో ప్రధాన అధికారి కార్యాలయం మార్పు వివాదంగా మారింది. నంద్యాల మార్కెట్‌యార్డు కార్యాలయంలో కింద భవనంలో సెకండ్ గ్రేడ్ అధికారి, కార్యదర్శి కల్పన, అధికారులు.. పైన భవనాల్లో మార్కెట్‌యార్డు ఛైర్మన్, జిల్లా మార్కెట్‌యార్డు అధికారుల కార్యాలయాలు ఉన్నాయి. ఛైర్మన్ కార్యాలయాన్ని కింద భవనంలోకి, అధికారి కల్పన కార్యాలయాన్ని పైన ఉన్న భవనంలోకి మార్పు చేశారు. పైన కార్యాలయానికి వెళ్లకుండా కింద ఉన్న కార్యాలయంలో కల్పన కూర్చున్నారు. దీంతో ఛైర్మన్‌కు, అధికారికి మధ్య వివాదం నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. కార్యదర్శి కల్పనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఛైర్మన్ హరిబాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మంత్రులు ఫరూక్‌కు, అచ్చెన్నాయుడికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని తపాలా కార్యాలయంలో ఆదివారం స్పెషల్ ఆధార్ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఇన్‌ఛార్జి పోస్టు మాస్టర్ పాములేటి, సిబ్బంది బ్రహ్మానందం, బాబులు శుక్రవారం తెలిపారు. స్పెషల్ ఆధార్ నమోదు కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

సంక్షిప్త సమాచారం

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు మండలంలో నేడు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి తెలిపారు. మార్చి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందే పింఛన్ దారులకు పింఛన్ నగదును అందజేస్తున్నట్లు చెప్పారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలో నేడు స్వచ్ఛరథం ప్రారంభిస్తున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ ఈవో నరేంద్ర తెలిపారు. పట్టణంలోని అరుగుల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో స్వచ్ఛరథాన్ని ప్రారంభించనున్నామన్నారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: పట్టణంలోని రోఖియాబి దర్గా ఎదుట ఉన్న రైతుబజార్‌లో షెడ్డులో చెత్తచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉంటుంది. గత 20 రోజులుగా రైతుబజార్ షెడ్లు అపరిశుభ్రంగా ఉంటుండడంతో స్థానికులు ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించి శుభ్రం చేయించారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట ఉన్న డ్రైనేజీ కాల్వలో చెత్త, మురుగు అధికంగా పేరుకుపోయింది. అధికారులు చర్యలు చేపట్టి కాల్వలో చెత్తవేయకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మాధవరం(వెలుగోడు), న్యూస్‌టుడే: వెలుగోడు మండలంలోని మాధవరం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న కుందూనది వంతెనపై రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. వంతెనకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో వంతెనపై వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులతో మమేకమై వారి సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించినప్పుడే రెవెన్యూ శాఖ అధికారులకు గుర్తింపు వస్తుందని పదోన్నతితో బనగానపల్లె ఆర్డీవోగా వెళ్లిన నరేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం పాణ్యం తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజలు, రైతులు ఆయనను సత్కరించారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ప్రజల్లో అపోహలు పోగొట్టేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేంద్రుడు తెలిపారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని కాలనీలు, వార్డుల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పురపాలక కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీదు, వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ షాహబుద్దీన్‌లు స్పష్టం చేశారు. పట్టణంలోని అర్బన్‌కాలనీలో సిమెంటు రహదారి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని శక్తి బృందం హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని నడిగడ్డ పురపాలక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆసుపత్రి సెక్యూరిటీగా పనిచేస్తున్న తమకు వేతనాలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ ఎలాంటి పెండింగ్ లేకుండా చెల్లిస్తున్నారని శిరీష, రమాదేవి తెలిపారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: అహోబిలం పర్యటనకు మార్చి 4న వస్తున్న భారతీయ చైతన్య పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయ్య యాదవ్ పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు డా. బండారు నాగేశ్వరరావు యాదవ్ అన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని మార్చి 10వ తేదీ వరకు చేపట్టినట్లు మండల జనసేన అధ్యక్షులు జగదీష్‌బాబు తెలిపారు.

ఒంటెళగల(గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని ఒంటెళగలలో శుక్రవారం పటాన్ చిన్న హుసేన్,గోకారమ్మ దంపతుల ఇళ్లు విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులు, నగదు కాలిపోయాయని అన్నారు.

(1) కేవలం రూ॥ 2 లక్షలు మాత్రమే చెల్లించండి! ఇల్లు సొంతం చేసుకోండి (2BHK - 850 sft) (2) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు.
9966986866 9963254517

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఇరువర్గాలకు రాజీ మార్గంలో కేసులను పరిష్కరించేందుకు లోక్ అదాలత్ మంచి వేదికని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్న రాజా అన్నారు. శుక్రవారం ఆయన సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ, జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్‌తో కలిసి న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చాలా కాలంగా పరిష్కారానికి నోచుకోని పోలీసు కేసులను లోక్ అదాలత్‌లో సులభంగా పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులకు లోక్ అదాలత్ ఉపయోగాలపై అవగాహన కల్పించి రాజీకి వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. మార్చి 14న ఆళ్లగడ్డ న్యాయస్థాన ప్రాంగణంలో జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతంగా చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.శివరామిరెడ్డి, ఏపీపీ బి.శివప్రసాదరావు, ఏజీపీ బాలగురెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి అమ్మన్నరాజా

పట్టుదలతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

డోన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి దివాకర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వినోద్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం డోన్ ఆదర్శ పాఠశాలలో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పదోతరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులంతా పట్టుదలతో ధైర్యంగా చదివితే మంచి మార్కులతో పాసవుతారన్నారు. ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాస్తేనే మంచి ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. పదోతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానందసేవాసమితి సభ్యులు జగన్‌మోహన్, నాగభూషణంరెడ్డి, పీవీ రంగయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసులు, శేషశయనారావు, కుల్లాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులను సన్మానించిన సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు

అక్వేరియం చేపల పెంపకంతో ఉపాధి

కొవెలకుంట్ల, న్యూస్‌టుడే: అక్వేరియం చేపల పెంపకంలో శిక్షణ తీసుకున్నవారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్వేరియం చేపల పెంపకంపై విద్యార్థులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. దీనిపై శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ అక్వేరియం చేపల పెంపకం ప్రయోజనాలను వివరించారు. అన్ని విభాగాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, అన్నపూర్ణ, కృష్ణదాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో శనివారం పట్టణంలోని బీసీ కాలనీలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొంటారని వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఆయన ఆయా కాలనీల్లో పర్యటించి లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేస్తారన్నారు. అధికారులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన వెల్లడించారు.

తవ్వారు.. వదిలేశారు

■ ఆనవాళ్లు కోల్పోతున్న సీసీ రహదారులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాలు పురపాలక హోదా పొందినా.. అంతంతమాత్రంగానే ప్రగతి కనిపిస్తోంది. చాలా వీధుల్లో సీసీ రహదారులకు నోచుకోవడం లేదు. నీటి గొట్టాల ఏర్పాటు కోసం సీసీ రహదారుల మధ్య తవ్వేస్తున్నారు. కుళాయిల ఏర్పాటు చేసిన తర్వాత మరమ్మతులు చేపట్టకపోవడంతో అధ్వానంగా కన్పిస్తున్నాయి. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా దెబ్బతిన్న సీసీ రహదారుల స్థితి మారడం లేదు. మున్సిపల్ యంత్రాంగం స్పందించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని పుర ప్రజలు కోరుతున్నారు.

డోన్ పట్టణం టీచర్స్‌కాలనీలో అధ్వానంగా సీసీ రహదారి

మున్సిపల్ యంత్రాంగం విఫలం

★ డోన్ పట్టణంలోని శ్రీరామానగర్, సుందర్‌సింగ్ కాలనీ, శ్రీనివాసనగర్, టీచర్స్ కాలనీ, కొండపేట, బస్టాండు ఏరియా, ఇందిరానగర్, చిగురుమానుపేట తదితర కాలనీల్లో సీసీ రహదారుల మధ్య నీటి గొట్టాల కోసం తవ్వి.. పైపులైన్లు చేపట్టిన తర్వాత మరమ్మతులు చేయకున్నారు. బేతంచెర్లలోని కోటపేట, శ్రీనగర్‌కాలనీ, కొత్తబస్టాండు, శేషారెడ్డినగర్, హనుమాన్‌నగర్, సంజీవనగర్, బుగ్గానిపల్లి ఎస్సీ కాలనీ తదితర కాలనీల్లో ఉన్న సీసీ రహదారుల మధ్యలో కుళాయిల ఏర్పాటు కోసం తవ్వించారు. తర్వాత మరమ్మతులు చేయించకుండా విస్మరించారు.

★ నీటి గొట్టాల పనులు పూర్తైన తర్వాత ప్యాచ్ వర్కులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో నడిచేందుకు పాదచారులు, ద్విచక్ర వాహనాల్లో వెళ్లేందుకు చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల మధ్య గీత గీసినట్లుగా దెబ్బతిని చాలా అధ్వానంగా కన్పిస్తూ.. వాటి ఆనవాళ్లను కోల్పోయాయి.

చర్యలు తీసుకోవాలని వినతి

★ గతేడాది సాధారణ నిధుల కింద రూ.5 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టారు. ఈ ఏడాది జనరల్ ఫండ్ కింద రూ.1.20 లక్షలతో ప్యాచ్ పనులు చేపడుతున్నా.. ఫలితం కన్పించడం లేదు. తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పురపాలక పరిధిలో గృహాలకు కుళాయి కనెక్షన్లను ఇస్తున్న చోట్ల ఇదే పరిస్థితి తలెత్తుతోంది. తవ్విన ప్రాంతంలో మరమ్మతులు చేయించకుండా విస్మరిస్తున్నారు.

★ టీచర్స్‌కాలనీలో గతంలో రూ.10లక్షలకు పైగా వ్యయంతో అధికారులు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. నీటి గొట్టాల ఏర్పాటు కోసం బాగా ఉన్న సీసీ రోడ్డు మధ్యలో అధికారులు తవ్వారు. మరమ్మతులు చేయించడం విస్మరించారు. మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టాలని పుర ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లి: 80085 73763

డోన్, న్యూస్‌టుడే: ?: ధర్మవరం గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. మరమ్మతులు చేపట్టాలి. - రంగనాయకులు, ధర్మవరం. ✓: సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం. - వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: బుగ్గానిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. - కాలనీ వాసులు. ✓: లైన్‌మ్యాన్‌తో పగలు దీపాలు వెలగకుండా చూస్తాం. - మధుసూదన్‌రెడ్డి, ఏఈ.

?: బుగ్గానిపల్లె గ్రామ మాల పేటలో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. - బుగ్గానిపల్లె గ్రామస్థులు. ✓: నిధులు మంజూరు కాగానే సీసీ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. -హరిప్రసాద్, కమిషనర్.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని గోవిందపల్లె నూతన ఎస్సీ కాలనీలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలి. -(ప్రసాద్‌రావు). ✓: నివేదికలు పంపించాం. నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటాం. -శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో.

కొలిమిగుండ్ల (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కమ్మరి వీధి మెయిన్ రోడ్డుపై మురుగు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -మూర్తి, స్థానికుడు. ✓: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి, ఈవో.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పీర్ ఎడ్యుకేటర్ అనే అంశంపై విద్యార్థులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ సురేంద్రబాబు అధ్యక్షతన హెచ్‌పీవీ టీకాపై అవగాహన కల్పించారు. ఈ టీకాను 13, 14 సంవత్సరాల లోపు బాలికలకు వేయడం వల్ల గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం పుష్పలత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తవి అమర్చారు.. పాతవి మరిచారు

దొర్నిపాడు మండలం వెంకటేశ్వరనగర్ గ్రామంలోని విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. గ్రామంలో పలు చోట్ల కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు. వాటి పక్కనే ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న పాత స్తంభాలు తొలగించకుండా అలాగే ఉంచారు. వర్షాలు, గాలులకు విరిగి అటుగా వెళ్లే వాహనాలు, పాదచారులపై పడే ప్రమాదం ఉంది. విద్యుత్తు అధికారుల స్పందించి పాత స్తంభాలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, దొర్నిపాడు

సర్వీసు దారి.. సొంత స్థలంగా మారి

బేతంచెర్ల మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలో జాతీయ రహదారి 340బి రోడ్డు పక్కనే ప్రజల సౌకర్యం కోసం ఇరువైపులా సర్వీసు రోడ్లను సుమారు కిలో మీటరు మేర నిర్మించారు. సర్వీసు రోడ్డు ఇంకా అసంపూర్తిగా నిర్మాణం ఉన్నా.. కొంత మంది దుకాణదారులు, వ్యాపారాలు కట్టెలు, రాళ్లు, బండలు వేస్తూ ఆక్రమించేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సర్వీసు రోడ్డుపైన దుకాణాలు నిర్వహించడమే కాకుండా లారీలు నిలుపుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

పశువుల సంచారం.. ప్రాణ సంకటం

కొవెలకుంట్ల పట్టణంలోని పాండురంగ థియేటర్ సమీపం నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు రహదారిపై నిత్యం పశువుల యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ రోడ్లపైనే సేద తీరుతుండగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొవెలకుంట్ల

పూర్తికాని ప్రహరీ నిర్మాణం

డోన్ మండలం వెంకటాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు సరైన ప్రహరీ లేదు. డోన్ నుంచి కృష్ణగిరి, ఇటు కోయిలకొండ, చిట్యాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులు ఆరుబయట వచ్చినప్పుడు ఏ ఇబ్బందులు తలెత్తుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ ఏర్పాటు కోసం పునాదులు తవ్వి పిల్లర్లకు కడ్డీలు వేశారు. పనులు ముందుకు సాగటంలేదు. పాఠశాల చుట్టూ కంప చెట్లు, పిచ్చిమొక్కలు ఉండటంతో చీడపురుగులు వచ్చే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, వెంకటాపురం(డోన్)

నీటి తొట్టెకు నిర్వహణ కరవు

డోన్ మండలంలోని ఓబులాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న మినీ నీటి తొట్టె పాచిపట్టి అధ్వానంగా ఉంది. దీంతో ఇక్కడ నీరు పట్టుకునేందుకు గ్రామస్థులు జంకుతున్నారు. కుళాయిల వద్ద పాచి ఉండటంతో చాలా మంది జారి కింద పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి శుభ్రం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ గ్రామీణం

అహోబిలేశుని లడ్డూ ప్రసాదం తయారీ

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలేశుని బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు లడ్డూ ప్రసాదం సిద్ధం చేస్తున్నారు. దిగువ అహోబిలంలోని ధ్వజ స్తంభం సమీపంలోని మండపంలో సిబ్బంది లడ్డూ తయారీలో నిమగ్నమయ్యారు. ఆలయ సిబ్బంది అశోక్‌కుమార్, శివ, బాలచంద్రుడు పర్యవేక్షణలో సుమారు 20 మంది సిబ్బంది లడ్డూ తయారు చేస్తున్నారు. గతంలో లడ్డూ పరిమాణం 60-70 గ్రాములు ఉండగా, ప్రస్తుతం 80-100 గ్రాములు ఉండేలా తయారు చేస్తున్నారు. నాణ్యమైన నెయ్యి, జీడిపప్పు, ద్రాక్షలను వినియోగిస్తున్నారు. ఇప్పటికే 50 వేల లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్న సిబ్బంది

ఆధ్యాత్మికం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామ దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వివిధ పూజలు, హోమాలు, వేదపారాయణం, మహామంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అబ్దుల్లాపురం, కోరుమానుపల్లె, చింతలాయపల్లె, ఉమ్మాయిపల్లె, తోళ్లమడుగు గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ గ్రామీణం: వీరభద్రస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

ఆళ్లగడ్డ గ్రామీణం, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దిగువ అహోబిలం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కళారాధన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంటోంది. శుక్రవారం తితిదే ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తన అలరించింది. జి.జంబులదిన్నె గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయాన్ని పునరుద్ధరించారు. శుక్రవారం వీరభద్ర స్వామికి వేదపండితులు పూజలు చేసి ఆలయాన్ని పునఃప్రారంభించారు. యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం బనగానపల్లి నూతన ఆర్డీవో నరేంద్రనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు.

కమిషనర్ తీరుపై కౌన్సిలర్ల నిరసన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కౌన్సిల్ అత్యవసర సమావేశంలో కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌పై కౌన్సిల్ సభ్యులు మండిపడ్డారు. అజెండాలో 27 అంశాలను రూపొందించారు. స్థానిక ఎమ్మెల్యే సిఫారసుతోపాటు వైస్‌ఛైర్మన్, కౌన్సిలర్లు ఇచ్చిన అంశాలు అజెండాలో ఎందుకు పొందుపరచలేదని కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌ను మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ సైతం నిలదీశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. తాము ఇచ్చిన అంశాలను అజెండాలో రూపొందించకుండా వాటిపై సంతకం చేయకుండా వెనక్కు పంపిస్తారా అని కౌన్సిల్ సభ్యులు నిరసన తెలియజేస్తూ అజెండాలో రూపొందించిన 27 అంశాలన్నింటినీ వాయిదా వేసి.. కౌన్సిల్ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆందోళన వ్యక్తం చేసిన వారిలో వైస్ ఛైర్మన్ జాకీర్‌హుసేన్, కౌన్సిలర్లు పి.సుంకయ్య, విమల, సుమలత తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టుదల, ఏకాగ్రతతో పాఠ్యాంశాలను అర్థం చేసుకుని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రధానోపాధ్యాయురాలు మైమున్నీసాబేగం విద్యార్థినులకు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని రైతుల ఆందోళన

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలంలో జాతీయ రహదారి 340బి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు గాజుల హరి కృష్ణ, నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం గొరుమానుకొండ సమీపంలో జరుగుతున్న రహదారిపైన రైతులు శ్రీహరి, నాగన్న, రమేష్ తదితరులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్ల నుంచి సాంకేతిక కారణాలతో నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గొరుమానుకొండ శివారులో నిరసన తెలుపుతున్న రైతులు

స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోండి

కొవెలకుంట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛ రథం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. పొడి చెత్త నిర్వహణలో భాగంగా గ్రామాల్లో స్వచ్ఛ రథం తిరుగుతుందని చెత్తను ఇచ్చి వీటికి బదులుగా ప్రభుత్వ ధరల ప్రకారం నిత్యావసరాలు తీసుకోవచ్చన్నారు. గ్రామ స్వచ్ఛతకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలో డోన్ రహదారిలోని పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై డోన్ వైపు ఫ్యాక్టరీకి వెళ్తున్నారు. ఇదే సమయంలో హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన బండ రామమద్దయ్య ద్విచక్రవాహనంపై వెళ్తూ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సంజామల, న్యూస్‌టుడే: స్థానిక ఉపాధి కార్యాలయంలో శనివారం వీబీ జీ రామ్‌జీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీవో రవిప్రకాశ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . కొత్త పథకం తీరుతెన్నులు, ప్రయోజనాలపై పూర్తిగా అవగాహన కల్పిస్తామన్నారు.

కొవెలకుంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని వల్లంపాడు గ్రామంలో నీటి సంరక్షణ కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఈ మధుసూదన్, ఏఈ సాయికుమార్ రాజు, సర్పంచి జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం మండల సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నరహిమాన్ అన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తెలియజేశారు. చింతలచెరువు, కేపీ తండా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని కోరారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మార్చి ఒకటో తేదీ నుంచి భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ పథకాలు వర్తించనున్నాయని కార్మిక శాఖ అధికారి మురళీ కృష్ణ తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు చరవాణులకు దూరంగా ఉండాలని ఎంఈవో నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మహదేవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో శుక్రవారం తనిఖీ చేశారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని బనగానపల్లి గ్రామీణ సీఐ మంజునాథరెడ్డి, అవుకు ఎస్సై అశోక్ శుక్రవారం సందర్శించారు.

అవుకు, న్యూస్‌టుడే: కొండమనాయునిపల్లె గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం శనివారం ముగిసింది.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండల సర్వసభ్య సమావేశాన్ని మార్చి 2న నిర్వహించనున్నారని ఎంపీడీవో రామక్రిష్ణవేణి తెలిపారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వైకాపా కార్యకర్త రంగస్వామికి నగర పంచాయతీ ఛైర్మన్ సీహెచ్ చలంరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసినట్లు విజయభాస్కర్ శుక్రవారం తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణ విద్యుత్తుశాఖ ఇన్‌ఛార్జి ఏఈగా మురళీకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: హరివరం గ్రామంలో శుక్రవారం కుక్కలు దాడి చేయటంతో జింక మృతి చెందింది. పశువైద్యాధికారి డా. రవీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. అటవీ సిబ్బంది ఖననం చేశారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భళా బాలిక.. పతకాల మాలిక

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె గ్రామంలోని కాశిరెడ్డి నాయన జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు యోగాలో రాణిస్తున్నారు. పల్లె ప్రాంతాలకు చెందిన బాలికలు అయినప్పటికీ వ్యాయామ అభ్యసనలపై దృష్టి సారించి యోగాసనాలు నేర్చుకుంటున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సొంతం చేసుకుంటున్నారు.

ఖాకీ కొలువే లక్ష్యం – మల్లిక, ఎనిమిదో తరగతి

ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె గ్రామానికి చెందిన అబ్రహం, అభిషేకమ్మ దంపతుల కుమార్తె మల్లిక పేరాయిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. శారీరక వ్యాయామాలపై ఆసక్తి ఉండటంతో యోగా శిక్షకుడు షాషావలి శిక్షణ ఇచ్చారు. ఆసనాలను శ్రద్ధతో నేర్చుకొని పోటీలకు సన్నద్ధమైంది. గతేడాది నవంబరులో కర్నూలులో జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ యోగాసన పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచింది. గతేడాది ఫిబ్రవరిలో కర్నూలులో జరిగిన యోగా అసోసియేషన్ జిల్లా స్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచింది. సెప్టెంబరులో ద్వారకా తిరుమలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన ఇచ్చి ప్రశంసాపత్రం అందుకుంది. ఖాకీ కొలువే లక్ష్యమని మల్లిక చెబుతోంది.

జాతీయ స్థాయిలో రాణిస్తా – మానస, ఎనిమిదో తరగతి

ఆళ్లగడ్డ మండలంలోని బత్తలూరు గ్రామానికి చెందిన రవి, శాంతి దంపతుల కుమార్తె మానస పేరాయిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. క్రీడలపై ఆసక్తి ఉండటం యోగాసనాలు సులువుగా వేస్తుండటంతో యోగా శిక్షకుడు షాషావలి తర్ఫీదు ఇచ్చారు. యోగాలో పట్టు సాధించిన మానస పోటీలకు సన్నద్ధమైంది. గతేడాది నవంబరులో కర్నూలు నగరంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకుంది. ఫిబ్రవరిలో కర్నూలులో జిల్లాస్థాయి యోగాసన అసోసియేషన్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యమని మానస చెబుతోంది.

జనసేన బలోపేతమే లక్ష్యం

కొవెలకుంట్ల, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని ఆ పార్టీ నంద్యాల పార్లమెంటు ఇన్‌ఛార్జి కిలారి రోశయ్య అన్నారు. కొవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సురేష్‌బాబు ఆధ్వర్యంలో 'ఉద్యమి' క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రోశయ్య మాట్లాడుతూ.. పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బనగానపల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును వేగవంతంగా రికార్డుస్థాయిలో చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, గుర్రప్ప, చెన్నకృష్ణుడు, పృథ్వీ, అజిత్, ఓబులేసు, రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిలారి రోశయ్య

వంద రోజుల ప్రణాళికతో మెరుగైన ఫలితాలు

పీఆర్‌పల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని డిప్యూటీ ఈవో వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శుక్రవారం పీఆర్‌పల్లె, హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజా సేవ చేస్తానని ఆర్డీవో నరేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లి ఆర్డీవోగా ఆయన శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లి రెవెన్యూ డివిజన్‌ను కొత్తగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఇక్కడ ఎన్నో భూసమస్యలు ఉన్నాయని, నిబంధనల ప్రకారం విచారణ చేసి పరిష్కార దిశగా ముందుకు సాగుతామన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలు తీరుస్తామన్నారు. ఆయనకు తహసీల్దారు నారాయణరెడ్డి, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్డీవో నరేంద్రనాథ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న తహసీల్దారు, సిబ్బంది

పాల కేంద్రాల్లో నమూనాల సేకరణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో ఆహార తనిఖీ అధికారులు సోదాలు నిర్వహించారు. పట్టణంలోని పాల కేంద్రాలను పరిశీలించారు. ఆహార నాణ్యత తనిఖీ అధికారి వెంకటరాముడు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా తాము తనిఖీలు నిర్వహించి, నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు. ప్రజలు పాలను కొనుగోలు చేసే సమయంలో ప్రాథమికంగా వాటి నాణ్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆహార నాణ్యత తనిఖీ అధికారి ఖాశీంవలి పాల్గొన్నారు.

పాలను పరీక్షిస్తున్న అధికారులు

టైలర్స్ డే శుభాకాంక్షలు
టైలర్స్ సహోదరులకు, కస్టమర్లకు, మిత్రులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.. టైలర్స్ డే సందర్భంగా విచ్చేయుచున్న శ్రీమతి బి.సి.ఇందిరమ్మ గారికి స్వాగతం-సుస్వాగతం
బి.అహ్మద్ హుస్సేన్ అధ్యక్షులు
టి.మహేష్ బాబు ఉపాధ్యక్షుడు
షేక్ హుస్సేన్ పీరా సెక్రటరీ
షేక్ ఖాజా జాయింట్ సెక్రటరీ
కె.అశ్వత్ కుమార్ రెడ్డి ట్రెజరర్
టైలర్స్ అసోషియేషన్ కోవెలకుంట్ల

బిందె నీటికి బండెడు కష్టం

జిల్లాలోని పైక్‌మాల్ గ్రామంలో తాగునీటి ఎద్దడి అధికంగా ఉంది. గ్రామంలోని బోర్లు, తాగునీటి పైపులు పనిచేయకపోవడంతో మహిళలు చాలా దూరం వెళ్లి నీటిని తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు నీరుకోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. – న్యూస్‌టుడే, బరగఢ్

ఆశాల సేవలు ఆదర్శనీయం

భువనేశ్వర్: ఆశా కార్యకర్తలు మహిళాలోకానికి ఆదర్శమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రశంసించారు. శుక్రవారం సంబల్‌పూర్ జిల్లా ఆసుపత్రిలో ఆశా కార్యకర్తల అభినందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నిజాయతీగా కార్యకర్తలను సత్కరించారు.

ఆశాలను సత్కరిస్తున్న కేంద్రమంత్రి ధర్మేంద్ర

మావోయిస్టులకు ఇదే చివరి అవకాశం

యోగేష్ బహదూర్ ఖురానియా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మావోయిస్టులకు ఇదే చివరి అవకాశమని, లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, ధిక్కరిస్తే ఎన్‌కౌంటర్ తప్పదని డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా హెచ్చరించారు. శుక్రవారం కటక్‌లోని పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంలో డీజీపీ విలేకర్లతో మాట్లాడుతూ మార్చి నెలాఖరులోగా మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయని, ఇప్పటికే ఎంతోమంది లొంగిపోయారని తెలిపారు. కొంధమాల్ జిల్లా దారింగిబాడి అడవుల్లో తలదాచుకున్న మావోయిస్టు సుక్రు కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నట్లు తెలిపారు. లొంగిపోతున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

1.15 కోట్ల మందికి హెచ్‌పీవీ టీకాలు

ముఖేష్ మహాలింగ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 1.15 కోట్ల మంది కౌమార బాలికలకు హ్యూమన్ పపిల్లోమావైరస్(హెచ్‌పీవీ) టీకాల వేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ చెప్పారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా ఇది ప్రారంభం కానుందన్నారు. కౌమార బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ నియంత్రణకు వేసే ఈ టీకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 311 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు బాలికలకు ఒక డోసు, 14 ఏళ్ల నుంచి వివాహానికి వరకు మూడు డోసుల చొప్పున టీకాలు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

రేకులతో అడ్డు.. భద్రత అడగొద్దు

జిల్లాలోని సిమిలిగుడ సమితి సద్దామ్‌లో ఉన్న సేవాశ్రమం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇక్కడ ప్రహరీ శిథిలావస్థకు చేరుకోవడంతో రేకులు అడ్డుపెట్టి [illegible] చేతులు దులుపుకొంటున్నారు. ఈ ఆవరణలో 100 మంది ఉన్న ఓ ఆశ్రమ పాఠశాల, 40 మందితో మరో పాఠశాల ఉన్నాయి. చిన్నారులు, అమ్మాయిలు ఉన్నా వారి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. ఎప్పుడు కూలిపోతుందో, ఎప్పుడు ఎవరు ప్రవేశిస్తారని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఈ విషయంపై సద్దామ్ సర్పంచి రబి హంటల్ మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా ప్రహరీ నిర్మించాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి సునీల్‌కుమార్ తంతిని ప్రశ్నించగా ప్రహరీ గోడ నిర్మాణంపై ఐటీడీఏ అధికారులతో చర్చించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, సిమిలిగుడ

అలసిపోయారు.. వలసపోతున్నారు..!

- ఉపాధి నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు పయనం
- ఖాళీ అవుతున్న గజపతి జిల్లాలోని గ్రామాలు

– న్యూస్‌టుడే, పర్లాఖెముండి

ఎన్ని ప్రభుత్వాలు మారిన గజపతి జిల్లా ప్రజల తలరాతలు మారడం లేదు. జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని అధికారులు, పాలకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంటోంది. పొట్ట చేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు వలస బాట పడుతున్నారు. దీంతో ఊళ్లన్నీ బోసిపోతున్నాయి. జిల్లాలోని మోహన, నువాగడ, గుమ్మ, ఆర్. ఉదయగిరి, రాయగడ సమితుల ప్రజలు కేరళ, తమిళనాడు, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలకు అధికంగా వెళ్తున్నారు.

▶ సొంత ఊరిలో ఉపాధి కరవవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ఇక్కడి గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేయలేకపోయింది.

▶ అమ్మమ్మలు, తాతయ్యల వద్ద పిల్లల్ని వదిలేసి భార్యాభర్తలు పని కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్న దీన స్థితి జిల్లాలో ఎటు చూసినా కనిపిస్తోంది.

▶ నువాగడ సమితి పుత్తూరు గూడా పంచాయతీ తుమానో గ్రామంలో సుమారు 50కి పైగా కుటుంబాలు విజయవాడకు ఉపాధి నిమిత్తం వెళ్లిపోయాయి. వ్యవసాయం మినహా ప్రత్యామ్నాయ పని దొరకడం లేదని, 6 నెలలు ఖాళీగా ఉండటం కష్టంగా మారడంతో వెళ్లిపోతున్నామని వలస కార్మికులు వాపోయారు.

▶ జిల్లా నుంచి వేలాదిమంది వలస వెళ్తుంటే అధికారుల వద్ద 35 మంది మాత్రమే వెళ్లినట్లు సమాచారం నమోదు కావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

▶ గతేడాది 28 మంది కార్మికులు మృతి చెందారన్న వివరాలు దస్త్రాలు ఉన్నప్పటికీ సంఖ్య ఎక్కువగానే ఉండొచ్చని సమాచారం.

▶ జిల్లాలోని మోహన, నువాగడ ప్రాంతాల నుంచి అధికంగా ప్రజలు వలస వెళ్తున్నారు. ఇక్కడ నుంచి నెల కిందట 15 అవగాహన శిబిరాలు నిర్వహించారు. వలస వెళితే.. 'పరేషామ్ పోర్టల్'లో నమోదు చేసుకుంటే మంచిది. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం సాయం పొందొచ్చు'. అని జిల్లా కార్మిక శాఖ అధికారిణి భారతి బెహరా తెలిపారు.

వ్యానులో ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్న కార్మికులు

ఆలూ సాగుకు ఓఎంసీ చొరవ

300 మంది రైతులకు 130 క్వింటాళ్ల విత్తనాల పంపిణీ

పంపిణీకి సిద్ధం చేసిన ఆలూ విత్తనాలతో ఓఎంసీ అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కేంఝర్ జిల్లా బార్బిల్ మైనింగ్ ప్రాంతంలో బంగాళాదుంపల(ఆలూ) సాగుకు ఒడిశా మైనింగ్ కార్పొరేషన్(ఓఎంసీ) చొరవ చూపుతోంది. గనుల ప్రభావిత గ్రామాల్లో రైతులకు ఆలూ విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఓఎంసీ వర్గాలు అందించిన సమాచారం మేరకు పిధాపాఖర్, బసంత్‌పూర్, పురుణాదిహి, హండిభంగ, కాటుపాలి తదితర గ్రామాల్లో వీటిని పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 300 మంది రైతులకు 130 క్వింటాళ్ల ఆలు విత్తనాలను అందజేశారు. అంతేకాకుండా వ్యవసాయ అధికారులతో సాగులో మెలకువలను అన్నదాతలకు నేర్పించారు. ఆలూ సాగుతో రైతులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఓఎంసీ వర్గాలు పేర్కొన్నాయి.

పోలీసులకు చిక్కిన సైబర్ మోసగాడు

- రూ.75 లక్షలకు పైగా దోచుకున్నట్లు వెల్లడి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జాజ్‌పూర్‌లో రూ.75 లక్షలకు పైగా సైబర్ మోసాలకు పాల్పడిన నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జాజ్‌పూర్ ఎస్పీ యశ్‌ప్రతాప్ శ్రీమల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. మకేయిపూర్ ప్రాంతానికి చెందిన దేబాశిష్‌రౌత్ గత కొంతకాలంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడు. అమాయక వ్యక్తుల పేరిట బ్యాంకు ఖాతాలు తెరిచి అక్రమంగా సైబర్ రాకెట్ నిర్వహిస్తున్నాడు. లావాదేవీల అంశమై ఆదాయపు పన్ను శాఖ అధికారులకు చిక్కకుండా రౌత్ తెలివిగా తప్పించుకునేవాడు.

వివరాలు వెల్లడిస్తున్న యశ్‌ప్రతాప్

దీని వెనక ఇంకెవరైనా ఉండొచ్చన్న కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు శ్రీమల్ వెల్లడించారు. ఇందులో భాగంగా డిజిటల్ ఆధారాల కోసం లావాదేవీల దస్త్రాలను పరిశీలిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

పరదీప్‌నకు గ్రీన్ హైడ్రోజన్ జెట్టీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తూర్పు తీరానికి నౌకా వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా ముందు జలో ఉన్న పరదీప్‌లో గ్రీన్ హైడ్రోజన్ జెట్టీ నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. రూ. 797 కోట్లు కేటాయించనుంది. ఏడాదిలో 4 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కూడిన గ్రీన్ హైడ్రోజన్ జెట్టీకి పరదీప్ పోర్ట్ ట్రస్ట్(పీపీటీ) రూ.159.43 కోట్లు కేటాయిస్తుంది. మిగతా వ్యయం కేంద్రం భరిస్తుంది. రెండేళ్లలో పనులు పూర్తిచేయాలన్నది ధ్యేయం. శుక్రవారం దిల్లీలో కేంద్ర నౌకా వాణిజ్యశాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ విలేకరులతో మాట్లాడుతూ సరకు రవాణాలో అగ్రగామిగా ఉన్న పరదీప్ ఓడరేవు విస్తరణ పనులు దశలవారీగా జరుగుతున్నాయన్నారు. భారత్‌లో ఓడరేవులకు ప్రధాని నరేంద్రమోదీ ప్రాధాన్యతిస్తున్నారని, తూర్పు రాష్ట్రాల్లోని పోర్టుల్లో పరదీప్ ప్రధానమైనది కావడంతో గ్రీన్ జెట్టీ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. దీనికి సంబంధించి పోర్ట్‌ట్రస్ట్ అధ్యక్షుడు పి.ఎల్. హరనాథ్ ఇదివరకు నిపుణులతో సమావేశమై జెట్టీ నిర్మాణ నివేదిక(డీపీఆర్) సిద్ధం చేయించారు. కేంద్రం ఆమోదించి నిధులు కేటాయించడంతో పనులు ప్రారంభమవుతున్నాయి.

మార్చి 5న అమిత్‌షా రాక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మార్చి 5 సాయంత్రం భువనేశ్వర్ చేరుకోనున్నారు. 6న కటక్ మండలి పరిధిలోని కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం(సీఐఎస్ఎఫ్) ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారు. ఖుర్దా జిల్లా జట్నీలో ఫోరెన్సిక్ విజ్ఞాన విశ్వవిద్యాలయం(ఎన్ఎఫ్ఎస్‌యూ), ఎన్ఎఫ్ఎస్‌యూ పరిశోధనా కేంద్రం నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. పోలీసుశాఖ ఉన్నతాధికారులతో మావోయిస్టుల ఆపరేషన్‌కు సంబంధించి సమీక్షిస్తారు. గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనూగార్గ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. అమిత్‌షా పాల్గొననున్న కార్యక్రమాలు విజయవంతం చేయాలని, భద్రతాపరంగా గట్టి బందోబస్తు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంతశర్మ, డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో సీఎస్ అనూగార్గ్, డీజీపీ ఖురానియా, తదితర అధికారులు

మహానది పరిశీలనకు ట్రైబ్యునల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహానది పరివాహక ప్రాంతం సందర్శనకు ట్రైబ్యునల్ అధ్యక్షుడు జస్టిస్ బెలా త్రివేది అధ్యక్షతన 10 మంది సభ్యులు ఝార్సుగుడ చేరుకున్నారు. శుక్రవారం వారంతా సంబల్‌పూర్‌లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మహానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్(ఏజీ) పీతాంబర ఆచార్య సంబల్‌పూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ మహానది జల వివాదం త్వరలో పరిష్కారమవుతుందని, రెండు రాష్ట్రాల మధ్య చివరి విడత చర్చలు జరుగుతున్నాయన్నారు. ట్రైబ్యునల్ బృందం పరిశీలనతో త్వరలో వివాదం పరిష్కారమవుతుందన్నారు.

బావిలో పడి గున్న ఏనుగు మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బావిలో పడి గున్న ఏనుగు మృతిచెందిన ఘటన కేంఝర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. అటవీశాఖ వర్గాల సమాచారం మేరకు కొదొబౌన్సులి గ్రామ సమీపంలో ఆహారపు వేటకు ఏనుగుల గుంపు చొరబడింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన మోహన్‌చరణ్ మహంతా పొలంలో ఉన్న బావిలో ఓ గున్న ఏనుగు పడిపోయింది. వేకువజామున 3 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో ఏనుగు తలకు తీవ్ర గాయాలై మృతిచెందింది. గున్న ఏనుగును కాపాడేందుకు బావి పైభాగం అంచున ఉన్న రాళ్లను తోటి ఏనుగులు నీటిలో వేసే సమయంలో దాని తలకు గాయాలై అది చనిపోయి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి సిబ్బంది చేరుకొని ఏనుగు కళేబరాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు వెల్లడించారు.

జాతీయ కరాటే పోటీల్లో రజతం

గెలిచిన పతకంలో వాలెంటినా

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కియా) ఆధ్వర్యంలో దిల్లీలోని తాల్‌కోటరా ఇండోర్ స్టేడియంలో ఈనెల 26 నుంచి జరుగుతున్న అయిదో జాతీయ కరాటే పోటీలకు రాష్ట్ర క్రీడాకారులు వెళ్లిన సంగతి తెలిసిందే. తొలిరోజు గురువారం నిర్వహించిన మహిళా విభాగంలో కాటా అంశంలో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారిణి వాలెనా వాలెంటినా ద్వితీయ స్థానం పొంది రజత పతకం గెలుచుకున్నారు. ఒడిశా కరాటే సంఘం వ్యవస్థాపకుడు, కోచ్ హరిప్రసాద్ పట్నాయక్ శుక్రవారం 'న్యూస్‌టుడే'కు వివరాలు తెలియజేశారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్ వేదికగా గురువారం రాత్రి ఒడిశా వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు(ఎడబ్ల్యుఎస్ఎస్‌బీ) 28వ బోర్డు సమావేశం పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని 6 నగరాలు, 114 మున్సిపాలిటీ, ఎన్ఏసీలకు ఈ ఏడాది వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగ్గా ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యతిస్తున్నందున లోపాలకు కనిపించకూడదన్నారు. పథకాలు, వాటి పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాడి, అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

అధికారులతో మంత్రి కృష్ణచంద్ర సమీక్ష

820 మంది ఉద్యోగాలకు ఎంపిక

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఉద్యోగ మేళా జరిగింది. రాష్ట్ర వృత్తి నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక విద్య విభాగం, జిల్లా యంత్రాంగం, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం సంయుక్తంగా గురువారం నిర్వహించారు. చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్ పాల్గొని మేళాను ప్రారంభించారు. 1,394 మంది అభ్యర్థుల పేర్లు నమోదు చేసుకోగా 820 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 215 మందికి ఎమ్మెల్యే నియామకపత్రాలు అందజేశారు. మరో 181 మంది ఉపాధి, శిక్షణకు ఎంపికయ్యారని జిల్లా సమాచార ప్రజా సంబంధాల అధికారి (డీఐపీఆర్‌వో) సౌరవ్ ప్రధాన్ తెలిపారు.

నియామక పత్రాలు అందజేస్తున్న చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్

సున్నాపురంలో మత్స్య కళాశాల ఏర్పాటు చేస్తాం

గోపాలపూర్, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని సున్నాపురం తీర గ్రామంలో మరో మత్స్య కళాశాల ఏర్పాటు చేస్తామని, బడ్జెట్‌లో ప్రభుత్వం మత్స్య సంపద, పరిశోధనలు, మత్స్యకారుల వికాసానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ చెప్పారు. శుక్రవారం గోపాల్‌పూర్‌కి చేరువలోని రొంగాయిలొండ మత్స్య కళాశాల 26వ ఆవిర్భావ వేడుకలో పాల్గొని మాట్లాడారు. సముద్రం, నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లో మత్స్య సంపద పెంపొందిస్తామన్నారు.

అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం మోహన్ భేటీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మోహన్‌చరణ్ మాఝి శుక్రవారం ఉదయం రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. 2026-27 రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ● సీఎం దిల్లీలోని భాజపా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ కేంద్రశాఖ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిశారు. రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలు, పార్టీ పరిస్థితుల గురించి వివరించినట్లు తెలిసింది. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరు నేతలు కూలంకషంగా చర్చించినట్లు సమాచారం.

మంత్రి వైష్ణవ్‌తో సీఎం మోహన్ కరచాలనం

స్వర్గ సీమలో.. ముసురుకున్న చీకట్లు

పోలీసులు స్వాధీనం చేసుకున్న హ్యాష్ ఆయిల్

– న్యూస్‌టుడే, సిమిలిగుడ

గంజాయి సాగుకు కేంద్రంగా మారిన కొరాపుట్

అడ్డుకట్ట వేస్తున్నా.. ఆగని దందా

- గంజాయి సాగు, అక్రమ రవాణాకు కొరాపుట్ స్థావరంగా మారింది. ప్రకృతికి నిలయమైన జిల్లాలో చీకటి వ్యాపారం చెడ్డ పేరును తీసుకొస్తోంది.
- ఒకప్పుడు మల్కాన్‌గిరి జిల్లాలో గంజాయి సాగు, విక్రయాలు, రవాణా జరిగేది క్రమేణా కొరాపుట్‌లో ఆ పరిస్థితి అధికమైంది. ముమ్మరంగా దాడులు జరుగుతున్నా.. అక్రమ రవాణా, గంజాయి సాగు ఆగడం లేదు.
- గంజాయి రూపాలను మార్చుకుంది. తయారీ కేంద్రాలను రహస్యంగా ఏర్పాటు చేసి, హ్యాష్ ఆయిల్(ద్రవ గంజాయి)గా మార్చి విక్రయిస్తున్నారు. ఒడిశా-ఆంధ్రా సరిహద్దులో జోలాపుట్ జలాశయ ప్రాంతంలో ఐలాండ్‌ను అనుకూల ప్రాంతంగా మార్చుకున్నారు.
- పోలీసులు గురువారం చేసిన దాడిలో రూ. 200 కోట్లు విలువైన 1800 లీటర్ల హ్యాష్ ఆయిల్, వెయ్యి కిలోల గంజాయి ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు.
- కొరాపుట్ జిల్లాలో గంజాయి నాణ్యంగా ఉంటుందని భావిస్తున్న అక్రమ వ్యాపారులు ఈ ప్రాంతానికి వచ్చి కొనుగోలు చేసి దర్జాగా తరలిస్తున్నారు. బొయిపరిగుడ, లమతాపుట్, మచ్‌ఖండ్, నందపూర్ సమితుల్లో అధికంగా సాగు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.
- పంజాబ్, హరియాణా, దిల్లీ, ఆంధ్ర, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. కొబ్బరి బొండాలు లోడు, అల్లం బస్తాలు, పనసకాయల లోడుల్లో రహస్యంగా తరలించేస్తున్నారు. వాహనాలకు రహస్య అరలు, అంబులెన్స్, ఆయిల్ ట్యాంకర్, కంటైనర్, లారీలు, వ్యాన్లు, పికప్ వ్యానులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను సైతం రవాణా వినియోగిస్తున్నారు.

ఎలా పట్టుకున్నారు

జిల్లాలోని ముఖ్య పట్టణమైన జయపురంలో నెలరోజుల కిందట హ్యాష్ ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలోనే ఆయిల్ తయారీ కేంద్రం ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు నిఘా వర్గాలను రంగంలోకి దించాయి.

- తయారీ దారుల ప్రతి కదలికను పసిగట్టిన నిఘావర్గాలు తయారీ కేంద్రాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు.
- అక్కడికి చేరుకోవాలంటే రోడ్డు మార్గం లేకపోవడంతో కొంత దూరం నడిచి, నదుల్లో పడవ ప్రయాణం చేసి పక్కా ప్రణాళికతో దాడి చేసి అతిపెద్ద విజయాన్ని పోలీసులు నమోదు చేశారు.
- అంతర్ రాష్ట్ర ముఠా ఈ వ్యవహారం వెనక ఉందన్న ఎస్పీ రోహిత్ వర్మ దర్యాప్తు ప్రారంభించామని తప్పకుండా పట్టుకుంటామని తెలిపారు.
- గతేడాది జనవరి నుంచి 2026 ఫిబ్రవరి వరకు 131 కేసులు నమోదు చేయగా, 72 మందిని అరెస్ట్ చేశారు. 20, 477 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి తయారీ కేంద్రం ఉన్న ప్రాంతానికి చెందిన లోకేషన్ మ్యాప్

వికాస్‌మంథన్ శిక్షణ శిబిరం ప్రారంభం

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, ఇతర ఉన్నతాధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: స్వతంత్ర ఒడిశా 2036 నాటికి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనుంది. ఈలోగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విజన్ డాక్యుమెంట్ సిద్ధం కావడంతో ఇటీవల సీఎం మోహన్‌చరణ్ మాఝి ప్రభుత్వశాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులతో సమావేశమై డాక్యుమెంట్‌లో ఉన్న పనులు చేయాలని ఆదేశించారు. దీనిపై శుక్రవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనూగార్గ్ అధ్యక్షతన 'వికాస్‌మంథన్' శిక్షణ శిబిరం ప్రారంభమైంది. సీఎస్ మాట్లాడుతూ విజన్ డాక్యుమెంట్ తగ్గట్లు అభివృద్ధి చేసి చూపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విజిలెన్స్ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: స్థలం బదిలీ కేసుకు సంబంధించి యజమాని నుంచి రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజిలెన్స్ అధికారులకు చిక్కారు. కేంద్రపడ జిల్లా రాజ్‌నగర్ తహసీల్ పరిధిలో **ప్రద్యుమ్న కేసరి బెహురా** ఆర్ఐగా చేస్తున్నారు. ఓ కేసు విషయమై స్థలం యజమానికి ప్రద్యుమ్న రూ.5 వేలు లంచం డిమాండు చేశారు. బాధితుడు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించగా, నిఘా పెట్టడంతో లంచం తీసుకుని దొరికిపోయాడు.

కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కుటీర పరిశ్రమలు, చేతివృత్తులకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తున్నందున అవకాశాలు సద్వినియోగం చేసుకుని రాణించాలని చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పూనం గుహ తాపస్‌కుమార్ చెప్పారు. భువనేశ్వర్‌లోని కళాభూమిలో ఏర్పాటైన 'తోషాళి కుటీర పరిశ్రమల మేళా-2026' గురువారం రాత్రి ముగిసింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుహ మాట్లాడుతూ 64 చేతివృత్తులకు గుర్తింపునిచ్చిన ప్రభుత్వం ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ ప్రధాన కార్యదర్శి(ఏసీఎస్) ప్రతాప్‌చంద్ర, సహాయ కార్యదర్శులు సుబ్రత్‌కుమార్ బెహర, చిన్మయ బిశ్వాల్, మమతానాయక్, తదితర అధికారులు పాల్గొన్నారు. ముగింపు వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రముఖ ఒడిస్సీ నృత్యకారిణి ఇలియానా సితారిష్ట బృందం జగన్నాథుని దివ్యచరిత రూపకం ఆకట్టుకుంది.

అలరించిన ఇలియానా బృందం కళాకారుల నృత్యాలు

(c) eenadu

జాజ్‌పూర్‌లో రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు

షూటింగ్ సాధనలో పోలీసులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జాజ్‌పూర్‌లో రాష్ట్రస్థాయి పోలీసు రైఫిల్ షూటింగ్ పోటీలు మొదలయ్యాయి. బైరిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో గురువారం ప్రారంభమైన ఈ పోటీలను ఇంటిలిజెన్స్(నిఘా విభాగం) సంచాలకుడు ఆర్.పి.కోచే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిఒక్కరూ అంకితభావంతో పోటీలో పాల్గొనాలని కోచే పిలుపునిచ్చారు. జయాపజయాలను నిరాశ చెందకుండా ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలోని వివిధ రేంజ్‌లు, జిల్లాలు, బెటాలియన్లకు చెందిన 16 పోలీసు బృందాలు పోటీల్లో పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆయా బృందాలలో మొత్తం 269 మంది పాల్గొనగా, వారిలో 265 మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నట్లు స్పష్టం చేశారు. మార్చి 1 వరకు పోటీలు కొనసాగుతాయని వెల్లడించారు.

ఇటుక బట్టీ కూల్చివేత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా తహసీల్ పరిధిలోని రుషపూర్ వద్ద అక్రమ ఇటుక బట్టీపై శుక్రవారం అధికారులు చర్యలు చేపట్టారు. పోలీసుల సహకారంతో తహసీల్ కార్యాలయ అధికారులు యంత్రాలతో బట్టీలోని ఇటుకల్ని నేల మట్టం చేయడంతోపాటు తాత్కాలిక నిర్మాణాల్ని కూల్చివేశారు.

వైభవంగా దోలోత్సవం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలో శుక్రవారం రాత్రి నుంచి దోలోత్సవాలు సందడిగా ప్రారంభమయ్యాయి. జగన్నాథ మందిర ప్రాంగణంలో రామస్వామి మందిరంలోని రాధాకృష్ణ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మార్చి నాలుగో తేదీ వరకు దోల్ బృందం వద్ద పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

జగన్నాథుడి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఆసియా కప్ మహిళా ఫుట్‌బాల్ పోటీలకు రాష్ట్ర క్రీడాకారిణులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియాలో వివిధ స్టేడియాల్లో ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి 26 వరకు జరగనున్న ఏఎఫ్‌సీ మహిళా ఆసియా కప్ -2026 ఫుట్‌బాల్ పోటీలకు రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారిణులు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు భారత మహిళా ఫుట్‌బాల్ జట్టులో ప్యారీ, జులీ కిషన్, జశోద ముండా స్థానం పొందినట్లు రాష్ట్ర కోచ్ కాలురామ్ శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. వీరు భారత శిక్షణ శిబిరంలో అర్హత పొంది పోటీలకు బయలుదేరి వెళ్లారని ఆయన తెలిపారు. క్రీడాకారిణులు అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తూ భారత జట్టులో స్థానం పొందడంపై చౌదరి హర్షం వ్యక్తం చేశారు.

మనస్తాపంతో చిరువ్యాపారి ఆత్మహత్యాయత్నం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆక్రమణల తొలగింపులో ఇల్లుతో పాటు జీవనాధారంగా ఉన్న దుకాణం కోల్పోయామని మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన ఖుర్దా జిల్లా బలిపట్న తహసీల్ పరిధి మాణికిపూర్‌లో గురువారం చోటుచేసుకుంది. మాణికిపూర్‌లో ఆక్రమణల తొలగింపునకు తహసీల్దార్, ఇతర అధికార బృందం గ్రామానికి చేరుకుంది. ఈ ప్రాంతంలో బిపిన్ సెథి అనే వ్యక్తి ఇంటి ముందు చిన్న దుకాణం నడుపుకుంటూ కుటుంబంతో మూడు దశాబ్దాలుగా నివాసముంటున్నాడు. జేసీబీ సాయంతో అధికారులు చేరుకుని సరకి బిపిన్‌కు, వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన సెథి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అపస్మారక స్థితికి చేరుకున్న ఆయనను తొలుత ఆథాన్‌పూర్ సీహెచ్‌సీలో చేర్పించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్‌సీబీ ఆసుపత్రికి తరలించారు.

శ్రీ వేణుగోపాలుని కల్యాణోత్సవాలు ప్రారంభం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ రేవు వీధిలోని చారిత్రకమైన శ్రీవేణుగోపాలుని కల్యాణ వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఫాల్గుణ మాసం శుక్ల పక్షమి ఏకాదశి నుంచి మొదలైన ఉత్సవాలు మార్చి 4(హోలీ) వరకు జరుగుతాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి పట్టణ పరిధిలో స్వామి తిరువీధి వేడుక చేపట్టారు.



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేణుగోపాలస్వామి

పరిశోధనల్ని బలోపేతం చేద్దాం

ఒప్పందం కుదుర్చుకున్న ఇరువర్గ సభ్యులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: టెలి కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్(టీఈసీ) భారత ప్రభుత్వం టెలి కమ్యూనికేషన్స్ విభాగం ఐఐటీ ఖరగ్‌పూర్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఐఐటీ ప్రకటించింది. టెలికాం పరిశోధనల్ని బలోపేతం చేయడమే ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

జింకను రక్షించిన స్థానికులు

మూగజీవానికి చికిత్స చేస్తున్న అటవీ సిబ్బంది

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కుక్కల దాడి నుంచి జింకను స్థానికులు రక్షించారు. శుక్రవారం సాయంత్రం గజపతి జిల్లా మోహన సమితి చంద్రగిరి మోడల్ పాఠశాల ప్రాంతానికి కుక్కలు వెంబడిస్తున్న ఓ జింక చేరుకుంది. దాన్ని చూసిన స్థానికులు జింకను రక్షించి అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందజేశారు. వెంటనే ఫారెస్ట్ రేంజర్ గణేష్‌పాత్ర్ సిబ్బందితో ప్రాంతానికి చేరుకొని జింకకు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పశువైద్య కేంద్రానికి తరలించారు.

ఆవుకు జాతీయ హోదా కల్పించాలి

మాట్లాడుతున్న ప్రతినిధి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ గోల్‌బజార్‌లోని దుర్గేశ్వరి ఆలయం ప్రాంగణంలో గో సన్మాన్ ఆహ్వాన అభియాన్ ప్రతినిధులు గురువారం ఒక సమావేశం నిర్వహించారు. ఆవుకు జాతీయ హోదా ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలంతా దీనికి మద్దతివ్వాలని కోరారు.

జానపద గాయకుడి భార్య మృతి

మల్లిక హరిపాల్

బరగఢ్, న్యూస్‌టుడే: ప్రముఖ సంబల్‌పురి జానపద గాయకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ జితేంద్ర హరిపాల్ భార్య మల్లిక హరిపాల్ గురువారం మృతి చెందారు. ఆమె మృతికి సంబల్‌పూర్‌తో పాటు బరగఢ్ జిల్లాల్లో అధికారులు సంతాపం వ్యక్తమవుతోంది. జిల్లాకు చెందిన కళాకారులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు మృతదేహం వద్ద ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కోల్‌కతాలో స్వల్పంగా కంపించిన భూమి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: కోల్‌కతా నగరంలో స్వల్పంగా భూప్రకంపనలు గురువారం సంభవించాయి. నగరవాసులు భయాందోళనలతో పరుగులు తీశారు. మధ్యాహ్నం 1.20 నిమిషాలకు మూడు సెకన్లపాటు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

గుణుపురంలో బిజద ప్రదర్శనలో జిల్లాస్థాయి నాయకులు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లాలో రైతుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా బిజద కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం గుణుపురం పట్టణంలో కార్యకర్తలు ద్విచక్ర వాహనాల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన సమయంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పేరుమీద ఉన్న వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ అధికారికి అందజేశారు.

నిరుద్యోగులకు అవగాహన

రథాన్ని ప్రారంభిస్తున్న ట్రస్ట్ సభ్యులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో భారతీయ యువశక్తి ట్రస్ట్ తరఫున యువ ఉద్యోగ రథం శుక్రవారం ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులు సునీల్ లింగరాజ్, అనంత్‌కుమార్ పండా తదితరులు పాల్గొని రథానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలో వివిధ ప్రాంతాలకు తిరిగి, నిరుద్యోగులు ఏ విధంగా ఉద్యోగ అవకాశాలు పొందగలరని అవగాహన కల్పిస్తుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

మహనీయులకు మోక్షం ఎప్పుడు

జిల్లా కేంద్రంలో రోడ్డు పక్కగా ఉన్న మహనీయుల విగ్రహాలు

జిల్లా కేంద్రం కొరాపుట్‌లో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్‌హెచ్-26 రోడ్డులో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణకు నోచుకోవడం లేదు. విగ్రహాలకు మోక్షం ఎప్పుడు కలుగుతుందన్న చర్చ జిల్లా కేంద్రంలో సాగుతోంది. దీనికి అధికారుల వద్ద సరైన సమాధానం లేకపోవడం బాధాకరం. - న్యూస్‌టుడే, కొరాపుట్

తపాలా కార్యాలయానికి బాంబు బెదిరింపు

కార్యాలయం బయట నిల్చున్న ఉద్యోగులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ఐఐటీ క్యాంపస్ పోస్టాఫీసులో బాంబు పెట్టామని ఆజ్ఞాత ఈమెయిల్ గురువారం వచ్చింది. దీంతో కలకలం రేగింది. వెంటనే క్షణాల్లో ఉద్యోగులు, కస్టమర్లు పోస్టాఫీసు నుంచి బయటకు వచ్చేశారు. పోస్టాఫీసు అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఖరగ్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు సమాచారం అందుకుని పోస్టాఫీసు ఆవరణ వద్దకు వచ్చారు. పోస్టాఫీసు ప్రాంగణం వైపు ఎవరిని వెళ్లకుండా పోలీసులు గస్తీ కాశారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న యంత్రాంగం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా నందహండి సమితిలోని ఓ గ్రామంలో శుక్రవారం జరుగుతున్న బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహం జరుగుతుండగా సమాచారం అందుకున్న సీడీపీవో రష్మితబాల మహంతి, సూపర్‌వైజర్ మోనికా సర్కార్, శిశు హెల్ప్‌లైన్ సభ్యురాలు చిన్మయి నాయక్, తదితరులు గ్రామానికి చేరుకొని తల్లిదండ్రులకు నచ్చజెప్పి వివాహాన్ని నిలిపివేశారు.

సందడిగా పాఠశాల వార్షికోత్సవం

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ సమితి కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా కొట్పాడ్ ఎమ్మెల్యే రూపు భొత్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆన్‌లైన్ ద్వారా ఇక దరఖాస్తులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: బంగ్లార్ యువ సాథి పథకాల దరఖాస్తులు (నిరుద్యోగ భృతి) జమ చేసుకునే గడువు గురువారంతో పూర్తయిందని తృణమూల్ కాంగ్రెస్ కోర్ కమిటీ సభ్యుడు ఎస్.సూర్యప్రకాశరావు తెలిపారు. ఇక ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించే అవకాశం మరికొద్ది రోజుల్లో ఉందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో కలశ యాత్ర

కలశాలతో వెళ్తున్న తెలుగు మహిళలు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొట్పాడ్ సమితి కేంద్రంలో వినాయక మందిర వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం తెలుగు మహిళలు కలశ యాత్రలో పాల్గొని పవిత్ర జలాలను సేకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నిర్వాసితులకు న్యాయం చేయండి

దేవీప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న త్రిలోచన్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: హాల్ నిర్వాసితులకు న్యాయం చేయాలని హాల్ నిర్వాసితుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిమిలిగుడ తహసీల్ కార్యాలయాన్ని బాధితులు ముట్టడించారు. ఇటీవల తలపుట్ గ్రామంలో హాల్ కర్మాగారం యాజమాన్యం నిర్వాసితులకు సంబంధించిన 6 ఇళ్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. వాళ్లకు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ దేవీప్రసాద్‌కు సంఘం అధ్యక్షుడు త్రిలోచన్ వినతిపత్రం అందజేశారు.

బరగఢ్‌లో యూత్ కాంగ్రెస్ ఆందోళన

బరగఢ్, రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: బరగఢ్ జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భానుపై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బరగఢ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం బరగఢ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అమిత్ ఆచార్య నాయకత్వంలో జరిగింది.

ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు

జయపురానికి జిల్లా హోదా కల్పించండి

మంత్రి నివాసం వద్ద కమిటీ సభ్యులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురానికి జిల్లా హోదా కల్పించాలని యాక్షన్ కమిటీకి చెందిన 15 మంది సభ్యులు గురువారం రెవెన్యూ శాఖ మంత్రి సురేష్ పూజారికి వినతిపత్రం అందజేశారు. జిల్లా హోదాకు కావాల్సిన అన్ని సదుపాయాలు ప్రాంతంలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి సభ్యులకు హామీ ఇచ్చారు.

విద్యార్థుల నైపుణ్యం వెలికితీయడమే లక్ష్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ కృష్ణచంద్ర గజపతి స్వయం ప్రతిపత్తి కళాశాలలో మార్చి 1న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 కార్యక్రమం జరగనుంది. దీనిలో భాగంగా శుక్రవారం కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కళాశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకాంత్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశం ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి బిద్యాధర శెట్టి, సుఖాంత్ కుమార్ బెహెరా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు రాధాకాంత్ బుయాన్, తదితరులు

అభివృద్ధి పనుల పరిశీలన

పర్యటనలో పాల్గొన్న బృంద సభ్యులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి పనులు పరిశీలించేదుకు కొరాపుట్ జిల్లా ప్రజా ప్రతినిధుల బృందం మూడు రోజుల పర్యటనలో భాగంగా పలు ప్రాంతాలను సందర్శించింది. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మిత మెలక నేతృత్వంలో జిల్లా పరిషత్ సభ్యులు, సర్పంచి సమితి సభ్యులతో కూడిన బృందం గంజాం జిల్లాలో పర్యటించగా అక్కడ ప్రజలు అధికారులకు అఖండ స్వాగతం పలికారు.

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో వచ్చే మార్చి 14న (శనివారం) జాతీయ లోక్ అదాలత్ జరుగుతుంది. అన్ని న్యాయస్థానాల్లో అదాలత్ జరుగుతుందని డీఎల్ఎస్ఏ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

EENADU Classifieds
JOBS
ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com
SECURITY GUARDS
రాయగడ రైల్వేలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేయుటకు ఎక్స్‌సర్వీస్‌మెన్ కావలెను. ✆ 9010839284, 9032456763.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

భూమి హక్కు పత్రానికి దరఖాస్తు చేసుకోండి

గ్రామాల్లో పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: ఇకపై భూమి హక్కును వారి వారసుల పేరుమీద మార్చుకోవడం సులభమని, బదిలీ ప్రక్రియ పూర్తిగా ఉచితమని జయపురం తహసీల్దార్ సబ్యశాచి జెనా శుక్రవారం మీడియా ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. దీనికోసం నేరుగా తహసీల్దాం సంప్రదించాలని, మార్చి 31 వరకు గడవు ఉందని దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

నేరాల నియంత్రణకు చదువే పరిష్కారం

బరగఢ్, న్యూస్‌టుడే: పట్టణంలో పెరుగుతున్న నేర కార్యకలాపాలపై సామాజికవేత్త అఖిల్‌చంద్ర హోతా ఆందోళన వ్యక్తం చేశారు. నేరాల నిర్మూలనకు సరైన విద్యే పరిష్కారమని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని సూచించారు.

టాటాపవర్ శిక్షణ శిబిరం ప్రారంభం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న అమిత్‌కుమార్ తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో టాటాపవర్ తరఫున అత్యాధునిక శిక్షణా శిబిరం శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా శాఖ కార్యనిర్వాహణాధికారి అమిత్‌కుమార్ గార్గ్ హాజరై ప్రారంభించారు. నైపుణ్యం పెంపొందించటం, మిషన్ జీరో రిస్క్ వారి ప్రధాన లక్ష్యాలని శాఖాధికారులు పేర్కొన్నారు.

ఘనంగా అమ్మవారికి పూజలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి జాజిపురం గ్రామంలో ఉన్న నకిటి భవాని అమ్మవారికి గ్రామస్థులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్చి 23 నుంచి ఏప్రిల్ 1 వరకు తొమ్మిది రోజులు జరిగే అమ్మవారి ఉత్సవాలకు గ్రామంలో ఉన్న దేవతలకు పసుపు, కుంకాలు ఇచ్చి చల్లదనం చేశారు. ప్రతి ఐదేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలను ఘనంగా చేపడతామని గ్రామస్థులు తెలిపారు.

ఆచార్య హరిహరదాస్‌కు నివాళి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది ఆచార్య హరిహరదాస్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, భౌతికంగా ఆయన లేకపోయినా, ఆ మహనీయుడి ఆదర్శాలు అనుసరణీయమని అధికారులు, ప్రముఖులు తెలిపారు. శుక్రవారం హరిహర జయంతి పురస్కరించుకుని భువనేశ్వర్ ఆచార్య విహార్ పరిధిలోని ఆ విగ్రహానికి నివాళులర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

జాతీయ రహదారిపై దోపిడీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర సదర్ పోలీసు స్టేషన్ పరిధిలోని 59వ నంబరు జాతీయ రహదారిపై రత్నపూర్-జగదల్‌పూర్ రోడ్డులో ఈ నెల 24న రాత్రి బ్రహ్మపుర నుంచి హింజిలికాటువైపు వెళుతున్న ఓ లారీని బుల్లెట్ వాహనంపై వచ్చిన ముగ్గురు యువకులు ఆపారు. కిందకు దిగిన లారీ చోదకుడు ఉపేంద్ర గౌడపై వారు దాడి చేసి చరవాణి, రూ.5,500ల నగదు లాక్కుని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, ముగ్గురు యువకుల్ని అరెస్టు చేశారు. శుక్రవారం వారిని న్యాయస్థానానికి తరలించారు. నిందితుల నుంచి నగదు, ఓ బుల్లెట్ స్వాధీనం చేసుకున్నామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

రాయగడ, న్యూస్‌టుడే: ● ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి సర్వదర్శనం ● 12.30 నుంచి 2.00 గంటల వరకు మహానైవేద్యం, ఆలయం మూత ● 2.00 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వదర్శనం ● సాయంత్రం 6.00 గంటలకు ప్రత్యేక హారతి.

చెట్టును ఢీకొన్న లారీ: చోదకుడి మృతి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ సమీపంలో గేరుగెడ్డ వద్ద గురువారం రాత్రి ఓ లారీ ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొనడంతో చోదకుడు మృతి చెందాడు. ఠాణా అధికారిని అనితా కుజూర్ అందించిన వివరాల ప్రకారం... విశాఖపట్నం నుంచి మహారాష్ట్రకు బాయిలర్ పౌడర్ లోడుతో వెళ్తున్న లారీ సిమిలిగుడ సమీపంలో గేరుగెడ్డ వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో చోదకుడు షేక్ సలీం(37)కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు సునాబెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడు సాలూరు ప్రాంతానికి చెందిన వాడిగా పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరు..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపొహండి-ఘొడాహడా రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో రెండు వాహనాలపై ఉన్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు దిగపొహండిలోని ఆరోగ్య కేంద్రానికి తరలించగా అందులో ఒకరు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

మృతదేహం లభ్యం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: గదిలోంచి దుర్గంధం రావడంతో తలుపులు పగలగొట్టగా మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన పట్టణ నింపురా కనకదుర్గ మందిరం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం..మందిర సమీపంలోని గదిలోంచి దుర్గంధం రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి తలుపులు పగలగొట్టగా మైకేల్ జేమ్స్ (50) అనే వ్యక్తి మృతదేహం బయటపడింది. టీ స్టాల్ నడిపే అతను ఒంటరిగా ఉంటున్నాడు. మూడు రోజుల నుంచి ఆయన ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. గురువారం గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టంకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడి మృత్యువాత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కవిసూర్యనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బుడాఅంబ సమీపంలో ఖొజాపల్లి వద్ద గురువారం అర్ధరాత్రి చెరకు లోడుతో వెళుతున్న లారీ ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు దీపక్ సాహు (22) అనే యువకుడు మృతిచెందాడు. వాహనం వెనక కూర్చున్న మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం ఎమ్కేసీజీ ఆసుపత్రిలో చేర్పించారు. కొదలా పుస్తపూర్ గ్రామానికి చెందిన దీపక్ బుగుడా గ్రామంలో జరిగిన సమీప బంధువుల వివాహానికి హాజరయ్యారు. అనంతరం మిత్రుడితో కలిసి ద్విచక్ర వాహనంపై గ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

తప్పిన పెను ప్రమాదం

రక్షణ కంచెకు ఢీకొని ఆగిన బస్సు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా ఆర్. ఉదయగిరి ఠాణా పరిధిలోని పరిమళ గ్రామ ఘాట్ రోడ్డులోని మలుపు వద్ద ఓ బస్సు పెద్ద ప్రమాదం నుంచి బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పర్లాఖెముండి పట్టణం నుంచి ప్రయాణికులతో ఆర్. ఉదయగిరి వైపు వెళ్తున్న బస్సు పరిమళ గ్రామ ఘాట్‌రోడ్డు మలుపు వద్ద రక్షణ కంచెను ఢీకొంది. ఈ ఘటనలో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రత తక్కువ అవడం వల్ల అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సందీప్ హెమ్రామ్ తెలిపారు.

నేరగాళ్లకు సిమ్ కార్డు అందించిన యువకుడి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లకు మొబైల్ సిమ్‌కార్డు అందజేశాడన్న ఆరోపణలపై బ్రహ్మపురలోని సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల ఠాణా అధికారులు ప్రశాంత బెహర (33) అనే యువకుడ్ని అరెస్టు చేసి శుక్రవారం న్యాయస్థానానికి తరలించారు. పోలీసులు వివరాల ప్రకారం... గంజాం జిల్లా దిగపొహండి పట్టణానికి చెందిన బెహర 18న బ్రహ్మపురలోని ఓ దుకాణంలో సిమ్ కార్డు కొనుగోలు చేసి, దాన్ని సైబర్ మోసగాళ్లకు అందజేశాడు. సిమ్ కార్డు ద్వారా వారు వికారాబాద్ (తెలంగాణ) పట్టణంలో టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా 'పార్ట్ టైమ్ ఉద్యోగం' పేరిట రూ.4,77,433లు వసూలు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

రెండిళ్లలో చోరీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని రెండు వేర్వేరు పోలీసు స్టేషన్ల పరిధిల్లో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీలు జరిగాయి. స్థానిక పెద్దబజారు ఠాణా పరిధిలోని రామకృష్ణనగర్ మూడో లైనుకు చెందిన సుదర్శన నాయక్ అనే వ్యక్తి బంధువుల ఇంటికి వెళ్లి శుక్రవారం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం విరిచి ఉంది. పరిశీలించగా అరల్లో ఉన్న బంగారం రూ.40 వేలు నగదు చోరీ జరిగినట్లు గుర్తించారు. ★ స్థానిక బైద్యనాథపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కేశవనగర్‌లోనూ ఇంటి తాళం విరిచిన దొంగలు అరల్లో భద్రపరిచిన సుమారు 15 తులాల బంగారం ఆభరణాలు ఇతర సామగ్రి చోరీ చేశారు. బాధితుడు ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు చోరీ జరిగిన ఇంటి వద్దకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

8,400 లీటర్ల సారా ఊట ధ్వంసం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా జరడా ఠాణా పరిధిలోని ఖరియాగుడ పోలీసు అవుట్‌పోస్టు పరిధిలోని ఖరియానాశౌ గ్రామం శివారున మారుమూల ప్రాంతంలో సాగుతున్న సారా అక్రమ తయారీ కేంద్రాలపై శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు, ఆబ్కారీ సిబ్బంది దాడులు చేశారు. 8,400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసి 260 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

సైబర్ మోసం కేసులో ఒకరి అరెస్టు



పోలీసు అదుపులో నిందితుడు

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లా భటలిలో సైబర్ మోసం కేసులో భటలి పోలీసులు ఒకరిని అరెస్టు చేశారు. బ్యాంకు ఖాతాల ద్వారా అక్రమ లావాదేవీలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టు అయిన వ్యక్తి సువాగఢ్ గ్రామానికి చెందిన చంద్రకాంత్ సాహు(35)గా పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద బ్యాంకుల డెబిట్ కార్డులు, చెక్ బుక్స్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

(c) eenadu

ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని పలు పంచాయతీల్లో చేపట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.ధర్మారావు పరిశీలించారు. జియ్యమ్మవలస, డంగభద్ర, అల్లువాడ, చినమేరంగి, బాసంగి సచివాలయాల్లో పరిసరాల శుభ్రత, దస్త్రాల వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఎంపీపీ బి.సురేష్‌తో కలిసి అల్లువాడ-చినమేరంగి మధ్య జరుగుతున్న సీసీ రహదారుల నిర్మాణ పనులను చూశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

శాస్త్రవేత్తలుగా మారాలి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్సులో రాణించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా మారాలని జోన్-1 ఆర్‌జేడీ డా.పీవీ కృష్ణాజీ అన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైన్సు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకుని కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. సాంకేతికత ప్రాముఖ్యతను తెలియజేయడమే సైన్సు దినోత్సవం ప్రాముఖ్యతని కళాశాల ప్రధానాచార్యులు డా.ఎం.శ్యాంబాబ్ పేర్కొన్నారు.

ఇళ్లలోనే షో కొడుతున్నారు..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లా కేంద్రం జూద శిబిరాలకు అడ్డాగా మారింది. నిర్వాహకులు పోలీసుల కంట పడకుండా కొత్త దారులు వెతుక్కుంటున్నారు. ఇళ్లనే స్థావరాలుగా మార్చి.. సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నారు. ఎలాంటి లైసెన్స్ లేకుండానే క్లబ్‌ల మాదిరి నిర్వహిస్తుండటంతో ఎంతో మంది మూడు ముక్కలాటలో మునిగి తేలుతున్నారు. మాజీ రౌడీషీటర్లు, కొందరు రాజకీయ నాయకులు నిర్వహణకు నేతృత్వం వహిస్తుండగా.. నిత్యం రూ.లక్షలు చేతులు మారుతున్నాయి.

నగరంలో యథేచ్ఛగా జూద శిబిరాల నిర్వహణ

నగరంలో జూదం కేసులు ఇలా..

నెల	నవంబరు	డిసెంబరు	జనవరి	ఫిబ్రవరి
నమోదైన కేసులు	8	9	5	2
టాస్క్‌ఫోర్సు సిబ్బంది పట్టుకున్నవి	6	7	3	2

శ్రీకాకుళం నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీ, హయాతీనగరం, అరసవల్లి, హెచ్‌బీ కాలనీ, దమ్మలవీధి, మంగువారితోట, మహాలక్ష్మీనగర్ సమీపంలోని ఇళ్లు, బహుళ అంతస్తుల భవంతుల్లోని కొన్ని ఫ్లాట్లు జూద కేంద్రాలుగా మారుతున్నాయి. అక్కడికి నిర్వాహకులు ఆర్థిక పరిపుష్టి ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తున్నారు. పెద్ద వ్యక్తులు వచ్చినప్పుడు కార్లు అక్కడ నిలిపితే ఎవరికైనా సందేహం వస్తుందనే ఆలోచనలో వాటిని వేరే చోట నిలిపి ఇక్కడికి వస్తున్నారు. చిన్నస్థాయి వాళ్లు రమ్మీ, పప్పు గేమ్‌లు ఆడుతున్నారు. సూట్ గేమ్ ఆడేవారు మాత్రం పొరుగు ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

రేయింబవళ్లూ ఆటే..

నిర్వాహకులు ఖరీదైన నివాస భవనాలను ఎంపిక చేసుకుని అద్దెకు తీసుకుంటున్నారు. యజమానులు అక్కడ లేని గృహాలను మాత్రమే గుర్తిస్తారు. కింది భాగం నివాస యోగ్యంగా ఉండేటట్టు చూసుకుని.. మేడపై ఉండే ఇంట్లో శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఆటగాళ్లు సొమ్ముతో వస్తే చాలు అన్నీ వాళ్లే సమకూర్చి.. రేయింబవళ్లు ఆడిస్తున్నారు. సమాచారం బయటకు తెలియకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అందుకే ప్రత్యేక బృందాలు..

■ జిల్లా కేంద్రంలో ఎక్కువ జూద శిబిరాలు శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోనే జరుగుతున్నాయి. అయినా అధికారులు కన్నెత్తి చూడట్లేదనే విమర్శలున్నాయి.

■ కొందరు స్టేషన్ సిబ్బంది నిర్వాహకులతో కుమ్మక్కై నెలవారీ మామూళ్లు దండుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

■ అందుకే సమాచార సేకరణతో పాటు దాడులు చేయడంలోనూ స్టేషన్ సిబ్బంది ప్రమేయం లేకుండా ఉన్నతాధికారులు జాగ్రత్త పడుతున్నారు. ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్సు బృందాన్ని నియమించి దాడులు చేయిస్తున్నారు.

■ జూద శిబిరాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటున్నామని, దాడుల్లో పట్టుబడిన వారికి న్యాయస్థానంలో శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు.

చూస్తే నీళ్లు కాదు.. కన్నీళ్లొస్తున్నాయ్..!

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాల్లోని పంటలకు నీరందించాల్సిన వంశధార 60ఆర్ఎల్9టీఈ కాలువ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడం, తిత్లీ సమయంలో సిమెంట్ నిర్మాణాలు దెబ్బతినడం, పూడిక పేరుకుపోవడం, కాలువ గట్లపై ఆక్రమణలు పెరిగిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సమస్యలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లింగాలపాడు వద్ద వంశధార 60 ఆర్ఎల్ కాలువపై కనిపించని షట్టర్లు

ఆధునికీకరణకు నోచుకోని వంశధార కాలువ

60ఆర్ పరిధిలో దయనీయంగా పరిస్థితి

◆ కణితివూరు నుంచి సీతంపేట, యూజీపురం, ఉ.మెళియాపుట్టి, పాతటెక్కలి, పొల్లాడ, దేవునల్తాడ మీదుగా సంతబొమ్మాళి మండలం మర్రిపాడు వరకు 60 ఆర్, కణితివూరు నుంచి పీపీపురం, మర్లపాడు, యూకేపురం, కొండవూరు మీదుగా తేరపల్లి వరకు 60 ఆర్ఎల్ కాలువలు సుమారు 20 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. సుమారు 6 వేల ఎకరాలు వీటిపై ఆధారపడి ఉన్నాయి.

అడ్డంగా ఆక్రమించేశారు..

100 ఎకరాలకు నీరందించాల్సిన పాత టెక్కలి దాలిమ్మబంద చెరువు, వంశధార కాలువ ఆక్రమణకు గురయ్యాయి. దీంతో చెరువు నిండే పరిస్థితి కనిపించట్లేదు. ఉద్దానం మెళియాపుట్టి వద్ద ఓ రైతు కాలువ గట్టును పొక్లెయిన్‌తో తవ్వి.. పొలంలో కలిపేసుకుపోవడంతో విస్తీర్ణం తగ్గిపోయింది. లింగాలపాడు వద్ద కూడా కాలువపై సిమెంట్ నిర్మాణాలు ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారు.

చర్యలు తీసుకుంటాం..: వంశధార 60 ఆర్ పరిధిలో మొత్తం 25 పనులను గుర్తించాం. వాటికి సంబంధించి రూ.1.13 కోట్లు మంజూరయ్యాయి. గతంలో 12 పనులు పూర్తి చేశాం. మిగిలినవాటిని ఏప్రిల్‌లోగా కొలిక్కి తీసుకొచ్చి.. సాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటాం.

– భాస్కర్, జేఈ, వంశధార శాఖ, టెక్కలి

శివారుకు నీరు చేరాలంటే..

◆ మదుములు, చప్టాలు బాగు చేయాలి. ◆ కాలువలో పనికిరాని మొక్కలు, గుర్రపు డెక్క తొలగించాలి. ◆ ప్రధాన కాలువ ద్వారా నీరు ఆయా ప్రాంతాలకు వెళ్లేలా షట్టర్లను పటిష్ఠ పరచాలి. ◆ సిమెంట్ పనులు పూర్తి చేయాలి. ◆ పాత టెక్కలితో పాటు ఇతర ప్రాంతాల్లో కాలువపై ఆక్రమణలు తొలగించాలి.

రహదారి ప్రమాదాలు తగ్గిద్దాం

న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం: గత నెల29న శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం జవహర్ నవోదయ విద్యాలయంలో సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాలకొండ మండలం అన్నవరం డీపీవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు విద్యార్థులు బి.నిహాల్‌నందన్, గురుచరణ్ జ్ఞానేశ్వర్‌లు ఉపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణల పర్యవేక్షణలో ప్రాజెక్టును రూపొందించారు. దీంట్లో వాహనం ముందు రెండు సెన్సార్లు ఏర్పాటు చేయగా ఇవి అల్ట్రాసోనిక్ కిరణాలను విడుదలచేస్తాయి. వాహనం మితిమీరిన వేగంగా ప్రయాణించినప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలకు సంకేతాలను పంపేలా ప్రాజెక్టును రూపొందించారు.

విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీడీ ఎం.శ్యామల అన్నారు. శుక్రవారం మండలంలోని చినమేరంగి సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో సత్ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వంటగది పరిసరాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో స్వర్ణమణి, వార్డెన్ కె.శంకరరావు తదితరులు ఉన్నారు.

సమావేశమైన గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు

ప్రతిష్ఠోత్సవానికి ముహూర్తం ఖరారు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ గ్రామదేవత గారమ్మతల్లి నూతన ఆలయ ప్రతిష్ఠకు ప్రముఖ యజ్ఞకర్త సర్వాజోస్యుల వెంకట లక్ష్మీ నరసింహ శర్మయాజీ ముహూర్తాన్ని నిర్ణయించారు. ఈసందర్భంగా ఆలయ ప్రతిష్ఠకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు వెల్లడించారు. ఏప్రిల్21 నుంచి 24వరకు నాలుగురోజుల పాటు ప్రధాన విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణకలశం ప్రతిష్ఠ, శ్రీచక్ర మహాయంత్రం స్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

సమయం లేదు.. త్వరగా తేల్చండి..!

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శకం వచ్చే నెలాఖరుతో ముగియనుంది. ఏప్రిల్ నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీజీ-రామ్‌జీ) పేరుతో మారిన నిబంధనల ప్రకారం కొత్తగా కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈలోగా పనులు, పద్దులను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సమయం తక్కువగా ఉండడంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులు, సిబ్బంది ఆ పనుల్లో నిమగ్నమయ్యారు.

ఏప్రిల్ నుంచి వీబీజీ-రామ్‌జీ పేరుతో కార్యకలాపాలు

జిల్లాలో మొక్కలు నాటడం, రోడ్ల నిర్మాణం, పంట కుంటల తవ్వకం.. ఇలా అనేక పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. పనులకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పరిశీలించి.. అన్నీ సక్రమంగా ఉంటే బిల్లులు కూడా యుద్ధ ప్రాతిపదికన చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మంజూరైన గోకులాలు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలతో పాటు కొన్ని నిర్మాణాలు మార్చి నెలాఖరులోగా పూర్తవుతాయో.. లేదో అనే సందేహం నెలకొంది.

కొత్త విధానంలో కొన్ని మార్పులు..

◆ వీబీజీ-రామ్‌జీలో లేబర్, మెటీరియల్ బడ్జెట్ నుంచి పరిపాలన ఖర్చుల వరకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించనున్నాయి. ◆ కూలీలకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి.. స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించనున్నారు. ◆ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతతో పాటు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తారు. ◆ 'వేతనదారులతో చేయిస్తున్న పనులు మార్చి 31లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. వాటికి సంబంధించిన బిల్లులు కూడా ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నాం' అని డ్వామా పీడీ బి.లవరాజు తెలిపారు.

◆ నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

మూడు లేఅవుట్లకు అనుమతులు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలో మూడు అనధికార లేఅవుట్లకు ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో అనుమతులు జారీ చేసినట్లు పుర కమిషనరు పావని తెలిపారు. శుక్రవారం పుర కార్యాలయంలో ఉత్తర్వులు జారీ చేశారు. గంటా వీధి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే సమీపంలో 1.96 ఎకరాలు, సౌందర్య సినిమాహాల్ వెనక టీచర్స్ కాలనీలో 0.98సెంట్లు, కొత్తవలస నవిరి వై కూడలి వద్ద 0.30సెంట్లు అనధికార లేఅవుట్లకు అనుమతులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలుంటే 15 రోజుల్లోగా పుర కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు.



అనుమతి పత్రాలతో కమిషనరు పావని

శ్రమ ఫలించింది... 'మూలపొలం' తడిసింది

ఎత్తిపోతలతోనే సాగునీటి కష్టాలకు మోక్షం

న్యూస్‌టుడే, సోంపేట

మూలపొలం రైతుల శ్రమ వారి పాలిట వరంగా మారింది. సోంపేట మండలం టి.శాసనాం వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న నీటినిల్వ కేంద్రం రెండు పంటలకు ఉపయోగపడుతుంది. వీరు మందస మండలం సునాముది కాలువ నుంచి వచ్చే మిగులు నీరు మహేంద్రతనయ నది పైభాగంలో నిల్వ చేసేందుకు వీలుగా గతంలో గట్లు నిర్మించుకున్నారు. అంచెలంచెలుగా దాన్ని చెరువులా చేయడంతో ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీటిని అందించే వనరుగా మారింది.

నిల్వ ఉంచిన సునాముది ఛానెల్ నుంచి వచ్చిన నీరు

గ్రోయిన్ మూలనపడటంతో...

టి.శాసనాం, గొల్లవూరు, ఉప్పలాం పంచాయతీ పరిధిలో 1500 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు వీలుగా ఐదు దశాబ్దాల కిందట మహేంద్రతనయపై టి.శాసనాం వద్ద మూలపొలం గ్రోయిన్ నిర్మించారు. డిజైన్ లోపంతో ఇది మూణ్నాళ్లకే మూలన పడింది. కాలువ ఎత్తులో ఉండటం, ఇసుక తవ్వకాలు, ఇతర ఇబ్బందులతో నది మరింత లోతట్టు ప్రాంతంగా మారింది. నది నుంచి కాలువలోకి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సమస్య సరిచేసేందుకు రూ.కోటి వరకు నిధులు వ్యయం చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించలేదు. పైగా కాలువ నుంచి నదిలోకి తిరిగి నీరు చేరేది. ఆయకట్టు రైతులు సాగునీటి ఇబ్బందులు పడేవారు.

మందస మండలం నుంచి సునాముది ఛానెల్ ద్వారా వచ్చే వరదనీరు కూడా నదిలో చేరేది. దీంతో రైతులు ఛానెల్ నీటిని నిల్వ చేసి మూలపొలం కాలువకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఆనకట్ట నిర్మించి కాలువ వెడల్పు పెంచి చెరువులా మార్చారు. ప్రారంభంలో ఖరీఫ్‌లో మాత్రమే నీటిలభ్యత ఉండేది. రైతులు లోతు, వెడల్పు పెంచడంతో రబీకి కొంతమేర సాగునీటి సదుపాయం అందుతుంది.

వర్షాకాలంలో ఇక్కడికి చేరే నీరు నేరుగా కాలువ నుంచి వెళ్తూ పలు చెరువులను కూడా నింపుతుండటంతో రబీలో ఆరుతడి పంటలకు ఉపయోగపడుతుంది. మూలపొలం కాలువను సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మించి గొల్లవూరు ఎర్రగండితోపాటు మిగిలిన నీటివనరులను నింపితే రెండు పంటలకు సాగునీటి ఇబ్బందులు పూర్తిగా పరిష్కారమవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

ప్రతిపాదనలు పంపిస్తాం..

ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించాం. అవకాశం ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటాం. మహేంద్రతనయ నీటిని సద్వినియోగపర్చుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం. – బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

సదుపాయాలకు రోగం!

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఉమ్మడి జిల్లా ఆరోగ్య ప్రదాయిని విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. ఇక్కడ వేసవి ప్రారంభంలోనే దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగేందుకు మంచి నీరు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు బయట కొనుగోలు చేసి తెచ్చుకుంటే. . మరికొందరు దగ్గరి బంధువులను ఆశ్రయిస్తున్నారు. వైద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు మరమ్మతులకు గురవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. మరోవైపు వాడుక నీరు అందడం లేదు. చాలా వరకు కొళాయిలు దెబ్బతిన్నాయి.

వార్డులో లేని పంకా, పక్కనే దెబ్బతిన్న సీలింగ్

మరమ్మతుకు గురైన ప్రధాన నీటిశుద్ధి కేంద్రం

మహారాజా ఆసుపత్రిలో కానరాని తాగునీరు

పనిచేయని ట్యాప్‌లు.. పంకాలు

కొన్ని నెలలుగా ఇంతే..

ఇన్ పేషెంట్లు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 625 వరకు పడకలు ఉండగా.. 700 వరకు రోగులు నిత్యం కనిపిస్తున్నారు. వాడుక, తాగు నీరు విషయంలో ఇక్కట్లు తప్పడం లేదు. కొన్ని వార్డుల్లో మరుగుదొడ్లలోకి ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి. సెక్యూరిటీకి చెబుతున్నా పట్టించుకోవడం లేదని విశాఖ జిల్లా పద్మనాభం మండల బొచ్చపేట గ్రామానికి చెందిన ఓ రోగి బంధువు 'న్యూస్‌టుడే' ఎదుట వాపోయారు.

వాటిదీ అదే పరిస్థితి.. మరుగుదొడ్లతోపాటు కమోడ్‌లు, సింక్‌లు, వాష్‌బేసిన్‌లు అధ్వానంగా ఉన్నాయి. బయట వార్డుల్లో పంకాలు పని చేయడం లేదు. పలుచోట్ల సీలింగ్ దెబ్బతింది. సీసీ కెమెరాలు అక్కడక్కడా ఉండగా.. కొన్నింటికి తీగలు తెగిపోయాయి.

భారీగా ఓపీ..

రోజూ 1,600 వరకు ఓపీ నమోదవుతోంది. కానీ ఆ స్థాయిలో వసతులు కానరావడం లేదు. వీల్‌ఛైర్లు కూడా పరిమితంగా ఉండటంతో సహాయకులు తప్పనిసరిగా రావాల్సిన పరిస్థితి. ఓపీ విభాగం, వైద్యులను సంప్రదించడం, మందుల గది వద్ద గంటల తరబడి వీరంతా నిరీక్షించాల్సి వస్తోంది. ఈక్రమంలో తాగునీరు అవసరం. బయట ఓ బ్లడ్ బ్యాంకు వారు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేసినా.. అక్కడ అపరిశుభ్రంగా ఉండటంతో దానివైపు ఎవరూ వెళ్లడం లేదు.

చురుగ్గా రాజగోపురం నిర్మాణ పనులు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రూ.62 లక్షల అంచనా వ్యయంతో రాజగోపురం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఎం.పకీరునాయుడు తెలిపారు. ప్రస్తుతం 70 శాతం పనులు పూర్తయ్యాయని నిధుల కొరత వల్ల పనుల్లో జాప్యం ఏర్పడిందని తెలిపారు. విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

మార్చి 1న కౌలు రైతుల మహాసభలు

కొమరాడ, న్యూస్‌టుడే: కౌలు రైతులకు గుర్తింపుకార్డులు అందించి ఆర్థిక భరోసా కల్పించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లి సాంబమూర్తి అన్నారు. శుక్రవారం గోడపత్రికలను విడుదల చేశారు. మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులను రాయితీపై ఇవ్వాలని డిమాండు చేశారు. మార్చి 1న జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

గోడపత్రికలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగా లక్ష్మీగణపతి స్వామి కల్యాణం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం 47వ వార్షిక మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. ఆలయ అర్చకులు వేమకోటి సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సుప్రభాత సేవ, ప్రధానస్తంభ ప్రతిష్ఠ, గకార సహస్రసహిత గరికార్చన, అభిషేకాలు నిర్వహించారు. మధ్నాహ్నం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచి ఎ.కళావతి, నిర్వాహక కమిటీ ప్రతినిధులు, జీసీసీ మేనేజర్లు దాసరి కృష్ణ, నర్సింహులు, స్థానికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షైనింగ్ స్టార్స్‌గా తయారు చేయాలి

బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులందర్నీ షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దాలని ఎంఈవో సింహాచలం అన్నారు. బలిజిపేట ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. గత నెలలో వెనుకబడిన విద్యార్థులు ఏ విధమైన ప్రగతి సాధించారో అడిగి తెలుసుకున్నారు. వీరికి ప్రత్యేక బోధన అందించి, శత శాతం ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకటినాయుడు, బీవీ రమణ, నారాయణస్వామి, గణేష్ పాల్గొన్నారు.

ఆదాయ మార్గాలను వెతకండి

వీరఘట్టం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలు ఆదాయ మార్గాలను వెతికితేనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఏపీఎం కె.రాము అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి సద్వినియోగం చేసుకుంటే లక్ష్యాలు చేరుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి, స్త్రీనిధి ప్రబంధకురాలు పరిమిళ పాల్గొన్నారు.

మృత్యుమార్గాలు.. పోతున్నాయ్ ప్రాణాలు

● ఇటీవల తోటపల్లికి చెందిన యువకుడు రాత్రివేళ స్కూటీపై వస్తుండగా అడ్డాపు శిల సమీపంలో ట్రాక్టర్ ఢీకొని మృతిచెందాడు.

● కొన్నాళ్ల క్రితం పట్టణంలోని ఎస్ఎన్‌పీ కాలనీకి చెందిన యువకుడు పై వంతెన మలుపు వద్ద వాహనం అదుపుతప్పి మృతిచెందాడు. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నా నేటికీ సూచికలు, నియంత్రికలు లేవు.

–న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

పార్వతీపురం పైవంతెన వద్ద ప్రమాదాలు జరిగే ప్రాంతంలో కానరాని సూచికలు

ఈ రెండే కాదు.. జిల్లాలో నిత్యం ఎక్కడో చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆయా చోట్ల సూచికలు, నియంత్రణ చర్యలు కానరావడం లేదు. మలుపులు, రద్దీ ప్రాంతాల వద్ద ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లాలో 17 చోట్ల బ్లాక్ స్పాట్లు పోలీసు శాఖ గుర్తించింది. ఈ ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటు చేస్తే చోదకులు కొంతైనా అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుంది.

బ్లాక్ స్పాట్ల వద్ద కానరాని చర్యలు

గతేడాది ఇక్కడ ఎక్కువ

◆ పార్వతీపురం-బొబ్బిలి మార్గంలో వెంకంపేట, వైకేఎం, నర్సిపురం శివారున, మరిపివలస మలుపు, లచ్చయ్యపేట సమీపంలో గతేడాది పదికి పైగా ప్రమాదాలు జరిగాయి.

◆ పార్వతీపురం పట్టణ ప్రాంతంలో రాయగడ రోడ్డు, పైవంతెన, అడ్డాపుశిల మార్గంలో 18 వరకు ఘటనలు చోటుచేసుకున్నాయి.

◆ గుమ్మలక్ష్మీపురం, నీలకంఠాపురం, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మార్గాల్లో ఈ సంఖ్య 16 నుంచి 18 వరకు ఉంది.

◆ సీతంపేట, భామిని, పాలకొండ తదితర ప్రాంతాల్లో 20 వరకు ప్రమాదాలు జరిగి. పలువురు ప్రాణాలు కోల్పోయారు.

అవగాహన కల్పిస్తే..

ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు నడిపే వారిలో ఎక్కువ మంది యువత ఉన్నారు. వీరిలో కొందరికి సూచికలపై అవగాహన ఉండటం లేదు. వాటిని ఏర్పాటు చేయడంతో పాటు వారికి అర్థమయ్యేలా చెబితే కొంతైనా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

ఉన్నతాధికారుల దృష్టికి...

గతంలో బ్లాక్ స్పాట్ల వద్ద నియంత్రికలు, సూచికల ఏర్పాటు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరోమారు చెబుతాం. అనుమతుల మేరకు ముందుకెళ్తాం.

– అప్పాజీ, డీఈఈ, ర.భ.శాఖ

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE Ee WAY CLASSIFIEDS
పదవీ విరమణ
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా..
ఈనాడు ను
చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ..

నరసరావుపేట డివిజన్ పరిధిలోని పోలీసు స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ద్విచక్ర, ఇతర వాహనాలు పేరుకుపోయాయి. వివిధ కేసుల్లో ఈ వాహనాలను పరిరక్షిస్తున్నారు.. భద్రపరిచేందుకు తగిన స్థలం లేక పోలీసు స్టేషన్ల వెనుక, ఆవరణ లోనే ఇలా వదిలేస్తున్నారు. అవి వానకు నాని, ఎండకు ఎండుతున్నాయి. ఈ క్రమంలో తుప్పు పడుతున్నాయి. నరసరావుపేట డివిజన్ పరిధిలో 19 పోలీసు స్టేషన్లు, ఒక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఉన్నాయి. పట్టణ, గ్రామీణ పరిధిలోని ఒక్కొక్క స్టేషన్‌లో 30 నుంచి 60 వరకు ద్విచక్రవాహనాలు న్నాయి. ఇందులో ఖరీదైన కార్లు ఉన్నాయి. - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

కట్టుబొట్టు.. అందాల కనికట్టు

అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం టెక్నో కల్చరల్ ఫెస్ట్‌లో యువత సందడి చేశారు. శుక్రవారం 'సాగా ఆఫ్ ది డివైన్' థీమ్‌తో జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. సుమారు 50 మంది విద్యార్థులు పురాణాలు, ఇతిహాసాల్లోని పాత్రలకు సంబంధించిన వస్త్రధారణలో మెరిశారు. ఆద్యంతం భారతీయ ప్రాచీన సంస్కృతి ప్రతిబింబించింది. -న్యూస్‌టుడే, తుళ్లూరు

సృజించి.. ఆవిష్కరించి..

రాష్ట్ర, దక్షిణ భారత్ స్థాయి సైన్స్‌ఫెయిర్లలో విద్యార్థుల రాణింపు

2025-26 విద్యాసంవత్సరంలో..
రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో బహుమతులు: 10
దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో బహుమతులు: 5

ఈనాడు, నరసరావుపేట

విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై అవగాహన కల్పిస్తే.. పెద్దయ్యాక శాస్త్రసాంకేతిక రంగాల్లో రాణించొచ్చని సర్కారు బడుల్లో చదివే వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కేవలం చదువు ఒక్కటే కాకుండా ఆవిష్కరణల వైపు మొగ్గుచూపేలా విద్యార్థులను తర్ఫీదునిస్తున్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ పేరుతో ప్రతి స్కూల్లో ప్రదర్శనలు ఆపై.. నుంచి మండలస్థాయి ఆపై జిల్లా, రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు వెళ్లేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్నారు. జిల్లా వాసులు దక్షిణ భారతస్థాయిలో సైన్స్ ప్రదర్శనల్లో పాల్గొని బహుమతులు అందుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అలాంటి వారి ప్రత్యేకతలు తెలుసుకుందాం..

ఈకారును చూపుతున్న విద్యార్థి ఛాన్సలర్

బస్సుల్లో అగ్నిప్రమాదం జరిగితే..

నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ హైస్కూలుకు చెందిన జశ్వంత్‌రెడ్డి, సంపత్‌రెడ్డి విద్యార్థులు 'స్మార్ట్ బస్' పేరిట చేసిన ఆవిష్కరణ దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో బహుమతి గెలుచుకుంది. బస్సుల్లో ఆటోమేటిక్ ఫైర్ సేఫ్టీ సిస్టమ్‌ను వీరు ఏర్పాటు చేశారు. ఎలా పనిచేస్తుందో చూపించారు. బస్సు ఇంజిన్, జియో ట్యాగింగ్‌తో కొత్త పరికరం అనుసంధానమై ఉంటుంది. ట్రావెల్స్ బస్సుల్లో ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే మొదట బస్సు ఆగిపోతుంది. తర్వాత తలుపులు తెరుచుకుంటాయి. జియో ట్యాగింగ్ ద్వారా పోలీసు స్టేషన్‌కు ఒక అలారం వెళుతుంది. లొకేషన్ ఆధారంగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేలా ఈ ఆవిష్కరణను విద్యార్థులు తయారు చేశారు.

రిమోట్ కంట్రోల్ ఈ కార్..

అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్ కట్టా శివన్నారాయణ విద్యార్థులకు ఆటోమేషన్, స్మార్ట్ రోబోటిక్స్‌పై అవగాహన కల్పించారు. ఆయన గైడెన్స్‌లో జూనియర్ ఇంటర్ విద్యార్థి వి.ఛాన్సలర్ 'ఈ కార్'ను రూపొందించారు. రిమోట్ కంట్రోల్ ద్వారా సులువుగా దీన్ని నడపొచ్చు. వాయిస్‌తో కూడా ఆపరేట్ చేయొచ్చు. వైర్‌లెస్ టెక్నాలజీ ఇదొక ఉదాహరణ. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రాజెక్టులు తయారు చేసే వారికి ఇది ఒక నమూనా. ఇది కూడా దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనలో బహుమతి పొందింది. ఇవే కాకుండా చర్లగుడిపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి టి.శ్రీనివాస్ తయారు చేసిన వరదల్లో డ్రోన్ ద్వారా సహాయక చర్యలు అందివ్వడం, కార్బన్‌తో కాలుష్యాన్ని అరికట్టడం వంటి ప్రాజెక్టులు కూడా దక్షిణభారతస్థాయి ప్రదర్శనలో మంచిపేరు తీసుకొచ్చాయి. నరసరావుపేట మున్సిపల్ బాలుర, బాలికల పాఠశాలల నుంచి ఇమ్మాన్యుయేల్, కాత్యాయని సైన్స్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఇలా జిల్లా విద్యార్థులు సైన్స్‌పై తమదైన పట్టు సాధించి పరిశోధన రంగాల వైపు అడుగులు వేస్తున్నారు.

స్మార్ట్ బస్సు ప్రాజెక్టులో విద్యార్థులు

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ధ్యానబుద్ధ ప్రాజెక్టు వద్ద జపాన్ ప్రతినిధులు

పంచె, చీర కట్టి.. అభిమానం చాటి

అమరావతి, న్యూస్‌టుడే: బౌద్ధారామంగా విరాజిల్లుతున్న అమరావతిలో జపాన్‌కు చెందిన ప్రతినిధులు సందడి చేశారు. రాజధాని ప్రాంతంలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే కల్చరల్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడానికి వచ్చిన జపాన్‌కు చెందిన విద్యార్థులు, యూనివర్సిటీల ప్రతినిధులు శుక్రవారం అమరావతిలోని ధ్యానబుద్ధ ప్రాజెక్టు, మ్యూజియం, అమరేశ్వరాలయం సందర్శించారు. యువకులు పంచె, మహిళలు చీర కట్టుకుని భారతీయ సంస్కృతిపై అభిమానం చాటారు. అక్కడికి వచ్చిన సందర్శకుతో ఫొటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు.

నెట్టలేక.. నెట్టుకు రాలేక!

- జీజీహెచ్‌లో ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోల కొరతతో ఇబ్బందులు
- రోగుల సహాయకులపైనే భారం

ఈనాడు - అమరావతి

నెట్టడానికి మనుషుల్లేరు.. నెట్టుకొచ్చే పరిస్థితుల్లేవు. జీజీహెచ్‌లో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత పీడిస్తున్నా.. పరిష్కారం కావడం లేదు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నా ఫలితం సున్నా. చివరకు తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకునేందుకు చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. మృతదేహాలు తరలించడానికి సైతం రోగుల సహాయకులే పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారం కొంత మేర లభిస్తున్నా.. పూర్తిస్థాయి పరిష్కారానికి దోహదపడడం లేదు.

ఈ సిబ్బంది ఎందుకంటే..

నిత్యం దాదాపు 5 వేలమంది రోగులు వస్తున్న ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు, జీడీఏల పాత్ర చాలా కీలకం. సాధారణ విభాగాల నుంచి అత్యవసర సేవల వరకు అన్నిచోట్లా రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వీరు తప్పనిసరి. చనిపోయినవారిని శవాగారానికి లేదా మహాప్రస్థానం వాహనాల్లోకి తరలించాలన్నా.. వీరు ఉండాల్సిందే.

❖ ప్రస్తుతం 50 మంది ఎఫ్ఎన్‌వోలు, 60 మంది ఎంఎన్‌వోలు ఉన్నట్టు అధికారిక లెక్క.

❖ మరో 150 మంది వరకు అవసరమని అధికారులు చెబుతున్నారు.

జీజీహెచ్‌లో ఈ తరహా దృశ్యాలు నిత్యకృత్యమే..

వృద్ధాప్య సమస్య...

ప్రస్తుతం ఉన్న సిబ్బందిలో అనేక మంది వృద్ధాప్యం బారిన పడ్డారు. రోగుల తరలింపునకు వీరిని కేటాయించడం లేదు. కొన్ని విభాగాల్లో ఇటీవల కొందరు ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రోజుకు 20 నుంచి 30 మృతదేహాలను శవాగారానికి వస్తుండగా.. తరలింపునకు మరో దారి లేక పారిశుద్ధ్య కార్మికులను వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతస్థాయికి నివేదించినట్టు జీజీహెచ్‌వర్గాలు తెలిపాయి.

సహాయకులకు కష్టాలే

రోగులను స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లపై తీసుకెళ్లడానికి వారి వెంట వచ్చిన సహాయకులు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్నిచోట్ల ర్యాంపులు సరిగా లేక.. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, స్కానింగ్ కోసం ఒక భవనం నుంచి మరో భవనంలోకి తరలించడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని విభాగాల వద్ద సరిపడా స్ట్రెచర్లు లేక సహాయకులు చేతులపై మోసుకెళ్తున్నారు.

బడ్జెట్ కేటాయింపు ఇలా..

❖ రాష్ట్రంలో 3,500 మంది ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత ఉందని అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.5.25 కోట్ల వరకు వేతనాలకు అవసరం.

❖ ప్రస్తుతం ఉన్నవారికి రూ.3.60 కోట్ల వరకు వ్యయమవుతోంది.

❖ జీజీహెచ్‌లో 150 ఖాళీల భర్తీకి ఏడాదికి రూ.2.70 కోట్ల బడ్జెట్ అవసరమని జీజీహెచ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మార్చి ఆఖరుకు వసూళ్లు పూర్తి చేయాలి

డీసీసీబీ మహాజన సభలో ఛైర్మన్ మల్లికార్జునరావు

గుంటూరు, న్యూస్‌టుడే: సహకార బ్యాంకు నుంచి పొందిన రుణాలు తిరిగి చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని, ఈ విషయంలో సొసైటీల ఛైర్మన్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సహకార బ్యాంకు పరిపాలన భవనంలో బ్యాంకు మహాజన సభ శుక్రవారం జరిగింది. మల్లికార్జునరావు మాట్లాడుతూ రుణాల వసూళ్లకు సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లాలన్నారు. మార్చి 31 లోగా చెల్లిస్తే వడ్డీ తగ్గుతుందని, ఏప్రిల్ వస్తే వడ్డీలు పెరుగుతాయని రైతులకు వివరించాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రుణాల రికవరీ లేక సుమారు 70 సంఘాలు మూసివేసే పరిస్థితి ఉందన్నారు. సొసైటీ ఛైర్మన్లు పాత రుణాలు తిరిగి కట్టించి.. కొత్తవి ఇచ్చి అన్నదాతల మన్ననలు పొందాలన్నారు. అనంతరం అజెండా అంశాలపై చర్చించారు. బ్యాంకు పరిపాలన భవనం ప్రారంభించి పాతికేళ్లు అవుతున్న సందర్భంగా భవనానికి రంగులు వేయడం, మరమ్మతులను ప్రభుత్వ ఏజెన్సీకి అప్పగించనున్నట్లు ప్రకటించడంతో సభ ఆమోదించింది. వినుకొండ బ్రాంచి పరిధిలో స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరులో అవకతవకలపై 51 విచారణ పూర్తయి, తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించడంతో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అప్పుడున్న బ్రాంచి మేనేజర్‌ను టెర్మినేట్ చేయాలని, మిగిలిన సొమ్ము రాబట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం.. ఓటీఎస్ విధానంపై చర్చించి మార్పులు చేసి రైతులకు ఉపయోగపడేలా చూడాలని సభ్యులు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, బ్యాంకు సీఈవో వి.వి.ఎస్.ఫణికుమార్, సొసైటీల ఛైర్మన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ మల్లికార్జునరావు, పక్కన డీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు, సీఈవో ఫణికుమార్

నమో.. నరసింహా

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. శుక్రవారం స్వామివారిని చిన్న శేషవాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పాలకవర్గం, అధికారులు ఉత్సవాన్ని పర్యవేక్షించారు. రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సింహవాహనంపై విహరించారు. -న్యూస్‌టుడే, మంగళగిరి

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.22
సహరి: (ఆదివారం) ఉదయం: 5.11

ఒక రోజు ముందుగానే పింఛన్లు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సామాజిక భద్రతా పింఛన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మార్చి 1న ఆదివారం రావడంతో ఈనెల 28వ తేదీనే ఇంటింటికి ఉద్యోగులు వెళ్లి అర్హులకు పింఛన్లు అందించేలా సన్నాహాలు చేసింది. జిల్లాలో 28 మండలాలు, ఆరు పట్టణాలు, రెండు నగర పంచాయతీల్లో 2,69,681 మంది పింఛనుదారులు ఉన్నారు. వారికి రూ.118.84 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే బ్యాంకుల నుంచి సచివాలయ, మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగులు నగదు డ్రా చేశారు. శనివారం ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

సాగర్ నీటిమట్టం 538.20 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 538.20 అడుగులకు చేరింది. ఇది 184.5970 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్‌కు 38,887 క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 29036, కుడి కాలువ 8831, ఎడమ కాలువ 8280, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2000, లోలెవల్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

ఆపత్కాలంలో ఆదుకునేలా..

క్షతగాత్రులకు ఆర్థికంగా ఆసరా

గుర్తుతెలియని వాహనాలు ఢీకొన్న ఘటనల్లో మృతులకు బీమా

న్యూస్‌టుడే, నరసరావుపేట

రహదారులపై గుర్తు తెలియని వాహనాలు ఢీకొని (హిట్ అండ్ రన్) ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత వాహనాన్ని గుర్తిస్తేనే బాధితులకు థర్డ్‌పార్టీ బీమా వర్తిస్తుంది. లేకుంటే ఆ కుటుంబాలు పరిహారం దక్కక రోడ్డున పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారికి అండగా నిలవనుంది. హిట్ అండ్ రన్ కేసుల్లో మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు అందిస్తోంది. ఈ తరహా కేసుల పరిష్కారం కోసం రెవెన్యూ, సాధారణ బీమా, న్యాయ, పోలీసు, రవాణాశాఖ అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు.

❖ హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకోవటానికి 2022 ఏప్రిల్ 12న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దీనిపై సరైన అవగాహన లేక బాధితుల్లో చాలామంది సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రమాదం జరిగిన 90 రోజుల్లోగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. బాధితులు తహసీల్దారు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో పరిహారానికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తు ఫారం కలెక్టరేట్, రవాణాశాఖ కార్యాలయాల్లో లభిస్తుంది. ఇందులో ఫారం-1, 4ను పూర్తి చేయాలి. క్షతగాత్రులు ఫారం-1లో వ్యక్తి గత వివరాలు, ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం, గాయాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలి. పోలీసు ఎఫ్ఐఆర్, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు అందజేయాలి. మృతులకు సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రం అందించాలి. ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందితే ఫారం-4 తోపాటు వైద్యశాల నుంచి తీసుకున్న బిల్లులు జత చేయాలి. ప్రమాదం సంభవించిన మూడునెలల్లోగా కారణమైన వాహనవివరాలు తెలియకపోతే హిట్ అండ్ రన్ కేసుగా పోలీసులు పరిగణించి వివరాలు తహసీల్దారుకు పంపిస్తారు. బాధితులు, మృతుల కుటుంబసభ్యులు దరఖాస్తు చేయకపోయినా తహసీల్దారు సుమోటాగా తీసుకుని పరిహారం వచ్చే విషయాన్ని వారికి తెలియజేస్తారు.

15 రోజుల్లోగా పరిహారం

ఈ కేసుల్లో పరిహారం అందించేందుకు కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రాంతాన్ని తహసీల్దారు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికను ఆర్డీవోకి పంపిస్తారు. ఆర్డీవో ఫారం-2ను జత చేసి కలెక్టర్‌కు పంపుతారు. కలెక్టర్, ట్రాఫిక్, రవాణా, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన కమిటీ దీనిని ఆమోదిస్తుంది. అక్కడ నుంచి సాధారణ బీమా కౌన్సిల్‌కు పంపి బాధితుల బ్యాంకు ఖాతాలో 15 రోజుల్లోగా పరిహారం నగదు జమ చేస్తారు. హిట్ అండ్ రన్ కేసుల బాధితులను ఆదుకోవటానికి కేంద్రం తెచ్చిన కొత్త పథకంపై వాహనదారులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా రవాణా శాఖాధికారి పరంధామరెడ్డి తెలిపారు. మృతులు, క్షతగాత్రులకు బీమా పరిహారం అందేలా పోలీసు, రెవెన్యూ శాఖలతో కలిసి సమన్వయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

యువశక్తి.. సమాజానికి దీప్తి

యువత దేశానికి విలువైన సంపద. వారు సరైన మార్గంలో పయనిస్తూ సమాజ సేవలో భాగస్వాములైతే అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యావంతులైన యువతతో యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేసి గ్రామీణులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించే ప్రణాళిక సిద్ధమైంది. ప్రతి పంచాయతీలో ఓ యూత్ క్లబ్ ఏర్పాటు చేయనున్నారు.

పంచాయతీకి ఒక యూత్ క్లబ్ ఏర్పాటుకు సన్నాహాలు

సత్తెనపల్లి, మాచర్ల, పెదకూరపాడు, న్యూస్‌టుడే

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 786 యూత్ క్లబ్‌లున్నాయి. పల్నాడు జిల్లా పరిధిలో 247 ఏర్పాటయ్యాయి. క్లబ్ ఏర్పాటు చేసి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉన్నవే ఎక్కువ. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీకి ఒక యూత్ క్లబ్ ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి. జిల్లాలోని 530 పంచాయతీల్లోనూ వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో యూత్ క్లబ్‌లో 15 మంది సభ్యులు ఉంటారు. ఎక్కువమంది యువకులు ముందుకొస్తే ఎన్నైనా ఏర్పాటు చేసుకునే అవకాశం ఇచ్చారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్‌తో పాటు క్రీడల్లో ప్రోత్సహించే విధంగా బ్లాక్ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. 18-29 ఏళ్లలోపు వయసు ఉండి సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్న వారిని వలంటీర్లుగా నియమించి వారితో ప్రభుత్వ పథకాలపై ప్రచారం, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత, వ్యాధులపై అవగాహన, రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వారికి నెలకు రూ.5 వేలు గౌరవ వేతనంగా అందిస్తారు. ఆపదమిత్ర శిక్షణ పొందిన యువత సేవల్ని విపత్తుల సమయంలో ఉపయోగించుకుంటారు.

❖ సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ, దాచేపల్లి, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, మాచర్ల, దాచేపల్లి, అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ, ముప్పాళ్ల, నాదెండ్ల, యడ్లపాడు, కారంపూడి తదితర ప్రాంతాల్లో యువజన సంఘాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి. యువతలో ప్రేరణ నింపి వారితో యూత్ క్లబ్‌లు ఏర్పాటుచేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లనున్నారు. ఆదర్శ యువజన సంఘాలకు ప్రోత్సాహకాలతోపాటు యువజన దినోత్సవం, ఆగస్టు 15, జనవరి 26 సందర్భంగా అవార్డులు అందజేయనున్నారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేలా రాష్ట్ర, జాతీయస్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు. యువ చైతన్యం, సహజ హితం లక్ష్యంగా మేరా యువ భారత్ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆ విభాగం ఉమ్మడి గుంటూరు జిల్లా బాధ్యురాలు కిరణ్మయి తెలిపారు.

జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు, న్యూస్‌టుడే: జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు శుక్రవారం తెలిపారు. నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓఎంసీఏపీ, టీఎన్ఏఐ సంయుక్త ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి, ఏడాది కనీస అనుభవం తప్పనిసరని పేర్కొన్నారు. 39 సంవత్సరాల్లోపు స్త్రీ, పురుషులు అర్హులేనని, జర్మన్ భాషలో ఎనిమిది నెలలు ఆన్‌లైన్ శిక్షణ ఉంటుందని, ఉద్యోగం పొందితే నెలకు రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు వేతనం లభిస్తుందన్నారు. అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.30 వేలు టీఎన్ఏఐ సంస్థకు చెల్లించాలని, అభ్యర్థి జర్మనీలో ఉద్యోగంలో చేరిన తర్వాత ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారని, వీసా, విమాన టిక్కెట్లు, పరీక్ష ఫీజులు తొలుత అభ్యర్థి భరించాలని (నిబంధనల ప్రకారం తర్వాత రీయింబర్స్ చేస్తారు) తెలిపారు. దరఖాస్తులను 2026, మార్చి 31లోగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు. వివరాలకు 99888 53335, 87126 55686.

అమృతమూర్తికి అశ్రుతాంజలి



జననం : 21-08-1942
మరణం : 15-02-2026

మా అన్నగారైన శ్రీ సూర్యదేవర శివకుమార్ గారు ది.15-02-2026 ఆదివారం స్వర్గస్తులైనారు. ది.01-03-2026 ఆదివారం "పెద్దకర్మ" గుంటూరు జిల్లా, చేబ్రోలు, దేవభక్తుని వారివీధిలోని, మా స్వగృహము నందు మధ్యాహ్నం 12 గం॥లకు జరుగును. కావున తెలియపరచడమైనది.

కీ॥శే॥ సూర్యదేవర శివకుమార్ గారు

సోదరులు, సోదరీమణులు
తమ్ముడు : సూర్యదేవర శ్రీనివాస్‌కుమార్
సెల్ : 92464 81670
మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఆకట్టుకున్న నాటికలు

పోటీలు ప్రారంభిస్తున్న అతిథులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత అండ్ సంస్కృతి సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట రంగస్థలి 46వ వార్షికోత్సవం పురస్కరించుకొని శుక్రవారం తెలుగు నాటిక పోటీలు నిర్వహించారు. నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాల్‌లో ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కళాప్రాంగణంలో పోటీలను ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, రంగస్థలి ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ కపలవాయి విజయ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.ఎ మధుకుమార్, కిలారు వెంకట్రావు, రంగస్థలి అధ్యక్షులు మహబూబ్ సుభాని తదితరులు ప్రారంభించారు. అనంతరం విజయవాడ సాంస్కృతిక సమితి వారు ప్రదర్శించిన మమ్మల్ని బతకనివ్వండి, గుంటూరు అభినయ ఆర్ట్స్ వారు ప్రదర్శించిన ఇది అతని సంతకం నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, ఎంఏఎం కళాశాలల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, కందిమళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

రబీలో మొక్కజొన్న సాగు అధికం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

జిల్లాలో రబీ సీజన్‌లో పంటల సాగు ఆశాజనకంగా ఉంది. గత అయిదేళ్లతో పోల్చితే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. సాధారణ విస్తీర్ణం మించి రెట్టింపు పంటలు సాగు చేయడం విశేషం. పుష్కలంగా సాగునీటి సరఫరాతో ఇది సాధ్యమైంది. రబీలో పంట సాగు గతం కంటే భిన్నంగా ఉంది. పంట మార్పిడి వైపు రైతులు మొగ్గు చూపారు. దీంతో మొక్కజొన్న అంచనాలను మించి సాగైంది. పల్నాడులో సాధారణ సాగు విస్తీర్ణం 55,310 హెక్టార్లు కాగా మొక్కజొన్న పంట 43,216 హెక్టార్లలో సాగు కావడం విశేషం. గత రబీ కంటే ఈ సారి మొక్కజొన్న సాగు 28,846 హెక్టార్లు అధికం.

రెండోస్థానంలో వరి: రబీలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, శనగ, మినుము పంటలను రైతులు సాగు చేస్తారు. వరి తర్వాత ప్రధాన పంటగా మొక్కజొన్న ఉండేది. ఈ సారి మాత్రం మొక్కజొన్న ప్రధాన పంటగా మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత వరి సాగు ఉంది. జిల్లాలో మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 10826 హెక్టార్లు కాగా ఈ ఏడాది 43,216 హెక్టార్లలో సాగు చేశారు. గతేడాది 14,370 హెక్టార్లలో సాగు చేశారు. వరి సాధారణ సాగు విస్తీర్ణం 22,785 హెక్టార్లు కాగా ప్రస్తుతం 35,093 హెక్టార్లలో, శనగ సాగు సాధారణ విస్తీర్ణం 11,452 హెక్టార్లు కాగా ప్రస్తుతం 11,268 హెక్టార్లలో సాగైంది. మొత్తం మీద రబీలో ఈ ఏడాది సాధారణ సాగు 138275 ఎకరాలు కాగా ప్రస్తుతం వివిధ పంటలు 2,57,737 ఎకరాల్లో సాగు చేశారు. పొగాకు నిషేధాజ్ఞలతో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారు. పంటల సాగు ఆశాజనకంగా ఉంది. దిగుబడులు బాగుంటాయని రైతులు ఆశిస్తున్నారు.

రబీలో గత రెండేళ్లలో ఇలా.. (హెక్టార్లలో)

పంట	విస్తీర్ణం	2025	2026
వరి	22,785	19,660	35,093
మొక్కజొన్న	10826	14370	43216
కంది	3004	3863	8865
మంచిశనగ	11452	8048	11268
మినుము	1918	720	1729
పెసలు	471	179	654
పొగాకు	2719	6063	992
జొన్న	425	233	90

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల (డివోర్స్/విడో/విడోవర్) వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (28 ఫిబ్రవరి & 1 మార్చి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
చిరునామా: ఈనాడు కార్యాలయం, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద 100 కు పైగా పడకల ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్
అథరైజ్డ్ డీలర్ : కొట్టక్కల్ ఆర్య వైద్యశాల (కేరళ)

★ కీళ్లనొప్పులు ★ డిస్క్‌ప్రాబ్లమ్స్ ★ పక్షవాతం
★ చర్మవ్యాధులు ★ సెక్స్ సమస్యలు
ఆయుర్వేద కేరళ పంచకర్మ ద్వారా అన్ని రకముల దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స

డా॥ కొండా వేంకటేశ్వర్లు
ఆయుర్వేద & కేరళ పంచకర్మ వైద్య నిపుణులు
AYURVEDIC Body Massage & Steam Bath
మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వంటి వ్యసనాలకు కౌన్సిలింగ్ & చికిత్స
భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక, యమ్.జి. ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు. ✆ 94408 70099

నేడు నేతి వేంకన్న కల్యాణం

దేవరంపాడుగుడి(రాజుపాలెం), న్యూస్‌టుడే: దేవరంపాడు నేతి వెంకన్న ఫాల్గుణ మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకన్నస్వామి కల్యాణం జరగనుంది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో గణపతి సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గట్టి భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్సై జయకృష్ణ సూచించారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

ఖోఖో పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీ లావు తదితరులు

నరసరావుపేట క్రీడలు,న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా ఖోఖో పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్రీడా పోటీలతో బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఎన్‌యూ యోగా కో- ఆర్డినేటర్ డాక్టర్. డి.సూర్యనారాయణ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరసింహరెడ్డి, ఖోఖో అసోసియేషన్ సలహాదారుడు కోటేశ్వరరావు, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ప్రిన్సిపల్ కె.రాజేంద్రప్రసాద్, రామకోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు విజేతలు.. ఏఎన్‌యూ అంతర్ కళాశాలల మహిళా ఖోఖో పోటీలు నాకౌట్ కం లీగ్ పద్ధతిలో జరిగాయి. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలపై 13-02 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల జట్టు పిడుగురాళ్ల తిరుమల ఆక్స్‌ఫర్డ్ మహిళా డిగ్రీ కళాశాలపై 24-10 తేడాతో గెలిచింది. బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల జట్టు నరసరావుపేట ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాల జట్టుపై 14-13 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుందని ఖోఖో పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. పి.రాజామెర్సిన్ తెలిపారు.

ఖోఖో ఆడుతున్న క్రీడాకారిణులు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
వినుకొండ బ్రాంచి, దస్తగిరి ఐ హాస్పిటల్ ప్రక్కన, మెయిన్‌రోడ్డు, వినుకొండ,
Phone No. 9390478338 Email: bm0038@apgb.bank.in
Lr No. 7038/RONRT/VINUK/2025-26/1 Date: 25.02.2026

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

To: ఋణగ్రహీత(లు): 1) శ్రీ గోగుల ప్రసాద్, తండ్రి: వెంకటదాసు, డోర్ నెం.31-193/C, ఏనుగుపాలెం రోడ్డు, మిర్చి యార్డ్ దగ్గర, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా-522647. 2) శ్రీమతి గోగుల పుల్లమ్మ, డోర్ నెం. 31-193/C, ఏనుగుపాలెం రోడ్డు, మిర్చి యార్డ్ దగ్గర, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా-522647. సహహామీదారు/హామీదారు: 3) శ్రీ బండారు వెంకటరావు, తండ్రి: సాయికుమార్, డోర్ నెం.23-714/B3, రెడ్డి నగర్, వినుకొండ, పల్నాడు జిల్లా-522647. తనఖాదారు/లు: 1) శ్రీ గోగుల ప్రసాద్, తండ్రి: వెంకటదాసు, డోర్ నెం. 31-193/C, ఏనుగుపాలెం రోడ్డు, మిర్చి యార్డ్ దగ్గర, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా-522647.

విషయము: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వినుకొండ బ్రాంచి వారికి ఖాతా నంబర్ 703830033188874, 703830033188638 క్రింద ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమె SARFAESI Act, 2002 క్రింద శ్రీ గోగుల ప్రసాద్ మరియు శ్రీమతి గోగుల పుల్లమ్మ కి చెందిన ఆస్తి విక్రయము గురించి.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మీరు మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము ఉదహరించబడిన కాలములోపు చెల్లించమని ది.08.08.2025 న అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వినుకొండ బ్రాంచి వారు కోరడమైనది. బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనందున ఈ దిగువ తెలిపిన ఆస్తులను తేది.30.10.2025 తేదీన SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) తో చదువుకునే రూల్ 6/8 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి ఆస్తిని స్వాధీనపరచుకొనినప్పటికీ నేటి వరకు మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వినుకొండ బ్రాంచి కి చెల్లించవలసిన మొత్తమును జమచేయలేదు. అందువలన ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తులను ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్‌లో ఈ-వేలము ద్వారా క్రింద ఉదహరించిన ఆస్తిని విక్రయించుట అనివార్యమైనది. వేలం యొక్క తేది, సమయము, రిజర్వుధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయు ఈ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.
కావున మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చేసిన ఖర్చులతో సహా కలిపి మీరు చెల్లిస్తే షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి అమ్మకానికి గాను ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(8) పరిధిలో మీ ఆస్తిని విడిపించుకునే హక్కు మీకు కలదు.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తి యొక్క వివరములు	ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము
లొకేషన్:	డోర్ నెం.31-193/C, ఏనుగుపాలెం రోడ్డు, మిర్చియార్డు దగ్గర, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా-522647.
సర్వే నెం.	497/C
విస్తీర్ణము	189.30 చ॥గ॥
యజమాని పేరు	శ్రీ గోగుల ప్రసాద్
సరిహద్దులు	ఉత్తరం: కోట శ్రీనివాసరావు యొక్క స్థలము - 56.1 అ॥, తూర్పు: 30 లింకుల వెడల్పుగల బజారు (సిమెంట్ రోడ్డు) - 30.0 అ॥ దక్షిణం: సోమేపల్లి పోతురాజు యొక్క ఆస్తి - 56.1 అ॥ పడమర: 30 లింకుల వెడల్పుగల బజారు (సిమెంట్ రోడ్డు) - 30.9 అ॥

ప్రదేశం : వినుకొండ
తేది : 25.02.2026
సం/- ఛీఫ్ మేనేజర్ కమ్ అధీకృత అధికారి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

పేద విద్యార్థులకు వరం

కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు అవకాశం

నరసరావుపేట వ్యవసాయం,రొంపిచర్ల, న్యూస్‌టుడే: కార్పొరేట్ విద్య అంటే కేవలం సంపన్న వర్గాల వారికి మాత్రమే కాదు.. పేద పిల్లలకు కూడా దక్కాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేదింటి పిల్లలకు కేటాయించేలా ఉత్తర్వులు జారీ చేసింది. 2026-2027 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో ప్రవేశాలకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో సీట్ల కేటాయింపునకు సంబంధించి విద్యాశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

జిల్లాలో ఇలా.. జిల్లాలో సుమారు 371 గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 14,330 మంది చిన్నారులు చదువుతున్నారు. అందులో 25శాతం అంటే 3,582 మందికి ఉచిత విద్య అందించాల్సి ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా అధికారులు సీట్ల కేటాయింపు చేపడతారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలకు(అనాథలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగుల పిల్లలు) 5శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4శాతం, బలహీన వర్గాలు, మైనార్టీ, ఓసీల్లో అల్పాదాయ కుటుంబాల పిల్లలకు 6శాతం సీట్లు కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంత కుటుంబాలకు రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు అల్పాదాయంగా గుర్తిస్తారు. ఏటా ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. ఒకసారి ప్రవేశం పొందిన వారు పై తరగతుల్లోకి వెళతారు. సీబీఎస్ సిలబస్ బోధించే పాఠశాలల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 2, 2020 నుంచి మార్చి 31, 2021 మధ్య జన్మించి ఐదేళ్లు నిండి ఉండాలి. స్టేట్ సిలబస్ బోధించే పాఠశాలల్లో ప్రవేశాలకు జూన్ 2, 2020 నుంచి మే 31, 2021 మధ్య జన్మించి ఐదేళ్లు నిండి ఉండాలి.

దరఖాస్తులు ఇలా.. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులను మార్చి 10లోపు ఆన్‌లైన్‌లో పంపాల్సి ఉంటుంది. తల్లి దండ్రుల ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు, పిల్లల వయసు ధ్రువీకరణ పత్రాలతో సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో ప్రభుత్వం సీట్లు కేటాయిస్తుంది. ఈ విధానంలో ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు పొందిన వారు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

పరిశోధనలు విస్తృతం చేయాలి

గుంటూరు: రైతులకు ఉపయోగపడేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి జె.వి.రమణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని లాం కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం కేవీకే అధిపతి ఎం.యుగంధర్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జె.వి.రమణ మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపాలని సూచించారు.

వెలుగులో అక్రమాలపై ఉన్నతాధికారుల విచారణ

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు వెలుగు సిబ్బందిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై డీఆర్‌డీఏ డీపీఎం పి.శ్రీనివాసరావు శుక్రవారం విచారణ జరిపారు. వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న సీసీ శిలార్‌బీ అక్రమాలకు పాల్పడినట్లు చిట్టాపురం, కొండాయపాలెం వీవోఏలు కుమారి, కె.రమ్య కలెక్టరు కృతికా శుక్లాకు ఫిర్యాదు చేశారు. బొగ్గరం గ్రామంలో స్వయంసహాయక సంఘం సభ్యుల నుంచి వసూలు చేసిన స్త్రీనిధి డబ్బు రూ.1.13లక్షలు ప్రభుత్వానికి జమచేయకుండా సీసీ సొంతానికి వాడుకుందని, పీఎంఈజీపీ రుణాలిప్పిస్తామని ఒక్కొక్కరి నుంచి రూ.5వేలు నుంచి రూ.10వేలు వరకు వసూలు చేశారని, గ్రామ సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 4లోపు విచారణ పూర్తిచేసి నివేదిక అందజేయాలని కలెక్టరు ఆదేశించడంతో ఆ మేరకు విచారణ పూర్తిచేసినట్లు డీపీఎం శ్రీనివాసరావు తెలిపారు.

3న అమ్మవారి ఆలయం మూసివేత

అడిగొప్పల(దుర్గి), న్యూస్‌టుడే: పల్నాట ప్రసిద్ధి చెందిన అడిగొప్పల శ్రీనిదానంపాటి అమ్మవారి ఆలయాన్ని మార్చి 3వ తేదీ చంద్రగ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు ఈవో, ఏసీ ఆదిశేషనాయుడు తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటలకు అర్చకులు బిందెతీర్థంతోపాటు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారు. అనంతరం ఆలయాన్ని మూసేస్తారన్నారు. మరుసటి రోజు సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక పూజలు చేసి ఆలయాన్ని తెరుస్తామన్నారు.

మేనమామపై కేసు ఇష్టం లేక భవనం పైకి ఎక్కి దూకబోయిన బాలిక

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మేనమామపై కేసు పెట్టడం ఇష్టం లేక ఓ బాలిక భవనం పైకి ఎక్కి కిందకు దూకబోయింది. ఎట్టకేలకు పోలీసులు, స్థానికులు నచ్చజెప్పి కిందకు తీసుకొచ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడికొండూరుకు చెందిన 15 సంవత్సరాల బాలిక అయిదో తరగతి వరకు చదివి ప్రస్తుతం ఖాళీగానే ఉంటుంది. మేనమామ దయాసాగర్ బాలికతో చనువుగా ఉంటున్నాడు. ఎక్కువగా వారిద్దరు ఫోన్‌లో మాట్లాడుతుండడం గమనించి బాలిక తల్లి మందలించారు. దిశ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టేందుకు ఆమె కుమార్తెను గుంటూరు తీసుకొచ్చారు. అరండల్‌పేట పదో లైనులో తెలిసిన వారిని కలిసి మాట్లాడి అక్కడకు తీసుకెళ్లేందుకు వచ్చారు. ఈ విషయమై తల్లీకుమార్తెల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో బాలిక అక్కడున్న భవనం పైకి ఎక్కి దూకేందుకు ప్రయత్నించింది. స్థానికులు విషయాన్ని అరండల్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు, పోలీసులు అక్కడకు చేరుకుని బాలికకు నచ్చజెప్పి భవనం పైనుంచి కిందకు తీసుకొచ్చారు. అరండల్‌పేట ఠాణాకు తల్లీకుమార్తెలను తరలించి విచారిస్తున్నారు.

1న బోయపాలెంలో మెగా నేత్ర వైద్య శిబిరం


వివరాలు వెల్లడిస్తున్న సామినేని కోటేశ్వరరావు, ఫణికుమార్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సామినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 1న ఉదయం యడ్లపాడు మండలం బోయపాలెంలోని శ్రీఅనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ సామినేని కోటేశ్వరరావు తెలిపారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రులు సామినేని పానయ్య, నాగరత్నమ్మ స్మారకంగా.. కులమతాలకు అతీతంగా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు ప్రతి నెలా నిత్యావసర వస్తువులు అందజేయడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనాలు అందజేశామన్నారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాల ద్వారా 6 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2,200 మందికి శుక్లాల శస్త్రచికిత్సలు చేయించామన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించి 600 మందికి పరీక్షలు చేయించి.. 10 మందికి తొలి దశలోనే వ్యాధి గుర్తించి వైద్యం అందజేస్తున్నామని వివరించారు. ట్రస్టీ సామినేని ఫణికుమార్ మాట్లాడుతూ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు ప్రారంభిస్తారన్నారు. పరీక్షలకు వచ్చేవారికి ఉచితంగా అల్పాహారం, భోజన వసతి ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదం.. మానవత్వం చాటుకున్న మంత్రి

ఘటనా స్థలంలో మంత్రి జనార్దన్‌రెడ్డి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్‌కు మంత్రి జనార్దన్‌రెడ్డి దగ్గరుండి తక్షణ వైద్యసేవలు అందేలా చూసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిలకలూరిపేట-కోటప్పకొండ మార్గంలో పోతవరం సమీపంలో శుక్రవారం సాయంత్రం నరసరావుపేటకు చెందిన ఆటో డ్రైవర్ షేక్ అజ్గర్‌వలి ఆటోలో వెళుతున్నాడు. ఆటో బోల్తాపడి అజ్గర్‌వలికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అమరావతి నుంచి బనగానపల్లి వెళ్తున్న మంత్రి చూసి వెంటనే స్పందించారు. తన కాన్వాయిని ఆపించి సిబ్బందితో ఆటోను పక్కకు తప్పించి డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స అందేలా చేశారు. అనంతరం అంబులెన్స్‌ను పిలిపించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రుడిని పంపించారు.

నగర సంకీర్తన అడ్డుకున్న వ్యక్తికి రిమాండ్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణానికి చెందిన కొత్త హరినాథ్‌బాబు 92 ఏళ్లుగా పట్టాభిరామస్వామి నగర సంకీర్తన చేస్తున్నారు. హరినాథ్‌బాబు, గెల్లి సుబ్బయ్య, మాజేటి బాబు పట్టాభిరామస్వామి గుడి నుంచి పురవీధుల్లో నగర సంకీర్తన చేసుకుంటూ ఈ నెల 25న తెల్లవారుజామున వరవకట్ట ఎస్‌బీఐ శాఖ వద్దకు రాగానే షేక్ ఇర్ఫాన్‌తో పాటు మరికొందరు అడ్డుకున్నారు. చంపుతామని బెదిరించి సెల్‌ఫోన్‌లు లాక్కున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఒకటో పట్టణ పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ తెలిపారు.

డీసీఎంఎస్ అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లు

గుంటూరు, న్యూస్‌టుడే: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ 2026-27 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ రూ.10.10 కోట్లకు మహాజన సభ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అధ్యక్షతన కన్నావారితోటలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మహాజన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ సొసైటీ ద్వారా మరిన్ని వ్యాపార కార్యకలాపాల నిర్వహణ దిశగా ముందుకు తీసుకెళ్లి, గుంటూరు డీసీఎంఎస్‌ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గం, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే అది సాధ్యమవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని సొసైటీ ఆస్తులను పరిరక్షించుకోవడంతో పాటుగా, ప్రతి నెలా స్థిరమైన ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ₹కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 155, 164, 175 చికెన్ విత్ స్కిన్ - 300 చికెన్ స్కిన్‌లెస్ - 310.

పిచ్చికుక్క స్వైర విహారం

వెంకటేశ్వర్లు కుడి కన్ను వద్ద గాయం

లగడపాడు(పెదకూరపాడు): లగడపాడు గ్రామంలో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ముగ్గురిని గాయపరచగా.. పలువురు తప్పించుకున్నారు. అందులో వృద్ధుడు వెంకటేశ్వర్లు కంటి వద్ద తీవ్ర గాయమైంది. ఆయనను స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అలాగే అనుముల సందీప్, జె.రాజేష్‌లను గాయపరిచింది. పిచ్చికుక్క దాడితో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. పలుమార్లు సచివాలయ సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోవడం లేదని లగడపాడు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఉత్తమ మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్వాన్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE
[illegible] Ph. [illegible]

REAL ESTATE
PLOT FOR SALE
VIDYANAGAR
గుంటూరు, విద్యానగర్ [illegible] ✆ 9704894583.

GENERAL
[illegible] ✆ 98351 88899.
NH-16 [illegible] ✆ 70133 78115.
గుంటూరు- నరసరావుపేట రోడ్, పేరేచర్ల వద్ద 30 ఎకరాల CRDA & RERA [illegible] ✆ 9949886249.

LEASE
GENERAL
గుంటూరు [illegible] 720 [illegible] ✆ 9880282281

FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యముతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥లు షెడ్లుతో పాటు లీజుకు ఇవ్వబడును.
80082 45858
98487 06678

TO LET
COMMERCIAL
OFFICE Premises is available in Sailok Complex, 1st Floor at 6/1 Arundelpet, Guntur. With fecilities of AC, Lift & Bath Room, Contact Cell 92484 94407.
బ్రాడీపేట 4/18వ [illegible] Ph 87907 77111, 63003 66306.

JOBS
Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 96499 89951.
Wanted Accountant for Gold Show Room at Guntur. Should have experience at least 3 years. ✆ 72074 32943.
Micro Lab, Guntur is hiring experienced Microbiology Technician and Sample Collection Boy. Salary:35k / 18k. Cont:9441356804.
WANTED Proof Readers. Qua: Any Degree with Eng. Medium, Maxmuller Publication, Gorantla, Guntur. ✆ 94941 61313.
TATA కంపెనీలో [illegible] ✆ 9908985109.
[illegible] ✆ 9849900303.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: [illegible] ✆ 91546 93478.
[illegible] ✆ 9248733329.
[illegible] ✆ 88019 53666
[illegible] ✆ 92463 63624, jobsimfl@gmail.com
[illegible] ✆ 8977254736, 9490157852
[illegible] ✆ 70137 05436.
[illegible] ✆ 89784 80429.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, స్టాఫ్ (స్త్రీలు, పురుషులు) కావలెను. 10th పాస్, జీతం: 15000 వరకు + బోనస్. ✆ 94408 70099.
గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో [illegible] ✆ 9248722246.
[illegible] ✆ 9243733320.

DRIVERS
బెంజ్ మరియు ఫార్చునర్ కారు నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కావలెను. ✆ 93989 91579.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు [illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

•నరసరావుపేట •వినుకొండ •చిలకలూరిపేట

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నూజండ్ల, న్యూస్‌టుడే: కమ్మవారిపాలెం శ్రీ కోటగట్టు ప్రసన్నాంజనేయ స్వామి వారికి శుక్రవారం ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. అష్టోత్తర శతనామ పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం, తోమాల సేవ నిర్వహించారు. గ్రామస్థులు స్వామివారికి పొంగళ్లు చేసి నైవేద్యం సమర్పించారు. భజనలు చేశారు. నూజండ్ల గ్రూపు ఆలయాల ప్రధాన అర్చకులు కోసూరి రామ మోహనాచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

యూనియన్ బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలి

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలో యూనియన్ బ్యాంకు నూతనశాఖను ఏర్పాటు చేయాలని గోల్కొండ గ్రూపు సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి శుక్రవారం యూనియన్ బ్యాంక్ నరసరావుపేట ఆర్ఎం మాధవిని కలిసి విజ్ఞప్తిచేశారు. స్పందించిన ఆమె చిరుమామిళ్లలో తమ బ్యాంకు నూతన శాఖ ఏర్పాటుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నడికట్టు రామిరెడ్డిని అధికారులు ఘనంగా సత్కరించారు.

బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న నడికట్టు రామిరెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008146652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం అడ్డరోడ్డు కూడలి నుంచి కమాండర్ సెంటర్ వెళ్లే మూలమలుపు వద్ద వాహనాలు నిలుపుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. - **రాంప్రసాద్**
✔ మూలమలుపు వద్ద వాహనాలు నిలపకుండా చూసి, ప్రమాదాలను నివారిస్తాం. - **చెన్నకేశవులు, ఎస్సై** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

స్పందన:

మురుగు తొలగింపు

వినుకొండ రూరల్: వినుకొండ నుంచి నూజండ్ల వెళ్లే రోడ్డులోని రైల్వే కింది వంతెనలో మురుగునీరుతో పాటు గుంతలపడి వాహనదారులు నరకయాతన అనుభవించారు. ప్రజలు పడుతున్న కష్టాలకు విముక్తి కలగనుంది. ఇటీవల 'ఈనాడు'లో సమస్యను ప్రచురించడంతో ఈనెల 26న రైల్వే ఇంజినీరింగ్ అధికారులు వచ్చి పరిశీలించారు. మురుగు శాశ్వత నివారణకు ఉన్నతాధికారుల అనుమతితో పనులు ప్రారంభించారు. ముందుగా ఒకవైపున ఊటనీరు వచ్చే చోట్ల పగలకొట్టి ఊటనీరు రావడానికి పటిష్ఠపరుస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

చిన్న ప్రయోగం.. పెద్ద ప్రయోజనం!

➡ విజ్ఞాన ప్రాజెక్టులతో ప్రతిభ చాటిన విద్యార్థులు
➡ నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ప్రాథమిక విజ్ఞాన శాస్త్రాల కోర్సులు చదువుకుంటున్న వారి సంఖ్య బాగానే ఉంది. వారిని ఉన్నత విద్య, పరిశోధనల దిశగా ప్రేరేపించి, ప్రోత్సహిస్తే అద్భుతాలు చేయగలుగుతారు. ఆమేరకు మద్దిరాల జవహర్ నవోదయలో ఆరో తరగతి నుంచే విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించడం ద్వారా వారు ప్రాంతీయ, జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. ఇక్కడ విశాలమైన ప్రయోగశాలలు ఉండటం ద్వారా విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయి. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన పలు ప్రయోగాలపై ప్రత్యేక కథనం.

హైడ్రోడైక్టిస్‌తో నీటి నాణ్యత

జవహర్ నవోదయలో చదువుతున్నా. ఈ సంవత్సరం జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన వరంగల్ నవోదయలో జరిగింది. తక్కువ ఖర్చుతో తాగేనీరు ఎంత నాణ్యంగా ఉందో తెలుసుకునేలా తయారు చేసిన హైడ్రోడైక్టిస్ ప్రాజెక్టుకు బహుమతి లభించింది. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యం. - **సోమసాత్విక్, 11వ తరగతి**

జలశుభ్రత ఇలా..

ప్రపంచంలో నీటి కాలుష్యం సమస్యగా మారింది. నీటి శుభ్రతకు ఖరీదైన పరికరాలు కావాల్సి వస్తుంది. ప్రకృతి నుంచి వచ్చే వస్తువుల ద్వారా కాలుష్యమైన నీటిని రాళ్లు, ఇసుక ద్వారా సహజ సిద్ధంగా శుభ్రం చేసుకునేలా జల శుభ్రత ప్రాజెక్టు తయారు చేశాను. ప్రకృతిలో దొరికే పదార్థాలతో కలుషితమైన నీటిని మంచినీరుగా మార్చే ప్రాజెక్టుకు జాతీయస్థాయిలో బహుమతి లభించింది. - **కర్నూరపు ఓంకారేశ్వర్, 11వ తరగతి**

మెగషీల్డ్ నష్టం జరగనీయదు

భూకంపాలు వచ్చినప్పుడు అప్రమత్తమై ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూసేలా ప్రాజెక్టు తయారు చేశాను. ఆధునిక యంత్రాలు, అయస్కాంతపు శక్తితో పనిచేసే మెగషీల్డ్ ప్రాజెక్టు తరచూ భూకంపాలు వచ్చే ప్రాంతాల్లో బాగా ఉపయోగపడుతుంది. ప్రాజెక్టు పని చేసే విధానాన్ని పలువురు మెచ్చుకున్నారు. జాతీయస్థాయిలో బహుమతి లభించింది. - **బి.ధనుష్, 8వ తరగతి**

ఇళ్ల నిర్మాణం పూర్తికి సహకరించాలి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న గొప్ప లక్ష్య సాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ రంగానికి బడ్జెట్‌లో రూ.6,357 కోట్లు కేటాయించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం శాసనసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. 2014-19 మధ్య నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం పూర్తికి ప్రభుత్వం సహకరించాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఇళ్ల స్థలాల అవినీతిపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలన్నారు. చిలకలూరిపేటలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, మాజీ అవినీతి మంత్రి దోపిడీపై సొంత పార్టీ వారే కోర్టులను ఆశ్రయించారన్నారు. విద్యాలయాలు, సౌకర్యాలు, ప్రార్థనా మందిరాలు, దుకాణ సముదాయాలు, శ్మశానం, కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాల నిర్మాణాలు చేపట్టాలన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం

వినుకొండ రూరల్: రైతు ఆదాయం పెరిగితే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.13,598 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. 2014-19 కాలంలో తెదేపా ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక నిధులు కేటాయించి రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచిందన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ నిధులు కేటాయిస్తూ ప్రోత్సాహకాలు ఇవ్వడంతో ఆత్మహత్యలు తగ్గాయన్నారు. ధాన్యం సేకరణ, ప్రకృతి వైపరీత్యాలు, బీమా చెల్లింపులు లాంటి పథకాలతో రైతులకు అనేక ప్రయోజనాలు కలిగాయన్నారు.

క్రమశిక్షణకు రంజాన్ మాసం ప్రతీక

ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక పురుషోత్తమపట్నం ఉర్దూ పాఠశాల వద్ద శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్కే రఫాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు(దువా) చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ క్రమశిక్షణకు రంజాన్ మాసం ప్రతీక అన్నారు. అందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు.

శాసనసభను సందర్శించిన విద్యార్థులు

నరసరావుపేటసెంట్రల్: రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను వీక్షించేందుకు నరసరావుపేట మండలం లింగంగుంట్లలోని శంకరభారతీపురం జడ్పీ పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు వెళ్లారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలు, మంత్రుల సమాధానాలు, స్పీకర్ సభను నడిపే విధానాన్ని గమనించి సమావేశాల తీరుతెన్నులను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేలు అరవింద బాబు, భాష్యం ప్రవీణ్‌ను విద్యార్థులు కలిశారు. విద్యార్థుల వెంట హెచ్‌ఎం పార్వతి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, తిరుపతిరావులున్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఉండవల్లిలోని నివాసంలో పల్నాడు జిల్లాలోని ప్రజాప్రతినిధులకు మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కుటుంబ సభ్యులు



మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, కుటుంబ సభ్యులు

విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: సభ్యుల సహకారం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని విశ్రాంత ఉద్యోగుల సేవా సంగం సభ్యులు భువనగిరి సుబ్రహ్మణ్యం అన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగినేని ఆదిత్య వాసుదేవ్ పుట్టినరోజు సందర్భంగా తాత, నాయనమ్మ వెంకటేశ్వరావు, జయమ్మ దంపతుల కుమారుడు, కోడలు సహకారంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఇదే విధంగా సంగ సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో లీల్‌కుమార్, తులసి దంపతులు, కోటేశ్వరరావు, సుందరరావు, హనుమంతరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వాలంటీర్లు నైపుణ్యాలు అలవర్చు కోవాలి

నరసరావుపేటసెంట్రల్: రెడ్‌క్రాస్ వాలంటీర్లు ప్రాథమిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోటప్పకొండ కాశీవిశ్వేశ్వర సత్రంలో శుక్రవారం జరిగిన శిక్షణ శిబిరానికి డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ వాలంటీర్లు ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర సమయాల్లో వైద్యసాయం అందేలోపు ప్రాణాపాయం నుంచి కాపాడే ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలిపారు. అత్యవస వైద్యసేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం రాజాపేట వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలోని అన్ని సీట్లకు(80), 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పీవీజే రామారావు, ఏపీ గురుకుల విద్యాలయాల జిల్లా కన్వీనర్ పరీక్షల సమన్వయకర్త ఎస్.వి.వి.ఎస్. బ్రహ్మాజి తెలిపారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం రాజాపేట విద్యాలయలో ఆవిష్కరించారు. 6వ తరగతిలో 23 ఖాళీలు, 7వ తరగతిలో 22, 8వ తరగతిలో 23 ఖాళీలు ఉన్నాయన్నారు. మార్చినెల 31లోపు ఏపీ గురుకుల విద్యాలయ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

మద్యం షాపు ఏర్పాటుపై మహిళల ఆందోళన

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ వద్ద ఒకవైపు ఎస్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, మరోపక్క నివాస గృహాలు ఉన్న ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మహిళలు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, కిషోర్, చిన్న సుభాని తదితరులు వచ్చి వారికి మద్దతుగా నిలిచారు. వినుకొండ వెల్లటూరు రోడ్డుకు అడ్డంగా తాడుకట్టి రాకపోకలను నిలిపివేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పట్టణ సీఐ ప్రభాకర్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు వచ్చి సర్దిచెప్పినా ససేమిరా అన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి దుకాణం తొలగించేలా చర్యలు తీసుకుంటామని సీఐలు చెప్పడంతో ఆందోళన విరమించారు.

టీబీ బాధితులకు ఫుడ్ బాస్కెట్లు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: టీబీ బాధితులకు పోషకాహారం నిమిత్తం ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని వైద్యులు డాక్టర్ సాయిబాబు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం క్యాబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20పుడ్ బాస్కెట్లను అందజేశారు. టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాలవెల్లువ ఉత్తమాటే..!

వైకాపా ప్రభుత్వంలో నిర్మాణం చేసిన పాలవెల్లువ భవనాలు నిరుపయోగంగా ఉండిపోయాయి. వైకాపా పాలనలో సచివాలయాల్లో పాల వెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘం పేరుతో భవన నిర్మాణాలు చేపట్టారు. ఒక్కోదానికి రూ. 15 లక్షలు ఖర్చుచేశారు. వాటిని వినియోగంలోకి తీసుకురాకుండా వదిలేశారు. అవి నిరుపయోగంగా ఉండిపోయాయి. కూటమి ప్రభుత్వం కూడా వాటిని వినియోగించుకోక పోవడంతో ప్రజా ధనం దుర్వినియోగం అయ్యింది. ఏఈ అల్లాభక్షు మాట్లాడుతూ ఉప్పలపాడు, రవ్వారంలో మాత్రమే నిర్మాణాలు చేశామని, ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు నిలిచాయని పేర్కొన్నారు. - **న్యూస్‌టుడే, నూజండ్ల**

రోడ్డు పైనే పార్కింగ్

చిలకలూరిపేట పట్టణంలోని కృష్ణ మహల్ థియేటర్ నుంచి సీఆర్ కాలనీ రోడ్డులోని పట్టణ పోలీసు స్టేషన్ రహదారి మధ్య ప్రధాన రహదారిలో టీస్టాల్స్, అల్పాహార బండ్లు పెట్టి వ్యాపారం చేసుకుంటున్నారు. వీటి వద్దకు వచ్చేవారంతా ద్విచక్రవాహనాలు జాకీర్‌హుస్సేన్ వీధికి వెళ్లే మార్గంలో పెడుతున్నారు. వీటితో పాటు సీఆర్ క్లబ్‌కు వచ్చేవారు వాహనాలు కూడా ఇక్కడ పెడుతుండటంతో రాత్రి, పగలు తేడా లేకుండా రోడ్డుపైన వాహనాలు నిలిపి ఉంచడంతో అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఎస్సై చెన్నకేశవులు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా పరిశీలించి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – **న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

పాత బస్సులతో ఆందోళన

పాత బస్సుల్లో రాకపోకలు సాగించలేక ప్రయాణికులు.. ఎక్కడ ఆగిపోతుందో తెలియక ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రయాణికుల రద్దీ పెరిగినా బస్సులు తగినన్ని లేకపోవడం, కాలం చెల్లిన బస్సులకు మరమ్మతులు చేసి తూతూ మంత్రంగా నడిపేస్తున్నారు. నరసరావుపేట బస్టాండ్ నుంచి వినుకొండపై వంతెన ఎక్కే సమయంలో చిలకలూరిపేట డిపో బస్సు ఎక్కలేకపోయింది. బస్సు వెనుక వచ్చే వారు పొగకు ముక్కు మూసుకోవాల్సి వచ్చింది. డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలం చెల్లిన బస్సులను వినియోగించబోమని, ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేపడతామన్నారు. -**న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)**

మురుగు నిలిచి అవస్థలు

నరసరావుపేట పట్టణంలో లింగంగుంట్ల కాలనీలో సిమెంటు రహదారి, డ్రైనేజీ పైపు ధ్వంసమైంది. ఈ మార్గంలో నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విద్యార్థులు, పాదచారులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. పైపు పగిలి మురుగు నీలిచిపోవడంతో అటుగా వెళ్లడానికి వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నానిని వివరణ కోరగా త్వరలోనే సిబ్బందిని పంపి పగిలిన పైపు, రహదారిని బాగు చేస్తామన్నారు. - **న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

కల్యాణంలో పాల్గొన్న దంపతులు

నూజండ్ల: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని అప్పాపురంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు పీటలపై కూర్చొని స్వామి వారి శాంతి కల్యాణం జరిపించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విద్యార్థులకు వ్యాక్సిన్

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా సర్వేకల్ వ్యాక్సిన్ వేశారు. వైద్యులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ కందిమళ్ల తేజశ్విని, డాక్టర్ కందుల రంగారావు పాల్గొన్నారు. చిలకలూరిపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఉప్పుటూరి ప్రసాద్, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు జయలక్ష్మి, ప్రతినిధులు కరణం విజయ, కందమళ్ల అంజిబాబు, దండా లక్ష్మీనారాయణ, తోటకూర వెంకటనారాయణ, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, చిలుకూరి శ్రీనివాసరావు, గల్లా సాంబశివరావు, ఓబూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే వంద శాతం పూర్తి చేయాలి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలో కుటుంబ సర్వే వెనుకబడి ఉందని శనివారం సాయంత్రానికి ప్రతి గ్రామంలో 100 శాతం పూర్తి చేయాలని డీఎల్‌డీవో వెంకటరెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సర్వేపై సమీక్షించారు. మండలంలో మొత్తం 18,917 ఇల్లు ఉన్నాయని ఇప్పటి వరకు 14,579 గృహాల్లో మాత్రమే సర్వే పూర్తి చేశారన్నారు. పెండింగ్‌లో ఇళ్ల సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు సుందరరెడ్డి, కోటేశ్వరరావు, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నూరు శాతం అక్షరాస్యత సాధించాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: నూరు శాతం అక్షరాస్యత సాధించాల్సిందేనని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అక్షర కేంద్రాలను ప్రతిరోజు నిర్వహించాల్సిందేనని, సూపర్ వైజర్ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాలంటీర్లు సమాజ సేవాభావంతో పనిచేసి అక్షరాస్యతలో నూజండ్ల మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, వయోజన విద్య సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏపీఎం ఇందిర, వెలుగు సీసీలు, ఉపాధి పథకం క్షేత్ర సహాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

బాల్య వివాహాలపై అవగాహన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : బాల్య వివాహాల నిర్మూలనకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని జిల్లా మిషనరీ సమన్వయకర్త టి.సంతోషకుమారి కోరారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో బాల్య వివాహ రహిత ఏపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసీడీఎస్ నాదెండ్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీవో శాంతకుమారి, డీసీపీవో కార్యాలయం నుంచి వచ్చిన శశాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, ఎం.ఎస్.కె.సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డుకు ఎంపిక

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రచయిత, కవి, కళారత్న అవార్డు గ్రహీత, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు కమలారామ్ మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డుకు ఎంపికైనట్లు హైదరాబాద్‌కు చెందిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శిరీష తెలిపారు. మార్చి 1న బిర్లా ఆడిటోరియంలో జరిగే ఉత్సవాల్లో అవార్డును ప్రముఖులతో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవార్డుకు ఎంపికైన కమలారామ్‌కు కవులు, కళాకారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు శుక్రవారం గాయపడ్డారు. మండలంలోని సొలస, మర్రిపాలెం గ్రామాలకు చెందిన ఇస్మాయిల్, రమేష్ జాతీయ రహదారిపై తిమ్మాపురం వద్ద ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతున్న క్రమంలో గుంటూరు వైపు నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108లో సిబ్బంది క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్ఫూర్తి పొందాలి.. శాస్త్రవేత్తలుగా ఎదగాలి

వివరాలు తెలుసుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

చిలకలూరిపేట గ్రామీణ, శావల్యాపురం: విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్‌పట్ల ఆసక్తి పెంచుకుని దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా తయారుకావాలని జీవీఐటీ పాఠశాల ఛైర్మన్ పి.ఉదయ్ కుమార్ కోరారు. చిలకలూరిపేట జీవీఐటీ పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభ అనేది నిరంతర ప్రక్రియ అన్న భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకుని నూతన ఆవిష్కరణల వైపు పయనించాలన్నారు. ★ శావల్యాపురంలోని శ్రీరామా పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో శావల్యాపురం ఆంధ్రాగ్రామీణ బ్యాంకు మేనేజరు శివకృష్ణ పాల్గొని మాట్లాడారు.

ఉద్యాన పంటల సాగుతో ఆదాయం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ అన్నారు. స్థానిక ఏఎంసీలో శుక్రవారం కమిటీ సమావేశం నిర్వహించారు. రైతులు అధిక ఆదాయం పొందాలంటే ఉద్యాన, కూరగాయల పంటల వైపు మళ్లాలని సూచించారు. త్వరలో రైతు సేవా కేంద్రాల్లో కందులు, శనగలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏవో వరలక్ష్మి, హెచ్‌వో నబీరసూల్, కార్యదర్శి కృష్ణా నాయక్, సూపర్‌వైజర్ రాగవ, వైస్ ఛైర్మన్, డైరక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ మరళీకృష్ణ యాదవ్

లైసెన్సు ఉన్నవారి దగ్గరే కొనాలి

రొంపిచర్ల,న్యూస్‌టుడే: కల్లు కనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం లైసెన్స్ కలిగిన వ్యక్తుల వద్ద మాత్రమే కల్లు కొనుగోలు చేయాలని ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. ఈపూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్లు విక్రయించే ప్రదేశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు, వీరవట్నం గ్రామాల పరిధిలోని కల్లు దుకాణాల్లో శాంపిళ్లు తీశారు. రసాయన పరీక్ష నిమిత్తం గుంటూరులోని ల్యాబ్‌కు పంపుతామన్నారు. తనిఖీల్లో ఎస్సై కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత, గిరిజన అధికారులపై వివక్షత వీడాలి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: దళిత, గిరిజన అధికారులపై కూటమి ప్రభుత్వం వివక్ష వీడాలని ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత అధికారులపై వేధింపులకు నిరసనగా శుక్రవారం ధర్నా నిర్వహించారు. దళిత, గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతీస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడతామన్నారు. ధర్నాలో బూదాల బాబురావు, కె.ప్రకాష్, హనుమంతు నాయక్, కె.రవీంద్ర, గిరిజన దళిత బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

6 నుంచి మహంకాళి అమ్మవారి తిరునాళ్ల

ఇస్సపాలెం(నరసరావుపేటసెంట్రల్): మండలంలోని ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు మార్చి 6, 7, 8 తేదీల్లో జరుగుతాయని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. శుక్రవారం ఆలయం ఆవరణలో తిరునాళ్లకు సంబంధించి గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈవో మాధవిదేవి మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను వెల్లడించారు. ఆలయ ఛైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

నాదెండ్లలో నగలు, నగదు అపహరణ

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో నల్లమోతు పుష్పావతి ఇంట్లో శుక్రవారం దొంగతనం జరిగింది. మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు బీరువా లాకర్ తెరిచి సుమారు 3 సవర్ల బంగారం, రూ.30వేల నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు శుక్రవారం క్లూస్ బృందాన్ని పిలిపించి వేలిముద్రలు సేకరించారు.

నాలుగు నియంత్రికలు ధ్వంసం

వినుకొండ రూరల్: అందుగుల కొత్తపాలెంలో గురువారం రాత్రి దొంగలు నాలుగు విద్యుత్తు నియంత్రికలను పగలకొట్టి అందులోని రాగి తీగలను ఎత్తుకెళ్లారు. సూరాబత్తుని రామకోటేశ్వరరావు, చల్లా ప్రసాద్, వసంతపు శ్రీనివాసరావు, కామసాని నాగయ్య పొలాల వద్ద ఉన్న నియంత్రికలను పగులగొట్టి రాగి తీగను ఎత్తుకెళ్లారు. గతంలో కూడా దొంగతనాలు జరిగాయని, పోలీసులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకు కొత్తవి బిగించలేదని రైతులు వాపోయారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

చట్టాలపై అవగాహన తప్పనిసరి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: చట్టాల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని మాచర్ల కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 14న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, రాజీకాదగిన కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయవాదులు, పోలీసులు కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. .ఈ కార్యక్రమంలో ఏపీపీ విజయ్, ఏజీపీ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్

తెదేపా నాయకుడికి పరామర్శ

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని తేలుకుట్లకు చెందిన తెదేపా కార్యకర్త బత్తుల ఏడుకొండలును ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు శుక్రవారం పరామర్శించారు. వైకాపా మూకల దాడిలో గాయపడిన ఆయన గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఆయనను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఎంపీ వెంట నాయకులు కాంతారావు, నీలంరాజు ఉన్నారు.

ఏడుకొండలును పరామర్శిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని హోలీఫ్యామిలీ పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు మురుగు కాలువ అధ్వానంగా ఉంది. దుర్వాసనకు తోడు దోమలు వృద్ధి చెందుతున్నాయి. - **స్థానికులు, రఘురామ్‌నగర్**

✔ మురుగు కాలువను శుభ్రం చేయించి ప్రజారోగ్యాన్ని కాపాడతాం. **- విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్, - న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

? మండలంలోని కోలగుట్ల ఎస్సీ కాలనీలో సగానికి పైగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. అలాగే మురుగు కాలువల్లో పూడిక తొలగించడం లేదు. **- కాలనీ వాసులు**

✔ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. మురుగు కాలువల్లో పూడిక తొలగించి, సమస్య లేకుండా చూస్తాం. **- వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి , - న్యూస్‌టుడే, దుర్గి**

అసెంబ్లీ చూశాం.. ఎమ్మెల్యేలతో ముచ్చటించాం

చట్టసభల నిర్వహణపై అవగాహన

సత్తెనపల్లి, ముప్పాళ్ల, వేల్పూరు: అసెంబ్లీని చూశాం.. ఎమ్మెల్యేలు, మంత్రులతో ముచ్చటించాం.. మధురానుభూతి పొందామని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో అసెంబ్లీ కార్యకలాపాల్ని స్వయంగా వీక్షించే అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కల్పించారు. సత్తెనపల్లి జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాల, అచ్చంపేట జడ్పీ, క్రోసూరు ఆదర్శ పాఠశాలల విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ కార్యకలాపాలను వీక్షించారు. ఆ అనుభూతి వారి మాటల్లోనే..

మంత్రి నారా లోకేశ్‌తో సత్తెనపల్లి జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాల విద్యార్థులు

అదో మధుర జ్ఞాపకం

నా పేరు రేష్మా. సత్తెనపల్లి జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. రాష్ట్ర రాజధాని అమరావతి పనులను చూస్తూ అసెంబ్లీకి చేరుకున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలను సభలో ప్రత్యక్షంగా చూశాం. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును చూశా. రవాణా అసెంబ్లీలో జరిగిన చర్చను వీక్షించా. మంత్రి లోకేశ్ మాతో అనేక విషయాలపై మాట్లాడారు. ప్రేరణ నింపే మంచి మాటలు చెప్పారు. తిరుగు ప్రయాణంలో అమరావతి మ్యూజియాన్ని తిలకించాం. నా జీవితంలో ఇదో తీయని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.

మిఠాయిలు ఇచ్చారు

నా పేరు ప్రణీత్‌కుమార్. నేను సత్తెనపల్లిలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. అసెంబ్లీ సందర్శనలో బాగుండా మంత్రి లోకేశ్‌తో మాట్లాడటం మరచిపోలేని అనుభూతి. మమ్మల్ని ఎంతో ప్రేమగా పలకరించడమే కాకుండా అందరికీ మిఠాయిలు అందజేశారు.

సమావేశాల్ని ప్రత్యక్షంగా వీక్షించా

నా పేరు లీలా ప్రవీణ్‌కుమార్. అచ్చంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. అసెంబ్లీ సమావేశాల్ని ప్రత్యక్షంగా చూడటం ఉత్సాహం కలిగించింది. రాష్ట్ర మంత్రి గ్రామీణ ఎమ్మెల్యే బచ్చు యువతతో రోడ్డు అభివృద్ధిపై మాట్లాడటాన్ని చూశా. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను కలిశా. హైకోర్టును చూశాం. చాలా బాగుంది.

ఇలాంటి అవకాశం మళ్లీ రావాలి

నా పేరు చందిక. అచ్చంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. చట్టాలు చేసే అసెంబ్లీని చూడటం ఆనందం కలిగించింది. అసెంబ్లీ కార్యకలాపాలు తెలుసుకోవడమే కాకుండా ఎమ్మెల్యేలతో మాట్లాడాం. రాజధాని పనులు చూశాం. ఇలాంటి అవకాశం మళ్లీ వస్తే ఎగిరి గంతేస్తా.

దొడ్లేరు గంగమ్మకాలనీకి మహర్దశ

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం దొడ్లేరులో రెండు దశాబ్దాలుగా ముళ్లపొదలతో ఉన్నకాలనీకి మౌలిక వసతులు కల్పించడంతో మహర్దశ కలుగనుంది. 2002లో కాలనీ ఏర్పాటైంది. 230 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. కాలనీ దుస్థితిని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చొరవ తీసుకుని మండల తెదేపా అధ్యక్షుడు మొగిలే జాన్ ద్వారా రూ.40 లక్షలతో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ముళ్లపొదలను తొలగించారు. నాలుగు వీధుల్లో పైపు కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. గ్రావెల్ రోడ్డు నిర్మించారు. మురుగు కాలువలు నిర్మిస్తామని మొగిలేజాన్ తెలిపారు.

పరీక్షలపై భయం వీడండి

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని ఎంఈవో జి.కృష్ణ, గణేష్ కోరారు. శుక్రవారం క్రోసూరు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో వారు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు బాబూరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పత్రాలు అందజేశారు.

పిల్లల భవితకు పునాది వేద్దాం

ధ్రువపత్రాలతో బాలబాలికలు

రామకృష్ణాపురం(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రాథమిక దశలోనే బాలబాలికల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రిన్సిపల్ జగదీష్‌కుమార్ గుప్తా అన్నారు. రామకృష్ణాపురంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయలో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థుల్లో ప్రతిభావంతుల అభినందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. సహ పాఠ్య, ఆట అభ్యాస కార్యకలాపాలలో ప్రతిభ చూపిన బాలబాలికలకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలను ప్రిన్సిపల్ అందజేశారు. పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా సమగ్రాభివృద్ధి, వికాసం దిశగా విద్యార్థులను కేవీ తీర్చిదిద్దుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మసీదుల్లో ప్రార్థనలు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో ముస్లింలు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు పండగ విశిష్టత గురించి వివరించారు. ఖురాన్‌ను చదివి వినిపించారు.

ఇంటి పన్ను వసూలు చేయండి

దుర్గి, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూలు చేయాలని ఎంపీడీవో సుగుణ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లలో దుర్గి మండలం వెనుకబడి ఉందని, సిబ్బంది ప్రతిరోజు కనీసం 25 గృహాల నుంచి పన్ను వసూలు చేయాలని హెచ్చరించారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

మాట్లాడుతున్న మక్కెన శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిషన్‌ను నియమించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథిగృహం వద్ద ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పీఆర్సీ ఇస్తామని, పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, సమయానికి కరవు భత్యం విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయలేదన్నారు. ధర్నాలో సంఘం జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాసరావు, నాగాంజనేయులు, రవికుమార్, శ్రీధర్, ఉదయ్ కిరణ్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పన్నెండో పీఆర్సీ కమిషన్‌ను నియమించి వెంటనే 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాళ్ల శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక తాలుకా సెంటర్‌లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఇబ్రహీం మాట్లాడారు. శిబిరాన్ని ఏపీ జేఏసీ తాలుకా బాధ్యుడు మణిరావు, సభ్యులు సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు.

కాలచక్ర రహదారిని బాగు చేయరూ..

పెదకూరపాడు, న్యూస్‌టుడే: సత్తెనపల్లి-అమరావతి మధ్య 2006లో నిర్మించిన కాలచక్ర రహదారి గుంతలు పడి రూపుకోల్పోయిందని, పునర్నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో రహదారిపై ఆయన చర్చించారు. ఆ మార్గంలో లోతట్టు చప్టాలతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వానొస్తే రాకపోకలు నిలిచిపోతున్నట్లు చెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిందే

ఏపీటీఎఫ్ నాయకుల నిరసన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండు చేశారు. శుక్రవారం మాచర్లలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మాచర్ల, వెల్దుర్తి మండలాల ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకుడు కృష్ణనాయక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పదోన్నతులు, బదిలీల ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. విద్యాయేతర పనుల భారం తగ్గించాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. నాయకులు అంకాళయ్య, శ్రీనివాసరావు, రవికుమార్, పిచ్చయ్య, నాసరయ్య, సువర్ణ పాల్గొన్నారు.

1న మెగా వైద్యశిబిరం

కస్తల(అచ్చంపేట): డాక్టర్ మనీషా నూకవరపు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చి 1న కస్తల గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుండె, మెదడు, నరాలు, ఊపిరితిత్తులు, లివర్ తదితర సమస్యలకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేస్తామన్నారు.

'ఆదర్శ'లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కారంపూడి: ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుహాసిని కోరారు. దరఖాస్తు ప్రతులను పాఠశాలలో అందించాలని, ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

అపర భగీరథుడు చంద్రబాబు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: రైతుల కన్నీళ్లు తుడిచిన అపర భగీరథుడు చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నా, నదుల అనుసంధానం చేయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు.

పేదల సమస్యలపై పోరాటం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని, పేదలకు నివేశనస్థలాలు అందజేయాలని కోరుతూ మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు గడపగడపకు సీపీఐ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన క్రోసూరులో మాట్లాడుతూ పేదల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

కార్యకర్తలకు అండ

కారంపూడి, న్యూస్‌టుడే: కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్ అన్నారు. పార్టీ కార్యకర్త జింకల కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించటంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచనలతో మండల నాయకులు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

వర్లకు రాజ్యసభ సీటు ఇవ్వాలని పాదయాత్ర

పెదనెమలిపురి(రాజుపాలెం): తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య రాజ్యసభ సీటు ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్తలు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. పెదనెమలిపురికి చెందిన నాయకుడు వెంకయ్య ఆధ్వర్యంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి దేవరంపాడు నేతి వెంకన్న ఆలయం వరకు ప్రదర్శనగా తరలివెళ్లారు.

ఏడుకొండలుపై దాడి బాధాకరం

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: గురజాల మండలం తేలుకుట్లకు చెందిన తెదేపా నాయకుడు బత్తుల ఏడుకొండలుపై వైకాపా మూకలు దాడి చేయడం బాధాకరమని, ఘటనను ఖండిస్తున్నట్లు మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో నియోజకవర్గంలో అనేకమంది బీసీలపై దాడులు చేశారని, కొందరిని హతమార్చారన్నారు. ఇలాంటి ఘటనలతోనే మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గత ఎన్నికల్లో ఓడిపోయారన్నారు. అయినా కులమతాల మధ్య చిచ్చుపెట్టి, రాజకీయ హత్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. వైకాపాలోని బీసీ సోదరులు ఈ విషయాన్ని గుర్తించి, ఘటనలకు పాల్పడకుండా ఐక్యంగా ఉండాలని కోరారు. సమావేశంలో నాయకులు పిల్లి చెన్నారావు, అమీర్‌అలీ, వి.రామకృష్ణ, డి.రాంబాబు, ఎం.డేవిడ్, వి.సాంబశివరావు, కె.రమేష్, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు, ఆయుధాలతో డీఎస్పీ హనుమంతరావు, సీఐ అచ్చయ్య తదితరులు

అమరావతి, న్యూస్‌టుడే: గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. మండలంలోని లింగాపురంలో శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. ఎటువంటి పత్రాలులేని ద్విచక్ర వాహనాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామం లింగాపురంలో ఎస్పీ ఆదేశాలతో 90 మంది సిబ్బందితో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. యువత ఆవేశాలకు లోను కాకుండా వ్యవహరించాలన్నారు. గ్రామ పెద్దల సూచనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సీఐలు అచ్చయ్య, శ్రీనివాసరావు, సురేష్, కిరణ్, ఎస్ఐలు రాజశేఖర్, గిరిబాబు, మణికంఠ పాల్గొన్నారు.

కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి హుండీ లెక్కింపు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండలోని కోళ్లూరు ప్రసన్నాంజనేయస్వామి ఆలయ హుండీని శుక్రవారం ఈవో కోటిరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. 27.5.2025 నుంచి 2026 ఫిబ్రవరి 27 వరకు హుండీ ఆదాయం రూ.4,79,514 వచ్చినట్లు చెప్పారు. సత్తెనపల్లి దేవస్థాన కార్యనిర్వహణాధికారి లీలావతి, ఆలయ ఛైర్మన్ ఆసుల జగన్, అర్చకులు అనంతాచార్యులు, పిడుగురాళ్ల పట్టణ వాసవీ అమ్మవారి మహిళ మండలి సభ్యులు లెక్కింపులో పాల్గొన్నారు.

పురపాలక బడ్జెట్‌కు ఆమోదం

బడ్జెట్‌పై చర్చిస్తున్న కౌన్సిలర్లు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పురపాలక బడ్జెట్ ప్రవేశపెట్టామని కమిషనర్ వేణుబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్మన్ మదార్ సాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలకు రూ.5.23 కోట్లు, తాగునీటికి రూ.1.51 కోట్లు, పారిశుద్ధ్య పనులకు రూ.50 లక్షలు, డ్రైనేజీ పనులకు రూ.10 లక్షలు, కల్వర్టుల మరమ్మతులకు రూ.10 లక్షలు కేటాయించారు. బీబీఎల్ గ్రాంట్ల రూపంలో రూ.34 లక్షలు, ఆస్తి పన్ను, దుకాణాల అద్దెలు తదితరాల ద్వారా రూ.12.58 కోట్లు సమకూరుతుందని పేర్కొన్నారు. బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించినట్లు కమిషనర్ తెలిపారు

గ్రంథాలయ భవనం నిర్మించరూ..

రెంటచింతల: రెంటచింతలలో గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ వందనాదేవికి వినతిపత్రం అందజేసినట్లు సేవాసంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. రెంటచింతలలో సుమారు 5వేల మంది బాలబాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరు నిత్యం గ్రంథాలయానికి వెళ్లేందుకు తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

సైన్స్ ప్రదర్శనతో సృజనాత్మకత

ప్రదర్శనను ప్రారంభిస్తున్న వైద్యులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయటానికి సైన్సు ప్రదర్శనలు దోహదపడతాయని పిడుగురాళ్ల ఐఎంఏ అధ్యక్షుడు డి.భరత్‌కుమార్, వైద్యులు పి.వెంగళరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శస్త్ర ఐటీ అకాడమీలో సైన్సు ప్రదర్శనను వారు ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. సుమారు 250 ప్రాజెక్టులను తయారు చేశారు. ఐఎంఏ కార్యదర్శి రామప్రసాద్, డైరెక్టర్లు జి.శ్రీనివాసరెడ్డి, ఎం.జగదీష్‌రెడ్డి, స్కాలర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

పెదపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని పెదపాలెంలో అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, బాధితుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కౌలు రైతు పిండి దస్తగిరి(35) మూడేళ్లుగా 5 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిరప సాగు చేస్తున్నారు. పంటల సాగుకు రూ.8 లక్షల వరకు అప్పు చేశారు. అప్పు తీర్చే దారిలేక మనస్తాపానికి గురై ఇంట్లో ఉరివేసుకున్నారు. ఆయన భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

రైతుబంధుతో ఆర్థిక పరిపుష్టి

గోదాములో ధాన్యం

క్రోసూరు, అచ్చంపేట, కొండమోడు (రాజుపాలెం), న్యూస్‌టుడే: పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే వరకు వాటిని నిల్వ చేసుకునే సౌకర్యంతోపాటు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశపెట్టింది. గిట్టుబాటు ధర దక్కేవరకు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేసుకుని, రుణం పొందే అవకాశం ఉంది. గత వైకాపా పాలనలో రైతుబంధు పథకాన్ని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పునరుద్ధరించింది.

క్రోసూరు యార్డులో.. క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వచేసుకునే అవకాశం ఉంది. గిట్టుబాటు ధర లేని సమయంలో ఇంట్లో నిల్వ చేసుకునే సౌకర్యం లేనప్పుడు గోదాములను సద్వినియోగం చేసుకోవచ్చు. నిల్వ ఉంచిన సరకు విలువలో 75 శాతం, గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణం పొందవచ్చు. ఆ రుణంపై ఆరునెలల వరకు ఎలాంటి వడ్డీ వసూలు చేయరు. 181 నుంచి 270 రోజుల వరకు నిల్వ ఉంచితే 12 శాతం వడ్డీని వసూలు చేస్తారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, వీఆర్వో ధ్రువపత్రం, ఫొటోలు 2 జత చేసి దరఖాస్తు ఇస్తే రైతుబంధు కార్డులు జారీ చేస్తారు. అయిదేళ్ల వరకు ఆ కార్డు ఉపయోగించుకోవచ్చు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. రైతు బంధు పథకాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని యార్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి శివకుమారి కోరారు. ఈ ఏడాది క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు పథకం అమలుకు రూ.60 లక్షలు కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉందన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

పంట ఉత్పత్తులతో విదేశీ ప్రతినిధులు, అధికారులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం, ఆదాయం సమకూరుతుందని డీపీఎం అమలకుమారి అన్నారు. పెదకూరపాడులో ప్రకృతి విధానంలో సాగైన రైతు దర్శి శేషారావు మిరప పొలాన్ని శుక్రవారం నెదర్లాండ్‌కు చెందిన గ్లోబల్ మార్కెటింగ్ బృందంతో కలిసి ఆమె సందర్శించారు. మిరపలో అంతరపంటగా ముల్లంగి, ఉల్లి, బీట్‌రూట్, క్యారెట్, టమాటా, మొక్కజొన్న, కంద, బంతి సాగు చేయడం అభినందనీయమని నెదర్లాండ్ ప్రతినిధులు కితాబిచ్చారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీపీఎం చెప్పారు. ఏవో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: ప్రకృతి సేద్యం లాభసాటిగా ఉంటుందని, రైతులు అవగాహన పెంచుకోవాలని మాచర్ల ఏడీఏ జగదీశ్వరరెడ్డి కోరారు. శుక్రవారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే ఆర్థిక ప్రగతి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ లక్ష్మారెడ్డి, రామారావు, చలపతిరావు, కొండా, అంజిరెడ్డి పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ శుభాకాంక్షలు
కార్యసిద్ధి శ్రీ అభయ ఆంజనేయస్వామి
పాటిబండ్ల పూర్ణచంద్రరావు
AMC డైరెక్టర్, ఉప్పలపాడు D.D.పాలెం TDP పార్టీ

పదవి విరమణ శుభాకాంక్షలు
Smt Y. VANI SUMA
Librarian, APSWR College, Amaravathi.
భర్త: సుధీష్, MANAGER, Union Bank of India
కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, సహచర మరియు సిబ్బంది

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి యర్రగుంట్ల వాణిసుమ, M.A., MLISc గారు
భర్త: ఎన్.సుధీష్, (మేనేజర్, UBI)
కుమారులు: అభిషేక్, అభినయ్, అభిమాన్

కార్యసిద్ధి శ్రీ అభయాంజనేయ స్వామి
విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానము
శ్రీ రామదూత హనుమ క్షేత్రం ట్రస్టు
కట్టమూరు గ్రామము, సత్తెనపల్లి మండలం

కాళ్ల కష్టం తీర్చే దారి.. మీ చేతుల్లోనే సారూ..

కలెక్టరేట్ ప్రాంగణం: కలెక్టరేట్ ముఖద్వారం వద్ద కూర్చున్న వీరు గుమ్మలక్ష్మీపురం మండలం మంత్రజోల గిరిజనులు. తమ గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించేందుకు శుక్రవారం వచ్చారు. పాములగిసాడ నుంచి మంత్రజోలకు ఆరు కిలోమీటర్ల మేర మార్గంలో రాళ్లు తేలిపోయాయి. డోలీమోతలే దిక్కవుతున్నాయి. నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇచ్చేలా చూడాలని కోరేందుకు వచ్చిన క్రమంలో వీరంతా అలసి సేదతీరారు. అర్జీ అందుకున్న కలెక్టర్ పరిశీలిస్తామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, పద్మశాలి అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా నిర్వహిస్తున్నారు. అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు(01 మార్చి 2026 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

కురుపాం గురుకులంలో మళ్లీ రోగాల కలకలం

పార్వతీపురం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే

కురుపాం గిరిజన సంక్షేమ గురుకులంలో విద్యార్థినులు మళ్లీ రోగాలబారిన పడ్డారు. ఈనెల 21 నుంచి ఒకరి తర్వాత ఒకరు ఆసుపత్రుల్లో చేరారు. గత అయిదు రోజులుగా తొమ్మిదిమంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఏడుగురు విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. శుక్రవారం ఉదయం కురుపాం ఆసుపత్రిలో ఇద్దరు బాలికలకు వైద్య సేవలు అందించారు.

ఈనెల 21 నుంచే..

ఈనెల 21న ఏడో తరగతి, పదో తరగతి విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తర్వాత ఆదివారం నుంచి బుధవారం వరకు రోజుకొకరు ఇవే లక్షణాలతో సమస్యలు ఎదుర్కొన్నారు. వీరిలో ఇద్దరిని కురుపాం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. గురువారం మరో ముగ్గురు కడుపులో వికారంతో ఇబ్బందిపడ్డారు. శుక్రవారం ఇంటర్ విద్యార్థిని విరేచనాలతో, పదో తరగతి విద్యార్థిని నీరసంతో ఆసుపత్రిలో చేరారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు ఇతర సమస్యలతో చేరినట్లు సమాచారం. పిల్లలు తీసుకున్న ఆహారమే అనారోగ్యానికి కారణంగా భావిస్తున్నారు.

● ఈ పాఠశాలలో పదో తరగతి చదివిన ఇద్దరు విద్యార్థినులు గత ఏడాది అక్టోబరులో మృతిచెందిన విషయం తెలిసిందే. వీరి మరణం తర్వాత మిగతావారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పదుల సంఖ్యలో పిల్లలకు పచ్చకామెర్లు సోకడంతో చికిత్స అందించారు. ఇప్పుడు మళ్లీ తొమ్మిది మంది పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందడం తల్లిదండ్రుల ఆందోళనకు కారణమవుతోంది.

తొమ్మిది మంది విద్యార్థినులకు అస్వస్థత

వైద్యం అందిస్తున్నాం..

'తొలుత ఇద్దరు పిల్లలు విరేచనాలతో బాధపడ్డారు. విషయం తెలిసిన వెంటనే మాదలింగి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. వారికి స్వస్థత చేకూరింది. తర్వాత ఒక్కొక్కరుగా అనారోగ్యం పాలయ్యారు. అందరికీ మందులు, ఓఆర్ఎస్‌లు అందించాం. స్వస్థత చేకూరింది. పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉంది' అని డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. కురుపాం గురుకులంలో అతిసారంతో విద్యార్థినులు అస్వస్థతకు గురికాలేదని గిరిజన సంక్షేమ డీడీ విజయశాంతి చెప్పారు.

స్పందించిన మంత్రి సంధ్యారాణి

పరిస్థితిపై మంత్రి సంధ్యారాణి స్పందించారు. కలెక్టర్, ఐటీడీఏ పీవోలతో మాట్లాడి ఆరా తీశారు. అస్వస్థతకు గురైన వారికి తక్షణమే వైద్యం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆహార నాణ్యత తనిఖీ చేసిన తర్వాతే అందించాలని ఆదేశించారు. బయట నుంచి తీసుకొచ్చిన పచ్చళ్లు తినడం వల్లే బాలలు అనారోగ్యం పాలయ్యారని అధికారులు చెప్పినట్లు తెలిపారు.

పాఠశాలలో మారని పరిస్థితులు...

ఇక్కడ ఒకే ఒక్క నీటిశుద్ధి పరికరంతో 600 మంది బాలలకు సురక్షిత జలం అందించడం సాధ్యం కావడంలేదని శుక్రవారం పాఠశాలను పరిశీలించిన తల్లిదండ్రుల కమిటీ ఉపాధ్యక్షుడు సీతారాం చెప్పారు. నిద్రకు సరిపడా గదులు లేవన్నారు.

కోర్సులో శిక్షణ

విజయనగరం విద్యావిభాగం: విజయనగరంలోని ప్రభుత్వ ఐటీఐ నైపుణ్య కేంద్రంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్(జూనియర్) కోర్సులో మూడు నెలల శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ టి.వి.గిరి తెలిపారు. 70322 77755, 93982 86654ను సంప్రదించాలని కోరారు.

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను

రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం
వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.

విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.

1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.

63091 25656
72079 04289

సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే- గరివిడి, చీపురుపల్లి, గ్రామీణం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం నాటి విజయనగరం జిల్లా పర్యటనకు సర్వం సిద్ధమైంది. చీపురుపల్లి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. రావివలస పంచాయతీ పైలపేటలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి పర్యవేక్షణలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తొలుత ఖరారైన కార్యక్రమాలకు అదనంగా రెండు జోడించడంతో స్వల్ప మార్పులు చేశారు.

ప్రజావేదిక వద్ద ఏర్పాట్లు

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న భద్రత సిబ్బంది

● ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ దిగిన వెంటనే చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రికి సీఎం చేరుకుంటారు. అక్కడి నుంచి తిరిగి పైలపేటలోని ప్రజావేదిక వద్దకు చేరుకుని ప్రధాని నిర్వహించే వీసీకి హాజరవుతారు. అదనపు కార్యక్రమాలతో విరామం లేకుండా సాయంత్రం 4.55 గంటల వరకు చీపురుపల్లిలోనే ఉంటారు. భద్రత ఏర్పాట్లను శుక్రవారం రాత్రి విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ పర్యవేక్షించారు. కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు.

జనగణన సమష్టి బాధ్యత

పార్వతీపురం: వచ్చే ఏడాది చేపట్టనున్న జనగణనకు సంబంధించి ముందస్తు కార్యక్రమాలను నిర్దిష్ట కాలపరిమితిలోపే పూర్తిచేసేలా సమాయత్తం కావాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా లెక్కింపు ప్రక్రియలో అందరినీ భాగస్వాములను చేయాలని, సమష్టిగా సాగాలని సూచించారు. జిల్లాలో గిరిజన ప్రాంతం ఎక్కువగా ఉందని, అందువల్ల స్థానికులకు అర్థమయ్యే భాషలోనే సందేశాన్ని తయారుచేసి, వినిపించడం ద్వారా ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. సబ్‌కలెక్టర్లు పవార్ స్వప్నిల్ జగన్నాథ్, వైశాలి, డీఆర్వో హేమలత తదితరులు పాల్గొన్నారు.

భావి ఇంజినీర్లు.. నవ్య ఆవిష్కరణలు

ప్రాజెక్టు: ■ కళాశాల: ➡ విద్యార్థులు: ❖ ప్రయోజనం..: ✪

న్యూస్‌టుడే, డెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థులు సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రతిభ చాటారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను రూపొందించి భళా అనిపించారు. డెంకాడ మండలం జొన్నాడ వద్ద గల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో' ఇందుకు వేదికైంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు.

■ : ఫ్లోటిక్స్ రెస్క్యూ బోటు
➡ : విట్(అమరావతి)
❖ : మణికరణ్, రాహుల్, కార్తిక్, సృజన (ఈసీఈ ద్వితీయ సంవత్సరం)
✪ : సముద్రం, నదుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు, ఆపద సమయాల్లో ఈ బోటు ఉపయోగపడుతుంది. ఫైబర్ గ్లాస్, రైజిన్, హార్డ్‌వేర్ పరికరాలైన ఈఎస్‌పీ-32, లోరా, జీపీఎస్ సెన్సార్, ట్రాన్స్‌మీటర్ రిసీవర్, చేతి వాచ్, ప్లగ్ తదితరాలతో ఆరు నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. రూ.7 వేలు ఖర్చయిందని, బయట మార్కెట్‌లో దీని ధర రూ.40 వేలు వరకు ఉంటుందని విద్యార్థులు తెలిపారు.

■ : స్మార్ట్ విలేజ్ ➡ : లెండి ఇంజినీరింగ్, జొన్నాడు(డెంకాడ) ❖ : గౌతమ్, సోనిత, డానియల్, దీపిక(ఈసీఈ తృతీయ సంవత్సరం) ✪: సాంకేతికతను ఉపయోగించి ప్రాజెక్టులను తయారు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో అభ్యున్నయ డిజిటల్ హబ్ కింద 10 లక్షల గ్రామాలను డిజిటల్, స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ ద్వారా అన్ని వివరాలు అందుబాటులో ఉండేలా నమూనా పల్లెను తీర్చిదిద్దారు.

■ : ఎలక్ట్రిక్ గోకార్ట్ రేసింగ్ వాహనం
➡ : లెండి కళాశాల, జొన్నాడ(డెంకాడ)
❖ : శశాంక్, భార్గవ్, శ్రీను, సాయి, ధీరజ్, హాసిని(మెకానికల్ ద్వితీయ సంవత్సరం)
✪ : ఈ కారు రేసింగ్, షికారుకు ఉపయోగపడుతుంది. 48 వాట్ల డీసీ హెచ్‌పీ మోటార్, 3000 ఆర్‌పీఎం(చక్రాల వేగం), నాలుగు బ్యాటరీలు ఉపయోగించి రూపొందించారు. ఇందుకు రూ.లక్ష వరకు ఖర్చయినట్లు విద్యార్థులు తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే.. గంటకు 35 కి.మీ. వేగంతో 20 కి.మీ. వరకు వెళ్తుందని చెబుతున్నారు.

■ : స్మార్ట్ గార్డ్ బస్సు ➡ : ఎన్ఎస్ఆర్ఐటీ, విశాఖపట్నం ❖ : దినేష్, జాష్మి వర్షిత(ఈసీఈ)
✪ : ట్రావెల్, సాధారణ బస్సుల్లో ప్రమాదాలను అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి దీన్ని తయారుచేశారు. డ్రైవర్ సీటు వద్ద ఎల్‌సీడీ, ప్రయాణికుల వద్ద ఓఎల్ఈడీ ప్రొజెక్టర్లను అమర్చుతారు. వాహనంలో ఏ లోపం లేకుండా ఉంటేనే బస్సు బయల్దేరుతుంది. గ్యాస్ లీకైనా, ఏదైనా ప్రమాదం జరిగినా బస్సు ఆటోమేటిక్‌గా ఆగి తలుపులు తెరుచుకుంటాయి. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా సమీపంలోని పోలీస్‌స్టేషన్, ఫైర్ స్టేషన్, ఆసుపత్రులకు సమాచారం వెళ్తుంది.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం.. | యూట్యూబ్ లైవ్ కోసం..

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

నీకు తోడుగా నేనుంటా నాన్న..!

ఈ చిత్రంలో బాలుడి పేరు డొంక కేశవ్. కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి. వృత్తివిద్య కోర్సు అభ్యసిస్తున్న ఈ బాలుడు దివ్యాంగుడు. తల్లిదండ్రులు వలస కూలీలు కావడంతో నానమ్మ సంరక్షణలో ఉంటున్నాడు. నాగావళి నది దాటితేనే చదువు. దీంతో శుక్రవారం జరిగిన పబ్లిక్ పరీక్ష కొట్టు గ్రామం నుంచి నానమ్మ వెంకటమ్మ సాయంతో నది దాటి కేంద్రానికి చేరుకున్నాడు. – న్యూస్‌టుడే, కొమరాడ

దివ్యంగా ఆడేశారు

వీల్‌చైర్ క్రికెట్ టోర్నీలో జిల్లా క్రీడాకారుల సత్తా

కప్‌తో శ్రీను, ఢిల్లీశ్వరరావు

పార్వతీపురం పట్టణం, భామిని, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వీల్‌చైర్ క్రికెట్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. వీరిలో ఒకరు ఫైనల్ మ్యాచ్‌లో సెంచరీ చేసి అబ్బురపరిచారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లి అవెన్యూ స్పోర్ట్స్ అరేనా క్రికెట్ మైదానంలో ఐదవ జాతీయ వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 23వ తేదీ నుంచి 26 వరకు జరిగింది. ఫైనల్‌లో ఆంధ్రా జట్టు ఒడిశాతో తలపడింది. రాష్ట్ర జట్టులో భామిని మండలం నేరడి-బి గ్రామానికి చెందిన కేవటి శ్రీను, కొసలికి చెందిన వి.ఢిల్లీశ్వరరావు ఉన్నారు. శ్రీను ఫైనల్‌లో 143 పరుగులు చేసి జట్టును విజయ పథంలో నడిపాడు.

చంద్రన్నా.. ఆశలన్నీ మీపైనే!

నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

ఈనాడు, విజయనగరం: వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఉమ్మడి జిల్లాలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో శివారు ప్రాంతాల వారికి సకాలంలో నీరందడం లేదు. మరి కొన్ని శాఖల్లోనూ అభివృద్ధి మసకబారుతోంది. చీపురుపల్లి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్న నేపథ్యంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బొబ్బిలి మండలం రాయుడుపలస వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాల్సిన ప్రదేశం

పడకలు లేక..

★ చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని 2023లో 30 నుంచి 100 పడకలకు ఉన్నతీకరించారు. ఇప్పటివరకు వసతులు, వైద్యులు, పరికరాలు సమకూర్చలేదు. ★ రెస్కోను గత ప్రభుత్వం ఈపీడీసీఎల్‌లో విలీనం చేసింది. ఆర్ఈసీఎస్ ఆస్తులు బదలాయింపు జరిగే ప్రక్రియ అసంపూర్తిగా నిలిచిపోయింది. ★ విజయనగరం-పాలకొండ ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి విస్తరించాలి. పనులు పూర్తయితే విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ ప్రాంతాల్లో పారిశ్రామికం, విద్యాపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ★ తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం నిర్వహణలో ఉన్న గరివిడి పశువైద్య కళాశాల 2016లో మంజూరైంది. 2021లో తరగతులు ప్రారంభించారు. శాశ్వత అధ్యాపకులను నియమించక, పూర్తిస్థాయిలో సదుపాయాలు లేక వీసీఐ గుర్తింపును తిరస్కరించింది. విద్యార్థుల భవిత దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం శాశ్వత అధ్యాపకుల నియామకాలు చేపట్టాల్సి ఉంది.

ఇంకెప్పుడు..

★ రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టిన పారాది వంతెన 70 శాతం పూర్తయింది. రూ.10.50 కోట్లతో చేపట్టిన భోజరాజపురం వారధి పనులు ఆగిపోయాయి. బాడంగి మండలం గొల్లాది వద్ద మరొకటి నిర్మించాలి. ★ తోటపల్లి ప్రధాన కాలువ బొబ్బిలి మీదుగా వెళ్తోంది. సకాలంలో నీరు అందక 8,500 ఎకరాలు ఎండిపోతోంది. రాయుడుపలస గ్రామం వద్ద ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తామని నేతలు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. ★ నాగావళి-చంపావతి-గడిగెడ్డ అనుసంధానం జరిగితే విజయనగరానికి తాగునీరు, చీపురుపల్లి ప్రాంతానికి సాగునీరు అందుతుంది. ★ 32 కి.మీ. తీర ప్రాంతంలోని 16 గ్రామాల్లో జలజీవన్ మిషన్ కింద సుమారు రూ.900 కోట్లతో చేపట్టిన పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. ★ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాలలు లేక గజపతినగరం నియోజకవర్గం సాంకేతిక విద్యకు దూరమైంది.

హామీలన్నీ నీటి మూటలే..

★ కొత్తవలసలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. ★ ఎస్.కోటకు కొలిగెడ్డ రెండున్నర దశాబ్దాలుగా మురుగు చేరుతుండటంతో అధ్వానంగా మారుతోంది. భూగర్భ కాలువగా మార్చేందుకు రూ.1.75 కోట్లు మంజూరైనా పనులు చేపట్టలేదు. ★ చిలకలగెడ్డ జలాశయం నిర్మాణానికి నోచుకోవడం లేదు. ★ ఆంధ్ర ప్రాజెక్టు ద్వారా సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందాలి. జైకా నిధులతో కాలువల పనులు నామమాత్రంగా జరిగాయి.

రూ.కోట్లు మంజూరైనా..

★ రాజాం- సంతకవిటి, రాజాం-వంగర రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. విస్తరణకు సుమారు రూ.20 కోట్లు మంజూరైనా పనులు జరగలేదు. ★ 2009లో మంజూరైన రాజాం డిగ్రీ కళాశాలకు సొంత భవనాల్లేవు.

ఏఐ సాయంతో పరిశోధనలు చేయాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి వివిధ అంశాలపై పరిశోధనలు పెంచాలని చేయాలని ఆస్ట్రేలియాకు చెందిన న్యూ కేస్టల్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డా.ఆసాది శ్రీనివాసులు అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల కార్యశాలను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ప్రశాంతకుమార్ ప్రారంభించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ అధ్యాపకులకు పరిశోధన పత్రాలు కీలకమన్నారు.

జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలం గిజబ గ్రామ సమీపంలోని మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శిఖబడికి చెందిన ఆర్మీ జవాన్ చంద్రమౌళి పార్థివ దేహానికి శుక్రవారం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారు. ఆర్మీ అధికారులు, పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. స్నేహితులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కోటమ్మ సిరిమాను తరలింపు

వేపాడ, ఎస్.కోట, న్యూస్‌టుడే: వేపాడ మండలం కొండగంగుబూడి పంచాయతీలోని సీతారాంపురం నుంచి శృంగవరపుకోట మండలంలోని కొట్టాం గ్రామానికి కోటమ్మ సిరిమానును భక్తిశ్రద్ధలతో తరలించారు. మార్చి 9, 10, 11వ తేదీల్లో నిర్వహించనున్న ఉత్సవానికి అవసరమైన మానును సీతారాంపురంలోని ఎ.ఈశ్వరరావు కల్లంలో గుర్తించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలు, కోలాటం, తప్పెటగుళ్ల సందడితో ఊరేగింపుగా తీసుకెళ్లారు. జగదీశ్వరరావు, సత్యనారాయణ, కన్నబాబు పాల్గొన్నారు.

సీతారాంపురంలో సిరిమానుకు పూజలు చేస్తున్న పెద్దలు

సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి

ప్రచారంలో పాల్గొన్న యశస్వి, అవనాపు, జమ్ము శ్రీను తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జనసేన పార్టీ ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. విజయనగరంలోని ఆర్టీసీ సముదాయం, వివిధ కూడళ్లలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈక్రతువులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పవన్‌కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. అవనాపు విక్రమ్, జమ్ము శ్రీను, రౌతు సతీష్, మజ్జి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్నారు.. ఆలోచింపజేశారు

ప్రాజెక్టుల గురించి తెలుసుకుంటున్న సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ రాజు

కొత్తవలస, న్యూస్‌టుడే: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళపాలెంలోని శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో ఛైర్మన్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీ శుక్రవారం జరిగింది. కొత్తవలస, పెందుర్తి, సబ్బవరం మండలాలకు చెందిన 28 పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తవలస జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.విజయచందర్, సెంచూరియన్ విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు హాజరయ్యారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వాటితోపాటు, అయిదు పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. వియ్యంపేట బాలల నృత్యం అలరించింది. మాజీ వీసీ రామకృష్ణ, ఎంఈవో జి.శ్రీదేవి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	157	284	294

EENADU eClassifieds

REAL ESTATE

FLAT FOR SALE

2 BHK, 1150 sft, Premium Flat For Sale. New Construction at Phoolbagh colony, Vizianagaram. For more information call: 7075737797.

PLOT FOR SALE

PLOT FOR SALE
201 చ.గ. స్థలం విజయనగరం MVGR కాలేజ్ అనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
9908008388
8886723336

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

విజయనగరం- శ్రీకాకుళం NH-16 రోడ్డు ఫేసింగ్ పిసిని గ్రా॥ సుధా లేఅవుట్ గజం కేవలం 17,999/- స్పాట్ రిజిస్ట్రేషన్. Cont.: 9346348999.

JOBS

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

ఉద్యోగ ప్రకటన : విజయనగరం, భోగాపురం పరిసరాల్లో గల మా వెంచర్స్ లో ప్లాట్లు అమ్ముటకు మార్కెటింగ్ మేనేజర్స్ (స్త్రీ / పురు) కావలెను. ఆకర్షణీయమైన ప్యాకేజీ ఇవ్వబడును. @ 8883375999.

VZM ప్రముఖ Honest Reality Company నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F ప్రాజెక్ట్ ప్రమోటర్స్ (10) M/F కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F ప్రాజెక్ట్ మేనేజర్ (3) వంట మనిషి హెల్పర్ అకౌంటెంట్ (M) డ్రైవర్ ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. Contact : 8688796746.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

హోల్‌సేల్ రెడీమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మేన్, సేల్స్ గర్ల్స్ కావలెను. శ్రీమహావిష్ణు రెడీమేడ్ బాలాజీ మార్కెట్, VZM. ✆ 9985374309, 9493860961.

DRIVERS

Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వెంకన్న వైభవం

విజయనగరంలోని తితిదే కల్యాణ మండపంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామికి శుక్రవారం పూరాభిషేకం జరిగింది. తొలుత ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో మూడు కోవెళ్ల నుంచి గోవింద నామాలను స్మరిస్తూ 108 మంది దంపతులు 108 నదుల జలాలు, 108 పండ్ల రసాలతో కూడిన కలశాలతో ఊరేగింపుగా వచ్చారు. 108 గోవింద నామాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం అన్నమయ్య సంకీర్తనలతో అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళ కోలాటం ఆకట్టుకుంది. మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

అలంకరణలో స్వామి, అమ్మవారు, చిత్రంలో భక్తులు

మహిళల కోలాటం

ఓ గంట.. హాయిగా గడిపేద్దామా

పాఠశాలల్లో రోజూ ప్రత్యేక కార్యక్రమాలు

న్యూస్‌టుడే, పార్వతీపురం

ప్రస్తుత రోజుల్లో చదువు కేవలం మార్కులు, ర్యాంకులకు పరిమితమైంది. దీంతో విద్యార్థుల్లో సృజనాత్మకత, శారీరక శ్రమ, సామాజిక అంశాల పట్ల అవగాహన, మాతృభాషపై మమకారం తగ్గుతున్నాయి. పిల్లలను నైపుణ్యాల వైపు నడిపించేందుకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారు. ఈ మేరకు రోజుకో గంట విద్యేతర అనుబంధ అంశాలకు ప్రాధాన్యమివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారం పనిదినాల్లో ఆరు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నారు. ఆ దిశగా విద్యాశాఖాధికారులు కార్యక్రమాలను రూపొందించి అమలుకు శ్రీకారం చుడుతున్నారు.

సోమవారం: విద్యార్థులతో సైకిళ్లు తొక్కించడంలో సాధన చేయిస్తారు. దీనివల్ల శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ఇందుకోసం సైకిళ్లను సమకూర్చేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే 20కి పైగా పాఠశాలల్లో అందుబాటులోకి వచ్చాయి.

మంగళ: ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, పోషకాహారం తీసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.

బుధ: సామాజిక అంశాలపై చైతన్యం కల్పిస్తారు. బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, బాలికలకు గుడ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై సూచనలు చేస్తారు.

గురు: సాహిత్యదినంగా పరిగణించి పిల్లల్లోని కళలను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాసాలు, కవితలు, కథలు రాయడం, వక్తృత్వంలో మెలకువలు నేర్చుకునేలా తీర్చిదిద్దుతారు.

శుక్ర: సృజనలోకం నిర్వహిస్తారు. చిత్రలేఖనం, క్విజ్, శాస్త్రీయ అంశాలపై ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తారు. దీంతోపాటు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర, పరిసరాల శుభ్రత తదితర కార్యక్రమాల గురించి వివరిస్తారు.

శని: ఆనందలహరి ఉంటుంది. నృత్యాలు, కోలాటం, నాటికలు, ఆటపాటలతో గడుపుతారు.

చదువొక్కటే జీవితం కాదు..

చదువు ఒక్కటే జీవితం కాదు. మానసికోల్లాసం, దృఢ విశ్వాసం, ఆత్మస్థైర్యం, శారీరక దృఢత్వం, సృజనాత్మకత, సామాజిక అంశాలపై అవగాహనతో పరిపూర్ణ వ్యక్తిత్వం వికసిస్తుంది. అందువల్ల అన్ని పాఠశాలల్లో రోజుకో అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకొని అమలుచేయాలని భావించాం. ఇప్పటికే ఆనందలహరి, సృజనలోకం, సాహిత్య అంశాలపై పిల్లలు తమ భావాలను వ్యక్తీకరిస్తున్నారు. – కె.ప్రభాకరరెడ్డి, కలెక్టర్

రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సాలూరుకు చెందిన షేక్ సలీం(37) విశాఖ నుంచి మహారాష్ట్రకు లారీ లోడుతో వెళ్తుండగా సిమిలిగుడ సమీపంలో గేరుగెడ్డ వద్ద గురువారం రాత్రి చెట్టును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు సునాబెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

పోలీసుల సంక్షేమానికి కృషి: ఎస్పీ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సాలూరు ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆర్.ఆదినారాయణ భార్య పద్మావతికి రూ.10 లక్షల చెక్కును ఎస్పీ మాధవరెడ్డి శుక్రవారం అందజేశారు. పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందరికీ ఎస్‌బీఐలో పోలీసు శాలరీ ప్యాకేజీ పథకాన్ని ప్రారంభించామన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.కోటి, సాధారణ మరణమైతే రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ఎస్‌బీఐ అందిస్తుందన్నారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సీఐ రమణమూర్తి, ఆర్ఐలు నాయుడు, రాంబాబు, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఎంఆర్.దత్, డిప్యూటీ మేనేజర్ వేణుగోపాల్, ఏఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ★ పార్వతీపురంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించి ఎస్పీ వినతులు స్వీకరించారు. సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, ఆరోగ్య అంశాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకున్నారు. ఏఆర్ ఆర్ఐ నాయుడు, సీసీ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

నీటి కష్టాలు షురూ

వేసవి ఆరంభంలోనే పాలకొండ ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. పట్టణంలో నాలుగు రక్షిత పథకాలున్నా పూర్తిస్థాయిలో నీరు అందని పరిస్థితి. చినబల్లంకివీధి, నీలమ్మకాలనీ, ఎంఎంనగర్, గాయత్రీ నగర్, కొత్తగా విస్తరించిన ఆదిత్య నగర్, సరస్వతి నగర్, బాలాజీ నగర్, సాయిరాం కాలనీ, సీతంపేట రోడ్డు సమీప ప్రాంతాల్లో ఈ సమస్య ఉంది. పోతులగెడ్డ సమీపంలోని ప్రధానపైపు వద్ద ఉన్న కుళాయి నుంచి నీరు పట్టుకుని ఇలా తరలించుకుంటున్నారు. ట్యాంకులతో సరఫరా చేస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

సంపద తయారీ కేంద్రం నిరుపయోగం

సాలూరు మండలం కొత్తవలస పంచాయతీకి చెందిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం దుస్థితి.. గ్రామానికి దూరంగా గుంద్రపువలసకు వెళ్లే దారిలో దీన్ని నిర్మించారు. గతంలో వినియోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. ఏడాదిన్నర క్రితం రూ.2.5 లక్షలతో దీని చుట్టూ కంచె వేసినా, వినియోగించలేదు. దీంతో నాడెప్‌లు పాడవుతున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి మౌళి మాట్లాడుతూ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

మలుపుల్లో జాగ్రత్త సుమా!

బలిజిపేట మండల కేంద్రం నుంచి వంతరాం గ్రామానికి వెళ్లే మార్గంలో సుమారు 11 చోట్ల ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. కానీ ఎక్కడా సూచికలు, వేగ నియంత్రికలు లేవు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వాహనదారులు వాపోయారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ర.భ. శాఖ జేఈ రామ్మోహనరావు మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

రూ.12 కోట్ల దారి.. పాడవుతోంది

పాలకొండ-వీరఘట్టం మండలాలకు అనుసంధానంగా కె.వీరఘట్టం-జీవీపురం గ్రామాలకు 2021లో 19 కిలోమీటర్ల మేర రూ.12.67 కోట్లతో రహదారి నిర్మించారు. నాణ్యతాలోపం, సాగు సమయంలో రైతులు ఇనుప దమ్ము చక్రాలతో ట్రాక్టర్లతో రాకపోకలు చేయడంతో రోడ్డు కొంత భాగం పాడైంది. స్పందించకుంటే సమస్య తీవ్రమవుతుంది. బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ ఈఈ రాధారాణి తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

అదుపుతప్పితే ప్రమాదమే!

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. దీనికోసం ఇసుక అవసరం పెరిగింది. వీరఘట్టం మండలం కిమ్మిలో జరుగుతున్న పనులకు సమీప నదీగర్భం నుంచి ట్రాక్టర్లపై తరలించే క్రమంలో కూలీలు పైన కూర్చొని ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అదుపుతప్పి జారి కింద పడితే ప్రమాదం తప్పదు. ఎస్సై షణ్ముఖరావు మాట్లాడుతూ ఇలాంటి ప్రయాణాలపై అవగాహన కల్పిస్తున్నామని, చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, వీరఘట్టం

శాస్త్రవేత్తలుగా ఎదగాలి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్‌లో రాణించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని జోన్-1 ఆర్జేడీ డా.పి.వీ కృష్ణాజీ అన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైన్సు దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకుని కొత్త ఆవిష్కరణలు చేయాలన్నారు. సాంకేతిక ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ డా. ఎం.శ్యాంబాబ్ తెలియజేశారు. విశ్రాంత ప్రధానాచార్యుడు కె. శ్రీనివాసరావు, విశ్రాంత అధ్యాపకులు సుందరరావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

ఐటీడీఏకు 50 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో పీహెచ్‌వో ఎస్.వి.గణేష్, పరిపాలనాధికారి సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 50 వినతులు అందజేశారు. కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ, నర్సింహులు, డీపీఎం రమణ, ఏవో వాహిని, హెచ్‌వో పి.జయశ్రీ, ఏడీ శ్రీనివాసరావు, ఏఈలు సత్యం, వెంకటేష్, గురుకులం సెల్ ఇన్‌ఛార్జి రమణమూర్తి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న పీహెచ్‌వో గణేష్, పరిపాలనాధికారి సునీల్

ముగిసిన అంగన్‌వాడీల రిలే దీక్షలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరసన దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఆ సంఘ జిల్లా కార్యదర్శి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ సమ్మె కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని, మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని కోరారు. మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సిబ్బంది కొరత.. ఉద్యాన సాగుకు అవస్థ

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో ఉద్యాన పంటలు అధికంగానే పండిస్తున్నారు. కానీ ఉద్యాన శాఖలో సిబ్బంది కొరత ఉండడంతో ఇబ్బందులు వస్తున్నాయి. దీంతో ఉన్న అధికారులపై అదనపు భారం పడుతోంది. పని ఒత్తిడితో క్షేత్ర స్థాయిలో తిరిగి ఇక్కట్లు తప్పడం లేదు. రైతులకు సలహాలు, సూచనలు, ప్రోత్సాహం అందించే అధికారులు అందుబాటులో లేక సాగులో వెనకబడిపోతున్నారు.

సీతంపేట: అవగాహన కల్పిస్తున్న ఉద్యానాధికారి

ఉన్నతాధికారులకు విన్నవిస్తాం..

హెచ్‌వోల కొరతతో క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్న వస్తున్న మాట వాస్తవమే. ప్రస్తుతానికి విధుల్లో అధికారులకు ఇతర మండలాలకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాం. ఖాళీల భర్తీకి హెచ్‌ఈవో పోస్టు మంజూరుకు ఉన్నతాధికారులకు విన్నవిస్తాం. జిల్లాకు ఒక్క హెచ్‌ఈవో పోస్టు కూడా మంజూరు కాలేదు. - సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉద్యానాధికారి

ఏమేం చేస్తారంటే..

ఉద్యాన శాఖలో కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాలో జీడి, మామిడి, అరటి, ఇతర పండ్ల రకాలు, కూరగాయలు, పూల తోటలు, ఆయిల్‌పామ్ తదితరాలు సాగు చేస్తున్నారు. పీటీ పర్యవేక్షణ, రైతులకు సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యానాధికారులు ఇస్తుంటారు. ప్రభుత్వ పథకాలను రైతులకు అందేలా చూడడం, అవగాహన సదస్సులు, శిక్షణలు నిర్వహిస్తుంటారు. పంటల ఆరోగ్య పరిస్థితి, తెగుళ్లు, పోషకాల లోపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నాణ్యత పెంపుపై అవగాహన కల్పిస్తుంటారు. సంబంధిత నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంటుంది. దీని ఆధారంగా సాగు విస్తీర్ణం పెంచేందుకు అవకాశం ఉంటుంది. ప్రకృతి విపత్తులతో రైతులకు నష్టం ఏర్పడితే సకాలంలో పరిహారం వచ్చేలా చూస్తారు.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. 15 మండలాలకు గాను ఏడు పోస్టులు ఉండాలి. కానీ నలుగురు మాత్రమే ఉన్నారు. వీరే పక్క మండలాల్లో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ● సీతంపేట హెచ్‌వో సీతంపేట, భామినితో పాటు పాలకొండ, వీరఘట్టం, గరుగుబిల్లి మండలాలకు ఇన్‌ఛార్జి. ● సాలూరు-పాచిపెంట మండలాలు చూసే హెచ్‌వో ప్రమోషన్ సెలవులో ఉండటంతో సీతానగరం హెచ్‌వోకు అక్కడి బాధ్యతలు అప్పగించారు. కురుపాం హెచ్‌వో కొమరాడకు, సాంకేతిక(టెక్నికల్) అధికారి తన బాధ్యతలతో పాటు పార్వతీపురానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. హార్టీకల్చర్ విస్తరణ అధికారులు(హెచ్‌ఈవో) పోస్టు జిల్లాలో ఒక్కటైనా లేదు. ఒక్కో హెచ్‌వో దగ్గర కనీసం ఒక్కొక్కరైనా ఉంటే మేలు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: శివ్వన్నపేటలో దోమలు విజృంభిస్తున్నాయి. – సాయి ● పారిశుద్ధ్య సిబ్బందితో దోమల మందు పిచికారీ చేయిస్తాం. – జగదీష్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: పాలకొండ నవోదయనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. – సాయికుమార్ ● చర్యలు చేపడతాం. – రత్నరాజు, కమిషనర్, పాలకొండ గ్రామీణం

?: బూర్జ గ్రామ రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలమై, నీటి నిల్వకు ఇబ్బంది వస్తోంది. – అప్పారావు ● నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. – పవన్‌కుమార్, ఏఈ – న్యూస్‌టుడే, సీతానగరం

సమస్యల పరిష్కారమే ధ్యేయం

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐటీడీఏలో పీజీఆర్‌ఎస్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఐటీడీఏ పీవో పవార్‌స్వప్నిల్‌జగన్నాథ్ అన్నారు. శుక్రవారం పార్వతీపురం ఐటీడీఏలో గిరిజనుల నుంచి వినతులు స్వీకరించారు. గరుగుబిల్లి మండలం సీతారాంపురానికి చెందిన గిరిజనులు చేపల చెరువులకు సంబంధించి లీజులు కేటాయించాలని, కువీ భాషావాలంటీర్లను నియమించాలని వినతి ఇచ్చారు. ఏపీవో మురళీధర్, జీసీసీ డీఎం రామారావు పాల్గొన్నారు.

బాలలూ.. మీ ఆలోచనలు భళా

అత్యవసర వైద్య సేవలకు ఉపయోగపడేలా..

సీతంపేట, న్యూస్‌టుడే: అటల్ ఇన్నోవేషన్ మిషన్‌లో భాగంగా సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.లక్ష్మీప్రసన్న తయారుచేసిన స్మార్ట్ అంబులెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం ప్రాజెక్టు గతేడాది రాష్ట్రస్థాయికి ఎంపికైంది. దీనికి ఉపాధ్యాయులు ముద్దులు, జె.రోజాలక్ష్మి సహకరించారు. దీనిద్వారా అంబులెన్స్‌లు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ ఉంటే డ్రైవర్‌కు కంట్రోల్ రూమ్ నుంచి ముందస్తుగా నోటిఫికేషన్ వస్తుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో రోగిని సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుంది.

స్మార్ట్ అంబులెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం ప్రాజెక్టుతో విద్యార్థి, ఉపాధ్యాయురాలు

వాళ్లంతా పెద్ద పెద్ద శాస్త్రవేత్తలు కాదు.. పీహెచ్‌డీలూ చేయలేదు.. పాఠశాల విద్యాభ్యాసంలోనే వినూత్నంగా ఆలోచించారు. వారి ఆలోచనలకు రూపం తీసుకొస్తూ ఔరా అనిపించారు. ఉపాధ్యాయుల సహాయంతో ప్రజోపయోగ ప్రాజెక్టులు తయారు చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బహుమతులు, ప్రముఖుల ప్రశంసలు పొందారు పలువురు విద్యార్థులు.

దొంగలను పసిగడుతుంది..

సీతంపేట: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు తయారు చేసిన లేజర్ హోమ్ సెక్యూరిటీ సిస్టం రాష్ట్ర అవార్డుకు ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ సిస్టంకు సైరన్, లేజర్ వ్యవస్థ అనుసంధానం చేసి, ఇంటి వద్ద ఏర్పాటు చేస్తే.. అపరిచితులు వచ్చినప్పుడు శబ్దం చేయడం, హెచ్చరించడం చేస్తాయి. దీంతో దొంగలను పట్టుకోవచ్చు.

ధ్రువపత్రం అందుకుంటున్న విద్యార్థులు

రహదారి ప్రమాదాలు తగ్గిద్దాం

పాలకొండ గ్రామీణం: శ్రీకాకుళంలో గత నెలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో అన్నవరం డీపీవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు విద్యార్థులు బి.నిహాల్‌నందన్, గురుచరణ్ జ్ఞానేశ్వర్‌లు ఓ ప్రాజెక్టును రూపొందించారు. అల్ట్రాసోనిక్ కిరణాలను విడుదల చేసే రెండు సెన్సార్లు వాహనం ముందు ఏర్పాటు చేశారు. మితిమీరిన వేగంతో ప్రయాణించేటప్పుడు, ఏదైనా అడ్డు ఉన్నా చోదకుడికి హెచ్చరిస్తాయి. తద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. ఉపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ వీరికి శిక్షణ ఇచ్చారు.

కనీస వేతనాలు చెల్లించాలి

ర్యాలీగా వస్తున్న హరిత రాయబారులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే : గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు చెల్లించాలని పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరరావు, వెంకటరామయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీల్లో హరిత రాయబారులకు ఇవ్వాలన్నారు. 132, 142, 680 జీవోలను అమలు చేయాలన్నారు. చట్టబద్ధమైన సెలవులు, ప్రమాద బీమా రూ.10 లక్షలు, ఇవ్వాలని కోరారు. సిటు నాయకులు జి.వెంకటరమణ, ఇందిర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి పల్లి అరుణకుమారి W/O గుంట్రెడ్డి గౌరునాయుడు
స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ZPH School, రామతీర్థం, నెల్లిమర్ల మం॥
విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించి నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా మీకు హార్దిక శుభాకాంక్షలు.

బలగ బలరాం నాయుడు, Rtd HM	గేదెల దమయంతి
బలగ ధనుంజయ నాయుడు	పల్లి విజయప్రభ, Teacher
బలగ శంకరరావు, Rtd HM	పల్లి శివప్రసాదరావు Rtd JL
బలగ వెంకట స్వామి నాయుడు Rtd RTC DM	పల్లి వేణుగోపాలరావు Film Director
బలగ జనార్ధనావు, Teacher	మరడాన సరస్వతి

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

అధికారులతో మాట్లాడుతున్న డీడీ శ్యామల

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీడీ ఎం.శ్యామల అన్నారు. శుక్రవారం మండలంలోని చినమేరంగి సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ..విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో సత్ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వంటగది పరిసరాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఏఎస్‌డబ్ల్యూవో స్వర్ణమణి, వార్డెన్ కె.శంకరరావు తదితరులు ఉన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

సాలూరు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రెవెన్యూ అధికారికి వినతి సమర్పించారు. యాప్‌ల భారం తొలగించాలని, ఖాళీ పోస్టుల భర్తీ, అర్హతలున్న స్కూల్ అసిస్టెంట్లను అధ్యాపకులుగా పదోన్నతి కల్పించాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషన్, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని ఏపీటీఎఫ్ నేతలు గౌరీశంకర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆర్థిక సాయం

బలిజిపేట గ్రామీణం: రేగిడి మండలం సంకిలి గ్రామానికి చెందిన పిన్నింటి భారతి కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఈర్ల సంజీవినాయుడు తన స్నేహితుల సహకారంతో సేకరించిన రూ.22,616లు శుక్రవారం అందజేశారు.

టైలర్స్ డే శుభాకాంక్షలు

గత 30 సం॥లుగా మీ అందరి ఆదరాభిమానాలు పొందుతూ మా లేడీస్ టైలర్స్‌ను ముందుకు నడిపిస్తున్న అందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు.
మా ప్రత్యేకతలు: మిషన్ ఎంబ్రాయిడరింగ్, మిషన్ మగ్గాం వర్క్ మరియు బీట్స్ వర్క్ కూడా చేయబడును.
శ్రీమతి చుక్క ఉషాదేవి, లేడీస్ టైలర్స్
బెలగాం, M.R.O. ఆఫీస్ ఎదురుగా, పార్వతీపురం
Cell: 95022 70116, 6281257218

మాయదారి జ్వరం.. పరీక్షకు దూరం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలన్న ఆ విద్యార్థి ఆశలు అడియాసలయ్యాయి. జ్వరంతో ప్లేట్‌లెట్స్ తగ్గి విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. మక్కువ మండలం విజయరామపురానికి చెందిన సీదరపు కిషోర్ పట్టణంలోని జీటీడబ్ల్యూపీఎంహెచ్ వసతి గృహంలో ఉంటూ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 23 నుంచి పరీక్షలు ప్రారంభం కావడంతో రెండు రాశాడు. రెండు రోజుల క్రితం జ్వరం వచ్చింది. పరీక్షించగా మలేరియా ఉన్నట్లు తేలడంతో జిల్లా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. శుక్రవారం మళ్లీ పరీక్ష చేయగా ప్లేట్‌లెట్స్ 27వేలకు పడిపోయినట్లు వైద్యులు చెప్పారు. హుటాహుటిన విశాఖకు తరలించారు. పరీక్షల సమయంలో కుమారుడు ఆసుపత్రి పాలవ్వడంతో తండ్రి గాజయ్య కన్నీటి పర్యంతమయ్యాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

సీతానగరం: బొబ్బిలికి చెందిన బి.మహిపాల్, సాయిలక్ష్మి మొక్కలు కొనుగోలు చేసేందుకు గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై లచ్చయ్యపేట వచ్చారు. ప్రధాన రహదారి దాటుతుండగా పార్వతీపురం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో స్థానికులు బొబ్బిలి ఆసుపత్రికి, అనంతరం విజయనగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ఆదాయానికి వాత.. దోమల మోత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల పరిధిలోని ఖాళీ స్థలాలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పార్వతీపురం పురపాలక సంఘంలోని 30 వార్డుల్లో సుమారు 62వేల మంది ఉన్నారు. పట్టణం రోజురోజుకూ విస్తరిస్తుండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. పచ్చని పొలాలు సైతం కాలనీలుగా మారుతున్నాయి. ఈ మేరకు పలువురు ఏళ్ల కిందట కొనుగోలుచేసిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టకుండా అలానే వదిలేశారు. అందులో కొన్ని లోతట్టుగా ఉండడంతో వర్షాకాలంలో నీరు నిలిచి మురుగు కూపాలుగా మారాయి.

చర్యలు తీసుకుంటాం..

స్వచ్ఛ పరిరక్షణలో ఖాళీ స్థలాలను అభివృద్ధి చేయాలని చెప్పాం. స్పందించని వారికి నోటీసులు ఇచ్చాం. నివాసాల మధ్య నిల్వ ఉన్న నీటిని తొలగించి, దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం.
– పావని, కమిషనర్, పురపాలక సంఘం

అధికారుల ఉదాసీనం..

పట్టణంలో సుమారు 80 వరకు ఖాళీ స్థలాలు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటైన కాలనీల్లో వందల సంఖ్యలో ప్లాట్లు అభివృద్ధి చేయకుండా వదిలేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగు నలిచి, పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇబ్బందులకు గురవుతున్నామని, కంటిపై కునుకు కరవైందని పలువురు అంటున్నారు. రామానంద్‌నగర్, సౌందర్య థియేటర్ వెనక, గణేష్‌నగర్, బైపాసు రోడ్డు పక్కన, పురపాలక సంఘాన్ని ఆనుకుని ఉన్న పార్వతీనగర్ కాలనీల్లో సమస్య ఎక్కువగా ఉంది. ఖాళీ స్థలాలకు పన్ను విధించే అవకాశం ఉన్నా పట్టణ ప్రణాళికా విభాగం ఆ దిశగా దృష్టిసారించడం లేదు. యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేసి వారి నుంచి పన్ను వసూలు చేయడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా పురపాలిక ఏటా రూ.లక్షల్లో ఆదాయం కోల్పోతోంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా यूनियन बैंक Union Bank of India
రీజనల్ ఆఫీసు, శ్రీకాకుళం
సింహద్వారం వద్ద, క్రొత్త బ్రిడ్జి రోడ్, వెంకటాపురం జం॥, శ్రీకాకుళం-532410, ఫోన్: 08942-270911
Email: servicesskl@unionbankofindia.bank, web: www.unionbankofindia.co.in

ఈ క్రింది శాఖల కొరకు అద్దెకు/లీజుకు భవనములు కావలెను

క్ర.సం.	శాఖ పేరు	కావలసిన ప్రాంతం	కావలసిన ప్లింత్ ఏరియా
1.	రావివలస	రావివలస గ్రామం	1200 to 1320 Sft
2.	వంతరాం	వంతరాం గ్రామం	1200 to 1320 Sft

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి పార్వతీపురం మన్యం జిల్లాలో పైన పేర్కొనబడిన ఏరియాలలో మా బ్రాంచ్‌లను ఏర్పాటు చేయుటకు ఖాళీ స్థలం లేదా సిద్ధంగా యున్న అనగా బాగా నిర్మించి, సరిపడే పార్కింగ్ స్థలం యుండి, ముఖ్యంగా మెయిన్ రోడ్లో వ్యాపార/ నివాస ప్రాంతంలో కావలెను. యాజమాన్య/ లీజు హక్కులున్న ఔత్సాహిక భూమి యజమానులు లేదా యజమాన్ల తరఫున సంప్రదించే హక్కులున్న వారు టెక్నికల్ బిడ్/ప్రైస్ బిడ్ ఫార్మెట్లను ఆఫీసు పనివేళల్లో తేది 28-02-2026 (శనివారం) నుంచి 20-03-2026 (శుక్రవారం సా॥ 4.00 గం॥) వరకు పొందవచ్చును లేదా వెబ్‌సైట్ www.unionbankofindia.bank.in & https://eprocure.gov.in . నుంచి డౌన్‌లోడ్ చేసుకోవలెను.
కేవలం జతపర్చిన ఫార్మెట్ ప్రకారం టెక్నికల్ మరియు ప్రైస్ బిడ్‌లను డౌన్‌లోడ్ చేసుకోమని కోరడమైనది. టెక్నికల్ బిడ్లు 20-03-2026 శుక్రవారం నాటి సా॥ 4.30 గం.లకు (ఈ రోజు పనిదినం కానట్లయినా మరుసటి రోజు అదే సమయానకి) పైన వివరించిన చిరునామాలో అప్పటికే విచ్చేసిన విక్రయదార్లు వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. బ్రోకర్లు/ మధ్యవర్తులు అనుమతించబడరు. ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రభుత్వం/ఉప ప్రభుత్వరంగ సంస్థలుచే లీజుకిచ్చిన ఆస్తులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.
ఏ ఒక్క కారణం చూపకుండా ఆఫర్లను అంగీకరించుటకు/నిరాకరించుటకు మరియు టెండర్ ప్రక్రియ రద్దు చేయుటకు బ్యాంకుకు సర్వ హక్కులు గలవు.
తేది: 28-02-2026, శ్రీకాకుళం - రీజనల్ హెడ్

మూడు లేఅవుట్లకు అనుమతులు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలో గంటా వీధి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే సమీపంలో 1.96 ఎకరాలు, సౌందర్య సినిమాహాల్ వెనక టీచర్స్ కాలనీలో 0.98 సెంట్లు, కొత్తవలస నవిరి వై కూడలి వద్ద 0.30 సెంట్ల అనధికార లేఅవుట్లకు ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో అనుమతులు జారీ చేసినట్లు పుర కమిషనరు పావని తెలిపారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీసీహెచ్ఎస్ డా.జి.నాగభూషణరావు సూచించారు. శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గదులు, రికార్డులు, నూతన భవనాలను పరిశీలించారు.

మందుబాబులకు జరిమానా

పాలకొండ, గ్రామీణం: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన తొమ్మిది మందికి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ జరిమానా వేశారు. వీరిలో ఒకరికి రూ.10వేలు, మిగతా ఎనిమిది మందికి రూ.2,500 చొప్పున అపరాధ రుసుం విధించారని ఎస్సై అప్పన్న తెలిపారు.

జూదరుల అరెస్టు

కొమరాడ: సీతమాంబపురం శివార్లో జూదశిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి, 8 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీష్ నాయుడు చెప్పారు.

విద్యుత్తుకు అంతరాయం

జియ్యమ్మవలస: నిర్వహణ పనుల నిమిత్తం కుదమ ఉపకేంద్ర పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని ఏఈ శంకరరావు తెలిపారు.

ఉపాధ్యాయుల నిరసన

పాలకొండ గ్రామీణం: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మహేష్, సంపత్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

218 సారా ప్యాకెట్ల స్వాధీనం

భామిని: ఒడిశా నుంచి అక్రమంగా నాటుసారా ప్యాకెట్లను తరలిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరాజు తెలిపారు. ఆమె నుంచి 218 సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా శిఖర ప్రతిష్ఠ

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని తుమరాడలో చెంచు దుర్గాదేవి ఆలయ శిఖర ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోపురంపై పూర్ణ కలశాన్ని ప్రతిష్ఠించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. సర్పంచి కనకమహాలక్ష్మి, వేదపండితులు లక్ష్మీప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

విద్యార్థికి గాయాలు..

పార్వతీపురం పట్టణం, గుమ్మలక్ష్మీపురం: ద్విచక్రవాహనం బోల్తాపడి విద్యార్థికి గాయాలైన ఘటన గుమ్మలక్ష్మీపురం మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గాజులగూడకు చెందిన బిడ్డిక రాహుల్ నానమ్మ ఇంటి వద్ద నిద్రపోతానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడు. మిత్రులతో కలిసి ద్విచక్రవాహనంపై బొద్దిడి జాతరకు వెళ్తుండగా అదుపుతప్పి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

5వ వర్ధంతి



స్నేహశీలి, అందరికీ ప్రేమానురాగాలు పంచిన మహనీయులు, రాజకీయ గురువుగా, పలు విద్యాసంస్థలు స్థాపకులుగా ఎంతోమందికి ఉపాధి కల్పించిన మీరు మాకు మార్గదర్శకులు, మీరు భౌతికంగా మా నుండి దూరమై 5 సం॥లు గడిచిననూ మీ మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
లగుడు సింహాచలం (లేటు) W/o సింహాద్రి
కీ॥శే॥ లగుడు సింహాద్రి గారు
మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్
అలమండ గ్రామం, జామి మండలం
జననం: 19-04-1927, మరణం: 28-02-2021

కుమారులు	- కోడళ్లు
అశోక్‌కుమార్	- సత్యవేణి (లేటు)
రవికుమార్	- వరలక్ష్మి
కుమార్తెలు	- అల్లుళ్లు
సత్యవతి	- బండారు అక్కునాయుడు (లేటు)
ముత్యాలమ్మ	- యర్రా బంగారునాయుడు
రామలమ్మ	- Dr. బండారు అప్పలనాయుడు

మనుమలు - మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

గ్రామస్థాయిలో జనసేన బలోపేతానికి చర్యలు


సభ్యత్వ నమోదుపై జనసేన నాయకులతో సమావేశమైన యలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్

రంపచోడవరం, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతున్నామని, దీనిలో భాగంగానే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలు పెట్టామని యలమంచిలి ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు అరకు పార్లమెంటు ఇన్‌ఛార్జి సుందరపు విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్వీ రెసిడెన్సీలో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. 'జనసేన ఉద్యమి' పేరుతో ఈ నెల 26న ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మార్చి 10 వరకు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదును అధిక సంఖ్యలో చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ నాయకులు కుర్ల రాజశేఖర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాపోలు శ్రీనివాసరావు, నాయకులు సోదె వినోద్‌కుమార్, బొదిరెడ్డి త్రిమూర్తులు, పండా వరలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

తెప్పపై తేలియాడి.. భక్తుల మదిలో ఓలలాడి..

కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని అపర్ణా సమేత నాగేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ కోనేరులో తెప్పోత్సవం అశేష భక్తజనం ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. ఉదయం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష మారేడుపత్రి పూజ నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

దిద్దిన వెంటనే మార్కులు

పది మూల్యాంకనంలో డిజిటల్ విధానం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొస్తోంది. ఈ ఏడాది పదోతరగతి మూల్యాంకనంలో మార్పులు తీసుకొచ్చారు. ఇప్పటివరకు మాన్యువల్ పద్ధతిలో సమాధాన పత్రాలు దిద్దిన మార్కులు లెక్కించి ఆన్‌లైన్‌లోకి ఎక్కించేవారు. ఇప్పుడు పరీక్ష పేపర్లు మూల్యాంకనం చేసిన రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో తొందరగా ఫలితాలు రావడంతో పాటు తప్పులు దొర్లే అవకాశం తగ్గుతుందంటున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్దనే తప్పులను సరిదిద్దే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ సమస్యలు తగ్గించడానికి ఈ విధానం ప్రవేశపెట్టినట్లు చెబుతున్నారు. తలారిసింగి సీఏ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉమ్మడి అల్లూరి జిల్లా వివరాలు ఇలా..

జిల్లా	పరీక్ష కేంద్రాలు	విద్యార్థులు
పోలవరం	28	4,184
అల్లూరి	44	7,804

ఇప్పటివరకు ఇలా..

పదో తరగతి మూల్యాంకనానికి సంబంధించి ఒక్కొక్కరు రోజుకు 40 పేపర్లు దిద్దాలి. మార్కులను లెక్కించి మొదటి పేజీలోని ఓఎంఆర్‌షీట్‌ పూరించాలి. డీఈవో ఏ ప్రత్యేక పర్సి(?) వచ్చాక నమోదు చేసి, మొత్తం మార్కులను మరో కాలమ్‌లో అక్షరాల్లో రాయాలి. అంకెలను పెన్సిల్‌తో బబుల్ చేయాలి. చీఫ్ ఎగ్జామినర్ (సీఈ), ప్రత్యేక సహాయకులు (ఎస్‌ఏ) పరిశీలించి అన్నీ సరిగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాత స్ట్రాంగ్ రూమ్‌కి తరలించేవారు.

ఇప్పుడు కొత్తగా..

ఈ ఏడాది నుంచి తీసుకురానున్న కొత్త విధానం ద్వారా జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. మూల్యాంకనం కేంద్రంలోని సీఈ, ఎస్ఏలకు ట్యాబ్‌లు అందజేస్తారు. మార్కులు వేసిన డాకెట్లను ప్రత్యేక యాప్ ద్వారా స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో మార్కులు నిక్షిప్తం చేస్తారు.

ఏప్రిల్ 4 నుంచి..

మార్చి 16వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. మూల్యాంకనం నిర్వహణకు ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు షెడ్యూలు ఖరారు చేశారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా...

అధికారులకు అవగాహన కల్పిస్తాం

మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్‌మెంట్ అధికారులకు అవగాహన కల్పిస్తాం. ఉపాధ్యాయుల నుంచి ట్యాబ్‌లను సేకరిస్తున్నాం. వ్యక్తిగత యాప్‌లు, ఇతర సమాచారం తొలగించి, లీప్ యాప్‌ను మాత్రమే నిక్షిప్తం చేస్తాం.
– శశికుమార్, అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం

5 ఏళ్లు.. 3 రహదారులు

గత ప్రభుత్వ నిర్వాకంతో నేటికీ పూర్తికాని పనులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలంలోని బోలగొండ నుంచి చుప్పరిపాలెం, చెరువుపాలెం నుంచి మర్రివాడ, బీరంపల్లి నుంచి గొట్లగూడెం వెళ్లేందుకు బీటీ రహదారులను 2019లో వైకాపా ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంతో ఆర్భాటంగా పనులను ప్రారంభించారు. ఆ తర్వాత ఐదేళ్ల పాలన ముగిసినా నిధులు కొరతతో ఆ పనులు నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. దీంతో అత్యవసర సమయాల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెటల్ పరిచి వదిలేశారు..

బోలగొండ-చుప్పరిపాలెం ఐదు కిలోమీటర్ల బీటీ రోడ్డును వేసేందుకు రూ.9 కోట్లు, బీరంపల్లి-గొట్లగూడెం రెండున్నర కిలోమీటర్ల రహదారికి రూ.3.50 కోట్లు, చెరువుపాలెం-మర్రివాడ మూడు కిలోమీటర్ల రహదారికి రూ.2 కోట్ల నిధులను అప్పటి వైకాపా ప్రభుత్వం మంజూరు చేసింది. పంచాయతీరాజ్ (ప్రాజెక్టు) ఇంజినీరింగ్ అధికారులు ఆధ్వర్యంలో ఈ పనులను చేపట్టారు. దీంతో ఉన్న రోడ్లను తవ్వేసి మెటల్ పరిచారు. గిరిజనులంతా వారికి రహదారి సమస్యలు ఇక నుంచి తీరనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఆపనులు నేటికీ పూర్తికాకపోవడంతో మండల కేంద్రాలకు వెళ్లాలన్నా, ఆసుపత్రులకు రావాలన్నా అనేక అవస్థలు పడుతున్నారు.


బోలగొండ-చుప్పరిపాలెం రోడ్డు

ప్రతిపాదనలు పంపించాం..

గతంలో పనులు ప్రారంభించి నిలిచిన రహదారులకు నిధులు మంజూరు చర్యలు చేపట్టాం. ఆయా రోడ్ల పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రతిపాదనలను తయారు చేసి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించాం. నిధులు మంజూరైన వెంటనే రహదారి పనులను చేపడతాం.
– రమేష్, డీఈ పంచాయతీరాజ్, రంపచోడవరం

156 మంది గైర్హాజరు

రంపచోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలో రంపచోడవరం, చింతూరు డివిజన్లలో శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి బోటనీ, హిస్టరీ పరీక్షలు జరిగాయి. 626 మంది విద్యార్థులకు 543 మంది పరీక్షలు రాయగా, 83 మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు. ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి సెకండ్ గ్రూపు సబ్జెక్టుకు 381 మంది విద్యార్థులకు 308 మంది రాశారు. 73 మంది హాజరు కాలేదన్నారు.

పెద్దపులి కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మన్యంలో సంచరిస్తున్న పెద్దపులి కదలికలను ఎప్పటికప్పుడు రేడియోకాలర్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని రంపచోడవరం, ఫోక్సుపేట రేంజ్ అధికారులు ఫిరోజ్, శ్రీనివాసరావు తెలిపారు. పులి సంచారంపై అటవీ అధికారులు రంప, పెద్దకొండ, భీమవరం గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు శుక్రవారం సమావేశాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి భయం చెందవద్దని అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం పెద్దపులి రంపచోడవరం రేంజ్ పరిధి దాటి ఫోక్సుపేట రేంజ్ పరిధిలో సంచరిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సాయంత్రం 6గంటల తర్వాత ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

మాట్లాడుతున్న ఫోక్సుపేట రేంజ్ అధికారి శ్రీనివాసరావు

నమో నారసింహా

కనుల పండువగా రథోత్సవం, కల్యాణం

కోరుకొండ పురవీధుల్లో నరసన్న రథోత్సవం

కోరుకొండ: నమో నారసింహాయ అంటూ భక్తుల జేజేల నడుమ కోరుకొండ నరసన్న కల్యాణోత్సవం, రథోత్సవం శుక్రవారం వైభవంగా సాగాయి. మధ్యాహ్నం జయగంట మోగుతుండగా స్వామి, అమ్మవార్లను రథంపై అధిరోహింపజేశారు. వేలాది మంది భక్తజనం అరటిపళ్లను రథంపై ఉన్న స్వామివారికి సమర్పిస్తూ భక్తిని చాటుకున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం

మారేడుమిల్లి, గుర్తేడు మండలాల్లో నీతిఆయోగ్ అధికారిణి శ్రియనయ్యర్ పర్యటన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలోని లోతట్టు గిరిజన గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో సంతృప్తికరంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని నీతిఆయోగ్ అధికారిణి శ్రియనయ్యర్ తెలిపారు. 'సంపూర్ణత అభియాన్' పథకంలో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో జరుగుతున్న పథకాలు, వాటి అమలు తీరును పరిశీలించడానికి శుక్రవారం ఆమె మారేడుమిల్లి, గుర్తేడు మండలాల్లో పర్యటించారు. ముందుగా పాతకోట పంచాయతీ పులుసుమామిడిలంక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, గుర్తేడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇర్లవాడలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం బోదులూరులోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుట్రవాడ, కూడూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. బాలికలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుతున్నాయా...? ఆహారం ఎలా ఉంటుంది, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ ఎలా ఉంటున్నాయంటూ ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాలను, దస్త్రాలను పరిశీలించారు.

బోదులూరు అంగన్‌వాడీ కేంద్రంలో దస్త్రాలు తనిఖీ చేస్తున్న శ్రియనయ్యర్

ప్రభుత్వ శాఖల సిబ్బందిపై ఆగ్రహం..

గిరిజన గ్రామాల్లోని ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది తీరుపై శ్రియనయ్యర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మారేడుమిల్లిలోని మండల పరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మారేడుమిల్లి ఎంపీడీవోతో పాటు, పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడం, హాజరైన సిబ్బంది సరైన సమాధానాలు ఇవ్వక పోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. సిబ్బందికి కనీస అవగాహన లేదంటూ దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బి.యస్.సి. నర్సింగ్/బి.పి.టి. కు నీట్ యూజీ హాజరు తప్పనిసరి

-సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు

బి.యస్.సి. నర్సింగ్ (4 సం॥రములు)/బి.పి.టి. (5 సం॥రములు)లో కోర్సుకు సంబంధించి 2026 - 2027 సంవత్సరమునకు అడ్మిషన్ పొందగోరు అభ్యర్థులు G.O.M.S. No.26 Govt. of AP/తేది.17-2-2026 ప్రకారం NEET-UG పరీక్షకు హాజరైతే చాలని సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత డి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లకు అనగా NEET-UG ప్రవేశ పరీక్షలో పాల్గొనడం అర్హతగా చేసినట్లు, Qualify అవ్వనవసరం లేదని ఆయన తెలిపారు. బి.యస్.సి. నర్సింగ్ ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న కోర్సు అని, ఈ కోర్సు పూర్తి చేసిన వారు దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. B.Sc. Nursing, BPT కోర్సులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆన్లైన్ ద్వారా ది.08-03-2026 లోపు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్: 62813 81439, రాజమండ్రిలో సంప్రదించాలని కోరారు.

ADVERTISEMENT

బీమా.. జీవితానికి ధీమా

కూనవరం, న్యూస్‌టుడే: కుటుంబంలోని వ్యక్తులను కోల్పోయినప్పుడు ఆర్థిక ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలను ప్రవేశపెట్టింది. దేశంలోని ప్రతి కుటుంబం బీమాలను కలిగి ఉండేలా రూపకల్పన చేశారు. రూ.వేలు ఖర్చు చేసి ప్రైవేట్ సంస్థల వద్ద బీమాలు చేయించుకోలేని బడుగు, బలహీన వర్గాల వారికి కేంద్రం ప్రవేశపెట్టిన బీమాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ప్రమాద, సహజ మరణాలకు సంబంధించి రెండు రకాల బీమాలను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటితో పాటు ఉద్యోగులు ఉద్యోగ విరమణ తరువాత ఎలా పెన్షన్ తీసుకుంటున్నారో.. సామాన్యులు అలానే పెన్షన్ తీసుకునేందుకు వీలుగా ఒక పెన్షన్ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

బీమా పరిహారం పత్రాలను నామినీకి అందిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్

ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన

ఏడాదికి రూ.436 ప్రీమియం చెల్లించి రూ.రెండు లక్షల బీమాను పొందవచ్చు. పద్దెనిమిది నుంచి యాభై ఏళ్లలోపు వారు దీనికి అర్హులు. యాభై ఏళ్ల లోపు ఉండి బీమాలో నమోదైన వ్యక్తి తన బీమాను యాభై అయిదేళ్ల వరకు కొనసాగించవచ్చు. తరువాత వారు అనర్హులుగా మారిపోతారు. అనారోగ్యంతో మృతి చెందినా, ప్రమాదంలో మృతి చెందినా నామినిగా ఉన్న వారి ఖాతాకు దరఖాస్తు చేసిన నలభై రోజులలో రూ.రెండు లక్షలు జమ చేస్తారు.

ప్రధాన మంత్రి సురక్ష యోజన

ఏడాదికి కేవలం రూ.20 చెల్లించి రూ.రెండు లక్షల ప్రమాద బీమాను పొందవచ్చు. పద్దెనిమిది నుంచి 70ఏళ్ల వయసు ఉన్న వారు అర్హులు. కేవలం ప్రమాదాలకు మాత్రమే వర్తిస్తుంది. ప్రమాదం జరిగిన తరువాత బీమా పొందాలంటే పోలీస్ ఎఫ్ఐఆర్ తప్పని సరిగా ఉండాలి. అన్ని ధ్రువపత్రాలు అందిస్తే నలభై రోజుల్లో నామినీ ఖాతాకు బీమా నగదు జమ చేస్తారు.

అటల్ పెన్షన్ యోజన

ఇది పూర్తిగా వృద్ధులు అయిన తరువాత ఆర్థిక సహకారం కోసం ఏర్పాటు చేసిన పథకం. 18 నుంచి 40 ఏళ్లలోపు వారు అర్హులు. వారి వయసుల ప్రాతిపదికన నెలవారీ చెల్లింపులు తీసుకుంటారు. నమోదు అయిన వారు వారి వయసు అరవై ఏళ్ల వరకు చెల్లింపులు చేస్తారు. తరువాత నుంచి నెల వారీగా జీవితకాలం పెన్షన్ అందుతుంది. పథకం పూర్తి అయ్యే నాటికి ఖాతాదారులు కట్టిన సొమ్ముకు అదనంగా సుమారు అయిదు నుంచి ఆరు రెట్లు సొమ్ము లబ్ధి పొందవచ్చు.

మద్దిరాతిగూడెంలో సీఎఫ్‌ఆర్ ల్యాండ్ ఏర్పాటు

దేవీపట్నం, న్యూస్‌టుడే: కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్ (సీఎఫ్ఆర్ ల్యాండ్) ద్వారా మన్యంలో గిరిజనులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సమన్వయ అధికారి ఆర్. హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దేవీపట్నం మండలం మద్దిరాతిగూడెం రామాలయం వద్ద ఆయనతో పాటు రాష్ట్ర ఆర్ఓఎఫ్ఆర్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, సబ్‌డీఎఫ్‌వో అనూష గిరిజనులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మద్దిరాతిగూడెంలో కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్ ఏర్పాటు చేసిందన్నారు. దీంతో గ్రామ పరిధిలోని వెయ్యి ఎకరాల్లో భూమిని గిరిజనులు వివిధ రకాలైన అటవీ ఉత్పత్తులు సీకాయిలు, చింతపండు, కుంకుళ్లు, వెదురు, తదితర పంటలను పండించుకోవచ్చన్నారు. వచ్చే ఆదాయాన్ని గ్రామంలో గిరిజనులంతా సమానంగా తీసుకోవాలన్నారు. ఆప్రాంతంలో అడవులను రక్షించుకునే బాధ్యత వారందరిపై ఉంటుందన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.16లక్షల వరకూ నిధులు మంజూరు అవుతాయన్నారు. ఏపీవో జనరల్ రమణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్‌రాజ్, ఇందుకూరు రేంజ్ అధికారి కొండలరావు, రామరాజు, ఆనంద్, వెంకటరమణ, మోహన్ పాల్గొన్నారు.

పర్యటిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సమన్వయ అధికారి హేమంత్ కుమార్

జీజీహెచ్‌లో ఏ చికిత్సకు ఓపీ ఎప్పుడంటే..!

మసీదు సెంటర్: కాకినాడ ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి(జీజీహెచ్)కి ఉమ్మడి తూర్పుగోదావరితో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి నుంచి రోగులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ప్రతిరోజు సుమారు 2500 మంది ఓపీ, 1500 మంది ఐపీ సేవలు పొందుతుంటారు. సుమారు 24 రకాల విభాగాలకు చెందిన సేవలు ఇక్కడ అందిస్తారు. ప్రతి సోమవారం నుంచి శనివారం వరకూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జీజీహెచ్ ప్రధాన గేటు వద్ద గల ఓపీ కౌంటర్ల వద్ద ఓపీ చీటీలు ఇస్తుంటారు. కొన్ని వ్యాధులకు మాత్రం ప్రత్యేకంగా నిర్దేశించిన రోజుల్లో మాత్రమే ఓపీ చూస్తారు. గమనించి వస్తే సేవలు పొందొచ్చు.

గుండె వ్యాధులు	సోమ, బుధ, శుక్రవారాలు
నరాలు	మంగళ, గురు
న్యూరోసర్జరీ	సోమ, గురు
ప్లాస్టిక్ సర్జరీ	సోమ, గురు
పీడియాట్రిక్స్ సర్జరీ	మంగళ, శుక్ర
యూరాలజీ	బుధ, శని
వృద్ధుల ప్రత్యేక ఓపీ	ప్రతి ఆదివారం (ఉదయం 9 నుంచి 12 గంటలు)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వేసవి దృష్ట్యా ప్రణాళికతో ముందుకు సాగండి

వరరామచంద్రాపురం: వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళికతో ప్రజలకు వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో పుల్లయ్య వైద్యశాల సిబ్బందికి వివరించారు. రేఖపల్లి వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన శుద్ధజల యంత్రం ఎంపీపీ కారం లక్ష్మితో కలిసి, ఆయన ప్రారంభించారు. సర్పంచి సరోజిని, ఎంపీటీసీ పూనెం ప్రదీప్, వైద్యురాలు నీలోఫర్, స్వర్ణలత, పీహెచ్ఎన్ భద్రకాళీ, రత్తయ్య, సత్యనారాయణ, ప్రియాంక, శాంతి, మీన, సత్తిబాబు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

శుద్ధజల యంత్రాన్ని ప్రారంభించిన డీఎంహెచ్‌వో పుల్లయ్య, వైద్యశాల సిబ్బంది

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలని లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఎలా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థుల అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)

సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ అంజనేయులు

యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఖోఖో పురుష విభాగ పోటీలు శుక్రవారం పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ డా. కె.అంజనేయులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని 12 కళాశాలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ...

పురస్కారం అందుకుంటున్న డా.శశి, డా.రాజ్యలక్ష్మి, వినోద్‌కుమార్

ఆర్ఎంసీకి జాతీయస్థాయి అవార్డు

సాంబమూర్తినగర్ (కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల(ఆర్ఎంసీ) ... 2025 సంవత్సరానికి గాను ... అవార్డు అందుకున్నారు. ...

వాడ బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు వాడ బలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల అత్యుత్తమ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వాడ బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, ...) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (01 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9247528829 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

న్యూస్‌టుడే, గొల్లప్రోలు, గాంధీనగర్, కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం

ప్రాజెక్టులు భళా.. బహుమతుల మేళా

విద్యార్థులతో కొత్తకొత్త అంశాలపై ప్రాజెక్టులను తయారు చేయించి ఏటేటా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే సైన్స్ ఫేర్, చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో ప్రదర్శిస్తూ 2016 నుంచి బహుమతులు సాధిస్తున్నారు గొల్లప్రోలు మండలం చెందుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు.

వేదికేదైనా విజయమే..



సైన్స్‌ఫేర్‌లో ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న చెందుర్తి విద్యార్థులు

ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయుడు గోవిందరాజులు

రాష్ట్రస్థాయిలో జరిగిన నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో కోడిగుడ్డు పెంకులతో ఎరువులు తయారు చేసే ప్రాజెక్టును ఉపాధ్యాయుడు గోవిందరాజులు విద్యార్థులతో తయారుచేయించి ప్రదర్శించి ద్వితీయ బహుమతి పొందారు. రాజమహేంద్రవరంలో 'ఈనాడు-శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఇదే అంశానికి ద్వితీయ బహుమతి లభించింది. క్రియ పిల్లల పండగ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇదే ప్రాజెక్టును ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌లలో మొక్కజొన్న దారాల నుంచి పోషకాల సేకరణ అనే ప్రాజెక్టుకు ప్రథమ బహుమతులు పొందారు. పోషక విలువలతో కూడిన గువా లీవ్స్ గ్రీన్‌టీ తయారు చేసే అంశం జాతీయ స్థాయికి ఎంపికై సదరన్ ఇండియా సైన్స్‌ఫేర్‌లోనూ ప్రథమ బహుమతి సాధించారు.

చిన్న రైతులకు బహుళ ప్రయోజనకారి!

చిన్న కమతాల రైతులకు ఉపయుక్తంగా నిలిచే బహుళ ప్రయోజనాల వ్యవసాయ సాగు పరికరాన్ని కాకినాడ గొడారిగుంట పాఠశాల విద్యార్థులు తయారుచేశారు. ఈ ప్రయోగం దక్షిణ భారత సైన్స్ ఫెస్ట్‌లో గుర్తింపు పొందింది. ఈ మిషన్ ద్వారా విత్తనాలు చల్లుకోవడం, చాళ్లు తీయటం, చేను సరిచేసుకోవటం వంటి పనులను రైతే నేరుగా చేసుకోవచ్చు. విత్తనం సైజును బట్టి సీడర్‌ను మార్చుకోవచ్చు. ఎరువులు సైతం చల్లుకోవచ్చు. దీనివల్ల కూలీల ఆదాతో పాటు పని వేగంగా జరుగుతుంది. ఈ ప్రయోగాన్ని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు చంద్రారెడ్డి మార్గదర్శకంలో విద్యార్థులు త్రిపుర, అనుష్క, బిందు, దీపిక రూపొందించారు.

దక్షిణ భారత సైన్స్ ఫెస్ట్‌లో ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న గొడారిగుంట పాఠశాల విద్యార్థినులు, గైడ్ టీచర్ చంద్రారెడ్డి

బరువులు మోసేలా....

సాయి, వంశీ, చిద్విలాస్‌లు తయారు చేసిన లోడ్ కేరియర్ రోవర్

హాస్టల్ నుంచి మెయిన్‌గేటు వద్దకు బరువులను మోసుకురావడానికి ఇబ్బంది పడిన కైట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సాయి, వంశీ, చిద్విలాస్‌లు లోడ్ కేరియర్ రోవర్ ప్రత్యేక వాహనాన్ని తయారు చేశారు. ... దీనిని రూపొందించారు. ...

ఏఐతో వినూత్న బోధన

రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఏఐతో బోధనాంశాన్ని ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయిని భారతి

ఏఐతో వినూత్నంగా విద్యాబోధన చేపట్టవచ్చంటూ గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భారతి ప్రాజెక్ట్ రూపొందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఉపాధ్యాయుల విభాగంలో 'ఏఐ టూల్స్ ఫర్ టీచర్స్' అనే అంశాన్ని ప్రదర్శించారు. జిల్లా స్థాయిలో ఈ ప్రాజెక్టుకు మొదటి బహుమతి లభించడంతోపాటు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక బహుమతితోపాటు పలువురి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు(ఏఐ)వైపు దృష్టి సారించిన నేపథ్యంలో ఏఐ సాధనాలను ఉపయోగించి బోధన కోసం ఉపాధ్యాయులు టీచింగ్ టూల్స్ రూపొందించుకునే అంశాలను ఈ ప్రాజెక్ట్‌లో ప్రధానంగా ప్రదర్శించారు.

వయోజనుల్లో అక్షర వెలుగులు నింపాలి

అక్షర ఆంధ్రా పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేస్తున్న అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. తన విడిది కార్యాలయంలో శుక్రవారం జడ్పీ, డ్వామా, వయోజనవిద్య, డీఆర్‌డీఏ, గణాంక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతా కేంద్రాల్లో విధిగా హాజరు నమోదు చేయాలన్నారు. టీసీఎస్ ద్వారా వీడియో పాఠాలు వివరించాలని సూచించారు అనంతరం జిల్లాలో అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని పరిశీలించిన టీసీఎస్ పరిశీలకులు యాదా రామకృష్ణ వివిధ అంశాలను కలెక్టర్‌కు వివరించారు. జడ్పీ సీఈవో వి.లక్ష్మణరావు, వయోజన విద్య డీడీ పసుపులేటి పోశయ్య, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, డీఆర్‌డీఏ ఏపీడీ జిలాని తదితరులు పాల్గొన్నారు.

నేడు వికసిత్ భారత్ యువ పార్లమెంట్

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకేలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్ -2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, జాతీయ చైతన్యం పెంపొందించడమే ఈ యువ పార్లమెంట్ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మార్చి 2న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మార్చి 2న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాసిస్ సర్వీసెస్(వర్క్ ఫ్రమ్ హోం) కంపెనీలో చాట్ ప్రాసెస్ ఉద్యోగాలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 40 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. డెక్కన్ కెమికల్స్‌లో ట్రైనీ(ప్రొడక్షన్), సీనియర్ కెమిస్టు, జూనియర్ కెమిస్టు ఉద్యోగాలకు బీఎస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులైన 27 ఏళ్లలోపు పురుషులు అర్హులని చెప్పారు.

కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్

- శ్రీప్రకాష్ సినర్జీ విద్యాసంస్థల్లో ప్రారంభం

మాట్లాడుతున్న విజయ్‌ప్రకాష్

తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యాసంస్థలు స్థాపించి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కొత్తగా ఐసీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టామని శ్రీప్రకాష్ సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. గత 49 ఏళ్లలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వచ్చి, తాజాగా 'శ్రీప్రకాష్ సినర్జీ స్కూలు' పేరిట ఐసీఎస్ఈ సిలబస్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీబీఎస్ఈ కరిక్యులంతో ప్రసిద్ధి చెందిన తమ విద్యాసంస్థలు ఇపుడు ఐసీఎస్ఈ కరిక్యులంతో అంతర్జాతీయ మాన్యత కలిగిన విద్యను అందిస్తున్నాయన్నారు. కొత్త సిలబస్ ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు. పూర్వ విద్యార్థులు పలువురు మాట్లాడుతూ.. తాము నేర్చుకున్న సిలబస్ తమ భవిష్యత్తుకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కార్యక్రమంలో తుని, పాయకరావుపేట పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్వర చర్యలతో బాధితులకు సాంత్వన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో బాధితులకు సత్వర వైద్యం అందించడంతో సాంత్వన చేకూరిందని ప్రముఖ నెఫ్రాలజిస్టు, ఎన్టీఆర్ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు అన్నారు. కల్తీ పాల ఘటనలో బాధితులకు సహాయ చర్యలు అందించే ప్రక్రియలో డాక్టర్ రవిరాజును రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. ఆయన ఇప్పటికే పలుమార్లు రాజమహేంద్రవరం వెళ్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అక్కడ వైద్యం అందిస్తున్న వైద్యులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం విశాఖలోని కేజీహెచ్ ఆవరణలో డాక్టర్ రవిరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బాధితుల వైద్య పరీక్షల నివేదికలు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చికిత్స అందించేందుకు మెడికల్ రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఆ ప్రకారమే ముందుకెళ్లడంతో బాధితుల్ని కాపాడగలిగామన్నారు. ముంబయి, ఇతర నగరాల నుంచి విలువైన మందులు, వైద్య సామగ్రిని రప్పించడంలో ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందన్నారు.

కోనసీమ తిరుమలలో వేగంగా అభివృద్ధి పనులు

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వెంకన్న ఆలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకన్న హుండీ ఆదాయం రూ.2.17 కోట్లు రావడం హర్షణీయమన్నారు.

ప్రొఫెసర్ గైర్హాజరుపై విచారణకు ఆదేశం

సాంబమూర్తినగర్: విశాఖపట్నం నుంచి కాకినాడ రంగరాయ వైద్య కళాశాలకు బదిలీ అయిన కార్డియాలజీ ప్రొఫెసర్ డా.ఎం.శ్రీనివాసరావు విధులకు హాజరుకాకపోవడంపై ప్రభుత్వం శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. శ్రీనివాసరావును కాకినాడ ఆర్ఎంసీకి బదిలీ చేసినా వ్యక్తిగత కారణాలతో విధుల్లోకి చేరేందుకు ఆసక్తి చూపలేదు. దీనిపై గైర్హాజరుకు గల కారణాలను 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని ప్రభుత్వ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్: కుటుంబ కలహాలతోపాటు ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన తెలంగాణలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సూరారం ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా రామకృష్ణారావు పేటలోని మునగాల వీధికి చెందిన పప్పు వినోద్ (34) ఉపాధి నిమిత్తం ఆరేళ్ల కిందట హైదరాబాద్ నగరానికి వచ్చాడు. సూరారంలోని ఓ విల్లాస్‌లో కాపలాదారుగా పనిచేస్తూ.. అందులోనే నివసిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోగా.. కొన్నాళ్లకు వారి మధ్య మనస్పర్ధలు తలెత్తాయి. అతడి నుంచి భార్య విడిపోయి మరొకరిని వివాహం చేసుకుంది. దీనికి తోడు అప్పులూ అధికమవడంతో జీవితంపై విరక్తి చెందిన వినోద్. . గురువారం రాత్రి తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599.

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/ Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

బిగ్ ఫ్లాష్ న్యూస్. ప్రతిపాదిత తుని, అన్నవరం ఎయిర్‌పోర్ట్, అన్నవరం 6 లైన్లు రోడ్డుని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ (RERA) KAUDA లే-అవుట్‌లో Open Plots, Simplex Houses, Villas, 80% బ్యాంకు Loan, ఫ్రీ సైట్ విజిట్‌కై. ✆ 96031 94449.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ✆ 92463 63624, jobsimfl@gmail.com

HYDలో క్యాటరింగ్ సంస్థకు హెల్పర్లుగా పనికి భార్యభర్తలు (జీ|| 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి), డ్యూ: 12 గం|| 30/31 రో|| జీతం: 40000+ PF: 2000. రూమ్‌ఫ్రీ. Ph: 78931 97794, 89784 80164.

కాకినాడ, పిఠాపురం, బిక్కవోలులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై|| అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మన్యంవారిపాలెంలో వృద్ధుడు హత్య

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	140-00
రిటైల్ లైవ్	167-00
డ్రెస్డ్	242-00
స్కిన్‌లెస్	276-00

గెడ్డం కన్నయ్య (పాత చిత్రం)

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలం మన్యంవారిపాలెం శివారులో ఓ వృద్ధుడు హత్యకు గురయ్యాడు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ఇంఛార్జి సీఐ సూర్య అప్పారావు.. జగ్గంపేట, కిర్లంపూడి ఎస్సైలు రఘునాథరావు, సతీష్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గెడ్డం కన్నయ్య (80) మృతదేహం శుక్రవారం ఓ రైతుకు చెందిన పత్తి చేనులో కనిపించింది. శరీరంపై ఉన్న గాయాలను బట్టి కన్నయ్య హత్యకు గురైనట్లు నిర్ధారించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. కన్నయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర నేరస్థుడికి పిఠాపురం కోర్టులో శిక్ష

పిఠాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడిని పిఠాపురంలో పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం అతడిని సీఐ శ్రీనివాస్, ఎస్సై మణికుమార్ ఆధ్వర్యంలో కోర్టులో హాజరుపరచగా స్థానిక ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి ఒక్కో కేసులో రెండేళ్ల జైలు, అతడికి సహకరించిన మరో ఆరుగురికి ఒక్కో కేసులో రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సీఐ వివరాల ప్రకారం.. పిఠాపురం పట్టణం, గ్రామీణం, గొల్లప్రోలు, కొత్తపల్లి పోలీసు స్టేషన్లతోపాటు ఇతర స్టేషన్ల పరిధిలో 48 ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు కేసులు నమోదయ్యాయి. ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు సాంకేతికత ఆధారంగా కేసుల దర్యాప్తు ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని ద్వారకానగర్‌కు చెందిన ఎస్.గంగాధర్‌ను ఈ నెల ఒకటో తేదీన అదుపులోకి తీసుకుని విచారించారు. అతని నుంచి 48 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతడికి గతంలో 15 కేసుల్లో శిక్ష పడింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కోర్టులో హాజరుపరచగా 22 కేసుల్లో నేరం నిరూపితం కావడంతో శిక్ష విధించారు. అతడికి సహకరించిన వివిధ ప్రాంతాలకు చెందిన ఆనంద్‌కుమార్, సత్తిబాబు, వీరబాబు, చక్రయ్య, లక్ష్మణరావు, నాగసత్యనారాయణలకు జరిమానా విధించారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

సరదాగా చిత్రాలు తీసుకుందామని వెళ్లి..

- జడేరు కూడలిలో అదుపుతప్పి పల్టీకొట్టిన కారు
- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

ప్రమాదానికి గురై ధ్వంసమైన కారు

మృతుడు రోహిత్ (పాతచిత్రం)

గంగవరం, న్యూస్‌టుడే: అతి వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టి ఒకరు మృతిచెందగా, ముగ్గురు తీవ్రగాయాలైన ఘటన పోలవరం జిల్లా గంగవరం మండలం జడేరు జంక్షన్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. గంగవరం ఎస్సై ఎస్.వెంకయ్య వివరాల ప్రకారం.. అడ్డతీగల గ్రామానికి చెందిన నలుగురు యువకులు సరదాగా నూతన జాతీయ రహదారి 516-ఈ లో స్వీయచిత్రాలు దిగేందుకు కారులో బయలుదేరారు. గంగవరం మండలంలోని జడేరు జంక్షన్‌కి వచ్చేసరికి అతివేగం కారణంగా కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న బండరాళ్లను ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న సిద్ధా రోహిత్(18) అక్కడికక్కడే మృతిచెందాడు. మల్లువలస గౌతమ్, ఎస్.కె.రకీబ్, కొమ్మోజి రమేష్‌లకు గాయాలయ్యాయి. ఆసమయంలో విధులు ముగించుకుని వస్తున్న అడ్డతీగల వైద్యాధికారిణి వై.దీప్తిప్రియాంక, జడ్డంగి వైద్యాధికారిణి పావని క్షతగాత్రులకు సీపీఆర్ చేసి.. ప్రథమచికిత్స అందించి అడ్డతీగల సామాజిక ఆరోగ్యకేంద్రానికి 108లో తీసుకెళ్లారు. తీవ్రగాయాలైన ఎం.గౌతమ్, ఎస్.కె.రకీబ్‌లను మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ★ మృతుడి తండ్రి దుచ్చర్తి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

భార్య హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణంలోని సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2011లో భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి శుక్రవారం జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానాను కాకినాడ మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది విధించారు. సర్పవరం సీఐ పెద్దిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కె.గంగవరం మండలం కోట గ్రామానికి చెందిన అనసూరి వెంకటరమణ తన భార్యను హత్యచేసినట్లు నిరూపణ కావడంతో నిందితుడికి ఈ శిక్ష పడింది.

(c) eenadu

భూగర్భ జలాల రక్షణకు ఇంకుడు గుంతలు

ఇంకుడు గుంత వద్ద గ్రామస్థులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అంతకంతకూ పెరిగిపోతున్న భూతాపాన్ని అదుపు చేసి, భూగర్భ జలాలను పెంచడానికి ప్రతి ఇంటి చేతి పంపులకు ఇంకుడు గుంతలు తీయించాలని ఏఎస్‌డీఎస్ దివ్యాంగుల సమన్వయకర్త రవి గ్రామస్థులకు వివరించారు. టేకులూరులో ఏఎస్‌డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం చేతి పంపులు, కొళాయిల వద్ద గ్రామస్థుల శ్రమదానంతో ఇంకుడు గుంతలు తవ్వారు. వారందరికీ వివిధ రకాల నిత్యావసరాల కిట్లను ఉచితంగా ఆయన అందజేశారు. కథల భూమి రెడ్డి, నాగార్జున రెడ్డి, సుగ్గిరెడ్డి పాల్గొన్నారు.

వేగంకన్నా.. ప్రాణం మిన్న

వీఆర్‌పురంలో అవగాహన కల్పిస్తున్న పోలీస్ బృందం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వేగంగా వెళ్లడం కంటే, మన ప్రాణాలను కాపాడుకోవడం ప్రధానమని స్థానిక పోలీస్ సిబ్బంది వీఆర్‌పురం గ్రామస్థులకు వివరించారు. మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత కార్యక్రమంలో వారు మాట్లాడారు. అందరూ వాహనాల దస్త్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇటీవల మైనర్లు ద్విచక్రవాహనాల ప్రమాదంలో ఎక్కువగా మరణిస్తున్నారని, కుటుంబ సభ్యులు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ధారాలమ్మ తల్లికి విశేష పూజలు

దర్శించుకుంటున్న జెన్‌కో ఉన్నతాధికారులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్‌లో ఇటీవల ప్రమాదాలు చోటు చేసుకోవడంతో జెన్‌కో ఉన్నతాధికారులు, ఉద్యోగులు పొల్లూరు ధారాలమ్మ తల్లికి శుక్రవారం విశేష పూజలు చేశారు. పొల్లూరు ప్రాజెక్టులో ఉన్నతాధికారులు, కార్మికులంతా హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు. ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు, ఓఅండ్ఎం ఎస్‌ఈ చిన కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, టెక్నికల్ డీఈ వరప్రసాద్, సివిల్ ఏడీఈ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

రేలా ఆదివాసీ జట్టుదే విజయం

ప్రవీణ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న తెదేపా నాయకుడు శివ

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం పోలీస్ మైదానంలో నిర్వహిస్తున్న కేపీఎల్ టీ20 క్రికెట్ పోటీల్లో శుక్రవారం రేలా ఆదివాసీ, కూనవరం కింగ్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన రేలా ఆదివాసీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. నిర్దేశించిన లక్ష్య ఛేదనలో కూనవరం కింగ్స్ 17.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటై ఓటమి చవిచూసింది. 48 పరుగులు చేసి, మూడు వికెట్లు తీసి సత్తా చాటిన రేలా ఆటగాడు ప్రవీణ్‌కు తెదేపా నాయకుడు శివ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి మండలం బోదులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రోగులతో పాటు, ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండడంతో రాత్రుళ్లు పాములు, విష పురుగుల భయం వెంటాడుతోంది. - వీరవల్లి రమణారావు, స్థానికుడు

సమాధానం: ప్రహరీ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాం. - డాక్టర్ పవన్, బోదులూరు వైద్యాధికారి

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

పాపికొండలకు తగ్గిన పర్యాటకులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల విహారయాత్రకు పర్యాటకుల సంఖ్య క్రమంగా తగ్గింది. శనివారం గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి రెండు బోట్లలో 114 మంది పర్యాటకులు పాపికొండల అందాలను తిలకించడానికి వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా రోజుకి రెండు నుంచి మూడు బోట్లు వరకూ మాత్రమే విహార యాత్రకు వెళ్తున్నారని నిర్వాహకులు తెలిపారు. మళ్లీ పాఠశాలలకు సెలవులు వచ్చే వరకూ ఇదే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. వారంలో ఆదివారం మాత్రమే కొన్ని బోట్లు వెళ్తున్నాయన్నారు.

పర్యాటక పార్కు ఏర్పాటుకు కృషిచేయాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగిలోని ఉరక జలపాతం వద్ద పర్యాటక పార్కు ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిని తెదేపా సీనియర్ నాయకుడు తాతారావు కోరారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆమెను కలిశారు. పార్కు నిర్మాణానికి రూ.93 లక్షల వ్యయం అవుతుందని ఇంజినీర్లతో రూపొందించిన నివేదికను ఆమెకు అందజేశారు. మండలంలోని చెరువుకొమ్ము పాలెం నుంచి జె.అన్నవరం వరకు తారు రహదారిని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత మంత్రులకు నివేదించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, జడ్డంగి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు వీరబాబు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

అందరికి పింఛన్లు అందజేయాలి

వరరామచంద్రాపురం: నిర్దేశించిన విధంగా ప్రతి కార్యదర్శి లబ్ధిదారులకు పింఛన్లు అందజేయాలని ఎంపీడీవో ఇమ్మానుయేల్ ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పింఛన్ల పంపిణీ, ఇంటి పన్నుల వసూలు, పీ-4 కార్యక్రమాలు, ఐవీఆర్ఎస్ గవర్నమెంట్ కాల్స్‌కు ఎలా స్పందించాలో పలు సూచనలు చేశారు.

నిరుపయోగంగా రక్షిత మంచినీటి పథకం

గంగవరం, న్యూస్‌టుడే: సుమారు రెండు దశాబ్దాల క్రితం మన్యంలోని గిరిజనులకు రక్షిత మంచినీటి సరఫరా చేసిన సత్య సాయిబాబు తాగునీటి పథకం ప్రస్తుతం అధ్వానంగా మారింది. గత అయిదేళ్లుగా రంపచోడవరం డివిజన్‌లో ఉన్న ఈ పథకం నిర్వహణ మరీ దారుణంగా ఉంది. జీసీసీ గ్రామాల్లో నీటి సరఫరా చేయడంలేదని పలువురు వాపోతున్నారు. పనిచేస్తున్న కార్మికులకు గత కొన్నేళ్లుగా సకాలంలో జీతాలు అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లాలో ఒక్క మారేడుమిల్లి మండలంలో మాత్రమే ఈ పథకం అరకొరగా పని చేస్తుందని పలువురు ఉద్యోగులు, ప్రజలు వాపోతున్నారు. అయితే దీన్ని సక్రమంగా నిర్వహించాల్సిన సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, గుత్తేదారులు నిర్వహణను గాలికొదిలేశారు. నిధులు మార్చుకోవడానికి తప్ప ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

జాతీయ రహదారి పనుల్లో...

ఇటీవల జాతీయ రహదారి 516-ఈ పనుల్లో భాగంగా రంపచోడవరం మండలంలోని ఐ.పోలవరం నుంచి గంగవరం వరకు పైప్‌లైన్ పూర్తిగా ధ్వంసం కావడంతో ఆయా ట్యాంకుల పంపు హౌస్‌లు నిరుపయోగంగా మారాయి. ఇదే తరహాలో రంపచోడవరం మండలంలోని ఉసిరి

ఉసిరిజొన్నలులో పంపు హౌస్

జొన్నలు, గంగవరం మండలంలోని గంగవరం సత్యసాయి రక్షిత మంచినీటి పథకం పంపు హౌస్‌లు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గుత్తేదారులు స్పందించి గ్రామాల్లో తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.

ఎత్తుకు పైఎత్తు.. గంజాయితో చిత్తు

పోలీసుల కళ్లుగప్పి రవాణా

చింతపల్లి, న్యూస్‌టుడే

అల్లూరి జిల్లాలో గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని పోలీసు ఉన్నతాధికారులు ఇటీవల ప్రకటించారు. కానీ ఒడిశా నుంచి సరిహద్దులు దాటి అల్లూరి, అనకాపల్లి జిల్లాల మీదుగా గంజాయి రవాణా జరుగుతోంది. ఈ క్రమంలో తనిఖీల్లో పోలీసులకు సరకు పట్టుబడుతోంది. మన్యంలో సాగు లేకున్నా.. ఒడిశాలో పండే గంజాయి పలు మార్గాల్లో పొరుగు రాష్ట్రాలకు తరలుతోంది. ఇటీవల కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలుచోట్ల పట్టుబడిన ఘటనలున్నాయి.

■ ఉమ్మడి విశాఖ జిల్లాగా ఉన్నప్పుడు ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల సమస్య అధికంగా ఉండేది. కాలక్రమంలో మావోయిస్టుల సంఖ్య తగ్గి వారి ఉనికే లేకుండా

సరిహద్దు ఆవల సాగవుతున్న గంజాయి

పోయింది. ఇప్పుడు గంజాయి అంతకుమించిన సమస్యగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు.. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు అల్లూరి జిల్లాతో ముడిపడి ఉంటున్నాయి. ఒడిశాలో సాగయ్యే గంజాయిని సరిహద్దులు దాటించి మైదాన ప్రాంతాలకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో రోజూ ఎక్కడో ఒక చోట నిందితులు పట్టుబడుతున్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తోటలను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. జిల్లాలో సాగు లేనప్పటికీ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు.

విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి కేసులు ఇలా..
(2024 జూన్ నుంచి 2026 జనవరి వరకు)

● నమోదైన కేసులు	: 976
● అరెస్టయిన వారు	: 2,405
● అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు	: 24
● పట్టుబడిన సరకు	: 55,346 కేజీలు
● సీజ్ చేసిన వాహనాలు	: 685
● ఆస్తుల జప్తు	: రూ. 9.19 కోట్లు

■ అడ్డదారుల్లో రవాణా: జిల్లాలో మావోయిస్టు సమస్య పూర్తిగా తగ్గడంతో పోలీసు యంత్రాంగం గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారిస్తున్నారు. 24 గంటలూ విడతల వారీగా తనిఖీలు చేస్తున్నారు. రాత్రి వేళల్లోనూ గస్తీ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే గంజాయిని తరలిస్తూ నిందితులు పట్టుబడుతున్నారు. పోలీసుల దృష్టంతా ప్రధాన రహదారులు, ముఖ్యమైన మార్గాలపై ఉండటంతో స్మగ్లర్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసుల నిఘా, రాకపోకలు లేని ప్రాంతాలు, మార్గాలను రవాణాకు ఎంచుకుంటున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సమాచార, వేగు వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పోలీసుల రాకను ముందుగానే పసిగట్టి అక్కడి నుంచి జారుకుంటున్నారు. పోలీసులూ రూటు మార్చి డ్రోన్ల సాయంతో అక్రమ మార్గాలపై నిఘా పెడుతున్నారు. స్మగ్లర్ల మాటలు నమ్మి, వారిచ్చే డబ్బుకు ఆశపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా గిరిజన యువతకు సూచిస్తున్నారు.

క్రీడల్లో మారేడుమిల్లి పీడీ ప్రతిభ

గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య చేతుల మీదుగా పతకాలు అందుకుంటున్న పీడీ సుదర్శన్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పోలవరం జిల్లాలో నిర్వహించిన వ్యాయామోపాధ్యాయుల క్రీడల్లో మారేడుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన పీడీ సుదర్శన్ సత్తా చాటారు. ఈనెల 23-25 వరకు రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని పాఠశాలల పీడీలు, పీఈటీలకు 'సెమినార్ అండ్ స్పోర్ట్స్ మీట్‌'ను నిర్వహించారు. చింతూరు మండలంలోని నరసింహాపురం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న పీడీ సుదర్శన్ 45+ కేటగిరీలో 200 మీటర్ల నడక, జావెలిన్ త్రో పోటీల్లో స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేతగా, వాలీబాల్‌లో రన్నరప్‌గా నిలిచి బహుమతులను సొంతం చేసుకున్నారు. రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మంగదయ్య చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఆయన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విజేతలతో ఎస్సై, ప్రిన్సిపల్, సంస్థ కార్యదర్శి గోపాల్

జంతుహింస నివారణ చట్టంపై అవగాహన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జంతుహింస నివారణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజవొమ్మంగి ఎస్సై టి.శివకుమార్ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం యానిమల్ రెస్క్యూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ఈ చట్టం కింద జంతువులను హింసించడం, నిర్లక్ష్యం చేయడం, ఆకలితో అలమటించడం, అనారోగ్యంతో ఉన్నా పని చేయించడం నేరమన్నారు. స్థానిక బాలికల, బాలుర ఆశ్రమ పాఠశాలలు, జడ్పీ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలలకు చెందిన 88 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో దుర్గాప్రసాద్, నిఖిత, బాల హర్షిత, జూనియర్స్ విభాగంలో ప్రసన్న దుర్గా గౌరీ, అనిత ప్రియ, సాయి చంద్రికలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఎస్సై టి.శివకుమార్, ప్రిన్సిపల్ ఎస్.సత్యవేణి, సంస్థ కార్యదర్శి గోపాల్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఎండిన చెట్టు... పట్టించుకుంటే ఒట్టు

మారేడుమిల్లి మండలం చట్లవాడ పంచాయతీ పరిధిలోని బోదులూరులో రహదారి పక్కన గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల, రైతు సేవా కేంద్రం, గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటన్నింటి మధ్యలో ఉన్న పెద్ద చెట్టు ప్రస్తుతం పూర్తిగా ఎండిపోయి, ఎప్పుడు కూలిపోతుందో తెలియని ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఎటు పడినా తీవ్రమైన నష్టంతో పాటు, ప్రజల ప్రాణాలకు హాని కలిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు చెట్టును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

బాటసారుల దప్పిక తీర్చరూ..!

కూనవరం మండలం కూటూరు బస్టాండ్ సమీపంలోని చేతి పంపు మరమ్మతులకు గురవడంతో బాటసారులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే పీహెచ్‌సీ ఉండడంతో నిత్యం ఈ మార్గంలో వందల మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. మరమ్మతులకు గురై చాలాకాలమైనా ఎవరూ పట్టించుకోడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు మరమ్మతులు చేయించాలని, సాధ్యం కాకుంటే కొత్త పంపును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కూనవరం

రహదారిపై గుంతలు.. ప్రయాణికులకు పాట్లు

మారేడుమిల్లి నుంచి బొడ్లంక మీదుగా గుర్తేడు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఇటీవలే ఈ రహదారిని తారు రోడ్డుగా నిర్మించినప్పటికీ, మధ్యలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం కొన్ని భాగాలను వదిలేశారు. దీంతో బొడ్లంక సమీపంలోని పెళ్లి రేవువాగు వద్ద పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీరు నిండిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే వారిలో ఎక్కువగా ద్విచక్రవాహనదారులు ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

వేగ నియంత్రికల ఏర్పాటుకు వినతి

కూనవరం, వీఆర్ పురం ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాల, ప్రయివేటు పాఠశాలల సముదాయం వద్ద వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరుతూ విజయ సాధన పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం అధికారులకు వినతి పత్రం అందించారు. వాహనాలు వేగంగా వెళ్లడంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కూనవరం కార్యదర్శి ఖాజా మొయిద్దీన్, తహసీల్దార్ ధర్మేంద్ర, ఎంపీడీవో ఆశీర్వాదంలకు సమస్యను వివరించారు. – న్యూస్‌టుడే, కూనవరం

ఇచ్చిన హామీలు అమలుచేయాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.నిర్మల, ఎస్.రాజేశ్వరి డిమాండ్ చేశారు. స్థానిక ఐటీడీఏ ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం కింద నెలకు రూ.26వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కారం రామలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో ఇమ్మానుయేల్, ఎంపీపీ కారం లక్ష్మి కార్యదర్శులకు సూచించారు. రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో మంజూరైన పనులు, ప్రతిపాదనలు చేయాల్సిన పనుల వివరాలు, పారిశుద్ధ్యం, వీధి లైట్లు తదితర విషయాలపై చర్చించారు. గత ప్రభుత్వం హయాంలో నిలిచిన అభివృద్ధి పనులు, వాటిని ఎలా పూర్తి చేయాలనే అంశాలపై ఎంపీడీవో ఉన్నతాధికారులతో చర్చిస్తానన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శుక్రవారం సందర్శించి పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో బాగా చదువుకుని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యమైన అంశాలను పునశ్చరణ చేసుకుని, సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

ఎటపాక, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి విలువైందని, అంకిత భావంతో పనిచేస్తేనే సంతృప్తి కలుగుతుందని, ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు కొప్పుల వెంకట శ్రీనివాసరావు అన్నారు. గౌరీదేవిపేటలోని జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఉపాధ్యాయుడిగా 42 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది శుక్రవారం ప్రత్యేక సన్మానం నిర్వహించారు. పాఠశాల సిబ్బంది ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిట్టి బుర్రలు.. గట్టి ఆవిష్కరణలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. అందుకు తగ్గట్లుగా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సైన్స్‌పై ఉన్న ఆసక్తితో కొత్తగా ఆలోచిస్తున్నారు. పీజీటీ రాజేశ్వరి, సైన్సు ఉపాధ్యాయులు సోనియా జార్జి, గీత, రవి ఆధ్వర్యంలో పలు రకాల ప్రాజెక్టును తయారుచేస్తూ ప్రతిభ కనబరుస్తున్నారు.

యంత్రంతో డ్రెయినేజీ శుభ్రం

ఇంటి పరిసరాల్లో ఉన్న డ్రెయినేజీల్లో చెత్త పేరుకుపోతే ఆ దుర్వాసన స్థానికులకు ఇబ్బంది కలిగిస్తుంది. దోమలకు నిలయంగా మారి అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు సంభవిస్తాయి. డ్రెయినేజీలో ఉన్న చెత్తను యంత్రపరికరాలతో ఏవిధంగా తొలగించాలి అనే వివరాలతో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును శుక్రవారం రంపచోడవరం డైట్ కళాశాలలో ప్రదర్శించారు.

- వీకా మౌనిక, జర్తా దుర్గాభవాని, కోసు రామకృష్ణ, డైట్ కళాశాల, రంపచోడవరం

కృత్రిమ డయాలసిస్

మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైన అవయవాలు. నేటి రోజుల్లో కిడ్నీ సమస్యలు చాలా ఎక్కువగా పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పోర్టబుల్ డయాలిసిస్ యంత్రం ఉంటే రోగులు ఇంటి వద్దే డయాలసిస్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో వైద్య ఖర్చు కూడా తగ్గుతుంది. సులభంగా ఇది రక్తాన్ని యంత్రం ద్వారా శుభ్రపరచి తిరిగి శరీరానికి పంపిస్తుంది. ప్రాణాలను రక్షిస్తుంది.

- ఉదయశ్రీ, ప్రియదర్శిని, చంద్రిక ప్రియ (9వ తరగతి)

వ్యర్థాల నుంచి విద్యుత్తు

మన ఇళ్లల్లో, పాఠశాలల్లో, పరిశ్రమల్లో రోజూ చాలా వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. వీటిని సక్రమంగా నిర్వహించకపోతే పర్యావరణం కాలుష్యమవుతుంది. ఈ వ్యర్థాలను సరైన పద్ధతిలో వినియోగిస్తే విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. దీనినే వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి (వేస్ట్ టు ఎలక్ట్రిసిటీ) అంటారు. దీంతో వ్యర్థాలు తగ్గించి పర్యావరణాన్ని రక్షించవచ్చు.

- దీక్షిత, ఇందుమతి, వెంకట (9వ తరగతి)

తాళ్లపాలెంలో దూడపై పెద్దపులి దాడి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం బందపల్లి పంచాయతీ తాళ్లపాలెం అటవీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి పెద్దపులి ఓఆవుదూడపై దాడి చేసి చంపేసింది. గురువారం పెద్దకొండ గ్రామంలోని ఓ ఆవు, దూడలపై దాడిచేసిన సంగతి తెలిసిందే. పులిసంచారంతో తాళ్లపాలెం గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఆరు దాటిన తర్వాత ఎవరూ బయటికి రావొద్దని ప్రజలకు అధికారులు సూచనలు చేశారు.

వైభవంగా వెంకన్న వార్షిక కల్యాణం

నక్కపల్లి, న్యూస్‌టుడే: అందరి నోటా గోవిందా అన్న పలుకే.. అందరి అడుగులు ఉపమాక వైపే.. అందరి చూపులు కలియుగ దైవం మీదనే. . అశేష భక్తజనం వెల్లువలా తరలిరాగా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున మూడు గంటలకు కొండపై నిజరూపానికి ప్రత్యేక పూజల తర్వాత భక్తులకు దర్శనాలు మొదలయ్యాయి. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేయడం మేలు చేసింది. మొత్తం లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. మరోవైపు కొండమీదకు వెళ్లే మెట్లమార్గం ఇసుకవేస్తే రాలనంతగా మారింది. మధ్యాహ్నం ధ్వజారోహణ నిర్వహించారు. హోం మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

డోలీలో నిండు గర్భిణి తరలింపు

డోలీలో తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు

పాడేరు: నెలలు నిండి పురిటినొప్పులు ప్రారంభంకావడంతో గర్భిణిని డోలీలో ఆసుపత్రికి తీసుకొచ్చిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీలో వరంకూర గ్రామం కొండపై ఉంది. రోడ్డు సదుపాయం లేకపోవడంతో కొండపై నుంచి గర్భిణిని డోలీలో వనుగుపల్లి వరకు తీసుకువచ్చి అక్కడ నుంచి 108 వాహనంలో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గర్భిణి కుటుంబసభ్యులు, గ్రామస్థులు కోరారు.

ఇంటి వద్దే ఆధార్ మార్పులు

అనంతగిరి, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉంటే ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, డౌన్‌లోడ్, ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఆధార్ యాప్‌తో చిటికెలో పనులన్నీ పూర్తి చేయవచ్చు. స్మార్ట్ ఫోన్ ఉంటే ఎవరికి వారే ఆధార్ సేవలు పొందవచ్చు. ఫోన్‌లో యాప్ తెరవగానే ఆధార్ కార్డు కనిపిస్తుంది. చిటికెలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

★ చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్లి ఆధార్ అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తికాగానే యాప్ ఓపెన్ అవుతుంది. ఆధార్ సంఖ్యను నమోదు చేసి ఓటీపీ, ముఖ చిత్రం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. ఇది పూర్తి కాగానే యాప్ భద్రత దృష్ట్యా ఆరు నంబర్ల పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్ కార్డు కనిపిస్తుంది. కార్డు కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి.

★ సర్వీసు పేజీ తెరవగానే ఫోన్ నంబరు అప్‌డేట్, చిరునామా అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిలో కావాల్సింది ఎంపిక చేసుకుని చరవాణి నంబరు, చిరునామా అప్‌డేట్ చేసుకోవచ్చు. మీతోపాటుగా మీ కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలనూ నవీకరణ చేసుకోవచ్చు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం
శనివారం 28 ఫిబ్రవరి 2026

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

పవిత్ర రంజాన్ మాసం రెండో శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా, హాఫీజ్‌లు రంజాన్ నెల విశిష్టతపై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఆయా మసీదుల ఆవరణలో పేదలకు దానధర్మాలు చేశారు. పొదిలి పట్టణంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, పొదిలి

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శని సా.6-24
సహరీ : ఆది ఉ.5-07

14 నెలలు... 18 మరణాలు

• పామూరు పరిసరాల్లో పెరుగుతున్న ప్రమాదాలు

జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో పామూరు ఒకటి. ఇటు కనిగిరి వైపు నుంచి వచ్చే ఎన్‌హెచ్-565... అటు కందుకూరు వైపు నుంచి వచ్చే జాతీయ రహదారి 167బీ ఇక్కడే కలుస్తాయి. ఓ విధంగా చెప్పాలంటే ఈ ప్రాంతానికి రాజమార్గాలే రింగ్ రోడ్లలా ఉన్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా... తగిన రక్షణ చర్యలు లేక ప్రస్తుతం ఇవే ప్రమాద హేతువులుగా మారాయి. గత 14 నెలల్లో ఇక్కడ చోటు చేసుకున్న దుర్ఘటనల్లో ఏకంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. - న్యూస్‌టుడే - పామూరు

జాతీయ రహదారులు కలిసే చోట పరిస్థితి ఇది

- 24 — గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు చోటుచేసుకున్న ప్రమాదాలు
- 18 — దుర్ఘటనల్లో మృతి చెందిన వారు
- 42 — క్షతగాత్రులైన వారు

ప్రమాదకర ప్రాంతాలివే

- 565, 167బీ జాతీయ రహదారులు కలిసే కూడలిలో ఎటునుంచి ఏ వాహనం వస్తుందో, ఎటువైపు మలుపు తిరుగుతుందో తెలియక గందరగోళం నెలకొంటోంది. ఇక్కడ వాహనాల నియంత్రణ దిశగా కనీస చర్యలు లేక ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది.
- గోపాలపురం నుంచి మెట్రావులపాడు వెళ్లే దారిలోని కీలక మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేక వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పుతున్నాయి.
- నుచ్చుపొద పెట్రోలు బంక్ పరిసరాల్లో ఎటువంటి సంజ్ఞలు లేకుండా ఒక్కసారిగా వేగం తగ్గించి... లోపలకు, బయటకు వాహనాలు మలుపు తిరుగుతున్నాయి.
- భూమిరెడ్డిపల్లి నుంచి రావిగుంటపల్లి టోల్‌ప్లాజా వరకు... రహదారిలో ఎటువంటి అవరోధాలు లేకపోవడంతో అతి వేగం, ఓవర్‌టేక్ చేయడం కారణంగా దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.
- అనుసంధాన మార్గాల నుంచి హైవే పైకి ఒక్కసారిగా వాహనాలు వచ్చేస్తున్నాయి.

తక్షణ చర్యలు అవసరం

- రెండు హైవేలు కలిసే చోట ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించాలి.
- భూమిరెడ్డిపల్లి నుంచి టోల్‌ప్లాజా మధ్య వాహనాల వేగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.
- రహదారి మలుపుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (01 మార్చి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలపైనే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థైర్యాన్ని నింపేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత పదో తరగతి పరీక్షల్లో నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తి నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుపెట్టుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఒంగోలు గిత్తను కాపాడుకుందాం!

● రైతులకు పశువైద్యాధికారుల అవగాహన ● పశు సంవర్ధకశాఖ ప్రణాళిక

ఒంగోలు జాతి వృషభ రాజాలకు పుట్టిన గడ్డపై పూర్వ వైభవం తీసుకొస్తే... ఈ జాతిని తరువాత తరాలవారికి అందించినట్లే.. నానాటికి తగ్గిపోతున్న ఈ జాతి పశువులను సంరక్షణకు పశు సంవర్ధకశాఖ అధికారులు ఆలస్యంగానైనా కళ్లు తెరిచారు. పశు వైద్యులు తమ పరిధిలో కనీసం ఒక రైతు అయినా వీటిని పెంచుకునే విధంగా ప్రణాళిక రూపొందించారు.

- ఈనాడు, ఒంగోలు

అధికారులకు ఒంగోలు గిత్తల ప్రాశస్త్యం వివరిస్తున్న నాటి పశుపోషకుడు చలమయ్య

గతంలో ఒంగోలు జాతి ఎద్దులను అరక దున్నేందుకు, పండిన పంటను ఇంటికి చేర్చేందుకు వినియోగించేవారు. వ్యవసాయ యాంత్రీకరణతో వాటి ప్రాధాన్యం తగ్గిపోయింది. వీటిని పెంచేవారు తగ్గిపోవడంతో దేశవాళి రకమైన ఈ రకం పశువులు తగ్గిపోతున్నాయి. ఇప్పుడిప్పుడు నాటు ఆవు పాలకు డిమాండు పెరుగుతుండడం, ప్రకృతి సేద్యానికి సంబంధించి గోమూత్రం, పేడకు డిమాండు పెరగడంతో ఆవుల పెంపకానికి మొగ్గు చూపుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఒక్కో పశువైద్యుడు తన పరిధిలో ఒక పాడి రైతును ఎంపిక చేసుకుని ఈ రకం కోడెలు గానీ, పెయ్యలు గానీ పెంచుకుంటే ఎలాంటి ప్రయోజనాలుంటాయో తెలియజేయజేసే కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు.

ప్రయోజనాలు తెలియజేసి...

జెర్సీ, హెచ్‌ఎఫ్ రకాలను ప్రస్తుతం పాలు కోసం పెంచుతున్నారు. అవి మూడు, నాలుగు ఈతలు తరువాత పాలు ఇచ్చే పరిస్థితి ఉండదు. అదే ఒంగోలు జాతి ఆవులు 15 ఏళ్ల పాటు పాలు ఇస్తాయి. నెయ్యికి అత్యధిక ధర లభిస్తుంది. ఒంగోలు జాతి దూడలను ఉత్పత్తి చేసే చదలవాడ పశు క్షేత్రాన్ని పశు వైద్యాధికారులు శ్రీనివాసరావు, జయచంద్రా, మురళీకృష్ణ పరిశీలించారు. ఉత్పత్తి, వీటి పెంపకంపై పశు క్షేత్రం పర్యవేక్షకులు రవి వారికి వివరించారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తాం

ఒంగోలు జాతి పశువులు అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో వైద్యాధికారులతో అవగాహన సదస్సు నిర్వహించాం. ప్రతి పశువైద్యుడు తమ పరిధిలో ఒక రైతు వీటిని పెంచుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆలోచన చేస్తున్నాం.

- శ్రీనివాసరావు, ఈవో, పశు అభివృద్ధి సంస్థ

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

అంగన్‌వాడీలపై చిన్నచూపు తగదు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలపై మార్చి 2న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ వద్ద వరసగా మూడో రోజైన శుక్రవారం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల విషయంలో చిన్నచూపు చూస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె. రమాదేవి మాట్లాడుతూ.. వేతనాల పెంపుతోపాటు హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాలతి, వెంకటేశ్వర్లు, గీత, టి. రాము, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్నాం..
ఓట్లేస్తారని వదిలేయొద్దు!

● ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు

ఈనాడు, ఒంగోలు



దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు సాకారం చేస్తున్నాం.. మార్కాపురం జిల్లా ప్రకటించాం.. రాయలసీమ జిల్లాలతో పాటు మీ ప్రాంతాలను ఉద్యాన పంటల ప్రధాన కేంద్రం (హబ్)గా ఎంపిక చేశాం.. ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం.. రాబోయే ఎన్నికల్లో గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సూచించారు. అన్ని వర్గాలను ఆకర్షించేందుకు క్షేత్రస్థాయిలో ముందుకు కదలాలని ఉద్బోధించారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అభివృద్ధి పనులు, నియోజకవర్గాల వారీగా ప్రధాన సమస్యలను కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సీఎంకు నివేదించారు. జిల్లాలో సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయి.. పరిష్కారం ఎలాగనే దానిపై చర్చకు వచ్చాయి. అభివృద్ధి పనులు కొనసాగించాలని, బాధ్యతలు చేపట్టి కొద్ది నెలలే అయినందున, ఇప్పుడున్న పరిస్థితులను మార్చాలని, మెరుగ్గా పని చేయాలని కలెక్టర్, ఎస్పీకి ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్నాం కదా.. అని కూర్చోవద్దు.. తెదేపాకు కొంచెం దూరంగా ఉన్న వర్గాలు కూడా మనకు చేరువయ్యేలా చూడండి.. ప్రధానంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ఒకటి, రెండు వర్గాలకు మరింత దగ్గర కావాల్సి ఉంది. వారితో సమావేశాలు నిర్వహించండి.. మనం చేస్తున్న ప్రయత్నం ఏంటో వారికి తెలియజేయండి.. వచ్చే ఎన్నికల్లో ఇప్పటి కంటే కూడా ఎక్కువ శాతం ఓట్లు సాధించాలి. మనం గెలవాలన్నది లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక

ఇప్పటి వరకు పింఛన్ల పంపిణీకి ఎన్నిసార్లు వెళ్లారు. . ప్రజలకు ఎంత చేరువగా ఉన్నారు.. స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు నిర్వహణ.. ప్రజా సమస్యలపై చొరవ.. తదితర అంశాల ఆధారంగా ప్రతి ఎమ్మెల్యే పనితీరు నివేదికను సీల్డు కవర్‌లో పెట్టి ఎవరిది వారికి అందించారు. పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. తిరిగి ప్రతి ఒక్కరితో విడివిడిగా సమావేశం అవుతానన్నారు.

ఉగ్ర... పట్టు పెంచుకోవాలి...

తెలుగుదేశం పార్టీ సారథిగా అందరితో మాట్లాడి, జిల్లా అంతటా గట్టిగా పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో సీఎం చంద్రబాబు అంటుండగా, తాను నెల రోజులే అయిందని ఉగ్ర చెప్పే ప్రయత్నం చేశారు. ఆ సమయం సరిపోతుందని... గట్టిగా మాట్లాడాలి.. పార్టీని ముందుండి నడిపించాలని సూచించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో వర్గపోరు లేకుండా చూసుకోవాలని, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కృష్ణప్రసాద్‌ను కలుపుకొని పోవాలన్నారు.

సమస్యల నివేదన

నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను ఎంపిక చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు సూచించారు. వాటికి ప్రాధాన్య క్రమంలో నిధులు మంజూరు చేస్తానన్నారు ఒంగోలు నగరానికి సంబంధించి పోతురాజు కాలువ, నల్ల కాలువ, హార్బరు తదితరాలను ఎమ్మెల్యే జనార్దన్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న గొట్టిపాటి లక్ష్మి డ్రైవింగ్ స్కూల్, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, దొనకొండకు కాలువ లేనందున గుండ్లకమ్మపై చెక్‌డ్యాంలు నిర్మించాల్సి ఉందని, పొదిలి-వినుకొండ మార్గంలో కల్వర్టు నిర్మించాలని కోరారు. ఎంపీ మాగుంట జిల్లాలోని పలు సమస్యలను లేవనెత్తారు. ఎయిర్‌పోర్టు విషయమై చర్చకు వచ్చినప్పుడు ఇప్పటికే రెండుసార్లు బృందాలు వచ్చి వెళ్లినందున, భూములు ఈడీ పరిధిలో ఉన్నందున న్యాయ సలహా తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలతో మమేకమై, పార్టీ పటిష్ఠానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు జిల్లా ఇన్‌ఛార్జి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు విజయకుమార్, నాగేశ్వరరావు, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబులకు సూచించారు.

సమగ్ర జనాభా లెక్కల సేకరణకు చర్యలు

ఒంగోలు కలెక్టరేట్: 2027 జనాభా లెక్కల సేకరణ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సెన్సస్ విభాగం ఏడీ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ప్రక్రియపై స్థానిక ప్రకాశం భవన్‌లో జిల్లాలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏఎస్వోలకు మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సారి జనాభా లెక్కల సేకరణ డిజిటల్ విధానంలో చేపట్టబోతున్నట్లు వివరించారు. ప్రతి మండలాన్ని రెవెన్యూ గ్రామాలుగా, ప్రతి గ్రామాన్ని బ్లాక్‌లుగా విభజించి వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఇళ్ల గణన, రెండో విడతలో జనాభా గణనతోపాటు కుల గణన కూడా చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణ రకం, విద్యుత్తు, తాగునీటి సౌకర్యాలు తదితర 33 వివరాలను సేకరించబోతున్నట్లు తెలిపారు. డీఆర్వో ఓబులేసు మాట్లాడుతూ.. శిక్షణ పొందిన వారు తిరిగి మండల స్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంటుందని వివరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఈవో రేణుక పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్వో ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియపై స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటి వరకు 75.44 శాతం పూర్తయిందన్నారు. ఈ నెల 28, మార్చి ఒకటి, మార్చి 7, 8 తేదీల్లో 4 రోజులు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అసెంబ్లీకి విద్యార్థులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డీజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గంలో ఉపకార వేతనాల ద్వారా చదువుతున్న 100 మంది విద్యార్థులు శుక్రవారం శాసనసభను సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు ఎలా నిర్వహిస్తున్నారు, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు ఎలా చర్చిస్తున్నారో విద్యార్థులకు విజ్ఞానయాత్రలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డీజేఆర్ ట్రస్టు నిర్వాహకులు దామచర్ల నాగసత్యలత తదితరులు పాల్గొన్నారు.

❖ మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు 29 మంది శుక్రవారం శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. తొలుత శాసనసభ ప్రాంగణాన్ని సందర్శించారు. అనంతరం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవీలత, గణిత ఉపాధ్యాయుడు మధుప్రసాద్ పాల్గొన్నారు.

దేవుడా... మమ్మల్ని కాపాడయ్యా!

న్యూస్‌టుడే, మార్కాపురం, తర్లుపాడు : మార్కాపురం జిల్లాలోని చాలామంది రైతులకు చెందిన పట్టా భూములు అధికారుల తప్పిదాలతో దేవాదాయశాఖ భూములుగా మార్పు చెందాయి. రైతులకు చెందిన వారి సొంత పట్టా భూములు దేవస్థానం పేరిట చూపిస్తున్నాయి. దీంతో తమ కుటుంబ అవసరాలకు భూములను విక్రయించుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. తన భూమిని దేవాదాయశాఖ నుంచి తొలగించాలని అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా పరిష్కారం కాకపోవడంతో గత వైకాపా ప్రభుత్వ హయాంలో తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తమ భూముల సమస్యలను పరిష్కరించాలని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని పలువురు రైతులు దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ● మార్కాపురం మండలం బోడపాడు, మార్కాపురం పట్టణానికి చెందిన ఆరుగురు రైతులకు సర్వే నంబరు 106లో 15.20 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇది మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం కింద నమోదైంది. ● తర్లుపాడు మండలం పోతలపాడుకు చెందిన 12 మంది రైతులకు 25 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇది పొదిలి మండలం పోతవరం నిర్మమహేశ్వరుడి దేవస్థానం పేరిట నమోదైంది. ఇటువంటి సమస్యలతో 150 ఎకరాల వరకు ఉండడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై మార్కాపురం జిల్లా దేవాదాయశాఖ కార్యాలయం పరిపాలన అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యపై ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

చోదకులను ఇరుకున పెడుతోంది!

జాతీయ రహదారిపై గుడ్లూరు మండలం ఏలూరుపాడు వద్ద రైల్వే వంతెన ఇరుకుగా ప్రమాదకరంగా మారింది. వంతెన మధ్యలో తాత్కాలిక డివైడర్లు పెట్టడంతో రాత్రి వేళల్లో వీటిని ఢీకొని వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- ఈనాడు, ప్రకాశం న్యూస్‌టుడే, గుడ్లూరు

ఎందరున్నా వంద రోజులే!

ఉమ్మడి కుటుంబాలకు ఉపాధి కష్టాలు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలోని సాంకేతిక మెలికలు పేద కుటుంబాలకు సమస్యగా మారాయి. రోజువారీ పనుల నిమిత్తం జారీ చేసే ఉపాధి (జాబ్) కార్డులో ఎంత మంది పేర్లున్నా కార్డుకు వంద రోజులే పని కల్పిస్తున్నారు. తద్వారా ఆయా కుటుంబాలు స్థానికంగా ఎలాంటి ఇతరత్రా పనులు అందుబాటులో లేక దూర ప్రాంతాలకు వలసలు పోవాల్సి వస్తోంది. గతంలో ఉమ్మడి కుటుంబంగా ఉండే వారు పెళ్లిళ్ల అనంతరం భార్యాభర్తలు వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఉపాధి కార్డులు జారీ చేయాలని అధికారులకు విన్నవిస్తున్నా జాప్యం జరుగుతోందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక కార్డులో నాలుగైదు పేర్లున్నా అందరికీ కలిపి వంద రోజులే పని కల్పిస్తుండడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని వాపోతున్నారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 1,497 కుటుంబాలకు వంద రోజులు పూర్తి కావడంతో అందులో ఎక్కువ మంది ఖాళీగానే ఉంటున్నారు. వీరందరూ ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు ఉపాధి పనులకు అనర్హులే.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

2025-26 సంవత్సరానికి జారీ చేసిన జాబ్ కార్డులు, పూర్తయిన పనిదినాలు

- మొత్తం జారీ చేసిన ఉపాధికార్డులు : 4.11 లక్షలు
- ఉపాధి పనికి వచ్చిన కుటుంబాలు: 3.62 లక్షలు
- కూలీలు : 6.31 లక్షలు
- అనుమతి ఇచ్చిన పనిదినాలు: 1.15 కోట్లు
- ఇప్పటివరకు పూర్తయిన పనిదినాలు : 1.03 కోట్లు
- సరాసరి వేతనం : రూ.252.59
- వంద రోజుల పనిదినాలు పూర్తయిన కుటుంబాలు: 1,497

పశ్చిమ ప్రకాశంలో...

పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ మంది కూలీలు వ్యవసాయ సీజన్ అనంతరం ఉపాధి పనులపైనే ఆధారపడుతున్నారు. నిబంధనల మేరకు ఎంత మంది సభ్యులున్నా ఒకే కుటుంబంగా పరిగణిస్తూ వంద రోజుల పనిదినాల లక్ష్యంతో మస్తర్లు వేస్తున్నారు. దాని ఫలితంగా 3 నుంచి 4 వారాల్లోనే వంద రోజుల పనిదినాలు ముగిసిపోతున్నాయి. ఆ తర్వాత ఏడాది పాటు ఖాళీగా ఉండాల్సి వస్తోందని కూలీలు ఆవేదన చెందుతున్నారు. కొత్త ఉపాధి కార్డు కావాలంటే పాత కార్డు నుంచి వేరు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా పాత కార్డులోని సభ్యులను విభజించి కొత్త కార్డు ఇచ్చేందుకు వారి ఆధార్ నంబరును తొలగించాలి. ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతా పుస్తకం, కార్యదర్శి జారీ చేసిన పత్రాలను జిల్లా అధికారులకు పంపించాలి. ఈ ప్రక్రియలో జాప్యంతో కూలీలు పనులకు దూరమవుతున్నారు.

కాంతులీనుతున్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పరిసరాలు

విద్యుత్తు కాంతుల్లో శింగరకొండ క్షేత్రం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : వార్షిక తిరునాళ్లకు శింగరకొండ క్షేత్రం ముస్తాబవుతోంది. ఆలయ పరిసరాల్లో విద్యుద్దీపాలు అమర్చారు. శనివారం నుంచి మూడురోజుల పాటు జరిగే తిరునాళ్ల సందర్భంగా నామ్ రహదారి నుంచి దేవాలయం మీదుగా చక్రాయపాలెం మలుపు వరకు విద్యుత్తు దీపాలు కాంతులీనుతున్నాయి. ఆలయం ఎదుట చెరకుగడలతో వేదిక సిద్ధం చేశారు. రాత్రి సమయంలో క్షేత్రం వద్దకు చేరిన వారందరికీ భోజనశాల వద్ద ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు.

(c) eenadu

ఒంగోలులోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉప కులపతి డీవీఆర్ మూర్తి

బీఎడ్ పరీక్ష కేంద్రాల తనిఖీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏకేయూ ఆధ్వర్యంలో జరుగుతున్న బీఎడ్ పరీక్షలను శుక్రవారం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి పరిశీలించారు. మూడు రోజులుగా బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఉప కులపతి నగరంలోని లక్ష్మీశ్రావణి డిగ్రీ కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు కంభంలోని పరీక్ష కేంద్రాలు పరిశీలించారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలినేని

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పార్టీ సభ్యత్వ నమోదు గతం కన్నా రెట్టింపు స్థాయిలో చేసి జనసేన బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, ఆ పార్టీ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి తన గృహంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. ఎక్కడైతే అధికంగా సభ్యత్వ నమోదు చేస్తారో అక్కడి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించడానికి కృషి చేస్తానన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చడంతోపాటు, వైకాపాలో ఉండగా తనపట్ల ఆయన చూపిన అభిమానానికి కృతజ్ఞతగా జనసేనలో చేరినట్లు తెలిపారు. భవిష్యత్తులో పవన్‌కల్యాణ్ మరింత ఉన్నతస్థాయికి చేరేలా అందరూ కష్టపడాలన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ విషయంలో తాను భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని కోరగా కొందరు దాన్ని వక్రీకరించి నాటి ఛైర్మన్ బావమరిది కాబట్టే యూటర్న్ తీసుకున్నారని ప్రచారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుకూరు బాబు, గొర్రెపాటి శ్రీనివాసరావు, రాయపాటి అరుణ, జడా బాలనాగేంద్ర, వెలనాటి మాధవరావు, మలగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భాజపాను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లండి

ఒంగోలు, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శిక్షణ మహాభియాన్‌లో భాగంగా ఒంగోలులోని పద్మావతి ఫంక్షన్‌హాలులో శుక్రవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, వక్త ప్రముఖ్ సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, పార్టీ ఆదర్శాలు, సిద్ధాంతాలు, చరిత్ర తదితర అంశాలను వివరించారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన వారికి ఇక్కడ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం

ఉప్పలపాడు (అద్దంకి), న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు బ్లేడుతో చేయి కోసుకున్నాడు. అతన్ని 108 సిబ్బంది అద్దంకి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన మండలంలోని ఉప్పలపాడులో శుక్రవారం జరిగింది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. కుటుంబ కలహాల నేపథ్యంలో గ్రామానికి చెందిన యు.శివనారాయణ బ్లేడుతో చేయి కోసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం కావటంతో కుటుంబసభ్యులు సమాచారమివ్వడంతో 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం బాధితుడిని మెరుగైన చికిత్స నిమిత్తం అద్దంకి ఆసుపత్రికి తరలించారు.

పొగాకు గ్రేడింగ్‌లో అన్యపదార్థాలు ఉండొద్దు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రేడింగ్‌లో అన్యపదార్థాలు లేకుండా చూడాలని ఒంగోలు-2 వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి సూచించారు. ఈ కేంద్రం పరిధిలోని వెంగముక్కపాలెం, సర్వేరెడ్డిపాలెం, కొత్త మామిడిపాలెం గ్రామాల్లో శుక్రవారం రైతు మిత్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పొగాకు పంటకు సోకిన పేనుబంక, మల్లె తెగుళ్ల ఉద్ధృతితోపాటు, గ్రేడింగ్ నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. పేనుబంక నివారణకు కార్బెండజిమ్ 3 ఎం.ఎల్/10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పొగాకు మల్లెను సమగ్ర సస్య రక్షణ ద్వారా నివారించవచ్చన్నారు. ఆకు రెలుపు నుంచి బేళ్లు కట్టే వరకు ప్రతి క్రమంలో టార్పలిన్ వినియోగించాలని సూచించారు. ఐటీసీ మేనేజర్ ఎం.వెంకటరావు, జీవీఎ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొగాకు నాణ్యతను పరిశీలిస్తున్న వేలం కేంద్ర నిర్వహణాధికారిణి తులసి

జాతీయ రహదారిపై కారు దగ్ధం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కారులోంచి మంటలు రేగి దగ్ధమైన ఘటన మైదుకూరు - సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సి.ఎస్.పురం ఆర్‌కేపల్లి గ్రామానికి చెందిన నారాయణ... శుక్రవారం ఉదయం బెంగళూరు నుంచి బస్సులో పామూరు వచ్చారు. అక్కడి నుంచి స్నేహితుడి కారు తీసుకుని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి పామూరు వస్తుండగా కంభంపాడు సమీపంలో గొర్రెలు, మేకలు అడ్డం రావడంతో కారును ఆపారు. వాహనంలోంచి పొగలు వస్తున్న విషయాన్ని కాపరులు గుర్తించి చెప్పడంతో ఆయన అప్రమత్తమై కారు నుంచి దిగిపోయారు. అంతలోనే మంటలు వ్యాపించి పూర్తిగా వాహనం కాలిపోయింది.

కాలిపోతున్న కారు

కాలువలో జారిపడి రైతు మృతి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: సాగర్ కాలువలో జారిపడి ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన కోటపాడు సమీపంలోని పంగులూరు మైనర్ కాలువలో చోటుచేసుకుంది. ఎస్సై వినోద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం కోటపాడు గ్రామానికి చెందిన **ఆవుల నాగేశ్వరరెడ్డి** (53) గురువారం ఉదయం మొక్కజొన్న పంటకు నీరందించేందుకు వెళ్లి పంగులూరు మైనర్ కాలువ డ్రాపు వద్ద జారిపడ్డారు. ప్రవాహ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయారు. గురువారం రాత్రి 8 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కాలువ వద్దకు వెళ్లి చూడగా, చెప్పులు, ఫోన్ కన్పించాయి. అర్ధరాత్రి వరకూ స్థానిక రైతులతో కలిసి గాలింపు జరపగా, చినమల్లవరం వెళ్లే రోడ్డులో డ్రాపు వద్ద మృతదేహం కనిపించింది. ఈ మేరకు శవ పంచనామా అనంతరం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినోద్‌బాబు తెలిపారు.

యువ ఇంజినీర్లు.. సరికొత్త రోబోలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సరికొత్త ఫీచర్లతో యువ ఇంజినీర్లు రూపొందించిన రోబోలు రైజ్ కళాశాల ఫ్యూజన్ ఫెస్ట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజులపాటు జరిగే ఫెస్ట్‌లో రెండోరోజు శుక్రవారం రైజ్ కృష్ణసాయి, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలల మెకానికల్ విభాగం బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు తయారు చేసిన రోబోలను ప్రదర్శించారు. అదే బ్రాంచికి చెందిన ముగ్గురు విద్యార్థులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ డ్రోన్‌ను రూపొందించి ఔరా అనిపించారు.

రోడ్డు ప్రమాదాలు నిరోధిస్తుంది

❖ **ప్రాజెక్టుపేరు:** అబ్‌స్టాకిల్ అవైడింగ్ రోబో
◗ **విద్యార్థులు:** కె.అనుకుమార్, జి.గణేష్‌కుమార్, కె.గణేష్, కె.రవికుమార్, ఎన్.మన్మోహన్
❑ **రోబో ప్రత్యేకత:** మార్గం మధ్యలో ఏదైనా అడ్డంకులు వస్తే గుర్తించి సంకేతాలిస్తుంది. దీంతో ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.

గీచిన గీత దాటదు..

❖ లైన్ ఫాలోవర్ రోబోట్
◗ కె.హరిచరణ్, టి.వంశీ, ఉదయశ్రీ, ఎన్.సాగర్
❑ నిర్దేశించిన మార్గంలో గీత తప్పకుండా పయనించడం దీని ప్రత్యేకత. ఒకసారి ప్రోగ్రామింగ్ సెట్ చేసి పెడితే ఎన్నిసార్లు అయినా ఆదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంది. బాంబును గుర్తించే సెన్సార్ కూడా దీనిలో అమర్చారు.

వస్తువుల రవాణా సులభం..

❖ పిక్ అండ్ ప్లేస్ రోబోట్
◗ టి.మనీష్‌మిత్ర, డి.తిరుపతి, ఎస్.మనోజ్, దివాకర్, శ్రీలత
❑ ఈ రోబోట్‌తో వస్తువులు ఒకచోట నుంచి మరోచోటకు సులభంగా రవాణా చేయవచ్చు. దీనికి చేతులు కూడా ఉండటంవల్ల చిన్నవస్తువులను కూడా పట్టుకొని నిర్దేశించిన చోటుకు చేరుస్తుంది. హోటళ్లు, మాల్స్‌లో వీటిని వినియోగించవచ్చు.

బహుళ ప్రయోజనకారిగా..

❖ సర్వైలెన్స్ డ్రోన్
◗ ఎం.తేజ, కె.విద్యాభార్గవి, కె.మనోహర్, వరప్రసాద్
❑ కొత్త ఫీచర్స్‌తో తయారు చేసిన ఈ డ్రోన్‌లో కెమెరా ఉంటుంది. పొలాలు, అడవుల్లోకి పంపించినప్పుడు అది తీసే ఫోటోలు, వీడియోలు అప్పటికప్పుడే మన మొబైల్‌లో చూడవచ్చు. పొలంలో చీడపీడల ఉద్ధృతిని తెలుసుకోవచ్చు. పంట ఏ ప్రదేశంలో ఎలా ఉంది. నీరు పొలం అంతా తడిసిందా లేదా ఇలా బహుళప్రయోజనం ఉంది. మార్కెట్‌లో ధర కన్నా 50 శాతం తక్కువ వ్యయంతో రూపొందించవచ్చని తెలిపారు.

జాతీయ రహదారిపై కూలిన చెట్టు

దారికి అడ్డంగా పడిపోయిన చింత చెట్టు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: అనంతపురం - అమరావతి జాతీయ రహదారిపై పందిళ్లపల్లి టోల్‌గేట్ సమీపంలో శుక్రవారం... భారీ చింతచెట్టు విరిగి రోడ్డుపైకి ఒరిగిపోయింది. దీంతో సుమారు గంట సమయం రాకపోకలకు అంతరాయం కలిగింది. దశాబ్దాల నాటి చెట్టు పుచ్చుపట్టి గుల్లబారడంతో విరిగిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వాహనదారుల సమాచారంతో జాతీయ రహదారి ప్రాజెక్ట్ మేనేజర్ మల్లికార్జునరెడ్డి పెట్రోలింగ్ సిబ్బందితో అక్కడకు చేరుకుని.. చెట్టును పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

చదలవాడ క్షేత్రంలో అధికారులు, పశువైద్యులు

ఒంగోలు జాతి పశువుల సంరక్షణపై అవగాహన

నాగులుప్పలపాడు: చదలవాడ పశుక్షేత్రంలో ఒంగోలు జాతి పశువుల సంరక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సును శుక్రవారం పశుక్షేత్రం డీడీ రవి అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ చలమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు జాతి పశువుల ప్రాముఖ్యతను పశువైద్య శస్త్ర చికిత్సకులు, సహాయ సంచాలకులకు వివరించారు. పశువైద్య శస్త్ర చికిత్సకులు, సహాయ సంచాలకులు ఒక్కొక్కరు ఒక ఒంగోలు జాతి దూడను వారి పరిధిలోని రైతుల వద్ద నుంచి దత్తత తీసుకోవాలని ఒంగోలు ఏపీఎల్‌డీఏ సీఈవో ఎమ్.శ్రీనివాసరావు ఆదేశించారు. పశుక్షేత్రంలో జరిగే బ్రీడింగ్ ఫామ్, ఫీల్డ్ లెవల్ యాక్టివిటీస్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు వెంకటేశ్వర్లు, ఉప సంచాలకులు జయచంద్ర, డీఎల్‌డీఏ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే బంగారు ఆభరణాల చోరీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ఉత్తర బైపాస్‌లోని వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం పట్టపగలే చోరీ జరిగింది. గృహస్థులు బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు ఆభరణాలను అపహరించారు. తాలూకా పోలీసుల కథనం మేరకు.. స్థానికంగా నివసించే దేసు నాగజ్యోతి గాంధీరోడ్డులోని ఒక దుకాణంలో పనిచేస్తుంటారు. రోజువారీ మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటికి తాళంవేసి విధుల నిమిత్తం దుకాణానికి వెళ్లారు. ఆమె కుమార్తె పాఠశాల నుంచి సాయంత్రం ఇంటికి వచ్చిన సమయంలో తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించి తల్లికి తెలియజేసింది. నాగజ్యోతి ఇంటికి చేరుకుని పరిశీలించగా 24 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఆమె ఫిర్యాదు మేరకు తాలూకా ఎస్సై హరిబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

50 మంది గ్రేడ్-6 కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 50 మంది గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులను స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో ఎం.వెంకటేశ్వరరావు కార్యదర్శులకు అందజేశారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో/కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276

నిండా పాచి... ప్రజారోగ్యానికేదీ పూచీ?

కొమరోలు మండలం ఇడమకల్లు లోని సింగిల్ ఫేజ్ రక్షిత నీటి పథకం ఇది. పై మూత లేక పోవడంతో ట్యాంకు నిండాక నీరు కారి చుట్టూ పాచి పట్టి... పరిసరాలు సైతం అధ్వానంగా మారాయి. సమీప గృహాల వారు ఈ నీటినే వినియోగిస్తుంటారు. పంచాయతీ అధికారులు ట్యాంకు శుభ్రతను విస్మరించారు. నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

వాగు మింగారు... వరద మిగిల్చారు!

కనిగిరి పట్టణంలోని అమరావతి మైదానం వెనుక ఉన్న వాగును కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించారు. దీంతో నాలుగు నెలల క్రితం కురిసిన వర్షం నీరు బయటకు వెళ్లే దారి లేక ఇలా నిలిచిపోయింది. ప్రస్తుతం అది పాచి పట్టి మురుగు తటాకంలా మారింది. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికి పలుసార్లు ఇక్కడి ఆక్రమణలను చూసి వెళ్లారు. తొలగిస్తామని చెబుతున్నారే తప్ప ఇంతవరకు ఒక్క అడుగు ముందుకు వేయలేదు. దుర్వాసన భరించలేక... రాత్రివేళ దోమల బెడద తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పరిసర నివాసితులు వాపోతున్నారు. జిల్లా అధికారులైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

పీఎంశ్రీ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ

దర్శి, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలలపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కేంద్ర మానవ వనరులశాఖ సంయుక్త కార్యదర్శి ఘయాజుద్దీన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన దర్శి ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను కొన్ని ప్రశ్నలడిగి వారి సామర్థ్యాలను అంచనా వేశారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యా ప్రమాణాలు, పాఠశాల ఆవరణలోని వాతావరణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పురోగతి గురించి ప్రిన్సిపల్ హసీనాబాను, ఉపాధ్యాయులు మూర్తి వివరించారు. అనంతరం దర్శి భవిత కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగ విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో రేణుక, సమగ్రశిక్ష అదనపు పీడీ అనిల్‌కుమార్, సురేష్‌కుమార్, జాలరత్నం, నాగేంద్రనాయక్, ఎంతపాలెం మాలకొండయ్య, రమాదేవి పాల్గొన్నారు.

❖ **దయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేయరూ..** దర్శి పర్యటనకు వచ్చిన ఘయాజుద్దీన్ అహ్మద్‌ను తెదేపా పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ (చిన్నా) తదితరులు కలుసుకుని స్థానికంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనాథ్, అనూష, ఇతరులు పాల్గొన్నారు.

దర్శి భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న ఘయాజుద్దీన్ అహ్మద్, డీఈవో రేణుక

అట్టహాసం..కలశ ప్రతిష్ఠాపనోత్సవం

❖ శింగరకొండలో మొదలైన సందడి

కలశాలతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న దాత, అధికారులు, పాలకులు, అర్చకులు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: ప్రసన్నాంజనేయుని కలశ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శింగరకొండలోని స్వామి వారి ఆలయ రాతిముఖ మండప ద్వారగోపురాలపై శుక్రవారం వాటిని ప్రతిష్ఠించారు. చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివంగత మానం ఉమాకాంతం జ్ఞాపకార్థం కుమార్తె కోగంటి బేబీసావిత్రి-నారాయణరావు దంపతుల తరపున కుమారుడు-కోడలు శ్రీకాంత్‌బాబు-శ్రీవిద్య వాటిని సమకూర్చారు. సుమారు రూ.1.30 లక్షల విలువైన 15 కాంస్య కలశాలను గ్రామం నుంచి ఊరేగింపుగా బయలుదేరారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు ఆధ్వర్యంలో మేళతాళాలతో ఆలయం ప్రాంగణంలోకి తీసుకొచ్చారు. అనంతరం గణపతి పూజ, పంచగవ్య స్నపన, అలంకరణ చేశారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం రాతి ముఖ మండపానికి గల మూడు ద్వార గోపురాలపై ప్రతిష్ఠించారు. వేద పండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఉపప్రధానార్చకులు ఎస్‌ఎస్‌ఆర్ ఆచార్యులు, అర్చకులు వేలమూరి శ్రీరామ్మూర్తి, అన్నవరపు సత్యనారాయణ, చదలవాడ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, కోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చిన్నకొత్తపల్లికి చెందిన మానం మురళీమోహన్‌దాస్ కార్యక్రమానికి సంధానకర్తగా పనిచేశారు.

పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగానికి సంబంధించి పుల్లలచెరువు మండలం చాపలమడుగు పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావును సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పనులకు సంబంధించిన ఎం.బుక్‌లు, డిప్యూటీ ఎంపీడీవో కౌంటర్ సంతకం లేకుండా రూ.12.32 లక్షల నిధులు డ్రా చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పంచాయతీ అధికారులు కలెక్టర్‌కు నివేదించారు.

వాహన చోదకుడిని వెంబడించిన చిరుత

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకుడిని చిరుత పులి వెంబడించిన సంఘటన సీఎస్‌పురం మండలం తుంగూడు ఘాట్ రహదారిలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... దర్శిగుంట్లకు చెందిన వేముల శ్రీరాం కొమరోలు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పులి వెంబడించింది. వాహనంపై వేగంగా వెళ్లిపోవడంతో తప్పించుకున్నారు. కనిగిరి ఎఫ్‌ఆర్‌వో ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని ఎల్‌ఎంకే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువగా ఉన్న అంశంపై 'ఈనాడు' ఈ నెల 24న '9లో ఇద్దరు... 7లో ముగ్గురు' శీర్షికన ప్రచురితమైన కథనంపై డీఈవో రేణుక స్పందించారు. పాఠశాలలో విధుల నిర్వహిస్తున్న 11 మంది ఉపాధ్యాయుల్లో ఇద్దరు ఎస్జీటీలతోపాటు పీఈటీ, గ్రేడ్-2 తెలుగు పండిట్‌లను ఇతర ప్రభుత్వ పాఠశాలలకు సర్దుబాటు చేశారు.

పొదుపు మహిళలకు ప్రభుత్వ కానుక

❖ వారి పిల్లల కోసం విద్య, వివాహ రుణాలు ❖ తొలి విడతగా పట్టణ ప్రాంతాల్లో అమలు

న్యూస్‌టుడే - కనిగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని పొదుపు సంఘాల సభ్యుల కోసం... ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పేరిట ప్రభుత్వం రెండు ప్రత్యేక పథకాలను అందుబాటులోకి తెస్తోంది. గ్రూపులోని సభ్యుల కుమార్తెల వివాహానికి, పిల్లల ఉన్నత చదువులకు వీటి ద్వారా పావలా వడ్డీకే రుణాలు అందనున్నాయి. మెప్మా ఆధ్వర్యంలో వీటిని అమలు చేయనున్నారు.

పరిమితి లేకుండా రూ.లక్ష వరకు...

మార్కాపురం జిల్లా వరకు కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు మున్సిపాలిటీలతోపాటు పొదిలి నగర పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 4,937 పొదుపు సంఘాలు ఉండగా... 49,203 మంది సభ్యులున్నారు. వీరికి మెప్మా ద్వారా పావలా వడ్డీ చెల్లింపు పద్ధతిలో రెండు పథకాలు అమలు కానున్నాయి. విద్యా లక్ష్మి కింద పిల్లల చదువుకు, కల్యాణ లక్ష్మి కింద కుమార్తెల వివాహానికి... రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందజేయనున్నారు. సభ్యుల చేసుకున్న దరఖాస్తును త్వరితగతిన పరిశీలించి... అర్హతను బట్టి వెంటనే సదరు సభ్యుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. తీసుకున్న రుణం మొత్తం 48 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని... సకాలంలో, సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న వారికి ఏ విధమైన ఆంక్షలు, పరిమితులు లేకుండా రుణం మంజూరు చేస్తారు. ఈ పథకాలతో తమ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పథకాలపై సభ్యులకు అవగాహన కల్పిస్తున్న మెప్మా ఉద్యోగులు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

FLAT FOR SALE

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

LAND FOR SALE

వ్యవసాయభూమి అమ్మకమునకు ప్రకాశం జిల్లా దర్శి మం. వెంకటాచలంపల్లె గ్రామంలో సర్వేనం. 33 & 35 నందుగల 16.24 ఎకరాలు (మెట్ట) వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన ఫోన్ నం: 90000 18931.

PLOT FOR SALE

రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధాని ORR కు దగ్గరలో Gnt-Hyd. హైవే ఫేసింగ్ మేడికొండూరులో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు CRDA & RERA అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్లు గజం 11 వేలకే. 8885556620.

గోల్డెన్ సాండ్స్ బాపట్ల బీచ్ రిసార్ట్స్ నందు గల ప్లాట్ నెం.44 క్లబ్ హౌస్ దగ్గర 444.4 చ.గ.ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98851 88899.

JOBS

WANTED Exp. Female Telicallers/Computer Operators in Edu. Consultancy in VIP Rd,Ongole. Sal:15k-20k, Q: Degree ✆ 9052975353.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలెజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేయుటకు లేడీ స్వీపర్లు, టిఫిన్ మాస్టర్స్, హాస్టల్ వార్డెన్లు (ఆడ/మగ) కావలెను. వల్లూరు, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, నాయుడుపాలెం, పెళ్లూరు మరియు ఒంగోలు పట్టణ నివాసితులకి మాత్రమే సంప్రదించండి. సెల్: 88865 66626, 95814 56389.

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

శ్రీరామ్‌చిట్స్ ఒంగోలులో పని చేయుటకు మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటీవ్స్, లేడీ టెలీకాలర్స్ కావలెను. జీ:16వేలు +ఇన్సెంటీవ్స్. అ:ఇంటర్, ఏదైనాడిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ:32లోపు ✆90306 89662

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలెజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22సం||రాల నుండి 40 సం||రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

ఒంగోలు, పొదిలి, మార్కాపురం ప్రముఖ కంపెనీలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ (జూనియర్స్/సీనియర్స్) కావలెను. (M/F) Q: 10th/ఇంటర్. జీతం+ఇన్సెంటీవ్స్ కలదు. ✆ 97050 87004, 89190 99587.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే నాగేశ్వరరావుతో కరేడు విద్యార్థులు

మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు జనార్దన్, నాగేశ్వరరావు, సురేష్‌తో సింగరాయకొండ ఉన్నత పాఠశాల బాలికలు

అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన విద్యార్థులు

కందుకూరు పట్టణం, ఉలవపాడు, న్యూస్‌టుడే: అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉలవపాడు మండలం కరేడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు దక్కింది. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆహ్వానంతో 9వ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులు శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణానికి వెళ్లారు. ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని వ్యవసాయ రంగంపై జరుగుతున్న చర్చను అరగంట సేపు ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం విద్యార్థులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి ఫొటోలు దిగి సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ పి.శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు పి.సుబ్బారావు పాల్గొన్నారు.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ ఉన్నత పాఠశాల విద్యార్థినులు 32 మంది శుక్రవారం అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు, కందుకూరు, నెల్లూరు జిల్లా ఉదయగిరి, బాపట్ల జిల్లా చీరాల ఎమ్మెల్యేలు జనార్దన్, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, ఎంఎం కొండయ్యను కలిశారు. వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

తెలుగు భాష, పాఠశాల అభివృద్ధికి కృషి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుభాషను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడమే కాకుండా పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు చితారు వెంకటేశ్వర్లు చేస్తున్న కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు కొనియాడారు. పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గత సెప్టెంబరులో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చితారు వెంకటేశ్వర్లును సత్కరించారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం తోడ్పాటునందిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలుగుభాష గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాంచార్లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొండపి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వాడికి ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని తొలగించి, నిధులు లేని వీబీజీ రామ్‌జీ తీసుకురావడాన్ని తప్పుబట్టారు. పాత చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వై.చంద్రశేఖర్, వైవీ కృష్ణారావు, పీవోడబ్ల్యూ అధ్యక్షులు ఎస్.భారతి, వై.కోటేశ్వరమ్మ, ప్రజా సంఘాల నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగభూషణం పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

టంగుటూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టంగుటూరు సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ సామాజిక కార్యకర్తలు కాశమ్మ, స్వప్న అన్నారు. ఆ మేరకు కందులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. వాటి నిరోధానికి టోల్ ఫ్రీ 1098కు ఫోన్ చేసి సహకరించాలని కోరారు.

3న పోలేరమ్మ ఆలయం మూసివేత

జరుగుమల్లి, న్యూస్‌టుడే: చంద్ర గ్రహణం కారణంగా కామేపల్లి పోలేరమ్మ ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేయనున్నట్లు ఆలయ ఈవో బైరాగి చౌదరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 3న ఉదయం ఎనిమిది నుంచి దర్శనాలు నిలిపివేస్తామన్నారు. బుధవారం ఉదయం శుద్ధి, సంప్రోక్షణ, ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు యథావిధిగా అమ్మవారి దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు.

గదులు చాలక.. చదువులు సాగక!

కందుకూరు పట్టణం, ఉలవపాడు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన నాడు-నేడు పనుల్లో నెలకొన్న విపరీతమైన జాప్యం, నిధులు లేమి తదితర సమస్యలతో నియోజకవర్గంలోని పలు పాఠశాలల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. భవనాలు అందుబాటులో లేక వేర్వేరు ప్రాంతాల్లో తరగతులు, వసతి గృహాలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో పలు పాఠశాలల భవనాలు పెచ్చులూడి ప్రమాదకరంగా మారగా.. మరికొన్ని శిథిలావస్థకు చేరాయి.

పాఠశాలల వివరాలు ఇలా..

మండలం	శిథిలావస్థలో ఉన్నవి
కందుకూరు	11
ఉలవపాడు	3
లింగసముద్రం	4
వలేటివారిపాలెం	6
గుడ్లూరు	2

భీమవరం ఎస్సీ కాలనీ పాఠశాల భవనం ఇలా..

గళ్లావారిపాలెంలో వరండాలో తరగతులు

ఎక్కడెక్కడ ఎలా అంటే..

ఉలవపాడు మండలం కరేడు గిరిజన బాలికల వసతిగృహ భవనం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ ఉన్న 150 మంది విద్యార్థినులను అయిదేళ్ల కిందట స్థానిక రామకృష్ణాపురంలోని తుపాను షెల్టర్‌లోకి తరలించారు. వసతి గృహంలో 3 నుంచి 10వ తరగతి వరకు నిర్వహిస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. 2016లో వసతి గృహాన్ని రెసిడెన్షియల్ పాఠశాలగా మార్చారు. తుపాను షెల్టర్‌లోని పైఅంతస్తులో ఉన్న ఆరు గదుల్లోనే విద్యార్థినులు సర్దుకోవాల్సి వస్తోంది. కింది భాగంలో వంట చేసేందుకు కొన్ని తరగతి గదులు ఉపయోగిస్తున్నారు. దీనికి ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు రూ.80 లక్షలు మంజూరు చేశారు.

◗ భీమవరం ఎస్సీ కాలనీలో నాడు-నేడులో నిర్మిస్తున్న భవనం పూర్తికాకపోవడంతో అక్కడే ఉన్న కమ్యూనిటీ హాలులో పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇక్కడ 25 మంది పిల్లలు, ఇద్దరు టీచర్లు ఉన్నారు.

◗ భీమవరం గ్రామంలోని పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఉన్న ఆదిఆంధ్రకాలనీ పాఠశాల భవనాల్లో నిర్వహిస్తున్నారు. 28 మంది పిల్లలు, ఇద్దరు టీచర్లున్నారు. పాత భవనాన్ని ఇంత వరకు కూల్చలేదు.

◗ కందుకూరు మండలం గళ్లావారిపాలెం ప్రాథమిక పాఠశాల భవనం దెబ్బతినడంతో వరండాలో తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో పక్కనే ఉన్న చర్చిలో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణంలోని బ్రాహ్మణపాలెం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా తయారైంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

పొన్నలూరు, న్యూస్‌టుడే

?: మండలంలోని అగ్రహారం గ్రామంలో మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. –ఖాదర్‌బాషా, స్థానికుడు

✓: రెండ్రోజుల్లో కాలువలను శుభ్రం చేయిస్తాం. –వెంకటేష్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే

?: మండలంలోని జువ్విగుంట బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట చీకట్లో తిరగాల్సి వస్తోంది. –బాలకృష్ణ, స్థానికుడు

✓: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –హరిబాబు, పంచాయతీ కార్యదర్శి

లింగసముద్రం, న్యూస్‌టుడే

?: మండలంలోని జంపాలవారిపాలెంలో కుక్కల బెడద అధికంగా ఉంది. తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. –హజరత్తయ్య, స్థానికుడు

✓: సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. –శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ, లింగసముద్రం

జరుగుమల్లి, న్యూస్‌టుడే

?: మండలంలోని వావిలేటిపాడులో దోమల బెడద అధికంగా ఉంది. –నరేంద్ర, స్థానికుడు

✓: దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. –తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: మండల కేంద్రం గుడ్లూరు ఎస్సీ కాలనీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గం చిల్లచెట్లతో నిండి పాదచారులకు ఇబ్బందిగా మారింది. –జి.సునీల్, స్థానికుడు

✓: చిల్లచెట్లు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి

నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయండి

మర్రిపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని దర్శి ఈఈ పి.శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం స్థానిక విద్యుత్తు ఉపకేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. విద్యుత్తు బకాయిలపై దృష్టి సారించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఏఈ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకేంద్రంలో ఫ్యూజులు పరిశీలిస్తున్న ఈఈ, ఏఈ

మాలకొండ ఆదాయం రూ.1.86 కోట్లు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి పలు దుకాణాల నిర్వహణ, భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పలు, పాలు, నెయ్యి, తదితర వాటిని పోగు చేసుకునే హక్కుకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటల ద్వారా రూ.1,86,25,000 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. స్వామి, అమ్మవారికి సమర్పించే వస్త్రాల విక్రయం, వసూలు హక్కుకు పాటదారులు ముందుకు రాకపోవడంతో వాయిదా వేశారు. మిగిలిన పదింటికి నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా గత ఆదాయం కన్నా రూ.34.20 లక్షలు ఎక్కువగా వచ్చిందన్నారు.

సంచులు తొడగండి.. తెగుళ్లు అరికట్టండి!

టంగుటూరు, న్యూస్‌టుడే: గత రెండేళ్లుగా మామిడి తోటల్లో తెగుళ్ల బెడదతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చూసేందుకు పండు నాణ్యంగా కనిపించి తొలిచి చూస్తే పురుగు కనిపిస్తోంది. నల్లతామర, పండు ఈగ, తేనె మంచు, మసి, బంక తెగుళ్ల కారణంగా ఈ పరిస్థితి తలెత్తుతోందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. వాటి బారి నుండి పంటను దక్కించుకునేందుకు సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ఫ్రూట్ కవర్స్ అందిస్తున్నారు.

మూడు మండలాల్లో సాగు

జిల్లాలో సాగుచేసే మామిడికి దేశ, అంతర్జాతీయంగా మంచి గిరాకీ ఉంది. కొండపి నియోజకవర్గంలో టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల్లో పెద్దఎత్తున ఆయా తోటలు ఉన్నాయి. బంగినపల్లి, చిన్నరసాలు, పునాస, సువర్ణరేఖ వంటి రకాలు సాగు చేస్తున్నారు. వీటిలో ప్రధానంగా బంగినపల్లి రకాన్ని తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో ఎగుమతి చేస్తారు. అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి ఖండాంతరాలు దాటి కూడా పంపిస్తుంటారు. గత రెండేళ్లుగా పండు ఈగ ఇతర తెగుళ్ల బెడద అధికమవడంతో ఎగుమతులు క్షీణించాయి. దీంతో కొందరు రైతులు చెట్లను సైతం తొలగించారు.

50 శాతం రాయితీపై..

మామిడి సాగులో వచ్చే తెగుళ్లలో ప్రధానమైంది పండు ఈగ. పక్వానికి వచ్చిన కాయపై ఈగ వాలి గుడ్లు పెట్టడంతో అవి క్రమంగా పండులో చేరి దెబ్బతీస్తాయి. దీని నుంచి రక్షణ పొందేందుకు నిమ్మపండు సైజులో ఉన్న మామిడి పండ్లకు కవర్లు తొడగడంతో కీటకాలు, రసాయనాల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే అధిక సూర్యరశ్మి, గాలి, వర్షం నుంచి రక్షణ ఉంటుంది. ఈ క్రమంలో మామిడి పండ్లలో వచ్చిన్న తెగుళ్లను అరికట్టి నాణ్యమైన దిగుబడులు పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం(ఎంఐడీహెచ్) ద్వారా 50 శాతం రాయితీపై ఫ్రూట్ కవర్స్ అందిస్తున్నారు. హెక్టారుకు సుమారు 10 వేల కవర్లు అవసరం కాగా.. ఒక్కో దాని ధర రూ.2.10 పడుతుందని అధికారులు చెబుతున్నారు. హెక్టారుకు రూ.30 వేల వరకు ఖర్చవుతుండటంతో రాయితీపై రూ.15 వేల వరకు రైతులకు లబ్ధి చేకూరుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపట్నం ఉద్యాన శాఖ అధికారి నయనాల తేజ తెలిపారు.

మామిడి పండుకు ఏర్పాటు చేసిన సంచి

దిమ్మెకు నిధులు.. ఇంటి గోడపై వివరాలు!

ఉపాధి హామీ పథకంలో చేపట్టిన రహదారుల నిర్మాణ సమాచారాన్ని ఇంటి గోడలపై రాసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని పలుకూరు గ్రామంలో రూ.10లక్షలతో రహదారి నిర్మించారు. ఆ వివరాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా దిమ్మె నిర్మించి.. దానిపై అందరికీ కనిపించేలా రాయాలి. సదరు దిమ్మెకు రూ.2వేల వరకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అయినా ఇలా ఇంటి గోడలపై రాయడం ఏంటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

రోడ్డెక్కిన మురుగు.. దుర్వాసనతో పరుగు!

అంకభూపాలపురం రహదారిపై ఇలా..

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండల కేంద్రం వలేటివారిపాలెం ఎస్సీ కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా తయారైంది. అంకభూపాలపురం తారురోడ్డుపై నీరు నిలవడంతో గోతులు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వాహనాల రాకపోకల సమయంలో నీరు పక్కనే వెళ్లే పాదచారులపై పడుతోందని వాపోతున్నారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే ఈ సమస్య నెలకొందని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మురుగు రహదారిపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లింగసముద్రం, న్యూస్‌టుడే: లింగసముద్రం బస్టాండ్ కూడలిలో మురుగు కాలువలో భారీగా వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో తీవ్ర దుర్వాసన వస్తుండటంతో అక్కడ బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని వాపోతున్నారు. వెంటనే ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

లింగసముద్రం బస్టాండ్ కూడలిలో కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

వైభవంగా పృథులగిరీశుని హంస వాహనోత్సవం

మర్రిపూడి, న్యూస్‌టుడే: పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి హంసవాహనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు చేశారు. అనంతరం స్వామివారిని ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో నరసింహస్వామి

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలని, డీఏ బకాయిలు చెల్లించాలని ఏపీటీఎఫ్ కందుకూరు జోన్ కన్వీనర్ సయ్యద్ మునీర్‌బాషా డిమాండ్ చేశారు. ఆ మేరకు మండల శాఖ అధ్యక్షుడు మొహరాజుద్దీన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 12వ పీఆర్సీ, ఐఆర్ 30శాతం ప్రకటించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి కల్పించాల్సిన లబ్ధిని వెంటనే చెల్లించేలా చూడాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు జె.శ్రీనివాసులు, ఎ.వెంకటేశ్వర్లు, టి.బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రవాణా నిబంధనలు పాటించకుంటే చర్యలు

ట్రాక్టర్‌పై వెళుతున్న కూలీలకు సూచనలు చేస్తున్న ఎస్సై సత్యనారాయణ

పొన్నలూరు, న్యూస్‌టుడే: ప్రమాదకర రీతిలో ట్రాక్టర్లపై కూలీలు తరలించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని ముత్తరాజుపాలెం వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కూలీలను ప్రమాదకరంగా ఎక్కించి తీసుకెళుతున్న ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులకు రవాణా నిబంధనలపై అవగాహన కల్పించారు. అధిక సంఖ్యలో ఎక్కించడం, అంచులపై కూర్చోబెట్టి తీసుకెళ్లడం ప్రమాదకరమని వివరించారు. అలాగే వాహన చోదకుల వద్ద తప్పనిసరిగా సంబంధిత పత్రాలు ఉండాలన్నారు.

దాత సహకారం.. బాగుపడిన మార్గం!

దాత ఉండవల్లి రాములు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కందుకూరు పట్టణం నుంచి వెంకటాద్రిపాలెం మీదుగా ఎడ్లూరుపాడుకు బీటీ రహదారి ఉంది. ఇది కందుకూరు, కొండి నియోజకవర్గాలతో పాటు గతేడాది డిసెంబరు వరకు రెండు జిల్లాలకు (ప్రకాశం, నెల్లూరు) సరిహద్దుగా ఉండేది. ఈ రహదారిలో గోతుల కారణంగా గ్రామానికి చెందిన అనేక మంది వాహన ప్రమాదాల్లో చనిపోయారు. పలువురు గాయపడి మంచాలకు పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఎన్ఆర్ఐ, దాత ఉండవల్లి రాములు వల్లూరి ముందుకొచ్చారు. వెంకటాద్రిపాలెం నుంచి తన స్వగ్రామం ఎడ్లూరుపాడు వరకు కందుకూరు మండల పరిధిలో సుమారు అయిదు కిలోమీటర్ల మేర మరమ్మతులు చేయించారు. ఇరువైపులా ఉన్న చిల్ల, పిచ్చిచెట్లు తొలగించి కాలువలు తీయించి రహదారిని విస్తరించారు. ఇందుకు సుమారు రూ.30 లక్షల వరకు సొంత నిధులు ఖర్చు చేయడంతో పాటు గ్రామ వాలంటీర్లతో 25 రోజుల పాటు దగ్గరుండి పనులు చేయించారు. గ్రామానికి చెందిన ఐటీ ఉద్యోగులు అతడికి మద్దతుగా శ్రమదానం చేశారు. అయిదు నెలల్లో ఈ మార్గం రూపురేఖలు మారిపోయాయి. అటుగా కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం విప్పగుంట, చౌటపాలెం, తిమ్మపాలెం, అగ్రహారం గ్రామాలకు రాకపోకలు సాగించవచ్చు. ప్రస్తుతం విస్తరించిన రహదారికి ఇరువైపులా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు.

విస్తరణ పనులు పూర్తయిన రహదారి

భవితతో భరోసా..!

☛ ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల్లో మార్పునకు కృషి

విద్యార్థికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు సురేశ్

గుడ్లూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల కోసం మండల కేంద్రం గుడ్లూరులో ఏర్పాటు చేసిన భవిత కేంద్రం తల్లిదండ్రుల మన్ననలు అందుకుంటోంది. దీన్ని స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదిలో 15 ఏళ్ల కిందట ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి దివ్యాంగులు, మానసిక వికలాంగులను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు.

● గుడ్లూరు కేంద్రంలో ప్రస్తుతం 20 మంది బాలబాలికలున్నారు. వారిలో 12 మంది చిన్నారులకు ప్రతి బుధవారం నిపుణుడి పర్యవేక్షణలో ఫిజియోథెరపీ చేస్తున్నారు. శారీరక వైకల్యం ఉన్న వారికి నయమయ్యేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

● సరిగా మాటలు రాకపోవడం, గుర్తించలేకపోవడం, మానసికాభివృద్ధి లేకపోవడం వంటి సమస్యలున్న చిన్నారులను ఐఆర్టీ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. దీంతో పాటు ఆటపాటల ద్వారా వారిలో పరివర్తన వచ్చేలా చూస్తున్నారు. తద్వారా సాధారణ విద్యకు అలవాటుపడేలా మార్చుతున్నారు. ప్రభుత్వం వారి వెంట వచ్చే తల్లిదండ్రులకు ప్రత్యేక అలవెన్సు సైతం ఇస్తోంది.

మార్పు కనిపిస్తోంది

మాబాబు ఆటిజంతో బాధపడుతున్నాడు. సుమారు ఏడు నెలల నుంచి ఇక్కడికి తీసుకొస్తున్నా. ఇప్పుడిప్పుడే మార్పు వస్తోంది. ఇటువంటి కేంద్రాల ఏర్పాటుతో ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు భరోసా కలుగుతుంది. సాధారణ పిల్లల్లా మారడానికి వీలుంటుంది. –స్వప్న, విద్యార్థితల్లి, కొత్తపేట

సాగునీటి చెరువులో గ్రావెల్ తవ్వకం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేట సాగునీటి చెరువులో శుక్రవారం గ్రావెల్ తవ్వకం చేస్తున్నారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఎటువంటి అనుమతులు లేకుండా పొక్లెయిన్లతో పెద్దఎత్తున తవ్వి తరలిస్తుండటంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండా నీరున్నప్పటికీ ఓవైపు కట్టను జేసీబీతో ధ్వంసం చేసి మార్గం ఏర్పాటు చేశారన్నారు. ఈ కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జలవనరుల శాఖ జేఈ సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్తుతానికి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. సిబ్బందిని పంపి ఆపివేయిస్తామని చెప్పారు.

చోరీ కేసులో నిందితుడికి జైలు, జరిమానా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం మూలగుంటపాడు వెంకటేశ్వరకాలనీలో ఏడాది క్రితం ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి వి.లీలాశ్యాంసుందరి శుక్రవారం తీర్పుచెప్పారు. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. 2025 జనవరి 25వ తేదీ రాత్రి.. గ్రామానికి చెందిన జంపని ఆంజనేయరాజు ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువా ధ్వంసం చేసి 48 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30 వేలు అపహరించుకుపోయారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన సంపతి ఉమాప్రసాద్‌ను అనుమానితుడిగా భావించి అప్పట్లో అరెస్టు చేశారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ అనంతరం అతడిపై నేరం నిరూపితం కావడంతో జైలు, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ఏపీపీ వరకుమారి వాదనలు వినిపించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని కానిస్టేబుల్‌కు గాయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న కానిస్టేబుల్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. ఈ సంఘటన టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పాలపర్తి రవికుమార్ గురువారం రాత్రి విధులు ముగించుకుని ఒంగోలులోని ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా.. ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొట్టాడు. దీంతో వాహనంపై నుంచి పడిపోయిన రవికుమార్‌కు రక్తగాయాలయ్యాయి. పోలీసులు హైవే అంబులెన్స్‌కు సమాచారమివ్వగా వారు వచ్చి ప్రథమ చికిత్స చేసి, ఒంగోలు రిమ్స్‌కి తరలించారు.

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలని ధర్నా

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడులోని భీమవరం ఆటోస్టాండ్ వద్ద గురువారం జరిగిన దాడిలో గాయపడిన మహిళ బంధువులు ఉలవపాడు పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం కొద్దిసేపు ధర్నా చేశారు. ఒంటరిగా ఉన్న మహిళపై ఎనిమిది మంది మూకుమ్మడిగా దాడిచేసి గాయపరచడంతో ఆమె ఆసుపత్రి పాలైందని వాపోయారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

(c) eenadu

విద్యుత్తు కాంతుల్లో శింగరకొండ క్షేత్రం

అద్దంకి
•అద్దంకి • దర్శి

నేడు

పురపాలక సాధారణ సమావేశం

అద్దంకి , న్యూస్‌టుడే: అద్దంకి పురపాలక సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ రవీంద్ర తెలిపారు. మొత్తం 16 అంశాలతో కూడిన అజెండాను ఇప్పటికే కౌన్సిలర్లకు అందించామన్నారు. ఛైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షత వహిస్తారని వెల్లడించారు.

పోలేరమ్మ వార్షిక వేడుకలు

బల్లికురవ, న్యూస్‌టుడే: కొండాయపాలెంలో వెంచేసియున్న పోలేరమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

అపురూప ఘట్టానికి వేళాయె!

☛ నేటి నుంచే శింగరకొండ తిరునాళ్ల

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే

భక్తులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అపురూప ఘట్టానికి వేళయింది. కోరిన కోర్కెలు తీర్చే ప్రసన్నాంజనేయుని తిరునాళ్ల శనివారం నుంచి ప్రారంభం కానుంది. వేలాదిమంది భక్తులు తరలిరానుండటంతో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద శనివారం ఉదయం జీవధ్వజారోహణం, అదే సమయంలో కొండపై గరుడ పతాకావిష్కరణలు జరగనున్నాయి. దీంతో వేడుక ప్రారంభమవుతుందని వేద పండితులు వంగల హరిశంకరావధాని వెల్లడించారు. సాయంత్రం జ్యోతి వెలిగింపు, హరినామ సంకీర్తన, నాటక ప్రదర్శనలు జరుగుతాయి. రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉదయం జరిగే కార్యక్రమాలకు హాజరు కానున్నారు. మొత్తంగా ఏడు విద్యుత్తు ప్రభలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో మూడు తెదేపా, రెండు వైకాపా, ఒకటి జనసేన, స్వామి వారి చిత్రపటంతో మరో ప్రభ నెలకొల్పనున్నారు. దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ సుబ్బరాజు, సహాయ కమిషనర్ క్షేత్రంలో పర్యటించారు. చక్రాయపాలెం మలుపు నుంచి శింగరకొండపాలెం వరకు, నామ్ రహదారి నుంచి వాహనాల పార్కింగ్ వరకు ఉన్న ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో...

శింగరకొండ వార్షిక తిరునాళ్లను పురస్కరించుకొని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి అంకురారోహణ ప్రత్యేకపూజలు జరిగాయి. పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాస్ దంపతులు ముందుగా ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అఖండస్థాపనం, ఆచార్యాధివరణం, దీక్షావరణం, మృత్యంగ్రహణం, అంకురారోహణం, అగ్నిప్రతిష్ఠ, గరుడ ప్రతిష్ఠ నివేదన, హారతి, తీర్థప్రసాద వితరణ జరిగాయి. కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ నేతృత్వంలో కార్యక్రమాలు జరిగాయి.

పూజల్లో పాల్గొన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ గుంజి శ్రీనివాస్ దంపతులు

రెండో తేదీన ట్రాఫిక్ మళ్లిస్తాం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ వార్షిక తిరునాళ్ల విజయవంతానికి అందరూ సహకరించాలని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తితిదే కల్యాణ మండపం వద్ద సమన్వయకమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రెండో తేదీ ఉదయం నుంచి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామన్నారు. సంతమాగులూరు, మేదరమెట్ల నుంచి భారీ వాహనాల దారి మళ్లించి చిలకలూరిపేట మీదుగా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రెండు 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రతి నిముషానికి ఓ బస్సు శింగరకొండకు చేరుకుంటుందన్నారు. కొండపైన, కింద వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి గొట్టిపాటి జయసింహ అన్నారు. విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, దేవస్థానాల పాలకమండళ్ల ఛైర్మన్లు మురళీసుధాకరరావు, గుంజి శ్రీనివాస్, ఈవో మద్దినేని శ్రీనివాస్, తహసీల్దార్ జీ శ్రీచరణ్, సీఐ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

కదలని గుండ్లకమ్మ నిర్వాసితులు

• వసతి భవనాలన్నీ శిథిలం

న్యూస్‌టుడే, మేదరమెట్ల

ఏళ్లు గడుస్తున్నా.. గుండ్లకమ్మ నిర్వాసితులు సొంతూరును విడిచి వెళ్లడం లేదు. దీంతో వారి సౌకర్యార్థం మేదరమెట్లలో నిర్మించిన భవనాలన్నీ శిథిలమై రూ.లక్షల విలువైన ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరవుతోంది.

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా ముంపు గ్రామమైన ధేనువుకొండ గ్రామానికి చెందిన కొందరికి మేదరమెట్ల సమీపంలోని తమ్మవరం రోడ్డులో ఇళ్ల స్థలాలు కేటాయించారు. అక్కడ సీసీ రోడ్లతో పాటు ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ భవనం, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్‌ను కూడా కట్టించారు. వసతులు కల్పించి 15 ఏళ్లు దాటినా ధేనువుకొండకు చెందిన ఏ ఒక్కరూ మేదరమెట్లలో ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. పాత గ్రామంలో అసౌకర్యాల నడుమ జీవనం సాగిస్తున్నారు.

పాఠశాల, అంగన్‌వాడీ భవనాలిలా..

అసాంఘిక శక్తులకు అడ్డాగా..

నిర్వాసితుల కోసం మేదరమెట్లలో గతంలో పలు సౌకర్యాలు సైతం కల్పించారు. ఎంతో విలువైన భూమి బీడువారిపోతోంది. అక్కడ నిర్మించిన ప్రభుత్వ భవనాలు వృథాగా మిగిలాయి. ప్రారంభించకుండానే అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మిగిలాయి. ప్రధానంగా దేవాలయాలు లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకునేందుకు వెనుకాడుతున్నట్లు కొంతమంది గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ధేనువుకొండ గ్రామస్థులకు అవగాహన కల్పించి ఇళ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరముంది.

లెక్కల పార్కును చూపుతున్న విద్యార్థినులు తేజస్విని, సౌజన్య

మూత్రపిండాల పనితీరు వివరిస్తున్న కావ్యశ్రీ, విజయలక్ష్మి, చిత్రంలో బోధనాబృందం

వైజ్ఞానిక ప్రదర్శన అదరహో!

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శుక్రవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానాచార్యురాలు పి.చాముండేశ్వరి నేతృత్వంలో ఆయా తరగతి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినులు రూపొందించిన నమూనాలను ఆయన పరిశీలించారు. స్మార్ట్ వీధిదీపాలు వెలిగించే విధానాన్ని విద్యార్థినులు వివరించారు. లెక్కల పార్కు, మూత్రపిండాల పనితీరును వారు ప్రయోగాత్మకంగా తెలిపారు. మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం జరగాల్సిన వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారమే నిర్వహించినట్లు ప్రధానాచార్యురాలు చాముండేశ్వరి వెల్లడించారు.

వేగంగా నామ్ మరమ్మతులు

అద్దంకి నుంచి మేదరమెట్ల వరకు చేపట్టిన నామ్ రహదారి మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో గుంతల వరకే మరమ్మతులు చేసేవారు. ప్రస్తుతం రోడ్డు మొత్తం వేస్తున్నారు. దీంతో గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోంది. పనులు చేపడుతుండటంతో ట్రాఫిక్‌ను మళ్లించారు. ఒకే రోడ్డులో తాత్కాలిక విభాగినులు ఏర్పాటు చేశారు. దీంతో వాహన చోదకులు కొంత ఇబ్బంది ఎదుర్కొన్నారు. త్వరలో రెండో వైపు పనులు కూడా ప్రారంభిస్తామని నామ్ అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, మేదరమెట్ల

బస్సులో విద్యార్థినులతో గొట్టిపాటి లక్ష్మి

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

దర్శి, న్యూస్‌టుడే: ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలని ఇంటర్ విద్యార్థినులకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి సూచించారు. దర్శిలో ఇంటర్ పరీక్షలు రాసేందుకు బస్సులో వచ్చిన విద్యార్థినులతో ఆమె కొంతదూరం ప్రయాణించారు. పరీక్షలు ఎలా రాస్తున్నారో తెలుసుకుని కొన్ని సలహాలు, సూచనలు చేశారు.

దర్శిలో ఉచిత వైద్య శిబిరం...

దర్శిలో మార్చి 1న భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు, నరసరావుపేటకు చెందిన పలువురు వైద్యులు పాల్గొంటారని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఉచిత పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించనున్నట్లు లక్ష్మి తెలిపారు.

విద్యుత్తు ఉపకేంద్రం సందర్శన

ముండ్లమూరు: విద్యుత్తు వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాలని దర్శి ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ముండ్లమూరు విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈ అంకబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి

దర్శి: ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శి ప్రసాద్, శివరామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం దర్శి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సంఘ నాయకులు మంజుల, జాన్, శ్రీనివాసరావు, మస్తాన్‌వలీ, స్వరూప, కోటేశ్వరరావు, ఇతర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

అద్దంకి, న్యూస్‌టుడే : ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ నాయకులు సహకారం అందించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రత్యేక ఉపకలెక్టర్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయపార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ఉపతహసీల్దార్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

కొత్త జిల్లాలోకి చేరినా.. పాత బోర్డే !

బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని ప్రభుత్వం ప్రకాశంలోకి మార్చింది. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అయితే నేటికీ సంతమాగులూరు మండల పరిధిలోని సరిహద్దుల్లో పాత బోర్డులను మార్చలేదు. దీంతో ప్రయాణికులు, కొత్తవారు అయోమయానికి గురవుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి కొత్త బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంతమాగులూరు

ఎండింది చెట్టు.. కూలితే ముప్పు

మేదరమెట్ల అద్దంకి రోడ్డులోని మార్కెట్‌యార్డు సమీపంలో ర.భ.శాఖ రహదారి పక్కనున్న వేపచెట్టు ఎండిపోయి ప్రమాదకరంగా ఉంది. అది ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం వందలాదిమంది ప్రయాణికులు, విద్యార్థులు ఈ మార్గంలో వెళ్తుంటారు. ప్రమాదవశాత్తు చెట్టు పడితే ముప్పు తప్పదని వెంటనే ర.భ.శాఖ అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మేదరమెట్ల

గ్రంథాలయ నిర్మాణానికి సహకరించండి

అద్దంకి, న్యూస్‌టుడే : కేటాయించిన స్థలంలో అద్దంకి శాఖా గ్రంథాలయం నిర్మాణానికి సహకరించాలని సాధన సమితి నాయకులు కమిషనర్ రవీంద్రకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఎన్నెస్పీ కార్యాలయం వద్ద 10 సెంట్లు కేటాయించారని, దారి సమస్య లేకుండా పనులు సత్వరమే ప్రారంభించాలన్నారు. విశ్రాంత సైనికోద్యోగి సీహెచ్ శేషారెడ్డి, ఉపాధ్యాయుడు రసూల్, న్యాయవాది మహమ్మద్ రఫీ, వ్యాపారి దివ్వెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సాధన సమితి నాయకులు



హ్యాపీ టైలర్స్ డే
మా కస్టమర్లకు, టైలర్స్ సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'టైలర్స్ డే' మరియు రంజాన్ నెల శుభాకాంక్షలు...
Famous
టైలర్స్ & మెటీరియల్స్
రామాటాకీస్ ప్రక్కబజార్
Ph: 77939 42799
Sk. మీరావలి
నవ్యాంధ్ర టైలర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మేదరమెట్ల, న్యూస్‌టుడే:

?: తిమ్మనపాలెం గ్రామంలో పగటి సమయంలో కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు.
– స్థానికులు, తిమ్మనపాలెం

✓: నూతన స్తంభాల ఏర్పాటు పూర్తిచేసి సమస్యను పరిష్కరిస్తాం. – నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, తిమ్మనపాలెం

మాజీ మంత్రితో జనసేన కార్యకర్తలు

జనసేన బలోపేతానికి కృషి

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొణిదెన, గంగపాలెం గ్రామాలకు చెందిన జనసేన కార్యకర్తలు శుక్రవారం పార్టీ నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పాటుపడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.

నేడు శింగరకొండలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ కాకతీయ కమ్మవారి సేవాసమితి కార్యాలయం ఎదుట దాతల సహకారంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఈ విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభిస్తారని సేవాసమితి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. రూ.3.5 లక్షల వ్యయంతో 10.5 అడుగుల ఎత్తు విగ్రహాన్ని నెలకొల్పారు.

శివరాంపురంలో...

తాళ్లూరు, న్యూస్‌టుడే : శివరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శివరాంపురానికి చెందిన ఉపాధ్యాయుడు నిడమనూరి శ్రీకాంత్ భార్య చల్లా దేవిక కరోనా సమయంలో మృతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం సొంత ఖర్చుతో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం వరదారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

బిల్లులివ్వాలని ఆవేదన

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని తెదేపా మండల నాయకుడు సోమేపల్లి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సెల్ఫీ వీడియో విడుదల చేశారు. గతంలో చేసిన పనులకు వైకాపా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వమైనా మంజూరు చేయాలని కోరారు. దీనిపై తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, నాయకుడు కడియాల లలిత్ సాగర్ ఆయనతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కూలీకి గాయాలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ భక్తాంజనేయస్వామి ఆలయం వద్ద చలువ పందిరి నిర్మిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ జారిపడి.. కూలీ వెంకటస్వామికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని తొలుత అద్దంకి, అనంతరం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులు విక్రయించుకుని మద్దతు ధర పొందాలని పసుపుగల్లు సొసైటీ అధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామంలో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతుల్లో మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు వరగాని పౌలు, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి, పందుగుల శ్రీనివాసరెడ్డి, శ్యామ్ ప్రసాదరెడ్డి, వీవీ సుభాషిణి రైతులు పాల్గొన్నారు.

◗ తాళ్లూరు, న్యూస్‌టుడే: కందుల కనీస మద్దతు ధర క్వింటాకు రూ.ఎనిమిది వేలు ఉందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని లబ్ధి పొందాలని ఏవో ప్రసాదరావు సూచించారు. తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 253 ఎకరాల్లో కంది సాగు చేశారన్నారు. రైతు సేవా కేంద్రాల్లో వీఏఏల ద్వారా సీఎం యాప్‌లో నమోదు కావాలన్నారు. తద్వారా మద్దతు ధరకు విక్రయించుకునే వీలు ఉంటుందన్నారు.

కొరిశపాడులో..

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం, రావినూతల, పమిడిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పరిధిలో శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి లభించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం క్వింటాకు రూ.5875 మద్దతు ధర ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని శనగ సాగు చేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పసుపుగల్లులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నాయకులు

బాష్పాంజలి

కీ॥శే॥ శ్రీమతి వడ్డవల్లి సుబ్బరావమ్మ గారు
చందలూరు (గ్రామం) జె.పంగులూరు(మం)
జననం: 1941 మరణం: 14-2-2026
ప్రేమ ఆప్యాయతానురాగాలను మాకు పంచి కుటుంబ అభ్యున్నతికి విశేష కృషిచేసి అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన కీ॥శే॥ శ్రీమతి వడ్డవల్లి సుబ్బరావమ్మ గారి మరణం మాకు తీరనిలోటు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...
భర్త: వడ్డవల్లి సుబ్బారావు
కుమారుడు- కోడలు: వడ్డవల్లి లక్ష్మయ్య- మాధవీలత
కుమార్తెలు- అల్లుళ్ళు: కొల్లా వసుంధరాదేవి- చలపతిరావు (లేట్)
వడ్డవల్లి ఉదయకుమారి- కుర్రా హనుమంతరావు
పెంట్యాల రమాదేవి- రామలింగస్వామి
మనుమలు, మనుమరాండ్రు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: నేడు ది 28-2-2026 శనివారం చందలూరులోని మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

రైజ్‌లో క్రీడా సందడి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న రైజ్ కళాశాల బృందం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యూజన్ ఫెస్ట్‌లో భాగంగా శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి శిద్దా హనుమంతరావు వీటిని ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి 70కి పైగా జట్లు హాజరైనట్లు రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక తెలిపారు. నాకౌట్ పద్ధతిలో పోటీలు జరిగాయని, ఫైనల్‌కు వచ్చిన వారికి శనివారం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు, సూర్యకుమారి, గౌరవ ఛైర్మన్ రంగమన్నార్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యలో సేవలకు అవార్డు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలకు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు లభించింది. ఆసియా టుడే మీడియా వారు ఏటా విద్య, వైద్య, ఫార్మా, వ్యాపార, పర్యావరణ రంగాల్లో విశేష సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేస్తారు. ఏపీలో సాంకేతిక విద్యారంగంలో ఉత్తమ సేవలందిస్తూ, ఇంజినీరింగ్ విద్యలో రీసెర్చ్‌ని ప్రోత్సహిస్తున్న క్విస్ కళాశాలకు ఈ గుర్తింపు లభించింది. విశాఖలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ వైవీ హనుమంతరావు, ప్లేస్‌మెంట్ విభాగం డీన్ జగదీష్‌లు అవార్డు అందుకున్నారు. ఈ పురస్కారం రావడం ఆనందంగా ఉందని కళాశాల అధినేత నిడమానూరి సూర్యకల్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రిదేవి పేర్కొన్నారు. తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు

నిరుపేద మహిళకు తోపుడుబండి వితరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ ఉపాధి కోసం తోపుడు బండి అందజేశారు. గంటాపాలేనికి చెందిన విజయలక్ష్మి తన కుమారుడితో కలిసి ఒక టిఫిన్ బండి వద్ద కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. సొంతిల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న ఆమెకు ఇద్దరు దాతల సాయంతో ట్రస్టు కార్యదర్శి సర్దార్ బాషా తోపుడు బండి అందజేశారు.

ఎక్స్‌ప్రెస్‌లు నిలపాలని వినతి

ఒంగోలు అంజయ్యరోడ్డు: సంతనూతలపాడులో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులన్నీ ఆపే సౌకర్యం కల్పించాలని శుక్రవారం ఐద్వా నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఒంగోలుకు దగ్గరగా ఉండటంతో ఉద్యోగ, వ్యాపార వర్గాలకు చెందినవారు అనేక మంది సంతనూతలపాడు, చుట్టుపక్కల గ్రామాల్లో నివాసం ఉంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సాధన నిత్యం.. ఉన్నతోద్యోగం తథ్యం!

న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

'శ్రమ నీ ఆయుధం అయితే.. విజయం నీ బానిస అవుతుంది' ..అని ఓ వ్యక్తిత్వ వికాస నిపుణుడు చెప్పిన మాటలను వీరు నిజం చేశారు. అనుకున్నట్లే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినా.. వారిలో ఇంకా ఏదో వెలితి ఉండిపోయింది. దీంతో వారి లక్ష్యం గ్రూప్స్‌పై పడింది. ఉద్యోగాలు చేస్తూనే కొత్త గమ్యంవైపు నిత్యం పయనించి రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా, గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్‌గా కొలువులు సాధించి ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. వారి విజయ పథం ఎంతో మంది యువతకు మార్గనిర్దేశనం. ఆ ఇద్దరి గురించి తెలుసుకుందామిప్పుడు.

ఇంకా అయిపోలేదు..

నాగులుప్పలపాడు మండలం మాచవరానికి చెందిన బెల్లం నాగేశ్వరరావు, జయలక్ష్మీ దంపతులకు వినయ్, రాహుల్ ఇద్దరు కొడుకులు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కొడుకులను కష్టపడి చదివించారు. రాహుల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. **వినయ్** 2018లో బీఏ పూర్తిచేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. గ్రూప్-1లో 1:2 రేషియోలో ఇంటర్వ్యూ వరకు వెళ్లినా ఫైనల్ ఫలితాల్లో తను పేరు లేదు. అంతలోనే 2019లో గ్రామ సచివాలయంలో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం వచ్చింది. కొలువు సాధించినా 2023లో గ్రూప్-2కు సిద్ధమయ్యాడు. ప్రిలిమ్స్‌లో మంచి మార్కులు రావడంతో ఉద్యోగానికి ఏడాదిపాటు సెలవు పెట్టి ప్రిపేర్ అయ్యారు. తొలుత రోజుకు 6-8 గంటల పాటు ప్రిపేర్ అయ్యాడు. పరీక్ష మూడు నెలల ముందు రోజుకు 10-13 గంటల పాటు పుస్తకాలతో కుస్తీపట్టి రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికై ప్రభుత్వ కొలువులో మరింత ఉన్నతి సాధించాడు. ప్రిపరేషన్ ఇంతటితో ఆగలేదని గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్ కావడమే తన లక్ష్యమని వినయ్ చెబుతున్నారు.

పట్టు సడలనివ్వకుండా..

పీసీపల్లి మండలం పెదమరిమడుగుకు చెందిన **మోతుకూరి రవీంద్ర బాబు** కుటుంబం ఒంగోలులో స్థిరపడింది. రవీంద్ర బాబుకు చిన్నతనంలోనే పోలియోతో నడక పోయింది. మైనంపాడు డైట్ కాలేజీలో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి 2001 డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. అనంతరం డిగ్రీ పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తికి ఏడాది సెలవు పెట్టి గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. ఇలా 2016లో గ్రూప్-2 రాసి విజయం సాధించి ఆర్‌అండ్‌బీలో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ సాధించి విజయవాడలో ఉద్యోగంలో చేరారు. ఇంతలోనే తన తండ్రి మరణించడం, దీంతో ఆవేదనకు గురవుతున్న తల్లి, ఇద్దరు చెల్లెళ్లకు ఆసరాగా నిలవాలనుకున్నాడు. నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాన్ని వదులుకొని మళ్లీ రివర్షన్ తీసుకొని ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరారు. కానీ గ్రూప్స్ సాధించాలనే కోరిక మాత్రం వెంటాడుతూనే ఉంది. ఇంతలోనే 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో పూర్తిస్థాయిలో సిద్ధమై మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగం సాధించారు. ఉద్యోగంలో చేరేందుకు గురువారమే ఆయన కౌన్సిలింగ్‌కు వెళ్లారు. పెద్ద లక్ష్యాలు పెట్టుకున్నప్పుడు పట్టు సడలనివ్వకూడదని రవీంద్రబాబు సూచించారు.

డీఎంహెచ్‌వో కార్యాలయ ఏవోగా మురళీకృష్ణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా టి.మురళీకృష్ణ నియమితులయ్యారు. ఆయన నెల్లూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. శుక్రవారం ఆయన డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లును కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ విభాగాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

రాష్ట్రస్థాయి వక్త పోటీలకు ఎంపిక

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వక్త పోటీల్లో ప్రతిభ చూపిన పేస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని పృథ్వీజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పేస్ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారాయుడు, అధ్యక్షుడు చిన్నాజీ మాట్లాడుతూ శనివారం రాష్ట్రస్థాయి పోటీలు గుంటూరులోని కిడ్స్ కళాశాలలో జరుగుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం అలవాటు చేయడానికి ఈ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు.

మిగులు బడ్జెట్ రూ.38.27 లక్షలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రానున్న ఆర్థిక సంవత్సరానికి చీమకుర్తి పురపాలక సంఘానికి సంబంధించి రూ.38.27 లక్షల మిగులు బడ్జెట్‌ను ఆమోదించారు. ఛైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. రెవెన్యూ ఆదాయం రూ.6.29 కోట్లుగా, మూలధన ఆదాయం రూ.13.20 కోట్లుగా వెరసి మొత్తం రూ.19.49 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో రూ. రెవెన్యూ వ్యయం రూ.5.90 కోట్లు, మూల ధన వ్యయం రూ.13.55 కోట్లు కలిపి మొత్తం రూ.19.45 కోట్లుగా చూపారు. రూ.38.27 లక్షల మిగులుతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఆయా పద్దుల వారీగా కేటాయింపులను సమావేశంలో చదివి వినిపించారు. వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

భూ కబ్జాలపై విచారణ జరపాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో జరిగిన భూ కబ్జాలు, మెప్మాలో బోగస్ రుణాలపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లను కోరనున్నట్లు మాజీ మంత్రి, జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన సందర్భంగా తన గృహంలో మీడియాతో మాట్లాడారు. కూటమిలో ఉన్నందున క్రమశిక్షణ అతిక్రమించి ఏదంటే అది మాట్లాడకూడదన్నారు. తాను హైదరాబాద్‌లో ఉంటున్నా తనమీద, కుమారుని పైనా కొందరు విమర్శలు చేస్తూనే ఉన్నారన్నారు. వాటికి పార్టీతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా సమాధానం ఇవ్వదలచుకున్నట్లు తెలిపారు. ట్రంక్ రోడ్డు విస్తరణలో నష్టపోయేవారికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

సాగర్ జల సవ్వడి

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం దిగువన ఒంగోలు బ్రాంచి కాలువలో సాగర్ జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. కొద్ది రోజులుగా రిజర్వాయర్ నుంచి దిగువకు 300 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తుండటంతో ఓబీసీ జలకళను సంతరించుకుంది. రామతీర్థం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 85.34 మీటర్లు. శుక్రవారం సాయంత్రానికి 81.91 మీటర్లుగా ఉంది. ఓబీసీ ద్వారా సుమారు 220 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అదే సందర్భంలో దిగువకు 314 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కందుకూరు మంచినీటి పథకానికి 10 క్యూసెక్కులు, ఇతర తాగునీటి పథకాలకు 11 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. దిగువకు త్రోవగుంట తదితర మేజర్, మైనర్ కాలువలకు విడుదల చేస్తున్నారు.

చీమకుర్తి ఓబీసీలో పరవళ్లు తొక్కుతున్న సాగర్ జలాలు

క్యూరింగ్‌లో అప్రమత్తత అవసరం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పొగాకును పండించి క్యూరింగ్ సమయాల్లో అప్రమత్తంగా ఉండకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని వెల్లంపల్లి పొగాకు వేలం నిర్వహణాధికారి గిరిరాజా కుమార్ తెలిపారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన.. శుక్రవారం రైతు మిత్ర బృందంతో కలిసి గుండ్లాపల్లి, నాగన్నపాలెం, తిమ్మన పాలెం గ్రామాల్లో పొగాకు క్షేత్రాలు, క్యూరింగ్, గ్రేడింగ్ పనులను పరిశీలించారు. ప్రస్తుత కాలానికి దిగుబడులు తగ్గినప్పటికీ నాణ్యమైన రంగులు ఉన్నాయన్నారు. ఇదే నాణ్యతను కొనసాగించాలని సూచించారు.

1న గురుకులాల ప్రవేశ పరీక్ష

చీమకుర్తి, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం మార్చి 1న పరీక్ష జరగనుంది. 5వ తరగతి వారికి ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం నుంచి 1.30 గంటల వరకు, సాయంత్రం 3 నుంచి 4.30 గంటల వరకు ఐఐటీ, నీట్ విభాగాల వారికి ప్రవేశ పరీక్ష జరగనుంది. తమకు కేటాయించిన కేంద్రాల్లో విద్యార్థులు హాజరు కావాలని అధికారులు సూచించారు.

వైభవంగా వార్షికోత్సవాలు ప్రారంభం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు పరాంకుశం అజయ్‌బాబు, గుంటూరుకు చెందిన జగదీష్ కుమారాచార్యుల బృందం స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ప్రారంభించింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

ఆలయ అభివృద్ధికి విరాళాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ గర్భగుడి జీర్ణోద్ధరణకు శ్రీవారి వనం కమిటీ అధ్యక్షుడు మార్నేని కృష్ణారావు రూ. 15 లక్షల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆలయ ప్రాంగణంలోని గర్భగుడి శిథిలమవుతున్న తరుణంలో స్థానిక శాసనసభ్యుడు బీఎన్ విజయ్ కుమార్ సహకారంతో దేవాదాయ శాఖ మ్యాచింగ్ గ్రాంట్‌తో కలిపి రూ. 1.5 కోట్లు కేటాయించింది. గ్రామస్థులు, దాతలు రూ. 50 లక్షలను డిపాజిట్ చేయాలి. ఇందులో భాగంగా శుక్రవారం మార్నేని వీరయ్య భార్య సుబ్బాయమ్మ, కుమారులు శ్రీనివాసరావు, శ్రీరామమూర్తి, కృష్ణారావులు రూ.15,00,116 ఆలయ ట్రస్టు ఛైర్మన్ రాఘవ, ఈవో లీలాకృష్ణకు అందజేశారు. శ్రీవారి వనం కమిటీ గౌరవాధ్యక్షుడు కావూరి వాసు రూ. 1,11,116 లను ఆలయ పాలక వర్గానికి అందజేశారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహనిర్మాణ సంస్థ పీడీ పెరుగు శ్రీనివాసప్రసాద్ సూచించారు. శుక్రవారం సంతనూతలపాడు ఎస్టీ కాలనీలో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గృహ నిర్మాణ శాఖ నుంచి మంజూరైన ఇళ్లను సత్వరమే పూర్తి చేసుకోవాలన్నారు. కాలనీలో 166 మంది లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయాయని, ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షల నిధులు కేటాయించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనంగా రూ.50 వేలను అందజేస్తున్నట్లు తెలిపారు. డీఈఈ చెన్నరాయుడు, ఏఈ ఎన్.మణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గుడిపూడివారిపాలెం గ్రామ నివాసి గుడిపూడి నరసింహారావు గారి కుమారుడు గుడిపూడి ప్రసాద్ గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై సర్వసంపూర్ణ హక్కులు కలిగి అనుభవిస్తూ యుండిరి. కాగా, ఇటీవల సదరాస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా తే. 25-06-1984దిన శ్రీ దాసరి వెంకట సుబ్బయ్య గారి కుమారుడు వివేకానంద వగైరాలు శ్రీ గూడపాటి వెంకటేశ్వర్లు గారి కుమార్తె రాణిరత్నకుమారి గారి పేరిట వ్రాయించి ఒంగోలు సబ్ -రిజిస్ట్రార్ కార్యాలయమందు రిజిస్టరు చేసిన డ.నెం. 2430/1984దు గల రిజిస్టర్డు విక్రయ పత్రము నా క్లయింటు వద్ద పోయినందువలన సదరు విషయమై నా క్లయింటు ప్రజాశక్తి తెలుగు వార్తాపత్రిక నందలి ప్రకాశం జిల్లా ఎడిషన్ నందు తే. 18-02-2026దిన ప్రకటన ఇచ్చినారు దొరకనందున పోలీస్ రిపోర్ట్ ఇవ్వగా ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్ వారు సదరు విషయమై విచారణ చేసి సదరు దస్తావేజు దొరకలేదని తే.23-02-2026 దిన సర్టిఫికెట్ జారీచేసియుండిరి.

కాగా ప్రస్తుతం నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తన అవసరముల నిమిత్తం ఇతరులకు విక్రయించదలచి కావున సదరు ... తెలియజేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశంజిల్లా, ఒంగోలు సబ్.డి.యిలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన మామిడిపాలెం గ్రామ సర్వేనెం. 9/1దులో ప్లాటు నెం. 6,7,26 & 27ల్లు దాఖలా 1480 చ.గ.లు లేక 1243.20 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** 30 అడుగులు వెడల్పు గలరోడ్డు. **దక్షిణం:** ప్లాటు నెం. 7,8, & 25ల్లు స్థలం. **పడమర:** బజారు. **ఉత్తరం:** బజారు.

ఇట్లు/- **ఇమ్మడిశెట్టి శివజ్యోతి., M.A.LL.M.,**
ఒంగోలు న్యాయవాది, **A-17**, న్యాయవాది సదన్,
తేది: 27-2-2026 జిల్లాకోర్టు ఆవరణ, ఒంగోలు, ప్రకాశం జిల్లా

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం: 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు: 8247324766
కొత్తపట్నం: 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: పెళ్లూరు సాయిబాబా కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. తీవ్ర దుర్వాసన వస్తుంది. కాలువలు శుభ్రం చేయాలి.
–లక్ష్మి, స్థానికురాలు

✓: పరిశీలించి వెంటనే కాలువలను శుభ్రం చేయిస్తాం. పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డు గాంధీపార్కు వెనుక బజారులో ఉన్న నాలుగు వీధి దీపాలు వెలగడం లేదు. ఆయా వీధుల్లో రాత్రి వేళల్లో చీకట్లు అలముకున్నాయి. –స్థానికులు

✓: ఎలక్ట్రికల్ విభాగం సిబ్బందిని పంపించి లైట్లు రిపేరు చేయిస్తాం.
–ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: శ్రీనివాసకాలనీ మొదటి లైన్ అడ్డరోడ్డులో ఖాళీ స్థలాల్లో ముళ్ల కంపలు, పిచ్చి చెట్లు పెరిగి దోమల బెడద ఎక్కువైంది.
–రమేష్‌బాబు

✓: సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లి స్థలాల యజమానుల సమాచారం ఇస్తే నోటీసులు పంపిస్తాం.
– ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: సంతనూతలపాడు ఒద్దిరపాలెంలో రోడ్డు దెబ్బతింది. ద్విచక్రవాహనాలు సైతం వెళ్లలేనంత తీవ్రంగా దెబ్బతింది. మరమ్మతులు చేయాలి.
–వెంకటేశ్వర్లు, వాహనచోదకుడు

✓: సంతనూతలపాడు నుంచి మద్దులూరు వరకు రెండు గ్రామాలను కలిపే రోడ్డు నిర్మాణం కోసం రూ.32 కోట్లతో అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.
–మాధవరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ

న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు, ఒంగోలు నగరం, సంతనూతలపాడు

గర్భిణుల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సమస్యాత్మక వ్యాధులున్న గర్భిణుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ కమలశ్రీ తెలిపారు. శుక్రవారం జీజీహెచ్ సమావేశ మందిరంలో ప్రసూతి సంక్లిష్టతలున్న గర్భిణుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవం తరువాత బిడ్డ సంరక్షణ, క్లినికల్ పరీక్షలు, పౌష్టికాహారం, తల్లిపాలు ప్రాధాన్యత అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుజన, రవళి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం నమ్మొద్దు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: బాప్టిస్టు చర్చిలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణ బాధ్యతను చెన్నై హైకోర్టు ప్రతిపాదించిన విశ్రాంత జడ్జి పర్యవేక్షణలోనే జరుగుతాయని గంగవరపు భాస్కరావు, రాచపాటి వినోద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొందరు ఎన్నికలు తామే నిర్వహిస్తామంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా చెన్నై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీను మీడియా ప్రతినిధులకు అందజేశారు.

విద్యుత్తు లైన్ పనుల పరిశీలన

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని అన్నంగి గ్రామంలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను శుక్రవారం విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులను నిర్వహించాలన్నారు. అనంతరం మద్దిపాడు సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. మండల పరిధిలో విధుల నిర్వర్తిస్తున్న సిబ్బందితో సమావేశమై తగు సూచనలు చేశారు. ఆయన వెంట డీఈఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా .. ముగ్గురికి గాయాలు

పొలాల్లోకి దూసుకెళ్లిన ఆటో

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని వెళుతున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన శుక్రవారం ముప్పాళ్ల వద్ద చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా పాపాయపాలేనికి చెందిన కూలీలు ఆటోలో ఈదుమూడి సమీప పొలాల్లో శనగ కోతకు వచ్చారు. పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామం వెళుతుండగా మద్దిరాలముప్పాళ్ల వద్ద హైలెవల్ బ్రిడ్జి పైకి ఆటో ఎక్కలేక పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పన్ను వసూలు తప్పనిసరి

సంతనూతలపాడు: మండలంలో నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో రవి కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు క్రిస్టియన్‌పాలెం సమీపంలో గ్రామస్థులను దీనిపై అవగాహన కల్పించారు. యూఎస్, మన మిత్ర, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్, పి-4 బంగారు కుటుంబాలు.. ఇలా పలు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

దారి పక్కనే వ్యర్థాలు!

ఈ చిత్రం వెంగముక్కపాలేనికి వెళ్లే మార్గంలోనిది. ఇక్కడ నగరపాలక సంస్థ కేటాయించిన స్థలంలో భవన నిర్మాణ వ్యర్థాలను పారబోస్తున్నారు. వాటిని లోపలకు కాకుండా రోడ్డు పక్కనే వేయడంతో జారి రహదారిపైకి వస్తున్నాయి. రాత్రి సమయంలో అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

వైభవంగా గిరిప్రదక్షిణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం చుట్టూ గిరి ప్రదక్షిణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతినెలా శుక్ల ఏకాదశి నాడు శ్రీవారి వనం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. గోవింద నామ భజన ఉభయదాతలు మన్నం వారు భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీవారి వనం అధ్యక్షుడు మార్నేని కృష్ణారావు, కోశాధికారి, మన్నం శ్రీనివాస్, బోయపాటి సుబ్బారావు, నారి పెద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చేపల అక్రమ పెంపకందారులపై చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయాన్ని అన్నంగి, బూరేపల్లి గ్రామ పరిసరాల్లో కొందరు ఆక్రమించుకొని చేపల చెరువులు తవ్వారు. వాటి వ్యర్థాలను జలాశయంలోకి వదులుతూ నది జలాలను కలుషితం చేస్తూ ప్రజారోగ్యాన్ని తూట్లు పొడుస్తున్నారు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో 'గుండ్లకమ్మ...కట్టిడి చెమ్మ' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా మత్స్యశాఖాధికారి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమాచారం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జలాశయం సమీపంలో ఉన్న చేపల చెరువులకు లుకట్టి చెరువుల అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు మత్స్య అభివృద్ధి అధికారి డి.ఆశా, గ్రామ మత్స్య సహాయకుడు అంజనేయులు నిర్ధారించారు. దీనిపై తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నీటి పరీక్షల పరిశీలన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో కుళాయిల ద్వారా వస్తున్న నీరు కొన్ని ప్రాంతాల్లో కలుషితమవుతున్నట్లు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం కమిషనర్ కె.వెంకటేశ్వరరావు స్వయంగా నీటిని పరిశీలించారు. వాటర్‌వర్క్స్ సిబ్బంది నమూనాలు సేకరించి చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. ఎక్కడైనా లీకులున్నా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలని ట్యాప్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన 7, 8 డివిజన్లలో జరుగుతున్న నీటి పరీక్షలను పరిశీలించి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య పాల్గొన్నారు.

దుకాణదారులకు జరిమానా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయిస్తున్న దుకాణాలపై నగరపాలక సంస్థ అధికారులు దాడులు నిర్వహించారు. కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఇన్‌ఛార్జి శానిటరీ సూపర్‌వైజర్ షేక్ బాజ్జి కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలను తనిఖీ చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. దుకాణదారులకు అవగాహన కల్పించారు. వాటిని విక్రయిస్తున్న వారికి మొత్తం రూ.30 వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. ముళ్లకంపకు నిలయాలు

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు నివాసితులకు ఇబ్బందికరంగా మారాయి. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఎక్కడెక్కడో ఉంటూ.. వాటిని పట్టించుకోకుండా వదిలేయడంతో ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి పాములు తిరుగాడుతున్నాయి. కొన్నిచోట్ల విషపురుగులు తిరుగాడి ఇళ్లలోకి వస్తున్నాయి. మురుగు కాలువలు లేనిచోట ఇళ్లలో నిరంతరం వ్యర్థ నీరు చేరి అపరిశుభ్రంగా మారుతున్నాయి. దోమల బెడద ఎక్కువై కంటిమీద కునుకు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో 64 వేల అసెస్మెంట్లు (ఇళ్లు) ఉండగా, కొత్తగా ఏర్పడిన శివారు కాలనీల్లో ఇళ్లతో పాటు ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. నిబంధనల ప్రకారం ప్లాటు యజమాని మట్టితో మెరక తోలుకుని పక్క ఇళ్లవారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్ర వాతావరణం కల్పించాలి. దీనిని నగరంలో ఎవరూ పాటించడం లేదు.

నోటీసుల జారీ అంతంతమాత్రంగానే...

ఖాళీ స్థలాల్లో ముళ్లచెట్లు, మురుగునీటి సమస్య పరిష్కారానికి కార్పొరేషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇటీవల కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సచివాలయ కార్యదర్శులకు ఆదేశాలిచ్చారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలు గుర్తించి యజమానుల ఫోన్ నంబర్, చిరునామా సేకరించి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇది ఆచరణలో సక్రమంగా అమలు కావడం లేదు. ఇప్పటి వరకు పది మందికి మాత్రమే నోటీసులు జారీ చేశారు. దీనిపై శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది ఖాళీ స్థలాల యజమానుల చిరునామాలు సేకరిస్తున్నారని, నోటీసులు ఇచ్చాక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. వారు స్పందించకపోతే కార్పొరేషన్ డబ్బులతో బాగుచేయించి తరువాత వారి నుంచి వసూలు చేస్తామని తెలిపారు.

శ్రీనివాసకాలనీ మొదటి లైన్ అడ్డరోడ్డులో ఖాళీ స్థలాల్లో పెరిగిన చిల్లచెట్లు

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం ఫిబ్రవరి 28, 2026

పనులకు.. ప్రవాహమే అడ్డు!

వేచిచూసే ధోరణిలో అధికారులు



స్టాప్‌లాక్ గేట్ల అమరిక

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సోమశిల జలాశయం క్రస్ట్‌గేట్లకు రోప్‌ల ఏర్పాటు, ఇతర సమస్యల పరిష్కారానికి రూ. 2.4 కోట్లు, కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ పనులకు రూ. 5.5 కోట్లు మంజూరైన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టినా.. ప్రారంభానికి వరద ప్రవాహం ప్రతిబంధకంగా నిలుస్తోంది. అధికారులు మాత్రం నిర్వహణకు మేరకు తగ్గనే.. పనులు చేపడతామని చెబుతున్నారు.

65.72 టీఎంసీల నిల్వ

జలాశయంలో 65.72 టీఎంసీల నిల్వ ఉండగా- 766 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. అయినప్పటికీ క్రస్ట్ గేట్లకు రోప్‌లు అమర్చేందుకు సిద్ధమయ్యారు. రెండో నంబరు గేటు లీకేజీ అధికంగా ఉంది. దాంతో మొదట ఇక్కడ ఏర్పాటు చేసి.. సీల్స్ వేయాలని నిర్ణయించారు. ఆ మేరకు స్టాప్‌లాక్ గేట్లు పెట్టారు. ఇక వస్తే వరద ప్రవాహం పెరిగే అవకాశం లేదని నిర్ధారణకు వచ్చిన వెంటనే మరమ్మతులు చేయనున్నారు. అందుకోసం ఎదురు చూస్తున్నారు.

రెగ్యులేటర్ మరమ్మతులకూ..

కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ మరమ్మతులకూ ప్రస్తుతం ఉన్న నిల్వ కొంత ప్రతిబంధకంగా ఉంది. మరికొంత తగ్గే వరకు వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం సోమశిల నుంచి నాలుగు వేల క్యూసెక్కులు విడుదలవుతోంది. అంటే.. నిర్దేశించుకున్న మేరకు త్వరలోనే తగ్గే అవకాశం ఉంది. డిజైన్లు, ఇతర పనులు ఇప్పటికే సిద్ధం చేశారు. దీనిపై ప్రాజెక్టు ఈఈ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ.. 'క్రస్ట్ గేట్లకు రోప్‌లు బిగించే పనులు చేపడుతున్నాం. సజావుగా చేసి.. సమస్య పరిష్కరించేలా చూస్తాం. ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అన్నారు.

పింఛన్ల పంపిణీ నేడు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి ఒకటో తేదీన పంపిణీ చేయాల్సి ఉండగా.. ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం లబ్ధిదారులకు నగదును అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 2,89,647 మందికి రూ. 126,91,21,500 అందజేస్తారు. ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయ ఉద్యోగులు పింఛనుదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పంపిణీకి 13,265 క్లస్టర్లలో 6,593 మంది సిబ్బందికి విధులు కేటాయించినట్లు డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు.

బాగుంది తీరు.. పెరగాలి జోరు!

పోలీసు సేవలపై 70.9 శాతం సంతృప్తి

అవగాహన కార్యక్రమాలు పెరగాలని సూచన

ఈనాడు, నెల్లూరు: మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం.. ఈ అంశంపై మరింత దృష్టి సారించింది. జిల్లాలో ప్రస్తుత పరిస్థితి? మహిళలకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న వేధింపులు? వాటిపై పోలీసులు స్పందిస్తున్న తీరు? వారి భద్రతకు చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించగా- 70.9 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అసంతృప్తి వ్యక్తం చేసిన వారిలో ఎక్కువ మంది అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంపైనే సమాధానం ఇచ్చారు. ఇటీవల కోవూరు నియోజకవర్గంలో ఓ బాలిక మృతికి కారణమైన ఇద్దరు మైనర్లపై వెంటనే కేసులు కట్టడం.. వారిని కోర్టుకు హాజరుపరచడం వంటివి ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందిస్తున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

ప్రశ్నలు	అవును	కాదు/లేదు
మీ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు/నేరాలు జరుగుతున్నాయా?	18.5	81.5
మహిళలపై జరుగుతున్న నేరాలపై పోలీసులు సక్రమంగా స్పందిస్తున్నారా?	72.6	27.4
మహిళా రక్షణ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయా?	46.1	53.9

సర్వే అంశం: మహిళలపై నేరాలు- స్పందిస్తున్న తీరు (శాతాల్లో)

సంతృప్తి: 70.9 | అసంతృప్తి: 29.1 | జిల్లా స్థానం: 4

టాప్ 20లో.. మూడు స్టేషన్లు

రాష్ట్రంలో బాగా పని చేస్తున్న మొదటి 20 పోలీసు స్టేషన్ల జాబితాలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మూడు నిలిచాయి. వీటిలో మొదటిది నెల్లూరు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్. దీని పరిధిలో మొత్తం 217 మంది బాధితులతో మాట్లాడగా.. 74.35 శాతం మంది సానుకూలత, 25.65 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరిలో ఎక్కువగా మహిళా రక్షణకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు జరగడం లేదని చెప్పారు. 18.31 శాతం మంది పోలీసులు సక్రమంగా స్పందించడం లేదన్నారు. కావలి ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 179 మందితో మాట్లాడగా.. 72.95 శాతం సంతృప్తి.. 27.05 శాతం అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. ఇక్కడ ఎక్కువగా పోలీసులు స్పందిస్తున్న తీరుపై సానుకూలత తెలిపారు. ఉలవపాడు స్టేషన్ పరిధిలో 238 మందితో మాట్లాడగా.. 72.95 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆలోచనతో విరిసి.. సృజనతో మెరిసి!

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

చిన్నారుల జిజ్ఞాస.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం తోడైంది. ఆ చిట్టి మనసుల ఆలోచనలు.. ఆచరణలోకి వచ్చాయి. జన బాహుళ్యంలోని ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు లభించాయి. ఔరా అనిపించే ఆ ప్రాజెక్టులపై జిల్లా సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. - న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య), కావలి, చిల్లకూరు, మర్రిపాడు, ఆత్మకూరు

ఆ దుర్ఘటన కదిలించింది..

ఇటీవల కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగి 23 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ దుర్ఘటన నేపథ్యంలో కొండాపురం మండలం నేకునాంపేట జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు నాగ చైతన్య, హిదయతుల్లా.. ప్రధానోపాధ్యాయుడు రమణ, గైడ్ టీచర్ హరిప్రసాద్ పర్యవేక్షణలో 'నిత్యజీవితంలో శాస్త్ర సాంకేతిక ప్రధాన అంశం' అంశంగా 'సేవ్ లైఫ్ ఫ్రం ఫైర్ యాక్సిడెంట్' ప్రాజెక్టును రూపొందించారు. సెన్సార్ ద్వారా బస్సుకు ఉన్న తలుపులు, అత్యవసర ద్వారం తెరుచుకునేలా ప్రయోగాత్మకంగా తయారు చేశారు. ఈ ప్రాజెక్టు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సైన్స్ సమగ్ర మహోత్సవం- 2కే26కు ఎంపికైంది.

పునరుత్పాదక ఇంధన పరిష్కారాల్లో..

కావలి డివిజన్ గంగిరెడ్డిపాలేనికి చెందిన అంకిరెడ్డి ఓబులరెడ్డి తిరుపతి ఎన్ఐటీలో పీహెచ్‌డీ పూర్తి చేసి పరిశోధనలు చేస్తున్నారు. పీహెచ్‌డీలో భాగంగా శక్తి నిల్వకు గ్రీన్ పరికరాలైన జింక్, ఎయిర్ బ్యాటరీలు, నీటి విభజన, సూపర్ కెపాసిటర్లు.. ఇలా భవిష్యత్తు ఇంధన పరిష్కారాలపై శ్రద్ధ చూపారు. నానో నిర్మాణాల అభివృద్ధితో పునరుత్పాదక శక్తి, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీసే సామర్థ్యంపై శ్రమించారు. వివిధ అంతర్జాతీయ సైన్స్ జర్నల్స్‌కు 25 పరిశోధనా పత్రాలను సమర్పించారు.

వాహన ఇంజిన్లు వేడెక్కకుండా..

చిల్లకూరు మండలం వరగలి ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు వై.మోక్షిత్, కె.సురేంద్ర ఇటీవల తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 'ఆటోమేటిక్ ఇంజిన్ కూలింగ్ సిస్టం' అనే పరికరాన్ని ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు మరుద్వతి ప్రోత్సాహం.. సైన్స్ ఉపాధ్యాయులు సాయిగీత సహకారంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే వాహనాల ఇంజిన్లు వేడెక్కకుండా నియంత్రించే వ్యవస్థను రూపొందించారు. తమ పరికరం పర్యావరణ సమతౌల్యతను కాపాడుతుందని చెబుతున్నారు.

అలారంతో అప్రమత్తం

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎస్.వెంకట విఘ్నేష్, షేక్ రిహాన్.. దొంగతనాల నియంత్రణ దిశగా అప్రమత్తం చేసే అలారం రూపొందించారు. ఇందుకోసం ఛార్జర్, లైటు, అలారం, సెన్సార్లను ఉపయోగించారు. పరికరాన్ని గుమ్మానికి అమర్చుతారు. ఎవరైనా దాటి లోపలికి వెళితే.. అలారం దానంతట అదే మోగుతుంది. ప్రస్తుత సైన్స్ పోటీలకు దీన్ని సిద్ధం చేశారు.

రైతన్న చేతికి మంకీగన్

మర్రిపాడు మండలం నందవరం ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు పార్థు, బహరేజ్ రూపొందించిన మంకీగన్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైంది. పొడవాటి పీవీసీ పైపులతో తయారు చేసిన ఈ గన్‌లో.. కొంత కాల్షియం కార్బైడ్, తగినంత నీటిని కలిపితే అసిటలీన్ గ్యాస్ విడుదలవుతుంది. దానికి చిన్న స్పార్క్ ఇస్తే పెద్ద శబ్దం వస్తుంది. దీని ద్వారా కోతుల బెడద నుంచి పంటను రక్షించుకోవచ్చు.

అబ్బురం.. ఆకాశ వీక్షణ

టెలిస్కోప్‌లో నక్షత్రాలను వీక్షిస్తున్న విద్యార్థినులు

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం 'ఆకాశ పరిశీలన' ఆసక్తికరంగా సాగింది. జిల్లా సైన్స్ కేంద్రం పరిశోధకులు నెల్లూరు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో.. స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సౌర వ్యవస్థ, గ్రహాలు, నక్షత్రాలు, పాలపుంత, భూమి, చంద్రుల విశేషాలను దృశ్యరూపకంగా వివరించారు. ప్రిన్సిపల్ సుజాత పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కావలి

దీపం-2.. జమకాని సొమ్ము

● నెల్లూరు అంబేడ్కర్ నగర్‌కు చెందిన రమణమ్మ 'దీపం-2' కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందేందుకు అర్హులు. కానీ, రాయితీ సొమ్ము జమకావడం లేదు. ఒక నెల మాత్రమే పడింది. పౌరసరఫరాలశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళితే జమ అవుతుందని చెబుతున్నారే తప్ప.. డబ్బు మాత్రం పడటం లేదన్నారు.

● నెల్లూరు రూరల్ మండలానికి చెందిన భాగ్యలక్ష్మిదీ ఇదే పరిస్థితి. ఈమెకు ఒక్కసారి కూడా రాయితీ సొమ్ము జమకాలేదు. అధికారులను ఆమె పేరిట బ్యాంకు ఖాతాకు సొమ్ము పడిందని చెబుతుండగా.. తన ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని బాధితురాలు వాపోతున్నారు.

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

జిల్లాలోని దీపం-2 పథకం లబ్ధిదారులకు రాయితీ సొమ్ము జమ కావడం లేదు. గ్యాస్ సిలిండర్ నమోదు చేసుకున్న ప్రతిసారీ.. డబ్బు జమైందో? లేదో? నని బ్యాంకులకు వెళ్లి ఆరా తీయడం.. పడలేదన్న మాటతో నిరాశగా వెనుదిరగడం సర్వసాధారణంగా మారింది. పథకం లబ్ధి పొందేందుకు తొలుత బ్యాంకు ఖాతాలకు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉండగా- చేయించుకున్నా సాంకేతిక సమస్యలతో ప్రక్రియ అపరిష్కృతంగా ఉంటోందని చెబుతున్నారు.

ఇదీ సంగతి

కనెక్షన్లు	2,33,398
డొమెస్టిక్	4,83,859
సీఎస్ఆర్	1,00,208
ఉజ్వల్	24,319
మొత్తం	8,41,784
రాయితీ	రూ.9,23,83,730

ఆరు అంచెల విధానం

రాయితీ సొమ్ము జమ కావాలంటే.. ఆరు అంచెల విధానాన్ని అధిగమించాలి. 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగం, సొంత కారు, అనుమతించిన దాని కంటే ఎక్కువ స్థలం, ఆదాయపు పన్ను చెల్లింపు, కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వ ఉద్యోగం ఉంటే.. అనర్హులు. కానీ, ఈ విధానంతో సంబంధం లేని వారికి కూడా పథకం లబ్ధి దక్కడం లేదు. దీనిపై ఇన్‌ఛార్జి డీఎస్వో లీలారాణి మాట్లాడుతూ.. ఆరు అంచెల పరిశీలనలో అనర్హులని తేలిన వారు.. అర్హులై ఉంటే.. తగిన ఆధారాలతో నిరూపించుకోవాలని సూచించారు.

మూడు వేల మందికిపైనే... హెచ్‌పీవీ టీకా

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించాయి. ముందస్తు చర్యల్లో భాగంగా 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు శ్రీకారం చుట్టాయి. ఈ బృహత్తర కార్యక్రమాన్ని 28 నుంచి ప్రారంభించనున్నారు.

శరవేగంగా బాలికల సర్వే...

జిల్లాలో 14 ఏళ్లు నిండి.. 15 ఏళ్లలోపు బాలికల గుర్తింపునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సర్వే చేస్తోంది. గ్రామ/వార్డు పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలు ఆధార్ కార్డుల ఆధారంగా వీరిని గుర్తిస్తుండగా.. ఈ ప్రక్రియ ఇప్పటికే దాదాపు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తంగా 3వేల మందికి పైగా వివరాలు సేకరించారు. వ్యాక్సిన్ల పంపిణీలో భాగంగా వైద్య సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. త్వరలో వ్యాక్సిన్ జిల్లాకు రానుంది.

జిల్లాలో ఆలస్యం..

జిల్లాలోని 52 ప్రాథమిక, 28 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గుర్తించిన వారికి.. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో 0.5ఎం.ఎల్. వ్యాక్సిన్‌ను ఇంజక్షన్ రూపంలో ఇవ్వనున్నారు. ఇందుకు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. పీహెచ్‌సీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య వేస్తారు. బాలికల సంఖ్య సేకరణ దాదాపు పూర్తయిందని, జిల్లాలో ఎప్పుడు జరుగుతుందనే సమాచారం ముందస్తుగా తెలియజేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎల్.వి.శేషమ్మ డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. మార్చి 2న విజయవాడలో నిర్వహించే మహాధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. మే నెలంతా వేసవి సెలవుల జీవో విడుదల చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. నాయకులు రెహనాబేగం, సుజాత తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

ఆర్టీసీ స్థలాల ప్రైవేటీకరణ ఆపకుంటే పోరుబాటే

మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: విద్యుత్ బస్సుల నిర్వహణ పేరుతో ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు ఆపకుంటే పోరుబాట తప్పదని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు హెచ్చరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు జోన్, ఉమ్మడి జిల్లా మహాసభ నెల్లూరులో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యుత్ బస్సుల కోసం ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు, విద్యాధరపురం, గుంటూరు-2 డిపోలను పూర్తిగా, మిగిలిన 9 డిపోలను సగభాగం ఖాళీ చేయించి ప్రైవేటు వారికి అప్పగిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యుత్ బస్సులు ప్రవేశపెడితే ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని, భవిష్యత్తులో ప్రజా రవాణా కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య మాట్లాడారు. ఈయూ జోనల్, జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షుడిగా రవి, కార్యదర్శిగా బాబూ శామ్యూల్, జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్, కార్యదర్శిగా లుక్సన్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. సమావేశంలో ఈయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ముఖ్య ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉప ప్రధాన కార్యదర్శి నారాయణరావు తోపాటు జోన్ పరిధిలోని 28 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

శేష వాహనంపై చిద్విలాసుడు

ఊంజల్ సేవలో రంగనాథుడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొండ బిట్రగుంట, నెల్లూరులోని రంగనాథస్వామి ఆలయాల్లో దేవదేవులు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు రెండు ఆలయాల్లో ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేసి.. బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలికారు. కొండ బిట్రగుంటలోని ప్రసన్నుడి సన్నిధిలో ధ్వజారోహణ సందర్భంగా సంతానం లేని దంపతులు కొడిముద్దను అందుకోగా... తల్పగిరి రంగనాథుడికి తిరుచ్చి ఉత్సవం, ఊంజల్ సేవలు నిర్వహించారు. - నెల్లూరు (సాంస్కృతికం), బిట్రగుంట

విశేషాలంకరణలో ప్రసన్నుడు

వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు మార్గం సుగమం

82.40 ఎకరాలు అటవీశాఖకు బదిలీ

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: ఏళ్ల కల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు మార్గం సుగమమైంది. తద్వారా నెల్లూరు నగరపాలక సంస్థలో చెత్త సమస్యకు పరిష్కారం లభించనుంది. కొండలా పేరుకుపోయిన డంపింగ్ యార్డు శుభ్రం కానుంది. ఒక్క నెల్లూరే కాదు.. కావలి, ఆత్మకూరు, గూడూరు, బుచ్చిరెడ్డిపాళెం, నాయుడుపేట పట్టణాలకూ ఊరట కలగనుంది.

దొంతాలిలోని డంపింగ్ యార్డులో...

దొంతాలిలోని డంపింగ్ యార్డులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ అవసరమైన అటవీ భూమి మళ్లింపునకు ప్రతిగా.. రాపూరు మండలం పంగిలిలో 82.40 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎకరాకు రూ. 4.50 లక్షల చొప్పున మొత్తం రూ. 3.70 కోట్ల విలువ నిర్ణయించారు. దొంతాలిలో 41.20 ఎకరాల అటవీ భూమిని.. డంపింగ్ యార్డుకు 23.59 ఎకరాలు, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు మిగిలింది కేటాయించనున్నారు.

రోజూ 500 మెట్రిక్ టన్నులు...

ఇప్పటికే డంపింగ్ యార్డులో 15వేల మెట్రిక్ టన్నులకుపైగా చెత్త నిల్వలు ఉండగా- సుమారు రూ. 50 కోట్లతో చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. కేంద్రం నిర్వహణకు రోజూ 500 మెట్రిక్ టన్నుల చెత్త అవసరం. నగరంలో రోజూ ఉత్పత్తి అయ్యే 320 మెట్రిక్ టన్నుల చెత్తతో పాటు మిగిలిన పట్టణాల నుంచి తీసుకువచ్చి.. వినియోగించేలా ప్రణాళికలు రచించారు.

పాతవే నయం.. కొత్తవాటితో భయం!

విడవలూరు విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతన స్తంభాలు వేశారు. వేసిన కొద్ది రోజులకే అవి వాలిపోతుండగా.. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు హడలిపోతున్నారు. పక్కనే ఉన్న పాత స్తంభం చెక్కుచెదరలేదని, కొత్తవి మాత్రం వాలిపోతున్నాయని అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. డిస్కం అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విడవలూరు

మీ సేవలు ఉత్కృష్టం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: గత ఏడాది విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పతకాలను ప్రకటించింది. పురస్కారాలకు ఎంపికైన వారి జాబితాను డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా విడుదల చేయగా.. జిల్లాకు చెందిన 13 మంది అతి ఉత్కృష్ట, 23 మంది ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు.

వీరికి ఇలా..

ఏఎస్సై హోదాలో డీసీఆర్‌బీలో పని చేస్తున్న ఇ.శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు (అల్లూరు), ఎన్.వెంకటసుబ్బారావు, ఎ.వి.రమణయ్య, సీహెచ్ మీరా (ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు) హెడ్‌కానిస్టేబుళ్లు ఎ.శిఖామణి(సంగం), డి.సత్యనారాయణ(ఆత్మకూరు), షేక్ ఆరీఫ్(సంతపేట), పి.శ్రీనివాసులు(చిన్నబజారు), జి.చౌడయ్య(డీసీఆర్‌బీ), కానిస్టేబుళ్లు కె.పూర్ణచంద్రబాబు(కావలి రూరల్), బి.జయంత్(బిట్రగుంట), షేక్ సుల్తాన్ మొహిద్దీన్(నవాబుపేట) ఎంపికయ్యారు.

వారికి అలా..

● హెడ్ కానిస్టేబుళ్లు టి.భాస్కర్(నవాబుపేట), ఎం.రమేష్ బాబు (మర్రిపాడు), ఎస్.రమణయ్య (సౌత్ ట్రాఫిక్), డి.చంద్రశేఖర్, పి.శీనయ్య, కె.చెంగయ్య, పి.భాస్కర్ రావు, వి.గోపాల్(ఏఆర్), సీహెచ్ శ్రీనివాసులు(జలదంకి), బి.మహేష్‌కుమార్(డీసీఆర్‌బీ), పి.శ్రీనివాసులు (బుచ్చి)..

● కానిస్టేబుళ్లు జి.మస్తాన్ బాబు (డీసీఆర్‌బీ), ఎం.మాల్యాద్రి, ఎస్.మస్తానయ్య, షేక్ మహ్మద్‌రఫీ (ఏఆర్), సయ్యద్ ఖాజాపీర్ (వేదాయపాలెం), పి.సతీష్‌కుమార్ (కోవూరు), పి.నాగరాజు (నార్త్ ట్రాఫిక్), ఎస్.వి.శ్యాం ప్రసాద్ (చిన్నబజారు), టి.శ్రీకాంత్ (కావలి గ్రామీణం), ఆర్.అనూరాధ (వేదాయపాళెం), సీహెచ్ భవాని (ముత్తుకూరు), షేక్ జరీనా (కావలి రూరల్) ఉత్కృష్ట సేవా పతకం పొందారు.

అంచెలంచెలుగా...

శ్రీరామ్

ఇంటెలిజెన్స్ విభాగంలో ఆర్ఐవో.. జోనల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న శ్రీరామ్ కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఇంటెలిజెన్స్ విభాగంలో ఆర్ఐవోగా, నెల్లూరు ఇన్‌ఛార్జి ఆర్ఐవోగా పని చేస్తున్నారు. కలువాయి, సోమశిల, నెల్లూరులో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఈయన కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో ప్రస్థానం ప్రారంభించారు. గ్రేహౌండ్స్‌లో ప్రతిభ చూపి సివిల్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లాలోని దోర్నాల, మార్టూరు, కందుకూరు, చీరాల గ్రామీణం, చీమకుర్తి తదితర ప్రాంతాల్లో పనిచేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా ఉద్యోగోన్నతి పొంది.. పొదిలి, దర్శి, కందుకూరు తదితర ప్రాంతాలతో పాటు అదే జిల్లాలో విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన తండ్రి కృష్ణమూర్తి సైతం కానిస్టేబుల్‌గా పనిచేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

మూత లేక.. ప్రమాదాలకు వేదిక..

నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రధాన మార్గం నుంచి మూడో వీధిలోకి వెళ్లే ప్రారంభంలో మూతలేని మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా గుంతలో పడిపోవాల్సిందే. ఇప్పటికే పలువురు గాయపడ్డారు. ప్రమాదాన్ని తెలిపేలా స్థానికులు టెంకాయ మట్టను ఏర్పాటు చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నగరంలో నిత్య సహరీ

నగరంలోని పలు ప్రాంతాల్లో ఉపవాస దీక్షలు ఉండేవారికి నెలరోజులు ఉచితంగా సహరీ ఏర్పాటు చేశారు. రంజాన్ ప్రారంభం కాగానే నగరంలోని కోటమిట్ట, మన్సూర్ నగర్, గాంధీనగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో తెల్లవారు జాము నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు, స్థానిక యువకులు కలిసికట్టుగా సహరీ ఇస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆనవాయితీ కొనసాగుతోంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఫిబ్రవరి 28, శనివారం) రేపు (మార్చి 1, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకో వచ్చు. అందుకు వధూవరుల బయో డేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు

పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయండి

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: పోక్సో కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి ఛార్జిషీటు దాఖలు చేయాలని ఎస్పీ అజిత వేజెండ్ల పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా ఈ ఆఫీసు, సీసీటీఎన్ఎస్, డిజిటల్ అండ్ సైబర్ ఫోరెన్సిక్, మొబైల్ డేటా అనాలసిస్, సాఫ్ట్‌వేర్ ఆధారిత పోలీసింగ్ టూల్స్, సీసీటీవీ ఫుటేజీల విశ్లేషణ, డ్రోన్ టెక్నాలజీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీసు శాఖకు అందుబాటులో ఉన్న ఈ-ఆఫీసు వ్యవస్థ ద్వారా పరిపాలన ప్రక్రియలను వేగవంతం చేసి పారదర్శకతను పెంపొందించాలన్నారు. సైబర్ మోసం కేసుల్లో హోల్డ్ మనీ రికవరీ వేగవంతం చేయాలని అందుకు సంబంధించిన ఎస్‌వోపీపై సైబర్ వింగ్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, డీఎస్పీలు, పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు.. ఆర్టీసీ బస్టాండులోని దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేస్తున్న ప్రయాణికులు

చెప్పిందే ధర.. ఇచ్చిందే తీసుకో..

ఆర్టీసీ బస్టాండ్లలో అధిక ధరలు

జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లలో దుకాణాల నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఎంఆర్‌పీకే అమ్మాలని అధికారులు చెబుతున్నా ఇవేమి తమకు పట్టవన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి వస్తువుపై రూ.5కి పైగా అదనంగా వసూలు చేస్తున్నారు. ఎక్కడా ధరల పట్టికలు కనిపించవు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

– న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ), ఆత్మకూరు, గూడూరు పట్టణం, కావలి

అడిగినంత ఇవ్వాల్సిందే

నెల్లూరులోని ఆర్టీసీ ప్రధాన, ఆత్మకూరు బస్టాండ్లలో ప్రతి వస్తువును అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిందే. టెండర్ల ద్వారా దుకాణాలు దక్కించుకునే వ్యాపారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. లీటర్ వాటర్ బాటిల్ రూ.25, అర లీటర్ రూ.15 వసూలు చేస్తున్నారు. కూల్ డ్రింక్స్, బిస్కెట్ ప్యాకెట్లు, ఐస్‌క్రీమ్ తోపాటు ఇతర తినుబండారాలపైన రూ.5కి పైగా అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఏదైనా వస్తువు కొనుగోలు చేయాలంటే అడిగినంత ఇవ్వాల్సిందే.

పేరుకే పట్టిక

గూడూరు ఆర్టీసీ బస్టాండ్‌లో వివిధ ప్రాంతాల నుంచి 300కి పైగా బస్సులు, 15వేల మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. పలు దుకాణాల్లో ప్రతి వస్తువుపై ఎంఆర్‌పీ కంటే రూ.5 అదనంగా వసూలు చేస్తున్నారు. ధరల పట్టిక ఉన్నా.. దాని మీద రెండు వస్తువుల ధరలే రాశారు. మిగిలినవి కనిపించడం లేదు. శీతలపానియాల ధర రూ.20 ఉండగా.. రూ.25కి అమ్ముతున్నారు.

ప్రయాణికులకు భారం

ఆత్మకూరు ఆర్టీసీ బస్సులు పురపాలక బస్టాండ్ నుంచే రాకపోకలు సాగిస్తాయి. ఇక్కడ వ్యాపార సముదాయం గదులు ఉన్నాయి. స్వీట్లు, బిస్కెట్లు, వాటర్‌బాటిళ్లు, కూల్‌డ్రింక్స్, ఇతర తినుబండారాలు విక్రయిస్తారు. వీటిని పట్టణంలోని ఇతర ప్రాంతాలకన్నా రూ.5 అధికంగా అమ్ముతున్నట్లు ప్రయాణికులు తెలిపారు.

ఐఎస్ఐ ఉన్నవి కనిపించవు

కావలి ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తున్నారు. కొన్ని వస్తువులు డూప్లికేట్‌వి అమ్ముతున్నారు. ఐఎస్ఐ బ్రాండెడ్ వంటివి ఎక్కడా కానరావు. ఆర్టీసీ బస్సుల్లో కావలి మీదుగా దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులంతా ఇక్కడకు వచ్చినప్పుడు హడావుడిగా వచ్చి వారు చెప్పినంత ఇచ్చి వస్తువులను కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

నిబంధనల ప్రకారం ఎమ్మార్పీకే వస్తువులు విక్రయించాలి. నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అధిక ధరలకు విక్రయించే దుకాణాల యజమానులకు జరిమానా విధిస్తున్నాం. ఎక్కడైనా అధిక ధరలకు అమ్ముతుంటే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– షమీం, జిల్లా ప్రజారవాణాధికారి

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువులో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరించి, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 **Passcode:** 115422

నగల చోరీ కేసులో మహిళకు ఏడాది జైలు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: స్నేహితురాలికి మత్తుమందు ఇచ్చి నగలు చోరీ చేసిన కేసులో నేరం రుజువుకావడంతో నిందితురాలు కాకాని కవిత అలియాస్ కోటీశ్వరికి ఏడాది జైలు శిక్షతోపాటు రూ. 1000 జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎంఎ సోమశేఖర్ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. నెల్లూరు బీవీనగర్ కేవీఎస్ఆర్ స్కూల్ వెనుక వీధిలో ఫిర్యాది లక్కాకుల సాయిలీల, నిందితురాలు కవిత పక్కపక్క ఇళ్లల్లో ఉంటూ స్నేహంగా మెలిగేవారు. కవిత నమ్మకంగా ఉంటూ సాయిలీల నుంచి నగలు దోచుకోవాలన్న ఆలోచనతో ఉండేది. నిందితురాలు 2017 అక్టోబర్ 25వ తేదీ ఉదయం 11గంటల సమయంలో మత్తు మందు కలిపిన రెండు బోండాలు తీసుకుని సాయిలీల ఇంటికి వెళ్లి తినిపించింది. వెంటనే ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. మొత్తం రూ. 3.15 లక్షల విలువైన నగలు చోరీ చేసి కవిత పరారైంది. రాత్రి 7గంటలకు సాయిలీల భర్త నరసింహారావు ఇంటికి రాగా.. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను హాస్పిటల్లో చేర్పించారు. స్పృహలోకి వచ్చిన తరువాత జరిగిన విషయాన్ని వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కవితపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం పోలీసులు కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పీపీ షేక్ రఫీ మాలిక్ వాదించారు.

నెల్లూరు డివిజన్‌లో భారీగా పేరుకుపోయిన పన్ను బకాయిలు

పొదలకూరు, న్యూస్‌టుడే: నెల్లూరు డివిజన్‌లోని పలు మేజరు పంచాయతీల్లో ఇంటి పన్నులతో పాటు ఇతర పన్నులు భారీగా పేరుకుపోయాయని డీఎల్‌పీవో రమణయ్య అన్నారు. శుక్రవారం పొదలకూరులో తిరిగి సిబ్బందితో కలిసి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 50 శాతం వరకే వసూలయ్యాయని తెలిపారు. పొదలకూరు, రాపూరు, వింజమూరు, కోవూరు మేజరు పంచాయతీల్లో భారీగా పన్నులు పేరుకుపోయినట్లు తెలిపారు. పంచాయతీలకు రావాల్సిన అన్ని రకాల పన్నులు కలిపి పొదలకూరులో రూ. 1.58 కోట్లు, రాపూరు రూ. 1.09 కోట్లు, కోవూరు రూ. 3.53 కోట్లు, వింజమూరు రూ.1.29 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు యశ్వంత్ సింగ్, త్రివేద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహకొండ ఆలయానికి రూ.1.03 కోట్ల రాబడి

నెల్లూరు(నవాబుపేట): నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం 2026-27 సంవత్సరానికి వివిధ రకాల లైసెన్సు హక్కులకు ఈ-ప్రొక్యూర్మెంట్, సీల్డ్ టెండర్ బహిరంగ వేలం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం ద్వారా రూ. 1,03,20,500 వచ్చింది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది రూ. 32,68,500 అదనంగా వచ్చినట్లు తెలిపారు.

శాస్త్రవేత్తలతో చర్చిస్తున్న రైతు సాధికార సంస్థ డీపీఎం కన్నయ్య

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,254
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,22,032
వెండి గ్రాము :	రూ. 283.10

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	147
లేయర్	85
బ్రాయిలర్స్	260
బ్రాయిలర్ స్కిన్‌లెస్	290
లేయర్ మాంసం	145

నిర్ణీత గడువులోగా సర్వే పూర్తిచేయండి

చిల్లకూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీవో గోపి, సిబ్బంది ఉన్నారు.

ప్రతి పీహెచ్‌సీలో పది కాన్పులు జరగాలి

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రతి పీహెచ్‌సీలో నెలకు పది కాన్పులు జరిగేలా కృషి చేయాలని జిల్లా వైద్యాధికారిణి సుజాత అన్నారు. స్థానిక పీహెచ్‌సీని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి పలు దస్త్రాలు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. సీహెచ్‌వో రాజయ్య, పీహెచ్ఎన్ జయలక్ష్మి, వైద్య సిబ్బంది ఉన్నారు.

దస్త్రాలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి సుజాత

బుచ్చి, సంగంలో పాల కేంద్రాల తనిఖీ

బుచ్చిరెడ్డిపాళెం, సంగం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక పరిధి, సంగం మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా ఆహార భద్రతా అధికారులు పాల విక్రయ, సేకరణ కేంద్రాలతో పాటు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్లను శుక్రవారం తనిఖీ చేశారు. పాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా అలా జరుగుతుంటే ఫిర్యాదు చేయాలని, వారి పేర్లు గోప్యంగాఉంచుతామన్నారు.

బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ పరిశీలన

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: భారతీయ రైతు పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ బెండప్ప, డాక్టర్ జేసుదాసు, డాక్టర్ విజయకుమార్ శుక్రవారం జిల్లాకు విచ్చేశారు. ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలోని మణికంఠ బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ మొక్కలను పెంచే విధానం, అప్లికేషన్ ప్రాసెస్‌ను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు నగరంలోని రైతు సాధికార సంస్థ కార్యాలయంలో డీపీఎం కన్నయ్యతో ప్రకృతి వ్యవసాయం కింద ఏపీ పంటల సాగవుతున్నాయి.. తదితర అంశాలపై చర్చించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డిటర్జెంట్ పౌడర్ ... Cont: KMB ... ✆ 90004 25588

REAL ESTATE

FLAT FOR SALE

Fully Furnished ready to Occupy, Vastu, interiors done, Excellent location. A New Flat in Ground Floor for Sale @ A.C.Veg Market, Nlr ✆9963159777

... 2 BHK ... Contact: 80740 98354, 63046 06678

PLOT FOR SALE

... ✆ 92987 52705.

TO LET

... ✆ 92464 30360

JOBS

Wanted Experienced and Freshers PRO's (Salary 20000+TA+INC), Front Office Executives & Educational Counsellors for a reputed School in Nellore. Cont:9959493926

A Leading food industry in Nellore requires a experienced Supervisor Personnel with the following credentials. Qualification: B.Com. Experience: In any Manufacturing Industry. Should have exposure in Accounts, HR, Admin & General Operations. Age: Max 35 Yrs. Salary: Commensurate with qualification & experience. Please ping us @ 9866546060

... ✆ 91609 16046, 90000 63614

... ✆9736090211, Whatsapp. 9247758977

WANTED
నెల్లూరులో ప్రముఖ FMCG కంపెనీలో పనిచేయుటకు కావలెను.
● Accountants - Salary- 35000 (Tally, GST, Income Tax)
● Managers - Salary-25000
● Drivers - Salary - 25000
SUNRISE ENTERPRISES Padugupadu, Kovur Mandal, Nellore
7981792324

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని ... ✆ 8885567277, 8985048177

... Future First Educational Service Kavali ... No Brokers. ✆ 97019 47479.

ABC సోలార్ ... ✆ 9849799041 / 8801139300

... ✆ 91005 74129, 76759 74297

... ✆ 9346948878.

... ✆ 8885675909

... ✆ 92463 63624, jobsimf1@gmail.com

... ✆ 96529 09850

FACULTY/ TEACHERS

నారాయణ CBSE స్కూల్ ... A.O., PROs, I to V ... ✆99894 33348, 9121024992

SECURITY GUARDS

... ✆ 9642406981, 8008636812.

నెల్లూరు 80080 01790
మీ వ్యాపార ప్రకటనలను ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

జనసంవాద్ పేరుతో జనంలోకి..

నూతన ఉపాధి హామీ చట్టంపై గ్రామాల్లో ప్రచారం

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు, తీరు మార్పునకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి వికసిత భారత్- గ్యారంటీ రోజ్‌గార్, అజీవికా మిషన్ (వీబీ జీ రామ్ జీ) పేరుతో కొత్త సాఫ్ట్‌వేర్ జిల్లాకు అందనుంది. ఈ నేపథ్యంలో ప్రతి మండలంలోని గ్రామాల్లో ప్రజాచైతన్య కార్యక్రమాలకు డ్వామా యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించిన ఆదేశాలు డ్వామా పీడీ గంగా భవానీకి అందాయి.

చైతన్య ప్రచార కార్యక్రమాల గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

ఆరు విభిన్న కార్యక్రమాలతో..

నూతన చట్టంపై ఆరు విభిన్న కార్యక్రమాలతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలకు కదులుతున్నారు. ఇందుకోసం శనివారం నుంచి సమగ్ర ప్రణాళికలతో గ్రామ, మండల, జిల్లా యంత్రాంగం జనసంవాద్ పేరుతో జనంలోకి వెళ్లేందుకు కార్యక్రమాలు రూపకల్పన చేశారు. గ్రామ స్థాయిలో సిబ్బందికి ఇందుకు మార్గదర్శకాలు పంపారు. వారం రోజులపాటు వీబీ జీ రామ్‌జీ- 125 రోజుల పనికి చట్టబద్ధతపై హామీ, పంచాయతీరాజ్ సంస్థల పాత్రపై ప్రతి గ్రామంలో కరపత్రాలు పంచుతారు. కొత్తచట్టంపై అందరికీ చెబుతారు.

రచ్చబండల వద్ద గ్రామసభలు

మార్చి రెండో తేదీ నుంచి అయిదో తేదీ వరకు సామూహిక ప్రతిజ్ఞలు, సకాలంలో పని ఎలా కల్పిస్తారో చెప్పడం తదితర కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మార్చి ఆరోతేదీ నుంచి 10వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో రచ్చబండల వద్ద గ్రామసభలు, పరస్పర చర్చలు, ఉపాధి.. ప్రతి గ్రామ కుటుంబానికి హక్కు అనే అంశంపై బ్యానర్లపై, గోడలపై రాస్తూ ప్రచారం చేస్తారు. 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గత ఉపాధి పథకంలో ఉన్న లోపాలు, కొత్తచట్టంలో సంస్కరణలపై వివరిస్తారు. 23 నుంచి 27 వరకు ఉపాధి కార్మికులతో వారి అనుభవాలు పంచుకోవడం, కష్టసుఖాలను తెలుసుకోవడం ఇలా విభిన్న కార్యక్రమాలు చేపట్టనున్నారు.

చెక్కతో సూక్ష్మ కుట్టుమిషన్

నెల్లూరు గ్రామీణ పరిధిలోని బీవీనగర్‌కు చెందిన చెక్కపని కార్మికుడు ఎం.శ్రీనివాసులు మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం రెండు అంగుళాల వెడల్పు, మూడు అంగుళాల పొడవుతో సూక్ష్మ మిషన్ నమూనా తయారు చేసి పలువురి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

-న్యూస్‌టుడే, నెల్లూరు (సాంస్కృతికం)

కాకాణిని విచారించిన నెల్లూరుగ్రామీణ పోలీసులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా వాటిని ఎదుర్కొంటామని వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. కోవూరులోని గుమ్మళ్ల దిబ్బలో బాలిక మృతి చెందిన ఘటనపై ఆయన చేసిన వ్యాఖ్యలపై నమోదైన కేసులో శుక్రవారం నెల్లూరుగ్రామీణ పోలీసులు విచారించారు. స్థానిక నెల్లూరుగ్రామీణ డీఎస్పీ కార్యాలయంలో కాకాణి హాజరయ్యారు. మొత్తం 25 ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోక్సో చట్టంపై తనకు అవగాహన ఉందని, తామెక్కడా బాలిక వివరాలు వ్యాఖ్యానించలేదని, మీడియా సమావేశం నిర్వహించలేదన్నారు. అధికార పార్టీ శాసనసభ్యులు, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ బాలిక ఘటనలో గంజాయి వల్ల దారుణం జరిగిందని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, వైకాపా నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి

అర్హులకే మూడు చక్రాల మోటారు స్కూటీలు

నెల్లూరు(టౌన్): ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా మూడు చక్రాల మోటారు స్కూటీలను ఉచితంగా మంజూరు చేసేందుకు అర్హులను ఎంపిక చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విభిన్న ప్రతిభావంతులకు శుక్రవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంస్థ మేనేజర్ మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న డీఆర్వో విజయకుమార్

బంతిబంతికీ బెట్టింగ్

- బుచ్చిరెడ్డిపాళెంలో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న ఇద్దరు బుకీలను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 34.65 లక్షలు, 13 ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 25 బ్యాంకు ఖాతాలకు సంబంధించి రూ. 1.65 కోట్లు సీజ్ చేశారు.
- కోవూరులో రెండేళ్ల క్రితం తల్లిదండ్రులు కూడబెట్టిన రూ. 30లక్షలు వారి ఖాతాల నుంచి కుమారుడు తీసి బెట్టింగ్‌లో పోగొట్టేశాడు. నెల్లూరు నగరానికి చెందిన బీటెక్ యువకుడు బెట్టింగ్ వల్ల అప్పులపాలై బంగారుగొలుసు దొంగతనాలకు పాల్పడుతూ చివరికి పోలీసులకు దొరికిపోయాడు.

ఈనాడు, నెల్లూరు: ఒకరు కాదు, ఇద్దరు కాదు, గ్రామం, పట్టణం అనే తేడా లేదు. చిన్నా, పెద్ద, వృద్ధులు, మహిళలు అందరూ బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకుంటున్నారు. గతంలో కేవలం నగరాలకు విస్తరించిన ఈ విష సంస్కృతి సెల్‌ఫోన్ల పుణ్యమా అని ప్రతి వీధికీ చేరింది. ముఖ్యంగా యువత.. సులువుగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు పోయి.. అప్పులపాలై చివరికి దొంగతనాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

వారి ఆశే పెట్టుబడి

ప్రస్తుతం క్రికెట్ టీ20 వరల్డ్‌కప్ జరుగుతోంది. ఆ తర్వాత ఐపీఎల్, అనంతరం మహిళ 20-20 వరల్డ్‌కప్, ఇలా.. ప్రపంచంలో ఏదొక మూల దేశవాళీ, అంతర్జాతీయ మ్యాచ్‌లు 365రోజులపాటు జరుగుతూనే ఉంటాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించింది. కానీ ఎక్కడికక్కడ ఉండే బుకీలు తమకంటూ వాట్సప్ గ్రూప్‌లు, ఇతర యాప్స్ ద్వారా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. బాల్‌బాల్‌కు రేషియో ఫిక్స్ చేసి లింక్‌లకు డబ్బులు పంపిస్తే బెట్టింగ్ ప్రారంభిస్తారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత ఎవరిడబ్బులు వారికి సెటిల్ చేస్తారు. అందుకు వారు కమీషన్లు తీసుకుంటారు. జల్సాలకు అలవాటు పడిన వారు, సులువుగా డబ్బు సంపాదించాలనుకునే యువత ఆశే బుకీలకు వరంగా మారింది.

సమాచారం ఉంటే తెలియజేయాలి

పి.శ్రీనివాసులురెడ్డి, సీఐ, బుచ్చి.. బెట్టింగ్‌లు నిర్వహించినా, పందేలు కాసినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారనే సమాచారం ఉంటే తెలియజేయాలి. బుకీలను వదిలే ప్రసక్తే లేదు.

(c) eenadu

డీఈ, ఏఈలకు మెమోలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో అక్రమ కుళాయి కనెక్షన్లపై చర్యలు తీసుకుంటున్నట్లు కావలి పురపాలక సంఘ కమిషనర్ జీ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. ఈనెల 26వతేదీన ఈనాడులో 'కుళాయిల్లో అవినీతి ధార' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. పురపాలక డీఈ సాయిరాం, ఏఈ వినోద్‌కుమార్‌లకు మెమోలు జారీ చేసినట్లు చెప్పారు. నీటి సరఫరా విభాగాన్ని గాడిలో పెడతామన్నారు.

ఆక్రమణల తొలగింపు

బిట్రగుంట, న్యూస్‌టుడే: రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం బిట్రగుంట 144వ గేటు స్టేషన్‌కు పడమర వైపు వెళ్లే రైల్వే, ర.భ రోడ్డు కూడలిలో స్థానిక అధికారులు ఆక్రమణలు తొలగించారు. నెల్లూరు రైల్వే ఏడీఈఎన్ సురేష్‌కుమార్, నెల్లూరు రైల్వే రక్షకదళం ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు. ఇకపై ఆక్రమణలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

అధికారుల ఆకస్మిక తనిఖీ

సంగం, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం ఆహారభద్రత అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. శంకరవీరరాఘవపురం, సిద్దీపురం, జండాదిబ్బలోని పాల శీతలీకరణ, కోవా తయారీ కేంద్రాలను పరిశీలించి నమూనాలను సేకరించారు. పాలలో, ఆహార పదార్థాల్లో ఎలాంటి కల్తీ జరిగినా తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య- సంగం మండలం కోలగట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **-పోలయ్య, కోలగట్ల**

సమాధానం-వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **- అమర్‌నాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

? మండల కేంద్రమైన మర్రిపాడు బాలుపల్లిలో మురుగు కాలువలు లేక ఇళ్లలోని నీరు వీధుల్లోకి వస్తుంది. **- గౌస్‌బాష, స్థానికుడు**

✓ కాలువల నిర్మాణానికి అధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. నిధులు మంజూరయితే పనులు చేపడతాం. **- నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో, - న్యూస్‌టుడే, మర్రిపాడు**

? అనంతసాగరం మండలం మేకవారిపల్లికి వెళ్లేందుకు ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. **-వెంకట స్వామి**

✓ నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము. త్వరలో పనులు చేపడతాం. **- మవేక్ రెడ్డి, పీఆర్ ఏఈ, అనంతసాగరం**

? కలిగిరి మండలంలోని కమ్మవారిపాలెంలో తూర్పువీధి వద్ద మలుపులో స్తంభానికి ఏర్పాటు చేసిన సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. **- సుబ్బారావు, స్థానికుడు**

✓ పరిశీలించిన వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- దినేష్‌కుమార్, ఏఈ, ట్రాన్స్‌కో , కలిగిరి**

సోమశిలకు 766 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శుక్రవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 766 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 65.722 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 324.409 అడుగుల మేర నీటి మట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,850 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 261 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

జిల్లాలో ఆలయాల అభివృద్ధికి కృషి

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప శుక్రవారం తెలిపారు. సంగంలోని ప్రముఖ ఆలయమైన సంగమేశ్వరాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మసూత్రం కలిగిన శివాలయాన్ని దర్శించుకోవడం మహా భాగ్యమన్నారు. ఈ ఆలయంలోని రాతి నంది విగ్రహం నిర్మాణ శైలి అద్భుతంగా ఉందన్నారు. సోమశిలలోని సోమేశ్వరాలయం పెన్నానది వరదల్లో కొట్టుకుపోయినా, ప్రస్తుతం అక్కడ దాదాపు రూ. 15 కోట్లతో పునర్నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పెరుమాళ్లపాడు ఆలయాన్ని పునర్నిర్మించాల్సి ఉన్నట్లు తెలిపారు.

క్షయ బాధితులకు వైద్యసేవలపై ఆరా

వింజమూరు, న్యూస్‌టుడే: మండలంలోని చాకలకొండ, శంకవరంలలో క్షయ బాధితులకు అందుతున్న వైద్యంపై వైద్యుల బృందం శుక్రవారం పరిశీలించింది. డబ్ల్యుహెచ్‌వో కన్సల్‌టెంట్ వైద్యులు నితీష్‌రామ్, జిల్లా క్షయ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్‌వలి బాధితులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. వైద్యసేవలు ఎలా అందుతున్నాయో బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది జి. విజయకుమార్, శ్రావణ్‌కుమార్, షబ్బీర్, శివకుమార్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పచ్చదనంతో పనేంటి.. పడేయ్ చెత్త తెచ్చి



కావలి ప్రధాన పట్టణం నుంచి 17వ వార్డు బుడమగుంట వైపు వెళ్లే మార్గంలో ఇరువైపులా చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. శానిటరీవిభాగం తరపున తిరిగే చెత్త ట్రాక్టర్లు ద్వారా చాలాసార్లు కంపోస్టుయార్డు వరకు వెళ్లకుండా ఇలా అటవీ భూమిలో పోస్తున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, ఇంధన లెక్కల్లో తేడాలు మిగులు కోసం ఇలా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికితోడు చాలామంది కొత్త భవనాలు నిర్మించుకునే సందర్భంలో పాత భవనాల శిథిలాలను తెచ్చి పోసేస్తున్నారు.

కావలి, న్యూస్‌టుడే: కావలి పురపాలక పరిధిలోని బుడమగుంటను అనుకొని ఉన్న అటవీభూముల సంరక్షణ బాధ్యతను ఆ శాఖ అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. సుమారు 100 హెక్టార్లలో అటవీ భూమి ఉండగా దీంతో పలువురు యథేచ్ఛగా అక్కడ వేసిన జామాయల్ చెట్లను నరికివేస్తున్నారు. చెత్తవ్యర్థాలు, శిథిల భవన నిర్మాణాలు తెచ్చి పడేస్తున్నారు. జింకలు సంచరించే ప్రాంతంలో ఇలాంటివి వేస్తుండడంతో వాటి సంచారానికి, రక్షణకు సైతం విఘాతం కలుగుతోంది. అటవీ, పురపాలక అధికారులు సమన్వయంగా వ్యవహరిస్తూ పచ్చదన పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

● ఈ విషయమై అటవీ రేంజి అధికారి రామిరెడ్డి మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణ మా బాధ్యత. సిబ్బంది కొరత ఉన్నా.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. అటవీ భూములు కాపాడతాం.

శిథిలాలు తరలింపునకు సంప్రదించాలి

షేక్ బషీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కావలి

పాత భవనాల శిథిలాలను తరలించాలంటే పురపాలకాన్ని సంప్రదించాలి. చలానాలు చెల్లిస్తే సిబ్బందితో తొలగిస్తాం. అలాగే పురపాలకంలో చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది అటవీ భూముల్లో పోయకుండా చూస్తున్నాం.

కుక్కలు భౌభోయ్...!

మండలకేంద్రమైన సీతారామపురంలో వీధికుక్కలు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల కుక్కల దాడిలో ఓ పాఠశాల విద్యార్థిని తీవ్రంగా గాయపడగా, ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండలంలోని ఇతర గ్రామాల్లో సైతం కుక్కల బెడద అధికంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వాటినుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సీతారామపురం**

108లో మహిళ ప్రసవం

గర్భిణిని 108 ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గంమధ్యలోనే శిశువుకు జన్మనిచ్చింది. కమ్మవారిపల్లి ఎస్టీకాలనీకి చెందిన వెంకటమ్మ శుక్రవారం ఉదయం గ్రామంలోని 104 వాహనం వద్ద పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్లిన ఆమెకు ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. దీంతో అంబులెన్స్ సిబ్బంది ఆమెను వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. 108 ఈఎంటీ శ్రీహరి, పైలెట్ నరేష్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. **- న్యూస్‌టుడే, అనంతసాగరం**

ఈ దారిలో వెళ్లేదెలా..?

పట్టణంలోని ఆవుల వీధిలో సీసీ రోడ్డు దెబ్బతిని గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారని వాపోయారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉదయగిరి**

వినూత్న బోధనతో ఉత్తమ ఫలితాలు

సీతారామపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎంఈవో మస్తాన్‌వలి సూచించారు. సీతారామపురం కోటవీధిలోని స్పెషల్ ప్రాథమికపాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల ఆంగ్లం, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. వారితో కలిసి కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జలదంకి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి వారిలో నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించాలని జిల్లా ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ సూచించారు. శుక్రవారం మండలంలోని అన్నవరం ఉర్దూ, గట్టుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఆయన తనిఖీ చేశారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు చాంద్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమమే ధ్యేయం..

నెల్లూరు(వేదాయపాలెం): పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. శుక్రవారం ఆమె కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 13 మంది సిబ్బంది ఫోన్ ద్వారా బదిలీలు, సెలవుల మంజూరు, పెండింగ్ మెడికల్, ఉద్యోగోన్నతులు, తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

చక్రాలు తెచ్చిన చిక్కులు

మర్రిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారుల బాగుకు చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో మండలానికి రూ. కోటి నుంచి రూ.రెండు కోట్ల నిధులు వెచ్చించి.. ప్రధాన రహదారులతో పాటు అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారుల మరమ్మతులు చేపట్టింది. అయితే మాగాణి పొలాల్లో పనులు పట్టే సమయంలో రైతులు నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను అమర్చుకుని రహదారులపై వెళుతుండటంతో కొంతకాలనికే గోతులు పడి యథాస్థితికి చేరుతున్నాయి. దాంతో వాహదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ❖ మర్రిపాడు మండలం పొంగూరు కండ్రిక-భీమవరం మధ్య దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఆరు నెలల క్రితం రూ.10 లక్షల వ్యయంతో రోడ్డును బాగు చేశారు. ఇటువైపు మాగాణి పొలాలు ఉండటంతో రైతులు ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను తగిలించి రోడ్లపై వెళ్లడంతో పలు చోట్ల తారు పూర్తిగా లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. పెగళ్లపాడు రోడ్డును రూ.15 లక్షలతో బాగు చేశారు. ఇక్కడ దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో రోడ్డుపై గతుకులు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించి రోడ్లను కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.

దమ్ము చక్రాలతో వెళ్లడంతో దెబ్బతిన్న రోడ్డు

❖ ఈ విషయమై ఆత్మకూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ పొలంలోకి వెళ్లిన తరువాత దమ్ము చక్రాలను అమర్చుకోవాలని, రోడ్డులపై అలాగే వెళ్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుమంజనం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అర్చక బృందం శుక్రవారం తిరుమంజన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహిళా భక్తులు గోవిందనామస్మరణలు చేస్తూ మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం సందర్భంగా కొండ దిగువన రాయి విజయ్‌కుమార్ కుటుంబం నిర్వహిస్తున్న అన్నదాన వ్యవస్థను ఈవో రాధాకృష్ణ, బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ కమిటీ ప్రతినిధులు రాజకుమార్, కోటారెడ్డి తదితరులు ప్రారంభించారు.

స్వామివారికి తిరుమంజనం చేస్తున్న అర్చకులు

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మర్రిపాడు, న్యూస్‌టుడే: పొంగూరు పంచాయతీలో రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్‌నాయుడు, విజయా డెయిరీ డైరెక్టర్ సుబ్బారాయుడు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తెదేపా నాయకులు యేలూరి శివ, రామచంద్రయ్య, రమణయ్య, పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో సీసీరోడ్డు, మురుగుకాలువల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పురపాలక ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో రవితేజ కల్యాణమండపం ఎదురు వీధిలో సీసీరోడ్డు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో రూ. 7కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

నూతన కమిటీ ఎంపిక

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మాదిగ రాజకీయ పోరాటసమితి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎంపిక చేశారు. అధ్యక్షులుగా జి.హరీష్, ఉపాధ్యక్షులుగా రసూల్, హజరత్తయ్య, సెక్రటరీగా బ్రహ్మయ్య, కోశాధికారిగా నారాయణ, ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా అధికారప్రతినిధి మాతంగి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

బిట్రగుంట, న్యూస్‌టుడే: పాతబిట్రగుంట వీసీబీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ ఛైర్మన్ ఏ.గీతావాణి ఆదేశాల మేరకు వినియోగదారుల 'హక్కుల రక్షణ చట్టం'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది లీగల్ ఎయిడ్ సభ్యుడు ఐ.సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. భవిష్యత్తును ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ఉదయగిరి: ఉగాది నాటికి లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తిచేయాలని గృహనిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి డీఈఈ పీరాన్ సూచించారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఇంజినీరింగ్ సహాయకులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో నిర్మాణ దశలో ఉన్న 235 ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసేలా అవసరమైన లబ్ధిదారులకు రుణాలు ఇప్పించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రావు, ఏఈ వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు

సంగం, న్యూస్‌టుడే: గొలుసు దుకాణాలు నిర్వహిస్తూ మద్యం అక్రమ విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సంగం సీఐ శ్రీనివాసరెడ్డి సూచించారు. సంగంలో శుక్రవారం దుకాణాల యజమానులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సాధారణ వ్యాపారాల మాటున మద్యం విక్రయించడం, సేవించేందుకు అనుమతి కల్పించడం నేరమన్నారు. ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, చోరీలు, ఇతర నేర సంఘటనలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చన్నారు.

విద్యార్థిని అదృశ్యం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ వసతిగృహ విద్యార్థిని అదృశ్యమైంది. ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థిని తిరిగి వసతిగృహానికి రాలేదు. ఈ విషయమై పరీక్ష కేంద్రం, వసతిగృహాల పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. ఆ విద్యార్థిని ఇంటి వారికి ఫోన్ చేసినా స్పందన లేదు. ఈ విషయమై వసతిగృహ సంరక్షణాధికారిణి డీ విజయలక్ష్మిప్రసూనదేవి మాట్లాడుతూ ఆ విద్యార్థిని మామ పరీక్ష కేంద్రం వద్దకు వచ్చి ఆమెను తీసుకెళ్లాడన్నారు. ఆమె తల్లికి ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

మర్రిపాడు, న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి పాఠ్యాంశాలను అర్థం చేసుకుని చదవించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో జానకిరామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కదిరినాయుడుపల్లి, చిలకపాడు ఉన్నత పాఠశాలలను సందర్శించి పదో తరగతి వందరోజుల కార్యక్రమం, జీఎఫ్ఎల్ఎన్ విద్యాశక్తి తదితర కార్యక్రమాలపై అమలు తీరును పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఆత్మకూరు: స్థానిక వెస్ట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను ఏంఈవో2 చలపతి పరీక్షించారు. 75 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు తీరును పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, లక్ష్మణరావుపల్లి జడ్పీఉన్నత పాఠశాల్లో శుక్రవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు సరస్వతిదేవీ విగ్రహం వద్ద పూలమాలవేసి ఉత్తమ ఫలితాలు రావాలని పూజలు చేశారు.

కార్యకర్తలే జనసేనకు బలం: ఎమ్మెల్యే బొలిశెట్టి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాటే శిరోధార్యమని జనసేన నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరులో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజవర్గ ఇన్‌ఛార్జిగా నలిశెట్టి శ్రీధర్‌ను పవన్‌కల్యాణ్ నియమించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు విభేదాలు లేకుండా సాగాలన్నారు. **వింజమూరు, జలదంకి:** కార్యకర్తలే జనసేనకు బలమని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వింజమూరులో సభ్యత్వనమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం జలదంకిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదుపు తప్పితే అంతే..!

మర్రిపాడు, న్యూస్ టుడే : మండలంలోని పీఎస్ పల్లి నుంచి చుంచులూరు వెళ్లే రహదారి రోడ్డు అంచులు కోతకు గురై ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లి అదుపు తప్పి కిందపడతారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

గజ్జె కట్టి.. నృత్యానికి సిద్ధమై

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని కళుగోళమ్మపేట అయ్యప్ప ఆలయ ఆవరణలో శుక్రవారం రాత్రి గజ్జె మహోత్సవ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. కూచిపూడి నృత్యంలో కనీసం ఆరునెలల పాటు శిక్షణ పొందిన వారంతా గజ్జె కట్టుకోవడానికి అర్హులవుతారు. ఆలయాల్లో జరిగే ఈ కార్యక్రమం పూర్తైన తరువాత మాత్రమే వేదికలపై ప్రదర్శనలు ఇచ్చేందుకు అర్హత సాధిస్తారు. నాట్యగురువు కోవూరు సరయు, సీఐ గుడి రాజేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

కోడిపందేల శిబిరంపై దాడులు

కావలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెదరాముడుపాలెంలో కోడి పందేలు నిర్వహిస్తున్న శిబిరంపై శుక్రవారం ఎస్సై తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడిచేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో భాగంగా 2 కోడిపుంజులు, రూ.32,350 నగదు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను సీఐ జి.రాజేశ్వరరావు వెల్లడించారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

కావలి : పాఠశాలకు వచ్చే బాలికలకు మాయమాటలు చెబుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్న నిందితుడు ప్రసాద్‌పై పోక్సో కేసు నమోదుకాగా.. శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కావలి డీఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సదరు నిందితుడు నూడిల్స్, ఇతర తినుబండారాలు వంటివి తోపుడుబండిపై తీసుకెళుతూ విక్రయిస్తుంటాడన్నారు. ఆ క్రమంలో కొందరిని మభ్యపెట్టేందుకు ఉచితంగానే ఇస్తూ అనంతరం తన ఇంటికి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితుడ్ని కావలి రైల్వేస్టేషన్ వద్ద పట్టుకున్నామన్నారు.

పిచ్చికుక్క దాడి.. బాలికకు గాయాలు

కావలి : పట్టణంలోని 27వ వార్డు కో ఆపరేటివ్ కాలనీలో శుక్రవారం పిచ్చికుక్క దాడి చేయడంతో కాటంగారి ఉర్జశ్రీ అనే బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులుఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

ఆటో బోల్తా పడడంతో.. కావలి : పట్టణ శివారులోని మద్దూరుపాడు వద్ద జాతీయ రహదారిపై కందుకూరు నుంచి నెల్లూరు వైపునకు వెళుతూ వెళుతున్న ఆటో ఒక్కసారిగా బోల్తా కొట్టింది. శుక్రవారం జరిగిన ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పొట్లూరి వెంకటనారాయణ అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాయి. కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

శాస్త్రం తెలిసేలా.. ప్రయోగం మెరిసేలా

అనంతసాగరం, న్యూస్‌టుడే: సైన్స్ అంటే పరికరాలు కాదు, స్వతంత్ర ఆలోచన, కృషి అన్న - సర్ సి.వి. రామన్ మాటలను నిజం చేస్తూ.. చిన్నతనం నుంచే సైన్సుపై ఆసక్తి పెంచుకుంటున్నారు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వినూత్నంగా ప్రాజెక్టులు తయారు చేస్తున్నారు. వాటిని ప్రదర్శిస్తూ.. తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. శనివారం జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులపై కథనం.

అందరికీ అర్థమయ్యేలా..

హైడల్ పవర్ స్టేషన్ (జల విద్యుత్ కేంద్రం) అనేది ప్రవహించే నీటి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేసే నవీకరణ యోగ్యమైన (రెన్యూవబుల్) ఇంధన వనరు. డ్యామ్‌ల ద్వారా నీటిని నిల్వ చేసి, దానిని టర్బైన్లపైకి వదలడం ద్వారా జనరేటర్ల సహాయంతో విద్యుత్తు తయారు చేస్తారు. ఇవి కాలుష్యాన్ని కలిగించవు, స్థిరమైన, తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ప్రాజెక్టు ద్వారా చూపితే మరింత అర్థమవుతుందని చెబుతున్నారు చిలకలమర్రి జడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న వెంకట్ వర్ధన్.

రాష్ట్రస్థాయిలో ప్రశంస

ఎంత జాగ్రత్తగా ఉన్నా ఒక్కోసారి ప్రమాదానికి గురవుతాం. అలా జరగకుండా ఉండేందుకు 'డ్రైవింగ్ విత్ బెస్ట్ రోబోట్' ప్రాజెక్టును రూపొందించానని అనంతసాగరం మండలం రేవూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ముజమిల్ చెబుతున్నారు. ఇది డ్రైవర్ లెస్‌కారు. కంప్యూటర్‌ప్రోగ్రామ్,శాటిలైట్‌సెన్సర్ల ద్వారా నడుస్తుంది. ముందుగా రూట్ మ్యాప్ సెలెక్ట్ చేసుకుని కారులో సిగ్నల్స్ ప్రోగ్రామ్ అనుసంధానం చేస్తు స్వయం సచాలికంగా నడుస్తోంది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు, సిగ్నల్స్ పడినప్పుడు ఆగిపోతోంది. ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంది. గతేడాది డిసెంబరులో నెల్లూరులో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి గెలుచుకుని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని అక్కడ ప్రదర్శించి ప్రశంసలు అందుకునని ముజమిల్ చెబుతున్నారు.

దృష్టి లోపాల సవరణపై.. :

వెలుగు కంటిలోని రెటీనా మీద పడ్డప్పుడు మాత్రమే మనం వస్తువులను ప్రస్ఫుటంగా చూడగలం. అలా పడకపోతే లోపం ఉన్నట్లే. హ్రస్వ దృష్టి, దీర్ఘ దృష్టి రెండూ కూడా కంటి కటకం లేదా కంటి గుడ్డు ఆకారంలో వచ్చే మార్పుల వల్ల కలిగే సాధారణ దృష్టి లోపాలు. కంటికి కుంభాకార, పుటాకార కటకాలను అమర్చడం ద్వారా నివారించవచ్చు. ఇదే అంశాన్ని తోటివారికి సులువుగా అర్థమయ్యేలా ప్రదర్శించారు చిలకలమర్రి జడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతికి చెందిన లక్ష్మీ శ్రీనివాస్.



(c) eenadu

గూడూరు

• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

జనసేన బలోపేతమే లక్ష్యం

విడవలూరు కోవూరు, న్యూస్‌టుడే: గ్రామ స్థాయి నుంచి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జనసైనికులకు సూచించారు. కోవూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తొలుత జనసైనికులు ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కోవూరులో మూడు వేలకుపైగా సభ్యత్వ నమోదు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తల గురించి ఆలోచించే ఏకైక పార్టీ జనసేన అని తెలిపారు. నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్, పవన్, తన్మయ్ పాల్గొన్నారు.

పెంచలకోన పార్కులో గదుల నిర్మాణానికి పరిశీలన

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోన అటవీ పార్కులో యాత్రికుల గదుల నిర్మాణ పనుల సాధ్యాసాధ్యాలపై డీఎఫ్‌వో మహబూబ్‌బాషా శుక్రవారం సమీక్షించారు. రాపూరులో పట్టుకున్న కోతులను చిట్వేలి ఘాట్ రోడ్డు మార్గంలోని కూటాలమర్రి వద్ద గల అడవుల్లో వదలాలని రేంజర్ మాల్యాద్రి పంచాయతీ అధికారులను కోరారు. పంగిలి, మద్దెలమడుగు అటవీశాఖ తనిఖీ కేంద్రాలను పరిశీలించారు. రాపూరు రేంజి కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య: పొదలకూరు మండలం డేగపూడి నుంచి సైదాపురం వెళ్లే మార్గంలో రోడ్డు అధ్వానంగా ఉంది. .– మల్లికార్జున్

సమాధానం : ఒక వైపు నుంచి రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. త్వరలో పూర్తి చేస్తాం. – శ్రీనివాసులు, ర.భ ఏఈ

? తోటపల్లిగూడూరు ఆర్టీసీ బస్టాండు వద్ద బస్సుల రాకపోకల సమయాలు తెలిపే బోర్డు లేదు. ప్రయాణికులు తెలియక ఇబ్బందులు పడుతున్నారు. – మునికృష్ణ, గమళ్లపాళెం

✓ ఏర్పాటు చేస్తాం.–షమీమ్,ఆర్టీసీ ఆర్ఎం

? తోటపల్లిగూడూరు మండలం కొత్తనక్కావారిపాళెం వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా మారింది. విద్యుత్తు దీపాలు లేక రాత్రి సమయాల్లో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – సుధాకర్, స్థానికుడు

✓ పరిశీలించి రోడ్డు మలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. – నరేష్, ర.భ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని పార్లపల్లిలో మురుగు కాలువలు నిర్వహణ లేక పూడిపోయాయి. – రాజా, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి శుభ్రం చేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

ప్రజలకిచ్చిన హామీ నెరవేర్చాం

గుడిపల్లికాలువకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: గడువులోగా గుడిపల్లి కాలువ పనులు పూర్తిచేస్తామని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. గుడిపల్లి కాలువ వద్ద అభివృద్ధి పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రూ.50 లక్షలతో ఏళ్లనాటి సమస్య పరిష్కారానికి సైడువాల్వులు, రెండు వంతెనలు నిర్మించనున్నట్లు చెప్పారు. బుచ్చిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి సమస్యను ఎన్నికల సమయంలో స్థానికులు చెప్పడంతో కూటమి ప్రభుత్వం రాగానే నిర్మిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం నెరవేర్చామని పేర్కొన్నారు. ఛైర్‌పర్సన్ సుప్రజ, నాయకులు శ్రీనివాసులు, శేషయ్య పాల్గొన్నారు.

వెలగని దీపాలు.. కమ్ముకుంటున్న చీకట్లు

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

పురపాలక పరిధిలో ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా ఉంది.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ సరిగా లేక పలు కాలనీల్లో అంధకారం నెలకొంది.. కొన్ని చోట్ల నిత్యం వెలుగుతున్నా.. శివారు ప్రాంతాల్లో లేకున్నా పట్టించుకునే వారే లేరు.. వీధి దీపాలు లేక పలు ప్రాంతాల్లో రాత్రుళ్లు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. వెలుగులు కానరాక చిమ్మ చీకట్లలో ఉండాల్సిన దుస్థితి నెలకొంది. స్తంభాలకు వీధి దీపాలు బిగించకపోవడంతో అంధకారం అలుముకుంటోంది. రాత్రి సమయాల్లో ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు, చోరీలు అధికంగా జరిగే అవకాశముంది.

సరైన పర్యవేక్షణ లేక.. పురపాలక పరిధిలో వీధి దీపాల నిర్వహణకు భారీగా వెచ్చిస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. కేటాయించే నిధులు, వెలగని దీపాల లెక్కలకు పొంతన లేకుండా ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటికీ తిరిగి అధికారులు పన్నులు కట్టించుకుంటున్న శ్రద్ధ.. వీధి దీపాలు ఏర్పాటు చేయడంలో ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

● పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పురపాలక సంఘంలో అన్ని ప్రాంతాల్లో దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్య ఉన్న చోట పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాలకు సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.


కుమ్మరివీధిలో వెలగని దీపం

ఏ ప్రాంతాల్లో వెలగడం లేదంటే...

కుమ్మరవీధి, పెద్దమసీదు వీధి, నమాజుకట్ట, జానకీరామ్‌పేట, ఇందిరానగర్, ఎగువవీరారెడ్డిపల్లి, పూలతోట గిరిజన కాలనీ, జనార్దనరెడ్డికాలనీ, బీసీకాలనీ తదితర ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలు చెన్నూరు, దివిపాలెం, గాంధీనగర్, ఇందిరమ్మకాలనీ, నాయాబ్రాహ్మణకాలనీ, పోటుపాలెం, నెల్లటూరు, కామాక్షినగర్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పురపాలకం	గూడూరు	వార్డులు	34	మొత్తం వీధి దీపాలు	6500	వెలగనివి	2500	నిర్వహణ ఖర్చు	రూ.కోటికి పైగా	అంధకారంలో ఉన్న కాలనీలు	17

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల వైపు రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సర్వేపల్లి శాసనసభ్యులు **సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి** కోరారు. శుక్రవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు రూ.3.72 కోట్లు వెచ్చించి 38 డ్రోన్లు అందించగా... అందులో రూ.2.96 కోట్లు రాయితీ లభించినట్లు వివరించారు. మైక్రో ఇరిగేషన్‌కు రూ.40 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ● ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. పూడిపర్తిలో దేవాదాయ శాఖ నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ స్థాపన, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సత్వరం వంతెన ఏర్పాటు చేయండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలోని కోట మండలం కొత్తపట్నం పంచాయతీలో గోవిందపల్లి, పట్టపుపాలెం. ర.భ రహదారి కింద అయిదు గ్రామాలను కలుపుతూ కాజ్‌వే ఉందని, వర్షాకాలంలో నీరు వస్తే రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంటుందని ఆ ప్రాంతంలో వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే **పాశిం సునీల్‌కుమార్** తెలిపారు. అమరావతి అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో స్వర్ణముఖి, చల్లకాలువ, మామిడి కాలువ ద్వారా వచ్చే నీరు కాజ్‌వేపైన ప్రవహించడంతో పది రోజుల వరకు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ఆ గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులు, ఉపాధికి వెళ్లే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో రూ.6 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పట్టించుకోలేదని తెలిపారు. సీఎం చంద్రబాబు దీనిపై దృష్టి సారించి వంతెన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లలో జాప్యం తగదు

కోవూరు, కోట, రాపూరు, సైదాపురం, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూళ్లలో జాప్యం చేస్తే సహించేది లేదని డీపీవో వసుమతి పంచాయతీ అధికారులను హెచ్చరించారు. కోవూరు మండలం పడుగుపాడులో వాగుమిట్ట, ధాత్రి హోమ్స్‌లో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మార్చి 15 నాటికి నూరు శాతం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ● కోట మండలంలోని 21 పంచాయతీల్లో మార్చి మొదటి వారంలోగా నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డీడీవో వాణిరెడ్డి అన్నారు. కోటలో ఎంపీడీవో, గ్రామకార్యదర్శులతో సమీక్షించారు. మండలంలో రూ.1.03 కోట్ల మేరకు పన్నులు వసూలు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.60 లక్షలు మాత్రమే వసూలైందన్నారు. 12 పంచాయతీలు శతశాతం వసూలు చేశారని అభినందించారు. కోట పంచాయతీలో రూ.34.25 లక్షలకు గాను రూ.13.05 లక్షలు వసూలైందని పేర్కొన్నారు. ● మార్చి 15లోగా ఇంటి పన్నులను నూరు శాతం వసూలు చేయాల్సిన బాధ్యత సచివాలయ కార్యదర్శులపై ఉందని జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి సూచించారు. సైదాపురం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. రాపూరు పంచాయతీలో జరుగుతున్న ఇంటిపన్నుల వసూలు కార్యక్రమాన్ని డీఎల్‌పీవో రమణయ్య పరిశీలించారు.

CHANGE OF NAME

I, **PALAGATI DASAIAH (Old Name)** , Residing at Kokkupadu Village, Kota Mandal, Tirupati District, AP. Here by declare that I have changed my name as **PALAGATI DASARADHARAMI REDDY (New Name)** S/o. Pattabhirami Reddy

ఆదమరిస్తే ప్రమాదమే..

కోట- తిమ్మానాయుడుపాళెం రోడ్డు సమీపంలోని రవినగర్‌కు వెళ్లే రోడ్డు మార్గం మలుపు గుంతలమయమై అధ్వానంగా ఉంది. మలుపు వద్ద ఇటీవల రాళ్ల కుప్పలు వేయడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులకు కొన్నేళ్లుగా విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. త్వరలో మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తామని సంబంధిత అధికారి తెలిపారు. – న్యూస్‌టుడే, కోట

ఆహ్లాదం.. ఆమడదూరం

కోవూరులోని పార్కుల్లో కనీస వసతులు లేక ప్రజలకు ఆహ్లాదానికి దూరమవుతున్నారు. పంచాయతీకి పన్నులు, ఇతర నిధులు కోట్ల రూపాయలు వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వైకుంఠధామం సమీపంలో ఉన్న నుడా పార్కు గత తెదేపా పాలనలో పిల్లలు ఆటపాటలతో సందడిగా ఉండేది. గేటు ధ్వంసమవడంతో రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి వసతులు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

చెత్త కుండీలు ఏర్పాటు చేయరూ..!

కోవూరు పట్టణ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు పేరుకుపోతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎక్సైజ్ పోలీసు స్టేషన్ నుంచి పాటూరుకు వెళ్లే కూడలి సమీపంలో ఉన్న కాలువలో చెత్త వ్యర్థాలు వేయడంతో ప్రవాహం ఆగిపోయింది. స్థానికులు దుర్వాసనతో సతమతమవుతున్నారు. పంచాయతీ అధికారులకు చెత్త కుండీ ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

మూడు నెలలుగా కాలువ అధ్వానం

రమణారెడ్డి నగర్ నుంచి పొదలకూరు చెరువుకు అనుసంధానమైన కాలువలో పూర్తిగా వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు దుర్వాసనతో సతమతమవుతున్నారు. రాత్రి సమయాల్లో దోమల బెడద ఉండడంతో వ్యాధులు ప్రబలుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు నెలలుగా విన్నవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

శిథిల దారి.. ప్రయాణమెలా మరి

బుచ్చిరెడ్డిపాళెం మండల పరిధిలోని చల్లాయపాళెం- పల్లిపాళెం రోడ్డు అధ్వానంగా ఉంది. ఆ మార్గంలో వెళ్లాలంటేనే ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. స్థానిక పంచాయతీ అధికారులకు, మండల పరిధిలోని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు వేయాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

పాత పింఛను విధానం పునరుద్ధరించండి

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

పొదలకూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరుతూ శుక్రవారం పొదలకూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఉద్యోగ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌లు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండో పోస్టు భర్తీ చేయాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దారు సురేఖకు అందజేశారు. నాయకులు సునీల్‌కుమార్, మహమ్మద్, సుబ్బయ్య, శ్రీహరి, రామయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక లైసెన్సులకు వేలం నిర్వహణ

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: గంగపట్నం చాముండేశ్వరి ఆలయంలోని దుకాణాల తాత్కాలిక లైసెన్సులకు సంబంధించిన బహిరంగ వేలం శుక్రవారం ఛైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. తొమ్మిది లైసెన్సులకు గాను ఏడు దుకాణాలకు రూ.22.79 లక్షలు వచ్చిందన్నారు. దేవాదాయ అధికారి శ్రీనివాస్, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు. గతేడాదితో పోలిస్తే రూ.3.64 లక్షలు అదనంగా వచ్చాయని ఛైర్మన్ పేర్కొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

చిల్లకూరు, న్యూస్‌టుడే: పాలిచర్లవారిపాలెంలో 'జల సంచాయ్ జల భగీరథ'లో భాగంగా చేపట్టిన ఉపాధి పనులను నోడల్ అధికారి సంతోష్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు పనులు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

వెంకటాచలం, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కూటమి నాయకులు వెల్లడించారు. శుక్రవారం మండలంలోని సర్వేపల్లి రిజర్వాయర్‌లో 6.6 లక్షలు, కనుపూరు చెరువులో 2.1 లక్షల చేప పిల్లలను వదిలారు. సర్వేపల్లి రిజర్వాయర్ ఛైర్మన్ నాగార్జున రెడ్డి, నాయకులు కుంచె శ్రీనివాసులు యాదవ్, రాధాకృష్ణ నాయుడు, మురళి పలువురు అధికారులు పాల్గొన్నారు.

5న విజయవాడలో ధర్నాకు తరలిరావాలి

వైద్యాధికారిణికి వినతి పత్రం అందజేస్తున్న సిబ్బంది

తోటపల్లిగూడూరు : పనిభారం తగ్గించడంతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మధుసూదనమ్మ పేర్కొన్నారు. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణికి శుక్రవారం వినతిపత్రం అందజేసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పిలుపు మేరకు విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో మరిచిపోయిన సంచి అప్పగింత

నెల్లూరు(వేదాయపాలెం): ఆటోలో మరిచిపోయిన బ్యాగును పోలీసులు గుర్తించి మహిళకు అందజేశారు. పోలీసుల కథనం మేరకు.. గూడూరుకు చెందిన అనీఫా గురువారం పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి ఆత్మకూరు బస్టాండుకు ఆటోలో వెళ్లారు. బ్యాగును ఆటోలో మరిచిపోయి వెళ్లారు. కొద్దిసేపటి తరువాత చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర రావు పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ సిబ్బంది శ్రీకాంత్ సీసీ ఫుటేజీల ఆధారంగా ఆటోను గుర్తించారు. అప్పటికే మూలాపేటకు చెందిన ఆటో డ్రైవరు సురేష్‌కుమార్ బ్యాగ్ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. శుక్రవారం బ్యాగును ఇన్‌స్పెక్టర్ మహిళకు అందజేశారు.

సెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కలువాయి: వెరుబొట్లపల్లి ఆర్ఎస్‌కేలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సెనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. . ఏడీఏ శివనాయక్, సొసైటీ అధ్యక్షుడు జగదల్‌నాయుడు పూజలు చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడీఏ మాట్లాడుతూ మండలంలో 1332 ఎకరాల్లో సాగుచేస్తున్నారన్నారు. మద్దతు ధర క్వింటా రూ.5875గా ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు.

చెన్నకేశవస్వామికి పాదహస్త కవచాల వితరణ

మనుబోలు, న్యూస్‌టుడే : స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామికి ఏకాదశి సందర్భంగా శుక్రవారం బెంగళూరుకు చెందిన నాశిన వెంకయ్యస్వామి, స్వప్న దంపతులు వెండి పాదహస్త కవచాలను వితరణగా అందజేశారు. విష్ణు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విడవలూరు డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, గ్రామస్థులకు బీపీ, షుగర్ పలు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

బుచ్చిలో జాబ్‌మేళా నిర్వహణ

బుచ్చి: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఛైర్‌పర్సన్ సుప్రజ కోరారు. బుచ్చిలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. 16 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా 1065 ఉద్యోగాలకు ఎంపికలు జరిగాయయన్నారు.



సిలికాలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వాటా ఇవ్వాలి

నిరసన వ్యక్తం చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్, నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలో పుష్కలంగా లభించే సిలికా, ఇసుకలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వాటా ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. గూడూరులోని గడియార స్తంభం కూడలి వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. చింతా మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి సిలికా, ఇసుక అప్పగించి, నెలకు రూ.14 కోట్లు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం జగన్ బంధువులకు ఇచ్చారని, ఇప్పుడు చంద్రబాబు తన బంధువులకు ఇచ్చారని చెప్పారు. 15 రోజుల్లోగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గూడూరు నియోజకవర్గాన్ని ఒకే జిల్లాలో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు డాక్టర్ రామకృష్ణ, మాధవ్, శివ, అంకయ్య, శంకరరాజు, వెంకటయ్య, రామచంద్రయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి(58) శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఒకటో పట్టణ ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. పదిహేను రోజుల క్రితం రోడ్డుపై తిరుగుతూ.. అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానికులు ప్రాంతీయ వైద్యశాలలో చేర్పించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఒక్కసారిగా గుండెపోటుతో మృతిచెందారు. వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఒకటో పట్టణ పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలు ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరులోని ఒక ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ సునీల్ శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మనుబోలు మండలానికి చెందిన ఈయన అప్పుల బాధ తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిసింది. దీనిపై పోలీసుల వివరణ కోరగా తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

పురాతన కోనేర్లు.. ఆధునికీకరిస్తే మేలు

న్యూస్‌టుడే, కోట

గూడూరు, సర్వేపల్లి, కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల సమీపంలో పురాతన కోనేర్లు పూర్తిగా దెబ్బతిని ఉనికి కోల్పోతున్నాయి. దీంతో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. వీటిని బాగు చేస్తే మూగజీవాల అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు మాత్రం పదేళ్లుగా వాటి బాగుకు ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు కాలేదు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునేవారు లేరు. ఈ నేపథ్యంలో కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి.

● కోట మండలంలో అయిదు పురాతన కోనేర్లు ఉన్నాయి. దశాబ్దాలుగా కనీసం మరమ్మతులు చేయకపోవడంతో నీరు రంగుమారి అధ్వానంగా ఉన్నాయి. చుట్టూ రక్షణ గోడలు లేక మూగజీవాలు అందులో పడిపోతున్నాయి. మూగజీవాలు వాటిని తాగితే పలు రకాలు వ్యాధులు సోకుతున్నాయి. అందులో ఉండే మత్స్యసంపదకు సైతం మనుగడ లేకుండా పోతోంది.

వెంకన్నపాళెం సమీపంలో రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా కోనేరు

● వెంకటాచలం, మనుబోలు, ముత్తుకూరు, పొదలకూరు, గూడూరు, కోవూరు, బుచ్చి ప్రాంతాల్లో ఉన్నవి అధ్వానంగా ఉన్నాయి.

● వెంకన్నపాళెం - కోట సమీపంలోని పురాతన కోనేరు చుట్టూ రక్షణగోడలు లేవు. రివిట్‌మెంట్ కూడా దెబ్బతింది. జరుగుమల్లి, నెల్లూరుపల్లి, విశ్వనాథపుర అగ్రహారం, కొత్తపట్నంలో ఉన్నవి నీరు రంగు మారడంతో ఎవరికీ ఉపయోగపడడం లేదు.

● ఎంపీడీవో దిలీప్‌కుమార్ మాట్లాడుతూ... మండలంలోని పురాతన కోనేర్లు పరిస్థితులపై సర్వే చేయిస్తామన్నారు. అవసరమైన వాటిని మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయిన గూడూరు వాస్తవ్యులు **ఎ.భాస్కర్‌రావు గారి కుమారుడు అయ్యల కిరణ్ చక్రవర్తి** గారి పేరున **ఈతముక్కల వెంకట క్రిష్ణయ్య, తండ్రి శేషయ్య నాయుడు** ఈ క్రింది తెలిపిన య॥ 6-05 సెంట్లు మెట్ట భూమిని రూ. 30,00,000/– (అక్షరముల ముప్పై లక్షల రూపాయలకు) విక్రయించలాగున ఏర్పాటు చేసుకొని సదరు విక్రయములోనికి అడ్వాన్స్‌గా **తేది 16-04-2021**న రూ. 20,00,000/– (అక్షరముల ఇరవై లక్షల రూపాయలు) మరియు **తేది 06-08-2021** దినమున రూ. 7,00,000/– (అక్షరముల ఏడు లక్షల రూపాయలు) మొత్తం రూ. 27,00,000/– (అక్షరముల ఇరవై ఏడు లక్షల రూపాయలు) తీసుకొని **తేది 06-08-2021**న విక్రయ అగ్రిమెంట్‌ను నా క్లయింట్ పేరున వ్రాసి ఇచ్చి, మిగిలిన విక్రయ మొత్తం రూ. 3,00,000/– అక్షరముల మూడు లక్షల రూపాయలను ఈ ఆస్తి రిజిస్ట్రేషన్ కాలము నందున తీసుకొను లాగున ఏర్పాటు చేసుకొని ఉన్నారు. సదరు రూ. 3,00,000/- (అక్షరములా మూడు లక్షల రూపాయలు) క్రింది తెలిపిన ఆస్తిని తన సొంత ఖర్చులతో సర్వేయర్ చేత సర్వే చేయించి, కొలతలు వేసి మరియు సదరు ఆస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గూడూరు బ్రాంచి నందు ఆడుమానములో ఉన్న బాకీని పూర్తిగా చెల్లించి సదరు ఆస్తికి సంబంధించిన విక్రయపత్రము **తేది 09-06-2024**, డాక్యుమెంట్ నెం. 2021/2014 ఒరిజినల్ పత్రమును నా క్లయింట్‌కు విక్రయకాలమున ఇచ్చులాగు ఈ విక్రయ అగ్రిమెంట్ **తేది 06-08-2021 నుండి ఒక సం॥ము లోగా** సదరు ఒరిజినల్ పత్రమును నా క్లయింట్‌కి ఇచ్చి రిజిస్ట్రేషన్ విక్రయ పత్రం చేయులాగున ఏర్పాటు చేసుకొని ఉన్నాడు.

కాని సదరు విక్రయ అగ్రిమెంట్ **తేది 06-08-2021** షరతులకు అతిక్రమించి, భిన్నముగా **ఈతముక్కల వెంకట క్రిష్ణయ్య** తన బంధువైన **ఏనుగు అవినాష్, తండ్రి వెంకట సుబ్బయ్య** పేరున మోసపూరిత ఉద్దేశ్యంతో తేది 02-09-2023న డాక్యుమెంట్ నెం. 5954/2023 ద్వారా సదరు ఆస్తిని రిజిష్టర్ సెటిల్‌మెంట్ చేసినాడు. సదరు విషయమై నా క్లయింట్ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు ఓ.యస్.నెం. 49/2023 పై తెలిపిన **ఈతముక్కల వెంకట క్రిష్ణయ్య** మరియు **ఏనుగు అవినాష్** మీద Suit for Specific Preformence of the Agreement of Sale దాఖలు చేసియున్నారు. సదరు కేసు పై కోర్టు నందు పెండింగ్‌లో ఉన్నది. ఎవరైనను ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ దాఖల య॥ 6-05 సెంట్లు భూమిపై ఏలాంటి లావాదేవీలు చేసినను అవి చెల్లనేరవు. మరియు నా క్లయింట్‌కి బద్దగించవు.

షెడ్యూలు

గూడూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ - గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ - గూడూరు మండలం - విందూరు గ్రామం, సంతదాసుపల్లి మరియు పంచాయతీ ఏరియా - స్థిరాస్తి - వ్యవసాయ మెట్ట భూమి.

సీరియల్ నెం.	పట్టా నెం.	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం	విక్రయ విస్తీర్ణం	వర్గీకరణ
1.	274	911/ఎ	య॥ 5–33	య॥ 5–33 మొత్తం	మెట్ట
2.	274	911/బి	య॥ 0–72	య॥ 0–72 మొత్తం	మెట్ట
				మొత్తం య॥ 6–05	

పై విస్తీర్ణమునకు హద్దులు : **తూర్పు :** మనుబోలు సుబ్బరామయ్య గారి భూమి, **దక్షిణం :** ఏనుగు రంగనాయకమ్మ గారి భూమి, **పడమర :** ఏనుగు రంగనాయకమ్మ గారి భూమి, **ఉత్తరం :** ఏనుగు శోభారాణి గారి భూమి.

సుమారు విలువ రూ. 30,00,000/–

ఎ.సుబ్రమణ్యం, B.Sc., B.L.,
న్యాయవాది, నరసింగరావుపేట, గూడూరు.

(c) eenadu

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

తహసీల్దార్ షఫీ మాలిక్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. నగరంలోని నెల్లూరు పట్టణ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ షఫీ మాలిక్‌కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ యాప్‌ల భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎన్. దశరథరాములు, వి. ఉదయభాస్కర్, వై. జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆకాశ వంతెనపై గడ్డర్ల ఏర్పాటు

నెల్లూరు(బారకాసు), న్యూస్‌టుడే: నగరంలోని అయ్యప్ప ఆలయం దాటాక బుజబుజనెల్లూరు వద్ద 5(16)వ నంబర్ జాతీయ రహదారిపై టి జంక్షన్ వద్ద ఆరు వరుసల ఆకాశ వంతెన పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా జాతీయ రహదారుల సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ప్రధానమైన గడ్డర్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. 10 గడ్డర్లు వంతెన ప్రధాన గోడలపై అమర్చారు. ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 200 టన్నుల బరువు మోయగల నాలుగు భారీ క్రేన్లను ఇందుకోసం నెల్లూరుకు రప్పించారు. 3.43 కిలోమీటర్ల పొడవుతో 50 మీటర్ల వెడల్పుతో వంతెన పనులు జరుగుతున్నాయి. దాదాపు 70 శాతం పూర్తి చేశారు. 30 శాతం పనులు మే మాసం నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

నూతన వంతెన నిర్మాణంలో గడ్డర్లు అమర్చుతున్న భారీ క్రేన్లు

సైబర్ నేరాలకు ఇక కళ్లెం!

న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

- సీబీఐ అధికారుల పేరుతో వ్యవసాయ పరిశోధనా స్థానంలో పనిచేసే ఓ శాస్త్రవేత్తను సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. ఏకంగా రూ.23లక్షలు దోపిడీ చేశారు. మహిళలకు అసభ్యకర చిత్రాలు పంపిస్తున్నట్లు బెంగళూరులో కేసు నమోదైందని, నకిలీ పోలీసుల యూనిఫాంతో నమ్మబలికి రూ.30లక్షలు డిపాజిట్ చేయాలంటూ ఒత్తిడి చేశారు. ఇటీవల వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.
- నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఇదే తరహా డిజిటల్ అరెస్టు పేరుతో కేసు నమోదైంది. సీబీఐ అధికారులను పరిచయం చేసుకుని ఓ వృద్ధుడి నుంచి రూ.66.50లక్షలు దోపిడీ చేశారు. ఉమెన్ ట్రాఫికింగ్‌పై బెంగళూరులో కేసునమోదైందని.. అరెస్టు వారెంట్ జారీఅయిందని చెప్పి బ్యాంకు ఖాతా నుంచి నగదు వేసుకునేలా ఒత్తిడి చేశారు.
- ఈ రెండే కాదు.. జిల్లాలో డిజిటల్ అరెస్టులు, ఓటీపీ సందేశాలు, బహుమతులు వచ్చాయంటూ బురిడీ కొట్టించి నగదు దోచేస్తున్నారు.

నిత్యం కేసులే..

జిల్లాలో ఉన్న 11 సర్కిళ్ల పరిధిలోని 51 పోలీసు స్టేషన్లలో నిత్యం సైబర్ నేరాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. దాంతో పాటు ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలోనూ ఇలాంటి మోసాలే వెలుగు చూస్తున్నాయి. జిల్లాకు ప్రత్యేక సైబర్ పోలీసు స్టేషన్ లేకపోయినా.. పోలీసు కార్యాలయంలోనే ప్రత్యేక కేంద్రం ఉంది. ఇక్కడ సీఐ స్థాయి అధికారి ఉంటారు. తగిన సిబ్బంది లేరు. కేవలం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తుంటారు. కేవలం వచ్చిన కేసులను పోలీసు స్టేషన్ల పరిధులు గుర్తించి వారికి బదలాయిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే సైబర్ పోలీసు స్టేషన్ ఎంతో అవసరం ఉంది.

పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా

దర్యాప్తునకు అవకాశం

ఇటీవల కాలం నుంచి జిల్లాలో సైబర్ నేరాలు పెరిగిపోయాయి. సైబర్ పోలీసులు ఉన్నా.. కేసు బనాయించి, దర్యాప్తు చేసే అధికారం, పోలీసు స్టేషన్ లేకపోవడంతో ఇతర పోలీసు స్టేషన్లపై ఆధారపడాల్సి వస్తోంది. దాంతో ఎన్నో కేసులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రతి సైబర్ కేసును పోలీసులు క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అవకాశం ఉంటుంది.

గత ఏడాది జిల్లాలో
నమోదైన సైబర్ కేసులు : **72**
నష్టపోయిన మొత్తం
నగదు : రూ.**20.04**కోట్లు
ఫ్రీజ్ చేసినది : రూ.**3.1**కోట్లు

అభివృద్ధిని చూసి పార్టీలో చేరిక

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి యువత ఆకర్షితులై తెదేపాలో చేరేందుకు ముందుకొస్తున్నారని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని కార్యాలయంలో డాక్టర్ పర్వత రెడ్డి ప్రత్యూష మాజీ మేయర్ భానుశ్రీ సమక్షంలో తెదేపాలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మాట నమ్మి పార్టీలో చేరిన నాయకులను గౌరవంగా చూసుకునే బాధ్యత నాదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేశ్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై తెదేపాలో చేరానని డాక్టర్ ప్రత్యూష తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక మార్కులు సాధిస్తే ప్రోత్సాహకాలు

నెల్లూరు(నవాబుపేట): నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరు జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మానవ సేవే మాధవసేవ సభ్యుల బృందం శుక్రవారం పరీక్ష సామగ్రి అందజేశారు. బృంద సభ్యులు మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహకంగా మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలు, మూడో బహుమతిగా రూ.2వేలు అందజేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జె.పద్మజ కుమారి, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, సంస్థ సభ్యులు పరిమళ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ సమయంలో తప్పనిసరిగా తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా తీసుకోవాలని నగర మేయర్ దేవరకొండ సుజాత తెలిపారు. శుక్రవారం అల్లీపురం డంపింగ్ యార్డును పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికుల హాజరు, వాహనాల ట్రిప్పుల సంఖ్య, వివిధ విభాగాల్లో జరుగుతున్న పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యర్థాలను తరలించే సమయంలో వాహనాలపై పూర్తిస్థాయిలో పట్టలను కప్పి రోడ్లపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని ఛాంబరులో పారిశుధ్య విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యాధికారి డాక్టర్ దినేష్, వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మేయర్ సుజాత

పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయం..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ సంపర్క్ పేరుతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 13 మంది సిబ్బంది ఫోన్ ద్వారా బదిలీలు, సెలవు మంజూరు, పెండింగ్ మెడికల్, ఇతర బిల్లులు, ఉద్యోగోన్నతులు, పరిపాలనా సంబంధిత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత పోలీసు అధికారులను ఆదేశించారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించండి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది ఎనిమిది లక్షల ఎకరాల్లో వరి పంట సాగవుతోందని, సుమారు 30 లక్షల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏబీఎం కాంపౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మూలం రమేష్, నాయకులు పుల్లయ్య, అధ్యక్షులు వెంకయ్యరాజు, చంద్ర రాజగోపాల్, తుళ్లూరు గోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

కేజీబీవీలకు ఉపకరణాల పంపిణీ

నెల్లూరు(విద్య): జిల్లాలోని కేజీబీవీలకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో 12 పాఠశాలలకు రూ.2 లక్షల విలువజేసే కూల్, హాట్ వాటర్ కూలర్లు, ఇన్‌వర్టర్లు శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీరావు, ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య సమక్షంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపళ్లకు అందించారు. కార్యక్రమంలో కెనరాబ్యాంకు ఎల్‌డీఎం శేఖర్, ఎస్. సురేష్, జీసీడీవో శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలను అందిస్తున్న బ్యాంక్ అధికారులు

ఉపాధి హామీ చట్టం రద్దు తగదు

నెల్లూరు(విద్య): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ, రైతు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని రామకోటయ్య భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని, పాత ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి. లీలామోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, రామేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు, సిరాజ్, జిల్లా అధ్యక్షురాలు షానాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

నెల్లూరు(నగరపాలకసంస్థ): ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతుల్లో పరిష్కారానికి ఇప్పటికే రూ.27కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

అభ్యర్థులకు ట్యాబ్‌ల పంపిణీ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించిన అధ్యయన సామగ్రితో కూడిన డిజిటల్ ట్యాబ్‌లను జిల్లాకు చెందిన ఇద్దరు ఎస్సీ అభ్యర్థులకు కలెక్టర్ హిమాన్షు శుక్లా అందించారు. శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో యూపీఎస్సీ ఆన్‌లైన్ ఉచిత కోచింగ్‌కు ఎంపికైన ఇద్దరికి పంపిణీ చేశారు.

పార్కు ప్రారంభం

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రెండో డివిజన్ మిక్సర్‌గానిలో స్థానిక ప్రజలు ఏర్పాటు చేసుకున్న పార్కును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు ఎప్పుడు?

నగరంలోని శ్రీహరి నగర్ ఐదో అడ్డ రోడ్డు వెళ్లే మలుపు వద్ద ప్రధాన మార్గంలో సిమెంట్ రోడ్డు ఓ వైపునకు కుంగిపోయి, పగుళ్లిచ్చి గుంతలు పడింది. వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ పలువురు వాహనదారులు వీటివద్ద ప్రమాదానికి గురవుతున్నారు. మరమ్మతు పనులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

శునకాలతో బెంబేలు..

నగరంలోని బుద్ధానగర్‌లో కుక్కలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీధుల్లో గుంపులుగా తిరుగుతుండటంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే హడలిపోతున్నారు. రాత్రి పూట ప్రజలు ఒంటరిగా రాలేని పరిస్థితి నెలకొంది. నగరపాలక అధికారులు స్పందించి కుక్కలను పట్టించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెలలుగా తొలగని మురుగు

నగరంలోని వెంకటేశ్వరపురం ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న కాలువను కొన్ని నెలలుగా శుభ్రం చేయడం లేదు. మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాసంగా మారింది. దోమలతో రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. కాలువను శుభ్రం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

ప్రేమ పెళ్లి.. కట్నానికి వేధింపులు

మహిళ ఆత్మహత్య

బాలానగర్: ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తుండటంతో ఆమె తనువు చాలించిన ఘటన హైదరాబాద్ బాలానగర్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ టి.నర్సింహారాజు కథనం ప్రకారం.. నెల్లూరుకు చెందిన జూపూడి అఖిల(25), దర్గామిట్ట కేసముద్రం నివాసి రాజేష్‌కు 2020లో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై ప్రేమగా మారి 2021లో పెళ్లి చేసుకొని అల్లాపూర్‌లో కాపురం పెట్టారు. వీరికి మూడున్నరేళ్ల కుమారుడు, ఏడాదిన్నర కూతురు ఉన్నారు. రాజేష్ సినిమాలు, సీరియల్స్‌లో సైడ్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నాడు. అఖిల ఇంట్లోనే ఉంటోంది. రాజేష్ సంపాదన సంసారం నడపడానికి సరిపోక ఇరువురి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. పుట్టింటి నుంచి కట్నం తీసుకురావాలని భర్త వేధిస్తుండేవాడు. ఈ విషయాన్ని అఖిల తల్లితో పలుమార్లు చెప్పుకొని బాధపడింది. భర్తకు ఆమె అన్న, తమ్ముడు సహకరించేవారని కూడా చెప్పింది. గురువారం సాయంత్రం మరోసారి రాజేష్, అఖిల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన అఖిల బెడ్‌రూంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాజేష్ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఇందులో అతని అన్న, తమ్ముడి పాత్ర కూడా ఉందని మృతురాలి తల్లి ఫిర్యాదు చేసింది.

నేటి నుంచి అగ్నిగుండ మహోత్సవాలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని బాలాజీ నగర్ శివారు పద్మావతి నగర్ వద్ద శ్రీసాయి దర్బార్‌లో శనివారం నుంచి రెండురోజులపాటు శ్రీ పాండురంగస్వామి ఆనంద అగ్నిగుండ మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా భక్తులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: నెల్లూరు నగరంలోని కోటమిట్ట రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రంజాన్ మాసం కావడంతో ముస్లిం సోదరులతో రద్దీగా ఉంటోంది. వారు భయాందోళన చెందుతున్నారు. –ఖాలీద్, స్థానికులు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? శివగిరికాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – సుకన్య, స్థానికురాలు

? రామచంద్రాపురం ప్రాంతంలోని కాలువల్లో పూడిక తీయక మురుగునీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – మురళి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం
– డాక్టర్ దినేష్, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని బాలాజీనగర్ పుండరీకాక్షయ్య ప్రధాన మార్గం స్వామిదాసు స్కూల్ సమీపంలో సంప్ పైపు నుంచి నీరు వృథాగా పోతోంది. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– నందన్, నగరపాలక సంస్థ కమిషనర్
–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్ పేట)

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్..1. అతడు (తెలుగు) స్క్రీన్..2.విష్ణు విన్యాసం (తెలుగు) స్క్రీన్.3..కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), హే బల్వన్త్ (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్.2. .సన్ ఆఫ్ (తెలుగు), ది రైస్ ఆఫ్ అశోక (తెలుగు) స్క్రీన్ 3. స్క్రీమ్ 7 (ఇంగ్లిష్) పంకీ (తెలుగు) స్క్రీన్ 4. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), హే బల్వన్త్ (తెలుగు) స్క్రీన్.5. విష్ణు విన్యాసం (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1.హే బలవంత్, కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) స్క్రీన్ 2.సన్ ఆఫ్ (తెలుగు), స్క్రీమ్ 07 (ఇంగ్లిష్) స్క్రీన్ 3.విష్ణు విన్యాసం (తెలుగు) స్క్రీన్ 4. ఉత్తుత్త హీరోలు (తెలుగు), 100 డేస్ లవ్ స్టోరీ (తెలుగు)

సైన్స్‌పై ఆసక్తి అవసరం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని అపోలో ఆసుపత్రి సెంటర్‌లో డాక్టర్ జేడీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ సీవీ రామన్ సైన్స్ సెంటర్‌లో శుక్రవారం విద్యార్థులకు సైన్స్ పరికరాలు, వాటి పనితీరుపై ఆ సెంటర్ కన్వీనర్ సూర్యప్రకాశరావు వివరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం ద్వారా విద్యార్థులకు సైన్స్‌లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 75 ప్రభుత్వ పాఠశాలల నుంచి 5వేల మంది విద్యార్థులు, 250 మంది ఉపాధ్యాయులు సందర్శించారని తెలిపారు. అన్ని వేళలా విద్యార్థులకు అందుబాటులో ఉచిత సందర్శనానికి అందుబాటులో ఉంటుందని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.

విద్యార్థులకు సైన్స్ పరికరాల పనితీరును వివరిస్తున్న సూర్యప్రకాశరావు

పార్టీని బలోపేతం చేద్దాం

నెల్లూరు(మార్కెట్ సెంటర్): జనసైనికులందరూ కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన నెల్లూరు నగర పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విభేదాలు పరిష్కరించేందుకే పవన్ కల్యాణ్ తనను ఇక్కడికి పంపించారని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు, నాయకులు విజయలక్ష్మి, నాగరత్నం, సుందరరామిరెడ్డి, అజయ్ బాబు, సుమంత్ పాల్గొన్నారు.

జిల్లాలో వడ్డెర భవన్ నిర్మాణానికి చర్యలు

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులస్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ వడ్డెర అభివృద్ధి, సంక్షేమ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ మల్లె ఈశ్వర్ పేర్కొన్నారు. ఆయన నెల్లూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా ర.భ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో వడ్డెరభవన్ నిర్మించేందుకు ఇక్కడి ప్రజాప్రతినిధులు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ డైరెక్టర్లు కృష్ణయ్య, మునస్వామి, రమాదేవి, మహాలక్ష్మి, జిల్లా తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన

నెల్లూరు(సాంస్కృతికం): డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సి. మునికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు కళాకారులు ప్రతిభ కనబరిచారు. అనంతరం నెల్లూరు టౌన్ హాల్‌లో పలువురు కళాకారులు త్యాగరాజస్వామి కీర్తనలను గానం చేశారు. భరతనాట్యం నేర్చుకున్న పలువురు ప్రదర్శన ఇచ్చి మన్ననలు అందుకున్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

నెల్లూరు(టౌన్): నగరపాలకసంస్థ కమిషనర్ నందన్ శుక్రవారం 37వ డివిజన్ రామ్‌నగర్, సీసీఎస్ నగర్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. నూతనంగా జరుగుతున్న సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణ పనులను తనిఖీ చేశారు.

ఆటోలో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఆటోలో మరిచిపోయిన బ్యాగును పోలీసులు గుర్తించి మహిళకు అందజేశారు. పోలీసుల కథనం మేరకు.. గూడూరుకు చెందిన షేక్ అనీఫా గురువారం పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి ఆత్మకూరు బస్టాండుకు ఆటోలో వెళ్లారు. ఆమె బ్యాగును ఆటోలో మరిచిపోయి వెళ్లారు. కొద్దిసేపటి తరువాత చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వర రావు పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ సిబ్బంది శ్రీకాంత్ సీసీ ఫుటేజీల ఆధారంగా ఆటోను గుర్తించారు. అప్పటికే మూలాపేటకు చెందిన ఆటో డ్రైవరు సురేష్‌కుమార్ బ్యాగ్ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. శుక్రవారం బ్యాగును ఇన్‌స్పెక్టర్ మహిళకు అందజేశారు.

బాధితురాలికి బ్యాగు అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలోని అక్కన వారి వీధిలో విశ్రాంత బ్యాంకు ఉద్యోగిని తులసీ బాయి కుటుంబం నివాసం ఉంటోంది. ఆమె శుక్రవారం సాయంత్రం నగరంలో షాపింగ్ చేశారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని యూనియన్ బ్యాంకు ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లారు. ముఖానికి మాస్కు ధరించిన గుర్తు తెలియని వ్యక్తి అక్కడకు వచ్చి ఆమె మెడలోని 34 గ్రాముల బంగారు సరుడును తెంపుకెళ్లారు. బాధితురాలు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గేటు వేస్తే బారులే

ప్రయాణికులకు తప్పని అవస్థలు

న్యూస్‌టుడే, నెల్లూరు(రైల్వే)

నెల్లూరు నగరం రంగనాయకులపేట రైల్వే గేట్‌తో వాహనదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. గేటు వేస్తే వందలాది వాహనాలు బారులు తీరుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. నెల్లూరు రైల్వే స్టేషన్ నుంచి నిత్యం వందకు పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రధాన రైల్వేస్టేషన్ పక్కనే గేటు ఉంది. కొన్ని సందర్భాల్లో వెంటవెంటనే మూడు రైళ్లు వరకు వెళుతుంటాయి. ఆ సమయంలో గేటు దాదాపు అరగంటకు పైగా వేసే అవకాశం ఉండటంతో ఇరువైపులా వాహనాలు నిలిచి పోతున్నాయి.

రంగనాయకులపేట రైల్వే గేట్ వద్ద బారులుదీరిన వాహనాలు

రంగనాయకులపేట, సంతపేట ప్రాంతవాసులు ఎక్కువగా ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. శెట్టిగుంటరోడ్డు పరిసర వాసులు ఆలయానికి, స్టేషన్‌కు వెళ్లాలన్నా ఈ గేటే ఆధారం. ఎక్కువ సమయం వేస్తే ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనుల నిమిత్తం రాకపోకలు సాగించేవారు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బంది పడుతున్నారు.

మార్గం అస్తవ్యస్తం: ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి రైల్వే గేట్ వైపునకు వెళ్లే మార్గం రాళ్లు తేలి గుంతలమయంగా ఉండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా రహదారి పరిస్థితి ఇలాగే ఉన్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. రైల్వే స్టేషన్ తూర్పు, పడమర ద్వారాల వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపేస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైలు వచ్చినప్పుడు వందలాది మంది ప్రయాణికులు బయటకు వస్తుంటారు. వీరి కోసం ద్వారం ఎదుటే ఆటోలు నిలపడంతో స్టేషన్ నుంచి బయటకు రావాలన్నా, లోపలకు వెళ్లాలన్నా అసౌకర్యానికి గురవుతున్నామని ప్రయాణికులు అంటున్నారు.

(c) eenadu

యాగశాలలో శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులకు పూజలు చేస్తున్న అర్చకులు

ఖాద్రీశుడి వైభవం.. బ్రహ్మోత్సవ సంబరం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. అంకురార్పణలో భాగంగా ప్రకృతి ఆరాధన పూజలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథిచార్యుల ఇళ్లకు వెళ్లి స్వాగతం పలికి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయంలో మేదిమి పూజలు (భూదేవి ఆరాధన), అంకురార్పణ దేవత ఆరాధన, బీజావాహనం, అజస్ర దీపారాధన నిర్వహించారు. యాగశాలలో శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులను కొలువుదీర్చారు. విశేష పూజలు నిర్వహించి, యజ్ఞాన్ని ప్రారంభించారు. అంకురార్పణకు ఆలయంలోని ఈశాన్య భాగంలో మట్టికి పూజలు చేసి యాగశాలకు తీసుకొచ్చారు. విత్తనాలను నాటేందుకు పాలికాది, రాఖా దేవతలను ఆరాధించారు. కుండల్లో మట్టి నింపి నవధాన్యాలతో అంకురార్పణ చేశారు. ఉత్సవాల ఆరంభ పూజల సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు కల్యాణోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు(శనివారం) శ్రీవారి కల్యాణోత్సవం ఉంటుంది. కల్యాణ వేదిక, ప్రాంగణాన్ని ప్రత్యేక పుష్పాలతో ముస్తాబు చేశారు. స్వామి, అమ్మవార్లకు మంత్రి సవిత ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. కల్యాణోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కన్నడ, తమిళనాడు రాష్ట్రాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొననున్నారు.

కనులారా శ్రీవారి దర్శనం.. కమ్మని లడ్డూ ప్రసాదం

శ్రీవారిని కనులారా దర్శించుకొని లడ్డూ ప్రసాదాన్ని కళ్లకద్దుకుని తిని భక్తులు అమితానందానికి లోనవుతారు. శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు లడ్డూ ప్రసాదాలు అందించేందుకు ఆలయ అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాలకు సుమారు 3 లక్షల మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా. ఇందుకు తగ్గట్టుగా లక్ష లడ్డుల తయారీకి ఆలయ వర్గాలు సన్నద్ధమయ్యాయి. రెండు రకాల ప్రసాద లడ్డూలు అందుబాటులో ఉంటాయి. 300 గ్రాముల లడ్డూ రూ.75. 80 గ్రాములు రూ.10 ఉంటుంది. భక్తులు అవసరమైనన్ని లడ్డూలను పొందవచ్చు.

- న్యూస్‌టుడే, కదిరి

గోధుమపిండి వచ్చేసింది

■ జిల్లాకు 114 మెట్రిక్ టన్నుల కేటాయింపు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినానికి శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని పురపాలికలకు గోధుమపిండి కేటాయింపులు చేసింది. రెండు నెలలుగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి మాత్రమే తక్కువ ధరకు గోధుమపిండి సరఫరా చేశారు. ప్రస్తుతం అన్ని పురపాలికలకు 114 మెట్రిక్ టన్నుల గోధుమపిండి కేటాయిస్తూ పౌరసరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీరావు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో కార్డుకు కిలో రూ.20 చొప్పున పంపిణీ చేయనున్నారు. గోధుమపిండిని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి డీలరు షాపులకు సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

ఎంఎల్ఎస్ పాయింట్లు	కేటాయింపులు (మెట్రిక్ టన్నులు)
బుక్కపట్నం	15.668
ధర్మవరం	40.120
హిందూపురం	38.091
కదిరి	24.059
మడకశిర	06.530

పెన్నా కాలువల్లో కృష్ణా పరవళ్లు!

➡ హంద్రీనీవాతో పీఏబీఆర్ కుడికాలువ అనుసంధానం

ఈనాడు, అనంతపురం: రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు తక్కువ ఖర్చుతో నీరందించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి కాలువ కింద చెరువుల్ని కృష్ణా జలాలతో నింపాలని ఆలోచిస్తోంది. ఈమేరకు పీఏబీఆర్ కాలువను హంద్రీనీవాతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఇటీవల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో రెండు కాలువల అనుసంధానంపై ప్రస్తావించారు. తర్వాత సీఎం చంద్రబాబును కలిసి వివరించారు. ఈనేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరిపి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపనున్నారు.

ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ

రూ.4.50 కోట్లతో అంచనాలు

రెండు కాలువల అనుసంధానికి 2025-26 లెక్కల ప్రకారం రూ.4.50 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా హంద్రీనీవా నుంచి 0.90 టీఎంసీల నీటిని కేటాయించనున్నారు. కాలువ నిర్మాణానికి 7 ఎకరాల వరకు భూసేకరణ చేయాల్సి ఉంది. మధ్యలో అటవీ ప్రాంతంలో 2.50 కిలోమీటర్ల మేర స్ట్రీమ్ ట్రైనింగ్, ఎర్త్‌వర్క్, ఛానెల్ మెరుగుదలకు పనులు చేపట్టాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

పీఏబీఆర్ కుడికాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం, శింగనమల నియోజకవర్గాల్లోని చెరువులకు నీరందిస్తున్నారు. పీఏబీఆర్ నిండకపోతే కాలువ కింద ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతోంది. హంద్రీనీవాలో నీటి లభ్యత ఉండటంతో కృష్ణా జలాలను మళ్లించి చెరువుల్ని నింపే అవకాశం ఉంది.

ఎక్కడ.. ఎలా?

ఈమేరకు ఆత్మకూరు మండల పరిధిలోని 244.200 కిలోమీటర్ల వద్ద ఆఫ్‌టేక్ పాయింట్ నిర్మించి సమీపంలోని పీఏబీఆర్ కుడి కాలువ(48.600 కిలోమీటర్ వద్ద)ను అనుసంధానం చేస్తారు. ఇందుకు 4.70 కిలోమీటర్ల లింక్ కెనాల్‌ను నిర్మించాల్సి ఉంది. అనుసంధానం పూర్తయితే ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం గ్రామీణం, నార్పల, శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానపల్లి, సీకేపల్లి, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని 49 చెరువులకు నీరందించవచ్చు.

కరవు మండలాలు 25

ఈనాడు, అనంతపురం -న్యూస్‌టుడే, పుట్టపర్తి: 2025 ఖరీఫ్‌కు సంబంధించింది శ్రీసత్యసాయి జిల్లాలో 25 మండలాలను కరవు ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వర్షపాతం, సాగు విస్తీర్ణం, తేమ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని కరవు మండలాలను ప్రకటించారు. కరవు సహాయక చర్యలు చేపట్టడంతోపాటు రైతుల రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఉపాధి హామీ పథకం కింద అదనంగా 50 పనిదినాలు కల్పించాలని పేర్కొంది.

జాబితా ఇదే.. : అగళి, అమడగూరు, గాండ్లపెంట, హిందూపురం, మడకశిర, ముదిగుబ్బ, ఎన్పీకుంట, ఓబుళదేవరచెరువు, రామగిరి, రొళ్ల, తలుపుల, తనకల్లు మండలాల్లో తీవ్ర కరవు, అమరాపురం, బత్తలపల్లి, బుక్కపట్నం, ధర్మవరం, గుడిబండ, కదిరి, కనగానపల్లి, కొత్తచెరువు, లేపాక్షి, నల్లచెరువు, నల్లమాడ, పుట్టపర్తి, సోమందేపల్లి మండలాల్లో మధ్యస్థ కరవు ఉన్నట్లు గుర్తించింది.

60 మంది వీఆర్ఓలకు స్థానాలు కేటాయింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 వీఆర్‌ఓలుగా పదోన్నతి పొందిన 60 మంది క్షేత్ర రెవెన్యూ అధికారులకు స్థానాలు కేటాయిస్తూ జేసీ విష్ణుచరణ్ నియామక పత్రాలను జారీ చేశారు. ఈనెల 11న వంద మందికి పదోన్నతి కల్పించిన సంగతి తెలిసిందే. ఇందులో 50 మందిని శ్రీసత్యసాయి జిల్లాకు.. 60 మందిని అనంత జిల్లాకు కేటాయించారు. తాజాగా 60 మందికి సీనియార్టీ జాబితా ఆధారంగా స్థానాలను కేటాయించారు.

కియోస్క్ యంత్రం నుంచి పొందిన సేవా టికెట్‌ను చూపుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

నారసింహ సేవ.. మరింత చేరువ

కదిరి, న్యూస్‌టుడే: భగవంతుని సేవ.. మరింత చేరువయ్యేలా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి దర్శనం, కేశఖండన, అభిషేకం, అర్చన, నివేదన, లడ్డూ ప్రసాదం, తులాభారం, నామకరణం, వాహనపూజ వంటి ఆర్జిత సేవా టికెట్లను పొందే యంత్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, యశోదాదేవి దంపతులు ఆర్జిత సేవా టికెట్ల కియోస్క్ యంత్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టికెట్ల కోసం గంటలపాటు క్యూలో ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. సులభంగా సేవలు పొందేందుకు మూడు యంత్రాలను సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఫోన్‌పేతో తగిన సేవలను ఎంచుకుని టికెట్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, నాయకులు సురేశ్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

■ హాజరుకానున్న 22,303 మంది విద్యార్థులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేశారు. మార్చి 16వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల ఎంపిక పూర్తి చేశారు. కేంద్రాల పర్యవేక్షణకు అవసరమైన చీఫ్, సూపరింటెండెంట్ల నియామకం పూర్తయింది. జిల్లాలో 306 ప్రభుత్వ, 150 ప్రైవేటు పాఠశాలలు మొత్తం 456 ఉండగా 22,303 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి.

● జిల్లాలో పది పరీక్షలకు 107 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏ కేటగిరీ కేంద్రాలు 47, బి కేటగిరీ కేంద్రాలు 60 ఉన్నాయి. ఒక్కో పరీక్షా గదిలో 20 నుంచి 24 మంది చొప్పున విద్యార్థులకు ఏర్పాట్లు చేపట్టారు. విద్యార్థులందరూ బల్లలపై కూర్చుని పరీక్ష రాసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో వందశాతం గదుల్లో బల్లలు ఏర్పాటు చేశామని డీఈవో క్రిష్టప్ప తెలిపారు.

పాఠశాల	సంఖ్య	విద్యార్థులు
జిల్లా పరిషత్తు	223	10,118
కస్తూర్బా	30	1,182
ఆదర్శ	10	793
మున్సిపాలిటీ	13	1,577
ప్రైవేట్	149	6,826
ప్రభుత్వ	9	689
ఎస్సీ వెల్ఫేర్	6	477
ఎస్టీ వెల్ఫేర్	5	199
గురుకులం	2	152
మహాత్మా పులె	9	690

సమస్యాత్మక కేంద్రాలు

శ్రీసత్యసాయి జిల్లాలో చిలమత్తూరు జడ్పీహెచ్ఎస్, హిందూపురం ఎంజీఎం ఎంపీఎల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కదిరి, జిల్లా పరిషత్తు బాలికలు కదిరి, జడ్పీహెచ్ఎస్ పట్నం కదిరి, జడ్పీహెచ్ఎస్ ముదిగుబ్బ, జడ్పీహెచ్ఎస్ గాండ్లపెంట, జడ్పీ హెచ్ఎస్ నంబులపూలకుంట, ప్రభుత్వ ఎస్టీ ఆశ్రమ ఉన్నత పాఠశాల నల్లమాడ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు.

నిఘా కట్టుదిట్టం

జిల్లాలో గుర్తించిన పరీక్షా కేంద్రాల్లోని ప్రతి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ లాజర్ తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. పోలీసులతో సమన్వయం చేసుకుని కేంద్రాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.

ధర్మవరం ఇన్‌ఛార్జి ఆర్డీవో, డీఎస్పీల నియామకం

ధర్మవరం : ధర్మవరం ఇన్‌ఛార్జి ఆర్డీవోగా రామసుబ్బయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎన్‌హెచ్ భూసేకరణ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. పెనుకొండ డీఎస్పీ నరసింగప్పను ఇన్‌ఛార్జిగా నియమించారు. పూర్వ ఆర్డీవో మహేశ్, డీఎస్పీ హేమంత్‌కుమార్ బదీలపై వెళ్లిన విషయం విదితమే.



గురుకుల ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ, ఐఐటీ, నీట్ శిక్షణలో ప్రవేశాలకు నిర్వహించనున్న పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. ఈ పరీక్షలు ఒకే రోజు 16 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఐదో తరగతికి, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటలకు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి, మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు ఐఐటీ, నీట్ శిక్షణ ప్రవేశానికి పరీక్షలు నిర్వహిస్తారు. ఐదో తరగతిలో మొత్తం 1,280 సీట్లు ఉండగా...7,039 మంది పోటీ పడుతున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 1,120 సీట్లకుగాను 4,036 మంది దరఖాస్తు చేసుకున్నారు. నీట్, ఐఐటీ శిక్షణకు సంబంధించి 2,829 మంది దరఖాస్తు చేసుకున్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే పరీక్షలు మార్చి 8న జరుగుతాయి. కురుగుంట, పెద్దపప్పూరు, కొర్రపాడు, తిమ్మాపూరం, బ్రహ్మసముద్రం, గుత్తి, కణేకల్లు, కురుగుంట పాఠశాల, ఉరవకొండ, అమరాపురం, నల్లమాడ, హిందూపురం, కాళసముద్రం, మలుగూరు, హిందూపురం బాలురు, రొళ్ల విద్యాలయాల్లో పరీక్షలు జరుగుతాయని ఉమ్మడి జిల్లా సమన్వయకర్త జయలక్ష్మి తెలిపారు. హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం హెల్ప్‌డెస్క్ నంబర్లు 99493-54106, 94409-49528, 90102-23222లో సంప్రదించాలన్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
హిందూపురం	6.31	5.22
కదిరి	6.28	5.18
ధర్మవరం	6.33	5.18

కొండంత బకాయి.. సమయం ఏదోయి?

● పురపాలికల్లో పన్ను వసూలులో ఆలస్యం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: రాజ్యాంగం స్థానిక సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించడంతో పాటు విధులు, నిధులు కేటాయించింది. పట్టణాల్లో మున్సిపాలిటీలకు ఆస్తి పన్ను, నీటి పన్నులే ప్రధాన ఆదాయ వనరులు. నిబంధనల ప్రకారం నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది జీతభత్యాలు, అభివృద్ధి పనులు ఇలా అన్నీ సొంత ఆదాయంతోనే చేసుకోవాలి. అయితే పన్నుల విధింపు, వసూళ్లలో స్థానిక సంస్థలు సరిగా పని చేయడం లేదు. దీంతో జీతాల నుంచి అభివృద్ధి పనుల వరకు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వంపైనే ఆధారపడాల్సి వస్తోంది. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను,నీటి పన్ను వసూళ్లను గమనిస్తే పురపాలికలు ఎలా పని చేస్తున్నాయో అర్థం అవుతుంది. జిల్లాలోని ఆరు పుర పట్టణాల్లో రూ.72 కోట్ల పన్ను వసూలు కావాల్సి ఉండగా రూ.28 కోట్లే వసూలైంది. నీటి పన్ను బకాయిలు రూ.24 కోట్లు ఉండగా కేవలం రూ.6 కోట్లు చేశారు. వంద శాతం పన్ను వసూలు లక్ష్యంగా నిర్దేశించగా ఆస్తి పన్ను 40 శాతం, నీటి పన్ను 25 శాతం మాత్రమే వసూలు చేశారు. మరో నెల రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియబోతున్నా, గత ఏడాది కన్నా పన్ను వసూళ్లు తక్కువగా ఉండటం గమనార్హం.

పన్ను బకాయిలు (రూ.కోట్లలో)

పట్టణం	ఆస్తి పన్ను బకాయి	వసూలు	నీటి పన్ను బకాయి	వసూలు
హిందూపురం	28.54	9.40	6.88	1.65
ధర్మవరం	16.81	7.10	9.86	2.70
కదిరి	11.43	5.90	4.97	1.30
పుట్టపర్తి	8.63	2.70	0.82	0.10
పెనుకొండ	3.28	1.85	0.75	0.35
మడకశిర	3.58	1.05	0.90	0.10

ఇసుక దందా.. ఆపేదుందా

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని చిత్రావతినదిలో కొందరు నాయకులు అడ్డగోలుగా ఇసుకను తోడేస్తున్నారు. పొక్లెయిన్లతో రాత్రి పగలు ఇసుక తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్లలో అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ దందా కొన్నాళ్లుగా సాగుతున్నా అధికార యంత్రాంగం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం పొక్లెయిన్‌తో ఉదయం నుంచి రాత్రి వరకు తవ్వకాలు చేపట్టారు. ఇసుకను సీసీ రహదారుల నిర్మాణం కోసం ఒక్కో ట్రాక్టరును రూ.2,100కు విక్రయించినట్లు తెలిసింది. దీనిపై ఇరిగేషన్‌శాఖ ఏఈ సుధాకర్‌రాజును వివరణ కోరగా ఇసుక తరలింపు విషయం నా దృష్టికి వచ్చింది. నదిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, పుట్టపర్తి**

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యమివ్వండి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇస్తే భూగర్భ జలాలు వృద్ధి చెంది తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో మన పల్లె- మన నీరు కార్యక్రమంలో భాగంగా కొత్తచెరువు మండలం కొడపగానిపల్లి పంచాయతీలోని వేములేటిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. పుట్టపర్తి క్లసర్ ఏపీడీ రమేశ్‌బాబు, ఎంపీడీవో నటరాజ్, ఏపీవో సూర్యనారాయణతో ఉపాధి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. తరువాత కలెక్టర్ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

నరసింహుడికి సారె సమర్పణ

ఆలయంలో సారెతో భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి గుంటూరు సమీపంలోని ఏటుకూరు గ్రామానికి చెందిన కాపులు శుక్రవారం సారె తెచ్చారు. ఆలయం లోపల సారెను పెట్టి, దీపాలు వెలిగించి ఆరాధన చేశారు. ఇంటి నుంచి తెచ్చిన వస్త్ర, వస్తు, కానుకలను తలపై మోసుకెళ్లి స్వామికి సమర్పించారు. తమ ఇలవేల్పు అయిన స్వామికి మూడేళ్లుగా సారెను సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

అన్నదాతకు తీరని చింత
దిగుబడులున్నా ధర తగ్గుముఖం

మార్కెట్‌యార్డుకు వచ్చిన చింతపండు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపండు మార్కెట్‌కు ఉమ్మడి జిల్లాల్లో హిందూపురం తర్వాత కళ్యాణదుర్గానికే ప్రాధాన్యం ఉంది. ఇక్కడ చింతపండు విక్రయాలు ఎక్కువగానే జరుగుతుంటాయి. పట్టణంలోని స్థానిక దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ప్రతి శుక్రవారం చింతపండు సంత నిర్వహిస్తారు. నియోజకవర్గంతో పాటు కర్ణాటక నుంచి రైతులు ఇక్కడకు చింతపండును తీసుకొచ్చి వేలం ద్వారా విక్రయాలు జరుపుతారు. యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్ జరుగుతున్న వేలాలను పర్యవేక్షించారు. ఫిబ్రవరిలోనే చింతపండు సంతకు ఎక్కువగా వచ్చిందని, ఇనామ్ ప్రకారమే విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

వివరాలిలా : పలు గ్రామాల నుంచి రైతులు చింతపండును సంతకు తీసుకొచ్చారు. ఫ్లవర్ రకం క్వింటాలు ధర రూ.7,800 - రూ.9,500, కరిపులి రకం క్వింటాలు ధర రూ.13 వేల - రూ.17 వేల వరకు ధర పలికింది. మొత్తం 911 క్వింటాళ్ల చింతపండు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధరలు తగ్గుముఖం పట్టడంతో గిట్టుబాటు కావడం లేదని అన్నదాతలు వాపోయారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఒత్తిడిని పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు
- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

భక్తి జ్యోతి.. ఉత్సవ కాంతి

జ్యోతులు పడుతున్న భక్తులు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు మోసే జ్యోతులు ప్రత్యేకతను చాటుతున్నాయి. ఖాద్రీశుని తిరునాళ్లకు ప్రాచీన కాలం నుంచి కదిరి పరిసర ప్రాంతాలైన గొడ్డువెలగల, కొత్చింటి గ్రామాల నుంచి జ్యోతులతో వచ్చే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. రాత్రిళ్లు జరిగే ఉత్సవాల్లో ఇష్టదైవం నృసింహస్వామిని దర్శించుకునేందుకు వెలుతురు అవసరం. అందుకు పూర్వం దీప, జ్యోతి కాంతులే ప్రధానం. భక్తులు భగవంతున్ని కనులారా దర్శించుకునేందుకు జ్యోతులు పట్టేవారు. గొడ్డువెలగలలో నృసింహస్వామి కంబాల రాయుడిగా వెలియటంతో గ్రామస్థులు ఇలవేల్పుగా కొలుస్తారు. కొత్చింటి నాయుళ్లు పాలెగారుగా ఉండేవారు. దీంతో ఆ రెండు గ్రామాల నుంచి కదిరిలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులు జ్యోతులు పట్టుకుని స్వామి సేవలో తరిస్తున్నారు. జ్యోతులను ఉత్సవాలకు తెచ్చే ముందు ఆయా గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత మోసుకుని కాలినడకతో వస్తారు. బ్రహ్మగరుడ సేవ నుంచి ఉత్సవాలు ముగిసే వరకు జ్యోతులు మోస్తారు.

చెన్నకేశవుడికి శేషవాహన సేవ

యాడికి: చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై శాస్త్రోక్తంగా ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అంతకుముందు ఆలయంలో ఉత్సవాలు, హోమకార్యాలు, అభిషేకాలు చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.

అందుబాటులో ఆర్టీసీ కార్గో కంటైనర్

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: సరకు రవాణాలో ఆర్టీసీ మరో అడుగు ముందుకేసింది. రాయదుర్గం నుంచి అనంతపురం జిల్లాలోని పలు ఆర్టీసీ ప్రధాన ప్రాంగణాల మీదుగా విజయవాడకు కార్గో కంటైనర్ ద్వారా సరకు తరలింపునకు అవకాశం కల్పించింది. పార్శిల్ బుకింగ్‌కు కార్గో జిల్లా అధికారి చరవాణి నంబరు 7331147271తో పాటు సంబంధిత డిపో మేనేజర్ల నంబర్లను సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా జిల్లాధికారి శ్రీలక్ష్మి తెలిపారు.

రవాణా సమయం, మార్గం వివరాలు..

సమయం	కంటైనర్ వచ్చే ప్రాంతం
మధ్యాహ్నం 3	రాయదుర్గం
సాయంత్రం 6	పామిడి
రాత్రి 7	అనంతపురం
రాత్రి 9	తాడిపత్రి
మరుసటి రోజు ఉదయం	విజయవాడ

వేడుకగా లంకాదహనం

లంకాదహనాన్ని ప్రారంభిస్తున్న మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి లంకాదహనాన్ని నిర్వహించారు. మఠంలో స్వామి మూల విగ్రహం చెంత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని అశ్వవాహనంపై లంకాదహన ప్రదేశానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి ఆదేశాలతో కార్యక్రమాన్ని మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ప్రారంభించారు. సుమారు అరగంట పాటు సాగిన లంకాదహనంలో మిరిమిట్లు గొలిపే బాణసంచా చూపరులను ఆకట్టుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో మఠం పరిసరాలు కిక్కిరిశాయి. ఈవో విజయ్‌కుమార్, అర్చకుడు విరూపాక్షి, మఠం సిబ్బంది గోపి, నారాయణ స్వామి, మధు, వెంకటేశ్, వీరశైవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై ఉత్సవమూర్తి

పట్టు రైతులను ఆదుకోవాలని వినతి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా రైతులు పట్టు సాగు చేస్తున్నారని ఐతే గత వైకాపా ప్రభుత్వంలో పట్టు రైతులను తీవ్రంగా ముంచేసిందని వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శుక్రవారం శాసనసభలో విజ్ఞప్తి చేశారు. 2014-19 కాలంలో తెదేపా ప్రభుత్వంలో పట్టు రైతులు, రీలర్లకు ప్రోత్సాహకాలు అందించి ఆదుకొందని, అనంతరం వైకాపా ప్రభుత్వంలో రూ.75కోట్లు బకాయిలు పెట్టిందని దీంతో రైతులు రీలర్లు తీవ్రంగా నష్టపోయారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మడకశిరకు వచ్చినప్పుడు పట్టు రైతులను ఆదుకొంటామని హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా రైతులకు ప్రస్తుతం ఎన్నడు లేని విధంగా రాయితీపై యంత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ముఖ్యమంత్రికి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించబడును. (రిజిస్టర్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ © 7382114647

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

JOBS

Wanted: Lady Telecallers, Receptionist, Computer Operator, Pros in Anantapur. © : 6302037812

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవమున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DA తో పాటు © 9246363624, jobsimfl@gmail.com

కర్నూల్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విజయవాడ.

Rajahamsa Grand Hotel నందు రూమ్ బాయ్స్‌గా పనిచేయుటకు కావలెను. సంప్రదించండి: 9948266888.

గుంటూరు మల్టీపర్ స్కూల్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం 12000 నుండి 14000 వరకు ఇవ్వబడును. (నాన్‌లోకల్ వారికి ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సం||ల నుండి 40 సం||రాలు ఉండవలెను. వివరాలకు సంప్ర. ఫోన్: 9248733320.

మా కంపెనీలో పనిచేయుటకు Computer Operator పురుషులు కావలెను. అర్హత: Computer వచ్చి ఉండాలి, వయస్సు 40లోపు, జీతం: 9000 to 10000. సంప్ర: ATP. © 9493181828.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనకర్తలు చెప్పే విషయాలను చూసి ఆశపడి వ్యవహరించవద్దు. ప్రకటనదారులతో జరిపే లావాదేవీలకు ఈనాడు బాధ్యత వహించదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలను పొందండి. వాహనాల అమ్మకం.. ఉద్యోగాల భర్తీ.. ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709744

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించును.

గోరంట్ల తహసీల్దార్ కార్యాలయ ప్రక్షాళనకు కలెక్టర్ చర్యలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల తహసీల్దార్ కార్యాలయం చాలాకాలంగా అదుపుతప్పింది. సిబ్బంది కొరత, ప్రజలు కాళ్లరిగేలా తిరిగినా పరిష్కారం కాని భూ సమస్యలు. చేయి తడిపితేనే ఫైల్ ముందుకు వెళ్లడం వంటి కారణాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ఇటీవల కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించారు. వెంటనే స్పందించి కార్యాలయ ప్రక్షాళనకు చర్యలు తీసుకున్నారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు సోమందేపల్లి నుంచి రెడ్డిశేఖర్‌ను నియమించారు. ఈయన ఇదివరకే ఇక్కడ డీటీగా పని చేశారు. మంచి అధికారిగా గుర్తింపు పొందారు. అలాగే ఖాళీగా ఉన్న సీనియర్ సహాయకుడి పోస్టుకు బుక్కపట్నం మండలం నుంచి మహమ్మద్ బిలాల్‌ను బదిలీ చేశారు. ఇప్పటివరకు పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరే

పలువురికి బదిలీ, కొత్తగా నియామకాలు

టర్ సాయిప్రభును ఆగళి మండలానికి బదిలీ చేస్తూ, ఆ స్థానానికి పుట్టపర్తి నుంచి నాగరాజును వేశారు. అలాగే మండలంలో పనిచేస్తున్న నలుగురు వీఆర్వోలు గ్రేడ్-1 ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. బూదిలి, నార్సింపల్లి, మల్లాపల్లి వీఆర్వోలు సల్మాన్‌ఖాన్, అనిల్‌కుమార్, పవన్‌కుమార్‌లు ఓబుళదేవరచెరువు మండలానికి, మందలపల్లి వీఆర్వో జయప్రకాష్ కదిరి మండలానికి బదిలీ అయ్యారు. వారు శుక్రవారం రిలీవ్ అయ్యారు. గోరంట్ల మండలంలోని వడిగేపల్లికి మన్సూర్ (చిలమత్తూరు మండలం నుంచి), ధర్మవరం నుంచి చంద్రశేఖర్ వానవోలు వీఆర్వోలుగా వస్తున్నారు. ఒకేసారి పెద్దఎత్తున మార్పులు, చేర్పులు జరగడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పరిపాలన గాడిన పడాలని ప్రజలు ఆశిస్తున్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పని చేద్దాం

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీశ్‌కుమార్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల నిర్మూలనే జిల్లా పరిపాలన లక్ష్యమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీశ్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల నివారణపై ఎన్‌సీఏఆర్‌డీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు, నిఘా, శాఖల మధ్య సమన్వయంపై అధికారుల నుంచి నివేదికలు స్వీకరించారు. విద్యా సంస్థల్లో యువతకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి : ప్రజలు విధిగా రహదారి భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ రహదారుల ప్రమాదాలపై సమీక్షించారు. ఎన్‌హెచ్ 44పై పాపిరెడ్డిపల్లి, గుడిపల్లి వద్ద లైటింగ్ పెంచాలని, కంటైనర్ ట్రక్కులను రోడ్లపై అడ్డంగా ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాడిమర్రి, ధర్మవరం స్టేట్ హైవేను తనిఖీ చేసి రహదారి భద్రత చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

తొగట వీర క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', తొగట వీర క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 28న), రేపు (ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఒప్పంద పత్రాలతో ఇరు సంస్థల ప్రతినిధులు

పరస్పర సహకారానికి బెస్ట్‌ఐయూ, ఎస్ఎస్ఎస్ఆర్ఐఎఫ్ అంగీకారం

గోరంట్ల, న్యూస్‌టుడే: పరిశోధన, ఆవిష్కరణ, విద్యాభివృద్ధి తదితర విషయాల్లో పరస్పర అంగీకారానికి భారతీయ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్‌ఐయూ), శ్రీసత్యసాయి రీసర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎస్ఎస్ఎస్ఆర్ఐఎఫ్)లు శుక్రవారం అంగీకారం చేసుకున్నట్లు బెస్ట్ సంస్థ సహాయ రిజిస్ట్రార్ జయప్రకాష్ తెలిపారు. సత్యసాయి సంస్థ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రాఘవేంద్రప్రసాద్, ప్రొవైస్ ఛాన్స్‌లర్ నాగజ్యోతి, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీకాంత్ జన్నా, సీఈవో పవన్‌కుమార్, బెస్ట్ సంస్థ ఛాన్సలర్ డాక్టర్ అనూరాధ, బెస్ట్ సంస్థ డీన్, డైరెక్టర్ డాక్టర్ రాంగోపాల్ మోహన్ తదితరులు పాల్గొన్నట్లు వివరించారు.

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రైవర్లను ఆన్ కాల్‌గా కాకుండా ప్రభుత్వమే నేరుగా రిక్రూట్ చేసి తీసుకోవాలని ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మడకశిర డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ, కడప జోనల్ అధ్యక్షుడు వినోద్‌బాబు, జోనల్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్‌నాయక్, కార్యదర్శి షబ్బీర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూలలో ఉన్న మడకశిరలో యూనియన్ ఆఫీసర్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో స్త్రీశక్తి ప్రారంభం తరువాత కలుగుతున్న ఇబ్బందుల నివారణకు ఎన్ఎంయూఏ యాజమాన్యంతో చర్చిస్తోందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించే 1/19 సర్క్యులర్‌ను తప్పకుండా అన్ని డిపోలలో అమలు చేయాలన్నారు. ఈహెచ్ఎస్ విధానంలో పాత ఆర్టీసీ వైద్య సదుపాయ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎలక్ట్రానిక్ బస్సులు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం వలన ఎదురయ్యే సమస్యలు చాలా ఉన్నాయని కావున ప్రభుత్వమే నడపాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు అప్పిరెడ్డి, మడకశిర డిపో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లను ప్రభుత్వమే నియమించాలి

మాట్లాడుతున్న ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు

మద్యం తాగేందుకు డబ్బివ్వలేదని యువకుడి ఆత్మహత్య

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వడం లేదని కుటుంబ సభ్యులతో తరచూ గొడవ పడుతున్న చేనేత కార్మికుడు చివరకు ఇంట్లోనే బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమందేపల్లి చౌడేశ్వరి(నక్కలగుట్ట) కాలనీలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రమేశ్‌బాబు అందించిన వివరాలిలా.. స్థానిక చౌడేశ్వరి కాలనీకి చెందిన మారుతి(35)కి తల్లి అక్కమ్మ, భార్య నిర్మల, 11 ఏళ్ల కుమారుడు ఉన్నారు. గతంలో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబ సభ్యులను పోషించేవాడు. కొంతకాలంగా సరిగా మగ్గం, ఇతర పనులకు వెళ్లకుండా మద్యం తాగుడుకు బానిసగా మారాడు. తరచూ తాగడానికి డబ్బులు ఇవ్వాలని తల్లి, భార్యతో గొడవ పడుతూ ఇబ్బందులకు గురిచేసేవాడు. దీంతో తల్లి అక్కమ్మ పెనుకొండ మండలం మరువపల్లిలో శిల్పా కాళేశ్వర్ తోటలో పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. గురువారం రాత్రి మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వమని ఇంట్లో గొడవ పెట్టుకొన్నాడు. భోజనం చేసిన అనంతరం తల్లి, భార్య బయట నిద్రకు ఉపక్రమించగా అర్ధరాత్రి పైకప్పునకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్సై చెప్పారు. రెండేళ్ల కిందట తండ్రి రామన్న ఉరివేసుకొన్న చోటే మారుతి కూడా ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

4న తిరుపతిలో ఉద్యోగ మేళా

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో మార్చి 4న ఉద్యోగ మేళా నిర్వహించనుందని ఆ సంస్థ ఛైర్మన్ ఎల్.శివశంకర్ తెలిపారు. విద్యుత్తు పంపిణీ సంస్థలో ఉద్యోగాలు లేకపోయినా ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థల్లో ఖాళీ ఉద్యోగాల భర్తీకి ఈ మేళా జరుపుతున్నట్లు చెప్పారు. అభ్యర్థులకు ముఖాముఖి జరిపి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు. పది, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన వారు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు.

బంగారు నగల చోరీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని అడవిబ్రాహ్మణపల్లి తండాలోని ఓ ఇంట్లో శుక్రవారం గుర్తు తెలియని దుండగులు బంగారం చోరీ చేశారు. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన గోపీనాయక్ గొర్రెలు మేపుకొనేవారు. రోజూలాగానే భార్యతో కలిసి గొర్రెలు మేపుకొనేందుకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగలు ఇంట్లోకి వెళ్లారు. బీరువా పగులగొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

THIS IS WHERE KIDS GROW, DAYS SLOW DOWN, AND HOME FEELS REAL.

VISIT OUR READY HOMES TODAY.

by SUSHEELA REDDY CONSTRUCTIONS

PRICE Rs. 5500 Per SFT

8,000+ SFT CLUBHOUSE
BANQUET HALL
WELL-EQUIPPED GYM
GROCERY STORE
YOGA/READING/GUEST ROOM

CR HOMES

Bellary Road, Rachanapalli, beside CRITWomen's Engg. college Anantapur

FOR BOOKING : 95048 11999/12999

మాజీ సైనికుల సంక్షేమానికి పెద్దపీట

మాట్లాడుతున్న డాక్టర్ సత్యప్రసాద్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ సైనికుల సంక్షేమానికి కూటమి సర్కారు కట్టుబడి ఉందని రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ డాక్టర్ పి.సత్యప్రసాద్ తెలిపారు. ఆయన శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఉదయం వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం మాజీ సైనికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉన్నత విద్య, ఉద్యోగాల్లో మాజీ సైనికులకున్న రిజర్వేషన్ శాతాన్ని 2 నుంచి 5 శాతం పెంచడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. అన్ని జిల్లాల్లో సైనిక సంక్షేమ శాఖకు సొంత భవనాలు నిర్మిస్తామన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అనంతలోని భవనాన్ని సగానికి పైగా తొలగించారు. కొత్త భవన నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరినట్లు తెలిపారు. భవన నిర్వహణకు ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా స్వయం సమృద్ధి సాధించేలా నిర్మాణం చేస్తామన్నారు. మెడిసిన్, ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో మాజీ సైనికుల పిల్లలకు రిజర్వేషన్ శాతం పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు అర్హులకు అందేలా రెవెన్యూ అధికారులతో చర్చించామన్నారు. మాజీ సైనికుల భూముల ఆక్రమణపై చర్యలు తీసుకునేలా హోం మంత్రితో చర్చించామన్నారు. రాయలసీమకు సైనిక నియామక కార్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ డి.షేకన్న ఆయనకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్, సీనియర్ సహాయకుడు గిరీశ్, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

సైనికుల కుటుంబాలకు ఆర్థిక సాయం: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఆర్.పార్వతి, డి.శ్రావణిల భర్తలు సైన్యంలో పనిచేస్తూ మరణించారు. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున సత్యప్రసాద్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన సాకే నరేష్ కుటుంబాన్ని గార్లదిన్నెకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఉద్యోగం, ఇంటి స్థలం, భూమి మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



భక్తిశ్రద్ధలతో రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

గోరంట్ల, న్యూస్‌టుడే: పులేరు రహదారిలోని నాగులబావి సమీపంలో ఈడిగ, గౌడ్ సామాజిక వర్గీయులు నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ రెండో వార్షికోత్సవం శుక్రవారం భక్తి మనంగా నిర్వహించారు. హోమాలు, ఆలయంతోపాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వెండిరథంపై అమ్మవారిని ఊరేగించారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎంపీ

పెనుకొండ, న్యూస్‌టుడే: అనారోగ్యం బారిన పడిన నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరంలా మారిందని ఎంపీ బీకే పార్థసారథి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని 10 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.7.65లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదలు అప్పులు చేసి వైద్యం చేయించుకుంటే వారికి సాయం చేస్తూ ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ బీకే పార్థసారథి, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం: 91548 46650
పెనుకొండ: 91000 20922
మడకశిర: 76759 19016

సమస్య: వి.అగ్రహారం భూతప్ప కాలనీలో కాలువ లేక మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. **-తిప్పేస్వామి**
సమాధానం: కాలువల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. **-రామన్న, సర్పంచి**
సమస్య: విదిపసముద్రం ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-నాగరాజు**
సమాధానం: త్వరలో ఏర్పాటు చేయిస్తాం. **-నాగవేణి, సర్పంచి, వలస**
సమస్య: పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి. **-వెంకటేశ్**
సమాధానం: అధికారులతో మాట్లాడి వేగ నిరోధకాలు ఏర్పాటు చేయిస్తాం. **- రంగయ్య దవ్, ఎస్సై**
సమస్య: చిలమత్తూరు బీసీ కాలనీలో కాలువలు శుభ్రం చేయించండి. **- చంద్ర**
సమాధానం: పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **- సావిత్రి, ఇన్‌ఛార్జి కార్యదర్శి**
సమస్య: కొడికొండ చెక్‌పోస్టు రోడ్డుకు అడ్డంగా విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. **- సుధాకర్**
సమాధానం: రోడ్డుపై లేకుండా చూస్తాం. **-నారాయణస్వామి, విద్యుత్తుశాఖ ఏఈ**
–న్యూస్‌టుడే, అమరాపురం, పరిగి, చిలమత్తూరు

ఏళ్లుగా ఎదురుచూపులే..

పెన్నానదిపై వంతెన లేక 11 గ్రామాల ప్రజలకు అవస్థలు

పెన్నానదిపై తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న రహదారి

హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే: ముద్దిరెడ్డిపల్లి సమీపంలోని పెన్నానదిపై వంతెన ఏర్పాటు చేస్తే 11 గ్రామాల ప్రజలకు 18 కిలోమీటర్ల దూరం 8కి తగ్గి సమయం, డబ్బు ఆదా అవుతుంది. ఈ వంతెన కోసం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హిందూపురం, పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలానికి చెందిన వేలాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రస్తుతం పెన్నానదిపై తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. నది ప్రవహిస్తే ఏర్పాటు చేసుకున్న వంతెన ప్రవాహంలో కొట్టుకుపోయే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వంతెన ఏర్పాటు చేస్తే ఉపయోగాలు

శాసనకోట, నేతులపల్లి, సంగమేశ్వరంపల్లి, ఊటుకూరు, ఎర్రగుంట, బీచిగానిపల్లి, వంగలపల్లి, మండ్లి, దాసరపల్లి, బాలిరెడ్డిపల్లి, యు.బసవనపల్లి గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగం. నది సమీపంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉన్నందున ఏటా వందల సంఖ్యలో వివాహాలు జరుగుతుంటాయి. వారికి సౌకర్యంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పై గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ డీఈ శైలేశ్వర్‌రెడ్డిని సంప్రదించగా ఇది తమ పరిధిలోకి రాదని పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షించాల్సి ఉన్నందున వారి దృష్టికి తీసుకెళతానన్నారు.

నాలుగు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి

- శ్రీనివాసరెడ్డి, బాలిరెడ్డిపల్లి, పరిగి మండలం

రెండు నియోజకవర్గాలకు చెందిన వేలాది మంది ప్రజలు దాదాపు నాలుగు దశాబ్దాలుగా వంతెన కోసం ఎదురు చూస్తున్నాం. ఇప్పటికే ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రతిపాదనలు చేస్తామని అంటున్నా ఇప్పటివరకు వంతెన ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని వంతెన ఏర్పాటుకు కృషి చేయాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

హిందూపురం అర్బన్

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అహగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 02-03-2026 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

అన్ని రూపాల్లో పరమాత్ముడు ఒక్కడే

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అన్ని రూపాల్లో పరమాత్ముడు ఒక్కడేనని ప్రతి వ్యక్తి విధిగా గ్రహించాలని హిమాలయ యోగులు సంత్ సదానందగిరి మహరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ధ్యాన బృందావనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం వల్ల మనసుకు ప్రశాంతత చేకూరడమే కాక సనాతన ధర్మం వైపు పయనిస్తారన్నారు. ధ్యానం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత వృద్ధి చెందుతాయన్నారు. ధ్యానం ఏవిధంగా చేయాలో వివరించారు. అనంతరం ధ్యాన మందిరానికి స్థలం ఇచ్చిన గాయిత్రి, చంద్రశేఖర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షురాలు చంద్రిక, కార్యదర్శి రవిశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ధ్యానం ఎలా చేయాలో వివరిస్తున్న స్వామీజీ

పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని, 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ఆర్.చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2003 ఉపాధ్యాయుల మెమో57 ప్రకారం పాత పింఛను వర్తింపజేయాలని, టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథికి వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు నాగభూషణ, రంగేశ్, వెంకటరమణనాయక్; ఆంజనేయులు, చంద్రమౌళి, శివన్న, గణేశ్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

సమస్య.. పరిష్కారం

అమరాపురం: మేమున్నాం మీకు తోడుగా అనే శీర్షికన ప్రచురితమైన పలు సమస్యలను అధికారులు పరిష్కరించారు. మండలంలోని ఆలదపల్లి, చిట్నడుకు గ్రామాల వద్ద హంద్రీనీవా కాలువపై నిర్మించిన వంతెనల వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు తారురోడ్డు వేయించారు. బంగారుపాళ్యంలో సర్పంచి వాగేష్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. వి.అగ్రహారంలో సర్పంచి రామన్న మురుగు కాలువలు శుభ్రం చేయించారు. గౌడనకుంట ఇందిరమ్మ కాలనీలో కార్యదర్శి యోగానంద వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. అమరాపురం నుంచి దేవగానపల్లి వెళ్లే రోడ్డుపై ఉన్న గుంతలకు రైతులే స్పందించి మట్టిని వేశారు. పుల్లికుంట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద చెత్తతో నిండిన కాలువలను సర్పంచి గోవిందప్ప శుభ్రం చేయించారు.
హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని ఆర్టీసీ కాలనీ నుంచి త్యాగరాజనగర్ రామాలయం, మహాకాళి ఆలయం పక్క వీధిలోని కాలువలో తీసిన చెత్తాచెదారాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ శుభ్రం చేయించారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని కుర్లపల్లిలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.24లక్షలతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీని శుక్రవారం సంస్థ సీఈవో బ్రిజ్ మోహన్, బిజినెస్ డెవలపర్ రాహుల్‌త్యాగి, ప్రతినిధులు శాంతన్, సంజీవ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెరిటేజ్ సంస్థ నియోజకవర్గ వ్యాప్తంగా పాడి రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేయడమే కాకుండా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు బాలాజీ, ఎంఈవో నాగరాజునాయక్, తెదేపా మండల కన్వీనర్ అభిలాష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, జనసేన కన్వీనర్ బాలాజీ, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గదులను ప్రారంభిస్తున్న హెరిటేజ్ సంస్థ ప్రతినిధులు

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

గోరంట్ల, న్యూస్‌టుడే: గుమ్మయ్యగారిపల్లి మారెమ్మ ఆలయ ట్రస్టు ఛైర్మన్ దేవీస్వామి పర్యవేక్షణలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుండె, కంటికి సంబంధించిన సమస్యలపై అనంతపురానికి చెందిన సవేరా ఆసుపత్రి వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో పరీక్షలు చేసి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఎంపికచేసి సవేరా ఆసుపత్రికి రెఫర్ చేశారు. 65 మందికి చికిత్సలు నిర్వహించగా 12 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. డాక్టర్ ఆదిశేషులునాయుడు, మార్కెటింగ్ మేనేజర్ ఆనంద్, సమన్వయకర్త నరేంద్ర, టెక్నీషియన్లు భావన, ఇర్ఫాన్, భారతి పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థినులతో ఉపాధ్యాయ బృందం

ఫుట్‌బాల్‌లో విద్యార్థినుల ప్రతిభ

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు ఇటీవల ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో బత్తలపల్లిలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయుడు వీవీసీ గిరి తెలిపారు. అండర్-12, అండర్-14 విభాగాల్లో బాలికల జట్లు పాల్గొని విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థినులను పీడీలు రామచంద్ర, కదిరప్పలతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జునలు తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించే సమావేశానికి సభ్యులు హాజరు కావాలని వారు కోరారు. అజెండాలోని అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

బూచెర్లలో నాలుగు రోజులుగా నీటి కష్టాలు

రొద్దం : బూచెర్ల పంచాయతీ బోరుబావికి అమర్చిన స్టార్టర్ పెట్టె మరమ్మతులకు గురికావడంతో గ్రామంలో నాలుగు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామంలో 1820 వరకు జనాభా ఉంది. గ్రామంలో ఉన్న మూడు బోరుబావుల నుంచి నీటి సరఫరా కావాల్సి ఉండగా ఇందులో రెండింటిలో స్టార్టర్ పెట్టెలు, ఒకదాంట్లో తీగలు తెగిపోవడంతో అవి పనిచేయడం లేదు. దీంతో నీటి సమస్య తలెత్తింది. దీంతో ప్రజలు సమీప వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఆనంద్‌ప్రసాద్ వివరణ కోరగా సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్త కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని యూటీయూసీ ప్రథమ రాష్ట్ర మహాసభల్లో జాతీయ కార్యదర్శి ఆర్.ఎస్.డ్రాగర్ డిమాండ్ చేశారు. హిందూపురంలోని మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం కొనసాగించి పనిదినాలను పెంచాలని, కూలీలకు వేతనాలు పెంచాలన్నారు.

వదంతులు నమ్మొద్దు.. నిందితులను పట్టుకుంటాం

అగళి: అగళిలోని పురాతన శంకరేశ్వర ఆలయంలో గణపతి విగ్రహం చోరీ కేసుకు సంబంధించి శుక్రవారం రాత్రి మడకశిర రూరల్ సీఐ రాజ్‌కుమార్ గ్రామస్థులతో, భక్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎవరూ వదంతులను నమ్మవద్దని, నిందితులను పట్టుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శోభారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో బాలికకు వివాహ ఏర్పాట్లు చేస్తున్నట్లు అందిన సమాచారంతో ఎంపీడీవో కమలాబాయి, ఐసీడీఎస్ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామానికి చేరుకుని అమ్మాయి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు పూర్తి లేదా ఉన్నత చదువులు పూర్తిచేసిన అనంతరం పెళ్లిచేయాలని చెప్పి ఒప్పించారు. చిన్నవయసులో పెళ్లి చేస్తే ఎదురయ్యే సమస్యలను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుళ, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుళాయిలు ఇలా.. నీరు చేరేదెలా!

కాలువేపల్లి గ్రామంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కింద తాగునీటిని అందిస్తున్న కుళాయిలకు బిరడాలు లేక వృథాగా ఉన్నాయి. వేసవి సమీపిస్తున్న తరుణంలో బిరడాలు బిగించి సక్రమంగా నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రొళ్ల

ఇలాగే వదిలేస్తారా?

పరిగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన, వివిధ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వందలాది వాహనాలు రెండేళ్లుగా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్నాయి. వేలం పాట నిర్వహించి విక్రయిస్తే ప్రభుత్వానికి ఆదాయమైనా వస్తుంది. ఈ విషయమై ఎస్సై రంగడు యాదవ్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వేలం పాట నిర్వహిస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, పరిగి

ఇదేమి చెత్తపని..

పట్టణంలోని మడకశిర ప్రధాన రహదారిలో వేగనిరోధకాల వద్ద రోడ్డుపై వ్యర్థాలు పడేశారు. వాహనాలు చెత్త మీది నుంచి వెళ్లడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇదేమి చెత్తపని అంటూ పెదవి విరుస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్త తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, పెనుకొండ

వృథాగా నీటి తొట్టె

కె.శివరం బస్టాండ్ వద్ద నీటి తొట్టె వృథాగా ఉంది. కొద్దిపాటి మరమ్మతు చేస్తే పశువులకు పుష్కలంగా తాగునీరు అందే అవకాశం ఉంది. ప్రస్తుతం వేసవి ప్రారంభం కావడంతో పశువులకు నీరు దొరకక పశువుల కాపరులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా తొట్టెకు మరమ్మతు చేయించి నీరు నింపుతామన్నారు.
– న్యూస్‌టుడే, అమరాపురం

రేపటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

అలంకరణలో స్వామివారి మూలవిరాట్టు

రొళ్ల, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న రొళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ఆదివారం నుంచి మొదలవుతున్న ఉత్సవాలకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఉత్సవాలను పురస్కరించుకుని రొళ్లకు కిలోమీటరు దూరంలో ఉన్న కొండపై ఉగ్రనరసింహస్వామి ఆలయంలో విశేష పూజలు చేస్తారు. అభయాంజనేయస్వామి, రామాలయం, ఈరముద్దమ్మ ఆలయం, కొండపై ఉగ్రనరసింహస్వామి ఆలయం, కొండ దిగువన ఉన్న సాదబండ(స్వామి వారి పాదము గుర్తులు) దర్శించుకోదగిన స్థలాలు.

ధ్వజస్తంభంపై జ్యోతిని చూసి

ఈ క్షేత్రంలో ఏటా ఫిబ్రవరి, మార్చిలో ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భూతప్పల ఉత్సవం ప్రధానమైనది. ఈవేడుకకు మూడు రోజుల ముందు కొండపై వెలసిన ఉగ్రనరసింహస్వామి ఆలయం ఎదుట ఉన్న ధ్వజ స్తంభంపై జ్యోతిని వెలిగిస్తారు. ఈజ్యోతిని చూసుకుని కర్ణాటక సుదూర ప్రాంతాలైన తుమకూరు, బడవనహళ్లి, శిర, హిరియూరు, చిత్రదుర్గ, చిక్కబళ్లాపుర, గౌరిబిదనూరు, మధుగిరి, తదితర ప్రాంతాల నుంచి భక్తులు బయలుదేరుతారు. భూతప్పల కాలి స్పర్శతో తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ వారు బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు.

8న భూతప్పల ఉత్సవం

1న అంకురార్పణ, 2న కలశస్థాపన, రాత్రి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం, 3న బ్రహ్మ రథోత్సవం, 4న వసంతోత్సవం, కొండపై జ్యోతిని వెలగించటం. 5న గరుడ ఉత్సవం, 6న పూలపల్లకి, 7న దేవతా కీర్తనలు ఉంటాయి. 8న ముఖ్యమైన భూతప్పల ఉత్సవం, 9న 101 అమావాస్య దేవతలకు ప్రసాద వినియోగం, 10న మహా మంగళ హారతి నిర్వహిస్తారు.

ఆలయం ముందు సిద్ధం చేస్తున్న రథం

మృత శిశువు లభ్యం.. కేసు నమోదు

పెనుకొండ: పట్టణంలోని బాబయ్యస్వామి దర్గా వెనుభాగంలోని ఖాళీ స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన ఆడశిశువు మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు.

చెరువుకట్టపై శుభ్రం చేశారు

హిందూపురం గ్రామీణం: 'చెరువు కట్టలపై వ్యర్థం.. ప్రజలకు అనారోగ్యం' అంటూ 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పందించారు. ఆయన ఆదేశాలతో పారిశుద్ధ్య విభాగాధికారి శంకర్ పర్యవేక్షణలో సిబ్బంది శ్రీకంఠాపురం చెరువు కట్టపై, ఖాళీ స్థలాల్లో పడేసిన చెత్తను తొలగించారు.

క్విజ్ పోటీలతో మానసిక వికాసం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం, క్విజ్ పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ సరోజినీదేవి పేర్కొన్నారు. మెళవాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ పీఓ మురళీకృష్ణ, మంజుళ, అధ్యాపకులు రాఘవేంద్రకశ్యప్, పీడీ రమేశ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల పొదుపు.. ఆర్థికాభివృద్ధికి మలుపు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: కొన్నేళ్ల క్రితం కుటుంబ యజమానుల సంపాదనపై ఆధారపడిన మహిళలు ప్రస్తుతం ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లో చేరి పొదుపు నేర్చి, ఆపై మదుపు పెట్టి వివిధ రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

పాడి ఆవుల పెంపకంతో..

ఈమె పేరు **రాధమ్మ.** గలిబిపల్లి గ్రామం.. లేపాక్షి మండలం., భర్త హనుమంతరెడ్డి వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. 13 ఏళ్లుగా పార్వతి మహిళా సంఘం సభ్యురాలిగా ఉంటూ రూ.లక్షల్లో పొదుపు చేసింది. దీనికి తోడు బ్యాంకు, స్త్రీ నిధి, తదితర రుణాలు రూ.6లక్షల వరకు తీసుకుని వాటిని సక్రమంగా రికవరీ చేస్తూ ఆర్థికంగా బలపడింది. సంఘం ద్వారా తీసుకున్న రుణంతో భర్తతో కలిసి మొదట్లో గొర్రెల పెంపకం చేపట్టింది. వచ్చిన ఆదాయంతో ఆవులను కొనుగోలు చేసి పాడి ఆవుల పెంపకం చేస్తూ జీవనం సాగిస్తోంది. నెలకు రూ.40వేలకు పైగా ఆదాయం అందుకుంటున్నారు. సంఘంలో తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు ఆమె వివరించారు.

వివిధ రంగాల్లో రాణిస్తున్న వైనం

సంఘం సహకారంతోనే..

ఈమె పేరు **సుగుణ.** హిందూపురం గ్రామీణ మండలం చౌళూరు. మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరడానికి ముందు ఇంటి వద్దనే ఉంటూ పనులు చేసుకుంటూ కూలీ పనులకు వెళ్లేది. క్రమేణ పనులు దొరకక ఇబ్బందిగా ఉన్నప్పుడు 2010లో గణేశ మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరింది. ఆరంభంలో రూ.10 వేలు, రూ.20వేలు ఇలా చిన్న చిన్న రుణాలను తీసుకుని ఇంటి వద్దే చింతకాయలు కొట్టి పండును అమ్మేది. 15 సంవత్సరాల్లో స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ, సంఘం, ఇతరత్రా వాటి నుంచి రూ.8 లక్షల వరకు రుణాలు తీసుకుంది. 2015లో సంఘం నిధుల నుంచి సొంతంగా గొర్రెలు, మేకలు కొనుగోలు చేసి వీటి పెంపకంతో వచ్చిన ఆదాయంలో రుణాలను సక్రమంగా చెల్లించింది. కాగడ పూలచెట్లు, ఆవుల పెంపకం చేస్తూ నెల నెలా రూ.35వేల నుంచి రూ.40వేల వరకు ఆదాయాన్ని పెంచుకుంది. వచ్చిన ఆదాయం రూ.15లక్షలతో సొంత ఇల్లు కట్టుకోవడమే కాక, పిల్లలను చదివిస్తోంది. సంఘం సహకారంతోనే ఆర్థికంగా నిలదొక్కుకున్నట్లు సుగుణ చెబుతోంది.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ, శాంతినగర్ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 'పురం'లో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాలనీలో నూతన రహదారులు, కాలువలు నిర్మిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి, సిబ్బంది విధుల నిర్వహణపై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేంద్రప్రసాద్, తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల్లో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, పుర అధికారులు

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

'మాతా, శిశు మరణాలు లేకుండా చేద్దాం'

పుట్టపర్తి పట్టణం: మాతా శిశు మరణాలు సంభవించకుండా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి జిల్లా వైద్యాధికారి ఫైరోజాబేగం సూచించారు. శుక్రవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో గత నెలలో 6 మాతృమూర్తి, తొమ్మిది మంది శిశువుల మరణాలపై వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారి మరణాలకు గల కారణాలు తెలుసుకొని పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. మాతా శిశు మరణ రహిత జిల్లాగా మారుద్దామన్నారు. 'జననిస్తున్న ఏ తల్లీ, జన్మించిన ఏ శిశువూ మరణించకూడదు' అనే నినాదాన్ని వైద్య సిబ్బంది అనుసరించి సేవలందించాలన్నారు. ప్రసూతి వైద్య నిపుణుల డాక్టర్ జయలక్ష్మి, రోగనిరోధక టీకాల అధికారి సురేష్‌బాబు, 108 సీవో ప్రసాద్, ఉప వైద్యాధికారి డాక్టర్ సునీల్, డీసీఎంవో నాగేంద్రనాయక్, డీపీహెచ్ఎన్‌వో వీరమ్మ, సీహెచ్‌వో వన్నప్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు నల్లబజారుకు తరలిస్తే చర్యలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి వెళ్లకుండా లబ్ధిదారులకు సక్రమంగా అందాలని జేసీ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా పౌర సరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేయాలన్నారు. స్త్రీశక్తి కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు అర్హులందరికీ అందించాలన్నారు. పెట్రోల్ బంకుల అధికారులు పర్యవేక్షించాలన్నారు. తూనికలు, కొలతల అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మండలంలోని కసనసపల్లి నుంచి ఎలకుంట్లకు వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్ల కంపలు పెరిగాయి. **-పరమేశప్ప, మాజీ సర్పంచి**

సమాధానం: తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-అనిల్‌కుమార్, ఎంపీడీవో**

సమస్య: మండలంలోని రాంపురం రోడ్డుకు ఆనుకొని ఎరువు దిబ్బలు నిల్వలు పెరిగి దుర్వాసన వస్తుంది. **- శ్రీనివాసులు, స్థానికుడు**

సమాధానం: ఎరువు దిబ్బలను తొలగిస్తాం. **- జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి**

- న్యూస్‌టుడే, కసనపల్లి

నేడు పింఛన్ల పంపిణీ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మార్చి 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందే శనివారం (నేడు) పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ పార్థసారథి పేర్కొన్నారు. మండలంలో 4619 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 2.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

ఆయుష్మాన్ భవనాలు.. అందని సేవలు

పూర్తికాని విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

మల్యావంతం: మూలనపడిన ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను తీసుకొచ్చారు. దీంతో వాటిని నిర్మాణాలు మొదలు పెట్టారు. కొన్ని పూర్తైనా, సరైన సదుపాయాలు లేక వాటిని ప్రారంభించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొన్ని క్లినిక్‌లలో పనిచేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు నామమాత్రంగా హాజరవుతుండటంతో సమయానికి నిరుపేదలకు వైద్య సేవలు అందడం లేదు. గ్రామాల్లో చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చే సరికి పట్టణానికి వెళ్లి జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 36 ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటుకు అప్పటి వైకాపా ప్రభుత్వం పునాదులు వేసింది. నేటికి 28 పూర్తి కాగా, 8 భవనాలు (రేగాటిపల్లి, ధర్మపురి, ఎలుకుంట్ల, మల్యావంతం, ముక్తాపురం, పెద్దకోట్ల, నార్శింపల్లి, పిన్నదరి) పెండింగ్‌లో ఉన్నాయి.

	మొత్తం	పూర్తి అయినవి	పెండింగ్‌లో ఉన్నవి
ధర్మవరం	8	5	3
బత్తలపల్లి	7	6	1
ముదిగుబ్బ	15	14	1
తాడిమర్రి	6	3	3

గత ప్రభుత్వ నిర్లక్ష్యం..

వైకాపా నిర్లక్ష్యం.. ప్రజలకు శాపంగా మారింది. అప్పటి గుత్తేదారులు ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేశారు. భవనాలు వినియోగించకపోతే శిథిలావస్థకు చేరే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా సమస్యలు పరిష్కరించి ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

త్వరలోనే పూర్తి చేయిస్తాం..

కొన్నింటికి సరైన సదుపాయాలు లేవు. పెండింగ్ పనులకు తక్కువ బడ్జెట్ ఉండటంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కొత్త బడ్జెట్ కోసం ఇప్పటికే నివేదికలు పంపాం. త్వరలోనే కొత్త కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేయిస్తాం. **- పీఆర్ డీఈఈ పాండురంగారెడ్డి**

అక్షర ఆంధ్రతో నిరక్షరాస్యత నిర్మూలన

గాండ్లపెంట: అక్షర ఆంధ్రతో నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ, వయోజనవిద్య పర్యవేక్షకుడు రవీంద్రనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అక్షర ఆంధ్ర గోడపత్రాలను విడుదల చేశారు. మార్చిలో నిర్వహించే పరీక్షల్లో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఏపీఎం సూర్యనారాయణ, యానిమేటర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ధర్మవరం పట్టణం: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు మార్చి 15న బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి గోపాల్‌నాయక్, మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు గోవింద్, సెక్రటరీ చిన్న తంబి, ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికుల్లో, పరిసర ప్రాంతాల్లో అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

అమడగూరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 02-03-2026 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

ప్రమాదం అంచున ప్రయాణం

నల్లమాడ మండల పరిధిలోని చిల్లగూర్లపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న ఒక పాడుబడ్డ బావి ప్రమాదకరంగా ఉంది. అక్కడ ఎటువంటి సూచికలు, వలయాలు లేకపోవడంతో వాహనదారులు అదుపు తప్పితే సరాసరి బావిలోకి పడిపోవాల్సిందే. గ్రామస్థులు తమ అవసరాల రీత్యా మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నల్లమాడ**

అల్లుకున్న నిర్లక్ష్యం

ధర్మవరం పట్టణంలోని శివానగర్‌లో ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్ద పచ్చని చెట్టు తీగలు స్తంభానికి ఇలా నిర్లక్ష్యంగా అల్లుకుపోయాయి. రక్షణ కంచె లేని నియంత్రిక వద్ద పొరపాటున ఎవరైన తగిలితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంది. చేతికందే ఎత్తులో ఉండటంతో పిల్లలు ఆటలో భాగంగా పూల వెళితే ఇక అంతే సంగతులు. విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం**

నీరు నింపరు.. దాహం తీరదు

తలుపుల జీవాలకు తాగునీటితొట్టి కొన్ని నెలలుగా నిరుపయోగంగా మారింది. చిన్నపాటి లీకేజీలతో నీరు కారిపోతుందనే సాకుతో తొట్టెలో నీటిని నింపకుండా జీవాల గొంతును ఎండగడుతున్నారని కాపర్లు వాపోతున్నారు. సంతరోజైనా అధికారులు తొట్టెలో నీటిని వదలడం లేదని కాపర్లు, వ్యాపారులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడును వివరణ కోరగా వచ్చే వారాంతపుసంతలోగా తొట్టెను మరమ్మతు చేయించి నీటిని వదులుతామన్నారు. మరొకటి నిర్మించాలని ప్రతిపాదించామన్నారు. **– న్యూస్‌టుడే, తలుపుల**

అదుపు తప్పిందా.. అంతే!

వేరుశనగ పంటను ఆడించే యంత్రాలపై కూలీలు ప్రమాదకరంగా కూర్చొని ప్రయాణిస్తున్నారు. కూలీలు యంత్రం పక్కన లేదా పైన కూర్చొని ఉంటారు. వాహనానికి బ్రేక్ వేస్తే రోడ్డు మీద పడే అవకాశం ఉంది. దీంతో వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుని కూలీలు ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రమాదాల మలుపుల జరుగుతున్నా యంత్ర యజమానులకు కనువిప్పు కలగడం లేదు. పోలీసులు వాటిని గమనించి యజమానులకు హెచ్చరిక చేసి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తాడిమర్రి**

పార్టీ సభ్యత్వంతో కార్యకర్తకు అండ

బుక్కపట్నం, న్యూస్‌టుడే: జనసేనపార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం బుక్కపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పార్టీ సభ్యత్వాన్ని చురుగ్గా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎందరో పేదలకు సహాయ కారాలను పార్టీ అందిస్తోందన్నారు. నాయకులు అనిల్‌కుమార్, సంజీవరాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం ప్రారంభం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని నాయీబ్రాహ్మణ కాలనీ నుంచి కదిరి రోడ్డు పెట్రోలు బంకు వరకు నూతనంగా తారు రోడ్డు నిర్మించారు. ముదిగుబ్బ బైపాస్ నిర్మాణం తర్వాత ప్రధాన రహదారిని ఆర్అండ్‌బీ రోడ్డుగా మార్చారు. రోడ్డు నిర్వహణ పనుల్లో భాగంగా డ్రైనేజీ కాలువలు నిర్మించి, తారు రోడ్డు నిర్మిస్తున్నారు.

రాగి తీగల చోరీ

నల్లచెరువు: పంతులచెరువు గ్రామ సమీపంలోని వ్యవసాయ విద్యుత్తు నియంత్రిక ధ్వంసం చేసి సుమారు రూ. 20 వేల విలువ చేసే రాగి వైర్లను గురువారం అర్ధరాత్రి ఎత్తుకెళ్లినట్లు లైన్‌మెన్ సుబ్బరాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆలయానికి వంటపాత్రల వితరణ

కొత్తచెరువు: కొత్తచెరువులో సోమేశ్వర స్వామి దేవాలయానికి గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంట సామగ్రిని అందజేశారు. భక్తుల కోరిక మేరకు దాతలు దేవాలయంలో తీర్థ, ప్రసాదాలను తయారు చేసేందుకు వీలుగా అవసరమైన వంట పాత్రలు శుక్రవారం స్థానికుల సమక్షంలో ఆలయానికి అందించారు. తెదేపా నాయకులు సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు, మోహన్, రామాంజి, చంద్రాయుడు, అనిల్, సురేష్, జయంత్, గంగాధర్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

ఇన్‌పేషెంట్ విభాగంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఓపీ వైద్యం కోసం వరుసలో నిల్చున్న వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ వైద్యసేవలపై ఆరా తీశారు. వివిధ విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. తిప్పేంద్రనాయక్, వైద్యులతో కలెక్టర్ మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. భోజన సౌకర్యం, ఆక్సిజన్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ఆక్సిజన్ తయారీ కేంద్రం పని చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో రామసుబ్బయ్య, డీసీహెచ్ఎస్ డా. మధుసూదన్, పురపాలక కమిషనర్ వెంకటరమణయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డా. నరసింహులు పాల్గొన్నారు.

● ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును శుక్రవారం కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తనిఖీ చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి గోదాము వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

చెన్నేకొత్తపల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు, ప్రకృతికి మేలు చేసే పనులను నిర్వహించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లిలో రైతు హరి శంకర్ పొలంలో మన పల్లె-మన నీరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పంటకుంట నిర్మాణ పనులను ప్రారంభించారు. 100 నుంచి 150 రోజులకు పెంచిన ఉపాధి పని దినాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏపీ జేఏసీ వైస్ ఛైర్మన్‌గా రామకృష్ణనాయక్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా ఏపీ జేఏసీ వైస్ ఛైర్మన్‌గా యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణనాయక్ ఎన్నికైనట్లు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పుట్టపర్తిలోని ఏపీ ఎన్జీవో నివాసంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఆ సంఘాలతో ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)ని ఏర్పాటు చేయగా దానికి ఆయనను ఎంపిక చేసినట్లు చెప్పారు.

'అనుమతుల్లేకుండా బోర్లు వేయొద్దు'

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా బోర్లు తవ్వితే తగిన చర్యలు చేపడతామని భూగర్భ జలశాఖ ఏడీ రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ నరసింహులు తెలిపారు. శుక్రవారం బుక్కపట్నం తహసీల్దార్ కార్యాలయంలో భూగర్భజల మట్టం తగ్గకుండా, తగిన చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బోరుకు, బోరుకు మధ్య 175 అడుగుల దూరం పాటించాలన్నారు. బావులు, బోర్లకు సైతం 75 మీటర్ల దూరం ఉండాలన్నారు. ఎవరైనా బోరు తవ్వుకోవాలంటే భూగర్భజల శాఖకు రూ. వెయ్యి చలానాతో అనుమతులు పొందాలన్నారు. తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించాలని వారు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: రెండ్రోజులుగా మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ తలబా, ఓడీసీ యువసైన్యం ఆధ్వర్యంలో జరుగుతున్న యునైటెడ్ సైన్స్ ఫెయిర్ శుక్రవారం ముగిసింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 11 పాఠశాలల నుంచి 98 ప్రాజెక్టులతో విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు వేదసారిక, హర్షవర్ధన్‌రెడ్డి తయారు చేసిన 8సెన్స్ పిరిమిడ్ నమూనా మండలస్థాయి విజేతగా నిలిచింది. విజేతలకు ఎస్కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాఘవేంద్ర, ఎస్సై మల్లికార్జునరెడ్డి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ తలబా, ఓడీసీ యువసైన్యం సభ్యులు ఆరిఫ్, లడ్డుబాబాజాన్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల ఆధునీకరణలో స్మార్ట్ మెటీరియల్ కీలకం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు బాలనరసింహా

కదిరి, న్యూస్‌టుడే: భవిష్యత్తులో వాహనాల ఆధునీకరణలో స్మార్ట్ మెటీరియల్ పాత్ర కీలకమని మిట్స్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ అధ్యాపకుడు డాక్టర్ జి. బాలనరసింహా తెలిపారు. కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 'స్మార్ట్ మెటీరియల్స్, ఇంజినీరింగ్ రంగంలో అనువర్తనాలు' అంశాన్ని వివరించారు. స్మార్ట్ మెటీరియల్స్ ఉష్ణోగ్రత, ఒత్తిడి, విద్యుత్తు వంటి బాహ్య ప్రభావాలకు ఎలా స్పందిస్తాయో వివరించారు. ఆటోమొబైల్ రంగంలోని భద్రతా వ్యవస్థల్లో సెన్సార్లు, యాక్చువేటర్ల వినియోగాన్ని విద్యార్థులకు తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ ఎలక్ట్రికల్ రంగంలో తాజా అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని, సహజంగా లభించే సౌరశక్తి, వాయుశక్తి వనరులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ గ్రిడ్ సాంకేతికత, ఎలక్ట్రికల్ వాహనాలు, పవర్ ఎలక్ట్రానిక్స్‌లో ఆధునిక మార్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్, విభాగాధిపతులు ఎస్. మహబూబ్‌బాషా, ఎస్. వి. ప్రతాప్, ఏఆర్ గోవర్ధన్‌నాయుడు పాల్గొన్నారు.

'హంద్రీనీవా కాలువను పీఏబీఆర్‌కు అనుసంధానించాలి'

ధర్మవరం న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువను పీఏబీఆర్ కాలువతో అనుసంధానం చేసి ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లోని 50 చెరువులను నింపాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎం చంద్రబాబు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు స్పందించారన్నారు. సాకే మద్దిలేటి, శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, సుబ్బరాయుడు, కొండారెడ్డి, శ్రీనివాసులు, విజయ్ చౌదరి, సుధాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: వారం రోజులుగా సమస్యల పరిష్కారానికి ధర్నాలు చేస్తున్న అంగన్‌వాడీల విషయంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరగాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట కార్యకర్తలు చేపడుతున్న రిలే నిరాహార దీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. యూనియన్ అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి శ్రీదేవి, సీఎస్ మహిళా కన్వీనర్ దిల్షాద్, నాయకులు గంగాధర్, బాబా, వెంకటేష్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి'

కొత్తచెరువు, న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల విధులకు గుండె జబ్బు, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వారిని మినహాయింపు ఇవ్వాలని కోరుతూ డీఈవో క్రిష్టప్పకు ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి, గోపాల్ నాయక్, శివయ్యలు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఒకే పాఠశాలలో ఎక్కువ మందిని పరీక్షల విధులకు కేటాయిస్తే ఆయా పాఠశాలల్లో విద్యా బోధన కుంటుపడుతుందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు విన్నవించారు.

మార్చి 10లోగా ఇంటి పన్నులు చెల్లించాలి

నంబులపూలకుంట: మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లోని ప్రజలు మార్చి 10 లోగా ఇంటి పన్నులను చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో ఎన్పీకుంటలో డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి రూ.20 వేల ఇంటి పన్నులు వసూలు చేశామన్నారు. ఇంటి పన్నుల రూపంలో రూ. 14 లక్షలు రావాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.9 లక్షలకు పైగా వసూలు చేశామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన బోర్డు ఏర్పాటుకు డిమాండ్

ధర్మవరం న్యూస్‌టుడే : దేవాలయాల భూములు పరిరక్షించాలని, హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్మవరం పట్టణంలో డా. వివేక్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పట్టణంలో 40 ఎకరాలకు పైగా ఆక్రమణలో ఉన్న ఆలయాల భూములను పరిరక్షించాలని సర్కార్‌ను కోరుతున్నామన్నారు. తులసీదాస్, హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా సరస్వతి పూజ

ధర్మవరం: శాంతినగర్ ఉన్నత పాఠశాలలో..

నల్లమాడ: సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సరస్వతి అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, బృందం**

ఎన్‌సీసీ విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ఎన్‌సీసీ దుస్తులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : ఎన్‌సీసీ వ్యవస్థ ద్వితీయ శ్రేణి ఆర్మీలా పని చేస్తోందని తెదేపా నాయకుడు సంధా రాఘవ శుక్రవారం తెలిపారు. ఇటీవల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ఎన్‌సీసీని కేటాయించిన విషయం తెలిసిందే. ఎన్‌సీసీ విభాగానికి ఎంపికైన 50 మంది విద్యార్థులకు శిక్షణా సామగ్రిని పంపిణీ చేశారు. తెదేపా నాయకులు పురుషోత్తం, ప్రధానోపాధ్యాయుడు రామకిష్టప్ప, హిందీ పండిట్ వేణుగోపాలాచార్యులు, పీడీ నాగేంద్ర పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

శనివారం ఫిబ్రవరి 28, 2026 7

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (01 మార్చి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

మంచు కమ్మేస్తోంది.. ఎండ దంచేస్తోంది..!

జిల్లాలో రెండు రోజుల నుంచి భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో ఉదయం పొగమంచు దట్టంగా కురుస్తోంది. 7 గంటలు దాటినా మంచుతెరలు వీడట్లేదు. పూత దశలో ఉన్న జీడి, మామిడి పంటలకు నష్టం వాటిల్లే అవకాశముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మధ్యాహ్నం నుంచి ఎండ దంచేస్తోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో శుక్రవారం మంచులోనే వాకింగ్ చేస్తున్నవారిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

పీలిస్తే ఆయాసం.. ఊరుకుంటే దాహం..!

నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యకు అద్దం పడుతోంది చిత్రం. స్థానిక వజ్రమ్మపేటతో పాటు పలు వీధుల్లో నిత్యం నీటి సరఫరా సమయంలో పైపును ఇలా నోట్లో పెట్టుకుని పీలిస్తే తప్ప నీరు పైకి రావట్లేదు. కొన్నేళ్లుగా ఇదే సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఈవో దాక్షాయిని మాట్లాడుతూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

నారాయణ నమోస్తుతే..!

● కనులపండువగా శ్రీహరి ఆరాధన

వేడుక తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు

నగరంలోని కోడిరామ్మూర్తి క్రీడా మైదానం గోవింద నామ స్మరణతో మార్మోగింది. నారాయణ తిరుమల వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన శ్రీహరి ఆరాధన కార్యక్రమం ఆద్యంతం కనుల పండువగా సాగింది. తిరుమల నుంచి వేద పండితులు తీసుకొచ్చిన మహాలక్ష్మి, భూ సమేత వేంకటేశ్వరుని మూర్తులకు అష్టోత్తర దశ సహస్ర స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. సింహాచలం, శ్రీకూర్మం క్షేత్రాల అర్చకులు కైంకర్యాలను ఘనంగా జరిపించారు. భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కళాకారుల నృత్యప్రదర్శనలు, నాదస్వర కచేరీలు అలరించాయి. నారాయణ తిరుమల వంశపారంపర్య కమిటీ అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గురుగుబెల్లి యతిరాజులు తదితరులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, పాత బస్టాండ్

పుష్పార్చన చేస్తున్న వేద పండితులు

నేటి నుంచి వీబీజీ రామ్‌జీపై అవగాహన సదస్సులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టంపై శనివారం నుంచి ఆరు వారాల పాటు జన్-సంవాద్ పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు డ్వామా పీడీ బి.లవరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి వారం వీడియో సమావేశాల ద్వారా అపోహలు తొలగించడం, కరపత్రాల పంపిణీ, రెండో వారంలో గ్రామాల్లో హక్కుల రక్షణ ప్రతిజ్ఞ, మూడో వారం రచ్చబండ కార్యక్రమాలు, గోడ ప్రతుల ద్వారా ప్రచారం, నాలుగో వారం పాఠశాల విద్యార్థులకు పోటీలు, అవగాహన ర్యాలీలు, ఐదో వారం పంచాయతీరాజ్‌శాఖ ప్రతినిధులతో సదస్సులు, ఆరో వారం కనీసం వంద రోజుల పని పూర్తి చేసిన వేతనదారులను సన్మానిస్తామని పేర్కొన్నారు.

అతిసారం @ 162

కొత్తగా మరో 17 కేసులు

కోలుకుంటున్న బాధితులు

బలగ(శ్రీకాకుళం), కలెక్టరేట్, నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో అతిసారం కేసుల సంఖ్య 162కు చేరింది. వీరిలో 47 మంది పూర్తిగా కోలుకోవడంతో ఇంటికి పంపారు. మిగిలిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం 17 కొత్త కేసులు నమోదయ్యాయి. వాటిలో 9 డయేరియా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చాయి. మరో 8 మంది వేర్వేరు చోట్ల నుంచి వచ్చి.. ప్రభావిత ప్రాంతాల్లో కలుషిత ఆహారం తీసుకోవడంతో వ్యాధి బారిన పడినట్లు అధికారులు తెలిపారు. ఎచ్చెర్ల వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్యసేవలందిస్తున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. వీధుల్లోని కాలువలు, ఆసుపత్రులు, ఇతర ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించి.. అధికారులకు సూచనలు చేశారు.

తాగునీటి పైపులైన్లను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్, చిత్రంలో కలెక్టర్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు..

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జి.వీరపాండియన్ హెచ్చరించారు. శ్రీకాకుళం నగరంలో శుక్రవారం పర్యటించిన అనంతరం ఆయన నగరపాలక సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. అతిసారం నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అక్రమ కుళాయి కనెక్షన్ల ద్వారా నీటి చౌర్యానికి పాల్పడేవారికి సరఫరా నిలిపివేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్, బలగ

అప్రమత్తంగా ఉండు.. అదే ఈ-కోలికి మందు..!

శ్రీకాకుళం నగరంలో సేకరించిన తాగు నీటి నమూనాల్లో 'ఈ-కోలి' బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారణ అయిందని, అతిసారం వ్యాప్తికి అదే ప్రధాన కారణమని అధికారులు తేల్చారు. అపరిశుభ్ర వాతావరణంలోనే ఇది వృద్ధి చెందుతుందని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే దీన్ని ముప్పు నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

వ్యాప్తి చెందుతుంది ఇలా..

★ రెస్టారెంట్‌లో సరిగ్గా శుభ్రం చేయని చెంచాలు, వాష్‌బేసిన్, టేబుల్ క్లాత్‌లు, కడగని పండ్లు, కూరగాయల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ★ వాష్ రూం, ఫ్రిజ్ డోర్ హ్యాండిల్స్, స్విచ్ బోర్డులు తాకడం, నిల్వ చేసిన, ఉడకని మాంసాహారం తినడం, కలుషిత నీరు తాగడం, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత లేకపోవడం వల్ల కూడా బ్యాక్టీరియా చేరుతుంది.

లక్షణాలివీ...

బ్యాక్టీరియా శరీరంలోకి చేరిన మూడు రోజులు, ఒక్కోసారి పది రోజులకు కూడా పొత్తి కడుపులో నొప్పి, వాంతులు మొదలవుతాయి. కొందరిలో తీవ్ర జ్వరం, నిస్సత్తువ, దాహం, చర్మం పాలిపోవడం, మగత, మూత్ర విసర్జనలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఉంటాయి.

వీరికే ఎక్కువ ప్రమాదం..

ఐదేళ్లలోపు చిన్నారులు, కిడ్నీ వ్యాధిగ్రస్థులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, వృద్ధులు, గర్భిణులకు 'ఈ-కోలి' హాని చేస్తుంది. వ్యాధి తగ్గిన తర్వాత 48 గంటల వరకు పాఠశాల, పని ప్రదేశాలకు దూరంగా ఉండాలి. అతిసార లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యుడిని సంప్రదించాలి. కాచి చల్లార్చిన నీరు తాగడం, బయట ఆహారానికి దూరంగా ఉండటం మంచిది' అని సర్వజనాసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సనపల నరసింహమూర్తి సూచించారు.

కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కేంద్రీయ విద్యాలయానికి పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో స్థలం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పురుషోత్తపురం రెవెన్యూ పరిధి సూదికొండ ప్రాంతంలో ఏడాది కిందట సుమారు 9 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు సేకరించారు. అందులో సర్వే నంబరు 51-4లో అయిదెకరాలను ఉన్నతాధికారులు కేంద్రీయ విద్యాలయానికి కేటాయించారు.

అదిగదిగో.. ఆర్‌ఎస్‌కే

ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఏదో పనికిరాని వస్తువులు భద్రపరుచుకునే గది(స్టోర్ రూం) అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇది సోంపేట మండలం గొల్లూరు రైతు సేవా కేంద్రం(ఆర్ఎస్‌కే). వైకాపా హయాంలో దీన్ని ఏర్పాటు చేశారు. స్థానిక తుపాను రక్షిత భవనంలోనే ఓ వైపు సచివాలయం, మరో గదిలో ఆర్ఎస్‌కేను నడుపుతున్నారు. సరైన స్థలం, సదుపాయాల్లేకపోవడంతో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన కియోస్క్, ఇతర పరికరాలు నిరుపయోగంగా మారాయి. – న్యూస్‌టుడే, సోంపేట



(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్ట్‌లు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

స్వర్ణాంధ్ర- 2047 గోడప్రతుల ఆవిష్కరణ

శ్రీకాకుళం నగరం: స్వర్ణాంధ్ర- 2047 గోడ ప్రతులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పృథ్వీరాజ్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

రీజనల్ ఆఫీసు, శ్రీకాకుళం

సింహద్వారం దగ్గర, క్రొత్త బ్రిడ్జ్ రోడ్, వెంకటాపురం రోడ్, శ్రీకాకుళం-532410, ఫోన్: 08942-270911
Email: servicesskl@unionbankofindia.bank, web: www.unionbankofindia.co.in

ఈ క్రింది శాఖల కొరకు అద్దెకు/లీజుకు భవనములు కావలెను

క్ర.సం.	శాఖ పేరు	కావలసిన ప్రాంతం	కావలసిన ప్లింత్ ఏరియా
1.	పాతపట్నం	పాతపట్నం గ్రామం	1400 to 1540 Sft
2.	దేవునల్తాడ	దేవునల్తాడ గ్రామం	1200 to 1320 Sft

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి శ్రీకాకుళం జిల్లాలో పైన పేర్కొనబడిన ఏరియాలలో మా బ్రాంచీలను ఏర్పాటు చేయుటకు [illegible] 28-02-2026 (శనివారం) నుండి 20-03-2026 (శుక్రవారం) సా॥ 4.00 గం.ల వరకు [illegible] వెబ్‌సైట్ www.unionbankofindia.bank.in & https://eprocure.gov.in [illegible] కోరడమైనది. టెక్నికల్ బిడ్లు 20-03-2026 శుక్రవారం నాటి సా॥ 4.30 గం.లకు (ఈ రోజు పనిదినం కానట్లయినా మరుసటి రోజు అదే సమయానికి) పైన వివరించిన చిరునామాలో అప్పటికి విచ్చేసిన విక్రయదార్లు వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. బ్రోకర్లు/ మధ్యవర్తులు అనుమతించబడరు. ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రభుత్వం/ ఉప ప్రభుత్వరంగ సంస్థలుచే లీజుకిచ్చిన ఆస్తులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

ఏ ఒక్క కారణం చూపకుండా ఆఫర్లను అంగీకరించుటకు/నిరాకరించుటకు మరియు టెండర్ ప్రక్రియ రద్దు చేయుటకు బ్యాంకుకు సర్వ హక్కులు గలవు.

తేది: 28-02-2026, శ్రీకాకుళం - రీజనల్ హెడ్

ముందు అధ్వానం.. వెనక ప్రాంగణం

పొందూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దుస్థితి ఇదీ. మురుగునీరు నిల్వ ఉండటంతో కాంప్లెక్స్ అపరిశుభ్రంగా మారి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా.. మురుగు తొలగించి శుభ్రం చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పొందూరు

అతిసారం అదుపులోనే ఉంది

సీఎం చంద్రబాబుకు సమస్య వివరిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో సీఎంను ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం కలిశారు. శ్రీకాకుళం నగరంలో అతిసారం కట్టడికి తీసుకున్న చర్యలను వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, అధికార యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేస్తున్నట్లు వివరించారు. వైద్య శిబిరాలను ముమ్మరంగా నిర్వహించి, మందుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. అతిసార ప్రభావిత ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలని, పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి ప్రజల్లో వ్యాధి నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

నరసన్నపేటలో జిల్లా మహాసభలు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి సింహాచలం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ప్రసాద్, జి.సింహాచలం పిలుపునిచ్చారు. కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18వ మహాసభలను ఏప్రిల్ 4, 5 తేదీల్లో నరసన్నపేటలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సంపద సృష్టించడంలో రైతులు, వ్యవసాయ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నట్లు చెప్పారు. యూనియన్ నాయకులు కె.ఎల్లయ్య, జి.ఈశ్వరమ్మ, కె.అప్పలనాయుడు, జె.నర్సింహులు, ఆనందరావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	180	315	335

పనిచేయని యంత్రం.. పట్టించుకోని యంత్రాంగం

న్యూస్‌టుడే, పాతపట్నం, మెళియాపుట్టి

విద్యార్థులకు శుద్ధజలం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసింది. నిర్వహణ లోపంతో రూ.లక్షల నిధులు వెచ్చించి సమకూర్చిన యంత్రాలు పలుచోట్ల నిరుపయోగంగా మారాయి. దీంతో పిల్లలతో పాటు సిబ్బంది గుక్కెడు నీటికి ఇబ్బందులు పడుతున్నారు.

శుద్ధజలం ప్రశ్నార్థకం..!

❖ ఏపీఈడబ్ల్యూఐసీ, సమగ్ర శిక్షా, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా వందల సంఖ్యలో తాగునీటి యంత్రాలను పాఠశాలలు, వసతిగృహాల్లో ఏర్పాటు చేశారు. లక్ష్యం మంచిదైనప్పటికీ నిర్వహణ భారమైంది. కొన్ని రోజులు మాత్రమే సాంకేతిక సిబ్బంది పర్యవేక్షించారు. అనంతరం పట్టించుకునే వారే లేకపోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. దీంతో విద్యార్థులు ప్రత్యామ్నాయ వనరుల ద్వారా, ఇంటి వద్ద నుంచి తాగునీటిని తెచ్చుకుని వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో అతిసారం ప్రబలిన నేపథ్యంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

❖ ఉదాహరణకు పాతపట్నం మండలానికి సంబంధించి 30 ఆర్వోప్లాంట్లు మంజూరు చేయగా పది వరకు మరమ్మతులకు గురయ్యాయి. హిరమండలం మండలంలో 20 వరకు మంజూరు చేయగా కిట్టాలపాడు, అంబావల్లి, పి.వి.కాలనీ, బి.ఆర్.పురంలో పనిచేయడం లేదు. మెళియాపుట్టి మండలంలో 30 పథకాలకు 16 మూలకు చేరాయి. వేసవి సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చాపర కేజీబీవీలో మరమ్మతులకు గురైన ఆర్వో ప్లాంట్

జిల్లాలో వివరాలు ఇలా..

మంజూరు చేసిన శాఖ	అందించిన యంత్రాలు	మండలాలు
ఏపీఈడబ్ల్యూఐసీ	269	10
సమగ్ర శిక్షా	415	13
పంచాయతీరాజ్	275	9
గిరిజన సంక్షేమ	184	6

ప్రతిపాదనలు పంపిస్తాం

జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల ఆధ్వర్యంలోని పాఠశాలల ఆర్వో ప్లాంట్ల పరిస్థితిపై ఆరా తీస్తున్నాం. మరమ్మతులకు గురైన యూనిట్లు బాగు చేయిస్తాం. ఏజెన్సీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతాం. వీటికి అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తాం.

– రవికుమార్, జిల్లా విద్యాశాఖాధికారి

ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి

జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తికి వినతిపత్రం అందిస్తున్న విద్యుత్తు శాఖ కార్మికులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ శ్రీకాకుళం నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు డిమాండు చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. దశాబ్దాలుగా పనిచేస్తున్నా.. వారి సేవలను గుర్తించడం లేదన్నారు. కనీస రక్షణ లేకుండా పోయిందని, ప్రమాదాలు జరిగితే వైద్యం అందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పలుమార్లు సీఎం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. సీహెచ్.రాము, కె.వెంకటసూర్యం పాల్గొన్నారు.

ఛేదించారు.. దొంగను పట్టుకున్నారు

నందిగాం, న్యూస్‌టుడే: నందిగాం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన నెయ్యిల మహాలక్ష్మి వద్ద ఈ నెల 22న నాలుగున్నర తులాల బంగారు గొలుసు, పుస్తెలతాడును కంట్లో కారం చల్లి ఓ వ్యక్తి అపహరించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి ఎస్సై షేక్‌మహ్మద్ అలీ ఆధ్వర్యంలో కోదండరావు, రాంబాబు, లక్ష్మణరావు పోలీసుల బృందం శుక్రవారం నిందితుడిని చాకచక్యంగా పట్టుకుంది. సదరు వ్యక్తి అదే ఊరికి చెందిన కొన్ని తిరుమలరావుగా గుర్తించామని పేర్కొంది.

జీరో బ్రేక్‌డౌన్ లక్ష్యంగా పనిచేయాలి

సిబ్బందికి సూచనలిస్తున్న ఈడీ విజయగీత

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జీరో బ్రేక్‌డౌన్ లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయగీత అన్నారు. జిల్లా కేంద్రంలోని రెండు ఆర్టీసీ డిపోలను ఆమె శుక్రవారం పరిశీలించారు. కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అనంతరం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణికులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ఫిర్యాదులకు తావు ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో డీటీపీవో సీహెచ్.అప్పలనారాయణ, జోనల్ మేనేజర్ సత్యనారాయణ, చీఫ్ మెకానికల్ ఇంజినీర్ శ్రీనివాస్, ఎస్ఎం ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి బలవన్మరణం

పైడి ఢిల్లేశ్వరరావు (పాత చిత్రం)

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఉన్న ఊరిలో బతుకు తెరువు లేక, ఇచ్ఛాపురంలో భవన నిర్మాణ పనులు చేస్తున్న పైడి ఢిల్లేశ్వరరావు (50) అప్పులిచ్చిన వారి వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. పట్టణ ఎస్సై ఎం.ముకుందరావు తెలిపిన వివరాల ప్రకారం.. పొందూరు మండలం కింతలి గ్రామం పట్టాభివీధికి చెందిన ఢిల్లేశ్వరరావు 15 ఏళ్ల కిందట ఇచ్ఛాపురానికి వచ్చారు. తాపీ మేస్త్రీగా పనిచేస్తూ, భార్య విజయలక్ష్మి, ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కొందరి వద్ద అప్పు చేశారు. అవి తీర్చేసినా, వారి నుంచి వేధింపులు ఆగలేదు. దీంతో మద్యానికి బానిసయ్యారు. బయటకు వెళ్తుంటే, ద్విచక్రవాహనాన్ని నిలిపివేస్తున్నారంటూ ఆయన రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ బాధను తట్టుకోలేక, బతకాలని లేదని అందులో వాపోయారు. ఓ పాఠశాల సమీపంలో చెట్టుకు శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తమ్ముడు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

వింత వ్యాధితో పశువులు మృతి

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలం మదనాపురంలో వింత వ్యాధితో పశువులు మరణిస్తుండటంతో పెంపకందారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత నాలుగు రోజుల్లో పొన్నాన దేవానంద్‌కు చెందిన ఆవు, పి.లక్ష్మీనారాయణకు చెందిన మూడు గేదెలు, ఎం.గడ్డెయ్యకు చెందిన 2 దూడలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన రైతు కోనారి సింహాచలం పశువైద్యాధికారి కిశోర్‌కు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం రాత్రి ఆయన అక్కడికి చేరుకుని పరిశీలించారు. దోమలు, కొనుసుల వల్లే పశువులకు బ్లడ్ ఇన్ఫెక్షన్ జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించినట్లు కిశోర్ పేర్కొన్నారు. రక్తన మూనాలు సేకరించి, నివేదికల ఆధారంగా వైద్యం అందిస్తామన్నారు.

ఎట్టకేలకు పారిశుద్ధ్య పనులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో కొద్ది రోజులుగా ప్రజలు డయేరియా బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం తాగునీటి పైపులైన్లు మురుగునీటిలో ఉండటం, కాలువలు వ్యర్థాలతో నిండిపోయి అధ్వానంగా మారడమేనని నగర వాసులు వాపోయారు. సమస్యపై ఈనాడులో ఈనెల 26న 'ప్రజలకే పరీక్ష పెడుతున్నారు..!' మరుసటి రోజు 'నగరమా.. మురికి కూపమా..!' శీర్షికన ప్రచురితమైన కథనాలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించింది. కలెక్టర్ స్వయంగా పలు వీధుల్లో శుక్రవారం పర్యటించి యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేయించారు. దమ్మలవీధి, బోడెమ్మ కోవెల ప్రాంతాల్లో మురుగునీటి కాలువలకు ఆనుకుని ఉన్న పైపులైన్లు గుర్తించి వాటిని తొలగించి సురక్షిత ప్రాంతాల్లో కొత్త లైన్లు వేస్తున్నారు.

కాలువలో వ్యర్థాలు తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఈనాడు కథనానికి స్పందన

మహిళలకు త్వరలోనే రెండు కొత్త రుణాలు

సారవకోట, న్యూస్‌టుడే: స్వయం శక్తి సంఘాల సభ్యుల కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కొత్తగా రెండు రుణ పథకాలు అమలు చేయాలని నిర్ణయించినట్లు శ్రీనిధి ఏజీఎం వి.సత్యనారాయణ తెలిపారు. సారవకోటలోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో శుక్రవారం వీవోఏలతో ఆయన సమావేశమయ్యారు. ఇప్పటి వరకు జిల్లాలో 574 మందికి రుణమాఫీ వర్తించినట్లు పేర్కొన్నారు. శ్రీనిధి మేనేజర్ అనురాధ పాల్గొన్నారు.

రేపు ఆర్చరీ పోటీలకు ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని అరసవల్లి ఆదిత్య నగర్ కాలనీలో ఆదివారం జిల్లా స్థాయి విలువిద్య క్రీడాకారుల ఎంపికలు ఉంటాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎల్.చిట్టిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్- 10, 13, 15, కాంపౌండ్ తదితర విభాగాల్లో ఎంపికలు ఉంటాయని చెప్పారు. ప్రతిభ చూపిన వారు వచ్చే నెల 11న కృష్ణా జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు 94406 77201, 99899 78727 నంబర్లను సంప్రదించాలన్నారు.

సోము వీర్రాజుపై దాడికి యత్నించడం హేయం

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాలం, చిత్రంలో ఇతర నాయకులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భాజపా సీనియర్ నాయకుడు, శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజుపై వైకాపా సభ్యులు దాడికి యత్నించడం హేయమని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం అన్నారు. ఆదివారంపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చిస్తున్న సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడటం తగదని పేర్కొన్నారు. వైకాపా నాయకులు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని, 11 సీట్లకే పరిమితం చేసినా మార్పు రాలేదని మండిపడ్డారు. ప్రశ్నించే వారిని అడ్డుకునేందుకు యత్నించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉమామహేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షుడు భైరి అప్పారావు, నాయకుడు పోకతోట సింహాచలం పాల్గొన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీకాకుళం చౌక్‌బజార్ రోడ్‌లో సిటీ షాపింగ్‌మాల్‌ని ఆనుకొని 173.47Sq.Yrds గల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆9032456048.

విజయనగరం- శ్రీకాకుళం NH-16 రోడ్డు ఫేసింగ్ పిసిని గ్రా॥ సుధా లేఅవుట్ గజం కేవలం 17,999/- స్పాట్ రిజిస్ట్రేషన్. Cont.: 9346348999.

COMMERCIAL SPACE FOR SALE

శ్రీకాకుళం చౌక్‌రోడ్‌లో 156.09Sq.Yrds గల 2ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6300574277, 9440176862.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం పెద్దపాడు రోడ్ LG షోరూమ్ ప్రక్కన గ్రౌండ్‌ఫ్లోర్‌లో 25x45, 1st ఫ్లోర్‌లో 12x30 షాపులు అద్దెకు ఇవ్వబడును. ✆ 9177910564.

శ్రీకాకుళం టౌన్ రాగోలు దరి వాకలవలస అభయాంజనేయ ఫంక్షన్ హాల్‌లో 5000 Sft గల 3వ ఫ్లోర్ అద్దెకు కలదు. సంప్ర : 7893529466.

JOBS

Wanted Business Associate Leaders Tata AIA Life Insurance Company Age:25Y above Qly: 10th to Degree Con: 9441813850.

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

శ్రీకాకుళం జిల్లాలో ఎయిర్ కండీషనర్ ఇన్‌స్టాలేషన్ రిపేర్స్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ కొరకు సీనియర్ / జూనియర్ హెల్పర్స్ కావలెను. ✆ 9440049123.

DRIVERS

Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారిగా రాము

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో అతిసారం ప్రబలి ఒకరు మృత్యువాత పడగా, వందకు పైగా బాధితులు ఆసుపత్రి పాలవడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇప్పటికే కమిషనర్‌ను సస్పెండ్ చేసింది. పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.రామును పర్యవేక్షణాధికారిగా నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుత జీవీఎంసీ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్యకు ప్రభుత్వం తొలుత బాధ్యతలు అప్పగించింది. ఆయన విధుల్లో చేరిన కొద్ది సేపటికే రామును నియమించారు. గంటల వ్యవధిలో అధికారిని మార్పు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

మరో ఇద్దరిపై వేటుకు సిఫార్సు

అతిసార వ్యాప్తికి బాధ్యులను చేస్తూ డీఈతో పాటు ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించే పౌరుగు సేవల ఉద్యోగిపై చర్యలకు జిల్లా యంత్రాంగం పురపాలక శాఖకు సిఫార్సు చేసింది. డీఈను సస్పెండ్ చేయాలని, పొరుగు సేవల ఉద్యోగిని విధుల నుంచి తప్పించాలని ప్రభుత్వానికి నివేదించింది. వారిపై ఒకటి రెండు రోజుల్లో వేటుపడే ఆస్కారం ఉన్నట్లు మున్సిపల్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. 20 మంది వార్డు సచివాలయ, పారిశుద్ధ్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

పరీక్ష.. ఓ శిక్ష..!

న్యూస్‌టుడే, పలాస

మందస పరిధి బుడంబో గిరిజన గ్రామంలో ఇటీవల క్షయ కేసు బయటపడింది. మండలంలోని బాలిగాం, పెద్దనారాయణపురం, చిన్నకేశుపురం, వి.వి.ఆర్.పురం తదితర గ్రామాల్లోనూ అధికంగా పాజిటివ్ కేసులు బయటపడుతున్నాయి. మందసలో క్షయ నిర్ధారణ కేంద్రం ఏడాదిన్నరగా మూతపడటంతో పరీక్షల కోసం వచ్చే వారితో పాటు ఉద్యోగులకు అవస్థలు తప్పడం లేదు. వేరే దారి లేక పలాసకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. వ్యయప్రయాసలతో ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గిరిజన గ్రామాల్లోనే సమస్య

పలాస నియోజకవర్గంలో 2025 సంవత్సరంలో 335 పాజిటివ్ కేసులు బయట పడగా.. వీటిలో పలాసలో 134, మందస 112, వజ్రపుకొత్తూరు మండలానికి సంబంధించి 89 కేసులున్నాయి. జిల్లా కేంద్రంలో సి.బి.నాట్ యంత్రంతో మిగిలిన కేంద్రాల్లో ట్రూనాట్ యంత్రం ద్వారా క్షయ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల నుంచి ఫ్లూయిడ్ శాంపిల్స్ పంపిస్తుండటంతో శ్రీకాకుళం తరలించి నిర్ధారణ పరీక్షలు చేయాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు.

మందసలో ఏడాదిన్నరగా నిరుపయోగంగా క్షయ పరీక్షల కేంద్రం

పలాస నియోజకవర్గం వివరాలు (2025 సంవత్సరం)

కేంద్రం	క్షయ పరీక్షలు	నమోదైన కేసులు
పలాస సామాజిక ఆసుపత్రి	3,396	324
వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ	456	01
గోవిందపురం "	1,704	10
మందస "	-	-

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

సమస్యలను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. క్షయ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే పూర్తిస్థాయిలో సేవలందించేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీకాంత్, జిల్లా క్షయ నివారణాధికారి

వేధిస్తున్న సిబ్బంది కొరత

● పలాస నియోజకవర్గానికి సంబంధించి పలాస, వజ్రపుకొత్తూరు, గోవిందపురం, మందస ప్రాంతాల్లో నాలుగు క్షయ వ్యాధి నిర్ధారణ యూనిట్లు ఉన్నాయి. రోజూ ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది గ్రామాల్లో పర్యటించి అనుమానిత రోగుల నుంచి శాంపిల్స్ సేకరిస్తున్నారు. సమీపంలో ఉండే కేంద్రాల్లో పరీక్షలు జరిపి పాజిటివ్‌గా తేలితే మరుసటి రోజు నుంచే సంబంధిత రోగులకు మందులు అందజేసి చికిత్స ప్రారంభించాల్సి ఉంటుంది.

● వజ్రపుకొత్తూరు, మందసలో ల్యాబ్ టెక్నీషియన్లు లేకపోవడంతో పరీక్షలకు అవరోధం ఎదురవుతోంది. వజ్రపుకొత్తూరులో రోగులకు ఇబ్బంది లేకుండా ఇతర సిబ్బందితో రోగ నిర్ధారణ చేయిస్తున్నారు. మందసలో 2024 నుంచి పనిచేస్తున్న దాఖలాలు లేవు. ప్రత్యామ్నాయంగా అక్కడి రోగులంతా పలాస సామాజిక ఆసుపత్రికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పలువురు వెనుకంజ వేస్తున్నారు. ఈ కారణం వల్ల క్షయ రోగుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోగుల నుంచి నమూనాలు సేకరించి పలాస తీసుకెళ్లి, రావడానికి ఉద్యోగులు సైతం అనాసక్తి చూపుతున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లడానికి సమయం సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అలసత్వం వహిస్తే సహించేది లేదు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు నిలిచిపోతుంటే ఏం చేస్తున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కాలనీ, పి.ఎస్.ఎన్.ఎం.పాఠశాల ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కాలువల్లో పూడిక పేరుకుపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. నగరపాలక సంస్థ అధికారులు ఉన్నారు.



కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఐసీడీఎస్ పీడీగా రూపలత

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖాధికారి(ఐసీడీఎస్ పీడీ)గా కె.రూపలత నియమితులయ్యారు. ప్రస్తుతం రణస్థలం సీడీపీవోగా విధులు నిర్వర్తిస్తున్న ఈమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలో పీడీగా చేసిన విమల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా.. జి.జయదేవికి ఈ నెల 18న బాధ్యతలు స్వీకరించారు. ఆమె స్థానంలో శుక్రవారం కె.రూపలతను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

కంచిలి: చిన్నారులతో మాట్లాడుతున్న జడ్పీ అధ్యక్షురాలు

కవిటి గ్రామీణం: ఆకట్టుకున్న సైన్స్ ప్రాజెక్టులు

నూతన ఆవిష్కరణలకు విజ్ఞాన శాస్త్రమే మూలం


పలాస పట్టణం: ప్రిన్సిపల్‌తో శాస్త్రీయ ఆలోచనలు పంచుకుంటున్న డిగ్రీ విద్యార్థులు

పలాస పట్టణం, కంచిలి, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: జీవితంలో ఎదురయ్యే సమస్యలను సైన్సు ద్వారా పరిష్కారాలు కనుగొనేలా నైపుణ్యాన్ని సాధించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కంచిలి విజ్ఞాన్, కవిటి కల్యాణి పాఠశాలల్లో శాస్త్రీయ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలు పంచుకున్నారు. పిల్లలు శాస్త్రవేత్తల వేషధారణలో ఆకట్టుకున్నారు. [illegible]

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించండి

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుక్రవారం అసెంబ్లీలో కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటికి అధిక ప్రాధాన్యమివ్వడం సంతోషంగా ఉందన్నారు. [illegible] అశోక్ పేర్కొన్నారు.

జీడీ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించాలి

పలాస, న్యూస్‌టుడే: ఉద్దానంలో పండించే జీడి పంటతోపాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం అసెంబ్లీలో కోరారు. [illegible] రైతులకు ఉపయోగపడుతుందన్నారు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, హరికంకర్: హే బల్‌వంత్, [illegible] ఇచ్ఛాపురంలో.. మణికంఠ ఎల్ మ్యాక్స్: [illegible] విన్యాసం, పూర్ణ: మన శంకర వరప్రసాద్ గారు సోంపేటలో.. ఎస్ఎస్‌మ్యాక్స్: సన్ ఆఫ్, శివ: హే బల్‌వంత్ – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

అత్యవసర సమయంలో అండగా ఎస్‌వోఎస్..

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

జాతీయ రహదారిపై నిత్యం వాహనాలు అతి వేగంతో రాకపోకలు సాగిస్తుంటాయి. యువత మరింత వేగంగా ప్రయాణించి కోరి ప్రమాదాలు తెచ్చుకోవడంతోపాటు ఎదుటి వారిని కష్టాల్లోకి నెడుతున్నారు. ఇలాంటి సమయాల్లో జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు అధికారులు భద్రత పరికరాలు ఏర్పాటు చేశారు. వీటిపై సరైన అవగాహన లేకపోవడంతో బాధితులు సకాలంలో సేవలందక ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు.

❖ ఎన్‌హెచ్ పొడవునా రోజూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అదే సమయంలో వారికి చికిత్స అందకపోవడంతో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జిల్లాలో జాతీయ రహదారి పొడవునా రూ.కోట్లు వెచ్చించి రెండు కిలోమీటర్లకు ఒకటి చొప్పున సేవ్ అవర్ సోల్స్(ఎస్‌వోఎస్) పరికరాలు ఏర్పాటు చేశారు. ఇవి విద్యుత్తు సరఫరాతో సంబంధం లేకుండా సౌరశక్తితో నిరంతరం పనిచేస్తాయి. చాలా చోట్ల ఇవి ముళ్ల పొదల్లో, కొన్ని చోట్ల విరిగిపోయి దర్శనమిస్తున్నాయి. కొన్ని సక్రమంగా పనిచేయడం లేదు. వీటి పనితీరుపై నిర్వహణ సిబ్బంది దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే సమయంలో అత్యవసరంగా ఉపయోగించుకొనేందుకు ఎస్‌వోఎస్ పరికరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బాధితులతోపాటు ఇతరులు గాయపడినా వారి వివరాలను ఈ పరికరం ద్వారా తెలియజేస్తే వారి ప్రాణాలను కాపాడొచ్చు. – మంగరాజు, సీఐ, సోంపేట

ప్రయోజనాలు ఇలా

1. రహదారిపై ప్రమాదం జరిగితే ఎస్‌వోఎస్ పరికరం బయట ఉన్న బటన్ కాసేపు నొక్కి పెట్టి ఉంచితే అది పని చేయడం ప్రారంభిస్తుంది.

2. పెట్టెపై భాగంలో ఉన్న వాయిస్ రిసీవర్ (మైక్)లో బాధితులు సమస్యలు చెబితే ఆ సమాచారం సమీపంలోని కంట్రోల్ కేంద్రానికి, టోల్ ప్లాజాకు చేరుతుంది. వెంటనే భద్రత సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపడతారు.

3. రహదారిపై ప్రమాదాలే కాకుండా, వాహనాలు మొరాయించినా, ప్రయాణంలో ఉన్నవారు అస్వస్థతకు గురైనా, ఎవరైనా రహదారిపై పడి ప్రమాద స్థితిలో ఉన్నా, ట్రాఫిక్ స్తంభించినా, దోపిడీలు జరిగినా దీని ద్వారా తెలియజేయొచ్చు.

నియోజకవర్గాలు:	మండలాలు:	జాతీయరహదారి విస్తీర్ణం:	రాకపోకలు సాగిస్తున్న వాహనాలు:
పలాస, ఇచ్ఛాపురం	7	60కి.మీ	సుమారు 10 వేలు(రోజుకు)

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: పాతజాతీయ రహదారి నుంచి దానంపేటకు వెళ్లే రోడ్డులో కల్వర్టు శిథిలం కావడంతో ఇబ్బంది పడుతున్నాం. – వి.లక్ష్మీనారాయణ, ఇచ్ఛాపురం

సమాధానం: కల్వర్టు శ్లాబ్ అభివృద్ధి చర్యలు తీసుకుంటాం. – ఎన్.రమేష్, పురపాలక సంఘ కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? పలాస మండలం కంట్రగడలోని ప్రధాన వీధిలో కాలువలు శుభ్రం చేయాలి. – స్థానికులు ★ పరిశీలించి, పారిశుద్ధ్య పనులు చేపడతాం. – సదుం, పంచాయతీ అభివృద్ధి అధికారి, రెంటికోట – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం ? కంచిలి మండలం పెద్దకొజ్జిరియా పరిసర కొబ్బరి తోటల్లో కొంతమంది రైతులు కోళ్ల గత్తం ఎరువుగా వేయడంతో ఈగలు బెడద ఎక్కువైంది. – కొజ్జిరియా గ్రామస్థులు ★ బ్లీచింగ్ వెదజల్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం. – పి.డిల్లేరావు, సర్పంచి, పెద్దకొజ్జిరియా – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

చువ్వలు సరిచేశారు..

ప్రచురణకు స్పందన

పూండి రైల్వే అండర్ పాసేజ్ సిమెంట్ రోడ్డుపై అడ్డంగా ఇనుప చువ్వలు ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యపై ఈనెల 26న 'ఇలాగైతే రాకపోకలెలా..!' శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి రైల్వే అధికారులు స్పందించారు. గురువారం సిబ్బందితో చువ్వలను కనిపించకుండా సిమెంట్‌తో పనులు చేపట్టారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

మురుగు కదలదు.. చెత్త తొలగదు

కేదారిపురంలో కాలువలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. పలు వీధుల్లో కాలువలు మురుగు, వ్యర్థాలతో దోమలకు నిలయాలుగా మారాయి. దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వికాస్‌ను వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రహరీ లేక పాట్లు

చీపిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సగానికి పైగా ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పొలం పనులకు వెళ్లేవారు, ఆకతాయిలు పాఠశాల భవనాల మధ్యలోంచి రాకపోకలు సాగిస్తుండటంతో అసౌకర్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. మధ్యాహ్న భోజనం చేస్తున్నప్పుడు శునకాలు ఇబ్బంది కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదనలున్నాయని, నిధులు రాగానే పనులు చేపడతామని ఐటీడీఏ జేఈ ఇబ్రహీం తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

గుంతలతో చింత

మకరాంపురం ప్రధాన వీధి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడటంతో గతంలో స్థానికులు మరమ్మతులు చేశారు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఏర్పడ్డాయి. వాటిని తప్పించే క్రమంలో ఎదురుగా వాహనాలు వస్తే ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ విక్రమ్ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

బోరు.. ఇదేం తీరు?

ఇచ్ఛాపురం పట్టణం గొల్లవీధిలో మంచినీటి బోరు శిథిలమైంది. ముఖ్యంగా నీరు బయటకు వచ్చే గొట్టానికి పై భాగంలో రంధ్రం ఏర్పడటంతో, నీరు రెండు వైపుల నుంచి బయటకు వస్తోంది. రంధ్రం నుంచి వచ్చే నీరు వృథాగా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గొట్టాన్ని మార్పు చేయాలని కోరుతున్నారు. బోరును పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పుర ఏఈ కిశోర్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కంకర వేసి.. అలానే వదిలేసి

కవిటి మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి జి.కరాపాడ వరకు రూ.91.17 లక్షల అంచనా వ్యయంతో 1.10 కి.మీ మేర సీసీ రహదారి నిర్మాణానికి తెదేపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే బెందాళం అశోక్ శంకుస్థాపన చేశారు. అనంతరం కంకర వేసి వదిలేశారు. వైకాపా నిధులు నిలిపి వేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ధనంజయను వివరణ కోరగా నిధులు మంజూరు కాగానే రోడ్డు పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

భక్తిశ్రద్ధలతో సత్యదేవుని వ్రతాలు

సోంపేట సత్యనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం సత్యదేవుని వ్రతాలు నిర్వహించారు. అర్చక ప్రతినిధి సాయిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సోంపేట ఎంపీపీ డాక్టర్ ఎన్.దాసు, ప్రముఖ వైద్యులు లక్ష్మీనారాయణ, కె.అప్పలరాజు, పి.శివాజీ, పి.రమేష్, శ్రీలత, నవీన్‌కుమార్, ప్రేమ్‌కుమార్ జెన్నా, విజయ్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

వైభవంగా కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రారంభోత్సవం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని రాజపురంలో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ హోమం, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.– న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ

కనులపండువగా చక్రధర స్వామి కల్యాణం

బెజ్జిపుట్టుగ చక్రధర పెరుమాళ్ స్వామి డోలోత్సవాలు, చతుర్థ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉత్సవదారులు పొందల అనసూయమ్మ, కుమారుడు విజయకృష్ణ ఆర్థిక సహకారంతో పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏకాదశి సందర్భంగా సింహాచల ఆగమ పాఠశాల వేద పండితులు ముప్పిరాల నారాయణమూర్తి శిష్య బృందం యాగశాల అర్చన, మండపారాధన, ధ్వజారోహణం, హోమాలు, మంత్రపుష్పం, నీరాజనం, ఎదుర్కోలు ఉత్సవం, స్వామివారి కల్యాణం నిర్వహించారు. బందరుకు చెందిన మడమల రాంబాబు భాగవతార్ హరికథాగానం ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి..

క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నతంగా ఎదిగేందుకు అది దోహదపడుతుందని రత్తకన్నలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరాజు అన్నారు. పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎస్ఎంసీ అధ్యక్షుడు జి.కృష్ణారావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రూ.50 లక్షలతో గోపాలసాగరం సుందరీకరణ

మందస, న్యూస్‌టుడే: మందస దరి వాసుదేవస్వామి ఆలయాన్ని ఆనుకుని ఉన్న పుణ్యపుష్కరిణి గోపాలసాగరాన్ని రూ.50 లక్షలతో సుందరంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని కూటమి నాయకులు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో వాటర్‌షెడ్ పథకం ద్వారా ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. సాగరం మట్టికట్ట విస్తరించి బలపరచడం, నడక మార్గం (వాకింగ్ ట్రాక్), నీటి అలలకు మట్టికట్ట కోతకు గురవ్వకుండా రాతికట్టు, సోలార్ దీపాలు, బల్లల ఏర్పాటు, పిల్లల పార్కు, బహిరంగ వ్యాయామశాల, సింహద్వారం నిర్మాణంతోపాటు మదుము, పరుపు మరమ్మతులు జరుగుతాయన్నారు. ఆర్.మహేష్, డి.తిరుపతిరావు, దుర్గాప్రసాద్ పాణిగ్రహి, ఏపీడీ శ్రీనివాసరెడ్డి, ఏపీవో హరికృష్ణ, ఈసీ వర్మ పాల్గొన్నారు.

ఉల్లాసంగా క్రికెట్ పోటీలు

కవిటి, న్యూస్‌టుడే: పాత కొజ్జిరియాలో యువత ఆధ్వర్యంలో ఎల్‌వీఎస్ మెమోరియల్ మెగా క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇన్నేసుపేట, జక్కర జట్ల మధ్య సాగిన మ్యాచ్‌లో జక్కర, సాయంత్రం జి.బెలగాం, కె.కొజ్జిరియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో జి.బెలగాం గెలిచాయి.

విద్యతోనే సమాజంలో గౌరవం

పలాస, కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లోని మహిళలు విద్యావంతులుగా తయారవ్వాలని వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటరమణ అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం, కంచిలి మండలం అంపురంలో అక్షరాంధ్ర శిక్షణ తరగతుల నిర్వహణను శుక్రవారం పరిశీలించారు. మహిళలకు పలు సూచనలు చేశారు. ఏడీ సోమేశ్వరరావు, మెప్మా సీఎంఎం మోహన్, ఎంపీడీవో తిరుమలరావు, వాలంటీర్లు కోమలి, రాజేశ్వరి పాల్గొన్నారు.

పలాసలో అక్షరాంధ్ర తరగతుల నిర్వహణను పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ వెంకటరమణ

రాజీపడే కేసుల పరిష్కారానికి చర్యలు

సోంపేట, న్యూస్‌టుడే: రాజీకి అనుకూలమైన కేసులన్నింటినీ లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆరో అదనపు జిల్లా జడ్జి కోడూరు కిశోర్ బాబు సూచించారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, ఏపీపీ డి.జగన్నాయకులు, జీపీ కె.రాజేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఎస్ శైలేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

సన్మార్గంలో నడవండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: డబ్బు సంపాదనకు అక్రమ మార్గంలో మద్యం అమ్మకాలు, రవాణా చేయడం వల్ల కుటుంబంపై మచ్చ పడుతుందని ఇన్‌ఛార్జి తహసీల్దారు బి.శ్రీహరిబాబు అన్నారు. ఇచ్ఛాపురం ఎక్సైజ్ ఠాణా పరిధిలో ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ గతంలో మద్యం కేసుల్లో శిక్ష పడిన వ్యక్తులకు శుక్రవారం బైండోవర్ ఇప్పించారు. ఈ నెలలో ఒక గంజాయి కేసుతో పాటు 17 మద్యం కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. సరిహద్దు తనిఖీ కేంద్రంలో నిరంతర నిఘా అమలు చేస్తున్నామని తెలిపారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యార్థులు, సిబ్బంది ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు. పెద్ద యర్రగోవింద ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాసు ఆజాద్ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. బొడ్డపాడులో ప్రజా సంఘాల నాయకులు ఆజాద్ పోరాటాలను కొనియాడారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, పలాస గ్రామీణం, ఇచ్ఛాపురం

పెద్ద యర్రగోవిందపుట్టుగ పాఠశాలలో ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

'మై భారత్'లో నమోదు చేసుకోండి

మేరా యువ భారత్ - యువ మండల వికాస్ అభియాన్‌లో భాగంగా క్లబ్‌లు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలని ఆ సంస్థ అధ్యక్షుడు హంగారి బెహరా అన్నారు. ఈదుపురంలో శుక్రవారం యువ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు 'మై భారత్' పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి

కవిటి గ్రామీణం, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: చక్కటి ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని కవిటి, పలాస ఎంపీడీవోలు ఎల్.త్రినాథ్, వసంత కుమార్ అన్నారు. శుక్రవారం ఆయా ఎంపీడీవో కార్యాలయాల వద్ద సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవోలు వరప్రసాద్, వైకుంఠరావు, ఉమాపతి, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంజీవో బీవీఎస్ రెడ్డి, ఎంవోటీ జీవన్ పాల్గొన్నారు.

కవిటి గ్రామీణం: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో త్రినాథ్

చిరుప్రాయం నుంచే కఠిన శ్లోకాల పఠనం

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న అతిథులు

ఇచ్ఛాపురం: చిరు ప్రాయం నుంచే కఠిన శ్లోకాలు పఠనం చేస్తే ఉచ్ఛరణ స్పష్టంగా ఉంటుందని పంజావీధి ప్రాథమిక ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గీతాశ్లోక పఠన విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయిని నాగమణిని సత్కరించారు.

సదుపాయాలు కరవు.. సమస్యలు నెలవు

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని శివారు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. పురపాలక సంఘం ఏర్పడి మూడు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ ఇక్కడ పరిస్థితి మాత్రం మారడం లేదు. పాలకవర్గాలు మారుతున్నా ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ నామమాత్రంగానే ప్రగతి పనులు చేపడుతున్నారు. ఈ ప్రాంతాల్లో రోజువారీ కూలీలే ఎక్కువ మంది నివసిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవు.

పలాసలోని మురికి వాడలో సరైన కాలువలు లేక ఇలా..

❖ పలాస రాజమ్మ కాలనీ, వాసుదేవపేట, హడ్కో కాలనీ తదితర ప్రాంతాల్లో కాలువలు సక్రమంగా లేవు. మౌలిక సదుపాయాల కల్పనకు పాలకులు, అధికారులు ఇప్పటికైనా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది.

❖ దీనిపై పుర కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిధులతో శివారు ప్రాంతాల్లో పనులు చేపట్టే పరిస్థితి ఉందన్నారు. పలు ప్రదేశాల్లో సాధారణ, ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు.

❖ పురపాలక సంఘంలో ఏకైక గిరిజన గ్రామం పెంటిభద్ర. ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. అంబుసోలిలో ఇప్పటికీ తాగునీటి సమస్య వెంటాడుతుంది. రోజూ పక్కనున్న రైల్వే కాలనీ నుంచి బిందెలతో తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

❖ శాంతినగర్, సూదికొండ కాలనీ, ముస్లిం కాలనీ, నర్సిపురం కాలనీ, జయరామచంద్రపురం, సూర్యాకాలనీ, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో సరైన రహదారులు, కాలువలు లేవు. నర్సిపురం కాలనీకి చెరువు గట్టును అక్కడి నివాసితులు ప్రధాన రహదారిగా వినియోగించుకుంటున్నారు.

ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలి

కాశీబుగ్గ, సోంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.సుభాష్‌బాబు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.చాణక్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పలాస, సోంపేట తహసీల్దార్ కార్యాలయాల వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, అంతవరకు 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తొలగించాలని కోరారు. అనంతరం పలాస తహసీల్దార్ కల్యాణచక్రవర్తికి వినతిపత్రం అందజేశారు.

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సుభాష్‌బాబు

ఒడియా రచయిత మనోజ్‌దాస్ జయంతి

ఇచ్ఛాపురం : ఒడిశా సంస్కృతిని చాటిచెప్పిన మహనీయుడు రచయిత మనోజ్‌దాస్ అని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీనివాసరావు అన్నారు. ఒడియా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మనోజ్‌దాస్ 92వ జయంతి కార్యక్రమంలో నివాళులర్పించారు. ఆయన రచనలు, వాటి విలువలను ఒడియా అధ్యాపకుడు రాజేంద్ర త్రిపాఠి విద్యార్థులకు వివరించారు.

ఆదివాసీల భూములకు రక్షణ కల్పించండి

మందస, న్యూస్‌టుడే: గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఆదివాసీల సాగులో ఉన్న భూములకు పట్టాలిచ్చి రక్షణ కల్పించాలని ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గురునాథం, రైతు సంఘం నాయకులు కె.మోహనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మందస తహసీల్దారు ఎం.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కొండలోగాం రెవెన్యూ పరిధిలో 120 మంది గిరిజనుల స్వాధీనంలో ఉన్న 90 ఎకరాలకు పట్టాలివ్వాలన్నారు. మాణిక్యపట్నంలో తాగునీటి బోరు, విద్యుత్తు స్తంభాలు వేయాలని, బుడంబొ కూడలి నుంచి భావనాపురం వరకు రహదారి అభివృద్ధి చేయాలని కోరారు. సింగుపురం, భావనాపురంలో రుద్ర భూముల ఆక్రమణలు తొలగించాలన్నారు. గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఇరుకు పాకల్లో నడుస్తున్నాయని, పక్కా భవనాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఎన్.గణపతి, ఎం.ధర్మారావు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

పలాస, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా అధికారులు చూడాలని పలాస-కాశీబుగ్గ పురాధ్యక్షుడు బళ్ల గిరిబాబు అన్నారు. పద్మనాభపురంలో రూ.5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. కౌన్సిలర్ ఎస్.సోమేశ్వరరావు, డి.నాగు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలిస్తున్న పురాధ్యక్షుడు గిరిబాబు

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

విద్యా ప్రగతికి కృషి చేయాలి

లోకేశ్‌కు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని విద్యా ప్రగతికి కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి పలు సమస్యలు వివరించారు. కొత్తూరులో డిగ్రీ కళాశాల, ఎంజేపీఏపీబీసీ బాలికల ఉన్నత పాఠశాలకు శాశ్వత భవనం, కొత్తూరు మండలంలోని అబలాసింగిలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కోరారు. ఎల్‌ఎన్‌పేటలో శాఖా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విన్నవించారు. పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పథకం పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని కోరామన్నారు.

నేడు మంత్రి పర్యటన

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి),న్యూస్‌టుడే: పట్టుపురం పంచాయతీలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం పర్యటిస్తారని కోటబొమ్మాళి కార్యాలయ ప్రతినిధి శ్రీనివాసరావు తెలిపారు. పంచాయతీలోని మణినాగేశ్వరపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం పట్టుపురంలో పింఛన్లు అందజేస్తారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

? టెక్కలిలోని వెంకటేశ్వరకాలనీ-1వ వీధిలో అయిదుకుపైగా పందులు మృతిచెంది తీవ్ర దుర్వాసన వ్యాప్తి చెందడంతో ఇబ్బందులు పడుతున్నాం.
- ప్రవంతి, టెక్కలి ● తక్షణమే సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం. - ఎ.వెంకటశ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి

- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

శ్రీముఖలింగం క్షేత్ర అభివృద్ధికి సహకరించండి

ఆర్కియాలజిస్ట్ దేవేంద్రనాథ్ బోయికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వర స్వామి క్షేత్రం అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పురావస్తుశాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్కియాలజిస్ట్ దేవేంద్రనాథ్ బోయిని విజయవాడలోని ఆయన కార్యాలయంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్ర పురావస్తు శాఖ ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శాశ్వత క్యూలైన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, విశ్రాంతి భవనం వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కడగండి రిజర్వాయర్ నిర్మాణంపై జాప్యమేలా?

స్పందనకు వందనం

కడగండి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: కడగండి రిజర్వాయర్ నిర్మాణంలో జాప్యానికి గల కారణాలు, తీసుకోవాల్సిన చర్యలపై మూడు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని రెవెన్యూ, జలవనరుల అధికారులను టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి ఆదేశించారు. గత నెల 19న 'ఈనాడు'లో 'కడగండి.. కట్టండి' అనే శీర్షికన వచ్చిన కథనంపై ఆయన స్పందించి శుక్రవారం రిజర్వాయర్‌ను పరిశీలించారు. కాలువల నిర్మాణం, భూముల కొనుగోలు, ఇతర సమస్యలు వెంటనే తెలియజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 'ఈనాడు'లో వచ్చిన కథనాన్ని చదివానని, రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి 20 ఏళ్లయినా పనులు పూర్తి కాకపోవడంపై స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలపై పరిశీలనకు వచ్చానని ఆయకట్టు రైతులతో పేర్కొన్నారు. దీనిపై పూర్తి వివరాలతో వారం రోజుల్లోగా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఉప తహసీల్దారు నీలిమ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొవిలాపు కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు..

సాగునీటికి ఎదురుచూపులు

వంశధార ఎడమ ప్రధాన కాలువ నుంచి నీరు రాక అన్నదాతల వెతలు

- న్యూస్‌టుడే, నందిగాం

నందిగాం మండలంలో రబీలో వేసిన పంటలకు సాగునీరందక ఎండిపోయే దుస్థితి నెలకొంది. వంశధార ప్రధాన ఎడమ కాలువ పరిధిలో వరి, వేరుశనగ సాగుచేస్తున్నారు. జనవరి నెలాఖరు వరకు కాలువలోకి నీటిని విడుదల చేయడంతో కొంత మేర పొలాలకు నీరు అందింది. ఆ తర్వాత నీటిని విడుదల చేయకపోవడంతో యథావిధిగా పంటలు వేసుకున్న అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు సాగురందించాలని కోరుతున్నారు.

● వంశధార ప్రధాన ఎడమ కాలువ ద్వారా విడిచిపెట్టిన సాగు నీటిని చెరువుల్లో కొంత మేర నిల్వ చేసి తద్వారా వరి, వేరుశనగ, చోడి తదితర పంటలు సాగు చేస్తున్నారు. చెరువుల్లో ఉన్న నీరు నెలరోజుల వరకు సరిపోయింది. ప్రస్తుతం నీటి తడి లేక పైర్లు ఎండుతున్నాయి. మరోసారి నీరు విడిచిపెడితే పంటలు రక్షించుకుంటామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గొల్లవూరు వద్ద వెలవెలబోతున్న వంశధార ప్రధాన ఎడమ కాలువ

తడుల్లేక ఇబ్బంది..

నేను 50 సెంట్ల విస్తీర్ణంలో వేరుశనగ పంట వేశాను. నీటి తడిలేక పంట ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మరో రెండు తడులుంటే గట్టెక్కొచ్చు.
- బి.జయరావు, రైతు, వేణుగోపాలపురం

నీటిని విడుదల చేశాం..

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేశాం. టెక్కలి మదనగోపాలసాగరం వరకు ఇంకా నీరు చేరలేదు. మరో రెండు రోజుల్లో శివారు పంటలకు సాగునీరు అందుతుంది.
- శేఖరరావు, ఈఈ, వంశధార ప్రాజెక్టు, టెక్కలి

● నందిగాం, పెంటూరు, నరేంద్రపురం, వేణుగోపాలపురం, కొటియాకొండపేట, బడబంద, కోటిపల్లి, బంజీరుపేట, దేవాడ, వొడ్లరామచంద్రాపురం, రౌతుపురం, సైలాడ, శివరాంపురం, వల్లభరాయపాడు, కొండపేట, గొల్లవూరు, పెద్దతామరాపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు రబీలో వరి, వేరుశనగ పంటలను పండిస్తున్నారు. పెసర, మినుము పంటలు సాగుచేస్తున్నా ఆయా పంటలకు నీరు పెద్దగా అవసరం లేదని, వరి, వేరుశనగ సాగుకు నీరందించాలని డిమాండ్ చేస్తున్నారు.

వేణుగోపాలపురం చెరువులో ఆయిల్ ఇంజిన్ వేసిన రైతన్న

● మండలం: నందిగాం ● ఎకరాలు: సుమారు 12,500 ● వంశధార ఆయకట్టు: సుమారు 25 కి.మీల మేర
● రబీ పంటలు (హెక్టార్లు): వరి(306), వేరుశనగ(408), పెసర(1,190), మినుము(1,255), రాగి(30)

కొత్తమ్మ హుండీ ఆదాయం రూ.6.81 లక్షలు

గడిచిన 93 రోజులకు కొత్తమ్మతల్లి దేవస్థానం హుండీల ద్వారా రూ.6.81 లక్షల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయంలో హుండీలను మందస కార్యనిర్వహణాధికారి సమక్షంలో తెరిచారు. స్థానిక మహిళలు, పలువురు భక్తులు, యూనియన్‌బ్యాంకు సిబ్బంది లెక్కించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోరాడ చిన్నగోవిందరావు, సభ్యులు బొమ్మాళి ప్రసాదరావు, నాగరాజు, వెంకటరావు, అప్పారావు, గోపి పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఘనంగా గ్రామోత్సవం

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఫాల్గుణమాసం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు.

ప్రమాదం చెంతన ప్రయాణం

పోలాకి మండలం పల్లిపేట కాలనీ నుంచి అంపలాం వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో కంబాలవానిపేట, కొవిరిపేట, అక్కువరం గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. రాత్రి పూట గొయ్యి కనపడక ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, పోలాకి

వృథా అరికట్టలేరా?

కొత్తూరు-శ్రీకాకుళం రహదారిలోని వీధి కుళాయిలకున్న ట్యాప్‌లు మరమ్మతులకు గురై నీరు వృథాగా పోతోంది. ఉదయం, సాయంత్రం సరఫరా జరిగే సమయంలో ప్రజలు నీటిని పట్టుకున్న తరవాత జలం అలాగే కాలువల్లోకి చేరుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల ట్యాప్‌లు లేక, మిగతా చోట్ల సరిగా అమర్చకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఈ సమస్యపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సాగర్ మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, కొత్తూరు

ముక్కు మూసుకోవాల్సిందే..

జాతీయ రహదారిపై కొత్తపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపం నుంచి మార్కెట్ యార్డుకు వెళ్లే మార్గంలో మురుగు కాలువ నిండిపోయింది. దీంతో ఈ దారిలో రాకపోకలు సాగించేవారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. సమస్యపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారిణి గడ్డెమ్మ స్పష్టం చేశారు.
- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

బోరుమంటున్నా పట్టదా..

జలుమూరు పంచాయతీ కెల్లివానిపేట గ్రామంలో తాగునీటి బోరు పది రోజుల కిందట మరమ్మతులకు గురైంది. అధికారులు పరిశీలించి పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామీణ తాగునీటి విభాగం జేఈ మధుసూదనరావు వద్ద ప్రస్తావించగా వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, జలుమూరు

నీటి పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

పెద్దకోరాడ రక్షిత పథకం వద్ద నీటిని పరీక్షిస్తున్న డీపీవో గోపీబాల, గ్రామీణ నీటిసరఫరా ఇంజినీర్లు

హిరమండలం, న్యూస్‌టుడే: గ్రామాల్లో రక్షిత నీటి పథకాల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని డీపీవో గోపీబాల అన్నారు. శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీ పెద్దకోరాడ వద్ద రక్షిత నీటిపథకం ట్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. నీటి నమూనాలు సేకరించారు. గ్రామీణ నీటి సరఫరా ఇంజినీర్లతో అక్కడికక్కడే పరీక్షలు చేయించారు. డిప్యూటీ ఎంపీడీవో డి.గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నరసన్నపేటలో నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కోటబొమ్మాళి: తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

నరసన్నపేట, కోటబొమ్మాళి, కొత్తూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు చేసి, పాత పింఛన్ విధానం అమలు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఏపీటీఎఫ్ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని నినదించారు. ఆయా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

పోలాకి: కొత్తరేవు కోదండ సీతారాముల ఆలయం వద్ద పూజలు

పోలాకి, సారవకోట, ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: పోలాకి మండలం కొత్తరేవు గ్రామంలో కోదండ సీతారామస్వామి ఆలయ వార్షికోత్సవం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను వీధుల్లో ఊరేగించారు. ★ సారవకోట మండలంలోని జమచక్రం గ్రామంలో కొలువైన కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా ముగిసింది. ఈ నెల 24 నుంచి ఇక్కడి ఆలయ ప్రాంగణంలో యాత్రా మహోత్సవాలు నిర్వహించారు. ★ ఎల్‌ఎన్‌పేట మండలంలో చిన్నకొల్లివలస పునరావాస కాలనీలో కోదండరామస్వామి కల్యాణం వేడుకగా జరిగింది. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జోనంకి పంచాయతీ అబ్బాయి చెరువుగట్టుపై వెలసిన లక్ష్మీ పేరంటాలు ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అబ్బాయిపేట, కూనలచ్చున్నాయుడుపేట, గంగాధరపేట గ్రామాలకు చెందిన మహిళలు ముర్రాటలతో శోభాయాత్రగా వెళ్లి చెరువుగట్టుపై ఉన్న అమ్మవారికి చల్లదనం చేశారు. మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. -న్యూస్‌టుడే, జలుమూరు

జనసేన పార్టీని బలోపేతం చేయండి

కొత్తూరు: పార్టీలో చేరిన వారితో కోరికాన రవికుమార్, భవానీ

కొత్తూరు, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సుడా ఛైర్మన్ కోరికాన రవికుమార్, నియోజకవర్గ జనసేన నాయకురాలు కోరికాన భవానీ అన్నారు. కొత్తూరు మండలం కృష్ణాపురం గ్రామానికి వైకాపా జిల్లా మాజీ కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు తన అనుచరులతో శుక్రవారం జనసేనలో చేరారు. వీరికి కండువా కప్పి ఆహ్వానించారు.★ మెళియాపుట్టి మండలం చాపరలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో కోరికాన రవికుమార్, కోరికాన భవానీ పాల్గొన్నారు. వీరి సమక్షంలో వైకాపా జిల్లా ఆర్గనైజింగ్ ఉపాధ్యక్షుడు తలాబత్తుల ప్రసాదరావు, పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన రట్టి ఫాల్గుణరావు పార్టీలో చేరారు.

నిబద్ధతతోనే గుర్తింపు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నిబద్ధతతో పని చేయడం ద్వారా గుర్తింపు పొందుతారని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు అన్నారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం సీఆర్‌ఎంటీ పాగోటి లక్ష్మణరావు ఉద్యోగ విరమణ నేపథ్యంలో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

సాగు మెలకువలు పాటించండి

పాతపట్నం, న్యూస్‌టుడే: రబీ సాగులో మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారి కె.సింహాచలం అన్నారు. శుక్రవారం పాతపట్నం మండలం బోరుభద్రలో జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రబీ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సర్పంచి శ్రీదేవి, రైతులు శ్రీనివాసరావు, భుజంగరావు, భాస్కరరావు పాల్గొన్నారు.



డోలోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టిలోని శ్రీరాధాకాంత గోవిందస్వామి ఆలయంలో జరగనున్న డోలోత్సవాల ఏర్పాట్లను శుక్రవారం ఎస్సై మహ్మద్ అమీర్ అలీ పరిశీలించారు. భక్తుల తాకిడి, తదితర అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

హిరమండలం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛ రథం ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, ఎంపీడీవో ఆర్.కాశీప్రసాదరావు, మండల పరిషత్తు ఆహ్వానితుడు టి.తిరుపతిరావు, జీఎస్‌డబ్ల్యూ అధికారి శిరీష, డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: పెద్దకోట రెవెన్యూ పరిధిలో గల నేరడి చెరువులో ఆక్రమణలు తొలగించాలని గ్రామానికి చెందిన కాగాన మన్మథరావు తదితరులు టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తిని కోరారు. ఎల్‌ఎన్‌పేట మండలంలో పర్యటించిన ఆయనకు స్థానికులు పలు సమస్యలను విన్నవించారు. తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ దర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు.

సకాలంలో రేషన్ పంపిణీ

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి): దివ్యాంగులు, వృద్ధులకు సకాలంలో ప్రతి నెలా రేషన్ సరకులు పంపిణీ చేయాలని సీఎస్‌డీటీ రామచంద్రరరావు సూచించారు. నిత్యావసరాల సరఫరా, బయోమెట్రిక్ తీరును శుక్రవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లో పరిశీలించారు.

స్వశక్తితో రాణిస్తున్నారు..

బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలు సాగిస్తున్న మహిళలు

- న్యూస్‌టుడే, సారవకోట

ఒకప్పుడు వంట గదికే పరిమితమయ్యే గృహిణులు నేడు స్వశక్తితో రాణిస్తున్నారు. మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాలను అందిపుచ్చుకొని ఆర్థికాభ్యున్నతి సాధిస్తున్నారు. మగవారికి తీసిపోని విధంగా అడుగులు ముందుకు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నరసన్నపేట నియోజవర్గంలో అతివలపై ప్రత్యేక కథనం.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	సంఘాలు
సారవకోట	1,330
నరసన్నపేట	1,960
జలుమూరు	1,558
పోలాకి	1,717

రూ.20 వేలు ఆదాయం వస్తోంది..

దుర్గమ్మతల్లి సంఘంలో సభ్యురాలిగా చేరాను. బ్యాంకు లింకేజీ రూపంలో రూ.లక్ష రుణం పొంది కిరాణా దుకాణం ఏర్పాటు చేశా. నెలకు రూ.20 వేలు ఆదాయం వస్తోంది. గ్రామంలోనే ఉంటూ వ్యాపారం చేస్తున్నాను. తీసుకున్న రుణాన్ని తీర్చుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తున్నా.
- తంగుడు ఉషారాణి, అలుదు

రుణంతోనే ఉపాధి..

శాంతామణి సంఘంలో సభ్యురాలిని. ముద్రణ రుణం రూ.2 లక్షలు తీసుకుని లేడీస్ కార్నర్ ఏర్పాటు చేశా. ఏడాది పొడవునా వ్యాపారం జరుగుతోంది. తీసుకున్న రుణం చెల్లిస్తున్నాను. నెలకు రూ.30 వేలు ఆదాయం వస్తోంది. - యండ త్రివేణి, చీడిపూడి

కుటుంబానికి ఆసరాగా నిలిచా..

భాగ్యలక్ష్మి స్వయంశక్తి సంఘంలో సభ్యురాలిగా ఉంటూ బ్యాంకు లింకేజీ రూపంలో రూ.1.50 లక్షలు రుణం తీసుకున్నా. మ్యాచింగ్ సెంటర్ ఏర్పాటు చేశాను. వచ్చిన ఆదాయంతో సకాలంలో వాయిదాలు చెల్లిస్తున్నా. నెలకు రూ.20 వేల సంపాదనతో కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న. - యడ్ల పుష్పలత, బుడితి

ప్రతి ఇంట్లో వ్యాపారవేత్త..

ప్రతి ఇంట్లో ఒకరు వ్యాపారవేత్తగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ మేరకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న శ్రీనిధి, సీఐఎఫ్, ముద్రణ, బ్యాంకు లింకేజీల రూపంలో రుణ సౌకర్యాన్ని పొందుతూ వ్యాపారాలు చేస్తూ ఆర్థికాభ్యున్నతి సాధిస్తున్నారు. సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందుతున్నారు.
- ఏపీఎంలు శ్రీనివాసబాబా, అప్పలరామయ్య, హేమసుందరరావు, సుశీల

(c) eenadu

శ్రీకాకుళం

●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. పతివాడపాలెంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు శ్యామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా ఈనాడు

● సరస్వతి: రెబెల్ ● ఎస్వీసీ(గామ లక్ష్మి): మన శంకరవరప్రసాద్ గారు ● సమ్మయ్యస్: హే బలవంత్ ● మారుతి: విష్ణు విన్యాసం ● కిన్నెర: సన్నాఫ్ ● కీర్తన: ద రాజా సాబ్ ● ... ఆఫ్ అశోక ● శ్రీకృష్ణ: ఉత్సవ హీరో ● సూర్య: కపుల్ ఫ్రెండ్లీ - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు తెలిపారు. స్తంభాలు మార్పడం, చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులకు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరుబుజ్జిలి, రొట్టవలస, కొత్తకోట, షళంత్రి, రావివలస, పాలవలస, పెద్దవెంకటాపురం తదితర గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కల్యాణం.. కమనీయం..

పురుషోత్తపురంలో పూజలు చేస్తున్న భక్తులు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పురుషోత్తపురం గ్రామంలో వంశధార నది ఒడ్డున ఉన్న శ్రీఉమాకామేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బంకుపల్లి భాస్కరశర్మ, అర్చకుడు గంగవరపు వాసుదేవశర్మ పాల్గొన్నారు.

అరసవల్లిలో వైభవంగా..

ఫాల్గుణ శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి కల్యాణం జరిగింది. ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో భక్తులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం



ప్రత్యేక పూజలు

నగరంలో విశాఖ'ఏ'కాలనీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న నీలమణి దుర్గ ఆలయ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రేజేటి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రక్తదానం.. సమాజ సేవలో భాగం

అపోహలు నమ్మొద్దంటూ వైద్యుల అవగాహన

- న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తుడిచిపెట్టేందుకు వైద్య విద్య పూర్తి చేసుకున్న కొత్త డాక్టర్లు సమాజ సేవలో భాగంగా ముందుకొచ్చారు. తాము స్వయంగా రక్తదానం చేస్తూ.. 'రక్తం ఇస్తే బలహీనత వస్తుంది, ఆరోగ్యం పాడవుతుంది' అనే అపోహలకు చెక్ పెడుతున్నారు. విద్యతో సంపాదించిన జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు చెబుతున్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ బోధనాసుపత్రిలో ఎంబీబీఎస్ విద్యానంతరం ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసుకొని వైద్య వృత్తి చేపట్టనున్న 50 మంది విద్యార్థులు సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరంలో ప్రసన్నకుమార్, పి.రామకృష్ణ తదితరులు

ఎన్నో ఉపయోగాలు

శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి వేగవంతం అవుతుంది. అధిక ఐరన్ స్థాయిలో ఉన్నవారిలో గుండె సంబంధిత సమస్యలకు దారితీయొచ్చు. రక్తదానం చేయడంతో అదనపు ఐరన్ తగ్గుతుంది. తద్వారా గుండె ఆరోగ్యవంతంగా ఉంటుంది. దీంతో మానసిక సంతృప్తి కలుగుతుంది. ❖ ప్రసవాలు, శస్త్ర, క్యాన్సర్ చికిత్సలు, తలసీమియా వంటి రోగుల కోసం రక్తం ఎంతో అవసరం. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్‌లెట్స్, రక్తకణాలు మూడు విభాగాలుగా విడదీసి ముగ్గురికి ఉపయోగించొచ్చు. అత్యవసర సమయంలో ఒక్కోసారి ఈ రక్తంతో ప్రాణాలు కాపాడొచ్చు.

మంచి పని చేయాలనే సంకల్పంతో..



రోగులకు రక్తం ఎంత అవసరమో ఇంటర్న్‌షిప్ సమయంలో నిత్యం చూసేవాళ్లం. వైద్య విద్య పూర్తిచేసుకొని వెళ్తున్న సమయంలో వారికి ఉపయోగపడేలా ఓ మంచి పనిచేయాలనే సంకల్పంతో మేమంతా రక్తదానం చేయడానికి ముందుకొచ్చాం. మూడోసారి రక్తదానం చేస్తున్నాను.
- మంజీత్ సైని, జీజీహెచ్ వైద్యవిద్యార్థి

ఎంత అవసరమో తెలుసు

రోగులకు సేవలందించే సమయంలో రక్తం కోసం వారి బంధువులు పడే ఇబ్బందులు నేరుగా చూశాం. అత్యవసర సమయాల్లో రక్తం అవసరం మాకు బాగా తెలిసింది. రక్తదానం చేసి సమాజసేవలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం.
- పి.సాయిరాం, జీజీహెచ్ సర్జన్

మూడు నెలలకోసారి చేయొచ్చు..

రక్తదానంలో ఒక్కసారి 350 మిల్లీలీటర్లు తీసుకుంటారు. ప్లాస్మా 24 గంటల్లో, ఎర్ర రక్తకణాలు కొన్ని వారాల్లో భర్తీ అవుతాయి. రక్తదానంతో రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. 18-65 సంవత్సరాల వారు ఎవరైనా తగినంత బరువు, రక్తం ఉంటే మూడు నెలలకోసారి రక్తదానం చేయొచ్చు. - వి.సునీత, బ్లడ్ బ్యాంక్ అధికారిణి, శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: కంచిలి పేట, వెంగళరావు, బజియాయుద కాలనీల్లో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. - బి.వరహాలనాయుడు, స్థానికుడు ★ వ్యర్థాలను తొలగించే ఏర్పాట్లు చేస్తాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

?: గాంధీ కూడలి వద్ద రాత్రి వేళలో కుక్కలు గుంపులుగా వాహనాల వెంట పడుతున్నాయి. - మురళి, స్థానికుడు ★ పరిశీలించి, చర్యలు చేపడతాం. - జ్యాన్సన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పశువైద్య శిబిరానికి స్పందన

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మలకాం గ్రామంలో శుక్రవారం పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. దూడల ఆరోగ్య సంరక్షణ కోసం నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పశుసంవర్ధకశాఖ పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సత్యప్రకాశ్, పద్మావతి, హేమంత్, పొందూరు సహాయ సంచాలకుడు రఘునాథ్, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభించారు.. వదిలేశారు

చిగురువలస పరిధిలో ఆరోగ్య సేవలందించేందుకు వైకాపా హయాంలో రూ.20.80 లక్షల వ్యయంతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించారు. అప్పటి నుంచి దాన్ని వినియోగంలోకి తీసుకురాలేదని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడమే కారణమని అంటున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో ఎం.పావని వద్ద ప్రస్తావించగా పరిశీలించి భవనం వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఇది సాగునీటి కాలువే

బూర్జ మండలంలో అప్పలపేట వద్ద ఉన్న సాగునీటి కాలువ పరిస్థితి ముళ్లపొదలతో అధ్వానంగా ఉంది. నిర్వహణ లేకపోవడంతో పూర్తి ధ్వంసమై కోయ్యలుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదలశాఖ ఏఈ మాట్లాడుతూ పరిశీలించి ఆక్రమణలు తొలగించి, కాలువ అభివృద్ధి చేస్తామని అన్నారు.
- న్యూస్‌టుడే, బూర్జ

పిక్కలు పీకేస్తున్నాయి...

రొట్టవలస కూడలి సమీపంలో అలికాం-బత్తిలి రహదారిలో శునకాలు గుంపుగా రావడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పక్క మండలాల నుంచి కుక్కలను తీసుకొచ్చి రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్ల వద్ద విడిచిపెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వీటి భయంతో బయటకు వెళ్లలేకపోతున్నామని అంటున్నారు. ఈవోపీఆర్డీ రామారావు వద్ద ప్రస్తావించగా వాటి నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు.
- న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

దుర్గంధం.. దోమల బెడద

గార మండలం నిజామాబాద్ గ్రామంలో గడిచిన మంగళ, బుధవారాల్లో గ్రామ దేవత ఉత్సవాలు జరిగాయి. ఈ క్రమంలో సీఎస్పీ రహదారి పక్కన వ్యర్థాలు, ఆహార పదార్థాలు కుప్పలుగా పడేశారు. దుర్గంధం, దోమల బెడద తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎం.శైలజ వద్ద ప్రస్తావించగా రెండు రోజుల్లో తొలగిస్తామని పేర్కొన్నారు.
- న్యూస్‌టుడే, గార (నిజామాబాద్)

పునాదులకే పరిమితం..

పొందూరు మండలం కొంచాడ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామంలోని పాత పంచాయతీ భవనంలోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇరుకుగదిలో ఇబ్బందులు తప్పడం లేదని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

డిమాండ్ల సాధనకు ఏపీటీఎఫ్ ధర్నా

శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయుల ధర్నా

శ్రీకాకుళం గ్రామీణం, పొందూరు, పొందూరు గ్రామీణం, రణస్థలం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం ముందు ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం ధర్నా చేశారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి, 12వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని, ఉపాధ్యాయులపై యాప్‌ల భారం, పని ఒత్తిడి తగ్గించాలని తదితర డిమాండ్లు చేశారు. ✦ తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పొందూరు, జి.సిగడాం, రణస్థలంలో ఆ సంఘ నాయకులు ఆయా తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

ఘనంగా ఎన్జీవో దినోత్సవం

ఏడు రోడ్ల కూడలి దరి ఓ హోటల్‌లో శుక్రవారం బ్రిడ్స్ సొసైటీ, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సంయుక్త నిర్వహణలో శుక్రవారం వరల్డ్ ఎన్జీవో డే ఘనంగా నిర్వహించారు. సొసైటీ కోశాధికారి నటుకుల మోహన్, లయన్స్‌క్లబ్ హర్షవల్లి శ్రీకాకుళం వ్యవస్థాపకుడు హారికా ప్రసాద్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

స్పందించారు.. సమస్య తీర్చారు

స్పందనకు వందనం

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: ఎస్.మత్స్యలేశంలో గ్రామ సచివాలయం, సాగరతీరానికి వెళ్లే దారి అధ్వానంగా ఉండటంతో గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. దీనిపై జనవరి 12న 'ఇసుక దారి.. అధ్వానంగా మారి'.. శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ చొరవతో ఎంపీడీవో శ్రీనివాసులు పర్యవేక్షణలో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచారు.

వసతి గృహ నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆగ్రహం

వసతి గృహం పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం సర్వజనాసుపత్రి సమీపంలోని గిరిజన బాలుర వసతి గృహం-1 పరిసరాలను శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలో ప్రబలుతున్న డయేరియా పరిస్థితుల రీత్యా పలు సూచనలు చేసినప్పటికీ సంక్షేమాధికారి నాయుడు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట స్థలం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో మెమో జారీ చేయాలని ఐటీడీఏ జిల్లా అధికారి అన్నాదొరైకు సూచించారు.

సుడా ఏపీవో జానకి బదిలీ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ(సుడా) సహాయ ప్రణాళిక అధికారిగా ఎ.జానకి బదిలీ అయింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థానంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఏసీపీ వెంకటేశ్వరరావు అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల(కొయిరాళ్లు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థల్లో సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షేర్‌మహ్మద్ పురం గురుకుల పాఠశాల ప్రధానాచార్యుడు, జిల్లా కన్వీనర్ ఏ.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఎస్.ఎం.పురం బాలురు, వమ్మరవల్లి బాలికల గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మార్చి 4 వరకు గడువు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల, కళాశాలలో ప్రవేశ పరీక్షకు మార్చి 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎంజేపీ బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎంవీ రత్నకుమారి ఓ ప్రకటనతో తెలిపారు. 2026-27 విద్యాసంవత్సర ప్రవేశాలకు అయిదో తరగతిలో 40, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 40, బైపీసీలో 40 సీట్లతో పాటు బ్యాక్‌లాగ్ సీట్లు ఉన్నాయని చెప్పారు.

ప్రభుత్వ బడిలో చదివితే మంచి భవిష్యత్తు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని మంచి భవిష్యత్తును పొందాలని ఎంఈవో- 2 రాజారావు తెలిపారు. శుక్రవారం బురిడికంచరాం గ్రామంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ బడిలో చదవండి- ప్రభుత్వ ఉద్యోగం పొందండి అంటూ నినదిస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

ఆమె నేత్రాలు సజీవం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం కాకివీధికి చెందిన **జంగేటి ఆదిలక్ష్మి** (85) శుక్రవారం మృతిచెందారు. ఆమె నేత్రాలతో మరొకరికి ప్రపంచాన్ని చూపించాలనే ఉద్దేశంతో ఆమె కుమారుడు రంగారావు, కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్‌ను సంప్రదించి నేత్రాలు దానం చేశారు. ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు.

ఆక్రమణల తొలగింపు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం: శ్రీకాకుళం నగరంలో ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ట్రాఫిక్ సీఐ వి.రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది రోడ్లు, ఫుట్‌పాత్‌లపై పండ్ల దుకాణాలతో పాటు తోపుడు బండ్లను తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపిన వారి నుంచి అపరాధ రుసుం విధించారు. ట్రాఫిక్ ఎస్సైలు సుధాకర్, దొర, అప్పలరాజు పాల్గొన్నారు.

కాచివడపోసిన నీళ్లే తాగాలి

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే : అతిసార ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కాచివడపోసిన నీళ్లే తాగాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పైడి సింధూర పేర్కొన్నారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను లయన్స్ క్లబ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో పరామర్శించారు. పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, కార్యదర్శి రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో లాభం

చేపల పెంపకంతో లాభం: ఆమదాలవలస పట్టణం: చేపల పెంపకంతో రైతులకు లాభం చేకూరుతుందని కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.కె.భాగ్యలక్ష్మి తెలిపారు. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, కృషివిజ్ఞాన కేంద్రం సంయుక్తంగా చేపలు, రొయ్యల సాగుపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒకే చోట మల్టీ క్రాప్ ఏర్పాటు చేసుకోవాలని కర్షకులకు సూచించారు.

కళ్లతో చూడలేం.. నీళ్లు తాగలేం

● మెట్ల మార్గం అధ్వానంగా ఉండటంతో శుభ్రతకు చర్యలు కరవు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలోని తాగునీటి ట్యాంకుల మెట్ల మార్గాలు అధ్వానంగా తయారయ్యాయి. కళ్లేపల్లి పంచాయతీ సాదుపేట, బలివాడ కూడలి, పొన్నాం, తండెంవలస, చల్లపేట, భైరివానిపేట వంటి ప్రాంతాల్లో ట్యాంకుల పైకి వెళ్లేందుకు మెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. అవి పగుళ్లు ఏర్పడి ఇనుప చువ్వలు కనిపించడంతో పాటు చేతి పట్టీలు విరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో నిర్వాహకులు ట్యాంకుపై భాగానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా నీటి నాణ్యత పరీక్షలు సకాలంలో చేయలేకపోతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత పరీక్షలు తప్పనిసరి

రోజూ ట్యాంకర్ల నుంచి కుళాయిల ద్వారా వచ్చే నీటినే స్థానికులు తాగుతుంటారు. వాటిపై మూతలు సరిగా లేకపోవడం, నిల్వ నీరు ఎక్కువ రోజులు ఉండి పోవడంతో అడుగుభాగంలో మురికిగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా కొత్త నీటి ట్యాంకులు మంజూరు చేస్తున్నప్పటికీ పాత వాటి పరిస్థితి మారడం లేదు. నిర్వహణ సరిగా లేకపోతే సమస్య మరింత తీవ్రమవుతోంది. ప్రధానంగా మెట్ల మార్గాల పునరుద్ధరణ, ట్యాంకు శుభ్రం చేయడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా చేపట్టి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత అధికారులకు ఉండాలి.

సాదుపేటలో మరమ్మతులకు గురైన ట్యాంకు మెట్ల మార్గం

శ్రీకాకుళం గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న 82 గ్రామాల పరిస్థితి ఇలా..

అంశం	సంఖ్య
ట్యాంకులు	57
కొత్త ట్యాంకులు	30
మరమ్మతులకు గురైనవి	16
సమయానికి శుభ్రం చేస్తున్నవి	22

చర్యలు తీసుకుంటాం..

ప్రతి గ్రామానికి వెళ్లి ట్యాంకుల పరిస్థితిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా తనిఖీలు నిర్వహిస్తాం. మరమ్మతులు, అపరిశుభ్రత వంటి వాటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. నీటి నాణ్యతా పరీక్షలు పూర్తి స్థాయిలో చేపడతాం.
- ప్రకాశ్, శ్రీకాకుళం ఎంపీడీవో



ఉదారత చాటుకున్న కార్మికులు

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న కార్మికులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: అరిణాం అక్కివలస పంచాయతీలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ అనారోగ్యంతో భాష జగదీష్ మృతి చెందగా బాధిత కుటుంబానికి తోటి కార్మికులు ఆర్థిక సాయం చేసి ఉదారత చాటుకున్నారు. పరిశ్రమ ప్రాంగణంలో శుక్రవారం మృతుడి భార్య మౌనిక, కుమార్తె రేష్మాలకు రూ.1,50,454 అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక కుటుంబాలను ఆదుకోవడానికి రావడం అభినందనీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ అన్నారు.

సీఎం చొరవతోనే రాష్ట్రానికి నిధులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కూటమి పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి నిధులు, వివిధ కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అనంతరం ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు.

వినతిపత్రం స్వీకరిస్తున్న మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్

ధర్మాన పరామర్శ

సర్వేయర్ రఘునాథ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయంలో సర్వేయరుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పొట్నూరు రఘునాథ్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరామర్శించారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కాలనీలోని వారి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు.

స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

మాట్లాడుతున్న నాగరాజు

గార, న్యూస్‌టుడే: స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పరిశీలకుడు నాగరాజు అన్నారు. గార మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శుక్రవారం జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రాంతీయ అవసరాలు, జీవనోపాధి కల్పన, పారదర్శకత, సాధికారిత, స్థానిక ఆదాయ వనరులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ గొండు రఘురాం, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
తమిళనాడు
శనివారం ఫిబ్రవరి 28, 2026

ఈసీఐనెట్ యాప్‌లో పోలింగ్ వివరాలు

చెన్నై, న్యూస్‌టుడే: రానున్న శాసనసభ ఎన్నికల్లో సరి కొత్త ప్రయోగంగా పోలింగ్ వివరాలను ఈసీఐనెట్ యాప్‌లో నమోదు చేయనున్నట్లు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రజలు పోలింగ్ వివరాలు, ఓట్ల లెక్కింపు ఫలితాలను వెనువెంటనే తెలుసుకోవచ్చన్నారు. యాప్‌ను ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. శాసనసభ ఎన్నికల సన్నాహాలపై నగరంలో ఆయన అధికారులతో సమీక్షించారు. 'సర్' పనుల్లో పాల్గొన్న బీఎల్‌ఓలను కలిసి ప్రశంసించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో తమిళనాడు ఆదర్శవంతంగా ఉందన్నారు. 72 దేశాలు పాల్గొన్న ఎన్నికలకు సంబంధించిన మహాసభలో తమిళనాడు గురించి గొప్పగా మాట్లాడామని తెలిపారు. రాష్ట్రంలో 12.50 లక్షల మంది తొలిసారి ఓటర్లు ఉన్నారన్నారు. రాష్ట్రంలో 75వేల పోలింగ్ బూత్‌లు ఉండగా వాటన్నిటిలో పోలింగ్ ప్రక్రియను వీడియో ద్వారా రికార్డు చేస్తామని చెప్పారు. అన్ని పోలింగ్ బూత్‌లలోనూ అవసరమైన ప్రాథమిక వసతులు కల్పిస్తామని, ఈ బూత్‌లను వెబ్ కాస్టింగ్ విధానంలో పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 'సర్' పనులు బేషుగ్గా జరిగాయని, ఇది భారీ విజయమని, దేశానికే ఆదర్శమన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఆఖరి రెండు రౌండ్లకు ముందే తపాలా ఓట్లను లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు సృష్టించేవారిపై నిఘా ఉంచుతామని, ఎన్నికల అధికారులు నిర్భయంగా వ్యవహరించవచ్చని పేర్కొన్నారు.

బీఎల్‌వోకు ప్రశంసాపత్రం అందిస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్

డీఎంకే గూటికి ఓపీఎస్

☛ శాసనసభ ఎన్నికల వేళ కీలక నిర్ణయం ☛ ఎమ్మెల్యే పదవికి రాజీనామా

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో రాష్ట్రంలో అనూహ్య రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం(ఓపీఎస్) తన మద్దతుదారులతోపాటు ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు. తర్వాత ఆయనతో పాటు మద్దతుదారుడైన అయ్యప్పన్ కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.

రాజకీయ ఉనికి చాటేలా..

ఒ.పన్నీర్‌సెల్వాన్ని మళ్లీ అన్నాడీఎంకేలో చేర్చుకునే అవకాశంలేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి స్పష్టం చేయడంతో ఓపీఎస్ మద్దతుదారులు వైద్యలింగం, మనోజ్ పాండియన్ తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి డీఎంకేలో, కృష్ణన్, జేసీడీ ప్రభాకర్ టీవీకేలో చేరారు. ఓపీఎస్ శిబిరం ఖాళీ అవుతుండటంతో ఆయన ఒంటరిగా మిగిలిపోతారా అనే ప్రశ్న తెరపైకి వచ్చిన నేపథ్యంలో ఆయన డీఎంకేలో చేరారు. త్యాగరాయనగర్‌లో ఆయన బస చేసిన హోటల్‌లో శుక్రవారం ఉదయం ఆయనతో మంత్రి పి.కె.శేఖర్‌బాబు భేటీ అయ్యారు. కొద్దిసేపటికి వారిద్దరూ ఒకే కారులో తేనాంపేటలోని అన్నా అరివాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఓపీఎస్ కుమారుడు, మాజీ ఎంపీ రవీంద్రనాథ్ కుమార్, మద్దతు ఎమ్మెల్యే అయ్యప్పన్, ఇతర మద్దతుదారులు ఉన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో వారంతా డీఎంకేలో చేరారు. పన్నీర్‌సెల్వాన్ని స్టాలిన్ సంతోషంతో ఆలింగనం చేసుకుని పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వ నమోదు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టాలిన్‌కు రవీంద్రనాథ్ కుమార్ పాదాభివందనం చేశారు. మీడియా ప్రతినిధులతో ఒ.పన్నీర్‌సెల్వం మాట్లాడుతూ... అన్నాదురై, కరుణానిధి చూపిన మార్గంలో పార్టీని, ప్రభుత్వాన్ని స్టాలిన్ నడిపిస్తున్నట్లు గ్రహించి డీఎంకేలో సంతోషంగా చేరానని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్లు, నిర్బంధం, బెదిరింపులు లేవని తెలిపారు. అన్ని విషయాలు ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. ఎడప్పాడి పళనిసామి రాజకీయ నియంతగా అహంకారంతో వ్యవహరిస్తూ అన్నాడీఎంకేకు భవిష్యత్తులో గెలుపు సాధ్యంకాని పరిస్థితిని కల్పించారని, పార్టీని నాశనమార్గాన నడిపిస్తున్నారని ఆరోపించారు. డీఎంకే బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మాతృపార్టీ డీఎంకేలో ఒ.పన్నీర్‌సెల్వం చేరినట్లు తన 'ఎక్స్' పేజీలో స్టాలిన్ తెలిపారు. బోడినాయకనూర్ ఎమ్మెల్యే పదవికి ఒ.పన్నీర్‌సెల్వం, ఉసిలంపట్టి ఎమ్మెల్యే పదవికి అయ్యప్పన్ రాజీనామా చేస్తూ లేఖలను సచివాలయంలో శాసనసభ కార్యదర్శి శ్రీనివాసన్‌కు అందించారు.

ఒ.పన్నీర్‌సెల్వానికి పార్టీ కండువా వేస్తున్న స్టాలిన్

'అమ్మ' మృతితో కష్టాలు

జయలలితకు నమ్మినబంటుగా ఓపీఎస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. తేని జిల్లా పెరియకుళం గ్రామానికి చెందిన ఆయన 1973లో అన్నాడీఎంకేలో కార్యకర్తగా చేరి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 1996 స్థానిక సంస్థల ఎన్నికల్లో పెరియకుళం మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. పార్టీ పెరియకుళం పట్టణ కార్యదర్శి(1996-2001), తేని జిల్లా కార్యదర్శిగా వ్యవహరించారు. 2001, 2006 ఎన్నికల్లో పెరియకుళం, 2011, 2016, 2021 ఎన్నికల్లో బోడినాయకనూర్ నుంచి అన్నాడీఎంకే అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు. జయలలిత హయాంలో రెవెన్యూశాఖ, ప్రజాపనులశాఖ, ఆర్థికశాఖ మంత్రి గా, శాసనసభ ప్రతిపక్ష ఉపనేతగా, ప్రతిపక్షనేతగా, ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించారు. జయలలిత ముఖ్యమంత్రిగా కొనసాగలేని పరిస్థితుల్లో ఆమెకు బదులుగా రెండుసార్లు (2001, 2014) ముఖ్యమంత్రిగా కొంతకాలం ఉన్నారు. 2016లో జయలలిత మరణానంతరం కొద్ది నెలలు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. జయలలిత నెచ్చెలి శశికళ మద్దతుతో ముఖ్యమంత్రి పగ్గాలు ఎడప్పాడి పళనిసామికి మారడంతో 'ధర్మయుద్ధం' ప్రారంభించారు. అన్నాడీఎంకేలో చీలికలు తదితర రాజకీయ పరిణామాలతో ఒ.పన్నీర్‌సెల్వానికి పార్టీలో కో-ఆర్డినేటర్లలో ఒకరిగా బాధ్యతలు, ఉప ముఖ్యమంత్రి పదవి అప్పగించారు. ఎడప్పాడి పళనిసామితో ఆధిపత్య పోరు కారణంగా 2022వ ఏడాది పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. చట్టపోరాటం తర్వాత 'అ.తి.ము.క తొండర్‌గళ్ ఉరిమై మీట్పు కుళు' (అన్నాడీఎంకే కార్యకర్తల హక్కు విడిపింపు కమిటీ) పేరిట రాజకీయ ప్రస్థానం కొనసాగించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా కూటమిలో చేరి రామనాథపురం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తగిన ప్రాధాన్యం లేకపోవడంతో ఆ కూటమి నుంచి బయటికొచ్చేశారు.

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి

● కొలీజియం సిఫారసు

ప్యారిస్, న్యూస్‌టుడే: మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు వహిస్తున్న ఎం.ఎం.శ్రీవాస్తవ ఈ ఏడాది మార్చి 5వ తేదీ పదవీ విరమణ చేయనున్నారు. అనంతరం కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. న్యాయమూర్తి జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి 2016 మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2018లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2025 ఏప్రిల్‌లో కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

ఉచితాలతో మంచి చేస్తున్న స్టాలిన్

తిరువావడుదురై ఆధీనం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఉచితాలతో ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి చేస్తున్నారని తిరువావడుదురై ఆధీనం కొనియాడారు. తంజావూర్ జిల్లా కుంభకోణం సమీపంలోని తిరువిడైమరుదూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... అన్నిచోట్లా దేవాలయాలు, గోశాలలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆలయాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. ఉచితాలు అందించడం ద్వారా స్టాలిన్ పుణ్యం చేసుకుంటున్నారని చెప్పారు. ఉచితంగా ఇవ్వడం ధర్మమే అన్నారు. పుణ్యమే మనల్ని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు.

ఫిర్యాదులకు ఏఐ తోడు!

● అధికారులకు చూపించి మళ్లీ గుర్తుచేసే బాధ్యత దానిదే
● తొలిసారిగా జీసీసీలో ప్రయోగం

ఈనాడు-చెన్నై

ఫిర్యాదుల స్వీకరణలో కొత్త తరహా వ్యవస్థను చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) తీసుకొస్తోంది. ప్రజల ఫిర్యాదులు, అభిప్రాయాల్ని క్రోడీకరించి, సకాలంలో పూర్తయ్యేలా చేసేందుకు అధునాతన కృత్రిమమేధ(ఏఐ) వ్యవస్థను అందిపుచ్చుకుంటోంది. ప్రస్తుతం రిప్పన్ భవనంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)ను పూర్తిస్థాయిలో ఏఐకి అనుసంధానించే ప్రయత్నాలు చేపడుతోంది. ఇందుకోసం రూ.349 కోట్లు వెచ్చించనుంది.

ఇతర శాఖలకూ లాభం

ప్రస్తుతం జీసీసీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 22 విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు సేకరించే వ్యవస్థ ఉంది. ఏరోజు ఫిర్యాదులు ఆరోజే వచ్చేలా ఏర్పాటు చేశారు. దీన్ని అప్‌గ్రేడ్ చేస్తే జీసీసీ విభాగాలే కాకుండా నగరంలోని ఇతర శాఖల ఫిర్యాదుల్ని సైతం ఇది మ్యాపింగ్ చేస్తుంది. ఒక కుటుంబం ఇచ్చే ఫిర్యాదుల, సలహాలు.. ఏ శాఖకు సంబంధించినవైనా వాటిని ఒక్కచోటుకు తీసుకొచ్చి చూపనుంది.

ప్రాజెక్టు స్థితి..

ప్రస్తుతం టెండరు ప్రక్రియ నడుస్తోంది. రెండు విడతల్లో ఈ ప్రాజెక్టును తీసుకొచ్చేలా ప్రణాళికలున్నాయి. ఈ ఏడాదే అందుబాటులోకి రావొచ్చని చెబుతున్నారు. ప్రజలు నిత్యం సంప్రదించేందుకు 'ఏజెంటిక్ ఏఐ' పేరుతో చాట్‌బాట్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇంటికో డ్యాష్‌బోర్డ్

● ఒక ఇంటి నుంచి ఎన్నో రకాల ఫిర్యాదులొస్తుంటాయి. ఒక ఫిర్యాదు, రెండోదానికి పొంతన ఉండదు. పైగా వాటికి వేర్వేరు ఫిర్యాదు నెంబర్లుంటాయి. అవి ఒక ఇంటివని అధికారులు గుర్తించడం కష్టం. ఇకపై ఈ పని ఏఐ చేస్తుంది. ఒక ఇంటి నుంచి ఏయే ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి తాజా స్థితితోపాటు మొత్తం చరిత్రను అధికారుల కళ్లముందు ఉంచనుంది.

● ఉదాహరణకు ఓసారి పన్నులకు సంబంధించిన సమస్య తెలిపిన ఓ వ్యక్తి కొన్నాళ్లకు కాలువ ఇబ్బందిపై ఫిర్యాదు చేశారు. ఇలా ఎన్ని ఫిర్యాదులు చేసినా.. అవన్నీ ఆ వ్యక్తి హిస్టరీలో వెళ్లేలా.. ఆ వ్యక్తి, ఆ కుటుంబం ఎన్నిరకాలుగా ఇబ్బందులుపడుతోందో తెలుసుకునేలా ఉండేందుకు ఈ ఏఐ వ్యవస్థ ఆయుధం కానుంది.

● ఒక్కో ఇంటికి ఒక్కో డ్యాష్‌బోర్డు ఈ వ్యవస్థ ఆవిష్కరించనుంది. ఫిర్యాదు ఇచ్చే వ్యక్తి.. వాట్సాప్, మెయిల్, పోర్టల్, యాప్ ఇలా ఏ వేదికలో నమోదుచేసినా.. వాటన్నింటినీ ఏఐ క్రోడీకరించనుంది. ఇలాంటి వ్యవస్థ ఇదే తొలిసారి.

● ఎంతకాలంలోపు ఫిర్యాదు పరిష్కరించాలి, సకాలంలో ముగించిందా లేదా, కాకపోతే తీసుకోవాల్సిన తదుపరి చర్యల్ని సైతం ఏఐ సూచించేలా వ్యవస్థను తీసుకురానున్నారు.

సమస్య మూలాల్లోకి వెళ్లేలా..

రోడ్లు, చెత్త, నీటి సరఫరా ఇలా దేనికి సంబంధించిన ఫిర్యాదులైనా.. ఏ ఇంటి నుంచి, ఏ ప్రాంతం నుంచి, ఏ వార్డు నుంచి ఏయే రూపాల్లో వస్తున్నాయి, తరచూ ఎలా ఉంటున్నాయి.. ఇవన్నీ ఏఐ విశ్లేషించనుంది. ఉదాహరణకు ఒక రోడ్డుకు సంబంధించిన ఫిర్యాదులు ఆ ప్రాంతం నుంచి తరచూ వస్తున్నట్లయితే, రోడ్డు పాడవటం ఇలాంటి సమాచారాన్ని కొంత కాలంగా వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా విశ్లేషించి ఆ రహదారి ఎప్పుడు వేశారు, మళ్లీ ఎప్పుడు వేయాలి, తాజా సమస్యలు ఎందుకు ఉత్పన్నమవుతున్నాయి.. ఇలా అనేక కోణాల్లో చూసి సమస్య మూలాలు తెలుసుకునేలా ఏఐ సహకరించనుంది.

రాజకీయ పార్టీలు కూటమిగా పోటీకి నిషేధం విధించాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎన్నికల్లో రాజకీయ పార్టీలు కూటమిగా పోటీ చేసేందుకు నిషేధం విధించాలని మద్రాసు హైకోర్టులో తిరువళ్లూరుకు చెందిన ఎం.జి.ఆర్. మక్కల్ కట్చి నాయకుడు విశ్వనాథన్ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో రాజకీయ ప్రత్యర్థిని ఓడించేందుకు స్వార్థంతో రాజకీయ పార్టీలు కూటమి ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఆ కూటమి ప్రజా క్షేమాన్ని పట్టించుకోదన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఒంటరిగా పోటీ చేయాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నాయన్నారు. తమలా రిజిస్టర్ చేసుకున్న రాజకీయ పార్టీలకు నామినేషన్ దాఖలు చేసి, ఎన్నికల గుర్తు కేటాయించి, 13 రోజులు ప్రచారం చేసేందుకు గడువు ఇస్తున్నారన్నారు. అభ్యర్థుల తుది జాబితా విడుదలైన తర్వాతే ప్రచారం ప్రారంభించాలని ఎన్నికల కమిషన్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ప్రాణాన్ని కాపాడేందుకు కరుణ ఉంటే చాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఒక ప్రాణాన్ని కాపాడేందుకు ఆలింగనం శక్తులు అవసరం లేదని, తోటి మనిషిపై కరుణ, శ్రద్ధ ఉంటే సరిపోతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. స్నేహ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్య అవగాహన, కరుణతో కూడిన సంరక్షణ పేరుతో జాతీయ మహానాడు చెన్నై నుంగంబాక్కం లోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగింది. గురువారం ప్రారంభమైన ఈ మహానాడు శనివారం వరకు కొనసాగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగిస్తూ మానసిక వ్యాధితో బాధపడుతున్న వారికి సహాయపడే గేట్‌కీపర్ శిక్షణ ప్రోత్సహించాలని, 24 గంటలు పని చేసే సహాయ కేంద్రాలు, పాఠశాల, ఉద్యోగ ప్రాంతాలకు సంబంధించిన మానసిక ఆరోగ్యపరమైన కార్యక్రమాలను, వృద్ధులకు సంబంధించిన సహాయక సేవలను విస్తరింపజేయాలని కోరారు. కుటుంబాల్లో బహిరంగ సంభాషణలు ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు శిక్షణ అవసరమని, ఆరోగ్య సిబ్బందికి ప్రాథమిక దశలోనే మానసిక ఇబ్బందులను గుర్తించేలా అవగాహన కల్పించాలన్నారు. ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన వార్తలు ప్రచురించేటప్పుడు మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆత్మవిశ్వాసానికి సంబంధించిన కథలను ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. ఆశ బలమైనదని, కలం కన్నా కరుణ గొప్పదని గ్రహించి ప్రతి ప్రాణాన్ని గౌరవించే దేశాన్ని నిర్మిద్దామని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

భాజపా కార్యాలయంగా పుదుచ్చేరి రాజ్‌నివాస్

✦ మాజీ సీఎం నారాయణసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి రాజ్‌నివాస్ భాజపా కార్యాలయంగా మారుతోందని మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పుదుచ్చేరికి వచ్చే తర్వాత ప్రధాని మోదీ విచ్చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అమలు చేసిన పథకాలను ఇప్పుడు ప్రధాని ప్రారంభించనున్నారని తెలిపారు. ఎన్నికల్లో బరిలో నిలవనని చెప్పిన ముఖ్యమంత్రి రంగసామి కూటమి గురించి భాజపాతో మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. ఎల్జీ కైలాష్‌నాథన్ నిత్యం భాజపా నిర్వాహకులను కలుస్తున్నారని, ఇతర పార్టీలను కలవడం లేదని ఆరోపించారు. ఆయన రాజకీయాలకు దూరంగా ఉండాలన్నారు.

అరుణాచలేశ్వరాలయ హుండీ ఆదాయం రూ.4 కోట్లు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

తిరువన్నామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో తై మాసంలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆ మేరకు రూ.4 కోట్ల నగదు, 135 గ్రాముల బంగారం, 1.420 కిలోల వెండి ఆదాయంగా లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

✦ తిరుత్తణి ఆలయంలో రూ.1.72 కోట్లు

తిరుత్తణి: తిరువళ్లూర్ జిల్లాలోని ప్రసిద్ధ తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గత 28 రోజుల్లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. అధికారుల సమక్షంలో సుమారు వంద మంది సిబ్బంది లెక్కించారు. ఆ మేరకు రూ.1.72 కోట్ల నగదు, 747 గ్రాముల బంగారం, 7,301 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు తెలిపారు.

ఎలక్ట్రిక్ బస్ డిపో ప్రారంభం

బస్సుల వద్ద ఉదయనిధి, మంత్రులు శివశంకర్, శేఖర్‌బాబు తదితరులు

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్టాండ్ల నిర్మాణం, బస్టాండ్ల పునరుద్ధరణ, రవాణా సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటోంది. అలాగే పర్యావరణ కాలుష్యాన్ని నివారించే విధంగా ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతోంది. ఈ నేపథ్యంలో రూ.52.03 కోట్ల వ్యయంతో చెన్నై సెంట్రల్ వద్ద ఉన్న బస్ డిపోను అభివృద్ధి చేసి ఎలక్ట్రిక్ బస్ డిపోగా మార్చారు. దీనిని గురువారం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. రూ.248.25 కోట్లతో కొనుగోలు చేసిన 145 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు, పడక సౌకర్యంతో కూడిన 49 అత్యాధునిక బస్సుల సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి శివశంకర్, మంత్రి శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడంలో స్టాలిన్ నెం.1

ప్రసంగిస్తున్న ఎడప్పాడి పళనిసామి

మామల్లపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, ప్రజలను మోసగించడంలో స్టాలిన్ నెం.1 అని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి విమర్శించారు. చెంగల్పట్టు పడమర జిల్లా తాంబరం, పల్లావరం నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఎడప్పాడి పళనిసామి పాల్గొని ప్రసంగించారు. డీఎంకే కూటమిలో సమస్యలు ఉన్నాయని, పార్టీ సమావేశ నిర్వహణకు కూడా స్టాలిన్ వెనుకాడుతున్నారన్నారు. స్టాలిన్ ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయాలు మాట్లాడుతున్నారని అది సరికాదన్నారు. ప్రభుత్వ పాలన గడువు ముగిసేందుకు కొద్దిరోజులే ఉండటంతో కొత్త పథకాలకు శంకుస్థాపన, పూర్తయినవాటిని వెంటనే ప్రారంభిస్తున్నారని, కమీషన్ కోసం స్టాలిన్ అన్ని పథకాల అమలుకు టెండర్లు ఆహ్వానిస్తున్నారని ఆరోపించారు.

పుదుచ్చేరిలో పడవల యజమానులకు పింఛన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో పడవల యజమానులకు పింఛన్ అందజేయనున్నట్లు జీవో విడుదలైంది. నిబంధనల మేరకు మొత్తం 323 మంది ఆ పింఛన్ అందుకోనున్నారు. మత్స్యకారులకు ఇచ్చే పింఛన్ మొత్తాన్నే వారికి కూడా పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం 50 నుంచి 59 ఏళ్ల జాలర్లకు రూ.2,500, 60 నుంచి 79 ఏళ్లు ఉన్నవారికి రూ.3 వేలు, 80 ఏళ్లు పైబడినవారికి రూ.4 వేలు ఇస్తున్నారు. పింఛన్ పొందే మత్స్యకారుడు మరణిస్తే వారి వారసులకు అందిస్తున్న అంత్యక్రియల భత్యాన్ని రూ.15 వేల నుంచి రూ.20 వేలకు పెంచారు. 2025-26 ఏడాదికి వర్షాకాల నివారణగా తలా రూ.6వేల చొప్పున 328 మందికి రూ.19.68 లక్షలు అందజేయనున్నారు. ఈ సాయం జాలర్ల బ్యాంకు ఖాతాలో శుక్రవారం జమ కానుంది.

ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలి

● సీఈఓకు అధ్యాపకుల అసోసియేషన్ వినతి

చెన్నై, న్యూస్‌టుడే: ఎన్నికల విధుల్లో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు కొందరికి మినహాయింపు కల్పించాలని తమిళనాడు ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్‌కు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సురేశ్ లేఖ రాశారు. అందులో... ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు, ఉద్యోగులందరూ కచ్చితంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్లు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. విద్యాసేవలు దెబ్బతింటాయని, కనీస, నిర్ణీత సంఖ్యలోని అధ్యాపకులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

నేడు పలు సబర్బన్ రైళ్ల రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై సెంట్రల్-గూడూరు సెక్షనులోని సూళ్లూరుపేట, తడ స్టేషన్ల మధ్య జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా శనివారం పలు మార్గాల్లో సబర్బన్ రైళ్లు రద్దయ్యాయని దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● ఎంఎంసీ-సూళ్లూరుపేట 13.05, సూళ్లూరుపేట-ఎంఎంసీ-నెల్లూరు 15.50, ఎంఎంసీ-ఆవడి 21.25, నెల్లూరు-సూళ్లూరుపేట 16.00, సూళ్లూరుపేట-ఎంఎంసీ 18.40 సర్వీసులు శనివారం రద్దయ్యాయి. ● ఎంఎంసీ-సూళ్లూరుపేట 10.15, 12.10, 14.30, 15.30 సర్వీసులు ఎలావూరు వరకు నడుస్తాయి. ● సూళ్లూరుపేట-ఎంఎంసీ 13.15, 15.10, 17.20, సర్వీసులు ఎలావూరు నుంచి బయలుదేరుతాయి. సూళ్లూరుపేట-ఎంఎంసీ-18.15 రైలు గుమ్మిడిపూండి నుంచి నడుస్తుంది. ● గుమ్మిడిపూండి-ఎంఎంసీ 03.50 రైలు మీంజూరు నుంచి బయలుదేరుతుంది.

తమిళనాడులో దిల్లీ ఫార్ములాకు భాజపా యత్నం

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడులో దిల్లీ ఫార్ములా అమలు చేసేందుకు భాజపా యత్నిస్తోందని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. కోయంబత్తూర్‌లో డీఎంకే పశ్చిమ మండల ఏజెంట్ల శిక్షణ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ... అరవింద్ కేజ్రీవాల్, ఆయన పార్టీకి చెందిన మనీష్ జైలులో గడిపిన రోజులను తిరిగి ఇవ్వగలరా, దిల్లీలో మళ్లీ ఎన్నికలు నిర్వహించగలరా అని ప్రశ్నించారు. ఇదే ఫార్ములాను తమిళనాడులో చేసేందుకు భాజపా యత్నిస్తోందని స్టాలిన్ ఆరోపించారు. అభివృద్ధి అంటేనే భాజపాకు నచ్చదని చెప్పారు. తమిళనాడు ప్రజలు వారిని బహిష్కరిస్తున్నారన్నారు. అందుకే అన్నాడీఎంకేను తన శాఖగా మార్చుకుని దాన్నుంచి పైకి రావాలని భాజపా చూస్తోందని ఎద్దేవా చేశారు. మోదీకి గతంలో సవాల్ విసిరిన జయలలితను ఇప్పుడు ఆయన ఎందుకు కొనియాడుతున్నారని ప్రశ్నించారు. ఆమె పేరు చెప్పి ఓట్లు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అన్నాడీఎంకే ప్రభుత్వంలోనే ఎక్కువ అవినీతి జరిగిందని అమిత్‌షా మాట్లాడిన సంగతి గుర్తుకురాలేదా అన్నారు. ఈ విషయాలను తమిళనాడు ప్రజలు మరిచిపోలేదని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో కూడా బడ్జెట్‌లో తమిళనాడుకు ఎలాంటి ప్రత్యేక, అభివృద్ధి పథకాలు ప్రకటించలేదని విమర్శించారు. భాజపాతో పొత్తు పెట్టుకుని ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి నేడు తమిళనాడుకు అతిపెద్ద ద్రోహి అయ్యారని తెలిపారు. తమిళుల విరోధులకు, తమిళజాతి ద్రోహులకు ఓటమిని బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి స్టాలిన్

పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పిటిషన్ కొట్టివేత

ప్యారిస్, న్యూస్‌టుడే: పీఎంకే చిహ్నం, పేరును అన్బుమణి ఉపయోగించడానికి నిషేధం విధించాలని ఆ పార్టీ వ్యవస్థాపకుడు రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి మధ్య ఏర్పడిన అభిప్రాయ బేధాల కారణంగా ప్రస్తుతం రెండు జట్లుగా విడిపోయారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పీఎంకేకి మామిడి పండు గుర్తు కేటాయించినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అందుకు సంబంధించిన లేఖను ఎవరి పేరూ చెప్పకుండా పీఎంకే అధ్యక్షుడు అంటూ ఆ పార్టీ టీ నగర్ కార్యాలయానికి పంపింది. ఇందుకు వ్యతిరేకత తెలిపి రామదాస్ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు సివిల్ కోర్టును ఆశ్రయించాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు సివిల్ కోర్టులో రామదాస్ తరఫున దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉందని, హైకోర్టులో ఉన్న కేసు వెనక్కి తీసుకోనున్నట్లు రామదాస్ తరఫున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను ఆమోదించిన హైకోర్టు పిటిషన్ వెనక్కి తీసుకోవడానికి అనుమతిచ్చి కొట్టివేశారు.

అదనపు సీట్లు డిమాండ్ చేశాం: కమ్యూనిస్టు నేతలు

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలో అదనపు సీట్లు డిమాండ్ చేసినట్లు కమ్యూనిస్టు నేతలు వెల్లడించారు. రానున్న శాసనసభ ఎన్నికలు దృష్ట్యా కూటమి పార్టీలతో డీఎంకే నాయకత్వం చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. అన్నా అరివాలయంలో శుక్రవారం సీపీఎం తరఫున ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకరాజ్, సామువేల్ రాజ్, కన్నన్‌లతో కూడిన బృందం చర్చలు జరిపింది. సీపీఐ తరఫున ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ నేతృత్వంలో నలుగురు సభ్యుల కమిటీ చర్చలు జరిపింది. అనంతరం మీడియా ప్రతినిధులతో షణ్ముగం మాట్లాడుతూ... చర్చలు సుముఖంగా జరిగాయన్నారు. గతంలో రాష్ట్ర కమిటీ తీర్మానించిన మేరకు అదనపు సీట్లను డీఎంకే కమిటీని కోరామని, చర్చించి తర్వాత వెల్లడిస్తామని చెప్పారన్నారు. సీట్ల పంపకాలు పూర్తయ్యాక పోటీ చేయాలని ఆశించే నియోజకవర్గాల జాబితాను అందిస్తామని పేర్కొన్నారు. సీట్లను తగ్గించుకోవాలనే డిమాండ్‌ను డీఎంకే చేయలేదన్నారు. రెండో రౌండ్ చర్చలు త్వరలో జరుగుతాయని తెలిపారు. అదనపు సీట్లు కావాలని గతంలో కోరామని, దానికోసం తర్వాతి విడత చర్చలు జరగనున్నాయని వీరపాండియన్ పేర్కొన్నారు.

చర్చలు జరుపుతున్న సీపీఎం కమిటీ

(c) eenadu

రంజాన్ వేళలు
ఇఫ్తార్: శనివారం (సా) 6.21
సహర్: ఆదివారం (ఉ) 5.01

కాంగ్రెస్‌తో పొత్తు అనుకూలమే
● సెంగోట్టైయన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే మంచే జరుగుతుందని టీవీకే కార్యవర్గ కమిటీ ప్రధాన సమన్వయకర్త సెంగోట్టైయన్ పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ ఉంది. కానీ, టీవీకేతో పొత్తు వ్యవహారంగా చర్చలు జరుగుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఈ వార్తలను టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ఖండించినా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి గిరీష్ చోడంకర్ కూడా టీవీకే పొత్తుకు ఆహ్వానించిందని చెప్పారు. ఇదిలా ఉండగా సీట్ల పంపకాలలో విభేదాల కారణంగా కాంగ్రెస్ టీవీకే వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సెంగోట్టైయన్ గురువారం సాయంత్రం ఈరోడ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత ఎంతమంది తమ వైపు వస్తారో తెలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌తో కూటమి మంచే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

పుదుచ్చేరి జవహర్ నవోదయ విద్యాలయానికి బాంబు బెదిరింపు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి కాలాపట్టులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో బాంబు పెట్టినట్లు పాఠశాల ఇ-మెయిల్‌కు శుక్రవారం సందేశం వచ్చింది. అందులో.. "ప్రముఖ హాస్య నటి మనవరాలు లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేసినా నిందితుడు రాజకీయ ప్రముఖుడు కావడంతో పోలీసులు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. బొంబాయి హైకోర్టులో పిటిషన్ వేశాను. న్యాయం కోసం నక్సలైట్ విద్యార్థి విభాగం సాయం చేస్తుంది. అందరి దృష్టిని ఆకర్షించే విధంగా నవోదయ విద్యాలయంలో బాంబు పెట్టాను" అని ఉంది. దిగ్భ్రాంతి చెందిన ప్రిన్సిపల్ వెంటనే కాలాపట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అక్కడకు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీని గురించి సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ప్రధాని మోదీ పుదుచ్చేరికి రానున్న నేపథ్యంలో పాఠశాలకు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. దీంతో ప్రధాని దిగే విమానాశ్రయం, లాస్‌పేట్టై హెలిప్యాడ్, పుదుచ్చేరిలోని ప్రధాన ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

ఘనంగా 'మాస్' వ్యవస్థాపక దినోత్సవం

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న కల్పనా నాయక్

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాస్ ఆది ఆంధ్ర అరుంధతీయ ఆదివాసీ సంక్షేమ సంఘం(మాస్) 31వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం చెన్నై ఎగ్మూరులోని మద్రాస్ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, ట్యాగ్ ఆడిటోరియంలో వైభవంగా జరిగింది. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత కేజీ గోపాలకృష్ణ స్మారకార్థం ఏర్పాటైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తమిళనాడు ఏడీజీపీ కల్పనా నాయక్ ప్రసంగించారు. కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు కొల్లిరాజు అధ్యక్షత వహించారు. అనంతరం అతిథులతో కలిసి విద్యార్థులకు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేశారు. టామ్స్ అధ్యక్షుడు డా.గొల్లపల్లి ఇజ్రాయెల్, తమిళనాడు న్యాయశాఖ అదనపు కార్యదర్శి చిన్న నాగూర్, జనని సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, పార్లమెంట్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ విభాగం డిప్యూటీ కార్యదర్శి కేజీ సిద్ధార్థ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మాస్ ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పాల్ కొండయ్య అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల ముందే దారి చూపండి

● సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
● ప్రభుత్వానికి పలు సంఘాల విజ్ఞప్తి

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ క్రమంలో పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. తమిళనాడు పౌర సరఫరాల సంస్థ(టీఎన్‌సీఎస్సీ)లో 275 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్నారు. వీరు 2009 నుంచి గోదాముల్లో సరకు నిల్వ లెక్కలు చూడటం, చౌక దుకాణాలకు సరఫరా తదితర కార్యకలాపాలు చూస్తున్నారు. అయితే వీరు తమపై పని ఒత్తిడి పెరుగుతోందని, గోదాముల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండు చేస్తున్నారు. రూ.13,688 వేతనంతో చేరగా ప్రస్తుతం వేతనం రూ.11,300కి తగ్గిందన్నారు. 2021లో ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని డీఎంకే ప్రభుత్వం అమలు చేయాలని, తమ ఉద్యోగాలను శాశ్వతం చేయాలని కోరుతున్నామని సంఘ ప్రధాన కార్యదర్శి ఎ.మణివణ్ణన్ పేర్కొన్నారు.

యోగా టీచర్లకు అందని వేతనాలు

యోగా టీచర్ల సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో యోగా బోధించే 250 మంది తమకు 2023-24, 2024-25 కాలానికి వేతనాలు చెల్లించలేదని, వెంటనే వాటిని విడుదల చేయాలని కోరుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద వీరికి శిక్షణ అందించారు. కేంద్రం వేతనాల కోసం రూ.1.50 కోట్లు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోగా, యోగా టీచర్లను తొలగించి, వారి స్థానంలో ప్రకృతి వైద్యం, యోగా శాస్త్రాలలో డిగ్రీ ఉన్నవారిని నియమించేందుకు ప్రయత్నించింది. దీనిపై కోర్టుకు వెళ్లినప్పటికీ వేతనాలు అందలేదని సంఘ కార్యదర్శి వి.కాశీనాథదురై పేర్కొన్నారు.

పోస్టింగ్ కోసం ఎదురుచూపులు

2023లో జరిగిన ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన వారిని నియమించాలని లేదా తాత్కాలిక ఎంపికకు ఉత్తర్వులివ్వాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్ టూ ఎగ్జామినర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. వీరు 2018లో పరీక్షలు రాశారని, అయితే 28 మంది కోర్టుకు వెళ్లడంతో ఎంపిక ఆగిందని, ఖాళీగా ఉన్న 113 పోస్టులలో 28 పోస్టులను కోర్టుకెళ్లిన వారికి ఉంచి, మిగిలిన వాటిని భర్తీ చేయవచ్చని సమన్వయకర్త ఎం.సెందిల్‌కుమార్ సూచించారు.

ప్రభుత్వ ప్రయోజనాలు కల్పించాలి

తమిళనాడు రెగ్యులేటెడ్ మార్కెట్ కమిటీ వెయ్ లేబరర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏవీ శరవణన్ మాట్లాడుతూ.. బ్రిటిష్ హయాం నుంచి తమ సంఘంలో 20వేల మందికి పైగా సభ్యులు రోజువారీ కూలీలుగా ఉన్నారన్నారు. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్టుకు తీసుకొచ్చి తూకం వేయడం, వస్తువులను బస్తాల్లోకి మార్చి నిల్వ చేయడం వంటి పనులు చేస్తున్నారని, వారికి రోజుకు 75 కిలోల సంచికి రూ.12.50 చొప్పున చెల్లిస్తున్నారన్నారు. వారికెలాంటి వైద్య బీమా లేదా పింఛను సదుపాయం లేదని, ప్రయోజనాలు కల్పించాలని శరవణన్ డిమాండు చేశారు.

పౌర సరఫరాల సంస్థ డేటా నమోదు కేంద్రం

రైతు సంక్షేమ బోర్డు అవసరం

సేంద్రియ రైతుల సమాఖ్య ఓ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రైతులకు ఎకరానికి రూ.24వేలు వార్షిక ప్రోత్సాహకంగా చెల్లించాలని, విత్తనాలు నిల్వ చేసి పంచుకునే రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా కోరుతున్నామని సేంద్రీయ రైతు, శిక్షకుడు వెట్రిమారన్ పేర్కొన్నారు.

బ్రాడ్‌వే డేవిడ్‌సన్ వీధిలో నీటి సంపు ప్రారంభం

సంపును ప్రారంభిస్తున్న మంత్రులు కె.ఎన్.నెహ్రూ, పి.కె.శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై హార్బరు నియోజకవర్గంలోని బ్రాడ్‌వే, డేవిడ్‌సన్ వీధిలో రూ.27.50 కోట్ల వ్యయంతో 30లక్షల ఘనపరిమాణం సామర్థ్యంతో వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా తొలి విడతగా 15లక్షల లీటర్ల ఘనపరిమాణం సామర్థ్యంతో అండర్ గ్రౌండ్ సంపును ఏర్పాటు చేశారు. దీనిని శుక్రవారం మంత్రులు కె.ఎన్.నెహ్రూ, పి.కె.శేఖర్‌బాబు ప్రారంభించారు. దీని ద్వారా ఆ ప్రాంతంలోని 70వేల మందికి లబ్ధి చేకూరనుంది.

అన్నాడీఎంకే న్యాయవాద విభాగ సమావేశం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే న్యాయవాద విభాగ సమావేశం శుక్రవారం చెన్నై రాయపేటలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. సమావేశంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేయాల్సిన పనుల గురించి చర్చించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలో అన్నాడీఎంకే ప్రభుత్వ ఏర్పాటుకు శ్రమించాలని ప్రతిజ్ఞ చేశారు. న్యాయవాద విభాగ అధ్యక్షుడు సేతురామన్ నేతృత్వం వహించారు. మాజీ మంత్రి సీవీ షణ్ముగం, ఎంపీ ఇన్బదురై, దక్షిణ చెన్నై ఉత్తరం (తూర్పు) జిల్లా కార్యదర్శి ఆదిరాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంటీసీ తరఫున డ్రైవింగ్ శిక్షణ పాఠశాల

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా క్రోంపేటలో ఎంటీసీ తరఫున నిర్వహిస్తున్న డ్రైవింగ్ శిక్షణ కేంద్రంలో చిన్నపాటి వాహనాలను నడపడానికి అధునాతన సాంకేతికతతో రూపొందించిన ఎల్ఎంవీ కార్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్లలో శిక్షణ కోసం పురుషులు, మహిళలను వేర్వేరుగా నియమించారు. మరిన్ని వివరాలకు చెన్నై గాంధీ నగరలోని ఎంటీసీ డ్రైవింగ్ శిక్షణ పాఠశాలను 94450 30597 అనే సెల్‌ఫోన్ నంబరుపై సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

అవయవదాతలు అమరులు: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: మృతిలోనూ కొత్త జీవితాన్ని ఇచ్చే కరుణ హృదయాలే కీర్తించదగిన అమరులని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. కోయంబత్తూర్‌కు చెందిన జీవన్మృతురాలు వెన్బా అవయవాలను దానం చేసిన ఆమె తల్లిదండ్రులను కలిసి సానుభూతి తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. కన్న బిడ్డను కోల్పోయిన బాధను తట్టుకుని మానవత్వంతో ఆ బాలిక అవయవాలను దంపతులు సోము, సుకన్య దానం చేశారన్నారు. సోము డీఎంకే నిర్వాహకుడిగా ప్రజలకు సేవలు అందించడం గర్వకారణమని తెలిపారు. అవయవదాతల అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు 2023 సెప్టెంబరు 23న ప్రకటించగా ఇప్పటివరకు 653 మందికి నిర్వహించినట్లు పేర్కొన్నారు.

కామాంధులను ప్రోత్సహిస్తున్న అరివాలయం
● నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: కృష్ణగిరి చిన్నారిపై అత్యాచార ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. అరివాలయం (డీఎంకే ప్రధాన కార్యాలయం) కామాంధులను ప్రోత్స హిస్తోందని ధ్వజమెత్తారు. కృష్ణగిరిలో రెండేళ్ల బాలికను డీఎంకే యువజన విభాగ నిర్వాహకుడు లైంగికంగా వేధించడంతో మృతిచెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించితేనే రాష్ట్రంలో అందరికీ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

1,200 ఏళ్లనాటి రాతిశిల్పాలు లభ్యం

కొట్రవై రాతిశిల్పం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: పల్లవుల కాలంలో చెక్కిన రాతి శిల్పాలు లభ్యమైనట్లు విళుప్పురానికి చెందిన చరిత్రకారుడు సెంగుట్టువన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మరక్కాణంకు సమీప కురుంబం, సెంజి పట్టణంలో ఇటీవల పరిశోధనలు నిర్వహించగా సుమారు 1,200 ఏళ్ల నాటి పల్లవుల కాలంలో చెక్కిన కొట్రవై రాతి శిల్పాలు కనుగొన్నామని తెలిపారు. శిల్పంలో 8 చేతులు, కుడిచేయి అభయ ముద్రతో, ఎడమ వైపున కొట్రవై వాహనమైన జింక ఉందన్నారు.

గల్ఫ్ దేశాలకు తగ్గిన కోడిగుడ్ల ఎగుమతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: గల్ఫ్ దేశాలకు గుడ్ల ఎగుమతి తగ్గినట్లు నామక్కల్ జిల్లా కోళ్లఫారాల యజమానులు తెలిపారు. 50 లక్షల గుడ్లు ఎగుమతి చేస్తుండగా ప్రస్తుతం 10 లక్షలకు తగ్గినట్లు పేర్కొన్నారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో అక్కడ వినియోగం తగ్గిందన్నారు.

కేసుల దర్యాప్తునకు చెన్నై వచ్చిన ఈడీ ఉన్నతాధికారి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) డైరెక్టర్ రాహుల్ నవీన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి చెన్నై చేరుకున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నగదు మోసం కేసుల దర్యాప్తుపై అధికారులతో చర్చించనున్నారు. శనివారం ఆయన దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం వెలువడింది.

కరూర్ మరణాలకు కారణమెవరో త్వరలో తెలుస్తుంది

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కరూర్‌లో 41 మంది మరణాలకు కారణమెవరో సీబీఐ నివేదికలో తెలుస్తుందని మాజీ మంత్రి దిండుగల్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. దిండుగల్ పశ్చిమ జిల్లా జయలలిత పేరవై తరఫున దివంగత ముఖ్యమంత్రి జయలలిత జయంతి బహిరంగసభ మణిక్కూండు ప్రాంతంలో గురువారం రాత్రి జరిగింది. దిండుగల్ శ్రీనివాసన్ మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వం పన్నులు పెంచడంతో ఒక్కో కుటుంబంపై అదనపు భారం పడుతోందన్నారు. ఆ భారం తగ్గించడానికి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు ఇస్తామని ఎడప్పాడి పళనిసామి ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ప్రకటనతో ప్రజల్లో అన్నాడీఎంకేకు మద్దతు పెరిగిందన్నారు. దానిని ఓర్వలేక డీఎంకే ఆరోపణలు చేస్తోందని ఆరోపించారు.

డీఎంకేలోకి వెళ్లను
వెల్లమండి నటరాజన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తాను డీఎంకేలోని వెళ్లనని ఓపీఎస్ మద్దతుదారుడు, మాజీమంత్రి వెల్లమండి నటరాజన్ తెలిపారు. నిరాకరించారు. ఆయన శుక్రవారం తిరుచ్చిలో విలేకరులతో మాట్లాడారు. అన్నాడీఎంకేలో చాలా ఏళ్లపాటు పనిచేశానని గుర్తు చేశారు. జయలలిత మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు.

నీలగిరి థార్ గురించి ఐదో తరగతి విద్యార్థి యోగేశ్వరన్ రాసిన 'అప్పోదు నాన్ వరైయాడాగ ఇరుందేన్' పుస్తకాన్ని సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ముఖ్యమంత్రి అభినందించారు.
- న్యూస్‌టుడే, చెన్నై

అరవింద్ కేజ్రీవాల్‌కు స్టాలిన్ అభినందనలు

చెన్నై, న్యూస్‌టుడే: దిల్లీ లిక్కర్ కేసు నుంచి ఊరట పొందిన దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలకు ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందనలు తెలిపారు. ఆయన తన 'ఎక్స్' ఖాతాలో... కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తన స్వల్ప కాలిక రాజకీయ లాభాల కోసం దర్యాప్తు సంస్థల విలువల్ని తాకట్టు పెట్టడాన్ని మానుకోవాలన్నారు.

వేడుకగా సామూహిక సీమంతాలు

గర్భిణులకు సారె అందజేస్తున్న ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా మీంజూరులో బాలల సంరక్షణశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్ అధ్యక్షత వహించి 175 మంది గర్భిణులకు సారె అందజేశారు. పంచాయతీ అధ్యక్షురాలు రుక్మిణీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై గ్రామస్థులకు అస్వస్థత

భారీగా వెలువడుతున్న గ్యాస్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం తేర్వాయ్‌కండ్రిగలోని సిప్కాట్ పారిశ్రామిక వాడలో ప్రైవేటు రసాయనాల ఉత్పత్తి కర్మాగారం ఉంది. శుక్రవారం పరిశ్రమలో గ్యాస్ లీకైంది. దీంతో సమీపంలోని గ్రామ ప్రజలు కళ్ల మంటలు తదితర సమస్యలతో ఇబ్బందిపడ్డారు. కొందరు అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు నిపుణులతో అక్కడకు చేరుకుని గ్యాస్ లీకేజీని అరికట్టారు.

ఉత్తమ అధికారులకు పురస్కారాలు

సైదాపేట, న్యూస్‌టుడే: వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ తరఫున జిల్లా స్థాయిలో ఉత్తమంగా విధులు నిర్వహించిన అధికారులు, హాస్టళ్లలో ఉత్తమంగా పనిచేస్తున్న సిబ్బందికి పురస్కారాల ప్రదాన కార్యక్రమం శుక్రవారం చెన్నై సచివాలయంలో జరిగింది. శాఖ మంత్రి సీవీ మెయ్యనాథన్ పాల్గొని అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఇందులో శాఖ కార్యదర్శి శరణవేల్‌రాజ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అవార్డులు అందజేస్తున్న మంత్రి సీవీ మెయ్యనాథన్

తిరుమయిలై చేరుకున్న టీబీఎం 'ఫ్లెమింగో'

టీబీఎం వద్ద ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అర్జునన్ తదితరులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ నాలుగో మార్గం పూందమల్లి నుంచి లైట్‌హౌస్ వరకున్న మార్గంలోని తిరుమయిలై స్టేషనుకు భూగర్భంలో టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీయం) 'ఫ్లెమింగో' డౌన్‌లైన్ పనులను విజయవంతంగా ముగించి శుక్రవారం చేరుకుందని సీఎంఆర్ఎల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇదే మార్గంలో భూగర్భ పనులను అప్‌లైన్‌లో టీబీఎం 'ఈగల్' ఈ నెల 9వ తేదీ తవ్వకం పనులు పూర్తి చేసిందని పేర్కొంది. 1985 మీటర్ల పొడవున్న మార్గానికి తవ్వకం పనులకు సిమిండియా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థకు సీఎంఆర్ఎల్ కాంట్రాక్టు అప్పగించింది. తిరుమయిలైకి చేరుకున్న 'ఫ్లెమింగో'ను ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి.అర్జునన్, సీజీఎం ఆర్.మురళి తదితరులు పరిశీలించారు.

తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ వైద్య విశ్వవిద్యాలయం 38వ స్నాతకోత్సవం శుక్రవారం జరిగింది. గవర్నర్ ఆర్.ఎన్.రవి పాల్గొని విద్యార్థులకు పట్టాలు, పతకాలు ప్రదానం చేశారు.
- న్యూస్‌టుడే, చెన్నై

'పీయూ'లో ప్రత్యేక సదస్సు



మ్యాగజైన్ విడుదల చేస్తున్న దృశ్యం

అన్నానగర్, న్యూస్‌టుడే: పాండిచ్చేరి యూనివర్సిటీలో బాన్‌క్వెస్ట్-26 పేరిట శుక్రవారం సదస్సు జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్యాంకింగ్ రంగాన్ని ఎలా మారుస్తుంది, డిజిటల్ వ్యవస్థలను ఎలా బలోపేతం చేస్తుందనే అంశాలను ప్రధానంగా చర్చించారు. ఉప కులపతి ప్రకాష్‌బాబు సదస్సును డిజిటల్‌గా ప్రారంభించారు. పలువురు ప్రతినిధుల పాల్గొన్నారు. డిజిటల్ ఫైనాన్స్ యాన్యువల్ మాగజైన్‌ను విడుదల చేశారు.

EENADU Classifieds JOBS
ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

పాడి పరిశ్రమలు ప్రారంభం

ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య తరఫున తూత్తుకుడి జిల్లా అణియాపరనల్లూర్‌లో రూ.46.65 కోట్లతో డెయిరీ, కడలూర్ జిల్లా తిట్టకుడిలో రూ.33 కోట్లతో పశుదాణా తయారీ పరిశ్రమ, నీలగిరి జిల్లాలో రూ.14.41 కోట్లతో జున్ను తయారీ పరిశ్రమ ఏర్పాటు చేశారు. వాటిని సచివాలయం నుంచి వర్చువల్‌గా శుక్రవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. చెన్నైలోని షోళింగనల్లూర్, అంబత్తూర్, మాధవరం, కోయంబత్తూర్ జిల్లా పచ్చపాళెయం, సేలం జిల్లా దళవాయ్‌పట్టి, మదురై జిల్లా సాత్తమంగలం, తిరుచ్చిరాపల్లి జిల్లా కొట్టపట్టులలోని డెయిరీల్లో రూ.29.93 కోట్లతో ఆటోమేటిక్ మిల్క్ పౌచ్ స్టాకింగ్, కన్వేయర్ సిస్టమ్, మదురై జిల్లా సాత్తమంగలం, తిరుచ్చిరాపల్లి కొట్టపట్టు జిల్లాల్లోని మిల్క్ ప్రాసెసింగ్ కేంద్రాలను రూ.67.62 కోట్లతో ఆటోమేటిక్ పరిశ్రమగా అభివృద్ధి చేసే పనులకు శంకుస్థాపన చేశారు.

విద్యుత్ ఉప కేంద్రాలు.. చెన్నై: విద్యుత్ శక్తి తరఫున రూ.1,970.57 కోట్లతో పలు జిల్లాల్లో ఏర్పాటు చేసిన 38 విద్యుత్తు ఉప కేంద్రాలను సచివాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. 110 ఉప విద్యుత్తు కేంద్రాల్లో సామర్థ్యాన్ని పెంచిన ఉన్నత, హై ఓల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. రథాలు నడిచే వీధులు, డెల్టా సముద్రతీర ప్రాంతాల్లోని ఓవర్‌హెడ్ విద్యుత్తు తీగలను భూగర్భ కేబుళ్లుగా మార్చిన, ఈరోడు జిల్లా బర్గూర్ కొండపైనున్న సుందరిమలై కుగ్రామాన్ని విద్యుదీకరణ చేసిన పనులను, తంజావూర్ జిల్లా తామరన్‌కోట్టైలో నిర్మించిన విద్యుత్తు కార్యాలయ భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

9న తిరుచ్చిలో డీఎంకే మహానాడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే రాష్ట్ర మహానాడు తిరుచ్చిలో మార్చి 9వ తేదీ జరుగనుంది. ఇందుకుగాను ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. తిరుచ్చి-చెన్నై జాతీయ రహదారిలోని సిరుగనూర్ వద్ద జరిగే మహానాడును భారీ ఎత్తున నిర్వహించనున్నారు. సుమారు 200 ఎకరాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంకే మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు సమాచారం. పాల్గొనే వారి కోసం ఆహారం, తాగునీరు, పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. పందిళ్లు వేస్తున్నారు. సుమారు 10 లక్షల మంది పాల్గొంటారని సమాచారం. ఏర్పాట్లను మంత్రి కేఎన్ నెహ్రూ శుక్రవారం పరిశీలించారు.

త్వరలో జౌళి ఉత్పత్తి రెట్టింపు

విద్యాభవనాన్ని ప్రారంభిస్తున్న సి.పి.రాధాకృష్ణన్

టీనగర్, న్యూస్‌టుడే: ఐరోపా దేశాలతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో రాబోయే రెండేళ్లలో దేశ జౌళి ఉత్పత్తి రెండు రెట్లు పెరుగుతుందని ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తెలిపారు. సేలంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో రూ.30 కోట్లతో నిర్మించిన నూతన విద్యాభవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేత కార్మికుల రవాణా కష్టాలు తీర్చేందుకు సేలంలో త్వరలోనే రైల్వే అండర్ పాస్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి గిరిరాజ్ సింగ్, రాష్ట్ర మంత్రి రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మాస్టర్ శార్వరి అంతర్జాతీయ సాహితీ సదస్సు

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు తదితరులు

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన 'మాస్టర్ శార్వరి సాహిత్యం-సమాలోచన' అంతర్జాతీయ సాహితీ సదస్సు శుక్రవారం ముగిసింది. చివరి రోజు నాలుగు విద్యా సమావేశాలు జరిగాయి. సమాపనోత్సవ కార్యక్రమానికి మద్రాసు విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు నేతృత్వం వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర, విశిష్ట అతిథిగా గొల్లపల్లి శ్రీకృష్ణ, గౌరవ అతిథిగా డా.వాసిలి వసంతకుమార్ పాల్గొని శార్వరికి మాస్టర్ అనే పేరు రావడం వెనుక ఉన్న ఆసక్తికరమైన శిర్డీ ప్రయాణ నేపథ్యాన్ని వివరించారు. ఆత్మీయ అతిథి నడింపల్లి తిరుపతి వెంకట ప్రసాద్, డా.జొన్నలగడ్డ వెంకటరమణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్య ఎల్బీ శంకరరావు దంపతులు, డా.నిర్మలా పళనివేలు, కిడాంబి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ఓపీఎస్ పార్టీ మారడం తప్పుడు నిర్ణయం: భారతియార్

విల్లివాక్కం: మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం డీఎంకేలో చేరడం తప్పుడు నిర్ణయమని ఆయన మద్దతుదారుడు నీలగిరి జిల్లా కార్యదర్శి భారతియార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జయలలితకు విశ్వాసపాత్రుడైన ఓపీఎస్ పార్టీ మారడం అన్నాడీఎంకే కార్యకర్తలకే కాక రాష్ట్ర ప్రజలకు కూడా మింగుడు పడలేదన్నారు. ఓపీఎస్ డీఎంకే గూటికి వెళ్లడంతో తాను తమిళగ వెట్రి కళగం(టీవీకే)లో చేరనున్నట్లు, అందుకు చర్చలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఒకట్రెండు రోజుల్లో ఖరారవుతుందని చెప్పారు.

దురదృష్టకరం: శశికళ

సైదాపేట: మాజీ సీఎం ఓపీఎస్ నిర్ణయం దురదృష్టకరమని శశికళ తెలిపారు. ఆమె విడుదల చేసిన ప్రకటనలో.. రాష్ట్రం నుంచి తొలగించాల్సిన దుష్టశక్తి డీఎంకేను మాతృపార్టీగా భావించి అందులో చేరడం సరికాదన్నారు. చాలామంది సీనియర్ నేతలను అన్నాడీఎంకే బయటకు పంపి ఎంజీఆర్, జయలలిత సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ద్రోహుల పతనం తప్పదని పేర్కొన్నారు.

పెంచి పోషించిన పార్టీకే మోసం

సైదాపేట: టీ దుకాణం నడుపుకొంటున్న ఓపీఎస్‌కు గుర్తింపు ఇచ్చి, మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేసింది అన్నాడీఎంకేనే అని ఆ పార్టీ ఐటీ వింగ్ పేర్కొంది. పెంచి పోషించిన పార్టీనే మోసగించి మరో పార్టీకి వెళ్లారని విమర్శించారు.

ద్రోహ చరిత్రను క్షమించరు: గౌతమి

సైదాపేట: ఓపీఎస్ ద్రోహ చరిత్రను ప్రజలు ఎన్నటికీ క్షమించరని ప్రముఖ నటి, అన్నాడీఎంకే నిర్వాహకురాలు గౌతమి తెలిపారు. ఆమె విడుదల చేసిన ప్రకటనలో... జయలలితను కొనియాడిన ఓపీఎస్ ఆమె బాధపెట్టి, వేధించి, అవమానించిన డీఎంకే వద్ద మోకరిల్లారని పేర్కొన్నారు. ఇదంతా పదవి కోసమేనని తెలిపారు.

దుష్టశక్తి తొలగిపోయింది

ట్రిప్లికేన్: అన్నాడీఎంకేను పట్టుకున్న దుష్టశక్తి తొలగిపోయిందంటూ ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఓపీఎస్ డీఎంకేలో చేరడంతో ఆయన సొంత నియోజకవర్గం బోడి బస్టాండులో దేవర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. సాధారణ కార్యకర్తగా ఉన్న ఓపీఎస్‌ను మూడుసార్లు ముఖ్యమంత్రిగా అన్నాడీఎంకే కూర్చోబెట్టిందని, అందుకు విధేయత చూపకుండా డీఎంకేలో చేరారని ఆరోపించారు.

గ్రామీణాభివృద్ధి పథకం కింద కోయంబత్తూర్‌లో శుక్రవారం హస్తకళాకారులకు అందించిన యంత్రాలు, పరికరాలతో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఛైర్మన్ మనోజ్‌కుమార్ **- ట్రిప్లికేన్, న్యూస్‌టుడే**

చెన్నైలోని సచివాలయంలో శుక్రవారం తమిళనాడు క్రీడా విధానం-2026ను విడుదల చేస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం తదితరులు **- సైదాపేట, న్యూస్‌టుడే**

డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి సోదరుడు సాయి సుందర్ వయోధిక కారణాలతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి ముఖ్యమంత్రి స్టాలిన్ నివాళులర్పించారు. వెంట ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ఎమ్మెల్యేలు తాయగం కవి, ప్రభాకరరాజా తదితరులు ఉన్నారు. **- న్యూస్‌టుడే, చెన్నై**

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మొదలియార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మొదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మొదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఆస్పత్రి నుంచి భారతిరాజా డిశ్చార్జి

చెన్నై, న్యూస్‌టుడే: ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్సలు పొందిన దిగ్గజ దర్శకుడు భారతిరాజా డిశ్చార్జయ్యారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా భారతిరాజా గత నెల అమింజికరైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. అక్కడ ఆయనకు చికిత్సలు అందించారు. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడటంతో డిశ్చార్జి చేశారు.

ముస్తఫా ముస్తఫా మార్చి 6న విడుదల

చెన్నై: హాస్య నటుడు సతీశ్, సురేశ్ రవి ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'ముస్తఫా ముస్తఫా'. ప్రవీణ్ శరవణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మానసా చౌదరి, కరుణాకరన్, పుగళ్, ఐశ్వర్య దత్త, లివింగ్‌స్టన్, శామ్స్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ప్రదీప్ మహదేవన్ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 6న విడుదల కానున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. డార్క్ కామెడీ కథాంశంతో రూపొందినట్లు పేర్కొంది.

ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో 9వ సినిమా

చెన్నై: ధనుష్ నటించిన '3' చిత్రం ద్వారా దర్శకురాలిగా తమిళ చిత్రపరిశ్రమకు పరిచయమైన రజనీకాంత్ పెద్ద కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ ప్రస్తుతం కన్నన్ రవి గ్రూప్స్ పతాకంపై రూపొందే 9వ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రానికి యువన్ శంకర్‌రాజా సంగీతం అందించనున్నారు. గతంలో ఆయన 'వై రాజా వై' చిత్రానికి ఐశ్వర్య రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం గమనార్హం. ఇంకా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడించలేదు. ఈ చిత్రానికి 'టెక్స్లా' టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

టైటిల్ టీజర్‌లోని దృశ్యం

పట్టు రైతులకు బహుమతులు

బహుమతి ప్రదానం చేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పట్టు అభివృద్ధిని ప్రోత్సహించేలా 2025-26వ ఏడాదికి గాను 11 మందికి బహుమతులను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రదానం చేశారు. ఉత్తమ పట్టు రైతులుగా తొలి మూడు బహుమతులకు రమేశ్(తిరుప్పూర్), శంకర్(ధర్మపురి), జయంతి(సేలం), ఉత్తమ పట్టుగూళ్ల ఉత్పత్తిదారులుగా తొలి రెండు బహుమతులకు రమేశ్(తిరుప్పూర్), అరుణ్‌కుమార్ (కృష్ణగిరి), ఉత్తమ ఆటోమేటిక్ పట్టు స్పిన్నర్లుగా తొలి మూడు బహుమతులకు కృష్ణగిరి జిల్లాకు చెందిన మహమదు మదీనుల్లా, శేఖర్, ఈరోడు జిల్లాకు చెందిన సుభద్ర, బహుముఖ పట్టు స్పిన్నర్లుగా తొలి మూడు బహుమతులకు ప్రకాశ్(ధర్మపురి), ఎస్.రోజారియో లాజర్(కోయంబత్తూర్), వేదవల్లి(ధర్మపురి)లను ఎంపిక చేశారు. వారికి సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ తొలి బహుమతి కింద రూ.లక్ష, రెండో బహుమతిగా రూ.75వేలు, మూడో బహుమతిగా రూ.50వేలు చొప్పున అందించి ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

కళాశాల విద్యార్థులను పలకరిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ● గాంధీ ఫొటోలను తిలకిస్తున్న సీఎం తదితరులు

కోవైలో స్టాలిన్‌కు ఘన స్వాగతం

ట్రిప్లికేన్, కోయంబత్తూరు, న్యూస్‌టుడే: వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కోయంబత్తూరు టూర్ చేరుకున్న ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఘన స్వాగతం లభించింది. జీవన్మృతురాలైన వెన్నా ఇంటికి స్టాలిన్ వెళ్లి ఆమె తల్లిదండ్రులు కోయంబత్తూర్ కార్పొరేషన్ కౌన్సిలర్, టౌన్ ప్లానింగ్ కమిటీ ఛైర్మన్ సోము, సుకన్యలకు ఓదార్చారు. గాంధీపురంలో రూ.300కోట్లతో నిర్మిస్తున్న లైబ్రరీని పరిశీలించారు. అనంతరం పోత్తనూరు వెళ్లే దారిలో స్టాలిన్‌కు డీఎంకే కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కారు దిగిన స్టాలిన్ కళాశాల విద్యార్థులతో కరచాలనం చేసి కొద్దిసేపు వారితో సంభాషించారు. అనంతరం మహాత్మాగాంధీ స్మారక మందిరానికి వెళ్లి అక్కడి వస్తువులు, ఫొటోలను తిలకించారు.

ద్రావిడ ఉద్యమాన్ని కాపాడే ఏకైక నాయకుడు స్టాలిన్

మంత్రి శివశంకర్

బస్సు సేవలను ప్రారంభిస్తున్న మంత్రి శివశంకర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ద్రావిడ ఉద్యమాన్ని కాపాడే ఏకైక నాయకుడు స్టాలిన్ అని గ్రహించి ఓపీఎస్ డీఎంకేలో చేరారని రవాణాశాఖ మంత్రి శివశంకర్ తెలిపారు. చెన్నై నగరంలో పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఎంటీసీ తరఫున 'చెన్నై ఉలా' పేరిట ఏసీ బస్సులను ఏర్పాటు చేశారు. వాటి సేవలను మంత్రి శివశంకర్ తిరువళ్లికేణి అన్నా స్క్వేర్‌లో శుక్రవారం ప్రారంభించారు. సబర్బన్ రైళ్ల సేవలు రద్దు చేసినప్పుడు రైల్వే తరఫున తమకు సరిగా సమాచారం ఇవ్వలేదన్నారు. ఆ విషయం వార్తాల్లో చూసే ఎంటీసీ తరఫున అదనంగా బస్సు సేవలను పెంచినట్లు తెలిపారు. అసెంబ్లీలో ఆనాడే ముఖ్యమంత్రి స్టాలిన్ చర్యలను ఒ.పన్నీర్‌సెల్వం అభినందించారని చెప్పారు. ద్రావిడ ఉద్యమాన్ని కాపాడే ఏకైక నాయకుడు స్టాలిన్ అని విశ్వసించి ఓపీఎస్ డీఎంకేలో చేరారని పేర్కొన్నారు.

రహదారులు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: రహదారులశాఖ తరఫున రూ.4,813.92 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాటిలో చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూర్, రాణిపేట్టై, తంజావూర్, మయిలాడుతురై, కడలూర్, కళ్లకురిచ్చి, తెన్‌కాశి, తిరునెల్వేలి, తూత్తుకుడి, తిరువారూర్, నాగపట్టినం, సేలం, నామక్కల్, తిరుప్పూర్ జిల్లాల్లో రూ.4,712.55 కోట్లతో చేపట్టిన రోడ్లు, తిరుచ్చిరాపల్లి-కరూర్ జిల్లాల్లో రూ.101.37 కోట్లతో చేపట్టిన పైవంతెన ఉన్నాయి. మయిలాడుతురై జిల్లాలో రూ.113 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న మయిలాడుతురై బైపాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పోలీసుశాఖకు రూ.8,032.35 కోట్లతో చేపట్టిన పనులనూ ప్రారంభించి రూ.1,960.37 కోట్లతో కొత్త ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. సేలం, విరుదునగర్ ప్రభుత్వ మ్యూజియాలకు రూ.17.43 కోట్లతో నిర్మించిన భవనాలను ప్రారంభించి తిరువణ్ణామలై, మామల్లపురంలలో తమిళుల సంస్కృతి మ్యూజియంగా కొత్త నిర్మాణాలు, చెన్నై ప్రభుత్వ మ్యూజియం ప్రాంగణంలో సింధు మైదాన నాగరికత సంస్కృతి హాలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

కాంచీపురం కామాక్షి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో లక్ష్మి, సరస్వతి సమేతంగా భక్తులకు దర్శనమిస్తున్న కామాక్షి అమ్మవారు
- కాంచీపురం, న్యూస్‌టుడే

ముగ్గురు రోగులకు కొత్త జీవితం

సహకరించిన అపోలో ఆసుపత్రులు, సీఎంఆర్ఎల్

అవయవాలు భద్రపర్చిన పెట్టెతో మెట్రో రైలులో ప్రయాణిస్తున్న వైద్యులు, ఇతర సిబ్బంది

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైలు ముగ్గురి ప్రాణాలు కాపాడటంలో అత్యంత కీలకపాత్ర పోషించింది. అత్యవసర పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మార్గదర్శకాల మేరకు మెట్రో సేవల్లో శుక్రవారం కొన్ని సవరణలు చేసింది. అవయవాలు తీసుకొస్తున్న ప్రత్యేక బృందం మదురై నుంచి ఎయిర్ అంబులెన్స్ ద్వారా నగరానికి చేరుకుంది. మెట్రో అధికారులు, స్టేషన్ సిబ్బంది సాయంతో మెట్రో రైల్లో 9 నిమిషాల్లో ఏజీ డీఎంఎస్ మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అవయవాలు గ్రీమ్స్‌రోడ్డులోని అపోలో ఆసుపత్రికి చేరాల్సి ఉండగా అంబులెన్స్‌లో హుటాహుటిన వెళ్లారు. తక్కువ సమయంలో చెన్నై మెట్రో రైలు వారికి తగిన ఏర్పాట్లు చేసింది. సీఎంఆర్ఎల్, తమిళనాడు పోలీసులు, చెన్నై అపోలో ఆసుపత్రుల్లోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం సమన్వయంతో ముగ్గురు రోగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందని అపోలో వర్గాలు పేర్కొన్నాయి. 69 ఏళ్ల వ్యక్తికి ఒక ఊపిరితిత్తి, 34 ఏళ్ల వ్యక్తికి బైలేటరల్ లంగ్, 43 ఏళ్ల వ్యక్తికి గుండె మార్పిడి చికిత్సలు అందించారు.

'ఐఐఏ' వార్షిక సమావేశాలు ప్రారంభం

జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ప్రముఖులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్(ఐఐఏ) మద్రాసు చాప్టర్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ ఆడిట్ రెండు రోజుల వార్షిక సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చెన్నై గిండిలోని హిల్టన్ హోటల్ వేదికగా ప్రారంభమైన కార్యక్రమంలో ఐఐఏ మద్రాసు చాప్టర్ అధ్యక్షురాలు దీపిక సంస్థ సేవలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆడిటర్ పీఆర్ లోకనాథన్, కార్పొరేట్ రంగంలో రాణిస్తున్న సాయివరలక్ష్మి, అంతర్జాతీయ స్నూకర్ క్రీడాకారిణి అనుపమలకు జీవిత సాఫల్య పురస్కారాలు ప్రదానం చేశారు. సుందరం హోం ఫైనాన్స్ సంస్థ డైరెక్టరు లక్ష్మీనారాయణన్, ఐసీఎం మాజీ అధ్యక్షుడు చరణ్‌జ్యోత్ సింగ్ నందా, పాల్‌జిని టెక్నాలజీస్ ఛైర్మన్ కృష్ణ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి గాయత్రి, వీసీ సత్యభామ రంగరాజన్ తదితరులు ప్రసంగించారు.

దుకాణాల నిర్మాణానికి భూమిపూజ

పునాది రాయి అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా ఊత్తుకోట పట్టణ పంచాయతీ కార్యాలయం సమీపంలో రూ.3.59 కోట్ల వ్యయంతో 46 దుకాణాలు నిర్మించనున్నారు. ఇందుకుగాను భూమిపూజ శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ అధ్యక్షతన ఎమ్మెల్యే గోవిందరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పునాది రాయి అందజేసి పనులు ప్రారంభించారు. పంచాయతీ ఉపాధ్యక్షుడు కుమరవేల్, ఈవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గురు మూత్తీశ్వరాలయంలో ఉత్సవాలు ప్రారంభం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ కలెక్టరేట్ వద్ద ఉన్న గురు మూత్తీశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఐదు రోజులుపాటు జరిగే ఉత్సవాల్లో మార్చి 2న తిరుకల్యాణం నిర్వహించనున్నారు.

ఇంటిపెద్దను ఏకమై చంపారు

★ ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకున్న కుమార్తె

★ తండ్రి ఇంట్లోనే భర్తతో రహస్య కాపురం

★ విషయం తెలిసి ఆగ్రహించడంతో కుటుంబీకులంతా కలిసి హత్య

వేలూర్, న్యూస్‌టుడే: కుమార్తె ప్రేమ వివాహాన్ని అంగీకరించని తండ్రిని కుటుంబ సభ్యులంతా కలిసి హతమార్చిన ఘటన వేలూర్‌లో వెలుగుచూసింది. పోలీసుల వివరాల మేరకు.. వేలూర్ జిల్లా వేలూరు నగరం సమీపం అరసమరపేటకు చెందిన యోగనాథన్(63) సత్తువాచ్చారి వద్ద ఉన్న సహకార బ్యాంకులో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఇదిలా ఉండగా బుధవారం యోగనాథన్ మృతి చెందారు. కుటుంబ సభ్యులు గుండెపోటుతో మరణించాడని బంధువులకు చెప్పారు. శరీరంపై గాయాలను గమనించిన బంధువులు అనుమానం ఉందని వేలూర్ సౌత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి తమదైన శైలిలో కుటుంబీకులను విచారించారు. యోగనాథన్ కుమార్తె వినోదిని తండ్రికి తెలియకుండా ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. భర్తను తండ్రి కంటపడనీయకుండా ఇంట్లోనే ఉంచి రహస్యంగా కాపురం చేస్తోంది. ఈ విషయం యోగనాథన్‌కు తప్ప మిగతా కుటుంబ సభ్యులకు తెలుసు. ఇటీవల యోగనాథన్‌కూ తెలియడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఏకమై బుధవారం రాత్రి ఆయనపై దాడి చేసి హతమార్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు మృతుడి భార్య విమలాదేవి, కుమారుడు గోవిందరాజ్, అశ్వత్థామన్, శివదాస్, కుమార్తె వినోదినిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

★ రెండున్నరేళ్ల బాలికపై అత్యాచారం

★ ఆరోగ్యం క్షీణించి మృతి

డీఎంకే యువజన నాయకుడి అరెస్ట్

పెరియనాయగం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లాకు చెందిన ఓ యువతి తిరువణ్ణామలైకి చెందిన యువకుడిని ప్రేమ వివాహం చేసుకుంది. ఈ దంపతులకు రెండున్నరేళ్ల కుమార్తె ఉంది. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు విడిపోయారు. యువతి కమార్తెతో పుట్టింటికి వెళ్లింది. గతేడాది డిసెంబరు 11వ తేదీ కుమార్తెకు మూర్ఛ వచ్చిందని తల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్టు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న తండ్రి.. బాలిక మృతిలో అనుమానం ఉందని అంజెట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ లోగా పోస్టుమార్టం నివేదికలో చిన్నారి శరీరం లోపల గాయాలున్నట్లు తెలిసింది. పోలీసుల దర్యాప్తులో.. భర్త నుంచి విడిపోయిన యువతికి జేసురాజపురం సమీపం కోమ్మేకాడు గ్రామానికి చెందిన డీఎంకే యువజన విభాగ నాయకుడు పెరియనాయగం అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడిందని, ఇంట్లో యువతి లేని సమయంలో అతను చిన్నారిని లైంగికంగా వేధించాడని, దీంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్టు తేలింది. దీంతో పోక్సో చట్టం కింద పెరియనాయగాన్ని అరెస్టు చేశారు. గురువారం కృష్ణగిరి కోర్టులో హాజరుపరచి ధర్మపురి సబ్-జైలుకి తరలించారు.

17ఏళ్ల బాలుడి హత్య

పాఠశాల్లో గొడవలే కారణం

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టి సమీపం శంకరలింగాపురానికి చెందిన తిరుపతి కుమారుడు మదన్‌రాజ్(17) గురువారం రాత్రి స్థానికంగా స్నేహితులతో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన కొందరు దుండగులు మదన్‌రాజ్‌పై కత్తితో దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన బాలుడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మదన్‌రాజ్ మృతిచెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. పాఠశాల విద్యార్థుల మధ్య ఏర్పడిన గొడవల కారణంగా హత్య జరిగినట్లు తెలిసింది.

అనుమానాస్పదంగా మహిళ మృతి

గిండి, న్యూస్‌టుడే: చెన్నై రామాపురానికి చెందిన పుష్ప అనే మహిళ పదేళ్ల క్రితం భర్తతో విడిపోయి కుమార్తెతో జీవిస్తోంది. ఇదిలా ఉండగా గురువారం ఉదయం ఇంటి మేడపై పుష్ప గాయాలతో మృతిచెంది ఉండటాన్ని కుమార్తె చూసింది. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. పుష్పకు బంధువైన మధురవాయల్‌కు చెందిన 34ఏళ్ల వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. బుధవారం రాత్రి అతను పుష్ప ఇంటికి వచ్చి వెళ్లినట్లు అక్కడి సీసీ కెమెరాలో నమోదైంది. అతనిపై అనుమానంతో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి...

టీనగర్: సేలం జిల్లా వీరప్పన్‌పాళయానికి చెందిన పుహళేంది(16), మదియరసన్(16) ఈనెల 16వ తేదీ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెల్లాండి జంక్షన్ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు విద్యార్థులను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మదియరసన్ మరణించాడు. ఈ నేపథ్యంలో మదియరసన్ మృతిలో అనుమానం ఉందని కుటుంబీకులు శుక్రవారం స్థానిక రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. పోలీసులు వారితో చర్చించారు. ప్రమాదానికి సంబంధించి ఇప్పటికే కేసు నమోదు చేశామని తెలిపారు.

క్యాన్సర్‌తో బంగ్లాదేశ్ ఖైదీ...

రెడ్‌హిల్స్: బంగ్లాదేశ్‌కు చెందిన ఇస్లాం జోబుజ్(38) నకిలీ పాస్‌పోర్టు కలిగి ఉండటంతో వీరపాండి పోలీసులు ఇటీవల అరెస్టు చేసి పుళల్ జైల్లో ఉంచారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న అతన్ని ఈనెల 22న జైలు సిబ్బంది చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పుళల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నటి తండ్రి హత్య కేసులో 10మంది అరెస్ట్

అరెస్టయిన నిందితులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సినీ సహాయనటి, వ్యాపారవేత్త అయిన సూర్యనారాయణన్ హత్య కేసులో పోలీసులు 10 మందిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సూర్యనారాయణన్‌ను కొడైకెనాల్‌లోని ఆయన గెస్ట్‌హౌస్‌లో ఇటీవల హత్య చేసిన విషయం తెలిసిందే. నిందితుల కోసం జిల్లా ఎస్పీ స్నేహప్రియ నేతృత్వంలో 50మంది పోలీసులు గాలించారు. ఈ క్రమంలో 10మందిని చెన్నైలో అరెస్ట్ చేశారు. వారిని విచారించగా కీలక విషయాలు తెలిశాయి. అరక్కోణం ప్రాంతానికి చెందిన గిరిజ, ఆమె కుమారుడు కిరణ్ తదితరులు హవాలా డబ్బులు మారుస్తుంటారు. వీరికి కిరణ్ స్నేహితుడు శ్యామ్ సాయంగా ఉన్నాడు. గిరిజ భర్త స్నేహితుడు సూర్యనారాయణన్. ఆయన అనారోగ్యంతో ఉన్నప్పుడు కొన్నిరోజులు గిరిజ ఇంట్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సూర్యనారాయణన్‌కు సొంతమైన బిల్డింగ్ కేసు కోర్టులో విచారణలో ఉండగా తీర్పు ఆయనకు అనుకూలంగా వచ్చింది. ఆ భవనం విలువ రూ.1.50కోట్లు ఉంటుందని సమాచారం. అందుకు సంబంధించిన పత్రాలు చోరీ చేసి తీసుకొస్తే దాని ద్వారా వచ్చే డబ్బులను పంచుకోవచ్చని శ్యామ్‌కు గిరిజ సూచించింది. ఆ ప్రకారం శ్యామ్ మరో నలుగురితో కలిసి కొడైకెనాల్ వెళ్లి సూర్యనారాయణన్‌ని హత్య చేసి గెస్ట్‌హౌస్‌లోని ముఖ్యమైన పత్రాలు, నగలు, నగదు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో నిందితులు శ్యామ్, రంజిత్, గోకుల్‌నాథ్, కిశోర్, కార్తి, విఘ్నేష్, గిరిజ, కిరణ్, అక్షయ్, ఆర్ముగంని గురువారం అరెస్ట్ చేశారు. మహేంద్రన్ అనే వ్యక్తి కోసం గాలిస్తున్నారు. వారి నుంచి కాజేసిన నగలు, ఆస్తి పత్రాలు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

తల్లిదండ్రులు మందలించారని బాలుడి ఆత్మహత్య



దివాకర్
(పాతచిత్రం)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా విరుదాచలం సమీపం పుదువిలంకుళం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బాలమురుగన్ కుమారుడు దివాకర్(13) పెరియవాడిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా బాలుడు గత కొద్ది రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా స్నేహితులతో తిరుగుతున్నట్లు తల్లిదండ్రులకు తెలియడంతో మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన దివాకర్ గురువారం రాత్రి ఇంట్లో నుంచి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం భూవనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాల పక్కన మృతదేహం పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. తల్లిదండ్రులు రైలు ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన మృతదేహం దివాకర్‌దేనని తల్లిదండ్రులు నిర్ధారించారు. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

పోక్సో కేసులో ఉపాధ్యాయుడు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా నాచ్చియార్‌కోవిల్ సమీపం దాగూర్ నల్లాడై వద్ద ప్రభుత్వ ఆది ద్రావిడర్ సంక్షేమ మహోన్నత పాఠశాల ఉంది. ఇందులో ఉపాధ్యాయుడిగా రాజమనోహర్ పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా అతను సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత బాలికలు వారి తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద రాజమనోహర్‌ని అరెస్ట్ చేశారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు...



సునీల్, వరుణ్ ప్రసాద్, విశ్వేష్

అన్నానగర్: చెన్నై వలసరవాక్కం పోలీసులు బుధవారం పోరూర్ రౌండ్ ఠాణా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనాన్ని ఆపి దానిపై ఉన్న వ్యక్తి వద్ద సోదా చేశారు. ఓజీ గంజాయి ప్యాకెట్లు గుర్తించారు. నిందితుడు పళంజూర్‌కు చెందిన సునీల్ అని తెలిసింది. అతనిచ్చిన సమాచారం మేరకు ఇందుకు సంబంధించి కోవూర్‌కు చెందిన వరుణ్ ప్రసాద్, అయ్యప్పన్ తాంగల్‌కు చెందిన విశ్వేష్‌ను అరెస్టు చేశారు. వారి నుంచి 1.5 కిలోల ఓజీ గంజాయి, 3 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గురువారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

బస్సులో యువతితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి...



నిందితుడు రాము

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై ట్రిప్లికేన్ ప్రాంతంలోని ఓ కళాశాలలో డిగ్రీ మూడో ఏడాది చదువుతున్న ఓ యువతి గురువారం కళాశాల వదిలిన తర్వాత బస్సులో ఇంటికి బయల్దేరింది. పల్లవన్ రోడ్డు బస్టాప్‌లో ఎక్కిన ఓ వ్యక్తి యువతి పక్కన కూర్చున్నాడు. కాసేపటి తర్వాత ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. యువతి లేచి వెళ్లడానికి ప్రయత్నించగా అసభ్య పదజాలంతో దూషిస్తూ చెయ్యి పట్టుకొని మెలితిప్పి సీటులో కూర్చోపెట్టాడు. ఆమె గట్టిగా అరవడంతో డ్రైవర్ ట్రిప్లికేన్ పోలీస్ స్టేషన్ వద్ద బస్సుని ఆపాడు. తోటి ప్రయాణికుల సాయంతో నిందితుడిని పోలీసులకు అప్పగించారు. పోలీసుల దర్యాప్తులో అతను మన్నడి ప్రాంతానికి చెందిన రాము అని తెలిసింది. శుక్రవారం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

క్రైం కార్నర్

మనోవేదనతో కూలీ...

గిండి: తూత్తుకుడి ఫాతిమా నగర్‌కు చెందిన కమల్‌రాజ్(33) కూలీ. ఈయనకు భార్య, ఓ కుమార్తె ఉన్నారు. అభిప్రాయబేధాలతో భార్యాభర్తలు ఏడాది క్రితం విడిపోయారు. కుమార్తెతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా గురువారం ఉదయం కమల్‌రాజ్ గదిలోంచి ఎంతసేపయినా బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపు తట్టారు. తీయకపోవడంతో పగులగొట్టి లోనికెళ్లి చూడగా కమల్‌రాజ్ ఫ్యానుకు ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విషవాయువు సోకి ముగ్గురు కార్మికులకు అస్వస్థత

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి మున్సిపాలిటీ పరిధిలోని కచ్చేరి రోడ్డులో తోళ్ల శుద్ధి పరిశ్రమ ఉంది. శుక్రవారం ఇక్కడ విధుల్లో ఉన్న పెరుమాళ్(55), నాగరాజ్(58), మునీర్(52) అనే కార్మికులు రసాయన మిశ్రమంలో నానబెట్టిన చర్మాలను బయటకు తీయడానికి డ్రమ్ము మూత తీశారు. వెంటనే విషవాయువు సోకి ముగ్గురు కార్మికులు స్పృహకోల్పోయారు. వారిని తోటివారు వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

దాడికి పాల్పడిన ముగ్గురు...

అన్నానగర్: చెన్నై పురసైవాక్కంకు చెందిన స్టీఫన్‌రాజ్ దుస్తులు ఇస్త్రీ చేసే పని చేస్తుంటారు. బుధవారం రాత్రి ఈయన పని ముగించుకుని ఇంటికి వెళ్లి భోజనం చేస్తుండగా తెలిసిన వ్యక్తులైన కార్తిక్, అతని తమ్ముడు దివాకర్, వారి స్నేహితుడు వచ్చి ఇంటి బయట దుర్భాషలాడారు. స్టీఫన్‌రాజ్ వారికి నచ్చజెప్పినా వినకుండా దుడ్డుకర్రతో దాడి చేసి హత్యా బెదిరింపులకు పాల్పడి వెళ్లిపోయారు. గాయపడిన స్టీఫన్‌రాజ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం వేప్పేరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులు కేకే నగర్‌కు చెందిన కార్తిక్, దివాకర్, కీల్పాక్కంకు చెందిన నిరంజన్‌ను గురువారం అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

రైల్లో మత్తుమాత్రలు తరలిస్తున్న నలుగురు...

తిరుత్తణి: ముంబయి నుంచి తిరుత్తణి మీదుగా చెన్నైకి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో మత్తుమాత్రలు తరలిస్తున్నట్లు తిరువళ్లూర్ జిల్లా ఎస్పీ వివేకానంద శుక్లాకు గురువారం రాత్రి సమాచారం అందింది. ఆయన ఆదేశాలతో పోలీసులు తిరుత్తణి రైల్వే స్టేషన్‌లో ఆగిన ముంబయి-చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలులో సోదాలు చేపట్టారు. ఓ బోగీలో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తుల బ్యాగులు పరిశీలించి 3వేల మత్తుమాత్రలు స్వాధీనం చేసుకున్నారు. చెన్నైకి చెందిన అబ్దుల్ రహీమ్(24), సయ్యద్ యాసిన్(30), రఫుద్దీన్(19), సతీష్‌కుమార్(24)ను అరెస్టు చేశారు.

మత్తుపదార్థాల విక్రేత...

గిండి: చెన్నై సెవన్‌వెల్స్ పోలీసులు గురువారం భాష్యకారుల ప్రాంతంలో అనుమానాస్పదంగా నిల్చున్న వ్యక్తి వద్ద తనిఖీలు చేశారు. పేస్టురూపంలో ఉన్న 485గ్రాముల ఓపియం మత్తుపదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరచి శుక్రవారం జైలుకు తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు తిరుపతి

శనివారం ఫిబ్రవరి 28, 2026

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి.

పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరంగా ఉంచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తి నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థుల అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఘనంగా సైన్స్ పోటీలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో శుక్రవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, డ్రామా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మదనపల్లి, చిత్తూరుకు చెందిన కళాశాలల విద్యార్థులు బహుమతులు పొందారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ చెంద్రాయుడు, ఆ శాఖ డైరెక్టర్ ఆచార్య మురళీధర్, కోఆర్డినేటర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లెదుటే అగ్గి.. బండొచ్చేలోగా బుగ్గి

➤ కొరగాని విపత్తులు, ప్రతిస్పందన శాఖ సేవలు ➤ నూతన కేంద్రాలు, సిబ్బంది నియామకం ఏదీ?

- గతేడాది అక్టోబరులో ఏర్పేడు మండలం రాజులపాలెం సమీపంలోని అల్యూమినియం పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శ్రీకాళహస్తి నుంచి శకటం వచ్చినా దాని సామర్థ్యం సరిపోలేదు. తిరుపతి నుంచి వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది.
- వేసవిలో శేషాచలం అడవుల్లో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న నిప్పురవ్వ అభయారణ్యంలోని అరుదైన ఔషధ మొక్కలు, జంతుజాలాన్ని తుడిచిపెట్టేస్తున్నాయి. ఒకానొక సమయంలో ఇవి తిరుమల కొండల వరకూ వ్యాపిస్తున్నాయి. అతికష్టంపై వీటిని అదుపుచేయాల్సి వస్తోంది.
- 2022 సెప్టెంబరులో చిత్తూరు నగరంలోని రంగాచారి వీధిలోని పేపర్ ప్లేట్ల పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. భారీ అగ్నికీలలతో సిబ్బంది లోపలకు వెళ్లలేకపోయారు.

ఈనాడు- చిత్తూరు, న్యూస్‌టుడే, బృందం: వేసవి వచ్చిందంటేచాలు అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. ప్రమాదాల గురించి ఏసమయంలో ఎక్కడి నుంచి ఫోన్ వస్తుందో.. ఆలోపే ఎంత నష్టం జరుగుతుందోనన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. మారుమూల గ్రామాల సంగతి పక్కనపెడితే మండల కేంద్రాల్లోనూ వాహనాలు వచ్చేలోపు పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని శకటాలు, కేంద్రాలు మంజూరుచేసి సిబ్బందిని నియమించాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో ఉంది.

తిరుపతిలో భారీ వాహనమున్నా

నగరంలో పెద్దఎత్తున నివాస, వాణిజ్య భవనాలున్నాయి. 154 అడుగుల ఎత్తువరకు నీటిని వెదజల్లే బ్రాంటో స్కై లిఫ్ట్ శకటం 2022లో అందుబాటులోకి తెచ్చారు. టెలిస్కోపిక్ ఎక్స్‌టెన్షన్ ల్యాండర్ పనిచేయక ఏడాదిగా మూలన పడింది. గతనెలలో రూ.64.15 లక్షలు మంజూరు చేసినా కదలిక లేదు. చంద్రగిరి నియోజకవర్గం మొత్తానికి పాకాలలో కేంద్రం ఉంది. అటూఇటూ రైల్వే గేట్లు దాటుకుని రావాల్సి ఉండటంతో పొరపాటున గేటుపడితే ఆలోగా ఆస్తి బుగ్గిపాలే.

ఏర్పేడులో ఒకటుంటే వెసులుబాటు

శ్రీకాళహస్తి నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. అక్కడొక్కటే అగ్నిమాపక కేంద్రం ఉంది. ఎక్కడ ప్రమాదం జరిగినా దీనిపైనా ఆధారపడాల్సిందే. పరిశ్రమల్లో అనుకోని ఘటనలు సంభవిస్తే రూ.కోట్లలో నష్టం వాటిల్లుతోంది. ఏర్పేడులోనూ కేంద్రం ఉంటే కొంతవరకు ఇక్కట్లు తప్పుతాయి. సత్యవేడు నియోజకవర్గంలోనూ మరొకటి మంజూరు చేయాలి.

చిత్తూరులో 59.. తిరుపతిలో 74 ఖాళీలు

తిరుపతి జిల్లాలో 198 పోస్టులు మంజూరు కాగా 74 ఖాళీలున్నాయి. ఇందులో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే ఫైర్‌మెన్ పోస్టులే ఎక్కువగా ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 113 పోస్టులకుగాను 59 ఖాళీలున్నాయి. ఉదాహరణకు సత్యవేడు కేంద్రంలో 9 మందికిగాను ముగ్గురే విధుల్లో ఉన్నారు. మిగిలిన ఆరు పోస్టులూ ఫైర్‌మెన్‌లే కావడం గమనార్హం.

పట్టణాల్లో చిన్నవి ఉంటే

తిరుపతి, చిత్తూరు నగరాలతోపాటు పుత్తూరు, నగరి, వెంకటగిరి, శ్రీకాళహస్తి పట్టణాల్లో వీధులు ఇరుకుగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి ఉండదు. ఇక్కడ చిన్న శకటాలను అందుబాటులోకి తెస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

యాదమరి మండలం మోర్దానపల్లె సమీపంలో అమరరాజా పరిశ్రమలో మూడేళ్ల కిందట భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పట్లో చిత్తూరు, పలమనేరు సిబ్బంది మంటలు అదుపు చేయడానికి యత్నించినా మూడున్నర గంటలపాటు పరిస్థితి అలానే ఉంది. భోజన విరామం కోసం ఉద్యోగులు బయటకు రావడంతో అప్పట్లో పెనుప్రమాదమే తప్పింది.

ఐఐటీలో.. డెకాయిట్

☛ ఘనంగా టెక్నో.. కల్చరల్ ఫెస్ట్

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏడాదికో పర్యాయం నిర్వహించే సాంకేతిక పండుగ (టెక్నో ఫెస్ట్) తిరుపతి ఐఐటీలో శుక్రవారం ఘనంగా

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ నృత్యం

సందడి చేస్తున్న యువతరం

ప్రారంభమైంది. ప్రధానంగా నూతన ఒరవడి సృష్టించిన ప్రయోగాలు, సాంకేతిక క్రీడ, సర్‌గామ్, మర్డర్ మిస్టరీస్, కథలు, రచనలు తదితర వంటి విభాగాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు కార్యక్రమాలను ప్రొఫెసర్ శశిధర్ గుమ్మా ప్రారంభించారు. రాత్రి ఈవెంట్‌లో 'డెకాయిట్' చిత్ర హీరో హీరోయిన్‌లు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ తమదైన జోష్‌తో ఆకట్టుకున్నారు. చలన చిత్రంలోని పాటను ఆవిష్కరించడంతో విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో ప్రాంగణం మార్మోగింది.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 62,074 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.21 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 12 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. మెట్టు మార్గంలోని భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

రూ.5,400 కోట్లతో తితిదే బడ్జెట్

నేడు ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల : తితిదే ధర్మకర్తల మండలి సమావేశం శనివారం జరగనుంది. తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతన సభ్యులు వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. సుమారు రూ.5,400 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌ను ఆమోదించనున్నారు. అనంతరం దాదాపు 87 అంశాలతో తితిదేలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించనున్నారు.

చర్చించనున్న ప్రధానాంశాలు

- తిరుమలలో తితిదే-రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో అదనపు అన్నదాన భవనాన్ని అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించడంపై చర్చించనున్నారు.
- ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల పంపిణీ.
- తితిదే విద్యాసంస్థల్లో ప్రమాణాల పెంపుకోసం రూ.116 కోట్లు వెచ్చించడం.. డిజిటల్ క్లాస్‌లు, అత్యాధునిక సాంకేతికత, సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం.
- పేరూరులోని శ్రీవకుళ మాత ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసేలా గోవింద అక్షరమాల కార్యక్రమం ప్రారంభించడం.
- ఆర్మీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తితిదేలో భద్రతా సిబ్బంది నియామకం.
- అలిపిరి తనిఖీ కేంద్రంలో లగేజీ తనిఖీ కోసం ఎక్స్‌రే బ్యాగేజ్ పరికరాల ఏర్పాటు. తితిదే పరిధిలోని 51 మంది అర్చకులకు పదోన్నతి.
- ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా కానుకల చెల్లింపును డిజిటలైజేషన్ చేస్తూ శ్రీవారి ముడుపు పత్రాలను అందుబాటులోకి తీసుకురావడం. దీంతోపాటు పలు అంశాలు టేబుల్ అజెండాగా చేర్చి చర్చించే అవకాశాలు ఉన్నాయి.

వెళ్లిపోతూ.. వెతలు మిగుల్చుతూ..!

☛ తిరుమలలో తరచూ భక్తుల అదృశ్యం

జిల్లాలో నమోదైన కేసుల వివరాలు ఇలా

సంవత్సరం	నమోదైనవి	గుర్తించినవి	పెండింగ్
2023	774	713	61
2024	886	820	66
2025	909	866	43
2026 (ఇప్పటి వరకు)	126	77	49

వెంకన్నను దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. అయితే వారిలో కొందరు తమ కుటుంబ సభ్యుల నుంచి తప్పిపోవడం పరిపాటిగా మారింది. సగటున రోజుకు రెండు అదృశ్యం కేసులు నమోదవుతుండగా ఇతర కేసులు కలిపి జిల్లాలో 219 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, తిరుపతి(నేరవిభాగం)**

కొందరి వివరాలు పరిశీలిస్తే

మహారాష్ట్రకు చెందిన కుటుంబం తిరుమల నుంచి తిరిగి వెళ్లే క్రమంలో వారిలో ఓ వృద్ధుడు తప్పిపోయారు. ఇక్కడి భాష రాక.. చెప్పేది ఇక్కడి వారికి అర్థం కాక.. నేంద్రగుంట వరకు నడుచుకుంటూ వెళ్లిపోయారు. పత్రికా ప్రకటనలో ఆ వ్యక్తి ఫొటో చూసిన వ్యక్తి సంబంధిత నంబరుకు సమాచారం ఇవ్వడంతో.. పోలీసులు వచ్చి తీసుకెళ్లారు. ఇలా తిరుమలలో తప్పిపోయే వారిని పరిశీలిస్తే వృద్ధులే అధికంగా ఉంటున్నారు. కుటుంబం సభ్యులు చేసేది లేక ఫిర్యాదు ఇచ్చి వెళ్తున్నారు.

యువత ట్రేస్‌కు ఆపరేషన్

పెద్దల సమ్మతి లేకుండా కొందరు ప్రేమించుకొని ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు. ఆలయాల్లో పెళ్లి చేసుకుని తిరిగి ఇంటికి వస్తున్నారు. ఇలా వెళ్లేవారు 40 శాతం ఉంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి వాటిని పరిష్కరించడానికి ఆపరేషన్ ట్రేస్‌ను ప్రవేశపెట్టింది. స్టేషన్లవారీగా ఎప్పటికప్పుడు అదృశ్యం కేసులపై నిఘా పెట్టింది.

95 శాతం కేసుల ఛేదన

అదృశ్యం కేసులు నమోదు కాగానే జాప్యం లేకుండా ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేస్తాయి. సాంకేతిక సహకారం, సీసీ కెమెరాలు పరిశీలిస్తూ ఆచూకీ కనుక్కొంటున్నాం. అవసరమైతే ఇతర శాఖలు, పక్క జిల్లా పోలీసుల తోడ్పాటుతో కేసులు పరిష్కరిస్తున్నాం.
- భక్తవత్సలం, డీఎస్పీ, తిరుపతి

కిసాన్ డ్రోన్‌లు ఎగిరొస్తాయ్

☛ ప్రత్యేక యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న 4,423 మంది రైతులు

రాయితీతో సరఫరా

- జిల్లాలో రైతు సంఘాలకు 2024-25, 2025-26 సంవత్సరానికి సంబంధించి 80 శాతం రాయితీతో సరఫరా చేశారు. జిల్లాకు ప్రభుత్వం 38 కేటాయించింది. వీటితో పాటు మరో 10 మంది ప్రైవేటుగా సేవల్ని అందిస్తున్నాయి.
- ఇప్పటి వరకు 487 గంటల్లో 4,523 ఎకరాల్లో రైతులు మందులు పిచికారీ చేయించారు.
- ఎకరానికి కనిష్ఠంగా రూ.300, గరిష్ఠంగా రూ.400 వసూలు చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించి శాస్త్రీయంగా మందుల పిచికారీ చేసేందుకు కిసాన్ డ్రోన్‌లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. ప్రజారవాణా వ్యవస్థలో ర్యాపిడో తరహాలో బుక్ చేసుకుంటే పొలం వద్దకే కిసాన్ డ్రోన్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొబైల్ నుంచే సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. సాధారణ స్ప్రేయర్లతో పురుగుమందులు పిచికారీ చేయడం వల్ల రైతులు కొన్ని సందర్భాల్లో అనారోగ్యం పాలవుతున్నారు. దీన్ని నివారించడానికి తక్కువ ఖర్చు, సమయంతో డ్రోన్ సేవలు అందుబాటులోకి తెచ్చారు.

ఇలా నమోదు చేసుకోవాలి

ప్లేస్టోర్‌లోకి వెళ్లి కిసాన్ డ్రోన్‌మార్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పేరు నమోదు చేసుకోవాలి. ఫోన్ నెంబరు ద్వారా లాగిన్ అయితే ఓటీపీ వస్తుంది. దీనిఆధారంగా సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దగ్గరలో ఉన్న డ్రోన్ వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఏ సయయంలో ఏ పొలం వద్దకు రావాలి. ఎన్ని ఎకరాల్లో మందులు పిచికారీ చేయాలి అనే వివరాలను నమోదు చేసుకోవాలి. దీని ఆధారంగా పొలం వద్దకు వచ్చి మందులు పిచికారీ చేస్తారు.

భవిష్యత్తులో పూర్తిస్థాయిలో వినియోగం

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 4,423 మంది రైతులు కిసాన్ డ్రోన్‌మార్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో 129 మంది డ్రోన్ సేవల కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకు 181 ఎకరాల్లో పిచికారీ పూర్తిచేశాం. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో డ్రోన్‌లతోనే మందుల పిచికారీ జరుగుతుంది.
- ప్రసాదరావు, జిల్లా వ్యవసాయాధికారి

మేనకూరుకు పరిశ్రమ కళ

☛ లిథియం బ్యాటరీల తయారీకి ఏపీఐఐసీ భూముల పరిశీలన

☛ రూ.1,366 కోట్ల పెట్టుబడులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మేనకూరు పారిశ్రామికవాడలో ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ కొత్తగా లిథియం బ్యాటరీ తయారీ పరిశ్రమను నెలకొల్పేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకుగాను ప్రభుత్వం 21 ఎకరాలు కేటాయించనుంది. రూ.1,366 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ పరిశ్రమలో ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్లు, స్కూటర్లు, ఇ-సైకిళ్లు, సౌరదీపాలకు చెందిన వివిధ సామర్థ్యం కలిగిన బ్యాటరీలు తయారు చేయనున్నారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా..

భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, పరికరాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇందుకు అవసరమైన లిథియం బ్యాటరీల తయారీపై ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. రాష్ట్రంలో కొత్త యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారం తెలపడంతో మేనకూరు పారిశ్రామికవాడలో భూములు కేటాయించడానికి ఏపీఐఐసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

500 మందికి ఉపాధి

ఈ పరిశ్రమ పూర్తయితే ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఎనర్జీ రంగాల్లో ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన 500 మంది యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. మేనకూరు కేంద్రంగా మూడు పీసీబీ పరిశ్రమలు, రెండు సౌర పలకల తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండటం తెలిసిందే. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంతో పరిశ్రమలు వరుస కడుతున్నాయి.

కరిగిపోతున్న కశిం కాలువ

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమి కనబడితే అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. కోట్ల విలువైన భూముల్ని కాజేస్తున్నారు. తిరుపతి గ్రామీణ మండలం గొల్లపల్లి సమీపంలో రూ.కోట్ల విలువైన భూమిని కాజేస్తున్నారు. గ్రామం నుంచి చిగురువాడ అనుసంధాన రోడ్డు పక్కన సర్వే నం. 217, 218, 219లో కశింకాలువ ఉంది. దీనిద్వారా గతంలో చిగురువాడ పొలాలకు సాగునీరు అందేది. కాలక్రమేణా చెరువుల నుంచి నీళ్లు రాకపోవడంతో

గొల్లపల్లి సమీపంలో చదును చేసిన కాలువ

పక్కనే ఉన్న పొలాల యజమానులు కాలువను పూడ్చేసి పొలంలో కలిపేసుకుంటున్నారు. మరోవైపు స్థిరాస్థి వ్యాపారం జోరందుకుని అంకణం రూ.70వేలు పలుకుతోంది. ఈ లెక్కన కాలువ పోరంబోకు విలువ రూ.5 కోట్లు ఉంటుంది. సచివాలయానికి కూతవేటు దూరంలో ఆక్రమిస్తున్నా అధికారులు మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.

- 'కాలువ ఆక్రమణ నా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి పరిశీలించి ఆక్రమణ జరిగి ఉంటే చర్యలు తీసుకుంటాం'
- జనార్దనరాజు, తహసీల్దార్

1,965 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు 804 మంది విద్యార్థులకుగాను 725 మంది హాజరయ్యారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జరిగిన ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 1,342 మందికి మందికి 1,240 మంది విద్యార్థులు హాజరయ్యారు.

104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్‌ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

స్వచ్ఛతకు ఏడు నక్షత్రాలే లక్ష్యం

☛ జాతీయస్థాయి పోటీలకు సన్నద్ధం

తిరుపతి (నగరపాలిక) : నగరపాలకసంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్-2026 పోటీలకు సిద్ధమవుతోంది. సన్నద్ధతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలు శుక్రవారం తిరుపతికి చేరుకున్నాయి. జాతీయస్థాయిలో ఇప్పటి వరకు 11 నగరాలు మాత్రమే సాధించిన 7 స్టార్ రేటింగ్ కోసం ఈసారి గట్టిగా కృషి చేస్తున్నారు. చెత్తసేకరణ, సంపద సృష్టి, బహిరంగ మలమూత్ర విసర్జన నియంత్రణ, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం వంటివి పరిగణలోకి తీసుకొని ర్యాంకులు ప్రకటిస్తారు.

తిరుపతిలో చెత్త నిల్వ కేంద్రాలను సెల్ఫీ పాయింట్‌గా మార్చిన దృశ్యం

అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా

స్వచ్ఛభారత్ తరహాలో స్వచ్ఛ సెహర్ జోడీ కార్యక్రమాన్ని రూపొందించారు. ర్యాంకులు పొందిన వాటిని చూసి మిగతావి పురోగతి చెందడం లక్ష్యం. అందులో భాగంగా తిరుపతిని కుప్పం, మడకశిర, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురంతో అనుసంధానం చేశారు.

చెత్త వద్ద సెల్ఫీ పాయింట్లు

- డంపింగ్ ప్రాంతాలను సెల్ఫీ పాయింట్లుగా మార్చుతున్నారు. చెత్త వేస్తున్న ప్రదేశాలను శుభ్రపరిచి అక్కడ అందమైన బొమ్మలు ఏర్పాటు చేసి సెల్ఫీ పాయింట్లుగా చేస్తున్నారు. వైకుంఠపురం, ప్రకాశం పార్కు, టౌన్‌క్లబ్‌తో సహా నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా చర్యలు చేపట్టారు.
- రాజన్న పార్కును వేస్ట్ టు ఆర్ట్స్ పార్కుగా మారుస్తున్నారు. పనికి రాని టైర్లు, సీసాలతో చిన్నపిల్లల ఆట వస్తువులు, ఇనుప వ్యర్థాల నుంచి వివిధ ఆకృతులు తయారు చేసి పార్కులో ఏర్పాటు చేయనున్నారు.

రైతుకు దన్నుగా ప్రమాదానికి దూరంగా

ప్రాజెక్టు నమూనాతో విద్యార్థులు

రైతులు ఎండనక వాననక కష్టపడి పండించిన పంట జంతువుల బారిన పడి నష్టపోతుంటారు. అనధికారికంగా విద్యుత్తు కంచెలు ఏర్పాటు చేయడంతో మూగజీవాలతో పాటు, రైతులు, మనుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి పరిష్కారంగా చిత్తూరు జిల్లా నింద్ర చవరంబాకం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు డి.మనోజ్, టి.అభినయ్ తమ చిట్టిబుర్రలకు పదును పెట్టారు. తీగలతో ఏర్పాటు చేసిన కంచెకు ఖాళీ ప్లాస్టిక్ సీసాలలో రాళ్లు వేసి, మువ్వలు, గిలకలు వంటివి కట్టారు. గాలికి లేదా ఏదైనా జంతువు ఈ కంచెను తాకగానే అవి కదిలి ధ్వని వచ్చేలా చేయడంతో జంతువులు పంట జోలికి రాకుండా దూరంగా వెళ్లిపోతాయి. మరోవైపు చెట్టు లేదా కర్రకు అద్దాలు వేలాడదీసి వాటిపై టార్చిలైటు నుంచి వచ్చే కాంతి పడేలా ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కె26 పేరున రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి ఎంపిక చేసిన 30 ఆవిష్కరణలను విజయవాడ గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో శుక్రవారం ప్రదర్శించారు. మన విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.
- న్యూస్‌టుడే, నింద్ర

(c) eenadu

కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నేతలు

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

తిరుపతి(కలెక్టరేట్) న్యూస్‌టుడే: అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చామన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు రేవతి, సెల్వి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్య పనులు పట్టాలెక్కించండి

తిరుపతి(కలెక్టరేట్) న్యూస్‌టుడే: జిల్లాలో ప్రాధాన్యం ఉన్న పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, తుడా, మున్సిపల్ కార్పొరేషన్, గ్రేటర్ జాతీయ రహదారులు, తదితర శాఖలకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ పనుల వివరాలు ప్రభుత్వానికి పంపాలన్నారు. జాయింట్ కలెక్టర్ గోవిందరావు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, డీఆర్వో నరసింహులు, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

ఈ ఏడాదైనా తీపి మిగిల్చేనా..?

మామిడి బోర్డు ఏర్పాటుతోనే రైతుల కల సాకారం

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట మామిడి. సుమారు 1.40 హెక్టార్లలో సాగవుతోంది. రెండేళ్లుగా మామిడి రైతును ప్రభుత్వం ఆదుకోవడం మినహా గుజ్జు పరిశ్రమల నుంచి ఆశించిన మేర ధరలు లభించడం లేదు. గుజ్జు కంపెనీలను ఏటా ప్రాధేయపడే బదులు మామిడి బోర్డు ఏర్పాటుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవచూపి పెండింగ్‌లో ఉన్న దస్త్రం బూజుదులపాల్సి ఉంది.

విస్తీర్ణం ఇలా..

రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షల హెక్టార్లలో మామిడి సాగు ఉండగా... ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కడప, ఒంగోలు, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నూజివీడు, ఏలూరు, అనంతపురం, విజయనగరం జిల్లాల్లో సాగు అధికం. అందులోనూ ఒక్క చిత్తూరు జిల్లాలోనే 1,18,975 హెక్టార్లు సాగు చేస్తున్నారు. ఏటా 15,52,637 టన్నులు పండిస్తున్నారు. హెక్టారుకు సగటున 13 మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయి. ఈ నేపథ్యంలో ఒక్క తోతాపురి మాత్రమే ఏటా 5.50లక్షల టన్నులు దిగుబడి ఉంటోంది.

ఎగుమతులకు అవకాశం..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి ఎగుమతులకు గతంలో తిరుచానూరు మార్కెట్ యార్డులో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ సదుపాయం ఏర్పాటు చేశారు. ఏటా ఇక్కడ నుంచి 5 వేల టన్నుల వరకు బంగినపల్లి మామిడి కాయలు ప్రాసెస్ చేసి యూరప్, మధ్య ప్రాచ్య దేశాలకు పంపుతున్నారు. దీనికి తోడు జిల్లాలో గుజ్జు పరిశ్రమల నుంచి తయారు చేసిన గుజ్జును యూకే, యూఎస్ఏ, జపాన్, జర్మనీ, సింగపూర్, అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెన్నై, బెంగళూరులలో అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలోనే ఉండడంతో ఎగుమతులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది.

ప్రభుత్వానికి నివేదించారు..

జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన మామిడికి బోర్డు ఏర్పాటు చేయడంతో రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గతంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసి చిత్తూరులో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ సుమిత్‌కుమార్ అందుకు సంబంధించిన నివేదికను నిరుడు జులైలోనే ప్రభుత్వానికి నివేదించారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని దీన్ని చట్టసభల్లో ప్రస్తావిస్తే రైతు సమస్యలు గట్టెక్కుతాయి.

ఇష్టారాజ్యం

గతంలో తోతాపురి పతనం అయిన సందర్భంలో అప్పటి తెదేపా ప్రభుత్వం టన్నుకు రూ.2,500, నిరుడు రూ.4వేలు అందించింది. జిల్లాలోని 42 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా వాటి యాజమాన్యాలు సీజన్‌లో సిండికేట్‌గా మారి రైతులు శ్రమను దోచేస్తున్నారు. ఒక్కో గుజ్జు పరిశ్రమ కూడా నిరుడు రైతులకు ప్రభుత్వం నిర్ణయం మేరకు తోతాపురికి టన్నుకు రూ.8వేలు చెల్లించలేదు. ఒక్కో పరిశ్రమ ఒక్కో ధర చెల్లించి చేతులు దులుపుకున్నారు. దీనిపై కలెక్టర్లు పలుమార్లు గుజ్జు పరిశ్రమల యజమానులతో సమావేశాలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని చెప్పినా ప్రయోజనం లేదు.

పోటీలకు సిద్ధమంటూ మహిళా ఉద్యోగుల సంకేతం

క్రీడలతోనే మానసిక.. శారీరక ఉల్లాసం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు పర్యవేక్షణలో ఎస్వీ వైద్య కళాశాల మైదానంలో క్రీడా పోటీలను రుయా ఎంఎస్ డాక్టర్ రాధ, ఎస్వీఎంసీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. టగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, జావెలిన్ త్రో తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధమ్మ, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర, నగర అధ్యక్షుడు లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

భూ ఆక్రమణలపై విచారణ ముమ్మరం

సమగ్ర నివేదిక సమర్పించనున్న తిరుపతి జేసీ

ఈనాడు డిజిటల్, తిరుపతి : బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములు ఆక్రమించారన్న ఆరోపణలపై విచారణను తిరుపతి జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో.. సమగ్ర విచారణ కోసం జేసీ గోవిందరావును విచారణాధికారిగా నియమిస్తూ.. కలెక్టర్ డా.వెంకటేశ్వర్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈ కేసును తహసీల్దార్ స్థాయి అధికారి పరిశీలించగా.. ఇప్పుడు ప్రభుత్వం సీనియర్ అధికారి ద్వారా నివేదిక కోరింది. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి నోటీసులు జారీచేసి, వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు పరిశీలించిన అనంతరం రెండు నుంచి మూడు వారాల్లో పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

అసలేం జరిగిందంటే..

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 687/1, 687/2, 687/2, 687/4, 688/2, 689/1, 689/2, 689/3లలో సుమారు 11.71 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎస్పీ తల్లి బి.నాగమ్మ ఆక్రమించారని ఆరోపణలు వచ్చాయి. రోడ్లు, ఆటవీ బఫర్ జోన్లు, కుంటలు, డీకేటీ భూములను కలుపుకొని పదేళ్లుగా అక్కడ మామిడి తోటలు సాగు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై స్థానిక రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే తహసీల్దార్ నోటీసులు జారీచేయగా.. స్థానికులు హైకోర్టును ఆశ్రయించడంతో ఈ భూ వివాదం రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది. జేసీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి.

శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి

ఉద్యోగము నుండి తొలగింపు నోటీసు

Rc.No.2663/E3/2023 Dt : 25-02-2026

సూపరింటెండెంట్, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి వారి పరిపాలన పరిధిలో శ్రీమతి చందన శిలస్రా 19.07.2018 తారీఖున జూనియర్ సహాయకులుగా కారుణ్య ప్రాతిపదిక ద్వారా నియమింపబడ్డారు. తేదీ: 03.12.2024 నుండి ముందస్తుగా ఎటువంటి శెలవు మంజూరు అనుమతి పొందకుండా మరియు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయినందున FR18A రూల్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms No. 127 GAD, తేదీ 15.09.2017 ప్రకారము ఆమె తనకు తానే విధులకు రాజీనామా చేసినట్లుగా భావించడమైనది. వీరి గైర్హాజరు వలన పరిపాలన కార్యక్రమములకు అసౌకర్యము కారణముగా విధుల నుండి తొలగించుటకు ప్రాథమికముగా నిర్ణయించడమైనది. ఈ మేరకు వారిని ఎందుకు సర్వీసు నుండి తొలగించవలదో వివరించుకొనుటకు నోటీసును శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి నోటీసు బోర్డు నందు ఉంచబడినది.

తేదీ 09.03.2026లోగా స్వయముగా సూపరింటెండెంట్, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి వారిని కలిసి ఏదైనా విన్నపములు, విజ్ఞాపనలు లిఖిత పూర్వకముగా సమర్పించుకొనుటకు అనుమతించడమైనది. లేని ఎడల వారిని ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి సర్వీసు నుంచి తొలగించబడును.

SUPERINTENDENT, S.V.R.R. Govt. Gen. Hospital, TIRUPATI.

తిరుచ్చిపై పద్మావతీ అమ్మవారు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు పద్మావతీ అమ్మవారు శుక్రవారం తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి అలంకార శోభితురాలైన అమ్మవారు వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవలో సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, ఏవీఎస్వో రాధాకృష్ణ, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

తిరుపతి(కలెక్టరేట్) న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను మార్చి 1న ఆదివారం కావడంతో 28వ తేదీ పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా పరిధిలో 2,64,041 పింఛన్ల లబ్ధిదారులకు పంపిణీ కోసం రూ.113.85 కోట్లు మంజూరు చేసినట్లు డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తెలిపారు. ఏ కారణం వల్లైనా లబ్ధిదారు పింఛను అందుకోలేని పరిస్థితుల్లో మార్చి 2న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల సమయంలో గ్రామ సచివాలయాల్లో పింఛను పొందే అవకాశం ఉందన్నారు.

నేడు జాతీయ సైన్సు దినోత్సవం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్ శుక్రవారం తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఆదేశానుసారం కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతుండటంతో ప్రత్యేక కార్యక్రమాలపై స్పష్టత లేదు.

బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా కానిస్టేబుల్

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: అమరావతిలో జరిగిన ఆల్‌ఇండియా సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ పోటీల్లో ఏపీ ఎర్రచందనం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ రాఘవులు బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డు అందుకున్నారు. ఆయన టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ 141 సాధించారు. డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా చేతుల మీదుగా బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, అదనపు ఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు ఆయన్ను అభినందించారు.

డీజీపీ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న కానిస్టేబుల్ రాఘవులు

సమయానికి ఛార్జ్‌షీట్లు దాఖలు చేయండి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పెండింగ్ కేసులు వేగంగా దర్యాప్తు చేసి సమయానికి ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు గురించి ఆరా తీశారు. మహిళలు, బాలలపై జరుగుతున్న నేరాలపై అలసత్వం వద్దని చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల నేరాలు, సంఘవిద్రోహ చర్యలను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. గంజాయి నియంత్రణకు అవసరమైతే కఠిన చట్టాలు ప్రయోగించాలని సూచించారు. రోజూ డీఎస్పీల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరగాలని, రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి బీట్ కానిస్టేబుల్ వ్యవస్థను బలోపేతం చేయాలని.. నైట్ బీట్‌పై పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, శ్రీకాళహస్తి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా విధులు నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, రామకృష్ణ, నాగభూషణరావు, శ్రీనివాసులు, ఎస్బీ డీఎస్పీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సుబ్బరాయుడు

మే 4న ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మే 4న ఎడ్‌సెట్- 2026 ప్రవేశ పరీక్ష జరుగుతుందని విద్యాశాఖ ఆచార్యులు శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు మార్చి 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అపరాధ రుసుంతో ఏప్రిల్ 4 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

మార్చిలో తిరుమలలో విశేష పర్వదినాలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో వచ్చేనెలలో పలు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. మార్చి 2న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సమాప్తి, 3న కుమారధార తీర్థ ముక్కోటి, చంద్రగ్రహణం కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయం మూత, 15న వైష్ణవ ఏకాదశి, 19న శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం, 27న శ్రీవారి ఆలయంలో నవమి ఆస్థానం, 28న శ్రీరామ పట్టాభిషేక ఆస్థానం, 30న శ్రీవారి వసంతోత్సవాల ప్రారంభం ఉంటుంది.

రుయాలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే అత్యవసర రోగుల నిమిత్తం డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం రుయా ఎంఎస్ డాక్టర్ రాధ, ఎస్వీఎంసీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రూ.25 లక్షల రెండు డయాలసిస్ పరికరాలను కొనుగోలు చేశారు.

24 మంది పోలీసులకు సేవా పతకాలు

తిరుపతి (నేరవిభాగం): రాష్ట్ర ప్రభుత్వం సీనియారిటీ ప్రాతిపదికన.. పోలీసులకు విశిష్ట సేవా పతకాలు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 545 మంది ఎంపికకాగా జిల్లాలో తిరుమల ఏఎస్ఐ సుధాకర్ చౌదరికి అతి ఉత్కృష్ట, మరో 23 మందికి ఉత్కృష్ట పతకాలు ప్రకటించింది.

మద్యం మత్తులో కత్తితో దాడి

తిరుపతి (నేరవిభాగం): మద్యం మత్తులో యువకుల మధ్య నెలకొన్న గొడవ కత్తి పోట్లకు దారి తీసింది. మంగళం సమీపంలోని తిరుమలనగర్‌కు చెందిన కొందరి యువకులు సమీప మద్యం దుకాణంలో మద్యం తాగారు. ఆ సమయంలో వారి మధ్య గొడవ జరిగింది.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ పరిధిలో ఏప్రిల్‌లో జరిగిన ఎంఎస్సీ రెండో సెమిస్టర్, బి.ఎడ్. మూడో సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు వివరాలు పొందవచ్చని డీన్ ఆచార్య సురేంద్ర బాబు తెలిపారు.

EENADU e Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

PLOT FOR SALE

GENERAL

నెల్లూరు సిటీలో ప్రతిష్ఠాత్మకమైన మదర్ల్యాండ్ డెవలపర్స్ వారి లేఅవుట్స్‌లో నుడా అప్రూవ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్. ✆ 90590 54095

తిరుపతి IIT దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో West పేసింగ్ ప్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

LEASE/ RENT

GENERAL

Semi-permanent shed with partly open & partly sheet roofing. Size (161'x71')- 330 Ankanas. Water & Power Supply Available at Karakambadi Cont: 8074585465.

JOBS

WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives, CTR. ✆ 90715 55186/ 9902365703.

Wanted Female Telecallers Q: Degree/ B.Tech/ Any PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆: 99940 91579, 99409 19959

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

TEAM LEADERSగా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On Role/ Off Roleలో M/F కావలెను. PF+ జీతం. Q: డిగ్రీ/ MBA, MCA ✆ 9440351657.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/ DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

బిఫార్మసీ సర్టిఫికేట్ ఉండి మెడికల్ షాపునందు ఇవ్వడానికి & పనిచేయడానికి ఇంట్రస్టు ఉన్నవారు వెంటనే సంప్రదించండి. ✆ 91004 16121, 76708 86602.

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

ఇంటి వద్ద నుండి పని చేయవచ్చును. రిటైర్డ్ వర్కింగ్ ఎవరైనా ఖాళీ సమయాన్ని వెచ్చించి అధిక సంపాదన పొందవచ్చును. నా ఒక్క రోజు ట్రైనింగ్ మీ జీవితాలని మార్చగలదు ✆ 6305919944.

తిరుపతిలో ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. మంచి జీతం + అలవెన్సు Q: ఇంటర్. Contact: 95025 61265.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ / హౌస్‌కీపింగ్ కావలెను. 50 సం॥ వయస్సు, 12Hr డ్యూటీ, జీతం: 12,000 - 14,000, తిరుపతి, మదనపల్లిలో. ✆ 72880 04466

తిరుమల - తిరుపతి యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను ఆకర్షణీయమైన జీతం + భోజనం కలదు ✆ 95733 35319, 78428 27593.

EENADU THE CLASSIFIEDS WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శెట్టిపల్లె లేఅవుట్‌లో మార్పులు

రోడ్ల వెడల్పు పెంచుతూ నిర్ణయం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: శెట్టిపల్లె లేఅవుట్‌కు తుది రూపునిచ్చేందుకు 2017లో చేసిన డిజైన్‌లో మార్పులు చేశారు. ఈమేరకు ప్రభుత్వం శుక్రవారం జీవో 43 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి అర్బన్ మండల పరిధిలోని శెట్టిపల్లె భూముల్లో స్థలాలు కొనుగోలు చేసిన వారికి కనీసం రెండు సెంట్లు కేటాయించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఇక్కడ అభివృద్ధి చేస్తోన్న లేఅవుట్‌లో గత ప్రభుత్వం నిర్ణయించిన రోడ్ల వెడల్పుల్లో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతంలో దక్షిణ భాగంలో రోడ్లు 20 అడుగులు ఉండేలా తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ 30 అడుగులు ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఉన్న చోట 23 అడుగులకు బదులుగా 26 అడుగులు ఉండేలా మార్పు చేశారు. లేఅవుట్ మధ్య భాగంలో రెండు రోడ్లను 12 మీటర్ల(39.37 అడుగులు)కు బదులు 18 మీటర్లు(59.05 అడుగులు) ఉండేలా మార్పులు చేశారు.

పెళ్లికి వెళ్లొస్తూ.. ప్రాణం పోగొట్టుకొని!

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: స్నేహితుడి పెళ్లికి వెళ్లి.. వస్తున్న క్రమంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. 'తాతయ్యగుంట గంగమ్మ ఆలయం సమీపంలో నివశిస్తున్న దేవి కుమారుడు ద్వారక (23). అతడు గురువారం రాత్రి తిరుచానూరులో స్నేహితుడి వివాహానికి వెళ్లాడు. తిరిగి శుక్రవారం వేకువజామున వస్తుండగా రామానుజ కూడలి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డుపై పడ్డారు. వెనుక వస్తున్న వాహనం అతడిపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. మృతుడి చిన్నమ్మ మహాలక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న'ట్లు సీఐ తెలిపారు.



ద్వారక

ఈత సరదా ప్రాణం తీసింది

రేణిగుంట, న్యూస్‌టుడే: ఈత సరదా ఒక విద్యార్థిని బలిగొంది. పట్టణ పోలీసుల కథనం మేరకు... తిరుపతికి చెందిన దిలీప్(19), వినయ్, వేణు, ఆకాశ్, హరి స్థానిక శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతున్నారు. హరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వారందరూ కలిసి మామండూరు జలపాతం వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఈత కోసం సరదా వాగులోకి దిగారు. ఈక్రమంలో దిలీప్ నీటిలో మునిగిపోవడంతో వెంటనే స్నేహితులు, స్థానికులు అతన్ని బయటకు తీశారు. అప్పటికే దిలీప్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎందుకీ అప్పగింతలు

❖ తితిదేపై పెరుగుతున్న ప్రైవేటు ఆలయాల భారం

❖ ఏటా రూ.25 కోట్ల అదనపు వ్యయం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులు సమర్పించే కానుకలపై దత్తత ఆలయాల భారం పెరుగుతోంది. ఓ మదింపు అంటూ లేకుండా ప్రైవేటు ఆలయాలను తితిదే ఖాతాలో చేర్చడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తితిదేకి ఉన్న సొంత ఆలయాల కంటే బయట నుంచి తీసుకున్నవే ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రస్తుతం ఈసంఖ్య 36కు చేరగా త్వరలో మరోటి తోడుకానుంది. దీని వల్ల శ్రీవారి ఖజానా నుంచి ఏటా రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. మొత్తంగా తితిదేతోపాటు అనుబంధ ఆలయాల సంఖ్య 62కు చేరుకోనుంది..

రాజకీయ ఒత్తిళ్లతోనే అప్పగింతలు

గత ఐదేళ్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు 12 ఆలయాలను తితిదే స్వాధీనం చేసుకుంది. రాజకీయ నేతల ఒత్తిళ్లతోనే పాలకమండలి ఈ నిర్ణయాలు తీసుకుందనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల కాకినాడ జిల్లా తొండంగి మండలం ఎ.వి.నగరం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సహిత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తితిదే స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనపై బోర్డు నిర్ణయాన్ని తొలుత వాయిదా వేసింది. 2017లో నిర్మించిన ఈ ఆలయాన్ని ప్రస్తుతం ప్రైవేటు ట్రస్ట్ నిర్వహిస్తోంది. ఇప్పటికే ఉన్న ఆలయలతో భారీగా ఆర్థిక భారం పడుతోందని తితిదే నివేదికలో పేర్కొంది. సాధారణంగా ఒక ఆలయాన్ని తితిదే ప్రమాణాలతో నిర్వహించాలంటే ఏడాదికి రూ.70-80 లక్షల వరకు ఖర్చవుతుందని, కానీ ఈ ఆలయాల నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువని అధికారులు చెబుతున్నారు. కానీ మాజీ స్పీకర్ ఒత్తిడి కారణంగా తీసుకోవాల్సి వచ్చిందనే విమర్శలు అప్పట్లోనే గుప్పుమన్నాయి. వాస్తవానికి తితిదే ఆరంభంలో 7 నుంచి 9 ఆలయాలు మాత్రమే ఉండేవి.

● నాయుడుపేటలోని శ్రీఅభయ అనుగ్రహ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం తితిదే స్వాధీనం చేసుకుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తల ఒత్తిడి వల్లే దీన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. అటు పెండింగ్‌లో ఉన్న జగ్గంపేట ఆలయం కూడా తోడైతే ఈ భారం మరింత పెరగనుంది.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని జోష్యులవారికండ్రిగ సమీపంలోని స్వర్ణముఖినది వద్ద ఇసుక అక్రమ రవాణాకు రెవెన్యూ అధికారులు శుక్రవారం అడ్డుకట్ట వేశారు. ఈనాడులో 'కట్టలు కరిగించి ఇసుక తరలించి' శీర్షికన గురువారం కథనం ప్రచురితం కావడంతో స్పందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు నది వద్ద ఇసుక తరలించకుండా జేసీబీతో గాడితీసి అడ్డుకట్ట వేశారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇన్‌ఛార్జి తహసీల్దార్ మధుసూదన్‌రాజు తెలిపారు.

స్వర్ణముఖినది వద్ద జేసీబీతో అడ్డుకట్ట వేయిస్తున్న సిబ్బంది

చెట్టును ఢీకొన్న కారు.. యువకుడి మృతి

ఏర్పేడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతిచెందిన ఘటన మండలంలోని ఏర్పేడు-వెంకటగిరి ప్రధాన రహదారిపై దుర్గిపేరి సమీపంలో శుక్రవారం జరిగింది. ఏర్పేడు ఎస్సై రవిప్రకాష్ కథనం మేరకు.. మాధవమాలకు చెందిన వినోద్(31) డక్కిలిలో సొంత పనులు ముగించుకుని కారులో తిరుగు ప్రయాణంలో దుర్గిపేరి సమీపంలోకి రాగానే అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొన్నాడు. ఈ ఘటనలో వినోద్ అక్కడికక్కడే మృతి చెందడంతో శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

వినోద్

సైనిక్ స్కూల్ ఫలితాల్లో విద్యార్థినికి ప్రథమ ర్యాంకు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సైనిక్ స్కూల్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటినట్లు సంస్థ అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో విద్యార్థిని గీతిక ప్రథమ స్థానం సాధించినట్లు వివరించారు. 2026 జనవరి 18న నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో గీతిక 300 మార్కులకు 285 సాధించిందన్నారు.

గీతికను అభినందిస్తున్న విశ్వనాథరెడ్డి, విశ్వచందన్ రెడ్డి

అల్లుఅర్జున్ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కుట్టిరాయల్

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్టైలిష్ స్టార్ అల్లుఅర్జున్ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కుట్టిరాయల్‌ను నియమించినట్లు ఏపీ అల్లుఅర్జున్ అభిమాన సంఘం అధ్యక్షుడు శివశంకర్ రావు వెల్లడించారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు పవన్‌కుమార్, చంటి, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో నిందితుడికి జైలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ ప్రత్యేక మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీకాంత్ శుక్రవారం తీర్పు వెలువరించారు. 2012లో కడప ఎఫ్ఎస్‌పీ పరిధిలో ఎర్రచందనం దుంగలు రవాణా చేస్తున్న వైఎస్ఆర్ కడపజిల్లా పుత్తూరు గ్రామానికి చెందిన బాలినేని గంగయ్యని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 1,280 కిలోల బరువున్న 52 దుంగలు స్వాధీనపరచుకుని కోర్టుకి అప్పగించారు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

పంచాయతీలో డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలో శుక్రవారం రాత్రి డిజిటల్ పన్నుల వసూళ్లకు శ్రీకారం చుట్టారు. ఈవో చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బందితో గృహాలు, దుకాణాల వద్దకు చేరుకుని డిజిటల్ విధానంలో పన్నులు వసూలు చేశారు. మార్చి 5 లోపు పన్నులు చెల్లించాలని కోరారు.

రిజిస్ట్రేషన్ ఫీజుల బోర్డు పెట్టండి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తాత్కాలిక, శాశ్వత వాహన రిజిస్ట్రేషన్ ఫీజుల వివరాలతో బోర్డులను ప్రదర్శించాలని డీటీవో కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు. శుక్రవారం డీటీవో కార్యాలయంలో వాహన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఫీజులు అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంవీఐలు వాణి దామోదర్ నాయుడు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అతికానాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఎస్వీ శిల్ప కళాశాల విద్యార్థులు

రాష్ట్రపతి భవన్‌లో వర్క్‌షాప్

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: రాష్ట్రపతి భవన్‌లో జరుగుతున్న కళ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన కలంకారి వర్క్‌షాప్‌లో తితిదే శిల్పకళాశాల పూర్వ విద్యార్థులు ముగ్గురు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రముఖ కలంకారి కళాకారులు 21 మంది ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో తితిదే, ఎస్వీ శిల్ప కళాశాల పూర్వ విద్యార్థులైన ఎ.ధనంజయ్, భానుప్రకాశ్, సి.సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శాలువాతో సత్కరించారు. వీరి ద్వారా శిల్ప కళాశాల గొప్ప గుర్తింపు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

స్విమ్స్ కార్మికుల రిలే నిరాహారదీక్ష

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం రిలే నిరాహారదీక్ష చేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి దీక్షను ప్రారంభించారు.

మురుగు కాల్వలను దూరంగా మళ్లించండి

చంద్రగిరి, న్యూస్‌టుడే: పంచాయతీ నుంచి ప్రవహిస్తున్న మురుగునీటితో తొండవాడ పంచాయతీ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాన్ని అందించారు. తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో పూర్తిస్థాయి.. యూజీడీ వ్యవస్థ ఏర్పాటుకు యత్నం

శాసనసభలో పురపాలకశాఖ మంత్రి నారాయణ

ఈనాడు-అమరావతి: తిరుపతిలో కేంద్ర ప్రభుత్వ సాయంతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ (యూజీడీ)ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. నగరంలో 408.40 కిలో మీటర్ల మేర యూజీడీ ఏర్పాటు అవసరం ఉందని ఆయన వివరించారు. జనాభా, నగర పరంగా విస్తరిస్తున్న తిరుపతిలో యూజీడీ వ్యవస్థ ఏర్పాటుపై శాసనసభలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. '4.5 లక్షల జనాభా గల తిరుపతి నగరానికి ఇతర ప్రాంతాల నుంచి రోజూ 75 వేల నుంచి రూ.లక్ష వరకు వస్తుంటారు. 54.5 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు రోజూ వస్తున్నాయి. నగరంలో 284.3 కిలో మీటర్ల మేర యూజీడీ వ్యవస్థ ప్రస్తుతం అందుబాటులో ఉంది. మరో 125 కిలో మీటర్లలో పనులు చేయాలి. పాత నెట్‌వర్క్‌లో 60 కిలో మీటర్ల మేర మార్చాలి. పాతవి మార్చడంతోపాటు కొత్త పైపు లైన్లు వేయాలంటే రూ. 152.45 కోట్లు అవసరమని ఇంజినీర్లు అంచనాలు వేశారు. పాత వాటిలో 7.5 కిలో మీటర్ల మేర పైపు లైన్లు మార్చేందుకు మార్చిలో టెండర్లు పిలవనున్నాం. మిగతా ప్రాంతాల్లో పనులకు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో యూజీడీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.24 వేల కోట్లు అవసరమవుతాయ' అని మంత్రి నారాయణ వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

టిడ్కో ఇళ్ల నగదు వెనక్కు ఇప్పించండి..

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరంలోని పేదల నుంచి టిడ్కో ఇళ్ల కోసం వసూలు చేసిన రూ.నాలుగు కోట్లను లబ్ధిదారులకు చెల్లించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జీరో అవర్‌లో అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడారు. నగరంలోని 2,400 మంది లబ్ధిదారుల నుంచి 2018, 2019లో వైకాపా ప్రభుత్వం సుమారు రూ.4 కోట్లు డీడీల రూపంలో సేకరించిందని తెలిపారు. డబ్బు తీసుకున్న తర్వాత ఇళ్ల నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. ఆ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. నగరంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరుగనున్న పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల సన్నద్ధతపై శుక్రవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త గౌరీ శంకర్ రావు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

గంగమ్మను దర్శించుకున్న నటి అనన్య

తిరుపతి (బైరాగిపట్టెడ): తాతయ్య గుంట గంగమ్మను సినీనటి అనన్య శుక్రవారం దర్శించుకున్నారు. పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ ఆమెకు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం చేయించారు.

4న ఉద్యోగ మేళా

తిరుపతి(జీవకోన),న్యూస్‌టుడే: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీఎస్ఎస్‌డీసీల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో మార్చి 4న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్, బీకామ్ చదివిన అభ్యర్థులు ఈ మేళాకు హాజరు కావాలని సూచించారు.

పునర్వికి చికిత్సకు రూ.లక్ష సేకరణ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: చిన్నారి పునర్వి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.లక్ష విరాళం అందజేయనున్నట్లు తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPLE (JUNIOR DIVISION) CIVIL JUDGE :: TIRUPATI

O.S.No. 827 /2023

B. Ravi Chandra ...Plaintiff

Vs.

1)D.Sankar Reddy, 2)D.Lakshmi ..Defendants

SUIT SUMMONS TO DEFENDANT No.1 & 2

D1) D.Sankar Reddy, s/o D.Varada Reddy Building Contractor

D2) D.Lakshmi, w/o D.Sankar Reddy, House wife, Both are residing at: Door No.15-43, Near West Railway Station, Padmavathi Nagar, M.R.Palli, Tirupati, Tirupati District

మీరువురు, వాది అయిన బి.రవిచంద్ర గారికి చెల్లించవలసిన బాకీ నిమిత్తము, సదరు బి.రవిచంద్ర తిరుపతిలోని Principle (Junior Division), Civil Judge Court, Tirupati నందు మీ ఇరువురి పైన దావా వేసియున్నారు. సదరు దావాను మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. 18.03.2026కు వాయిదా వేసియున్నారు. మీరు సదరు తేదీన ఉదయం 10.30 గంటలకు నేరులో గాని లేక వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 18.03.2026

S.A.K.JAKIR HUSSAIN

Advocates, Renigunta. Cell: 9573306049

నిద్రలేమితో అనారోగ్య సమస్యలు

తిరుపతి (వైద్యవిభాగం): మనిషి రోజుకు 6-8 గంటల నిద్ర అవసరమని.. లేకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని అమెరికాలోని వర్జీనియాకు చెందిన వైద్యులు డాక్టర్ మధుకర్ కలోజీ పేర్కొన్నారు. స్విమ్స్-మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. శ్రీవారి వైద్యసేవలో భాగంగా స్విమ్స్‌కు వచ్చిన డాక్టర్ మధుకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అల్లాడి మోహన్, డాక్టర్ బాబు, డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

వినతి స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

ప్రజాదర్బార్‌కు 32 వినతులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి 32 వినతులు వచ్చాయి. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దంపూరి భాస్కర్‌యాదవ్, పుష్పావతి, మన్నెం శ్రీనివాసులు, మునిశేఖర్‌రాయల్, ఆర్సీ శ్రీనివాసులు, రామ్మూర్తిరాయల్, ఆముదాల తులసీరామ్, రమణ పాల్గొన్నారు.

రుయా ఆసుపత్రికి తితిదే భవనాలు ఇవ్వాలి

తిరుపతి (తితిదే, గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రుయా ఆసుపత్రికి తితిదే భవనాలు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి చింతామణి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తితిదే పరిపాలన భవనం ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన చేశారు. కార్యక్రమంలో నేతలు రవి, రావణ్, శాంతి యాదవ్, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.

నగరపాలిక కార్యదర్శిగా వెంకటరెడ్డి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలిక కార్యదర్శిగా వెంకటరెడ్డిని నియమిస్తూ పురపాలికశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సచివాలయంలో యువజన సర్వీసు శాఖలో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై వచ్చారు.

పాకాల సీఐగా చిన్నగోవిందు

పాకాల, న్యూస్‌టుడే: పాకాల సీఐగా టి.చిన్నగోవిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి గ్రామీణ మండలంలోని ఎంఆర్‌పల్లిలో సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు.

తిరుపతి రూరల్ సీఐగా మద్దయ్యాచారి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి నేరాల కట్టడికి కృషి చేస్తామని తిరుపతి రూరల్ సీఐ మద్దయ్యచారి పేర్కొన్నారు. తిరుపతి ఎస్బీ సీఐగా ఉన్న ఆయన్ను రూరల్‌కు బదిలీ చేయడంతో.. శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.

బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

తిరుపతి (ఎస్వీయూ): విశ్వవిద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం అమరావతిలో ఉన్నత విద్య కార్యదర్శి, ఆప్షే ఛైర్మన్‌లను బోధనేతర సిబ్బంది రాష్ట్ర అధ్యక్షుడు ఎం. తిమ్మప్ప వినతిపత్రం అందించారు. ఈ మేరకు ఎస్వీయూ బోధనేతర సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అపోలో డెంటల్ ఆస్పత్రి ప్రారంభం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్థానిక కరకంబాడి రోడ్డులో అపోలో డెంటల్ హాస్పిటల్‌ను శుక్రవారం ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో హాస్పిటల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు డాక్టర్ గౌతమ్‌కుమార్, డాక్టర్ ఉమాదేవి పేర్కొన్నారు. డాక్టర్ కీర్తన, కిశోర్‌కుమార్, టీజీ చిన్ని పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ గౌతమ్‌కుమార్, ఉమాదేవి

మహాసభలు విజయవంతం చేయండి

పాకాల, న్యూస్‌టుడే: తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య, కృష్ణారెడ్డి భవన్ వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న ఆటో కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నేత ప్రకాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని 'అమ్మ ఆటో స్టాండు' వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాయకులతో కలిసి మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు.

శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుమలలో సన్నిధిగొల్ల శరభయ్య విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ కోరారు. శుక్రవారం అమరావతిలో యాదవ కార్పొరేషన్ 3వ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. బడ్జెట్‌లో బీసీలకు రూ.51 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు.

అమ్మవారి దుస్తుల వేలం

చంద్రగిరి, న్యూస్‌టుడే: గ్రామదేవత మూలస్థానమ్మకి భక్తులు సమర్పించిన చీరలు, రవికలను మార్చిలో ప్రతి ఆదివారం స్థానిక వినాయకస్వామి దేవాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మమత తెలిపారు.

పంటరుణాలు సద్వినియోగం చేసుకోండి

పాకాల, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించే పంట రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాకాల సింగిల్ విండో అధ్యక్షురాలు కె.సావిత్రి శుక్రవారం పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు

పాకాల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో క్షేత్ర సహాయకులు కీలకంగా వ్యవహరించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో వాసుదేవరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన క్షేత్రసహాయకుల సమావేశంలో ఉపాధి పథకం వివరాలతో గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE :: TIRUPATI

O.E.P.No: 20/2023, O.S.No. 300 / 2015

Puttareddy Prasad Reddy ...Petitioner/D.Hr.

V/s

K.Kesavulu Naidu, S/o. K.Venkata Subba Naidu, Now R/at. D.No. 19-12-353, Bairagipatteda, Tirupathi Town. Cell No. 7396675469 ...Respondent/J.Dr

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమే మనగా పై ఇ.పి. నందు డి.హెచ్.ఆర్.కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తము క్రింద కనిన జె.డి.ఆర్. స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాము. వేలములో పాల్గొనదలచిన వారు 18.03.2026వ తేది పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గంIIలకు హాజరై వేలము షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

వేలం తేది: 18-03-2026

SCHEDULE: Chittoor District, Sri Balaji Registration District, Tirupati Sub District, Tirupathi Urban Mandal, Tirupathi Town Municipal No.19th ward, Hathiramji Colony, Tirupathi Village Accounts, Sy.No. 241/1, after Sub Division Sy.No. 241/1B, RCC building D.No. 19-8-112/C, within the following boundaries. **East :** Site belongs to Bandi Krishna Reddy, **West :** 40 feet Road, **North :** Flat No.1 & 2 site / Present building D.No. 19-8-112/5, **South :** 33 feet road, In between measuring East to West 55 feet and North to South 52 feet Total an extent of 2860 Sq.Feet. Value of the schedule property : Rs.75,00,000/-, D.Hr. Value Rs.75,00,000/-, SRO Value Rs.2,75,28,640/-, Amins Value Rs.4,00,00,000/-,

Note: The Schedule mentioned property was already attached in I.A.No. 1483 of 2015 in O.S.No.300 of 2015, attachment ordered on 16-12-2015 and attachment effected on 18-01-2016 attachment made absolute on 06-09-2022. E.C. for 32 years E.C. from:01-01-1990 to 28-12-2022 As per EC. The JDR deposit of title deeds in ICICI Bank Limited, Tirupathi vide document No. 922 of 2019, dt. 28-02-2019. As per EC. the schedule mentioned property already attachment ordered on 16-12-2015 attached on 18-01-2016 after court attachment the Jdr pledged the property to ICICI Bank, Tirupathi, dt. 28-02-2019. The court attachment is before attachment. Hence after deposited of title deeds of the bank need not binding in the court.

Avula Keerthi Sekhar & K.Koteswara Reddy

Advocates for petitioner/DHR Tirupati.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణకు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై విశ్వనాథ లోకేశ్ తెలిపారు. సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు గ్రామాల్లో పర్యటిస్తూ గంజాయి, మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నివారించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఏనుగుల దాడులు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం, కూచివారిపల్లిలోని రైతుల పంట పొలాల్లో ఏనుగుల గుంపు గురువారం రాత్రి దాడి చేశాయి. తమ్మిరెడ్డి చెరువు, కొండ్రెడ్డి చెరువు ప్రాంతాల్లో ఉన్న పది ఏనుగుల గుంపు భీమవరం నలుగురు రైతులకు చెందిన వరి, పశుగ్రాసం, అరటి పంటలను ధ్వంసం చేశాయి. సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పంట నష్టాన్ని అంచనా వేశారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 25 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 25 మందికి జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించారు. ట్రాఫిక్ అంతరాయం కేసులో 12 మందికి రూ.6వేల జరిమానా విధించారు. చంద్రగిరి, రేణిగుంట, గాజులమండ్యం, తిరుచానూరు, తిరుపతి రూరల్ పోలీసుస్టేషన్ పరిధిల్లో నమోదైన డ్రంకన్ డ్రైవ్, పబ్లిక్ న్యూసెన్సు కేసుల్లో పట్టుబడిన నిందితులకు రూ.40వేలు జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక రూరల్ కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి షేక్ కరీముల్లా మస్తాన్ తీర్పు ఇచ్చారు. ● తిరుమల క్యాంపు కోర్టులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వారికి రూ.56,500 జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు శుక్రవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంతో గాయపడి రుయాలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. ఈ నెల 24న 45 ఏళ్ల వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. అతన్ని స్థానికులు 108లో రుయాకు తరలించారు.



(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

ముక్కంటి సేవలో పనబాక లక్ష్మి

పనబాక లక్ష్మితో తెదేపా నేతలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తితిదే బోర్డు సభ్యురాలు, తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు వాకిచర్ల గురు ప్రశెట్టి దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి, అమ్మవార్ల దర్శనం పూర్తయ్యాక ఆలయం తర పున తీర్థప్రసాదాలు అందజేశారు. ఏపీఆర్‌వో శ్రీనివాసులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా ఏకాదశి ఉత్సవం

నాగలాపురం: స్థానిక వేదనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవాన్ని శుక్రవారం వేడుకగా నిర్వహించారు. రెండేళ్లకు పైగా ఉత్సవాలకు దూరంగా ఉన్న ఆలయంలో స్వామివారి సేవలను పూర్తిస్థాయిలో ఇటీవల పునఃప్రారంభించారు. తిరుచ్చిపై సన్నిధి వీధిలో ఊరేగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం: 98854 43308
ఓబులవారిపల్లె: 99664 67525
రైల్వేకోడూరు: 97035 72572

సత్యవేడు, న్యూస్‌టుడే: **సమస్య:** కొల్లడం గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదు. దీంతో రాత్రుల్లో బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. **- మునేంద్రరెడ్డి, స్థానికుడు**

సమాధానం: మరమ్మతులకు గురైన వీధి లైట్ల స్థానంలో కొత్తవాటిని వారంలో ఏర్పాటు చేస్తాం. **- చెంచయ్య, సర్పంచి**

రేణిగుంట, న్యూస్‌టుడే: **సమస్య:** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న మురుగు కాలువలో మట్టి చేరుకుని అధ్వానంగా ఉంది. శుభ్రత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. **- కుమార్, స్థానికుడు**

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి శుభ్రం చేయిస్తాం. **- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

ప్రతి ఇంటికి శుద్ధ జలాలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి శుద్ధ జలాలు అందిస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ, సతీమణి రిషితారెడ్డిలు పేర్కొన్నారు. తొట్టంబేడు మండలంలోని దయనేడు, చిన్నసింగమాల, సాంబయ్యపాలెం, ఎల్‌ఐసీ కాలనీల్లో గ్రీన్ ప్యానల్ పరిశ్రమ, ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి ప్లాంట్లను శుక్రవారం ఇరువురు కలిసి ప్రారంభించారు. తెదేపా మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు, గ్రీన్ ప్యానల్ పరిశ్రమ మేనేజర్, ఎంపీడీవో సురేంద్రనాథ్ కూటమి నేతలు పాల్గొన్నారు.

నీటిశుద్ధి ప్లాంటును ప్రారంభిస్తున్న బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డి, కూటమి నేతలు

సంపద సృష్టి కేంద్రాలు నిరుపయోగం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 99 గ్రామ పంచాయతీల్లో 92 'చెత్త నుంచి సంపద సృష్టి' కేంద్రాలు ఉన్నాయి. 2014-19 మధ్య తెదేపా హయాంలో ప్రతి పంచాయతీలో రూ.10 నుంచి రూ.15 లక్షలు వెచ్చించి వీటిని నిర్మించారు. అనంతరం అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ నిర్మాణాల లక్ష్యాలను నిర్లక్ష్యం చేసింది. దీంతో గత ఆరేళ్లుగా సంపద ఉత్పత్తి కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నివాసాల నుంచి తడి, పొడి చెత్త సేకరించడం, పొడి చెత్తలోని ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి వస్తువులను విక్రయించడం చేయాలి. తడి చెత్తతో వర్మీ కంపోస్టు ఎరువు ఉత్పత్తి చేసి స్థానిక రైతులకు విక్రయించడం ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చడమే వీటి ఉద్దేశం. అయితే ఆరేళ్లుగా నిర్లక్ష్యంతో లక్ష్యం నెరవేరలేదు.

రసాయన ఎరువులతో భారం

రైతులకు చేకూరని ప్రయోజనం

వ్యవసాయానికి అవసరమైన సేంద్రియ, రసాయన ఎరువుల కొనుగోలు రైతులకు భారంగా మారుతోంది. ఒక లారీ పశువుల ఎరువు కోసం రైతులు రూ.13 నుంచి 15 వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. రసాయన ఎరువుల్లో యూరియా మినహా పొటాష్, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు 50 కిలోల బస్తా రూ.1500 నుంచి రూ.2 వేలు పైగా ధర పలుకుతోంది. సంపద ఉత్పత్తి కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్టు వంటి ఎరువులను తయారు చేస్తే రైతులకు అందుబాటులో ఉంటుంది. వర్మీ కంపోస్టు కిలో రూ.10 నుంచి రూ.20 లోపే వచ్చే అవకాశం ఉంది. ఈ ఎరువులు పంటలకు ఎంతగానో ఉపకరిస్తాయి. కూటమి ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం ద్వారా సంపద సృష్టి కేంద్రాల నిర్వహణను మహిళలకు అప్పగించడానికి సన్నాహం చేస్తోంది. వారి ఆధ్వర్యంలోనైనా ఇలాంటి ప్రాకృతిక ఎరువులను తయారు చేయగలిగితే పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు రైతులకు అందుబాటు ధరల్లో సహజసిద్ధ ఎరువులు లభించే అవకాశం ఉంది.

రెడ్డివారిపల్లెలో నిరుపయోగంగా కేంద్రం

అవగాహన కల్పిస్తున్నాం

సంపద సృష్టి కేంద్రాలను మహిళా సంఘాలకు పూర్తిగా అప్పగించలేదు. ప్రస్తుతానికి ఆయా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. తడి, పొడి చెత్తను వేరు చేయడం, వాటి ద్వారా ఎలా ఆదాయాన్ని సమకూర్చుకోవాలనే విషయాలపై శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేస్తాం.

- మల్లికార్జున, ఏరియా కోఆర్డినేటర్, రైల్వేకోడూరు

రోడ్డు పనులకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: గంగరాజుపోడు గ్రామంలో రూ.25 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తకోడూరు కాలనీలో రూ.50 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. శుక్రవారం పనులకు భూమి పూజ చేశారు. పీఆర్ డీఈ బాలనరసింహులు, డీసీఎంఎస్ అధ్యక్షుడు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

సత్యవేడు, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తత అవసరమని స్థానిక అగ్నిమాపక అధికారి రాజయ్య అన్నారు. శుక్రవారం దాసు డిగ్రీ కళాశాలలో అగ్ని ప్రమాద భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ పరందాం, అధ్యాపకులు భాస్కర్, సిబ్బంది మోహన్, జయకుమార్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి రాజయ్య, సిబ్బంది తదితరులు

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణవనం, న్యూస్‌టుడే: యువత సైబర్ నేరాలకు మోసపోకుండా, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాసులు కోరారు. శుక్రవారం స్థానిక ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఐక్యతతో అభివృద్ధి

రేణిగుంట, న్యూస్‌టుడే: వన్నెకుల, అగ్నికుల క్షత్రియుల్లోని 12 ఉప కులాలను ఏకం చేసి అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి తెలిపారు. శుక్రవారం రేణిగుంటలోని గంగమ్మ ఆలయ ఆవరణలో సంఘ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మార్చి 8న తనపల్లి కూడలి వద్ద భారీ బహిరంగ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐక్యత ఉంటే గౌరవం, భవిష్యత్తు, అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నాయకులు చిన్నారెడ్డి, డి.పుష్పనాథన్, సోలా మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న వన్నెకుల క్షత్రియ నాయకులు

హమాలీలకు జీవనోపాధి కల్పించండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విత్తనశుద్ధి కర్మాగారాలను నమ్ముకొని ఉన్న హమాలీలకు జీవనోపాధి కల్పించాలంటూ టీయూసీసీ ట్రేడ్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడును సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.వి.నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి గౌరి, శ్రీకాళహస్తి విత్తన కర్మాగారం హమాలీలతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. విత్తనశుద్ధి కర్మాగారాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను తెరిపించాలని, తద్వారా తమకు గతంలో లాగా జీవనోపాధి కల్పించాలని కోరారు. హమాలీల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు హమాలీల సంఘం నేతలు మునెయ్య, గంగాధర్ సంయుక్తంగా తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న హమాలీలు, నేతలు

నియామకం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా తొండూరు సొసైటీకి చెందిన ఓబుళాపురం ప్రభు నియమితులయ్యారు. తిరుపతిలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కంభం లోకయ్య, ప్రధాన కార్యదర్శి మధు ఆచారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, మండల అధ్యక్షుడు ఇరకం గౌతమ్, ఉపాధ్యక్షుడు హేమచంద్ర పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందుకుంటున్న ప్రభు

శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలి

పెనగలూరు (పుల్లంపేట), న్యూస్‌టుడే: పాఠశాలల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని చక్రంపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం ముందస్తుగా జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గులు, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు అన్వర్‌బాష, శ్రీవాణి, హరిప్రసాద్, క్రిష్ణమూర్తి, ప్రమీల, పరిమళ, షబాన, ప్రసాద్‌రావు, సుదర్శన్, మహేంద్ర, శివ నరసింహులు పాల్గొన్నారు.

ఈకేవైసీ ఉంటేనే ఉపాధి

నాగలాపురం, న్యూస్‌టుడే: ఈకేవైసీ నమోదు చేసుకున్న కూలీలకు మాత్రమే వీబీ రామ్‌జీ పథకంలో ఉపాధి పనులు కల్పిస్తామని ఎంపీడీవో గుణశేఖర్‌రాజు పేర్కొన్నారు. పథకంలోని క్షేత్ర, సాంకేతిక సహాయకులతో పాటు కార్యాలయ సిబ్బందికి ఆయన శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకేవైసీ చేసుకోని వారు మార్చి 2 లోపు చేసుకోవాలన్నారు. వీబీరామ్‌జీ పథక గోడపత్రికలను ఆవిష్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో రమేష్, ఏపీవో సుధాకర్ పాల్గొన్నారు.

రహదారికి అడ్డుగా కంచె వేసిన మహిళలు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే : బీఎన్‌కండ్రిగ గ్రామంలోని తపాలా కార్యాలయం వీధికి అడ్డుగా స్థానిక మహిళలు శుక్రవారం ముళ్లకంచె వేశారు. ఇటీవల రహదారికి నిర్మించిన సీసీ కాల్వ పనులు నాసిరకంగా చేశారని, ఇరువైపులా మట్టితో నింపాల్సి ఉండగా సుద్దమట్టి వేశారని వాపోయారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో నిత్యం వాహనాల రాకపోకల వల్ల విపరీతమైన దుమ్ము ఇళ్లలోకి రావడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోయారు. రహదారిపై మట్టి లేకుండా శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

క్వారీ అనుమతులు రద్దు చేయండి

సత్యవేడు, న్యూస్‌టుడే: క్వారీ అనుమతుల రద్దుచేసి మండలంలో దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వీఆర్‌కండ్రిగ శిలాఫలకం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు మురళి, మునస్వామి, విజయభాస్కర్, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ వార్షికోత్సవాలపై చర్చ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని శ్రీశుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతి శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామిని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆశ్రమ పీఠాధిపతి పిలుపు మేరకు ఆశ్రమకు వెళ్లారు. ఏప్రిల్‌లో నిర్వహించే వార్షికోత్సవాలపై సమాలోచనలు జరిపారు. నిర్వహణకు తనవంతు సహకారాన్ని అందిస్తానని మాజీ ఎమ్మెల్యే చెప్పినట్లు ఆశ్రమ భక్తులు తెలిపారు. సమాజంలో నైతిక విలువలపై ధర్మ ప్రచార కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పీఠాధిపతి కోరారు.

శ్రీవిద్యాస్వరూపానందగిరిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు

పాల కేంద్రంలో తనిఖీ

రేణిగుంట, నూస్‌టుడే: రేణిగుంటలోని పలు పాల కేంద్రాల్లో ఆహార భద్రతాధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తీరప్రాంతంలో కల్తీ పాలు తాగిన కొందరు మృత్యువాత పడటంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ వీరపాండియన ఆదేశాల మేరకు అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అధికారి మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు రేణిగుంట, శ్రీకాళహస్తి, తిరుపతి, తదితర ప్రాంతాల్లో నమూనాలు సేకరించామని, వారం పది రోజుల్లో నివేదిక వస్తుందన్నారు.

తనిఖీలు చేస్తున్న అధికారులు

పూర్వ విద్యార్థి దాతృత్వంతో పాఠశాల ఆధునికీకరణ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తాను చదివిన పాఠశాలకు తన వంతు సాయం చేయాలనే ఉన్నతాశయంతో గదుల కొరతతో అవస్థలు పడుతున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన పూర్వ విద్యార్థి, ఉపసర్పంచి దేవెళ్ల మహేంద్ర సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని హెచ్‌ఎం జలజ అన్నారు. చిన్నపాండూరు ప్రాథమిక పాఠశాలలో గదుల కొరత ఉండటంతో స్పందించిన పూర్వవిద్యార్థి, ఉప సర్పంచి దేవెళ్ల మహేంద్ర శిథిలమైన ఓ గదిని రూ.4 లక్షలతో ఆధునికీకరించడంతో గదుల కొరత తొలగింది. శుక్రవారం ఆధునికీకరించిన తరగతి గదిని లాంఛనంగా ప్రారంభించారు. దాత దేవెళ్ల మహేంద్రను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి శ్యామల, స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం, మాధవయ్య, సామాజ్య హరి పాల్గొన్నారు.

తరగతి గదిని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం

విద్యార్థుల వికాసంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పిల్లల భవిష్యత్తు, వికాసంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెంచలయ్య, పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ముక్కావారిపల్లె పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

వైద్యులకు వీడ్కోలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేసిన గురుమహేశ్వర్‌కు కడప రిమ్స్‌లో ఉచితంగా పీజీ సీటు వచ్చింది. ముక్కావారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు రాజశేఖర్‌కు తిరుపతి రిమ్స్ ఆసుపత్రిలో ఉచిత సీటు వచ్చింది. శుక్రవారం వైద్య సిబ్బంది వారికి ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. వైద్యులు దేవేంద్రరెడ్డి, నవీన్, దీప, సీహెచ్‌వో సురేంద్రరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తుకు పదో తరగతి పునాది

పెనగలూరు (పుల్లంపేట): విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పునాది లాంటిదని ఎంఈవో గిరివరదయ్య అన్నారు. శుక్రవారం పెనగలూరు మండలం ఇండ్లూరు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి

బీఎన్‌కండ్రిగ: మండలంలోని పలు గ్రామాల్లో పెత్తందారుల చేతిలో ఉన్న భూములను పేదలకు పంచాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీఎన్‌కండ్రిగలో సీపీఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.

ఘనంగా ఆరుద్ర పూజలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని గుడిమల్లం శ్రీ పరశు రామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన భరణి కుటుంబ సభ్యులు స్వామివారికి పుష్పాలు సమర్పించారు. స్థానికులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని శివ నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.

పూజాసామగ్రిని తీసుకొస్తున్న భక్తులు

● ఆలయాన్ని జబర్దస్త్ హాస్యనటుడు రాకింగ్ రాజేష్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ ఆనందవల్లీదేవి సమేత శ్రీపరశు రామేశ్వరస్వామి దర్శన ఏర్పాట్లు చేశారు.

ఆదర్శప్రాయుడు ఆజాద్

పుల్లంపేట, న్యూస్‌టుడే: భరత మాత ముద్దుబిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ ఆదర్శప్రాయుడని దళవాయపల్లె పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రమణ మల్లికార్జున, మాధవ మూర్తి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళవాయపల్లెలో ఆజాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

క్రీడలతో దేహదారుఢ్యం

పుల్లంపేట, న్యూస్‌టుడే: క్రీడలతోనే దేహ దారుఢ్యం, మానసిక ఉల్లాసం కల్గుతుందని కొత్తపేట క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అలీ అక్బర్ అన్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి మంజూరు చేసిన క్రీడా సామగ్రిని ఆయన పంపిణీ చేశారు.

పీఆర్‌సీ కమిషన్ నియమించాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలంటూ ఏపీటీఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని కోరారు. మార్చి 10వ తేది దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సంఘం నేతలు వెంకటాద్రి, భువనేశ్వరి, సుమలత, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దేశంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీర్పు రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు రానున్నాయని కేంద్ర మాజీమంత్రి డా.చింతామోహన్ అన్నారు. శ్రీకాళహస్తిలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ భాజపా అభ్యున్నతికి మూలకారణమైన అద్వానీ పేరు కనుమరుగైపోయిందని, ప్రస్తుతం ఆ పార్టీ అదానీ చుట్టూ తిరుగుతోందన్నారు. అగ్రరాజ్యాలకు కేంద్రం తలొగ్గి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడంపై కేంద్రం చూపుతున్న శ్రద్ధ ఇక్కడి రైతుల సంక్షేమాన్ని గుర్తించడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు బలహీనమయ్యాయని, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు డాక్టర్ బత్తెయ్యనాయుడు, నరేంద్రనాయుడు, జనార్దన్‌రెడ్డి, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రేకుల ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని అగ్రహారం గ్రామంలో శుక్రవారం వేకువజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కోటకొండ గురమ్మకు చెందిన ఇంటిలో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. స్పందించిన స్థానికులు గురమ్మ బయటకు తీసుకువచ్చారు. ప్రమాదంలో ఇంటిలోని సామగ్రి సహా ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరింది.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు... ఈ నెల 24వ తేదిన సుమారు 50 ఏళ్ల మహిళ రేణిగుంట రైల్వేస్టేషన్‌లో రైలు నుంచి జారిపడిందన్నారు. గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి వివరాలు ఇంత వరకు తెలియ లేదన్నారు. ఎవరైనా గుర్తిస్తే వెంటనే తమను సంప్రదించాలని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై కత్తితో దాడి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: వ్యక్తిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయ పరిచిన ఘటన మండలంలోని సిద్ధగుంటలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన రంగయ్య మద్యం మత్తులో అదే గ్రామానికి చెందిన సిద్ధయ్య పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఈ క్రమంలో ఆగ్రహించిన సిద్ధయ్య కత్తితో రంగయ్యపై దాడికి పాల్పడడంతో తీవ్రంగా గాయ పడ్డారు. గాయ పడిన వ్యక్తిని స్థానికులు శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిద్ధయ్యపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యం పోలీసుస్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు... అడుసుపాళెం సమీపంలోని జగనన్న కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఓ ఇంట్లో సుమారు 30 ఏళ్ల పురుషుడు బెడ్‌రూమ్‌లో చీరతో ఉరి వేసుకుని మృతిచెందారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉంది. వీఆర్వో రామ్మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టైలర్స్ డే శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, టైలర్స్ సహోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి మరియు ప్రజలకు టైలర్స్ డే శుభాకాంక్షలు.
గుగ్గిళ్ళ నాగరాజ, అధ్యక్షులు
టైలర్స్ అసోసియేషన్, రైల్వేకోడూరు.
(రాజా టైలర్స్)

అంత్యక్రియలు
ఆప్యాయంగా అందరినీ పలుకరిస్తూ, అందరి ఆదరాభిమానాలు చూరగొని, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మాకు మార్గదర్శకంగా, అందరికీ ఆదర్శంగా నిలిచిన మీరు... ఆకస్మికంగా మా నుండి దూరమవ్వటం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాం.
కీ॥శే॥ వీరమళ్ళ క్రిష్ణ గారు, B.Sc, B.L., అడ్వకేట్
కరస్పాండెంట్, కృష్ణ లోకేష్ I.T.I., రైల్వేకోడూరు.
అంత్యక్రియలు
28.02.2026వ తేదీ శనివారం ఉ॥ 9 గం॥లకు రైల్వేకోడూరు టౌన్, రామ్‌నగర్, R.S.రోడ్‌లోని (ఆదర్శ స్కూల్ వెనుక) మా స్వగృహం నుండి జరుపబడును. కావున అందరికీ తెలపడమైనది.
భార్య : లీలా జ్యోతి
కుమారులు : మేఘన్ రామ్‌సూర్య, వెంకట శ్రీనివాస్
అన్న పిల్లలు : శరత్‌కుమార్, లీలాక్రిష్ణ వంశీ, శ్రీ చరణ్, సూర్య ప్రకాష్
వదినలు : జగదీశ్వరి, సుశీల
అక్క : నాగేశ్వరి - బాబ్జి
మేనల్లుడు : రామక్రిష్ణ, మేనకోడలు : ఆదిలక్ష్మి
మరియు
కుటుంబసభ్యులు, బంధుమిత్రులు
కె.లోకేశ్వర ప్రసాద్, డైరెక్టర్ & స్టాఫ్, ట్రైనీస్
కృష్ణలోకేష్ I.T.I., మద్రాస్ రోడ్, రైల్వేకోడూరు.

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

విజయశ్రీ పర్యటన నేడు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని ఏకొల్లులో శనివారం స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటించనున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు కోరారు.

నేడు పిగిలాంలో పింఛన్ల పంపిణీ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పిగిలాం గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటారని తెదేపా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య క్లినిక్ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు. కూటమి నాయకులు హాజరు కావాల్సిందిగా కోరారు.

వైభవంగా రాములవారి కుంభాభిషేక మహోత్సవం

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలో మన్నెమాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామస్వామి ఆలయ నూతన కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలను రెండో రోజు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం శయ్యాధివాసం, ఏకాంత సేవ కార్యక్రమాలను పండితులు కందుర్తి సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం విగ్రహ ప్రతిష్ఠ, సాయంత్రం కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అలంకరణలో కోదండరామస్వామి

చేనేత పార్కు ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: చేనేతల అభివృద్ధికి చేనేత పార్కు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం అసెంబ్లీలో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు విస్తరణ పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన వెంకటగిరి నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. యువతకు ఉపాధి లేక చెన్నై, కర్ణాటక రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. నేత కార్మికులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. చేనేతలకు నూతన డిజైనింగ్, ఉత్పత్తి, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా దళారులకు అడ్డు కట్ట వేయవచ్చన్నారు. చీరల తయారీకి వినియోగించే పట్టు, జరీ ముడిసరుకుపై రాయితీ పెంచి చేనేత రంగాన్ని ఆదుకోవాలన్నారు. యువ చేనేతలకు ఆధునికతను చేరువ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. చేనేత పార్కు ఏర్పాటుతో చేనేతలకు మెరుగైన వసతులు సమకూరుతాయన్నారు. వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

'నా కుటుంబంపై అసత్య ప్రసారాలు మానండి'

✦ కంట తడిపెట్టిన నెలవల

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

నాయుడుపేట, న్యూస్‌టుడే: తన కుటుంబంపై చేస్తున్న అసత్య ప్రసారాలు మానుకోకుంటే తాను ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాయుడుపేట అగ్రహారపేటలోని తన నివాసంలో కొందరు తెదేపా నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత కాలంగా కొన్ని ఛానళ్లు తన కుమార్తై ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరియ కుటుంబ సభ్యుల గురించి పని కట్టుకొని అసత్య ప్రసారాలు చేస్తున్నారన్నారు. ఇందులో వాస్తవాలు లేవన్నారు. తాను పార్టీకి కష్టకాలంలో సేవలు అందించడంతోనే తన కుమార్తైకు పార్టీ అధినేత పరిశీలించి టిక్కెట్ ఇచ్చారన్నారు. తన కుటుంబ సభ్యులు పెత్తనం చేలాయిస్తున్నారంటూ కొన్ని ఛానెళ్లల్లో వరసగా ప్రసారాలు చేస్తున్నారన్నారని కంటతడి పెట్టుకున్నారు. దీని వెనుక కొందరి ప్రోత్సాహం ఉందన్నారు. పెళ్లకూరు మండల తెదేపా నాయకులు సంచి కృష్ణయ్య, వేలూరు మురళీకృష్ణారెడ్డిలు మాట్లాడారు.

బాధిత మహిళకు ఆర్థిక సాయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేటకు చెందిన గుంటూరు మల్లికకు శుక్రవారం బలిజ చేయూత ఫౌండేషన్ ద్వారా రూ. 8 వేలు అందించారు. ఈమె ప్రమాదవశాత్తు పడి కాలు, చేయి విరగడంతో ఏపని చేయలేక శికిత్సకు తిప్పలు పడుతుండటంతో నగదు అందజేశారు. బలిజ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి హంస పృథ్వీచంద్, సునీతమ్మ పాల్గొన్నారు.

పూడిక నిండి.. దోమల దండు

✦ రూ.లక్షల్లో నిధుల దుర్వినియోగం

✦ ప్రధాన డ్రైనేజీ కాల్వలు: రెండు కి.మీ. ✦ మధ్య, చిన్న సైడు కాల్వలు: 26 కి.మీ.

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: కదలనంత పోయిన కాల్వలు.. పూడికతో నిండిన మురుగు ముందుకు సాగడం లేదు. కాల్వల ఆక్రమణలు గుర్తై పూడి పోవడంతో మురుగు రోడ్లపైకి చేరుతోంది. ప్రధాన కాల్వలు సరిగా లేక సైడుకాల్వల్లో నీరు పారక జనావాసాల మధ్యకు మురుగు చేరుతోంది. కాల్వలు సరిగా లేక ఖాళీ స్థలాల్లోకి వదలుతున్నారు. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. వెరసి నాయుడుపేటలో మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం గాడి తప్పుతోంది.

పూడికతీతకు నోచుకోక..

స్థానిక పడమర వీధి, గాంధీమందిరం, నవోదయ సెంటర్, రాజగోపాలపురం, దర్గా వీధి, ఆర్టీసీ బస్టాండు మీదుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు ప్రధాన డ్రైనేజీ కాల్వలు ఉన్నాయి. ఈ కాల్వలు పూడికతో మురుగు ముందుకు సాగడంలేదు. ఇళ్లలో నుంచి వదిలే వ్యర్థ జలాలు డ్రైనేజీ కాల్వల్లోకి చేర రోడ్లపైకి పొర్లుతున్నాయి. అధికారులు తూతూమంత్రంగా పూడిక తీత పనులు చేపట్టి మమ అనిపిస్తున్నారు. పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీత చేపట్టారు. యంత్రాలతో పూడిక తీసినట్లుగా బిల్లులు పెట్టి నగదు స్వాహా చేశారు. పూడిక తీత చేపట్టేందుకు ప్రత్యేకంగా మినీ రోబో ఉన్నా సద్వినియోగం కావడం లేదు.

మరుగుదొడ్ల పైపులు కాల్వల్లోకి

ప్రధాన, ఇతర డ్రైనేజీ కాల్వల్లోకి ఇళ్లలోని మరుగుదొడ్ల పైపులు అమర్చడంతో కాల్వలు వ్యర్థాలతో నిండుతున్నాయి. చెత్తచెదారం చేరి దోమలు ప్రబలుతున్నాయి. కాల్వలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. పాలకులు, అధికారులు మరుగుదొడ్ల పైపులు కాల్వల్లోకి అమర్చకుండా చర్యలు తీసుకుంటే పారిశుద్ధ్యం మెరుగుపడే అవకాశముంది.

అపరిశుభ్రతకు నిలయం

పట్టణంలోని లోతువానిగుంట నుంచి ఎన్ఎస్ ఆర్ కాలనీ వరకు ఒక కిలోమీటరు దూరం వరకు పట్టణం మీదుగా విన్నమాల సప్లయ్ ఛానల్ కొనసాగుతోంది. ఈ కాల్వలోకి మురుగు నీరు వదలడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. పిచ్చిమొక్కలు పెరిగి పందులు, కుక్కలు సంచరిస్తున్నాయి. ఈ కాల్వలో పూడిక తీత చేపట్టి కొన్ని లక్షలు స్వాహా చేశారు.

నాయుడుపేట పట్టణంలో మురుగు నిలిచిన విన్నమాల కాల్వ

మురుగునీటి చెరువులు:

పట్టణంలోని పిచ్చిరెడ్డితోపు, శ్రీరామ్‌నగర్, బీడీ కాలనీలు, లోతువానిగుంట, మునిరత్నంనగర్, తుమ్మూరు, విన్నమాల, బిరదవాడ ప్రాంతాల్లో సైడు కాల్వలు సరిగా లేక పూడికతో నిరుపయోగ ఖాళీ ప్రాంతాల్లోకి చేరుతున్నాయి. ఈ మురుగునీటి చెరువులు దోమల వృద్ధి కేంద్రాలుగా మారాయి. ఈ విషయమై కమిషనర్ ఫజులుల్లాను వివరణ కోరగా డ్రైనేజీ కాల్వల్లో ఇటీవల భారీ వర్షాలకు పూడిక తీశామని, పారిశుద్ధ్య సిబ్బంది చిన్నకాల్వల్లో పూడిక తీస్తున్నారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట విన్నమాల కాల్వలో చెత్త పేరుకు పోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. చీకటి పడితే దాడి చేస్తున్నాయి. - మోహన్, స్థానికుడు

సమాధానం: కాల్వలో చెత్త చెదారం తొలగిస్తున్నాం. దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నాం

- ఫజులుల్లా, కమిషనర్

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 5వ వార్డు ప్రాథమిక పాఠశాల సమీపంలో చెత్త నిల్వలు పేరుకు పోయాయి. ఈ చెత్త తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సమీపంలో పాఠశాలలోని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ఇక్కడ చెత్త నిల్వలు తొలగించాలి. - మల్లికార్జున్

సమాధానం: పరిశీలించి చెత్త నిల్వలు తొలగిస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

- రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేక పోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. దోమలబెడదతో అనారోగ్య సమస్యలకు గురౌతున్నామన్నారు. - రమేష్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- శేఖర్‌బాబు, విద్యుతుశాఖ, ఏడీ

ర.భ.రోడ్డుకు రూ.40 లక్షల కేటాయింపు

ఈనాడు కథనానికి స్పందన

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పాత ఉపఖజానా కార్యాలయం ఎదుట ర.భ. రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ. 40 లక్షలు కేటాయించింది. ఈ రోడ్డు దుస్థితిపై ఈనాడులో కథనం ప్రచురితం కావడంతో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. మేనకూరు సెజ్‌లోని కంపెనీలకు రాకపోకలు సాగించే భారీ వాహనాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చొరవ తీసుకుని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రెండు విడతల్లో నిధులు కేటాయించారు. ఆన్‌లైన్ టెండర్లలో పనిని దక్కించుకున్న గుత్తేదారు రోడ్డు వేయనున్నారు.

లీకులకు మరమ్మతులు

స్పందనకు వందనం

బాలాయపల్లి, న్యూస్‌టుడే: బాలాయపల్లి గ్రంథాలయం సమీపంలోని తాగునీటి పైపుల లీకులకు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' కథనంలో సమస్య ప్రచురితమైన విషయం విదితమే. గ్రామ కార్యదర్శి లీలావతి చొరవ తీసుకుని లీకులను గుర్తించి మరమ్మతులు చేశారు.

దెబ్బతిన్న గృహాల్లో ఉండలేం

వాకాడు, న్యూస్‌టుడే: మాకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పక్కాగృహాలు దెబ్బతిన్నాయని వాటిలో ఉండలేకున్నామని మండలంలోని యర్రగాటపల్లి పంచాయతీ గద్దలమిట్ట గిరిజనులు అధికారులకు విన్నవించారు. శుక్రవారం సాయంత్రం కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో వీధిదీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, ఉప తహసీల్దార్ రఫీ, ఆర్ఐ అఖిల్, పాల్గొన్నారు.

ప్రజాసేవలో అధికారులు భాగస్వాములు

చిట్టమూరు, న్యూస్‌టుడే: ప్రజా సేవలో అధికారులు భాగస్వామ్యులు కావడం సంతోషమని గూడూరు, సూళ్లూరుపేట డివిజనల్ అభివృద్ధి అధికారులు వాణిరెడ్డి, జాలిరెడ్డి అన్నారు. శుక్రవారం చిట్టమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏవో గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన విజయలక్ష్మి సన్మానసభలో పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ విజయలక్ష్మి, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'కామిరెడ్డి దూకుడు మానుకోవాలి'

పెళ్లకూరు, న్యూస్‌టుడే: వైకాపా నాయకుడు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి దూకుడు ఇకనైనా మానుకోవాలని పెళ్లకూరు మండల తెదేపా సీనియర్ నేతలు పాపాడి రాజగోపాల్‌రెడ్డి, పేరం రమేష్‌నాయుడులు హెచ్చరించారు. శుక్రవారం చిల్లకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ ఆపార్టీ నాయకుల వైఖరిలో మార్పులేదన్నారు. చెరువులో సాగునీటిని వృథాచేసే అధికారం ఆయనకు ఎవరిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గం ప్రశాంతంగా ఉన్నప్పటికీ చిల్లకూరులో కామిరెడ్డి దూకుడుతో గ్రామంలో అశాంతి నెలకొందన్నారు. వీరిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని కురుగొండ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో నారాయణరెడ్డి శుక్రవారం పరిశీలించారు. కూలీలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు రోజువారీ కూలీ గిటుబాటు అయ్యే విధంగా కొలతలు ఇవ్వాలని సూచించారు. అనంతరం ఓజిలి ఎస్టీ కాలనీలో వేస్తున్న సిమెంటు రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఉపాధిహామీ ఏపీవో చిన్నయ్య, ఏఈ రవి, సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ ఇన్‌ఛార్జి అధికారిగా దేవదానం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మేజర్ పంచాయతీ ఇన్‌ఛార్జి అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో దేవదానాన్ని నియమించినట్లు ఎంపీడీవో సాయిప్రసాద్ తెలిపారు. ఆ మేరకు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఈవో ప్రవల్లిక దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తడ, న్యూస్‌టుడే: అక్కంపేట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని అక్కంపేట, చేనిగుంట, కొండూరు, కాదలూరు, గొల్లలములువు, గోపాల్‌రెడ్డిపాళెం తదితర గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డిస్కం ఏఈ మురళి తెలిపారు. ఉపకేంద్రంలో 33కేవీ ఏబీ స్విచ్ ఏర్పాటు పనుల నేపథ్యంలో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

ఉపాధిహామీతో చెరువుల అభివృద్ధి

రాచపాళెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఓజిలి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లోని చెరువులు, గుంటలు, కాలువలను అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీవో చిన్నయ్య తెలిపారు. 2025-2026 సంవత్సరానికి గాను మండలంలో రూ. 7.5 కోట్లతో గ్రామాల్లో 352 పనులు గుర్తించినట్లు తెలిపారు. వేసవిలో పశువులు నీరు తాగేందుకు రూ. 5.10 లక్షలతో గ్రామాల్లో విధిగా 17నీటి తొట్టెలు నిర్మించినట్లు తెలిపారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో 34 పశువుల షెడ్లు నిర్మించామన్నారు. ఉపాధిహామీ పథకంలో గ్రామీణ ప్రజలకు 100రోజులు జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం గం.12ల వరకు కూలీలతో పనులు చేయించి గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

శిథిల భవనం.. ఇబ్బందికరం

నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం భవనం ఎదుట శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని అలాగే వదిలేశారు. ఈ భవనం నిరుపయోగంగా మారింది. కొత్త భవనానికి ఎదురుగా ఉండటంతో ఆసుపత్రి కనిపించడం లేదు. రోగులకు ఇబ్బందిగా మారింది. కొత్త వాళ్లు రావాలంటే సమస్యగా ఉంది. శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించేలా వైద్యాధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

ఆదమరిస్తే కాల్వలో పడాల్సిందే

నాయుడుపేట రైల్వేస్టేషన్ నుంచి బజారు వీధుల్లోకి వచ్చే వీధిలో సైడుకాల్వ కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని నెలలుగా కోతకు గురై ఉంది. సగం రోడ్డు దెబ్బతింది. సైడుకాల్వ రోడ్డు దాటే చోట మరమ్మతులు చేయాల్సి ఉంది. పొరపాటున రాత్రి వేళల్లో రోడ్డుపై సాఫీగా వస్తే కాల్వలో పడే అవకాశముంది. అధికారులు ఈ కాల్వ బాగుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

గుంతల ప్రయాణం

సూళ్లూరుపేట మండలంలోని మతకాముడి కూడలి రోడ్డు నుంచి సుగ్గుపల్లి గ్రామానికి వెళ్లే ర.భ రహదారి గుంతలు పడడంతో ప్రజలు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు పెద్దవి కావడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

రైల్వేస్టేషన్లో వాహనాలకు భద్రత కరవు

తడ రైల్వేస్టేషన్లో ప్రయాణికుల ద్విచక్ర వాహనాల భద్రత గాల్లో దీపంలా మారింది. స్టేషన్లో నిలిపిన వాహనం తిరిగొచ్చేలోపు ఉంటుందన్న నమ్మకం లేకుండా పోయింది. అనుమతి పొందిన గుత్తేదారు 20 రోజులకు పైగా పత్తాలేకుండా పోయారు. దీంతో ప్రయాణికులు స్టేషన్ పరిసరాల్లో వాహనాలను నిలిపి వెళ్తున్నారు. ఆవరణలో నిఘా కెమెరాలు లేక పోవడంతో చోరీలకు అడ్డు లేకుండా పోతుంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, తడ

ఆర్డీవోను కలిసిన భాజపా నాయకులు

ఆర్డీవో దేవేందర్‌రెడ్డితో నాయకులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్డీవో దేవేందర్‌రెడ్డిని భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్రరెడ్డి, కార్యదర్శి బెజవాడ విజయమ్మ, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడు అత్తిరాల కిరణ్‌కుమార్‌గౌడ, నూతలపాటి శ్రీనివాసులు, మురళి, శ్రీనివాసులు, వాసు, శరవణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కప్ పోటీలకు గణేష్ ఎంపిక

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు తిరుమూరు గణేష్ మణిరత్నం ఏప్రిల్ 21 నుంచి 26 వరకు ఇరాక్ దేశం సులేమానియా కేంద్రంగా జరగనున్న ఆర్చరీ ఆసియా కప్ స్టేజీ-2 విభాగం పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. హర్యానా రాష్ట్రం సోనిపట్టు కేంద్రంగా ఈనెల 23 నుంచి 27 వరకు జరిగిన ఆసియా కప్ ఎంపిక పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచడంతో భారత ఆర్చరీ క్రీడా సంస్థ వీరిని ఎంపిక చేసినట్లు గణేష్ మణిరత్నంకు ఆహ్వానం అందింది.

పన్ను బకాయిలు.. అభివృద్ధికి ఆటంకం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూలు కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. పంచాయతీ లావాదేవీలన్నీ పూర్తిగా ఆన్‌లైన్ కావడంతో బకాయిలకు సంబంధించిన పురోగతిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు. వంద శాతం వసూళ్లు జరగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. పన్ను అధికంగా వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 60 శాతం మాత్రమే వసూలు చేశారు.

లక్ష్యానికి సుదూరం: మార్చి మొదటి పక్షంలో 75 శాతం, నెలాఖరుకు 100 శాతం పన్ను వసూలు చేయాలని నిబంధనలున్నా దాదాపు 90 శాతం పంచాయతీలు మార్చి సమీపిస్తున్నా లక్ష్యం చేరుకోలేదు. గత ప్రభుత్వం హయాంలో కొన్నిచోట్ల పన్నులు అసాధారణంగా పెంచడంతో బకాయిలు భారీగా పెరిగిపోయాయి. వాటిని రాబట్టడం ప్రస్తుత కార్యదర్శులకు ఇబ్బందిగా మారింది.

లీగల్ నోటీసులే తరువాయి

ఇప్పటి వరకు పన్ను చెల్లించని వారికి నోటీసులు జారీ చేస్తాం. మార్చి వచ్చే ఏడాది బడ్జెట్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కాబట్టి ఫిబ్రవరిలోనే పన్ను వసూలు చేయాలని ఇదివరకే సిబ్బందికి సూచించాం. వీలైనంత త్వరలోనే పూర్తి చేస్తాం.

- మురళీకృష్ణ, ఎంపీడీవో

స్వర్ణ పంచాయతీలతో పక్కా లెక్కలు

మొత్తం పంచాయతీలు	: 19
అసెస్‌మెంట్లు	: 7613
చెల్లించింది	: రూ.28.7 లక్షలు
బకాయిలు	: రూ.18.68 లక్షలు

చెంచమ్మతల్లికి ప్రత్యేక పూజలు

ప్రత్యేకాలంకరణలో చెంచమ్మతల్లి

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని కాశీతోటలో చెంచమ్మ ఆలయం వద్ద శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. డక్కిలి మండలం కొలితోటలోని చెంచమ్మ ఆలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకాలంకరణ, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తమిళనాడు, కర్ణాటక, ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వచ్చారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రాత్రి అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు.

వేడుకగా కోదండరామస్వామి కల్యాణోత్సవం

ప్రత్యేకాలంకారంతో సీతా సమేత కోదండరామస్వామి

వెంకటగిరి, న్యూస్‌టుడే: బంగారుపేటలోని కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా స్వామివారికి ఆలయ నిర్వాహకులు కల్యాణాన్ని చేపట్టారు. సీతా సమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను పూలు, పట్టువస్త్రాలతో ముస్తాబు చేశారు. వేద పండితుల సమక్షంలో, భక్తులు రామనామ స్మరణతో కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

అభయ వేంకటేశ్వరస్వామి ఆలయం తితిదేకు అప్పగింత

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖినదీ తీరాన ఉన్న శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం నిర్వాహకులు తితిదే అధికారులకు స్వాధీనం చేశారు. ఈప్రాంతంలోని స్వామివారి ఆలయాన్ని కొన్ని రోజులు క్రితం తితిదేలో విలీనం చేయడం తెలిసిందే. ఈమేరకు తితిదే సూపరింటెండెంట్ జ్ఞానప్రకాశం, సివిల్ ఇంజినీర్లు వరప్రసాద్, వెంకటేశ్వర్లు ఆగమ సలహామండలి సభ్యులు శ్రీనివాసాచార్యులకు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నిర్వాహకులు నరసింగరావులు ఆలయానికి సంబంధించి ఇతర ఆస్తుల పత్రాలు అందజేశారు. శనివారం తితిదే ఆగమశాస్త్ర ప్రకారం స్వామివారికి నిత్యపూజలు జరుగుతాయని తితిదే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు రంగినేని కృష్ణయ్య, తిమ్మాజీకండ్రిగ మాజీ సర్పంచులు మనోహర్, రమణయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ సేవలు వినియోగించుకోవాలి

కార్మికులకు అవగాహన కల్పిస్తున్న జేడీ డా.పద్మజ

తడ, న్యూస్‌టుడే: ఈఎస్ఐ సేవలను కార్మికులు సక్రమంగా వినియోగించుకోవాలని జేడీ డా.పద్మజ కోరారు. ఈఎస్ఐ పక్షోత్సవాల్లో భాగంగా సూళ్లూరుపేట ఈఎస్ఐ డయాగ్నోస్టిక్ సెంటరు ఆధ్వర్యంలో స్థానిక నిప్పో పరిశ్రమలో శుక్రవారం కార్మికులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈఎస్ఐ నుంచి అందే సేవలను ఆమె కార్మికులకు వివరించారు. అనంతరం కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రామకృష్ణ, ప్రేమ్‌చంద్, లీలాకుమారి, ఉమామహేశ్వర్, కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్ర పూజలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన భరణి కుటుంబ సభ్యులు స్వామివారికి వస్త్రాభిషేకం చేశారు. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని శివనామస్మరణలతో స్వామివారిని దర్శించుకున్నారు.

నీటి సమస్యా.. పరిష్కరిస్తారు వీరు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడితే సమస్య పరిష్కారానికి స్వర్ణవార్డు ఎమినిటీస్ కార్యదర్శులను నియమించారు. వీరు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తాగునీటి కొరత, కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. నీటి సమస్య తలెత్తితే వెంటనే సిబ్బందికి సమాచారం తెలిపి పరిష్కారానికి ప్రయత్నించవచ్చు. స్వర్ణవార్డు ఎమినిటీస్ కార్యదర్శుల సెల్‌ఫోన్ నెంబర్లు అందుబాటులోకి తెస్తున్నట్లు కమిషనర్ ఫజులుల్లా పేర్కొన్నారు.

వార్డు	స్వర్ణ వార్డులు	వార్డు ఎమినిటీస్ కార్యదర్శి పేరు	సెల్‌ఫోన్ నెంబరు
1, 2, 22, 23	భరత్‌నగర్, బేరిపేట	సంగీత	90101 04272
24, 25,4, 5	తుమ్మూరు, ఎంఆర్‌నగర్	చంద్రమోహన్	85008 45554
3, 10, 14, 15	ఆర్ముగంనగర్, గరిడీవీధి	దయాకర్	94915 37530
8, 9, 11, 13	రాజగోపాలపురం, శంకరాపురం	సాయిగణేష్	99669 79622
12, 7	గిండివారితోట	హంసపాదుక	63049 51067
6, 17,18, 19, 20	భూపయ్యకాలనీ, ఎల్ఏసాగరం	హేమంత్‌కుమార్	80954 49162
16, 18, 20, 21	బీఎంఆర్‌నగర్, లోతువానిగుంట	శ్రావణి	76759 85676

క్రైం కార్నర్

యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం పండ్లూరు గ్రామం సమీప రైలు పట్టాలపై అనుమానాస్పద రీతిలో పడి ఉన్న షేక్.హుస్సేన్(33) మృతదేహానికి శుక్రవారం నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు మృతుడ్ని హిజ్రాలు కిడ్నాప్ చేయడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డీఎస్పీ చెంచుబాబు ఈ ఘటనపై పర్యవేక్షిస్తున్నారు.

మహిళపై దాడి

ఓజిలి, న్యూస్‌టుడే: తనపై దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలు దాసరి మాధవి శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. సూళ్లూరుపేటకు చెందిన దాసరి మాధవి దగ్గర ఓజిలి బీసీకాలనీకి చెందిన వ్యక్తి అప్పు తీసుకుని తిరిగి చెల్లించక పోవడంతో నగదు ఇవ్వాలని అడిగినందుకు దాడిచేసి తీవ్రంగా గాయ పరిచినట్లు తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించామన్నారు. ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

దేశంలో సమృద్ధిగా బంగారు గనులు 8లో || నేటి నుంచి టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 10లో

ఆపం'ఢీ'!!

- రహదారులపై ప్రమాదాల పరంపర
- కూడళ్లు, బస్‌బేల చెంతనే నిలుపుతున్న ఆటోలు, ప్రైవేటు బస్సులు
- పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ఎన్నో

ఈనాడు–విశాఖపట్నం

నగర రోడ్లపై కొందరు వాహనదారుల నిర్లక్ష్యం ఎన్నో ప్రమాదాలకు కారణమై నిండు ప్రాణాలను బలిగొంటోంది. పోలీసు కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. వీటికి కారణాలపై రోడ్డు భద్రత కమిటీ ఇటీవల చర్చించింది. ట్రాఫిక్ సిగ్నల్స్, బస్‌బేల వద్ద వాహనాలను అకస్మాత్తుగా ఆపడం ఓ కారణమని గుర్తించారు. వైకాపా హయాంలో ప్రణాళిక అనేది లేకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. గ్రీన్ సిగ్నల్ పడగానే వాహనాలు వేగంగా ముందుకెళ్తాయి. ఆ సమయంలోనే ప్రయాణికుల కోసం ఆటోలు, బస్సులను ఒక్కసారిగా నడిరోడ్డుపై నిలిపేస్తున్నారు. పోర్టు ఆసుపత్రి కూడలి, అక్కయ్యపాలెం, గురుద్వారా, వెంకోజీపాలెం, ఎండాడ, విశాఖ వ్యాలీ స్కూలు సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఉన్నా ప్రయాణికుల కోసం ఆటోలను రోడ్లపై నిలపడంతో ట్రాఫిక్ సమస్యతోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయి.

తెలుగుతల్లి పైవంతెన సమీపంలో సిగ్నల్ పనిచేయక అడ్డదిడ్డంగా వెళుతున్న వాహనాలు

అక్కడ హడలే: విమానాశ్రయం నుంచి ఆటోనగర్ వరకు ప్రయాణం అంటే జనం హడలెత్తిపోతున్నారు. వారం రోజుల వ్యవధిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. విమానాశ్రయం ప్రాంగణంలో పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి వస్తుందని సిగ్నల్‌కు సమీపంలో రోడ్డుపైనే కొందరు కార్లు, ఇతర వాహనాలను వరుసగా నిలిపేస్తున్నారు. రోడ్డు ఇరుకై ద్విచక్ర వాహన చోదకులు భారీ వాహనాల సమీపంగా, ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తోంది. షీలానగర్ పెట్రోలు బంకు సమీపంలోనూ భారీ వాహనాలు సర్వీసు రోడ్లపై నిలుపుతుండటం ప్రమాదాలకు కారణమవుతోంది.

★ ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయని చోట, సిబ్బంది లేని కూడళ్లలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వెళుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దొండపర్తి పరిధిలో మూడు రోజుల క్రితం ఓ కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. సిగ్నల్స్ వ్యవస్థ పనిచేయక రోడ్డు దాటే పాదచారులను వాహనాలు ఢీకొడుతున్నాయి.

- 'స్మార్ట్ సిటీ ప్రాజెక్టు'లో ట్రాఫిక్ సిగ్నల్స్: 100
- ప్రస్తుతం పనిచేస్తున్నవి: 76
- నిర్వహణ: పదేళ్ల కాలం పూర్తయింది. తాజాగా టెండర్లు పిలిచారు

గురుద్వారా కూడలిలో నడిరోడ్డుపై నిలిపిన ఆటోలు..

3న కనకమహాలక్ష్మి ఆలయం మూసివేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న పాతనగరంలో ఉన్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ ఈఓ కె.శోభారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, ఆలయాన్ని మూసి వేస్తామన్నారు. గ్రహణం వీడిన తర్వాత రాత్రి 8.30 గంటల సమయంలో సంప్రోక్షణ చేసి ఆలయాన్ని తెరుస్తామన్నారు. ఆ రోజు అన్నదానం రద్దు చేసినట్టు తెలిపారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్: శనివారం 6:06 గం॥లకు
సహరి: ఆదివారం 4:59 గం॥లకు

అ'పూర్వ' కలయిక

దేశంలో ఎన్నో కీలక పదవులు నిర్వర్తించిన వారు...ప్రస్తుతం అత్యంత ముఖ్యమైన విధులు నిర్వర్తిస్తున్న వారు...వివిధ రంగాల్లో రాణించిన వారు..ఇలా ఎందరో శుక్రవారం ఏయూలో జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరయ్యారు. పరస్పరం తమ అనుభవాలను పంచుకున్నారు. –న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 37 అంశాలతో అజెండా కాపీలను కార్పొరేటర్లకు అందజేశారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. అయితే టేబుల్ అజెండాగా మరో 13 అంశాలను చేర్చేందుకు, కార్పొరేటర్ల ఆటల పోటీలకు నిర్ణయం తీసుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుత పాలకవర్గానికి ఇదే చివరి సమావేశంగా భావిస్తున్న నేపథ్యంలో దాదాపు సభ్యులందరూ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. తొలుత వైకాపా తరఫున గొలగాని హరి వెంకట కుమారి, తర్వాత కూటమి తరఫున పీలా శ్రీనివాసరావు మేయర్లుగా వ్యవహరించారు. ఉపమేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ఆయన్ను పదవి నుంచి దించేసింది. మరో ఉపమేయర్ కటుమూరి సతీష్ మాత్రం ఐదేళ్లు పదవిలో ఉన్నారు. మార్చి 17తో పాలకవర్గ పదవీ కాలం ముగుస్తుంది.

(c) eenadu

ఆ క్షణంలో...

గురుద్వారా బస్‌స్టాప్‌లో ఓ ప్రయాణికుడు శుక్రవారం మధ్యాహ్నం బస్సు ఎక్కుతుండగా అది ముందుకు కదిలింది. దీంతో ఆ వృద్ధుడు వెనక్కి పడిపోబోయాడు. వెనుకే ఉన్న ఓ వ్యక్తి వెంటనే అప్రమత్తమై పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

– ఈనాడు, విశాఖపట్నం

CAUTION NOTICE

Under the instructions from my clients Sri 1. Sri Bhupathiraju Kiran Kumar Raju, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, residing at Flat No.5A, Macherla Apartments, Street No.6, Uma Nagar, Kundan Bagh, Begumpet, Hyderabad. 2. Sri Bhupathiraju Krishna Kumar Raju, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, residing at D.No.50-117-17/9/3, Seethammadhara, Visakhapatnam. 3. Sri Bhupathiraju Chaitanya Varma, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, Hindu, aged 30 years, residing at House No.50-25-12, Narasimha Nilayam, T.P.T Colony, Visakhapatnam-530013, 4. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, S/o Late Narayana Raju, residing at D.No.66-67, Flat No.201, Surya Residency, Madhura Nagar, Ameerpet, Hyderabad-500038. I am hereby issuing the following caution notice to the general public. Our Clients have purchased the below mentioned B Schedule item No.1, item No.2, Item No.3, Item No.4 from Sri Kalidindi Viswanadham, S/o Sri K Bangaru Raju, residing at Flat No.202, Anjani Heights, ASR Nagar, Bheemavaram, West Godavari Dist and Sri Uddaraju Yugandra Nagendra Varma, S/o U Raghavendra Varma, residing at D.No.2-5-8, Sivaraopeta, Bheemavaram, West Godavari District vide it's document No.6414/2016, 6412/2016, 6415/2016, 6413/2016 and since the date of purchase my clients are in occupation of the below mentioned B Schedule properties and prior to purchase of the same one Sri Kakarlapudi Srikanth S/o Sri K Venkata Narsimha Raju, resident of Narayana Gajapathirajapuram, Anandapuram Mandal, Visakhapatnam Dist who has executed the registered sale agreement with GPA in favour of the said Kalidindi Viswanadham and Uddaraju Yugandra Nagendra Varma by way of registered document No.1860/2015 and delivered vacant possession/physical possession to them inrespect of A schedule mentioned property and infact the said A Schedule property purchased by Kakarlapudi Srikanth from Sri Gadiraju Satya Srinivasa Raju, S/o late Ramakrishna Raju, Hindu, aged 45 years, residing at D.No.31-27-62, Kurmannapalem, Visakhapatnam and Sri Kutcherlapati Venkata Suryanarayana Raju, S/o Chandra Raju, residing at D.No.31-27-62, Kurmannapalem, Visakhapatnam by way of obtaining the regular registered sale deed bearing No.8109/2006 dt:17-10-2006, prior to that the said Gadiraju Satya Srinivasa Raju and Sri Kutcharalapati Venkata Surya Narayana Raju has obtained the possessory sale agreement cum GPA from one Sri Thotha Venkata Syamala Rao S/o late Ramachandra Rao, employee, residing at MIG-II, V-66, VUDA Colony, Vinayaka Nagar, Old Gajuwaka, Visakhapatnam by way of registered document No.8071/2006 dt:16-10-2006 who was the absolute owner and possessor of the same and who delivered right, title, interest and whatsoever over the same to his vendees as stated above and inview of purchase of the item No.B schedule properties, which are part and parcel of A schedule mentioned property, my clients mutated their names in 1-B account dt:12-4-2021 and obtained pattadar and passbooks on 6-2-2019 and my clients are absolute owners and possessors of the below mentioned B schedule properties but without having any manner of right, title, interest some third and unconnected persons namely 1. Smt Kalluri Savitri, 2. Smt Doolla Saroji 3. Smt Medipalli Rajeswari 4. Smt Palaka Lakshmi 5. Smt Mediddi Sundaramma 6. Smt Sunkara Indira 7. Smt Uttaravilli Sakuntala 8. Smt Yendabilli Jagadamba 9. Smt Saladi Kusuma Kumari 10. Smt Tamanana Ramani 11. Smt Thota Lakshmi 13. Smt Manikonda Lalitha 14. Kum Thota Satya 15. Smt Eeti Mani 16. Smt Kamireddi Jaya 17. Sri. Medipalli Venkata Surya Bhaskara Rao 18. Sri. Medipalli Venkata Prasada Rao 19. Sri. Medipalli Venkata Rama Murty 20. Smt. Battina Surya Kantham are trying to grab our client's property by obtaining an exparte orders in O.S.309/2021 on the file of the Hon'ble VI Additional Senior Civil Judge court at Visakhapatnam and basing on the exparte orders strength the above said persons are trying to alienate the B schedule properties by creating sham documents, which are not at all maintainable under law. Infact my clients have instituted the suit in O.S.92/2021 on the file of the Hon'ble IV Additional District and Sessions Judge at Visakhapatnam against the above said persons and sought for the relief of declaration of their title and sought for a consequential relief of permanent and prohibitory injunction and at present the above said two suits are sub-judice, particularly the comprehensive suit for declaration of title in O.S.92/2021 is sub-judice, as such any alienation or creation of any registered document is clearly hit by doctrine of lis pendency under section 52 of Transfer of property Act, as such i am hereby cautioned the general public not to enter into any deed or deeds in respect of the B schedule properties with the above said persons No.1 to 11 & 14 to 20 and after publication of this general caution also if any person entered into any agreement or deed or deeds with them, my clients will take necessary civil and criminal action at their costs and peril.

"A" SCHEDULE

The vacant dry land in an extent of Ac.5.10 cents or 2.040 hectors i.e. Ac. 4.48 cents in S.No. 45/2 and Ac.0.62 cents in S. No. 45/3, which is situate at Nidigattu Village Panchayat, Hamlet of Nerellavalasa Village, within the limits of Bheemunipatnam SRO as well as Bheemunpatnam Municipal Corporation, within the limits of Visakhapatnam District bounded by:

East : S. No. 47 of the vacant land, **South** : Others property,
West : S. no. 45/1 of the vacant land, **North** : Gedda.

"B" SCHEDULE

Item No.1: Sri Bhupathiraju Kiran Kumar Raju had purchased Item No.1 in "B" schedule property Ac.1.57 ½ cents, which is undivided and un specified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.

Item No.2: Sri Bhupathiraju Krishna Kumar Raju had purchased Item No.2 in "B" schedule property Ac.1.55 cents, which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.

Item No.3: Sri Bhupathiraju Chaitanya Varma had purchased Item No.3 in plaint "B" schedule property Ac.0.42 ½ cents which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.

Item No.4: Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju had purchased Item No.4 in "B" schedule property Ac.1.55 cents, which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.

DATLA SATYA VARMA, ADVOCATE.
KURMANNAPALEM, GAJUWAKA , **Mob. No: 9966081986**

దేశంలో సమృద్ధిగా బంగారు గనులు

◆ జియో థర్మల్ ఎనర్జీతో విద్యుత్తు
◆ అరుదైన ఖనిజాల తవ్వకంపై కేంద్రం దృష్టి
◆ 'ఈనాడు'తో జీఎస్‌ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎన్.కుటుంబరావు

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం: 'దేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మరికొన్ని ప్రాంతాల్లో బంగారు గనులు సమృద్ధిగా ఉన్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని వెలికి తీస్తున్నాం' అని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్‌ఐ) మాజీ డైరెక్టర్ జనరల్ ఎన్.కుటుంబరావు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో 98 శాతం భూభాగాన్ని జీఎస్‌ఐ జల్లెడపట్టిందన్నారు. ఎక్కడ ఏ రకమైన రాళ్లు ఉన్నాయి, వాటిల్లో ఏ ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయో గుర్తించిందన్నారు. హిమాలయాల్లో వెళ్లేందుకు అవకాశం లేని చోట అన్వేషణ జరగలేదన్నారు. శుక్రవారం విశాఖలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరైన ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.

టన్నుకు మూడు గ్రాములొచ్చినా: ఇప్పటి వరకు దేశంలో హైగ్రేడ్ బంగారం ఎక్కడ లభిస్తుందో అక్కడే తవ్వకాలు సాగాయి. ఇప్పుడు మీడియం గ్రేడ్ ప్రదేశాలను గుర్తిస్తున్నారు. ఒక టన్నులో ఐదు గ్రాముల బంగారం వస్తేనే గనుల్లో తవ్వకాలు జరిగేవి. ఇప్పుడు ఒక టన్నుకు మూడు గ్రాములొచ్చిన ప్రదేశాల్లోనూ జరుపుతున్నారు. తక్కువ గ్రేడ్ వస్తే సాంకేతికతను ఉపయోగించి ప్రాసెసింగ్ ఖర్చు తగ్గించుకుంటున్నారు. ఏపీలోని కర్నూలు జిల్లాలో బంగారు గనుల తవ్వకాలు త్వరలోనే ప్రారంభం కావచ్చు. డక్కన్ గోల్డ్ మైన్స్ అనే కంపెనీ వాటిని వెలికితీయనుంది.

వేడి నీటితో విద్యుత్తు: బొగ్గు గనులున్న కొన్ని చోట్ల అక్కడి భౌగోళిక పరిస్థితుల వల్ల తవ్వకాలు జరిపినప్పుడు వేడి నీళ్లు ఊటకి వస్తున్నాయి. ఈ నీళ్లతో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. దీనికి సంబంధించి జీఎస్‌ఐ ఆధ్వర్యంలో తెలంగాణలోని మణుగూరులో ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టాం. అక్కడ బొగ్గు గనుల నుంచి వస్తున్న వేడి నీళ్ల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చని గుర్తించి ఆ ప్రాజెక్టు నిర్వహణ మణుగూరు బొగ్గు గనుల కేంద్రానికి అప్పగించాం. త్వరలో అది ప్రారంభమవుతుంది. అలాగే హిమాలయాల్లో కొన్ని చోట్ల వేడి నీళ్ల ఊటలున్నాయి. అక్కడి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. దీనివల్ల ఎటువంటి కాలుష్యం ఉండదు.

ఉద్ధృతంగా ఖనిజాన్వేషణ: ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్ ఏర్పాటుకు కేంద్రం ప్రతిపాదించడం మంచి నిర్ణయం. లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్, మాంగనీస్ బీచ్ శాండ్ నుంచి వచ్చే నియోడిమియం వంటి అరుదైన ఖనిజాలు ప్రాసెస్ చేసే సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతాయి. రేర్ ఎర్త్ మినరల్స్ గుర్తింపునకు జీఎస్‌ఐ అనేక ప్రాజెక్టులు చేపడుతోంది. గతంలో జియాలజిస్టులు 250 ప్రాజెక్టులు చేస్తే నేడు 2 వేలకుపైగా చేయిస్తోంది. క్షేత్రస్థాయిలో ఖనిజాన్వేషణ ఉద్ధృతంగా నిర్వహిస్తోంది.

ఎన్‌ఎంఈటీతో: ఖనిజాన్వేషణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఎన్‌ఎంఈటీ)కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయా ప్రాంతాల్లో ఖనిజాల మీద పరిశోధన జరిపి అవి లభ్యమయ్యే అవకాశం ఉందని సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పిస్తే కేంద్రమే అందుకు నిధులు అందిస్తుంది. ఆసక్తి ఉన్న ప్రైవేటు వ్యక్తులకు ఇది ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఇప్పటి వరకు రూ.3 వేల కోట్లు ఈ తరహా ప్రాజెక్టులపై కేంద్రం ఖర్చు చేసింది. ఉత్తర భారత విశ్వవిద్యాలయాలు, ఐఐటీల్లో జియాలజీ కోర్సు వైపు మొగ్గు చూపే వారి శాతం అధికంగా ఉంది.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రామాణికంగా నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఒత్తిడిని పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది పేపర్లను పరిశీలించి విద్యార్థులు తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వైద్యులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

❖ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వైద్యుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

❖ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వాళ్లను ప్రొఫైలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

❖ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

ఏప్రిల్ 4న రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల నిర్వహణ తేదీల్లో మార్పులు చేస్తున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 28 నుంచి ఎస్టేట్ జిల్లాలో జరగాల్సిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలను ఏప్రిల్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల పరీక్షల నేపథ్యంలో పోటీలను వాయిదా వేసామన్నారు. సైక్లింగ్‌తో పాటు మాస్టర్స్ టెన్నిస్ (40 ప్లస్), బ్యాడ్మింటన్ పురుషులు, మహిళలు (35-40), అథ్లెటిక్స్ పురుషులు (35-40) పోటీలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల అథ్లెట్లు శాప్ వెబ్‌సైట్ sports.ap.gov.in లో పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

ప్రణాళిక విభాగానికి ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో శుక్రవారం నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 15 వినతులు వచ్చాయి. పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ. ప్రభాకర్‌రావు వాటిని స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. మధురవాడ జోన్‌కు-1, తూర్పు-5, దక్షిణం-2, ఉత్తరం-4, పెందుర్తి-3 వినతులు వచ్చాయి.

వినతులు స్వీకరిస్తున్న ప్రభాకర్‌రావు

1న జూలో చిత్రలేఖనం పోటీలు

ఎండాడ, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జూ పార్కులో మార్చి 1న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు జూ క్యూరేటర్ జి.మంగమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు జూలో జంతువులు, మొక్కలు, ప్రకృతి వంటి అంశాలపై.. 6 నుంచి 10వ తరగతి వారికి మనుషులు, వన్యప్రాణుల సహజీవనానికి తోడ్పడే ఔషధ మొక్కలు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ వంటి అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. వీటికి సంబంధించిన రంగులను ఇంట్లోనే సిద్ధం చేసుకోవాలన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు జూ లోపల ఉన్న బయోస్కోప్‌లో పోటీలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9491569344, 7893622900 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

38 వేల తాబేళ్ల గుడ్లు సేకరణ

సాగర్‌నగర్ బీచ్‌లో తాబేళ్ల సంరక్షణ హేచరీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఆర్కేబీచ్, సాగర్‌నగర్, ఉప్పాడ, నాగమయ్యపాలెం తీరాల్లో దాదాపు 38 వేల తాబేళ్ల గుడ్లను సేకరించామని అటవీ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ప్రతి రోజూ రాత్రి పూట సముద్రంలో నుంచి ఇసుకతిన్నెల్లోకి వచ్చిన తాబేళ్లు గుడ్లుపెట్టిన తదనంతరం సాగరజలాల్లోకి వెళ్లిపోగా ఉదయం మత్స్యకారులు సేకరించి అటవీశాఖ నెలకొల్పిన హేచరీల్లో (సంరక్షణ కేంద్రాల్లో) ఉంచుతున్నారన్నారు. పొదిగిన పిల్లలను మార్చి నెల నుంచి దశలవారీగా ఉన్నతాధికారుల సమక్షంలో సముద్రంలోకి విడిచిపెడతామన్నారు. గతేడాది డిసెంబరు చివరి వారంలో గుడ్లు సేకరణ ప్రక్రియను ప్రారంభించగా పొదిగేందుకు అనువైనవి జనవరి 13 నుంచి లభ్యమవుతున్నాయన్నారు. ఇలా ఇప్పటి వరకు సేకరించిన గుడ్లను నాలుగు హేచరీల్లో సంరక్షిస్తున్నట్లు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

Tata Harrier EV Empowered 75(Topend), 16.5K Driven, 2025 Model Car for Sale. Call 8008630999, 7989879528.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FOR SALE

ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు
సుజాత నగర్, పెందుర్తి, BRTS రోడ్డు నందు 2 అంతస్తులు గల ప్రముఖ రెస్టారెంట్‌లోని ఎక్విప్‌మెంట్‌తో కలిపి హోటల్ అమ్మకమునకు కలదు.
8 ఏసీలు, 150 సీటింగ్ కెపాసిటీతో కుర్చీలు, సోఫాలు, రిసెప్షన్ సెటప్, క్రాకరీ సెటప్, కిచెన్ ఎక్విప్‌మెంట్, అన్ని రకాల వంట సామాగ్రి, రిఫ్రిజిరేటర్స్, చిమ్నీ, బ్లోయర్స్, స్టవ్స్‌తో కలిపి రెస్టారెంట్ అమ్మకమునకు కలదు.
Contact Genuine Persons Only
Ph : 99592 95427

BUILDING CONSTRUCTION

భవనాల నిర్మాణ సామాగ్రి జాక్‌లు మరియు ఆక్రో స్పాన్‌లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 8886603355, 9959434268.

EDUCATION

BPT (4 1/2 Years) Seats available Paramedical DMLT, DECG, DMIT, DANS, D.Cardio DDIALY @ SUN COLLEGE. Ph.: 9573365333.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

2BHK New Premium Flat N/F Ready to occupy (100%Loan) Nr. BVKCollege Opp.V.T. High School, Dwarakanagar. 9542794669/ 9492458777.

2BHK Flat for Sale. 950 Sft F-402 Car Parking. Sampath Enclave, Near V Hotel, Dwarakanagar. ✆ 9848473724.

KURMANNAPALEM

3 BHK 1223 Sft 4 Yrs Old S/W Facing with Cupboard/ Lift/ Carparking, Vadlapudi, Nr. Sivalayam, VSEZ Road. Price 48L. ✆ 9949701827

MURALINAGAR

FLATS FOR SALE
3 BHK 2210 sft East Facing F/10, 2400 sft - West Facing F/3&4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP.
9885553333
7036553333

N A D

2Bhk 865 sft S/f 3rd & 5 flor 2Bhk 820 sft N/f 5th floor for sale @ 4300 at Vimanagar. ✆ 9446139989

SEETHAMMADHARA

1000sft 2BHK South face full vastu 5yrs resale; Seethammadhara (Near NRI Hospital), Price: 1.05CR (negotiable). Phone: 9848521803

SUJATHANAGAR

3BHK wood work E/F 1350 sft, 6Yrs. old 100sft Road, 50L & 2 BHK1060sft. W/F, 2yrs old, 38L. Sujatanagar ✆ 7997274447, 8639168165.

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599

HOUSE FOR SALE

BEACH ROAD

Villa for Sale G+2 4BHK 4000 Sft. Villa 235 Sqyrds Lift 2 Car parking, Near Novotel Maharanipeta, Vizag. ✆ 8333820202.

N A D

NAD గణేష్ నగర్‌లో 200 sq.ydలో 3 ఫ్లోర్ బిల్డింగ్ సేల్‌కి ఉంది. రెంటల్స్ 40,000. ఫోన్: 8143237296

PENDURTHI

120 గజాల్లో E/N & N/F లలో G+1 ఇల్లులు- 2 & 145 గజాలు N/F సైట్‌గాని లేదా ఇల్లు కట్టించి ఇవ్వబడును. పెందుర్తి మెయిన్‌రోడ్ నుండి 700 మీటర్ల దూరం (అలీశ్వరి హాస్పటల్ డౌన్) ✆ 8096206939.

SUJATHANAGAR

NewDeluxe E/F 3Floors Building VUDA forSale at Sujathanagar Sellar+2 Main Road 500Mtsonly. 2.50 Cr. Ready occupy. 7013267476

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురంరోడ్డు హైవేకి 1/2km తారురోడ్డుఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

NH:16కి 2.5KM దూరంలో 20 ఎకరాల భూమి పిఠిణి హైవేకి 6KM దూరంలో 5 ఎ||లు కొబ్బరితోట అమ్మకమునకు కలదు. Cont: 9985843846.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA Approved Plots. Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH-16, Nr. Pendurthi. 9398694446

PLOTS FOR SALE
560 Sq. yds at DORATHOTA ROAD, Beside Indore Stadium, Opp Varun college, BHIMILI.
300 Sq. yds at GANDIGUNDAM, Very near to national highway
URGENT SALE
✆ 9849999852

ఆనందపురం- పెందుర్తి హైవేకి దగ్గరలో 93 చ॥గ॥లు వుడా అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. గజం 14,000/- రూ. ✆ 8759199999.

BHEEMILI

Owner Sale 420yds West face Blu J Golden Lotus Layout, Opp. Bheemili Stadium, with Loan Facility ₹ 20,000/yd. ✆ 7674892236

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ|| ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

100 గజాలు, 3 లక్షలకే భోగాపురం-రణస్థలం హైవేకి 8kmలో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 7995031448

GAJUWAKA

గాజువాక మండలం వడ్లపూడి గ్రామంలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ శ్రీ తిరుమలనగర్ మెయిన్‌రోడ్ నందు ఇంటి స్థలం 220 చ॥గ॥ అమ్మకం. 9848114509.

జగ్గు జంక్షన్ గాజువాక సమీపంలో E/W ఫేసింగ్ 100 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం రేటు : 20,000/-. 7093097815, 9000143999

KOTHAVALASA

266 sq.yds Plot is for sale in katakapalli, kothavalasa in sai survarna layout. ✆ 9642870440

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Bhemili 6 Line Nr. Beach Rd. 200, 400 SYds. VUDA Plot 23,000/- Pvt Plot 1800 & 1300 @ 15K. 8822909999.

PENDURTHI

పెందుర్తి BRTS దగ్గరలో డ్వాక్రా ఆఫీసదరి N/F117, 127, 140 చ॥గ॥ 3బిట్లు లేదా మొత్తంగాఅమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్‌లోన్ సౌకర్యం. 9985344833.

VZM ROAD

PLOT FOR SALE
201 చ. గ. స్థలం విజయనగరం MVGR ENGG. కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
✆ 9908008388
8886723336

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290 Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 7,20,000/- (1BHK, రెయిన్‌డాన్స్& పూల్) MNR స్పేస్. 9393120181, 7675873076

LEASE/ SALE

GENERAL

LEASE / SALE
13,000 Sft. (S+G+2)
434 Sq.Yds. కమర్షియల్ బిల్డింగ్ గాజువాక మెహర్‌నగర్‌లో లీజు / సేల్‌కు కలదు. లీజు: 2.5 లక్షలు. సేల్: 5 కోట్లు. Fire Sefty & 25 Kwts Own ట్రాన్స్‌ఫార్మర్ కలదు.
✆ 9063322465

TO LET

MADHURAWADA

3BHK, 3rd ఫ్లోర్, 304, శ్రీవెంకటేశ్వర రెసిడెన్సీ, FCI లేఅవుట్ PM పాలెం, మధురవాడ, వైజాగ్. 24 గం॥ వాటర్, కార్ పార్కింగ్. ✆ 9490557700.

WANTED

ANAKAPALLI

వృద్ధాశ్రమం (Old Age Home) ప్రారంభించుటకు G+2 లేదా G+3 భవనం అద్దెకు కావలెను. విస్తారమైన గదులు, మంచి గాలి & వెలుతురు, నీటి సౌకర్యం ఉండాలి. ఆసక్తి గల యజమానులు సంప్ర: 9908432317

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK(or)3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకుకావలెను. ✆ 9848299619.

SECOND SALE

Office Furniture for Sale. New looking Furniture and Computers. Contact ✆ : 8905890542.

JOBS

Wanted Accounts Manager(Male) having knowledge in Tally to Work at Vizag. Email Resume to: info@premcoals.in

Job Vacancies: Managers M/F- 7nos are Required For A MultiCrore Org For Its Vizag Region. VRS/ RETD From Govt/ Banking are Preferred or 40+Age, 10yrs Any Experienced Can Attend. Income: 70000/-PM. For Interview Cont: Gowri Nemani On 28Feb & 1Mar. Call: 9154574619/ 9848197936.

Wanted Fresh or Experience Quality Engineers, Production and Site Supervisors, Security and Drivers for Readymix Concrete Company in Madhurawada, Vizag. ✆ 91333 34925, 63040 72436.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618/ 7207713145

FIRST TIME IN VIZAG
GOLDEN OPPORTUNITY
India's leadings MNC Company inviting
All RETIRED Gazetted Officers, BANKERS, NRI's, STEEL PLANT VRS & State | Central RETIRED Employees
FIXED SALARY + INCOME Upto 12 LAKHS PENSION FACILITY Family Medical Benefit
Please Contact for Details
92484 31540
ROOPA HR Manager
D.No. 48-14-92, Near Ramatalkies Road Vizag-530013

MANAGERS REQUIRED
FAMOUS INFRA CO. LOOKING FOR EXP.
MANAGERS
☞ House Wives, Rtd. / VRS Employees are Preferred
☞ Salary / Commission Base up to 5 Lakhs
P. NAGENDRA BABU
B.S. LAYOUT, VIZAG
✆ 9160571649

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం -Incen కలదు. 9550097707

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

మా కంపెనీలో పనిచేయుటకు Telecallers (M) Marketing Executives (M) Min. 1 Year Exp. కావలెను. Ct: 6309160945.

ద్వారకానగర్ 3rd లైన్‌లో గల మా రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్, రిసెప్షనిస్ట్స్, టెలికాలర్స్ గుడ్ లుకింగ్ ఉన్న Females కావలెను. జీ: 15k to 20k అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 9160226026.

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌ను కెరీర్‌గా భావించి మంచి ఆదాయం సంపాదించుకోవాలనుకునే ఆలోచన ఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడి PRO's కావలెను. Qlf: Degree. జీతంః 10K. ✆ 9848677745.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్సిల్‌బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌దీపక్ పంజాబీదాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700

ఇంటర్‌పాసై హిందీ మాట్లాడగల రిసెప్షనిస్టులు & రూమ్‌బాయ్స్ కావలెను. హౌస్‌కీపింగ్ కొరకు భర్త,భార్య కావలెను. వసతి, భోజనం గలదు. జాబిలి లాడ్జి, వైజాగ్. 9848359977, 9666162396

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రెప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

Experienced కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. సంప్ర:Airtel Office, అక్కయ్యపాలెం, విశాఖపట్నం. ✆ 9848609250, 9502234134.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs.12,000/-) భోజనం, రూమ్. 9441335999.

విశాఖలో ప్రముఖ ISO సంస్థలో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. 1. అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్ (M/F) వయస్సు 40–15 No's. 2. మేనేజర్/ మేనేజర్ ట్రైనీస్ (M/F), 30+ 10 No's. 3. ఫ్రంట్‌లైన్ మేనేజర్స్- స్త్రీలకు మాత్రమే. సోషీల్డ్ పర్క్ అర్హతః అన్ని రంగాల్లో పదవీ విరమణ చేసినవారు, మార్కెటింగ్‌లో అనుభవం కలవారు. జీతం, ఇతర అలవెన్సులు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూలు 28 Feb & 1 మార్చి. 9985461280.

ప్రముఖ స్వీట్స్‌షాప్‌లో పనిచేయుటకు క్యాషియర్, హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ద్వారకానగర్ 4th లైన్, వైజాగ్. సంప్రదించండి. ✆ 9100115555.

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూవలరీ షాపులో పనిచేయుటకు గన్‌మెన్ కావలెను. (గన్ + గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం. 30/31 రో. జీతం: 40000–PF: 2000. రూమ్ ఫ్రీ. 9989617278, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థ్రీస్-1 - కపుల్ ఫ్రెండ్లీ (మార్నింగ్, ఫస్ట్ షో), హే బలవాన్ (మ్యాట్నీ, సెకండ్ షో), థ్రీస్-2 - విష్ణు విన్యాసం

అప్పన్న స్వామికి వెండి వస్తువుల బహూకరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని ఎన్‌జీవోస్ కాలనీకి చెందిన నేతి విశ్వనాథ్ చంద్రిక సుమారు 2.760 కిలోల బరువైన వేలాడే వెండి దీపపు కుందులను బహూకరించారు. వెండి వస్తువులను ఈవో జె.వెంకటరావు, డిప్యూటీ ఈవో సింగం రాధకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పెందుర్తి

గురుకుల ప్రవేశ పరీక్ష తేదీల్లో మార్పు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి సంబంధించి మార్చి 2న జరగాల్సిన ప్రవేశ పరీక్ష మార్చి 8కి మార్పుదల జరిగిందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయకర్త జి.గ్రేస్ తెలిపారు. మార్చి 8న 6, 7 తరగతుల వారికి ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 8 నుంచి 10వ తరగతుల వారికి మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రవేశ పరీక్షలో మార్పులు ఆధారంగా రిజర్వేషన్ సీట్లు కేటాయిస్తామన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా హెల్ప్‌లైన్ నెం.0891-2799641ను సంప్రదించవచ్చని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మీదుగా పారే రైవాడ కాలువ పక్కనున్న డీసీటీ కళాశాల దగ్గర మురుగు నీరు నిలిచి పోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. - వి. చిన్నంనాయుడు ✓: మురుగు నివారణ చర్యలు చేపడతాం. - చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి

?: గొట్టివాడ కాలనీలో రోడ్డు పక్కనే చెత్త పారబోస్తుండటంతో ఈ రహదారి మీదుగా వెళ్లేవారికి తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. - డి.అప్పలనాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం 80 అడుగుల రహదారిలో ఉన్న గెడ్డలో చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. - నీలకంఠరావు, స్థానిక నివాసి. ✓: సిబ్బందిని పంపి శుభ్రత పనులు చేయిస్తాం. - ప్రసాదరావు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

అవీ ఇవీ

కొత్త సీసీ రోడ్డు నిర్మాణం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ బీసీ కాలనీ సచివాలయం నుంచి పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మించారు. ఇక్కడ కొన్నేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు శిథిలావస్థకు చేరుకుని పిక్కలు పైకి తేలడం, గుంతలు పడడంతో అటుగా ప్రయాణించడానికి వాహనచోదకులు అవస్థలు పడేవారు. పిచ్చిమొక్కలు, విషపురుగుల సంచారం ఎక్కువగా ఉన్నందున రాత్రి సమయంలో భయాందోళనకు గురయ్యేవారు. కాలనీ పరిసర ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. దీంతో నిరుపయోగంగా ఉన్న రహదారి స్థానంలో నూతన సీసీరోడ్డు వేయడంతో ఇబ్బందులు తీరాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

'హిందువులకు క్షమాపణలు చెప్పాలి'

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వైకాపా నాయకులు వ్యవహరిస్తున్నారని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. కాళ్లకు చెప్పులు ధరించి, చేతులతో వేంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మండలిలో నిరసన వ్యక్తం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు రాష్ట్రంలో హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉరేసుకొని లారీ డ్రైవర్ ఆత్మహత్య

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: భెల్ కర్మాగారం పరిపాలనా కార్యాలయం ఎదురుగా ఉన్న మైదానంలో లారీ క్యాబిన్‌కు ఉరేసుకొని డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన విజ్జీ(45) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భెల్‌లో లోడింగ్ కోసం లారీని మైదానంలో పార్కు చేసిన విజ్జీ శుక్రవారం ఉదయం క్యాబిన్‌కు తాడు కట్టి ఉరి వేసుకున్నాడు. అటుగా వెళ్తున్న కార్మికులు గుర్తించి భెల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు కారణాలు, మృతుడి కుటుంబ వివరాలు తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

ఆలోచనలు మెదిలే... ఆవిష్కరణలు మెరిసే..!

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

పెందుర్తి, పరవాడ, న్యూస్‌టుడే

నేటి విద్యార్థులు చదువుతో పాటు నూతన ఆవిష్కరణలపైనా దృష్టి సారిస్తున్నారు. తమలోని ఆలోచనలకు పదును పెట్టి, సమాజానికి ఉపయుక్తంగా ఉండే నమూనాలు సిద్ధం చేస్తున్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో మెరిశారు.

విద్యుత్తు సైకిల్... రయ్‌రయ్..!

సైకిల్‌తో తరుణ్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, తదితరులు

"మాది పెందుర్తి అయ్యప్పకాలనీ. నేను పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ డిప్లమో చివరి ఏడాది చదువుతున్నా. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొత్తవలస సమీప దేశపాత్రునిపాలెం రాయల్ ఈవీ విద్యుత్తు స్కూటర్ల తయారీ యూనిట్‌లో శిక్షణ పొందాను. అక్కడ నేర్చుకున్న నైపుణ్యాలతో బ్యాటరీతో నడిచే సైకిల్‌ను తయారు చేశా. మోటారు, బ్యాటరీ, కంట్రోలర్, యాక్సిలరేటర్ తదితర పరికరాలతో 24 ఓల్టుల బ్యాటరీ యూనిట్‌ను సిద్ధం చేసి పాత సైకిల్‌కు అమర్చాను. వాటి సాయంతో సైకిల్ నడుస్తుంది. ఈ మేరకు రూ.7 వేలు ఖర్చయింది. నాలుగు గంటల పాటు ఛార్జింగ్ పెడితే, గంటకు 40 కిలోమీటర్ల వేగంతో దాదాపు 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చు. బ్యాటరీ ఛార్జింగ్ అయిపోతే సైకిల్‌ను సాధారణంగా తొక్కుకుంటూ వెళ్లొచ్చు. భవిష్యత్తులో బీటెక్ పూర్తి చేసి సొంతంగా ఈవీ స్కూటర్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తా". - వీరమల్ల తరుణ్

పెందుర్తి, న్యూస్‌టుడే : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'వైజ్ఞానిక రంగంలో మహిళల పాత్ర' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రతిభ చూపిన వి.కోమల్, ఎస్.పృథ్వీరాజ్, ఎం.లక్షితకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు అధ్యాపకులు బి.రామసుధీర, వై.శ్వేత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జి.మోహన్‌కుమార్ పర్యవేక్షించారు.

■ ప్రాజెక్టు: జల విద్యుత్తు తయారీ
■ పాఠశాల: పి.బోనంగి, సంస్కృతి గ్లోబల్‌స్కూల్
■ విద్యార్థులు: నిషిత, శ్రీతి (8వ తరగతి)
■ తయారీ విధానం: ఆనకట్ట, నీటి నిల్వకేంద్రం, టర్బైన్, జనరేటర్, విద్యుత్తు సరఫరా వ్యవస్థలను ఉపయోగించి జల విద్యుత్తు తయారు చేశారు. నీటిప్రాజెక్టులో నీటిని ఎత్తయిన ప్రదేశం నుంచి ప్రవహింపజేసి టర్బైన్లను తిప్పి, విద్యుత్తును ఇళ్లకు సరఫరా చేసే నమూనాను ప్రదర్శించారు.
■ ఉపయోగాలు: జలవిద్యుత్తు వాడకం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు ఇంధన వనరులపై ఆధారపడటం తగ్గుతుంది. శక్తి అవసరాలను తీర్చడంలో ఉపయోగపడుతుంది.

■ ప్రాజెక్టు: స్మార్ట్ వీల్‌ఛైర్
■ పాఠశాల: లంకెలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల
■ విద్యార్థులు: ఎస్.దినేష్, టి.సుశాంత్ (9వతరగతి)
■ తయారు చేసిన విధానం: 2 డీసీ మోటార్లు, మదర్‌బోర్డు, 4 టైర్లు, కంట్రోలర్ బోర్డు, యూఎస్‌బీ కేబుళ్లను ఉపయోగించి స్మార్ట్ వీల్‌ఛైర్‌ను తయారు చేశారు.
■ ఉపయోగాలు: స్మార్ట్ వీల్‌ఛైర్ వృద్ధులకు, దివ్యాంగులకు, ఆటో కంట్రోల్‌తో బాగా ఉపయోగపడుతుంది. దీంతో స్వతంత్రంగా వారి పనులు వారు చేసుకోవచ్చు.

సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నపం

సీఎం చంద్రబాబుకు వినతి అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పెందుర్తి, సబ్బవరం న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందించారు. సబ్బవరం మండలంలో అసంపూర్తిగా ఉన్న కాపు కల్యాణ మండపం పూర్తి చేయాలని, అయ్యన్నపాలెం పంచాయతీ పరిధి బూడేవి చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న సీఎం సహాయనిధి చెక్కులు విడుదల చేయాలని కోరారు. ఆయా వినతులపై సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

రేపు మేయర్, ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రూ.5.30 కోట్లు వెచ్చించి సీసీరోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారన్నారు.

ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే : చింతలగ్రహారం కాలనీ గోపాలకృష్ణ ఆలయం వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరిగే వేడుకల్లో ధ్వజారోహణం, భగవద్గీత పారాయణం, మహాసుబాభిషేకం, విష్ణుసహస్రనామ పారాయణం, భజనలు, శ్రీకృష్ణ తులసీపూజ, శాంతికళ్యాణం, తిరువీధి ఉత్సవం ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త ఆళ్ల తాతారావు తెలిపారు. తొలిరోజు సామూహిక ప్రత్యేక పూజలతో పాటు వార్షికోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 4న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని తాతారావు పేర్కొన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు

బాధ్యతలు స్వీకరిస్తున్న దేముడు, పాల్గొన్న అధికారులు, ఎంపీటీసీ సభ్యులు

ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ

పెందుర్తి, న్యూస్‌టుడే : పెందుర్తి ఎంపీపీగా నియమితులైన ఉప ఎంపీపీ-1 చిరికి దేముడు శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ గుండు అప్పలరాజు, కార్యాలయం పరిపాలన అధికారి కొల్లు వెంకట్రావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఆయనకు ఎంపీటీసీ సభ్యులు మాలతీ, హిమబిందు, స్వప్న, వెంకటరమణ, అప్పలరాజు తదితరులు అభినందనలు తెలిపారు.

రూ.7.50 లక్షలతో పరికరాల వితరణ

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద 97వ వార్డు చినముషిడివాడ శాంతినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు అవసరమైన సైన్స్ ల్యాబ్ ఏర్పాటుతో పాటు, ఇతర ఉపకరణాలను వితరణగా అందించింది. ఈ మేరకు రూ.7.50 లక్షలు ఖర్చు చేసింది. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీజీఎం డి.శ్రీనివాసరావు, హెచ్ఆర్ ప్రశాంత్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్ శానాపతి వసంత చేతుల మీదుగా ఆయా ఉపకరణాలను హెచ్ఎం వాణికి అప్పగించారు.

సామగ్రి అందిస్తున్న షిప్‌యార్డు సీజీఎం శ్రీనివాసరావు, కార్పొరేటర్ వసంత, తదితరులు

మాట్లాడుతున్న ఏపీఎం గోవిందరావు

పేదల ఉపాధికి ప్రాధాన్యం

పెందుర్తి, న్యూస్‌టుడే : పేదల ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చేలా... కేంద్ర ప్రభుత్వం 'వీబీ జీ రామ్ జీ' పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని పెందుర్తి ఎంపీడీఓ గుండు అప్పలరాజు అన్నారు. శుక్రవారం పెందుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, పథకంపై అవగాహన కల్పించారు. పథకం విధి విధానాలు, అర్హులైన వారికి కలిగే లబ్ధి, ఇతర ప్రయోజనాలను వివరించారు. అనంతరం పథకం ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంపీపీ చిరికి దేముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు హిమబిందు, స్వప్న, మాలతీ, వెంకటరమణ, అప్పలరాజు, కో-ఆప్షన్ సభ్యుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో అభివృద్ధి పనులు

ఎస్ఆర్‌పురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో ఒకే రోజు ఏడు వీధుల్లో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టడంపై నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆదేశాల మేరకు రూ.45 లక్షల వ్యయంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వీధుల్లో సుమారు 556 మీటర్ల పొడవులో రహదారులను నిర్మించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ కాలనీలో పనులు పర్యవేక్షిస్తున్న సిబ్బంది

కుటుంబం చెంతకు బాలుడు

పెందుర్తి, న్యూస్‌టుడే : ఒడిశాలో అదృశ్యమైన బాలుడిని పెందుర్తి పోలీసులు కుటుంబం చెంతకు చేర్చారు. శుక్రవారం సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలివి. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బాలుడు ఎం.మురళీపాత్రో ఈనెల 26న ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. పెందుర్తి రైల్వేస్టేషన్ సమీపంలో సంచరిస్తుండగా, సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాలుడి వివరాలు ఆరా తీసి, కుటుంబ సభ్యులను పెందుర్తి రప్పించారు. శుక్రవారం బాలుడిని అప్పగించారు.

బాలుడిని అప్పగిస్తున్న పోలీసులు

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

కోటనరవ(వేపగుంట), న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కోటనరవలో తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం తమ సిబ్బందితో కోటనరవ ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, తుప్పలు తొలగించారు. స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులకు మొక్కల పెంపకంపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న కృష్ణ

CHANGE OF NAME
I, YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM, residing at D.No. 7-105/11, Nakshtra Residency, Chanickya Nagar, Chinamushidivada Village, Pendurthy, Visakhapatnam–530051, A.P., Previously called as YENNI SRINIVASA RAO S/o LATE SATYANANDAM, have changed My name to YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM, henceforth i will be called as YENNI SRINIVAS RAO S/o LATE SATYANANDAM for all purposes

CHANGE OF NAME
I, YENNI NANDINII W/o YENNI SRINIVAS RAO, residing at D.No.7-105/11, Nakshtra Residency, Chanickya Nagar, Chinamushidivada Village, Pendurthy, Visakhapatnam–530051, A.P. Precisely called as KALYANI BURNALA W/o YENNI SRINIVAS RAO, have changed My name to YENNI NANDINII W/o YENNI SRINIVAS RAO, henceforthi will be calledas YENNI NANDINII W/o YENNI SRINIVAS RAO for all purposes

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే : కృష్ణానగర్‌లో నూతనంగా నిర్మించిన సంకల్ప విజయశక్తి నూకాంబిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నాగిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో అప్పలరాజుశర్మ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి విగ్రహంతో పాటు ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ ఏడాది ఉగాది పర్వదినం నుంచి నెల రోజుల పాటు అమ్మవారి కొత్తఅమావాస్య ఉత్సవాలను జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ధర్మకర్త నాగిశెట్టి నాగరాజు తెలిపారు. రాత్రి వేద పండిత సభతో పాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు నాగరాజు, పార్వతీ, హైమావతి పాల్గొన్నారు.

వైభవంగా తిరుమంజన సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే : వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో శ్రీవారిని అభిషేకించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు. ఆలయంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా మహాలక్ష్మీ అమ్మవారికి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు.

శ్రీవారికి అభిషేకం చేస్తున్న అర్చకుడు, సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

'ఏయూలో ప్రశాంతత నెలకొల్పాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న ఆందోళనలను శాంతింపజేసి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏయూ వీసీ ఆర్ఎస్ఎస్ అనుకూల వైఖరి వీడాలని, ఏయూ విద్యార్థినులపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఏయూలో యూజీసీ నిబంధనలు అమలు చేసి, గొడవలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ.కుమార్, పి.మణి, బి.రమణి, కె.కుమారి, సీపీఐ నాయకులు ఎస్‌కే.రెహమాన్, ఎం.మన్మథరావు, జి.రాంబాబు, క్షేత్రపాల్‌రెడ్డి, వనజాక్షి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

సుస్థిర చేపలవేటపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్యకారులు సుస్థిర చేపలవేట విధానాలు అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎస్ఎస్‌వై) పథకంలో భాగంగా శుక్రవారం చేపలరేవు సమీప సిఫ్‌నెట్ కేంద్రంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చేపలవేటకు వినియోగించే వల కన్నుసైజు, ట్రావెల్ వలల్లో మడికన్ను సైజు, దీర్ఘచతురస్రాకార వలల్లో కన్ను వినియోగం, మత్స్యసంపద పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధి... తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, సిఫ్‌నెట్ డీడీ హృషికేష్ బిష్ణోయ్, సిఫ్‌నెట్ డీడీ డాక్టర్ మహదేవ్‌రామ్, వర్షిణి, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన వారితో మత్స్యశాఖ, సిఫ్‌నెట్ అధికారులు, శాస్త్రవేత్తలు

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వారా, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మార్కండరాజుపేట ప్రాంతానికి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నాడు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రహదారి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

100 శాతం పన్ను వసూళ్లపై దృష్టి

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలో పంచాయతీలు శత శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అభివృద్ధి అధికారి ఎస్.మంజుల వాణి అన్నారు. ఆమె శుక్రవారం సబ్బవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎవరైతే పన్నులు శతశాతం వసూలు చేయరో వారిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, సర్పంచి దెడ్డం ప్రసాదరావు, మేజరు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అభివృద్ధి అధికారి మంజుల వాణి

బొగ్గు లారీల కాలుష్యం నియంత్రించాలి

పరవాడ, న్యూస్‌టుడే: బొగ్గు, బూడిద లారీల కాలుష్యం నుంచి పరవాడ ప్రాంత ప్రజలను కాపాడాలని కోరుతూ శుక్రవారం స్థానిక సినిమా హాలు కూడలిలో స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. బొగ్గులారీలు ఓవర్ లోడుతో రాకపోకలు సాగించడం వల్ల బొగ్గు రోడ్డుపై రాలి దుమ్ము, ధూళి ఎగరడంతో మిగిలిన వాహనదారులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లారీల రాకపోకలు నిలుపుదల చేయాలని.. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకట్రావు, వెంకునాయుడు పాల్గొన్నారు.

పరవాడలో ఆందోళన చేస్తున్న ప్రజలు

(c) eenadu

తూర్పు గోదావరి జిల్లాలో పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారిన వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములు వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినపల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రమోహన్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారని కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో పదేపదే దాడి చేశారు. తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోతుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్బన్ ఇన్‌ఛార్జ్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కోలేశ్వరపురం అర్బన్ పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లాడు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు ఇటీవల కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆసరాగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునే బదులు నిశ్శబ్దం వహించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.
– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో.. స్పీకర్ అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ‘2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికే చట్టబద్ధత లేకపోతే ఎలా?’ అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. ‘నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా’ అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. ‘మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి’ అని తెలిపారు. నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. ‘మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తితిదే బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం’ అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభా సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జల వనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫిషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్ వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు జారీచేసింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంగీత, విజయ్

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా. . టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవులప్పుడు వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాలో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్‌ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్‌ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌ఫీజును వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనివల్ల టోల్‌ఫీజులో మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకూ అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. మున్ముందు వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. మున్ముందు అదీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేరకు ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్తాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్లు అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయించింది. అందులోని పబ్లిక్ ఇన్విట్ విభాగం.. ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్‌ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగమే అక్కడి టోల్ నిర్వహిస్తుంది. టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశ వ్యాప్తంగా ఐదు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెప్పారు.

నేటి నుంచి టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్

అభిమానులకు ఉచిత ప్రవేశం

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్నాయి. శని, ఆదివారాల్లో జరిగే మ్యాచ్‌లు తిలకించేందుకు వచ్చే అభిమానులకు ఉచిత ప్రవేశమని సినీహీరోలు శ్రీకాంత్, తరుణ్ తెలిపారు. శుక్రవారం డాల్ఫిన్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టాలీవుడ్ నటులు, టీవీ నటులు, పోలీసులు, బ్యూరోక్రాట్స్, రాజకీయ నాయకులతో ఏర్పాటైన మొత్తం ఏడు జట్లలో 110 సెలబ్రిటీలు ఉన్నారన్నారు. రోజూ ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మూడు మ్యాచ్‌లు చొప్పున జరుగుతాయన్నారు. ఈ మ్యాచ్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువుకు, సీఎం సహాయనిధికి, ఇతర సహాయ కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం విశాఖను అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ... ఐపీఎల్ తరహాలో మ్యాచ్‌లు ఉంటాయని, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనలతో ప్రేక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. మ్యాచ్‌ల నిర్వహణకు విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సీపీ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అనంతరం పోటీల గోడపత్రిక ఆవిష్కరించారు. సినీనటులు సుధీర్ బాబు, అయ్యప్పశర్మ, ప్రిన్స్, ఖయ్యూం, ప్రభు, ప్రభాకర్, నిఖిల్, సామ్రాట్, నందకిశోర్, పవన్ సాయి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

‘వైజాగ్‌కే నా మద్దతు’ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సినీనటులు

‘క్లోమ క్యాన్సర్’కు శస్త్రచికిత్స

వన్‌టౌన్, న్యూస్‌టుడే : క్లోమగ్రంధి క్యాన్సర్‌తో బాధపడుతున్న బాధితుడికి కేజీహెచ్‌లో అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి, ప్రాణాలు కాపాడారు. ఆ వివరాలు.... అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన బాధితుడు నూకరాజు(43) తీవ్రమైన కడుపునొప్పి, పచ్చకామెర్లతో ఇటీవల కేజీహెచ్‌లో చేరాడు. ప్రొఫెసర్ డాక్టర్ బి.తేజేశ్వరరావు పర్యవేక్షణలో ప్రాథమిక వైద్య పరీక్షలు చేసి, క్లోమగ్రంధి క్యాన్సర్‌గా నిర్ధారించారు. దీంతో ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద శస్త్రచికిత్స చేసి, క్యాన్సర్ కణితిని తొలగించారు. ప్రస్తుతం బాధితుడు కోలుకున్నాడు. డాక్టర్ తేజేశ్వరరావు బృందాన్ని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి అభినందించారు. శస్త్రచికిత్సలో సహాయ ప్రొఫెసర్లు డాక్టర్ భార్గవి, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ జోగేంద్ర తదితరులు భాగస్వాములయ్యారు.

కోలుకున్న బాధితుడితో డాక్టర్ తేజేశ్వరరావు, తదితరులు

న్యాయనిర్ణేతగా ఎంపిక

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని రామాటాకీస్ సమీప వాయుపుత్ర హెల్త్ క్లబ్ డైరెక్టర్ **కిలాని గణేష్** 15వ జాతీయ స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపికైనట్టు ఏపీ బాడీలిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్.శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలు వచ్చే నెల 28, 29 తేదీల్లో పంజాబ్‌లో జరగనున్నాయి. గణేష్ ఇప్పటి వరకు 8 సార్లు జాతీయ స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపికయ్యారు. ప్రస్తుతం భారత బాడీ లిఫ్టింగ్ సమాఖ్య ఉపాధ్యక్షునిగా, దక్షిణ భారత, ఏపీ బాడీ లిఫ్టింగ్ సంఘాలకు కార్యదర్శిగా, జిల్లా సంఘానికి ఉపాధ్యక్షునిగా, విశాఖ జిమ్ ఓనర్స్ వెల్ఫేర్ సంఘానికి అధ్యక్షునిగా ఉన్నారు.



పూడికలు తీయిస్తాం.. కుక్కల్ని పట్టిస్తాం..!

‘ఈనాడు-డయల్ యువర్ సీఎంఓహెచ్’కు విశేష స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో ఎక్కడికక్కడ కాలువలు, గెడ్డలు పూడికలతో నిండిపోయాయి. వీధుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తరలించడం లేదు. వీధి కుక్కల బెడద పెరిగింది.... ఇలా మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్‌కు విశాఖ ప్రజలు ఫిర్యాదులు చేశారు. వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘డయల్ యువర్ సీఎంఓహెచ్’ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఫోన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న సీఎంఓహెచ్ డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్

?ప్రశ్న : నాలుగు నెలల నుంచి మా ప్రాంతాల్లో పూడికలు తొలగించలేదు. మురుగు నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. –లక్ష్మి(ద్వారకానగర్), ఆర్.సూర్యనారాయణ (నందగిరినగర్), లక్ష్మి (రేవళ్లపాలెం), పి.వెంకటరమణ, ఆర్‌జీ.నాయుడు (సీతంపేట), రమేష్ (రామ్‌నగర్), ఆర్.కోటేశ్వరరావు (అక్కయ్యపాలెం), ధనలక్ష్మి (మాధవధార), అజీజ్ అహ్మద్ (39వ వార్డు ఫెర్రీరోడ్డు). ✔ సమాధానం : కార్మికుల్ని పంపించి, పూడికలు తీయిస్తాం.

?: చెత్త సేకరించే క్లాప్ వాహనాలు 3, 4 రోజులకోసారి వస్తున్నాయి. వ్యర్థాలన్నీ రహదారి పక్కనే నిల్వ ఉండిపోతున్నాయి. –శ్రీనివాసరావు (పురుషోత్తపురం), వై.శ్యామల (ఎంవీపీకాలనీ సెక్టార్–10), రామారావు (ఎంవీపీకాలనీ, సెక్టార్–6), అన్నపూర్ణ (జ్ఞానాపురం).)

✔: క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకుంటాం.

?: పారిశుద్ధ్య సిబ్బంది సకాలంలో వ్యర్థాలు తరలించడం లేదు. దీంతో అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న వారంతా చెత్తను డబ్బాల్లో నిల్వ చేసుకోవాల్సి వస్తుంది. దుర్వాసన, ఈగల బెడద పెరిగింది. పరిసర ప్రాంత ఖాళీ స్థలాల్లోనూ వ్యర్థాల పారబోత ఎక్కువైంది. –రంగరాజు (పీఎంపాలెం), జగన్నాథరావు (పెందుర్తి), శివరామ్‌ప్రసాద్ (సీతమ్మధార), శ్రీదేవి (శివాజీ పార్క్ ఏరియా).

✔: నిత్యం చెత్త సేకరణ జరిగేలా చూస్తాం. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

?: కొందరు నివాసితులు బహిరంగ ప్రదేశాల్లోనే వ్యర్థాలు పారబోస్తున్నారు. పందులు, పశువులు అక్కడకు చేరి వాటిని చెల్లాచెదురు చేస్తున్నాయి. –శ్రీనివాస్ (అప్పన్నపాలెం), రవికుమార్ (మద్రిపాలెం), సుభానీబేగం (సీతంపేట), వెంకటరామిరెడ్డి (మద్దిలపాలెం).

✔: పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లతో స్థానికులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తాం. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలి.

?: వీధుల్లో కుక్కల బెడద పెరిగింది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఒంటరిగా రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. – జేఎస్ఆర్.ప్రసాద్ (మద్రిపాలెం), కనకారావు(మద్రిపాలెం), భాస్కరరావు (గాజువాక), వాసు (గోపాలపట్నం), సత్యనారాయణ (మధురవాడ), మాధవ స్వామి (మాధవధార), కె.ప్రభాకర్ (ఎండాడ), రామారావు (పెందుర్తి), వెంకటరమణ (పాతపెందుర్తి).

✔: కుక్కల పట్టివేతకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. వాటికి కు.ని.శస్త్రచికిత్సలు చేసి, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తాం.

?: మా ప్రాంతంలోని ప్రధాన రహదారిపై ఉన్న స్క్రాప్ దుకాణంతో రాకపోకలు సాగించే వారంతా ఇబ్బంది పడుతున్నారు. –జగదీష్, అగనంపూడి

✔: క్షేత్రస్థాయిలో పరిశీలించి, దుకాణ యజమానిని హెచ్చరిస్తాం.

?: దోమలు ఎక్కువగా ఉండడంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. –శివప్రసాద్ (సింహాచలం), నాగమణేంద్రరావు (కూర్మన్నపాలెం), కేఆర్‌కే.రాజు (కోరమాండల్ గేటు), ఏపీ.శర్మ (పీఎంపాలెం). ✔: సిబ్బందిని పంపి, ఎక్కడికక్కడ ఫాగింగ్ చేయిస్తాం.

?: కోళ్ల వ్యర్థాలను స్థానికంగా ఉన్న కోడి మాంసం దుకాణాల వద్దే పడేస్తున్నారు. కనీసం శుభ్రత పాటించకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. –అనిత (నీలమ్మ వేపచెట్టు).

✔: పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌ను పంపించి.. సమస్యను పరిష్కరిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇస్తాం.

?: వీధుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను తరలించకుండా నిప్పు పెడుతుండడంతో పొగ వ్యాపించి, కాలుష్య తీవ్రత పెరుగుతోంది. –కృష్ణ(లాసన్స్ బే కాలనీ).

✔: అలాంటి పనులు చేస్తున్న సిబ్బందిని గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటాం. తప్పనిసరిగా వ్యర్థాలు తరలించేలా ఆదేశాలిస్తాం.

?: మా ప్రాంతంలో కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దీంతో పూడికలు తీయడం లేదు. –పి.శ్యామ్‌సుందరరావు (60వ వార్డు, ఎంఐజీ క్వార్టర్స్).

✔: ఈ అంశాన్ని పట్టణ ప్రణాళికాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అవసరమైతే నిర్మాణాలు తొలగించి, పూడికలు తీయిస్తాం.

ముగిసిన యూసీసీ క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : యూసీసీ క్రికెట్ పోటీల విజేతగా గెలాక్సీ సీసీ జట్టు, రన్నర్స్‌గా వైజాగ్ కోల్ట్స్ జట్టు నిలిచాయి. ఇరుజట్ల మధ్య శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో తొలుత వైజాగ్ కోల్ట్స్ జట్టు 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. జి.మనీష్ 39 పరుగులు చేశాడు. గెలాక్సీ జట్టు బౌలర్ హేమంత్‌రెడ్డి కేవలం 16 పరుగులిచ్చి 7 వికెట్లు తీశాడు. అందులో హ్యాట్రిక్ వికెట్లు నమోదు చేశాడు. తర్వాత గెలాక్సీ సీసీ జట్టు 16.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. జట్టులో హేమంత్‌రెడ్డి 53, పాండురంగరాజు 33 పరుగులు చేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా హేమంత్‌రెడ్డి, బెస్ట్ బౌలరుగా జి.మనీష్, బెస్ట్ బ్యాటరుగా హార్దిక్, ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా పి.అవినాష్ ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. విజేత, రన్నర్స్ జట్లకు ఏసీఏ మాజీ ఉపాధ్యక్షుడు పి.వి.ఆర్.ప్రశాంత్, ఏసీఏ గేమ్ డెవలప్‌మెంట్ జీఎం ఎం.ఎస్.కుమార్, రంజీ ట్రోఫీ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఆర్.వి.సి.హెచ్.ప్రసాద్ చేతుల మీదుగా ట్రోఫీ, చెక్కులు అందించారు. కార్యక్రమంలో స్టేడియం ఇన్‌ఛార్జి జె.కె.ఎం.రాజు, యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి.ఆర్.మూర్తి, వై.వెంకటేష్, టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు పి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేత, రన్నర్స్ జట్లకు ట్రోఫీ, చెక్కులు అందజేస్తున్న ఏసీఏ మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ప్రతినిధులు ఎం.ఎస్.కుమార్, ఆర్‌వీసీహెచ్.ప్రసాద్ తదితరులు

21.14 శాతం రేషన్ సరకుల పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులకు మార్చి నెల రేషన్ సరకుల పంపిణీ జరుగుతోంది. డీలర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సరకులు అందజేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలో జిల్లా వ్యాప్తంగా 21.14 శాతం మందికి సరకులు అందించామని డీసీఎస్ఓ భాస్కర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన సర్కిల్-1, సర్కిల్-2 పరిధిలోని పాతనగరం, కంచరపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించి సరకుల పంపిణీ తీరు తెన్నులను పరిశీలించారు. దివ్యాంగులు, వృద్ధులకు మాత్రమే సరకులు ఇవ్వాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు అందిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్చి 1 నుంచి సాధారణ కార్డుదారులకు డిపోల వద్ద పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు డిపోలు తెరిచి ఉంటాయన్నారు.

వృద్ధురాలి వేలిముద్ర సేకరిస్తున్న డీసీఎస్ఓ

క్రమశిక్షణతో విధి నిర్వహణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆర్టీసీలో పని చేసే ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే... ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆర్ఎం అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం ఆర్ఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్‌వైజర్ల డైరీ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎం మాట్లాడుతూ... ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేలా బస్సుల్ని కండీషన్‌లో ఉంచాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు బస్సు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, మద్దిలపాలెం మేనేజర్ ఉమామహేశ్వర రెడ్డి, గాజువాక మేనేజర్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు, తదితరులు

ప్రారంభోత్సవంలో ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్, ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, తదితరులు

జాతీయ కార్యశాల ప్రారంభం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ‘లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమేటికల్ సైన్సెస్’ అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ జ్యోతి వెలిగించారు. ఏయూ వీసీ మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో గణిత శాస్త్రం ప్రాధాన్యాలు వివరించారు. అనంతరం వివిధ వర్సిటీల నుంచి హాజరైన నిపుణులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆచార్య గంగాధర్ మిశ్రా, ఆచార్య పి.డి.ఎన్.శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, కె.శ్రీనివాస్, డాక్టర్ కృష్ణకుమారి, పి.కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఏయూ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులది కీలకపాత్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు కీలక భాగస్వాములుగా ఉన్నారని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో శుక్రవారం ఏయూ జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల (అలుమ్ని) సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు విశ్వవిద్యాలయానికి నిజమైన జ్ఞాన సంపదగా నిలుస్తున్నారని చెప్పారు. వర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విభాగ పూర్వ విద్యార్థి, మాజీ ఎంపీ హర్షకుమార్ ఏయూ అభివృద్ధికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) విశ్రాంత సంచాలకులు డాక్టర్ ఎం.రాజు, డాక్టర్ ఎన్.కుటుంబరావు, ఏయూ శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, అడ్జంక్ట్ ప్రొఫెసర్ ఎ.యుగంధరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

టిప్పర్ ఢీకొని మాజీ జవాను దుర్మరణం

గోపాలరావు (పాతచిత్రం)

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై భారీ వాహనాలు యమదూతల్లా దూసుకొస్తూ వాహనచోదకులను చక్రాల కింద చిదిమేస్తున్నాయి. శుక్రవారం అక్కిరెడ్డిపాలెం కూడలి వద్ద వేగంగా వచ్చిన టిప్పర్ చక్రాల కింద నలిగి మాజీ జవాను దుర్మరణం చెందారు. గాజువాక ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకానినగర్‌కు చెందిన తాళడా గోపాలరావు(72) ఆర్మీలో జవానుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. శుక్రవారం ఉదయం స్కూటీపై గాజువాకలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి వెళ్తున్నారు. అక్కిరెడ్డిపాలెం కూడలి వద్దకు చేరుకునే సరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ బలంగా స్కూటీని ఢీకొంది. కింద పడిపోయిన గోపాలరావుపై నుంచి లారీ చక్రాలు వెళ్లిపోవడంతో తల భాగం నుజ్జయి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

2.23 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వెంకోజీపాలెం జాతీయ రహదారిపై ఓ వ్యక్తి నుంచి ఎంవీపీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, క్లూస్‌టీమ్ శుక్రవారం మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం జాతీయ రహదారిపై నిఘా పెట్టి తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న ఆంజనేయ కాళిదాస్(28)ని అదుపులోకి తీసుకుని సోదాలు చేయగా 2.23 గ్రాముల ఎండీఎంఏను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతను వాడుతున్న మొబైల్ ఫోన్‌ను పరిశీలించి ఫోన్‌పే లావాదేవీలు, విశాఖ నుంచి గోవా విమాన టికెట్ల వివరాలు సేకరించారు. ఇటీవల గోవాలో ఓ పార్టీకి వెళ్లి మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసి విశాఖలో విక్రయించడానికి తీసుకొస్తున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఆంజనేయ కాళిదాస్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తనిఖీల్లో ఎంవీపీ స్టేషన్ సీఐ కె.ఎన్.ఎస్.వి. ప్రసాద్, ఎస్ఐ జి.సీతారాం, పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ పరీక్షలకు 92.42శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం చరిత్ర, బోటనీ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు. జిల్లాలోని 29 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 2,413 మందికి 2,230 మంది (92.42శాతం) హాజరయ్యారన్నారు. విద్యార్థులకు సెట్-3 ప్రశ్నపత్రం అందజేశామన్నారు. నగరంలో పలు కేంద్రాలను తనిఖీ చేసినట్లు వివరించారు.

కనుచూపు మేర...తెల్లని తివాచీలా!!

రైలు బండిపై కనుచూపు మేర తెల్లని తివాచీలా కనిపిస్తున్న ఈ దృశ్యం గోపాలపట్నంలో శుక్రవారం కనిపించింది. గూడ్స్ రైళ్లలో రవాణా చేసే ఖనిజాల నుంచి ధూళి ఎగరకుండా ఇలా తెల్లని పరదాలు కట్టగా...ప్రయాణికులు ఆసక్తిగా చూశారు. – ఈనాడు, విశాఖపట్నం

బాధితులకు చోరీ సొత్తు అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీకి గురైన సొత్తును సేకరించి, శుక్రవారం సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. సూర్యాబాగ్ సమీప కమిషనరేట్‌లో నిర్వహించిన 'రికవరీ మేళా'లో సీపీ మాట్లాడారు. జనవరి నెలలో మొత్తం 45 చోరీ కేసులు నమోదయ్యాయన్నారు. ఆ మేరకు 76 మంది నిందితులను అరెస్టు చేసి, వారి రూ.1,02,79,845 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ మొత్తాన్ని ఆధారాల సాయంతో బాధితులకు అందించామన్నారు. నగరంలో నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని సీపీ పేర్కొన్నారు.

వెండి వస్తువులు అందజేస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

కాంపిటేషన్ చట్టంపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: కాంపిటేషన్ చట్టంపై అవగాహన కల్పించేందుకు సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కాంపిటేషన్ కమిషన్ ఛైర్‌పర్సన్ రవ్‌నీత్ కౌర్ మాట్లాడుతూ ప్రస్తుతం కాంపిటేషన్ చట్టంపై విద్యార్థులకు, విద్యావేత్తలకు మధ్య ఒక అర్థవంతమైన చర్చ జరిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విశ్వవిద్యాలయం కాంపిటేషన్ చట్టంపై ఒక సబ్జెక్టును బోధిస్తుండటంతో ఉపకులపతికి అభినందనలు తెలిపారు. డీఎస్ఎన్ఎల్‌యూ ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నేపథ్యం, ప్రస్తుత పరిస్థితుల్లో దాని ప్రాముఖ్యతపై దృష్టి సారించాలన్నారు. న్యాయ సలహాదారు ధీరజ్‌గుప్తా ప్రసంగించారు. కార్యక్రమంలో డీఎస్ఎన్ఎల్‌యూ సెంటర్ ఫర్ కాంపిటేషన్ లా సెంటర్ ఇన్‌ఛార్జి డా.దీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత కాంపిటేషన్ కమిషన్ ఛైర్‌పర్సన్ రవ్‌నీత్ కౌర్‌ను సత్కరిస్తున్న డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు

ప్రజలకు సురక్షిత తాగునీరు

స్పందనకు వందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు సురక్షితంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. శుక్రవారం 'ఈనాడు'లో 'గొంతులోకి జలమా...గరళమా...?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. జీవీఎంసీ సరఫరా చేసే నీరు ఎక్కడైనా కలుషితమైతే... తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009కు తెలియజేయాలన్నారు. మురుగు కాలువల్లో ఉన్న పైపులైన్లను మార్పు చేసేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. గెడ్డలపై ఉన్న పైపులైన్లను మార్చేందుకు రూ.4 కోట్లతో పనులు చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

నేడు ఆర్టీఐ కమిషనర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ (ఆర్టీఐ) పీఎస్.నాయుడు శనివారం ఉదయం విశాఖ రానున్నారు. నగరంలో శని, ఆదివారాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆయన బసకు అటవీశాఖ అతిథి గృహాన్ని సిద్ధం చేసినట్టు జిల్లా అధికారులు తెలిపారు.

నిఘా వ్యవస్థల బలోపేతమే కీలకం

కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఐపీసీ కార్యదర్శి డాక్టర్ వి.కలైసెల్వన్, మెడ్‌టెక్ జోన్ సీఈవో డా.జితేంద్ర శర్మ, తదితరులు

ఈనాడు, విశాఖపట్నం: ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (పీవీపీఐ), మెటీరియోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (ఎంవీపీఐ)లో పాల్గొనే ప్రాంతీయ కేంద్రాల తొలి వార్షిక సమావేశం శుక్రవారం మెడ్‌టెక్ జోన్‌లో నిర్వహించారు. ఇండియన్ ఫార్మాకోపోయియా కమిషన్ (ఐపీసీ) కార్యదర్శి, సైంటిఫిక్ డైరెక్టర్ డాక్టర్ వి.కలైసెల్వన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఔషధాలు, వైద్య పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతికూల ఔషధాల వల్ల కలిగే దుష్పరిణామాలను గుర్తించేందుకు నిఘా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. నియంత్రణ సంస్థలు, ఆసుపత్రులు, ఏడీఆర్ పర్యవేక్షణ, వైద్య పరికరాల పర్యవేక్షణ కేంద్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా ఫార్మాకోవిజిలెన్స్, మెటీరియోవిజిలెన్స్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయాలన్నారు. రోగుల భద్రతను బలోపేతం చేయడం, ప్రజారోగ్యాన్ని కాపాడంలో ఇది కీలకమని పేర్కొన్నారు. మెడ్‌టెక్ జోన్ సీఈవో డా.జితేంద్ర శర్మ మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వైద్య పరికరాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రోగులకు సురక్షితమైన వైద్య పరికరాలను తక్కువ ధరకే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏడీఆర్ 2.0 మొబైల్ యాప్‌ను విడుదల చేశారు. మెడ్‌టెక్ జోన్‌లోని కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ (కేఐహెచ్‌టీ), ఐపీసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కేఐహెచ్‌టీ సీవోవో డా.కవితా కక్రూ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ ముఠాలతో కలిసి...అమాయకులపై వల

అక్రమంగా సేకరించిన 500 సిమ్‌కార్డులు గుర్తింపు
నిందితుడి అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ ముఠాలతో చేతులు కలిపి అమాయకులను నిలువునా ముంచుతున్న నగరానికి చెందిన పెదపూడి ప్రసన్నకుమార్‌ను హైదరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కంబోడియా దేశం నుంచి వస్తుండగా చెన్నై విమానాశ్రయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ పెళ్లి సంబంధాల వెబ్‌సైట్లలో అందమైన యువతుల చిత్రాలతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి పెళ్లి చేసుకుంటానని నమ్మిస్తాడు. అవతలి వారికి పూర్తి నమ్మకం వచ్చాక తన దగ్గర ఎక్కువ లాభాలు వచ్చే పెట్టుబడి యాప్‌లు, వెబ్‌సైట్ (క్రిప్టో ట్రేడింగ్)లు ఉన్నాయని వారిని ప్రలోభానికి గురి చేస్తాడు. ఈ మోసపూరిత విధానం ద్వారా ఇటీవల ఓ వ్యక్తి నుంచి రూ.11 లక్షలు వసూలు చేశాడు. బాధితుడు లాభం తీసుకునేందుకు ప్రయత్నించగా మరిన్ని నిధులు జమ చేయాలని లేని పక్షంలో ఖాతా నిలిచిపోతుందని బెదిరించాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించి సైబర్ పోలీసులను ఆశ్రయించడంతో దర్యాప్తు చేసి అంతర్జాతీయ ముఠా గుట్టును రట్టు చేశారు. విచారణలో పోలీసులకు నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. నిందితుడు మోసాల కోసం సుమారు 500 అక్రమ సిమ్ కార్డులు సేకరించాడు. వీటి ద్వారా సామాజిక మాధ్యమాలు, మెసెంజర్ యాప్‌లలో వందల కొద్దీ నకిలీ ఖాతాలను నిర్వహించి మోసాలకు పాల్పడ్డాడు. కంబోడియా కేంద్రంగా పని చేసే అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లతో ఇతడికి నేరుగా సంబంధాలు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

చోరీ కేసులో చిక్కిన నిందితుడు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని సీపీ శంఖబ్రతబాగ్చీ తెలిపారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. "కూర్మన్నపాలెంలో నివాసం ఉంటున్న సుగుణ్‌చంద్ర గుప్తా(65) విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జనరల్ మేనేజర్ పని చేసి పదవీ విరమణ పొందారు. ఆయన ఈనెల 15న కుటుంబంతో కలిసి కాశీ తీర్థయాత్రలకు వెళ్లి, 24న తిరిగొచ్చారు. ఇంటి తలుపులు పగలగొట్టి, బీరువా తెరిచి ఉండడంతో ఆందోళన చెందారు. ఇంట్లో ఉండాల్సిన బంగారు ఆభరణాలు, నగదు మాయమైనట్టు గుర్తించి, అదే రోజు దువ్వాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు 26వ తేదీ సాయంత్రం అగనంపూడి వద్ద నిందితుడు ఎం.వెంకటేశ్(40)ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 270 గ్రాముల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి ఆభరణాలు, మరో కేసుకు సంబంధించి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గాజువాకకు చెందిన వెంకటేష్‌పై ఇప్పటికే 40 చోరీ కేసులు నమోదై ఉన్నాయి. 2024లో ఓసారి జైలుకు వెళ్లి తిరిగొచ్చాడు..." అని సీపీ పేర్కొన్నారు. సమావేశంలో డీసీపీ క్రైం కె.లతామాధురి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రైళ్లు రద్దు.. గమ్యాల కుదింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజన్ సిగడాం- పొందూరు- దూసి రైల్వేస్టేషన్ల మధ్య నిర్వహిస్తున్న భద్రత పరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. మార్చి 2న విశాఖ- బ్రహ్మపుర (58532-58531), విశాఖ- పలాస (67289-67290) రైళ్లు రద్దు చేసినట్టు తెలిపారు. ★ ఖుర్దారోడ్ డివిజన్ పరిధి పూరీ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల్లో భాగంగా పూరీ నుంచి బయలుదేరాల్సిన పలు రైళ్లు సఖీగోపాల్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగించేలా మార్పు చేయనున్నట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నిర్ణీత తేదీల్లో గాంధీధామ్-పూరీ (22973/74), తిరుపతి- పూరీ(17480/79) రైళ్లు సఖీగోపాల్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తాయన్నారు.

'విశాఖ-పట్నా' ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: హోలీ పండగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ విశాఖ-పట్నా (08537/38) : మార్చి 1, 8 తేదీల్లో సాయంత్రం 7.30 గంటలకు విశాఖలో బయలుదేరే రైలు, మర్నాడు రాత్రి 9.30 గంటలకు పట్నా చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో మార్చి 2, 9 తేదీల్లో రాత్రి 11.30 గంటలకు పట్నాలో బయలుదేరే రైలు, ఆ తర్వాత వచ్చే బుధవారం తెల్లవారుజామున 3.50 గంటలకు విశాఖ చేరుతుందన్నారు.

జానకి రాముల కల్యాణం.. చూసిన కనులదే భాగ్యం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై పవిత్ర గంగధార సమీపంలో కొలువైన సీతారామ స్వామివారి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జానకి రాముల వార్షిక తిరు కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో అర్చక పరివార పరిణయ వేడుకను శాస్త్రోక్తంగా జరిపించారు. రామచంద్రమూర్తి, సీతమ్మ తల్లిని లక్ష్మణ, ఆంజనేయ సమేతంగా వధూవరులుగా అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆసీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల తంతు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈవో జె.వెంకటరావు దంపతులు సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, అర్చక పరివారం పాల్గొన్నారు.

పరివార సమేతంగా వధూవరుల అలంకరణలో సీతారాములు

పట్టు వస్త్రాలతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న ఈవో వెంకటరావు దంపతులు

నగరానికి చేరుకున్న మంత్రి లోకేశ్

విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో మంత్రి లోకేశ్, ...వినతి స్వీకరించిన లోకేశ్

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో ముంబయి నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గం ద్వారా నగరంలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పి.గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాలలూ.. గురుకులాలు పిలుస్తున్నాయ్

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సొసైటీ ఆధ్వర్యంలో ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తున్న సాధారణ గురుకుల ఉన్నత పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిన అభ్యర్థులు అర్హులు. అయిదో తరగతి, ఇంటర్, డిగ్రీలలో ప్రవేశాలకు మార్చి 31లోగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా సీటు కేటాయిస్తారు. గురుకులాల్లో చక్కటి బోధనను అందిపుచ్చుకోవచ్చు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇలా (జనరల్ కేటగిరీ)..

★ భీమునిపట్నం, అచ్యుతాపురం బాలికల గురుకుల ఉన్నత పాఠశాలలు ★ నర్సీపట్నం బాలుర గురుకుల ఉన్నత పాఠశాల

రాష్ట్రంలో వివరాలిలా..

- ★ గురుకుల ఉన్నత పాఠశాలలు: 38
- ★ గురుకుల జూనియర్ కళాశాలలు (ఏపీఆర్‌జేసీ): 7
- ★ గురుకుల డిగ్రీ కళాశాల (ఏపీఆర్ డీసీ): 1 (నాగార్జునసాగర్)

సౌకర్యాలు ఇలా..

★ అయిదు నుంచి పదోతరగతి వరకు రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యాభ్యాసం. ★ ఏకరూప దుస్తులు, పౌష్టికాహారం ఉచితంగా అందిస్తారు. ★ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేస్తుంటారు. ★ ఆసక్తి కల్గిన క్రీడల్లో ప్రోత్సహించి ఏడాదికోసారి రీజనల్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. ★ వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తారు. ★ పదోతరగతి ఉత్తీర్ణత అనంతరం ప్రవేశ పరీక్ష రాసి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల జూనియర్ కళాశాల (ఏపీఆర్‌జేసీ)లో చేరి ఇంటర్ విద్యను, ఆ తర్వాత డిగ్రీలో ఉన్నత విద్యను అభ్యసించవచ్చును. ★ సందేహాల నివృత్తికి సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8712625025

సద్వినియోగం చేసుకోవాలి

ఏప్రిల్ 24న ఆయా జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించి ర్యాంకుల ఆధారంగా ఎంపిక చేస్తాం. గురుకుల పాఠశాలలో అయిదో తరగతి, గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్, నాగార్జునసాగర్ గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు ఉంటాయి. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– వై.పద్మలత, ప్రధానాచార్యులు, విశాఖ జిల్లా సమన్వయ కర్త, ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల భీమునిపట్నం

సంప్రదాయబద్ధంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు శ్రీబాలాత్రిపుర సుందరి సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన శుక్రవారం సింహగిరిపై సంప్రదాయబద్ధంగా జరిగింది. వేద పండితులు, ఆలయ అర్చకులు యాగశాలలో కొలువుదీర్చిన దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ పూర్ణాహుతి జరిపించారు. నిర్ణయించిన సుముహూర్తం ఉదయం 11.25 గంటలకు వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన శాస్త్రోక్తంగా జరిగింది. ఈవో జె.వెంకటరావు దంపతులు ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పార్వతీప రమేశ్వరుల శాంతి కల్యాణోత్సవం కనులపండువగా జరిపించారు. క్రేన్ సాయంతో సుమారు 50 అడుగుల ఎత్తైన ధ్వజస్తంభాన్ని ఆరోహణం చేయించారు. యాగశాల వద్ద ధ్వజారోహణంతో అయిదు రోజుల పాటు జరిగిన ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఈఈ రాంబాబు, డీఈఈ రామరాజు, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

యంత్ర ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు, అధికారులు

సత్వర వైద్యంతో బాధితులకు సాంత్వన

మాట్లాడుతున్న డాక్టర్ టి.రవిరాజు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో బాధితులకు సత్వర వైద్యం అందించడంతో సాంత్వన చేకూరిందని ప్రముఖ నెఫ్రాలజిస్టు, ఎన్టీఆర్ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు అన్నారు. కల్తీ పాల ఘటనలో బాధితులకు సహాయ చర్యలు అందించే ప్రక్రియలో డాక్టర్ రవిరాజును రాష్ట్ర ప్రభుత్వం సలహాదారునిగా నియమించింది. ఆయన ఇప్పటికే పలుమార్లు రాజమహేంద్రవరం వెళ్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అక్కడ వైద్యం అందిస్తున్న వైద్యులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం విశాఖలోని కేజీహెచ్ ఆవరణలో డాక్టర్ రవిరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బాధితుల వైద్య పరీక్షల నివేదికలు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చికిత్స అందించేందుకు మెడికల్ రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఆ ప్రకారమే ముందుకెళ్లడంతో బాధితుల్ని కాపాడగలిగామన్నారు. ముంబయి, ఇతర నగరాల నుంచి విలువైన మందులు, వైద్య సామగ్రిని రప్పించడంలో ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందన్నారు.

ఎయిర్ కార్గో అభివృద్ధికి భాగస్వామ్య సమన్వయం అవసరం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్(ఏపీటీపీసీ), ఏఏఐ కార్గో లాజిస్టిక్స్ అండ్ అలైడ్ సర్వీసెస్ కంపెనీ(ఏఏఐసీఎల్ఏఎస్) ఆధ్వర్యంలో ఎయిర్ కార్గో ఎగుమతుల బలోపేతానికి భాగస్వామ్య శాఖల సమావేశం విశాఖ విమానాశ్రయంలో శుక్రవారం నిర్వహించారు. ఎయిర్ కార్గో కేంద్రంగా విశాఖను అభివృద్ధి చేయడానికి భాగస్వామ్య సమన్వయం అవసరమని ఇరు సంస్థల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. కార్గో సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాలు, డాక్యుమెంటేషన్ సరళీకరణ, ఎయిర్‌లైన్ కనెక్టివిటీ పెంపు వంటి అంశాలపై చర్చించారు. ఎయిర్ కార్గో కార్యకలాపాలను మరింత సరళీకరించి రాష్ట్రం నుంచి ఎగుమతులను పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీటీపీసీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీటీపీసీ వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గెడ్డం శేఖర్‌బాబు, జనరల్ మేనేజర్ వి.హనుమనాయక్, ఏఏఐసీఎల్ఏఎస్ మేనేజర్ ఇళయరాజా, అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ అథారిటీ(ఏపీఈడీఏ), మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ అథారిటీ(ఎంపీఈడీఏ), కస్టమ్స్ అధికారులు, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఏపీటీపీసీ, ఏఏఐసీఎల్ఏఎస్ ప్రతినిధులు

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందిస్తున్న ప్రోత్సాహకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. శుక్రవారం బీచ్‌రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్లో 'పీఎం విశ్వకర్మ వస్తు ప్రదర్శన, వాణిజ్య మేళా'ను ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని శివశంకర్ ప్రారంభించి మాట్లాడారు. పథకం లబ్ధిదారులకు మార్కెటింగ్ సహాయం అందించడమే లక్ష్యంగా ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల సంస్థ జీఎం ఆదిశేషు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ సెంథిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ శివశంకర్

ఉత్సాహంగా ఐఐఎంవీలో కార్నివాల్

అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఐఐఎంవీ, బ్యాంక్ అధికారులు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఐఐఎం విశాఖపట్నం విద్యా సంస్థ ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక వేడుకలు (కార్నివాల్) శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విద్యాసంస్థలో విభిన్న రంగాల్లో రాణించిన విద్యార్థులను గుర్తిస్తూ ప్రకటించిన అవార్డులను బ్యాంక్ ఆఫ్ బరోడా (వాణిజ్య బ్యాంక్) అందజేసింది. ఉత్తమ విద్యార్థిగా ఆర్యకి పాఠక్, క్రీడల్లో మహేంద్ర పటేల్, ఆల్ రౌండర్‌గా కె.చెరియన్‌లను ఎంపిక చేశారు. వీరికి రూ.31 వేలు చొప్పున చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఐఐఎంవీ అకాడమిక్ మేనేజరు రాయప్రోలు రాము, ప్రొఫెసర్ అమిత్ శంకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ అధికారులు సతీష్, సంపత్‌కుమార్, కె.తేజ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం 'అనంత పద్మనాభుని' కల్యాణం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలో కొలువైన అనంతపద్మనాభ స్వామి వారి కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా అనంతపద్మనాభస్వామి వారిని పల్లకిలో ఆలయ ప్రాంగణానికి తోడ్కొని వచ్చారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

(c) eenadu

భీమిలి

అప్పన్న స్వామికి వెండి వస్తువుల బహూకరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరం లోని ఎస్‌వీపోస్ట్ కంపెనీకి చెందిన నేవీ విశ్వనాథ్ చంద్రిక సుమారు 2,760 కిలోల బరువైన వేలాది వెండి దీపపు కుందులను బహూ కరించారు. వెండి వస్తువులను ఈవో జె.వెంకటరావు, డిప్యూటీ ఈవో సింగం రాధకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామి వారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వ దించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

వెండి వస్తువులను చూపుతున్న దాతలు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఎండాడ స్కైలైన్ అపార్టుమెంట్‌కు వెళ్లే దారిలో ఇరువైపులా దుకాణాలు పెట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - స్థానికులు
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడీ
?: ముబారక్‌కాలనీ (ఎండాడ)లో పార్కు దగ్గర కాలువల్లో పూడిక తీయక ఇక్కట్లకు గురవుతున్నాం. -ఆలీ ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - రవి, వార్డు కౌన్సిల్ ఇన్‌స్పెక్టర్
?: ముసలయ్యపాలెం(సాగర్‌నగర్)లో పందుల సంచారం ఎక్కువగా ఉంది. - వంశీ
✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి
?: కార్‌షెడ్ (మధురవాడ) కూడలిలో సాయంత్రం వేళ ఎక్కువకాలుండి వాహనాలు నిలిపేస్తున్నారు. - రాజా ✓: ట్రాఫిక్ అంత రాయం లేకుండా చూస్తాం. - పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు
?: మిథిలాపురి వుడా కాలనీ(మధురవాడ)లో శివాలయం ఎదురుగా ఉన్న వీధిలో చెత్త సేక రణకు రావడం లేదు. - కాలనీవాసులు
✓: చెత్తను సేకరించేలా చర్యలు తీసు కుంటాం. - రవి, కౌన్సిల్ ఇన్‌స్పెక్టర్
?: సాగర్‌నగర్‌లో అధిక సంఖ్యలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. -శేషువాసులు
✓: పెంపకందారులపై చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

భీమిలి ఏజీపీగా గణేశ్వరరావు నియామకం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి కోర్టులకు సంబంధించి ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది బక్క గణేశ్వరరావును ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన భీమిలిలోని మూడు కోర్టుల్లో దాఖలయ్యే సివిల్ కేసుల్లో ప్రభుత్వం తరపున వాదిస్తారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసా గుతారు. ఆయన్ను భీమిలి న్యాయవాద సంఘం అధ్యక్షుడు ఎన్.జనార్ధనరావు, ఇతర న్యాయవాదులు అభినందించారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. భీమిలి బిల్లలమెట్టలో నివాసం ఉంటున్న 23 ఏళ్ల యువతి బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటోంది. ఈనెల 26న ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భీమిలి స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సన్యాసిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వారా, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మార్కండరాజుపేట ప్రాంతానికి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నాడు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రహదారి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

మధురవాడ, న్యూస్‌టుడే: పీఎంపాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న స్కైపార్లర్‌లో ఈ నెల 28, మార్చి 1న ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ జోగేశ్వర్ తెలిపారు. శ్రీజోషిక మాలిక్యులర్ డయాగ్నోస్టిక్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ (ఎస్ఎండీఆర్సీ), అపోలో డయాగ్నోస్టిక్స్ సంయుక్త భాగస్వామ్యంతో శిబిరం కొనసాగుతుందన్నారు. రెండు రోజుల్లో ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు సేవలు అందిస్తామన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఆనందపురం, న్యూస్‌టుడే: తర్లువాడ పంచాయతీ పరిధిలోని ప్రకృతివానిపాలెం గ్రామానికి చెందిన **రోమాల నర్సమ్మ**(80) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు సీఐ వాసునాయుడు తెలిపారు. నర్సమ్మ ఇద్దరు మనవళ్లతో కలిసి ఉంటోంది. కాగా ఈ నెల 21న ఇంటిలో కట్టెల పొయ్యిపై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. కాలిన గాయాలతో వేర్వేరు వైద్యశాలలో చేర్పించినా ఫలితం లేకపోవడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతదేహానికి శవపరీక్షలు నిర్వహించి కుటుంబీకులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆమె మనవడు రోమాల శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలతో ఉన్నత అవకాశాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ జువాలజీ విభాగం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో శుక్రవారం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగం, కెరీర్ అవకాశాలను సమగ్రంగా వివరించారు. విద్యార్థులు భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచుకుంటే ఉన్నత అవకాశాలు లభిస్తాయన్నారు. వాటిని పెంపొందించడానికి ప్రతి రోజు తరగతిలో మైక్రోటాక్స్ నిర్వహించాలని సంబంధిత అధ్యాపకులకు సూచించారు.

చారిత్రక కట్టడంపై శీతకన్ను!

భీమునిపట్నం, న్యూస్‌టుడే

ప్రజలకు కాల గమనం తెలియజేసేందుకు బ్రిటిష్ దేశస్థులు భీమిలిలో నిర్మించిన చారిత్రక గంట స్తంభంలోని గడియారం గత కొన్నేళ్లుగా పని చేయడం లేదు. ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ గడియారం గత నాలుగేళ్లుగా అలంకారప్రాయంగానే మిగిలింది. డ్రమ్‌లో ఈ నిర్మాణం సైతం శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భీమిలిలో నౌకా వాణిజ్యం జరిపిన బ్రిటిషర్లు 1863లో పట్టణం నడిబొడ్డులో అద్భుత నిర్మాణ శైలితో గంట స్తంభం నిర్మించారు. ఇక్కడి ప్రజలకు సమయం తెలియజేసేందుకు ప్రతి గంటకు ఒకసారి మోగేలా కంచు గంట ఏర్పాటు చేశారు. ఆ తర్వాత లండన్ నుంచి తెచ్చిన గడియారాన్ని అమర్చారు.

గంట స్తంభంలో ఆగిన గడియారం

★ భీమిలి నడిబొడ్డున ఉన్న ఈ గంట స్తంభాన్ని గతంలో చేసిన ప్రతిపాదన మేరకు టౌన్ సెంటర్‌గా అభివృద్ధి చేయాలి. ఈ కట్టడం మరో వందేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో మరమ్మతులు చేయాలి. పాడైన గడియారాన్ని బాగు చేయించి శోభాయమానంగా తీర్చిదిద్దాలి.

టౌన్ సెంటర్‌గా తీర్చిదిద్దాలి..: చాలి. రాత్రివేళ నయనానందకరంగా కనిపించేలా విద్యుద్దీపాలతో అలంకరణ చేయాలి. సైరన్ ఏర్పాటు చేయాలి. చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి రెయిలింగ్ ఏర్పాటు చేసి ఉద్యానవనంలా అభివృద్ధి చేయాలి. ఇప్పటికైనా ఈ చారిత్రక కట్టడాన్ని సందర్శనీయ కేంద్రంగా రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు.

★ బ్రిటిష్ దేశస్థుల వారసత్వ సంపదను కాపాడాల్సిన అధికారుల ఉదాసీనతతో స్థానికుల పెదవి విరుస్తున్నారు. గతంలో ప్రజలకు సాయంత్రం వేళ వార్తా సమాచారాన్ని అందించేందుకు గంట స్తంభం గదిలో రేడియోతో పాటు ప్రజా టెలివిజన్ ఏర్పాటు చేశారు. కొన్నాళ్ల పాటు పబ్లిక్ టెలిఫోన్ బూత్‌నకు అద్దెకు ఇచ్చారు. ఈ కట్టడం చుట్టూ ఆక్రమణలు చోటుచేసుకోవడంతో దీని ఆకృతి బాగా దెబ్బతింది. గతంలో అప్పటి విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా), విశాఖ పోర్టు ట్రస్టు, జీవీఎంసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా దీనికి హంగులు కల్పించాలని ప్రయత్నించారు. అయితే మొక్కుబడిగా పనులు చేసి ఎవరికి వారు చేతులు దులిపేసుకున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటన శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులతో సంబంధం లేకుండా ప్రతీ హైస్కూలుకు ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలన్నారు. యాప్‌ల భారాన్ని తగ్గించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. 2022 నుంచి చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేయాలన్నారు. తక్షణమే 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ పి.రామారావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎస్.సంతోష్‌కుమార్ సీవీ రామన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ రేడియోథెరపీ సంబంధిత అంశాలపై మాట్లాడారు. సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీన్‌లు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ, ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడారు. పలు విభాగాధిపతులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీవీ రామన్ విగ్రహం వద్ద బార్క్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ సంతోష్‌కుమార్, డీన్‌లు అనంతరామకృష్ణ, అరుణ్‌కుమార్ తదితరులు

1న సంగీత సుధ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మార్చి ఒకటిన సాయంత్రం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో సంగీత సుధ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.కోటయ్య తెలిపారు. ప్రముఖ గాయకులు సిమ్మ పర్మిల, సిమ్మ కావ్యలు అన్నమయ్య కీర్తనలు, టంగుటూరి విశాల సుష్మ త్యాగరాయ కీర్తనలు ఆలపిస్తారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈవో శివరాణి, ఉపాధ్యాయులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని ఎగువపేట ఫిషర్‌మెన్ జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా ఎం.ఇ.ఓ. ఎం.శివరాణి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే విఘాతం గురించి వివరించారు. మంచి ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఇ.భవాని, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆదిమాంబ, కొండ, భవాని, రమాదేవి, శివజ్యోతి పాల్గొన్నారు.

సుస్థిర నిర్మాణాల్లో బీఐఎస్ కీలకపాత్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'బీఐఎస్ కోడ్ ఐఎస్ 18591-2024: జియో సింథటిక్ రీఇన్‌ఫోర్స్ సాయిల్ స్ట్రక్చర్స్' పై శుక్రవారం కార్యశాల ప్రారంభమైంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) ఐగ్రిప్, ఐఐటీ గాంధీనగర్, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ(విశాఖపట్నం చాప్టర్) సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.శశి మాట్లాడుతూ సుస్థిర నిర్మాణాల కోసం నాణ్యమైన, సురక్షితమైన కోడ్‌లను రూపొందించడంలో, సిద్ధాంత పరమైన అంశాలను క్షేత్రస్థాయి అనుభవాలతో ముడిపెట్టడంలో బీఐఎస్ పాత్ర కీలకమన్నారు. దిల్లీ ఐఐటీ మాజీ ప్రొఫెసర్ జీవీరావు మాట్లాడుతూ మెటీరియల్ స్పెసిఫికేషన్లు, భూకంప లోడ్లు, బలహీన నేలల మెరుగుదల వంటి అన్ని అంశాలను కోడ్ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డి, అడ్జంక్ట్ ప్రొఫెసర్ కె.రాజగోపాల్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో బీఐఎస్ విజయవాడ బ్రాంచ్ డిప్యూటీ డైరెక్టర్ డి.వివేక్ వర్ధన్‌రెడ్డి, దిల్లీ బ్రాంచి డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులకు ప్రథమ చికిత్స కిట్లను అందజేసిన దివీస్ అధికారులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో అన్నవరం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీలోని అన్నవరం, పైలపేట, ఎర్రయ్యపాలెం పాఠశాలలకు చెందిన 85 మందికి డాక్టర్ కల్యాణి పరీక్షలు చేసి ఉచితంగా మందులను, ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పైడిరాజు, దివీస్ లైజనింగ్ అధికారులు శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ఆనందపురం, న్యూస్‌టుడే: విద్యా నైపుణ్యతతోనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని కాడెన్స్ డిజైన్ సిస్టమ్స్ డైరెక్టర్ వి.సుజాత అన్నారు. శుక్రవారం శొంఠ్యాం సమీపంలోని ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యా, సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, విశిష్ట సేవలందించిన అధ్యాపకులకు పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఎడ్యుకేషన్ గ్రూపు ఉపాధ్యక్షుడు పి.శాలి అమిత్, కళాశాల సీఎంవో పి.సుబ్బరాజు, ప్రధానాచార్యుడు ఎస్.శంభుప్రసాద్, అధ్యాపకులు బి.శివప్రసాద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల నృత్య ప్రదర్శన

యువత ప్రతిభకు గుర్తింపు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే తీర ప్రాంత ఉత్సవాన్ని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు ప్రారంభించారు. యువతలో ప్రతిభను వెలికి తీయడానికి గీతం ఏటా ఈ ఉత్సవం నిర్వహిస్తోందన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. పలు కళాశాలల విద్యార్థులను ఆహ్వానిస్తూ సాంస్కృతిక, లఘు చిత్ర ప్రదర్శనలు, సాంకేతిక, వ్యాచరచన, క్రీడా పోటీలను ఈ ఫెస్ట్‌లో నిర్వహిస్తామని గీతం క్యాంపస్ లైఫ్ అసిస్టెంట్ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. మొదటి రోజు వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వస్త్రధారణ, నృత్యాలతో యువత అలరించారు. రాష్ట్రంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సంప్రదాయ వస్త్రధారణలో యువత

ఉస్మానియా మసీదులో సుందరీకరణ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఆరో వార్డు పీఎంపాలెంలోని ఉస్మానియా మసీదును సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తున్నారు. పలువురు ముస్లిం దాతలు అందించిన ఆర్థిక సహాయంతో మసీదు లోపల భాగాన్ని వైభవంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయంగా కొత్త సీలింగ్, లైటింగ్ పనులు, నమాజ్ కోసం కొత్త తివాచీలు, సుందరమైన షాండిలియర్స్, ఆధునికీకరణ, ఇతర మరమ్మతులు పూర్తి చేశారు. శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మసీద్ సుందరీకరణకు సహకరించిన దాతలకు కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వసతిగృహాల చెంత.. దుర్వాసనల చింత

మధురవాడ, న్యూస్‌టుడే

ప్రశాంత వాతావరణం మధ్య ఉండాల్సిన విద్యార్థుల చుట్టూ అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. ఓ వైపు ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. మరికొంత మంది పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. మధురవాడ సాంఘిక సంక్షేమ వసతిగృహాల ప్రాంగణాలు లోపల బాగున్నా, బయట పరిసరాలు మురుగు కూపాలుగా మారాయి. రెండు వసతిగృహాల మధ్య ఉన్న కాలువ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో విద్యార్థులు అసౌకర్యానికి లోనవుతున్నారు.

వ్యర్థాల వాహనాలకు అడ్డాగా..: వసతిగృహాలకు చేరువగా చికెన్ వ్యర్థాలను తరలించే వాహనాలు, సెప్టిక్‌ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. ఈ వాహనాల నుంచి పడుతున్న వ్యర్థాలతో ఆ ప్రాంగణమంతా దుర్గంధభరితంగా మారుతోంది. విద్యార్థులు నిద్రించే గదుల పక్కనే వాహనాలను నిలపడంతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ప్రశాంతంగా చదువుకోవాల్సిన చోట అనారోగ్యంబారిన పడతామనే భయం వారిని వెంటాడుతోంది. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజారోగ్య విభాగం అధికారులు ఆయా వాహనాలను అక్కడి నుంచి వేరే చోటుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని వసతిగృహాల నిర్వాహకులు కోరుతున్నారు.

మధురవాడలో వసతిగృహం గదుల పక్కన నిలిచిన సెప్టిక్ వ్యర్థాలు తరలించే వాహనం

పార్కింగ్ చేయకుండా నిరోధిస్తాం..: వసతిగృహాల మధ్య అనధికారికంగా పార్కింగ్ చేస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటాం. ప్రజారోగ్య విభాగం అధికారులతో చర్చించి అక్కడ పార్కింగ్ చేయకుండా నిరోధిస్తాం.
- ఒ.అయ్యప్పనాయుడు (మధురవాడ జోన్, జెడీ)

వలకు చిక్కిన జెల్లీ ఫిష్‌లు..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు పలు ఆకృతుల జెల్లీ ఫిష్‌లు చిక్కాయి. సముద్రంలో చాలా లోపల మనుగడ సాగించే ఇవి ఆహార అన్వేషణలో భాగంగా చిన్న చేపలను వేటాడే క్రమంలో ముందుకొచ్చే సందర్భాల్లో వలకు లభ్యమవుతాయని జాలర్లు పేర్కొన్నారు. వీటి నురగ తుల్లితే తామర తరహాలో దద్దుర్లు వ్యాప్తి చెందుతాయన్నారు. వలకు చిక్కిన కొద్ది క్షణాల్లోనే మృతి చెందే ఈ జీవుల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో బీచ్‌లోనే విడిచిపెట్టారు.

'ఏయూలో ప్రశాంతత నెలకొల్పాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న ఆందోళనలను శాంతింపజేసి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏయూ వీసీ ఆర్ఎస్ఎస్ అనుకూల వైఖరి వీడాలని, ఏయూ విద్యార్థినులపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఏయూలో యూజీసీ నిబంధనలు అమలు చేసి, గొడవలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ. కుమార్, పి.మణి, బి.రమణి, కె.కుమారి, సీపీఐ నాయకులు ఎస్‌కే.రెహమాన్, ఎం.మన్మథరావు, జి.రాంబాబు, క్షేత్రపాల్‌రెడ్డి, వనజాక్షి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

సుస్థిర చేపలవేటపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్యకారులు సుస్థిర చేపలవేట విధానాలు అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎస్ఎస్‌వై) పథకంలో భాగంగా శుక్రవారం చేపలరేవు సమీప సిఫ్‌నెట్ కేంద్రంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చేపలవేటకు వినియోగించే వల కన్ను సైజు, ట్రావెల్ వలల్లో మడికన్ను సైజు, దీర్ఘచతురస్రాకార వలల్లో కన్ను వినియోగం, మత్స్యసంపద పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధి... తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, సిఫ్‌నెట్ డీడీ హృషికేష్ బిష్ణోయ్, సిఫ్‌నెట్ డీడీ డాక్టర్ మహదేవ్‌రామ్, వర్షిణి, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

సీవీడ్ ఉత్పత్తుల తయారీపై శిక్షణ

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: సీవీడ్‌తో వివిధ రకాల ఉత్పత్తుల తయారీతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు అన్నారు. చేపలుప్పాడ కొత్తూరులోని మత్స్యశాఖ కార్యాలయం ఆవరణలో అమృత యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన సీవీడ్‌తో వివిధ రకాల ఉత్పత్తుల తయారీ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. పెద మంగమారిపేట తీరంలో సీవీడ్‌ను సాగుచేస్తున్న నేపథ్యంలో దీనితో పచ్చళ్లు, సబ్బులు తయారీపై ఇక్కడి మహిళలకు శిక్షణను ఇవ్వనున్నామన్నారు. అంతర్జాతీయంగా సముద్రనాచు (సీవీడ్)కు ఎంతో గిరాకీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు, మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.

ఆకతాయిల చేష్టలు.. నివాసితుల అవస్థలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలోని సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా హౌసింగ్ బోర్డు కాలనీ ఎంఐజీ నివాసాల మధ్య యువత ఆకతాయి చేష్టలు రోజురోజుకీ పెచ్చుమీరుతున్నాయి. కాలనీలో నివాసాల చెంతన రోడ్లపై, చెట్ల కింద గుంపులుగా చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇళ్ల మధ్య రోడ్లను ఆట స్థలాలుగా మార్చుకుని వాలీబాల్ తదితర ఆటలు ఆడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనిపై ప్రశ్నించిన కాలనీవాసులతో తరచూ గొడవలకు దిగుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా చెట్ల కింద కూర్చుని బహిరంగంగా మద్యం తాగుతున్నారు. ఈ సమయంలో అటుగా వెళ్లే మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, నిలదీస్తే దూషణలకు దిగుతున్నారని నివాసితులు వాపోతున్నారు. దీనిపై పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారికి భయపడి వెళ్లిపోతున్నారని, ఒకటి, రెండు రోజుల తర్వాత మళ్లీ యథావిధిగా గుంపులుగా చేరి వీరంగం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి చేష్టల వల్ల ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి మధ్యాహ్నం, రాత్రి వేళ గస్తీ పెంచాలని కోరుతున్నారు.

అనంతునికి ప్రత్యేక అభిషేకాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలో కొలువైన అనంతపద్మనాభ స్వామి వారి కల్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 11 గంటలకు స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు చేశారు. సాయంత్రం ఆరు గంటలకు వేదపండితులు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణం, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని తాలాడ వారి వీధిలో ఎదురు సన్నాహక ఉత్సవం జరిగింది. వివాహంలో వరుడుకు వధువుని అడిగే సందర్భాన్ని హాస్యంగా జోడించి నిర్వహించే కార్యక్రమాన్ని ఎదురు సన్నాహక ఉత్సవంగా పేర్కొంటారు. అనంతరం స్వామి అమ్మవార్లకు కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి తలంబ్రాలు, పూజా అక్షింతలు, ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో రాజు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ఎదురు సన్నాహక ఉత్సవం

సింహాద్రినాథుడికి స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై శుక్రవారం స్వర్ణ తులసీదళార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

స్వామి, అమ్మవార్లు, నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

సింహగిరిపై వైభవంగా ఏకాదశి తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం సింహాద్రినాథుడి తిరువీధి వేడుకగా జరిగింది. అర్చకులు మదనగోపాలస్వామిని దేవేరుల సమేతంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో దేవతామూర్తుల తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని గోవింద నామస్మరణ చేశారు.

మదనగోపాల స్వామి, అమ్మవార్లు

మాడవీధుల్లో దేవతామూర్తుల తిరువీధి వేడుక

(c) eenadu

విశాఖ తూర్పు

వేంకటేశ్వరస్వామికి తులసీ దళార్చన

చినగదిలి(ఆరిలోవ), న్యూస్‌టుడే: ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. ఉదయం మేలుకొలుపు సేవ, నిత్యపూజలు, సర్వదర్శనం అనంతరం విశేష తులసీ దళార్చన నిర్వహించారు. భక్తులు స్వయంగా తులసీ దళాలతో స్వామివారికి అర్చనలు చేశారని అనంతరం మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి జరిగిందని ఆలయ ధర్మాచార్యులు పీవీ నరసింహాచార్యులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య	పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
	మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. –ఎం.కమల, స్థానికులు
✓: సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. – ప్రకాష్, శానిటరీఇన్‌స్పెక్టర్

కేఆర్‌ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 16వ వార్డు కృష్ణాకళాశాల వెనుక భాగంలోని భానునగర్ ప్రాంత కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దోమలు వృద్ధి చెంది ఇబ్బందులు పడుతున్నాం. – జి.రామచంద్రరావు, భానునగర్
✓: సిబ్బందితో కాలువల్లో పూడిక తీయిస్తాం. – సూరిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎంఎంటీసీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 15వ వార్డు ఎంఎంటీసీకాలనీ ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో రహదారిపై చెత్త పేరుకుపోయింది. – రాంబాబు, ఎంఎంటీసీకాలనీ
✓: తక్షణమే చెత్తను తొలగించాలని సిబ్బందిని ఆదేశిస్తాం. – కిషోర్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

సుందర్‌నగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు సుందర్‌నగర్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం వద్ద హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. – స్థానికులు ✓: పరిశీలించి త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. – రాజేష్, ఏఈ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ కైలాసగిరి కూడలి నుంచి గీతాంజలి ఫంక్షన్‌హాల్ కూడలి వరకు పశుసంచారం అధికమైంది. రాత్రివేళల్లో ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. – రమణ గోవింద, విశాలాక్షినగర్. ✓: సిబ్బందిని పంపించి పశువుల నియంత్రణ చేపడతాం. – డాక్టర్ రాజారవికుమార్, పశుసంవర్ధక అధికారి

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు చినగదిలి రాధాకృష్ణనగర్ కాలువల్లో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. – పి.భరత్, చినగదిలి ✓: సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తొలగిస్తాం. – అబ్దుల్ మీరా, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

స్పందనకు వందనం

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 23వ వార్డు మద్దిలపాలెం ఆటోమోటివ్ కూడలి సమీప కనకదుర్గమ్మ ఆలయం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడంలేదని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారిణి ఆశ స్పందించారు. సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పాతడెయిరీ ఫారం కూడలిలోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న కత్తి ఆకార పార్కులో రాత్రుళ్లు పలువురు బహిరంగంగా మద్యం తాగి కేకలు, అరుపులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు స్పందించారు. సిబ్బందితో నిఘా పెట్టి మందు బాబులపై చర్యలు తీసుకున్నారు.

పడకేసిన పోలీసుల గస్తీ

ఆరిలోవలో చెలరేగుతున్న రౌడీ మూకలు

దారపాలెం (ఆరిలోవ), న్యూస్‌టుడే: ఆరిలోవ ప్రాంతంలో మందు బాబులు, గంజాయి మూకలు చెలరేగుతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాత్రుళ్లు ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీస్థలాల్లో తిష్ఠ వేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఆరిలోవ అన్నక్యాంటీన్‌లో ఆర్వో ప్లాంట్ నీటి

అన్నక్యాంటీన్‌లో ధ్వంసమైన ఆర్వోప్లాంట్ ట్యాంకు

ట్యాంకును పగులగొట్టారు. ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వద్ద ఉన్న ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో మద్యం తాగి ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు పడేస్తున్నారు. ఇదే ప్రాంతంలోని కల్యాణ మండపం ప్రాంగణంలో మద్యం తాగుతూ ఆ మత్తులో మరుగుదొడ్ల తలుపులు పగుల గొట్టడంతోపాటు కొళాయిలు పీకేశారు. ఫ్యాన్లు కూడా దొంగలించారని స్థానికులు తెలిపారు. బాలాజీనగర్‌లోని ప్రాథమిక వైద్యశాల, సచివాలయాలు ఉన్న ప్రాంగణంలో చీకటి పడిన తరువాత రౌడీ మూకలు గంజాయి తాగుతూ.. గొడవలు పడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు తెలిపారు.

ఆరిలోవ యూపీహెచ్‌సీ ప్రాంగణంలో మద్యం సీసాలు

గత ఏడాది ఆరిలోవ ప్రాంతంలో రౌడీలు, గంజాయి మూకలను కట్టడి చేసిన పోలీసు యంత్రాంగం ఇప్పుడు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆరిలోవ పాత పోలీసు స్టేషన్‌లో అవుట్‌పోస్టు ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం, ఉన్నవి సరిగా పనిచేయకపోవడంతో అసాంఘిక శక్తులు ఆగడాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి రౌడీ మూకలపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

ఏయూ టైం స్కేల్ ఉద్యోగులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఏయూలో పనిచేస్తున్న 28రోజులు, డైలీ వేజ్, టైంస్కేల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఆయా ఉద్యోగుల కోసం తెదేపా హయాంలో 142 జీవో తీసుకొచ్చారని గుర్తు చేశారు. వైకాపా హయాంలో 148 మందిని మాత్రమే టైంస్కేల్‌లోకి తీసుకొచ్చారన్నారు. రాజకీయ దురుద్దేశంతో 223మందిని పక్కన పెట్టారన్నారు. వీరంతా గత 20ఏళ్లుగా పనిచేస్తున్నారని, కేవలం రూ.6వేల నుంచి రూ.9వేల వరకు వేతనాలు ఇస్తుంటారన్నారు. దసరా, సంక్రాంతి, ఇతర సెలవుల్లో ఏడాదికి మూడునెలలపాటు వేతనాలు ఉండవన్నారు. 1999-2008 వరకు పదేళ్ల సర్వీసు ఉన్న 151 మందిని '28 రోజుల' ఉద్యోగులుగా మార్పు చేశారన్నారు. 2009 నుంచి ఇప్పటి వరకు పదేళ్ల సర్వీసు దాటిన వారు 300మంది వరకు ఉన్నారని, వారిని కూడా 28 రోజుల ఉద్యోగుల పరిధిలోకి తీసుకురావాలన్నారు. టైంస్కేల్‌లో ఉన్నవారిని రెగ్యులర్ చేయాలని కోరారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి

వారధి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం వారధి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఓ ఎమ్మెల్యే జనతా వారధిలో అర్జీలు స్వీకరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి పావని, కేతినేని సురేంద్ర మోహన్, ఉమ్మిడి సుజాతరాజ్, జనతా వారధి కో కన్వీనర్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు

ఈ రహదారిపై ఎలా వెళ్లాలి?

కేఆర్‌ఎంకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 23వ వార్డు చైతన్యనగర్ కనకమ్మ ఆలయం మార్గంలో ఇటీవల తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం రహదారిని తవ్వేశారు. తర్వాత గుంతను సరిగా పూడ్చకపోవడంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి రోడ్డుపై మట్టి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

చెత్త వేయొద్దన్నా.. వినరే!

టీఐసీ పాయింట్(ఆరిలోవ), న్యూస్‌టుడే: ఆరిలోవ టీఐసీ పాయింట్ హిందీ కళాశాల వీధిలో చెత్తను పోగులుగా వేశారు. అక్కడ చెత్త వేస్తే అపరాధ రుసుం విధిస్తామని జీవీఎంసీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం. విద్యార్థులు, బ్యాంకు ఖాతాదారులు ఎక్కువగా రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో చెత్త పోగుతో దుర్వాసన వ్యాపిస్తోంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరిలోవ హిందీ కళాశాల రోడ్డులో..

'హెచ్చరిక' బేఖాతరు..!

దారపాలెం (ఆరిలోవ), న్యూస్‌టుడే: బీఆర్టీఎస్ మధ్య మార్గంలో ఇతర వాహనాలు వెళ్లకూడదని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే దాన్ని పట్టించుకోకుండా కారు డ్రైవర్లు దూసుకెళ్తున్నారు. ఈ కారణంగా హనుమంతువాక నుంచి అడివివరం వరకు బీఆర్టీఎస్ మధ్య మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై ధర్మేందర్ మాట్లాడుతూ హెచ్చరిక సూచనలు పట్టించుకోకుండా వెళ్తున్న కార్లపై అపరాధ రుసుములు విధించడంతోపాటు కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

చినవాల్తేరు (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: చినవాల్తేరు మసీదులో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. రంజాన్ మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ముస్లిం సోదరులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. వార్డు తెదేపా నాయకుడు పీతల అమరేంద్ర, మహ్మదీయ యూత్ సభ్యులు షరీఫ్, జాఫర్ బాబా, సత్తార్, ముస్తఫా, రవి, మదీనా పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న వెలగపూడి ప్రతాప రుద్ర

శ్రీకృష్ణుడు ఆత్మ స్వరూపుడు

ఎంవీపీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: శ్రీకృష్ణుడు అందరి హృదయాల్లో నిలిచే ఆత్మ స్వరూపుడని ప్రవచనకర్త సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6 ఏఎస్ పార్కులో శ్రీమద్భాగవతం ప్రవచన యజ్ఞం తొమ్మిదోరోజు శుక్రవారం కొనసాగింది. ఆయన ప్రవచిస్తూ సర్వప్రాణులకు ఆత్మయే ప్రియతమమన్నారు. భగవత్ భక్తి ముందు పదవులన్నీ దిగదుడుపే అని తెలిపారు. బాల్యం నుంచి శ్రీకృష్ణుడి జీవితాన్ని ఆకట్టుకునేలా వివరించారు.

ప్రవచిస్తున్న సామవేదం షణ్ముఖ శర్మ

చిన్నారులకు పట్టాల ప్రదానం

ఉషోదయా కూడలి (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: భాష్యం స్కూల్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఉషోదయా కూడలి కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏయూ విశ్రాంత రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు పట్టాలు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ శిల్ప, హెచ్‌ఎం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బాలలు

కల్యాణ మండపం సిద్ధం.. ప్రారంభమే ఆలస్యం!

ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 13వ వార్డు ఆరిలోవలో ఆధునికీకరించిన కల్యాణ మండపం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. జనవరిలో పనులు పూర్తయినా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు. మాఘమాసం కావడంతో ఈ నెలలో వివాహాలు, ఇతర శుభకార్యాలు పెద్దఎత్తున జరిగాయి. ఈనెల ప్రారంభంలో దీన్ని అందుబాటులోకి తెచ్చి ఉంటే ఎంతగానో ఉపయోగపడేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ముస్తాబైన కల్యాణ మండపం

★ నిర్వహణ కొరవడి శిథిలం: జీవీఎంసీ నిధులు రూ.36 లక్షలతో 200 మంది అతిథులకు సరిపడా హాలు, మండపం, వంటశాల, ప్రత్యేకంగా రెండు గదులు, మరుగుదొడ్లను మండపంలో ఏర్పాటు చేశారు. సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కల్యాణ మండపం కాలక్రమంలో నిర్వహణ సరిగా లేక శిథిలమైంది. గత వైకాపా ప్రభుత్వం మండపం ప్రాంగణంలోని కొంత స్థలంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సి) నిర్మించారు. తర్వాత మండపం నిర్వహణను జీవీఎంసీ పరిధిలోకి తెచ్చారు. అప్పటి నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో భవనం పాడైంది. ద్వారాలు, కిటికీలు చెదలు పట్టి దెబ్బతిన్నాయి. వంటగది రేకుల షెడ్డు పడిపోయింది. దీంతో గత నాలుగేళ్లు ఎవరూ వినియోగించలేదు.

★ బాధ్యతలు ఎవరికి అప్పగించాలి..?: మండపం దుస్థితి వార్డు కార్పొరేటర్ కె.సునీత ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి తీసుకొచ్చారు. ఆయన జీవీఎంసీ కమిషనర్‌తో మాట్లాడి రూ.36లక్షల నిధులు సమకూర్చేలా చేశారు. ఆ మొత్తంతో భవనంలో సౌకర్యాలు కల్పించి ఆధునికీకరించారు. జనవరిలోనే దీన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కానీ నిర్వహణ బాధ్యతలు ఎవరికి అప్పగించాలో తెలియక ముందడుగు పడలేదు.

★ గుత్తేదారుకు ఇస్తారా..?: మార్చి నెలలో వేలం పాట ద్వారా గుత్తేదారుకి ఇచ్చే అవకాశం ఉందని జీవీఎంసీ అధికారులు తెలిపారు. అయితే గుత్తేదారుకు అప్పగిస్తే ధర పెంచే అవకాశం ఉందని, సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. అలా కాని పక్షంలో గతంలో వలే జీవీఎంసీ ఆధ్వర్యంలో నడపాలని విన్నవిస్తున్నారు. నిర్వహణ బాధ్యతలు స్థానిక కార్పొరేటర్, సంబంధిత సచివాలయ సిబ్బంది చూసేలా ఎమ్మెల్యే వెలగపూడి చొరవ తీసుకోవాలని సూచిస్తున్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT :AT MEDCHAL
IA No. 51 OF 2023
IN
OS No. 34OF 2022
BETWEEN:-
M/s Rangababa Estates Pvt Ltd ...PETITIONER /PLAINTIFF
AND
Venkat Rao Emandi & Another ...RESPONDENTS/DEFENDANTS
Smt Y Prameela Reddy & others
PROPOSED RESPONDENTS 3 TO 7/ PROPOSED DEFENDANTS 3 TO 7
Respondent No. 1 & 2 / Defendant No. 1& 2
1. Venkat Rao Emandi, S/o Pydi Raju
2. Vara Lakshmi Emandi, W/o Venkat Rao Emandi
(Both are R/o H.No. 603, Duch House Apartments, Beach Road, Vizag 530 023)
The above named Petitioner/ Plaintiff has filed the above Suit for declaration of title on the file of Hon'ble II Additional District Judge at Medchal, and you are the Respondent No 1 & 2 / Defendant No 1& 2 in the above Suit. You are hereby directed to appear before the Hon'ble II Additional District Judge at Medchal on 12-03-2026 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided in accordance with Law.
// BY ORDER OF THE COURT //
BURMA CHAKRAPANI, Advocate
Ph: 98663 41185

సుస్థిర నిర్మాణాల్లో బీఐఎస్ కీలకపాత్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'బీఐఎస్ కోడ్ ఐఎస్ 1891-2024: జియో సింథటిక్ రీఇన్‌ఫోర్స్డ్ సాయిల్ స్ట్రక్చర్స్' పై శుక్రవారం కార్యశాల ప్రారంభమైంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) ఐగ్రిప్, ఐఐటీ గాంధీనగర్, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ(విశాఖపట్నం చాప్టర్) సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.శశి మాట్లాడుతూ సుస్థిర నిర్మాణాల కోసం నాణ్యమైన, సురక్షితమైన కోడ్‌లను రూపొందించడంలో, సిద్ధాంతపరమైన అంశాలను క్షేత్రస్థాయి అనుభవాలతో ముడిపెట్టడంలో బీఐఎస్ పాత్ర కీలకమన్నారు. దిల్లీ ఐఐటీ మాజీ ప్రొఫెసర్ జీవీరావు మాట్లాడుతూ మెటీరియల్ స్పెసిఫికేషన్లు, భూకంప లోడ్లు, బలహీన నేలల మెరుగుదల వంటి అన్ని అంశాలను కోడ్ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డి, అడ్జంక్ట్ ప్రొఫెసర్ కె.రాజగోపాల్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో బీఐఎస్ విజయవాడ బ్రాంచ్ డిప్యూటీ డైరెక్టర్ డి.వివేక్ వర్ధన్‌రెడ్డి, దిల్లీ బ్రాంచి డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలలో పాల్గొన్న అతిథులు, ఆచార్యులు, విద్యార్థులు

ఏయూ సమాచారం

వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు, జాతీయ సైన్స్‌డే సందర్భంగా సాగర తీరంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం రెండు రోజుల సదస్సు ప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాత నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ట్రాన్స్‌లేషనల్ మెటీరియల్స్ రీసెర్చ్ - ఏ స్టెప్ టువర్డ్స్ సెల్ఫ్ రిలయన్స్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆచార్య తాత నర్సింగరావు

ఒక ఆలోచన నూతన ఆవిష్కరణలకు దారి చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుండాలని, అదేవిధంగా దాన్ని దుర్వినియోగం చేయకూడదన్నారు. ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఏప్రిల్ మూడో వారంలో వారం రోజులపాటు వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏయూ శాస్త్ర సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఐఐటీ మద్రాస్ ఫిజిక్స్ ఆచార్యులు ఎం.ఎస్.రామచంద్రరావు మాట్లాడారు. ఐఐఎస్‌సీ బెంగళూరు గణితం ఆచార్యులు ఖరే, ఆచార్య కె.ఆర్.ప్రసాద్, ఐఐటీ గువాహటి బయోసైన్సెస్ అండ్ బయో ఇంజినీరింగ్ ఆచార్యులు రాఖీ చతుర్వేది, ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా లఘు చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలతో ఉన్నత అవకాశాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ జువాలజీ విభాగం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో శుక్రవారం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగం, కెరీర్ అవకాశాలను సమగ్రంగా వివరించారు. విద్యార్థులు భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచుకుంటే ఉన్నత అవకాశాలు లభిస్తాయన్నారు. వాటిని పెంపొందించడానికి ప్రతి రోజు తరగతిలో మైక్రోటాక్స్ నిర్వహించాలని సంబంధిత అధ్యాపకులకు సూచించారు.

'ఏయూలో ప్రశాంతత నెలకొల్పాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న ఆందోళనలను శాంతింపజేసి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏయూ వీసీ ఆర్ఎస్ఎస్ అనుకూల వైఖరి వీడాలని, ఏయూ విద్యార్థినులపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఏయూలో యూజీసీ నిబంధనలు అమలు చేసి, గొడవలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ.కుమార్, పి.మణి, బి.రమణి, కె.కుమారి, సీపీఐ నాయకులు ఎస్‌కే.రెహమాన్, ఎం.మన్మథరావు, జి.రాంబాబు, క్షేత్రపాల్‌రెడ్డి, వనజాక్షి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
OS No. 34 of 2022
BETWEEN:-
M/s Rangababa Estates Pvt Ltd ..PLAINTIFF
AND
Venkat Rao Emandi & others ..DEFENDANTS
Defendant No. 1& 2
1. Venkat Rao Emandi, S/o Pydi Raju, Aged about 78 years, Occ: Doctor
2. Vara Lakshmi Emandi, W/o Venkat Rao Emandi, Aged about 73 years, Occupation: House Wife
(Both are R/o H. No. 603, Duch House Apartments, Beach Road, Vizag 530 023)
The above named Plaintiff has filed the above Suit for declaration of title on the file of Hon'ble II Additional District Judge at Medchal, and you are the Defendant No. 1 & 2 in the above Suit. You are hereby directed to appear before the Hon'ble II Additional District Judge at Medchal on 12-03-2026 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided in accordance with Law.
// BY ORDER OF THE COURT //
M/s BURMA CHAKRAPANI
Advocate, Ph: 98663 41185

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వారా, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మార్కండరాజుపేట ప్రాంతానికి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నాడు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రహదారి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

వ్యర్థాల నిర్వహణపై పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఘన వ్యర్థాల సేకరణ, పనిప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై తొమ్మిదోవార్డు పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు. వాష్, సుహాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విశాలాక్షినగర్ బీవీకే కూడలిలోని గీతాంజలి ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నమస్తే పథకం విధి విధానాల గురించి వివరించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చాం రామిరెడ్డి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సీఎం రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సర్వఏకాదశి పూజలు

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : సర్వఏకాదశి పురస్కరించుకుని పదోవార్డు వెటర్నరీ కాలనీలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం విశేషపూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం హరేరామ, హరేకృష్ణ అఖండ నామ పారాయణంతోపాటు పురవీధులలో పల్లకిసేవ, తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కమిటీ సభ్యులు ఇంటింటికి ప్రసాదం పంపిణీ చేశారు.



అలంకరణలో లక్ష్మీనారాయణస్వామి, అమ్మవార్లు

'దేవాదాయశాఖ భూములు ప్రయివేటుకు ధారాదత్తం'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా కలెక్టర్ అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని వైకాపా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనకాపల్లి పట్టణం నడిబొడ్డున కన్యకా పరమేశ్వరి దేవాలయానికి చెందిన రూ.కోట్ల విలువైన భూమిని జిల్లా కలెక్టర్ ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేవాదాయశాఖ భూములను ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు లేదని, కేవలం ఎండోమెంట్ కమిషనర్ అనుమతితో జరగాలని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

కారాగార అధికారులకు ముగిసిన శిక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ న్యూదిల్లీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా విశాఖ కేంద్రకారాగారంలో జైళ్ల అధికారులకు 'జైళ్ల పరిపాలనలో నాయకత్వం' అంశంపై చేపట్టిన శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. అత్యవసర సన్నద్ధత, సిబ్బందికి ప్రోత్సాహం, విధుల్లో క్రమశిక్షణ, సంస్కరణాత్మక కార్యక్రమాలపై బృంద చర్చలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. న్యాయవిద్యా పరిషత్ ఆచార్యులు రుచా మిశ్రకోట్కర్ జైళ్ల సంస్కరణలో నాయకత్వం అనే అంశంపై సాంకేతిక సెషన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ జైళ్లశాఖ ఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు శిక్షణలో పాల్గొన్న అధికారులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు. జైలు సూపరింటెండెంట్ ఎం.మహేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇండ్ల శ్రీనివాసరావు

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం అష్ట లక్ష్మీ సహిత సుదర్శన హోం నిర్వహించారు. వేదపారాయణం, మహా పూర్ణాహుతి జరిపారు. సాయంత్రం నీరాజన హోమం నిర్వహించారు. ఆలయ ఈవో ఆదినారాయణ, అర్చకులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

శ్రద్ధాంజలి
ఆప్యాయతానురాగాలను మాకు పంచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినారు. మీ మరణం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: కోన అరుణకుమారి
కుమారులు - కోడలు
K.V.N. చంద్రశేఖర్ - K.V. పద్మావతి
K.V.D. శ్రీకాంత్ - -
కుమార్తె - అల్లుడు
K.V. లలితాదేవి - K. రాజేందర్
మనుమరాళ్ళు: ఆకర్ష, అక్షిత, అన్వి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ కోన అప్పారావు గారు
CI of Police
జననం: 01-1-1950 మరణం: 17-02-2026
పెద్దకర్మ తేది: 28-02-2026 శనివారం సింధూర ఫంక్షన్ హాల్, BS లేఅవుట్, విశాఖపట్నం నందు జరుగును. సెల్: 9908261111.

పదవీ విరమణ శుభాకాంక్షలు
గత 39 సంవత్సరాలుగా విశాఖ నగరపాలక సంస్థ యందు అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా నాన్నగారు
గౌ॥శ్రీ॥ ఎర్నింటి వెంకటేశ్వర్లు గారికి
మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తూ...
మీ కుటుంబ సభ్యులు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని మనసారా కోరుకుంటూ..
Sri. D. Venkata Ramana garu
Asst. Planning Officer, VMRDA, Visakhapatnam
VMRDA ప్లానింగ్ విభాగం

ఎలక్ట్రానిక్ సర్క్యూట్ డిజైన్లపై అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: ఎలక్ట్రానిక్ సర్క్యూట్ డిజైన్ సిమ్యులేషన్లపై డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఈసీఈ విభాగాధిపతి ఆచార్య జె.బాబు పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ విధానాలపై పట్టు సాధించిన ఇంజినీరింగ్ విద్యార్థులకు దేశ విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని కార్యశాల సమన్వయకర్త కె.రాజేష్‌కుమార్, ఆర్.సంతోష్ సాయి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డి.దీపక్ చౌదరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

తెదేపా బూత్ కన్వీనర్లకు శిక్షణ

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 45వ వార్డు తెదేపా కార్యాలయంలో బూత్ కన్వీనర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు భరణికాన రాజు అధ్యక్షతన మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయానికి చెందిన ఐటీడీపీ శిక్షకుడు చింతు కన్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీకి సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైటీడీపీ యాప్ ప్రత్యేకత గురించి వివరించి వాటిని ఎలా వినియోగించాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ప్రతినిధులు కోట నరేష్, ముక్కా కిశోర్‌కుమార్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పైలా ముత్యాలనాయుడు, వాసుపల్లి రాజు, అనసూరి మధు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న తెదేపా నాయకులు, ఐటీడీపీ ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార అల్లూరి సీతారామరాజు కాలనీ దరి కాలిబాటపై దుకాణాలతో ఇబ్బందులు తప్పడం లేదు. – సుందరరావు ✓: దుకాణాలను తొలగించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – రామారావు, ద్వారకా ట్రాఫిక్ ఎస్సై

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు అశోక్‌నగర్ గెడ్డలో వ్యర్థాలు తొలగించి రహదారి పైనే వదిలేశారు. తీవ్ర దుర్వాసన వస్తోంది. – ఎల్.కనకరాజు ✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 31వ వార్డు సూర్యాబాగ్ అన్నపూర్ణాంటెన్ ఎదురుగా ఉన్న భూగర్భ డ్రైనేజీ నాలా రోజుల నుంచి లీకవుతోంది. తీవ్ర దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. – రాంబాబు, స్థానికుడు ✓: సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. – కామేశ్వరరావు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 41వ వార్డులోని పలు వీధుల్లో కుళాయిల ద్వారా అరకొరగా సరఫరా చేస్తున్న నీరు నివాసితుల అవసరాలకు సరిపోవడం లేదు. – రాజ్‌కుమార్, జ్ఞానాపురం ✓: సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తాం. – ఎం.మల్లయ్యనాయుడు, జెడ్సీ

ప్రజలు మేల్కొనేలా.. నేరాలు నియంత్రించేలా..

గురుద్వారా, న్యూస్‌టుడే

దొంగతనాల నియంత్రణతో పాటు నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ద్వారకా క్రైం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ద్వారకా సబ్ డివిజన్ పరిధిలో గొలుసు, వాహనాలు, ఇళ్లల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున వాటిని అరికట్టేందుకు పోలీస్ అధికారులు దృష్టి సారిస్తున్నారు. తరచూ చోరీలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిందితుల్ని పట్టుకోవడానికి 24 గంటలు గస్తీ కాసే ప్రత్యేక చైన్‌స్నాచింగ్ బీట్ బృందాలను నియమించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో మహిళలు, కాలినడక వెళ్లే సమయాల్లో జరిగే చైన్ స్నాచింగ్ నేరాలను అదుపు చేయాలనేది ఉన్నతాధికారుల ఆలోచన. ఇందులో భాగంగా ముందుగా ప్రజలు మేల్కొనేలా సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చోరీలు తగ్గుముఖం పట్టేందుకు పోలీసుల విధి నిర్వహణకు తోడు ప్రజల సహకారం ఉండాలని కోరుతున్నారు. సీతమ్మధార, నార్త్‌ఎక్స్‌టెన్సన్, హిల్‌వ్యూ ప్రాంతం, అభయాంజనేయస్వామి ఆలయం, డైమండ్ పార్కు ప్రాంతాలు ఈ స్టేషన్ పరిధిలోకి వస్తాయి. అక్కడ బహుళ అంతస్తుల్లో చోరీల నియంత్రణపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

ప్రజలకు అవగాహన కలిగిస్తున్న ద్వారకా క్రైం పోలీసులు

ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. : ■ మహిళలు ఒంటరిగా వెళ్లేటపుడు శరీరంపై బంగారు ఆభరణాలు కనిపించకుండా చీర, చున్నీలు కప్పుకోవడం, నిర్మానుష్య ప్రదేశాల్లో తోడు లేకుండా వెళ్లకపోవడం వంటివి పాటిస్తే స్నాచింగ్‌లకు అవకాశం ఉండదు. ■ బ్యాంకు, ఏటీఎంల ఎదుట నగదు తీసుకురావడాన్ని గమనించి దొంగలు చిల్లర నోట్లు పడేసి ఏమరపాటుకు గురి చేస్తారు. అలాంటి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి. ■ బహుళ అంతస్తుల్లో అపరిచితులు పలు సంస్థలు, యాప్‌లో సరకుల పేరుతో ఇంట్లోకి చొరబడి విలువైన వస్తువులు చోరీ చేస్తుంటారు. అనుమానితులు సంచరిస్తే 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలి. ■ ఇళ్ల ముందు ద్విచక్రవాహనాలు నిలిపివేసే సమయంలో చక్రాలకు లాక్ సిస్టం ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటుంది. చీకటి, నిర్మానుష్య ప్రదేశాల్లో వాహనాలు నిలిపితే చోరీకి గురయ్యే అవకాశం ఉంటుంది.

■ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. బృందాలతో 24 గంటలు నిఘా ఏర్పాటు చేశాం. దొంగతనాలు జరిగే తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే దొంగతనాలను నియంత్రించగలం. పాత నేరస్థుల కదలికలపై గట్టి నిఘా ఉంచాం. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
– చక్రధర్, ద్వారకా సబ్ డివిజన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్

విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర యూనివర్సిటీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇందిరా భారతి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరా భారతి మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి, నైతిక విలువలు పాటిస్తూ సమాజ సేవలో ముందుండాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో క్రమశిక్షణ, బాధ్యత, నిరంతర అధ్యయనం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ అడ్వైజర్ ఎస్.వి. రమణ, విభాగాధిపతులు జె.గోవర్ధనరావు, పి.ఎం.బాషా, ఎం.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, ఇందిరా భారతి తదితరులు

బాల శాస్త్రవేత్త ప్రతిభకు ప్రశంసలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన జూనియర్ శాస్త్రవేత్త కె.కార్తికేయను జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ శుక్రవారం సాయంత్రం తన ఛాంబర్లో అభినందించారు. గోపాలపట్నం ప్రాంతానికి చెందిన కార్తికేయ శ్రీచైతన్య పాఠశాల ఎన్‌ఏడీ బ్రాంచ్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. బాలుడు ఇటీవల ఇస్రోలో యువ శాస్త్రవేత్త కోర్సు పూర్తి చేశాడు. ఆరో తరగతిలోనే నాసా ఎమ్మెటెక్ విద్యాసంస్థ ద్వారా జూనియర్ శాస్త్రవేత్త కోర్సు, ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం)తో గుర్తింపు పొందిన సర్టిఫైడ్ కోర్సులను పూర్తి చేశాడు. దీంతో బాలుడి ప్రతిభను కలెక్టర్ అభినందించారు. కార్తికేయ తల్లి డాక్టర్ ఇంద్రాణి, తదితరులు పాల్గొన్నారు.

కార్తికేయను అభినందిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

అమెరికా వెళ్లేందుకు అనుమతి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థలో కార్యనిర్వాహక ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న టి.రాయల్‌బాబు అమెరికా వెళ్లేందుకు అనుమతి ఇస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన వ్యక్తిగత పనులపై మార్చి 23 నుంచి ఏప్రిల్ 18 వరకు అమెరికాలో ఉండేందుకు అనుమతి లభించింది.

బాలల హక్కులపై అవగాహన

మాధవధార, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, వాటిని నిషేధించి బాలల హక్కులను కాపాడాలని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పేర్కొన్నారు. వార్డులోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వారి ఆరోగ్యం, విద్యా హక్కులు కాలరాసినట్లేనన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ వెంకటరమణ, ఐసీడీఎస్ సిబ్బంది

మాదక ద్రవ్యాల నియంత్రణపై దృష్టి

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు

అల్లిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్ని విచారించేందుకు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంఎల్‌సీ ఎంవీఎస్.శర్మ కోరారు. శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు గంజాయికి అలవాటు పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. ఆచార్య బాలమోహన్‌దాస్, సీపీఎం ప్రతినిధి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

'పన్నులు చెల్లించకపోతే ఆస్తులు జప్తు'

సూర్యాబాగ్(అల్లిపురం), న్యూస్‌టుడే : జీవీఎంసీకి చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులను సకాలంలో చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేయడం తప్పదని దక్షిణం జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు హెచ్చరించారు. జీవీఎంసీ 31వ వార్డు పరిధి అగ్రి గోల్డ్ భవనానికి సంబంధించి 2015-16 నుంచి నేటి వరకు చెల్లించాల్సిన పన్ను బకాయిలు రూ.1.11 కోట్లు వరకు ఉన్నాయి. దీంతో అధికారులు శుక్రవారం ఆ భవనానికి సీలు వేశారు. జోన్ ఆర్వో టీఎస్ఎన్.రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.వి.కె.సీతారామయ్య, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

పోయిన బంగారు వస్తువులు అప్పగింత

మాధవధార, న్యూస్‌టుడే: తన ప్యాంటు జేబులో నుంచి జారవిడుచుకున్న బంగారు వస్తువులను, కంచరపాలెం పోలీసులు గంటల వ్యవధిలో కనిపెట్టి తిరిగి బాధితుడికి అప్పగించారు. గొల్లకంచరపాలెంలో నివాసముంటున్న విశ్రాంత పోర్టు ఉద్యోగి ఎలమంచిలి వెంకటరావు సమీపంలో ఉన్న ఓ ఫైనాన్స్ సంస్థలో గతంలో తాకట్టు పెట్టిన చైను, రెండు ఉంగరాలను రూ.3.50 లక్షలు చెల్లించి విడిపించుకున్నాడు. వాటిని ప్యాంటు జేబులో పెట్టుకొని, పక్కనే ఉన్న సూపర్ మార్కెట్‌కు వెళ్లి వస్తువులు కొనుగోలు చేశాడు. ప్యాంటు జేబులో వాహనం తాళాలు తీసే క్రమంలో బంగారు వస్తువులు కింద పడిపోయాయి. గమనించని వెంకటరావు ఇంటికి వెళ్లి చూసేసరికి వస్తువులు కనిపించలేదు. దీంతో వెంటనే వాట్సాప్ ద్వారా సీపీ శంఖబ్రత బాగ్చీకి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సీపీ కంచరపాలెం క్రైం పోలీసులను ఆదేశించారు. ఎస్సై మారూఫ్ సంఘటన ప్రాంతానికి చేరుకొని చుట్టు పక్కల ఉన్న 20 సీసీ కెమెరాలను పరిశీలించి, పోయిన బంగారు వస్తువులను గుర్తించి, బాధితుడిని పిలిచి అప్పగించారు.

బాధితుడికి బంగారు వస్తువులను అందజేస్తున్న క్రైం ఎస్సై మారూఫ్

IN THE HON'BLE COURT OF THE IIIRD Addl. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

E.P 15/2025 IN O.S.784/22

Between:
P. Venkatesh ...DHR
And
Ch. Kondamma & Other .... JDRs

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యా క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తే16-03-2026దీన పై కోర్టులో ఉ.10.30 ని॥ మొదలుకొని సా॥5.00గం.ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం జరుగును. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని సదరు స్థిరాస్తిని వేలంపాట పాడుకోవచ్చును. స్థిరాస్తి వివరం: All that the total site measuring Extent of 12.5 sq.yds undivided and unspecified share out of 25 sq.yds. covered by S.No.504 of Allipuram Ward, together with RCC 1st Floor Building thereon. measuring 112.5 sft bearing D.No.46-3-19/1, Asst No.1086496905 at Chukkavari Veedhi, Dondaparthi (V), Visakhapatnam within the limits of GVMC, SRO Dwarakanagar, Visakhapatnam and Bounded by: East: House D.No.46-3-20/ Joint wall in between the schedule property and House of Tekipudi Polayya, South: Road, West: D.No.46-3-19/ Joint wall in between the schedule property and house of Bandaru Suryanarayana, North: Cement Road.
Field Assistant value of Rs.20,00,000/-, DHR Value of Rs.15,00,000/-; Sale On : 16-03-2026
Further hearing on 23-03-2026

Sri Ch. Pydi Ravi, Advocate,
Visakhapatnam. Ph: 9247286223.
Visakhapatnam
Dt: 28-02-2026

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వారా, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మార్కండేయపురం ప్రాంతానికి చెందిన మరిశెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నారు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

మాధవధార, న్యూస్‌టుడే: భార్యభర్తల మధ్య మనస్పర్థల కారణంగా ఇంటి నుంచి భార్య అదృశ్యమైన ఘటనపై కంచరపాలెం పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బర్మాక్యాంప్ ఏసీఆర్ నగర్‌లో నివాసముంటున్న శివకృష్ణ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య ఒక జీవీ దుకాణంలో పని చేస్తోంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని రోజులుగా వీరి మధ్య మనస్పర్థలు రావడంతో గొడవలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం గొడవ జరగడంతో ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో చుట్టు పక్కల, బంధువుల ఇళ్ల వద్ద వాకబు చేసినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో భర్త శివకృష్ణ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని తీవ్ర గాయాలు

మాధవధార, న్యూస్‌టుడే: కాన్వెంట్ కూడలి వద్ద ఆటో ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాన్వెంట్ కూడలి మారుతి సర్కిల్ వద్ద రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని ఎదురుగా వచ్చిన ఆటో బలంగా ఢీకొట్టింది. దీంతో అతని తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వ్యక్తి వివరాల కోసం చుట్టు పక్కల వాకబు చేసినప్పటికీ తెలియరాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

నేడే పింఛన్ల పంపిణీ

మాధవధార, న్యూస్‌టుడే: మార్చి 1 తేదీ ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందుగానే 28న శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. సచివాలయ ఉద్యోగులు శుక్రవారం బ్యాంకుల వద్ద అవసరమైన నగదును విత్‌డ్రా చేసుకున్నారు.

సుస్థిర చేపలవేటపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మత్స్యకారులు సుస్థిర చేపలవేట విధానాలు అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎస్ఎస్‌వై) పథకంలో భాగంగా శుక్రవారం చేపలరేవు సమీప సిఫ్‌నెట్ కేంద్రంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చేపలవేటకు వినియోగించే వల కన్ను సైజు, ట్రావెల్ వలల్లో మడికన్ను సైజు, దీర్ఘచతురస్రాకార వలల్లో కన్ను వినియోగం, మత్స్యసంపద పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధి... తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, సిఫ్‌నెట్ డీడీ హృషికేష్ బిష్ణోయ్, సిఫ్‌నెట్ డీడీ డాక్టర్ మహదేవ్‌రామ్, వర్షిణి, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన వారితో మత్స్యశాఖ, సిఫ్‌నెట్ అధికారులు, శాస్త్రవేత్తలు

'ఏయూలో ప్రశాంతత నెలకొల్పాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న ఆందోళనలను శాంతింపజేసి, ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులుడిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏయూ వీసీ ఆర్ఎస్ఎస్ అనుకూల వైఖరి వీడాలని, ఏయూ విద్యార్థినులపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఏయూలో యూజీసీ నిబంధనలు అమలు చేసి, గొడవలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ కుమార్, పి.మణి, బి.రమణి, కె.కుమారి, సీపీఐ నాయకులు ఎస్‌కే.రెహమాన్, ఎం.మన్మథరావు, జి.రాంబాబు, క్షేత్రపాల్‌రెడ్డి, వనజాక్షి, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధారలోని బాబూ జగ్జీవన్‌రామ్ వసతి గృహాన్ని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే భోజనాన్ని రుచి చూశారు. వీరిలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న వారికి పలు సూచనలు అందజేశారు. సాంఘిక సంక్షేమ శాఖ సరఫరా చేసిన టవల్స్‌ను పిల్లలకు అందజేశారు. విద్యలో రాణించి సమాజంలో పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు టవల్స్ అందజేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

'నిషేధిత భూముల జాబితా నుంచి గృహాలు తొలగించాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం పరిధిలో ఉన్న కొన్ని గృహాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, వాటిని వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడారు. జగదాంబకూడలి, ఎల్లమ్మతోట, రంగిరీజువీధి, వెంకటేశ్వరమెట్ట, మహారాణిపేట పరిసరాల్లోని గృహాలను 22ఎ, 22సీ నిషేధిత భూముల జాబితా నుంచి మినహాయించాలని కోరారు. ★ అలాగే వైకాపా పాలనలో ఏయూను అన్ని విధాలుగా నాశనం చేసి, అక్రమాలకు పాల్పడిన నాటి వీసీ ప్రసాదరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ డిమాండ్ చేశారు. అలాగే ఏయూలో పని చేస్తున్న కార్మికులు, ఇతర సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

సృజనాత్మక ఆలోచనలతో ఆవిష్కరణలు

జగదాంకూడలి, న్యూస్‌టుడే : విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పలువురు వక్తలు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం టౌన్‌కొత్తరోడ్డు మదర్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ నమూనాలు తయారు చేసి, ప్రదర్శనగా ఉంచారు. వాటి పనితీరుపై తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వాసు, ఉపాధ్యాయులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రూపొందించిన నమూనాతో విద్యార్థులు

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

అల్లిపురం, న్యూస్‌టుడే : నగరంలోని అచ్చియమ్మపేట ప్రధాన రహదారిలోని అభయహస్త ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం సీతారాముల విగ్రహాలు, గోపుర కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ అధ్యక్షుడు ఆదినారాయణ, సభ్యులు మసేనురావు, చంద్రగురునాథ్, నర్సింహమూర్తి, శివశంకరరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జి సుధాకర్, తదితరులు

పరిశోధన అంశాలతో గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విజ్ఞానశాస్త్రంలో మహిళలు మరింతగా రాణించాలని మాజీ వీసీ ఎస్.రామకృష్ణ అన్నారు. శుక్రవారం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ... నేటి మహిళలు నూతన ఆవిష్కరణలు, పరిశోధన అంశాలపై దృష్టి సారించి, గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఆయన్ను కళాశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల, అధ్యాపకులు కె.మనీషా, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ మంజుల, తదితరులు

భక్తిశ్రద్ధలతో తపస్సుకాల సిలువమార్గం

భక్తులతో ప్రార్థనలు చేయిస్తున్న ఫాదర్ థామస్

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే క్రీస్తు ప్రభువును నమ్మిన విశ్వాసుల ప్రధాన లక్షణమని పునీత పేతురు ప్రధాన దేవాలయం సహాయ విచారణకర్తలు ఫాదర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. తపస్సుకాలాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రధాన దేవాలయం నుంచి రక్షణగిరి పుణ్యక్షేత్రం వరకు భక్తులు చేపట్టిన పరిశుద్ధ సిలువ మార్గాన్ని ఫాదర్ థామస్ నడిపించారు. అనంతరం నిర్వహించిన దివ్యబలిపూజలో ఫాదర్ ప్రేమ్‌కుమార్ పాల్గొని ప్రార్థనలు చేశారు. చర్చి విచారణకర్తలు ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

అప్పన్న స్వామికి వెండి వస్తువుల బహూకరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి నగరంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన నేతి విశ్వనాథ్ చంద్రిక సుమారు 2.760 కిలోల బరువైన వేలాడే వెండి దీపపు కుందులను బహూకరించారు. వెండి వస్తువులను ఈవో జె.వెంకటరావు, డిప్యూటీ ఈవో సింగం రాధకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.


వెండి వస్తువులను చూపుతున్న దాతలు



గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

కిక్కిరిసిన బీఆర్‌టీఎస్

ఎన్ఏడీ-బాజీ కూడలిలో నిలిచిపోయిన వాహనాలు

ఎన్ఏడీకూడలి(ఇప్పర్‌పాలెం), న్యూస్‌టుడే: ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్ఏడీ నుంచి బాజీ కూడలి వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు సిబ్బంది కరవయ్యారు. కార్మికులు, ఉద్యోగులు, పర్యాటకులతో శుక్రవారం సాయంత్రం బీఆర్‌టీఎస్ రోడ్డు కిక్కిరిసింది. ఎన్ఏడీ పైవంతెన నుంచి బాజీ కూడలి వరకు బీఆర్‌టీఎస్ సేవామార్గంలో వాహనాలు స్తంభించిపోయాయి. గంట పాటు వాహనదారులు నిరీక్షించాల్సి వచ్చింది. సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డు వెంకటేశ్వర కాలనీలో అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీలో రహదారులు, కాలువలు నిర్మించనున్నట్లు తెలిపారు. సకాలంలో నాణ్యతతో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు.

విమానాశ్రయంలో సినీతారల సందడి

ఎన్ఏడీకూడలి(కరాస), న్యూస్‌టుడే: పీఎంపాలెంలోని క్రికెట్ స్టేడియంలో సినీతారల క్రికెట్ పోటీలు శనివారం జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన సినిమా, బుల్లి తెర నటులతో విశాఖ విమానాశ్రయంలో శుక్రవారం సందడి నెలకొంది. విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్‌లో నగరంలోని హోటల్‌కు బయలుదేరారు.

హీరోలు శ్రీకాంత్, తరుణ్, సుధీర్‌బాబు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 91వ వార్డు ఇందిరానగర్‌లో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు నానా ఇబ్బందులు పడుతున్నాం. - అనంతలక్ష్మి ✓: దీపాలను మరమ్మతులు చేయడం. - గోవిందరావు, వీధి దీపాల నిర్వాహకుడు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 91వ వార్డు జయప్రకాశ్‌నగర్‌లో రెండు రోజులుగా తాగునీరు రావడం లేదు. తీవ్ర దుర్వాసన వస్తోంది. - సూర్యనారాయణ ✓: వ్యర్థాల తరలింపునకు చర్యలు చేపడతాం. - బుచ్చిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సృజన చాటి.. నవకల్పనలో మేటి..!

✦ నడుపూరు, గంగవరం విద్యార్థుల ప్రతిభ
✦ నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే

ఆలోచనలకు పదునుపెట్టి, సృజనాత్మకతను వెలికితీసే పలు ప్రయోగాల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నడుపూరు, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు. సరికొత్త ఆవిష్కరణలతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆయా విద్యార్థుల సృజన ప్రస్థానం ఇదీ..!!

✦ డస్ట్ బిన్ అలర్ట్..: నడుపూరు హైస్కూల్ 8వతరగతి విద్యార్థులు ఎస్.సమల్, అనురాగ్ కుమార్ ఈ ప్రాజెక్టు రూపొందించారు. ఇందులో చెత్త వేసే బిన్ నిండిపోయినప్పుడు సెన్సార్ వ్యవస్థ అలర్ట్ చేస్తుంది. విద్యార్థులు తమ ఆలోచనను సైన్స్ టీచర్ మాధవి లక్ష్మికి తెలపగా ఆమె సూచనలు పాటిస్తూ దీనికి రూపకల్పన చేశారు. డస్ట్‌బిన్‌కు ఉన్న ఆటోమెటిక్ సెన్సార్ ద్వారా చరవాణి, ఇతర డివైజ్‌లకు డస్ట్ బిన్ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుస్తుందని హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్ తెలిపారు.

నమూనాతో నడుపూరు విద్యార్థులు

ప్రాజెక్టు వద్ద సాయి, సాయికృష్ణ, ఉపాధ్యాయుడు యర్రా పాత్రుడు

✦ అడ్వాన్స్‌డ్ స్ట్రీట్ లైట్‌తో విద్యుత్తు ఆదా: గంగవరం స్కూలు విద్యార్థినులు పోడిపల్లి రాజేశ్వరి, పేర్ల కావ్య (9వ తరగతి) రూపొందించిన అడ్వాన్స్‌డ్ స్ట్రీట్ లైట్ సిస్టం ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం వీధులు, పార్కుల్లో ఉపయోగిస్తున్న వీధి దీపాల(ఎల్ఈడీ) స్థానంలో వీరు తయారు చేసిన అడ్వాన్స్‌డ్ స్ట్రీట్ లైట్ (ఎల్ఈడీ) వాడినట్లయితే 25శాతం విద్యుత్తు, 25శాతం డబ్బులు ఆదా చేయవచ్చు. దీనికి టైమర్ వ్యవస్థను అనుసంధానం చేసినట్లు విద్యార్థులు తెలిపారు.

రూపొందించిన నమూనాతో బాలికలు

✦ సమాచారం చేరవేసేందుకు..: మల్కాపురం, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో ఫోన్ సిగ్నల్స్ లేని ప్రదేశంలో కచ్చితమైన సమాచారాన్ని ఎల్ఈడీ ద్వారా పంపగలిగే వ్యవస్థను మల్కాపురం పీఎంశ్రీ జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు రూపొందించారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు యర్రా పాత్రుడు సహకారంతో తొమ్మిదో తరగతి విద్యార్థులు డి.సాయి, ఎస్.సాయికృష్ణ గతేడాది డిసెంబరులో ప్రదర్శించిన ఈ నమూనాకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి పలువురి ప్రశంసలు అందుకుంది. వైద్య, రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే ఈ నమూనా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.

✦ దుమ్మును తగ్గించే గొడుగు: నడుపూరు స్కూల్ విద్యార్థులు గణేశ్ రెడ్డి, వినయ్ భార్గవ్ ఈ నమూనాను రూపొందించారు. గొడుగు ఆకారపు వ్యవస్థ ఇది. ఇళ్లలోని గదులు, దుకాణాలు ఊడ్చినప్పుడు దుమ్ము, ధూళి వ్యాపిస్తుంది. సెల్ఫ్ రొటేటర్ ద్వారా ఊడ్చిన ధూళి నేరుగా బోర్లించిన గొడుగులో పడేలా చేశారు. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు రావని, పని ప్రదేశం శుభ్రంగా ఉంటుందని గైడ్ టీచరు కల్యాణి తెలిపారు.

పరికరంతో విద్యార్థులు

ద్విచక్రవాహనం ఢీకొని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి మృతి

గురుద్వార్, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొని ఉద్యోగి మృతి చెందిన ఘటన విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా మాధవపట్నంపేట ప్రాంతానికి చెందిన జానకి శెట్టి అప్పారావు(52) వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్నారు. నగరంలో విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో రహదారి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొన్నాడు. దీంతో తల రోడ్డుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని లారీ డ్రైవర్ ఆత్మహత్య

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బెల్ కర్మాగారం పరిపాలనా కార్యాలయం ఎదురుగా ఉన్న మైదానంలో లారీ క్యాబిన్‌కు ఉరేసుకుని డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన శివ(45) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బెల్‌లో లోడింగ్ కోసం లారీని మైదానంలో పార్కు చేసిన విజ్జి శుక్రవారం ఉదయం క్యాబిన్ తాడు కట్టి ఉరి వేసుకున్నాడు. అటుగా వెళ్తున్న కార్మికులు గుర్తించి బెల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు కారణాలు, మృతుడి కుటుంబ వివరాలు తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

సింధియా, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డుల మలేరియా విభాగం తనిఖీ అధికారి డి.రవికుమార్ పేర్కొన్నారు. జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానికులకు ఆరోగ్యం అవగాహన కల్పించారు. దోమల వృద్ధిని నియంత్రించేందుకు ప్రతి ఇంటా స్వీయ భద్రత, రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వార్డు శానిటరీ అధికారి సతీష్, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాహితమే జనసేన లక్ష్యం

గాజువాక, న్యూస్‌టుడే: జనహితమే జనసేన పార్టీ లక్ష్యమని, సభ్యత్వ నమోదును ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆ పార్టీ పీఏసీ సభ్యుడు, గాజువాక ఇన్‌ఛార్జి కోన తాతారావు అన్నారు. శుక్రవారం గాజువాక 66వవార్డు బీసీ రోడ్డు కూడలిలో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, సిద్ధాంతాలపై పార్టీ పని చేస్తుందని చెప్పారు. వార్డు అధ్యక్షుడు పాలరౌతు వెంకటరమణ అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు ఆదిత్య, రాజునాయుడు, పరమేశ్ వినోద్, దుర్గ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు, తదితరులు

ఐఎంయూ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

సింధియా, న్యూస్‌టుడే: ఇండియన్ మారిటైం యూనివర్శిటీ(ఐఎంయూ)లో ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం బ్యాంకు ఆఫ్ బరోడా(బీఓబీ) యాజమాన్యం ప్రోత్సాహకాలను అందజేసింది. ఈ మేరకు గాంధీగ్రాం ఐఎంయూలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రోషన్‌కుమార్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంబీఏ విద్యార్థి అక్షయకుమార్‌కు(క్రీడలు), బీబీఏ విద్యార్థులు మైలవరపు శెల్వి(అకాడమిక్), ఆశిష్ కఠారి(ఆల్‌రౌండర్) విభాగాల్లో నగదు ప్రోత్సాహకాలను బ్యాంకు సామాజిక బాధ్యత నిధుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఐఎంయూ డైరెక్టర్ కె.కేశవదేవ్, ఐఎస్‌టీసీ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆచార్య శివ కొళుంద, క్యాంపస్ మేనేజింగ్ ప్రతినిధి డాక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

బీఓబీ అధికారులతో ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులు

ధ్యానంతో మానసిక ప్రశాంతత

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: ధ్యానం చేయడం దైనందిన జీవితంలో తప్పనిసరి చేసుకోవాలని జీవీఎంసీ 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా పేర్కొన్నారు. శ్రీహరిపురంలో హనీ పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ధ్యాన కేంద్రం నిర్వాహకులు ఎం.శివగణేశ్వరరావు, బ్రహ్మకుమారీలు శివజ్యోతి, సభ్యులు అప్పారావు, బాలాజీ, డాక్టర్ భాగ్యగౌరీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్పొరేటర్ గల్లా చిన్నా

ఏయూ పూర్వ వైభవాన్ని కాపాడాలి

గోపాలపట్నం, సింధియా, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యతతో పాటు పూర్వ వైభవాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పశ్చిమం ఎమ్మెల్యే పి.గణబాబు కోరారు. శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో యూనివర్శిటీ రాజకీయాలకు అడ్డాగా మారిందని, దీనివల్ల విద్యా సంస్థ ప్రతిష్ఠ దెబ్బతిందని ఆరోపించారు. విద్యాలయంలో రాజకీయ జోక్యం లేకుండా, విద్యా ప్రమాణాలను పునరుద్ధరించాలన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని యూనివర్సిటీ అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

జ్యోతిర్లింగ ప్రదర్శనకు ఏర్పాట్లు

అగనంపూడి, న్యూస్‌టుడే: ప్రజాపిత బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో మార్చి 1న లంకెలపాలెం కూడలిలో ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శన ఏర్పాటు చేస్తామని సంస్థ సమన్వయకర్త రామకోటి తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అగనంపూడిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనకు భక్తుల నుంచి మంచి స్పందన రావడంతో మరోసారి లంకెలపాలెంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

గాజువాక పీఎస్‌లో సీపీ తనిఖీ

గాజువాక, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ శుక్రవారం గాజువాక పోలీసుస్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు. తొలుత స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టాలని, గుట్టలుగా పడున్న ద్విచక్ర వాహనాలను ప్రత్యేక ప్రదేశంలో ఉంచాలని సిబ్బందికి సూచించారు. రోజువారీ ఫిర్యాదులు, పెండింగ్ కేసుల వివరాలను సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు, సీఐ అళహరి పార్థసారథిని అడిగి తెలుసుకున్నారు.

పీఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

వృద్ధుడి అదృశ్యం

సూర్యనారాయణ (పాతచిత్రం)

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకువెళ్లిన వృద్ధుడు అదృశ్యమైనట్లు న్యూపోర్టు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందింది. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెదగంట్యాడ సంజీవకాలనీకి చెందిన ఎం.సూర్యనారాయణ(90) ఈనెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలు చోట్ల గాలించినా ఫలితం లేకపోవడంతో కోడలు లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యూపోర్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులకు జరిమానాలు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురు మందుబాబులకు జరిమానా, జైలు శిక్ష విధిస్తూ 6వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది. శుక్రవారం ట్రాఫిక్ సీఐ హుస్సేన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గాజువాక కూడలిలో వాహన తనిఖీలు జరపగా ఆటోడ్రైవర్ గణేశ్ మద్యం తాగినట్లు తేలడంతో కోర్టు 34 రోజుల సాధారణ జైలుశిక్ష, మరో లారీ డ్రైవర్ చంద్రశేఖర్‌కు 10 రోజులు జైలుశిక్షతోపాటు రూ.10వేల జరిమానా, లారీ డ్రైవర్ సుబ్బారావుకు 20రోజుల జైలు, మరో ముగ్గురు ద్విచక్ర వాహనచోదకులకు రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె.సత్యనాగ బాలవరప్రసాద్ తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

సంకల్ప బలంతో లయన్స్ సేవలు

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో బలమైన సంకల్పశక్తితో సేవలను కొనసాగిస్తున్నట్లు లయన్స్ ఇంటర్నేషనల్ 2వ డైరెక్టర్ డాక్టర్ మనోషా అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సర్వీస్ వీక్‌లో భాగంగా గాజువాక లయన్స్ క్లబ్‌లో శుక్రవారం 9నుంచి 14ఏళ్లలోపు బాలలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు దుస్తుల పంపిణీ, నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్‌బాబు, విజయకుమార్‌రాజు, డిస్ట్రిక్ట్ గవర్నర్ సూర్యప్రకాశ్, 2వ గవర్నర్‌ నున్న శ్రీనివాసరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండారు సత్యారావు, చిక్కా సత్యనారాయణ, గోవిందరాజు, జయప్రకాశ్, బలివాడ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ మనోషా, పలువురు లయన్స్ ప్రతినిధులు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న గొల్లవిల్లి కనక భవాని, తదితరులు

కల్తీ నెయ్యి పాపంపై ప్రచారం

గాజువాక, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో జరిగిన తిరుమల కల్తీ నెయ్యి పాపాలను వార్డుల వారీగా తీసుకెళ్తామని గాజువాక తెలుగు మహిళ అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని తెలిపారు. శుక్రవారం గాజువాక తెదేపా కార్యాలయంలో తెలుగు మహిళ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాపాపం గోడపత్రికను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ వైకాపా నాయకులు హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, ప్రతి మహిళ వాస్తవాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యక్షులు రుక్మిణి, సత్యవతి, అధికార ప్రతినిధి నమ్మి పుష్ప, సభ్యులు భార్గవి, స్వాతి, సంజీవి, కుమారి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమారామలింగేశ్వరునికి పూజలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సర్వఏకాదశి సందర్భంగా గాజువాక 76వ వార్డు బాలచెరువు ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందజేశారు.

గ్రూప్-1 విజేతకు సత్కారం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శీలానగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇటీవలి గ్రూప్-1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామానికి చెందిన కనపాల రాజా మాధ్యాను ట్రస్టు ప్రతినిధులు సత్కరించారు. ట్రస్టు ఛైర్మన్ ఆళ్లమూడి ప్రభాకరరావు, కార్యదర్శి పి.భీమారావు, ప్రతినిధులు కటారి కార్తీక్, గోళ్లమూడి కమలాకరరావు, అమర్ చంద్ర, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కార్మికుల ధర్నా

గాజువాక, న్యూస్‌టుడే: పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ సీపీఎం, సీటూ ఆధ్వర్యంలో జీవీఎంసీ కార్మికులు శుక్రవారం జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆప్కోస్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ నినదించారు. సీపీఎం కార్యదర్శి ఎం.రాంబాబు, సీటూ నాయకులు గొలగాని అప్పారావు, నాగరాజు, రాము, గణేశ్ పాల్గొన్నారు. అనంతరం జెడ్సీకి వినతులు అందజేశారు.


ధర్నాలో సీటూ, సీపీఎం సభ్యులు

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన సచివాలయ సిబ్బంది

గోపాలపట్నం, న్యూస్‌టుడే: శాసనసభలో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించి బాసటగా నిలిచినందుకు రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్, వెంకన్న పాత్రుడు ఆధ్వర్యంలో ఉద్యోగులు పశ్చిమం ఎమ్మెల్యే పి.గణబాబుకు ఓ ప్రకటనలో శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఆరేళ్లుగా పరిష్కారం కాని ఉద్యోగుల సమస్యలు, ఆర్థిక ప్రయోజనాలు, పర్యవేక్షణ లోపాలు, పని ఒత్తిడి తదితర అంశాలను ప్రభుత్వానికి చక్కగా ఎమ్మెల్యే వివరించారని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఐటీఐ కోర్సుల్లో ఉచిత శిక్షణ

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక స్టీల్‌సిటీ ఐటీఐలో స్కిల్‌హబ్ ద్వారా ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన-2 కింద రెండు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ కె.ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, అప్లికేషన్ డెవలపర్ వెబ్ అండ్ మొబైల్ కోర్సులు ఉన్నాయని, పదోతరగతి, ఇంటర్, డిప్లమో, డిగ్రీ అభ్యర్థులు అర్హులన్నారు. వయసు 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలని, ఐటీఐలోని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ రామేశ్వరిని సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 81217 43777 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

1న కాలుష్యంపై సదస్సు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాకలో పెరిగిపోతున్న కాలుష్యం నివారణకు చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడానికి విశాఖ సిటిజన్స్ ఫోరం, వాయిస్ ఆఫ్ గాజువాక ఆధ్వర్యంలో మార్చి 1న కణితిరోడ్డు లయన్స్ క్లబ్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు చిక్కా సత్యనారాయణ, టీవీ నాగేశ్వరరావు, బి.హిమంత్ తెలిపారు.

అక్రమ కట్టడం కూల్చివేత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 76వ వార్డు గోపాలరెడ్డినగర్‌లో 82 సెంట్ల ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అనధికార నిర్మాణాన్ని శుక్రవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం కూల్చివేసింది. రూ.కోట్ల విలువచేసే స్థలంలో కొందరు వ్యక్తులు రాజకీయ అండతో రాత్రికి రాత్రే పక్కా షెడ్డును నిర్మించడంతో వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ప్రభుత్వ స్థలంగా తేలడంతో షెడ్డును ధ్వంసం చేశారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

గాజువాక, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా అప్పికొండ తీరంలో 48గంటలపాటు మైక్ అనౌన్స్ సేవలందించిన ఉక్కు విశ్రాంత ఉద్యోగి మోడేకుర్తి సత్యనారాయణను శుక్రవారం సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు. నగర వ్యాప్తంగా కనకమహాలక్ష్మి, సింహాద్రి అప్పన్న ఉత్సవాల్లోనూ పోలీసులకు సహాయపడుతూ సేవలందించడంపై ఏసీపీ కృతజ్ఞతలు తెలిపారు.

(c) eenadu

72 గంటల అఖండ హరినామ సంకీర్తన ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్‌లో శుక్రవారం 72 గంటల పాటు హరేరామ హరేకృష్ణ అఖండ హరినామ సంకీర్తన ప్రారంభమైంది. హిందూ కుటుంబ సన్నిధి, ఉత్కళ సంఘ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సంకీర్తన జరుగుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు. గాజువాక నియోజకవర్గ భాజపా సమన్వయకర్త కరణంరెడ్డి నర్సింగరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సనాతన ధర్మం, ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు సంకీర్తనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సచ్‌దేవ్ ప్రధాన్, బీసీ బెహరా, శరత్‌చంద్ర మహారాణా, సాహు, వీర్రాజు పాల్గొన్నారు.

CAUTION NOTICE

Under the instructions from my clients Sri 1. Sri Bhupathiraju Kiran Kumar Raju, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, residing at Flat No.5A, Macherla Apartments, Street No.6, Uma Nagar, Kundan Bagh, Begumpet, Hyderabad. 2. Sri Bhupathiraju Krishna Kumar Raju, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, residing at D.No.50-117-17/9/3, Seethammadhara, Visakhapatnam. 3. Sri Bhupathiraju Chaitanya Varma, S/o. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, Hindu, aged 30 years, residing at House No.50-25-12, Narasimha Nilayam, T.P.T Colony, Visakhapatnam-530013, 4. Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju, S/o Late Narayana Raju, residing at D.No.66-67, Flat No.201, Surya Residency, Madhura Nagar, Ameerpet, Hyderabad-500038. I am hereby issuing the following caution notice to the general public. Our Clients have purchased the below mentioned B Schedule item No.1, item No.2, Item No.3, Item No.4 from Sri Kalidindi Viswanadham, S/o Sri K Bangaru Raju, residing at Flat No.202, Anjani Heights, ASR Nagar, Bheemavaram, West Godavari Dist and Sri Uddaraju Yugandra Nagendra Varma, S/o U Raghavendra Varma, residing at D.No.2-5-8, Sivaraopeta, Bheemavaram, West Godavari District vide it's document No.6414/2016, 6412/2016, 6415/2016, 6413/2016 and since the date of purchase my clients are in occupation of the below mentioned B Schedule properties and prior to purchase of the same one Sri Kakarlapudi Srikanth S/o Sri K Venkata Narsimha Raju, resident of Narayana Gajapathirajapuram, Anandapuram Mandal, Visakhapatnam Dist who has executed the registered sale agreement with GPA in favour of the said Kalidindi Viswanadham and Uddaraju Yugandra Nagendra Varma by way of registered document No.1860/2015 and delivered vacant possession/physical possession to them inrespect of A schedule mentioned property and infact the said A Schedule property purchased by Kakarlapudi Srikanth from Sri Gadiraju Satya Srinivasa Raju, S/o late Ramakrishna Raju, Hindu, aged 45 years, residing at D.No.31-27-62, Kurmannapalem, Visakhapatnam and Sri Kutcherlapati Venkata Suryanarayana Raju, S/o Chandra Raju, residing at D.No.31-27-62, Kurmannapalem, Visakhapatnam by way of obtaining the regular registered sale deed bearing No.8109/2006 dt:17-10-2006, prior to that the said Gadiraju Satya Srinivasa Raju and Sri Kutcharalapati Venkata Surya Narayana Raju has obtained the possessory sale agreement cum GPA from one Sri Thotha Venkata Syamala Rao S/o late Ramachandra Rao, employee, residing at MIG-II, V-66, VUDA Colony, Vinayaka Nagar, Old Gajuwaka, Visakhapatnam by way of registered document No.8071/2006 dt:16-10-2006 who was the absolute owner and possessor of the same and who delivered right, title, interest and whatsoever over the same to his vendees as stated above and inview of purchase of the item No.B schedule properties, which are part and parcel of A schedule mentioned property, my clients mutated their names in 1-B account dt:12-4-2021 and obtained pattadar and passbooks on 6-2-2019 and my clients are absolute owners and possessors of the below mentioned B schedule properties but without having any manner of right, title, interest some third and unconnected persons namely 1. Smt Kalluri Savitri, 2. Smt Doolla Saroji 3. Smt Medipalli Rajeswari 4. Smt Palaka Lakshmi 5. Smt Mediddi Sundaramma 6. Smt Sunkara Indira 7. Smt Uttaravilli Sakuntala 8. Smt Yendabilli Jagadamba 9. Smt Saladi Kusuma Kumari 10. Smt Tamanana Ramani 11. Smt Thota Lakshmi 13. Smt Manikonda Lalitha 14. Kum Thota Satya 15. Smt Eeti Mani 16. Smt Kamireddi Jaya 17. Sri. Medipalli Venkata Surya Bhaskara Rao 18. Sri. Medipalli Venkata Prasada Rao 19. Sri. Medipalli Venkata Rama Murty 20. Smt. Battina Surya Kantham are trying to grab our client's property by obtaining an exparte orders in O.S.309/2021 on the file of the Hon'ble VI Additional Senior Civil Judge court at Visakhapatnam and basing on the exparte orders strength the above said persons are trying to alienate the B schedule properties by creating sham documents, which are not at all maintainable under law. Infact my clients have instituted the suit in O.S.92/2021 on the file of the Hon'ble IV Additional District and Sessions Judge at Visakhapatnam against the above said persons and sought for the relief of declaration of their title and sought for a consequential relief of permanent and prohibitory injunction and at present the above said two suits are sub-judice, particularly the comprehensive suit for declaration of title in O.S.92/2021 is sub-judice, as such any alienation or creation of any registered document is clearly hit by doctrine of lis pendency under section 52 of Transfer of property Act, as such i am hereby cautioned the general public not to enter into any deed or deeds in respect of the B schedule properties with the above said persons No.1 to 11 & 14 to 20 and after publication of this general caution also if any person entered into any agreement or deed or deeds with them, my clients will take necessary civil and criminal action at their costs and peril.

"A" SCHEDULE

The vacant dry land in an extent of Ac.5.10 cents or 2.040 hectors i.e. Ac. 4.48 cents in S.No. 45/2 and Ac.0.62 cents in S. No. 45/3, which is situate at Nidigattu Village Panchayat, Hamlet of Nerellavalasa Village, within the limits of Bheemunipatnam SRO as well as Bheemunpatnam Municipal Corporation, within the limits of Visakhapatnam District bounded by:
East : S. No. 47 of the vacant land, **South** : Others property,
West : S. no. 45/1 of the vacant land, **North** : Gedda.

"B" SCHEDULE

Item No.1: Sri Bhupathiraju Kiran Kumar Raju had purchased Item No.1 in "B" schedule property Ac.1.57 ½ cents, which is undivided and un specified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.
Item No.2: Sri Bhupathiraju Krishna Kumar Raju had purchased Item No.2 in "B" schedule property Ac.1.55 cents, which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.
Item No.3: Sri Bhupathiraju Chaitanya Varma had purchased Item No.3 in plaint "B" schedule property Ac.0.42 ½ cents which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.
Item No.4: Sri Bhupathiraju Venkata Narasimha Satyanarayana Raju had purchased Item No.4 in "B" schedule property Ac.1.55 cents, which is undivided and unspecified share out of the "A" schedule property in S. No. 45/2 & 45/3.

DATLA SATYA VARMA, ADVOCATE,
KURMANNAPALEM, GAJUWAKA , **Mob. No: 9966081986**

దేశంలో సమృద్ధిగా బంగారు గనులు

- జియో థర్మల్ ఎనర్జీతో విద్యుత్తు
- అరుదైన ఖనిజాల తవ్వకంపై కేంద్రం దృష్టి
- 'ఈనాడు'తో జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎన్.కుటుంబరావు

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం: 'దేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మరికొన్ని ప్రాంతాల్లో బంగారు గనులు సమృద్ధిగా ఉన్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని వెలికి తీస్తున్నారు' అని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) మాజీ డైరెక్టర్ జనరల్ **ఎన్.కుటుంబరావు** పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో 98 శాతం భూభాగాన్ని జీఎస్ఐ జల్లెడపట్టిందన్నారు. ఎక్కడ ఏ రకమైన రాళ్లు ఉన్నాయి, వాటిల్లో ఏ ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయో గుర్తించిందన్నారు. హిమాలయాల్లో వెళ్లేందుకు అవకాశం లేని చోటే అన్వేషణ జరగలేదన్నారు. శుక్రవారం విశాఖలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగ పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరైన ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.

టన్నుకు మూడు గ్రాములొచ్చినా: ఇప్పటి వరకు దేశంలో హైగ్రేడ్ బంగారం ఎక్కడ లభిస్తుందో అక్కడే తవ్వకాలు సాగాయి. ఇప్పుడు మీడియం గ్రేడ్ ప్రదేశాలను గుర్తిస్తున్నారు. ఒక టన్నులో అయిదు గ్రాముల బంగారం వస్తేనే గనుల్లో తవ్వకాలు జరిగేవి. ఇప్పుడు ఒక టన్నుకు మూడు గ్రాములొచ్చిన ప్రదేశాల్లోనూ జరుపుతున్నారు. తక్కువ గ్రేడ్ వస్తే సాంకేతికతను ఉపయోగించి ప్రాసెసింగ్ ఖర్చు తగ్గించుకుంటున్నారు. ఏపీలోని కర్నూలు జిల్లాలో బంగారు గనుల తవ్వకాలు త్వరలోనే ప్రారంభమవుతాయి. దక్కన్ గోల్డ్ మైన్స్ అనే కంపెనీ వాటిని వెలికితీయనుంది.

వేడి నీళ్లతో విద్యుత్తు: బొగ్గు గనులున్న కొన్ని చోట్ల అక్కడి భౌగోళిక పరిస్థితుల వల్ల తవ్వకాలు జరిపినప్పుడు వేడి నీళ్లు ఉబికి వస్తున్నాయి. ఈ నీళ్లతో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. దీనికి సంబంధించి జీఎస్ఐ ఆధ్వర్యంలో తెలంగాణలోని మణుగూరులో ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టాం. అక్కడ బొగ్గు గనుల నుంచి వస్తున్న వేడి నీళ్ల నుంచి విద్యుత్తు తయారు చేయొచ్చని గుర్తించి ఆ ప్రాజెక్టు నిర్వహణ మణుగూరు బొగ్గు గనుల కేంద్రానికే అప్పగించాం. త్వరలో అది ప్రారంభమవుతుంది. అలాగే హిమాలయాల్లో కొన్ని చోట్ల వేడి నీళ్ల ఊటబావులున్నాయి. అక్కడి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. దీనివల్ల ఎటువంటి కాలుష్యం ఉండదు.

ఉద్ధృతంగా ఖనిజాన్వేషణ: ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్ల ఏర్పాటుకు కేంద్రం ప్రతిపాదించడం మంచి నిర్ణయం. లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్, మోనజైట్ బీచ్ శాండ్ నుంచి వచ్చే నియోడిమియం వంటి అరుదైన ఖనిజాలు ప్రాసెస్ చేసే సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతాయి. రేర్ ఎర్త్ మినరల్స్ గుర్తింపునకు జీఎస్ఐ అనేక ప్రాజెక్టులు చేపడుతుంది. గతంలో జియాలజిస్టులతో 250 ప్రాజెక్టులు చేయిస్తే నేడు 2 వేలకుపైగా చేయిస్తోంది. క్షేత్రస్థాయిలో ఖనిజాన్వేషణ ఉద్ధృతంగా నిర్వహిస్తోంది.

ఎన్ఎంఈడీటీతో: ఖనిజాన్వేషణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఎన్ఎంఈడీటీ)కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయా ప్రాంతాల్లో ఖనిజాల మీద పరిశోధన జరిపి అవి లభ్యమయ్యే అవకాశం ఉందని సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పిస్తే కేంద్రమే అందుకు నిధులు అందిస్తుంది. ఆసక్తి ఉన్న ప్రైవేటు వ్యక్తులకు ఇది ఎంతో ప్రోత్సాహకంగా ఉంటుంది. ఇప్పటి వరకు రూ.3 వేల కోట్లు ఈ తరహా ప్రాజెక్టులపై కేంద్రం ఖర్చు చేసింది. ఉత్తర భారత విశ్వవిద్యాలయాలు, ఐఐటీల్లో జియాలజీ కోర్సు వైపు మొగ్గు చూపే వారిశాతం అధికంగా ఉంది.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రామాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలంటే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్ష ఒత్తిడిని ఎలా అధిగమించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థైర్యం పెంపొందించే సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 **Passcode:** 115422

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వైద్యులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

❖ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వైద్యుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

❖ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 28న), రేపు(ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

❖ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. - న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం


భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం దంపతులను సత్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డు కాపుతుంగ్లాం గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నవగ్రహ దేవతా మూర్తుల ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. శ్రీరామ యువజన సేవాసంఘం, ఉమా రామలింగేశ్వర మహిళా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం దంపతులు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, భెల్ గుర్తింపు యూనియన్ నాయకులు పూజల్లో పాల్గొన్నారు. జాతీయ రహదారి నుంచి భెల్ క్వార్టర్స్ మీదుగా తుంగ్లాం గేటు వరకు ప్రధాన రహదారిని అభివృద్ధి చేసినందుకు కృతజ్ఞతగా భెల్ ఈడీ దంపతులను సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కరణం ముత్యాలనాయుడు, విరోతి వరహాలు సత్కరించారు.

క్వారీ తవ్వకాలపై నిరసన

నిరసన తెలుపుతున్న స్థానికులు

అగనంపూడి, న్యూస్‌టుడే: దువ్వాడ సంధ్యానగర్‌లో క్వారీ తవ్వకాలను వ్యతిరేకిస్తూ స్థానికులు శుక్రవారం నిరసన తెలిపారు. క్వారీని చుట్టుముట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో పేలుళ్లతో నివాసితులకు కంటిపై నిద్ర ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, ధూళితో కాలుష్యం బారిన పడుతున్నారన్నారు. తక్షణం క్వారీలను తరలించకపోతే ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

అసైన్‌మెంట్ పుస్తకాల తనిఖీ

పుస్తకాలను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: గాజువాక మండల విద్యా పర్యవేక్షణ కమిటీ శుక్రవారం మింది, అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించింది. పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసైన్‌మెంట్ల పుస్తకాలను పంపిణీ చేసింది. అందులో ఐదు కాలమ్స్ పిల్లలు పూర్తి చేయగా పిల్లలపై నివేదికను ఒక కాలమ్‌లో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పూర్తి చేయాలి. డీఈవో ఏర్పాటు చేసిన మండల పర్యవేక్షణ కమిటీ పాఠశాలలను సందర్శించి అసైన్‌మెంట్ల పుస్తకాలను తనిఖీ చేసింది. నివేదిక తయారు చేసి డీఈవోకు పంపిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గాజువాక ఎంఈవో-1 త్రినాథ్, ఎంఈవో-2 సునీత, ఆంజనేయ, కృష్ణారావు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: గాజువాక హైస్కూల్ రోడ్డుకు చెందిన బండ అప్పన్నబాబు(35) చేపలు పట్టేందుకు తరచూ నాతయ్యపాలెం చెరువు వద్దకు వెళ్తుంటాడు. శుక్రవారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు వెళ్లిన అప్పన్నబాబు చెరువులోకి దిగి అకస్మాత్తుగా మునిగిపోయాడు. స్థానికులు గుర్తించి ఒడ్డుకు చేర్చినప్పటికీ అప్పటికే మృతి చెందాడు. గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

EENADU eClassifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

Tata Harrier EV Empowered 75(Topend), 16.5K Driven, 2025 Model Car for Sale. Call 8008630999, 7989879528.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FOR SALE

ప్రముఖ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు
సుజాత నగర్, పెందుర్తి, BRTS రోడ్డు నందు 2 అంతస్తులు గల ప్రముఖ రెస్టారెంట్‌లోని ఎక్విప్‌మెంట్‌తో కలిపి హోటల్ అమ్మకమునకు కలదు.
8 ఏసీలు, 150 సీటింగ్ కెపాసిటీతో కుర్చీలు, సోఫాలు, రిసప్షన్ సెటప్, క్రాకరీ సెటప్, కిచెన్ ఎక్విప్‌మెంట్, అన్ని రకాల వంట సామాగ్రి, రిఫ్రిజిరేటర్స్, చిమ్నీ, బ్లోయర్స్, స్టవ్స్‌తో కలిపి రెస్టారెంట్ అమ్మకమునకు కలదు.
Contact Genuine Persons Only
Ph : 99592 95427

BUILDING CONSTRUCTION

భవనాల నిర్మాణ సామాగ్రి జాక్‌లు మరియు ఆక్రో స్పాన్‌లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 8886603355, 9959434268.

EDUCATION

BPT (4 1/2 Years) Seats available Paramedical DMLT, DECG, DMIT, DANS, D.Cardio DDIALY @ SUN COLLEGE. Ph.: 9573365333.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

2BHK New Premium Flat N/F Ready to occupy (100%Loan) Nr. BVKCollege Opp.V.T. High School, Dwarakanagar. 9542794669/ 9492458777.

2BHK Flat for Sale. 950 Sft F-402 Car Parking. Sampath Enclave, Near V Hotel, Dwarakanagar. ✆ 9848473724.

KURMANNAPALEM

3 BHK 1223 Sft 4 Yrs Old S/W Facing with Cupboard/ Lift/ Carparking, Vadlapudi, Nr. Sivalayam, VSEZ Road. Price 48L. ✆ 9949701827

MURALINAGAR

FLATS FOR SALE
3 BHK 2210 sft East Facing F/10, 2400 sft - West Facing F/3&4
Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP.
9885553333
7036553333

N A D

2Bhk 865 sft S/f 3rd & 5 flor 2Bhk 820 sft N/f 5th floor for sale @ 4300 at Vimanagar. ✆ 9446139989

SEETHAMMADHARA

1000sft 2BHK South face full vastu 5yrs resale; Seethammadhara (Near NRI Hospital), Price: 1.05CR (negotiable). Phone: 9848521803

SUJATHANAGAR

3BHK wood work E/F 1350 sft, 6Yrs. old 100sft Road, 50L & 2 BHK1060sft. W/F, 2yrs old, 38L. Sujatanagar ✆ 7997274447, 8639168165.

AMALAPURAM

అమలాపురం మెయిన్‌రోడ్ ఫేసింగ్ గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మకం. కమర్షియల్ స్పేస్, పార్కింగ్, SBI అప్రూవ్డ్ ప్రాజెక్ట్. 9542045369, 9030694599

HOUSE FOR SALE

BEACH ROAD

Villa for Sale G+2 4BHK 4000 Sft. Villa 235 Sqyrds Lift 2 Car parking, Near Novotel Maharanipeta, Vizag. ✆ 8333820202.

N A D

NAD గణేష్ నగర్‌లో 200 sq.ydలో 3 ఫ్లోర్ బిల్డింగ్ సేల్‌కి ఉంది. రెంటల్స్ 40,000. ఫోన్: 8143237296

PENDURTHI

120 గ॥లో E/N & N/F లలో G+1 ఇల్లులు- 2 & 145 గ॥లు N/F సైట్‌గాని లేదా ఇల్లు కట్టించి ఇవ్వబడును. పెందుర్తి మెయిన్‌రోడ్ నుండి 700 మీటర్ల దూరం (అఖిలేశ్వరి హాస్పటల్ డౌన్) ✆ 8096206939.

SUJATHANAGAR

NewDeluxe E/F 3Floors Building VUDA forSale at Sujathanagar Sellar+2 Main Road 500Mtsonly. 2.50 Cr. Ready occupy. 7013267476

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురంరోడ్డు హైవేకి 1/2km తారురోడ్డుఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

NH:16కి 2.5KM దూరంలో 20 ఎకరాల భూమి పిషిణి హైవేకి 6KM దూరంలో 5 ఎ॥లు కొబ్బరితోట అమ్మకమునకు కలదు. Cont: 9985843846.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA Approved Plots. Gated Community Layout, Just 10 Minutes from Tarluwada (Upcoming Google DataCentre) Facing NH-16, Nr. Pendurthi. 9398694446

PLOTS FOR SALE
560 Sq. yds at DORATHOTA ROAD, Beside Indore Stadium, Opp Varun college, BHIMILI.
300 Sq. yds at GANDIGUNDAM, Very near to national highway
URGENT SALE
✆ 9849999852

ఆనందపురం- పెందుర్తి హైవేకి దగ్గరలో 93 చ॥గ॥లు వుడా అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. గజం 14,000/- రూ. ✆ 8759199999.

BHEEMILI

Owner Sale 420yds West face Blu J Golden Lotus Layout, Opp. Bheemili Stadium, with Loan Facility ₹ 20,000/yd. ✆ 7674892236

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ॥ ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

100 గజాలు, 3 లక్షలకే భోగాపురం- రణస్థలం హైవేకి 8kmలో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 7995031448

GAJUWAKA

గాజువాక మండలం వడ్లపూడి గ్రామంలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ శ్రీ తిరుమలనగర్ మెయిన్‌రోడ్ నందు ఇంటి స్థలం 220 చ॥గ॥ అమ్మకం. 9848114509.

జగ్గు జంక్షన్ గాజువాక సమీపంలో E/W ఫేసింగ్ 100 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం రేటు : 20,000/-. 7093097815, 9000143999

KOTHAVALASA

266 sq.yds Plot is for sale in katakapalli, kothavalasa in sai survarna layout. ✆ 9642870440

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Bhemili 6 Line Nr. Beach Rd. 200, 400 SYds. VUDA Plot 23,000/- Pvt Plot 1800 & 1300 @ 15K. 8822909999.

PENDURTHI

పెందుర్తి BRTS దగ్గరలో డ్వాక్రా ఆఫీస్‌దరి N/F117, 127, 140 చ॥గ॥ 3బిట్లు లేదా మొత్తంగాఅమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్‌లోన్ సౌకర్యం. 9985344833.

VZM ROAD

PLOT FOR SALE
201 చ. గ. స్థలం విజయనగరం MVGR ENGG. కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
✆ 9908008388
8886723336

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290 Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 7,20,000/- (1BHK, రెయిన్‌డాన్స్& పూల్) MNR స్పేస్. 9393120181, 7675873076

LEASE/ SALE

GENERAL

LEASE / SALE
13,000 Sft. (S+G+2)
434 Sq.Yds. కమర్షియల్ బిల్డింగ్ గాజువాక మెహర్‌నగర్‌లో లీజు / సేల్‌కు కలదు. లీజు: 2.5 లక్షలు. సేల్: 5 కోట్లు. Fire Sefty & 25 Kwts Own ట్రాన్స్‌ఫార్మర్ కలదు.
✆ 9063322465

TO LET

MADHURAWADA

3BHK, 3rd ఫ్లోర్, 304, శ్రీవెంకటేశ్వర రెసిడెన్సీ, FCI లేఅవుట్ PM పాలెం, మధురవాడ, వైజాగ్. 24 గం॥ వాటర్, కార్ పార్కింగ్. ✆ 9490557700.

WANTED

ANAKAPALLI

వృద్ధాశ్రమం (Old Age Home) ప్రారంభించుటకు G+2 లేదా G+3 భవనం అద్దెకు కావలెను. విస్తారమైన గదులు, మంచి గాలి & వెలుతురు, నీటి సౌకర్యం ఉండాలి. ఆసక్తి గల యజమానులు సంప్ర: 9908432317

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK(or)3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకుకావలెను. ✆ 9848299619.

SECOND SALE

Office Furniture for Sale. New looking Furniture and Computers. Contact ✆ : 8905890542.

JOBS

Wanted Accounts Manager(Male) having knowledge in Tally to Work at Vizag. Email Resume to: info@premcoals.in

Job Vacancies: Managers M/F- 7nos are Required For A MultiCrore Org For Its Vizag Region. VRS/ RETD From Govt/ Banking are Preferred or 40+Age, 10yrs Any Experienced Can Attend. Income: 70000/-PM. For Interview Cont: Gowri Nemani On 28Feb & 1Mar. Call: 9154574619/ 9848197936.

Wanted Fresh or Experience Quality Engineers, Production and Site Supervisors, Security and Drivers for Readymix Concrete Company in Madhurawada, Vizag. ✆ 91333 34925, 63040 72436.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618/ 7207713145

FIRST TIME IN VIZAG
GOLDEN OPPORTUNITY
India's leadings MNC Company inviting
All RETIRED Gazetted Officers, BANKERS, NRI's, STEEL PLANT VRS & State | Central RETIRED Employees
FIXED SALARY + INCOME Upto 12 LAKHS
PENSION FACILITY
Family Medical Benefit
Please Contact for Details
92484 31540
ROOPA HR Manager
D.No. 48-14-92,
Near Ramatalkies Road
Vizag-530013

MANAGERS REQUIRED
FAMOUS INFRA CO. LOOKING FOR EXP.
MANAGERS
☞ House Wives, Rtd. / VRS Employees are Preferred
☞ Salary / Commission Base up to 5 Lakhs
P. NAGENDRA BABU
B.S. LAYOUT, VIZAG
✆ 9160571649

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్. Rtd. VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం -Incen కలదు. 9550097707

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

మా కంపెనీలో పనిచేయుటకు Telecallers (M) Marketing Executives (M) Min. 1 Year Exp. కావలెను. Ct: 6309160945.

ద్వారకానగర్ 3rd లైన్‌లో గల మా రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ గుడ్ లుకింగ్ ఉన్న Females కావలెను. జీ: 15k to 20k అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 9160226026.

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌సు కేరీర్‌గా బావించి మంచి ఆదాయం సంపాదించుకోవాలనుకునే ఆలోచన ఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడి PRO's కావలెను. Qlf: Degree. జీతం: 10K. ✆ 9848677745.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్సిల్‌బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌టీపక్ పంజాబీదాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700

ఇంటర్‌పాసై హిందీ మాట్లాడగల రిసెప్షనిస్టులు & రూమ్‌బాయ్స్ కావలెను. హౌస్‌కీపింగ్ కొరకు భర్త,భార్య కావలెను. వసతి, భోజనం గలదు. జాబిలి లాడ్జి వైజాగ్. 9848359977, 9666162396

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/ DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

కస్టమర్ చిరునామా ధృవీకరణ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం. 8125110304 నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం.

Experienced కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. సంప్ర:Airtel Office, అక్కయ్యపాలెం, విశాఖపట్నం. ✆ 9848609250, 9502234134.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs.12,000/-) భోజనం, రూమ్. 9441335999.

విశాఖలో ప్రముఖ ISO సంస్థలో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. 1. అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్ (M/F) వయస్సు 40-15 No's. 2. మేనేజర్స్/ మేనేజర్ ట్రైనీస్ (M/F), 30+ 10 No's. 3. ఫ్రంట్‌లైన్ మేనేజర్స్- స్త్రీలకు మాత్రమే. నోఫీజ్ పర్క్, అర్హత: అన్ని రంగాల్లో పదవీ విరమణ చేసినవారు, మార్కెటింగ్‌లో అనుభవం కలవారు. జీతం, ఇతర అలవెన్సులు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూలు 28 Feb & 1 మార్చి. 9985461280.

ప్రముఖ స్వీట్స్‌షాప్‌లో పనిచేయుటకు క్యాషియర్, హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ద్వారకానగర్ 4th లైన్, వైజాగ్. సంప్రదించండి. ✆ 9100115555.

SECURITY GUARDS

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూవలరీ షాపులో పనిచేయుటకు గన్‌మెన్ కావలెను. (గన్ + గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం. 30/31 రో. జీతం: 40000-PF: 2000. రూమ్ ఫ్రీ. 9989617278, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు విజయనగరం

శనివారం ఫిబ్రవరి 28, 2026

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

ఈనాడు పెళ్లిపందిరి, పద్మశాలి అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా నిర్వహిస్తున్నారు. అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు(01 మార్చి 2026 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్‌లో సందడిది. శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆటపాటలతో విద్యార్థినులు అలరించారు.

– న్యూస్‌టుడే, డెంకాడ

సంప్రదాయ నృత్య ప్రదర్శన

సినీ గేయానికి డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే– గరివిడి, చీపురుపల్లి, గ్రామీణం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సర్వం సిద్ధమైంది. శనివారం చీపురుపల్లి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. రావివలస పంచాయతీ పైలపేటలో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పర్యవేక్షణలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తొలుత ఖరారైన కార్యక్రమాలకు అదనంగా రెండు జోడించడంతో షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఏర్పాట్లు పరిశీలించారు.

రూ.114.83 కోట్ల పింఛన్ల పంపిణీ

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేడు 2,69,748 మందికి సుమారు రూ. 114.83 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఇక్కడి వేదిక నుంచి ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 62,76,322 మందికి రూ. 2,725 కోట్లు పంపిణీ జరుగుతుందని అధికారులు తెలిపారు.

సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం

ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ దిగిన వెంటనే చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రికి చేరుకుంటారు. అక్కడి నుంచి తిరిగి పైలపేటలోని ప్రజావేదిక వద్దకు చేరుకుని ప్రధాని నిర్వహించే వీసీకి హాజరవుతారు. అదనపు కార్యక్రమాలతో విరామం లేకుండా సాయంత్రం 4.55 గంటల వరకు చీపురుపల్లిలోనే ఉంటారు.

పటిష్ఠ బందోబస్తు

పర్యటనకు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. ఏడుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 73 మంది ఎస్సైలు, 150 మంది ఏఎస్సైలు, హెచ్‌సీలు, 498 మంది కానిస్టేబుళ్లు, 136 మంది మహిళా కానిస్టేబుళ్లు, 65 మంది హోంగార్డులతో పాటు స్పెషల్ పార్టీల కింద ఒక సీఐ, ఆరుగురు ఎస్సైలు, 21 రోప్ పార్టీలు, మరో 36 ఏరియా డామినేషన్ పార్టీలను వినియోగిస్తున్నారు. భద్రత ఏర్పాట్లను శుక్రవారం రాత్రి విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్, జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ సౌమ్యలత పర్యవేక్షించారు. కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు.

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలనలో ఐజీ

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న భద్రత సిబ్బంది

సిద్ధం చేస్తున్న ప్రజావేదిక

చూచిరాతలకు అవకాశం ఇవ్వొద్దు

విజయనగరం విద్యావిభాగం: పదో తరగతి పరీక్షల్లో చూచిరాతలకు అవకాశం లేకుండా, పగడ్బందీగా నిర్వహించాలని డీఈవో యు.మాణిక్యం నాయుడు సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై ముఖ్య పర్యవేక్షణాధికారులు, డిపార్ట్‌మెంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ టి.సన్యాసిరాజు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులో శిక్షణ

విజయనగరం విద్యావిభాగం: విజయనగరంలోని ప్రభుత్వ ఐటీఐ నైపుణ్య కేంద్రంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్(జూనియర్) కోర్సులో మూడు నెలల శిక్షణ కోసం ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ విద్య జిల్లా కన్వీనర్ టి.వి.గిరి తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వయసు, ఇంటర్ ఆపై చదువుకున్న వారంతా అర్హులన్నారు. వివరాలకు 70322 77755, 93982 86654ను సంప్రదించాలని కోరారు.



చంద్రన్నా.. ఆశలన్నీ మీపైనే.. 8లో

వెంకన్న వైభవం

విజయనగరంలోని తితిదే కల్యాణ మండపంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామికి శుక్రవారం పూరాభిషేకం జరిగింది. తొలుత ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో మూడుకోవెళ్ల నుంచి గోవింద నామాలు స్మరిస్తూ 108 మంది దంపతులు, 108 నదీ జలాలు, 108 పండ్ల రసాలతో కూడిన కలశాలతో ఊరేగింపుగా వచ్చారు. 108 గోవింద నామాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం అన్నమయ్య సంకీర్తనలతో అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు. మండలి అధ్యక్షుడు వెంకటేశ్వరప్రసాద్ , పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను

రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం

వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.

విస్తీర్ణం : 1000 ఎకరాలు

ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు

మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.

1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.

63091 25656
72079 04289

(c) eenadu

భావి ఇంజినీర్లు.. నవ్య ఆవిష్కరణలు

ప్రాజెక్టు: ■ కళాశాల: ➡ విద్యార్థులు: ❖ ప్రయోజనం..: ✪

న్యూస్‌టుడే, డెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థులు సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రతిభ చాటారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను రూపొందించి భళా అనిపించారు. డెంకాడ మండలం జొన్నాడ వద్ద గల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో' ఇందుకు వేదికైంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు.

■ : ఫ్లోటిక్స్ రెస్క్యూ బోటు
➡ : విట్(అమరావతి)
❖ : మణికరణ్, రాహుల్, కార్తిక్, సృజన (ఈసీఈ ద్వితీయ సంవత్సరం)
✪ : సముద్రం, నదుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు, ఆపద సమయాల్లో ఈ బోటు ఉపయోగపడుతుంది. ఫైబర్ గ్లాస్, రైజిన్, హార్డ్‌వేర్ పరికరాలైన ఈఎస్‌పీ-32, లోరా, జీపీఎస్ సెన్సార్, ట్రాన్స్‌మీటర్ రిసీవర్, చేతి వాచ్, ఫ్లగ్ తదితరాలతో ఆరు నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. రూ.7 వేలు ఖర్చయిందని, బయట మార్కెట్‌లో దీని ధర రూ.40 వేలు వరకు ఉంటుందని విద్యార్థులు తెలిపారు.

■ : స్మార్ట్ విలేజ్ ➡ : లెండి ఇంజినీరింగ్, జొన్నాడు(డెంకాడ) ❖ : గౌతమ్, సోనిత, డానియల్, దీపిక(ఈసీఈ తృతీయ సంవత్సరం) ✪: సాంకేతికతను ఉపయోగించి ప్రాజెక్టులను తయారు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో అభ్యున్నయ డిజిటల్ హబ్ కింద 10 లక్షల గ్రామాలను డిజిటల్, స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ ద్వారా అన్ని వివరాలు అందుబాటులో ఉండేలా నమూనా పల్లెను తీర్చిదిద్దారు.

■ : ఎలక్ట్రిక్ గోకార్ట్ రేసింగ్ వాహనం
➡ : లెండి కళాశాల, జొన్నాడ(డెంకాడ)
❖ : శశాంక్, భార్గవ్, శ్రీను, సాయి, ధీరజ్, హాసిని(మెకానికల్ ద్వితీయ సంవత్సరం)
✪ : ఈ కారు రేసింగ్, షికారుకు ఉపయోగపడుతుంది. 48 వాట్ల డీసీ హెచ్‌పీ మోటార్, 3000 ఆర్‌పీఎం(చక్రాల వేగం), నాలుగు బ్యాటరీలు ఉపయోగించి రూపొందించారు. ఇందుకు రూ.లక్ష వరకు ఖర్చయినట్లు విద్యార్థులు తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే.. గంటకు 35 కి.మీ. వేగంతో 20 కి.మీ. వరకు వెళ్తుందని చెబుతున్నారు.

■ : స్మార్ట్ గార్డ్ బస్సు ➡ : ఎన్‌ఎస్‌ఆర్‌ఐటీ, విశాఖపట్నం ❖ : దినేష్, జాహ్మి వర్షిత(ఈసీఈ)
✪ : ట్రావెల్, సాధారణ బస్సుల్లో ప్రమాదాలను అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి దీన్ని తయారుచేశారు. డ్రైవర్ సీటు వద్ద ఎల్‌సీడీ, ప్రయాణికుల వద్ద ఓఎల్‌ఈడీ ప్రొజెక్టర్లను అమర్చుతారు. వాహనంలో ఏ లోపం లేకుండా ఉంటేనే బస్సు బయల్దేరుతుంది. గ్యాస్ లీకైనా, ఏదైనా ప్రమాదం జరిగినా బస్సు ఆటోమేటిక్‌గా ఆగి తలుపులు తెరుచుకుంటాయి. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా సమీపంలోని పోలీస్‌స్టేషన్, ఫైర్ స్టేషన్, ఆసుపత్రులకు సమాచారం వెళ్తుంది.

ఆలోచించారు.. ఆకట్టుకున్నారు

కొత్తవలస, న్యూస్‌టుడే: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళపాలెంలోని శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో ఛైర్మన్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీ శుక్రవారం జరిగింది. కొత్తవలస, పెందుర్తి, సబ్బవరం మండలాలకు చెందిన 28 పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తవలస జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.విజయచందర్, సెంచూరియన్ విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు హాజరయ్యారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వాటితోపాటు, అయిదు పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. వియ్యంపేట బాలల నృత్యం అలరించింది. మాజీ వీసీ రామకృష్ణ, ఎంఈవో జి.శ్రీదేవి పాల్గొన్నారు.

విజేతలతో కొత్తవలస జూనియర్ సివిల్ న్యాయమూర్తి విజయచందర్

IN THE HONORABLE COURT OF THE PRINCIPLE DISTRICT JUDGE AT VIZIANAGARAM
E.P.NO.113/2021INA.A.NO.171/2018

Between:
M/s. Shriram Transport Finance Company Ltd., Vizianagaram Rep., by its G.P.A Holder, Mr. Vaddadi Vijay ...DHr
And:
1. J. V. Siva Prasad
2. J. Siva Kishore ...JDrs

SALE OF IMMOVABLE PROPERTY
The General Public/Interested bidders are hereby informed that in the above EP, the below mentioned immovable properties belonging to the Judgment Debtors herein are ordered for sale in an open court auction, the said auction is to be held on Dt.16-03-2026in the premises ofTHEHONORABLE COURT OF THE PRINCIPLE DISTRICT JUDGE AT VIZIANAGARAM, the scheduled time is from10.30 AM to 5.00 P.M.

PETITION SCHEDULE OF IMMOVABLE PROPERTIES
Vizianagaram District, DenkadaMandal, Gunupurupeta Village, Bhogapuram SRO, Jirayat Dry land, survey No: 60-2, Extendt : Ac. 0-20 cents. Bounded By:- East: Gorje South: Dry land of Joga Mutyam, West: Dry land of PylaRamu Naidu, Dontala Ramulu etc., North: Dry land of Pyla Ramu Naidu etc.,

D.Hr Value: - Rs. 14,00,000/-
Amin Value: - Rs. 30, 00,000/-
Jdrs Value: - Not Furnished
Market Value:- Rs. 20,00,000/-
(BY ORDER OF THE COURT)
CH. DAMODAR RAMA MOHANA RAO (DAMU), Advocate
Pradeep Nagar, Vizianagaram -535004.
Mobile No. 9393328926.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి పల్లి అరుణకుమారి W/O గుంట్రెడ్డి గౌరునాయుడు
స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ZPH School, రామతీర్థం, నెల్లిమర్ల మం॥

విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించి నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా మీకు హార్దిక శుభాకాంక్షలు.

బలగ బలరాం నాయుడు, Rtd HM
బలగ ధనుంజయ నాయుడు
బలగ శంకరరావు, Rtd HM
బలగ వెంకట స్వామి నాయుడు Rtd RTC DM
బలగ జనార్ధనావు, Teacher
గేదెల దమయంతి
పల్లి విజయప్రభ, Teacher
పల్లి శివప్రసాదరావు Rtd JL
పల్లి వేణుగోపాలరావు Film Director
మరడాన సరస్వతి

చంద్రన్నా.. ఆశలన్నీ మీపైనే!

నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

బొబ్బిలి మండలం రాయుడువలస వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాల్సిన ప్రదేశం

ఈనాడు, విజయనగరం: వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఉమ్మడి జిల్లాలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో శివారు ప్రాంతాల వారికి సకాలంలో నీరందడం లేదు. మరి కొన్ని శాఖల్లోనూ అభివృద్ధి మసకబారుతోంది. చీపురుపల్లి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్న నేపథ్యంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పడకలు లేక..

★ చీపురుపల్లి ప్రాంతీయ సుపత్రిని 2023లో 30 నుంచి 100 పడకలకు ఉన్నతీకరించారు. ఇప్పటివరకు వసతులు, విభాగాలు, పరికరాలు సమకూర్చలేదు. ★ రెస్కోను గత ప్రభుత్వం ఈపీడీసీఎల్‌లో విలీనం చేసింది. ఆర్‌ఈసీఎస్ ఆస్తులు బదలాయింపు జరగక ప్రక్రియ అసంపూర్తిగా నిలిచిపోయింది. ★ విజయనగరం-పాలకొండ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిని విస్తరించాలి. పనులు పూర్తయితే విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ ప్రాంతాల్లో పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ★ తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం నిర్వహణలో ఉన్న గరివిడి పశువైద్య కళాశాల 2016లో మంజూరైంది. 2021లో తరగతులు ప్రారంభించారు. శాశ్వత అధ్యాపకులను నియమించక, పూర్తిస్థాయిలో సదుపాయాలు లేక వీసీఐ గుర్తింపును తిరస్కరించింది. విద్యార్థుల భవిత దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం శాశ్వత అధ్యాపకుల నియామకాలు చేపట్టాల్సి ఉంది.

ఇంకెప్పుడు..

★ రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టిన పారాది వంతెన 70 శాతం పూర్తయింది. రూ.10.50 కోట్లతో చేపట్టిన భోజరాజపురం వారధి పనులు ఆగిపోయాయి. బాడంగి మండలం గొల్లాది వద్ద మరొకటి నిర్మించాలి. ★ తోటపల్లి ప్రధాన కాలువ బొబ్బిలి మీదుగా వెళ్తోంది. సకాలంలో నీరు అందక 8,500 ఎకరాలు ఎండిపోతోంది. లోచర్ల, రాయుడువలస గ్రామాల వద్ద ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తామని నేతలు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. ★ నాగావళి-చంపావతి-గడిగెడ్డ అనుసంధానం జరిగితే విజయనగరానికి తాగునీరు, చీపురుపల్లి ప్రాంతానికి సాగు నీరు అందుతుంది. ★ 32 కి.మీ. తీర ప్రాంతంలోని 16 గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ కింద సుమారు రూ.300 కోట్లతో చేపట్టిన పనులు పూర్తిస్థాయిలో జరగలేదు ★ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఐటీఐలు లేక గజపతినగరం నియోజకవర్గం సాంకేతిక విద్యకు దూరమైంది

హామీలన్నీ నీటి మూటలే...

★ కొత్తవలసలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు ఇస్తున్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. ★ ఎస్.కోటను కళింగెడ్డ రెండుగా విభజిస్తోంది. మురుగు చేరుతుండడంతో అధ్వానంగా మారుతోంది. భూగర్భ కాలువగా మార్చేందుకు రూ.1.75 కోట్లు మంజూరైనా పనులు చేపట్టలేదు. ★ చిలకలగెడ్డ జలాశయం నిర్మాణానికి నోచుకోవడం లేదు. ★ ఆంధ్ర ప్రాజెక్టు ద్వారా సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందాలి. జైకా నిధులతో కాలువల పనులు నామమాత్రంగా జరిగాయి.

రూ.కోట్లు మంజూరైనా..

★ రాజాం- సంతకవిటి, రాజాం-వంగర రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. విస్తరణకు సుమారు రూ.20 కోట్లు మంజూరైనా పనులు జరగలేదు. ★ 2009లో మంజూరైన రాజాం డిగ్రీ కళాశాలకు సొంత భవనాల్లేవు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

ఏఐ సాయంతో పరిశోధనలు చేయాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి వివిధ అంశాలపై పరిశోధనలు పెంచాలని చేయాలని ఆస్ట్రేలియాకు చెందిన న్యూ కేస్టల్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డా.ఆసాది శ్రీనివాసులు అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల కార్యశాలను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ప్రశాంతకుమార్ ప్రారంభించి మాట్లాడారు. అధ్యాపకులకు పరిశోధన పత్రాలు కూడా కీలకమన్నారు. శ్రీనివాసులు సంబంధిత అంశాలను వివరించారు. పరిశోధకులు, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

శిశువును చూసేందుకు వస్తూ.. తిరిగిరాని లోకాలకు

చంద్రశేఖర్‌రావు (పాతచిత్రం)

రాజాం, తెర్లాం, న్యూస్‌టుడే: సమీప బంధువు కుమార్తెకు బిడ్డ పుడితే చూసేందుకు బయలుదేరిన వ్యక్తి మార్గం మధ్యలో జరిగిన రహదారి ప్రమాదంలో మృత్యువాత పడిన ఘటన రాజాం మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై జనార్దనరావు తెలిపిన వివరాల ప్రకారం.. తెర్లాం మండలం డి.గదబవలస గ్రామానికి చెందిన చిట్టి చంద్రశేఖర్‌రావు(44) వ్యవసాయం, ట్రాక్టర్ చోదకుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. సమీప బంధువు కుమార్తె ఇటీవల రాజాంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించింది. కుమారుడు పుట్టడంతో శుక్రవారం చూసేందుకు బయలుదేరారు. ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. రాజాం హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం సమీపంలో కుక్క అడ్డు రావడంతో వాహనంతో పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు స్పందించి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం తీసుకెళ్లారు. బ్రెయిన్ డెడ్ అని అక్కడి వైద్యులు నిర్ధారించడంతో రాజాంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించేందుకు తిరిగి తీసుకొస్తుండగా మార్గం మధ్యలో కన్నుమూశారు. చంద్రశేఖర్‌రావు కుమారుడు గౌరునాయుడు డిగ్రీ, కుమార్తె భార్గవి ఇంటర్ చదువుతున్నారు. భార్య ఈశ్వరమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	157	284	294



EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE
2 BHK, 1150 sft, Premium Flat For Sale. New Construction at Phoolbagh colony, Vizianagaram. For more information call: 7075737797.

PLOT FOR SALE
PLOT FOR SALE
201 చ.గ. స్థలం విజయనగరం MVGR కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
9908008388
8886723336

విజయనగరం- శ్రీకాకుళం NH-16 రోడ్డు ఫేసింగ్ పీసిసి గ్రా॥ సుధా లేఅవుట్ గజం కేవలం 17,999/- స్పాట్ రిజిస్ట్రేషన్. Cont.: 9346348999.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

JOBS

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

ఉద్యోగ ప్రకటన : విజయనగరం, భోగాపురం పరిసరాల్లో గల మా వెంచర్స్ లో ప్లాట్లు అమ్ముటకు మార్కెటింగ్ మేనేజర్స్ (స్త్రీ /పురు) కావలెను. ఆకర్షణీయమైన ప్యాకేజీ ఇవ్వబడును. @ 8883375999.

VZM ప్రముఖ Honest Reality Company నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F ప్రాజెక్టు ప్రమోటర్స్ (10) M/F కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F ప్రాజెక్ట్ మేనేజర్ (3) వంట మనిషి హెల్పర్ అకౌంటెంట్ (M) డ్రైవర్ ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. Contact : 8688796746.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30వేలు, TA/DAతో సహా ✆ 9246363624, jobsimfl@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హోల్‌సేల్ రెడీమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మేన్, సేల్స్ గర్ల్స్ కావలెను. శ్రీమహావిష్ణు రెడీమేడ్ బాలాజీ మార్కెట్, VZM. ✆ 9985374309, 9493860961.

DRIVERS
Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిరసనలో ఏపీటీఎఫ్ నాయకులు

రాజాం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్, ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి డిమాండు చేశారు. శుక్రవారం రాజాం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. పీఆర్‌సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని కోరారు. యాప్‌ల పని భారంతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు లెంక రామకృష్ణ, కార్యదర్శులు శెట్టి శివరాలు, వై.భాస్కరరావు, రాష్ట్ర కౌన్సిలర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

సైన్స్‌తో సమాజాభివృద్ధి

బొబ్బిలి, న్యూస్‌టుడే: సైన్స్‌తో సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ప్రభాత్ అన్నారు. శుక్రవారం బొబ్బిలిలోని పింఛనర్ల భవనంలో జిల్లా అధ్యక్షుడు ఎంవీఎన్ వెంకటరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్‌కు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. జేవీవీ సైన్స్ ఆర్గనైజేషన్ ఫిబ్రవరి 28న ఆవిర్భవించిందని, ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. జేవీవీ ప్రతినిధులు సత్యంనాయుడు, రమణమూర్తి, ఆనెం శ్రీనివాస్, కృష్ణదాసు, స్వామినాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు.. బొబ్బిలి గ్రామీణం: పెంట సబ్‌స్టేషన్ పరిధి 11 కేవీ రంగరాయపురం ఫీడర్‌లో శనివారం నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఈఈ రఘు తెలిపారు. రంగరాయపురం, ఎం.బూర్జివలస, చెల్లారపువలస, జె.రంగరాయపురం గ్రామాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలన్నారు.

సీఎం సారూ.. సమస్యలు తీర్చాలి మీరు

న్యూస్‌టుడే- గరివిడి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం చీపురుపల్లి నియోజకవర్గానికి రానుండడంతో ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సాగునీరు, విద్య, వైద్యానికి ఇబ్బందులు.. రహదారుల కష్టాలతో పాటు పలు సమస్యలకు పరిష్కారం చూపుతారనే ఆశాభావంతో ఉన్నారు. కొత్తగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించి, నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించాలని కోరుతున్నారు.

ప్రోత్సహిస్తేనే క్రీడా వికాసం..

క్రీడాకారులను ప్రోత్సహించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలన్న సంకల్పంతో 2017లో తెదేపా ప్రభుత్వం చీపురుపల్లి నియోజకవర్గానికి రూ.2 కోట్లతో క్రీడా వికాస కేంద్రం మంజూరు చేసింది. గరివిడి మండలం కోడూరు కొండను ఆనుకుని అయిదెకరాల విస్తీర్ణంలో కేంద్రం ఏర్పాటుకు రూ.50 లక్షలు వెచ్చించి పనులు చేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా పనులు నిలిపివేసింది. ఈ కేంద్రం పూర్తయితే ఇండోర్ స్టేడియం, పెవిలియన్, 200 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, క్రికెట్ ప్రాక్టీస్ పిచ్, కబడ్డీ-ఖోఖో ప్రాంగణం, వాలీబాల్ కోర్టు తదితర సదుపాయాలన్నీ అందుబాటులోకి వచ్చేవి. పనులన్నీ పూర్తిచేయాలని యువత కోరుతున్నారు.

రహదారుల అనుసంధానం..

భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటవుతున్న నేపథ్యంలో చీపురుపల్లి నుంచి బొప్పడాం వెళ్లే ప్రధాన రహదారిని విస్తరించి జాతీయ రహదారితో అనుసంధానించాలని ప్రజలు కోరుతున్నారు. చీపురుపల్లి నుంచి శివరాం, కోనూరు, అర్తమూరు మీదుగా నెల్లిమర్ల మండలం బొప్పడాం దాటుకుని పూసపాటిరేగ మండలం కనిమెల్ల, కామవరం వద్ద జాతీయ రహదారిని కలుస్తున్న ఈ రోడ్డు 23 కి.మీల పొడవున ఉంది. విమానాశ్రయానికి దగ్గర మార్గం అవుతుంది. పరిసర ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఉంటుంది.

పనికిరాని మొక్కలతో రూపుకోల్పోయిన సాగునీటి కాలువ

నీరు పారాలి.. పంట పండాలి..

తోటపల్లి ప్రధాన కుడి కాలువ ద్వారా శివారున ఉన్న చీపురుపల్లి నియోజకవర్గంలో 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. 117.89 కి.మీల పొడవు ఉన్న కుడి కాలువ 97వ కి.మీ నుంచి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. ఖరీఫ్‌లో 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నా.. శివారుకు చేరడం లేదు. కాలువకు కాంక్రీట్ లైనింగ్ లేకపోవడంతో అంచుల్లోని మట్టి జారిపోయి పూడిక పేరుకుపోయింది. అవి తొలగించే పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ప్రవాహ వేగం తగ్గిపోతోంది. రెండేళ్లుగా సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారు. నియోజకవర్గ పరిధిలో కాలువల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఇటీవల కోరారు. ఈ నిధులు కేటాయిస్తారని రైతులు ఆశిస్తున్నారు.

‘చీపురుపల్లిపై ముఖ్యమంత్రికి అభిమానం’

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి నియోజకవర్గమంటే నాటి సీఎం ఎన్టీరామారావు నుంచి ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు వరకు ప్రత్యేక అభిమానం ఉందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పైలపేటలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను తెదేపా ఉత్తరాంధ్ర జోనల్ సమన్వయకర్త శ్రీనివాసరెడ్డి, పర్యటన సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, తెదేపా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు తదితరులతో కలిసి పరిశీలించారు. ప్రజావేదిక, వాహన పార్కింగ్, నియోజకవర్గ కార్యకర్తల సమావేశ ప్రాంగణ పనులపై చర్చించారు. ఆర్ఈసీఎస్ పునరుద్ధరణ, ప్రాంతీయాసుపత్రి అదనపు భవన నిర్మాణాలు, పశువైద్య కళాశాల తదితర విషయాలు సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే చెప్పారు.

CHANGE OF NAME

I, **VANGA DEVI,** (Old Name) W/o. Balakrishna resident at Door No.2-6 of Vommi Village, Rajam Mandal, Vizianagaram District, Andhra Pradesh - 532127. I have changed my name as **VANGA SRIDEVI** (New Name) W/o. Balakrishna. Hereafter my name is known as **VANGA SRIDEVI** (New Name) W/o.Balakrishna.

నూతన కార్యవర్గం ఎన్నిక

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారుల నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో అధ్యక్షుడిగా ఐ.గోపీ, ఉపాధ్యక్షురాలిగా పి.ఇందిర, కార్యదర్శిగా కె.సునీల్‌కుమార్, కోశాధికారిగా జి.దీప్తి ఎన్నికయ్యారు.

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

వంగర, న్యూస్‌టుడే: కింజంగి ఆర్ఆర్ కాలనీలో నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయాన్ని గ్రామస్థులు శుక్రవారం ప్రారంభించారు. ప్రతిష్ఠా సంకల్పం, విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బృంద నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా వేంకటేశ్వరుని కల్యాణం

మెంటాడ: మెంటాడలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారి కల్యాణం ఘనంగా జరిగింది. అర్చకుడు పీసపాటి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం విశేష హోమం, స్వామివారి తిరువీధి నిర్వహించనున్నారు.

మార్కెట్ కమిటీ పరిధిలోని పనులకు ఆమోదం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం అధ్యక్షుడు ఎన్.వెంకటనాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఏఎంసీ పరిధిలోని నాలుగు మండలాల్లో లింకు రహదారుల నిర్మాణానికి అంచనాలు రూపొందించడం.. రామభద్రపురం మార్కెట్ కమిటీ స్థలం సర్వే, బొబ్బిలి చెక్ పోస్టు నిర్మాణం, రామభద్రపురం చెక్‌పోస్టు మరమ్మతులకు ఆమోదం తెలిపారు. కార్యదర్శులు కాళేశ్వరరావు, ఈశ్వరరావుతో పాటు పాలకవర్గ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

1న మారు జాతర

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి మారు జాతర మార్చి 1న నిర్వహించేందుకు పాలకమండలి, దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 22 నుంచి 24 వరకు జాతర వైభవంగా జరిగింది. ఏటా మారు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా నాలుగు వేల మందికి అన్న ప్రసాద వితరణ జరగనుంది.

మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

గరివిడి, న్యూస్‌టుడే: మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ శుక్రవారం గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత తనిఖీ చేశారు. మెనూ ప్రకారం సక్రమంగా పెట్టాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై ఆరా తీశారు.

హామీలను అమలు చేయండి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎంపీ, వైకాపా నేత బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. తోటపల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తామని, ఆర్ఈసీఎస్‌ను కొనసాగిస్తామని హామీ ఇచ్చినా.. ఇంతవరకు అమలు కాలేదన్నారు. చీపురుపల్లిలో వంద పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణం జరగలేదన్నారు.

ఆరిగంగయ్య విగ్రహం చుట్టూ సుందరీకరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక తొలి అధ్యక్షుడు ఆరిగంగయ్య విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు పరిశీలించారు. ఇటీవల తాండ్రపాపారాయ, గాంధీ విగ్రహాల చుట్టూ పనులు చేపట్టారు. పట్టణంలోని పలు కూడళ్లలో సుందరీకరణకు సుమారు రూ.20 లక్షలు కేటాయించారు.

తూర్పు గోదావరి జిల్లాలో పరువు హత్య

- నవవరుడి ప్రాణాలుతీసిన బావమరుదులు
- వధువు డిప్యూటీ తహసీల్దార్

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: వారిద్దరూ పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత ఎవరిదారిన వారు పయనించారు. కొన్నాళ్ల క్రితం మళ్లీ కలుసుకున్న సమయంలో స్నేహం పెరిగి ప్రేమగా చిగురించింది. అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో వివాహం చేసుకొని ఒక్కటయ్యారు. కులాలు వేర్వేరు కావడం, తమ ఇష్టంలేకుండా సోదరిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో వధువు అన్నదమ్ములిద్దరూ వరుడిని హతమార్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడిలోని వేములపల్లిలో జరిగిన ఈ దారుణంపై పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ద్వారపూడికి చెందిన వస్త్ర వ్యాపారి పోలిపల్లి వీరవెంకట సూర్యప్రకాశరావు (41), జడ్.మేడపాడుకు చెందిన అయినవిల్లి సంధ్య (40) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్. ఇరువురివీ వేర్వేరు కులాలు కావడం, ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో మంచి సంబంధాలు తెస్తామంటూ సోదరులు అభ్యంతరం చెప్పి వివాహం చేసుకోవద్దని గతంలో హెచ్చరించారు. అయినా, వీరిద్దరూ గురువారం ఉదయం అన్నవరం సత్యదేవుని దేవస్థానంలో పెళ్లి చేసుకుని ద్వారపూడి చేరుకున్నారు. తమ పెళ్లి ఫొటోలను సంధ్య ఫైనాన్స్ వ్యాపారి అయిన తన అన్నయ్య చంద్రపాల్‌కు పంపించారు. అతను ఈ విషయాన్ని విజయనగరంలో ఉంటున్న మరో సోదరుడు, ఫార్మసిస్ట్ అయిన గిరిబాబుకు చెప్పాడు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నారనే కోపంతో సూర్యప్రకాశరావును హతమార్చాలని వధువు సోదరులిద్దరూ పథకం వేశారు. గురువారం రాత్రి 11.30 గంటలకు ద్వారపూడిలోని సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్లారు. అమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెల్లెలికి చెప్పి బయటకు వచ్చేలా చేశారు. ఆమె వెంట సూర్యప్రకాశ్ కూడా బయటకు రాగానే వాగ్వాదానికి దిగారు. పెనుగులాటలో అతను కింద పడిపోగా అప్పటికే సిద్ధం చేసుకున్న బండరాయితో ఐదారు దఫాలు అతని తలపై ఇరువురూ బలంగా మోదడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి సంధ్యను బలవంతంగా తీసుకొని వెళ్లిపోతుండగా మృతుడి తండ్రి సూర్యనారాయణ కేకలు వేశారు. స్థానికులు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని అర్ధరాత్రి ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య పరిశీలించారు.

విషాదాంతమైన దశాబ్దాల స్నేహం

సూర్యప్రకాశరావు, సంధ్య పదో తరగతి వరకు ద్వారపూడి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించి కపిలేశ్వరపురం ఆర్ఐగా పనిచేస్తూ, గతేడాది జూన్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం రాయవరంలో పని చేస్తున్నారు. కొవిడ్ అనంతరం విశ్రాంత పోస్టుమాస్టర్ అయిన సంధ్య తండ్రి మరణించగా.. సూర్యప్రకాశరావు స్నేహితులతో కలిసి పరామర్శకు వెళ్లాడు. చాలా ఏళ్ల తర్వాత కలిసిన వీరి మధ్య స్నేహం పెరిగి, ప్రేమగా మారింది. సూర్యప్రకాశ్‌కు ఇటీవల కాలేయ శస్త్రచికిత్స కూడా జరిగింది. ఆయనకు ఇద్దరు చెల్లెళ్లు ఉండగా వారికి వివాహాలయ్యాయి. తమకు ఆదరువుగా ఉంటాడనుకున్న కుమారుడిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారని మృతుడి తండ్రి సూర్యనారాయణ బోరున విలపించారు. పెళ్లి చేసుకున్న కొద్ది గంటలకే భర్తను తన అన్నదమ్ములే చంపేయడంతో సంధ్య షాక్‌కు గురయ్యారు.

విశాఖ డెయిరీలో అన్నీ అక్రమాలే

- ఆర్థిక అవకతవకలు.. సహకార చట్టం ఉల్లంఘనలూ ఉన్నాయి
- మేం గుర్తించినవన్నీ నివేదిక రూపంలో ఇస్తాం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపిన ప్రత్యేక సభా సంఘం

ఈనాడు, అమరావతి: విశాఖ డెయిరీలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఆ డెయిరీ అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక సభాసంఘం సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తెలిపారు. ఈ సంఘం గడువు ముగియడంతో... స్పీకర్ శుక్రవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఈ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. '2024 నవంబరులో సభాసంఘాన్ని ఏర్పాటుచేశాం. అప్పట్లో రెండు నెలల్లో విచారించి నివేదిక ఇవ్వాలని స్పష్టంగా చెప్పాం. కానీ, అలా చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచాం. ఇప్పుడు ఆ గడువూ ముగిసినా మీరు విచారణ నివేదికను ఎందుకు ఇవ్వట్లేదు? ఇప్పుడు మళ్లీ గడువు కోరుతున్నారు. సభా సంఘానికే చట్టబద్ధత లేకపోతే ఎలా?' అని స్పీకర్ సీరియస్‌గా ప్రశ్నించారు. 'నివేదిక ఇవ్వకపోవడానికి మీపైన ఏమైనా ఒత్తిడి ఉందా? అలాంటిదేమైనా ఉంటే సభాసంఘాన్ని రద్దు చేద్దాం. లేకపోతే ఇలా గడువు పెంచుకుంటూ పోతే పరువు తక్కువ కాదా' అని ప్రశ్నించారు. అందుకు సభ్యులు స్పందిస్తూ.. 'మాపైన ఒత్తిడేమీ లేదు. ఒకసారి విశాఖ డెయిరీ ప్లాంట్‌కు వెళ్లి పరిశీలించాం. విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, డెయిరీ స్టేక్ హోల్డర్లతో మాట్లాడాం. తర్వాత అధికారులను పిలిచి మాట్లాడాం. సహకార చట్టం ఉల్లంఘన, డెయిరీ ఆస్తులను ఆ సంస్థ యాజమాన్యం వారి సొంతానికి వాడుకోవడం వంటి అనేక అక్రమాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చాయి' అని తెలిపారు. అలాగైతే నివేదిక ఎందుకు ఇవ్వట్లేదని స్పీకర్ ప్రశ్నించగా.. 'మా ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ తితిదే బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆయన రాగానే మేం సమావేశమై నివేదికకు తుదిరూపు ఇచ్చి మార్చి 5 లేదా 6న మీకు సమర్పిస్తాం' అని తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో సభా సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, గౌతు శిరీష, దాట్ల సుబ్బరాజు ఉన్నారు.

సీఎస్‌గా సాయిప్రసాద్ నేడు బాధ్యతల స్వీకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబరు 29వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయిప్రసాద్.. శనివారం ఉదయం 11.33 గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి జల వనరులశాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు.

విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన విజయ్ భార్య

సంగీత, విజయ్

చెన్నై (ప్యారిస్), న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించారు. తమిళనాడులోని చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో ఈ నెల 24న ఆమె పిటిషన్ వేయగా, దాన్ని అక్కడి ఫ్యామిలీ కోర్టుకు మార్చారు. 2021లో ఓ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తనకు తెలిసిందని, ఆమెతో సంబంధాన్ని తెంచుకుంటానని విజయ్ తనకు హామీ ఇచ్చినా నెరవేర్చలేదని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ విడిపోయి జీవిస్తున్నామని, భార్యాభర్తల బంధానికి విజయ్ ద్రోహం చేశారని, విడాకులు ఇవ్వాలని సంగీత అందులో కోరారు. ఈ పిటిషన్ ఏప్రిల్ 20న విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆయనకు నోటీసు ఇచ్చింది. విజయ్, సంగీతలకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గేట్ లేని టోల్

- త్వరలో బారియర్‌లెస్ టోల్‌ప్లాజాలు
- వాహనం ఆపక్కర్లేకుండానే వెళ్లిపోవచ్చు
- విజయవాడ బైపాస్, కాజ ప్లాజాల్లో ఏర్పాటు

ఈనాడు, అమరావతి: హైవేపై ఎంత వేగంగా వెళ్లినా.. టోల్‌ప్లాజా వద్ద మాత్రం కొన్ని సెకన్లు ఆగాల్సి వస్తుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ.. అది రీడ్ అయ్యాక, ఆ టోల్ బూత్ ముందుండే గ్రీన్ లైట్ వెలిగి, అక్కడి బారియర్ పైకి లేస్తేనే వాహనం ముందుకెళ్లాల్సి ఉంటుంది. వారాంతాలు, పండగ సెలవుల్లోను వాహనదారులు టోల్‌ప్లాజా దాటడానికి మరింత ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లిపోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) త్వరలో అమలు చేయనుంది. ఈ కొత్త విధానాన్ని కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజా, విజయవాడ బైపాస్‌లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లో అమలు చేయనున్నారు.

ఫాస్టాగ్ రీడర్, అధునాతన కెమెరాలు

- ఈ విధానం అమలు చేసే ప్లాజాల్లో టోల్‌బూత్స్, బారియర్స్ ఉండవు.
- టోల్‌ప్లాజాల్లో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ఎఫ్ ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు అమరుస్తారు.
- వాహనం ప్లాజాలోకి వస్తుండగా, కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్‌ను ఏఎన్‌పీఆర్ కెమెరా గుర్తిస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్‌రుసుము వసూలు చేస్తుంది.
- ఇదంతా వాహనం టోల్‌ప్లాజా లోపలికి వచ్చేలోపే అయిపోతుంది. దీంతో వాహనం ఆగాల్సిన అవసరం ఉండదు.
- ఫాస్టాగ్ లేని వాహనాలు చివరి లైన్‌లో వెళ్లి, అక్కడ ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, యూపీఐ చెల్లింపు చేసి వెళ్లొచ్చు. దీనిపై టోల్‌ఫీజుకు మరో 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.
- యూపీఐ చెల్లింపు కాకుండా, నగదు చెల్లించేందుకు అక్కడ ఏర్పాటు ఉంటుంది. కానీ టోల్‌ఫీజుకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

బూత్, బారియర్ లేకుండా..

కాజ టోల్‌ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. ముందుగా వీటిని తీసేస్తారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక టోల్ వసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్‌లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. ముందు అదీ తొలగిస్తారు.

టోల్‌గేట్‌లో మీరూ పెట్టుబడి పెట్టొచ్చు

- విజయవాడ- చిలకలూరిపేట హైవేలో అవకాశం

విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 69.4 కి.మీ. మేర ఉన్న కోల్‌కతా- చెన్నై హైవేలో ప్రజలు పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ అవకాశం కల్పిస్తోంది. పబ్లిక్ ఇన్విట్ పేరిట పెట్టుబడులు స్వీకరించనుంది. ప్రస్తుతం వివిధ హైవేల్లో టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానం అమలు చేస్తోంది. ఓ టోల్‌ప్లాజా పరిధిలో 15 ఏళ్లకు ఎన్ని వాహనాలు వెళ్లాయో అంచనా వేసి, ఆ మొత్తాన్ని ముందే చెల్లించే సంస్థలకు ఆ సెక్షన్ అప్పగిస్తారు. రాష్ట్రంలో రాజమహేంద్రవరం - అనకాపల్లి మధ్య కొన్ని టోల్‌ప్లాజాల్లో టీవోటీ విధానం ఉంది. ఇలాంటివాటిలో ప్రజలే పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం కల్పించాలని ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది. ఇన్విట్ విధానంలో ఓ హైవే సెక్షన్‌లో 15 ఏళ్లలో టోల్ ద్వారా వచ్చే మొత్తాన్ని అంచనా వేసి.. దానిని ప్రజల నుంచి పెట్టుబడులుగా స్వీకరించి, ఎన్‌హెచ్ఏఐకి ఇస్తుంది. పబ్లిక్ ఇన్విట్ విభాగానికి టోల్ వసూళ్లలో పెట్టుబడి కంటే అదనంగా వచ్చే మొత్తాన్ని ప్రజలకు లాభాల రూపంలో చెల్లిస్తుంది. దీనికి దేశ వ్యాప్తంగా ఐదు సెక్షన్లను ఎంపిక చేశారు. ఇందులో మన రాష్ట్రంలోని విజయవాడ- చిలకలూరిపేట సెక్షన్ ఉంది. ఇదే హైవేలో తమిళనాడు పరిధిలో తడ- చెన్నై సెక్షన్ 33 కి.మీ. కూడా ఎంపిక చేశారు. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్పారు.

మనఃశాంతిని కోరుకోవడం మిన్న

ఏదైనా అంశంపై సన్నిహితులతో వాగ్వాదం తలెత్తినప్పుడు మీ వాదన నిజమని నిరూపించుకునేందుకు బదులు నిశ్శబ్దం వహించడం, మనఃశాంతిని కోరుకోవడం మిన్న. వాదనలో మీరు గెలవచ్చు.. కానీ సంబంధాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. లేదా మీ మనఃశాంతికి విఘాతం కలగొచ్చు. వివేకంతో వ్యవహరించండి.

– అనుపమా సింగ్, ట్రావెలర్

నేటి నుంచి బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మందికి పంపిణీకి చర్యలు

ఈనాడు, అమరావతి: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రంలో 14 ఏళ్ల వయసు కలిగిన 3,45,377 మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో శనివారం జాతీయస్థాయి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రావివలస నుంచి సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.

పాడి పరిశ్రమకు ఏఐ జోడించాలి

మంత్రికి వినతి అందజేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఏఐ ద్వారా పాడి పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావచ్చని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఇప్పటికే అమెరికా వంటి దేశాల్లో ఆవులకు కౌ నక్లెస్ తగిలిస్తున్నారని, దీనివల్ల వాటికి వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుస్తున్నాయన్నారు. శిథిలావస్థకు చేరిన పశువుల ఆసుపత్రుల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి..

1830లో రాయడప్ప రంగారావు బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారని, దానికి 4 వేల ఎకరాల భూములు కేటాయిస్తే అవన్నీ ప్రస్తుతం ఆక్రమణకు గురయ్యాయన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గొల్లపల్లి దాడితల్లి, పాతబొబ్బిలి సరిపోలమ్మ జాతరలను రాష్ట్ర పండగలుగా ప్రకటించాలని కోరారు. ✦ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి నియోజకవర్గంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు.

విద్యార్థినులకు అభినందన

పతకాలు సాధించిన విద్యార్థినులు

గరివిడి, న్యూస్‌టుడే: ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బాలికల కుస్తీ పోటీల్లో గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు శ్రీనిధి, భార్గవి రజతం, కీర్తి, సాయి కాంస్య పతకాలు సాధించి సత్తాచాటారని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.సత్యశ్రీనివాస్ తెలిపారు. వీరిని జడ్పీటీసీ సభ్యుడు వి.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

పతకాల వీరుడికి ఘన సత్కారం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సరిపల్లి హరికృష్ణ ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన 45వ ఇండియన్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 1,500 మీటర్ల విభాగంలో బ్రాంజ్, రిలే పరుగులో వెండి పతకాలు సాధించారు. జనవరిలో ఉదయ్‌పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో వెండి పతకం దక్కించుకున్నారు. జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి బీవీఎస్ రామ్‌ప్రకాష్ శుక్రవారం ఆయనను అభినందించి, సత్కరించారు. చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎం.సాంబమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు.. రేపటి శాస్త్రవేత్తలు

న్యూస్‌టుడే– మెంటాడ, గంట్యాడ గ్రామీణం, బొండపల్లి

విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకుంటున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో పలు ప్రాజెక్టులు తయారుచేసి అబ్బురపరుస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలువురు చిన్నారుల విజయాలు తెలుసుకుందాం.

ప్లాస్టిక్ వ్యర్థాలతో వస్తువులు

ప్రాజెక్టుతో ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయిని

బొండపల్లి మండలం దేవుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.ప్రసన్నలక్ష్మి రూపొందించిన ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి అలంకరణ వస్తువుల తయారీ ప్రాజెక్టు గతేడాది డిసెంబర్‌లో మండల, జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రశంసాపత్రం లభించింది. దీంతో ప్రసన్నలక్ష్మి, ప్రాజెక్టు తయారీలో సహకరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు సుజాతకు డీఈవో మాణిక్యం నాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంటలో నీటి శాతం కొలిచే పరికరం..

పరికరం గురించి వివరిస్తున్న విద్యార్థినులు

గంట్యాడ మండలం నరవ జ్యోతిబా పులే గురుకుల పాఠశాల విద్యార్థినులు నాగవర్షిత, కోమలత, సంధ్యారాణి పంటలో నీటి శాతాన్ని కొలిచే సెన్సార్ పరికరాన్ని తయారు చేశారు. ఇది రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని, పంట ఎండిపోకుండా బోర్లు, ఇతర వనరుల ద్వారా దానంతట అదే నీరు సరఫరా చేస్తుందని చెబుతున్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ..

గైడ్ టీచర్ చంద్రరావుతో శివ

మెంటాడ మండలం పెదమేడపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థి రెడ్డి శివ తయారు చేసిన పెప్పర్ ఘోస్ట్ ప్రాజెక్టుకు దక్షిణ భారత స్థాయి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి దక్కింది. రాష్ట్రస్థాయికి ఎంపికై గతేడాది విజయవాడలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపాడు. 19వ శతాబ్దంలో జాన్ హెన్రీ పెప్పర్ రూపొందించిన దీన్ని సినిమా, నాటకాలు ఇతర కార్యక్రమాల్లో దెయ్యం గాల్లో తేలుతున్నట్లు చూపించేందుకు ఉపయోగిస్తుంటారని, ప్రస్తుతం ఎగ్జిబిషన్లలో వినియోగిస్తున్నారని శివ తెలిపాడు.

చీపురుపల్లిలో హెచ్‌పీవీ టీకాకు శ్రీకారం

సిబ్బందితో మాట్లాడుతున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, చిత్రంలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో శనివారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జి.వీరపాండియన్, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి శుక్రవారం పనులు పర్యవేక్షించారు. ఆసుపత్రిలోని కింద అంతస్తులో వ్యాక్సినేషన్, వెయిటింగ్, పరిశీలన గదులను సిద్ధం చేశారు. కమిషనర్ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. చీపురుపల్లిలోని పలు పాఠశాలల్లో చదువుతున్న పైలపేట గ్రామానికి చెందిన విద్యార్థినులకు ముఖ్యమంత్రి సమక్షంలో టీకా వేస్తారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడారు. బొబ్బిలి పురపాలక సంఘం కమిషనర్ ఎల్.రామలక్ష్మి పర్యవేక్షణలో ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేయించారు. మట్టి, చెత్తను ట్రాక్టర్లు, లారీలతో తరలించారు.

ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జి.అగ్రహారం రైతులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణం పరిధి జి.అగ్రహారంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని రైతులంతా గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం ప్లకార్డులు ప్రదర్శించారు. తరతరాలుగా సాగు చేస్తున్న వీటికి పట్టాదారు పాసుపుస్తకాలు, వన్‌బీలు లేకపోవడంతో బ్యాంకు రుణాలు పొందేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. పంట దెబ్బతింటే నష్టపరిహారం రావడంలేదన్నారు. సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. కూటమి నాయకులు రౌతు కామునాయుడు, వి.శ్రీనివాసరావు, ఆర్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

కలశాలతో బ్రహ్మకుమారీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణం పరిధి టీచర్స్ కాలనీలో బ్రహ్మకుమారీల కేంద్రం నూతన భవనాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు ప్రారంభించారు. యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కేంద్రం ఇన్‌ఛార్జి రాజేశ్వరి తెలిపారు.

సంఘ అధ్యక్షుడిగా ఎన్నిక

గుర్ల: మండల రజక సంఘం ఎన్నిక దత్తా ఎస్టేట్స్‌లో శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్.శ్రీను ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను తర్వాత ప్రకటిస్తామని ఎన్నికల నిర్వాహకుడు గణేష్ తెలిపారు. ఎయిమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.భీమారావు పాల్గొన్నారు. రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఘనంగా గొల్లపేరంటాల జాతర

చీపురుపల్లి గ్రామీణం: మండలంలోని మెట్టపల్లిలో గొల్లపేరంటాల జాతర రెండో రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలానికి చెందిన బోర వెంకటరమణ రూ.4 లక్షలతో మండపం నిర్మించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వి.రామ్మూర్తినాయుడు, సర్పంచి బి.పద్మావతి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

అణచివేత కారణంతోనే రాజీనామా

గజపతినగరం, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసిన వారిని అణచివేస్తున్నారని, ఇతర పార్టీల నుంచి తెదేపాలో చేరిన వారికే అధిక ప్రాధాన్యమిస్తున్నారని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నామని ఆసుపత్రి కమిటీ మాజీ అధ్యక్షుడు వెంకటరమణ, ఏఎంసీ మాజీ డైరెక్టరు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం గజపతినగరంలో విలేకరులతో మాట్లాడారు. బొండపల్లి మండలం రాచకిండాం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పైడిపునాయుడు తదితరులంతా రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

భాషా సాహిత్యాన్ని పరిరక్షించాలి

గజపతినగరం, న్యూస్‌టుడే: తెలుగు భాషా సాహిత్యాన్ని కాపాడుతూ.. భావితరాలకు అందించాలని డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక లయన్స్ పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి నిర్వహించిన చైతన్యభారతి సభలో పాల్గొని మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు వెంకటశ్రీరాం, గౌరవాధ్యక్షుడు కృష్ణారావు తదితరులు ఆయన్ను సత్కరించారు.

అప్రమత్తంగా ఉండాలి

బాడంగి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో, సంక్షేమ వసతిగృహాల్లో తాగునీరు కలుషితం కాకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, వార్డెన్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగోన్నతి

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ తహసీల్దారు ఎం.అరుణకుమారికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (విజిలెన్స్)గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ఆమె శుక్రవారం రిలీవ్ అయ్యారు. డిప్యూటీ తహసీల్దారు భాస్కరరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

'బొబ్బిలి ప్రాంతంలో నేరాలు పెరిగాయి'

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పరిధిలో గ్రామ కంఠం, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గతంలో బొబ్బిలి సంతతోట భూమి గ్రామ కంఠంగా ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక లేఅవుట్‌గా వేసి విక్రయించారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రెవెన్యూ అధికారులు పక్క సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని విమర్శించారు. బొబ్బిలి ప్రాంతంలో గంజాయి అధికంగా దొరుకుతోందని, దొంగతనాలు, నేరాలు విచ్చలవిడిగా పెరిగాయన్నారు.

కాలువలో పైపులు.. లీకైతే రోగాలు

రాజాం పట్టణ శివారు గోపాలపురం ప్రాంతానికి రక్షిత మంచినీటి పథకం నుంచి తాగునీరు అందించేందుకు వేసిన పైపులైనులు కాలువలో ఉన్నాయి. మురుగు మధ్యలో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. దీంతో నీరు కలుషితమై రోగాల బారిన పడే అవకాశముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులు కాలువలో లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, సమస్యను పరిష్కరిస్తామని పట్టణ జేఈ వెంకట్ తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

దారి అధ్వానం.. రాకపోకలకు నరకం

గంట్యాడ మండలం నీలావతి మీదుగా కొటారుబిల్లి వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు తేలి, అధ్వానంగా మారింది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది విజయనగరానికి సమీప మార్గం కావడంతో పరిసర గ్రామాల నుంచి ఎక్కువగా ఈ రోడ్డు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. రాళ్లు తేలడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ గాయాలపాలవుతున్నారు. విషయం పీఆర్ ఏఈ కృష్ణమూర్తి వద్ద ప్రస్తావించగా.. ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

వేర్వేరు ఘటనల్లో ఇద్దరికి గాయాలు

రామభద్రపురం, న్యూస్‌టుడే: బూసాయవలస వద్ద జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని వ్యాను ఢీకొని రామభద్రపురం గ్రామానికి చెందిన చొక్కాపు రామారావుకు గాయాలయ్యాయి. శుక్రవారం సాయంత్రం బూసాయవలస వెళ్తుండగా.. ఘటన చోటుచేసుకుంది. విజయనగరం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని రామభద్రపురం హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు. ✦ రాజాం: పట్టణానికి చెందిన గుడ్ల శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. తెలగవీధి కూడలిలో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టారు. తీవ్రంగా గాయాలయ్యాయి. కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ కొండబాబు తెలిపారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

హ్యాకథాన్ కోడింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డెంకాడ మండలం జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్ రెండో రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగింది. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. 48 గంటల హ్యాకథాన్ ఛాలెంజ్‌లో భాగంగా 35 బృందాలు కోడింగ్ పోటీల్లో పాల్గొన్నాయి. బెంగళూరుకు చెందిన టెసోల్వ్ సెమీకండక్టర్స్ సంస్థకు చెందిన తమ్మిరాజు, రామకృష్ణం నాయుడు ప్రదర్శనలను మూల్యాంకనం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ వైస్‌ఛైర్మన్ శ్రీనివాసరావు, కార్యదర్శి శివరామకృష్ణ, ప్రిన్సిపల్ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు టి.హరిబాబు, అంజిరెడ్డి, సమ్మిట్ కన్వీనర్లు జి.ప్రకాష్‌బాబు, వసంత్, విభాగాధిపతులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, డెంకాడ

శివతాండవం నృత్య ప్రదర్శన

బాలలూ.. విజ్ఞానం భళా..

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విజయనగరంలోని గురజాడ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన జరిగింది. దాదాపు 2 వేల మంది విద్యార్థులు పాల్గొని 360కి పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. - న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రిజిస్టర్లలో రహస్యాలు

న్యూస్‌టుడే పరిశీలన



• అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందే హాజరు
• కానరాని మెనూ అమలు

అంగన్‌వాడీల్లో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, పిల్లలకు విద్య, ఆహారం అందించాల్సిన కేంద్రాల్లో అన్నీ లోపాలే కనిపిస్తున్నాయి. విజయనగరం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం జరిగిన 'న్యూస్‌టుడే' పరిశీలనలో ఈ విషయం తేటతెల్లమైంది. హాజరు పట్టికలు సక్రమంగా లేకపోవడం, అమలు కాని మెనూ, కానరాని సూపర్‌వైజర్ల పర్యవేక్షణ, పలుచోట్ల కార్యకర్తలు, పిల్లలు రాకపోవడం.. తదితర సమస్యలు కనిపించాయి.

కేఎల్‌పురంలోని ఓ కేంద్రంలో రెండు నెలల నుంచి సూపర్‌వైజర్ పర్యవేక్షణే లేదు. డిసెంబరులో సంతకం కనిపిస్తోంది. ఇక్కడ 13 మంది చిన్నారులకు ముగ్గురే ఉన్నారు. ఒకరిద్దరు తప్ప.. రోజూ అందరికీ హాజరు వేస్తున్నారు. గత రెండు రోజుల్లో మాత్రం వేయలేదు. దీనికి కారణం కూడా చెప్పడం లేదు. మరో కేంద్రంలో ఈనెల 28 వరకు ముందే హాజరు వేసేశారు. - న్యూస్‌టుడే, అయ్యన్నపేట

● గాజులరేగలోని ఓ కేంద్రంలో శుక్రవారం కిచిడీ మాత్రమే వండారు. ఇక్కడ ఉదయం మునగాకు లేదా పాలకూరతో కూర, కోడి గుడ్డు, పాలు, మధ్యాహ్నం అన్నం, బీరకాయ లేదా సొరకాయ పప్పు వండాలి. ఇవేవీ కానరాలేదు. 15 మంది పిల్లలకు ముగ్గురే ఉన్నారు. సుమారు ఏడాది తరువాత పర్యవేక్షకురాలి సంతకం కనిపిస్తోంది.

ఇదీ పరిస్థితి..

జిల్లా వ్యాప్తంగా 11 ప్రాజెక్టుల పరిధిలో 2,499 కేంద్రాలున్నాయి. ఒక్క అర్బన్ ప్రాజెక్టు కిందే 317 వరకు నడుస్తున్నాయి. వీటిల్లో మూడేళ్ల లోపు పిల్లలు 9,190 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు వారు 2,956 మందికి సేవలు అందించాలి. పూర్వ ప్రాథమిక విద్యతో పాటు సోమవారం నుంచి శనివారం వరకు పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేయాలి. గాజులరేగ, సాలిపేట, యాతవీధి, కేఎల్‌పురం తదితర ప్రాంతాల్లో సక్రమంగా ఆహారం అందించడం లేదు.

పిల్లలు రాకుండానే..

ఉదయాన్నే పిల్లల హాజరును నమోదు చేసి, దాని ప్రకారం భోజనం అందించాలి. గుడ్లు, పాలను తప్పనిసరిగా ఇవ్వాలి. కానీ చాలాచోట్ల ఒకరిద్దరే కనిపిస్తున్నారు. పూర్తిస్థాయిలో రాకపోయినా కొన్ని కేంద్రాల్లో అందరికీ హాజరు వేసేశారు. మరికొన్నిచోట్ల రెండు రోజులుగా వేయడం లేదు. ప్రతినెలా ఐసీడీఎస్ పర్యవేక్షకులు పరిశీలించి, సంతకం చేయాలి. కొందరు రెండు, మూడు నెలలకోసారి వెళ్తుండగా.. మరికొందరు ఏడాదికోసారి సంతకం చేస్తున్నారు. పలువురు కార్యకర్తలు రికార్డులన్నీ మాయం చేశారు.

భోజనమెక్కడ..

శుక్రవారం కావడంతో పాలు, గుడ్లతో పాటు కూరగాయల భోజనం, మునగాకు కూర పెట్టాలి. చాలాచోట్ల కిచిడీ, పొడి అన్నమే కనిపించాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలను తెరిచే ఉంచాలి. పరిశీలనలో దాదాపు అన్ని కేంద్రాలూ మధ్యాహ్నానికే మూతపడ్డాయి. మధ్యాహ్నం 3 గంటలకు మరిగించిన పాలు ఇవ్వాలి. చిన్నారులు లేకుండా ఎవరికి ఇస్తున్నారో తెలియడం లేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని పీడీ బాలామణి తెలిపారు.

కోటమ్మ సిరిమాను తరలింపు

సీతారాంపురంలో సిరిమానుకు పూజలు

వేపాడ, ఎస్.కోట, న్యూస్‌టుడే: వేపాడ మండలం కొండగంగుబూడి పంచాయతీలోని సీతారాంపురం నుంచి శృంగవరపుకోట మండలంలోని కొట్టాం గ్రామానికి కోటమ్మ సిరిమానును భక్తిశ్రద్ధలతో తరలించారు. మార్చి 9, 10, 11వ తేదీల్లో నిర్వహించనున్న ఉత్సవానికి అవసరమైన మానును సీతారాంపురంలోని ఎ.ఈశ్వరరావు కల్లంలో గుర్తించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలు, కోలాటం, తప్పెటగుళ్ల సందడితో ఊరేగింపుగా తీసుకెళ్లారు. జగదీశ్వరరావు, సత్యనారాయణ, కన్నబాబు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని డిమాండు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న హరిత రాయబారులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లోని కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీలు హరిత రాయబారులకు రూ.21 వేల వేతనం ఇవ్వాలని, బకాయిలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. గత ఏడేళ్లుగా వేతనాలు పెంచలేదని, పేద కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని, న్యాయం చేయాలని కోరారు.

డాక్యుమెంటు పోయినది

శ్రీకాకుళం నుంచి బస్‌లో విజయనగరం వస్తుండగా నా యొక్క డాక్యుమెంట్స్ బస్ దిగినప్పుడు మరిచిపోయాను. డాక్యుమెంట్ మళ్లీ తిరిగి చూసేటప్పటికి నా బ్యాగు కనబడలేదు. అందులో నా యొక్క డాక్యుమెంట్స్ పోయినవి. నెం. 3713/2001, 1464/1990. ఎవరికైనా దొరికినచో తిరిగి మాకు ఇచ్చిన వాళ్లకి తగిన పారితోషకం ఇవ్వబడును.

Cont: ఇయిపు గణేష్‌సాయి
పూల్‌బాగ్ రోడ్, విజయనగరం
సెల్: 70139 48051

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

'ప్రజా వ్యతిరేక విధానాలు తగవు'

మయూరి కూడలి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని సీపీఐ(ఎంఎల్) పొలిట్‌బ్యూరో సభ్యుడు శంకర్ డిమాండు చేశారు. శుక్రవారం విజయనగరంలో పైడిరాజమ్మ సామాజిక భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భాజపా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఉపాధి పథకం పేరు మార్చడం దారుణమన్నారు. నాయకులు వాసుదేవరావు, బి.శంకరరావు, అప్పలరాజు, సన్యాసిరావు, సత్యారావు పాల్గొన్నారు.

పబ్లికేషన్

మహారాజశ్రీ విజయనగరం అదనపు జిల్లా జడ్జి మరియు ఎస్.సి. & ఎస్.టి. కోర్టు వారి దివ్యసముఖమునకు.
E.P.No. 72/2025 IN P.L.C. No. 10/2021
బిట్వీన్ :
పోతిపిరెడ్డి సన్యాసిరావు (మృతి) మరియు ఇతరులు ...డి.హెచ్.ఆర్లు
ఎండ్:
బుడ్డేపు భవాని ...జె.డి.ఆర్.
టూ
జె.డి.ఆర్.
బుడ్డేపు భవాని, భర్త: ముప్పిడి వెంకట జగన్నాధరావు, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, హిందువు, వృత్తి: విశ్రాంత ఉపాధ్యాయురాలు, నివాసం: సాలిపేట, విజయనగరం.
పై నంబరు అమలులో అందులో జె.డి.ఆర్.పై అమలు దాఖలు చేసియున్నాము. సదరు అమలులో అందులో జె.డి.ఆర్.కు వాయిదా తేది. 02-03-2026కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
పై అర్డరు గార లలిత
డి.హెచ్.ఆర్లు తరఫు అడ్వకేట్
విజయనగరం, సెల్: 8522816982

సాగు భూములు తీసుకోవద్దు

భోగాపురంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులు

భోగాపురం: అభివృద్ధి పేరుతో సాగు భూములను తీసుకోవడం అన్యాయమని భోగాపురం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రాంతీయ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూముల్లో రైతు సంఘం నాయకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న పొలాలను తీసుకుంటే ఉపాధి కోల్పోతామన్నారు. స్పందించకుంటే పోరు ఉద్ధృతం చేస్తామన్నారు. సుబ్రహ్మణ్యం, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: అఖిలభారత యాదవ మహాసభ విజయనగరం శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక కోరాడవీధిలోని కార్యాలయంలో శుక్రవారం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా జి.వెంకటరావు, కార్యదర్శిగా పడగల బంగార్రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరావు యాదవ్ ప్రకటించారు. కోశాధికారిగా కిలన శ్రీనివాసరావు, ఇతర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

సంగీతానికి ప్రాధాన్యం ఇవ్వాలి

కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు సంగీత, సాహిత్య రంగాలకు ప్రాధాన్యమివ్వాలని విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్రోతు నరసింగరావు అన్నారు. శుక్రవారం నగరంలోని కొత్తాగ్రహారంలో పువ్వాడ అంజమ్మ మెమోరియల్ సంగీత నృత్య కళాశాలను ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు పువ్వాడ మధు, ఈశ్వర్ కౌశిక్, రాధమ్మ, కట్టమూరి చంద్రశేఖరం, రొంగలి పోతన్న పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

విజయనగరం గ్రామీణం, కొత్తవలస: విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు జోగినాయుడు నిరసన తెలిపారు. శుక్రవారం పలు డిమాండ్లపై పాతతాలుకా కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మార్చి 10న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు నారాయణరావు, నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు. ● కొత్తవలస తహసీల్దారు కార్యాలయం ముందు ఏపీటీఎఫ్ నాయకులు ధర్నా చేశారు.

విజయనగరంలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

కల్యాణం.. కమనీయం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అశ్వాల దౌడు.. వీక్షకుల హోరు

ఎల్.కోట: తలారి గ్రామంలో అగ్నిమాంబ తీర్థం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గుర్రాల పరుగు పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 13 అశ్వాలు పాల్గొన్నాయి. అలమండకు చెందిన బెల్లాన గుర్రం విజేతగా నిలిచింది. వీక్షి(తలారి) ద్వితీయ, ముదుగు(అంధపాలెం) తృతీయ స్థానం సాధించాయి. యజమానులు బహుమతులు అందజేశారు. ● వందులూరులో యర్రయ్యమ్మ తీర్థం ఘనంగా నిర్వహించారు.

పోటీలో పరుగు తీస్తున్న గుర్రం

3 నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు

కంటోన్మెంట్, కొత్తవలస: ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రమైన శ్రీక్షేత్రంలో కొలువైవున్న అష్టలక్ష్మి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మార్చి 3 నుంచి 6 వరకు సుదర్శన నారసింహస్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ తెలిపారు. శుక్రవారం ఆహ్వాన ప్రతు...

ప్రచారంలో పాల్గొన్న యశస్వి, అవనాపు, జమ్ము శ్రీను తదితరులు

సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి

అయ్యన్నపేట, ఎస్.కోట: జనసేన పార్టీ ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్పందన వస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.యశస్వి అన్నారు. నగరంలోని ఆర్టీసీ సముదాయం, వివిధ కూడళ్లలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ క్రతువులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. అవనాపు విక్రమ్, జమ్ము శ్రీను, రౌతు సతీష్, మజ్జి శివశంకర్ పాల్గొన్నారు. ● ఎస్.కోట పట్టణంలోని దేవీగుడి కూడలిలో జనసేన పట్టణ అధ్యక్షుడు కృష్ణబాబు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గం ఇన్‌ఛార్జి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు.

ఒకే రోజు.. ఒకే ఊరు.. నలుగురికి బ్యాంకు ఉద్యోగాలు

ఎం.కృష్ణారావు, టి.హేమకుమారి, టి.డోనా, కె.ప్రవళ్లిక

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటకు చెందిన మన్యపురి కృష్ణారావు, తుమ్ము హేమకుమారి, తాలాడ డోనా ఎస్‌బీఐ బ్యాంకు క్లర్క్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శుక్రవారం ఫలితాలు విడుదలయ్యాయి. వీరిలో కృష్ణారావు ఇటీవల ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగ విరమణ చేశారు. ముగ్గురికి ఒకేసారి ఉద్యోగాలు రావడంపై గ్రామ పెద్దలు, యువత అభినందించారు. గ్రామానికి చెందిన కాళ్ల ప్రవళ్లిక బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర పీవోగా, ఎస్‌బీఐ బ్యాంకు క్లర్క్‌గా ఎంపికైంది.

సంక్షిప్త సమాచారం

నేటినుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

బాబామెట్ట: డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి మాస్టర్స్(వెటరన్) బ్యాడ్మింటన్ పోటీలు (క్వాలిఫైయింగ్ రౌండ్లు) శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు, మహిళలు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తలపడనున్నట్లు నిర్వాహక కార్యదర్శి సురేష్ తెలిపారు.

కార్పొరేషన్లు ప్రకటించాలి

మయూరి కూడలి: యాత, శ్రీశయన, ఈడిగ తదితర కులాలకు సంబంధించిన కార్పొరేషన్లు ప్రకటించాలని కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు డిమాండు చేశారు. విజయనగరం అమర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

పేద విద్యార్థులకు అండ



మయూరి కూడలి: పేద విద్యార్థులకు కె.ఎస్.తిలక్ ఫౌండేషన్, కిండిలా లైఫ్ ఛారిటబుల్ ట్రస్టు అండగా నిలుస్తున్నాయని ఫౌండేషన్ అధ్యక్షుడు నాలుగెస్సుల రాజు, కార్యదర్శి సాయిబాబా పేర్కొన్నారు. నగరంలోని కార్యాలయంలో పలువురికి రూ.40 వేల విలువైన చెక్కులు అందించారు.

కాలుష్యం నుంచి కాపాడండి

ఎల్.కోట: మండలంలోని రెల్లిగైరమ్మపేట పంచాయతీ పరిధిలో ఉన్న పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో అనారోగ్యం బారిన పడుతున్నామని కార్మికులు, రెల్లిగైరమ్మపేట గ్రామస్థులు కార్మాగారం గేటు వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. వాహనాలు, కార్మికులు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. యాజమాన్యం సమాచారంతో ఏఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో అక్కడి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. అనంతరం కార్మికులు యాజమాన్యంతో చర్చించారు. కర్మాగార డీజీఎం (హెచ్ఆర్) హేమంతకుమార్ మాట్లాడుతూ పరిష్కరిస్తామనడంతో విరమించారన్నారు.

నిర్మాణం ప్రారంభం

కొత్తవలస, జామి: కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు రూ.50 వేలతో రెండు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే లలితకుమారి చెప్పారు. ఛైర్మన్ మల్లునాయుడు అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో మాట్లాడారు. త్రైమాసిక ఆదాయ, వ్యయాలను ఆమోదించారు. * జామి మండలంలోని తానవరం - విజినిగిరి గ్రామాల మధ్య గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

భూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

వేపాడ: బక్కునాయుడుపేట పీఎంశ్రీ అంబేడ్కర్ గురుకులం, ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పీడీ వై.అనురాధ భూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.



సకాలంలో వ్యర్థాలను తొలగించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనరు బాలస్వామి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరపాలిక పరిధిలో సకాలంలో వ్యర్థాలను తొలగించాలని కమిషనరు కె.బాలస్వామి సూచించారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గూడ్స్‌షెడ్ ప్రాంతంలో మురుగునీరు పొంగి రోడ్డుపైకి రావడాన్ని గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాలకు వెళ్లి కుళాయిలను తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదానం చేస్తున్న యువత

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రపంచ ఎన్జీవో దినోత్సవం సందర్భంగా నగరంలోని అయ్యన్నపేట కూడలిలోని మదర్ థెరెసా కిడ్స్ పాఠశాలలో మదర్ థెరెసా సేవా సంఘం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించింది. దీనికి యువత నుంచి విశేష స్పందన లభించిందని సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌పట్నాయక్ అన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడు త్యాడ వేణుగోపాలం, ఎస్కే డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్వీఎన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మార్వాడీల ర్యాలీ

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం మార్వాడీలు నగరంలో శుక్రవారం జెండా పండగ నిర్వహించారు. ఏటా ఫాల్గున శుద్ధ ఏకాదశి రోజున రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన కాటూ బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమంలో నగరంలోని మార్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బాబా నామస్మరణతో కొత్తాగ్రహారం పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి పూల్‌బాగ్ రోడ్డులోని రాజారాం భవనం వరకు ర్యాలీగా వెళ్లారు.

అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

జామి: విజినిగిరిలో అపరాల కొనుగోలు కేంద్రాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కె.బంగార్రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం దొరకాలంటే ముందు రైతును ఆదుకోవాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా వీటిని సమర్థంగా నిర్వహిస్తామన్నారు. కనీస మద్దతు ధర క్వింటా మినుములకు రూ.7,800, పెసరకు రూ.8,768గా నిర్ణయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరంగా ఉంచేందుకు సైకాలజిస్టు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

మీ సేతులోనే ఉంది.. సారథి!

భీమవరం మండలం గొల్లవానితిప్ప, రామాయణపురం మధ్య యనమదుర్రుపై వంతెన నిర్మించారు. దానికి ఇరువైపులా అప్రోచ్‌లు వేయలేదు. దీంతో గతంలో స్థానికులు వంతెనపై నుంచి రాకపోకలు సాగించేందుకు మట్టి పోసుకున్నారు. కొండలా ఉన్న వంతెన ఎక్కాలంటే ప్రాణం మీదకు వస్తుందని, అధికారులు త్వరగా అప్రోచ్‌లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, భీమవరం

లోగుట్టు.. నాణ్యత తీసిగట్టు..!

పాలకొల్లు, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం వచ్చాక వశిష్ఠ గోదావరి ఏటిగట్టు పటిష్ఠీకరణ, అభివృద్ధిపై దృష్టి సారించింది. ఆచంట మండలం సరిహద్దు కేవీపాలెం నుంచి యలమంచిలి మండలం బాడవ వరకు మూడు భాగాలుగా పనులు విభజించి రూ.8 కోట్ల చొప్పున నిధులు మంజూరుచేసింది. మొదటి భాగంలో పనులు పూర్తవ్వగా మిగిలిన చోట్ల ప్రస్తుతం కొనసాగుతున్నాయి. దీనిలో కొన్ని చోట్ల నాణ్యత ప్రమాణాలు లోపించాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అబ్బిరాజుపాలెం వద్ద ఎగుడు దిగుడు

➡ యలమంచిలి మండలం గంగడపాలెం పరిధిలో బ్యాంకు కెనాల్‌లోకి జారిపోతున్న కరకట్ట మట్టి ఇది. దిగువ భాగంలో వెడల్పు చేయకుండా పైనుంచి కింది వరకు ఒకే వరుసలో మట్టి పోయడమే దీనికి కారణం. దీంతో బ్యాంకు కెనాల్ మళ్లీ పూడిపోయే పరిస్థితి ఏర్పడింది. మట్టిని వ్యర్థాలు తొలగించకుండా యథాతథంగా తీసుకొచ్చి పోస్తున్నారు.

కరకట్ట పనుల్లో కరవైన పర్యవేక్షణ

మట్టి నిండా వ్యర్థాలే ఏటిగట్టు పనుల్లో వినియోగించే మట్టి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అనుమతులు ఇచ్చిన మట్టిని మాత్రమే తీసుకొచ్చి దానిలో వ్యర్థాలు చెట్ల వేళ్లు పూర్తిగా తొలగించాక ఉపయోగించాలి. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో గంగడపాలెం వద్ద పరిశీలిస్తే మట్టి నిండా వ్యర్థాలే కనిపిస్తున్నాయి.

తక్కువ వెడల్పుతో.. కరకట్టను పరిశీలిస్తే కొంత మేర విశాలంగా, మరికొంత భాగం తక్కువ వెడల్పుతో కనిపిస్తోంది. అన్ని చోట్లా ఎగుడు దిగుడుగా పనులు చేస్తుండటంతో మన్నికపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. మట్టి లభ్యత తక్కువగా ఉన్నందున సమీప ఏటిగట్టుకు లోపల లభించేది ఉపయోగిస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం. వేసవి వరకు వేచి చూసైనా నాణ్యతతో పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏటిగట్టు పర్యవేక్షణాధికారి పవన్ స్పందిస్తూ పనులను పరిశీలించి లోపాలు నివారిస్తామన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (28 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (1 మార్చి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 28829 & 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

కత్తులతో పరుగెత్తించి.. ప్రత్యర్థులను హడలెత్తించి!

భీమవరంలో భగ్గుమన్న పాతకక్షలు

కారుతో ఢీకొట్టి హత్యాయత్నం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

ఎక్కడ: భీమవరం
ప్రాంతం: రెండో పట్టణంలోని శ్రీరామపురం. బీఎస్ఎన్ఎల్ కార్యాలయాల ప్రాంతం.
సమయం: శుక్రవారం ఉదయం 10.30-10.40
ఏం జరిగింది: హత్యాయత్నం

పచ్చని పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో పాతకక్షలు భగ్గుమన్నాయి. రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో, నిత్యం రద్దీగా ఉండే రహదారిపై జరిగిన హత్యాయత్నం ఒక్కసారిగా ఉలికిపడేలా చేసింది. ప్రత్యర్థులను చంపడానికి కత్తులతో పరుగులు తీస్తుంటే ఏం జరుగుతుందోనని అంతా భయపడ్డారు.

భీమవరం పట్టణానికి చెందిన రౌతుల రఘుతో పాటు మరో ఇద్దరు న్యాయస్థానం వాయిదాకు శుక్రవారం వచ్చారు. కోర్టు నుంచి బయటకు వచ్చి మంచినీళ్లు తాగుతుండగా రఘు కోసం ఓ కారులో కొందరు వచ్చి ఆగారు. అంతలోనే మరో కారులో వేగంగా దూసుకొచ్చిన అయిదుగురు ఆగి ఉన్న కారును ఢీకొట్టారు. అప్పటికే అప్రమత్తమైన రఘుతో పాటు మరో ఇద్దరు ప్రాణభయంతో పరుగులు తీశారు. వాళ్లను ముఖానికి మాస్కులు ధరించిన మరో అయిదుగురు కత్తులతో వెంబడించారు. ఇదంతా క్షణాల్లో సినీఫక్కీలో జరిగింది.

ప్రాణాలతో బయటపడిన వారితో మాట్లాడుతున్న డీఎస్పీ, సీఐలు

ఈ విషయం పోలీసులకు తెలియడంతో డీఎస్పీ రఘువీర్‌విష్ణు, సీఐ జి.కాళీచరణ్, ఎస్సై, సిబ్బంది సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. హత్యాయత్నం నుంచి తప్పించుకున్న రఘు బృందం వారిని ఆశ్రయించింది. సీసీ కెమెరాల ఫుటేజీ, చరవాణి లొకేషన్ ఆధారంగా పోలీసులు దాడికి పాల్పడిన బృందాన్ని వెంబడించారు. రాత్రి ఓ రౌడీషీటరు, మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఆధిపత్య పోరు పట్టణంలో పాత కక్షల నేపథ్యం.. రౌడీషీటర్ల మధ్య ఆధిపత్య పోరు కొన్నేళ్లుగా కొనసాగుతోంది. పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్‌కు, న్యాయస్థానంలో వాయిదాలకు వచ్చినప్పుడు పగబట్టిన వారిని హత్య చేయడానికి ముఠాలు వల పన్నుతున్నట్లు గతం నుంచి ఇప్పటి వరకు చోటుచేసుకున్న ఘటనలను బట్టి తెలుస్తోంది. ఓ ముఠా మరో ముఠాను మట్టుబెట్టాలని.. గతంలో హత్య చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకునేందుకు వెంటాడుతున్నారు. కొన్నేళ్ల కిందట బీసీ కాలనీలో రౌతుల రఘు సోదరుడు ఏసును హత్య చేశారు. ఆ తర్వాత కాలంలో గొల్లవానితిప్పరోడ్డులో బెవర విజయ్ హత్యకు గురయ్యాడు. ఈ హత్యలకు ప్రతీకారం ఓ కారణం కావడంతో రౌడీషీటర్లను సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో చురుగ్గా పనిచేస్తారన్నారు. వీఆర్వో, వీఆర్ఏలకు భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాలను ఉద్యోగులు వినియోగించుకోవాలన్నారు. జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో ఎం.శివన్నారాయణరెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వేలో జాప్యం

79 మంది ఉద్యోగులకు మెమోలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 79 మంది సర్వే గ్రామ సచివాలయ ఉద్యోగులకు అధికారులు మెమోలు జారీ చేశారు. ఏకీకృత సర్వేలో వెనుకబాటుకు.. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు, కారణాలు తెలియజేయాలంటూ వాటిలో పేర్కొన్నారు. వారి నుంచి అందే సమాధానాలు, కారణాలను పరిశీలించాక తదుపరి చర్యలు తీసుకుంటామని సచివాలయాల జిల్లా అధికారి వై.దోసిరెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఆకివీడు నగర పంచాయతీలో సిబ్బంది కొరతతో సర్వే పూర్తికాలేదని, అక్కడ అదనపు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

అప్పనంగా కొట్టేశారు.. అంతస్తులు కట్టేశారు

పేదల కాలనీల్లో అక్రమాల తంతు ఇదీ

ఈనాడు డిజిటల్, భీమవరం, తాడేపల్లిగూడెం నిట్, మార్టేరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో అందినకాడికి దోచుకుంది. ఆపై అనర్హులైన ఆ పార్టీ వారికి కట్టబెట్టింది. దీనిపై ఫిర్యాదులు రావడంతో కూటమి ప్రభుత్వం సర్వే చేపట్టింది. అప్పటి పాలనలో పనిచేసిన కొందరు అధికారులు, సిబ్బందే సర్వే చేపట్టడం, అనర్హులున్నా వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో కాలనీ

తాడేపల్లిగూడెం మండలంలోని 25 లేఅవుట్లలో 1625, పెంటపాడు మండలంలో 26 లేఅవుట్లలో 1357, భీమవరం మండలంలోని 19 లేఅవుట్లలో 627, వీరవాసరంలోని 29 లేఅవుట్లలో 871 ఇళ్లను కేటాయించారు. అప్పటికే పలువురికి స్థలాలు, ఇళ్లు ఉన్నా ఇచ్చేశారు. పెనుమంట్ర మండలం మార్టేరు (జగన్నాథపురం) లేఅవుట్‌లో 362 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అక్కడ రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు తీసుకుని ఇచ్చారు. ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి విచారణకు ఆదేశించగా కొందరు ఉద్యోగులు గత ప్రభుత్వ పెద్దలకు వత్తాసు పలుకుతూ విచారణ నీరుగార్చారు.

పారదర్శకత లేదు.. జిల్లాలో సుమారు 68 వేల ఇళ్లు మంజూరు చేశారు. వాటిపై ఫిర్యాదులు రావడంతో గ్రామాల వారీగా ఆర్ఐ, సర్వేయర్, వీఆర్వోలతో బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేయించారు. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులనే ఉద్దేశంతో ఒకే ఇంట్లో ఇద్దరికి కూడా ఇళ్లను కట్టబెట్టారు. మరికొందరు అనధికారికంగా కొనుగోలు చేసి, రెండు మూడు అంతస్తులు నిర్మించుకున్నారు. అనర్హులు వేలల్లో ఉంటే వందల సంఖ్యలో ఉన్నట్లు తేల్చారు. వారికి నోటీసులిచ్చి రద్దు చేస్తామని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

బురిడీ కొట్టించారు: గతంలో పనిచేసిన వారే చాలా వరకు ఆయా గ్రామాల్లో సర్వే చేపట్టడంతో స్థలాలు కొనుగోలు చేసిన వ్యక్తికి పరిశీలనకు వస్తున్నామనే సమాచారాన్ని ముందుగానే చేరవేశారనే ఆరోపణలున్నాయి. దీంతో పట్టా పొందిన లబ్ధిదారుడిని పిలిపించి అనుభవంలో ఉన్నది తానేనని చెప్పించి బురిడీ కొట్టించారు.

- అప్పటి లేఅవుట్లు - 625
- మంజూరైన ఇళ్లు - 68,940
- అనర్హులుగా గుర్తించింది - సుమారు 1450

బలుసులమ్మ జాతర.. భక్తజనం మురిసేలా..

ముమ్మరంగా ఏర్పాట్లు

అమ్మవారు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలో వచ్చే నెల 12 నుంచి 22 వరకు నిర్వహించనున్న బలుసులమ్మ జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పట్టణం నలువైపులా ఐదు స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. ఎస్వీఆర్ కూడలి నుంచి జయలక్ష్మి థియేటర్ వరకు, తణుకు-ఏలూరు రోడ్డులో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి గమిని ఫంక్షన్ హాల్ వరకు విద్యుత్తు దీపాలతో అలంకరిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీరంగం రామాంజనేయులు (అంజి) తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమ్మవారి విగ్రహానికి రంగులు వేస్తున్న నేపథ్యంలో దర్శనాలు నిలిపివేశామని, ప్రస్తుతం ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తూ దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 5 నుంచి అమ్మవారి మూలవిరాట్‌ను దర్శించుకోవచ్చని చెప్పారు.

- ✦ పట్టణంలో స్వాగత ద్వారాలు, విద్యుత్తు దీపాల అలంకరణకు సుమారు రూ.90 లక్షలు ఖర్చు చేస్తున్నారు.
- ✦ అమ్మవారి ఆలయం పక్కన ఉన్న స్థలంలో యాగశాల నిర్మిస్తున్నారు. రోజూ సుమారు వెయ్యి మంది కూర్చొని సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
- ✦ ఈ జాతర కోసం ప్రజల నుంచి ఇంత వరకూ సుమారు రూ.36 లక్షల విరాళాలు సమకూరాయి.
- ✦ పట్టణంలో అన్ని చోట్లా సుమారు 500 మంది వాలంటీర్లు భక్తులకు సేవలందిస్తారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నయన మనోహరం.. మదనగోపాలుడి రథోత్సవం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : బల్లిపాడు మదనగోపాలస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అరచేతిలో డిజిటల్ లైబ్రరీ

పుస్తక ప్రియులకు ఎన్‌డీఎల్ఐ యాప్

పాలకోడేరు, భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే

గ్రంథాలయాల్లో మీకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ లభించడం లేదా... దానికి ఎందుకు చింత. చరవాణి, ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్ అందుబాటులో ఉంటే చాలు పుస్తక ప్రపంచం అంతా మీ వద్దకే వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల డిజిటల్ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ లైబ్రరీలో ఉండే వేలాది పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన వాటిని డిజిటల్ రూపంలోకి మార్చి ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయం, ఎన్‌డీఎల్ఐ యాప్‌ను ఆవిష్కరించింది.

పాఠశాల, కళాశాల స్థాయి నుంచి ఇంజినీరింగ్, న్యాయ, వైద్య విద్య, సివిల్స్ కోర్సులు, నైపుణ్యం, పరిశోధన తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు, సమగ్ర సమాచారాన్ని డిజిటల్ లైబ్రరీలో సంక్షిప్తం చేశారు. అంతే కాకుండా దేశంలో వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్న విషయ నిపుణుల వీడియో పాఠాలు కూడా వీక్షించవచ్చు. సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు, ఇతిహాసం, రామాయణం, మహాభారతం వంటి గ్రంథాలను కూడా ఇట్టే చదివేయవచ్చు. అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో అందుబాటులో ఉంచారు.

ఇలా చూడండి..

డెస్క్‌టాప్ వినియోగించే పాఠకులు, వీక్షకులు ఎన్‌డీఎల్.ఐఐటీకేజీపీ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే పలు అంశాలు కనిపిస్తాయి. ముందుగా భాషను ఎంపిక చేసుకుని అనంతరం కావాల్సిన అంశంపై క్లిక్ చేసి చదువుకోవచ్చు. ఆయా అంశాలను డౌన్‌లోడ్ చేసుకుని కంప్యూటర్‌లో సేవ్ చేసుకోవచ్చు. ఇదే విధంగా ప్లేస్టోర్‌లో నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైప్ చేసి చరవాణిలో యాప్‌ను నిక్షిప్తం చేసుకోవచ్చు. చరవాణి నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకుని డిజిటల్ లైబ్రరీని వినియోగించుకోవచ్చు.

పిల్లలపై ముద్దు.. దాటుతోంది హద్దు

తల్లిదండ్రులూ గారాబం చేయొద్దు

ఈనాడు డిజిటల్, భీమవరం, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపకూడదనే నిబంధనలు ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తెలిసీ తెలియని వయసు.. వేగంగా వెళ్లాలనే ఉత్సాహంతో ప్రమాదాలకు కారణమవుతున్నారు. వారిలో కొందరు మృత్యువాత పడుతుండగా మరికొందరు క్షతగాత్రులవుతున్నారు.

☛ పెంటపాడు గోయెంకా డిగ్రీ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న విద్యార్థులు వీరు. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. గతేడాది పరీక్షలు రాసి వెళ్తుండగా ఇద్దరు విద్యార్థులు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు.

ఇటీవల నరసాపురం పట్టణంలో ఒక మైనర్ ద్విచక్ర వాహనం నడుపుతూ స్కూలు నుంచి సైకిల్‌పై ఇంటికెళ్తున్న విద్యార్థినిని ఢీకొనడంతో చెయ్యి విరిగింది. ఎక్కడో ఓ చోట ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నా కొందరు తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తల్లిదండ్రుల అతి గారాబం, ఏడడిగినా ఇవ్వాలనే ఆలోచనతో ద్విచక్ర వాహనాలను వారి చేతుల్లో పెడుతున్నారు. దీంతో డ్రైవింగ్ విన్యాసాలు, స్నేహితులతో పోటీలు, తెలిసీతెలియని తనంతో అతివేగంతో వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు.

పరీక్షల సమయంలో: సాధారణ రోజుల్లో ఎలాగున్నా పరీక్షల సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గతేడాది పాలకొల్లుకు చెందిన పదో తరగతి విద్యార్థులు ముగ్గురు ఒకే ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. నరసాపురంలోనూ ఇద్దరు ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి వస్తుండగా ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక పడిపోయారు. ఇంటర్ పరీక్షల ముగిసిన ఆఖరిరోజు ముగ్గురు విద్యార్థులు ఒక ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తుండగా భీమవరం బైపాస్ రోడ్డులో వేగ నియంత్రికల వద్ద వాహనం అదుపు తప్పి పడిపోయారు. వారికి అదృష్టవశాత్తూ ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

నిబంధనలు ఇవీ మోటారు వాహనాల చట్టం ప్రకారం 16 ఏళ్ల లోపు ఉన్నవారు ఏ వాహనాలనూ నడపకూడదు. 16 ఏళ్లు నిండిన వారు గేర్లు లేని వాటిని, 18 ఏళ్లు పూర్తయిన వారు రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనాలను లైసెన్స్ పొందిన అనంతరమే నడపాలి. ఇలా కాకుండా చేస్తే ఎవరైనా శిక్షార్హులవుతారు. మైనర్లకు వాహనం ఇచ్చిన యజమానిపైనా కేసు నమోదు చేస్తారు.

✪ గతేడాది ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన మైనర్ల డ్రైవింగ్ సంఖ్య - 95

పదవీవిరమణ శుభాకాంక్షలు

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో వివిధ హోదాలలో ఉత్తమ సేవలందించి, అందరి మన్ననలు పొంది, నేడు (28-02-2026) పదవీ విరమణ చేయుచున్న శ్రీ గాలిపల్లి శ్రీనివాసరావు గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ... వారి భావిజీవితం కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ...

శ్రీ గాలిపల్లి శ్రీనివాసరావు - శ్రీమతి [illegible] గారు
పర్యవేక్షకులు
O/o కార్యనిర్వాహక ఇంజనీర్ పంచాయతీరాజ్ డివిజన్, భీమవరం

కుమారుడు: G.మహేష్, B.Tech Civil - కోడలు: శ్రీమతి జాహ్నవి, B.Tech CSE
కుమార్తె: A.తేజస్వి, B.Tech EEE - అల్లుడు: A.గోపీరామ్, M.Tech Civil
మనుమరాలు: తేవిషి నివేదిత, మనుమడు: శ్రీ ముకుంద అగస్త్యన్

అమృతమూర్తికి అశ్రునివాళి



మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి, చినతాడేపల్లి గ్రామ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటాయి. శివైక్యం పొందిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ పిచ్చికల రాజారావు గారు
సర్పంచ్, చినతాడేపల్లి
జననం: 29-12-1955 మరణం: 18-02-2026

భార్య: పిచ్చికల సూర్యప్రభ

కుమారుడు: పిచ్చికల నాగవెంకట శ్రీనివాస్ B.E. (Civil), P.G.D.C (Highways) కోడలు: తారాదేవి, B.C.A.
మనుమరాలు: పిచ్చికల శ్రేష్ఠ మనువడు: పిచ్చికల శ్రేయష్
పెద్ద కుమార్తె: B.S. మాణిక్యాంబ అల్లుడు: B.S. శ్రీనివాసరావు, B.E (Civil), AMIE, LLB Advocate, దావణగెరె, కర్ణాటక
మనువడు: B.S. ప్రశాంత్, LLB, LLM, Ph.D Advocate, దావణగెరె, కర్ణాటక - Dr.కీర్తి ప్రశాంత్ ENT Surgeon
మనువరాలు: Advocate B.S. రమ్యగాయత్రి, LLB, LLM, Ph.D,
చిన్నకుమార్తె: కొమ్మిన శ్వేత అల్లుడు: కొమ్మిన రామకృష్ణ (రాము) Ex. LSCS Chairman, కొవ్వలి
మనుమరాండ్రు: కొమ్మిన లోహిత, కొమ్మిన వైష్ణిత

పెద్దకార్యం: ది.02-03-2026 సోమవారం తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును. సెల్: 94946 67999, 94945 66666, 99484 43175

(c) eenadu

వేదికపై సినీ నటుడు ప్రియదర్శి, ప్రసాద్, కిరణ్‌కుమార్, వేణురామకృష్ణ తదితరులు

ఉత్సాహంగా అన్వేషణ టెక్ ఫెస్ట్

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: శశి ఇంజినీరింగ్ కళాశాలలో 2026 అన్వేషణ టెక్ ఫెస్ట్ శుక్రవారం ఉత్సాహభరితంగా సాగింది. రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాలను జేఎన్‌టీయూకే ఉపకులపతి, ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి టెక్‌ఫెస్ట్‌లు దోహద పడతాయన్నారు. మరో ముఖ్య అతిథి, సినీ నటుడు పులికొండ ప్రియదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ లక్ష్యం ఉండాలన్నారు. తనదైన శైలిలో సందడి చేశారు. ఇంకో ముఖ్య అతిథి లలిత జ్యూయలర్స్ ఛైర్మన్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ డబ్బులు ఎవరికీ ఊరికే రావని మీరు కష్టపడి సంపాదవైపు వెళ్లి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. మీరు ఎంచుకున్న లక్ష్యమే మిమ్మల్ని ముందుకు తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. శశి విద్యా సంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి వేణురామకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర, డైరెక్టర్ బూరుగుపల్లి రాధారాణి, కార్యదర్శి, కరస్పాండెంట్ మేకా క్రాంతి సద, ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విద్యార్థులు.. భావి శాస్త్రవేత్తలు

ప్రయోగాత్మక ఆలోచనల్లో మెరికలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థుల ఆలోచనలు ఉంటున్నాయి. ఆలోచనలను వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఆవిష్కృతం చేయగా ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరాయి. శనివారం సైన్సు దినోత్సవం సందర్భంగా వారి గురించి స్ఫూర్తిదాయక కథనం.

ఎడారిలో మంచుతో నీటిని సాంద్రీకరించడం

● రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంత ప్రజల మంచినీటి అవసరాలను తీర్చడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ● వీరవాసరం మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఫ్లస్‌లో 9వ తరగతి విద్యార్థులు ఎం.వినాయక భాస్కర్, ఎన్.లక్ష్మణ శ్రీసాయికుమార్ ఈ ప్రాజెక్టును రూపొందించారు. ● సౌత్ ఇండియన్ సైన్సు ఫెయిర్‌కు, జాతీయ స్థాయిలో జరగనున్న రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది.

బహుమతులు అందుకుంటున్న రాయకుదురు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

పరావలయంతో అద్భుతాలు

● నిత్య జీవితంలో పరావలయం ఆకృతి వలన జరిగే లాభాలను తెలియజేసేలా పరావలయాన్ని రూపొందించారు ● పెనుమంట్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినులు పెచ్చెట్టి పావని కల్యాణి, పి.శ్రీవిద్య ఈ ప్రాజెక్టును రూపొందించారు● గత ఏడాది డిసెంబరు 23, 24 తేదీల్లో విజయవాడలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది.

ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయుడు

రాష్ట్రస్థాయిలో బహుమతి

భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల బీఎస్సీ, బీ.కాం విద్యార్థులు కె.రమేష్, కార్తికేయ, బిందు, జయ శ్రీ, సౌజన్య బృందంగా ఆంధ్రా యువ సంకల్ప్-2025లో డిజిటల్ మారథాన్ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. కృత్రిమ మేధస్సు ఉపయోగించి ఎలాంటి ప్రాజెక్టులు రూపకల్పన చేయవచ్చో ప్రయోగాత్మకంగా వివరించారు. రూ. 75 వేలు బహుమతి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుకున్న పురస్కారంతో విద్యార్థులు, యాజమాన్యం

జాతీయ ఏఐ అవగాహన కార్యక్రమం

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెదతాడేపల్లిలోని వాసవీ కళాశాల రజతోత్సవం పురస్కరించుకుని సీఎస్ఐ ఏఐ 100కె పేరుతో శుక్రవారం జాతీయ ఏఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో కెరీర్‌లను నిర్మించడానికి విద్యార్థులకు రోడ్డుమ్యాప్ ఉండాలన్నారు. విశ్రాంత వింగ్ కమాండర్ గరికిపాటి శ్రీనివాసు, సీఎస్ఐ సభ్యుడు డీవీ.రమణ, కార్యదర్శి సర్వేపల్లి కల్యాణ్‌కుమార్, కన్సల్టెంట్ ఇన్ఫోసిస్ కిరణ్‌కుమార్, చెన్నకేశవులు, మానవాసి భాస్కర్, పాలకవర్గ జాయింట్ కార్యదర్శి పాబోలు వెంకటేశ్వరరావు, ఏఐఎంఎల్ విభాగాధిపతి లోప్మ, కళాశాల ప్రిన్సిపల్ రత్నాకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గరికిపాటి శ్రీనివాసు

కొల్లేటి సంరక్షిణీ.. శరణు శరణు

పెండ్లి కుమార్తెగా జలదుర్గామాత

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు ప్రాంత సంరక్షిణిగా ప్రఖ్యాతి గాంచిన పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులతో దేవస్థానం కోలాహలంగా మారింది. చలువ పందిళ్లలో మహిళలు పాల పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేకువ జామునే అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ ద్రవ్యాభిషేకం, పుష్పాలంకరణ హారతి, ధూప సేవ, బాలభోగం తదితర పూజలు చేశారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు

కల్యాణానికి సన్నాహాలు.. పెద్దింట్లమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శనివారం జల దుర్గా సమేత గోకర్ణేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించి జల దుర్గామాతను పెండ్లి కుమార్తెగా అలంకరించారు. తణుకు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన ఉంగరాల కిశోర్, కాటూరి జగదీశ్ దంపతులు అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ చేశారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సహకార సంఘాలను బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. సంబంధిత అధికారులతో శుక్రవారం ఆమె కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 671 సంఘాలుండగా 666 సొసైటీలను ఆన్‌లైన్లో అప్‌డేట్ చేశామని మిగిలిన వాటిని వారం రోజుల్లో చేయాలని సూచించారు. 122 సంఘాల్లో రికార్డులను కంప్యూటరీకరణ చేసి 2024-25 ఆడిట్ కూడా పూర్తి చేశామన్నారు. బహుళ ప్రయోజనాల గోదాముల 24 చేపట్టగా ఇప్పటి వరకు 14 పూర్తి చేశామన్నారు. పూర్తయిన వాటిని త్వరలో వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. డీసీసీబీ రైతులకు పంట రుణాలను ఇచ్చి అండగా నిలవాలన్నారు. వివిధ అంశాలపై సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు.

★ నరసాపురం, మొగల్తూరు మండలాల్లో 300 మంది మత్స్యకారులకు రూ.2.10 కోట్ల విలువైన పడవలు, వలలను శనివారం ఉచితంగా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. తొలిదశలో వంద మందికి వాటిని అందించేందుకు రామకృష్ణమిషన్ నిధులను సమకూర్చిందన్నారు. ★ ఆహార పదార్థాల కల్తీలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ అంశంపై గత రెండు రోజులుగా చేస్తున్న తనిఖీలపై ఆహార భద్రత, పశుసంవర్ధకశాఖాధికారులతో సమీక్ష జరిపారు.

ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 28 సాయంత్రానికి ఏకీకృత కుటుంబ సర్వే నూరుశాతం పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి అధికారులను స్పష్టం చేశారు. సర్వేపై ఆమె శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి గూగుల్‌మీట్ ద్వారా ఎంపీడీవోలు, జిల్లా అధికారులు తదితరులతో సమీక్షించారు. తాను సైతం దానిపై నిత్యం వీసీలు నిర్వహిస్తూ మండలాలవారీగా పర్యటిస్తున్నా పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సర్వే పూర్తయ్యే వరకు ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని ఎంపీడీవోలను ఆదేశించారు.

రఘురామకు పలువురి పరామర్శ

ఉండి, న్యూస్‌టుడే: ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజుకు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. అమరావతిలో నిర్వహించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల క్రీడా పోటీల్లో రఘురామ ఈనెల 25న క్రికెట్ ఆడుతూ రనౌట్ నుంచి తప్పించుకునే క్రమంలో క్రీజ్‌లోకి వేగంగా పరిగెత్తే ప్రయత్నంలో అదుపుతప్పిపడిపోయారు. చేతికి గాయాలతో ఏఐజీలో చేరి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన్ను సినీనటుడు మోహన్‌బాబు, మరికొందరు ప్రముఖులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రఘురామకృష్ణరాజు త్వరగా కోలుకొని నియోజకవర్గాన్ని తిరిగి రావాలని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

విద్య, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని నిరసన

తణుకు, న్యూస్‌టుడే: విద్య, ఉపాధ్యాయరంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు పీఎన్‌వీ ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి వి.రామమోహన్ కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించాలని, పీఆర్‌సీ అమలు చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు. టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. నాయకులు పి.జనార్దనస్వామి, సీహెచ్‌వీ.సత్యనారాయణ, పి.పోతురాజు, వై.ఏడుకొండలు, ఎస్.రత్నమాధురి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడిలో పాఠాలు.. బరిలో పతకాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వారంతా రోజూ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెబుతూ గృహిణిగా ఇంటి పనులు నిర్వర్తిస్తుంటారు. క్షణం తీరిక లేకపోవడంతో ఒత్తిడికి లోనవుతుంటారు. దాని నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తోంది. ఈ నెల 8 నుంచి 10 వరకూ గుంటూరు వేదికగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో ఏలూరు జిల్లా మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆ మహిళల విజయప్రస్థానం వారి మాటల్లోనే..

సంతోషంగా ఉంది

నా పేరు ఇంద్రాణి. ఎస్జీటీగా ఏలూరులోని బీజీబీవో నగరపాలక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి.. రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏలూరు జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపిన జట్టులో నేనుండటం సంతోషంగా ఉంది. ఒత్తిడిని దూరం చేయడానికి క్రీడా పోటీలను నిర్వహించడం శుభపరిణామం.

25 ఏళ్ల తర్వాత

నా పేరు పి.లక్ష్మీ తులసి. విద్యార్థి దశ నుంచే ఆటలపై మక్కువ పెంచుకున్నా. జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించా. ఉపాధ్యాయురాలిగా మారిన తర్వాత క్రీడలకు దూరమయ్యా. ఉపాధ్యాయుల క్రీడా సంబరాల్లో భాగంగా సుమారు 25 సంవత్సరాల తరువాత మైదానంలో అడుగుపెట్టా. సమష్టి కృషితో త్రోబాల్‌లో ఏలూరు జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాము. క్రీడా ఉపాధ్యాయుల శిక్షణతో ఇది సాధ్యమైంది.

చిన్న పిల్లలైపోయాం

నా పేరు బి.వి.పద్మావతి. సోషల్ ఉపాధ్యాయురాలిగా ఏలూరులోని ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నా. ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నాలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి.. మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయిలో ఎన్నో ఎంపికల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచి..ఏలూరు జట్టును రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిపి..పతకాలు సాధించడం సంతోషంగా ఉంది. క్రీడా పోటీలు జరిగినప్పుడు చిన్న పిల్లలైపోయాం.

ఇక అమ్మకు భరోసా

మెరుగు కానున్న ప్రసూతి సేవలు

ఈనాడు-ఏలూరు: ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ప్రసూతి వైద్యసేవలు లోపిస్తున్నాయని ఆ మధ్య రోగుల నుంచి వ్యతిరేకత వచ్చింది. ప్రధానంగా కాన్పుల కోసం చేరిన గర్భిణులకు శస్త్రచికిత్స చేసిన తర్వాత వేస్తున్న కుట్లు ఊడిపోతున్నాయని, చీము పట్టి, రక్తం వస్తోందని ఇటీవల బాధితుల బంధువులు ఆందోళన వ్యక్తం చేయడం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దానికి స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకుంది. కొత్తగా ఏర్పడిన వైద్య కళాశాల కావడంతో వసతులు, సౌకర్యాలు అంతగా ఉండవని ఇక్కడకు రావడానికి ప్రొఫెసర్లు విముఖత చూపుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని గైనిక్, రేడియాలజీ పోస్టుల్ని సుదీర్ఘ కాలం తర్వాత భర్తీ చేయటమే కాదు.. వారు విధుల్లో చేరేలా చొరవ తీసుకుంది. ఇప్పటి వరకు గైనిక్ విభాగంలో ఒక అసోసియేట్, మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉండేవారు. కొన్నాళ్ల నుంచి కీలకమైన విభాగాధిపతి పోస్టు ఖాళీగా ఉంటోంది. దీంతో పర్యవేక్షణ లోపించి సేవలపై ప్రభావం పడుతోందని ఆ మధ్య ఆసుపత్రికి వచ్చిన ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి ఆసుపత్రి ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. ఆయన ఆ విభాగం వైద్యులతో కూడా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల వైద్యులకు పదోన్నతులు కల్పించారు. నెల్లూరులో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ కె.భవానీకి ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించి ఏలూరుకు బదిలీ చేయగా ఆమె గురువారం వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఆమె రాకతో ప్రసూతి సేవలు మెరుగుకానున్నాయి.

ఆశ్రం వైద్యులే దిక్కు

ఆసుపత్రిలో కీలకమైన రేడియాలజీ ప్రొఫెసర్ పోస్టు సుమారు రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉంది. ఆ విభాగంలో అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేరు. ప్రభుత్వ వైద్య కళాశాలగా ఏర్పాటైన తర్వాత రేడియాలజీ ప్రొఫెసర్ ఒకరు వచ్చినా ఎక్కువ కాలం లేరు. ఆసుపత్రిలో సీటీ, ఎమ్మారై పరీక్షలు చేసినా వాటిని పరిశీలించి నివేదికలు ఇవ్వడానికి ఆశ్రం వైద్య కళాశాలతో ఒప్పందం చేసుకున్నారు. రెండేళ్లకు పైగా వారే చూస్తున్నారు. వారు రిపోర్టులు ఇవ్వడానికి ఆలస్యమవుతోందని గుర్తించి కాకినాడ వైద్య కాలేజీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కుసుమలతకు పదోన్నతి ఇచ్చి ఇక్కడకు పంపారు. ఆమె ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆమె వస్తే ఇక మీదట ఆసుపత్రిలోనే అన్ని స్కానింగ్ నిర్ధారణ పరీక్షల నివేదికలు అందుతాయి.

ఇంటర్ పరీక్షలకు 88 శాతం హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 25 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని డీవీఈవో జి.ప్రభాకరరావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 2471కు 294 మంది గైర్హాజరయ్యారన్నారు. 88 శాతం హాజరు నమోదైనట్లు ప్రకటనలో తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు-తిరుపతి (రెవెన్యూ సెక్షన్, తిరుపతి)

Roc.No.REV1-47022(32)/96/2019-Rev-TTD-TPT. Dt: 27.02.2026

తిరుమల తిరుపతి దేవస్థానములు సంబంధించిన వ్యవసాయ భూములు తాడేపల్లిగూడెం మండలము, మాధవరం (గ్రామము) తేది: 09.03.2026 మధ్యాహ్నం 12.00 గం||లకు స్థలము గ్రామ పంచాయత్/సచివాలయం, మాధవరం (గ్రామము), తాడేపల్లిగూడెం మండలము, భీమవరము జిల్లా నందు ప్రకారము 3 సంవత్సరములకు (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028) లీజుకు ఇచ్చుటకు శ్రీ కార్యనిర్వహణాధికారి గారు, తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్ణయించినారు. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారిక వెబ్‌సైట్: https:www.tirumala.org లేదా ఫోన్ నెం: 0877-2264246 పై సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:420), Dt: 27-02-2026

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానము
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

SRISAILA DEVASTHANAM

ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్- సీల్డ్ టెండరు ప్రకటన(2వ పిలుపు)

ఆర్.సి.నం.సి4/442642/2025, తేది:24.02.2026

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములోని ఈ క్రింద తెలిపిన లైసెన్సు హక్కు మంజూరు కొరకు తేది 12.03.2026న ఇ-ప్రొక్యూర్మెంట్ (ఆన్‌లైన్) టెండర్ - సీల్డ్ టెండరును పరిపాలన భవనము నందు ఉదయం గం|| 11-00ల నుండి నిర్వహించబడును. సదరు వివరములు క్రింద కనపరచడమైనది.

క్ర. సం.	వివరములు	లైసెన్సు కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	దేవస్థానం కొబ్బరికాయల గోడౌనుకు అవసరమైన పాత కొబ్బరికాయలను పీచు తీసిన తరువాత 28సెం.మీ.పరిమాణము గల కొబ్బరికాయలను సప్లై చేయు లైసెన్సు హక్కు.	01.04.2026 నుండి 31.03.2027 వరకు (ఒక సంవత్సరము)	రూ.30,00,000/- డి.డి. (ముప్పై లక్షలు)

సీల్డ్ టెండరులో పాల్గొను వారు అర్జీతో పాటు ధరావత్తు పైకం రూ.30,00,000/-లు డి.డి. సమర్పించిన వారికి షెడ్యూల్ తేది: 11.03.2026 మధ్యాహ్నం గం.12.00 వరకు జారీ చేయబడును (షెడ్యూల్డ్ ఖరీదు రూ.1000/-), పూరించిన షెడ్యూల్‌తో పాటు టెండర్ షెడ్యూల్ నందు కనపరిచిన డాక్యుమెంట్స్‌ను జతపరిచి (గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించబడిన డాక్యుమెంట్లు) తేది: 12.03.2026 మధ్యాహ్నం గం.12.00లోపుగా దేవస్థానం కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు సమర్పించవలయును. ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ వివరములు కొరకు తేది: 28.02.2026 మధ్యాహ్నం గం.12.00ల నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి చూడగలరు. ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయ పనివేళలలో స్వయముగా గాని లేక సెల్ నం. 7032070215, 94410 96182 & 94405 69190 ద్వారా వివరములు పొందవచ్చును.

సం/- యం.శ్రీనివాసరావు,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

గ్యాస్ ప్రమాద ఘటనలో మరో మహిళ మృతి

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో నాలుగు రోజుల కిందట జరిగిన గ్యాస్ ప్రమాద ఘటనలో మరో మహిళ మృతి చెందారు. ఈ ఘటనలో తల్లీకుమార్తెలు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నెల 24న మధ్యాహ్నం ఉండి చిక్కాలవీరన్ననగర్‌లో మాసాబత్తుల లక్ష్మి నివాసంలో లీకవుతున్న వంట గ్యాస్‌ను సరిజేసే క్రమంలో సిలిండర్ ఎగసిపడి మంటలు వ్యాపించిన ఘటనలో లక్ష్మి(58), ఆమె తల్లి ఒగ్గు సుబ్బాయమ్మ(70), వియ్యపురాలు ఇమ్మంచి జయ, గ్యాస్ డెలివరీ బాయ్ తాడిచర్ల ప్రసాద్ తీవ్ర గాయాలపాలయ్యారు. తొలుత భీమవరం, ఆ తరువాత విజయవాడ ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రులను తరలించి వైద్యసేవలందిస్తున్నారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన వృద్ధురాలు సుబ్బాయమ్మ 24వ తేదీ రాత్రి మృతిచెందారు.

ప్రాణాలొదిలిన తల్లీకూతుళ్లు.. విజయవాడలో చికిత్స పొందుతున్న మాసాబత్తుల లక్ష్మి కోలుకోలేక గురువారం రాత్రి మృతిచెందారని ఎస్సై నసీరుల్లా తెలిపారు. 25 రోజుల కిందటే ఆమె కంటికి శస్త్ర చికిత్స చేయించుకోవడంతో పరామర్శించడానికొచ్చిన తల్లి సుబ్బాయమ్మ గ్యాస్ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. కుమార్తె లక్ష్మి కూడా మృతిచెందారు. తల్లీకుమార్తె మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇదే ప్రమాదంలో చిక్కిన తీవ్ర గాయాలపాలైన గ్యాస్ డెలివరీ బాయ్ తాడిచర్ల ప్రసాద్, లక్ష్మి వియ్యపురాలు ఇమ్మంచి జయ విజయవాడలో వైద్యసేవలు పొందుతున్నారు. ప్రసాద్, జయల పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి దుర్మరణం

నాగరాజు (పాత చిత్రం)

తణుకు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి బ్యాంక్ కాలనీలోని డ్రెయినేజీలో పడి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. బ్యాంక్ కాలనీ శివారు నాగేంద్రనగర్‌కు చెందిన గుడ్డాల నాగరాజు(40) స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు సమీపంలోని ఒక డ్రెయినేజీలో పడి మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్రంగి మేస్త్రీగా పని చేస్తున్న నాగరాజు మొదటి భార్య లక్ష్మి మృతి చెందడంతో రెండో భార్య సూర్యకళతో పాటు భీమవరంలో నివాసం ఉంటున్నారు. నాగరాజు తల్లి, కుమారుడు నాగేంద్రనగర్‌లో ఉంటున్నారు. అప్పుడప్పుడు తల్లిని చూసేందుకు నాగరాజు వస్తుంటారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం తణుకు వచ్చిన నాగరాజు తల్లి, కుమారుడిని చూసి మద్యం తాగేందుకు రైల్వేస్టేషన్ రోడ్డుకు వెళ్లారు. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో ఉదయం కుటుంబ సభ్యులు గాలించారు. ఈ క్రమంలో బ్యాంకు కాలనీలో నాగరాజు మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ ఇన్‌ఛార్జి సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్సైలు శ్రీనివాస్, సతీష్ ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. మద్యం మత్తులో డ్రెయినేజీలో పడి ఊపిరాడక మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు నాగరాజుకు కుమారుడు నరసింహరాజు, కుమార్తె అఖిల ఉన్నారు. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.శ్రీనివాస్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం బంధువులకు అప్పగించారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గంజాయి విక్రయించేందుకు యత్నించిన వీకర్స్ కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తాడేపల్లిగూడెం పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్ శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దెందులూరి చిదంబర్ వెంకటరాజు అలియాస్ వంశి, షేక్ అక్బర్ గంజాయి కలిగి ఉన్నారనే సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. పట్టణ ఎస్సై బాదం శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్టణ సీఐ ఆదిప్రసాద్

విద్యుదాఘాతంతో యువకుడి మృత్యువాత

వీరవాసరం, న్యూస్‌టుడే: అండలూరులో విద్యుత్తు స్తంభంపై నుంచి జారిపడి యువకుడు మృతి చెందాడు. పోడూరు మండలం వద్దిపర్రుకు చెందిన అజయ్‌కుమార్ (18) విద్యుత్తు కాంట్రాక్టర్ వద్ద పని చేస్తుంటారు. గురువారం సాయంత్రం అండలూరులో స్తంభంపై పని చేస్తుండగా విద్యుదాఘాతంతో అక్కడి నుంచి కిందికి పడిపోవడంతో తలకు గాయమై మృతి చెందినట్లు ఎస్సై ఎం.రాజ్‌కుమార్ తెలిపారు. యువకుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

నియంత్రిక పేలి గాయపడిన రైతు మృతి

కామవరపుకోట, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రిక పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడిన కౌలు రైతు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన కామవరపు కోటలో జరిగింది. బంధువుల వివరాల మేరకు.. గ్రామంలోని నాయకులపేటకు చెందిన బింగి రామకృష్ణ కౌలు వ్యవసాయం చేస్తుంటారు. సోమవారం మొక్కజొన్న చేనులో పంటను పాడు చేస్తున్న పక్షులను తోలుతుండగా సమీపంలోని నియంత్రిక పేలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన సమీప పొలాల్లోని రైతులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, స్థానికులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

వల్లభనేని వంశీ కేసు విచారణ 3కు వాయిదా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాల్సి ఉన్న నేపథ్యంలో కేసు పూర్వపరాలను తెలుసుకునేందుకు వచ్చినట్లు తెలిసింది. పోలీసులు క్రైమ్ నంబరు 208-19కు సంబంధించి ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంది. న్యాయమూర్తి కె.శ్రావణి ఈ కేసును పరిశీలించి మార్చి 3వ తేదీకి వాయిదా వేశారు. 2న మరో కేసులో న్యాయస్థానానికి హాజరు కావాల్సి ఉంది.

చోరీ కేసులో నిందితుడికి రిమాండ్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంటి తలుపులు పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేసిన నిందితుడికి న్యాయస్థానం రిమాండ్ రిమాండ్ విధించింది. అధికారుల కథనం మేరకు.. ఏలూరు బాలయోగి వంతెన ప్రాంతంలో నివాసముంటున్న ఏడిద రూప్‌చంద్ ఈ నెల 24న రెండో పట్టణంలోని స్వాతి టవర్స్ సమీపంలోని ఓ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లాడు. నానుతాడు, మంగళసూత్రాలు అపహరించాడు. బాధితుల ఫిర్యాదుతో ఎస్సై బి.ఎం.వి.రాజా తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. రూప్‌చంద్ చోరీకి పాల్పడినట్లు నిర్ధారించుకొని శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. అతడికి న్యాయమూర్తి పద్నాలుగు రోజుల రిమాండ్ విధించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

నెక్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -140 రిటైల్ ధర 167 చికెన్ విత్ స్కిన్ - 242 చికెన్ స్కిన్‌లెస్ - 276. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

చిక్కదనం కోసం కృత్రిమ రంగులు

కాఫీ, టీ పొడి దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ఈనాడు-ఏలూరు: తినే ఆహారం నుంచి తాగే టీ, కాఫీల దాకా సర్వం కల్తీమయం చేసి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న వ్యాపారులపై ఉక్కుపాదం మోపడమే లక్ష్యంగా యంత్రాంగం కదులుతోంది. ఇటీవల రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నేతృత్వంలో శుక్రవారం ఏలూరు నగరంలో పలు టీ, కాఫీ పొడి దుకాణాలపై తనిఖీలు చేశారు. ఐదు బృందాలుగా నిర్వహించిన ఈ తనిఖీల్లో మూడు కాఫీ, టీ పొడి హోల్‌సేల్ విక్రేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో ఒకరు అసోం టీ పొడి బ్రాండ్ అని నమ్మించేలా స్థానికంగానే దాన్ని తయారుచేసి విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని గుర్తించారు. మరో వ్యాపారి రాజమహేంద్రవరం నుంచి టీ, కాఫీ పొడి హోల్‌సేల్‌గా తీసుకొచ్చి స్థానికంగా విడి విక్రయాలు చేస్తున్నారు. అందులో సింథటిక్ తదితరాలు కలిపి అమ్ముతున్నారని వాటి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మంచి రంగు, చిక్కదనం రావటానికి కృత్రిమ రంగులు కలిపినట్లు అనుమానించి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు నమూనాలు సేకరించారు. తూనికలు-కొలతల అధికారులు పాల్గొని తూకంలో తేడాలు గుర్తించారు. ఎమ్మార్పీ ధరలు, తయారీ తేదీలు లేవు. తేడాలు వస్తే ఫిర్యాదు చేయటానికి ఫోన్ నంబర్లు లేవు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని విజిలెన్స్ ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. సీఐలు ప్రసాద్‌కుమార్, గంగాభవానీ, ఎస్సైలు రంజిత్‌కుమార్, నాగరాజుతో పాటు ఆహార, తూనికలు-కొలతల అధికారులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు

ఈనాడు క్లాసిఫైడ్స్

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

ఈనాడు

జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
ఈ-మార్నింగ్స్	ఉ|| 7 - ఉ|| 11
నువ్వా నేనా	ఉ|| 11 - మ|| 2
సత్యభామ	మ|| 2 - సా|| 5
కాలేజ్ స్టైల్	సా|| 5 - రా|| 9
EFM సరాగాలు	రా|| 9 - రా|| 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 11 - ఉ|| 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

ఆచంట సెంటర్ - అన్ని వసతులు గల 2BHK ఈశాన్యం ఫ్లాట్ (1100 sqft) అమ్మకమునకు కలదు. ✆ 9908413136

LAND FOR SALE

ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర|| శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

JOBS

Wanted Pharma.D, B.Sc. Nursing ANM, GNM Staff to work in reputed hospital in Bhimavaram with attractive Salaries. Cont: 93982 32949.

పాలకొల్లులో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ నందు ★సేల్స్ ఆఫీసర్స్ ★సేల్స్ మేనేజర్స్‌గా పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. Fresh/Exp. Qul: 10th to డిగ్రీ. 86398 28914

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం:30వేలు, TA/DAతో సహా ✆92463 63624, jobsimfl@gmail.com

Hydలో క్యాటరింగ్ నందు హెల్పర్లుగా పనికి భార్యభర్తలు (జీ|| 28 వేలు/ లేడీస్‌కు 14 వేలు) కావలెను రూం, భోజనం ఫ్రీ. 9493931224, 7386951320.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.80 పై|| తణుకు ఆఫీసు: 08819-224254

భీమవరం

●భీమవరం ●ఉండి

సీనియర్ దర్జీలకు సత్కారం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా భీమవరంలో 16 మంది సీనియర్ దర్జీలకు అభినందన సత్కారం నిర్వహించారు. శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి అధ్యక్షుడు భట్టిప్రోలు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కుట్టు మిషన్ రూపకర్త 'విలియమ్స్ హో' చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిర్వాహకుడు సీహెచ్.రంగసాయి, దర్జీల సంఘ ప్రతినిధులు, సీనియర్ దర్జీలు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు సిద్ధమవుదాం

శాసనసభలో ఎమ్మెల్యే పులపర్తి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాలకు భక్తుల తాకిడికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పుష్కరాల సమయాల్లో భీమవరంలోని పంచారామక్షేత్రం, మావుళ్ళమ్మ దేవస్థానంతో పాటు పలు ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకు తగ్గట్టుగా 10 రహదారుల అభివృద్ధికి రూ.1485 లక్షలు అవసరమవుతాయన్నారు. భీమవరంలోని గొస్సనీ- వేల్పూరు పంటకాలువపై చినరంగనిపాలెం దగ్గర వంతెన నిర్మిస్తే దూరాభారం తగ్గుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

సీసలి(కాళ్ల), న్యూస్‌టుడే: ? స్థానిక ప్రధాన వీధిలో మురుగునీరు రహదారులపైకి చేరుతోంది. దీంతో రాత్రిళ్లు దోమలు విపరీతంగా చేరి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - జయశ్రీ, స్థానికురాలు.

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. అవసరమైతే నోటీసులు జారీ చేసి మురుగు రాకుండా చూస్తాం. - సరళ, కార్యదర్శి, సీసలి.

వీరవాసరం, న్యూస్‌టుడే: ? మత్స్యపురి పెన్నమ్మ గుడిదిబ్బ ప్రాంతంలోని పలు చోట్ల గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడంలేదు. - వెంకట్

✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాను. - కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి

? రాయకుదురు-వీరవల్లిపాలెం రహదారి వెంబడిచెత్తకుప్పలు పేరుకుపోయాయి. - రామకృష్ణ

✔ తొలగించేలా చర్యలు తీసుకుంటా. - ఎన్.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పాలకోడేరు శివారు మోగల్లు చెరువు సమీపంలో కుళాయి ట్యాప్ విరిగిపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. - పి.శ్రీనివాస్

✔చర్యలు తీసుకుంటాం. - జి.గోపి, కార్యదర్శి, పాలకోడేరు

ఉండి, న్యూస్‌టుడే:? పెదపేట చెరువులో నీరు రంగుమారుతోంది. వాడుకునేందుకు కూడా పనికిరాకుండా పోతున్నాయి. - లక్ష్మి మహదేవపట్నం.

✔ వాడకం చెరువును పరిశీలించాం. అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. - నాయుడు, పంచాయతీ అభివృద్ధి అధికారి, మహదేవపట్నం.

రహదారి నాణ్యత: నానాటికీ తీసికట్టు

ఆకివీడు, వీరవాసరం, ఉండి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి పల్లెల్లో కాంక్రీటు(సీసీ) రహదారులు నిర్మిస్తున్నాయి. రోడ్లు వచ్చాయని సంతోషించిన స్థానికులకు అంతలోనే నిరాశ ఎదురవుతోంది. దశాబ్దాలు చెక్కుచెదరకుండా ఉండాల్సిన రోడ్లు కొన్నేళ్లకే పగుళ్లు తీసి దెబ్బతింటున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, పాలకుల వైఖరితో ప్రజాధనం వృథా అవుతోంది.

లోపాలే.. శాపాలు.. నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపాలే రహదారులు దెబ్బతినడానికి కారణం. రెండు దశాబ్దాల క్రితం గ్రామాల్లో నిర్మించిన సీసీ రహదారులన్నీ మరమ్మతులకు గురయ్యాయి. అప్పట్లో మట్టి పనులు సరిగా చేయకపోవడం, రహదారి మందం తక్కువగా ఉండటంతో తేలికపాటి వాహనాలు ప్రయాణించినా పగుళ్లు ఏర్పడి దెబ్బతిన్నాయి. సీసీ రహదారి నిర్మించిన తరువాత 30 ఏళ్ల వరకూ మన్నిక ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే రెండు దశాబ్దాల క్రితం నిబంధనలు, సాంకేతికత లోపాల కారణంగానే రహదారులు దెబ్బతిన్నాయని వివరిస్తున్నారు.

ఆకివీడు మండలం పెదకాపవరం ఎస్సీ కాలనీ నుంచి ఉన్నత పాఠశాల వెళ్లే మార్గంలో ఉన్న సీసీ రహదారి కుంగిపోవడానికి సిద్ధంగా ఉంది. రహదారి నిర్మించే సమయంలో మట్టి పనులు సరిగా చేయకపోవడం, అంచులను పటిష్ఠ పరచకపోవడంతో సమస్యల తలెత్తింది. అధికారులు పట్టించుకోకపోతే రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించి ఈ రహదారి కుంగిపోయే ప్రమాదం ఉంది.

ఐదేళ్ల క్రితం మడుగుపోలవరంలో నిర్మించిన సీసీ రహదారి ఏడాదికే కుంగిపోయింది. అప్పట్లో స్థానిక నాయకులే గుత్తేదారులుగా వ్యవహరించి రహదారి నిర్మాణ పనులు చేశారు. నాణ్యతాలోపాలతో తేలికపాటి వాహనాలు వెళ్తేనే రహదారి కుంగిపోయిందని స్థానికులు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని ఆరు మండలాల్లో గత మూడు దశాబ్దాలుగా వేల సంఖ్యలో సీసీ రహదారుల నిర్మించారు. మూడు దశాబ్దాల క్రితం అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో పనికి ఆహార పథకంలో భాగంగా ఈ ప్రాంతంలో సీసీ రహదారుల నిర్మాణం ప్రారంభించారు. అప్పట్లో గ్రామీణ రహదారులపై భారీ వాహనాలు ప్రయాణించడం తక్కువ కావడంతో రహదారులను తక్కువ మందంతో నిర్మించారు. మట్టి పనులను కూడా కేవలం గ్రావెల్‌తో చేసేవారు. పరిస్థితుల్లో మార్పులు రావడం, గ్రామీణ రహదారులపై రద్దీ పెరగడం, లోడుతో ప్రయాణించే వాహనాలు రావడంతో సీసీ రహదారులు దెబ్బతిన్నాయి. నిబంధనల కారణంగా దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్త రహదారులు నిర్మాణం చేపట్టడానికి వీలు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. సీసీ రహదారి నిర్మాణం చేసిన తరువాత 15 ఏళ్లు పూర్తయితే అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి కొత్త రహదారి నిర్మించే అవకాశం ఉందని పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు తెలిపారు. స్థానిక సంస్థలు తీర్మానం చేస్తే రహదారుల నిర్మాణానికి సాంకేతిక అనుమతులు ఇస్తామన్నారు.

తాగునీటి చెరువులోకి మురుగునీరు

దొడ్డనపూడి(కాళ్ల), న్యూస్‌టుడే: గ్రామంలో కొన్నేళ్లుగా కలుషితమైన నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డపూడిలో తాగునీరందించేందుకు ఉన్న మంచినీటి చెరువుకు ఇన్‌లెట్‌గా ఈ పంట కాలువ ఉంది. దీనిని ఆనుకుని ఓ ప్రైవేటు స్థలం నిరుపయోగంగా ఉండటం.. దానికి గట్టులేకపోవడంతో మురుగు నేరుగా పంటకాలువలోకి అదేనీరు చెరువులోకి చేరుతోంది. ఈ విషయమై గతంలో పలుమార్లు స్థల యజమానికి చెప్పినా పట్టించుకోకపోవడంతో పంచాయతీ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. అయినా ప్రయోజనం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇదే నీరు తాగడంవల్ల అనారోగ్యాలపాలయ్యే ప్రమాదం ఉందని అధికారులు రానున్న వేసవికి ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైద్య సేవలు మెరుగుపరచాలి : ఎంపీపీ

సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాభవాని

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని అన్నారు. వీరవాసరం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని శుక్రవారం ఆసుపత్రిలో నిర్వహించారు. 2024-25లో ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి రూ.1.75 లక్షలతో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుల మంజూరుకు తీర్మానం చేశారు. ప్రస్తుతం ఆసుపత్రి భవనం శ్లాబు దెబ్బతినడంతో మరమ్మతులు చేసేందుకు తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నారు. సమావేశంలో వీరవాసరం, మత్స్యపురి సర్పంచులు చికిలే మంగతాయారు, కారే పద్మ శాంతిప్రియ, ఎంపీడీవో వైదవతి, పీహెచ్‌సీ వైద్యురాలు శిరీష, సీహెచ్‌వో కొల్లు ప్రసాద్ పాల్గొన్నారు.

స్తంభాలు మార్చారు.. పరివర్తకాలు బిగించారు

రైల్వే క్యాబిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన రెండు కొత్త స్తంభాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని పలు వార్డుల పరిధిలో విద్యుత్తు సమస్యలపై జనవరి, ఫిబ్రవరి నెలల్లో 'వార్డు నివేదన' పేరుతో, విడివిడిగా 'ఈనాడు'లో ప్రచురితమైన పలు కథనాలకు ఆ శాఖ ఏఈ రత్నాకర్ స్పందించి పరిష్కరించారు. మాదివాడ ప్రాంతంలోని రాళ్లరేవు వద్ద దిగువకు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు పరివర్తకాన్ని సమీపంలో సిమెంటు దిమ్మ నిర్మించి ఏర్పాటు చేశారు. రైల్వే క్యాబిన్ రోడ్డులో విరిగి శిథిలావస్థకు చేరిన రెండు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. సమతానగర్ ప్రాంతంలో కొత్త తీగలను, డబ్బా పరివర్తకాలను ఏర్పాటు చేసి అల్పవిద్యుత్తు సమస్య పరిష్కరించారు. [illegible] కూడలి వద్ద ప్రమాదకరంగా ఉన్న పరివర్తకాన్ని సిమెంటు దిమ్మెల్లే ఎత్తులో బిగించారు. 5వ వార్డు పరిధిలో పరివర్తకాన్ని, పలు స్తంభాలను కొత్తవి ఏర్పాటు చేశారు. సంతమార్కెట్ ప్రాంతంలో అల్పవిద్యుత్తు సమస్య పరిష్కారానికి 63 కేవీ పరివర్తకాన్ని బిగించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం : తోట

ప్రజల నుంచి అర్జీలు అందుకుంటున్న సీతారామలక్ష్మి తదితరులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అన్ని వర్గాలకు పింఛన్లు పెంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఒకటో తేదీనే కచ్చితంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఒక్కోసారి ఒక రోజు ముందుగానే అందించడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి, [illegible] కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏఎంసీ ఛైర్మన్ [illegible] తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: రూరల్ ఎస్సై వీర్రాజు ఆధ్వర్యంలో పోలీసులు కొవ్వాడ పరిధిలో వాహన తనిఖీలు చేశారు. ఓ వాహన చోదకుడు మద్యం తాగి ఉండటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అతడికి కోర్టు రూ.10 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

సృజనాత్మకతకు పదును

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెడతాయని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అన్నారు. [illegible] సీవీ రామన్ [illegible] వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం నిర్వహించారు. [illegible] భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాత్మక ఆలోచనలు బహిర్గతమయ్యేందుకు పాఠశాల స్థాయిలో ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. రంగసాయి, ఎ.సుబ్రహ్మణ్యం, పాఠశాల కార్యదర్శి వేణుగోపాల్‌రావు, పి.సరిత తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఆలయ ఉద్యోగుల సంఘ కార్యవర్గ ఎన్నిక

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ ఉద్యోగుల సంఘం 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం సాయంత్రం ఆలయ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ, ఉపాధ్యక్షుడిగా నల్లం లోకనాథరావు, కార్యదర్శిగా పోశింశెట్టి శ్రీనివాస్‌బాబు, సంయుక్త కార్యదర్శిగా తుల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కడలి అనంతరావు, సంయుక్త కోశాధికారిగా కపిలేశ్వరపు వెంకటేశ్వరరావు, మరో తొమ్మిది మంది సభ్యులు ఎన్నికైనట్లు కార్యదర్శి తెలిపారు.

ఎట్టకేలకు శుభ్రం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఎల్‌విన్ కార్యాలయం ఎదుట డ్రెయిను ఒక వైపు మురుగుతో మరో వైపు పిచ్చి మొక్కలు పెరిగి మట్టితో పూడిపోయిందంటూ గురువారం 'ఈనాడు'లో 'స్వచ్ఛత పట్టదు.. మురుగు తొలగదు' శీర్షికన ప్రచురితమైన కథనానికి పురపాలక పారిశుద్ధ్య అధికారి కె.సూర్యనారాయణరాజు స్పందించారు. శుక్రవారం డ్రెయిన్లు శుభ్రం చేయించి, దోమల నివారణకు మందు పిచికారీ చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బహుభాషల్లో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బహుభాషల ప్రావీణ్యత విద్యార్థి అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తుందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. భీమవరం డీఎన్నార్ కళాశాల రామకృష్ణా సభాభవనంలో జిల్లాస్థాయి భాషోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, సంస్కృతం, ఉర్దూ భాషల్లో పాటలు, పద్యాలతో విద్యార్థులు ప్రతిభ చాటారు. సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్, ఏఎంవో సీహెచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు శిక్షణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మెప్మా కార్యాలయంలో శుక్రవారం ఆర్పీలు(యానిమేటర్ల)కు మొబైల్ బుక్ కీపింగ్(ఎం.బి.కె- 2.0)పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు, మెప్మా ఏఐ అనుసంధానం, 'మన డబ్బులు- మన లెక్కలు' యాప్‌కి సంబంధించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీఎల్ నానిబాబు, సీవో జయకృష్ణ, ఆర్పీలు పాల్గొన్నారు.

పునాదులను కలిపేసుకున్న పొదలు



వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం రెస్ట్ హౌస్ చెరువు ప్రాంతంలో 2019లో నిర్మాణం చేపట్టిన ఓహెచ్ఎస్ఆర్, రైతు బజార్ పనులు వైకాపా ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుంచి వీటి నిర్మాణం కోసం వేసిన పునాదులు, పిల్లర్లు అలానే ఉన్నాయి. కొంత కాలంగా వీటి చుట్టూ తీగజాతి పొదలు అల్లుకున్నాయి. ఈ ప్రాంతం విషసర్పాలు, కీటకాలకు ఆవాసంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణాల విషయమై పంచాయతీరాజ్ ఏఈ రమేష్ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

శిథిల భవనంలో ఎలా..?

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రధానంగా గునుపూడి బీఎస్ఎన్ఎల్ భవన కార్యాలయం, ఉద్యోగుల వసతి భవనం ఎంతోకాలంగా నిరుపయోగంగా మారాయి. గునుపూడి కార్యాలయంలో యంత్రాలు, జనరేటర్ ఉన్న భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. పక్కన ఉన్న ఉద్యోగుల వసతి భవనం గోడలు, శ్లాబ్‌లు పలుచోట్ల కూలడంతో దానివైపు వెళ్లేవారు లేరు. పారిశ్రామికవాడలో ఉన్న భవనాల పరిస్థితీ అంతే. ఈ విషయమై ఆ శాఖ డీఈ ఎస్.వి.పి.కమలాకర్ మాట్లాడుతూ గునుపూడి భవనం శిథిలావస్థకు చేరిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. కొత్త భవన నిర్మాణానికి అంచనాలు పంపించామన్నారు.

సంచి ఎగిరితే ప్రమాదమే

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: కలవపూడి వెళ్లే రహదారిలో జువ్వలపాలెం వద్ద పెద్ద గొయ్యి ప్రమాదకరంగా ఉంది. ప్రమాదాన్ని హెచ్చరించేలా దానిలో కర్రను ఉంచి పైన సంచి తగిలించారు. గాలికి ఎగిరిపోయే సంచి వల్ల ప్రమాదం ఆపగలరా అంటూ వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. ఇలా దారిపొడవునా రెండు, మూడు ప్రాంతాల్లో ప్రమాదఘంటికలు ఉన్నాయని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెరువు బాగు పట్టదా

గొల్లలకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: గొల్లలకోడేరు పంచాయతీ పరిధి ఒకటో వార్డులో ప్రధాన రహదారికి చేర్చి ఉన్న పంచాయతీ చెరువు గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. గతంలో చెరువు ప్రక్షాళనకు చర్యలు చేపట్టినా పనులు పట్టాలెక్కకపోవడంతో ప్రస్తుతం విపరీతంగా గడ్డి పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తుంది. చెరువును బాగు చేస్తే వేసవిలో కనీసం నీటి అవసరాలు తీరతాయని స్థానికులు భావిస్తున్నారు. మరో పక్క చెరువును వినియోగంలోకి తీసుకొస్తే కనీసం పంచాయతీకి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కార్యదర్శి నాగేంద్రకుమార్ తెలిపారు.

కొత్త చట్టంపై ఆరు వారాలపాటు గ్రామ సభలు

కాళ్ల, న్యూస్‌టుడే: ఎంఎన్ఆర్ఈజీఎస్ పేరు మారుస్తూ తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్తామని ఎంపీడీవో స్వాతి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. వీబీజీరామ్‌జీ చట్టం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తోందన్నారు. గతంలో 100 రోజులు ఉండే పని దినాలు 125 రోజులకు మార్చినట్లు చెప్పారు. ఆరు వారాలపాటు గ్రామ సభలు, ర్యాలీలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సమావేశంలో మండల పరిషత్తు పరిపాలనాధికారి నాగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో తోట బాలకృష్ణ, పీఆర్ ఏఈ రమేష్‌బాబు, ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంచిలిలో స్వర్ణ ధనుస్సు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అయోధ్యలో కొలువుదీరనున్న కల్యాణ రాముని స్వర్ణ ధనుస్సు, స్వామివారి పాదుకలు, ఉత్సవ విగ్రహాలను గురువారం మంచిలిలో భగవాన్ పూతరేకుల తయారీ కేంద్రం వద్ద భక్తుల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా గురువులు చల్లా శ్రీనివాస శాస్త్రి స్వామివారి కోదండం, పాదుకల విశిష్టతను వివరించారు.

అఖండ అన్న సమారాధన

కాళ్ల, న్యూస్‌టుడే: స్థానిక గంగా పార్వతి సమేత సోమేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం అఖండ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి కల్యాణ మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ పన్నాసి వెంకటేశ్వరరావు(అబ్బులు) ఆర్థిక సహాయంతో పెద్ద ఎత్తున అన్న సమారాధన జరిగినట్లు ఈవో వేగేశ్న ఆంజనేయరాజు తెలిపారు.

సీఎం చంద్రబాబు గారూ.. క్షమించండి

వెలివర్రులో దీక్షలో వెంకటేశ్వరరాజు

ఉండి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు గారూ.. క్షమించండి. 40 ఏళ్ల నుంచి పార్టీ క్రమశిక్షణతో మెలుగుతున్నా. ఏనాడూ నిబంధనలను అతిక్రమించలేదంటూ వెలివర్రు మాజీ సర్పంచి, తెదేపా నాయకుడు పొత్తూరి వెంకటేశ్వర రాజు ఆవేదన వ్యక్తంచేశారు. వెలివర్రులో నెంబర్ 5 ఛానల్‌పై ఆక్రమణల తొలగింపులో కోల్పోయిన స్థలం వద్ద శుక్రవారం ఆయన ఆమరణ దీక్ష చేపట్టానని తెలియజేస్తూ ఒక వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. తన ఆవేదనను పార్టీ నాయకులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో గళం విప్పానన్నారు. తన నివాసాన్ని, కార్యాలయాన్ని కూల్చేయడంతో నేడు జీవచ్ఛవంలా ఉన్నానని వాపోయారు. ఆమరణ దీక్షకు కూర్చొన్నానని ఇందుకు అనుమతినివ్వాలని కోరారు. దీక్షలో ఉన్న వెంకటేశ్వరరాజును ఉండి పోలీసులు శుక్రవారం రాత్రి భీమవరం ప్రభుతాసుపత్రికి తరలించారు. 108 అత్యవసర వాహనంలో తరలించి వైద్య సేవలందిస్తున్నామని ఎస్సై నసీరుల్లా తెలిపారు.

కోర్టు ఆదేశాలు అమలు చేయండి: ఏఐటీయూసీ

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికుల విషయంలో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. పాలకొల్లు రెల్లిపేటలో రాష్ట్ర పురపాలక వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ శుక్రవారం జరిగింది. సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పురపాలక సిబ్బందిని ఒప్పంద కార్మికులుగానే ఉంచితే వారి శ్రమను అవమానించినట్లేనన్నారు. నాయకులు నెక్కంటి సుబ్బారావు, మందుల ముత్తయ్య, గుమ్మిడి శ్రీనివాస్, తాడికొండ శ్రీనివాస్, ధనాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వారికి నచ్చితే ఏదైనా సక్రమమే

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో యంత్రాంగానికి నచ్చితే నిబంధనలతో పనిలేకుండా ప్రైవేటు వ్యక్తులకు భరోసాగా వారికి సహాయ సహకారాలు అందిస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనంగా ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయం వెనకవైపున ఉన్న స్థలంలో పక్కన ఉన్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యం వినియోగించుకుంటున్నారు. పాఠశాల వెనకాల ఉన్న గోడకు గేటు ఏర్పాటు చేసుకుని మరీ నగర పంచాయతీ స్థలంలో రోజు విద్యార్థులతో ఆటలాడిస్తున్నారు. ఈ స్థలాన్నే పాఠశాల క్రీడా మైదానంగా చూపిస్తూ వేడుకలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కూడా భారీ స్థాయిలో పాఠశాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైక్ శబ్దంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని కమిషనర్ కృష్ణమోహన్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఆ స్థలం నగర పంచాయతీదేనని, ప్రైవేటు స్కూల్ నిర్వాహకులకు లీజుకి ఇవ్వలేదన్నారు. గేటు మూయించేస్తాం, వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం. ఆ స్థలంలో త్వరలో రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పారు.

సీనియర్ సూపరింటెండెంట్, సివిల్ జడ్జి కోర్ట్ (సీనియర్ డివిజన్), నరసాపురం

గత 42 సంIIలుగా న్యాయశాఖలో వివిధ హోదాలలో ఉన్నత సేవలందించి అందరి మన్ననలు పొందిన శ్రీ రుద్రరాజు శివరామరాజు గారు నేడు ఉద్యోగ విరమణ చేయు శుభవేళ మా హార్దిక శుభాకాంక్షలు. భార్య: రుద్రరాజు లక్ష్మి

తండ్రి- తల్లి: కీIIశేII రుద్రరాజు సీతారామరాజు, చిలుకూరు - సూర్యకాంతం

కుమార్తె: కలిదిండి స్పందన - విజయకుమార్‌వర్మ

మనుమడు: కలిదిండి ఇయాన్ వర్మ

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

ఉండి దాటితే .. గమ్యం చేరినట్లే!

జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

ఉండి, న్యూస్‌టుడే: పామర్రు - దిగమర్రు 165వ జాతీయ రహదారిపై ఉండి దాటితే గమ్యం చేరినట్లేననే పరిస్థితి ప్రయాణికుల్లో రద్దీ సమయాల్లో అధికంగా కన్పిస్తోంది. ప్రధాన వంతెన కూడలిపై ఒకేసారి రెండు భారీ వాహనాలు తప్పించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. బాగా రద్దీగా ఉండే సమయాల్లో వాహనాల రాకపోకలకు తరచూ అంతరాయం ఏర్పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ప్రత్యేక చొరవతో ఇదే ప్రాంతంలో రెండు బాహ్య వలయ మార్గాలను అభివృద్ధి పరచడంతో ద్విచక్ర వాహన చోదకులకు ఇబ్బందులు తొలగాయి. భారీ వాహనాల రాకపోకలకు రెండో వంతెన నిర్మించాలనే అంశం ప్రతిపాదన దశలోనే మిగిలిపోయింది. ఈ అంశంపై జాతీయ రహదారుల శాఖ అధికారులు స్పందిస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వెళ్లలేక.. ఉండలేక

నిత్యం లబ్ధిదారుల అవస్థలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం కుప్పనపూడిలోని తాళ్లకోడు ప్రాంతంలో ఉన్న 74 ఎకరాల లేఅవుట్ ప్రాంతంలోని తాగు నీరు, మురుగునీరు, రహదారులు తదితర సమస్యలతో లబ్ధిదారులు నిత్యం అనేక అవస్థలు పడుతున్నారు. ఈ లేఅవుట్‌లో లబ్ధిదారుకి సెంటు స్థలం చొప్పున మొత్తం 3,272 ప్లాట్లను కేటాయించారు. ఇందులో సుమారు 1600 మంది ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. సుమారు 1400 ఇళ్ల నిర్మాణ పనులు నూరుశాతం పూర్తి చేసుకున్నారు. అనేక కుటుంబాల వారు కొత్త ఇళ్లలో నివాసం ఉంటున్నారు. అయితే ఏళ్లు గడుస్తున్నా లేఅవుట్‌లో వసతులు కల్పించడం లేదని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ లేఅవుట్‌లో ఎక్కువ శాతం ఆకివీడుకు చెందినవారే ఉన్నారు.

వసతులు లేక... 74 ఎకరాల లేఅవుట్‌లో ఇల్లు నిర్మించుకోండి అన్ని వసతులు కల్పిస్తామంటూ వైకాపా ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఊదరకొట్టారు. మంజూరు చేసిన ఇళ్ల స్థలాన్ని తిరిగి తీసేసుకుంటామంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో అనేక మంది లబ్ధిదారులు అప్పులు చేసి మరీ వ్యయప్రయాసలకోర్చి సొంత ఇంటిని నిర్మించుకున్నారు. కానీ లబ్ధిదారులు లేఅవుట్ ప్రాంతంలో ప్రధానంగా రహదారులు, మురుగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వర్షం కాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. భారీ వర్షం కురిస్తే లేఅవుట్ ప్రాంతంలోని నివాసాలు చుట్టూ వర్షం నీరు నిల్వ ఉండి చెరువులను తలపిస్తోంది. రహదారులు బురదమయంగా అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. నడిచి వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ మే నెల లోపు రహదారులను, డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. లేఅవుట్‌లో వసతులు లేక రూ.లక్షలు ఖర్చు పెట్టి నిర్మించుకున్న సొంత ఇంట్లో ఉండలేక, ఆకివీడులో అద్దె కట్టలేక సతమతమవుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం కురిస్తేచాలు కాలనీలో నివాసాల చుట్టూ, రహదారి గోతుల్లో నీరు ఇలా

కృతజ్ఞతాభివందనములు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ, భీమవరం
మా SBI హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ, భీమవరం 17వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన మా విలువైన ఖాతాదారులందరికీ ప్రతీ ఒక్కరికి పేరుపేరునా మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
మీ సహకారం మా బ్యాంకుపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనసారా కోరుకుంటూ..
Ch.వివేకానంద వర్మ
బ్రాంచి మేనేజర్ మరియు సిబ్బంది
SBI హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ, భీమవరం

(c) eenadu

నరసాపురం

● నరసాపురం ● పాలకొల్లు ● ఆచంట

3న ప్రతిభా పాటవ పరీక్ష

మార్టేరు, న్యూస్‌టుడే: మార్టేరుకు చెందిన ఖండవల్లి కిశోర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చి 3న పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక సభ్యుడు సత్తి సుబ్బన్నరెడ్డి తెలిపారు. పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి అయిదు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు.

అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

పాలకొల్లు, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం కలగంపూడి, వైవీలంక, బాడవ గ్రామాలతో పాటు పాలకొల్లు, పోడూరు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం శంకుస్థాపనలు చేయనున్నారు. మొత్తం పనుల విలువ రూ. 6.29 కోట్లని మంత్రి కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు.

పంపిణీకి సిద్ధంగా పడవలు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: రామకృష్ణ మిషన్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన పడవలను మత్స్యకారులకు శనివారం కలెక్టర్ సీహెచ్ నాగరాణి పంపిణీ చేయనున్నారు. గతంలో మొంథా తుపాను ప్రభావంతో జిల్లాకు చెందిన పలువురు మత్స్యకారులు పడవలు, వలలు కోల్పోయారు. రామకృష్ణ మిషన్ ద్వారా రూ. 70 లక్షలతో వంద మంది మత్స్యకారులకు పడవలు, వలలు సమకూర్చారు. గతేడాది డిసెంబరు 28న పీఎంలంక వచ్చిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పడవల తయారీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

పూజలు చేస్తున్న జగన్నాథ శివాచార్య

పోడూరు, న్యూస్‌టుడే: జగన్నాథపురంలో నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి యాగశాల ప్రవేశం, శాలార్చనలను జగన్నాథ శివాచార్య, విశ్వనాథ శివాచార్య బ్రహ్మత్వంలో నిర్వహించారు. శనివారం ఉదయం విగ్రహ, శిఖర, ధ్వజస్తంభ, నందీశ్వర ప్రతిష్ఠాపన జరుగుతుందని ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు తెలిపారు.

రథోత్సవం.. నేత్ర పర్వం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: చినమల్లంలో కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి కల్యాణోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. పుష్పాలతో అలంకరించిన రథంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మేళతాళాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. గురువారం రాత్రి చిలుకూరి వెంకట నందకిశోర్, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పండితులు కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈవో వెంకట సత్యనారాయణ, సర్పంచి చిట్టూరి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు బొక్కా ఏడుకొండలు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రుక్మిణి, సత్యభామా సమేత రాజగోపాలస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

కల్యాణం.. కమనీయం

పాలకొల్లు: వేడుకలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారులోని ఆలయంలో కనకదుర్గమ్మ, మల్లేశ్వరస్వామి వార్ల కల్యాణ మహోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు దంపతులతో కుంకుమ పూజలు చేయించారు. అనంతరం మహిళలకు కుంకుమ భరిణెలు పంపిణీ చేశారు. ఆలయ ఛైర్మన్ తులా రామలింగేశ్వరరావు, అర్చకులు సోమయాజులు, భాస్కరశర్మ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

● క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం తరఫున పట్టువస్త్రాలు, పండ్లు, పూలను ఊరేగింపుగా కనకదుర్గమ్మ ఆలయానికి తీసుకెళ్లి సమర్పించారు.

దాసాంజనేయ ఆలయంలో..

పాలకొల్లు కెనాల్ రోడ్డులో ఉన్న దాసాంజనేయస్వామి ఆలయంలో భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. భక్తులు విచ్చేసి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

వాసవీమాతను దర్శించుకున్న తమిళనాడు భక్తులు

వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలోని శాంతి ధామ్‌ను తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు, సేలం ప్రాంతాలకు చెందిన భక్తులు శుక్రవారం సందర్శించారు. 90 అడుగుల వాసవీమాత పంచలోహ విగ్రహాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వాసవీ హోమంలో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.

సస్యరక్షణ చర్యలతో నష్ట నివారణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా చీడ, పీడల ద్వారా కలిగే నష్టాలను నివారించవచ్చని ఉండి కేవీకే శాస్త్రవేత్త బిందుప్రవీణ తెలిపారు. పేరుపాలెంసౌత్‌లో శుక్రవారం మండల అధికారిణి పి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మామిడి, కొబ్బరి రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మామిడి తోటల్లో పురుగులు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచులు తిరుమాని విజయలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, సొసైటీ ఛైర్మన్ కవురు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

సాహస క్రీడలో అదరహో..!

బాక్సింగ్‌లో రాణిస్తున్న గ్రామీణ యువతులు

మార్టేరు, న్యూస్‌టుడే: పరిమిత వనరులను సద్వినియోగం చేసుకుంటూ కఠోర సాధనతో బాక్సింగ్ క్రీడపై పట్టు సాధించి మెరికల్లా తయారయ్యారు గ్రామీణ ప్రాంతాలకు యువతులు. ఇప్పటికే జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి పతకాలు సొంతం చేసుకున్న వీరు తమకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఇటీవల తిరుపతి, విశాఖపట్నంలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ భవిష్యత్తు లక్ష్యాలను ఇలా వివరించారు.

ఒలింపిక్స్‌లో ఆడాలని

మాది పెనుమంట్ర పంచాయతీ పరిధిలో బ్రాహ్మణచెరువు గ్రామం. అయిదేళ్లుగా బాక్సింగ్‌లో సాధన చేస్తున్నా. జాతీయ స్థాయి పోటీల్లో రజత, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో 13 స్వర్ణ, మూడు కాంస్య పతకాలు సాధించా. ఒలింపిక్స్‌లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించి పతకం తేవడమే నా లక్ష్యం. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్య సాధన కోసం శ్రమిస్తున్నా. **- కప్పల శరణ్య**

వ్యవసాయ కుటుంబం నుంచి

నత్తారామేశ్వరం పంచాయతీ పరిధి పంపనవారిపాలెంలో వ్యవసాయ కుటుంబం మాది. గతంలో నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి స్వర్ణ పతకం సాధించా. జాతీయ స్థాయి పోటీల్లో ఏడు సార్లు పాల్గొని రెండు స్వర్ణ, మూడు రజత పతకాలు అందుకున్నా. అయిదు సార్లు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బాక్సర్ అవార్డులు అందుకున్నా. ఈ క్రీడలో మరికొందరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తా. మంచి కోచ్‌గా గుర్తింపు పొందాలన్నదే నా ఆశ. భవిష్యత్తులో ఐపీఎస్ సాధించడమే నా లక్ష్యం. **- కోడి తేజస్విని వెంకట శైలజ**

ఆసక్తితో నేర్చుకొని

మాది పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం పంచాయతీ పరిధి పంపనవారిపాలెం. నాన్న సర్వీసింగ్ సెంటర్ నిర్వహిస్తారు. అమ్మ గృహిణి. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి స్వర్ణ పతకం అందుకున్నా. జాతీయస్థాయి పోటీల్లో రెండు చొప్పున స్వర్ణ, రజత పతకాలు సాధించా. ఐపీఎస్ సాధించడంతో పాటు ఒలింపిక్స్ దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడమే నా ఆశయం. **- కండిబోయిన మాధవి**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ?చిక్కాల వారి వీధిలో డ్రెయిన్లు పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం.- **నాగేశ్వరరావు, నరసాపురం**

✔తొలగింపు పనులు చేయిస్తాం.- **పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ?చింతరేవు మార్గంలో డ్రెయినుపై మూతలు ధ్వంసమయ్యాయి. దీంతో గ్రామంలోకి పాఠశాల బస్సులు రావడం లేదు.- **రాంబాబు, ముత్యాలపల్లి**

✔డ్రెయినుపై మూతలు ఏర్పాటు చేయిస్తాం.

- వెంకటరమణ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఏఈ

విద్యుత్తు స్తంభం ఏర్పాటు

మార్టేరు, న్యూస్‌టుడే: సత్యవరం పరిధి కమ్మరపుంతకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాన్ని లారీ ఢీకొట్టడంతో దానిని తొలగించి తీగలను తాత్కాలికంగా కొబ్బరి చెట్టుకు కట్టి వదిలేశారు. దీనిపై 'చెట్టే ఆధారం..ప్రాణాలతో చెలగాటం' శీర్షికతో ఈ నెల 26న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆ ప్రాంతంలో శుక్రవారం కొత్త స్తంభం వేయించి తీగలు అమర్చారు.

పరివర్తకానికి దిమ్మె నిర్మాణం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు- పెనుగొండ రోడ్డులో నెగ్గిపూడి లాకు సమీపాన విద్యుత్తు పరివర్తకం దిమ్మె శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన తీరుపై జనవరి 21న 'కూలితే పెనుముప్పే' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అక్కడ కొత్త దిమ్మె నిర్మించి దానిపై పరివర్తకాన్ని అమర్చారు.

చదువుతో పాటు విలువలు నేర్పాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

పోడూరు, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్సీ గోపీమూర్తి పిలుపునిచ్చారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవాన్ని పెనుమదం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపీమూర్తి పాల్గొని 5, 10 తరగతుల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, సర్పంచి తానేటి బాబూరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు దేవరపు దొరబాబు, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు తెలిపారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం 'ప్రజావినతుల పరిష్కార వేదిక' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. 58 మంది పలు అంశాలపై అర్జీలు అందించారని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ తెలిపారు.

వినతులు స్వీకరిస్తున్న రామరాజు, నాయకులు

వీబీజీ రామ్‌జీ పథకంతో పల్లెల అభివృద్ధి

మొగల్తూరు, న్యూస్‌టుడే: 'వీబీజీ రామ్‌జీ' పథకం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని, శ్రామికులకు ఆర్థిక ప్రయోజనం ఉంటుందని మొగల్తూరు ఎంపీడీవో సీహెచ్ శ్రీపావని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ పథకం ప్రయోజనాలపై శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కూలీలకు 125 రోజుల పని దినాలు, కోరిన వారికి పని కల్పించలేకపోతే నగదు చెల్లింపు, సకాలంలో వేతనాలు చెల్లించకపోతే అపరాధ రుసుము అమలులోకి వస్తాయన్నారు. ప్రతి గ్రామానికి తొలుత పది పనులు మంజూరు చేస్తారని.. అవి పూర్తయిన వెంటనే మరో పది పనులకు నిధులు మంజూరు చేస్తారని చెప్పారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

స్థానికులతో మాట్లాడుతున్న గీతాబాయి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి నెలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో గీతాబాయి అన్నారు. పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి చిత్రాయి చెరువుగట్టు ప్రాంతంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చర్మ వ్యాధుల వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. 15 రోజులకు ఒకసారి తాగునీటి ట్యాంకును శుభ్రం చేయించడంతో పాటు నీటి నమూనాలను పరీక్షలకు పంపాలని అధికారులకు సూచించారు. నివేదికలు వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శౌచాలయాలకు తాళాలు!

ఆచంట, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామాల్లో నిర్మించిన సామాజిక శౌచాలాలు చాలా వరకు తాళాలు వేసి ఉంటున్నాయి. ఆచంట మండలం పెనుమంచిలి పంచాయతీ కార్యాలయానికి వచ్చే వారి సౌకర్యార్థం వెనుక భాగంలో రూ. 3 లక్షల వ్యయంతో శౌచాలయాన్ని నిర్మించారు. దీనికి ఎప్పుడూ తాళం వేసి ఉండటంతో వినియోగించే పరిస్థితి లేదు. ఈ సమస్యను ఆచంట డిప్యూటీ ఎంపీడీవో బులిసూరన్న దృష్టికి తీసుకెళ్లగా హెల్త్ క్యాంపుల సమయంలో వాటిని రోగుల అవసరార్థం వినియోగిస్తున్నారని చెప్పారు. కార్యాలయానికి వచ్చే వారు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మార్గంలో ముప్పు!

మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో డ్రెయినేజీపై సిమెంటు దిమ్మ శిథిలమై ఇలా మధ్యలోకి విరిగిపోయింది. ప్రమాద సూచికగా స్థానికులు ఇలా చెట్ల కొమ్మలు ఉంచారు. ఇక్కడ రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

- ఈనాడు, మొగల్తూరు

ఇళ్ల ముందే మురుగు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో శివాలయానికి వెళ్లే మార్గంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్ల ముందు మురుగు నిలిచిపోతోంది. కొందరు డ్రెయినేజీని ఆక్రమించి పూడ్చివేయడంతో రోజుల తరబడి మురుగు నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సుధారాణి తెలిపారు.

మత్స్యశాఖ సంచాలకుడికి వినతి

నరసాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా చర్యలు చేపట్టాలని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు ఆ శాఖ డైరెక్టర్ శంకర్‌నాయక్‌ను కోరారు. విజయవాడలోని మత్స్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందించినట్లు పెద్దిరాజు తెలిపారు.

శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానము
(చిన్నగోపురం), పాలకొల్లు - 534260, ప॥గో॥జిల్లా

చీరల వగైరా వస్త్రములు బహిరంగ వేలం ప్రకటన

ప॥గో॥జిల్లా, పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న **శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానం** (చిన్నగోపురం)నకు భక్తులు సమర్పించిన **చీరలు, జాకెట్ ముక్కలు, పంచెలు, కండువాలు** వగైరాలు ది. 09-03-2026 తేదీ సోమవారం ఉదయం గం॥ 11-00 లకు, దేవదాయ ధర్మాదాయశాఖ, అధికారుల పర్యవేక్షణలో సదరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే శ్రీ స్వామి వారి దేవస్థాన మండపములో బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. కావున ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొని సదరు పై వస్త్రములు పాట పాడుకొని, ధరించి తరించవలసినదిగా కోరుచున్నాము.

పాలకొల్లు
ది. 27-02-2026

రేపాక V.V. ప్రవీణ్‌భాను
ఛైర్మన్ మరియు ధర్మకర్తలు

B.V.V.S. శంకర్
కార్యనిర్వహణాధికారి

కొబ్బరి చెట్లు ఫలసాయం పొందు లైసెన్సు హక్కు కొరకు బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, పొలమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవస్థాన తాలూకు రి.స. నెం. 431లో ఎ. 6.29 సెంట్లు భూమి తూర్పు గట్టుపై గల 43 కొబ్బరి చెట్లు ది 15-03-2026 నుండి 14-03-2028 అనగా 2 సంవత్సరాలు కాలమునకు కొబ్బరి చెట్ల ఫలసాయం పొందు లైసెన్స్ హక్కు కొరకు ది 10-03-2026న ఉదయం 10.00 గంటలకు శ్రీ స్వామి వారి ఆలయం వద్ద శాఖాపరమైన అధికారుల పర్యవేక్షణలో పెద్దలు సమక్షములో బహిరంగ వేలం నిర్వహించబడును. పాటలో పాల్గొనదలచువారు రూ. 5,000/- ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

ముఖ్య పాట షరతులు: హెచ్చు పాటదారు పాట అనంతరం 1 సం.రం పాట సొమ్మును వెంటనే చెల్లించి రశీదు పొందవలెను. మొదటి సంవత్సరం పూర్తి అయిన పిదప మొదటి సంవత్సరం శిస్తునకు పది శాతం పెంపుదల చేసి రెండవ సంవత్సరపు శిస్తుగా చెల్లించే నిర్ణయం. మిగిలిన వివరములకు దేవాలయం వద్ద అడిగి తెలుసుకొనవచ్చును.

పొలమూరు
ది 27-02-2026

సం/- **ఆకుల వెంకట నారాయణరావు**
కార్యనిర్వహణాధికారి, సెల్: 99899 64009

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం - పాలకొల్లు - ప.గో.జిల్లా

షాపులు లైసెన్సు హక్కు పొందుటకు సీల్డు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన
ఆర్.సి.నెం.15/2026 తేది: 26-02-2026

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు పట్టణములో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు దక్షిణ వైపున ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఫస్ట్ ఫ్లోర్ హాల్‌ను స్వాధీనం చేసుకున్న తేదీ నుండి మూడు సంవత్సరంలకు లైసెన్సు హక్కు పొందు నిమిత్తం ది 10-03-2026 తేదీ మంగళవారం ఉ.గం. 9.00 లకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే దేవస్థానం ఆవరణలో టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఈ వేలం పాటలో పాల్గొను వారు క్రింది విధముగా ప్రథమ ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను.

వ.నెం	షాపు డోర్ నెం/ షాపు నెం.	షాపు కొలతలు	ప్రథమ ధరావతు	కాల పరిమితి
1	42-2-47 నెం.లో మూడు భాగములుగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ హాల్	1వ భాగము - 46'.4"X67'.5" 2వ భాగము - 23'.5"X29'.2" 3వ భాగము - 23'.5"X18'.9"	రూ. 30,000/-	ఫస్ట్ ఫ్లోర్ హాల్ స్వాధీనం చేసిన తేదీ నుండి మూడు సంవత్సరంలకు

పాలకొల్లు
తేది. 26-02-2026

సం/- **మీసాల రామచంద్రరావు**
ఛైర్మన్ మరియు సభ్యులు

సం/- **ముచ్చర్ల శ్రీనివాసరావు**
కార్యనిర్వహణాధికారి
73821 28822 - 08814-222822

ముందస్తుగా పది పాఠాలు

తొమ్మిదో తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

పెనుమంట్ర, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. విద్యార్థి జీవితంలో కీలకమైన పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు ముందస్తుగా పదో తరగతి పాఠ్యాంశాలు బోధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించనుంది. వచ్చే నెల 12వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రిడ్జి కోర్సు నెల రోజుల పాటు కొనసాగనుంది. వేసవి సెలవులకు ముందే అసెస్‌మెంట్-2 పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలను జారీ చేసింది. జిల్లాలో 211 ఉన్నత పాఠశాలలు ఉండగా.. వాటిలో తొమ్మిదో తరగతి విద్యార్థులు 12,033 మంది ఉన్నారు. బ్రిడ్జి కోర్సు చదువులో వెనుకబడి విద్యార్థులకు ఉపయోగపడుతుందని డీఈవో నారాయణ తెలిపారు.

భయం పోగొట్టేలా..

బ్రిడ్జి కోర్సులో భాగంగా గణితం, సైన్సు, ఆంగ్లం, హిందీలో విద్యార్థులు పట్టు సాధించడంతో పాటు ఆయా పాఠ్యాంశాలపై భయం పోగొట్టేలా పాఠ్య ప్రణాళికను తీర్చిదిద్దారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు పాటించాల్సిన మెలకువలు, సైన్సులో ప్రాథమిక పాఠ్యాంశాలను బోధించనున్నారు. తెలుగు, ఆంగ్ల వ్యాకరణం, పరీక్షల విధానం, సమాధానాలు ఎలా రాయాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు.

అనుపమకు కీర్తి రత్న పురస్కారం

వాసవీ పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండకు చెందిన సామాజిక సేవకురాలు, వాసవీ క్లబ్ డైరెక్టర్ నూలి అనుపమ ప్రియదర్శిని సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో అందించే 'మహిళా కీర్తి రత్న- 2026' పురస్కారానికి ఎంపికయ్యారు. సామాజిక సేవలకు గుర్తింపుగా తనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారని, మార్చి 3న విజయవాడలో పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని ఆమె శుక్రవారం తెలిపారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

శంకుస్థాపన చేస్తున్న నాయకులు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఇలపర్రు ప్రధాన రహదారి నుంచి జడ్పీ పాఠశాలకు వెళ్లే సీసీ రోడ్డు పనులకు శుక్రవారం నాయకులు శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 80 మీటర్ల మేర రహదారిని నిర్మిస్తున్నట్లు నాయకులు తెలిపారు. సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఇలపర్రు సొసైటీ ఛైర్మన్ కేతా సత్యనారాయణ, ఉప సర్పంచి పిల్లి దుర్గారావు పాల్గొన్నారు.

సృజనాత్మకతే ఆవిష్కరణలకు మూలం

తయారు చేసిన నమూనాలతో విద్యార్థులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు జీవీఎస్వీఆర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ముందస్తుగా శుక్రవారం నిర్వహించారు. హెచ్‌ఎం ఆర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ సృజనాత్మక ఆలోచనలే ఆవిష్కరణలకు మూలమని.. ఈ దిశగా విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి బహుమతులు అందించారు.

కదలవు.. దారి వదలవు!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో ప్రధాన రహదారుల్లో సైతం పశువులు తిష్ఠ వేయడంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గాంధీబొమ్మల కూడలి, దేశాలమ్మగుడి సెంటర్, యడ్లబజార్ తదితర ప్రాంతాల్లో నిత్యం ఉదయం, రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో పశువులు అడ్డుగా కూర్చుంటున్నాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

కోర్టు ఆదేశాలు అమలు చేయండి: ఏఐటీయూసీ

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికుల విషయంలో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. పాలకొల్లు రెల్లిపేటలో రాష్ట్ర పురపాలక వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ శుక్రవారం జరిగింది. సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పురపాలక సిబ్బందిని ఒప్పంద కార్మికులుగానే ఉంచితే వారి శ్రమను అవమానించినట్లేనన్నారు. నాయకులు నెక్కంటి సుబ్బారావు, మందుల ముత్తయ్య, గుమ్మిడి శ్రీనివాస్, తాడికొండ శ్రీనివాస్, ధనాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోండి

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని. . వాటిని వ్యతిరేకించాలని బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సూర్యప్రకాశరావు సూచించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పీచుపాలెం పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. పోక్సోచట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి, న్యాయవాదులు చల్లా దానయ్యనాయుడు, కోటిపల్లి చిట్టి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

దెబ్బతిన్న పైపులైను

మార్టేరు, న్యూస్‌టుడే: పైపులైను పగిలిపోవడంతో ఆలమూరు పంచాయతీ పరిధి కోమటిచెరువు ప్రాంతానికి మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామాలకు నేరుగా గోదావరి జలాలు సరఫరా చేసేందుకు ఈ ప్రాంతంలో భారీ పైపులైను ఏర్పాటుకు రహదారుల వెంబడి పొక్లెయిన్‌తో తవ్వకాలు చేస్తున్నారు. వెలగలేరు ప్రాంతం నుంచి వచ్చే పైపులైను పొక్లెయిన్ తాకిడికి పగిలిపోయింది. దీంతో నీటి సరఫరా పూర్తి నిలిచిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి అవసరాలకు కూడా నీరు లేక మూడు రోజులుగా నరకం అనుభవిస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. పైపులైనును సరిచేసే వరకు ట్యాంకరు ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

ఆదరణ కరవై.. జీవనం దుర్భరమై!

రోడ్డున పడుతున్న వృద్ధులు

అన్నపూర్ణ

నరసాపురం, న్యూస్‌టుడే: ఆదరించే వారు లేక పలువురు వృద్ధులు రోడ్డున పడుతున్నారు. నరసాపురం పట్టణం, మండల కేంద్రమైన మొగల్తూరు ప్రాంతాల్లో పలువురు వృద్ధులు రహదారులపై తిరుగుతూ దాతలు అందించే ఆహారంతో కడుపు నింపుకొంటూ రోజులు గడుపుతున్నారు.

● నరసాపురం పట్టణంలోని వశిష్ఠ గోదావరి తీరంలోని రేవుల పరిసర ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఓ వృద్ధురాలు సంచరిస్తూ స్థానికులు పెట్టింది తింటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆమె పేరు అన్నపూర్ణ అని చెబుతారని.. ఎవరైనా డబ్బు ఇచ్చినా తీసుకోరని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. నాలుగు నెలల కిందట గుర్తుతెలియని కారు ఆమెను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రాంతానికి చెందిన యువకుడు మానవత్వంతో ఆమెకు సపర్యలు చేశారు. ఆమె వద్ద ఆధార్, రేషన్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పింఛను పొందే పరిస్థితి లేదు.

● మొగల్తూరులోని గాంధీబొమ్మ కూడలి ప్రాంతంలో స్థానికేతర వృద్ధుడు కొన్నేళ్లుగా ఉంటూ స్థానికులు పెట్టే ఆహారం తిని జీవిస్తున్నాడు. ఇలాంటి వారిని గుర్తించి ఆదుకునేందుకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 40 సం॥లుగా నరసాపురం, పాలకొల్లు, కృష్ణాజిల్లా జగ్గంపేట స్టాఫ్ నర్స్, హెడ్ నర్స్‌గా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి, ప్రజలు, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొంది, గత పుష్కరాలలో తన వంతు వైద్య సేవలు అందించి విధులు నిర్వహించి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి

శ్రీమతి & శ్రీ **మానుకొండ కృపావరం** గారు
నర్సింగ్ సూపరింటెండెంట్ - గ్రేడ్-II, జిల్లా ఆసుపత్రి - తణుకు

చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకుని
ది. 22-4-2025 ప్రమోషన్‌పై తణుకు ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందించి
NGO మరియు APGEA యూనియన్‌లో జాయింట్ సెక్రటరీగా క్రియాశీలక పాత్ర పోషించి
నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

భర్త: **దాదిపోగు జాకబ్ విజయరాజు**

కుమారులు: **D. బెంజిమెన్** సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, HYD — కోడళ్ళు: **డా॥ ఎలిజిబెత్** MBBS
D. సుకుమార్ సేఫ్టీ ఆఫీసర్, ONGC, Bombay — **హిమబిందు** M.Sc., B.Ed.,

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
మెడికల్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది, జిల్లా ఆసుపత్రి, తణుకు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తణుకు, న్యూస్‌టుడే: తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతులు, నిర్వహణ కోసం శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తణుకు మండలంలో పైడిపర్రు, మండపాక హౌసింగ్ కాలనీలు, మండపాక గ్రామ, వెంపాటిచెరువు, అత్తిలి మండలంలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు అత్తిలిలో కొంత భాగం, మనీరు, బ్యాంకు వీధి, సుబ్రహ్మణ్యస్వామి, వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంతం, ఓల్డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అత్తిలి పెద్దపేట ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మానవత సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షుడు అక్కిన కాశీ విశ్వనాథం ఆర్థిక సహాయంతో స్థానిక ఓరియంటల్ మున్సిపల్ హైస్కూల్, జడ్పీ బాలికోన్నత పాఠశాలలోని మొత్తం 90 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విస్తరణ, అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోడూరి రాధాకృష్ణపతి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం దాతను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు గంగాభావని, తోట వరలక్ష్మి అధ్యక్షత వహించగా జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు, జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ డైరెక్టర్ కటారి శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

తణుకు, న్యూస్‌టుడే: మార్చి 14న తణుకు కోర్టు పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.[illegible] శుక్రవారం తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ ప్రామిసరీ నోటు బకాయి, మోటారు వాహన ప్రమాదాలు, భార్యాభర్తల తగాదా, మనోవర్తి, గృహ హింస, బ్యాంకు రుణ బకాయి, అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. చిన్న చిన్న తగాదా విషయాల్లో కేసులు రాజీ చేసుకొని విలువైన సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలన్నారు. రోజూ ప్రీలోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకునేందుకు న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది, తణుకు మండల న్యాయ సేవల కమిటీని సంప్రదించాలన్నారు.

కొనసా.. గుతున్న ఏకీకృత కుటుంబ సర్వే

నేటికీ పూర్తికాని వైనం

తణుకు, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే నియోజకవర్గంలో నత్తను మరిపిస్తోంది. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2025 డిసెంబరు 26న ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభించింది. గడువులోగా పూర్తి కాకపోవడంతో ఫిబ్రవరి 10 వరకు పొడిగించింది. అప్పటికీ పూర్తికాకపోవడంతో శనివారం నాటికి వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం దూరదృశ్య శ్రవణ సదస్సు ద్వారా అధికారులను ఆదేశించారు. తణుకు నియోజకవర్గంలో ఇంకా 8,413 గృహాలను సర్వే చేయాల్సి ఉండటంతో, ఒక్క రోజులో పూర్తి చేయడం సాధ్యమవుతుందా అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి?

మండలం	గృహాలు	పూర్తయినవి	చేయాల్సినవి
పట్టణం	29864	29175	689
తణుకు	21201	18703	2498
ఇరగవరం	22908	20938	1970
అత్తిలి	23581	20325	3256

సర్వే చేస్తున్న సిబ్బంది

వైకాపా హయాంలో తప్పిదాలు.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేసి మ్యాపింగ్ చేశారు. గ్రామ, వార్డు, వాలంటీర్ల భాగస్వామ్యంతో హడావుడిగా చేపట్టడంతో మ్యాపింగ్‌లో తప్పిదాలు జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో నాడు చేసిన తప్పిదాల వల్ల నేటికీ ఇబ్బందులు తప్పడంలేదు. వాటిని సరి చేయడానికి కూటమి ప్రభుత్వం రంగంలోకి దిగింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చింది. దీని కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్-2025)కు శ్రీకారం చుట్టారు.

పట్టణం తప్ప.. తణుకు పట్టణం మినహా మండలాల్లో ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పట్టణంలో ఇంకా 689 గృహాలు మాత్రమే మిగిలి ఉండగా, తణుకు మండలంలో 2,498, ఇరగవరం 1970, అత్తిలి 3256 గృహాలు సర్వే చేయాల్సి ఉంది. మొదటి నుంచి యాప్ సర్వర్ నెమ్మదించడంతోపాటు సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండటంతో నేటికీ పూర్తికాలేదు. దీంతో కుటుంబ ప్రయోజన కార్డు అందజేసేందుకు మరింత ఆలస్యమవుతోంది.

సీహెచ్‌సీగా వర్గోన్నతి చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)గా వర్గోన్నతి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో సామాజిక ఆరోగ్య కేంద్రంగా వర్గోన్నతి చేస్తూ ఉత్తర్వులు ఇస్తే గత వైకాపా హయాంలో వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సీహెచ్‌సీగా వర్గోన్నతి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆస్పత్రికి దాతలు స్థలాన్ని సైతం సమకూర్చారన్నారు. ఈ నేపథ్యంలో సీహెచ్‌సీగా వర్గోన్నతి చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని.. తక్షణమే టెండర్లు పిలిచి నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

మందుల నాణ్యతపై శ్రద్ధ చూపాలి

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేస్తున్న మందుల నాణ్యతపై ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నకు శాసనమండలిలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఇచ్చిన సమాధానం అసంతృప్తిగా ఉందని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన శాసనమండలిలో మాట్లాడారు. రాష్ట్రంలో 60 నుంచి 70 శాతం మంది ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడి ఉన్నారన్నారు. గత్యంతరం లేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాంటీబయోటిక్స్ సెఫిగ్జిమ్, జీర్ణ వాహిక సంబంధిత ఔషధాలు ప్యాంటాప్రొజల్ మందుల నాణ్యతపై ఆరోపణలొచ్చాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి నాణ్యత గల మందులు మాత్రమే కొనుగోలు చేసి సకాలంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు ఉండేలా పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయాలని కోరారు.

తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరా విషయంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ ఎం.ఏసుబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి శాంపిల్స్ తీసుకొని క్లోరినేషన్ పరీక్ష చేసి రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. పైపులు లీకేజీ ఉన్నా, డ్రెయినేజీల్లో మంచినీటి పైపులున్నా వెంటనే సరిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఇంజినీరు వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్, డిప్యూటీ, అసిస్టెంటు ఇంజినీర్లు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రేలంగి పాఠశాలలో కంటి వైద్య శిబిరం

తణుకు, న్యూస్‌టుడే: రేలంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలకొల్లుకు చెందిన రాజేశ్వరి లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఇరగవరం మండలం రేలంగిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 400 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా 20 మందికి దృష్టి లోపం గుర్తించి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జోనల్ ఛైర్‌పర్సన్ పట్నాల బాబు, మాజీ జోనల్ ఛైర్‌పర్సన్ యంతం రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు చరవాణులకు దూరంగా ఉండాలన్నారు. ఆహారంలో ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. క్లబ్ ఉపాధ్యక్షులు కోలా మూర్తి, సిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చేగొండి హరిబాబు, ట్రెజరర్ కృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని మణి భారతి పాల్గొన్నారు.

వీబీజీరామ్‌జీ పథకంపై అవగాహన

ఇరగవరం, న్యూస్‌టుడే: వీబీజీ రామ్‌జీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎంపీడీవో ఎ.శ్రీనివాసు శుక్రవారం తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఆరు వారాలపాటు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. 125 రోజులు పని దినాలు, బిల్లుల పారదర్శకత, శ్రామిక హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై గ్రామాల్లో చర్చిస్తారన్నారు. మార్చి 2న మండల పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

కమనీయం.. మదనగోపాలస్వామి కల్యాణోత్సవం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని బల్లిపాడులోని రుక్మిణీ, సత్యభామా సమేత మదనగోపాల స్వామి కల్యాణోత్సవం కనులపండువగా సాగింది. గురువారం రాత్రి నిర్వహించిన కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దంపతులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో ఈ క్రతువు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గారపాటి బాబ్జీ, ధర్మయ్య, అశోక్, ఆకుల రామచంద్రరావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ దంపతులు

మంచిలిలో స్వర్ణ ధనుస్సు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అయోధ్యలో కొలువుదీరనున్న కల్యాణ రాముని స్వర్ణ ధనుస్సు, స్వామివారి పాదుకలు, ఉత్సవ విగ్రహాలను గురువారం మంచిలిలో భగవాన్ పూతరేకుల తయారీ కేంద్రం వద్ద భక్తుల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా గురువులు చల్లా శ్రీనివాస శాస్త్రి స్వామివారి కోదండం, పాదుకల విశిష్టతను వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు ధనుస్సును సందర్శించారు.

ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: దువ్వలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి సప్తవాహిక కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, కోలాట భజన, గోవింద నామస్మరణలతో గ్రామ ప్రధాన వీధులు మారుమోగాయి. పరిసర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల సౌకర్యార్థం స్థానిక కేశవస్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన చేశారు.

లక్ష్మీనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఫాల్గుణమాసం ఏకాదశి సందర్భంగా ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలోని లక్ష్మీనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి సుగంధ ద్రవ్యాలు, ఫలరసాలతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందరరావు, భోగవిల్లి రమేష్, ఆలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దండాలమ్మా.. కొండాలమ్మ

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఏపీనిట్ సమీపంలోని కొండాలమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు.

నీటి నిల్వలు.. దోమల పుట్టుకకు ఆవాసాలు

తణుకు, న్యూస్‌టుడే: నీటి నిల్వలు దోమల పుట్టుకకు ఆవాసాలని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గంధం వారి వీధిలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత అని అందరూ గుర్తించి దోమల నిర్మూలనకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వార్డ్ హెల్త్ కార్యదర్శి వి.రాజకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.విమల, అంగన్‌వాడీ టీచర్ కె.నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 12వ వార్డు తాడేపల్లి చెరువు ఏరియాలో శుక్రవారం ఉదయం ఆరోగ్యశాఖ సిబ్బంది డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. మలేరియా ఉప అధికారి నాగబాబు మాట్లాడుతూ దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగీ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్‌వీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉనికిలి

అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా

రిక.నెం 4/24 తేది: 28-2-2026

టెండరు ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి మండలం, ఉనికిలి గ్రామ పంచాయతీకి 2026-2027 సం॥కు అనగా ది. 1-4-2026 నుండి 31-3-2027 వరకు గల కాలమునకు ఈ దిగువ తెల్పిన సామగ్రి సప్లయి చేయుటకు మరియు వివిధ సేవలు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు సంబంధించిన సిబ్బంది యొక్క సీలు టెండర్లు ది. 10-3-2026వ తేదీ ఉదయం 10-00 గంటలకు గ్రామ పంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గం॥లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం	టెండరు వివరం	వ్యక్తుల సంఖ్య	చెల్లించవల్సిన ధరవత్తు
1.	పారిశుద్ధ్య సేవలు	4	రూ.50/-
2.	మంచినీటి సరఫరా సేవలు	1	రూ.50/-
3.	వీధిలైట్లు రిపేర్లు చేయుటకు	1	రూ.50/-
4.	వాటర్ వర్క్స్ సామాన్లు		రూ.100/-
5.	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు		రూ.100/-
6.	వీధి లైట్స్ విడిభాగములు మరియు కొత్తసెట్స్		రూ.100/-
7.	స్టేషనరీ సామానులు సప్లయి		రూ.100/-

సం/- శ్రీమతి ఎ. శ్రీరంగ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, ఉనికిలి

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్): పోస్టల్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహిస్తున్న ఆధార్ నవీకరణ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి ఉండ్రాజవరపు చంద్రిక సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఆధార్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆమె ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎ.శివకృష్ణ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు
IA No.s: 1, 2 and 3/2025 in OS No: 4/2023

Between:
మండ ప్రవీణ సుజాత ... పిటీషనర్/వాది
మరియు
బెల్లపుకొండ చంద్రమ్మ (Died) మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై నంబరు గ్రంథములో R3 to R7 నోటీసులు కోర్టు నుండి తీసుకోకుండా జాగు చేయుచున్నందున మిమ్ములను శ్రీ కోర్టు వారు ఈ పబ్లికేషన్ ద్వారా ఈ క్రింది వారు ది. 24-3-2026 తేదీన ఉదయం గం. 10.30 ని॥కు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షములో పై పిటిషన్లు అనగా IAs: 1/25, 2/25 మరియు 3/25 పరిష్కారము చేయబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

R3: గంధం వీరమణి W/o నెలబాలుడు, బొమ్మలవీధి, D.No. 35-33-4B, సత్యవతి నిలయం, సజ్జాపురం, తణుకు
R4: బెల్లపుకొండ రామకృష్ణ S/o జగ్గారావు, బొమ్మలవీధి, D.No. 35-33-4B, సత్యవతి నిలయం, సజ్జాపురం, తణుకు
R5: బెల్లపుకొండ వెంకట రమణమణి W/o నాగేశ్వరరావు, బొమ్మలవీధి, D.No. 35-33-4B, సత్యవతి నిలయం, సజ్జాపురం, తణుకు
R6: బెల్లపుకొండ శ్రీవిద్య D/o నాగేశ్వరరావు, బొమ్మలవీధి, D.No. 35-33-4B, సత్యవతి నిలయం, సజ్జాపురం, తణుకు
R7: బెల్లపుకొండ శ్రీలేఖ D/o నాగేశ్వరరావు, బొమ్మలవీధి, D.No. 35-33-4B, సత్యవతి నిలయం, సజ్జాపురం, తణుకు

మిమ్ములను బెల్లపుకొండ చంద్రమ్మ వారసులుగా చేర్చమని పై పిటిషన్లు దాఖలు చేయడమైనది.

సం/- **R.వెంకటేశ్వరరావు**
తణుకు **R.ఫణి ప్రకాష్, M.స్నేహలిఖిత**
25-2-2026 అడ్వకేట్స్, తణుకు

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, రామచంద్రరావు పేట, సెంట్. జోన్స్ స్కూలు దగ్గర కాపురస్తులు పలివెల వేణుగోపాలరావు గారి కుమారుడు పలివెల ఏకాంబేశ్వరరావు గారు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకమునకు తెలియపర్చునది.

ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని పన్నాసి రామకృష్ణ గారి భార్య పన్నాసి నాగమణి గార్కి చెందిన షెడ్యూలు స్థిరాస్తి ఎటువంటి వివాదములు లేని స్థిరాస్తి అని మా క్లయింటును నమ్మించి స్థిరాస్తి క్రయ అగ్రిమెంటు రీత్యా క్రయపర్చినారు. సదరు పన్నాసి నాగమణి గార్ని నమ్మి షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేసినారు. సదరు స్థిరాస్తి అమ్మకంపై ఎవరికైనా అభ్యంతరములు వున్నా ఈ ప్రకటన ప్రచురించిన 5 రోజులు లోగా అభ్యంతరములు వ్రాత పూర్వకముగా మా క్లయింటుకు తెలియపర్చవలెను. ఎటువంటి అభ్యంతరములు లేనియెడల మా క్లయింటు సదరు క్రయాస్తిని మా క్లయింటు పేరున సదరు పన్నాసి నాగమణి వద్దనుండి క్రమమైన రిజిష్టర్డు దస్తావేజు పొందగలరని, దర్మిలా అభ్యంతరములు చట్ట రీత్యా చెల్లవని ఈ పబ్లిక్ నోటీసు పూర్వకముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు: ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ రిజిష్ట్రారు పరిధిలో చేరిన తాడేపల్లిగూడెం (మం), పెదతాడేపల్లి (గ్రా) తాలూకు R.S. No. 744/1, 744/2 య.2.60 సెంట్లు భూమిని నివేశ్న స్థలములు విడదీసి వ్రాయించి ప్లాను దాఖలా ప్లాటు నెం. 10, 355 చ॥గ॥లు పడమర వైపు 177.5 చ॥గ॥ స్థలము పెద తాడేపల్లి గ్రామ పంచాయతీ వారిచే ఆర్.సి.సి. బిల్డింగ్ ప్లాను అప్రూవల్ పొందిన డోర్ నెం. 2-10, అసిస్మెంటు నెంబరు 11.01 ఆర్.సి.సి. బిల్డింగునకు హద్దులు: తూర్పు: మారోతు చిన సిద్ధిరాజు గారి స్థలము దక్షిణం: కే.ఎన్.రోడ్డు, పడమర: ప్లాటు నెం. 9 స్థలం, ఉత్తరం: ప్లాటు నెం. 16 స్థలము పై హద్దుల మధ్య 177 చ॥గ॥లు స్థలం బిల్డింగు యావత్తు యిజ్‌మెంటు హక్కులతో సహా.

తాడేపల్లిగూడెం Sd/- **M.Srinivasa Rao**
27-02-2026 Advocate, T.P.Gudem

అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

తణుకు, న్యూస్‌టుడే: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదరణ సేవా ఫౌండేషన్ రూపొందించిన పోస్టర్‌ను శుక్రవారం ఫౌండేషన్ అధ్యక్షురాలు, డీవీఎంసీ సభ్యురాలు వి.ఆశాజ్యోతి ఆధ్వర్యంలో భీమవరంలో కలెక్టర్ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారిత సాధించాలంటే చదువు ప్రామాణికంగా తీసుకోవాలని, విద్యను మధ్యలో నిలిపివేసిన బాలికలను గుర్తించి చదువు కొనసాగేలా స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలన్నారు. మహిళల అభ్యున్నతికి, పేదల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్న ఆశాజ్యోతికి కలెక్టర్ అభినందించారు.

కర్మాగారాల బూడిదతో ఇబ్బందులు

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి పరిసర ప్రాంతాల్లోని కర్మాగారాల నుంచి నల్లటి బూడిద వెలువడుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని రోజులుగా వస్తున్న బూడిద కారణంగా జామ, అరటి, కూరగాయ తోటలు, పాదులు వంటివి దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాయలపై బూడిద పేరుకుపోవడంతో తెగుళ్లబారిన పడుతున్నాయని, మార్కెట్లో మంచి ధర దక్కడం లేదని చెబుతున్నారు. అంతేగాక తెల్లవారుజామున మంచు కురుస్తుండటంతో ఈ ప్రభావం తోటలపై మరింత ఎక్కువగా ఉంది. తాగునీటి ట్యాంకులకు మూతల్లేని చోట్ల నీళ్లపై నల్లటి పొరలా బూడిద పేరుకుపోతోందని చెబుతున్నారు. ఈ సమస్యను ఎంపీడీవో ఎ. శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుచేస్తే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన వివరించారు.

భవన నిర్మాణాల పరిశీలన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం 32వ వార్డులో నిర్మాణంలో ఉన్న రెండు భవనాలను మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు శుక్రవారం తనిఖీ చేశారు. రెండు భవనాలకు కొలతలు తీసుకుని భవన యజమానులకు తగు సూచనలు చేశారు. 2025 బీపీఎస్ కింద ఈ తనిఖీలు చేశామని కమిషనర్ తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి.సీతారాం, టౌన్ ప్లానింగ్ అధికారి వి.జగదీశ్వరరావు, వార్డు ప్లానింగ్ కార్యదర్శి హేమంత్ తదితరులున్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలంలో శనివారం పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో ఎ.శ్రీనివాసు శుక్రవారం తెలిపారు. మార్చి ఒకటి ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నామన్నారు. పింఛనుదారులు గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలి

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్) న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణకు అందరూ సహకరించాలని తణుకు జిల్లా ఆసుపత్రి వైద్యుడు, మానసిక నిపుణుడు కృష్ణారెడ్డి సూచించారు. పెంటపాడు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో రాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బాలికల హక్కులు, పరిరక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లలోపు బాలల హక్కులు ప్రతి ఒక్కరూ కాపాడుతూ వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారులు ఎం.శ్రీనివాస్, టీవీ.రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో సరైన అవగాహన కల్పించాలని సూచించారు. పెంటపాడు ఏఎస్సై రాజేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భవాని, సుజాత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణారెడ్డి







ఆది దంపతుల కల్యాణం... మురిసె భక్తజనం

వేంపల్లె మండలం నందిపల్లెలో నందీశ్వరాలయ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఆది దంపతులైన శివ పార్వతుల కల్యాణాన్ని శుక్రవారం కమనీయంగా నిర్వహించారు. తొలుత దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేదికపై కొలువుదీర్చారు. అనంతరం వేద మంత్రాల మధ్య కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తిచేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి తిలకించారు. - న్యూస్‌టుడే, వేంపల్లె (చక్రాయపేట)

కలలు కల్లలై.. కన్నీరు ఏరులై

మృత్యువులోనూ వీడని ఏడడుగుల బంధం

బద్వేలు, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ఆ ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. జీవితమంతా సంతోషంగా గడపాలని కలలు కన్నారు. విధికి కన్ను కుట్టింది. రోడ్డు ప్రమాదం రూపంలో పెళ్లైన మూడు నెలలకే వాటన్నింటినీ కల్లలు చేసింది. ఇద్దరినీ కానరాని లోకాలకు వెళ్లేలా చేసింది. ఈ ఘటనకు సంబంధించి బి.మఠం పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. బద్వేలు కుమ్మరి కొట్టాలకు చెందిన సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి దంపతుల రెండో కుమారుడు ప్రసాద్(24). ద్విచక్ర వాహనాల మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నారు. కాకినాడ జిల్లా కాకినాడ నగరానికి చెందిన కావ్య(20)ను ప్రేమించి మూడు నెలల కిందట పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరు ద్విచక్ర వాహనంపై మైదుకూరులోని బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ కొన్నిరోజులు బంధువులతో గడిపి బద్వేలుకు తిరుగు ప్రయాణమయ్యారు. బి.మఠం సమీపంలోని దొడ్ల డెయిరీ వద్దకు రాగానే మైదుకూరు వైపు నుంచి వస్తున్న లారీ వీరి వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. దీంతో చక్రాల కింద నలిగి ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరారవ్వగా.. లారీని బి.మఠం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రసాద్, కావ్య దంపతులు (పాత చిత్రం)

తితిదే ఆలయాల డిప్యూటీ ఈవో నియామకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట తితిదే ఆలయాల ఇన్‌ఛార్జి డిప్యూటీ కార్యనిర్వహణాధికారిగా శివప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రశాంతి ఇన్‌ఛార్జి అధికారిగా పర్యవేక్షిస్తున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చే నెల 22 వరకు ఆమె సెలవుపై వెళ్లారు. ఆ స్థానంలో శివప్రసాద్‌ను తాత్కాలికంగా నియమించారు. ఈయన ఒంటిమిట్ట కోదండ రామాలయం, దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, జమ్మలమడుగు నారాపుర వేంకటేశ్వరస్వామి, తాళ్లపాకలోని చెన్నకేశవ, సిద్ధేశ్వరస్వామి, బోయనపల్లిలోని అన్నమయ్య 108 విగ్రహం, వేంకటేశ్వరస్వామి ఆలయం, నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయాల పరిపాలన పనులు పర్యవేక్షించాల్సి ఉంటుంది.

విజిలెన్స్‌లో ఇంటి దొంగలు

? ఎస్పీ: ప్రొద్దుటూరు, మైదుకూరు కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా సాగిస్తున్నారు. ప్రత్యేక దృష్టి పెట్టండి.
✓ అధికారులు: ఆ రెండు కేంద్రాల్లో దాడులు నిర్వహించాం. ఎక్కడా ఏమీ దొరకలేదు సర్. అక్కడంతా బాగుంది.

?: ఏకంగా చౌక దుకాణాల నుంచే బియ్యం దళారుల చేతిలోకి వెళ్లిపోతోంది. కార్డుదారులకు కిలోకు రూ.9 చొప్పున చెల్లించి స్వాహా చేస్తున్నారు. ఈ బియ్యాన్ని ప్రభుత్వం దాదాపు రూ. 43 వరకు వెచ్చించి సేకరిస్తోంది. అక్రమార్కులను వల పన్ని పట్టుకోండి.
✓: దుకాణాన్ని గాలిస్తున్నాం సర్. ఎక్కడా అలాంటి అక్రమం సాగుతున్నట్లు మా దృష్టికి రాలేదు. అంతా సవ్యంగానే ఉంది.

?: కర్ణాటక నుంచి డీజిల్ అక్రమంగా తెచ్చి వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లో విక్రయిస్తున్నారు. ఈ దందా ప్రొద్దుటూరు, పులివెందులలో ఎక్కువగా సాగుతోంది. గుత్తేదారులే ఎక్కువగా తెస్తున్నారు. తద్వారా జీఎస్టీ రూపంలో రాష్ట్ర ఖజానాకు భారీగా గండి పడుతోంది. అరికట్టేలా ప్రత్యేక నిఘా పెట్టండి.
✓: గాలిస్తున్నాం సర్. ఎక్కడా అలాంటి ఆనవాళ్లు కనిపించలేదు. నిఘా అయితే పెడుతున్నాం.

- ఇదీ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌ఛార్జి ఎస్పీ షరీఫ్ కరీముల్లా.. ఆ శాఖలోని కింది స్థాయి అధికారుల మధ్య తరచూ సాగే సంభాషణ.

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడనేది నానుడి. ఈ విషయం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి ముమ్మాటికీ నిజం. జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో అనేక దందాలు సాగాయి.. సాగుతున్నాయి. వీటిపై నిఘా ఉంచి పట్టుకోవాల్సిన వాళ్లు ఆ విషయాన్ని విస్మరిస్తున్నారు. ఉన్నతాధికారులకు మస్కా కొడుతున్నారు. కొందరైతే అక్రమార్కులకు కొమ్ముకాస్తూ దాడుల సమాచారాన్ని ముందస్తుగా అందిస్తున్నారు.
- ఈనాడు, కడప

క్లీన్‌చిట్ ఇచ్చేశారు

అక్రమార్కులకు కొమ్ము
బాగుందంటూ కితాబు

వైకాపా హయాంలో పాడా కింద పులివెందులలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. వీటిని నిగ్గుతేల్చమంటే అంతా సవ్యంగా ఉందంటూ క్లీన్‌చిట్ ఇచ్చేశారు. అనుమానించిన రాష్ట్ర స్థాయి అధికారులు. మరో బృందాన్ని నియమించి శోధించడంతో భారీగా అక్రమాలు వెలుగుచూశాయి. బినామీ గుత్తేదారుల దగ్గర నుంచి ఇంజినీరింగ్ అధికారుల వరకు అవినీతి వెలుగులోకి వచ్చింది.

కర్ణాటక సరిహద్దులో ఇటీవల పోలీసులకు పట్టుబడిన డీజిల్ ట్యాంకర్

● జీఎస్టీకి గండి కొడుతున్నారు: మైదుకూరు, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నుంచి రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తోంది. మన దగ్గర కంటే లీటరు డీజిల్ దాదాపు రూ. 10 తక్కువకు కర్ణాటకలో లభిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు ట్యాంకర్ల కొద్దీ డీజిల్ తెచ్చి ఇక్కడ వినియోగిస్తూ జీఎస్టీకి గండి కొడుతున్నారు. ఇటీవల కర్ణాటక నుంచి రాష్ట్ర సరిహద్దులోకి ప్రవేశిస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను విజిలెన్స్ ఉన్నతాధికారులు స్వయంగా పట్టుకున్నారు. అయినా జిల్లా అధికారులు మాత్రం అలాంటివేమీ లేవంటూ కొట్టి పడేస్తున్నారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్ట్‌లు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a
Zoom ID - 953 5694 9081 Passcode: 115422

అగ్గి పుడితే బుగ్గే

రాజంపేట దీప్ లాడ్జిలో బస చేసిన వారిని ప్రమాదం నుంచి రక్షించేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

● గాలిలో దీపంలా మారిన లాడ్జిల్లో భద్రత
● ఎన్‌వోసీ లేకుండానే ఇష్టారీతిన నిర్వహణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే

రాజంపేటలో బుధవారం అర్ధరాత్రి హోటల్ దీప్ లాడ్జిలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఒకరు సజీవ దహనమయ్యారు. ఆరుగురు గాయపడ్డారు. ఈ ప్రమాదంతో లాడ్జిల్లో భద్రతపై ఇప్పుడు అనేక ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల లాడ్జిలు సుమారు 350 వరకు ఉన్నాయి. వీటిల్లో చాలా వరకు ఎన్‌వోసీలు లేకుండానే నిర్వహిస్తున్నారు.

● నిబంధనలకు నిలువునా పాతర: కడప పాత బస్టాండ్, అప్సర కూడలి, చెన్నూరు బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, మురళీ థియేటర్ సమీపంలో, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న లాడ్జిల్లోని కొన్నింటిలో సరైన వసతులు కానరావు. చాలా వాటిల్లో ఒకే ప్రవేశ ద్వారం ఉంది. మరికొన్ని కాలం చెల్లిన భవనాల్లో నిర్వహిస్తున్నారు. విద్యుత్తు పరికరాలు పాతవి కావడం, సరైన వైరింగ్ లేకపోవడంతో షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నాయి. లాడ్జిలు ప్రజలకు అనుకూలంగా ఉన్నాయా లేవా అని అగ్నిమాపక అధికారులు తనిఖీ చేయాలి. ఏర్పాటుకు తొలుత స్థానిక సంస్థల సిబ్బంది అనుమతి ఇవ్వాలి. ఇవేమీ సక్రమంగా సాగడం లేదు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● ఎన్‌వోసీ తప్పనిసరి: లాడ్జిలు, షాపింగ్ మాల్స్, ఇతర వాణిజ్య సముదాయాల యజమానులు అగ్నిమాపక కేంద్రం నుంచి తప్పనిసరిగా ఎన్‌వోసీ తీసుకోవాలి. భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు పోతాయి. వ్యాపారులు అగ్ని నిరోధక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్తు వైరింగ్ బాగుండేలా చూసుకోవాలి. అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేసుకోవాలి. - శరత్‌బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి

వైకాపా కడప కోటకు బీటలు

తెదేపాలో కేఎంసీ కార్పొరేటర్ల చేరికలు
ఎన్నికలకు ముందు కీలక పరిణామాలు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: పెట్టని కోటంటూ చెప్పుకొనే చోట చోటుచేసుకుంటున్న పరిణామాలు వైకాపాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎదురే లేదంటూ బీరాలు పలికిన పలువురిని ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. కార్పొరేషన్ ఎన్నికలకు ముందు పలువురు పార్టీని వీడుతుండటం వారిలో కలకలం రేపుతున్నాయి. కడప నియోజకవర్గంలో వైకాపాకు కీలకమైన కొందరిలో ఇద్దరు సీనియర్ కార్పొరేటర్లు తాజాగా కాడి పడేశారు. ఆ పార్టీకి, తమ పదవులకు రాజీనామా చేశారు. ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొన్నారు.

జగన్ పర్యటన ముగిసిన గంటల్లోనే

వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి మంగళ, బుధవారాల్లో పులివెందుల నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన పర్యటన ముగిసిన కొన్ని గంటల్లోనే కార్పొరేటర్లు, సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మేయర్ సురేష్‌బాబుకు అత్యంత ముఖ్యులైన రామలక్ష్మణరెడ్డి(13వ డివిజన్), శివకోటిరెడ్డి(12వ డివిజన్) వైకాపాను వీడారు. 46వ డివిజన్‌కు చెందిన మరో నాయకుడు నాగేంద్రరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి తెదేపాలో చేరారు.

పాలక వర్గానికి మిగిలింది 18 రోజులే

కడప నగర పాలక సంస్థ పాలకవర్గం పదవీ కాలం మరో 18 రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో వైకాపా కార్పొరేటర్లు ఆ పార్టీకి ఒక్కొక్కరుగా రాజీనామాలు చేసి తెదేపాలో చేరుతుండటం అగ్ర నేతల్లో కలవరం రేపుతోంది. స్థానిక సమరానికి ఇంకా గంట కూడా కొట్టక ముందే సాగుతున్న తీరుతో ఏంచేయాలో పాలుపోని స్థితిలో పడ్డారు.

సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే మాధవి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డితో కార్పొరేటర్లు రామలక్ష్మణ్‌రెడ్డి, శివకోటిరెడ్డి

☛ చిన్నచౌకులో ప్రాభవం కోల్పోయినట్లేనా!: కడప నగరంలోని చిన్నచౌకు కంచుకోటలా ఉంటూ వస్తోంది. ఆ ప్రాంతంలో మాజీ మేయర్ సురేష్‌బాబు ముఖ్య నేతగా చలామణి అవుతున్నారు. ఆయన కోటరీలోని అత్యంత ముఖ్య నాయకులు పార్టీని వీడుతున్నట్లు రెండు వారాల క్రితమే సంకేతాలిచ్చారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి చర్చించినా నిర్ణయం మార్చుకోలేదు. ఇప్పటికే 2, 3, 6, 8 కార్పొరేటర్లు తెదేపాలో చేరారు. చిన్నచౌకు పరిధిలో కీలకమైన మరో ముఖ్య నాయకుడు కూడా ఉవ్విళ్లూరుతున్నారు. మరికొందరూ అదే బాట పట్టనున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో చిన్నచౌకు ప్రాంతంలో వైకాపా ప్రాభవం కోల్పోయినట్లైంది.

కీలకంలో సారథి కుర్చీ ఖాళీ

కడప, న్యూస్‌టుడే: జిల్లాలో జల వనరుల శాఖ ప్రాజెక్టుల విభాగం ముఖ్య సాంకేతిక నిపుణుల కార్యాలయంలో ఇన్‌ఛార్జిల పాలనే సాగుతోంది. కీలకమైన ఈ శాఖలో రెగ్యులర్ సీఈ పోస్టు భర్తీకి నోచడం లేదు. పొరుగు ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. మూడేళ్లలో ఏడుగుర్ని ఇదే తీరున నియమించారు. సారథి కుర్చీని మాత్రం ఖాళీగా ఉంచుతున్నారు.

ఈ పనులపై ప్రభావం

● ప్రాజెక్టులు, కాలువల పనుల పరిశీలన. ● ఆయకట్టుకు నీరివ్వడానికి క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు. సర్కిల్ ఎస్ఈలు, ఆయా డివిజన్ల ఈఈలు, డీఈలు, ఏఈలతో మాట్లాడి సమన్వయం చేసుకోవడం. ● ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న అభ్యర్థనల పరిశీలన. ● సాంకేతిక లోపాలను గుర్తించి అధిగమించడం. ● జిల్లా నీటి అవసరాలను ఉన్నతాధికారులకు నివేదించడం. ● పరిపాలన, సాంకేతిక అనుమతులకు కృషి. నిధుల మంజూరు. ● రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం. ● గుత్తేదారులతో చర్చించి పనుల వేగవంతానికి కార్యాచరణ రూపొందించడం వంటివి సీఈ బాధ్యతలు. ఇంతటి కీలకమైనవి రెగ్యులర్ అధికారి లేక పరుగులు తీయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయి అధికారిని నియమించాల్సి ఉంది.

జొన్నకేవీ కొనుగోలు కేంద్రాలు?

జమ్మలమడుగు ప్రాంతంలో సాగవుతున్న జొన్న పంట

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జిల్లాలో శనగ, కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏళ్ల తరబడి ఇళ్లు, ప్రైవేట్ గోదాముల్లో మగ్గుతున్న దిగుబడులను అమ్ముకునే అవకాశం కల్పించారు. జమ్మలమడుగు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ నెల 23న శనగ, కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉంది. రైతులు ఎక్కువగా సాగవుతున్న జొన్నకూ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అమ్ముకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. దళారుల బారిన పడి తక్కువకు తెగనమ్ముకుంటున్నారు.

దిగుబడికి దక్కని గిట్టుబాటు ధర

● బహిరంగ దోపిడీ: వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పాటు మద్దతు ధర వంటి కారణాలతో జిల్లాలో జొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. జిల్లావ్యాప్తంగా 6,209 హెక్టార్లకుగాను అధికారికంగా 2,101 హెక్టార్లలో సాగు చేశారు. ఒక్కో ఎకరాకు రూ. 18 వేల నుంచి రూ. 20 వేల వరకు ఖర్చు చేశారు. సరాసరి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటా(100 కిలోలు)కు రూ. 3,850గా ప్రకటించింది. అయితే బహిరంగ మార్కెట్‌లో తెల్లజొన్నలు రూ. 2,400, పచ్చ జొన్నలు రూ. 3,400కు దళారులు కొనుగోలు చేస్తున్నారు. బయట మార్కెట్ కంటే ప్రభుత్వ మద్దతు ధర రూ. 1,400 ఎక్కువ ఉంది. ఈ మొత్తాన్ని రైతులు కోల్పోతున్నారు. అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో మేలు.

ఆధార్‌లో మార్పులు, చేర్పులకు ఫోనుంటే చాలు

కమలాపురం, న్యూస్‌టుడే: సాంకేతికతపై పట్టు ఉంటే ఆధార్ కార్డు డౌన్‌లోడ్, వివరాల మార్పులు, చేర్పుల కోసం ఆధార్ కేంద్రాలు, నెట్ సెంటర్ల చుట్టూ తిరిగి వ్యయప్రయాసలకు లోనవ్వాల్సిన అవసరం ఉండదు. ఇటీవల విడుదల చేసిన ఆధార్ యాప్. . ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు క్షణాల్లో ఈ పనులన్నీ చేసుకోవచ్చు.

మీకోసం

● ఎలా అంటే!: గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఆధార్ అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తికాగానే ఆధార్ వివరాలు నమోదు చేసి, ఓటీపీ, ముఖ నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం ఆరు సంఖ్యలతో కూడిన పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్ కార్డు కనిపిస్తుంది. కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఐచ్ఛికాలు కనిపిస్తాయి. వీటి ద్వారా కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతరులకూ పంపొచ్చు.

● క్షణాల్లో పూర్తి: సర్వీస్ పేజీ తెరవగానే చరవాణి నంబరు అప్‌డేట్, అడ్రస్ అప్‌డేట్ ఐచ్ఛికాలు కనిపిస్తాయి. వీటిని ఎంపిక చేసుకుని మార్పులు, చేర్పులను ముఖ ఆధారిత నిర్ధారణ ద్వారా క్షణాల్లో పూర్తి చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులవీ నవీకరించుకోవచ్చు.

ఔత్సాహికులకు విస్తృత పారిశ్రామిక అవకాశాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని.. ఆ దిశగా వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా ఆదేశించారు. పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం కడప కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటు, విస్తృత ఉపాధి అవకాశాల కల్పనకు సమన్వయంతో పనిచేయాలన్నారు. యువతకు బ్యాంకులు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. సమీక్షలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్ బాషా, సిక్కీ సమన్వయకర్త జ్ఞాన ప్రకాశ్, డీసీఎఫ్ చిన్నారావు, ఎల్డీఎం జనార్దనం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జేసీ నిధి మీనా

పట్టుకున్న నగదు రూ. 2.52 కోట్లు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: సరైన బిల్లులు లేకుండా కారులో తరలిస్తున్న రూ. 2.52 కోట్ల నగదును ఎర్రగుంట్ల ఠాణా సమీపంలో పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సై నాగమురళీతో కలిసి సీఐ విశ్వనాథ్ రెడ్డి వెల్లడించారు. ఇవీ ఆ వివరాలు... ● ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. ముద్దనూరు వైపు నుంచి కారులో వస్తూ కొందరు తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ● అప్రమత్తమైన ఎస్సై తన సిబ్బందితో కలిసి కారును ఆపారు. ● తనిఖీ చేయగా రూ. 2.52 కోట్ల నగదు లభ్యమైంది. ● కారులోని వ్యక్తులు ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన గగ్గటూరి ఇబ్రహీం, బోధనం అమీర్‌బాబులుగా గుర్తించారు. ● ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన బంగారు వ్యాపారి మీరావలీ 1.5 కిలోల బంగారాన్ని మహారాష్ట్రకు చెందిన శంకర్ నారాయణతో కలిసి గుంతకల్లులో విక్రయించారు. ● సంబంధిత నగదు తెస్తూ వీరు పట్టుబడ్డారు. అయితే ఈ మొత్తానికి సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ విశ్వనాథ్‌రెడ్డి.. పక్కన ఎస్సై నాగమురళీ

రాక్రీట్ సంస్థ మోసంపై పులివెందులలో కేసు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని జగనన్న హౌసింగ్ మెగా లేఅవుట్‌లో చోటుచేసుకున్న అవకతవకలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి రాజారత్నం ఫిర్యాదు మేరకు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. నిర్మాణ బాధ్యతలు దక్కించుకుని పనులు చేయకుండా మోసం చేసినందుకు రాక్రీట్ సంస్థపై ఫిర్యాదు చేసినట్లు రాజారత్నం తెలిపారు. కాలనీలో 4,900 ఇళ్లను ఆ సంస్థ అసంపూర్తిగా చేసి వదిలేసిందని చెప్పారు. అనర్హులకు గృహాల మంజూరు పైనా విచారణ చేశామని, కలెక్టర్ ఆధ్వర్యంలో వారిని జాబితా నుంచి తొలగించనున్నట్లు చెప్పారు.

మొండోళ్లకు ఉలికిపాటు!

కడప నగరపాలక, న్యూస్‌టుడే: మంచినీటి పన్ను చెల్లించకుంటే కుళాయి కనెక్షన్‌ను నగరపాలక ఇంజినీరింగ్ అధికారులు తొలగిస్తున్నారు. రూ. 10 వేలు., అంతకంటే ఎక్కువ మొత్తం మొండి బకాయిలపై తాజాగా దృష్టి పెట్టారు. ఇప్పటికే కడప నగరంలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు 400 వరకు కనెక్షన్లు తొలగించారు. భారీ మొత్తంలో నీటి పన్ను బకాయిలుంటే ఆ భవనానికి విద్యుత్తు సరఫరా కూడా నిలిపేయాలని ట్రాన్స్‌కో అధికారులకు లేఖ రాస్తున్నారు. పూర్తిగా చెల్లించినట్లు రసీదు చూపితేనే తిరిగి కనెక్షన్ ఇస్తున్నారు. ఈ తీరుతో మొండి బకాయిదారులు ఉలిక్కి పడుతున్నారు.

కేఎంసీలో పేరుకుపోయిన బకాయిలు
కుళాయి కనెక్షన్ తొలగించేలా చర్యలు

● బకాయిదారుల్లో పలువురు పెద్దలు: ● కడప నగరం బీకేఎం వీధిలోని ప్రముఖ నగల దుకాణం, ఆర్టీసీ బస్టాండ్, ద్వారకానగర్ ప్రాంతాల్లోని బహుళ అంతస్తుల భవనాలు రూ. లక్షల్లో నీటిపన్ను బకాయి పడ్డాయి. ● రైల్వే స్టేషన్ రోడ్డులోని ఒక లాడ్జి, ప్రముఖ బీమా సంస్థ ప్రాంతీయ కార్యాలయం, ఆ సంస్థ ఉద్యోగుల గృహ సముదాయం దాదాపు రూ. 20 లక్షలకు పైగా పన్ను చెల్లించాల్సి ఉంది. ● వైకాపాకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి, తెదేపాకు చెందిన కీలక నాయకుడి వాణిజ్య భవనానికీ నీటి పన్ను బకాయిలున్నాయి. ● ప్రైవేట్ వైద్యశాలలు, రెస్టారెంట్లు, పాఠశాలలు, భారీ భవన సముదాయాల నుంచి భారీ మొత్తంలో పన్ను వసూలు కావాల్సి ఉంది.

సాధారణ కుళాయి కనెక్షన్లు	61,294
కమర్షియల్ కనెక్షన్లు	446
చెల్లించాల్సిన పన్ను	రూ. 14.8 కోట్లు
ఇప్పటి వరకు వసూలు	రూ. 6.12 కోట్లు

హవ్వ.. కమర్షియల్‌వి ఇంతేనా!

కడప నగరపాలక పరిధిలో ఉన్న మొత్తం కమర్షియల్ కుళాయి కనెక్షన్ల సంఖ్య 446 మాత్రమే కావడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రముఖ వైద్యశాలలు ఉండే క్రిస్టియన్ లైన్‌లో దాదాపు ఒక్కటీ లేదని అధికారులు గుర్తించారు. నాగరాజుపేట పరిధిలోని పలు నిర్మాణాలకు గృహ కనెక్షన్ తీసుకుని వాణిజ్య అవసరాలకు నీటిని వాడుతున్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని పలు హోటళ్లు చీకటి పడినప్పటి నుంచి సూర్యోదయం వరకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నగర పాలక సంస్థ వాటర్ కేంద్రాల నుంచి సరఫరా చేసే 50 ఎంఎల్‌డీ నీటిలో 35 శాతం మేర వాణిజ్య అవసరాలకే వినియోగిస్తున్నట్టు అంచనా. పన్ను రాబడిలో మాత్రం కమర్షియల్ కనెక్షన్ల వాటా 5 శాతానికి మించడం లేదు.

1,912 మంది పరీక్షకి హాజరు

రోజు: శుక్రవారం
పరీక్ష: ఇంటర్మీడియట్ ప్రథమ
పాఠ్యాంశం: చరిత్ర-I
మొత్తం కేంద్రాలు: 43
హాజరు: 725 మంది
ఒకేషనల్: 1,187 మంది
మొత్తం హాజరు: 1,912 మంది
గైర్హాజరు: 232 మంది

పరీక్షా కాలం

పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులను మాల్‌ప్రాక్టీస్ కింద బుక్ చేశారు. - న్యూస్‌టుడే, కడప విద్య

రంజాన్ వేళలు	ఇఫ్తార్ శనివారం (సా)	సహర్ ఆదివారం (ఉ)
కడప	6.29	5.17
ప్రొద్దుటూరు	6.29	5.19

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

సందేహాలు తీర్చుకున్నారు.. రాణించేందుకు సిద్ధమయ్యారు!

● 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

● విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసిన పాఠ్యాంశాల నిపుణులు

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల సమయం సమీపిస్తోంది. పది పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న సందేహాల నివృత్తికి 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సబ్జెక్టు ఉపాధ్యాయులకు 103 మంది విద్యార్థులు ఫోన్ చేసి ఏఏ అంశాలపై దృష్టి పెట్టాలనే సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో షంషుద్దీన్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. ఉన్న కాలాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.

ఈనాడు-జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో షంషుద్దీన్, సబ్జెక్టు ఉపాధ్యాయులు

ప్రశ్నలు అర్థం చేసుకోవాలి

ఇంగ్లిష్‌లో మంచి మార్కులు సాధించడం చాలా సులభం. 3 సెక్షన్లలో 37 ప్రశ్నలు ఉంటాయి. పేరా చదవాలి. 1 నుంచి 17 ప్రశ్నలకు సమాధానాలు కనుగొనాలి. 17వ ప్రశ్నలో అయిదు వాక్యాలను క్రమంలో అమర్చాలి. ఈ వాక్యాలను ఇచ్చిన పేరాగ్రాఫ్‌లో శోధిస్తే క్రమాన్ని కనుగొనవచ్చు. రెండో విభాగంలో వ్యాకరణం, పదజాలం 40 మార్కులకు ఇస్తారు. అన్నీ చిన్న ప్రశ్నలు. సెక్షన్ సి లో 3 ఎస్సే ప్రశ్నలు ఒక్కొక్కటి పది మార్కులచొప్పున ఉంటాయి. వీటికి నిర్ణీత ఫార్మెట్, ఫ్రేమ్ ఉంది. దానిని అనుసరించాలి.

- ఎ.శ్రీలక్ష్మి, ఆంగ్ల ఉపాధ్యాయిని, నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల

గ్రాఫ్‌లు, పట్టికల సాధనపై ప్రత్యేక దృష్టి అవసరం

సాంఘిక శాస్త్రంలోని నాలుగు విభాగాల నుంచి 1 మార్కు ప్రశ్నలు 3 చొప్పున అడుగుతారు. వీటిని బాగా రాయడానికి పాఠ్య పుస్తకాన్ని అధ్యయనం చేయాలి. అత్యధిక మార్కుల సాధనకి జియోగ్రఫీలో 3, 4 పాఠాలు హిస్టరీ నుంచి 2, 5 పాఠాలు సివిక్స్ నుంచి 1, 4 పాఠాలు ఎకనామిక్స్ నుంచి 2, 3 పాఠాలు విస్తృతంగా సాధన చేయాలి. పట నైపుణ్యాలకు 10 మార్కులు కేటాయించారు. ఈ విభాగంలో పదికి పది మార్కుల సాధనకు ముఖ్యంగా ప్రపంచ పటంలో రెండు ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న దేశాలు, భారత దేశ పటంలో భౌగోళిక స్వరూపాలు, ముఖ్య నదులు, సముద్రాలు, 4 పెద్ద నగరాలు, దీవులు, రేవు పట్టణాల గ్రాఫ్‌లపై సాధన చేయాలి. 4, 8 మార్కుల ప్రశ్నలు రాసేటప్పుడు సమాధానాలు హెడ్డింగ్‌ల వారీగా పాయింట్ల రూపంలో చక్కగా రాయాలి.

- సయ్యద్ షామీర్‌బాషా, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు, బాలుర జడ్పీహెచ్ఎస్, ఖాజీపేట

సాధనతో సత్ఫలితాలు

పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశం, ఉపవాచకం, అపరిచిత గద్యాంశం, అనుసరిత పద్యాంశాల నుంచి ప్రశ్నలుంటాయి. కవి పరిచయాల్లో ఇచ్చిన సంకేత పదాలను జాగ్రత్తగా చదివి రాయాలి. 4 మార్కుల ప్రశ్నలకు నాలుగు లైన్లలో జవాబులు రాయాలి. ప్రశ్న ఏ పాఠం నుంచి అడిగారు, రచయిత ఎవరు అనేది ప్రస్తావిస్తే బాగుంటుంది. నిబంధ్ లేఖన్‌లో స్వచ్ఛభారత్, రాష్ట్ర భాషా హిందీ, ప్రియత్యోహార్, రాష్ట్రీయ త్యోహార్ వంటివి సాధన చేయాలి. 16 నుంచి 30 ప్రశ్నలకు సరైన సమాధానం రాసేందుకు భాషాకీ బాత్ అభ్యాసాలు సాధన చేయాలి.

- బి.రమేష్, హిందీ ఉపాధ్యాయుడు, గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల, కడప

బ్లూ ప్రింట్ గుర్తుంచుకోండి

గణితంలో సీ, డీ గ్రేడ్ విద్యార్థుల కోసం పంచరత్నాలుగా పిలవబడే సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం, బహుపదులు, వాస్తవ సంఖ్యలు, నిరూపకరేఖా గణితం అధ్యాయాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. బ్లూప్రింట్ ఆధారంగా ప్రణాళికబద్ధంగా ప్రిపేర్ అయితే అన్ని అధ్యాయాలు పూర్తిగా సాధన చేయకుండానే తక్కువ శ్రమతో ఎక్కువ మార్కులు సాధించవచ్చు. గ్రాఫ్‌కి సంబంధించిన సమస్యలను కూడా సాధన చూస్తూ ఉండాలి. త్రిభుజాలు, వృత్తాలు, ఉపరితల వైశాల్యాలు, త్రికోణమితి, త్రికోణమితి ఆవర్తనాల అధ్యాయాల్లోని సూత్రాలు, ముఖ్యాంశాలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే మంచి మార్కులు పొందవచ్చు.

- సి.రమేష్‌బాబు, గణిత ఉపాధ్యాయుడు, గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల, కడప

అన్ని పాఠాలకు సమాన ప్రాధాన్యం

జీవన విధానాలు పాఠంలోని ప్రయోగాలు, అనువంశికత పాఠంలోని లింగ నిర్ధారణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రత్యుత్పత్తి పాఠంలోని అన్ని బొమ్మలు సాధన చేయాలి. జీవన విధానాలు పాఠంలోని తేడాలు, భేదాలు బాగా నేర్చుకోవాలి. పట్టికలు రూపంలోని అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ప్రశ్నలు తయారీ, నినాదాలు తయారీపై అవగాహన కలిగి ఉండాలి. ఓజోన్, బయోడిగ్రేడబుల్, నాన్‌బయోడేబుల్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఎలాంటి ప్రశ్నలకైనా సమాధానం రాయగలగాలి.

- ఆర్.శ్రీనివాసులరెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్, పెద్దచెప్పలి

నమూనా పత్రాలతో తర్ఫీదు

తెలుగు పరీక్ష పత్రంలో మూడు విభాగాలుంటాయి. అవి అవగాహన-ప్రతిస్పందన, వ్యక్తీకరణ-సృజనాత్మకత, భాషాంశాలు. మొదటి విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే పద్యభాగంలోని ప్రత్యక్ష దైవాలు, శతక మాధుర్యం పాఠాలలోని మొత్తం 11 తేటగీతి, ఆటవెలది, కందం పద్యాలను, వాటి భావాలను చదవాలి. పరిచిత గద్యానికి ఉపన్యాస కళ, చేజారిన బాల్యం, జీవని పాఠాలను బాగా చదవాలి. ఇచ్చిన ప్రశ్నలకు పూర్తి వాక్యాలలో జవాబులు రాయాలి. రెండో భాగంలోని ప్రశ్నలకు సొంత మాటల్లో జవాబులు రాయాలి.

- గంగనపల్లి వెంకటరమణ, తెలుగు ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్, నాగిరెడ్డిపల్లె

ప్రయోగాలు ఉదాహరణలే ప్రాణం

మానవుని కన్ను, రంగుల ప్రపంచం, రసాయనిక చర్యలు, సమీకరణాలు, విద్యుత్తు ప్రవాహం, అయస్కాంత ప్రభావాల నుంచి మూడు 8 మార్కుల ప్రశ్నలు వస్తాయి. కాంతి పరావర్తనం, వక్రీభవనం, ఆమ్లాలు, క్షారాలు, లవణాలు నుంచి 4 మార్కుల రేఖా చిత్రాలు, పటాల ప్రశ్నలు వస్తాయి. రసాయన సమీకరణాల రకాలు, రసాయన సమీకరణాలు తుల్యం చేయడం, శ్రేణి, ప్రతిక్షేపణ చర్యలు వంటి ముఖ్య విషయాలు నేర్చుకోవడం ద్వారా మార్కులు తెచ్చుకోవచ్చు. భౌతికశాస్త్రంలో ప్రయోగాలు ఉదాహరణలో రాస్తే ఉత్తమ మార్కులు సాధించడం సులువు.

- పి.వరప్రసాద్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు, గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాల, కడప

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పద్మశాలి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 28న), రేపు (ఆదివారం, మార్చి 01న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. పోటోలో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఆభరణాలతో దాత కుటుంబ సభ్యులు

మానసాదేవి ఆలయానికి పంచలోహ సామగ్రి వితరణ

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని కనుమలోపల్లి మానసాదేవి ఆలయానికి కడపకు చెందిన వ్యాపారులు రూ.2 లక్షల విలువైన పంచలోహ ఆభరణాలు అందజేసినట్లు ఆలయ ధర్మకర్త లక్షుమయ్య తెలిపారు. ఈ మేరకు వాటిని దాత నారాయణ, రవికుమార్ కుటుంబ సభ్యులు శుక్రవారం ఆలయంలో అందించినట్లు వివరించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

గండిక్షేత్రానికి రూ.1.09 కోట్ల ఆదాయం

చక్రాయపేట, న్యూస్‌టుడే: స్థానిక గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయస్వామి ఆలయానికి రూ. 1.09కోట్లు ఆదాయం సమకూరినట్లు డిప్యూటి కమిషనర్ గురుప్రసాద్ తెలిపారు. స్థానిక ఆలయం వద్ద శుక్రవారం తలనీలాలకు, కొబ్బరి విక్రయాలకు వేలం నిర్వహించారు. కార్యక్రమంలో గండి మాజీ ఆలయ ఛైర్మన్లు వెంకటస్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

పాలు కల్తీ చేసే వారిపై క్రిమినల్ కేసులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పాలు కల్తీ చేసే వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి ఎన్.శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని ఒంటిమిట్ట శివారులోని పాల సేకరణ కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. పాల స్వచ్ఛత, నాణ్యతను పరిశీలించారు. ఎక్కడైనా రసాయనాలతో పాలను తయారు చేస్తుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే దాడులు నిర్వహిస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ నియమాలకు లోబడి అమ్మకాలు చేయాలని సూచించారు. సహాయ సంచాలకురాలు ఉమా, పశువైద్యాధికారి స్వాతి పాల్గొన్నారు.

ఇద్దరు ఎంఈవోల సస్పెన్షన్

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు ఎంఈవో-1 అన్నయ్య, కొండాపురం ఎంఈవో-1 ఓబులేశును సస్పెన్షన్ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముద్దనూరు మండలం చింతకుంట ప్రాథమిక పాఠశాలలో గతంలో విధులు నిర్వర్తించిన ఓ ఉపాధ్యాయుడు పాఠశాలకు గైర్హాజరైనా వీరు జీతాలు మంజూరు చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. దీంతో ఎంఈవోలపై ఉన్నతాధికారులు వేటు వేశారు.

రైతుకు దేశస్థాయి పురస్కారం ప్రదానం

మైదుకూరు, న్యూస్‌టుడే : దిల్లీలో నిర్వహించిన పూసా కృషి విజ్ఞాన మేళా సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఉమ్మడి మహదేవరెడ్డికి ఇన్నోవేటివ్ ఫార్మర్‌గా శుక్రవారం దేశస్థాయిలో అవార్డు అందుకున్నారు. వినూత్న పద్ధతులు, నూతన సాంకేతిక విధానాలు పాటిస్తూ సమగ్ర వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తూ మైదుకూరు మండలం మిట్టమానుపల్లె వద్ద చేస్తున్న పంటల సాగుతో అవార్డుకు ఎంపికయ్యారని వనిపెంట కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ఎం.బాలకృష్ణ తెలిపారు. సాధారణ పంటలు సాగు చేసే మహదేవరెడ్డి కేవీకే సలహాలు, సూచనలు పాటిస్తూ మామిడి, నేరేడు, జామ, బత్తాయి వంటి ఉద్యాన పంటలతో పాటు బ్లాక్ బెంగల్ మేకల యూనిట్, మల్బరీ, పట్టుపురుగులు, తేనెటీగలు, పుట్టగొడుగుల పెంపకం చేపట్టారని వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసిన తర్వాత వ్యవసాయం వైపు మొగ్గు చూపి ఆదర్శంగా నిలిచారని వివరించారు. దేశస్థాయిలో రైతు మహదేవరెడ్డికి అవార్డు రావడంపై కేవీకే శాస్త్రవేత్తలు టి.విజయనిర్మల, బి.ఎస్.కాంతిశ్రీ, ఎన్.విద్యారాణి, ఎస్.ఫిరోజ్‌హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు.

కృషి విజ్ఞాన మేళాలో నిర్వాహకుల నుంచి అవార్డు అందుకుంటున్న మహదేవరెడ్డి

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణానికి రూ.1,00,116 అందజేత

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి మాస కల్యాణానికి దాతలు రూ. 1,00,116లను మఠం సిబ్బందికి అందించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణా రాష్ట్రం నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన పానుగంటి రామాచారి, ప్రథమలక్ష్మీ దంపతులు వైఎస్సార్ కడప జిల్లా బి.మఠానికి వచ్చి విరాళం అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

జంగమేశుని కల్యాణం.. భక్తజన పరవశం

పాలిమేరపల్లి(సుండుపల్లి), న్యూస్‌టుడే: మండల పరిధి పాతజంగంపల్లిలో జంగమేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనా ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం గౌరీ సమేత జంగమేశ్వరస్వామి వారికి కల్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వివాహ క్రతువును తిలకించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కల్యాణ వేదికపై గౌరీ సమేత జంగమేశ్వరస్వామి

జిల్లా మాజీ రిజిస్ట్రార్‌పై అభియోగాలు

● చెన్నకేశవరెడ్డిపై విచారణకు ఆదేశాలు

ఈనాడు, కడప: మాజీ జిల్లా రిజిస్ట్రార్ వి.చెన్నకేశవరెడ్డిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వచ్చిన నివేదికలు, విచారణాధికారి సమర్పించిన నివేదిక, ప్రభుత్వ మెమోలను పరిశీలించిన అనంతరం అభియోగాలు రూపొందించింది. ఇందుకు సాక్ష్య పత్రాలు, సాక్షుల జాబితాను జతచేశారు. అభియోగాలపై ఉత్తర్వు అందిన తేదీ నుంచి 10 రోజుల్లోగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని చెన్నకేశవరెడ్డిని ఆదేశించింది. ప్రతి అభియోగంపై రాతమూలకంగా సమగ్ర వివరణ ఇవ్వాలని సూచించింది. గడువులోపు వివరణ ఇవ్వకపోతే అందుబాటులో ఉన్న ఆధారాలతో వెంటనే చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.

వైవీయూ స్నాతకోత్సవం 13కు మార్పు

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం 11, 12, 13, 14వ స్నాతకోత్సవం నిర్వహణ తేదీని రాష్ట్ర గవర్నర్ కార్యాలయ సూచన మేరకు మార్పు చేసినట్లు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ తెలిపారు. గతంలో మార్చి 11వ తేదీ నిర్వహిస్తామని తీసుకున్న నిర్ణయాన్ని అదే నెల 13వ తేదీకి మార్పు చేసినట్లు వివరించారు. కాన్వకేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ఈ మార్పును గమనించాలన్నారు.

4న ఉద్యోగ మేళా

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుపతిలోని ఏపీఎస్డీసీఎల్ కార్యాలయంలో మార్చి 4న ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ సంస్థల ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టేందుకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ముందుకు వచ్చిన నేపథ్యంలో ఉద్యోగ మేళా చేపడుతున్నామన్నారు. పదో తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/బీటెక్ పాసైన అభ్యర్థులు ఈ ముఖాముఖికి హాజరై ప్రైవేట్ కంపెనీలైన డిక్సన్ టెక్నాలజీస్, హీరో మెటాకార్ప్, అమరరాజా గ్రూప్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎనర్జీ హార్వెస్ట్, అపోలో ఫార్మసీ, టీవీఎస్ సుందర్ ఫాస్ట్నర్స్, ఇండో ఎంఐఎమ్, డైకిన్, జెఎస్‌ఈడబ్ల్యు సిమెంట్స్, రామ్‌కో సిమెంట్స్ తదితర సంస్థలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.

1న జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: వైఎస్సాఆర్-ఏసీఏ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు అండర్-23, సీనియర్స్ వయసు విభాగాలకు సంబంధించి జిల్లా స్థాయి ఎంపికలను చేపడుతున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే వారు తమతో పాటు ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్ (ఫారం-5), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఒరిజినల్స్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. 01-09-2003 తర్వాత పుట్టిన వారు అండర్-23 పురుషుల విభాగం ఎంపికలకు అర్హులన్నారు. 2026-2027కు సంబంధించి నిర్వహించే ఈ క్రికెట్ ఎంపికలకు హాజరయ్యే వారు వారి కిట్‌బ్యాగులను తీసుకురావాలన్నారు.

ప్రొద్దుటూరుపై ఏసీబీ కన్ను

● లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని సూచన

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయి. అడ్డుకోవాల్సిన వారే కాసుల కక్కుర్తితో కాలయాపన చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, ఇతర కార్యాలయాల్లో కొందరు అధికారులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చౌకబియ్యం అక్రమార్కులు, మద్యం దుకాణాల నుంచి ప్రతినెలా మామూళ్లు దండుకుంటున్నారు. ఈ వ్యవహారంపై 'మామూళ్ల మత్తు..అక్రమాలను చూసీచూడనట్లు' అనే శీర్షికతో ఈనెల 26న ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఇందులో అనిశా ఓ చూపు చూస్తే మేలు అని ప్రస్తావించారు. దీంతో ఏసీబీ అధికారులు ప్రొద్దుటూరుపై కన్నేశారు. ఏసీబీ డీఎస్పీ సీతారామారావు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద 'లంచం అడిగినా..అవినీతికి పాల్పడినా' టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని గోడపత్రాలు అంటించారు.



ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణాలో ఏర్పాటు చేసిన గోడపత్రం

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2026-27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి విద్యార్థుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కడప మండల విద్యాశాఖాధికారి రఫీక్‌అహ్మద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంఆర్సీ తరఫున పలు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

కనుమలోపల్లిలో చిరుత సంచారం!

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలం కనుమలోపల్లిలోని గోశాలకు చెందిన పశువులు మేతకు సమీపంలో ఉన్న కొండ ప్రాంతానికి వెళ్తుంటాయి. రెండు రోజుల కిందట మందలోని కొన్ని పశువులు గాయాలతో రావడం, రెండు కనిపించకపోవడాన్ని యజమాని లక్షుమయ్య గుర్తించారు. సమీప పొలాల్లో గాలిస్తుండగా నేలపై పులి పాదముద్రలు కనిపించాయి. సమాచారాన్ని కడప అటవీ శాఖకు తెలపగా భాకరాపేట బీట్ అధికారులు ఘటనా స్థలానికి శుక్రవారం చేరుకుని పరిశీలించారు. లభ్యమైన పాదముద్రలను పరిశీలించేందుకు శ్రీశైలంలోని టైగర్ కారిడార్ బయోల్యాబ్‌కు పంపినట్లు అటవీ క్షేత్రాధికారి ప్రసాద్ తెలిపారు.

సీఎంపై అసభ్యకర పోస్ట్ పెట్టాడని ఫిర్యాదు

ముద్దనూరు, న్యూసటుడే: సీఎం చంద్రబాబునాయుడిపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడని శుక్రవారం దామోదరరెడ్డిపై మురళీధర్‌రెడ్డి ముద్దనూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. చంద్రబాబునాయుడిపై అసభ్యకరంగా పోస్ట్ చేయడంతో తన మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈత సరదా ఆయువు తీసింది

పులివెందుల, న్యూస్‌టుడే: ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి చెందిన సంఘటన పులివెందులలో శుక్రవారం చోటుచేసుకుంది. చిన్న రంగాపురానికి చెందిన మహేంద్ర (16) పట్టణంలోని ఓ పాలిటెక్నిక్ కళాశాలలో ఈఈఈ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ క్రమంలో ఉదయం కళాశాలకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో స్నేహితులతో కలిసి సమీపంలోని కాలువలో ఈత కొట్టేందుకు వెళ్లారు. కాలువలో దిగిన మహేంద్ర ఈత రాక మునిగిపోయారు. తోటి స్నేహితులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందిచడంతో వారు అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టారు. అతన్ని బయటకు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అంజనమ్మ, నాగరాజు బోరున విలపించారు.

మహేంద్ర (దాచిన చిత్రం)

స్నేహితుల దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు నేరవార్తలు: స్నేహితుల దాడిలో గాయపడిన ప్రొద్దుటూరు గోకుల్‌నగర్‌కు చెందిన మహబూబ్‌బాషా (40) కడపలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. దీంతో అయిదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రొద్దుటూరు మండలం గోపవరానికి చెందిన చిన్నకంబయ్య కూల్‌డ్రింక్ దుకాణం ప్రారంభించాడు. ఈ సందర్భంగా పార్టీ ఇస్తానని చెప్పడంతో మహబూబ్‌బాషా, మరికొందరు అక్కడికి వెళ్లారు. గతంలో మహబూబ్‌బాషా ఈశ్వర్‌రెడ్డినగర్‌కు చెందిన మహ్మద్‌కు కొంత డబ్బు అప్పుగా ఇచ్చిన విషయం ప్రస్తావనకు వచ్చింది. దీంతో అక్కడున్న స్నేహితులు మహ్మద్‌కు ఫోన్ చేసి అక్కడికి పిలిపించారు. డబ్బు విషయమై అయిదుగురు కలిసి మహబూబ్‌బాషాపై రాడ్డుతో దాడి చేశారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అమ్మను ఆసుపత్రికి పంపి.. తిరుగు ప్రయాణంలో మృత్యుఒడికి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తల్లికి కంటి శస్త్రచికిత్స చేయించేందుకు తిరుపతిలోని ఆసుపత్రికి పంపేందుకు రాజంపేట బస్టాండ్‌కు వెళ్లిన తనయుడు తిరిగి ఇంటికొచ్చే సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన రాజంపేట పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట మండలం ఆకేపాడు పంచాయతీ రేణింతలకు చెందిన వెలగచర్ల నాగేంద్రబాబు (27) ఆటో నడుపుకొంటూ అమ్మ పెంచలమ్మ, భార్య లక్ష్మీ, ఎనిమిది నెలల కుమారుడిని పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లి కంటి సంబంధిత సమస్యతో బాధ పడుతుండడంతో తిరుపతిలోని ఓ ఆసుపత్రికి పంపేందుకు తన ఆటోలో శుక్రవారం ఉదయం రాజంపేట ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లారు. అక్కడి నుంచి ఆమెను బస్సు ఎక్కించి ఆటోలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. బోయనపల్లి వద్దకు వెళ్లగానే వెనక నుంచి వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొట్టడంతో నాగేంద్రబాబు ఎగిరి రోడ్డుపై పడిపోయాడు. అనంతరం అతనిపై నుంచి వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని గుండెలవిసేలా రోదించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగేంద్రబాబు (పాత చిత్రం)

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వైద్య సేవలో నేటికి (28.02.2026) 13 సంవత్సరాలను పూర్తి చేసుకున్న

జగదీష్ న్యూరో కేర్-కడప మల్టీస్పెషాలిటీ హాస్పిటల్



మా వైద్య సేవలపై విశ్వాసంతో సహాయ సహకారాలు అందించిన అందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్‌లో మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలియజేస్తూ...

మీ... జగదీష్ న్యూరో కేర్ సిబ్బంది

అడ్రస్ : 2/384, CSI హైస్కూల్ ఎదురుగా, ఆర్.ఎస్.రోడ్, కడప.

CELL : 9154610804, 9505907803

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd., Vehicle for sale. VE CV Eicher PRO3018PLUS Model 2024, Registration Number: AP-39-VE-2091. Contact: 8500667214 & 9440909893.

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం,వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించికొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

Wanted Female Telecallers, Q: Degree/ B.Tech/Any PG. Salary: 13K to 18K, Exp/Freshers, Kadapa. Ph: 9032052758, 9700957573.

ఏపీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30వేలు, TA/DAతో సహా ✆ 92463 63624, jobsimfl@gmail.com

పల్లా హాస్పిటల్ 7 రోడ్స్ సర్కిల్, కడప నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్ (MBBS), స్టాఫ్ నర్స్, OT స్టాఫ్, వార్డ్ బాయిస్, ఆయమ్మలు కావలెను. Contact : 9849040153.

WE ARE HIRING
• ADMIN MANAGER 5 years experience
• Sr TECHNICIANS 3 years experience
• HELPER EXPERIENCE PERSONS
NAVATA AUTOMOTIVES 308/2A, 316/1 & 317/1, Kadapa, Ukkayapalle, Patha Kadapa. ✆ 9246494959

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

ప్రభుత్వ భూమి స్వాహాపై ఫిర్యాదు

సబ్‌కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి 3.20 ఎకరాల స్థలాన్ని ఆన్‌లైన్ చేయించుకున్నారని వెంకటరాజంపేట గ్రామస్థులు సబ్‌కలెక్టర్ భావనకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులోని వివరాల మేరకు 1214-2లో 6.20 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉండగా.. అందులో దేవాలయం, శ్మశాన వాటికకు పోయిమిగిలిన భూమిని ఆన్‌లైన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. న్యాయం చేయాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు.

విద్యుత్తు అంతరాయం కలిగించొద్దు

బద్వేలు: రానున్న వేసవి దృష్ట్యా నియోజకవర్గంలో లో ఓల్టేజీ సమస్య తలెత్తకుండా చూడాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి ట్రాన్స్‌కో ఇంజినీరు అధికారులకు సూచించారు. స్థానిక శివానగర్‌లో శుక్రవారం సాయంత్రం నూతన విద్యుత్తు నియంత్రికను ప్రారంభించారు. లోఓల్టేజీ సమస్య అధిగమనకు ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

నాయకులతో కలిసి పర్యటిస్తున్న రితేష్‌రెడ్డి

కూటమి సంక్షేమ పథకాలతో వైకాపా ఉక్కిరి బిక్కిరి

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా ఉక్కిరిబిక్కిరి అవుతోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీకి సంబంధించిన యాప్ గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ● ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతామని చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. నాయకులు సుబ్రహ్మణ్యంనాయుడు, రవినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్చి 2న బండ లాగుడు ప్రదర్శన

ఒంటిమిట్ట: మండలంలోని ఓబులేసుకోనలో లక్ష్మీనరసింహస్వామి తిరునాల సందర్భంగా వచ్చే నెల (మార్చి) 2న బండలాగుడు ప్రదర్శనలు నిర్వహించనున్నామని తెదేపా మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజేతగా నిలిచిన ఎడ్లకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. అదే రోజు రాత్రి స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

ఫలరాజు.. నేల రాలుతున్న ఆశలు

ఆందోళన చెందుతున్న రైతులు

సిద్దవటం, న్యూస్‌టుడే: వాతావరణ మార్పులతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలో ఓ వైపు అధికంగా పూత రాలుతుండటం.. మరో వైపు తెగుళ్లు ఆశిస్తుండటంతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే పెట్టుబడి ఖర్చులు కూడా రావని వాపోతున్నారు.

టక్కోలులో పూత రాలిన మామిడి చెట్లను చూపుతున్న రైతు

సస్యరక్షణ చర్యలు అవసరం

టక్కోలు, పొన్నవోలు తదితర గ్రామాల్లో తోటలను పరిశీలించాం. సాధారణంగా పూత ఎక్కువ శాతం రాలిపోయినా.. మిగిలిన వాటితో కాయలు వస్తాయి. ప్రస్తుతం ఉష్ణోగ్రతల మార్పు వల్ల తేనే మంచు పురుగు ఉద్ధృతి అధికంగా ఉంది. రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఫ్రూట్ కవర్లు వినియోగిస్తే చీడపీడల నుంచి రక్షించుకోవచ్చు. - **జయభరత్ రెడ్డి, ఉద్యాన అధికారి, బద్వేలు డివిజన్**

1,500 ఎకరాల్లో సాగు

సిద్దవటం మండలంలో టక్కోలు, పొన్నవోలు, జ్యోతి, ఎస్.రాజంపేట, సిద్దవటం, జంగాలపల్లె తదితర గ్రామాల్లో సుమారు 1,500 ఎకరాల్లో మామిడి పంట సాగవుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో పంటలకు పూత ప్రారంభమైంది. ఆరంభంలో పూత నిండుగా ఉండటంతో రైతుల మోముల్లో చిరునవ్వులు విరిశాయి. అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని భావించారు. కానీ, ప్రస్తుతం ఉష్ణోగ్రతల మార్పుతో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. టక్కోలు, పొన్నవోలు, సంటిగారిపల్లె మరికొన్ని చోట్ల అధికంగా పూత రాలి చెట్లు బోసిపోతున్నాయి. అంతే కాకుండా తెగుళ్లు కూడా ఎక్కువగా సోకుతున్నాయని అన్నదాతలు చెబుతున్నారు. వాటి నివారణకు అధిక మందులు పిచికారీ చేస్తుండటంతో పెట్టుబడి ఖర్చు కూడా పెరుగుతోందని తెలిపారు. ఎకరా పంటకు సుమారు రూ.25 వేల నుంచి రూ. 30 వేల వరకు ఖర్చు చేశామని.. ప్రస్తుత సమస్యలతో పెట్టుబడి ఖర్చులు కూడా రావని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుందాం

మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు

రాజంపేట, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని సామరస్యంగా పరిష్కరించుకుందామని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యాక తొలిసారిగా మండలానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి 12వ పీఆర్సీ 30 శాతం వచ్చేలా రాష్ట్ర కమిటీ కృషి చేస్తోందన్నారు. ఆ సంఘ నాయకులు వదరయ్య, విజయ్‌కృష్ణ, శ్రీనివాసరాజు, ఎల్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి వితరణ

బి.కోడూరు, న్యూస్‌టుడే: రామసముద్రం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చిన్నశెట్టి చిన్న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఉచితంగా క్రీడా సామగ్రిని అందజేశారు. వీటిని పాఠశాల ఉపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నశెట్టి బాల చౌడయ్య, ప్రధానోపాధ్యాయుడు వీరశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవం.. శ్రీవారి బ్రహ్మోత్సవం

శేష వాహనంపై శ్రీవారు

లక్ష్మీపాలెంలో ధ్వజావరోహణం వద్ద వరపడేందుకు వచ్చిన మహిళలు

బద్వేలు, బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు లక్ష్మీపాలెంలో జరుగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ధ్వజావరోహణం, శేషవాహనోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. సంతానం లేని మహిళలు పెద్ద ఎత్తున ధ్వజారోహణం వద్ద వరపడ్డారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శనివారం పగటి ఉత్సవం, రాత్రికి యాలివాహనోత్సవం జరగనుంది.

నేటి నుంచి గంగమ్మ జాతర: వీరబల్లి: మండల కేంద్రమైన వీరబల్లిలోని గంగమ్మ ఆలయంలో శనివారం నుంచి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఉంటాయన్నారు. అమ్మవారికి చల్ల తీసుకెళ్లే కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి వేళ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమబండి ముస్తాబు, ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల ఉంటాయన్నారు.

భూ మాఫియాను అరికట్టండి

కాశినాయన, న్యూస్‌టుడే: మండలంలో పేట్రేగిపోతున్న భూ మాఫియాను అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. మండల వెలుగు కార్యాలయ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయనపల్లె, అక్కెంగుండ్ల, మూలపల్లి తదితర రెవెన్యూ గ్రామాలలో భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యకాస జిల్లా నాయకులు అన్వేష్, మండల కార్యదర్శి పోలయ్య, బాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలు అవసరం

విజ్ఞాన యాత్రలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

సిద్దవటం, న్యూస్‌టుడే: విద్యార్థులకు పాఠశాలలే కాకుండా విజ్ఞాన, విహార యాత్రలు విద్యాభివృద్ధికి తోడ్పడతాయని జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి రూత్‌ఆరోగ్యమేరీ అన్నారు. మండలంలోని ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్‌లోని పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వృత్తి విద్యా విభాగం ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఊటుకూరును సందర్శించి జంతువుల కోసం తయారు చేసే స్టెరిలైజేషన్ ప్రాసెస్, భూసార పరీక్షలు, వంగడాలు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. జిల్లా సమన్వయకర్త సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు సమీర్‌బాషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో క్షయని నిర్మూలిద్దాం

అవగాహన కల్పిస్తున్న నియోజకవర్గ క్షయ పర్యవేక్షకులు నరసింహప్రసాద్

కలసపాడు, న్యూస్‌టుడే: క్షయని దేశం నుంచి తరిమికొడదామని నియోజకవర్గ క్షయ పర్యవేక్షకులు నరసింహప్రసాద్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, చింతలపల్లె ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన మాసోత్సవాలు నిర్వహించారు. ప్రజలకు వ్యాధిపై ఆయన అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు, గళ్లలో రక్తం పడటం, ఛాతిలో నొప్పి, ఆయాసం, జ్వరం తదితర లక్షణాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

బద్వేలు గ్రామీణ: పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి భద్రతని బద్వేలు మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి మండలంలోని నందిపల్లె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలో లార్వా, ఫీవర్, సర్వే నిర్వహించారు.

ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడదాం

ఆర్టీసీ డ్రైవర్‌కి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఈడీ రాఘవకుమార్

రాజంపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆ సంస్థ ఈడీ ఎ.టి.పి.రాఘవకుమార్ అన్నారు. రాజంపేట ఆర్టీసీ డిపోని శుక్రవారం ఆయన సందర్శించారు. డిపోలోని గ్యారేజీ, బస్టాండు ప్రాంగణాన్ని, బాలింత ఉన్న గదులను తనిఖీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పలువురి సిబ్బందికి సేవలు మెచ్చి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆర్టీసీ డీపీటీవో గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సీఎంఈ దిల్లేశ్వర రావు, డిపో మేనేజర్ గోవర్ధన్ పాల్గొన్నారు.

ఇదేం దారి.. పడిపోరా మరి!

పురపాలికలోని పాతీమానగర్ నుంచి శివానగర్ మీదుగా పూసలవాడకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. దారంతా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆ మార్గంలో త్వరలో సిమెంట్ రోడ్డు వేయించేందుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. - న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

రక్షణ కవర్లతో నాణ్యమైన దిగుబడులు

కాశినాయన, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగులో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఉద్యానాధికారి శ్రీనివాసులరెడ్డి అన్నారు. కొండ్రాజుపల్లె ఆర్ఎస్‌కేలో శుక్రవారం ఆయిల్ పామ్‌లో ఎరువుల యాజమాన్యం, అరటి మామిడి పండ్ల కవర్లు వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న బిందు సేద్యం పరికరాలు, పండ్ల రక్షణ కవర్లు రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువేన ఆయిల్ పామ్ ప్రతినిధి కొండారెడ్డి వీవోపీలు ఉమామహేశ్వరి, సిరివేది పాల్గొన్నారు.

రైతులకు రక్షణ కవర్లపై సూచనలు ఇస్తున్న అధికారులు

శ్మశానంలో భూచోళ్లు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: భూ బకాసురులు పేట్రేగిపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడ వాలిపోయి ఆక్రమించేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలనే కాకుండా శ్మశాన వాటికలను వదలడం లేదు. పలు చోట్ల గ్రామస్థుల కోసం కేటాయించిన భూములను ఆక్రమించుకుంటూ సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ● రాజంపేట మండలం మందరం కొత్తపల్లి గ్రామంలో 180 కుటుంబాలకు సర్వే సంఖ్య 41-2లో 1.26 సెంట్ల భూమిని శ్మశానం కోసం కేటాయించారు. దాంతో వారు తరతరాలుగా.. మరణించిన కుటుంబ సభ్యుల గుర్తుగా సమాధులు ఏర్పాటు చేసుకున్నారు. పండగ సమయంలో కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకుని వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారు. ఈ అవకాశం లేకుండా సమాధులు కూడా తొలగించి పలువురు ఆక్రమించారు. దాంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణకు గురైన శ్మశాన స్థలం

హద్దులు ఏర్పాటు చేస్తాం

శ్మశాన స్థలంలో పూర్తిగా సర్వే చేసిన తరువాత హద్దులు ఏర్పాటు చేస్తాం. ఆక్రమణలు గుర్తిస్తే తొలగిస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. - **పీరుమున్ని, తహసీల్దార్, రాజంపేట**

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటారు. గుంటూరులో ఈ నెల 13, 14 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ, పరుగు పందెం, షాట్ పుట్ క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. పరుగు పందెంలో గణేష్ (రెండో), షాట్ పుట్‌లో అక్బర్ వల్లి (మూడో) స్థానం సాధించారు. కబడ్డీలో రన్నర్స్‌గా నిలిచారు. వీరిని కళాశాల యాజమాన్యం శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ● అనంతరం ఐసీఈటీడీటీ, డిజిటల్ సాంకేతికతలో వస్తున్న మార్పులుపై ఆన్‌లైన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన నవిత, సుమంత్‌రెడ్డి, నాగధరణి, రోహిత్‌కుమార్, పవన్‌కుమార్‌లను వీసీ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ స్వర్ణలత

ఇష్టపడి చదివితే ఉన్నత స్థానం

ఒంటిమిట్ట: విద్యార్థులు ఇష్టపడి చదివితే విద్యారంగంలో విజేతగా నిలుస్తారని ఎస్సై వి.శ్రీనివాసులు అన్నారు. మండలంలోని సాయిభారతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం చట్టాలు, క్రమశిక్షణ పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలపోటీల్లోనూ రాణించాలని తెలిపారు. కరస్పాండెంట్ తులసి, హెచ్‌ఎం సుబ్బరామయ్య పాల్గొన్నారు.

చిన్నకేశంపల్లె సొసైటీ అక్రమాలపై విచారణ

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలోని చిన్నకేశంపల్లె సొసైటీలో జరిగిన అక్రమాలపై శుక్రవారం డీసీసీ బ్యాంక్ జీఎం నిత్యానంద రాజు విచారణ చేపట్టారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి పాలకవర్గ అధ్యక్షులుగా ఉన్న పలువురు అక్రమాలకు పాల్పడినట్లు తేల్చినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.కోటిన్నర ఉన్నట్లు వెల్లడించారు.

వాటరింగ్ పాయింట్‌కు విజ్ఞప్తి

నందలూరు, న్యూస్‌టుడే: నందలూరు రైల్వే కేంద్రంలో వాటరింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని దక్షిణ కోస్తా రైల్వే ఓఎస్డీ చంద్రశేఖర్‌ని కోరినట్లు రైల్వే స్టేషన్ సంప్రదింపుల సభ్యుడు మరళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను విశాఖపట్నంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

పునర్విక తండ్రికి విరాళం అందజేత

కలసపాడు, న్యూస్‌టుడే: అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్వికను (8 నెలలు) కాపాడేందుకు మండలంలోని రాజుపాలెం యువత మానవత్వం చాటుకున్నారు. ప్రజల నుంచి రూ.90 వేల విరాళాలు సేకరించి చిన్నారి తండ్రి సురేష్‌కు శుక్రవారం కర్నూలులో అందజేశారు. కార్యక్రమంలో రాజుపాలెం యువత జాన్‌బాబు, రాజశేఖర్, నాని, విక్రమ్, రాజేష్, పండు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మైదుకూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాసులు శుక్రవారం విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోరుమామిళ్ల మండలం రామేశ్వరానికి చెందిన శ్రీనివాసులు మైదుకూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్నారు. స్వగ్రామంలో అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూమికి సంబంధించి వివాదం నడుస్తోంది. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని శ్రీనివాసులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు న్యాయం జరగలేదని ప్రొద్దుటూరులోని తన నివాసంలో విషద్రావణం తాగారు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

బస్సు ఆపలేదని డ్రైవర్‌తో వివాదం

బి.కోడూరు, న్యూస్‌టుడే: బస్సు ఆపకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్‌పై ఇద్దరు గొడవకు దిగిన ఘటన మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. బద్వేలు పోలీసులు, ఆర్టీసీ అధికారుల వివరాల ప్రకారం... పోరుమామిళ్ల, బద్వేలు ప్రధాన రహదారిపై ఐత్రంపేట వద్ద ప్రయాణికులు బస్సుకోసం వేచి ఉన్నారు. ఈ క్రమంలో పోరుమామిళ్ల నుంచి బద్వేలు వైపునకు వెళ్తున్న బస్సు వారి వద్ద ఆపకుండా వెళ్లారు. దాంతో ఇద్దరు ప్రయాణికులు ద్విచక్ర వాహనంపై వెళ్లి పెద్దులపల్లె వద్ద బస్సును ఆపి డ్రైవర్ సుబ్రహ్మణ్యంతో గొడవకు దిగారు. బస్సులోని వారు గొడవను సర్దుమణిపారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు విచారిస్తున్నట్లు సీఐ రామక్రిష్ణ తెలిపారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శన


ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న చిన్నారులు

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజు పాఠశాలలో ఈనెల 28న సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆలోచనలకు అనుగుణంగా సైన్స్ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. చిన్నారుల్లోని సృజనాత్మకత వెలికితీతకు కార్యక్రమం ఉపయోగం పడుతుందని ఉపాధ్యాయులన్నారు.

కలసపాడు: విద్యార్థులు ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు జి.రమణారెడ్డి, సి.ప్రభావతి అన్నారు. మండలంలోని కలసపాడు సెయింట్ ఆంథోనీస్, కరణంవారిపల్లె ప్రాథమి పాఠశాలల్లో అంతర్జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రాజెక్టులు తయారుచేసి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఆర్థిక లావాదేవీలు చేస్తున్న ఖాతాదారులే కాకుండా ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ సుబ్బరాయుడు, మండల సమాఖ్య ఏపీఎం నాగార్జునాయుడు అన్నారు. మండలంలోని తాళ్లపాకలో తాళ్లపాక, మదనగోపాలపురం, హేమాద్రివారిపల్లి, ఎల్లాగడ్డ, బోయనపల్లి గ్రామాలకు చెందిన మహిళలకు శుక్రవారం ఆర్థిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తలు వివరించారు. బయట వ్యక్తులకు బ్యాంక్‌కు చెందిన సమాచారం ఇవ్వవద్దని, సమస్య ఉంటే నేరుగా బ్యాంక్‌ను సంప్రదించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం

సిద్దవటం: రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న ఉపాధ్యాయులు

పోరుమామిళ్ల, సిద్దవటం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు సురేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అవలంబిసున్న అంసబద్ధ విధానాలకు వ్యతిరేకంగా సిద్దవటంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి మణికుమార్, నరసింహాబాబు, శంకర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దవటం ప్రధాన రహదారికి మోక్షం!

రూ.5 కోట్లు మంజూరు

సిద్దవటం, న్యూస్‌టుడే : నాటి జిల్లా కేంద్రమైన సిద్దవటంలోని ప్రధాన రహదారికి మోక్షం లభించింది. నూతనంగా తారు రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడంతో ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీటి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలోనే సంబంధిత గుత్తేదారు రోడ్డు పనులు చేపట్టనున్నారు. స్థానిక పోలీసు స్టేషన్ క్రాస్‌రోడ్డు నుంచి అట్లూరులోని అటవీశాఖ చెక్‌పోస్టు వరకు నూతనంగా తారురోడ్డు నిర్మించనున్నారు. సుమారు రూ.5 కోట్ల నిధులతో 12.5 కి.మీ దూరం వరకు రహదారి పనులు చేపట్టనున్నారు.

సిద్దవటంలోని ప్రధాన రహదారి

గతంలో ఇబ్బందులు

గతంలో ఎగువపేట నుంచి దిగువపేట వరకు ఉన్న ప్రధాన రహదారి ఏళ్లుగా విస్తరణకు నోచుకోలేదు. పలు చోట్ల ఇరుకైన మలుపులతో ప్రమాదకరంగా ఉండేది. రహదారి కూడా అక్కడక్కడ ధ్వంసమైంది. దారి పొడవునా అతుకులు, గతుకులుగా ఉంటోంది. రహదారి విస్తరణ పనుల కోసం గతంలో 90 శాతం మందికి పరిహారం పంపిణీ చేసినా విస్తరణ పనులు చేపట్టలేదు.

వారం రోజుల్లో పనులు మొదలు

స్టేట్ హైవే ప్లాన్ కింద కొత్తగా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయిదున్నర నుంచి ఏడు మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం. వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. - **రామాంజనేయులు, ఆర్అండ్‌బీ ఏఈఈ, సిద్దవటం**

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: విశ్రాంత ఎంపీడీవో చెంచు ఓబుల్‌రెడ్డి (73) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రంతు, పోరుమామిళ్ల సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, నాయకులు ఉన్నారు.

పాల కేంద్రాల తనిఖీ

సుండుపల్లి, న్యూస్‌టుడే: కల్తీ పాల సంఘటన రాష్ట్రంలో ఇటీవల కలకలం రేపిన నేపథ్యంలో సుండుపల్లి ప్రాంతీయ పశువైద్యాధికారి కె.విజయకుమార్ శుక్రవారం స్థానిక పాలకేంద్రాలను తనిఖీ చేశారు. నిర్వాహకులు కల్తీపాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

సీఐ నాగేష్‌బాబుతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఠాణాలోని కేసుల నమోదుపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సీఐ నాగేష్‌బాబుతో చర్చించారు. గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ మద్యం, మట్కా, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించాలన్నారు. అవినీతికి తావులేకుండా అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని సిబ్బందికి సూచించారు.

త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

ఇళ్ల పురోగతిపై అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ జీఎం వెంకటరమణ

దువ్వూరు, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ ద్వారా పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులు మార్చి నెలాఖరులోగా నిర్మాణాలను పూర్తి చేయాలని ఏపీ గృహనిర్మాణ శాఖ జనరల్ మేనేజర్ వెంకటరమణ ఆదేశించారు. దువ్వూరు గుట్టపై పక్కాగృహాల కాలనీని ఆయన శుక్రవారం పరిశీలించారు. కాలనీలో 233 గృహాలు మంజూరు కాగా 113 ఇళ్లు పూర్తయ్యాయని మిగిలినవి పూర్తి చేయాలన్నారు. కాలనీలో మౌలిక వసతులపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా గృహనిర్మాణ శాఖ పీడీ రాజారత్నం, డీఈఈ రమేష్‌బాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

స్పందించారు.. పరిష్కరించారు

- ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డు నుంచి సినీహబ్ మలుపు వద్ద గుంత పూడ్చేశారు. దీనిపై జనవరి 28న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన డీఈ నరసింహులు చర్యలు తీసుకున్నారు.
- నంగనూరుపల్లె ఎంపీపీ పాఠశాల ప్రహరీ పక్కన చెత్త తొలగించారు. ఈ నెల 5న మేమున్నాం మీకుతోడుగాలో సమస్య ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయ రెడ్డి, కార్యదర్శి మధుజీవన్ స్వచ్ఛత పనులు చేయించారు.
- ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు పక్కన మట్టి కుప్పలను తొలగించారు. ఈ నెల 17న సమస్య ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి సాంబశివారెడ్డి చర్యలు తీసుకున్నారు.
- దొరసానిపల్లె పంచాయతీ కార్యాలయ సమీపంలో పగటి వేళలో వీధిదీపాలు వెలుగుతుండటంపై ఈ నెల 26న సమస్య ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి సాంబశివారెడ్డి చర్యలు తీసుకున్నారు.

\- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

పల్లెల్లో ప్రగతి బాటలు

• కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి

ప్రొద్దుటూరు గ్రామీణ, రాజుపాళెం, కొండాపురం, న్యూస్‌టుడే: కూటమి సర్కారులో గ్రామీణ రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలో ఏపీఆర్‌ఆర్‌ఎస్‌పీ కింద రూ.8.65 కోట్లతో 14.35 కి.మీ కొత్తగా రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. కేంద్రప్రాయోజిత నిధులతో గుంతలు లేనివిధంగా పల్లెదారులకు రూపు రేఖలు మారునున్నాయి.

• ప్రొద్దుటూరు మండలంలోని కల్లూరు నుంచి అయ్యవారిపల్లె వరకు రూ.1.86 కోట్లతో 3.81 కి.మీ, నంగనూరుపల్లె- రేగులపల్లె మధ్యలో రూ.29 లక్షలతో 0.53 కి.మీ, రాజుపాళెం మండలంలోని వెంగళాయపల్లె- అయ్యవారిపల్లె రూ.1.39 కోట్లతో 2.25 కి.మీ, పర్లపాడు- చిన్నశెట్టిపల్లె- రామచంద్రాపురం రూ.5.11 కోట్లతో 7.70 కి.మీ వరకు రోడ్ల అభివృద్ధి, బలోపేతం పనులు చేపట్టనున్నారు. గత వైకాపా పాలనలో కంకర తేలిన అధ్వాన గుంతలు పూడ్చివేత, మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయా గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలకు చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వంలో గుంతలు లేని రోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఈ విషయంపై జమ్మలమడుగు పీఆర్ ఈఈ రాఘవరెడ్డి మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత పనులను పూర్తి చేస్తామన్నారు.

గోపాయపల్లెలో సిమెంటు రోడ్డు పనులు

• కొండాపురంలోని పలు వీధుల్లో వర్షం వస్తే రహదారులు బురదమయంగా మారేది. దీంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడేవారు. కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రగతి పనులు శరవేగంగా జరుగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెద్దమ్మ దేవరకు రావాలని ఆహ్వానం

ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిటీ సభ్యులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగులో వైభవంగా నిర్వహిస్తున్న పెద్దమ్మ దేవరకు రావాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. • ఈ నెల 28, మార్చి ఒకటో తేదీ జరిగే పెద్దమ్మ దేవర కార్యక్రమాలను జయప్రదం చేయాలని కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పట్టణానికి నాలుగువైపులా పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించామన్నారు. తాడిపత్రి రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న సీఎస్ఐ మైదానం, పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, శ్రీనివాస డిగ్రీ కళాశాల వెనుక భాగం (ఆర్డీవో కార్యాలయం పక్క వీధి), ప్రొద్దుటూరు రోడ్డులోని ఆర్‌అండ్‌బీ బంగ్లా పక్కన ఉన్న తితిదే ఖాళీ స్థలంలో వాహనాలను నిలపాలని సూచించారు.

పాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు

ముద్దనూరు: ఇటీవల కల్తీ పాలు తాగి ప్రజలు అస్వస్థతకు గురైన సంఘటను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం పశు వైద్యశాల ఇన్‌ఛార్జి సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస పాలకేంద్రాన్ని తనిఖీ చేశారు. పాలను కల్తీ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్తపల్లె డాక్టర్ భారతి, సిబ్బంది మారుతి శివ పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

మహిళకు సీఎంఆర్‌ఎఫ్ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం రూ.54.81 లక్షల విలువైన 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలుస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెదేపా పట్టణాధ్యక్షుడు చల్లా రాజగోపాల్‌యాదవ్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, నాయకులు మారుతిప్రసాద్, మల్లికార్జున, సూర్యనారాయణరెడ్డి, తలారి పుల్లయ్య, సోమా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రం పరిశీలన

శనగలను పరిశీలిస్తున్న జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య శుక్రవారం తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన శనగలను పరిశీలించారు. శనగ మద్దతు ధర రూ.5,875 ప్రకటించడంతో రైతులు సంతోషంగా కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారని చెప్పారు. ఈ-క్రాప్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు. జిల్లాలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు 15 ప్రాంతాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వివరించారు. జమ్మలమడుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ప్రతి రోజూ ఉచితంగా భోజనం, తాగునీరు అందజేయడం సంతోషంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ అధికారులు రఘురామిరెడ్డి, ఖాదర్‌వలీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, కార్యదర్శి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న ఆహుడా ఛైర్మన్ వరుణ్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వం కోసం తలపెట్టిన 'ఉద్యమి' కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా ముందుకు తీసుకెళ్దామని ఆహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. శుక్రవారం జమ్మలమడుగులో జనసేన సమన్వయ కమిటీ నాయకుడు నల్లబోతుల నాగార్జున ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సమన్వయంతో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి చోటా ఒక పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ జమ్మలమడుగు కోఆర్డినేటర్ నాగార్జున సేవలు మరువలేనివని కష్ట కాలంలో ఆయన అండగా నిలిచారని గుర్తు చేశారు. నాయకులు జీవీ రమణ, పవన్, కాటమరాయుడు, ఉదయ్, వినయ్ పాల్గొన్నారు.

స్వచ్ఛత.. అదెక్కడ?

ప్రధాన కూడళ్లలో చెత్త సేకరణకు మున్సిపాలిటీ అధికారులు చెత్త డబ్బాలు ఏర్పాటు చేశారు. కానీ అక్కడి నుంచి సక్రమంగా తరలించకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. జమ్మలమడుగు పలగాడివీధి మోటు, 18వ వార్డులోని రామయ్య వీధిలో ఏర్పాటు చేసిన చెత్త డబ్బా వద్ద చెత్త కుప్పలు తొలగించకపోవడంతో ఆ దారిలో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

ఇరుకు దారులు.. రాకపోకలకు బేజారు

మైదుకూరులో ఇరుకుదారులతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు దుకాణదారుల ఆక్రమణలు. ఎదురెదురుగా వాహనం వస్తే ట్రాఫిక్ అవస్థలు తప్పవు. పట్టణంలోని రాయలు కూడలిలో ప్రొద్దుటూరు వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు మలుపులోనే నిలిపేస్తున్నారు. దీంతో వాహన రాకపోకలు నిలిచిపోతున్నాయి. - న్యూస్‌టుడే, మైదుకూరు

వాలిన స్తంభం.. కూలితే ప్రమాదం

రాజుపాళెం మండల పరిధిలోని పంటపొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. వేసవి కాలం నేపథ్యంలో గాలులు వీచే ప్రమాదం ఉంది. అలాగే వచ్చే వర్షాకాలంలో స్తంభం కింద పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రాజుపాళెం నుంచి పొట్టిపాడుకు వెళ్లే రహదారిలో ఇలా స్తంభాలు వాలి ఉన్నాయి. విద్యుత్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, రాజుపాళెం

భవనం.. పూర్తయితే ప్రయోజనం

రాజుపాళెం మండలం వెలవలి గ్రామంలో ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.26 లక్షల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. నిధులు మంజూరు కాకపోవడంతో భవనం పనులు పూర్తి కాలేదు. ఈ భవనం పూర్తయితే వైద్య సేవలందుతాయని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాజుపాళెం

నిర్లక్ష్యం టవర్ ఎక్కింది..!

కొండాపురం మండల పరిధిలోని గండికోట ఎత్తిపోతల పథకం ఎదురుగా విద్యుత్తు టవర్‌కు చుట్టూ ముళ్లపొదలు అల్లుకుపోయాయి. హైటెక్షన్ వైర్లు కావడంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. ముళ్లపొదలు తీగలకు తగిలితే సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు పరిశీలించి ముళ్లపొదలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొండాపురం

ఉద్యోగ మేళాలో విద్యార్థుల ప్రతిభ

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్, యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 811 మంది హాజరయ్యారు. మొత్తం 17 కంపెనీల ప్రతినిధులు విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించగా 351 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిని కళాశాల ప్రతినిధులు బాబమ్మ, నాగూరు, రవీంద్రారెడ్డి, రామసుబ్బమ్మ, ప్రకాశ్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

ధర తగ్గే.. ఆశలు సన్నగిల్లే


రాజుపాళెంలో కందులు

రాజుపాళెం, న్యూస్‌టుడే: రైతులు పండించిన ధాన్యం చేతికి వచ్చేసరికి ధరలు పడిపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. వరి, మినుం, జొన్నలు, కందులు, పత్తి ఇలా అని రకాల పంటలకు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. పత్తి గతంలో క్వింటా రూ.7,300 ఉండగా ప్రస్తుతం రూ.6,500 ధర ఉంది. కందులు గతంలో క్వింటా రూ.9,000 ఉండగా ఇప్పుడు రూ.7,500 పలుకుతోంది. మినుం గతంలో రూ.8,600 ఉండగా ప్రస్తుతం రూ.8,200 ఉంది. జొన్నల ధర గతంలో క్వింటా రూ.3,300 ఉండగా ప్రస్తుతం రూ.2,300 ఉంది. శనగల మద్దతు ధర రూ.5,875 నిర్ణయించినా మార్కెట్లో క్వింటా రూ.5,000 మాత్రమే పలుకుతోంది.

• రాజుపాళెం మండలంలో 40 వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ప్రస్తుతం దిగబడులు వస్తున్నాయి. పంటలకు మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

పింఛన్ల పంపిణీ నేడు : కొండాపురం: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి కొండాపురం మండలం తిమ్మాపురంలో శనివారం పర్యటించనున్నారు. గ్రామంలో ఉదయం 8 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని కూటమి నాయకులు శుక్రవారం తెలిపారు. అనంతరం ముచ్చుమర్రి ఆర్‌అండ్‌ఆర్‌లో శుద్ధిజల కేంద్రాన్ని ప్రారంభిస్తారని వివరించారు.

ముద్దనూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమీపంలో శనివారం స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో రాధాకృష్ణవేణి తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి హాజరుకానున్నారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన : మైదుకూరు: ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వం అందించే రాయితీలపై శుక్రవారం మైదుకూరులోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో రైతు సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన శాఖ డీడీ సతీష్ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీరమణ, సమితి ప్రతినిధులు కానగూడూరు రామమోహన్, గానుగ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు ఉచిత ప్రవేశాలు : ముద్దనూరు: ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నాగేశ్వరనాయక్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు ప్రభుత్వం 25 శాతం సీట్లను కేటాయించిందని స్పష్టం చేశారు. విద్యార్థుల ఫీజులను నేరుగా సంబంధిత ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఒకటో తరగతికి అర్హులైన పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సీఆర్పీలు పాల్గొన్నారు.



యువకుడి అదృశ్యంపై కేసు నమోదు : మైదుకూరు: మైదుకూరు పట్టణం శ్రీరాంనగర్‌కు చెందిన పాశం మహిధర్ (18) అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి కనిపించకుండా పోయినట్లు తండ్రి మారుతీకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం : ప్రొద్దుటూరు నేరవార్తలు: మైదుకూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాసులు శుక్రవారం విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోరుమామిళ్ల మండలం రామేశ్వరానికి చెందిన శ్రీనివాసులు మైదుకూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్నారు. స్వగ్రామంలో అన్నదమ్ముల మధ్య కొంత కాలంగా భూమికి సంబంధించి వివాదం నడుస్తోంది. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని శ్రీనివాసులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు న్యాయం జరగలేదని ప్రొద్దుటూరులోని తన నివాసంలో విషద్రావణం తాగారు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

కోఆప్షన్ మాజీ సభ్యుడి మృతికి సంతాపం : రాజుపాళెం: మండలంలోని కొర్రపాడు గ్రామానికి కోఆప్షన్ మాజీ సభ్యుడు ఇచ్చుకత్తుల కమల్‌ద్దీన్ (82) శుక్రవారం మృతిచెందారు. కొద్దికాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ తుదిశ్వాస విడిచారు. ఈయన రెండుసార్లు రాజుపాళెం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈయన మృతిపై నాయకులు, ముస్లింలు సంతాపం ప్రకటించారు.

స్వర్ణ నంది పురస్కారం ప్రదానం : దువ్వూరు: దువ్వూరు వినాయక ఫౌండేషన్ ఛైర్మన్ డి.గోపాలకృష్ణయ్య శుక్రవారం హైదరాబాద్‌లో స్వర్ణ నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.

నాటుకోళ్ల ధరలకు రెక్కలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణంలో సుమారు 17 ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర నిర్వహిస్తుండటంతో నాటుకోళ్లు, గొర్రెలకు డిమాండ్ ఏర్పడింది. శుక్రవారం తాడిపత్రి, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల నుంచి నాటుకోళ్ల వ్యాపారులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విక్రయాలు చేశారు. దేవర మహోత్సవంలో భాగంగా భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు, బంధువులకు విందు భోజనాలు పెట్టేందుకు వీటిని అధికంగా కొనుగోలు చేస్తుండటంతో వీటి ధరలను భారీగా పెంచేశారు. నాటుకోడి కేజీ రూ.800కు పైగా ధర పలుకుతోంది.

ఒరిజినల్ మార్క్స్‌లిస్ట్ పోయినది
Roll No: 1622114742 దాదిబోయిన పవన్ కళ్యాణ్, తండ్రి దాదిబోయిన వెంకటసుబ్బయ్య, సాయినాథపురం, కడప రోడ్డు, మైదుకూరు అను పేరు మీద గల 10వ తరగతి ఒరిజినల్ మార్క్స్‌లిస్ట్ మైదుకూరు ఆర్టీసీ బస్టాండులో పోయినది. దొరికినచో తెలుపగలరు.
Cell : 8309160232

టైలర్స్ డే శుభాకాంక్షలు
మా వినియోగదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి టైలర్స్ డే శుభాకాంక్షలు.
Prop : Shaik Mastan Valli
77020 70708
New Classic Tailors
CREATIVE GENTS WEAR
ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, ప్రొద్దుటూరు.

అంతర్జాతీయ టైలర్స్ డే శుభాకాంక్షలు
మా విద్యార్థినీ, విద్యార్థులకు, కస్టమర్లకు, తోటి టైలర్స్‌కు అంతర్జాతీయ టైలర్స్ డే శుభాకాంక్షలు.
శూలం కాశీరావు - శూలం పద్మావతి
శృతి ఫ్యాషన్స్ డిజైనింగ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్
వివేకానంద పాత మార్కెట్, టెంపుల్ వీధి, ప్రొద్దుటూరు.
Cell : 9949257442, 9553171773

తృతీయ వర్ధంతి
అనురాగం, ఆదర్శాలతో మాకు జీవిత వైభవాన్ని పంచి మా అభివృద్ధికి నిరంతరం శ్రమించిన మీరు మా నుండి దూరమై నేటికి మూడు సంవత్సరాలు గడిచినా మీ మధుర జ్ఞాపకాలు సదా మాలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. గాంగటి లక్ష్మమ్మ గారు
కొట్టాల, రాజుపాళెం (మం)
మరణం : 28.02.2023
భర్త : గాంగటి నారాయణరెడ్డి
కుమారుడు : గాంగటి వరప్రసాద్‌రెడ్డి, AP Genco, RTPP
కోడలు : గాంగటి దేవి
మనుమరాలు : పి. లావణ్య

సమస్యల పరిష్కారానికి ఆందోళన

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి వివిధ సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి డిమాండు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత రెండేళ్ల నుంచి కూటమి ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఓపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఎందుకు పునరుద్ధరించలేదని ప్రశ్నించారు. 12వ పీఆర్సీ, కరవు భత్యం, మధ్యంతర భృతి అమలు చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం తహసీల్దారు గంగయ్యకు ఏపీటీఎఫ్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.

నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఐకాస తాలూకా కార్యవర్గం ఎన్నిక

ఐక్యత చాటుతున్న ఉద్యోగులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు తాలూకా జేఏసీ నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా నియమించారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో సభా భవనంలో ఆయా ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సమావేశమయ్యారు. జేఏసీ ఛైర్మన్‌గా జి.రామసుబ్బయ్య యాదవ్, కన్వీనర్‌గా ప్రమీల, సహాయ ఛైర్మన్లుగా డి.సలీం, శ్రీనివాసులరెడ్డి, డి.గోపాల్, బి.దస్తగిరిరెడ్డి, రవీంద్రుడు, రమణ, సహాయ కన్వీనర్లుగా సదాశివయ్య, కె.ఓంకార్, వేణుగోపాల్‌రెడ్డి, ఎన్వీ.సుబ్బారెడ్డి, ఎం.విజయ, ఎం.వి.సుబ్బయ్యలు నియామకమయ్యారు.

స్వచ్ఛరథంతో ప్రజలకు మేలు

రాజుపాళెం: ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ రథంతో గ్రామాలు పరిశుభ్రంగా మారుతున్నాయని డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీఖాన్ అన్నారు. ఇటీవల గ్రామాల్లో వ్యర్థాలను తీసుకుని ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరకులు అందజేస్తున్నామన్నారు. కొర్రపాడులో శుక్రవారం స్వచ్ఛ రథం వీధుల్లో తిరిగి ప్రజల నుంచి వ్యర్థాలను సేకరించింది.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విద్యా రంగము నందు విశిష్ట సేవలు అందించి, పలువురి మన్ననలు పొంది పదవీ విరమణ చేస్తున్న శ్రీ భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య గారికి శుభాభినందనలు. మీ భావి జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ...
శ్రీ భూమిరెడ్డి వెంకటసుబ్బయ్య గారు, M.A, M.Ed., ప్రిన్సిపల్, S.C.N.R. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రొద్దుటూరు.
శ్రీమతి చంద్రిక గారు
కుమార్తె : M.లక్ష్మీ ప్రియాంక
అల్లుడు : M.సుబ్రమణ్యం
కుమారులు : B.మణిభరత్, B.అఖిల్ శ్రీతేజ
కోడళ్లు : B.యమున, B.అమూల్య
మనవళ్లు - మనవరాళ్లు : M.హేశ్రితి, M.యోగాన్ష్, B.మహిజ, B.వేదాన్ష్, B.చక్రనందన్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

సమాజంలో మార్పునకు కృషి చేయాలి

ధ్రువపత్రాలు అందుకున్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లతో అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలో మార్పు తీసుకురావాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డా.రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి శివరామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విజేతలతో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదపడుతాయని ఎంఈవోలు సుజాత, గంగాధర్ నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వెల్లటూరు జడ్పీఉన్నత పాఠశాల్లో శుక్రవారం మండల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విధుల్లో మినహాయింపు ఇవ్వాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులను పదో తరగతి పరీక్షలకు మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు డీఈవో షంషుద్దీన్‌ను శుక్రవారం వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్ని పాఠశాలల్లో మొత్తం ఉపాధ్యాయులకు విధులు కేటాయించారన్నారు. వారిలో సగం మంది ఉపాధ్యాయులను విధుల నుంచి మినహాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌బాషా, నాయకులు గురయ్య, నరిసింహులు, కృష్ణారెడ్డి, రామసుధాకరరెడ్డి పాల్గొన్నారు.

సూచికల్లేక.. తికమక

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రమాదాలు నివారించడానికి ఏర్పాటు చేసిన సూచిక బోర్డుల నిర్వహణ నేడు అస్తవ్యస్తంగా మారింది. ఫలితంగా వాహనచోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి: ● పులివెందుల నుంచి నల్లపురెడ్డిపల్లె, నల్లగొండువారిపల్లెల మీదుగా సత్యసాయిజిల్లా ముదిగుబ్బ వరకు ఉన్న మార్గంలో ప్రమాదకరమైన మలుపులు, లోయలున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు చాలా వరకు దెబ్బతిన్నాయి.

● కొన్నిటికి ఇనుపచువ్వలు మాత్రమే కన్పిస్తున్నాయే తప్పా బోర్డు పలకలు లేవు. మరికొన్ని నేలకొరిగి, ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి.

● పులివెందుల నుంచి కడపకు వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన కొన్ని సూచికబోర్డులు శిథిలావస్థకు చేరుకున్నాయి. అలాగే స్పీడ్ బ్రేకర్‌ను సూచిస్తూ ఏర్పాటుచేసిన సూచికబోర్డుల పరిస్థితి అదే మాదిరిగా ఉంది.

రహదారి పక్కనే నేలకొరిగిన సూచిక బోర్డు

● ఈ ప్రాంతంలో పండే అరటిని దిల్లీ, మహారాష్ట్ర, హైదరాబాద్ వంటి పలు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సూచికబోర్డుల నిర్వహణ లోపంతో ఆయా ప్రాంతాల లారీల చోదకులు గమ్య స్థానం చేరే విషయంలో కొంతమేర అసౌకర్యానికి గురవుతున్నామని వారు చెబుతున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సూచికబోర్డుల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.

చర్యలు తీసుకుంటాం: ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివశంకర్‌ను వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి దెబ్బతిన్న వాటిని తొలగించి కొత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు. మా శాఖ పరిధిలోవి కాకపోతే వాటికి సంబంధించిన శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ

ఉద్యోగ మేళాను ప్రారంభిస్తున్న వైవీయూ వీసీ ఆచార్య రాజశేఖర్

వైవీయూ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. స్థానిక సమావేశ మందిరంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, వైవీయూ ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను శుక్రవారం ఆయన ప్రారంభించారు. నేర్చుకోవడం అనేది జీవితంలో ఓ ప్రక్రియ అని అన్నారు. ఈ జాబ్ మేళాకు 332 మంది హాజరు కాగా వారిలో 57 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని చెప్పారు.

ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచాలి

కడప చిన్నచౌకు(చింతకొమ్మదిన్నె), న్యూస్‌టుడే: ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచడమే నీతిఅయోగ్ లక్ష్యమని ఆ సంస్థ అధికారి త్రణం ప్రీత్‌కౌర్ అన్నారు. చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయిబాబు, వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

విద్యా సామగ్రి అందజేత

తొండూరు, పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న విద్యార్థులు రానున్న పరీక్షల్లో ప్రతిభ చూపాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఆమె విద్యా ఉపకరణాలను అందజేశారు. మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, నాయకులు కొమ్ము శివశంకర్, తాళ్లపల్లి వెంకటేశ్వరరెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు

స్పందనకు స్పందనం

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: నగరంలోని మురుగు కాలువల్లో తాగునీటి పైపులు ఏర్పాటు చేయడంతో తాగునీరు కలుషితం అవుతోంది. ఈ సమస్యపై 'కాలువల్లోనే కాలనాగులు' అనే శీర్షికతో 'ఈనాడు'లో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీంతో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి నగరంలోని నాగరాజుపేట, మోచంపేట తదితర ప్రాంతాల్లోని పైపులైన్లను బయటకు తీసి సరి చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకున్నట్లు ఏఈ మణి గోపాల్ తెలిపారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

మాట్లాడుతున్న అర్బన్ సీఐ ప్రసాదరావు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని కడప రెండో పట్టణ సీఐ ప్రసాదరావు అన్నారు. కడప ప్రధాన మున్సిపల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ● కడప నగరంలో పలు చోట్ల పోలీసులు నాకాబంది నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల ఆధారాలను పరిశీలించారు. పత్రాలు లేని వాహనాలను పోలీసులు జప్తు చేశారు. తనిఖీల్లో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై చంద్రమోహన్ పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

పూజలందుకుంటున్న శ్రీలక్ష్మీ సమేత నరసింహస్వామి

వల్లూరు, న్యూస్‌టుడే: మాచిరెడ్డిపల్లె శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. స్వామి ప్రజలు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

● **కమలాపురం:** మండల పరిధి రామాపురంలోని మోక్షనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ఎయిడ్స్ నియంత్రణకు కృషి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో శుక్రవారం డీఏపీసీసీ కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించారు. జిల్లాను హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని.. సంబంధింత శాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు పని చేయాలన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి రవిబాబు, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు అనూష, హసీప్, ప్రసాద్, పాజిటివ్ నెట్‌వర్క్ అధ్యక్షురాలు ఉషారాణి పాల్గొన్నారు.

వంతెన పనులు మొదలయ్యే వరకు ఉద్యమం

ర్యాలీలో పాల్గొన్న రైల్వే బ్రిడ్జి సాధన సమితి నాయకులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎర్రముక్కపల్లె సమీపంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలయ్యే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని రైల్వే బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి స్పష్టం చేసింది. స్థానికులతో కలిసి శుక్రవారం రైల్వే బ్రిడ్జి సాధన సమితి నేతలు సంధ్యా కూడలి మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడుకు వినతిపత్రం అందించి సమస్యను వివరించారు.

రాష్ట్ర రహదారి విస్తరణతో నష్టం

పులివెందుల, న్యూస్‌టుడే: జిల్లాలోని ముద్దనూరు నుంచి శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని గోరంట్ల వరకు జరుగుతున్న రాష్ట్ర రహదారి విస్తరణ పనులలో తమకు తీవ్ర నష్టం కలుగుతోందని.. భూములు కోల్పోతున్న పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందులలోని పురపాలక కార్యాలయం ఎదుట శుక్రవారం వారు కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బెంగళూరుకు వెళ్తున్న రాష్ట్ర హైవే పులివెందులలోని మార్కెట్‌యార్డు, రాజీవ్‌కాలనీ, శ్రీరంగనాథస్వామి ఆలయం సమీపం నుంచి రహదారి నిర్మాణాలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారన్నారు. దీంతో తమకు ఎంతో నష్టం వాటిల్లుతుందని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముజఫర్ అహ్మద్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, మనోహర్ డిమాండ్ చేశారు. విద్యుత్ భవన్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా విద్యుత్ భవన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుసూదన్‌కు వినతిపత్రం ఇచ్చారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాయబ్ రసూల్, నాగసుబ్బయ్య, సుబ్బరాయుడు, కొండయ్య, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

భాజపా మీడియా విభాగం కన్వీనర్‌గా భవ్య

నియామక పత్రాన్ని అందజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గ భాజపా మీడియా కన్వీనర్‌గా దొండ్లవాగు భవ్యను కడప జిల్లా భాజపా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి నియమించారు. ఈ మేరకు శుక్రవారం కడపలోని భాజపా కార్యాలయంలో ఆమెకు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కడప పార్లమెంటు సమన్వయకర్త టీసీ వరుణ్

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో జనసేన జెండా ఎగరాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోటశెట్టి నాగేంద్ర అన్నారు. శుక్రవారం పులివెందులలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కడప పార్లమెంట్ జనసేన సమన్వయ కర్త టీసీ వరుణ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

చక్రాయపేట(వేంపల్లె): జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర అన్నారు. వేంపల్లెలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు.

పులివెందుల గ్రామీణ సీఐగా శాంతిలాల్

పులివెందుల: పులివెందుల గ్రామీణ సీఐగా శాంతిలాల్ పోలీసు ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు ఆయన డీఎస్పీ మురళీనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఆయన విధుల్లో చేరారు.

నాసా పరీక్షలో విద్యార్థిని సత్తా

మెహరీనా అంజు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పట్టణం బాష్యం పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థిని మెహరీన్ అంజు ఇటీవల నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఆమె తల్లి దండ్రులు చంద్రావతి, మహమ్మద్ రఫిలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో 98వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షాహీన్, హెచ్‌ఎం శ్రీలక్ష్మి చెప్పారు.

సదరం ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యం తగదు

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: సదరం ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యం తగదు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. స్థానిక రిమ్స్ సూపరింటెండెంట్‌ను శుక్రవారం ఆయన కలిసి సదరం బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం సదరం కోసం వస్తున్న బాధితులను పరీక్షించి ధ్రువపత్రం అందించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

కక్షిదారులను రాజీకి ఒప్పించాలి: కడప న్యాయవిభాగం: జాతీయ లోక్ అదాలత్ మార్చి నెల 14వ తేదీ నిర్వహించనున్న నేపథ్యంలో చిట్‌ఫండ్ అధికారులతో జిల్లా న్యాయమూర్తులు దీనబాబు, బాబా ఫకృద్దీన్, బార్గవిలు స్థానిక కోర్టు హాలులో శుక్రవారం సమావేశమయ్యారు. జిల్లాలోని అన్ని కోర్టుల్లో ఉన్న సివిల్ దావాల పరిష్కార అంశాలపై వారితో చర్చించారు. కక్షిదారులతో మాట్లాడి రాజీకి అంగీకరించేందుకు కృషి చేయాలన్నారు.

డీఎఫ్‌వోకు సత్కారం: కడప ఏడురోడ్లు: మహాశివరాత్రి సందర్భంగా నిత్యపూజకోనలో ఇటీవల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులను అటవీ శాఖధికారులు కల్పించడం అభినందనీయమని ఆలయ ఈవో శ్రీధర్, సుముఖి ఎండోమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ విద్వాన్ నాగదాసరి సునీల్‌కుమార్ అన్నారు. ఈ మేరకు కడప డీఎఫ్‌వో వినీత్‌కుమార్, ఉప అటవీశాఖాధికారి వివేకానందలను శుక్రవారం వారి వారి కార్యాలయాల్లో కలిసి నిత్యపూజేశ్వర స్వామి వారి కల్యాణ అక్షింతలు, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలను అటవీ అధికారులకు అందించి సత్కరించారు.

నిరాశ్రయులకు అన్నదానం: కడప ఏడురోడ్లు: కడప నగరం జడ్పీ వద్ద ఉన్న ప్రేమాలయం వసతి గృహంలోని నిరాశ్రయులకు శుక్రవారం షా సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్-హ్యూమెన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ రాష్ట్ర మహిళా సెల్ ఉపాధ్యక్షురాలు షేక్ మౌలానీ మాట్లాడుతూ... నిరాశ్రయులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.

నేడు త్రిసభ్య కమిటీ రాక! : కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా భాజపా కమిటీలో కొద్ది రోజులుగా వర్గపోరు నడుస్తున్న నేపథ్యంలో పార్టీలో స్థితిగతులు తెలుసుకునేందుకు రాష్ట్ర త్రిసభ్య కమిటీ శనివారం కడపకు రానుంది. ఇటీవల వాజ్‌పేయీ విగ్రహ ఏర్పాటు విషయంలో జిల్లా కమిటీపై పలు ఫిర్యాదులు అందడంతో పలు అంశాలపై చర్చించేందుకు ఆ కమిటీ రానుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి : పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: హిందువులంతా ఏకతాటిపై నడిచి హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని నైమిశారణ్య పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సరస్వతీ అన్నారు. శుక్రవారం పొలతల మల్లేశ్వరస్వామిని ఆయన దర్శించుకుని, పూజలు చేశారు. అనంతరం శివలీలా విలాసం, హిందూ ధర్మం గొప్పతనం భక్తులకు వివరించారు. ఆలయ ఈవో ఎం.కృష్ణానాయక్, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం పరిశీలన: లింగాల, న్యూస్‌టుడే: శనగల కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఏవో రమేష్ అన్నారు. శుక్రవారం చిన్నకుడాలలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కర్షకులను ఇబ్బందులు పెట్టకుండా శనగలు కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. డీసీఎంఎస్ ఇన్‌ఛార్జి గంగాధరరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల మంజూరుకు వినతి: చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: అర్చకులందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేయాలని జిల్లా బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు ప్రసాద్ రావు కోరారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ధూప దీప నైవేద్యం కింద పని చేసే పూజారులకు గతేడాది తల్లికివందనం మంజూరు కాలేదని చెప్పారు.

అభివృద్ధి జాడ లేదు: చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి జాడ లేదని మాజీ ఎంపీ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు అసత్యాలు చెప్పడం తప్ప ప్రాజెక్టుల పనులపై దృష్టి సారించలేదని విమర్శించారు. కొన్ని ప్రాజెక్టులకు కేంద్రం నిధులిస్తోందని, రాష్ట్రం తన వాటా కింద నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులకు గ్రహణం ఏర్పడిందన్నారు.

రాగి తీగల చోరీ : పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికను ధ్వంసం చేసి రాగితీగను చోరీ చేసిన ఘటన మండల పరిధి నల్లపురెడ్డిపల్లెలో చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన గంగయ్య, క్రిష్ణయ్య అనే రైతులు రోజులానే శుక్రవారం పొలం వద్దకు వెళ్లారు. అయితే విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం చేసి రాగితీగను చోరీ చేసిన విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

శిథిల భవనం.. విధుల నిర్వహణకు భంగం

పెచ్చులూడుతున్న పైకప్పు, కూలేందుకు సిద్ధంగా భవన స్తంభం

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: సింహాద్రిపురంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. వైద్యశాల ప్రాంగణంలో ముళ్లపొదలు పెరిగిపోవటంతో పాటు పైకప్పు నుంచి పెచ్చులూడి కిందపడుతున్నాయి. దీంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇక్కడ నూతన భవనం నిర్మాణానికి రూ. 60 లక్షలు నిధులు మంజూరు చేశారు. అయితే వైకాపా నాయకులకు గుత్తేదారులకు విభేదాలు రావటంతో పనులు ముందుకు సాగలేదు. దీంతో మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. ప్రస్తుతం సింహాద్రిపురం, లింగాల మండలాలకు చెందిన అధికారులు కేంద్రంగా ఇక్కడి నుంచే విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆశాఖ ఏడి వెంకట్రామిరెడ్డిని వివరణ కోరగా.. గతంలో నిధులు మంజూరైన మాట వాస్తవమే అని చెప్పారు. గుత్తేదారులు పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. నూతన భవనం నిర్మాణానికి ఉన్నతాధికారులకు మళ్లీ నివేదించామన్నారు.